


**108 ఉపనిషత్తులు సంపూర్ణముగా సమగ్రముగా**
**మూలమంత్రములతో తాత్పర్యములతో 3 సంపుటములు**

## ద్వితీయ సంపుటము



**ప్రార్థనాగాన ప్రచార సంఘము**


# ఉపనిషత్ కల్పతరువు

(108 ఉపనిషత్తులు సంపూర్ణముగా సమగ్రముగా

మూలమంత్రములతో తాత్పర్యములతో - 3 సంపుటములు)

—వర్ధతాం బ్రహ్మ విద్యాచ లోకేభ్యః సుఖమేధతామ్—

## ద్వితీయ సంపుటము



ప్రధానాచార్యులు :

విద్వాన్ గట్టి సత్యనారాయణగుప్త

ప్రార్థనా గాన ప్రచార సంఘము

23 - 27 - 19, రాణాప్రతాప్ వీధి


సత్యనారాయణపురం

విజయవాడ - 520 011

1994 - 500 ప్రతులు







(ఈ గ్రంథములోని ఉపనిషత్తులన్నియు పండితులచే పరిష్కరించబడినవి)

సంగ్రాహకులు :

విద్వాన్ గట్టె సత్యనారాయణ గుప్త
ప్రధానాచార్యులు : ప్రార్థనాగాన ప్రచార సంఘము

ప్రార్థనాగాన ప్రచారసంఘము
28.27-19, రాజాప్రతాప్ వీధి
సత్యనారాయణపురం - విజయవాడ-520 011

PUBLISHED BY
విద్వాన్ గట్టె సత్యనారాయణ గుప్త

# విషయసూచిక


| ఉపనిషత్తు నెంబరు | ఉపనిషత్తు పేరు | పేజీ నెంబరు |
|---|---|---|
| 26. | బృహజ్జాబాలోపనిషత్ | 533 |
| 27.(A) | నృసింహపూర్వతాపిన్యుపనిషత్ | 558 |
| 27.(B) | నృసింహోత్తరతాపిన్యుపనిషత్ | 581 |
| 28. | కాలాగ్నిరుద్రోపనిషత్ | 603 |
| 29. | మైత్రేయోపనిషత్ | 606 |
| 30. | సుబాలోపనిషత్ | 620 |
| 31. | క్షురికోపనిషత్ | 645 |
| 32. | మంత్రికోపనిషత్ | 649 |
| 33. | సర్వసారోపనిషత్ | 651 |
| 34. | నిరాలంబోపనిషత్ | 660 |
| 35. | శుకరహస్యోపనిషత్ | 666 |
| 36. | వజ్రసూచికోపనిషత్ | 675 |
| 37. | తేజోబిందూపనిషత్ | 678 |
| 38. | నాదబిందూపనిషత్ | 723 |
| 39. | ధ్యానబిందూపనిషత్ | 733 |
| 40. | బ్రహ్మవిద్యోపనిషత్ | 748 |
| 41. | యోగతత్త్వోపనిషత్ | 759 |
| 42. | ఆత్మబోధోపనిషత్ | 774 |
| 43. | నారదపరివ్రాజకోపనిషత్ | 779 |
| 44. | త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్ | 839 |
| 45. | సీతోపనిషత్ | 861 |
| 46. | యోగచూడామణ్యుపనిషత్ | 867 |
| 47. | నిర్వాణోపనిషత్ | 881 |
| 48. | మండలబ్రాహ్మణోపనిషత్ | 884 |
| 49. | దక్షిణామూర్త్యుపనిషత్ | 896 |
| 50. | శరభోపనిషత్ | 901 |
| 51. | స్కందోపనిషత్ | 906 |
| 52. | మహానారాయణోపనిషత్ | 909 |
| 53. | అద్వయతారకోపనిషత్ | 964 |
| 54. | రామరహస్యోపనిషత్ | 969 |
| 55. (A) | రామపూర్వతాపిన్యుపనిషత్ | 993 |
| 55. (B) | రామోత్తరతాపిన్యుపనిషత్ | 1007 |
| 56. | వాసుదేవోపనిషత్ | 1019 |
| 57. | ముద్గలోపనిషత్ | 1024 |
| 58. | శాండిల్యోపనిషత్ | 1029 |

## ఇంతకుపూర్వము ఉపనిషత్తులకు ప్రసిద్ధముగా తెలుగులో తాత్పర్యములను, వ్యాఖ్యానములను, రచించియున్న మహాత్ములు, మహాపండితులు :-

1. శ్రీ కనుపర్తి మార్కండేయశర్మగారు, 2. జగద్గురు శ్రీ బోధానందమహర్షులవారు, 3. శ్రీ విరలదేవుని సుందరశర్మగారు, 4. శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములువారు, 5. శ్రీ సత్యానంద మహర్షులవారు, 6. శ్రీకల్యాణానంద భారతీమహాంతాచార్య మహాస్వాములువారు, 7. శ్రీ నిర్వికల్పానంద స్వాములువారు, 8. శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, 9. శ్రీ సోమయాజుల వేంకటశివశాస్త్రిగారు, 10. శ్రీ వారణాశి గంగాధరశాస్త్రిగారు, 11. శ్రీ చదలవాడ సుందరరామ శాస్త్రులువారు, 12. శ్రీ పాలావజ్ఝుల శ్రీరామశర్మగారు, 13. శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రిగారు, 14. Dr. W. రాధాకృష్ణయ్యగారు, 15. శ్రీ పండిత గోపదేవ్‌గారు, 16. పూజ్యపాదులు శ్రీ రామకృష్ణానందస్వాములువారు, 17. మహర్షి శ్రీ మళయాళస్వాములువారు, 18. శ్రీ శంకరానందగిరి స్వాములువారు, 19. శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు, 20. బ్రహ్మశ్రీ నోరి శ్రీనాథ వేంకటసోమయాజులుగారు, 21. శ్రీ శుద్ధచైతన్యస్వాములువారు, 22. తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు శ్రీ కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M. A., Ph. D. గారు, 23. సాహిత్య సుధాకర, సాహిత్య శిరోమణి, శ్రీ శివచరణముగారు, 24. మహామండలేశ్వర్ శ్రీరామచరణ్ బ్రహ్మశ్రీ కుందుర్తి వేంకటనరసయ్యగారు, 25. శ్రీ శంకరానందగిరి స్వాములు (గంజిగుంట) వారు, 26. పూజ్యపాదశ్రీ శారదా ప్రియానందస్వామినివారు, శ్రీ సుందర చైతన్యానంద స్వాములువారు.

తైత్తిరీయోపనిషత్తునకు, బృహదారణ్యకోపనిషత్తునకు అర్థతాత్పర్యవ్యాఖ్యానములను రచించిన మహాత్ములలో అగ్రగణ్యులు, మహాపండితులు దివ్యశ్రీ సోమయాజుల వేంకటశివశాస్త్రిగారు, శ్రీ వేంకట శివశాస్త్రిగారు బ్రహ్మవిద్యా జిజ్ఞాసువులకు అమృతభిక్షను పెట్టియున్నారు.

## ఉపనిషత్తులకు ఆంగ్లభాషలో వ్యాఖ్యానములను (Commentaries) రచించియున్న మహాత్ములు

1) Professor Sri V. M. Bedekar, 2) Professor Sri J. B. Palsula, 3) Schopen Hauer. 4) Sri Swamy Swahananda, 5) Robert Ernest Hume (New yark) 6) Paul Dewssen, 7) Sri Swamy Vimalananda.

పైన తెలిపియున్న మాన్య మహాత్ములందరికి భక్తిపూర్వక సాష్టాంగ ప్రణామములను సమర్పించుకొనుచున్నాను.

— గట్టె సత్యనారాయణ గుప్త

# ఉపనిషత్తుల పంచ శాంతి మంత్రములు

(ఈ క్రింద తెలుపబడిన శాంతిమంత్రములను ఆయా ఉపనిషత్తులయొక్క ప్రారంభమందును సమాప్తమందును విధిగా పఠించవలెను.)

## 1. ఋగ్వేదాంతర్గతమైన (ఐతరేయాది) ఉపనిషత్తులకు శాంతిమంత్రము :-

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా-మనో మే వాచి ప్రతిష్ఠితం, ఆవి రావీ ర్మ ఏధి, వేదస్య మ ఆణీ స్థః-శ్రుతం మే మా ప్రహాసీః, అనేనాధీతేన అహోరాత్రాన్ సందధామి-ఋతం వదిష్యామి - సత్యం వదిష్యామి - తన్మా మవతు - తద్వక్తార మవతు-అవతు మాం అవతు వక్తారం. ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

పదవిభాగము — ఓం - వాక్ - మే మనసి - ప్రతిష్ఠితా - మనో - మే - వాచి - ప్రతిష్ఠితం - ఆవి - ఆవీః - మే - ఏధి - వేదస్య - మే - ఆణీ - స్థః - శ్రుతం - మే - మా - ప్రహాసీ - అనేన - అధీతేన అహోరాత్రాన్ - సందధామి - ఋతం - వదిష్యామి - సత్యం - వదిష్యామి - తత్ - మాం- అవతు- తత్ - వక్తారం - అవతు - అవతు - మాం - అవతు - వక్తారం

తా - నాయొక్కవాక్కు నిరంతరము మనస్సునందు స్థిరమగునుగాక నాయొక్క మనస్సు వాక్కునందు నెలకొని యుండుగాక ఓ జ్యోతిస్వరూపమైన పరమాత్మా నా అజ్ఞానమును పోగొట్టి (జ్ఞాన) ప్రకాశము కలుగునట్లును గ్రహింపుము ఓ మనోవాక్కులారా నాకు విజ్ఞానము నొసంగుటకు సమర్థులగుదురుగాక నాచే వినబడిన గ్రంధమును దాని అర్థమును మఱువకయుందునుగాక అధ్యయనముచేసి మరువకయుండు గ్రంథమును నేను రాత్రింబవళ్ళు అనుసంధానము చేయుదునుగాక యథార్థవస్తువగు పరమాత్మను గూర్చి తెలిసికొందును వాచికసత్యమును మానసిక సత్యమును పఠించెదను ఆ పరమాత్మ నన్ను రక్షించుగాక నా గురువును రక్షించుగాక త్రివిధ తాపములును శాంతింపబడునుగాక

## 2. శుక్లయజుర్వేదాంతర్గతమైన (ఈశావాస్యాది) ఉపనిషత్తులకు శాంతిమంత్రము :-

ఓం పూర్ణ మదః పూర్ణ మిదం, పూర్ణా త్పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణ మాదాయ, పూర్ణమే వావశిష్యతే॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

తా - ఆ బ్రహ్మము పూర్ణమైనది ఈ జీవజగత్తుగూడ (అధిష్ఠానదృష్టిచే) పూర్ణమైనది ఆ పూర్ణవస్తువునుండి యీ పూర్ణవస్తువు వచ్చినది ఈ పూర్ణ వస్తువు (జ్ఞానముచే) పూర్ణత్వమును గ్రహించి ఆ పూర్ణవస్తువుగనే శేషించును త్రివిధ తాపములును శాంతింపబడును గాక

# 3. కృష్ణయజుర్వేదాంతర్గతమైన (కఠ, తైత్తిరీయాది) ఉపనిషత్తులకు శాంతి మంత్రములు:-

ఓం-సహ నావవతు-సహ నౌ భునక్తు-సహవీర్యం కరవావహై-
తేజస్వి నావధీత మస్తు-మా విద్విషావహై। ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

పదవిభాగము - ఓం - సహ - నౌ - అవతు - సహ - నౌ-భునక్తు - సహ - వీర్యం - కరవావహై - తేజస్వి - నౌ - అధీతం - అస్తు - మా - విద్విషావహై

తా - (గురు శిష్యులమగు) మమ్ము ఆ పరమాత్మ రక్షించునుగాక మాకు పోషణమును కలుగజేయునుగాక మేము కలిసి విద్యకు సామర్థ్యమును కలుగ జేయుదముగాక మా చదివిన విద్య తేజస్వంతమగుగాక మేము పరస్పరము ద్వేషింపక యుందుము గాక త్రివిధ తాపములు శాంతింపబడును గాక

ఓం- శం నో మిత్ర శ్శం వరుణః శం నో భవ త్వర్యమా శం న ఇంద్రో బృహస్పతిః శం నో విష్ణు రురుక్రమః నమో బ్రహ్మణే నమస్తే వాయో త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి తన్మా మవతు తద్వక్తార మవతు అవతు మామ్ అవతు వక్తారమ్ ఓం శాన్తి శ్శాన్తి శ్శాన్తిః

పదవిభాగము — ఓం - శం - న - మిత్రః - శం - వరుణ శం - న - భవతు - అర్యమా - శం - న - ఇంద్ర - బృహస్పతి - శం - న - విష్ణు - ఉరుక్రమ - నమ - బ్రహ్మణే - నమ - తే - వాయో - త్వం - ఏవ - ప్రత్యక్షం - బ్రహ్మ - అసి - త్వాం - ఏవ - ప్రత్యక్షం - బ్రహ్మ - వదిష్యామి - ఋతం - వదిష్యామి - సత్యం - వదిష్యామి - తత్ మాం - అవతు - తత్ - వక్తారం - అవతు - అవతు - మాం - అవతు - వక్తారం

తా - మిత్రుడును వరుణుడును అర్యముడును ఇంద్రుడును బృహస్పతియు విష్ణువును - వీరలు క్రమముగా ప్రాణమునందును అపానమునందును నేత్రమునందును బలమునందును వాగ్బుద్ధులయందును పాదములయందును బ్రహ్మవిద్యా శ్రవణధారణ సమర్థములగునట్లు మాకు అనుకూలము చేయుదురుగాక పరబ్రహ్మమా నమస్కారము వాయుదేవా నీకు నమస్కారము నీవే ప్రత్యక్ష బ్రహ్మముగా నుంటివి కావున నిన్నే ప్రత్యక్ష బ్రహ్మగా చెప్పుచున్నాను అప్రయత్న సత్యముగా వచ్చు వాక్యరూపముగా (నిన్నే) చెప్పుచున్నాను సత్యరూపమైన వాక్కుతో (నిన్నే) చెప్పుచున్నాను (ఆ నీవు) నన్ను రక్షించు వాడవుగా నగుదువు గాక (ఆ నీవు) ఆచార్యుని రక్షించు వాడవుగా నగుదువుగాక నన్ను కాపాడువాడవుగా అగుగాక (ఆ నీవు) వక్తను రక్షించువాడవుగా నగుదువుగాక (ఓ ప్రణవ బ్రహ్మమా) ఆధ్యాత్మిక ఆధిభౌతిక ఆధిదైవికములైన తాపత్రయములు (మాకు శాంతింపబడును గాక

# 4. సామవేదాంతర్గతమైన (ఛాందోగ్యాది) ఉపనిషత్తులకు శాంతి మంత్రము:-

ఓం అప్యాయన్తు మమాంగాని, వాక్ ప్రాణ శ్చక్షుశ్శ్రోత్ర మథో బల

మిన్ద్రియాణిచ సర్వాణి, సర్వం బ్రహ్మౌపనిషదం; మాహం బ్రహ్మ నిరాకుర్యాం; మా మా బ్రహ్మ నిరాకరోత్; అనిరాకరణ మస్త్వనిరాకరణం మే஽స్తు; తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తే మయిసన్తు తే మయిసన్తు. ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

పదవిభాగము :— ఓం ఆప్యాయన్తు - మమ - అంగాని - వాక్ - ప్రాణః - చక్షుః - శ్రోత్రం - అథో - బలం - ఇంద్రియాణి - చ - సర్వాణి - సర్వం - బ్రహ్మ - ఔపనిషదం - మా అహం - బ్రహ్మ - నిరాకుర్యాం - మా - మా - బ్రహ్మ - నిరాకరోత్ - అనిరాకరణం - అస్తు - అనిరాకరణం—మే-అస్తు-తత్ - ఆత్మని - నిరతే - యే - ఉపనిషత్సు - ధర్మాః - తే - మయి-సన్తు - తే - మయి- సన్తు.

తా :- ఉపనిషత్తులచే ప్రబోధింపబడిన బ్రహ్మము. నాయొక్క అంగములు, వాక్కు, నేత్రములు, శ్రోత్రములు, ప్రాణములు, బలము, ఇంద్రియములు మొదలగువానిని రక్షించుగాక! బ్రహ్మము నన్ను నిరాదరణ చేయకయుండునుగాక! నేను బ్రహ్మమును నిరాదరణ చేయకుండునట్లు అనుగ్రహించుగాక! నా విషయమున బ్రహ్మమునకు ఆదరము కలుగుగాక! నేను ఆత్మజ్ఞాన నిరతుడనై యుందునుగాక! ఉపనిషత్తులలో చెప్పబడిన ధర్మములు నాలో స్థిరపడియుండును గాక! త్రివిధ తాపములను శాంతింపబడునుగాక!

## 5. అథర్వణ వేదాంతర్గతమైన (మాండూక్యాది) ఉపనిషత్తులకు శాంతిమంత్రము:-

ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః, స్థిరై రంగై స్తుష్టువాగ్ంస స్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః॥ స్వస్తి న ఇన్ద్రో వృద్ధశ్రవాః। స్వస్తి నః పూషా విశ్వవేదాః, స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః, స్వస్తి నో బృహస్పతి ర్దధాతు॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః॥

పదవిభాగము :- ఓం - భద్రం, కర్ణేభిః - శ్రుణుయామ - దేవాః - భద్రం - పశ్యేమ - అక్షభిః - యజత్రాః - స్థిరైః - అంగైః - తుష్టువాగ్ంసః - తనూభిః - వ్యశేమ - దేవహితం - యత్ - ఆయుః - స్వస్తి - నః - ఇంద్రః - వృద్ధశ్రవాః - స్వస్తి - నః - పూషా - విశ్వ వేదాః-స్వస్తి - నః - తార్క్ష్యః - అరిష్టనేమిః - స్వస్తి - నః - బృహస్పతిః - దధాతు.

తా :- దేవతలారా! మేము (జ్ఞాన) ప్రకాశ యుక్తులమై శుభమైనదానినే చెవులతో విందుముగాక! యజనశీలురమైయుండి శుభమునే కన్నులతో చూతుము గాక! బలమైన అవయవాలతో ఆరోగ్యముగా ఉండి మిమ్ము స్తుతించుచు మాకు విధించిన ఆయుష్కాలము వరకు జీవించెదముగాక! పురాతనుడు ప్రసిద్ధుడు, అధికకీర్తి గలవాడు అయిన ఇంద్రుడు, సర్వమును తెలిసిన సూర్యుడు (పూషా), మిక్కిలి వేగముగల వాయుదేవుడు, మాలోని ఆధ్యాత్మిక సంపదను రక్షించు బృహస్పతి, వీరందరు మాకు విషయమును గ్రహించగల బుద్ధి కౌశలమును, వాటిని అనుసరించగల హృదయధైర్యమును ఇచ్చి అనుగ్రహింతురుగాక! త్రివిధ తాపములు శాంతింపబడునుగాక!

# 108 ఉపనిషత్తులలో నిగూఢముగానున్న మహావాక్యనక్షత్రమాల

1. ఈశావాస్యమిదం సర్వం (ఈశావాస్యోపనిషత్) 2. మనస్తత్ర లయం యాతి తద్విష్ణోః పరమం పదం (నాదబిందూపనిషత్) 3. ఆత్మావాఇదమేక ఏవాగ్ర ఆసీత్ (ఐతరేయోపనిషత్) 4. సర్వంఖల్విదం బ్రహ్మ (ఛాందోగ్యోపనిషత్) 5. ఏకోదేవస్సర్వ భూతేషు గూఢః (కైవల్య) 6. మన ఏవమనుష్యాణాం కారణం బంధమోక్షయోః (అమృతబిందూపనిషత్) 7. ఓమిత్యే కాక్షరం బ్రహ్మ, ఓమిత్యేతేన రేచయేత్ (అమృతనాదోపనిషత్) 8. చిత్తమేవహి సంసారం (మైత్రాయణ్యుపనిషత్) 9. యస్మిన్సర్వమిదం ప్రోతం బ్రహ్మ స్థావర జంగమం (మంత్రిక) 10. బ్రహ్మైవాహం సర్వవేదాంత వేద్యం (సర్వసారోపనిషత్ 11. ప్రజ్ఞానం బ్రహ్మ (ఐతరేయ) 12. తత్త్వమసి (ఛాందోగ్య) 13. అహంబ్రహ్మాఽస్మి (బృహదారణ్యకోపనిషత్) 14. అయమాత్మాబ్రహ్మ (మాండూక్యోపనిషత్) 15. ఏకమేవాఽ ద్వితీయం, సన్నామరూపవివర్జితమ్ (శుకరహస్యోపనిషత్) 16. ఓమిత్యేకాక్షరం బ్రహ్మ ధ్యేయం సర్వముముక్షుభిః (ధ్యానబిందు) 17. సోఽహంచిన్మాత్రమేవేతి చిన్తనం ధ్యానముచ్యతే (త్రిశిఖిబ్రాహ్మణ) 18. యావత్ దృష్టిః భ్రువోర్మధ్యే తావత్కాలం భయం కుతః? (యోగచూడామణి) 19. బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా (శరభోపనిషత్) 20. ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ (పైంగలోపనిషత్) 21. అహం సచ్చిత్ప రానంద బ్రహ్మైవాఽస్మి (మహోపనిషత్) 22. సఏష సర్వభూతాన్తరాత్మా (అధ్యాత్మ) 23. త్యాగేనైకే అమృతత్వమానశుః (అవధూత) 24. బ్రహ్మవిదాప్నోతిపరం (భస్మజాబాల) 25. హరేరామ హరేరామ రామరామ హరేహరే। హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరే హరే॥ (కలిసంతారణ) 26. అస్తిభాతిప్రియం రూపం నామచేత్యంశ పంచకమ్ (సరస్వతీ రహస్య) 27. అశబ్దమస్పర్శమరూప మవ్యయం తథాఽరసం నిత్య మగంధ వచ్చయత్ (ముక్తికోపనిషత్)

# 108 ఉపనిషత్తుల వివరములు

## ఋగ్వేదీయములు - 11

1 ఐతరేయ 2 కౌషీతకిబ్రాహ్మణ 3 నాదబిందు 4 ఆత్మబోధ 5 నిర్వాణ 6 ముద్గల 7 అక్షమాలికా 8 త్రిపుర 9 సౌభాగ్యలక్ష్మి 10 బహ్వృచ 11 సరస్వతీ రహస్య

## శుక్లయజుర్వేదీయములు - 19

1 ఈశావాస్య 2 బృహదారణ్యక 3 జాబాల 4 హంస 5 పరమహంస 6 సుబాల 7 మంత్రిక 8 నిరాలంబ 9 త్రిశిఖిబ్రాహ్మణ 0 మండల బ్రాహ్మణ 11 అద్వయతారక 12 పైంగల 13 భిక్షుక 14 తురీయాతీత 15 అధ్యాత్మ 6 తారసార 17 యాజ్ఞవల్క్య 18 శాట్యాయని 19 ముక్తిక

## కృష్ణయజుర్వేదీయములు -31

1 కఠ 2 తైత్తిరీయ 3 బ్రహ్మ 4 కైవల్య 5 శ్వేతాశ్వతర 6. గర్భ 7 నారాయణ 8 అమృతబిందు 9 అమృతనాద 10 కాలాగ్నిరుద్ర 11 క్షురిక 12 సర్వసార 13 శుక రహస్య 14 తేజోబిందు 15 ధ్యానబిందు 16 బ్రహ్మవిద్య 17 యోగతత్త్వ 18 దక్షిణామూర్తి 19 స్కంద 20 శారీరక 21 యోగశిఖ 22 ఏకాక్షర 23 అక్షి 24 అవధూత 25 కఠశ్రుతి 26 రుద్రహృదయ 27 యోగకుండలిని 28 పంచబ్రహ్మ 29 ప్రాణాగ్నిహోత్ర 30 వరాహ 31 కలిసంతారణ

## సామవేదీయములు - 16

1 కేన 2 ఛాందోగ్య 3 ఆరుణిక 4 మైత్రాయణి 5 మైత్రేయ 6 వజ్రసూచిక 7 యోగచూడామణి 8 వాసుదేవ 9 మహత్ 10 సన్న్యాస 11 అవ్యక్త 12 కుండిక 13 సావిత్రి 14 రుద్రాక్షజాబాల 15 దర్శన 16 జాబాలి

## అథర్వణవేదీయములు - 31

1 ప్రశ్న 2 ముండక 3 మాండూక్య 4 అథర్వశిర 5 అథర్వశిఖ 6 బృహజ్జాబాల 7 నృసింహతాపిని 8 నారద పరిబ్రాజక 9 సీత 10 శరభ 11 మహానారాయణ 12 రామరహస్య 13 రామతాపిని 4 శాండిల్య 15 పరమహంస పరిబ్రాజక 16 అన్నపూర్ణ 17 సూర్య 18 ఆత్మ 19 పాశుపతబ్రహ్మ 20 పరబ్రహ్మ 21 త్రిపుర తాపిని 22 దేవి 23 భావన 24 భస్మజాబాల 25 గణపతి 26 మహావాక్య 27 గోపాలతాపిని 28 కృష్ణ 29 హయగ్రీవ 30 దత్తాత్రేయ 31 గరుడ

(నిర్ణయ సాగర్ ప్రెస్ బొంబాయివారు ప్రచురించిన శుద్ధప్రతి ప్రకారము ముక్తికోపనిషత్తులో ఈ వివరములు కలవు)

## సన్న్యాసమును సాధనముగా బ్రహ్మవిద్యను బోధించిన ఉపనిషత్తులు :-

1. ఆరుణికోపనిషత్ 2. సన్న్యాసోపనిషత్ 3. కఠోపనిషత్ 4. కుండికోపనిషత్ 5. పరమహంసోపనిషత్ 6. మైత్రేయోపనిషత్ 7. బ్రహ్మోపనిషత్ 8. జాబాలోపనిషత్ 9. నారద పరివ్రాజకోపనిషత్ 10. నిర్వాణోపనిషత్ 11. భిక్షుకోపనిషత్ 12. తురీయాతీతోపనిషత్ 13. పరమహంస పరివ్రాజకోపనిషత్ 14. పరబ్రహ్మోపనిషత్ 15. అవధూతోపనిషత్ 16. యాజ్ఞవల్క్యోపనిషత్ 17. శాట్యాయనీయోపనిషత్.

## యోగవిద్యలను సాధనముగా బ్రహ్మవిద్యను బోధించిన ఉపనిషత్తులు ;-

1. అద్వయతారకోపనిషత్ 2. అమృత నాదోపనిషత్ 3. క్షురికోపనిషత్ 4. తేజోబిందూపనిషత్ 5. త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్ 6. దర్శనోపనిషత్ 7. ధ్యాన బిందూపనిషత్ 8. నాద బిందూపనిషత్ 9. బ్రహ్మ విద్యోపనిషత్ 10. మండల బ్రాహ్మణోపనిషత్ 11. యోగ కుండల్యుపనిషత్ 12. యోగచూడామణ్యుపనిషత్ 13. యోగతత్త్వోపనిషత్ 14. యోగ శిఖోపనిషత్ 15. వరాహోపనిషత్ 16. శాండిల్యోపనిషత్ 17. హంసోపనిషత్.

## వేదాంత విజ్ఞానమును సాధనముగా బ్రహ్మ విద్యను బోధించిన ఉపనిషత్తులు:-

1. అక్ష్యుపనిషత్ 2. అధ్యాత్మోపనిషత్ 3. అన్నపూర్ణోపనిషత్ 4. ఆత్మోపనిషత్ 5. ఆత్మబోధోపనిషత్ 6. ఏకాక్షరోపనిషత్ 7. కౌషీతకి బ్రాహ్మణోపనిషత్ 8. గర్భోపనిషత్ 9. నిరాలంబోపనిషత్ 10. పైంగలోపనిషత్ 11. ప్రాణాగ్నిహోత్రోపనిషత్ 12. మంత్రికోపనిషత్ 13. మహోపనిషత్ 14. ముక్తికోపనిషత్ 15. ముద్గలోపనిషత్ 16. మైత్రాయణ్యుపనిషత్ 17. వజ్రసూచికోపనిషత్తు 18. శుకరహస్యోపనిషత్ 19. సర్వసారోపనిషత్ 20. సావిత్ర్యుపనిషత్ 21. సుబాలోపనిషత్ 22. సూర్యోపనిషత్ 23. స్కందోపనిషత్ 24. శారీరకోపనిషత్

## వైష్ణవ సిద్ధాంతమును సాధనముగా బ్రహ్మవిద్యను బోధించిన ఉపనిషత్తులు:-

1. అవ్యక్తోపనిషత్ 2. కలిసంతారణోపనిషత్ 3. కృష్ణోపనిషత్తు 4. గారుడోపనిషత్తు 5. గోపాలతాపిన్యుపనిషత్తు 6. తారసారోపనిషత్తు 7. మహానారాయణోపనిషత్తు 8. దత్తాత్రేయోపనిషత్తు 9. నారాయణోపనిషత్తు 10. నృసింహతాపిన్యుపనిషత్తు 11. రామతాపిన్యుపనిషత్తు 12. రామరహస్యోపనిషత్తు 13. వాసుదేవోపనిషత్తు 14. హయగ్రీవోపనిషత్

## శైవసిద్ధాంతమును సాధనముగా బ్రహ్మవిద్యను బోధించిన ఉపనిషత్తులు :-

1. అక్షమాలికోపనిషత్తు 2. అథర్వశిరోపనిషత్తు 3. కాలాగ్నిరుద్రోపనిషత్తు 4. అథర్వశిఖోపనిషత్తు 5. కైవల్యోపనిషత్తు 6. గణపత్యుపనిషత్తు 7. జాబాల్యుపనిషత్తు 8. దక్షిణామూర్త్యుపనిషత్తు 9. పంచబ్రహ్మోపనిషత్తు 10. బృహజ్జాబాలోపనిషత్తు 11. భస్మజాబాలోపనిషత్తు 12. రుద్రాక్షజాబాలోపనిషత్తు 13. శరభోపనిషత్తు 14. శ్వేతాశ్వతరోపనిషత్తు 15. రుద్రహృదయోపనిషత్తు

## శక్తి (దేవీ) సిద్ధాంతమును సాధనముగా బ్రహ్మవిద్యను బోధించిన ఉపనిషత్తులు :-

1. త్రిపురోపనిషత్తు 2. త్రిపురతాపిన్యుపనిషత్తు 3. దేవ్యుపనిషత్తు 4. బహ్వృచోపనిషత్తు 5. భావనోపనిషత్తు 6. సరస్వతీ రహస్యోపనిషత్తు 7 సీతోపనిషత్తు 8. సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్తు.

# బృహజ్జాబాలోపనిషత్ - 26

(అథర్వణ వేదాంతర్గతము (అథర్వణవేదశాంతిపాఠము/మంత్రము పేజీ 529 చూడుము)

శ్లో॥ యద్ జ్ఞానాగ్నిస్స్వాతిరిక్త భ్రమం భస్మకరోతి తత్ ।
బృహజ్జాబాలనిగమ శిరోవేద్య మహం మహః ॥

## ప్రథమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ ఓం. ఆపోవా ఇద మాసం త్సలిలమేవ, స ప్రజాపతి రేకః పుష్కరపర్ణే సమభవత్, తస్యాంతర్మనసి కామ స్సమవర్తత, ఇదగ్ం సృజేయ మితి, తస్మా ద్యత్పురుషో మనసాఽభిగచ్ఛతి, తద్వాచా వదతి, తత్కర్మణా కరోతి, త దేషాభ్యనూక్తా, కామ స్తదగ్రే సమవర్తతాధి, మనసో రేతః ప్రథమం యదాసీత్, సతో బంధు మసతి నిరవిందన్, హృది ప్రతీష్యా కవయో మనీషేతి, ఉపైనం తదుపనమతి, యత్కామో భవతి, య ఏవం వేద [1]

తా:- ఈ జగత్తంతయు ఉత్పత్తికి ముందుగా నీరుగా ఉండెను. అప్పుడొక తామరాకునందు ప్రజాపతి ఆవిర్భవించిఉండెను. అతని మనస్సున కోరికకల్గెను- ఈ జగత్తును సృష్టించెదనని ప్రజాపతికి వాక్శరీర ప్రవృత్తుల కన్న మున్నుగా సర్వప్రవృత్తి హేతువైన కామము మనస్సులో కల్గెను. కాన ఆ ప్రజాపతి సంతతిలోనివాడైన ప్రతి పురుషుడును మనస్సుతో దేనిననుకొనునో, దానినే వాక్కుతో పలుకును. దానిని కర్మతోచేయును. ఇదే చెప్పబడినది. కోరిక ముందుగా కలుగును. అది మనస్సున కలుగును. ఈ విషయమే మరొకచోట చెప్పబడినది. సృష్టికాలమందు ముందుగా అభిలాష కలిగెను. ఎప్పుడు మనస్సుకు మొదటి కార్యము కల్గునో అది సృష్టి విషయేచ్ఛారూపమునపుట్టెను. బుద్ధిమంతులైన విద్వాంసులు (తత్తత్సృష్టిగతులగు ప్రజాపతులు) తమ చిత్తమున ప్రత్యేకముగా నిశ్చయించి, విద్యమాన వ్యక్త జగత్తునకు ఉత్పత్తి హేతువైన కామమును అవ్యక్తకారణమున నిష్కృష్టగాపొందిరి. (ఈ సృష్టిలోనే కాదు. ప్రతి సృష్టిలోను ప్రజాపతులు ముందుగా కామమునే పొందిరని అర్థము) ఎవడికీరీగా కామమహిమ నెరుగునో వాడు ఏ కోరిక కలవాడగునో ఆ వస్తువు ఈ వేత్తను పొందును.

మం. శ్లో॥ సతపోఽతప్యత,సతప స్తప్త్వా, సఏతం భుసుండః కాలాగ్ని రుద్ర మగమ దాగత్య భో విభూతే ర్మాహాత్మ్యం బ్రూహీతి, తథేతి ప్రత్యవోచత్, భుసుండ వక్ష్యమాణం

కమితి, విభూతి రుద్రాక్షయో ర్మాహాత్మ్యం బభాణేతి, ఆదావేవ పైప్పలాదేన సహోక్తమితి తత్ఫలశ్రుతిః [2]

తా:- అతడు తపస్సు చేసెను. తపస్సుచేసిన తరువాత, భుసుండుడు కాలాగ్ని రుద్రునిచేరి. అయ్యా! నాకు విభూతి మాహాత్మ్యమును చెప్పుమని కోరెను. అట్లె అనెను. భుసుండుడా! ఏమి చెప్పవలెను? విభూతి రుద్రాక్షలయొక్క మాహాత్మ్యమును చెప్పుమనెను. ఇది మునుపే పైప్పలాదునితోకూడా చెప్పబడినది అని చెప్పెను.

మం. శ్లో॥ తస్యోర్ధ్వం కింవదామేతి,బృహజ్జాబాలాభిధాం ముక్తిశ్రుతింమమోపదేశంకురుష్వేతి ఓం తథేతి, సద్యోజాతా త్పృథివీ తస్యాః స్యాన్నివృత్తిః, తస్యాః కపిలవర్ణా నందా, తద్గోమయేన విభూతిర్జాతా [3]

తా:- ఇక ఇటుపై ఏమి చెప్పవలెను? అనగా, బృహజ్జాబాలమను ముక్తి శ్రుతిని (ఉపనిషత్తును) నాకుపదేశము చేయుమనెను. ఓ అట్లే అనెను. సద్యోజాతమునుండి పృథివి పుట్టినది. దాని నుండి నివృత్తి కల్గినది. దాని నుండి కపిలవర్ణయగు గోవు (నంద) కల్గినది. ఆ గోమయము నుండి విభూతి పుట్టినది.

మం. శ్లో॥ వాసుదేవా దుదకమ్, తస్మాత్ ప్రతిష్ఠా, తస్యాః కృష్ణవర్ణా భద్రా, తద్గోమయేన భసితం జాతమ్, అఘోరా ద్వహ్నిః, తస్మా ద్విద్యా, తస్యారక్తవర్ణా సురభిః,- తద్గోమయేనభస్మ జాతమ్,తత్పురుషాద్వాయుఃతస్మాచ్ఛాంతిః తస్యాః శ్వేతవర్ణాసు శిలా, తస్యా గోమయేన క్షారం జాతమ్। ఈశానా దాకాశమ్, తస్మా చ్ఛాంత్యతీతా, తస్యాశ్చిత్రవర్ణా సుమనా, తద్గోమయేన రక్షా జాతా, విభూతి ర్భసితం భస్మక్షారం రక్షేతి భస్మనో భవంతి పంచనామాని, పంచభి ర్నామభిర్భృశ మైశ్వర్యకారణా ద్భూతిః, భస్మ సర్వాఘభక్షణాత్, భాసనా ద్భసితమ్, క్షారణాదాపదాం క్షారం,భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాపస్మార భవభీతిభ్యోభిరక్షణా ద్రక్షేతి [4]

తా - వామదేవుని నుండి ఉదకము పుట్టినది. దానినుండి ప్రతిష్ఠ కల్గినది. దానినుండి కృష్ణవర్ణయగు భద్ర (గోవు) పుట్టినది. ఆ గోమయమునుండి భసితము కల్గినది. అఘోరుని నుండి వహ్ని కల్గినది. దానినుండి విద్య కల్గినది.దాని నుండి రక్తవర్ణయగు సురభి (గోవు) కల్గినది. ఆ గోమయము నుండి భస్మ కల్గినది. తత్పురుషుని నుండి వాయువు పుట్టినది. దాని నుండి శాంతి కల్గినది. దానినుండి శ్వేతవర్ణయగు సుశీల (గోవు) కలిగినది. ఆ గోమయము నుండి క్షారము కల్గినది. ఈశానునినుండి ఆకాశము కల్గినది. దానినుండి అతీతమైన శాంతి కల్గినది. దానినుండి చిత్రవర్ణయగు సుమన (గోవు) కల్గినది. ఆ గోమయమునుండి రక్ష కల్గినది. ఇట్లు విభూతి, భసితము, భస్మ క్షారము, రక్ష అని భస్మకు అయిదు పేర్లు కల్గినవి. ఈ అయిదు పేర్లకు వ్యుత్పత్త్యర్థములేవనగా - ఎక్కువగా ఐశ్వర్యమునకు కారణమగుటచే

...ూతి (విభూతి) అనియు, సర్వపాపములను భక్షించుటచే భస్మ అనియు, ప్రకాశించుటచే భసితమనియు, ఆపత్తులను ...శనముచేయునదికాన క్షారమనియు, భూత, ప్రేత, పిశాచ, బ్రహ్మరాక్షస, అపస్మార సంసారములవలన కలుగు ...యమువలన రక్షించుటచే రక్షయనియు పేర్లు కల్గినవి.

# ద్వితీయం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ భుసుండః కాలాగ్నిరుద్ర మగ్నీ షోమాత్మకం భస్మస్నానవిధిం పప్రచ్ఛ, అగ్నిర్యథైకో భువనం ప్రవిష్టో రూపం రూపం ప్రతిరూపో బభూవ, ఏకం భస్మ సర్వభూతాంత రాత్మా రూపం రూపం ప్రతిరూపో బహిశ్చ [1]

తా:- తరువాత భుసుండుడు కాలాగ్నిరుద్రుని అగ్నీషోమాత్మకమైన భస్మస్నాన విధిని గూర్చి ప్రశ్నించెను. ఏ రీతిగా అగ్ని లోకమును ప్రవేశించినవాడై ప్రతిదానియందు చేరి ఆ రూపమునే పొందెనో అట్లే ఒక్కటే భస్మ సర్వభూతములయొక్క అంతరాత్మయై లోపల బయట తద్రూపమైనది.

మం. శ్లో॥ అగ్నిషోమాత్మకం విశ్వ మిత్యగ్ని రాచక్షతే, రౌద్రీ ఘోరా యా తైజసీ తనూః సోమ శ్శక్త్యమృతమయః, శక్తికరీ తనూః, అమృతం యత్ప్రతిష్ఠా సా తేజో విద్యాకలా స్వయమ్, స్థూలసూక్ష్మేషు భూతేషు స ఏవ రసతేజసీ, ద్వివిధా తేజసో వృత్తి స్సూర్యాత్మా చా నలాత్మికా [2]

తా:- విశ్వమంతయు అగ్నిషోమాత్మకము-అగ్ని-సోముల స్వరూపము. రుద్రసంబంధమైన ఘోరమైన ఏ తైజస శరీరమున్నదో అదే అగ్ని అందురు. సోముడు శక్తి, అమృతమయుడు. అతని తనువు శక్తికరి, ప్రతిష్ఠయే అమృతము. అది స్వయము తేజోవిద్యాకళ. ఆ రసతేజస్సులే స్థూలసూక్ష్మభూతములందంతట వ్యాప్తములైనవి. తేజస్సుయొక్క వృత్తి రెండు విధములుగా ఉన్నది. సూర్యాత్మ అగ్న్యాత్మ అవి.

మం. శ్లో॥ తథైవ రసశక్తిశ్చ సోమాత్మా చానలాత్మికా, వైద్యుదాదిమయం తేజో మధురాది మయో రసః తేజోరసవిభేదైస్తు వృత్తమేతచ్చరాచరమ్, అగ్నేరమృత నిష్పత్తి రమృతే నాగ్ని రేధతే, అత ఏవ హవిః క్లృప్త మగ్నీషోమాత్మకం జగత్, ఊర్ధ్వశక్తిమయస్సోమ అధోశక్తిమయోఽనలః। తాభ్యాం సంపుటిత స్తస్మాచ్ఛశ్వ ద్విశ్వ మిదం జగత్॥ అగ్నే రూర్ధ్వం భవత్యేషా యావ త్సౌమ్యం పరామృతమ్। యావ దగ్న్యాత్మకం సౌమ్య మమృతం విసృజ

త్యధః॥ అతఏవహి కాలాగ్ని రధస్తాచ్ఛక్తిరూర్ధ్వగా। యావ దాదహనశ్చోర్ధ్వ మధస్తాత్పావనం భవేత్॥ ఆధారశక్త్యావధృతః కాలాగ్ని రయ మూర్ధ్వగః। తథైవ నిమ్నగస్సోమ శ్శివశ్శక్తి పదాస్పదః। శివశ్చోర్ధ్వమయశ్శక్తి రూర్ధ్వశక్తిమయ శ్శివః।తదిత్థం శివశక్తిభ్యాంనావ్యాప్త మిహ కించన॥అసకృచ్చాగ్నినా దగ్ధం జగత్తద్భస్మ సాత్కృతమ్। అగ్నే ర్వీర్య మిదం ప్రాహు స్తద్వీర్యం భస్మ యత్తతః॥ యశ్చేత్థం భస్మ సద్భావం జ్ఞాత్వాభి స్నాతి భస్మనా। అగ్ని రిత్యాదిభిర్మంత్రైర్దగ్ధపాప స్స ఉచ్యతే॥ అగ్నే ర్వీర్యంచ తద్భస్మ సోమేనాప్లావితం పునః। [3]

తా:— అట్లే రసశక్తి సోమాత్మ, అనలాత్మ (అగ్న్యాత్మ)గా ఉన్నది. వైద్యుదాది (మెరుపు) మయము తేజస్సు, మధురాదిమయము రసము. ఈ చరాచర జగత్తంతయు తేజోరసభేదములతో నిండియున్నది. అగ్ని వలన అమృతము పుట్టుచున్నది. అమృతమువలన అగ్ని వృద్ధిపొందుచున్నది. కావుననే జగత్తు అగ్నిషోమాత్మకమైన హవిః క్లిప్తము (హవిస్సుతో నిండినది)నై యున్నది. సోముడు ఊర్ధ్వశక్తిమయుడు, అగ్ని అధశ్శక్తిమయుడు, కావున ఈ జగత్తు వారిద్దరితో సంపుటితమై (వ్యాప్తమై) యున్నది. సౌమ్యమైన (సోమసంబంధమైన) పరామృతము అగ్నికి ఊర్ధ్వమున (పైన) ఉండును. అగ్న్యాత్మకమైన సౌమ్యమైన అమృతము క్రిందికి విడువబడును. అందుచేతనే కాలాగ్ని క్రిందను, శక్తిపైకి ఉన్నవి. దాహశక్తి పైకి, పావనశక్తి క్రిందికి ఉన్నవి. ఆధారశక్తితో కూడిన కాలాగ్ని పైన ఉన్నాడు. శివశక్తి స్థానమున ఉన్న సోముడు క్రింద ఉన్నాడు. శివుడు ఊర్ధ్వమయమైన శక్తి, ఊర్ధ్వశక్తిమయుడు శివుడు. ఇట్లు శివశక్తులచే వ్యాప్తముకానిదేదియునులేదు. ఈ జగత్తు ఎన్నో పర్యాయములు అగ్నిచే దగ్ధము చేయబడినది. ఇది అగ్ని యొక్క వీర్యము (బలము)గా చెప్పుదురు. ఎందువలన భస్మ అగ్నివీర్యమో, అందుచే ఈ రీతిగా భస్మ అగుటను తెలిసికొని ఎవరైతే భస్మస్నానముచేయునో, వాడు అగ్ని రిత్యాది మంత్రములచే దహింపబడిన పాపములు కలవాడుగా చెప్పబడుచున్నాడు. అగ్ని వీర్యమైన ఆ భస్మ సోమునిచే తిరిగి తడుపబడినది.

మం. శ్లో॥ అయోగయుక్త్యా ప్రకృతే రధికారాయ కల్పతే। యోగయుక్త్యాతు తద్భస్మ ప్లావ్యమానం సమం తతః॥ శాక్తే నామృతవర్షేణ హ్యధికారా న్నివర్తతే। అతో మృత్యుంజయాయేత్థ మమృతప్లావనం సతామ్॥శివశక్త్యమృతస్పర్శే లబ్ధ ఏవ కుతో మృతిః॥ యో వేద గహనం గుహ్యం పావనం చ తతోదితమ్॥ అగ్నిషోమపుటం కృత్వా న స భూయోఽభిజాయతే। శివాగ్నినా తనుం దగ్ధ్వా శక్తిసోమామృతేన। యః ప్లావయేద్యోగమార్గేణ సోఽమృతత్వాయ కల్పతే॥ సోఽమృతత్వాయకల్పతే॥ [4]

తా :- యోగయుక్తిలేనిచో ప్రకృతియొక్క అధికారము కల్గును. యోగయుక్తిచే, ఆ భస్మ అంతట తడుప బడినచో శక్తిసంబంధమైన అమృతవర్షముచే అధికారమునుండి మరలును. పండితులను, సత్పురుషులను, అందుకే మృత్యువును జయించుటకై అమృతప్లావనము (అమృతముతో తడుపుట) చెప్పబడినది. శివశక్తికల అమృత స్పర్శ కల్గినచో మరణమెట్లు కల్గును? గహనము, గుహ్యము, పావనమునైన దీనినెవడు తెలిసికొనునో, అతడు అగ్నీషోమ పుటము(సంపుటము) చేసి, పునర్జన్మనందడు. శివాగ్నిచే తనువును దగ్ధముచేసి, శక్తిసోమామృతముచే యోగమార్గముచే ఎవడు ప్లావనము (తడుపుట) చేయునో, వాడు అమరుడగును. అమరుడే అగును.

# తృతీయం బ్రాహ్మణమ్

మ. శ్లో॥ అథ భుసుండః కాలాగ్ని రుద్రం విభూతియోగ మనుబ్రూహీతి హోవాచ, వికటాంగా మున్మత్తాం మహాఖలాం మలినా మశివాది చిహ్నాన్వితాం పునర్ధేనుం కృశాంగాం వత్సహీనా మశాంతా మదుగ్ధదోహినీం నిరింద్రియాం జగ్ధతృణాం కేశచేలాస్థిభక్షిణీం సంధినీం నవప్రసూతాం రోగార్తాం గాం విహాయ ప్రశస్త గోమయమాహరే ద్గోమయం ఖస్థం గ్రాహ్యం శుభేస్థానే వా పతిత మపరిత్యజ్యాత ఊర్ధ్వం మర్దయే ద్గవ్యేన గోమయ గ్రహణం కపిలావా ధవళావా అలాభే తదన్యా గౌస్స్యాద్దోషవర్జితా కపిలా గో భస్మోక్తం లబ్ధగోభస్మనాచే దన్యగోక్షారం యత్ర క్వాపి స్థితం చ యత్తన్న హి ధార్యం సంస్కారసహితం ధార్యమ్, తత్రైతే శ్లోకా భవంతి, విద్యా శక్తి స్సమస్తానాం శక్తి రి త్యభిధీయతే। గుణత్రయాశ్రయావిద్యా సావిద్యాచ తదాశ్రయా॥ గుణత్రయ మిదం ధేనుర్విద్యాభూద్గోమయం శుభమ్। మూత్రం చోపనిషత్ప్రోక్తం కుర్యా ద్భస్మ తతః పరమ్॥ [1]

తా :- తరువాత భుసుండుడు కాలాగ్నిరుద్రుని విభూతియోగము (విభూతినెట్లు సేకరించవలెనో) చెప్పుమని పలికెను. అతడు చెప్పుచున్నాడు. వికటమైన అవయవములు కలది, పిచ్చెక్కినది. బాగా చెడ్డది (పోట్లు, తన్నులుకలది) మలినమైనది, చెడులక్షణములు (సుడులువగైరా) కలది, పాలియ్యనది, చిక్కినది, దూడలేనిది, శాంతము కానిది, పాలు పితకనిది, ఓపికలేనిది, (కొన్ని అవయవములులేనిది) గడ్డిసమలలేనిది, తలవెంట్రుకలు గుడ్డలు ఎముకలు తినునది, క్రొత్తగా యీనినది, రోగముతో బాధపడునది, అయిన గోవులను వదలిపెట్టి, ఈ చెప్పిన అవలక్షణములేని ప్రశస్తమైన గోవుయొక్క గోమయమును తీసికొనవలెను. పైకైనంతలో పేడవేయుమంతగానే సంగ్రహించవలెను. లేదా మంచి ప్రదేశమున వేసినదానినైనను తీసికోవలెను. తీసికొన్నది క్రిందపారవేయక, మర్దించవలెను. మర్దనము గవ్యముచేతనే చేయవలెను. గోమయమును గ్రహించునపుడు ఆ ఆవు కపిలకాని, తెల్లయావుకాని, అట్టివి లభించనిచో, ఏదైనాసరే కాని దోషములులేనిది కావలెను. ఎక్కడో ఒకచోటఉన్న ఎప్పుడోవేసిఉన్న గోమయము ధరింపదగదు. ఒకవేళ ధరింప

పలసివచ్చినచో సంస్కారసహితమైనదానిని ధరించవలెను. ఈ విషయమున శ్లోకములున్నవి. అందరికిని విద్యాశక్తియే శక్తి అనబడును. విద్య గుణత్రయము నాశ్రయించినది. గుణత్రయము విద్యగోస్వరూపము. కాన గోమయము శుభ ప్రదమైనది. గోమూత్రముకు అట్టిదే అని ఉపనిషత్తు చెప్పుచున్నది. అటుపైన భస్మగా తయారుచేయవలెను.

మం. శ్లో॥ వత్సస్తు స్మృతయ శ్చాస్య తత్సంభూతంతు గోమయమ్। ఆగావ ఇతి మంత్రేణ ధేనుం తత్రాభి మంత్రయేత్॥ గావో భగో గావ ఇతి ప్రాశ యేత్తర్పణం జలమ్। ఉపోష్యచ చతుర్దశ్యాం శుక్లే కృష్ణేఽథవా వ్రతీ॥ పరేద్యుః ప్రాత రుత్థాయ శుచి ర్భూత్వా సమాహితః। కృతస్నానో ధౌతవస్త్రః పయోర్థంచ సృజేచ్చగామ్॥ ఉత్థాప్య గాం ప్రయత్నేన గాయత్ర్యా మూత్ర మాహరేత్। [2]

తా:- దీనికి స్మృతులే దూడలు. వానివలన కలిగినదే గోమయము. "ఆగావః" అను మంత్రముతో ధేనువును, అభిమంత్రింపవలెను. "గావోభగోగావః" అను మంత్రముతో, నీటిని ప్రాశనచేయవలెను. శుక్లచతుర్దశినాడు కాని, కృష్ణ పక్ష చతుర్దశినాడు కాని ఉపవాసముండి, వ్రతముపట్టి, మరునాడు ఉదయముననేలేచి, శుచియై ఏకాగ్రమైన మనస్సుకలవాడై స్నానముచేసి, ఉతికిఆరవేసిన వస్త్రము కట్టుకొని, పాలకై ఆవును సిద్ధముచేయవలెను. గోవును ప్రయత్నముతో లేపి మూత్రమును గ్రహించవలెను.

మం. శ్లో॥ సౌవర్ణే రాజతే తామ్రే ధారయే న్మృణ్మయే ఘటే, పౌష్కరేథ పలాశేవా పాత్రే గోశృంగ ఏవవా, ఆదధీతహి గోమూత్రం గంధద్వారేతి గోమయమ్। అభూమిపాతం గృహ్ణీయా త్పాత్రే పూర్వోదితే గృహీ, గోమయం శోధయే ద్విద్వాన్ శ్రీర్మే భజతు మంత్రతః, అలక్ష్మీర్మ ఇతి మంత్రేణ గోమయం ధాన్యవర్జితం, సంత్వాసించామి మంత్రేణ గోమూత్రం గోమయే క్షిపేత్, పంచానాంత్వితి మంత్రేణ పిండానాంచ చతుర్దశ, కర్యా త్సంశోధ్య కిరణై స్సౌరకై రాహరేత్తతః నిదధ్యా దథ పూర్వోక్తపాత్రే గోమయ పిండకాన్, స్వగృహ్యోక్తవిధానేన ప్రతిష్ఠా ప్యాగ్ని మీజయేత్, పిండాంశ్చ నిక్షిపేత్తత్ర ఆద్యంతం ప్రణవేనతు, షడక్షరస్య సూక్తస్య వ్యావృత్తస్య తథాక్షరైః, స్వాహాంతే జుహుయాత్తత్ర వర్ణ దేవాయ పిండకాన్, అఘారావాజ్యభాగౌచ ప్రక్షిపేద్వ్యాహృతీ స్సుధీః, తతో నిధన పతయే త్రయో వింశ జ్జుహోతిచ, హోతవ్యా పంచబ్రహ్మాది నమోహిరణ్య బాహవే, ఇతి సర్వాహుతీ ర్హుత్వా చతుర్థ్యంతైశ్చ మంత్రకైః, ఋతగ్ంం సత్యం కద్రుద్రాయ యస్యవై కంకతీతిచ, [3]

తా :- బంగారుపాత్రలోగాని, వెండిపాత్రలోగాని, రాగిపాత్రలోగాని, మట్టికుండలోగాని, తామరాకుతోకాని, గోవుకొమ్మునందుకాని గోమూత్రమును గ్రహించవలెను. "గంధద్వారాం" అను మంత్రముతో గోమయమును తీసికొవలెను. గృహస్థు ముందుచెప్పిన పాత్రలోనికి భూమిమీదపడనంతలో గ్రహించవలెను. "శ్రీర్మేభజతు" అను మంత్రముతో గోమయమును శోధించవలెను. "అలక్ష్మీర్మే నశ్యతు" అను మంత్రముతో ధాన్యములులేనట్లు చేయవలెను. "సంత్వాసించామి యజుషా ప్రజామాయుర్ధనంచ" అను మంత్రముతో గోమూత్రము గోమయమున పోయవలెను. "పంచానాం" అను మంత్రముతో పదునాలుగు ఉండలుగా చేయవలెను. ఎండలో ఎండించి ఉంచవలెను. తర్వాత పూర్వోక్తమైన పాత్రలో గోమయపిండములను (పేడముద్దలను) ఉంచవలెను. స్వగృహ్యోక్త విధానమున అగ్నిని ప్రజ్వలింపచేయవలెను. దానిలో ప్రణవముతో (ఓంకారముతో) ఆ గోమయ పిండములను వేయవలెను. వ్యాప్తమైన షడక్షరసూక్తముయొక్క అక్షరములతో (ఓంనమశ్శివాయ కావచ్చును) స్వాహా అనచు ఆయా వర్ణదేవునికొరకుగా హోమముచేయవలెను. ఆఘారములు, ఆజ్యభాగములు, వ్యాహృతులతో హోమముచేయవలెను. తరువాత ప్రధాన హోమములుగా నిధనపతయే స్వాహా, మున్నగు ఇరువదిమూడు హోమములు చేయవలెను. పంచబ్రహ్మలను, "నమో హిరణ్యబాహవే" అని చతుర్థ్యంతమంత్రములతో సర్వాహుతులు చేయవలెను. "ఋతగ్ం సత్యం" అని, "కద్రుద్రాయ" అని, "యస్యవైకంకతి" అను మంత్రములతో హోమములు చేయవలెను.

మం. శ్లో॥ ఏతైశ్చ జుహుయాద్విద్వా ననాజ్ఞాతత్రయం తథా, వ్యాహృతీ రథ హుత్వాచ తతః స్విష్టకృతం హువేత్, ఇధ్మ శేషంతు నిర్వర్త్య పూర్ణపాత్రోదకం తథా, పూర్ణామసీతి యజుషా జలేనాన్యేన బృంహయేత్, బ్రాహ్మణేష్వమృత మితి తజ్జలం శిరసి క్షిపేత్, ప్రాచ్యా మితి దిశం లింగైర్దిక్షు తోయం వినిక్షిపేత్, బ్రాహ్మణే దక్షిణాం దత్వా శాంత్యై పులక మాహరేత్, ఆహరిష్యామి దేవానాం సర్వేషాం కర్మగుప్తయే, జాతవేదస మేనం త్వాం పులకైశ్ఛాదయామ్యహమ్, మంత్రేణానేన తం వహ్నిం పులకైశ్ఛాదయేత్తతః, [4]

తా :- మంత్రములతో హోమములుచేసి, అనాజ్ఞాతత్రయమును, వ్యాహృతులను, స్విష్టకృత్తును చెప్పి హోమములు చేయవలెను. ఇధ్మశేషమును నిర్వర్తించి, పూర్ణపాత్రోదకమును "పూర్ణమసి" అను మంత్రముతో మరొక నీటితో కలుపవలెను. "బ్రాహ్మణేష్వమృతగ్ం హితం" అను మంత్రముతో ఆ నీటిని శిరస్సున చల్లుకొనవలెను. "ప్రాచ్యాందిశిదేవాఋత్విజోమార్జయంతాం, దక్షిణాయాం దిశిమాసాః పితరోమార్జయంతాం. ప్రతీచ్యాందిశిగృహాః పశవోమార్జయంతా ముదీచ్యాందిశ్యాప ఓషధయో వనస్పతయో మార్జయంతా మూర్ధ్వాయాందిశి యజ్ఞ సంవత్సరో యజ్ఞపతిర్మార్జయంతాం" అను మంత్రములతో పూర్వాది దిక్కుల ప్రోక్షించవలెను. బ్రాహ్మణునికి దక్షిణవిచ్చి, శాంతికై "పులక"మును తీసికొవలెను. "ఆహరిష్యామి దేవానాం... ఛాదయామ్యహం" (అందరిదేవతల కర్మరక్షణకై ఈ అగ్నిని పులకములతో కప్పుచున్నాను) అని యీ మంత్రములతో అగ్నిని పులకములతో కప్పవలెను.

మం. శ్లో॥ త్రిదినం జ్వలనస్థిత్యై ఛాదనం పులకైః స్మృతమ్ బ్రాహ్మణా న్భోజయేద్భక్త్యా స్వయం భుంజీత వాగ్యతః, భస్మాధిక్య మభీప్సుస్తు అధికం గోమయం హరేత్, దినత్రయేణ యది వా ఏకస్మి న్దివసేఽథవా, తృతీయేవా చతుర్థేవా ప్రాతః స్నాత్వా సితాంబరః శుక్ల యజ్ఞోపవీతీచ శుక్లమాల్యాను లేపనః, శుక్లదంతో భస్మదిగ్ధో మంత్రేణానేన మంత్రవిత్ [5]

తా - మూడు రోజులు నిప్పు ఉండుటకై పులకముతో కప్పవలెను (గోమయపిండములకు పులకము అని అందురు నిప్పు నిలువయుండుటకై ఊకతో కప్పుట సంప్రదాయము) భక్తితో బ్రాహ్మణులకు భోజనముపెట్టి తాను భుజించవలెను వాఙ్నియమము (మౌనము) కలవాడై ఉండవలెను ఎక్కువ భస్మకావలెనన్నచో ఎక్కువ గోమయమును సంగ్రహించవలెను మూడవనాడుకాని ఒక్కరోజులోనేకాని నాల్గవనాడుకాని ఉదయమున స్నానముచేసి తెల్లని వస్త్రములు ధరించి తెల్లని జందెములువేసికొని తెల్లని పూలమాలలు గంధముపూసికొని పళ్ళుతెల్లగా తోమికొని భస్మపూసికొన్నవాడై మంత్రవేత్తయైనవాడు ఈ మంత్రముతో చెప్పబోవునట్లు చేయవలెను

మం. శ్లో॥ ఓం తద్బ్రహ్మేతి చోచ్చార్య పౌలకం భస్మ సంత్యజేత్, తత్ర చావాహన ముఖానుపచారాంస్తు షోడశ, కుర్యా ద్వ్యాహృతిభి స్త్వేవం తతోగ్ని ముపసంహరేత్, అగ్నేర్భస్మేతి మంత్రేణ గృహ్ణీయా ద్భస్మ చోత్తరమ్, అగ్ని రిత్యాదిమంత్రేణ త్రిమృజ్యథ తతః పరమ్, సంయోజ్య గంధసలిలైః కపిలామూత్రకేణ వా, చంద్రకుంకుమకాశ్మీర ముశీరం చందనం తథా, అగరుత్రితయం చైవ చూర్ణయిత్వా తు సూక్ష్మతః క్షిపేద్భస్మని తచ్చూర్ణ మోమితి బ్రహ్మమంత్రతః, ప్రణవే నాహరే ద్విద్వాన్ బృహతో వటకానథ అణోరణీయా నితిహి మంత్రేణచ విచక్షణః, ఇత్థం భస్మ సుసంపాద్య శుష్క మాదాయ మంత్రవిత్, ప్రణవేన విమృజ్యాథ సప్తప్రణవ మంత్రితమ్, ఈశానేతి శిరోదేశం ముఖం తత్పురుషేణతు, ఊరుదేశమఘోరేణ గుహ్యం వామేన మంత్రయేత్, [6]

ఓంతద్బ్రహ్మ అని ఉచ్చరించి పులక భస్మను వదలవలెను అక్కడ ఆవాహనాది షోడశోపచారములు వ్యాహృతులతో (ఓం భూః ఓం భువః ఓం సువ) చేయవలెను తరువాత అగ్నిని తీసివేయవలెను. అగ్నేర్భస్మ అను మంత్రముతో భస్మను గ్రహించవలెను అగ్ని రిత్యాది మంత్రముతో తుడువవలెను. (తుక్కవగై రాలేకుండ భస్మను శుభ్రపరచవలెను) గంధపు నీటితోగాని కపిలామూత్రముతోగాని భస్మను కలుపవలెను పచ్చకర్పూరము కుంకుమపువ్వు వట్టి వేళ్ళు చందనము అగరుత్రయమును మెత్తగా చూర్ణముచేసి వస్త్రగాలితముచేసి

ఓం అను బ్రహ్మమంత్రముతో భస్మలో ఆ మెత్తని చూర్ణమును కలుపవలెను, ఆ భస్మను ఉండలుగాచేసి ప్రణవముతో తీసికోవలెను. "అణోరణీయాన్" అను మంత్రమునుకూడ చెప్పవలెను. ఇట్లు భస్మము సంపాదించి, ఎండించి ఉంచుకో వలెను. ప్రణవముతో చేతిలోనికి తీసికొని సప్తప్రణవములతో మంత్రించవలెను. "ఈశానస్సర్వ విద్యానామీశ్వర స్సర్వ భూతానాం బ్రహ్మాధిపతిః బ్రహ్మణోధిపతిర్ బ్రహ్మ శివోమే అస్తు సదాశివోం॥" అను మంత్రముతో శిరస్సున ఉంచు కోవలెను. "తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి। తన్నో రుద్రః ప్రచోదయాత్" అను మంత్రముతో ముఖమున పెట్టుకోవలెను. "అఘోరేభ్యోథ ఘోరేభ్యో ఘోర ఘోరతరేభ్యః। సర్వేభ్యస్సర్వ శర్వేభ్యో నమో అస్తు విశ్వరూపేభ్యః॥" అను మంత్రముతో తొడలకు పూసికొనవలెను. "వామదేవాయనమో జ్యేష్ఠాయనమః శ్రేష్ఠాయనమః కాలాయనమః కలవి కరణాయనమో బలవికరణాయనమో బలాయనమోబలప్రమథనాయ నమస్సర్వభూత దమనాయ నమో మనోన్మనాయ నమః" అనుమంత్రముతో గుహ్య ప్రదేశమున రాసికొనవలెను.

మం. శ్లో॥ సద్యోజాతేన వై పాదాం త్సర్వాంగం ప్రణవేనతు, తత ఉద్ధూళ్య సర్వాంగ మాపాద తలమస్తకమ్, ఆచమ్య వసనం ధౌతం తతశ్చైత త్ప్రధారయేత్, పునరాచమ్య కర్మస్వం కర్తుమర్హసి సత్తమ, అథ చతుర్విధం భస్మ కల్పమ్, ప్రథమ మనుకల్పమ్, ద్వితీయ మువకల్పమ్,ఉపోవకల్పం తృతీయమ్,అకల్పం చతుర్థమ్, అగ్నిహోత్రసముద్భూతమ్, విరజానలజ మనుకల్పమ్, [7]

తా:- "సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయవై నమోనమః। భవే భవేనాతి భవేభవస్వమాం। భవోద్భ వాయనమః" అను మంత్రముతో పాదములకు పూసికోవలెను. ప్రణవముతో సర్వశరీరమును ఆపాదమస్తకము ఒంటి కంతట విభూతి రాసికొనవలెను. ఆచమనముచేసి, ఉతికి ఆరవేసిన వస్త్రమునుకట్టుకోవలెను. అప్పుడు తిరిగి ఆచమనము చేసి, నిత్యకర్మానుష్ఠానము చేయుటకు కర్హుడగును. ఈ భస్మకల్పము నాలుగు విధములు:- ఒకటి అనుకల్పము, రెండు ఉపకల్పము, మూడు ఉపోపకల్పము, నాలుగు అకల్పము. విరజాగ్ని నుండి పుట్టినది అనుకల్పము.

మం. శ్లో॥ వనేశుష్కం శకృత్సంగృహ్య కల్పోక్త విధినా కల్పిత ముపకల్పంస్యాత్, అరణ్యే శుష్కగోమయం చూర్ణీకృత్వాను సంగృహ్య గోమూత్రైః పిండీకృత్యయథాకల్పం సంస్కృత ముపోవకల్పమ్, శివాలయస్థ మకల్పం శతకల్పంచ ఇత్థం చతుర్విధం భస్మ పావం నికృంతయే న్మోక్షం దదాతీతి భగవా న్కాలాగ్ని రుద్రః. [8]

తా:- అడవిలో ఎండిన గోమయమును సంగ్రహించి, కల్పోక్త విధితో కల్పింపబడినది ఉపకల్పము, అరణ్యమున ఎండిన గోమయమును పొడిచేసికొని, గోమూత్రముతో ముద్దలుగాజేసి, కల్పము ప్రకారము సంస్కరింప బడినది ఉపోపకల్పము; శివాలయమున ఉన్నది అకల్పము, శతకల్పమును. ఇట్లు నాలుగు విధములైన భస్మయు పాపమును పోగొట్టి మోక్షము నిచ్చునని భగవానుడగు కాలాగ్ని రుద్రుడు చెప్పెను.

# చతుర్థం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ భుసుండః కాలాగ్నిరుద్రం భస్మస్నానవిధిం బ్రూహీతి హోవాచాథ ప్రణవేన విమృజ్యాథ సప్తప్రణవేనాభిమంత్రిత మాగమేన తు తేనైవ దిగ్బంధం కారయే త్పునరపి తేనాస్త్రమంత్రేణాంగాని మూర్ధాదీ న్యుద్ధూళయేన్మలస్నాన మిద మీశానాద్యైః పంచభిర్మంత్రైస్తనుం క్రమా దుద్ధూళయేత్. ఈశానేతి శిరోదేశం ముఖం తత్పురుషేణతు, ఊరుదేశమఘోరేణ గుహ్యకం వామదేవతః సద్యోజాతేన వై పాదౌ సర్వాంగం ప్రణవేన తు. ఆపాదతలమస్తకం సర్వాంగం తత ఉద్ధూళ్యాచమ్య వసనం ధౌతం శ్వేతం వా ప్రధారయే ద్విధిస్నానమిదమ్. తత్ర శ్లోకా భవంతి [1]

తా:- అంతట భుసుండుడు కాలాగ్నిరుద్రుని భస్మస్నానవిధిని గురించి చెప్పుమని అడిగెను. అతడిట్లు చెప్పెను. చేతిలో భస్మ వేసికొని, ప్రణవముతో రెండు చేతులతో రాసి, సప్త ప్రణవముతో అభిమంత్రించి, దానితోనే దిగ్బంధము చేయవలెను. మరల ఆ అస్త్రమంత్రముతోనే శిరస్సు మొదలైన అంగములను భస్మము పూసికోవలెను. ఇది మలస్నాన మనబడును. ఈశానాది పంచమంత్రములతో శరీరమును క్రమముగా భస్మోద్ధూళితము చేయవలెను. ఈశానేతి మంత్రముచే శిరస్సును, తత్పురుషేతి మంత్రముచే ముఖమును, 'అఘోరేభ్యః' ఇత్యాదిమంత్రముతో తొడలను, వామదేవాయేత్యాది మంత్రములతో గుహ్య ప్రదేశమును, సద్యోజాతమిత్యాదిమంత్రముచే సర్వాంగమును, ప్రణవముచే ఆపాదమస్తకము సర్వాంగము నుద్ధూళనను చేయవలెను. ఆచమనముచేసి, తెల్లని మడిబట్టనుకట్టుకొనవలెను. దీనిని విధిస్నానమందురు. ఇక్కడ శ్లోకములున్నవి.

మం. శ్లో॥ భస్మముష్టిం సమాదాయ సంహితాం మంత్రమంత్రితామ్, మస్తకా త్పాదపర్యంతం మలస్నానం పురోదితమ్, తన్మంత్రేణైవ కర్తవ్యం విధిస్నానం సమాచరేత్, ఈశానే పంచధా భస్మ వికిరేన్మూర్ధ్ని యత్నతః, ముఖే చతుర్థవక్త్రేణ అఘోరేణాష్టధా హృది, వామేన గుహ్యదేశే తు త్రిదశస్థానభేదతః, అష్టావంతేన సాద్యేన పాదా వుద్ధూళ్య యత్నతః, సర్వాంగోద్ధూళనం కార్యం రాజన్యస్య యథావిధి. [2]

తా:- మంత్రముచే అభిమంత్రింపబడిన భస్మను చేతితో తీసికొని, మున్ను చెప్పబడిన మలస్నానమును ఆపాదమస్తకమును చేయవలెను. తర్వాత విధిస్నానమును మంత్రపూర్వకముగా చేయవలెను. ఈశాన మంత్రముతో శిరస్సున అయిదుసార్లు భస్మ చల్లుకోవలెను. తత్పురుషేత్యాది మంత్రముతో ముఖమున చల్లుకోవలెను.

మం. శ్లో॥ ముఖం వినా చ తత్పూర్వ ముద్ధూళ్య క్రమయోగతః,సంధ్యాద్వయే నిశీధే చ తథా పూర్వావసానయోః సుప్త్వా భుక్త్వా పయః పీత్వా కృత్వాచావశ్యకాదికమ్,స్త్రియం నపుంసకం గృధ్రం బిడాలం బకమూషికమ్, స్పృష్ట్వా తథావిధానన్యాన్భస్మ స్నానం సమాచరేత్ [౩]

తా:- సంధ్యాద్వయమున, నిశీధమందు, మొదట - చివరన ముఖముతప్ప తక్కిన దంతయు భస్మోద్ధూళనము చేసికోవలెను. నిద్రించి, భుజించి, నీరు త్రాగి, కాలకృత్యములు తీర్చికొనిన పిదప, స్త్రీని, నపుంసకుని, గ్రద్దను, పిల్లిని, కొంగను, ఎలుకను, ముట్టుకొన్నప్పుడు ఈ సమయములయందు భస్మస్నానము చేయవలెను.

మం. శ్లో॥ దేవాగ్ని గురువృద్ధానాం సమీపేఽంత్యజదర్శనే, అశుద్ధభూతలే మార్గే కుర్యాన్నోద్ధూళనం వ్రతీ, శంఖతోయేన మూలేన భస్మనా మిశ్రణం భవేత్, యోజితం చందనేనైవ వారిణా భస్మసంయుతమ్, చందనేన సమాలింపేత్ జ్ఞానదం చూర్ణమేవ తత్,మధ్యాహ్నే త్వాగ్నిజైర్యుక్తం తోయం తదనువర్జయేత్ [4] అథ భుసుండో భగవంతం కాలాగ్నిరుద్రం త్రిపుండ్రవిధిం పప్రచ్ఛ తత్రైతే శ్లోకా భవంతి. త్రిపుండ్రం కారయేత్పశ్చాద్బ్రహ్మ విష్ణుశివాత్మకమ్, మధ్యాంగుళిభి రాదాయ తిసృభిర్మూల మంత్రితః,అనామ మధ్యమాంగుష్ఠై రథవా స్యాత్త్రిపుండ్రకమ్, ఉద్ధూళయే న్ముఖం విప్రః క్షత్రియ స్తచ్ఛిరోదితమ్, ద్వాత్రింశత్ స్థానకే చార్ధం షోడశ స్థానకేఽపివా, అష్టస్థానే తథాచైవ పంచస్థానేఽపి యోజయేత్,ఉత్తమాంగే లలాటేచ కర్ణ యోర్నేత్రయో స్తథా,నాసావక్త్రే గళేచైవ మంసద్వయ మతః పరమ్,కూర్పరే మణిబంధేచ హృదయే పార్శ్వయోర్ద్వయోః॥ నాభౌ గుహ్యద్వయే చైవమూర్వో స్ఫిగ్బింబ జానునీ. [౫]

తా:- దేవతలవద్ద, అగ్నివద్ద, గురువులవద్దను, వృద్ధులవద్దను, అంత్యజుల చూచినపుడును, అశుచి ప్రదేశమునను, మార్గమందును వ్రతనిష్ఠుడు భస్మోద్ధూళనము చేయరాదు. శంఖతోయముతో భస్మతో కలుపవలెను. చందనముతో కానీ, నీటితోకాని, కలుపవలెను. చందనముతో కలిపినది జ్ఞానము నిచ్చునదే అగును: మధ్యాహ్నమునకు

పూర్వమందున్న నీటిని తరువాత వాతహాదు తర్వాత భుసుండుడు భగవంతుడైన కాలాగ్నిరుద్రుని త్రిపుండ్రవిధిని గురించి ప్రశ్నించెను ఈ శ్లోకముల విషయమున ఉన్న వి-మధ్యనున్న మూడు వ్రేళ్ళతో (చూపుడు వ్రేలు మధ్య వ్రేలు ఉంగరపువ్రేలు) మూలమంత్రముతో భస్మగ్రహించి బ్రహ్మ విష్ణు శివాత్మకమైన త్రిపుండ్రమును తీర్చవలెను- లేదా అనామిక మధ్యమ అంగుష్ఠము (బొటన వ్రేలు)లతో కాని చేయవలెను విప్రుడు ముఖమున చల్లుకోవలెను క్షత్రియుడు శిరస్సున చల్లుకోవలెన ముప్పదిరెండుచోట్లగాని పదారుచోట్లగాని ఎనిమిదిచోట్లగాని అయిదు స్థానములందుగాని భస్మనుంచుకోవలెను శిరస్సున నొసటన చెవులందు కన్నులయందు ముక్కునందు నోటియందు కంఠమందు రెండు మూపులందు మోచేతియందు మణికట్టునందు వక్షస్థలమున ప్రక్కలందు నాభియందు గుహ్యద్వయమున తొడలందు చీలమండలయందు పిక్కలందు మోకాళ్ళయందు—పిర్రలందు

మం శ్లో॥ జంఘాద్వయే చ పాదౌచ ద్వాత్రింశత్ స్థానముత్తమమ్, అష్టమూర్త్యష్ట విద్యేశా న్దిక్పాలా న్వసుభిస్సహ,ధరోధ్రువశ్చ సోమశ్చ కృపశ్చైవానిలోనల , ప్రత్యూషశ్చ ప్రభాసశ్చ వసవోష్టావితీరితా , ఏతేషాం నామ మంత్రేణ త్రిపుండ్రం ధారయే ద్బుధ , విదధ్యాత్షోడశ స్థానే త్రిపుండ్రంతు సమాహిత , [6]

తా - పిక్కలందు పాదములందు - ఇవి ముప్పదిరెండు స్థానములు శివుని అష్టమూర్తులను అష్ట విద్యేశులను- అష్టదిక్పాలకులను అష్ట వసువులను - ధరుడు ధ్రువుడు సోముడు కృపుడు అనిలుడు అనలుడు ప్రత్యూష్యుడు ప్రభాసుడు అని అష్ట వసువులు వీరి పేర్లతో ద్వాత్రింశత్ స్థానములందు భస్మతో త్రిపుండ్రముల నుంచుకోవలెను ఇక పదారు స్థానములందు పెట్టుకోవచ్చును

మం. శ్లో శీర్షకేచ లలాటేచ కర్ణే కంఠేంసకద్వయే, కూర్పరే మణిబంధే చ హృదయే నాభిపార్శ్వయో , పృష్ఠేచైకం ప్రతిస్థానం జపే త్తత్రాధిదేవతా శివం శక్తిం చ పాదాఖ్యామీశం విద్యాఖ్యమేవచ, వామాది నవశక్తీశ్చ ఏతే షోడశ దైవతా [7]

తా - శిరస్సున లలాటమందు చెవులందు కంఠమున రెండు మూపులందు మోచెతియందు మణికట్టునందు హృదయమందు నాభియందు ప్రక్కలందు వీపునందు- ఈ పదారుస్థానములందు తత్తదధి దేవతలను జపించవలెను శివుని శక్తిని పాదశక్తిని విద్యేశుని వామాది నవశక్తులను ఈ పదారుగురిని అధిదేవతలుగా స్మరించవలెను

మం. శ్లో॥ నాసత్యో దస్రకశ్చైవ అశ్వినౌ ద్వౌ సమీరితా, అథవా మూర్ధ్న్యళీ కేచ కర్ణయో॰ శ్వసనే తథా, బాహుద్వయేచ హృదయే నాభ్యా మూర్వో ర్యుగేతథా జానుద్వ

యేచ పదయోః పృష్ఠభాగేచ షోడశ,శివశ్చేంద్రశ్చ రుద్రార్కౌవిఘ్నేశో విష్ణురేవచ, శ్రీశ్చైవ హృదయేశశ్చ తథానాభౌ ప్రజాపతిః,నాగశ్చనాగకన్యాచఉభేచఋషికన్యకే, పాదయోశ్చ సముద్రాశ్చ తీర్థాఃపృష్ఠేఽపిచస్థితాః,ఏవం వాషోడశస్థానమష్టస్థానమథో చ్యతే, గురుస్థానం లలాటం చ కర్ణద్వయ మనంతరమ్,అంసయుగ్మంచహృదయం నాభిరిత్యష్టమం భవేత్, బ్రహ్మాచఋషయస్సప్త దేవతాశ్చ ప్రకీర్తితాఃఅథవా మస్త కం బాహూహృదయం నాభిరేవచ పంచస్థానాన్యమూన్యాహుర్భస్మతత్త్వవిదోజనాః, యథా సంభవతః కుర్యాద్దేశకాలాద్యపేక్షయా,ఉద్ధూళనేఽవ్యశక్తశ్చేత్త్రిపుండ్రాదిని కారయేత్, లలాటే హృదయే నాభౌ గళేచ మణిబంధయోః, బాహుమధ్యే బాహు మూలే పృష్ఠేచైవచ శీర్షకే. లలాటే బ్రహ్మణే నమః, హృదయే హవ్యవాహనాయ నమః, నాభౌ స్కందాయ నమః, గళే విష్ణవే నమః, మధ్యే ప్రభంజనాయ నమః, మణిబంధే వసుభ్యో నమః, పృష్ఠే హరయే నమః, కకుది శంభవే నమః, శిరసి పరమాత్మనే నమః, ఇత్యాదిస్థానేషు త్రిపుండ్రం ధారయేత్ [8]

తా:- నాసత్యుడు దస్రుడు - అను సిద్దరును అశ్వినీదేవతలు, లేదా మూర్ధ, లలాటము, రెండు చెవులు, ముక్కు బాహుద్వయము, హృదయము, నాభి, తొడలు రెండు, మోకాళ్ళు రెండు, రెండు పాదములు పృష్ఠము (వీపు) - ఇవి పదారు స్థానములు. శివుడు, ఇంద్రుడు, రుద్రుడు, సూర్యుడు, విఘ్నేశ్వరుడు, విష్ణువు, లక్ష్మి, హృదయేశుడు, ప్రజాపతి, నాగుడు, నాగకన్య, ఇద్దరు ఋషికన్యలు, పాదములందు సముద్రములు, పృష్ఠము తీర్థము లును-ఇట్లు షోడశస్థానాధిదేవతలు. ఇక అష్ట స్థానములు - శిరస్సు లలాటము, కర్ణద్వయము, రెండు భుజశిరస్సులు, హృదయము, నాభియు. దీనికి బ్రహ్మ సప్తమహర్షులును దేవతలు. పంచస్థానము లెవ్వియన - శిరస్సు, రెండు బాహువులు,హృదయము,నాభియు, ఇట్లు భస్మతత్త్వవేత్తలు చెప్పుదురు. దేశకాలములుచూచి యథా సంభవముగా చేయవలెను. భస్మోద్ధూళనమున శక్తిలేనిచో త్రిపుండ్రములు పెట్టుకోవలెను. లలాటమున, హృదయమున, నాభియందు, గళమునందు మణికట్టులందు, బాహుమధ్యయందు, బాహుమూలములందు, వీపునందు, శిరస్సునందున్ను పెట్టుకోవలెను. లలాటమున బ్రహ్మణేనమః అని, హృదయమున హవ్యవాహనాయనమః అని, నాభియందు స్కందాయనమః అని, గళమందు విష్ణవేనమః అని. మధ్యమందు ప్రభంజనాయనమః అని,మణికట్టునందు వసుభ్యోనమః అని, వీపునందు హరయేనమః అని, మూపునందు (భుజముల పైభాగమున) శంభవేనమః అని, శిరస్సున పరమాత్మనేనమః అని, ఇత్యాదిస్థానములందు ఈరీతిగా చెప్పుచు త్రిపుండ్రధారణ చేయవలెను.

మం.శ్లో॥ త్రిణేత్రం త్రిగుణాధారం త్రయాణాం జనకంప్రభుమ్,స్మరన్నమశ్శివాయేతి లలాటే తత్త్రిపుండ్రకమ్,కూర్పరాధః పితృభ్యాం తు ఈశానాభ్యాం తథోపరి,ఈశానాభ్యాం

నమ ఇత్యుక్త్వా పార్శ్వయో శ్చ త్రిపుండ్రకమ్, స్వధాభ్యాం నమ ఇత్యుక్త్వా ధారయే త్తత్ప్రకోష్ఠయోః, భీమాయేతి తథాపృష్ఠే శివాయేతిచ పార్శ్వయోః, నీలకంఠాయ శిరసి క్షిపే త్సర్వాత్మనే నమః, [౯]

తా:- త్రినేత్రుడు, త్రిగుణములకు ఆధారమైనవాడు, ముల్లోకములకు జనకుడు, ప్రభువైన ఈశ్వరుని స్మరించుచు విభూతిధారణ చేయవలెను, నమశ్శివాయ అని లలాటమున త్రిపుండ్రముంచవలెను. పితృభ్యాంనమః అని మోచేతి క్రింది భాగమున, ఈశానాభ్యాంనమః అని ప్రక్కలందు స్వధాభ్యాంనమః అని ప్రకోష్ఠములందు(మోచేతికి మణి కట్టునకు మధ్యన) భీమాయ నమః అని వీపునందు శివాయనమః అని ప్రక్కలందు, నీలకంఠాయనమః అని శిరస్సు నందు సర్వాత్మనే నమః అని అంతటను భస్మను చల్లుకొనవలెను.

మం. శ్లో॥ పాపం నాశయతే కృత్స్నమపి జన్మాంతరార్జితమ్, కంఠోపరికృతం పాపం నష్టంస్యా త్తత్రధారణాత్, కర్ణే తు ధారణా త్కర్ణ రోగాదికృతపాతకమ్, బాహ్వో ర్బాహుకృతం పాపం వక్షస్సు మనసా కృతమ్,నాభ్యాం శిశ్నకృతం పాపం పృష్ఠే గుదకృతం తథా, పార్శ్వయో ర్ధారణాత్పాపం పరస్త్ర్యా లింగనాదికమ్, తద్భస్మ ధారణం కుర్యా త్సర్వత్రైవ త్రిపుండ్రకమ్, బ్రహ్మవిష్ణుమహేశానాం త్రయగ్ని నాంచ ధారణమ్, గుణలోకత్రయాణాం చ ధారణం తేన వై కృతమ్. [10]

తా:- జన్మాంతరార్జితమైన పాపమును కూడ పూర్తిగా నశింపజేయును. కంఠమునే ధరించినందున కంఠము పైభాగముద్వారా చేసిన పాపము పోవును. కర్ణములందు ధరించినందున, కర్ణరోగాదికృతమైన పాతకము నశించును. బాహువులందు ధరించినందున బాహువులతో చేసినపాపము పోవును. రొమ్మున ధరించుటచే మనస్సుచే చేసిన పాపము నశించును. ప్రక్కలందు ధరించుటవలన పరస్త్రీని ఆలింగనముచేసికొన్నందువలనకల్గినపాపమునశించును. భస్మ ధారణము శరీరమంతట చేయవలెను. త్రిపుండ్రము బ్రహ్మ విష్ణు మహేశ్వరాత్మకము, త్రేతాగ్ని స్వరూపము (త్రేతాగ్నులనగా దక్షిణాగ్ని, గార్హపత్యము, ఆహవనీయము అని యజ్ఞముచేసినవారు హోమము చేయునవి) గుణత్రయాత్మకము. లోకత్రయాత్మకమును కాన త్రిపుండ్రధారణ చేయవలెను.

## పంచమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ మానస్తోకేన మంత్రేణ మంత్రితం భస్మధారయేత్, ఊర్ధ్వపుండ్రం భవేత్సామ మధ్య పుండ్రం త్రియాయుషమ్, త్రియాయుషాణి కురుతే లలాటే చ భుజద్వయే, నాభౌ శిరసి హృత్పార్శ్వే బ్రాహ్మణాః క్షత్రియా స్తథా, త్రైవర్ణికానాం సర్వేషామగ్ని హోత్రసముద్భవమ్, ఇదం ముఖ్యం గృహస్థానాం విరజానలజం భవేత్,

విరజానలజం చైవ ధార్యం ప్రోక్తం మహర్షిభిః, ఔపాసనసముత్పన్నం గృహస్థానాం విశేషతః, సమిదగ్నిసముత్పన్నం ధార్యం వై బ్రహ్మచారిణా, శూద్రాణాం శ్రోత్రియాగార పచనాగ్ని సముద్భవమ్, అన్యేషామపి సర్వేషాం ధార్యంచైవానలోద్భవమ్, యతీనాంజ్ఞానదం ప్రోక్తం వనస్థానాం విరక్తిదమ్, అతివర్ణాశ్రమాణాం తు శ్మశానాగ్ని సముద్భవమ్। సర్వేషాం దేవాలయస్థం భస్మశివాగ్నిజం శివయోగినామ్. శివాలయస్థం తల్లింగ లిప్తం వా మంత్రసంస్కారదగ్ధం వా తత్త్రైతే శ్లోకాభవంతి [1]

తా :- "మానస్తోకే తనయే మాన ఆయుషిమానో గోషుమానో అశ్వేషు రీరిషః। వీరాన్మానో రుద్రభామితో వధీః హవిష్మన్తో నమసా విధేమతే॥" అను మంత్రముతో మంత్రింపబడిన భస్మను ధరింపవలెను. ఊర్ధ్వపుండ్రము సామస్వరూపము, మధ్య పుండ్రము త్రియాయుషస్వరూపము, బ్రాహ్మణులు, క్షత్రియులును లలాటమున, భుజద్వయమ్మున, నాభియందు, శిరస్సునందు, హృదయమున, ప్రక్కలందు త్రియాయుషములు (మధ్య పుండ్రములు) ఉంచుదురు. మూడు వర్ణములవారికి (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు) అందరికి అగ్నిహోత్రమునుండి వచ్చిన భస్మ ముఖ్యము. గృహస్థులకు విరజాగ్నినుండి కల్గిన భస్మముఖ్యము. మహర్షులచే విరజాగ్ని సముద్భవమైన భస్మయే ధరింపదగినదని చెప్పబడినది. ఔపాసనాగ్నినుండి తీసినది గృహస్థులకు విశేషమైనది. బ్రహ్మచారి సమిధల అగ్నినుండి వచ్చిన భస్మను ధరించవలెను. శూద్రులు శ్రోత్రియుల ఇంటినుండి పచనాగ్నినుండి (వంట వండుకొను అగ్నినుండి) వచ్చిన భస్మను ధరింపవలెను. తక్కిన వారందరును సామాన్యాగ్నినుండి వచ్చిన భస్మయే ధరింపవలెను. యతులకు భస్మ జ్ఞానమునిచ్చునది. వానప్రస్థులకు విరక్తి నిచ్చును. వర్ణాశ్రమాతీతులకు శ్మశానాగ్నినుండి వచ్చిన భస్మయే ధార్యము. దేవాలయములోని భస్మ నందరును ధరింపవచ్చును. శివయోగులు శివాగ్నినుండి తీసిన భస్మను గ్రహింపవలెను. లేదా శివాలయములోనిదికాని, శివలింగమునకు పూసినదికాని. మంత్రసంస్కారముతో తగులబెట్టబడినది కాని ధరింపదగినది. ఈ విషయమున కొన్ని శ్లోకములున్నవి.

మం. శ్లో॥ తేనాధీతం శ్రుతం తేన తేన సర్వమధిష్ఠితమ్, యేన విప్రేణ శిరసి త్రిపుండ్రం భస్మ నాధృతమ్, త్యక్తవర్ణాశ్రమాచారో లుప్తసర్వ క్రియోఽపి యః॥సకృత్తిర్యక్త్రి పుండ్రాంక ధారణాత్సోఽపి పూజ్యతే। యే భస్మధారణం త్యక్త్వా కర్మకుర్వంతి మానవాః, తేషాం నాస్తి వినిర్మోక్షస్సంసారా జ్జన్మకోటిభిః [2]

తా :- ఏ విప్రునిచే శిరమునందు త్రిపుండ్రము భస్మచే ధరింపబడినదో, వానిచేతనే వేదము చదువబడినది. వానిచేతనే సర్వము అనుష్ఠింపబడినది. అనగా త్రిపుండ్రములేకుండా చేసినది చేసినట్లేకాదని భావము. వర్ణాశ్రమాధారము

లను వదలినను సరే, అన్ని క్రియలను లోపించినను సరే, ఒక్కసారి త్రిపుండ్రాంకితుడయినచో వాడు పూజింప బడును. ఎవరైతే భస్మధారణ మానివేసి కర్మ చేయుదురో, వారికి కోటిజన్మలైనను సంసారమునుండి మోక్షము కలుగదు.

మం. శ్లో॥ మహాపాతకయుక్తానాం పూర్వజన్మార్జితాగసామ్, త్రిపుండ్రోద్ధూళనద్వేషో జాయతే సుదృఢం బుధాః, యేషాం కోపో భవేద్బ్రహ్మన్ లలాటే భస్మదర్శనాత్, తేషాముత్పత్తిసాంకర్యమనుమేయం విపశ్చితా, యేషాం నాస్తి మునే శ్రద్ధా శ్రౌతే భస్మని సర్వదా, గర్భాధానాదిసంస్కార స్తేషాం నాస్తీతి నిశ్చయః [3]

తా :- మహాపాతకములు కలవారికి, పూర్వజన్మలో పాపము లార్జించినవారికి, త్రిపుండ్రోద్ధూళనమందు ద్వేషము గట్టిగా కలుగును. లలాటమున భస్మ దర్శనమున ఎవరికి కోపము కల్గునో వారికి జన్మసాంకర్యమూహింప దగినది. ఎవరికైతే శ్రౌత భస్మయందు శ్రద్ధలేదో వారికి గర్భాధానాది సంస్కారము లేదన్నది నిశ్చయము.

మం. శ్లో॥ యే భస్మధారిణం దృష్ట్వా నరాః కుర్వంతి తాడనమ్, తేషాం చండాలతోజన్మ బ్రహ్మన్నూహ్యం విపశ్చితా, యేషాం క్రోధో భవేద్భస్మధారణే తత్ప్రమాణకే, తే మహా పాతకైర్యుక్తా ఇతి శాస్త్రస్య నిశ్చయః, త్రిపుండ్రం యే వినిందంతి నిందంతి శివమేవ తే, ధారయంతిచ యే భక్త్యా ధారయంతి శివం చ తే, ధిగ్భస్మ రహితం ఫాలం ధి గ్గ్రామమశివాలయమ్, ధిగనీశార్చనం జన్మ ధిగ్విద్యా మశివాశ్రయామ్, రుద్రాగ్నే ర్యత్పరం వీర్యం తద్భస్మ పరికీర్తితమ్, తస్మా త్సర్వేషు కాలేషు వీర్యవా న్భస్మ సంయుతః, భస్మనిష్ఠస్య దహ్యంతే దోషా భస్మాగ్ని సంగమాత్, భస్మస్నాన విశుద్ధాత్మా భస్మనిష్ఠ ఇతి స్మృతః, భస్మసందిగ్ధసర్వాంగో భస్మ దీప్త త్రిపుండ్రకః, భస్మ శాయీ చ పురుషో భస్మనిష్ఠ ఇతి స్మృతః. [4]

తా :- భస్మ ధరించినవానిని చూచి ఎవరు కొట్టుదురో వారు చండాలునివలన జన్మకలవారని ఊహింప దగినది. ఎవరికైతే భస్మ ధరించుటయందు క్రోధము కల్గునో వారు మహాపాతకములు కలవారని శాస్త్రనిశ్చయము. త్రిపుండ్రము నిందించినవారు శివుని నిందించినట్లే. భక్తితో త్రిపుండ్రమును ధరించినవారు శివుని ధరించినట్లే. భస్మలేని మొగము నిరర్థకము. శివాలయములేని గ్రామము నిరర్థకము. ఈశ్వరపూజ చేయని జన్మ నిరర్థకము. శివుని చెప్పని విద్య నిరర్థకము. భస్మ అనగా రుద్రాగ్ని వీర్యమే కాన భస్మ ధరించినవాడెల్లపుడును వీర్యవంతుడే. భస్మ ధరించిన వాని (భస్మనిష్ఠుని) దోషములు భస్మాగ్ని సంయోగమువలన దహింపబడును. భస్మస్నానముతో పరిశుద్ధమైన ఆత్మకల వాడు భస్మనిష్ఠుడనబడును. శరీరమంతట భస్మ పూసికొన్నవాడును, భస్మత్రిపుండ్రములతో ప్రకాశించువాడును, భస్మపై పరుండువాడును భస్మనిష్ఠుడనబడును.

# షష్ఠం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ భుసుండః కాలాగ్ని రుద్రం నామపంచకస్య మాహాత్మ్యం బ్రూహీతి హోవాచ, అథ వసిష్ఠవంశజస్య శతభార్యాసమేతస్య ధనంజయస్య బ్రాహ్మణస్య జ్యేష్ఠభార్యా పుత్రః కరుణ ఇతి నామ తస్య శుచిస్మితా భార్యా [1]

తా : తరువాత భుసుండుడు కాలాగ్నిరుద్రుని నామపంచకముయొక్క మహిమను చెప్పుమని కోరెను. అతడిట్లు చెప్పెను. వసిష్ఠుని వంశములో ధనంజయుడను బ్రాహ్మణుడొకడు ఉన్నాడు. అతనికి వందమంది భార్యలు. అందు పెద్ద భార్య కుమారుని పేరు కరుణుడు. అతని భార్య పేరు శుచిస్మిత.

మం. శ్లో॥ అసౌ కరుణో భ్రాతృవైర మసహమానో భవానీతటస్థం నృసింహ మగమ త్తత్ర దేవసమీపేఽన్యేనోపాయనార్థం సమర్పితం జంబీరఫలం గృహీత్వాఽజిఘ్ర త్తదా తత్రస్థా అశప న్నావ మక్షికో భవ వర్షాణాం శతమితి. [2]

తా : ఈ కరుణుడు అన్నదమ్ములతో వైరమును సహింపలేనివాడై భవానీతటముననున్న నృసింహుని వద్దకు వెళ్ళెను. అచ్చట దేవసమీపమున మరొకరు కానుకగా సమర్పించిన నిమ్మపండును వాసనచూచెను. అప్పుడు అక్కడివారు కోపించి, వందయేండ్లు అడవియీగ వగుమని శపించిరి.

మం. శ్లో॥ సోఽపి శాపమాదాయ మక్షిక స్సన్ స్వచేష్టితం తస్యై నివేద్య మాం రక్షేతి స్వభార్యా మవద త్తదా మక్షికోఽభవ త్త మేవం జ్ఞాత్వా జ్ఞాతయ స్తైలమధ్యే హ్యమారయం స్తాన్మృతం పతి మాదాయారుంధతీ మగమ ద్భో శుచిస్మితే శోకేనాల మరుంధత్యా హేముం జీవయా మ్యద్య విభూతిమాదాయేతి ఏషాగ్నిహోత్రజం భస్మ, మృత్యుంజయేన మంత్రేణ మృతజంతౌ త దాక్షిపత్, మందవాయు స్తదా జజ్ఞే వ్యజనేన శుచిస్మి తే, ఉదతిష్ఠత్తదా జంతు ర్భస్మనోఽస్య ప్రభావతః, తతో వర్షశతే పూర్ణే జ్ఞాతి రేకో హ్యమారయత్, భస్మైవ జీవయామాస కాశ్యాం పంచ తథాఽభవన్, దేవా నపి తథా భూతా న్నామ ప్యేతాదృశం పురా, తస్మాత్తు భస్మనా జంతుం జీవయామి తదానఘే, ఇత్యేవ ముక్త్వా భగవాన్ దధీచ స్సమజాయత, స్వరూపంచ

తతో గత్వా స్వమాశ్రమపదం యయా విత. ఇదానీ మస్య భస్మనః సర్వాఘ భక్షణ సామర్థ్యం విధత్త ఇత్యాహ- [3]

తా :- అతడట్లు శాపము తీసికొని, ఈశ్వరయై తన భార్యవద్దకేగి, తాను చేసిన పాడుపనిని తనకు వచ్చిన శాపమును చెప్పి, తనను రక్షింపుమని పల్కెను. అప్పుడు మక్షికమయ్యెను. అది తెలిసిన జ్ఞాతులాతనిని నూనెలో పారవేసి చంపిరి. ఆ శుచిస్మిత చనిపోయిన తన భర్తను తీసికొని అరుంధతివద్దకు వెళ్లెను అరుంధతి అన్నది. అమ్మా శుచిస్మితా! విచారింపకుము. నేను నీ భర్తను విభూతితో బ్రతికింతును! అన్నది. ఇదిగో ఇదే అగ్ని హోత్రజమైన భస్మ. అని దానిని మృత్యుంజయమంత్రముతో (త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం! ఉర్వారుకమివ బన్ధనాత్ మృత్యోర్ముక్షీయ మామృతాత్) మంత్రించి ఆ చచ్చిన యీగపై భస్మను చల్లెను. అప్పుడు చల్లని గాలి వీచినది. ఆ భస్మ ప్రభావము వలన చనిపోయిన యీగ బ్రతికిలేచినది. తర్వాత పందేళ్ళు నిండగా ఒక జ్ఞాతి దానిని చంపెను. దానితో వాని శాపము తీరినది. కాశీలో అష్టీ అయిన అయిదుగురిని భస్మయే బ్రతికించినది. అట్లే చనిపోయిన దేవతల నీభస్మ బ్రతికించినది. పూర్వమున నన్ను సు బ్రతికించినది. అట్లే దీనిని బ్రతికింతునని భగవంతుడైన దధీచుడు బ్రతికించగా అతడు స్వరూపమునంది తన ఆశ్రమమునకేగెను. ఇప్పుడు భస్మ సమస్త పాపములను భక్షించు సామర్థ్యము కలద

మం. శ్లో॥ శ్రీ గౌతమవివాహకాలే తా మహల్యాం దృష్ట్వా సర్వే దేవాః, కామాతురా అభవం స్తదా నష్టజ్ఞానా దుర్వాససం గత్వా వ ప్రచ్ఛు స్తద్దోషం శమయిష్యామీత్యువాచ తతశ్శతరుద్రేణ మంత్రితం మంత్రేణ భస్మ వై పురా మయాఽపి దత్తం బ్రహ్మహత్యాది శాంతమ్, ఇత్యేవముక్త్వా దుర్వాసా దత్తవాన్ భస్మ చోత్తమమ్. [4]

తా :- శ్రీగౌతమ మహర్షికి అహల్యకు వివాహ సమయమున అహల్యనుచూచి దేవతలందరును కామాతురులైనారు. అప్పుడు జ్ఞానము నశించినవారై అందరును దుర్వాసమహర్షి వద్దకేగి ఆ దోషము పోగొట్టుమని ప్రార్థించిరి. అతడాదోషమును పోగొట్టుదునని పల్కెను. శతరుద్రీయము (నమకము)తో మంత్రపించబడిన భస్మనిచ్చుచు, దుర్వాసుడు నేనిదివరలో భస్మనియ్యగా బ్రహ్మహత్యయే శాంతించినదని చెప్పి, ఉత్తమమైన భస్మనిచ్చెను.

మం. శ్లో॥ జాతా మద్వచనా త్సర్వే యూయం తేఽధికతేజసః, శతరుద్రేణ మంత్రేణ భస్మోద్ధూళిత విగ్రహాః, నిరూత రజసస్సర్వే తత్త దాచ్చ వయం మునే, ఆశ్చర్య మేత జ్జానీమో భస్మసామర్థ్యమీ దృశమ్. [5]

తా :- శత రుద్రీయముతో మంత్రింపబడిన భస్మ పూసికొన్నవారై మీరందరును నా మాట ప్రకారము అధిక తేజస్సుకలవారైనారు. అనుటతో వారు "అయ్యా! మా రజోగుణమంతయు తొలగినది. ఆశ్చర్యముగానున్నది. భస్మకింత సామర్థ్యమున్నదని మేమిప్పుడు తెలిసికొన్నాము మహాత్మా" అన్నారు.

మం. శ్లో॥ అస్య భస్మన శ్శక్తిమన్యాం శ్రుణు, ఏతదేవ హరి శంకరయోః జ్ఞానప్రదమ్, బ్రహ్మ హత్యాదిపాపనాశకమ్, మహావిభూతిద మితి, శివవక్షసి స్థితం నఖేనాదాయ ప్రణ వేనాభిమంత్ర్య గాయత్ర్యా పంచాక్షరేణాభిమంత్ర్య హరిర్మ స్తకగాత్రేషు సమర్ప యేత్, తదా హృది ధ్యాయన్వేతి హరి ముక్త్వా హరః స్వహృది ధ్యాత్వా దృష్టో దృష్ట ఇతి శివ మాహ— తతో భస్మ భక్షయేతి హరి మాహ హర స్తతః భక్ష యిష్యే శివం భస్మ స్నాత్వాహం భస్మనాపురా, పృష్ట్వేశ్వరం భక్తిగమ్యం భస్మా ఽభక్షయ దచ్యుతః, తత్రాశ్చర్య మతీ వాసీ త్ప్రతిబింబ సముద్యుతిః, వాసుదేవ శ్శుద్ధముక్తాఫలవర్ణోఽభవత్ క్షణాత్, తదాప్రభృతి శుక్లాభో వాసుదేవః ప్రసన్నవాన్, నశక్యం భస్మనో జ్ఞానే ప్రభావంతే కుతో విభో, నమస్తేఽస్తు నమస్తేఽస్తు త్వా మహం శరణం గతః, త్వ త్పాదయుగళే శంభో భక్తిరస్తు సదా మమ, భస్మ ధారణ సంపన్నో మమ భక్తో భవిష్యతి [6]

తా:- భస్మయొక్క శక్తిని తెలుపు మరొక కథను వినుము. ఇదే శివకేశవులకు జ్ఞానప్రదము. ఇది బ్రహ్మహత్యాపాతకమును పోగొట్టునది; మహా విభూతినిచ్చునదియును. ఒకప్పుడు హరి శివ వక్షస్సునందున్న భస్మను గోటితో తీసికొని, ప్రణవముతోను, గాయత్రితోను, పంచాక్షరి మంత్రముతోను అభిమంత్రించి, శిరస్సున అవయవము లందు చల్లుకొనెను. హృదయమందు ధ్యానింపుమని హరినెను. హరి హృదయమున ధ్యానించి కనుపించెననెను. అంతట హరుడు భస్మను భక్షింపుమని హరినెను. ముందుగా భస్మతో స్నానమాచరించి, భక్తిగమ్యుడైన ఈశ్వరునితో చెప్పి,హరి భస్మ భక్షణము చేసెను. అప్పుడు జరిగిన మహాశ్చర్యమేమనగా-వాసుదేవుడు,క్షణములో శివుని ప్రతిబింబము వలె శివునితో సమమైన తెల్లనికాంతికలవాడై పరిశుద్ధమైన ముత్యమువంటి రంగుకలవాడాయెను.అదిమొదలు వాసుదేవుడు తెల్లనికాంతికలవాడుగా నుండెను. శివుని నమస్కరించుచు, 'మహానుభావా! నేను భస్మ ప్రభావమునే ఎరుగనేః నీప్రభావ మెట్లు తెలియగలనుః నమస్తే, నమస్తే, నేను నిన్ను శరణుపొందుచున్నాను, హేశంభో! నాకెప్పుడును నీ పాదయుగళ మందు భక్తియుండుగాక!' అనగా శివుడు భస్మధారణ చేసినవాడు నా భక్తుడగును' అన్నాడు.

మం. శ్లో॥ అతఏవైషా భూతి ర్భూతికరీత్యుక్తా, అస్య పురస్తా ద్వసవ ఆస న్రుద్రా ద్దక్షిణత ఆదిత్యాః పశ్చాద్విశ్వే దేవా ఉత్తరతో బ్రహ్మ విష్ణు మహేశ్వరానాభ్యాం సూర్యా చంద్రమసౌ పార్శ్వయో స్తదేతదృచాభ్యుక్తమ్, ఋచో అక్షరే పరమే వ్యోమన్,

యస్మిన్దేవా అధివిశ్వే నిషేదుః,య స్తన్న వేద కిమృచా కరిష్యతి, య ఇత్తద్విదు స్త ఇమే సమాసతే. [7]

తా:- అందుచేతనే ఈ విభూతి భూతికరి - సంపద కల్గచేయునది అని చెప్పబడినది. దీనికిముందు పసువులు, దక్షిణమున రుద్రులు, వెనుక ఆదిత్యులు. విశ్వేదేవతలు ఉత్తరమున, బ్రహ్మ విష్ణు మహేశ్వరులు నాభి యందు, సూర్య చంద్రులు ప్రక్కలందు ఉందురు. ఇదే ఋక్కున చెప్పబడినది. ఋక్కుయొక్క అక్షరమైన పరమ మైన ఆకాశమందు దేవతలందరు ఉన్నారు. దానినెవరు తెలిసికొనవలరో వారికి ఋక్కుతో ప్రయోజనమేమున్నది? దానినెవరు తెలిసికొందురో వారిక్కడ చేరుదురు.

మం. శ్లో॥ య ఏత ద్బృహజ్జాబాలం సార్వకామికం మోక్షద్వార మృఙ్మయం యజుర్మయం సామమయం బ్రహ్మమయ మమృతమయం భవతి, య ఏత ద్బృహజ్జాబాలం బాలో వా యువావా వేద స మహాన్ భవతి, సగురు స్సర్వేషాం మంత్రాణా ముపదేష్టా భవతి, మృత్యుతారకం గురుణా లబ్ధం కంఠే బాహౌ శిఖాయాం వా బధ్నీత సప్తద్వీప వతీ భూమిర్దక్షిణార్థం నావకల్పతే తస్మాచ్ఛ్రద్ధయా యాం కాంచిద్గాం దద్యా త్సా దక్షిణా భవతి. [8]

తా:- కోరికలనన్నిండిని తీర్చునది. మోక్షమునకు ద్వారమువంటిది. ఋగ్యజు స్సామమయమైనది. బ్రహ్మ మయము, అమృతమయమునైన ఈ బృహజ్జాబాలము నెవరు తెలిసికొందురో. ఆతడు బాలుడుకాని, యువకుడుకాని, గొప్పవాడగును. అతడు గురువగును సర్వ మంత్రములను ఉపదేశించువాడగును. గురు లబ్ధమైన మృత్యుతారకమైన దీనిని కంఠమునగాని, బాహువునందుకాని, శిఖయందుకాని, కట్టుకొనవలెను. గురువునకు సప్త ద్వీపవతియగు భూమి దక్షిణగా నిచ్చినను చాలదు, కాన శ్రద్ధతో ఒక్క గోవును దక్షిణగా నియ్యవలెను. చాలును.

## సప్తమం బ్రాహ్మణమ్

మం. శ్లో॥ అథ జనకో వైదేహో యాజ్ఞవల్క్య ముపసమేత్యోవాచ భగవన్ త్రిపుండ్రవిధిం నో బ్రూహీతి సహోవాచ సద్యోజాతాది పంచబ్రహ్మమంత్రైః పరిగృహ్యాగ్ని రితి భస్మేత్యభిమంత్ర్య మానస్తోక ఇతి సముద్ధృత్య త్రియాయుష మితి జలేన సంసృజ్య త్ర్యంబక మితి శిరో లలాట వక్షస్కంధేషు ధృత్వావృతో మోక్షీ భవతి, శతరుద్రేణ యత్ఫలమవాప్నోతి తత్ఫల మశ్నుతే స ఏష భస్మజ్యోతిరితి వై యాజ్ఞ

వల్క్యః [1] జనకోహ వైదేహః సహోవాచ యాజ్ఞవల్క్యం భస్మధారణాత్కింఫల మశ్నుతఇతి సహోవాచ తద్భస్మధారణాదేవ ముక్తిర్భవతి,శివసాయుజ్యమవాప్నోతి నస పునరావర్తతే, న స పునరావర్తతే,సఏష భస్మ జ్యోతిరితివై యాజ్ఞవల్క్యః[2] జనకో హ వైదేహ స్సహోవాచ యాజ్ఞవల్క్యం భస్మధారణా త్కిం ఫలమశ్నుతే న వేతి తత్ర పరమహంసానామ సంవర్త కారుణి శ్వేతకేతు దుర్వాస ఋభు నిదాఘ జడభరత దత్తాత్రేయ రైవతక భుసుండ ప్రభృతయో విభూతి ధారణాదేవ ముక్తా స్స్యుః స్స ఏష భస్మ జ్యోతిరితి వై యాజ్ఞవల్క్యః. [3]

తా:- వైదేహుడగు జనకుడు యాజ్ఞవల్క్య మహర్షిని చేరి "హే భగవన్! త్రిపుండ్రవిధిని మాకు చెప్ప వలసినది"అని అడిగెను. అతడిట్లు చెప్పెను."సద్యోజాతాది" పంచబ్రహ్మ మంత్రములతోను భస్మను పరిగ్రహించి అగ్ని రిత్యాది మంత్రముతో అభిమంత్రించి, "మానస్తోకే" అను మంత్రముతో చేతిలోనికి తీసికొని, "త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషం యద్దేవానాం త్ర్యాయుషం తన్మే అస్తు త్ర్యాయుషం"అను మంత్రముతో నీటితో తడిపి, 'త్ర్యంబకం' అను మంత్రముతో శిరస్సు, లలాటము, వక్షస్సు, స్కంధమూలందు ధరించినవాడు పవిత్రుడై మోక్షముకలవాడగును. శతరుద్రముచే ఏ ఫలము వచ్చునో ఆ ఫలముపొందును. ఇదే బ్రహ్మజ్యోతిస్సు అని యాజ్ఞ వల్క్యుడు చెప్పెను. విదేహాధిపతియగు జనక మహారాజు యాజ్ఞవల్క్యుని భస్మధారణమువలన ఏ ఫలమునందునని ప్రశ్నించెను. అతడిట్లు చెప్పెను. భస్మధారణము వలననే ముక్తికలుగును. శివసాయుజ్యమునందును. అతడు తిరిగి జన్మనందడు. ఇదే భస్మజ్యోతిస్సు అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను. వైదేహుడగు జనకుడు యాజ్ఞవల్క్యునడిగెను. భస్మధారణవలన ఫలితము వచ్చునా? రాదా? అని. పరమహంసలైన సంవర్తకులు, ఆరుణి, శ్వేతకేతువు, దుర్వాసుడు, ఋభువు, నిదాఘుడు, జడభరతుడు దత్తాత్రేయుడు, రైవతకుడు. భుసుండుడు మున్నగువారు విభూతిధారణవలననే ముక్తులైరి. ఇదే భస్మజ్యోతిస్సు అని యాజ్ఞవల్క్యుడు చెప్పెను.

మం. శ్లో॥ జనకో హ వైదేహ స్స హోవాచ యాజ్ఞవల్క్యం భస్మస్నానేన కిం జాయత ఇతి యస్య కస్యచి చ్ఛరీరే యావంతో రోమకూపా స్తావంతి లింగాని భూత్వా తిష్ఠంతి. బ్రాహ్మణోవా క్షత్రియో వా వైశ్యోవా శూద్రో వా తద్భస్మ ధారణా దేవ తచ్ఛబ్ద స్వరూపం యస్యాం తస్యాం హ్యేవా వతిష్ఠతే. [4]

తా:- వైదేహుడగు జనకుడు యాజ్ఞవల్క్యమునిని భస్మస్నానముచే ఏమి కల్గును? అని అడిగెను. అతడిట్లనెను. ఎవని శరీరమందైనా ఎన్ని రోమకూపములున్నవో అన్ని శివలింగములైయుండును. బ్రాహ్మణుడుకాని, క్షత్రియుడుకాని, వైశ్యుడుకాని, శూద్రుడుకాని ఆ భస్మధారణమువలననే దేనియందు శబ్దరూపముండునో దానియందే ఉండును.

మం. శ్లో॥ జనకోహ వైదేహః పైప్పలాదేన సహ ప్రజాపతిలోకం జగామ తం గత్వోవాచ భో ప్రజాపతే త్రిపుండ్రస్య మాహాత్మ్యం బ్రూహీతి,తం ప్రజాపతిరబ్రవీద్యథై వేశ్వరస్య మాహాత్మ్యం తథైవ త్రిపుండ్రస్యేతి.[5]అథపైప్పలాదో వైకుంఠం జగామ తం గత్వోవాచ భోవిష్ణో త్రిపుండ్రస్య మాహాత్మ్యం బ్రూహీతి యథై వేశ్వరస్య మాహాత్మ్యం తథైవ త్రిపుండ్రస్యేతి విష్ణురాహ [6] అథపైప్పలాదః కాలాగ్ని రుద్రం పరిసమేత్యోవాచాధీహి భగవన్ త్రిపుండ్రస్య విధిమితి త్రిపుండ్రస్యవిధిర్మయావక్తుం నకశ్య ఇతి సత్య మితి హోవా చాథ భస్మచ్ఛన్న స్సంసారాన్ముచ్యతే భస్మశయ్యాశయాన స్తచ్ఛబ్ధగోచర శ్శివసాయుజ్య మవాప్నోతి నసపునరావర్తతే, నసపునరావర్తతే రుద్రాధ్యా యీ స న్న మృతత్వంచ గచ్ఛతి సఏష భస్మజ్యోతిర్విభూతిధారణా ద్బ్రహ్మైకత్వం చ గచ్ఛతి విభూతిధారణా దేవ సర్వేషు తీర్థేషు స్నాతోభవతి విభూతిధారణా ద్వారాణస్యాం స్నానేన యత్ఫల మవాప్నోతి తత్ఫల మశ్నుతే సఏష భస్మజ్యోతిర్యస్య కస్యచి చ్ఛరీరే త్రిపుండ్రస్య లక్ష్మవర్తతే ప్రథమా ప్రజాపతి ర్ద్వితీయా విష్ణు స్తృతీయా సదాశివ ఇతి సఏష భస్మ జ్యోతిరితి. [7]

తా:- వైదేహుడగు జనకుడు పైప్పలాదునితో కలిసి ప్రజాపతి లోకమున కేగెను. వెళ్ళి ప్రజాపతిని 'భో ప్రజాపతి' త్రిపుండ్రముయొక్క మహిమను చెప్పవలసినదని అడిగెను. జనకునిగూర్చి ప్రజాపతిఇట్లు చెప్పెను. ఈశ్వరునకెంత మహిమకలదో త్రిపుండ్రమునకంత మహిమ యున్నది. (5) తరువాత పైప్పలాదుడు వైకుంఠమున కేగెను. వెళ్ళి విష్ణువును "హే విష్ణో త్రిపుండ్రముయొక్క మహిమచెప్పు"మని అడిగెను. విష్ణువు చెప్పెను—ఈశ్వరుని యొక్క మహిమ యెట్టిదో త్రిపుండ్రముయొక్క మహిమ అట్టిదే. (6) తరువాత పైప్పలాదుడు కాలాగ్నిరుద్రుని వద్దకు వెళ్ళి భగవన్! త్రిపుండ్రముయొక్క విధిని చెప్పు"మని అడిగెను. త్రిపుండ్రముయొక్క విధి నాకు చెప్పుటకు శక్యము కాదన్నది సత్యము" అని మరియు ఇట్లనెను. "భస్మము పూసికొన్నవాడు సంసారము నుండి విడువబడును (ముక్తుడగును). భస్మశయ్యపై శయనించినవాడు తచ్ఛబ్దగోచరుడై శివసాయుజ్యమును పొందును. అతడిక తిరిగిరాడు. రుద్రాధ్యాయ పఠనము చేయుచు, అమృతత్వమునందును. ఇదే బ్రహ్మజ్యోతిస్సు, విభూతిధారణమువలన బ్రహ్మలో ఐక్యమగును. విభూతి ధారణమువలననే సర్వ తీర్థములందు స్నానము చేసినవాడగును. విభూతి ధారణమువలన కాశిలో స్నానము చేయుటచే ఏ ఫలము కలుగునో ఆ ఫలము పొందును. ఇదే బ్రహ్మజ్యోతిస్సు, ఎవని శరీరమందైనా త్రిపుండ్రమున్నచో అందుమొదటిది ప్రజాపతి - బ్రహ్మస్వరూపము, రెండవది విష్ణు స్వరూపము, మూడవది సదాశివ స్వరూపము. ఇదే బ్రహ్మజ్యోతిస్సు" అని:

మం.శ్లో॥ అథ కాలాగ్నిరుద్రం భగవంతం సనత్కుమారః పప్రచ్ఛాధీహిభగవన్రుద్రాక్షధారణ విధిం, సహోవాచ రుద్రస్య నయనా దుత్పన్నా రుద్రాక్షా ఇతి లోకే ఖ్యాయంతే. సదాశివ స్సంహారకాలే సంహారం కృత్వా సంహారాక్షం ముకుళీకరోతి తన్నయనా జ్జాతా రుద్రాక్షా ఇతి హోవాచ, తస్మాద్రుద్రాక్షత్వ మితి తద్రుద్రాక్షే వాగ్విషయే కృతే దశగోప్రదానేన యత్ఫల మవాప్నోతి తత్ఫల మశ్నుతే [౮]

తా:- తరువాత సనత్కుమారుడు భగవంతుడైన కాలాగ్నిరుద్రుని "భోభగవన్! రుద్రాక్షధారణ విధిని చెప్పు"మని అడిగెను. అతడిట్లు చెప్పెను. రుద్రుని కన్నులనుంచి పుట్టినవి కనుక రుద్రాక్షలని లోకమున ప్రసిద్ధి చెందినవి. సదాశివుడు సంహారకాలమందు సంహారముచేసిన, సంహారముచేసినకన్నును మూసికొనెను. ఆకంటి నుండి పుట్టినవే రుద్రాక్షలు. అందుకే వాటికి రుద్రాక్షలని పేరు వచ్చినది. ఆ రుద్రాక్షలమాట చెప్పుచున్నచో పది గోవులను దానము చేసినందున వచ్చు ఫలమును పొందును.

మం. శ్లో॥ స ఏష భస్మజ్యోతీ రుద్రాక్ష ఇతి తద్రుద్రాక్షం కరేణ స్పృష్ట్వా ధారణమాత్రేణ ద్విసహస్ర గోప్రదాన ఫలం భవతి, తద్రుద్రాక్షే కర్ణయో ర్ధార్యమాణే ఏకాదశ సహస్ర గోప్రదానఫలం భవతి, ఏకాదశ రుద్రత్వంచ గచ్ఛతి, తద్రుద్రాక్షే శిరసి ధార్యమాణే కోటి గోప్రదానఫలం భవతి. ఏతేషాం స్థానానాం కర్ణయోః ఫలం వక్తుం నశక్యమితి హోవాచ, మూర్ధ్నిచత్వారింశ చ్ఛిఖాయామేకం త్రయం వా శ్రోత్రయో ర్ద్వాదశ కర్ణే ద్వాత్రింశద్బాహ్వోష్షోడశ షోడశ ద్వాదశ ద్వాదశ మణిబంధయో ష్షట్షడంగుష్ఠ యో స్తత స్సంధ్యాం సకుశోఽహరహ రూపాసీతాగ్ని ర్జ్యోతి రిత్యాదిభి రగ్నౌ జుహుయాత్. [౯]

తా:- ఈ రుద్రాక్షయే భస్మజ్యోతిస్సు, ఆ రుద్రాక్షను చేతిలో స్పృశించి ధరించినంతమాత్రమున రెండు వేల గోవులను దానముచేసిన ఫలమువచ్చును. ఆ రుద్రాక్షలను చెవులందు ధరించినచో పదునొకండువేల గోవులను దానముచేసిన ఫలమువచ్చును. ఏకాదశ రుద్రత్వము కలుగును. ఆ రుద్రాక్షలను శిరస్సునందు ధరించినచో కోటి గోవులను దానముచేసిన ఫలమువచ్చును. ఈ స్థానములలో చెవులందు ధరించినందున కల్గు ఫలము చెప్పుటకు శక్యము కానిది. తలపై నలుబది, శిఖయందు ఒకటికాని, మూడుకాని, ఒక్కొక్క చెవియందు పండ్రెండు, ముప్పదిరెండుకాని, బాహువులందు పదారు పదారు, మణికట్టులందు పండ్రెండు, పండ్రెండు, వ్రేళ్ళకు ఆరారు రుద్రాక్షలు ధరింపవలెను. దర్భలు చేతికుంచుకొని, ప్రతిదినము సంధ్యలనుపాసించవలెను. "అగ్నిర్జ్యోతిర్జ్యోతిరగ్నిస్స్వాహా" ఇత్యాది మంత్రములతో అగ్నియందు హోమములు చేయవలెను.

# అష్టమం బ్రాహ్మణమ్

మం శ్లో॥ అథ బృహజ్జాబాలస్య ఫలం నో బ్రూహి భగవన్నితి సహోవాచ య ఏత ద్బృహజ్జాబాలం నిత్య మధీతే సోఽగ్నిపూతో భవతి స వాయుపూతో భవతి స ఆదిత్యపూతో భవతి స సోమపూతో భవతి స బ్రహ్మపూతో భవతి స విష్ణుపూతో భవతి స రుద్రపూతో భవతి స సర్వపూతో భవతి [1]

తా. తరువాత హే భగవన్ బృహజ్జాబాలోపనిషత్తు పఠించినందువలన ఫలమేమిటో చెప్పు మని అడిగిన అతడిట్లు చెప్పెను ఎవడీ బృహజ్జాబాలోపనిషత్తును నిత్యము పఠించునో వాడు అగ్నిపూతుడగును వాడు వాయుపూతుడగును వాడాదిత్యునివలె పవిత్రుడగును వాడు సోమపూతుడగును వాడు బ్రహ్మపూతుడగును వాడు విష్ణుపూతుడగును వాడు రుద్రపూతుడగును వాడు సర్వపూతుడగును

మం. శ్లో॥ య ఏతద్బృహజ్జాబాలం నిత్యమధీతే సోఽగ్నిం స్తంభయతి స వాయుం స్తంభయతి స ఆదిత్యం స్తంభయతి స సోమం స్తంభయతి స ఉదకం స్తంభయతి స సర్వాన్ దేవాన్ స్తంభయతి స సర్వాన్ గ్రహాన్ స్తంభయతి స విషం స్తంభయతి స విషం స్తంభయతి. [2]

తా. ఎవడీ బృహజ్జాబాలోపనిషత్తును నిత్యము అధ్యయనము చేయునో వాడు అగ్నిని స్తంభింపజేయగల్గును వాడు సూర్యుని స్తంభింపజేయగల్గును చంద్రుని స్తంభింపజేయగల్గును వాడు జల స్తంభన చేయగల్గును వాడు సర్వదేవతలను స్తంభింపచేయగల్గును సర్వగ్రహములను స్తంభింపజేయును విష స్తంభన చేయును

మం శ్లో॥ య ఏత ద్బృహజ్జాబాలం నిత్య మధీతే స మృత్యుం తరతి స పాప్మానం తరతి, స బ్రహ్మహత్యాం తరతి, స భ్రూణహత్యాం తరతి స వీరహత్యాం తరతి, స సర్వహత్యాం తరతి, స సంసారం తరతి స సర్వం తరతి స సర్వం తరతి. [3]

తా. ఎవడీ బృహజ్జాబాలోపనిషత్తును నిత్యము పారాయణముచేయునో వాడు మృత్యువును తరించును వాడు పాపమును తరించును వాడు బ్రహ్మహత్యను తరించును వాడు భ్రూణహత్యను తరించును వాడు వీరహత్యను తరించును వాడు సర్వహత్యను తరించును వాడు సంసారమునే తరించును వాడు సర్వమును తరించును

మం. శ్లో॥ య ఏత ద్బృహజ్జాబాలం నిత్యమధీతే స భూలోకం జయతి స భువర్లోకం జయతి స

సువర్లోకం జయతి స మహర్లోకం జయతి స జనో లోకం జయతి స తపోలోకం జయతిస సత్యలోకం జయతి స సర్వా న్లోకాన్ జయతి స సర్వాన్లోకాన్ జయతి.[4]

తా:- ఎవడీ బృహజ్జాబాలోపనిషత్తును నిత్యము పఠించునో. వాడు భూలోకమును జయించును. వాడు భువర్లోకమును జయించును. వాడు సువర్లోకమును జయించును. వాడు మహర్లోకమును జయించును. వాడు జనోలోకమును జయించును. వాడు తపోలోకమును జయించును. వాడు సత్యలోకమును జయించును. వాడు అన్ని లోకములను జయించును.

మం. శ్లో॥ య ఏత ద్బృహజ్జాబాలం నిత్య మధీతే స ఋచోఽధీతే, స యజూంష్యధీతే, స సామాన్యధీతే, సోఽథర్వణ మధీతే, సోఽంగిరస మధీతే, స శాఖా అదీతే, స కల్పా నధీతే, స నారాశగ్ంసీ రధీతే, సపురాణా న్యధీతే, స బ్రహ్మ ప్రణవ మధీతే, స బ్రహ్మ ప్రణవ మతేధీతే. [5]

తా:- ఎవడీ బృహజ్జాబాలోపనిషత్తును నిత్యము పఠించునో వాడు ఋగ్వేదము నధ్యయనముచేసినట్లే, వాడు యజుర్వేదము నధ్యయనము చేసినట్లే. వాడు సామవేదము పఠించినట్లే, వాడు అథర్వణవేదము పఠించినట్లే. వాడుఅంగిరసమును పఠించినట్లే, వాడు సమస్త శాఖలు పఠించినట్లే, వాడు సమస్త కల్పములను పఠించినట్లే, నారాశంసీ మంత్రములను పఠించినట్లే. వాడు పురాణములనన్నింటిని పఠించినట్లే. వాడు బ్రహ్మ ప్రణవమును పఠించినట్లేయగును.

మ. శ్లో॥ అనుపనీత శతమేక మేకే నోపనీతేన తత్సమ ముపనీత శత మేక మేకేన గృహస్థేన తత్సమం గృహస్థ శతమేకమేకేన వానప్రస్థేన తత్సమం వానప్రస్థ శతమేకమేకేన యతినా తత్సమం యతీనాంతు శతం పూర్ణమేక మేకేన రుద్రజాపకేన తత్సమం రుద్రజాపకశత మేకమేకేన నృసింహతాపి న్యుపనిషదథర్వణశిర శ్శిఖా ధ్యాపకేన తత్స మథర్వశిర శ్శిఖాధ్యాపక శతమేక మేకేన బృహజ్జాబాలో పనిషదధ్యాపకేన తత్సమం తద్వా ఏతత్పరంధామ బృహజ్జాబాలోపనిషజ్జపశీలస్య యత్ర న సూర్య స్తపతి యత్ర నవాయుర్వాతి యత్ర నచంద్రమాభాతి యత్రన నక్షత్రాణి భాంతి యత్ర నాగ్ని ర్దహతి యత్ర న మృత్యుః ప్రవిశతి యత్ర న దుఃఖాని ప్రవిశంతి సదానందం పరమానందం శాంతం శాశ్వతం సదాశివం బ్రహ్మదివందితం యోగి ధ్యేయం పరంపదం యత్ర గత్వా న నివర్తంతే యోగిన స్తదేతదృచాభ్యుక్తమ్, తద్విష్ణోః పరమంపదం సదాపశ్యంతి సూరయః, దివీవ చక్షురాతతమ్. తద్వి ప్రాసో

వివస్యవో జాగృవాంససృమింధతే, విష్ణోర్యత్పరమం పదం, ఓగ్ం సత్య మిత్యుపనిషత్. [6] (బృహజ్జాబాలోపనిష త్సమాప్తా)

తా:- ఉపనయనముకాని వారు వంద మంది ఒక ఉపనీతునితో సమానము. ఉపనీతులు వందమంది ఒక గృహస్థుతో సమానము. గృహస్థులు వందమంది ఒక వానప్రస్థునితో సమానము. వానప్రస్థులు వందమంది ఒక్క యతితో సమానము. సన్యాసులు వందమంది ఒక రుద్రజపము చేయువానితో సమానము. రుద్రజాపకులు వందమంది ఒక్క నృసింహతాపిన్యుపనిషత్తు అథర్వణశిరశ్శిఖాధ్యాపకునితో సమానము. అథర్వణశిరశ్శిఖాధ్యాపక శతము ఒక్క బృహజ్జాబాలోపనిషత్తు అధ్యయనము చేయువానితో సమానము.బృహజ్జాబాలోపనిషదధ్యాపకునికి పరమపదము లభించును. ఎక్కడ సూర్యుడు తపించడో, ఎక్కడ వాయువు వీచదో, ఎక్కడ చంద్రుడు ప్రకాశించడో, ఎక్కడ నక్షత్రములు ప్రకాశింపవో, ఎక్కడ అగ్ని దహింపదో, ఎక్కడ మృత్యువు ప్రవేశించదో, ఎక్కడ దుఃఖములు ప్రవేశించవో, సదానందము, పరమానందము, శాంతము, శాశ్వతము, సదాశివము, బ్రహ్మ మున్నగువారిచే నమస్కరింపబడునది. యోగులచే ధ్యానము చేయబడినది, పరమమైన ఉత్కృష్టమైన పదము - స్థానము. ఎక్కడికి వెళ్ళిన యోగులు మరలి రారో, అట్టి పదమును పొందును. ఇదే ఋక్కుచే చెప్పబడినది. విష్ణువుయొక్క ఆ పరమపదమును విద్వాంసులైన యోగులు ఎప్పుడును కనగొందురు. స్వర్గమందు విస్తరించిన దృష్టికలవారై యుందురు. జాగరితులైన విప్రులు దానిని పొందగల్గుదురు. అదే విష్ణువుయొక్క పరమైన స్థానము. ఓం సత్యం. అని యీ ఉపనిషత్తు పూర్తియైనది.

(అథర్వణ వేదశాంతి పాఠము పేజీ 529 చూడుము)

(ఈ బృహజ్జాబాలోపనిషత్తునకు తాత్పర్యమును వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు. కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A. Ph. d; గారు)

# నృసింహ పూర్వతాపి న్యుపనిషత్ - 27 (A)

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేదశాంతిపాఠము/మంత్రము పేజీ 529 చూడుము)

## ప్రథమః ఖండః

మం. శ్లో॥ ఓం ఆపోవా ఇద మాసం త్సలిలమేవ, సప్రజాపతి రేకః పుష్కరపర్ణే సమభవత్, తస్యాంతర్మనసి కామస్సమవర్తత, ఇదగ్ం సృజేయ మితి, తస్మాద్యత్పురుషో

మనసాఽభిగచ్ఛతి, తద్వాచా వదతి, తత్కర్మణా కరోతి, తదేషాభ్యనూక్తా, కామ స్తదగ్రే సమవర్తతాధి, మనసో రేతః ప్రథమం యదాసీత్, సతో బంధు మసతి నిరవిందన్, హృది ప్రతీష్యా కవయో మనీషేతి, ఉపైనం తదుపనమతి,యత్కామో భవతి య ఏవం వేద [1]

తా:- ఈ కన్పడు జగత్తు ఉత్పత్తికి పూర్వము నీరే (సలిలమే) అయ్యెను. ఆ నీటిమధ్య నొకానొక తామరాకునందు ఆ ప్రజాపతి ఆవిర్భవించియుండెను. ఆ ప్రజాపతియొక్క మనస్సులో ఈ జగత్తును సృష్టింతునని కోరికకల్గెను. ప్రజాపతికి వాక్శరీరప్రవృత్తులకన్న మున్నుగా సర్వప్రవృత్తి హేతువైన కామము మనసులో కల్గెను. కాన ఆ ప్రజాపతి సంతతిలోనివాడైన ప్రతి పురుషుడును దేనిని మనస్సుచే అనుకొనునో దానిని వాక్కుచే చెప్పును. దానినే క్రియచే చేయును. ఈవిషయమే శాఖాంతరమున చెప్పబడినది.సృష్టికాలమందు ముందుగా, ఆ అభిలాష(కామము) కలిగెను. ఎప్పుడు మనస్సునకు మొదటి కార్యము కలిగెనో; (అవ్యక్త జగత్కారణమందు పూర్వసృష్టి లీనముకాగా, ప్రాణులను సృజింపవలసియుండగా, ప్రజాపతి మనస్సున ముందుగా ఏకార్యము ఉద్భవించెనో అది సృష్టివిషయేచ్ఛా రూపమున పుట్టెను.) బుద్ధిమంతులైన విద్వాంసులు (తత్తత్సృష్టిగతులగు ప్రజాపతులు)తమ చిత్తమున ప్రత్యేకముగా నిశ్చయించి విద్యమాన వ్యక్తజగత్తునకు ఉత్పత్తి హేతువైన కామమును అవ్యక్త కారణమున నివకర్షగా పొందిరి. (ఈ సృష్టిలోనేకాదు, ప్రతి సృష్టిలోను ప్రజాపతులు ముందుగా కామమునే పొందిరని యర్థము.)

మం. శ్లో॥ స తపోఽతప్యత, స తప స్తప్త్వా, స ఏతం మంత్రరాజం నారసిహ్మమానుష్టుభ మపశ్యత్, తేన వై సర్వమిదమసృజత, తస్మాత్సర్వ మానుష్టుభ మిత్యాచక్షతే, యదిదం కించ, అనుష్టుభోవా ఇమాని భూతాని జాయంతే, అనుష్టుభా జాతాని జీవంతి, అనుష్టుభం ప్రయంత్యభి సంవిశంతి, తస్యైషా భవతి, అనుష్టుప్ప్రథమా భవతి, అనుష్టు బుత్తమా భవతి, వాగ్వా అనుష్టుప్, వాచైవ ప్రయంతి, వాచో ద్యంతి, పరమావా ఏషా ఛందసాం యదనుష్టుబితి, స సాగరాం స పర్వతాం సప్త ద్వీపాం వసుంధరాం తత్సామ్నః ప్రథమం పాదం జానీయాత్, యక్షగంధర్వాప్స రోగణసేవిత మంతరిక్షం,తత్సామ్నో ద్వితీయంపాదం జానీయాత్,వసురుద్రాదిత్యై స్సర్వైర్దేవై స్సేవితం దివం, తత్సామ్న స్తృతీయం పాదం జానీయాత్, బ్రహ్మ స్వరూపం నిరంజనం పరమం వ్యోమకమ్,తత్సామ్న శ్చతుర్థం పాదం జానీయాత్,

యో జానీతే సోఽమృతత్వంచ గచ్ఛతి, ఋగ్యజుస్సామాథర్వాణశ్చత్వారో వేదా
స్సాంగా స్సశాఖా శ్చత్వారః పాదా భవంతి [2]

తా:- అతడు తపస్సు చేసెను. అతడు తపస్సుచేసి, అనుష్టుప్ ఛందస్సులోనున్న నరసింహదేవతాకమైన ఈ మంత్రరాజమును దర్శించెను. దానిచేతనే ఈ సర్వమును సృజించెను కాన సర్వమును ఆనుష్టుభమునుగాచెప్పుదురు. కొద్దిగానైనను ఏది ఉన్నదో, అనుష్టుప్‌నుండియే యీ భూతములు (ప్రాణిజాలము) పుట్టుచున్నవి. అనుష్టుప్‌చే పుట్టిన భూతములు బ్రతుకుచున్నవి.చివరన అనుష్టుపునే ప్రవేశించుచున్నవి, ఈ విషయమున ఋక్కున్నది ప్రథమమైనది అనుష్టుపే, ఉత్తమమైనదియు అనుష్టుపే, వాక్కే అనుష్టుపు; వాక్కులోనే లీనమగుచున్నవి. వాక్కుచేతనే పుట్టుచున్నవి. అనుష్టుపన్నది ఛందస్సులలో ఉత్కృష్టమైనది అని. సాగరములతో కూడిన, పర్వతములతోకూడిన, సప్తద్వీపములు కల్గిన భూమిని ఆ సామయొక్క మొదటి పాదముగా నెరుగవలెను. యక్ష, గంధర్వ, అప్సరోగణసేవితమైన అంతరిక్ష లోకమును ఆసామయొక్క ద్వితీయపాదముగా నెరుగవలెను. వసువులు. రుద్రులు, ఆదిత్యులు, సర్వదేవతలచేతను సేవింపబడిన ద్యులోకము (స్వర్గమును) ఆసామయొక్క తృతీయ పాదముగా నెరుగవలెను. నిరంజనము. పరమును, బ్రహ్మస్వరూపమునునైన వ్యోమకమును (ఆకాశమును) ఆసామయొక్క చతుర్థ పాదముగా నెరుగవలెను. ఎవడైతే తెలిసికొనునో వాడు అమృతత్వమును పొందును. అంగములతో కూడిన, శాఖల (భాగముల)తో కూడిన ఋక్కు, యజుస్సు, సామ, అధర్వణ వేదములు నాలుగును నాలుగు పాదములగుచున్నవి.

మం. శ్లో॥ కింధ్యానమ్? కిం దైవతం? కాన్యంగాని? కాని దైవతాని? కిం ఛందః? క ఋషి?
రితి. సహోవాచ ప్రజాపతిః, స యోహవై సావిత్రస్యాష్టాక్షరం పదం శ్రియాభి
షిక్తమ్, తత్సామ్నోఽంగం వేద, శ్రియాహైవాభిషిచ్యతే సర్వే వేదాః ప్రణవాదికా
స్తం ప్రణవం తత్సామ్నోఽంగం వేద, స త్రీన్‌లోకా ఞ్జయతి, చతుర్వింశత్యక్షరే
మహాలక్ష్మీ ర్యజు స్తత్సామ్నోఽంగం వేద [3]

తా:- ఆ మంత్రరాజమునకు ధ్యానమేమి? దైవతమేమి? అంగములేవి? దైవతములేవి? ఛందస్సు ఏది? ఋషి ఎవరు? ఆ ప్రజాపతి చెప్పెను ఎవడు సావిత్ర మంత్రముయొక్క శ్రీచే అభిషిక్తమైన అష్టాక్షరములుకల పదము (పాదము) అది ఆసామయొక్క అంగముగా నెరుగునో, లక్ష్మిచే అభిషేకించబడును. అన్ని వేదములును ప్రణవము ఆదిగా కలవే. ఆ ప్రణవమును ఆసామయొక్క అంగముగా నెవడెరుగునో, వాడు మూడు లోకములను జయించును. ఎవడు ఇరువదినాల్గు అక్షరములయందు మహాలక్ష్మియన్నదని,అది యజుస్సని ఆసామయొక్క అంగమని యెరుగునో.

మం. శ్లో॥ స ఆయుర్యశః కీర్తిర్జ్ఞానైశ్వర్యవాన్ భవతి,తస్మాదిదం సాంగం సామజానీయాద్యో
జానీతే సోఽమృతత్వం చ గచ్ఛతి, సావిత్రీం ప్రణవం యజుర్లక్ష్మీం స్త్రీశూద్రాయ

నేచ్ఛంతి ద్వాత్రింశదక్షరం సామ జానీయాద్యోజానీతే సోఽమృతత్వంచ గచ్ఛతి, సావిత్రీం లక్ష్మీంయజుః ప్రణవం యదిజానీయాత స్త్రీశూద్రస్సమృతోఽధోగచ్ఛతి తస్మాత్సర్వదా నాచష్టే యద్యాచష్టే సఆచార్య స్తేనైవ సమృతోఽధోగచ్ఛతి [4]

తా॥ వాడు ఆయుర్దాయము యశస్సు కీర్తి జ్ఞానము ఐశ్వర్యము కలవాడగును కాన సాంగమై యీ సామము నెరుగవలెను ఎవడెరుగునో వాడు అమృతత్వమును పొందును సావిత్రిని (గాయత్రీ మంత్రమును) ప్రణవమును యజుర్లక్ష్మిని స్త్రీలకు శూద్రులకును ఉపదేశింపరాదు ముప్పదిరెండక్షరముల సామము నెవడెరుగునో వాడు అమృతత్వమును పొందును స్త్రీ కాని శూద్రుడుకాని సావిత్రిని లక్ష్మిని యజుస్సును ప్రణవమును తెలిసి కొన్నచో మృతులై అధోలోకమును పొందెదరు కావున ఎప్పుడును చెప్పరాదు చెప్పినచో ఆ ఆచార్యుడును వానితోనే మృతుడైనప్పుడు అధోలోకమునందును.

(ఉపాసనలు ప్రధానముగా చేయువారిని గురించి ఈ మంత్రములు చెప్పబడినవి భక్తిజ్ఞాన వైరాగ్యము లను ఆశ్రయించిన స్త్రీలు శూద్రులు అందరు ప్రణవమును గాయత్రిని జపించవచ్చునని ఉపనిషత్తులలో మహర్షులు పెక్కురు చెప్పియున్నారు)

మం. శ్లో॥ సహోవాచ ప్రజాపతిః, అగ్నిర్వైదేవా ఇదగ్ం సర్వం విశ్వభూతాని ప్రాణా వా ఇంద్రియాణి పశవోఽన్నమమృతం సమ్రాట్స్వరాడ్విరా ట్తస్యాస్సామ్నః ప్రథమం పాదం జానీయాత్ ఋగ్యజుస్సామాథర్వరూపస్సూర్యోఽంతరాదిత్యే హిరణ్మయః పురుష స్తస్మాస్మో ద్వితీయం పాదం జానియాత్, య ఓషధీనాం ప్రభుర్భవతి తారాధిపతి స్సోమ స్తస్యాస్సామ్న స్తృతీయం పాదం జానీయాత్ స బ్రహ్మ సశివ స్సహరి స్సేంద్రస్సో ఽక్షరః పరమ స్స్వరా ట్తస్యాస్సామ్న శ్చతుర్థం పాదం జానీయాత్, యో జానీతే సోఽమృతత్వం చ గచ్ఛతి, ఉగ్రం ప్రథమస్యాద్యం జ్వలం ద్వితీయస్యాద్యం నృసింహం తృతీయ స్యాద్యం మృత్యు చతుర్ధస్యాద్యం సామ జానీయా ద్యోజానీతే సోఽమృతత్వం చ గచ్ఛతి తస్మాదిదం సామ యత్ర కుత్రచిన్నాచష్టే యది దాతు మపేక్షతే పుత్రాయ శుశ్రూషవే దాస్యత్యన్యస్మై శిష్యాయ వాచేతి సహో వాచ ప్రజాపతిః [5]

తా - ఆ ప్రజాపతి చెప్పినాడు - అగ్ని దేవతయు ఈ సర్వము సమస్త భూతములు ప్రాణములు ఇంద్రియములు పశువులు అన్నము అమృతము సమ్రాట్టు స్వరాట్టు విరాట్టు - ఇవన్నియు ఆసామము యొక్క ప్రథమ పాదముగా నెరుగవలెను ఋగ్యజుస్సామాథర్వ రూపుడును సూర్యుడను పేరుగలవాడును ఆదిత్యుని లోపలనున్న హిరణ్మయ పురుషుడు ఆసామము యొక్క ద్వితీయపాదముగా నెరుగవలెను ఓషధుల కధిపతియైన ఏ తారాధిపతియగు సోముడున్నాడో అతడు ఆసామము యొక్క మూడవ పాదముగా నెరుగవలెను అతడె బ్రహ్మ అతడే శివుడు అతడే విష్ణువు అతడే ఇంద్రుడు అతడె అక్షరుడు పరముడునైన స్వరాట్టు - అతడే ఆసామము యొక్క నాల్గవ పాదముగా నెరుగవలెను

ఎవడిట్లు తెలిసికొనునో వాడు అమృతత్వమును పొందును. ప్రథమ పాదము మొదటి అక్షరములు "ఉగ్రం" అని, రెండవపాదము మొదటి అక్షరములు "జ్వలం" అని, మూడవ పాదము మొదటి అక్షరములు "నృసింహ" అని నాల్గవ పాదము మొదలు "మృత్యు" అని తెలియవలెను. ఇట్లెవడు తెలియునో వాడు అమృతత్వమునందును. కాన ఈ సామను (మంత్రమును) ఎవరికో ఒకరికి చెప్పరాదు. ఎవరికైనా ఇయ్యదలచుకొన్నచో వినగోరికకల (శుశ్రూష చేయు) పుత్రునకియ్యవలెను. లేదా భక్తికల శిష్యునకియ్యవలెను, అని ప్రజాపతి చెప్పెను.

మం. శ్లో॥ క్షీరోదార్ణవశాయినం నృకేసరి విగ్రహం యోగిధ్యేయం పరం పదం సామజానీయా
ద్యో జానీతే సోఽమృతత్వం చ గచ్ఛతి, వీరం ప్రథమస్యాద్యా ర్థాంత్యం తం స
ద్వితీయ స్యాద్యార్థాంత్యం హంభీ తృతీయ స్యాద్యార్థాంత్యం మృత్యుం చతుర్థ
స్యాద్యార్థాంత్యం సామతు జానీయా ద్యోజానీతే సోఽమృతత్వం చ గచ్ఛతి. [6]

తా:- క్షీరసాగరశాయియైన నృకేసరి విగ్రహముకల, యోగులకు ధ్యానింపదగినవాడైన పరమపదమైన వాడు దైవతముగా నెరుగవలెను. అట్లెవడెరుగునో వాడు అమృతత్వమును పొందును. మొదటి అక్షరములు ప్రతిపాదమున చెప్పబడినవికదా, వాటి తర్వాత అక్షరములను చెప్పుచున్నాడు. మొదటి పాదమున "వీరం అని, రెండవ పాదమున "తంస" అని, మూడవ పాదమున "హంభీ" అని, నాల్గవ దానితో "మృత్యుం" అని యెరుగవలెను. ఇట్లెవడెరుగునో అతడు అమృతత్వము పొందును.

మం. శ్లో॥ తస్మా దిదం సామ యేనకేనచి దాచార్యముఖేన యో జానీతే స తేనైవ శరీరేణ
సంసారా న్ముచ్యతే, మోచయతి ముముక్షు ర్భవతి, జపా త్తేనైవ శరీరేణ దేవతా
దర్శనం కరోతి, తస్మా దిదమేవ ముఖద్వారం కలౌ నాన్యేషాం భవతి తస్మా దిదం
సాంగం సామ జానీయా ద్యో జానీతే సోఽమృతత్వం చ గచ్ఛతి. [7]

తా:- కావున ఈ సామమును (మంత్రమును) ఎవరోయొక ఆచార్యముఖమున (ద్వారా) ఎవరు తెలిసికొనునో, వాడు ఆ శరీరముతోనే సంసారమునుండి విడువబడును: ముముక్షువై మోక్షమందు (కోరికకలవాడై) తక్కిన వారినికూడ విడిపించును. ఈ మంత్రజపమువలన ఆ శరీరముతోనే దేవతా దర్శనము చేయును. కావున కలియుగమందు ఇదే ముఖద్వారము, ఎవరికి మరొకటేదియులేదు. కావున ఎవడైతే యీ మంత్రమును సాంగముగా తెలిసికొనవలెనని ఎవడు తెలిసికొనునో, వాడు అమృతత్వమును పొందును.

మం. శ్లో॥ ఋతగ్ం సత్యం పరం బ్రహ్మ పురుషం (నరకేసరి విగ్రహం,) కృష్ణ పింగళమ్,
ఊర్ధ్వరేతం విరూపాక్షం శంకరం నీలలోహితమ్,ఉమాపతిః పశుపతిః పినాకీ హ్యమి
తద్యుతిః ఈశాన స్సర్వవిద్యానామీశ్వర స్సర్వభూతానాం బ్రహ్మాధిపతి ర్బ్రహ్మణోఽధిపతి.

ర్యోవై యజుర్వేదవాచ్య స్తంగ్ంసామజానియాద్యోజానీతేసోఽమృతత్వంచ గచ్ఛతి, మహా ప్రథమాంతార్ధస్యాద్యం సర్వతోద్వితీయాంతార్ధస్యాద్యంషణంతృతీయాంతార్ధ స్యాద్యం నమా చతుర్థాంతార్ధస్యాద్యం సామ జానీయాద్యోజానీతేసోఽ మృతత్వంచ గచ్ఛతి, తస్మా దిదం సామ సచ్చిదానందమయం పరంబ్రహ్మ తమేవం విద్వా నమృత ఇహ భవతి తస్మా దిదం సాంగం సామ జానీయా ద్యోజానీతే సోఽమృత త్వంచ గచ్ఛతి, విశ్వసృజ ఏతేనవై విశ్వమిద మసృజంత,య ద్విశ్వమసృజంత, తస్మాద్విశ్వసృజో విశ్వ మేనానను ప్రజాయతే. [8]

తా:- ఋతము, సత్యము, పరబ్రహ్మ నరకేసరి విగ్రహుడు, పురుషుడు, కృష్ణపింగళవర్ణము కలవాడు, ఊర్ధ్వరేతస్కుడు, విరూపాక్షుడు, శంకరుడు, నీలలోహితుడు, ఉమాపతి, పశుపతి, పినాకి, అమితమైన కాంతికలవాడు, సర్వవిద్యలకు ఈశానుడు, సర్వభూతములకు ఈశ్వరుడు, బ్రహ్మ, అధిపతి, బ్రహ్మకధిపతి, యజుర్వేదముచే చెప్పబడు వాడెవడో అతడే మంత్రదేవతగా నెరుగవలెను. ఎవడట్లు ఎరుగునో, వాడు అమృతత్వమునందును. ఆ మంత్రములో ఇంతవరకు ప్రతిపాదమున రెండు పదములను చెప్పినాడు. ఇప్పుడు తర్వాత పదమును చెప్పుచున్నాడు. మొదటి పాదమున "మహా" అని, ద్వితీయపాదమున "సర్వతో" అని, తృతీయ పాదమున "షణం" అని, చతుర్థ పాదమున "నమా"అని తెలియవలెను. ఎవడు అట్లు తెలిసికొనునో, వాడు అమృతత్వమును పొందును. కాన సచ్చిదానందమయము పరబ్రహ్మయైన యీ మంత్రమును తెలిసినవాడు అమరుడగును. కాన సాంగమైన యీ మంత్రము నెరుగవలెను. ఎవడు తెలిసికొనునో వాడు అమృతత్వమునందును విశ్వస్రష్టలు దీనిచేతనే ఈ విశ్వమును సృష్టించిరి. ఎందుచే సృజించిరో అందుచేతనే విశ్వము వారిననుసరించి (వారి తర్వాతనే) పుట్టినది.

మం. శ్లో॥ బ్రహ్మణ స్సలోకతాం సార్ష్టితాం సాయుజ్యం యంతి, తస్మాదిదం సాంగం సామ జానీయా ద్యోజానీతే సోఽమృతత్వంచ గచ్ఛతి, విష్ణుం ప్రథమాంత్యం ముఖం ద్వితీయాంత్యంభద్రంతృతీయాంత్యంమృహంచతుర్థాంత్యం యోఽనోవేదయదిదం కించఆత్మని బ్రహ్మణ్యేవానుష్టుభం జానీయా ద్యోజానీతే సోఽమృతత్వంచగచ్ఛతి, స్త్రీపుగ్ం సయోర్వా య ఇహైవ స్థాతు మపేక్షతే తస్మై సర్వైశ్వర్యం దదాతి,[9]

తా:- బ్రహ్మయొక్క సాలోక్యమును, సారూప్యము, సాయుజ్యమును పొందును. కావున ఈ మంత్రమును సాంగముగా నెరుగవలెను. ఎవడు తెలిసికొనునో వాడు అమృతత్వమును పొందును. ఇప్పుడు ప్రతిపాదమున చివరి అక్షరములను చెప్పుచున్నాడు. మొదటి పాదమున చివరి అక్షరములు "విష్ణుం" అని, రెండవ పాదమున "ముఖం"అని,

మూడవ పాదమున "భద్రం" అని, చతుర్థపాదమున "మృహం" అని. దీనినెవడు తెలిసికొనునో, ఆత్మయందు బ్రహ్మ యందు అనుష్టుభమును తెలిసికొనునో, వాడు అమృతత్వమును పొందును. స్త్రీ పురుషులలో ఎవరైనా ఇక్కడ ఉండ గోరినచో వారికి సర్వైశ్వర్యములు కల్గును.

మం. శ్లో॥ యత్రకుత్రాపి మ్రియతే దేహాన్తే దేవః పరమం బ్రహ్మ తారకం వ్యాచష్టే యేనా సావమృతీ భూత్వా సోఽమృతత్వం చ గచ్ఛతి, తస్మా దిదం సామ మధ్యగం జపతి తస్మా దిదం సామాంగం ప్రజాపతి, స్తస్మా దిదం సామ మధ్యగం జపతి తస్మా దిదం సామాంగం ప్రజాపతి స్తస్మా దిదం సామాంగం ప్రజాపతిర్య ఏవం వేదేతి మహోపనిషత్, య ఏతాం మహోపనిషదం వేద సకృతపురశ్చరణో మహా విష్ణుర్భవతి మహావిష్ణుర్భవతి. [10]

తా:- అట్టివాడెక్కడ చనిపోయినను మరణకాలమున దేవుడు అతనికి పరమ బ్రహ్మమైన తారకమంత్రము నుపదేశించును. ఏ తారకమంత్రముచే నితడు అమృతుడై అమృతత్వమునందునో, కావున మధ్యగమైన ఈ సామను జపించును. కాన ఈ సామకు అంగము ప్రజాపతి. ఎవడిట్లు తెలిసికొనునో, ఇది మహోపనిషత్తు. ఎవడీ మహోపనిషత్తు తెలిసికొనునో, అతడు పురశ్చరణ చేసినవాడై మహావిష్ణువగును; మహావిష్ణువే అగును.

## ద్వితీయః ఖండః

మం. శ్లో॥ దేవాహవై మృత్యోః పాప్మభ్య స్సంసారాచ్చ బిభీయు స్తే ప్రజాపతి ముపాధావం స్తేభ్య ఏతం మంత్రరాజం నారసింహ మానుష్టుభం ప్రాయచ్ఛ త్తేనవై తే మృత్యు మజయన్పాప్మానంచాతరంత్సంసారంచాతరం స్తస్మాద్యోమృత్యోఃపాప్మభ్యస్సంసా రాచ్చ।బిభియా త్స ఏతం మంత్రరాజ(నారసింహ)మానుష్టుభం ప్రతిగృహ్ణీయాత్స మృత్యుం తరతి స పాప్మానం తరతి, స సంసారం తరతి, తస్య హ వై ప్రణవస్య యా పూర్వా మాత్రా పృథివ్యకార స్స ఋగ్భిరృగ్వేదో బ్రహ్మ వసవో గాయత్రీ గార్హపత్య స్స సామ్నః ప్రథమః పాదోభవతి, ద్వితీయాంతరిక్షగ్ం స ఉకార స్స యజుర్భి ర్యజు ర్వేదో విష్ణురుద్రాస్త్రిష్టుబక్షిణాగ్ని స్సా సామ్నో ద్వితీయః పాదో భవతి, తృతీయా ద్యౌ స్స మకార స్ససామాభి స్సామవేదో రుద్రాఽదిత్యా జగత్యా హవనీయ స్సా సామ్న స్తృతీయః పాదో భవతి, యాఽవ సానేఽస్య చతుర్థ్యర్ధ

మాత్రా సా సోమలోక ఓంకార స్సాథర్వణై ర్మంత్రై రథర్వవేద స్సంవర్తకోఽగ్ని ర్మరుతో విరాడేకర్షి ర్భాస్వతీ స్మృతా తస్యాస్సా శ్చతుర్థః పాదో భవతి. [1]

తా:- దేవతలు మృత్యువువలన, పాపములవలన, సంసారమువలన భయపడుచుండిరి. వారందరు ప్రజాపతి వద్దకువెళ్ళి యీ విషయముతెల్పి, అర్థించిరి. ప్రజాపతి వారికి ఈ మంత్రరాజమును, నరసింహ దేవతాకమును, అనుష్టుభమునైనదానిని ఉపదేశించెను. దానితోవారు మృత్యువును జయించిరి, పాపమును తరించిరి. సంసారమునుకూడ తరించిరి. కావున ఎవడైనను మృత్యువునుండికాని, పాపముల నుండికాని, సంసారమునుండికాని భయపడునో వాడు ఈ నారసింహమైన, అనుష్టుభమైన మంత్రరాజమును ప్రతిగ్రహించినచో, వాడు మృత్యువును తరించును. పాపమును తరించును. సంసారమునుకూడ తరించును. ఇక ప్రణవమును గురించి చెప్పుచున్నారు:- ఆ ప్రణవమనను అకారము మొదటి మాత్ర, పృథివీరూపము: ఋక్కులతోనున్నది, ఋగ్వేదము, బ్రహ్మదేవతాకము, వసువులు,గాయత్రీ,ఛందస్సు వసువులు, గార్హపత్యము. ఇవి దాని ప్రతీకలు. ఇది ఆ సామకు ప్రథమ పాదమగును. ద్వితీయ మాత్ర ఉకారము, అంతరిక్షము, యజుస్సులతో కూడినది. యజుర్వేదము, విష్ణువు, రుద్రులు, త్రిష్టుప్ ఛందస్సు, దక్షిణాగ్ని, అది ఆసామమునకు రెండవ పాదము, మూడవ మాత్ర ద్యులోకము, మకారము, ఆసామలతో కూడినది. సామవేదమునందు రుద్రులు, ఆదిత్యులు, జగతీఛందస్సు, ఆహవనీయము, అది ఆసామయొక్క తృతీయ పాదము. ఇక చివరనున్న నాల్గవ మాత్ర ఓంకారము సోమలోకము, అథర్వణ మంత్రములలో కూడినది. అథర్వవేదము, సంవర్తకము, అగ్ని, మరుత్తులు, విరాట్ఛందస్సు, ఏకర్షి, భాస్వతి అని చెప్పబడినవి. ఆ సామకు చతుర్థ పాదమగుచున్నది.

మం. శ్లో॥ అష్టాక్షరః ప్రథమః పాదో భవత్యష్టాక్షరా స్త్రయఃపాదా భవంత్యేవం ద్వాత్రిగ్ంశ దక్షిరాణి సంపద్యంతే ద్వాత్రింశదక్షరా వా అనుష్టుబ్భవత్యనుష్టుభా సర్వమిదం సృష్టం [1] తస్య హైతస్య పంచాంగాని భవంతి, చత్వారః పాదాశ్చత్వా ర్యంగాని భవంతి, సప్రణవం సర్వం పంచమం భవతి [2]

తా:- మొదటి పాదము ఎన్మిదక్షరములుకలది, తక్కిన మూడు పాదములుండే ఇట్లు మొత్తము ముప్పది రెండక్షరములగును. అనుష్టుపు ఛందస్సు ముప్పది రెండక్షరములు కలదియే. అనుష్టుపుచేతనే యీ సర్వము సృష్టింపబడినది. అనుష్టుపుచేతనే యీ సర్వము నుపసంహరింపబడినది. ఆ దీనికి అంగములైదున్నవి. నాలుగు పాదములు నాలుగంగములు; అయిదవది ప్రణవము అగును.

మం. శ్లో॥. హృదయాయనమః, శిరసేస్వాహా, శిఖాయై వషట్, కవచాయ హుం, అస్త్రాయ ఫడితి, ప్రథమం ప్రథమేన యుజ్యతే, ద్వితీయం ద్వితీయేన, తృతీయం తృతీయేన, చతుర్థం చతుర్థేన, పంచమం పంచమేన వ్యతిషజతి, వ్యతిషిక్తావా ఇమేలోకా స్తస్మా

---

1 అనుష్టుభాసర్వముపసంహృతం.

ద్వ్యతిషిక్తా న్యంగాని భవంతి, ఓ మిత్యేతదక్షరమిదగ్ం సర్వం తస్మా త్ప్రత్యక్షర ముభయత ఓంకారోభవతి, [3]

తా:- హృదయాయ నమః శిరసే స్వాహా, శిఖాయైవషట్, కవచాయహుం, అస్త్రాయఫట్ - అను అయిదున్ను మొదటిదానితో మొదటిదానిని కలుపవలెను. రెండవదానితో రెండవదానిని, మూడవదానితో మూడవదానిని, నాలుగవ దానితో నాలుగవదానిని, అయిదవదానితో అయిదవదానిని కలుపవలెను. ఈలోకములన్నియు ఇట్లు కలిసినవే. కలిసినవే అంగములగును. ఈసర్వజగత్తు ఓం అను అక్షరాత్మకము.కాని ప్రత్యక్షరమును ఉభయపక్షముల (అటునిటు) ఓంకారముండును.

మం. శ్లో॥ అక్షరాణాం న్యాస ముపదిశంతి బ్రహ్మవాదినః,తస్య వాహ ఉగ్రం ప్రథమంస్థానం జానీయా ద్యోజానీతే సోఽమృతత్వం చ గచ్ఛతి, వీరం ద్వితీయ స్థానం మహావిష్ణుం తృతీయం స్థానం జ్వలంతం చతుర్థం స్థానం సర్వతోముఖం పంచమం స్థానం నృసింహంషష్ఠంస్థానంభీషణం సప్తమం స్థానంభద్ర మష్టమంస్థానమ్మృత్యుమృత్యుం నవమంస్థానం నమామిదశమంస్థానమహ మేకాదశస్థానంజానీయా ద్యోజానీతేసోఽమృ తత్వం చ గచ్ఛతి, ఏకాదశపదావా అనుష్టు బ్భవ త్యనుష్టుభా సర్వమిదం సృష్ట మనుష్టుభా సర్వమిద ముపసంహృతం తస్మాత్సర్వ మానుష్టుభం. జానీయాద్యోజానీతే సోఽమృతత్వంచ గచ్ఛతి, దేవా హవై ప్రజాపతి మబ్రువన్నథ కస్మాదుచ్యతేఉగ్ర మితి సహోవాచ ప్రజాపతిః యస్మాత్స్వమహిమ్నా సర్వాన్లోకాం త్సర్వాం దేవాం త్సర్వా నాత్మన స్సర్వాది భూతా న్యుద్గృహ్ణా త్యజస్రం సృజతి విసృజతి వాసయ త్యుద్గ్రాహ్యత ఉద్గృహ్యతే, స్తుహిశ్రుతం గర్తసదం యువానం మృగం న భీమ ముపహత్ను ముగ్రం, మృడా జరిత్రే సింహ స్తవానో అన్యంతే అస్మన్నివపంతు సేనాః [4]

తా:- బ్రహ్మవాదులు అక్షరములయొక్క న్యాసముసుపదేశించుచున్నారు. దానికి మొదటి స్థానము "ఉగ్రం" అన్నదిగా తెలియవలెను. ఇట్లెవడెరుగునో వాడు అమృతత్వమునందును, "వీరం"అన్న ది ద్వితీయస్థానము. "మహావిష్ణుం" అన్నది తృతీయస్థానము, 'జ్వలంతం'అన్నది చతుర్థస్థానము. 'సర్వతోముఖం' అన్నది పంచమస్థానము "నృసింహం"అన్నది షష్ఠస్థానము, "భీషణం" అన్నది సప్తమస్థానము, 'భద్రం' అన్నది అష్టమ స్థానము. "మృత్యుః మృత్యుం"అన్నది నవమస్థానము, "నమామి"అన్నది దశమ స్థానము, "అహం"అన్నది ఏకాదశస్థానము, ఇట్లు తెలియ వలెను. ఇదెవరు తెలిసికొందురో వారు అమృతత్వమును పొందును. అనుష్టుపు ఏకాదశ పదములు కలదగును. అనుష్టుపు చేతనే యీ సర్వమును సృష్టింపబడినది. ఈ సర్వమును అనుష్టుపుచేతనే ఉపసంహరింపబడినది.- కాన సర్వమును

అనుష్టుపు సంబంధమైనదిగా నెరుగవలెను. ఎవడిట్లెరుగునో వాడు అమృతత్వమునందును. తరువాత దేవతలు "ఉగ్రమ"ని ఎందువలన చెప్పబడుచున్నదని ప్రజాపతినడిగిరి. ఆ ప్రజాపతి చెప్పినాడు:- ఎందువలననైతే తన మహిమచే సర్వలోకములను, సర్వదేవతలను, సర్వ ఆత్మలను, సర్వ భూతములను, పైకి గ్రహించుచున్నాడో, ఎప్పుడును సృజించుచున్నాడో, విసర్జించుచున్నాడో, ఉండునట్లు చేయుచున్నాడో, పైకి గ్రహించుచున్నాడో, "ఓ నా వాక్యమా! ప్రసిద్ధుడైన నృసింహుని స్తుతింపుము. అతడెట్టివాడనగా-గర్త సదృశ్యమైన హృదయపుండరీకమున నుండువాడు, నిత్యయువకుడు, ప్రళయకాలమున సర్వజగత్తును సంహరించుటను భయంకరమైన సింహములె ఉగ్రమైనవాడును. ఓ నృసింహా! నావాక్యముచే స్తుతింపబడినవాడవై దిన దినమునకు క్షీణించు స్వభావముకల నా శరీరమునకు సుఖమిమ్ము నీ సేన నాశత్రువును నశింప జేయుగాక!

మం. శ్లో॥ తస్మాదుచ్యత ఉగ్ర మితి, అథ కస్మాదుచ్యతే వీర మితి, యస్మా త్స్వమహిమ్నా సర్వాన్ లోకాం త్సర్వాం దేవాం త్సర్వానాత్మన స్సర్వాణి భూతాని విరమతివిరామయత్యజస్రం సృజతి విసృజతి వాసయతి, యతో వీరః కర్మణ్య స్సుదక్షో యుక్త గ్రావా జాయతే దేవకామః, తస్మా దుచ్యతే వీరమితి. [5]

తా:- కావున ఉగ్రమని చెప్పబడుచున్నాడు. తరువాత "వీర"మని యెందువలన చెప్పబడుచున్నాడు? అనగా- ఎందువలన తన మహిమచే సర్వలోకములను సర్వదేవతలను సర్వ ఆత్మలను, సర్వ భూతములను విరమింపజేయుచున్నాడో, ఎల్లప్పుడు సృజించుచున్నాడో, విసర్జించుచున్నాడో, ఉండునట్లు చేయుచున్నాడో, ఎందువలనవీరుడై, కర్మకుశలుడై, మంచి వేర్పుకలవాడై, యుక్తమైన గ్రావములుకలవాడై (పర్వతమునసుండువాడై) దేవకాముడై యుండెనో, అందుచే "వీర" మని చెప్పబడుచున్నాడు.

మం. శ్లో॥ అథ కస్మా దుచ్యతే మహావిష్ణు మితి, యస్మాత్స్వమహిమ్నా సర్వాన్ లోకాం త్సర్వాం దేవాం త్సర్వానాత్మన స్సర్వాణిభూతాని వ్యాప్నోతి వ్యాపయతి స్నేహో యథా పలలపిండం శాంతమూల మోతం ప్రోత మనువ్యాప్తం వ్యతిషక్తో వ్యాప్యతే వ్యాపయతే, యస్మా న్నజాతః పరో అన్యో అస్తి య ఆవివేశ భువనాని విశ్వా, ప్రజాపతిః [6]

తా:- మరి "మహావిష్ణు"వని యెందువలన చెప్పబడుచున్నాడు? ఎందువలన తన మహిమచే సర్వలోకములను, సర్వదేవతలను, సర్వఆత్మలను, సర్వభూతములను, వ్యాపించుచున్నాడో, వ్యాపించునట్లు చేయుచున్నాడో, నూనె ఏరీతిగా మాంసపుముద్దగాంతమైనదానిని గ్రుచ్చబడినదానిని అంతట వ్యాపించునో, కలిసిపోయి వ్యాపించునో,వ్యాపించునట్లు జేయునో, ఎందువలన ఎవనికన్న ఇతరుడు గొప్పవాడులేడో, సర్వలోకముల నెవడు ప్రవేశించియుండెనో.

మం. శ్లో॥ ప్రజయా సంవిదాన స్త్రీణి జ్యోతీగ్ంషి స చ తే సషోడశీం, తస్మా దుచ్యతే మహావిష్ణు మితి, అథ కస్మా దుచ్యతే జ్వలంతమితి,యస్మా త్స్వమహిమ్నా సర్వాన్ లోకాం త్సర్వాన్ దేవాం త్సర్వానాత్మన స్సర్వాణిభూతాని స్వతేజసా జ్వలతిజ్వాలయతి జ్వాల్యతే జ్వాలయతే, సవితా ప్రసవితా దీప్తోదీపయన్ దీప్యమానః, జ్వలన్ జ్వలి తా తప న్వితపం త్సంతపన్, రోచనో రోచమాన శ్శోభన శ్శోభ మానః కల్యాణః, తస్మాదుచ్యతే జ్వలంత మితి, అథ కస్మా ద్యుచ్యతే సర్వతో ముఖమితి, యస్మా త్స్వమహిమ్నా సర్వాన్ లోకాం త్సర్వాన్ దేవాం త్సర్వా నాత్మన స్సర్వాణి భూతాని స్వయ మనింద్రియోఽపి సర్వతః పశ్యతి సర్వతః శృణోతి సర్వతో గచ్ఛతి సర్వత ఆదత్తే సర్వగస్సర్వగత స్తిష్ఠతి, ఏకః పురస్తా ద్య ఇదం బభూవ యతో బభూవ భువనస్య గోప్తా [7]

తా:- ప్రజతోకూడినవాడై షోడశకలలతోకూడి మూడు జ్యోతిస్సులను (సూర్యచంద్రాగ్నులను) వ్యాపించి యుండెనో, అందువలన 'మహావిష్ణు'వని చెప్పబడుచున్నాడు. మరి 'జ్వలంతం' అన్నదెట్లు ఎందువలన తన మహిమచే సర్వలోకములను, సర్వదేవతలను, సర్వ ఆత్మలను, సర్వభూతములను తన తేజస్సుచే జ్వలించుచున్నాడో, జ్వలింపజేయుచున్నాడో, జ్వలింపబడుచున్నాడో, జ్వలింపబడునట్లు చేయుచున్నాడో, సవిత, ప్రసవిత, ప్రకాశించువాడు, ప్రకాశింపజేయువాడు, దీపింపబడుచున్నవాడు జ్వలించుచున్నవాడు, జ్వలించువాడు, తపించువాడు విశేషముగా తపించువాడు, బాగుగా తపించువాడు. ప్రకాశించువాడు, ప్రకాశించుచు ఉన్నవాడు, శోభనుడు, శోభమానుడు, కల్యాణుడు, అయియున్నవాడో, అందుచే "జ్వలంతం"అని చెప్పబడుచున్నాడు. మరి "సర్వతోముఖం"అని యెందువలనచెప్పబడుచున్నాడు? ఎందువలన తన మహిమచే సర్వలోకములను, సర్వదేవతలను, సర్వఆత్మలను, సర్వభూతములను, స్వయముగా(తాను) ఇంద్రియములులేనివాడయ్యు. అంతటను చూచునో, అంతటను వినునో, అంతటను నడచునో, అన్నిటి నుండి స్వీకరించునో, సర్వమును పొందినవాడై, సర్వగతుడై, ఉండునో. ఎవడు ఒక్కడే ముందుగా ఈ సర్వజగత్తు అయియుండెనో ఎందువలన సకలలోకరక్షకుడై యుండెనో.

మం. శ్లో॥ యమ ష్యేతి భువనగ్ం సాంపరాయే నమామి తమహగ్ం సర్వతోముఖమితి తస్మా దుచ్యతే సర్వతో ముఖమితి, అథ కస్మాదుచ్యతే నృసింహమితి,యస్మాత్సర్వేషాం భూతానాం నా వీర్యతమః శ్రేష్ఠతమశ్చ సిహ్మో వీర్యతమః శ్రేష్ఠతమశ్చ తస్మా న్నృసిహ్మ ఆసీత్పరమేశ్వరో జగద్ధితం వా ఏతద్రూపం యదక్షరం భవతి [8]

తా:- యుద్ధము వచ్చినపుడు లోకులెవనిని శరణుపొంది నమస్కరింతురో. అందువలన "సర్వతోముఖం"

అని చెప్పబడుచున్నాడు. మరి "నృసింహం" అని యెందువలన చెప్పబడుచున్నాడు? ఎందువలన మనుష్యుడు అన్ని భూతములలోను వీర్యముకలవాడో, బాగా శ్రేష్ఠుడో, సింహముకూడ ఎందువలన వీర్యతమమైనదో, శ్రేష్ఠతమమైనదో, అందుచే నృసింహుడై పరమేశ్వరుడైనాడు. ఏ రూపము అక్షరమో (నాశనము లేనిది) ఆయా రూపము జగత్తునకు హితమైనది.

మం. శ్లో॥ ప్రతద్విష్ణుస్తవతే వీర్యాయ, మృగోనభీమః కుచరో గరిష్ఠః, యస్యోరుషు త్రిషు విక్రమణే ష్వధిక్షయంతి భువనాని విశ్వా,తస్మా దుచ్యతే నృసింహ్మ మితి,అథకస్మా దుచ్యతే భీషణమితి, యస్మా ద్భీషణం యస్య రూపం దృష్ట్వా సర్వేలోకా స్సర్వే దేవా స్సర్వాణి భూతాని భీత్యా పలాయంతే స్వయం యతః కుతశ్చ నబిభేతి. భీషాస్మా ద్వాతః పవతే, భీషోదేతిసూర్యః భీషాస్మా దగ్ని శ్చేంద్రశ్చ, మృత్యుర్ధావతి పంచమ ఇతి, [9]

తా - వ్యాపించువాడై వీర్యమునకై స్తుతింపబడును. భూమిపై చరించువాడు సింహమువలె భయంకరమైనవాడు, గొప్పవాడు, ఎవనియొక్క విశాలమైన (గొప్పవైన) మూడు ఆక్రమణలయందు (పాద విక్షేపణలందు) విశ్వలోకములు తగ్గిపోవుచున్నవో. అందుచే అతడు "నృసింహ"మని చెప్పబడుచున్నాడు. తరువాత "భీషణం" అని యెందువలన చెప్పబడుచున్నాడు? ఎందువలన భయంకరమైనవాడో, భయంకరమైన ఎవని రూపముచూచి సర్వలోకములు-ప్రజలు, సర్వదేవతలు, సర్వభూతములు, భయముతో పరుగులెత్తుదురో, తానెవరివలనను భయపడడో, అతనివలన భయముచేతనే వాయువు వీచుచున్నాడు, భయముచేతనే సూర్యుడుదయించుచున్నాడు, ఇతనివలన భయముచేతనే అగ్ని, ఇంద్రుడును వారి వారి అధికారిక కృత్యములు నిర్వర్తించుచున్నారు. ఐదవదగు మృత్యువు పరుగులెత్తుచున్నది.

మం. శ్లో॥ తస్మా దుచ్యతే భీషణ మితి, అథ కస్మాదుచ్యతే భద్రమితి, యస్మా త్స్వయంభద్రో భూత్వా సర్వదా భద్రం దదాతి, రోచనో రోచమాన శ్శోభన శ్శోభమానః కల్యాణః, భద్రంకర్ణేభిః శృణుయామ దేవాః, భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః,స్థిరై రంగై స్తుష్టువాగ్ం స స్తనూభిః, వ్య శేమ దేవహితం యదాయుః, తస్మా దుచ్యతే భద్ర మితి, అథ కస్మా దుచ్యతే మృత్యు మృత్యు మితి, యస్మా త్స్వమహిమ్నా స్వభక్తానాం స్మృతఏవ మృత్యు మపమృత్యుం చ మారయతి. యఆత్మదా బలదా యశ్య విశ్వ ఉపాసతే ప్రశిషం యస్య దేవాః, యస్య చ్ఛాయామృతం యస్య మృత్యుః కస్మై దేవాయ హవిషా విధేమ, తస్మా దుచ్యతే మృత్యు మృత్యు మితి,

అథ కస్మా దుచ్యతే నమామీతి యస్మాద్యం సర్వే దేవానమంతి, ముముక్షవో బ్రహ్మవాదినశ్చ ప్రసూనం బ్రహ్మణస్పతిర్మంత్రం వదత్యుక్థ్యం [10]

తా - కావున భీషణం అని చెప్పబడుచున్నాడు మరి భద్రం అని ఎందువలన చెప్పబడుచున్నాడు? ఎందువలన స్వయముగా భద్రాత్మకుడై ఎప్పుడును భద్రమును (కల్యాణమును)సర్వులకు ఇచ్చుచున్నాడో రోచనుడై రోచమానుడై శోభనుడై శోభమానుడై కల్యాణుడైయున్నాడో ఓ ఇంద్రాది దేవతలారా గరుశిష్యులమైన - లేదా- ఋత్విక్యజమానులమైన మా చెవులతో కల్యాణమును (మంచిని విందుము విని యాగక్షములమైన మేము మంచి యజ్ఞాది కర్మలను నేత్రములతో చూచెదము అవికలములైన అవయవములతో శరీరములతో కూడిన మేము మీస్తుతిని చేయుచు ప్రజాపతి యిచ్చిన జీవితకాలమునంతను పొందుదుము (అపమృత్యువు లేనందున చిరకాలము భద్రముగా విందుము) ఈ కారణమువలన భద్రం అని చెప్పబడుచున్నాడు మరి మృత్యుమృత్యుం అని యెందువలనచెప్పబడుచున్నాడు? ఎందువలన తన మహిమచే స్మరింపబడినంతనే తన భక్తులకు మృత్యువును అపమృత్యువును పోగొట్టుచున్నాడో ఎవడు ఆత్మనిచ్చువాడో బలమునిచ్చువాడో ఎవని మహిమనందరు దేవతలు ఉపాసింతురో ఎవని ఛాయయే అమృతమో ఎవనికి మృతువులేదో అతనితప్ప నింకేదేవునికి హవిస్సును హోమముచేసి అర్పింతుము? కాన అతడు మృత్యుం అని చెప్పబడుచున్నాడు ఇక నమామి అని ఎందుకు చెప్పుట? ఎందుచేత దేవతలందరు నెవనిని గూర్చి నమస్కరింతురో ముముక్షువులు బ్రహ్మవాదులును నమస్కరింతురో ఎవనిని గొప్పవానిగా బ్రహ్మకు పతిగా మంత్రదేవతగా మహిమాన్వితునిగా చెప్పుదురో

మం శ్లో॥ యస్మి న్నింద్రో వరుణో మిత్రో అర్యమా దేవా ఓకాంసి చక్రిరే, తస్మా దుచ్యతే నమామీతి, అథ కస్మా దుచ్యతేఽహమితి, అహమస్మి ప్రథమజా ఋతస్య, పూర్వం దేవేభ్యో అమృతస్య నాభిః యో మా దదాతి స ఇ దేవమావాః, అహమన్న మన్న మదంత మద్మి, అహం విశ్వం భువనమభ్యభవాం సువర్ణజ్యోతీ, య ఏవం వేదేతి మహోపనిషత్ [11]

తా - ఎవనియందు ఇంద్రుడు వరుణుడు మిత్రుడు అర్యముడు దేవతలును నివాసములను చేసికొనిరో (ఎవని అండ చూచికొని దేవతలు సుముఖులుగానుండిరో) అందుచే అతనికి నమామి అని చెప్పుదురు మరి అహం అని ఎందుకు? అహమే (నేనే) లోకమునకు ముందు పుట్టినది దేవతలకు ముందున్నది అమృతమునకు నాభియైనది అమృతత్వమునకు మధ్యము నేనే ప్రాణులకమృతత్వము నాయందేఉన్నది ఎవడైనా అన్నస్వరూపమైన నన్ను ఆర్తార్థులకిచ్చునో అన్నాత్మకుడనైన నన్ను రక్షించును మరి ఎవడు కాలమున వచ్చిన అర్థులకన్నము పెట్టక తానొక్కడే తినునో వానిని అన్న రూపమైన నేనే తిందును నేనే సమస్తభువనమును ఈశ్వరస్వరూపమున తిరస్కరించుచున్నాను సూర్యుడువలె నా జ్యోతిస్సు ప్రకాశించును ఎవడిట్లు తెలిసికొనునో ఇది మహోపనిషత్తు

# తృతీయః ఖండః

మం. శ్లో॥ దేవా హవై ప్రజాపతి మబ్రువ న్నానుష్టుభస్య మంత్ర రాజస్య నారసింహస్య శక్తింబీజం నో బ్రూహి భగవ ఇతి సహోవాచ ప్రజాపతి మాయావా ఏషా నారసింహీ సర్వ మిదం సృజతి సర్వమిదం రక్షతి సర్వ మిదం సంహరతి, తస్మా న్మాయా మేతాం శక్తిం విద్యా ద్య ఏతాం మాయాం శక్తిం వేద [1]

తా. దేవతలు ప్రజాపతిని అడిగినారు అనుష్టుభమైన నారసింహమైన యీ మంత్రరాజమునకు శక్తి బీజమేదో మాకు చెప్పుము అని అప్పుడు ప్రజాపతి చెప్పినాడు నరసింహసంబంధమైన మాయయే యీ సర్వమును సృజించుచున్నది ఈ సర్వమును రక్షించుచున్నది కావున ఈ మాయనే శక్తిగా నెరుగవలెను ఎవడీ మాయను శక్తిగా నెరుగునో.

మం శ్లో॥ సపాప్మానం తరతి సమృత్యుం తరతి, ససంసారం తరతి,సోఽమృతత్వంచ గచ్ఛతి, మహతీం శ్రియ మశ్ను తే,మీమాగ్ంస తే బ్రహ్మవాదిన హ్రస్వా దీర్ఘా ప్లుతా చేతి, యది హ్రస్వా భవతి సర్వం పాప్మానం దహత్యమృతత్వంచ గచ్ఛతి,యదిదీర్ఘాభవతి మహతీం శ్రియ మవాప్నో త్యమృతత్వం చ గచ్ఛతి, యది ప్లుతా భవతి జ్ఞానవాన్భవ త్యమృతత్వంచ గచ్ఛతి తదేత దృషిణోక్తం నిదర్శనం, న ఈం పాహియ ఋజీషిత రుద్ర, శ్రియం లక్ష్మీ మౌపలా మంబికాం గామ్, షష్ఠీం చ యామింద్ర సేనేత్యుదాహు తాంవిద్యాం బ్రహ్మయోనిగ్ం సరూపా మిహాయుషే శరణ మహం ప్రపద్యే సర్వేషాం వా ఏతద్భూతానా మాకాశ పరాయణమ్, సర్వాణి హవా ఇమాని భూతా న్యాకాశా దేవ జాయంతే, ఆకాశాదేవ జాతాని జీవంతి, ఆకాశం ప్రయంత్యభిసంవిశంతి తస్మాదాకాశం బీజం విద్యా త్తదేవ జ్యాయః తదేత దృషిణోక్తం నిదర్శనమ్, హగ్ంస శ్శుచి ష ద్వసు రంతరిక్ష స ద్ధోతావేదిష దతిథి ర్దురోణసత్, నృషద్వర స దృతసద్వ్యోమ సదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్, య ఏవం వేదేతి మహోపనిషత్ [2]

తా. అతడు పాపమును తరించును అతడు మృత్యువును తరించును అతడు సంసారమును తరించును

అతడు అమృతత్వమును పొందును. గొప్ప (మహత్తైన) సంపదను పొందును. బ్రహ్మవాదులు మీమాంసపడుచున్నారు. హ్రస్వమా? దీర్ఘమా? ప్లుతమా? అని హ్రస్వమైనచో సర్వపాపమును దహించును. అమృతత్వమును పొందును. దీర్ఘమైనచో మహత్తయిన సంపదను పొందును, అమృతత్వమును పొందును. ప్లుతమైనచో జ్ఞానవంతుడగును, అమృతత్వమునందును, ఈ విషయమున ఋషిచే నిదర్శనము చెప్పబడినది. ఏ రుద్రుడు ఇచ్చట ఉండెనో అతడు మాయొక్క సంపదను రక్షించుగాక! ఇంద్రసేన అని చెప్పబడునది. మా సంపదను, లక్ష్మిని, రాతి సంబంధమైనదానిని, అంబికను భూమిని (గోవును) రక్షించుగాక! ఆ బ్రహ్మకారణమైన సరూపమైన విద్యను ఆయుర్దాయము కొరకై నేను శరణము పొందుచున్నాను. ఈ భూతములు (ప్రాణులు) అన్నిటికిని ఆకాశమే పరాయణము (ముఖ్యస్థానము). ఈజగత్తంతయు భూతములన్నియు ఆకాశమువలననే పుట్టుచున్నవి, ఆకాశము వలననే జీవించుచున్నవి, ఆకాశమునందే లీనమగుచున్నవి. కాన గొప్పదైన ఆ ఆకాశమునే బీజముగా తెలుసుకొనవలెను. ఇదే ఋషిచే నిదర్శనము చెప్పబడినది - పుణ్యక్షేత్రములందు అంతరిక్షమున, భూలోకాదులందు, నరులందు, తీర్థాదులందు, బ్రహ్మాండమున యజ్ఞమున. ఆకాశమందు. నీటియందు గోవులందు, యజ్ఞములందు, పర్వతములందు నుండునట్టియు, జగన్నివాసమైనట్టియు, అతిథిసదృశుడైనట్టి పరమాత్మ ఉపాసనాత్మకమైన యజ్ఞమును ఎక్కువగాపుట్టించుగాక! ఎవడిట్లు తెలిసికొనునో, ఇది మహోపనిషత్తు.

## చతుర్థః ఖండః

మం. శ్లో॥ దేవా హవై ప్రజాపతి మబ్రువన్నానుష్టుభస్య మంత్రరాజస్య నారసింహస్యాంగ మంత్రా న్నోబ్రూహి భగవ ఇతి సహోవాచ ప్రజాపతిః, ప్రణవం సావిత్రీం యజుర్లక్ష్మీం నృసింహగాయత్రీ మిత్యంగాని జానీయా ద్యోజానీతే సోఽమృతత్వంచ గచ్ఛతి. [1]

తా:- దేవతలు ప్రజాపతిని హే భగవన్! అనుష్టుభమైన నారసింహమైన యీ మంత్రరాజము యొక్క అంగమంత్రములను మాకు చెప్పుమని-అడిగిరి. ఆ ప్రజాపతి యిట్లు చెప్పెను:- ప్రణవమును, సావిత్రిని, యజుస్సును, లక్ష్మిని, నృసింహ గాయత్రిని అంగములుగా తెలియవలెను. ఇట్లెవరు తెలిసికొనునో వాడు అమృతత్వమును పొందును.

మం. శ్లో॥ ఓమిత్యేతదక్షర మిదగ్ం సర్వం తస్యోపవ్యాఖ్యానం భూతం భవద్భవిష్యదితి సర్వ మోంకార ఏవ యచ్చాన్య త్త్రికాలాతీతం తద ప్యోంకారఏవ, సర్వం హ్యేతద్బ్రహ్మాయమాత్మా బ్రహ్మ సోఽయమాత్మా చతుష్పా జ్జాగరిత స్థానో బహిః ప్రజ్ఞ స్సప్తాంగ ఏకోన వింశతిముఖ స్థూలభుగ్వైశ్వానరః ప్రథమః పాదః. [2]

తా:- ఈ సర్వప్రపంచము ఓం అను ఒక్క అక్షరమే. భూతము, వర్తమానము, భవిష్యత్తు అంతయు

దాని ఉపవ్యాఖ్యానమే. అంతయు ఓంకారమే. త్రికాలాతీతమైనదేదైనకలదో అదియు ఓంకారస్వరూపమే. అంతయు బ్రహ్మస్వరూపమే. ఈ ఆత్మ బ్రహ్మము. ఈ ఆత్మ నాల్గు పాదములు కలిగి జాగరితమైయున్నది. అది మాకు బహిః ప్రజ్ఞము; సప్తాంగములు కలది. ఏకోనవింశతి (19) ముఖములు కలది, స్థూలభోక్త, వైశ్వానరము - అని ప్రథమ పాదము.

మం. శ్లో॥ స్వప్న స్థానోంతః ప్రజ్ఞస్సప్తాంగ ఏకోనవింశతిముఖః ప్రవివిక్త భుక్తైజ సోద్వితీయః, పాదః; యత్ర సుప్తో నకంచన కామం కామయతే, నకంచన స్వప్నం పశ్యతి, తత్సుషుప్తం సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞాన ఘన ఏవానందమయో హ్యానందభు క్చేతో ముఖః ప్రాజ్ఞస్తృతీయః పాదః, ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽంతర్యా మ్యేష యోని స్సర్వస్య ప్రభవా వ్యయౌహి భూతానాం, నాంతః ప్రజ్ఞం నబహిః ప్రజ్ఞం నోఽభయతః ప్రజ్ఞం నప్రజ్ఞం నా ప్రజ్ఞం ప్రజ్ఞానఘన మదృష్ట మవ్య వహార్య మగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్య మైకాత్మ్య ప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం శివ మద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః [3]

తా:- స్వప్న స్థానము, అంతఃప్రజ్ఞము. సప్తాంగము. ఏకోనవింశతి ముఖము, రహస్యభోక్త, తైజసము. ద్వితీయపాదము: ఎక్కడ నిద్రించినవాడు ఏ కోరికను కోరడో, ఏ స్వప్నమును చూడడో, అది సుషుప్తి. అట్టి సుషుప్త స్థానుడు, ఏకీభూతుడు, ప్రజ్ఞానఘనుడు, ఆనందమయుడు, ఆనందభోక్త, చేతోముఖుడు, ప్రాజ్ఞుడు తృతీయపాదము. ఇతడే సర్వేశ్వరుడు, ఇతడే సర్వజ్ఞుడు, ఇతడే అంతర్యామి, ఇతడే సర్వజగత్తుయొక్క ఉత్పత్తి స్థితిలయములకు హేతువు. అంతః ప్రజ్ఞకానివాడు, బహిః ప్రజ్ఞకానివాడు, ఉభయతః ప్రజ్ఞకానివాడు, ప్రజ్ఞకానివాడు. అప్రజ్ఞకానివాడు, ప్రజ్ఞానఘనుడు, అదృష్టుడు, అవ్యవహార్యుడు, అగ్రాహ్యుడు, అలక్షణుడు, అచింత్యుడు. అవ్యపదేశ్యుడు, ఏకాత్మ ప్రత్యయసారమైనవాడు, ప్రపంచోపశమమైనవాడు, శాంతుడు, శివుడు, అద్వైతుడైనవాడే చతుర్థపాదమని తలంతురు. అతడే ఆత్మ, అతడే తెలియదగినవాడు.

మం. శ్లో॥ అథ సావిత్రీ గాయత్ర్యా యజుషా ప్రోక్తా తయా సర్వమిదం వ్యాప్తమ్, ఘృణిరితి ద్వే అక్షరే, సూరియ ఇతి త్రీణి, ఆదిత్య ఇతి త్రీణి; ఏతద్వై సావిత్రస్యాష్టాక్షరం పదగ్ం శ్రియాభిషిక్తమ్, య ఏవం వేద, శ్రియా సహైవాభిషిచ్యతే, తదేత దృచా భ్యుక్తమ్, ఋచో అక్షరే పరమే వ్యోమన్, యస్మిన్ దేవా అధివిశ్వే నిషేదుః, య స్తన్న వేద కిమృచా కరిష్యతి. [4]

తా:- ఇక సావిత్రి, గాయత్రి చేతను, యజుస్సుచేతను, చెప్పబడినది. దానిచేతనే యీ జగత్తంతయు

వ్యాపింపబడినది వ్యృచి అని రెండక్షరములు సూరియ అని మూడక్షరములు "ఆదిత్యః అని మూడక్షరముల్లు ఇదే సావిత్రముయొక్క అష్టాక్షరమైన పదము శ్రీచే అభిషిక్తము ఎవరిట్లు తెలిసికొనునో వాడు శ్రీచే అభిషేకింపబడును ఇదే ఋక్కుచే చెప్పబడినది పరమమైన వ్యోమస్థానమైన ఋక్కుయొక్క అక్షరమున సర్వదేవతలు అధిష్ఠించి యుందురు దానినెవడెరుగడో వాడు ఋక్కుచే ఏమి చేయును? అనగా వానికి ఋక్కుతో ప్రయోజనమువేదని భావము

మం శ్లో॥ య ఇత తద్విదు స్త ఇమే సమాసత ఇతి, నహతస్యర్చాన యజుషాన సామ్నార్థో స్తి, య స్సావిత్రం వేదేతి, ఓంభూర్లక్ష్మీ ర్భువర్లక్ష్మీ స్స్వర్లక్ష్మీ , కాలకర్ణీ తన్నో లక్ష్మీః ప్రచోదయాత్ ఇత్యేషావై మహాలక్ష్మీ యజుర్గాయత్రీ చతుర్వింశత్యక్షరా భవతి గాయత్రీవా ఇదగ్ం సర్వం యదిదం కించ తస్మాద్య ఏతాం మహాలక్ష్మీం యాజుషీం వేద మహతీం శ్రియ మశ్నుతే, ఓం నృసిహ్మాయ విద్మహేవ జ్రనఖాయ ధీమహి, తన్నస్సిగ్ంహః ప్రచోదయాత్ [౨]

తా - ఎవరైతే దాని నెరుగుదురో వారికి ఋక్కుతోగాని యజుస్సుతోగాని సామముతోగాని పనిలేదు ఎవరైతే సావిత్రము నెరుగునో ఓం భూర్లక్ష్మీ భువర్లక్ష్మీ స్వర్లక్ష్మీ కాలకర్ణీతన్నోలక్ష్మీః ప్రచోదయాత్ అన్నది మహాలక్ష్మీ యజుర్గాయత్రి ఇరువదినాల్గు అక్షరములు కలది ఏదైతే ఉన్నదో అదంతయు గాయత్రియే కావున ఎవడు ఈ యాజుషియైన మహాలక్ష్మి నెరుగునో వాడు మహత్తరమైన సంపదనందును ఓం నృసింహాయ విద్మహే వజ్రనఖాయ ధీమహి తన్నస్సిగ్ంహ ప్రచోదయాత్

మం శ్లో॥ ఇత్యేషావై నృసిహ్మగాయత్రీ దేవానాం వేదానాం నిదానం భవతి య ఏవంవేద, నిదానవా న్భవతి, దేవా హవై ప్రజాపతి మబ్రువ న్నథ కైర్మంత్రై స్తూతో దేవ ప్రీతో భవతి స్వాత్మానం దర్శయతి, తాన్నో బ్రూహి భగవ ఇతి, సహోవాచ ప్రజాపతి ఓం యో హవై నృసింహో దేవో భగవాన్ యశ్చ బ్రహ్మ భూర్భువస్సువ స్తస్మైవై నమోనమః (యథా ప్రథమమంత్రోక్తా వాద్యంతౌ తథా ద్రష్టవ్యౌ). 1 యశ్చ విష్ణు 2 యశ్చ మహేశ్వర 3 యశ్చ పురుషః 4 యశ్చేశ్వర ౫ యా సరస్వతీ, 6 యాశ్రీ , 7 యాగౌరీ, 8 యాప్రకృతి , 9 యావిద్యా, 10 యాశ్చోం కార 11 యాశ్చతస్రోర్ధమాత్రా 12 యేవేదా స్సాంగా స్సశాఖాస్సేతిహాసా , 13. యేచ పంచాగ్నయ , 14 యాస్సప్త మహావ్యాహృతయ , 15 యేచాష్టౌ లోక పాలా 16 యేచాష్టౌ వసవ , 17 యేచైకాదశరుద్రాః 8 యేచ ద్వాదశాదిత్యా

19.యేచాష్టౌగ్రహాః, 20.యాని పంచమహాభూతాని, 21.యశ్చకాలః, 22. యశ్చ మనుః, 23. యశ్చ మృత్యుః, 24. యశ్చయమః, 25. యశ్చాంతకః, 26.యశ్చ ప్రాణః, 27. యశ్చసూర్యః, 28. యశ్చ సోమః, 29. యశ్చ విరాట్పురుషః, 30 యశ్చజీవః, 31.యచ్చసర్వం, 32. ఇతి ద్వాత్రింశత్. ఇతితాన్ప్రజాపతి రబ్రవీ దేతైర్మంత్రైర్నిత్యం దేవం స్తువధ్వం, తతో దేవః ప్రీతోభవతి; స్వాత్మానం దర్శయతి, తద్య ఏతై ర్మంత్రైర్నిత్యం దేవంస్తౌతి, సదేవం పశ్యతి, సోఽమృతత్వం చ గచ్ఛతి, య ఏవం వేదేతి మహోపనిషత్. [6]

తా:- ఇదే నృసింహ గాయత్రి. దేవతలకు వేదశ్శులకును ఆది కారణమైనది. దీనినెవడు తెలిసికొనునో వాడు నిదానపంతుడగును. దేవతలు ప్రజాపతినడిగినారు- "హేభగవన్! ఏమంత్రములచే స్తుతింపబడినవాడై దేవుడు ప్రీతి పొందినవాడగును. తనను కనబరచును. (దర్శనమిచ్చును.) ఆ మంత్రములను మాకు చెప్పు"మని. అప్పుడు ప్రజాపతి యిట్లు వారికి చెప్పెను. — భగవంతుడైన నృసింహదేవుడున్నాడే. బ్రహ్మ, భూర్భువస్సువరాత్మకుడు, అతనికి నమస్కారము. (ప్రథమమంత్రోక్తములైన ఆద్యంతములు సరిచూచుకోవలెను,) ఎవడు విష్ణువో, ఎవడు మహేశ్వరుడో, ఎవడు పురుషుడో, ఎవడీశ్వరుడో, ఎవరు సరస్వతియో, ఎవరు లక్ష్మియో, ఎవరు గౌరియో, ఎవరు ప్రకృతియో, ఎవరు విద్యయో, ఎవడు ఓంకారమో ఎవరు నాల్గుమాత్రలో, ఎవరు సాంగములు, సశాఖలు, సేతిహాసములునైన వేదములో, ఎవరు పంచాగ్నులో, ఎవరు సప్తమహా వ్యాహృతులో, ఎవరు అష్టదిక్పాలకులో, ఎవరు అష్టవసువులో, ఎవరు ఏకాదశరుద్రులో, ఎవరు ద్వాదశాదిత్యులో, ఎవరష్టగ్రహములో, ఎవరు పంచమహాభూతములో, ఎవడు కాలమో, ఎవడు మనువో, ఎవడు మృత్యువో, ఎవడు యముడో, ఎవడు అంతకుడో, ఎవడు ప్రాణమో, ఎవడు సూర్యుడో, ఎవడు సోముడో, ఎవడు విరాట్పురుషుడో, ఎవడు జీవుడో, ఎవడు సర్వమో, అని ఇవి ముప్పదిరెండు. ఈ మంత్రములతో (యశ్చ విష్ణుః- నుండి యచ్చసర్వంవరకు ఉన్న 32ను) నిత్యము దేవుని స్తుతింపుడని ప్రజాపతి దేవతలతో చెప్పెను. దానితో దేవుడు ప్రీతుడగును. స్వాత్మను చూపును. ఎవడైతే నిత్యము నీ మంత్రములతో దేవుని స్తుతించునో,వాడు దేవుని దర్శించును. వాడు అమృతత్వమునందును. ఎవడిట్లు తెలిసికొనునో,ఇది మహోపనిషత్తు. ఇందు "ఓం యోహవై నృసింహోదేవో భగవాన్ యశ్చ బ్రహ్మ భూర్భువ స్సువస్తస్మై వై నమోనమః" అన్న దొక మంత్రము, ఇందు "యశ్చబ్రహ్మ" అన్న చోట, ఇక్కడనున్న "యశ్చ విష్ణుః, యశ్చ మహేశ్వరః" ఇత్యాది 32 కలుపగా 32 మంత్రములగును.

## పంచమః ఖండః

మం. శ్లో॥ దేవాహ వై ప్రజాపతి మబ్రువ న్నానుష్టుభస్య మంత్రరాజస్య నారసిహ్మస్య

మహా చక్రం నామచక్రం నో బ్రూహి భగవ ఇతి, సార్వకామికం మోక్షద్వారం యద్యోగిన ఉపదిశంతి, సహోవాచ ప్రజాపతిః. [1]

తా:- దేవతలు ప్రజాపతిని "హేభగవన్! మాకు అనుష్ఠుభమైన నారసింహమంత్రరాజముయొక్క మహాచక్రమను పేరుగల చక్రమును, చెప్పుమని అడిగిరి. దేనినైతే యోగులు సర్వకామముల నిచ్చునదిగాను, మోక్షద్వారముగాను ఉపదేశింతురో దానిని ఆ ప్రజాపతి వారికి చెప్పెను.

మం. శ్లో॥ షడరం వా ఏతత్సుదర్శనం మహాచక్రం తస్మాత్షడక్షరం భవతి, షట్పత్రం చక్రం భవతి, షడ్వా ఋతవ ఋతుభి స్సంమితం భవతి, మధ్యే నాభి ర్భవతి, నాభ్యాంవా ఏతే అరాః ప్రతిష్ఠితా మాయయా ఏతత్సర్వం వేష్టితం భవతి, నాత్మానం మాయాస్పృశతి, తస్మాన్మాయయా బహి ర్వేష్టితం భవతి. [2]

తా:- ఈ సుదర్శన మహాచక్రము షడరములు కలది. కాన షడక్షరములు కలదే ఇదియనగును. చక్రము షట్పత్రములు కలది. ఋతువులారు కనుక, ఆ ఆరు ఋతువులతో సమ్మితమైయుండును. మధ్యన నాభియుండును. నాభి అనగా చక్రముమధ్యన ఉండు బండికుండ. దానియందే ఆకులన్నియు నిలబడియుండును. ఈ సర్వము మాయచే చుట్టుకొనబడియున్నది. ఆత్మను మాయ స్పృశించుచున్నది. కాన వెలుపల ప్రదేశము మాయచే వేష్టితమైయుండును.

మం. శ్లో॥ అథాష్టార మష్టపత్రం చక్రం భవత్యష్టాక్షరావై గాయత్రీ, గాయత్ర్యా సమ్మితం భవతి, బహిర్మాయయా వేష్టితం భవతి, క్షేత్రం క్షేత్రంవై మాయైషా సంపద్యతే, అథ ద్వాదశారం ద్వాదశపత్రం చక్రం భవతి, ద్వాదశాక్షరా వై జగతీ జగత్యా సమ్మితం భవతి మాయయా బహిర్వేష్టితం భవతి, అథ షోడశారం షోడశపత్రం చక్రం భవతి షోడశకలో వై పురుషః, పురుష ఏవేదగ్ం సర్వం పురుషేణ సంమితం భవతి, మాయయా బహి ర్వేష్టితం భవతి, అథ ద్వాత్రింశదరం ద్వాత్రింశత్పత్రం చక్రం భవతి ద్వాత్రింశదక్షరా వా అనుష్టుబ్భవ త్యనుష్టుభా సర్వమిదం భవతి బహిర్మాయయా వేష్టితం భవ త్యరై ర్వా ఏతత్సుబద్ధం భవతి, వేదావా ఏతే అరాః పత్రైర్వా ఏత త్సర్వతః పరిక్రామతి ఛందాగ్ంసి వై పత్రాణి ఏత త్సుదర్శనం మహాచక్రమ్, తస్య మధ్యే నాభ్యాం తారకం యదక్షరం నారసింహ్మ మేకాక్షరం తద్భవతి, షట్సు పత్రేషు షడక్షరం సుదర్శనం భవత్యష్టసు పత్రేష్వష్టాక్షరం

నారాయణం భవతి ద్వాదశసు పత్రేషు ద్వాదశాక్షరం వాసుదేవం భవతి షోడశసు పత్రేషు మాతృ కాద్యా స్సబిందుకా ష్షోడశ స్వరా భవంతి, ద్వాత్రింశత్సు పత్రేషు ద్వాత్రిగ్ంశ దక్షరం మంత్రరాజం నారసిహ్మ మానుష్టుభం భవతి. [3]

తా:- గాయత్రి అష్టాక్షరములు కలది. గాయత్రితో సమ్మితమైనది కనుక దీనికి అష్టారము, అష్టపత్రముకల చక్రముండును. దాని వెలుపల మాయావేష్టితమైయుండును. క్షేత్రమున మాయ ఉండనే ఉన్నదికదా. అటుపై జగతి ద్వాదశాక్షర కనుక. జగతిసమ్మిత మీ చక్రము కనుక ద్వాదశారము. ద్వాదశ పత్రమునైయున్నది. వెలుపల మాయచే వేష్టితమైనది. పురుషుడు షోడశకళాపూర్ణుడు ఈ సర్వమును పురుషునిచే సమ్మితమైయున్నది. కాన ఈ చక్రము షోడశారము. షోడశపత్రమునైయున్నది, దాని వెలుపల మాయావేష్టితమైయున్నది. అనుష్టుపు ద్వాత్రింశదక్షరములు కలది. అనుష్టుపుచే ఈ సర్వమంతయు జరుగుచున్నది కాన ఈ చక్రము ద్వాత్రింశాధారము. ద్వాత్రింశత్పత్రములు కలదగుచున్నది. వెలుపల మాయావేష్టితమైయుండును. ఆకులచే ఇది సుబద్ధము (బాగుగా కూర్పబడినదై గట్టిగానున్నది) నైయున్నది. వేదములే ఈ ఆకులు. పత్రములచే ఇదంతట పరిక్రమింపబడియున్నది. ఛందస్సులే పత్రములు. ఇది సుదర్శనమహాచక్రము. దాని మధ్యలో తారకమైన నారసింహాక్షరమేదున్నదో ఆ ఒక్క అక్షరమే ఉండును. షట్పత్రము లందు సుదర్శన మహామంత్ర షడక్షరములుండును. అష్టపత్రములందు నారాయణ మహామంత్రాష్టాక్షరములుండును. ద్వాదశపత్రములందు ద్వాదశాక్షరములుకల వాసుదేవ మహామంత్రముండును. షోడశపత్రములందు మాతృకాద్యము లైన సబిందుకములైన షోడశస్వరములుండును. ద్వాత్రింశత్పత్రములందు అనుష్టుభము. నారసింహమునైన మంత్ర రాజము యొక్క ద్వాత్రింశదక్షరములు నుండును.

మం. శ్లో॥ తద్వా ఏతత్సుదర్శనం నామ మహాచక్రం సార్వకామికం మోక్షద్వార మృఙ్మయం యజుర్మయం సామమయం బ్రహ్మమయ మమృతమయం భవతి, తస్య పురస్తా ద్వసవ ఆసతే రుద్రా దక్షిణ త ఆదిత్యాః పశ్చా ద్విశ్వేదేవా ఉత్తరతో బ్రహ్మవిష్ణు మహేశ్వరా నాభ్యాం సూర్యచంద్రమసౌ పార్శ్వయో స్తదేతదృచా భ్యుక్తమ్, ఋచో అక్షరే పరమే వ్యోమన్, యస్మిన్ దేవా అధివిశ్వే నిషేదుః. [4]

తా:- ఇదే సర్వకామముల నొసగునట్టి, మోక్షద్వారమైన సుదర్శనమను పేరుగల మహాచక్రము. ఇది ఋఙ్మయము. యజుర్మయము. సామమయము, బ్రహ్మమయము, అమృతమయమునైయున్నది. దానియొక్క తూర్పున వసువులుందురు. దక్షిణమున రుద్రులుందురు. పడమరన ఆదిత్యులుందురు. ఉత్తరమున విశ్వేదేవతలు, మధ్యన బ్రహ్మ విష్ణు మహేశ్వరులుందురు. పార్శ్వములందు సూర్యచంద్రులుందురు. ఇది ఋక్కుచే చెప్పబడినది. ఋక్కుయొక్క అక్షరమైన పరమమైన, వ్యోమాత్మకమైన దానియందు దేవతలందరు నధిష్ఠించియుందురు.

మం. శ్లో॥ య స్తం నవేద కిమృచా కరిష్యతి యఇ త్తద్విదు స్త ఇమే సమానత ఇతి,త దేత

త్సుదర్శనం మహాచక్రం బాలో వా యువా వా వేద స మహాన్ భవతి, స గురు సర్వేషాం మంత్రాణా ముపదేష్టా భవతి, అనుష్టుభా హోమం కుర్యా దనుష్టుభార్చనం కుర్యా త్తదేత ద్రక్షోఘ్నం మృత్యుతారకం గురుణా లబ్ధం కంఠేబాహౌ శిఖాయాం వా బధ్నీత, స ప్తద్వీపవతీ భూమిర్దక్షిణార్థం నావకల్పతే తస్మా చ్ఛ్రద్ధయా యాం కాంచి ద్గాం దద్యా త్సా దక్షిణా భవతి. [5]

తా:- దీనినెవడెరుగడో వాడు ఋక్కుతో ఏమి చేయును? ఎవరీ సుదర్శన మహాచక్రమును సంగ్రహముగా నెరుగుదురో బాలుడుగాని, యువకుడుగాని, యెరిగినచో అతడు గొప్పవాడు (మహాత్ముడు) అగును. అతడు అందరికి గురువగును. అతడు మంత్రోపదేష్టయగును. అనుష్టుపుచే హోమము చేయవలెను. అనుష్టుపుచే అర్చన చేయవలెను. రక్షోఘ్నము (రాక్షసులను చంపునది). మృత్యుతారకము గురువుచే లభింపబడిన దీనిని ఎవడు కంఠమున, బాహువునందు, శిఖయందు కట్టుకొని ధరించునో వాడాగురువునకు దక్షిణగా సప్తద్వీపవతియైన భూమినిచ్చినను చాలదు. కాన శ్రద్ధతో ఒక్క గోవును సమర్పించవలెను. అదే దక్షిణయగును.

మం. శ్లో॥ దేవా హ వై ప్రజాపతి మబ్రువన్నానుష్టుభస్య మంత్రరాజస్య నారసిమ్హస్య ఫలం నో బ్రూహి భగవన్నితి, సహోవాచ ప్రజాపతిః, య ఏతం మంత్రరాజం నారసింహ మానుష్టుభం నిత్యమధీతే సోఽగ్నిపూతో భవతి స వాయుపూతో భవతి స ఆదిత్యపూతో భవతి స సోమపూతో భవతి స సత్యపూతో భవతి బ్రహ్మపూతో భవతి స విష్ణుపూతో భవతి స రుద్రపూతో భవతి స దేవపూతో భవతి స సర్వపూతో భవతి, స సర్వపూతో భవతి; య ఏతం మంత్రరాజం నారసింహ మానుష్టుభం నిత్యమధీతే స మృత్యుం తరతి స పాప్మానం తరతి స బ్రహ్మహత్యాం తరతి స భ్రూణహత్యాం తరతి స వీరహత్యాం తరతి స సర్వహత్యాం తరతి స సంసారం తరతి స సర్వం తరతి స సర్వం తరతి, య ఏతం మంత్రరాజం నారసింహ్మ మానుష్టుభం నిత్యమధీతే, సోఽగ్నిం స్తంభయతి స వాయుం స్తంభయతి స ఆదిత్యం స్తంభయతి ససోమం స్తంభయతి స ఉదకం స్తంభయతి స సర్వాన్ దేవాన్ స్తంభయతి స సర్వాన్ గ్రహాన్ స్తంభయతి స విషం స్తంభయతి స విషం స్తంభయతి, య ఏతం మంత్ర రాజం నార సిమ్హమానుష్టుభం నిత్య మధీతే స దేవానాకర్ష యతి [6]

తా:- దేవతలు ప్రజాపతిని "హే భగవన్! అనుష్టుభము, నారసింహమునైన మంత్రరాజముయొక్క ఫలమును మాకు చెప్పు"మని అడిగిరి. ఆ ప్రజాపతి చెప్పెను. "ఎవడీ అనుష్టుభము, నారసింహమునైన మంత్రరాజమును

నిత్యము జపించునో, అతడు అగ్నిపూతుడగును, అతడు వాయుపూతుడగును, అతడు ఆదిత్యపూతుడగును, అతడు సోమపూతుడగును, అతడు సత్యపూతుడగును, అతడు బ్రహ్మపూతుడగును, అతడు విష్ణుపూతుడగును, అతడు రుద్రపూతుడగును, అతడు దేవపూతుడగును, అతడు సర్వపూతుడగును, ఎవడీ ఆనుష్టుభమైన, నారసింహ మంత్రరాజమును నిత్యము జపించునో, వాడు మృత్యువును తరించును, పాపమును తరించును, బ్రహ్మహత్యను తరించును. భ్రూణహత్యను తరించును. వీరహత్యను తరించును, సర్వహత్యను తరించును. సంసారమును తరించును, సర్వమును తరించుచునే తరించును. ఎవడీ ఆనుష్టుభమైన నారసింహ మంత్రరాజమును నిత్యము జపించునో వాడు అగ్ని స్తంభనచేయును, వాయు స్తంభన చేయును. ఆదిత్యుని స్తంభింపజేయును, సోముని స్తంభింపజేయును. ఉదకమును స్తంభింపజేయును. సర్వ దేవతలను స్తంభింపజేయును, సర్వగ్రహములను స్తంభింపజేయును, విషమును స్తంభింపజేయును, ఎవడీ నారసింహమైన అనుష్టుభమంత్రమును నిత్యము జపించునో వాడు దేవతలనాకర్షించును.

మం. శ్లో॥ స యక్షా నాకర్షయతి స నాగానాకర్షయతి స గ్రహానాకర్షయతి స మనుష్యానాకర్షయతి స సర్వానాకర్షయతి, య ఏతం మంత్రరాజం నారసింహ్మ మానుష్టుభం నిత్య మధీతే స భూర్లోకం జయతి స భువర్లోకం జయతి స స్వర్లోకం జయతి స మహర్లోకం జయతి స జనో లోకంజయతి స తపోలోకంజయతి స సత్యలోకం జయతి స సర్వాన్ లోకాన్ జయతి స సర్వాన్ లోకాన్ జయతి, [7]

తా:- వాడు యక్షుల నాకర్షించును, నాగుల నాకర్షించును, గ్రహముల నాకర్షించును, మనుష్యుల నాకర్షించును. సర్వుల నాకర్షించును, ఎవడీ నారసింహ ఆనుష్టుభ మంత్రరాజమును నిత్యము జపించునో వాడు భూర్లోకమును జయించును, భువర్లోకమును జయించును, సువర్లోకమును జయించును, మహర్లోకమును జయించును, జనోలోకమును జయించును. తపోలోకమును జయించును, సత్యలోకమునుజయించును, సర్వలోకములను జయించును. తప్పక జయించును.

మం. శ్లో. య ఏతం మంత్రరాజ మానుష్టుభం నిత్య మధీతే సోఽగ్నిష్టోమేన యజతే స ఉక్థేన యజతే స షోడశినా యజతే స వాజపేయేన యజతే సోఽతిరాత్రేణ యజతే సోప్తోర్యామేన యజతే సోఽశ్వమేధేన యజతే స సర్వైః క్రతుభి ర్యజతే, స సర్వైః క్రతుభి ర్యజతే. [8]

తా:- ఎవడీ ఆనుష్టుభ మంత్రరాజమును నిత్యమును జపించునో వాడు అగ్నిష్టోమయాగము చేయును' ఉక్థయాగము చేయును, షోడశియాగమునుచేయును, వాజపేయము చేయును, అతిరాత్రము చేయును, అప్తోర్యామము చేయును, అశ్వమేధయాగము చేయును, సర్వ క్రతువులు చేయును. (అనగా అన్ని యాగములు చేసినట్లే. చేసినందువలన కల్గు ఫలితము పొందునని భావము.)

మం శ్లో॥ య ఏతం మంత్రరాజమానుష్టుభం నిత్య మధీతే స ఋచోఽధీతే స యజూంష్యధీతే స సామాన్యధీతే సోఽథర్వణమధీతే సోంగిరస మధీతే స శాఖా అధీతే స పురాణా న్యధీతే స కల్పా నధీతే స గాథా అధీతే స నారాశగ్ంసీరధీతే స ప్రణవ మధీతే యః ప్రణవ మధీతే స సర్వమధీతే ససర్వ మధీతే అనుపనీత శత మేక మేకే నోపనీతేన తత్సమ ముపనీత శత మేక మేకేన గృహస్థేన తత్సమం గృహస్థ శత మేక మేకేన వానప్రస్థేన తత్సమం వానప్రస్థ శతమేక మేకేన యతినా తత్సమం యతీనాంతు శతం పూర్ణ మేక మేకేన రుద్రజాపకేన తత్సమం రుద్రజాపక శత మేక మేకే నాథర్వశిర శ్శిఖాధ్యాపకేన తత్సమ మథర్వశిర శిఖాధ్యాపకశత మేక మేకేన తాపనీయోపనిషదధ్యాపకేన తత్సమం తాపనీయోపనిషదధ్యాపకశత మేక మేకేన మంత్రరాజాధ్యాపకేన తత్సమం తద్వా ఏతత్పరమం ధామ మంత్రరాజాధ్యాపకస్య యత్ర నసూర్య స్తపతి యత్ర న వాయుర్వాతి యత్ర న చంద్రమా భాతి యత్ర న నక్షత్రాణి భాంతి యత్ర నాగ్నిర్దహతి యత్ర న మృత్యుః ప్రవిశతి యత్ర నదుఃఖం సదానందం పరమానందం శాంతం శాశ్వతం సదాశివం బ్రహ్మాది వందితం యోగి ధ్యేయం పరమం పదం యత్ర గత్వా ననివర్తంతే యోగినః తదేత దృచాభ్యుక్తమ్, తద్విష్ణోః పరమంపదం సదా పశ్యంతి సూరయః దివీవ చక్షు రాతతం, తద్విప్రాసో విపన్యవో జాగృవాంస స్సమింధతే, విష్ణో ర్యత్పరమం పదం తదేత న్నిష్కామస్య భవతి తదేత న్నిష్కామస్య భవతి య ఏవం వేదేతి మహోపనిషత్ [౧]

(నృసింహ పూర్వతాపి న్యుపనిషత్సమాప్తా)

తా - ఎవడీ ఆనుష్టుభ మంత్రరాజమును నిత్యము నధ్యయనము చేయునో వాడు ఋక్కులను అధ్యయనము చేసినట్లే యజుర్వేదములు చదివినట్లే సామములను జదివినట్లే అథర్వవేద పారాయణచేసినట్లే అంగిరసము చదివినట్లే శాఖల జదివినట్లే పురాణము కల్పములు గాథలు నారాశంసులు అన్నియు చదివినట్లే ప్రణవముతో జదివినవాడు ప్రణవమును చదివినట్లే సర్వమును అధ్యయనమును చేసినట్లే ఉపనయనముకానివారు నూరుమందికి ఒక్క ఉపనీతునితో సమానము నూరు ఉపనీతులొక్క గృహస్థుతో సమము నూరు గృహస్థులొక్క వానప్రస్థునితో సమానము నూరు వానప్రస్థులు ఒక యతితో సమము నూరు యతులొక్క రుద్రజాపకునితో సమము నూరు రుద్రజాపకులొక్క అథర్వశిరశ్శిఖాధ్యాపకునితో సమము అథర్వశిరశ్శిఖాధ్యాపక శతమొక తాపనీయోపనిషత్తు చదువువానితో సమానము తాపనీయోపనిషదధ్యాపక శతము మంత్రరాజాధ్యాపకునితో సమము ఈ మంత్రరాజాధ్యాపకునికి కల్గు పరమపద మెట్టిదనగా. ఎక్కడ సూర్యుడు తపించడో ఎక్కడ వాయువు వీచదో ఎక్కడ చంద్రుడు ప్రకాశింపడో ఎక్కడ

ఎక్కడ నక్షత్రములు వెలుగవో ఎక్కడ అగ్ని దహింపదో ఎక్కడ మృత్యువు ప్రవేశింపదో ఎక్కడ దుఃఖమన్నది లేదో సదానందము పరమానందము శాంతము శాశ్వతము సదాశివము బ్రహ్మాదివందితము యోగిధ్యేయము పరమమైన పదము ఎక్కడకు చేరినయోగులు మరలరారో అట్టిది ఇదే ఋక్కుచే చెప్పబడినది విష్ణువుయొక్క పరమపదమును విద్వాంసులైన యోగులు చూచెదరు ద్యులోకమున వ్యాపించియున్నది ఏకాగ్రత కల్గిన విప్రులు జాగరితులై పొందుదురు అదే విష్ణువుయొక్క పరమపదము నిష్కాములైన వారికిది లభించును ఇట్లెవడెరుగునో ఇది మహోపనిషత్తు

(అథర్వణ వేదశాంతి పారము పేజీ 529 చూడుము)

(శ్రీ నృసింహ మహాయంత్రముయొక్క శాస్త్రీయ చిత్రపటమును ఉపనిషత్ కల్పతరువు యొక్క మూడవ సంపుటములో చివరి పేజీలలో కలదు పరిశీలించ ప్రార్థన)

(ఈ నృసింహపూర్వతాపన్యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య భాషాప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Ph d గారు

# నృసింహోత్తరతాపి న్యుపనిషత్ - 27 (B)

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేదశాంతిపారము మంత్రము పేజీ 529 చూడుము)

## ప్రథమః ఖండః

మం శ్లో ఓం దేవా హ వై ప్రజాపతి మబ్రువ న్నణోరణీయాగ్ంసమిమమాత్మాన మోంకారం నోవ్యాచక్ష్వేతి తథేత్యోమిత్యేత దక్షరమిదగ్ం సర్వం తస్యో పవ్యాఖ్యానం భూతం భవద్భవిష్య దితి సర్వమోంకార ఏవ [1]

తా - దేవతలు ప్రజాపతినడిగిరి - అయ్యా అణువుకన్న అణువైన ఈ ఆత్మను గురించి ఓంకారమును గురించి మాకు చెప్పుమని ప్రజాపతి అట్లే అనెను ఓం అను ఒక్క అక్షరమే ఈ సర్వమును భూతము వర్తమానము భవిష్యత్తు అన్నియు అదే సర్వమును ఓంకారమే

మం శ్లో॥ యచ్చాన్య త్త్రికాలాతీతం తద ప్యోంకార ఏవ సర్వం హ్యేత ద్బ్రహ్మాయ మాత్మా బ్రహ్మ తమేత మాత్మాన మోమితి బ్రహ్మణైకీకృత్య బ్రహ్మ చాత్మానమోమిత్యేకీకృత్య త దేక మజర మమృత మభయ మోమిత్యనుభూయ తస్మిన్నిదగ్ం సర్వం త్రిశరీర మారోప్య తన్మయం హి తదేవేతి సంహరే దోమితి తం వా ఏతం

త్రిశరీర మాత్మానం త్రిశరీరం పరం బ్రహ్మానుసందధ్యాత్ స్థూలత్వాత్ స్థూల భుక్త్వాచ్చ సూక్ష్మత్వా త్సూక్ష్మభుక్త్వాచ్చై క్యా దానంద భోగాచ్చ సోఽయమాత్మా చతుష్పాజ్జాగరితస్థాన స్థూల ప్రజ్ఞ స్సప్తాంగ ఏకోనవింశతి ముఖస్థూల భుక్చతు రాత్మా విశ్వో వైశ్వానరః ప్రథమః పాదః, స్వప్నస్థాన సూక్ష్మప్రజ్ఞ స్సప్తాంగ ఏకోనవింశతి ముఖ సూక్ష్మభు క్చతురాత్మా తైజసో హిరణ్యగర్భో ద్వితీయః పాదః। యత్రసుప్తో న కంచన కామం కామయతే, న కంచన స్వప్నం పశ్యతి త త్సుషుప్తం సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞానఘన ఏవానందమయో హ్యానందభుక్చే తోముఖ శ్చతురాత్మా ప్రాజ్ఞ ఈశ్వర స్తృతీయః పాదః, ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోంతర్యామ్యేష యోని స్సర్వస్య ప్రభవాప్యయౌ హి భూతానాం త్రియ మ ప్యేతత్సుషుప్తం స్వప్నం మాయామాత్రం [2]

తా:- త్రికాలాతీతమైనదేదైన ఉన్నచో అదియును ఓంకారమే. ప్రపంచమంతయు బ్రహ్మమే. ఈ ఆత్మ బ్రహ్మమే. ఆ యీ ఆత్మను ఓం అను బ్రహ్మతో ఐక్యముచేసి, బ్రహ్మను ఆత్మను ఓంను ఏకముచేసి, దానిని ఏకమైన (అద్వైతమైన) అజరమైన, అమృతమైన, అభయమైన దానిని ఓం అని అనుభవించి, దానియందే సర్వమును శరీర త్రయము నారోపించి, అదితన్మయమే అని ఉపసంహరించవలెను. ఈ త్రిశరీరమును ఓం అని, ఆత్మను త్రిశరీరమును పరబ్రహ్మతో అనుసంధించవలెను. స్థూలమైనదగుటవలన, స్థూలభుక్కగుటవలన, సూక్ష్మమైనదగుటవలన, సూక్ష్మ భుక్క అగుటవలన, ఏకమే అగుటవలన, ఆనందభోగమువలన, ఈ ఆత్మ చతుష్పాత్తు, జాగరితస్థానము కలవాడు, స్థూలప్రజ్ఞుడు, సప్తాంగుడు, ఏకోనవింశతి (19) ముఖుడు, స్థూలభుక్కు, చతురాత్మ, విశ్వుడు, వైశ్వానరుడు - ఇది ప్రథమ పాదము. స్వప్నస్థానుడు సూక్ష్మప్రజ్ఞుడు, సప్తాంగుడు ఏకోనవింశతిముఖుడు, సూక్ష్మభుక్కు, చతురాత్మ, తైజసుడు, హిరణ్యగర్భుడు ద్వితీయ పాదము. ఎక్కడ నిద్రించినవాడై ఏ కోరికను కోరడో, ఏ స్వప్నమును చూడడో, అది సుషుప్తి అనగా ఆ సుషుప్తస్థానుడు, ఏకీభూతుడు, ప్రజ్ఞానఘనుడు, ఆనందమయుడు, ఆనందభోక్త, చేతోముఖుడు, చతురాత్మ, ప్రాజ్ఞుడు, ఈశ్వరుడు, తృతీయపాదము. ఇతడే సర్వేశ్వరుడు, ఇతడే సర్వజ్ఞుడు, ఇతడే అంతర్యామి. ఇతడే సర్వజగత్తునకు కారణమైనవాడు, ఉత్పత్తిలయములితనివలననే. ఈ సుషుప్తి, స్వప్నము మాయామాత్రము.

మం. శ్లో॥ చి దేకరసో హ్యయ మాత్మాఽథతురీయ శ్చతురాత్మా తురీయా వసితత్వా దేకైక స్యోతానుజ్ఞాత్రనుజ్ఞా వికల్పై స్త్రయమ ప్యత్రాపి సుషుప్తం స్వప్నం మాయా మాత్రం చి దేకరసో హ్యయ మాత్మా థాయ మాదేశో న స్థూల ప్రజ్ఞం న సూక్ష్మ ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం న ప్రజ్ఞం నాప్రజ్ఞం న ప్రజ్ఞానఘన మదృష్ట మవ్యవహార్య

మగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్య మైకాత్మ్య ప్రత్యయసారం ప్రపంచోప శమం శాంతం శివ మద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయ ఈశ్వర గ్రాస స్తురీయ తురీయః [3]

తా:- చిదేకరసుడు (జ్ఞానమందే ఇష్టముకలవాడు) ఈ ఆత్మ. ఇక నాల్గవవాడు - చతురాత్మ, తురీయముతో పూర్తి అగుటవలన, ఒక్కొక్కనికి అనుజ్ఞా యొక్క అనుజ్ఞ యొక్క వికల్పములచే మూడు నొక్కచోటనే ఉండి సుషుప్తి స్వప్నము మాయామాత్రమై చిదేకరసుడైన వాడి ఆత్మ. ఇక ఇది, ఆదేశము. అద్వైతము చతుర్థమునైనది స్థూలప్రజ్ఞముకాదు. సూక్ష్మప్రజ్ఞముకాదు, ఉభయత్ర ప్రజ్ఞముకలదియుకాదు. ప్రజ్ఞయుకాదు, అప్రజ్ఞయుకాదు, ప్రజ్ఞానఘనముకాదు అదృష్టము (కనపడనిది), అవ్యవహార్యము, అగ్రాహ్యము, అలక్షణము, అచింత్యము, అవ్యపదేశ్యము, ఏకాత్మ ప్రత్యయ సారమైనది. ప్రపంచమునకుపశమమైనది, శాంతమైనది, శివమైనదిగా తలంతురు. ఆ ఆత్మ ఈశ్వర గ్రాసుడైన తురీయుడు తెలియదగినవాడు.

## ద్వితీయః ఖండః

మం. శ్లో॥ తం వా ఏత మాత్మానం జాగ్రత్యస్వప్న మసుషుప్తం స్వప్నే జాగ్రత మసుషుప్తం సుషుప్తే జాగ్రత మస్వప్నం తురీయే జాగ్రత మస్వప్న మసుషుప్త మవ్యభిచారిణం నిత్యానందం సదేకరసం హ్యేవ [1]

తా:- ఆ యీ ఆత్మను మేల్కొన్నప్పుడు స్వప్న సుషుప్తులులేనివానిగాను, స్వప్నమున, జాగ్రదవస్థ సుషుప్తిలేనివాడుగాను: సుషుప్తిలోను జాగ్రత్స్వప్నములు లేనివాడుగాను; తురీయావస్థలో జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలు మూడును లేనివాడుగాను: నిత్యానందము కలదిగాను, ఉండి ఏకముగానున్నది.

మం. శ్లో॥ చక్షుషో ద్రష్టా శ్రోత్రస్య ద్రష్టా వాచో ద్రష్టా మనసో ద్రష్టా బుద్ధే ర్ద్రష్టా ప్రాణస్య ద్రష్టా తమసో ద్రష్టా సర్వస్య ద్రష్టా తతస్సర్వస్మా దన్యో విలక్షణ శ్చక్షుష స్సాక్షీ శ్రోత్రస్య సాక్షీ వాచ స్సాక్షీ మనస స్సాక్షీ బుద్ధే స్సాక్షీ ప్రాణస్య సాక్షీ తమస స్సాక్షీ సర్వస్య సాక్షీ తతోఽవిక్రియో మహాచైతన్యోఽస్మా త్సర్వస్మాత్ ప్రియతమ ఆనందఘనం హ్యేవ మస్మా త్సర్వస్మా త్పురతస్సువిభాత మేకరస మే వాజర మమృత మభయం బ్రహ్మైవాప్యాజ య్యైనం చతుష్పాదం

మాత్రాభి రోంకారేణ చైకీకుర్యా జ్జాగరిత స్థాన శ్చతురాత్మా విశ్వోవైశ్వానర శ్చతూరూపోఒకార ఏవ చతూరూపో హ్యాయ మకారస్థ్సూలసూక్ష్మ బీజసాక్షిభి రకార రూపై రాప్తే రాదిమత్వా ద్వా స్థూలత్వా త్సూక్ష్మత్వా ద్బీజత్వా త్సాక్షిత్వా చ్చాప్నోతి హవా ఇదగ్ం సర్వ మాదిశ్చ భవతి య ఏవం వేద స్వప్నస్థాన శ్చతురాత్మా తైజసో హిరణ్యగర్భ శ్చతూరూప ఉకార ఏవ చతూరూపో హ్యాయ ముకారః స్థూలసూక్ష్మ బీజ సాక్షిభి రుకారరూపై రుత్కర్షాదుభయత్వాద్వా సూలత్వా త్సూక్ష్మత్వా ద్బీజత్వా త్సాక్షిత్వా చ్చోత్కర్షతి హవై జ్ఞాన సంతతిం సమానశ్చ భవతి య ఏవం వేద [2]

తా ఆయాత్మ నేత్రేంద్రియమునకు ద్రష్టగా నున్నది అదే విధముగా శ్రోత్రేంద్రియమునకు వాగింద్రియమునకు మనస్సునకు బుద్ధికి ప్రాణమునకు తమస్సునకు సమస్తమునకు ద్రష్టయైయున్నది అందువలన ఆత్మ సమస్త సృష్టికి విలక్షణమైయున్నది అన్నే చక్షుస్సుకు శ్రోత్రమునకు వాక్కునకు మనస్సుకు బుద్ధికి ప్రాణమునకు తమస్సుకు సర్వమునకు సాక్షియైయున్నది కాన నిరాకారము (కాదనపు) నది మహాచైతన్యము ఈ సర్వ జగత్తుకన్న ప్రియతమమైనది ఆనందఘనమైనది అన్నిటికన్నమించు బాగుగా ప్రకాశించునది ఒక్కటే ఇష్టమైనది అజరము (ముసలితనములేనిది) అభయము అమృతమునైన బ్రహ్మ ఎహం: అజతో (మాయతో) ఈ చతుష్పాత్తును మాత్రలతో ఓంకారముతో ఏకీకు చేయవలెను జాగరితస్థానుడు చతురాత్మ విశ్వుడు వైశ్వానరుడు చతూరూపుడు (నాల్గు రూపములు కలవాడు) అకారమే చతూరూపమైన ఈ అకారము స్థూల సూక్ష్మ బీజసాక్షులైన అకారరూపులతో కలియుట మొదటిది యగుటవలన స్థూలము అగుటవలన సూక్ష్మము అగుటవలన బీజము అగుటవలన సాక్షి యగుటవలన సర్వమునకు ఆదియగుచున్నది ఎవరిట్లు తెలిసికొనునో స్వప్నస్థానము చతురాత్మ తైజసుడు హిరణ్యగర్భుడు చతూరూపుడు ఉకారమే ఈ చతూరూపమైన ఉకారము స్థూలసూక్ష్మ బీజసాక్షి రూపములైన ఉకారములతో ఉత్కర్షవలన ఉభయ మగుటవలన స్థూలము సూక్ష్మము బీజము సాక్షియు అగుటవలన ఉత్కర్షగానున్నది జ్ఞానసంతతిని ఎవతెని జ్ఞానమును) పొందుచున్నది సమానముగునున్నది ఎవడెరుగునో.

మం.-శ్లో॥ సుషుప్తస్థానశ్చతురాత్మా ప్రాజ్ఞ ఈశ్వర శ్చతూరూపో మకార ఏవ చతూరూపో హ్యాయ్యం మకార స్థ్సూలసూక్ష్మ బీజసాక్షిభి ర్మకార్మ రూపైర్మితే రపీతేర్వా, స్థూలత్వా త్సూక్ష్మత్వా ద్బీజత్వా- త్సాక్షిత్వా- చ్చ మినోతి హ వా ఇదగ్ం సర్వమపీతి శ్చ భవతి, య ఏవం వేద [3]

సుషుప్తస్థానము కలిగి చతురాత్మ ప్రాజ్ఞుడు ఈశ్వరుడు చతూరూపుడు మకారమే చతూరూపమైన (నాల్గురూపములుకల) ఈ మకారము మకార రూపమైన స్థూలబీజసాక్షులచే కొలుచుటకుగాని కూడియుండుటకు

గాని, స్థూలము, సూక్ష్మము, బీజము. సాక్షియు కనుక కొలువమన్నది. ఈ సర్వమును గ్రాసమున్నది. ఎవడిట్లు తెలియునో -

మం. శ్లో॥ మాత్రామాత్రాః ప్రతిమాత్రాః కుర్యా దథ తురీయ ఈశ్వరగ్రాస స్స సర్వా ట్స్వయ మీశ్వర స్స్వప్రకాశ శ్చతురాత్మో తానుజ్ఞా త్రనుజ్ఞా వికల్పై రోతో హ్యయ మాత్మా హ్యథై వేదగ్‌ం సర్వ మంతకాలే కాలాగ్ని స్సూర్యోఽస్త్రైరనుజ్ఞాతో హ్యయ మాత్మా హ్యస్య సర్వస్య స్వాత్మానం దదాతీదగ్‌ం సర్వం స్వాత్మాన మేవ కరోతి [4]

తా:- మాత్రామాత్రలు ప్రతి మాత్రలను చేయును. ఇక తురీయమైన ఈశ్వర గ్రాసుడున్నాడే అతడే స్వరాట్టు, స్వయముగా ఈశ్వరుడు, స్వప్రకాశుడు, చతురాత్ముడు, అనుజ్ఞాదియైన అనుజ్ఞా వికల్పములచే ఈ ఆత్మ గ్రహించుటకి వట్టున్నాడు. ఈ సర్వ ప్రపంచమును అంతకాలమందు కాలాగ్ని సూర్యుడు అస్త్రములచే అనుజ్ఞాతుడగును. ఈ ఆత్మ ఈ సర్వమునకు తన ఆత్మనిచ్చును. ఈ సర్వమును స్వాత్మగా జేయును.

మం. శ్లో॥ యథా తమ స్సవితాను జ్ఞైకరసో హ్యయ మాత్మా చిద్రూప ఏవ యథా దాహ్యం దగ్ధ్వాగ్ని రవికల్పో హ్యయ మాత్మా వాఙ్మనోఽగోచరత్వా చ్చిద్రూప శ్చతూ రూప ఓంకార ఏవ చతూరూపో హ్యయ మోంకార ఓతానుజ్ఞాత్రనుజ్ఞా వికల్పై రోంకారరూపై రాత్మైవ నామరూపాత్మకం హీదగ్‌ం సర్వం తురీయత్వా చ్చిద్రూ పత్వా చ్చోతత్వా దనుజ్ఞాతృత్వా దనుజ్ఞాత్వాదవికల్పరూపత్వా చ్చావికల్పరూపం హీదగ్‌ం సర్వం నైవతత్ర కాచన భిదా స్త్వథ తస్యాయ మాదేశో మాత్ర శ్చతుర్థో వ్యవహార్యః ప్రపంచోపశమ శ్శివోఽద్వైత ఓంకార ఆత్మైవ సంవిశత్యాత్మనా ఽఽత్మానం య ఏవం వేదైష వీరో నారసింహేన వానుష్టుభా మంత్రరాజేన తురీ యం విద్యా దేష హ్యాత్మానం ప్రకాశయతి సర్వసంహార సమర్థః పరిభవాసహః ప్రభు ర్వ్యాప్త స్సదోజ్జ్వలోఽవిద్యాతత్కార్యహీన స్స్వాత్మబంధహర స్సర్వ దాద్వై త రహిత ఆనందరూప స్సర్వాధిష్ఠాన స్సన్మాత్రో నిరస్తా విద్యా తమో మోహోఽ హమే వేతి తస్మా దేవ మేవే మమాత్మానం పరం బ్రహ్మాను సంధ్యాదేష వీరో నృసింహ ఏవేతి, [౫]

తా:- చీకటి సూర్యుడు రాగానే కనపడకుండునట్లుగా, ఈ ఆత్మ చిద్రూపుడు. అగ్ని యేలాగా తగులబెట్ట వలసిన వస్తువును తగులబెట్టి తనకు తాను చల్లారిపోవునో (అవికల్పమైయుండునో) అట్లే యీ ఆత్మ వాక్కునకు

మనస్సునకు గోచరుడు కానివాడగుటనే చిద్రూపుడు, చతూరూపుడును. ఓంకారమే చతూరూపమైనది. ఈ ఓంకారము ఓంకార రూపములైన ఓ తానుజాతృను జ్ఞా వికల్పములచే ఆత్మయేయగును. నామరూపాత్మకమైన ఈ సర్వమును తురీయము, చిద్రూపను: ఓతము (జ్ఞానాదులతో సూత్రమున గ్రుచ్చబడినట్లున్నది) అనుజ్ఞాత, అనుజ్ఞ, అవికల్ప రూపము అయినందున ఇదంతయు అవికల్పరూపమే. అచ్చట (ఆ విషయమున) భేదమేమియులేదు. ఇక దాని యొక్క ఆదేశమిది. మాత్రము, చతుర్థము వ్యవహార్యము, ప్రపంచోపశమము, శివము, అద్వైతమునైన ఓంకారము ఆత్మయే. ఆత్మచే ఆత్మను ప్రవేశించును. ఎవడిట్లు తెలిసికొనునో అనుష్టుభ మంత్రరాజమైన నారసింహ మంత్రముచే ఈ వీరుడు తురీయుడుగా నెరుగవలెను. ఇతడు స్వాత్మను ప్రకాశింపజేయుచున్నాడు. ఇతడు సర్వసంహారసమర్థుడు, పరిభవమును సహింపనివాడు, ప్రభువు, వ్యాపించియున్నవాడు, ఎప్పుడును ప్రకాశించువాడు, అవిద్యకాని దాని కార్యముగానిలేనివాడు, స్వాత్మబంధమును పోగొట్టువాడు. ఎల్లప్పుడు ద్వైతములేనివాడు. ఆనందస్వరూపుడు, సర్వాధిష్ఠానమైన సన్మాత్రలు కలవాడు, అవిద్యాతమో మోహము పోయినవాడు, అహమేవ (నేనే) అని తెలియవలెను. కాన ఇట్లే ఈ ఆత్మను పరబ్రహ్మను నృసింహుడు అని అనుసంధానము చేయవలెను.

## తృతీయః ఖండః

మం. శ్లో॥ తస్య హ వై ప్రణవస్య యా పూర్వా మాత్రా సా ప్రథమః పాదో భవతి ద్వితీయా ద్వితీయస్య తృతీయా తృతీయస్య చతుర్థ్యోతానుజ్ఞాత్రనుజ్ఞా వికల్పరూపా తయా తురీయం చతురాత్మాన మన్విష్య చతుర్థపాదేన చ తయా తురీయేణాఽను చింతయన్ గ్రసే స్తస్య హవా ఏతస్య ప్రణవస్య యా పూర్వా మాత్రా పృథివ్య కార స్స ఋగ్భి ర్ఋగ్వేదో బ్రహ్మ వసవో గాయత్రీ గార్హ పత్యస్స ప్రథమః పాదో భవతి [1]

తా:- ఆ ప్రణవమునకు మొదటిమాత్ర ప్రథమ పాదము అగుచున్నది. ద్వితీయ మాత్ర ద్వితీయపాదము, తృతీయమాత్ర తృతీయ పాదము. నాల్గవ మాత్ర ఓతానుజ్ఞాతృను జ్ఞావికల్పరూపమైనది. దానితో తురీయమైన చతురాత్మను వెదకి, నాల్గవ పాదముచేతను, దానితోను, మననముచేయుచు గ్రసింపజేయవలెను. ఆ యీ ప్రణవము యొక్క మొదటిమాత్ర పృథివి, అకారము, ఋక్కులచే ఋగ్వేదము, బ్రహ్మ వసువులు గాయత్రి ఛందస్సు గార్హపత్యము, అది ప్రథమ పాదము అగును.

మం. శ్లో॥ భవతిచ సర్వేషు పాదేషు చతురాత్మా స్థూలసూక్ష్మ బీజసాక్షిభి ర్ద్వితీయాంతరిక్షం స ఉకార స్స యజుర్భి ర్యజుర్వేదో విష్ణురుద్రా స్త్రిష్టుబ్దక్షిణాగ్ని స్సా ద్వితీయః పాదో భవతి, భవతిచ సర్వేషు పాదేషు చతురాత్మా స్థూలసూక్ష్మ బీజసాక్షిభి స్తృతీయా ద్యౌ స్స మకార స్స సామభి స్సామవేదో రుద్రాదిత్యా జగత్యాహవనీయ స్సా తృతీయః పాదో భవతి [2]

తా:- అన్ని పాదములందు చతురాత్మ స్థూలసూక్ష్మ బీజసాక్షులతో ఉండును. రెండవ మాత్ర అంతరిక్షము, ఉకారము, యజుస్సులతోనున్నది. యజుర్వేదము, విష్ణురుద్రులు, త్రిష్టుప్ఛందస్సు, దక్షిణాగ్ని, అది ద్వితీయ పాదమగును. అన్ని పాదములందును స్థూలసూక్ష్మ బీజసాక్షులతో చతురాత్మయగును. మూడవ మాత్ర ద్యులోకము, మకారము, సామములతో కూడిన సామవేదము, రుద్రులు, ఆదిత్యులు, జగతీ ఛందస్సు, ఆహవనీయము, అది తృతీయ పాదమగును.

మం. శ్లో॥ భవతిచ సర్వేషు పాదేషు చతురాత్మా స్థూలసూక్ష్మ బీజసాక్షిభి ర్యావసా నేస్య చతుర్థ్యర్ధమాత్రా సా సోమలోక ఓంకార స్సా థర్వణై ర్మంత్రై రథర్వవేద స్సంవర్త కోఽగ్ని ర్మరుతో విరా డేకర్షి ర్భాస్వతీ స్మృతా సా చతుర్థః పాదో భవతి భవతిచ సర్వేషు పాదేషు చతురాత్మా స్థూలసూక్ష్మబీజ సాక్షిభి ర్మాత్రామాత్రాః ప్రతిమాత్రాః కృత్వోతానుజ్ఞాత్ర నుజ్ఞా వికల్పరూపం చింతయన్ గ్రసేద్ జ్ఞోఽమృతో హుతసంవిత్క శ్శుద్ధ స్సంవిష్టో నిర్విఘ్న ఇమ మనునియమేనుభూయే హేదం సర్వం దృష్ట్వా స ప్రపంచహీనోఽథ సకల స్సాధారోఽమృతమయ శ్చతురాత్మాథ మహాపీఠే సపరివారం త మేతం చతుస్సప్తాత్మానం చతురాత్మానం మూలాగ్నావగ్ని రూపం ప్రణవం సందధ్యా త్సప్తాత్మానం చతురాత్మాన మకారం బ్రహ్మాణం నాభౌ సప్తాత్మానం చతురాత్మాన మకారం విష్ణుం హృదయే సప్తాత్మానం చతురాత్మాన మకారం రుద్రం భ్రూమధ్యే సప్తాత్మానం చతురాత్మానం చతుస్సప్తాత్మాన మోంకారం సర్వేశ్వరం ద్వాదశాంతే సప్తాత్మానం చతురాత్మానం చతుస్సప్తాత్మాన మానందామృత రూపం షోడశాంతేఽథానందామృతే నైతాం శ్చతుర్ధా సంపూజ్య [3]

తా:- అన్ని పాదములందును స్థూలసూక్ష్మ బీజసాక్షులతో కలిసి చతురాత్మయగును. చివరనున్న నాల్గవది అర్ధమాత్ర; అది సోమలోకము, ఓంకారము. అథర్వణముతో కూడినదై అథర్వవేదము. సంవర్తకము, అగ్ని, మరుత్తులు, విరాట్టు, ఏకర్షి కలది. ప్రకాశించునదై యున్నది. అది నాల్గవ పాదమగును. అన్ని పాదములందును స్థూల సూక్ష్మ బీజసాక్షులతో కలసి చతురాత్మయైయుండును. మాత్రామాత్రలను ప్రతిమాత్రలుగాజేసి ఓతాను జ్ఞాత్రను జ్ఞావికల్పరూపముగా చింతించుచు గ్రసింపవలెను. తెలిసినవాడు అమరుడు, హుతమైన జ్ఞానముకలవాడు, శుద్ధుడు, సంవిష్టుడు, నిర్విఘ్నుడుగా గ్రసింపవలెను. ఇతనిని నియమముగా అనుభవించి (మననాదులుచేసి) దాని నంతను చూచినవాడు ప్రపంచహీనుడగును. ఇంకను, అతడు సకలుడు (కళలతో కూడినవాడు) సాధారుడు, అమృతమయుడు, చతురాత్మ, మహాపీఠమున పరివారముతోకూడిన చతుస్సప్తాత్ముడగు (28 ఆత్మలుకల) చతురాత్మునిగా మూలాగ్ని

యందు అగ్ని రూపమైన ప్రణవమును సంధానము చేయవలెను. సప్తాత్మయు, చతురాత్మయు, బ్రహ్మయైన అకారమును నాభియందును, సప్తాత్మ, చతురాత్మ, విష్ణువైన ఉకారమును హృదయమందును, సప్తాత్మ చతురాత్మ, రుద్రుడైన మకారమును భ్రూమధ్యన సప్తాత్మ, చతురాత్మ. చతుస్సప్తాత్మ (28) ఓంకారమైన సర్వేశ్వరుని ద్వాదశాంతమున, సప్తాత్మ చతురాత్మ, చతుస్సప్తాత్మ ఆనందామృతరూపమును షోడశాంతమున సంధానము చేయవలెను. తరువాత ఆనందామృతముచే వీరలను నాల్గు విధములుగా పూజించి.-

మం. శ్లో॥ తథా బ్రహ్మాణమేవ విష్ణు మేవ రుద్ర మేవ విభక్తాం స్త్రీనేవావిభక్తాన్ లింగరూపానే వచ సంపూజ్యోపహారై శ్చతుర్థాలింగా త్సంహృత్య తేజసా శరీరత్రయం సంవ్యాప్య తదధిష్ఠాన మాత్మానం సంజ్వాల్య తత్తేజ ఆత్మచైతన్యరూపం బల మవష్టభ్య గుణై రైక్యం సంపాద్య మహాస్థూలం మహాసూక్ష్మే మహాసూక్ష్మం మహాకారణే చ సంహృత్య మాత్రాభి రోతానుజ్ఞా త్రనుజ్ఞా వికల్పరూపం చింతయ న్గ్రసేత్. [4]

తా:- అట్లే, బ్రహ్మను, విష్ణువును, రుద్రుని, విభక్తులను (విడిచిపోయిన వారివి) అవిభక్తులను (కలిపి) లింగరూపులను పూజించి, నాలుగు విధములైన ఉపహారముల (కానుకలు)తో లింగమునుండి ఉపసంహరించి, తేజస్సుచే శరీరత్రయమును బాగుగా వ్యాపింపజేసి, ఆత్మను తదధిష్ఠానమునుగా ప్రకాశింపజేసి, ఆ తేజస్సును ఆత్మచైతన్య రూపమును బలముగా నిలద్రొక్కి గుణములతో ఐక్యమును సంపాదించి, మహాస్థూలమును మహాసూక్ష్మమందు, మహా సూక్ష్మమును మహాకారణమందు సంహరించి (లయముచేసి) మాత్రలచే ఓతాను జ్ఞాత్రను జ్ఞావికల్పరూపమును చింతిం చుచు (ధ్యానించుచు) గ్రసింపజేయవలెను.

## చతుర్థః ఖండః

మం. శ్లో॥ తం వా ఏత మాత్మానం పరమం బ్రహ్మోంకారం తురీయోం కారాగ్ర విద్యోత మనుష్టుభా న త్వా ప్రసాద్యోమితి సంహృత్యా హమిత్యను సందధ్యాదథైతమే వాత్మానం పరమం బ్రహ్మోంకారం [1]

తా:- ఆ యీ ఆత్మను పరబ్రహ్మయగు ఓంకారమును తురీయోంకారాగ్రమున ప్రకాశించువాని, అనుష్టుప్ (మంత్రముచే) నమస్కరించి ఉపసంహరించి, "అహం" అని ఈ ఆత్మనే పరబ్రహ్మయగు ఓంకారమును అనుసం ధానము చేయవలెను.

మం. శ్లో॥ తురీయోంకారాగ్ర విద్యోత మేకాదశాత్మానం నారసింహం నత్వోమితి సంహరన్నను సంధధ్యాదథేద మేవాత్మానం పరమం బ్రహ్మోంకారం తురీయోంకారాగ్ర విద్యోప్రణవేన సంచింత్యానుష్టుభా నత్వా సచ్చిదానంద పూర్ణాత్మను నవాత్మకం సచ్చిదానందపూర్ణాత్మానం [1] పరం బ్రహ్మ సంభావ్యాహ మిత్యాత్మాన మాదాయ మనసా బ్రహ్మణైకీ కుర్యా ద్య దనుష్టుభైవ వా ఏష [2] ఉ ఏవ నృ ఏష హి సర్వత్ర సర్వదా సర్వాత్మా నృసింహోఽసౌ పరమేశ్వరోఽసౌ హి సర్వత్ర సర్వాత్మానం త్సర్వమత్తి నృసిహ్మ ఏవైకల ఏష తురీయ ఏష ఏవోగ్ర ఏష ఏవ వీర ఏష ఏవ మహా నేష ఏవ విష్ణు రేషఏవ జ్వలన్నేష ఏవ సర్వతో ముఖ ఏష ఏవ నృసింహ ఏషఏవ భీషణ ఏషఏవ భద్ర ఏషఏవ మృత్యు మృత్యు రేషఏవ నమామ్యేషఏవాహ మేవంయోగారూఢో బ్రహ్మణ్యేవానుష్టుభం సంధధ్యా దోంకార ఇతి. త దేతౌ శ్లోకౌ భవతః, సంస్తభ్య సింహం స్వసుతాన్గుణార్థాంత్సంయోజ్య శృంగై ర్వృషభస్య హత్వా, వశ్యాం స్ఫురంతీ మసతీం నిపీడ్య సంభక్ష్య సింహేన స ఏష వీరః, శృంగప్రోతా [3] న్పదా స్పృష్ట్వా హత్వా తామగ్రసత్స్వయమ్, నత్వాచ బహుధా దృష్ట్వా నృసింహ స్స్వయము ద్బభావితి. [2]

తా:- తురీయోంకారాగ్ర విద్యోతుడైన ఏకాదశాత్మయగు నారసింహుని సమస్కరించి, ఓం అని ఉపసంహరించి, ఈ ఆత్మను పరబ్రహ్మోంకారమునను సంధించవలెను. తురీయోంకారాగ్రవిద్యుడై ప్రణవముచే మననము చేసి, అనుష్టుపుతో నమస్కరించి, సచ్చిదానందపూర్ణమైన ఆత్మలయందు నవాత్మకమైన సచ్చిదానంద పూర్ణాత్మను పరబ్రహ్మగా భావించి, అహం అని ఆత్మను తీసికొని, మనస్సుచే బ్రహ్మతో ఏకముచేయవలెను. అనుష్టుపుతోగాని చేయవలెను. ఇతడే "నృ" అనువాడు, ఇతడే అంతట, ఎల్లప్పుడు, సర్వాత్మ, ఇతడే నృసింహుడు, పరమేశ్వరుడు, అంతటను సర్వాత్మను సర్వమును అనుభవించును. నృసింహుడే ఒక్కడు. ఇతడే తురీయుడు (నాలుగవవాడు) ఇతడే ఉగ్రుడు, వీరుడు, మహత్తు, విష్ణువు, జ్వలన్, సర్వతోముఖుడు, నృసింహుడు, భీషణుడు, భద్రుడు మృత్యు మృత్యువు ఇతడే. "నమామి" అహం అని యోగారూఢుడై బ్రహ్మయందే ఓంకారమని అనుష్టుభమును సంధానించవలెను. ఈ విషయమై రెండు శ్లోకములున్నవి. సింహమును స్తంభింపజేసి, గుణార్థములను స్వసుతులను కలిపి వృషభముయొక్క శృంగములతో చంపి, ప్రకాశించు చెడ్డదైన వశ్యను (గొడ్డుటావును) పీడించి, ఈ వీరుడు సింహముచే తినెను. శృంగమునకు గ్రుచ్చబడిన పాదములను స్పృశించి, దానిని చంపి స్వయముగా గ్రసించెను (తినెను), నమస్కరించి, అనేక విధములచూచి, నృసింహుడు స్వయముగా పైకి ప్రకాశించెను.

---

1. పరమాత్మానం పరం, 2. ఉవవవన్నేష, 3. న్పాదాన్....నగ్రస.

## పంచమః ఖండః

మం. శ్లో॥ అథైష ఉ ఏవ అకార ఆప్తతమార్థ ఆత్మన్యేవ నృసిహ్మే దేవే బ్రహ్మణి వర్తత ఏషహ్యే వాప్తత ఏష హి సాక్ష్యేష ఈశ్వర సత్సర్వగతో నహీదగ్ం సర్వ మేషహి వ్యాప్తతమ ఇదగ్ం సర్వం య దయమాత్మా మాయా మాత్ర ఏష ఏవోగ్ర ఏషహి వ్యాప్తతమ ఏష ఏవ వీర ఏషహి వ్యాప్తతమః [1]

తా:- ఉక: ఈ అకారమే పొందదగిన అర్థముకలదగు ఆత్మయందు నృసింహదేవునందు, బ్రహ్మయందున్నది. ఇదే ఆప్తమైనది. సాక్షి. ఈశ్వరుడు, సర్వగతుడు. ఈ కన్పించు సర్వమును వ్యాపించియున్నది ఈ ఆత్మ మాయామాత్రుడు, ఇతడే ఉగ్రుడు, వ్యాప్తతముడు వీరుడు.

మం. శ్లో॥ ఏష ఏవ మహా నేషహి వ్యాప్తతమ ఏష ఏవ విష్ణురేషహి వ్యాప్తతమ ఏష ఏవ జ్వల న్నేషహి వ్యాప్తతమ ఏష ఏవ సర్వతో ముఖ ఏషహి వ్యాప్తతమ ఏష ఏవ నృసిహ్మ ఏషహి వ్యాప్తతమ ఏష ఏవ భీషణ ఏషహి వ్యాప్తతమ ఏష ఏవ భద్ర ఏషహి వ్యాప్త తమ ఏష ఏవ మృత్యు మృత్యు రేషహి వ్యాప్తతమ ఏష ఏవ నమామ్యే షహి వ్యాప్తతమ ఏష ఏవాహమేషహి వ్యాప్తతమ ఆత్మైవ నృసిహ్మో దేవో బ్రహ్మ భవతి [2]

తా:- మహత్తు, విష్ణువు, జ్వలనుడు, సర్వతోముఖుడు. నృసింహుడు, భీషణుడు, భద్రుడు, మృత్యుమృత్యువు, నమామి, అహం ఆత్మనృసింహదేవుడు బ్రహ్మ అగుచున్నాడు.

మం. శ్లో॥ య ఏవం వేద సోఽకామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో న తస్య ప్రాణా ఉత్క్రామంత్యత్రైవ సమవలీయంతే బ్రహ్మైవ సన్ బ్రహ్మాప్యేత్యథైష ఏవోంకార ఉత్కృష్టతమార్థ ఆత్మ న్యేవ నృసింహే దేవే బ్రహ్మణి వర్తతే తస్మాదేష సత్యస్వరూపో న హ్యన్య దస్త్య మేయ మనాత్మ ప్రకాశ మేషహి స్వ ప్రకాశోఽసంగోఽన్యన్న వీక్షత ఆత్మాతో నాన్యథా ప్రాప్తి రాత్మ మాత్రం హ్యేత దుత్కృష్ట మేష ఏవోగ్ర ఏషహ్యేవో త్కృష్ట ఏషఏవ వీర ఏష హ్యేవోత్కృష్ట ఏషఏవ మహానేష హ్యేవోత్కృష్ట ఏషఏవ విష్ణురేష హ్యేవోత్కృష్ట ఏషఏవ జ్వలన్నేష హ్యేవో త్కృష్టఏష ఏవ సర్వతోముఖ ఏష హ్యేవోత్కృష్ట ఏషఏవ నృసిహ్మ ఏషహ్యేవోత్కృష్ట ఏష ఏవ భీషణ ఏష హ్యేవోత్కృష్ట ఏష ఏవ భద్ర

ఏషహ్యేవోత్కృష్ట ఏషఏవ మృత్యు మృత్యు రేష హ్యేవోత్కృష్ట ఏషఏవ నమామ్యేష హ్యేవోత్కృష్ట ఏషఏవాహ మేష హ్యేవోత్కృష్ట స్తస్మాదాత్మాన మేవైనం జానీయా దాత్మైవ నృసింహో దేవో బ్రహ్మ భవతి [౩]

తా :- ఎవడిట్లు తెలియునో వాడు అకాముడు, నిష్కాముడు, ఆప్తకాముడు, ఆత్మకాముడునగును. వాని ప్రాణములు పైకి పోవు. ఇచ్చటనే లీనమగును. బ్రహ్మగానై పోయి బ్రహ్మను పొందును; ఇక, ఈ ఓంకారము ఉత్కృష్టతమమైన అర్థమైన ఆత్మయై నృసింహదేవునందు బ్రహ్మయందు, వర్తించును. కావున ఇతడు సత్యస్వరూపుడే కాని అన్యముకాదు. అమేయము, అనాత్మ ప్రకాశముకాదు. ఇతడు స్వప్రకాశుడు, అసంగుడు ఆత్మ మరొక దానిని చూడలేదు. కాన మరొక రీతిగా ప్రాప్తిలేదు. ఆత్మమాత్రము ఉత్కృష్టమైనది. ఇతడు ఉగ్రుడు ఉత్కృష్టుడును; (ఉత్కృష్టుడన్నది ప్రతిదానికి జేర్చవలెను.) ఇతడే వీరుడు, మహత్తు, విష్ణువు, జ్వలన్, సర్వతోముఖుడు, నృసింహుడు, భీషణుడు, భద్రుడు, మృత్యుమృత్యువు, నమామి, అహం. కాన ఇతనిని ఆత్మగా నెరుగవలెను. ఆత్మయే నృసింహ దేవుడు, బ్రహ్మ అగును.

మం. శ్లో॥ య ఏవం వేద సోఽకామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో న తస్య ప్రాణా ఉత్క్రామంత్యత్రైవ సమవలీయంతే బ్రహ్మైవసన్ బ్రహ్మప్యేత్యథైష ఏవ మకారో మహావిభూత్యర్థ ఆత్మ న్యేవ నృసింహే దేవే బ్రహ్మణి వర్తతే తస్మా దయ మనల్పో భిన్నరూపః స్వప్రకాశో బ్రహ్మైవాప్త తమ ఉత్కృష్టతమ ఏతదేవ బ్రహ్మాపి [4]

తా :- ఎవడిట్లు తెలియునో వాడు అకాముడు; నిష్కాముడు; ఆప్తకాముడు; ఆత్మకాముడునగును. వాని ప్రాణములు పైకిపోవు. ఇక్కడనే లీనమగును. బ్రహ్మమే అయి బ్రహ్మనుపొందును. మహావిభూతి అర్థముగా కల మకారము ఆత్మయు బ్రహ్మయునైన నృసింహదేవునియందే ఉన్నది. కాని ఇతడు అనల్పుడు, భిన్నరూపుడు: స్వప్రకాశుడు; బ్రహ్మయే ఆప్తతముడు: ఉత్కృష్టతముడును ఈ బ్రహ్మయే.

మం. శ్లో॥ సర్వజ్ఞం మహామాయం మహావిభూత్యేతదేవోగ్ర మేతద్ధి మహావిభూత్యేత దేవ వీర మేతద్ధి మహావిభూత్యేతదేవ మహ దేతద్ధి మహావిభూ త్యేతదేవ విష్ణ్వేతద్ధి మహా విభూత్యే తదేవ జ్వలదేతద్ధి మహావిభూత్యేతదేవ సర్వతోముఖమేతద్ధి మహావిభూత్యేత దేవ నృసింహ మేతద్ధి మహావిభూ త్యేతదేవ భీషణ మేతద్ధి [౫]

తా :- సర్వజ్ఞము: మహామాయము, మహావిభూతికై, అదే ఉగ్రము, ఇదే మహా విభూతికై వీరము విష్ణువు, జ్వలత్, సర్వతోముఖము, నృసింహము, భీషణము—

మం. శ్లో॥ మహావిభూత్యేతదేవ భద్ర మేతద్ధి మహావిభూత్యేతదేవ మృత్యుమృత్యేతద్ధి మహా విభూత్యేతదేవ నమామ్యేతద్ధి మహావిభూత్యేతదేవాహ మేతద్ధి మహావిభూతి తస్మా దకారోకారాభ్యా మిమమాత్మాన మాప్తతమ ముత్కృష్టతమం చిన్మాత్రం సర్వ ద్రష్టారం సర్వసాక్షిణం సర్వ గ్రాసం సర్వ ప్రేమాస్పదం సచ్చిదానందమాత్ర మేక రసం పురతోఽస్మా త్సర్వస్మా త్సువిభాత మన్విష్యాప్తతమ ముత్కృష్ట తమం మహామాయం మహావిభూతిం సచ్చిదానందమాత్ర మేకరసం పరమేవ బ్రహ్మ మకారేణ జానీయా దాత్మైవ నృసింహో దేవఃపరమేవ బ్రహ్మ భవతి య ఏవం వేద సోఽకామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో న తస్య ప్రాణా ఉత్క్రామం త్యత్రైవ సమవలీయంతే బ్రహ్మైవ స న్బ్రహ్మా ప్యేతీహైవ ప్రజాపతి రువాచ ప్రజాపతి రువాచ. [6]

తా:- ఇదే మహావిభూతికై భద్రము, నమామి, అహము, కాన అకార ఉకారములతో ఈ ఆత్మను ఆప్తతముని, ఉత్కృష్టతముని, చిన్మాత్రుని, సర్వ ద్రష్టను. సర్వసాక్షిని. సర్వగ్రాసుని, సర్వప్రేమాస్పదుని, చిదానందమాత్రుని ఏకరసుని, ముందు - అంతట ప్రకాశించువానిని వెదికి, ఆప్తతముడు, ఉత్కృష్టతముడు, మహామాయుడు. మహావిభూతికలవాడు. సచ్చిదానందమాత్రుడు, ఏకరసుడునైన పరబ్రహ్మను మకారముచే నెరుగవలెను. ఆత్మయే నృసింహదేవుడు, పరబ్రహ్మ అగుచున్నాడు. ఎవడిట్లు తెలియునో, వాడు అకాముడు. నిష్కాముడు, ఆప్తకాముడు, ఆత్మకాముడు అగును. వాని ప్రాణములు పైకి ఉత్క్రమించవు. ఇక్కడనే లీనమగును. బ్రహ్మయే అగుచు, బ్రహ్మను పొందును అని ప్రజాపతి పలికెను.

## షష్ఠః ఖండః

మం. శ్లో॥ తే దేవా ఇమ మాత్మానం జ్ఞాతు మైచ్ఛంత తాన్హాసురః పాప్మా పరిజగ్రాహ త ఐక్షంత హంతైన మాసురం పాప్మానం గ్రసామ ఇత్యేతమే వోంకారాగ్రవిద్యోతం తురీయతురీయ మాత్మాన ముగ్ర మనుగ్రం వీరమవీరం మహాంత మమహాంతం విష్ణు మవిష్ణుం జ్వలంత మజ్వలంతం సర్వతోముఖ మసర్వతోముఖం నృసింహ మనృసింహం [1]

తా:- ఆ దేవతలు ఈ ఆత్మను తెలిసికొనగోరిరి. వారిని అసురుడైన పాపము పట్టుకొనెను. ఆ పాపాసురుని వారు గ్రసింతుమని, చంపుదమనిచూచిరి. ఈ ఓంకారాగ్ర విద్యోతుడు తురీయుడు. నైన ఆత్మను, ఉగ్రము అనుగ్రమును, వీరము-అవీరమును, మహత్తు - అమహత్తును, విష్ణువు - అవిష్ణువును, జ్వలత్తు - అజ్వలత్తును, సర్వతోముఖము-అసర్వతోముఖమును, నృసింహము-అనృసింహమును-

మం. శ్లో॥ భీషణ మభీషణం భద్రమభద్రం మృత్యుమృత్యు మమృత్యుమృత్యుం నమామ్య నమామ్యహ మనహం నృసింహానుష్టుభైవ బుబుధిరే తేభ్యో హాసా వాసురః పాప్మా సచ్చిదానందఘనజ్యోతి రభవ త్తస్మా దవక్వకషాయ ఇమమే వోంకారాగ్రవిద్యోతం తురీయతురీయ మాత్మానం నృసింహానుష్టుభైవ జానీయా త్తస్యాసురః పాప్మా సచ్చిదానంద ఘనజ్యోతి ర్భవతి [౭]

తా :— భీషణము-అభీషణమును, భద్రము-అభద్రమును, మృత్యు మృత్యువు అమృత్యుమృత్యువును, నమామి-అనమామియు, అహం-అనహమును, అయినవానిని నృసింహ అనుష్టుపుచేతనే తెలిసికొనిరి. ఈ పాపాసురుడు వారివలన సచ్చిదానంద ఘనజ్యోతి అయ్యెను కాన అపక్వకషాయమైన ఈ ఓంకారాగ్ర విద్యోతుడగు, తురీయ తురీయుడైన ఆత్మను నృసింహానుష్టుపుచేతనే తెలియవలెను. తెలిసినవానికి పాపాసురుడు సచ్చిదానంద ఘనజ్యోతి అగును.

మం. శ్లో॥ తే దేవా జ్యోతి రుత్తితీర్షవో ద్వితీయా ద్భయమేవ పశ్యంత ఇమమేవోం కారాగ్రవిద్యోతం తురీయ మాత్మాన మనుష్టుభాఽన్విష్య ప్రణవేనైవ తస్మిన్నవస్థితా స్తేభ్య స్తజ్జ్యోతి రస్య సర్వస్య పురత స్సువిభాత మవిభాత మద్వైత మచింత్య మలింగం సర్వ ప్రకాశ మానందఘనం శూన్య మభవ దేవం విత్స్వ ప్రకాశం పరమేవ బ్రహ్మ భవతి తే దేవాః పుత్రేషణాయాశ్చ వి త్తేషణాయాశ్చ లోకేషణాయాశ్చ ససాధనేభ్యో వ్యుత్థాయ నిరాగారా నిష్పరిగ్రహా అశిఖా అయజ్ఞోపవీతా అంధా బధిరా ముగ్ధాః క్లీబా మూకా ఉన్మత్తా ఇవ పరివర్తమానా శ్శాంతా దాంతా ఉపరతా స్తితిక్షవ స్సమాహితా ఆత్మరతయ ఆత్మక్రీడా ఆత్మమిథునా ఆత్మానందాః ప్రణవమేవ పరంబ్రహ్మాత్మ ప్రకాశం శూన్యం జానంత స్తత్రైవ పరిసమాప్తా స్తస్మా త్తద్దేవానాం వ్రత మాచరన్నోంకారే పరేబ్రహ్మణి పర్యవసితో భవేత్స ఆత్మన్యేవాత్మానం పరం బ్రహ్మ పశ్యతి తదేష శ్లోకః,శృంగేష్వశృంగం సంయోజ్య సింహం శృంగేషు యోజయేత్, శృంగాభ్యాం శృంగ మాబధ్య త్రయో దేవా ఉపాసత ఇతి. [౮]

తా :— ఆ దేవతలు జ్యోతిస్సును తరింపగోరినవారై ద్వితీయమువలన భయమునే చూచుచున్నవారై ఈ ఓంకారాగ్ర విద్యోతము, తురీయమైన ఆత్మను అనుష్టుపుచే వెదకి ప్రణవముచే దానియందు ఉండినవారైరి. వారివలన ఆ జ్యోతి ఈ సర్వమునకు ముందు బాగా ప్రకాశించినది. ప్రకాశించనిదిగూడ. అద్వైతము, అచింత్యము, అలింగము, సర్వ ప్రకాశము, ఆనందఘనము, శూన్యమునయ్యెను. ఇట్లు తెలిసినవాడు స్వప్రకాశమైన పరబ్రహ్మయే అగుచున్నాడు. ఆ దేవతలు పుత్రేషణనుండి, విత్తేషణనుండి, లోకేషణనుండి సాధనములతోకూడిన వాటినుండి లేచి (వదలి) గృహములు

తేనివారై భార్యలులేనివారై శిఖలులేనివారై యజ్ఞోపవీతములు లేనివారై అంధులై బధిరులై ముగ్ధులై క్లీబులై, మూకులై ఉన్మత్తులవలె తిరుగుచు శాంతులు దాంతులు ఉపరతులు తితిక్షువులు సమాహితులు ఆత్మరతులు ఆత్మక్రీడులు ఆత్మమిథునులు ఆత్మానందులునై ప్రణవమునే ఆత్మప్రకాశము శూన్యమైన పరబ్రహ్మగా తెలిసినవారై అక్కడనే పరిసమాప్తినందిరి కావున దేవతలయొక్క వ్రతమాచరించువాడు ఓంకారమును పరబ్రహ్మయందు పర్యవసితుడు కావలెను వాడు ఆత్మయందే ఆత్మను పరబ్రహ్మను చూచును ఈ విషయమున ఒక శ్లోకము— శృంగములందు అశృంగమును కలిపి సింహమును శృంగములందు కలుపవలెను శృంగములతో శృంగమును కట్టి ముగ్గురు దేవతలు ఉపాసించుచున్నారు

## సప్తమః ఖండః

మం శ్లో॥ దేవాహవై ప్రజాపతి మబ్రువన్ భూయఏవ నో భగవా న్విజ్ఞాపయత్వితి తథే త్యజత్వా దమరత్వా దజరత్వా దమృతత్వా దశోకత్వా దమోహత్వా దనశ నాయత్వా దపిపాసత్వా దద్వైత త్వాచ్చాకారేణే మమాత్మాన మన్వి ష్యోత్కృష్టత్వా దుత్పాదకత్వా దుష్ప్రవేష్టృత్వా దుత్థాపయితృత్వా దుద్ద్రష్టృత్వా దుత్కర్తృత్వా దుత్పథవారకత్వా దుద్గ్రాసత్వా దుద్భ్రాంతత్వా దుత్తీర్ణవికృ తత్వా చ్చోకారేణేమ మాత్మానం పరమం బ్రహ్మ నృసింహమన్విష్యాకారేణేమ మాత్మాన ముకారం పూర్వార్ధ మాకృష్య సింహీకృత్యో త్తరార్ధేన తం సింహమా కృష్య మహత్వా న్మహస్త్వా న్మానత్వా న్ముక్తత్వా న్మహాదేవత్వా న్మహేశ్వరత్వా న్మహాసత్వా న్మహాచిత్వా న్మహానందత్వా న్మహాప్రభుత్వాచ్చ మకారార్ధేనానేనాత్మనై కీకుర్యా దశరీరో నిరింద్రియో ప్రాణోత మా సచ్చిదానందమాత్ర స్స స్వరా డ్భవతి య ఏవం వేద [1]

తా దేవతలు ప్రజాపతిని హే భగవన్ మాకు ఇంకను చెప్పుమనిరి అట్లే అనెను అజుడు అమరుడు అజరుడు అమృతుడు అశోకుడు అమోహుడు అశనాయాదుఃఖములులేనివాడు అద్వైతుడు కనుక అకారముతో ఈ ఆత్మను వెదకి ఉత్కృష్టము ఉత్పాదకము దుష్ప్రవేష్టము ఉత్థాపయిత ఉద్ద్రష్ట ఉత్కర్త ఉత్పథవారకము (చెడు త్రోవను పోనివ్వనిది) ఉద్గ్రాసము ఉద్భ్రాంతము ఉత్తీర్ణవికృతము కనుక ఉకారముతో ఈ ఆత్మను పరబ్రహ్మను నృసింహునిని వెదకి అకారముతో ఈ ఆత్మను ఉకారమును పూర్వార్ధముచే సింహముగాజేసి ఉత్తరార్ధముతో ఆ సింహము నాకర్షించి మహత్తు తేజస్సు మానము ముక్తము మహాదేవుడు మహేశ్వరుడు మహాసత్త్వుడు మహాచిత్తు మహానందము మహాప్రభువు కనుక మకారార్థమైన ఈ ఆత్మతో ఏకము చేయవలెను అతడు అశరీరుడు నిరింద్రియుడు ప్రాణుడు సచ్చిదానందమాత్రుడునైన స్వరాట్టు అగుచున్నాడు ఎవరిట్లు తెలిసికొనునో.

మం. శ్లో॥ కస్త్వ మిత్యహ మితి హోవాచైవమే వేదం సర్వం తస్మా దహమితి సర్వాభిధానం తస్యాది రయ మకార స్సఏవ భవతి సర్వంహ్యయమాత్మా ఽయం హి సర్వాంతరో న హీదం పర్వ మహ మితిహోవా చైవ నిరాత్మక మాత్మైవేదం సర్వం తస్మా త్సర్వాత్మ కేవాకారేణ పర్వాత్మకమాత్మాన మన్విచ్ఛే ద్బ్రహ్మైవేదగ్ం సర్వం సచ్చిదానంద రూపగ్ం [2]

తా:- నీవెవరవు? "ఈ సర్వము నేను" అనెను. కాన అహమన్నది సర్వనామము. దానికి మొదలైన అకారము అతడయ్యెను. ఈ జగత్తంతయును ఆత్మస్వరూపమే. ఇతడు సర్వాంతర్యామి. ఈ అంతయు నేను కాదని పలికినచో ఆ సర్వజగత్తు నిరాత్మకమైపోవును. కాన సర్వాత్మకమైన అకారముతో సర్వాత్మకమైన ఆత్మను వెదుక వలెను, ఈ సర్వజగత్తున్ను సచ్చిదానంద రూపమైన బ్రహ్మయే.

మం. శ్లో॥ సచ్చిదానందరూప మిదగ్ం సర్వం సద్ధీదగ్ం సర్వం సత్సదితి చిద్ధీదగ్ం సర్వం కాశతే ప్రకాశతే చేతి కిం స దితీద మిదం నేత్యనుభూతి రితి కై షేతి యమిదం నే త్యవచనే నై వానుభవ న్నువా చైవ మేవ చిదానందావవ్యవచనేనై వానుభవ న్ను వాచ సర్వ మన్యదితి స పరమానందస్య బ్రహ్మణో నా మ బ్రహ్మేతి తస్యాంత్యో యం మకార స్స ఏవ భవతి [3]

తా:- ఈ జగత్తు సర్వము సచ్చిదానంద రూపము కాగా, సత్ అయినది, చిత్ అయి, ప్రకాశించుచున్నది. ఇది సత్ ఏమిది? ఇదికాదు అని అనుభూతి కల్గుచున్నదే, అన్నచో ఇదేమిది? దేనిని కాదన్నావు? మాటలేకుండకనే అనుభవించుచు పలికెను. చిదానందమున కూడ నిర్వచనముగానే పలికెను. సర్వము వేరే అని. పరమానందముతో కూడిన బ్రహ్మకు బ్రహ్మ అని పేరు. దానికి చివరిది మకారము అతడే అగును.

మం. శ్లో॥ తస్మా న్మకారేణ పరమం బ్రహ్మ న్విచ్ఛే త్కి మిద మేవ మిత్యకార ఇత్యేవాహావి చికిత్స న్న కారేణేమ మాత్మాన మన్విష్య మకారేణ బ్రహ్మణానుసందధ్యా దుకారేణా విచికిత్సన్న శరీరోఽనింద్రియో ప్రాణోతమా స్సచ్చిదానంద మాత్ర స్స స్వరా డ్భవతి య ఏవం వేద బ్రహ్మవా ఇదగ్ం సర్వ మత్తృత్వా దుగ్రత్వా ద్వీరత్వా న్మహత్వా ద్విష్ణుత్వా జ్జ్వలత్త్వా త్సర్వతో ముఖత్వా న్నృసింహత్వా ద్భీషణత్వా ద్భద్రత్వా న్మృత్యు మృత్యుత్వా న్నమామి త్వా దహం త్వా దితి సతతంహ్యేత ద్బ్రహ్మో

గ్రత్వా ద్వీరత్వా న్మహత్త్వా ద్విష్ణుత్వా జ్జ్వలత్త్వాత్సర్వతో ముఖత్వా న్నృసింహత్వా ద్భీషణత్వా ద్భద్రత్వా న్మృత్యుమృత్యుత్వా న్నమామి త్వా దహంత్వా దితి సతతం హ్యేతద్బ్రహ్మో గ్రత్వా ద్వీరత్వా న్మహత్త్వా ద్విష్ణుత్వా జ్జ్వలత్త్వాత్సర్వతోముఖత్వా న్నృసింహత్వా ద్భీషణత్వా ద్భద్రత్వా న్మృత్యుమృత్యుత్వా న్నమామి త్వా దహంత్వా దితి తస్మా దకారేణ పరమం బ్రహ్మన్విష్య మకారేణ మన ఆద్యవికారం మన ఆది సాక్షిణ మన్విచ్ఛే త్స యద్వైత త్సర్వ మపేక్షతే [4]

తా:- కాన మకారముతో పరబ్రహ్మను వెదుకవలెను. ఇదేమిటి? అనగా అకారమే అని పల్కెను. ఇక్కడ సంశయింపనివాడై అకారముతో ఈ ఆత్మను వెదకి బ్రహ్మయైన మకారముతో అనుసంధానము చేయవలెను. ఉకారముతో సంశయములేనివాడై అశరీరుడు, అనింద్రియుడు, ప్రాణముకలవాడు, సచ్చిదానందమాత్రుడు అగు స్వరాట్టు అగును. ఎవడిట్లు తెలిసికొనునో? ఈ సర్వజగత్తు బ్రహ్మయే. భక్షించువాడు, ఉగ్రుడు, వీరుడు, మహత్తు, విష్ణువు, జ్వలత్తు, సర్వతోముఖము. నృసింహము, భీషణము, భద్రము, మత్యుమృత్యువు, నమామి, అహం కనుక అని సతతము ఈ బ్రహ్మ ఉగ్రము, వీరము, మహత్తు, విష్ణువు, జ్వలత్తు, సర్వతోముఖము, నృసింహము, భీషణము, భద్రము, మృత్యుమృత్యువు, నమామి, అహం కనుక అని. కావున అకారముతో పరబ్రహ్మను అన్వేషించి, మకారముతో మనస్సు మొదలగు వానిని రక్షించువానిని, మన ఆదులకు సాక్షిని, అన్వేషించవలెను, ఎప్పుడైతే ఈ సర్వమును అపేక్షించునో?

మం. శ్లో॥ తదేతత్సర్వ మస్మి న్ప్రవిశతి స యదా ప్రతిబుధ్యతే త దేత త్సర్వమస్మా దేవో త్తిష్ఠతి త దేతత్సర్వం నిరూహ్య ప్రత్యూహ్య సంపీడ్య సంజ్వాల్య సంభక్ష్య స్వా త్మాన మే వైషాం దదాత్యత్యు గ్రోఽతివీర్యోఽతి మహా నతివిష్ణు రతిజ్వల న్నతిసర్వతో ముఖోఽతి నృసింహోఽతి భీషణోఽతి భద్రోఽతి మృత్యుమృత్యు రతి నమా మ్యత్యహం భూత్వా స్వే మహిమ్ని సదా సమాసతే [5]

తా:- అప్పుడీ జగత్తంతయు ఇతనియందు ప్రవేశించును. ఎప్పుడు మేల్కాంచునో ఈ సర్వము అతని నుండి లేచును, ఆ యీ సర్వమును ఊహించి, తిరస్కరించి, పీడించి, జ్వలింపజేసి, భక్షించి, స్వాత్మనే వీరిక ఇచ్చును. అత్యుగ్రుడు, అతివీర్యుడు, అతిమహత్తు, అతివిష్ణువు, అతిజ్వలన్, అతిసర్వతోముఖము, అతినృసింహుడు, అతిభీషణుడు, అతిభద్రుడు, అతిమృత్యు మృత్యువు, అతినమామి, అత్యహము, అయి తన మహిమయందు ఎల్లపుడు ఉండును.

మం. శ్లో॥ తస్మా దేవ మకారార్థేన పరేణ బ్రహ్మణైకీకుర్యా దుకారేణా విచికిత్సన్న శరీరో నిరింద్రియో ప్రాణోతమాస్సచ్చిదానందమాత్ర స్సస్వరా డ్భవతి య ఏవం వేద, తదేష శ్లోకః- శృంగం శృంగార్థ మాకృష్య శృంగేణానేన యోజయేత్, శృంగమేనం పరే శృంగే త మనేనాపి యోజయేత్. [6]

తా:- అందుచేతనే మకారార్థమైన పరబ్రహ్మతో ఏకము చేయవలెను. ఉకారముతో సంశయింపనివాడై

అశరీరుడు. నిరింద్రియుడు, ప్రాణముకలవాడు, సచ్చిదానందమాత్రుడునై అతడు స్వరాట్టు అగును. ఎవడిట్లు తెలిసికొనునో? ఇక్కడ నొక శ్లోకము:- శృంగమును శృంగార్థమును ఆకర్షించి ఈ శృంగముతో కలుపవలెను. ఈ శృంగమును మరొక శృంగమందును, దీనితోను కలుపవలెను.

మం.శ్లో॥ అథ తురీయేణోతశ్చ ప్రోతశ్చ హ్యయ మాత్మా నృసింహోఽస్మిం త్సర్వ మయం సర్వాత్మాఽయంహి సర్వం నైవాతోఽద్వయోహ్యయ మాత్మైక ఏవావికల్పోనహి వస్తు సదయం హ్యోత ఇవ సద్ఘనోఽయం చిద్ఘన ఆనందఘన ఏవైకరసోఽవ్యవహార్యః కేనచనా ద్వితీయా ఓతశ్చ ప్రోతశ్చైవ, ఓంకార ఏవం నైవమితి పృష్ట ఓమిత్యే వాహ వాగ్వా ఓంకారో వాగే వేదం సర్వం న హ్యశబ్ద మివే హాస్తిచిన్మయో హ్యయ మోంకార శ్చిన్మయమిదం సర్వం తస్మాత్పరమేశ్వర ఏవైవ మేవ తద్భవ త్యేత దమృత మభయ మేతద్బ్రహ్మాభయం వై బ్రహ్మాభయం వై బ్రహ్మాభవతి య ఏవం వేదేతి రహస్యమను జ్ఞాతాహయమాత్మైష హ్యస్య సర్వస్య స్వాత్మాన మనుజానాతి న హీదం సర్వం స్వత ఆత్మవిన్న హ్యయమోతో నానుజ్ఞాతాఽసంగత్వాదవికారిత్వా దసత్వా దన్యస్యానుజ్ఞాతా హ్యయ మోంకార ఓమితి హ్యనుజానాతి వాగ్వా ఓంకారో వాగేవేదం సర్వ మనుజానాతి [7]

తా:- ఇక, తురీయముతో ఓతప్రోతమైన (గ్రుచ్చబడినట్లున్న) ఈ ఆత్మ నృసింహుడు. ఇతనియందు సర్వమునున్నది. ఇతడే సర్వాత్మ. ఇతడే సర్వమును. ఇతనికన్న అద్వయుడులేడు. ఈ ఆత్మ ఒక్కడే వికల్పము లేనివాడు. సత్తు అయిన ఈ వస్తువు ఓతమువలెకాదు. సద్ఘనమైన ఇతడు చిద్ఘనుడు, ఆనందఘనుడు, ఏకరసుడు, అవ్యవహార్యుడు, దేనితోనున్ను అద్వితీయుడు, ఓతప్రోతమైనవాడు. ఓంకారము ఇట్లే. ఇట్లు కావని అడుగబడి, అవునని చెప్పెను. వాక్కే ఓంకారము. ఈ సర్వజగత్తును చిన్మయము. కాన పరమేశ్వరుడే ఇట్లుండును. ఇది అమృతము అభయము, ఈ బ్రహ్మ అభయమై యున్నది. అభయమే బ్రహ్మము. ఇట్లెవడెరుగునో. అని రహస్యము. అనుజ్ఞాత అన్నాడు-ఈ ఆత్మ ఈ సర్వమునకు ఏ స్వాత్మను అనుజ్ఞ ఇచ్చుచున్నది? ఈ సర్వము స్వతహాగా. ఆత్మవిత్తు (ఆత్మ నెరిగినది) కాదు. ఇది ఓతముకాదు. అనుజ్ఞాతయుకాదు, అసంగముకాన, అవికారి కనుక, అన్యము లేదుకనుక ఈ ఓంకారమే అనుజ్ఞాత, ఓం అని అనుజ్ఞ నిచ్చుచున్నాడు. వాక్కే ఓంకారము. వాక్కే ఈ సర్వమును అనుజ్ఞ యిచ్చుచున్నది.

మం. శ్లో॥ చిన్మయో హ్యయ మోంకారశ్చి ద్ధీదగ్ం సర్వం నిరాత్మక మాత్మ సాత్కరోతి తస్మాత్పరమేశ్వర ఏవైక మేవ తద్భవత్యేత దమృత మభయ మేతద్బ్రహ్మాభయం వై బ్రహ్మాభయగ్ం హి వై బ్రహ్మ భవతి య ఏవం వేదేతి, రహస్య మనుజ్ఞైకరసోహ్యయ మాత్మా ప్రజ్ఞాన ఘన ఏవాయం [8]

తా - ఈ ఓంకారము చిన్మయము ఈ నిరాత్మకమైన సర్వమును చిత్తే ఆత్మాధీనముచేయుచున్నది కావున పరమేశ్వరుడు ఒక్కడే అగును ఇది అమృతము అభయమును ఈ బ్రహ్మ అభయము బ్రహ్మ అభయమగును ఎవడిట్లు తెలిసికొనునో ఇది రహస్యము ఈ ఆత్మ అనుజ్ఞైకరసుడు పరిజ్ఞానఘనుడు

మం. శ్లో॥ యస్మాత్సర్వస్మాత్పురత సువిభాతోఽత శ్చిద్ఘనఏవ హ్యయ మోతో నానుజ్ఞాత్రైకదాత్మ్యగ్ం హీదగ్ం సర్వం సద్వైవామజ్ఞైకరసోహ్యయ మోంకార ఓమితి హ్యేవాను జానాతి వాగ్వా ఓంకారో వాగేవ హ్యనుజానాతి చిన్మయో హ్యయమోంకార శ్చిదేవ హ్యనుజ్ఞాతా [౯]

తా - ఎందువలన సమస్త జగత్తుకన్నా ముందుగా బాగా ప్రకాశించువాడో అందువలన చిద్ఘనుడు ఇతడు ఓతడు అనుజ్ఞాతకాడు ఈ జగత్తంతయు ఏకధాత్మకమే అంతయు సత్తే ఈ ఓంకారము అనుజ్ఞైకరసము ఓం అనియే అనుజ్ఞ ఇచ్చుచున్నాడు వాక్కే ఓంకారము వాక్కే అనుజ్ఞ ఇచ్చుచున్నది ఈ ఓంకారము చిన్మయము అనుజ్ఞాత చిత్స్వరూపమే

మం శ్లో॥ తస్మాత్పరమేశ్వర ఏవైక మేవ తద్భవత్యే తదమృత మభయ మేత ద్బ్రహ్మాభయం వై బ్రహ్మాభయగ్ం హి వై బ్రహ్మ భవతి య ఏవం వేదేతి రహస్య మవికల్పో హ్యయ మాత్మాఽద్వితీయత్వా దవికల్పో హ్యయ మోంకారోఽద్వితీయత్వా దేవ చిన్మయో హ్యయ మోంకార శ్చిన్మయ మిదగ్ం సర్వం తస్మాత్పరమేశ్వర ఏవైకమేవ తద్భవత్యవికల్పోఽపి నాత్ర కాచన భిదాఽస్తి నైవ తత్ర కాచన భిదాఽస్త్యత్రహి భిదా మివ మన్యమాన శ్శతధా సహస్రధా భిన్నో మృత్యో స్స మృత్యు మాప్నోతి త దేత దద్వయం స్వప్రకాశం మహానందమాత్మైవైత దమృత మభయ మేత ద్బ్రహ్మాభయంవై బ్రహ్మాభయంహి వై బ్రహ్మ భవతి య ఏవం వేదే తి రహస్యమ్ [10]

తా - కాన పరమేశ్వరుడే ఒక్కడు జగత్తగుచున్నాడు ఇది అమృతము అభయము ఈ బ్రహ్మ అభయము అభయమే బ్రహ్మఅగును ఈ రహస్యము నెవడు తెలుసుకొనునో? ఈ ఆత్మ అవికల్పము అద్వితీయము కనుక ఈ ఓంకారము అవికల్పము అద్వితీయము కనుక ఈ ఓంకారము చిన్మయము ఈ సర్వజగత్తున్ను చిన్మయమే కాన పరమేశ్వరుడొక్కడే అది అగును అవికల్పుడైనను ఇక్కడ భేదమేమియులేదు అక్కడను భేదములేదు ఇక్కడ భేదమున్నదనుకొన్నచో పందవిధముగా వెయ్యి విధముగా భిన్నుడై (పగిలిపోయి) వాడు మృత్యువు నందును ఆ యీ అద్వయము స్వప్రకాశము మహానందమునైన ఆత్మయే అమృతము అభయమును బ్రహ్మ అభయము అభయమే బ్రహ్మ అగును ఈ రహస్యము నెవడెరుగునో?

# నవమః ఖండః

మం శ్లో॥ దేవాహవై ప్రజాపతి మబ్రువ న్నిమ మేవ నోభగవ న్నోంకార మాత్మాన ముపది శేతి తథేత్యుప ద్రష్టానుమంతైష ఆత్మా నృసింహ శ్చిద్రూప ఏవావికారో హ్యుపలబ్ధ స్సర్వస్య సర్వత్ర స హ్యస్తి ద్వైత సిద్ధి రాత్మైవ సిద్ధో ద్వితీయో మాయయా హ్యన్యదివ సవా ఏష ఆత్మా పర ఏ షైవ సర్వం తదాహి ప్రజ్ఞైవై షాఽవిద్యా జగత్సర్వ మాత్మా [1]

తా - దేవతలు ప్రజాపతినడిగిరి - హే భగవన్ మాకు ఓంకారమను ఆత్మను ఉపదేశింపు మని అట్లే అనెను. ఉపద్రష్ట అనుమంత ఈ ఆత్మ నృసింహుడు చిద్రూపుడు అవికారుడు అంతటను కన్పడువాడు (ఉపలబ్ధుడు) ఎక్కడను ద్వైతసిద్ధిలేదు (రెండవవాడులేడు) ఆత్మయే ఉన్నది మాయ రెండవదిగా ఉన్నది అందుచే మరొకడువలె ఉండును ఈ పరమాత్మయే యీ సర్వమును అప్పుడే ఈ ప్రజ్ఞ (జ్ఞానము) అవిద్యాస్వరూపమే జగత్తు సర్వమును ఇదియు ఆత్మయే

మం శ్లో॥ పరమాత్మైవ స్వప్రకాశోఽప్యవిషయజ్ఞానత్వా జ్ఞాన న్నైవ హ్యన్యత్రాన్యం నవిజా నాత్యనుభూతేర్మాయా చ తమోరూపానుభూతి స్తదేత జ్జడం మోహాత్మక మనంత మిదం రూపమ స్యాస్య వ్యంజికా నిత్యనివృత్తాఽపిమూఢై రాత్మైవ ద్రష్టాస్య సత్వమ సత్వం దర్శయతి [2]

తా - పరమాత్మయొక్కడే స్వప్రకాశుడు జ్ఞానవిషయముకాదు అంతయు తెలిసియే మరొకచోట మరొకరిని తెలిసికొనడు అనుభూతి అట్లున్నది మాయయున్నదే అది తమోరూపానుభూతి అదే ఈ జడము మోహాత్మకము అనంతమునైనది ఈ రూపము ఈ ఆత్మకు వ్యంజకము (ఉన్నట్లు తెలుపునది) నిత్యనివృత్తయయ్యు విద్వాంసులచే ఆత్మయే ద్రష్టయై సత్వమును అసత్వమును చూపును

మం శ్లో॥ సిద్ధత్వాసిద్ధత్వాభ్యాం స్వతంత్రాస్వతంత్రత్వేన సైషా వటబీజసామాన్యవదనేక వట శక్తి రేకైవత ద్యథా వటబీజ సామాన్య మేక మనేకాంత్స్వా వ్యతిరిక్తాన్వటాం త్సబీజా నుత్పాద్య తత్ర తత్రపూర్ణం సత్తిష్ఠత్యేవ మేవైషా మాయాస్వావ్యతిరిక్తాని పూర్ణాని క్షేత్రాది దర్శయిత్వా జీవేశావభాసేన కరోతి మాయా చా విద్యాచ స్వయ మేవ భవతి సైషా చిత్రా సుదృఢా బహ్వంకురా స్వయం గుణభిన్నాంకురేష్వపి గుణభిన్నా సర్వత్ర

బ్రహ్మ విష్ణు శివ రూపిణీ చైతన్య దీప్తా తస్మా దాత్మన ఏవ త్రైవిధ్యం సర్వత్ర యో నిత్యమభిమంతా జీవో నియంతేశ్వర స్సర్వాహం మానీ హిరణ్యగర్భ స్త్రీరూప ఈశ్వర వద్వ్యక్తచైతన్యస్సర్వగో హ్యేష ఈశ్వరః క్రియాజ్ఞానాత్మా సర్వం సర్వమయం సర్వే జీవా స్సర్వమయా స్సర్వావస్థాసు తథా వ్యల్పా స్సవా ఏష భూతానీంద్రియాణి విరాజం దేవతాః కోశాంశ్చ సృష్ట్వా ప్రవిశ్యామూఢో మూఢ ఇవ వ్యవహర న్నాస్తే మాయయైవ తస్మా దద్వయ ఏవాయ మాత్మా తన్మాత్రోనిత్యః శుద్ధో బుద్ధ స్సత్యో ముక్తో నిరంజనో విభు రద్వయానందః పరః [౩]

తా. సిద్ధత్వాసిద్ధత్వములచేతను స్వతంత్రా స్వతంత్రత్వముచేతను ఆ ఈ మాయ వటబీజ సామాన్యమందు అనేక వటశక్తియున్నట్లు-అట్లగా ఒక్క మర్రిగింజ(విత్తు) తనకన్న వేరుకాని (సజాతీయమైన) అనేక వటవృక్షలను బీజము లతోసహా పుట్టించి అచ్చట పూర్ణమైయుండునట్లు ఈ మాయ తనకన్న వేరుకాని పూర్ణమైన క్షేత్రములను చూపి జీవేశావభాసచే చేయుచున్నది మాయయే అవిద్య స్వయముగా అగుచున్నది ఈ మాయ చిత్రమైనది సుదృఢమైనది అనేక అంకురములు కలది స్వయముగా గుణములచే భిన్నమైన అంకురములందును గుణభిన్నయైనది సర్వత్ర బ్రహ్మ విష్ణు శివరూపములుకలది చైతన్యముచే ప్రకాశించునది కావుననే ఆత్మకే త్రైవిధ్యము వచ్చిపడినది అన్నిటను కారణ మగుటయుకల్గినది అభిమంత (అభిమానముకలవాడు) జీవుడు ఈశ్వరుడు నియంత సర్వమందు అహం అను అభి మానము కలవాడు హిరణ్యగర్భుడు స్త్రీరూపుడు ఈశ్వరునివలె వ్యక్త చైతన్యముకలవాడు సర్వమందున్నవాడు ఈ ఈశ్వరుడు క్రియాత్మ జ్ఞానాత్మయు సర్వము సర్వమయుడు జీవులందరు సర్వమయులు అన్ని అవస్థలందును అయినప్పటికి అల్పులె ఈ ఈశ్వరుడు ఈ భూతములను ఇంద్రియములను విరాట్టును దేవతలను కోశములను సృష్టించి వానిలో ప్రవేశించి మూఢుడుకాకపోయినను మూఢునివలె మాయచేతనే వ్యవహరించుచున్నాడు కాన ఈ ఆత్మ అద్వయము తన్మాత్రుడు నిత్యుడు శుద్ధుడు బుద్ధుడు (జ్ఞానముకలవాడు) సత్యుడు ముక్తుడు నిరంజనుడు విభువు అద్వయానందుడును పరుడును

మం శ్లో॥ ప్రత్యగేకరసః ప్రమాణై రేతై రవగతస్సత్తామాత్రం హిదగ్ం సర్వం సదేవ పురస్తాత్సిద్ధం హి బ్రహ్మ నహ్యత్ర కించ నానుభూయతే నావిద్యాను భవాత్మని స్వప్రకాశే సర్వసాక్షి ణ్యవిక్రియేఽద్వయే పశ్యతేహాపి సన్మాత్ర మసదన్య త్సత్యం హిత్థం పురస్తాద యోని స్వాత్మస్థమానందం చిద్ఘనం సిద్ధం హ్యసిద్ధం తద్విష్ణురీశానో బ్రహ్మాన్యదపి సర్వం [4]

తా. ప్రత్యగేకరసుడు ఈ ప్రమాణములచే తెలియబడువాడు సత్తామాత్రమైన ఈ సర్వమును సత్తే మొందుగానే సిద్ధుడైయున్నవాడు బ్రహ్మ ఇక్కడ ఏమియును అనుభవింపబడదు విద్యానుభవాత్మయు స్వప్రకాశుడును సర్వసాక్షియు అవిక్రియుడు అద్వయుడు నగు బ్రహ్మ విషయమై చూడుడు ఇక్కడకూడ అసత్తుకానిది సత్తుగా

సున్నది. ఇది ముందుగా అయోని, (కారణములేనిది) స్వాత్మయందే ఉన్నది. ఆనందము కలది. చిద్ఘనము, సిద్ధము, అసిద్ధమును, అదే విష్ణువు, ఈశ్వరుడు, బ్రహ్మయు, తక్కిన సర్వమునతడే.

మం. శ్లో॥ సర్వగతం సర్వ మతఏవ శుద్ధోఽబాధ్యస్వరూపో బుద్ధి స్సుఖస్వరూప ఆత్మాన హ్యేతం నిరాత్మక మపి నాత్మా పురతో హి సిద్ధో నహీదగ్ం సర్వం కదాచి దాత్మాహి స్వమహి మస్థో నిరపేక్ష ఏకఏవ సాక్షీ స్వప్రకాశః కిం తన్ని త్య మాత్మాత్ర హ్యేవ నవిచికిత్స మేతద్ధీదగ్ం సర్వం సాధయతి [5]

తా:- సర్వగతుడు, సర్వస్వరూపుడును. అందువలననే శుద్ధుడు, అబాధ్య స్వరూపుడు, బుద్ధి, సుఖ స్వరూపుడు, ఈ ఆత్మను నిరాత్మకమైనను ఆత్మ ముందుగా సిద్ధుడగును. ఇదంతయునుకాదు. ఒకప్పుడు ఆత్మ స్వమహిమతో నున్నవాడై. నిరపేక్షుడై. ఒక్కడే ఉండి, సాక్షిభూతుడై, స్వప్రకాశుడై యున్నాడు. నిత్య మైనదేది? ఆత్మ. ఈ విషయమున సందేహమేలేదు. ఇదే ఈ సర్వమును సాధించును.

మం. శ్లో॥ ద్రష్టా ద్రష్టు స్సాక్ష్యవిక్రియస్సిద్ధో నిరవద్యో బాహ్యాభ్యంతరవీక్షణాత్సు విస్ఫుట స్తమనః పరస్తాద్భూత్యైష దృష్టోవేత్యదృష్టోఽవ్యవహార్యోఽవ్యల్పో నాల్ప స్సాక్ష్యవిశేషోఽనన్యోఽసుఖదుఃఖోఽద్వయః పరమాత్మా సర్వజ్ఞోఽనంతోఽభిన్నోఽ ద్వయ స్సర్వదా సంవిత్తి ర్మాయయా నాసంవిత్తిః స్వప్రకాశే యూయ మేవ దృష్టాః కి మద్వయేన ద్వితీయమేవ న యూయ మేవం బ్రూహ్యేవ భగవ న్నితి దేవా ఊచు ర్యూయమేవ దృశ్యతే చేన్నాత్మజ్ఞాఽసంగో హ్యయ మాత్మాఽతో యూయమేవ స్వప్రకాశా ఇదం హి సత్సంవిన్మయత్వా ద్యూయమేవ నేతి హోచుర్వ్యంతా సంగావ యమితి హోచుః కథం పశ్యతీతి హోవాచ న వయం విద్మ ఇతి హోచు స్తతో యూయ మేవ స్వప్రకాశా ఇతి హోవాచ నచ సత్సంవిన్మయా ఏతా హి పురస్తాత్సువిభాత మవ్య వహార్య మేవాద్వయం జ్ఞాతో నైష విజ్ఞాతో విదితా విదితా త్పర ఇతి హోచు స్స హోవాచ [6]

తా:- ద్రష్టలో ద్రష్ట ఇతడే. (చూచుచున్నవానిలో చూచుచున్నవాడితడే) సాక్షిభూతుడు, అవిక్రియుడు, సిద్ధుడు, నిరవద్యుడు, (దోషములు లేనివాడు) బాహ్యముగాను, అభ్యంతరముగాను చూచుటచే బాగా స్పష్టమైనవాడు, తమస్సునకు దూరమైనవాడు, చెప్పుడు-ఇతడు దృష్టుడా (కనపడునో.) అదృష్టుడు, అవ్యవహార్యుడు, అల్పుడైనను అల్పుడుకానివాడు, సాక్షి, అవిశేషుడు, అనన్యుడు, అసుఖదుఃఖుడు. అద్వయుడు, పరమాత్మ, సర్వజ్ఞుడు, అనంతుడు, అభిన్నుడు, అద్వయుడు, ఎల్లప్పుడును జ్ఞానముకలవాడు, మాయాసంపర్కమున జ్ఞానములేనివాడు, స్వప్రకాశమున

మీరందరు కనబడినారు. దేవతలన్నారు. "అద్వయముచే ద్వితీయమేలేదా. హేభగవన్! మీరే చెప్పుడు" అని. చూడబడినచో ఆత్మజ్ఞాన సంగమై ఈ ఆత్మయేలేదు. మీరు స్వప్రకాశులుకదా. సంవిస్మయమగుటచే జగత్తంతయుసత్తే. మీరే కాదనుచున్నారు. మేము అసంగులమనుచున్నారు. ఎట్లు చూచుచున్నారనెను. మాకు తెలియదని పల్కిరి. అంతట మీరే స్వప్రకాశులనెను. ఆశ్చర్యపడకుడు. మీరిద్దరును ముందుగా బాగా ప్రకాశించువారు. అవ్యవహారమే అద్వయము. ఈ ఆత్మ తెలియబడెనా? లేదా? అన్నచో విదితము, అవిదితముకన్న పరమైనది అన్నారు దేవతలు. ప్రజాపతి అన్నాడు.

మం.శ్లో॥తద్వా ఏతద్బ్రహ్మాఽద్వయం బ్రహ్మత్వాన్నిత్యం శుద్ధం ముక్తం సత్యం సూక్ష్మం పరిపూర్ణ మద్వయం సదానందచిన్మాత్రమాత్మైవావ్యవహార్యం కేనచిత్తదేవ తదాత్మాన మోమి త్యపశ్యంత స్తదేత త్సత్యమాత్మా బ్రహ్మైవ బ్రహ్మాత్మైవాత్ర హ్యేవ నవిచికిత్స్య మిత్యోమితి సత్యం తదేత త్పండితా ఏవ పశ్యంత్యేత ద్ధ్యశబ్ద మస్పర్శమరూప మరస మగంధ మవక్తవ్య మనాదాతవ్య మగంతవ్య మవిసర్జయితవ్య మనానందయితవ్య మమంతవ్య మబోద్ధవ్య మనహంకర్తయితవ్య మచేతయితవ్య మప్రాణయితవ్య మన పానయితవ్య మవ్యానయితవ్య మనుదానయితవ్య మసమానయితవ్య మనింద్రియ మవిషయ మకరణ మలక్షణ మసంగ మగుణ మవిక్రియ మవ్యపదేశ్య మసత్వ మరజస్క మతమస్కమమాయ మభయ మప్యౌపనిషద మేవ సువిభాతం. [7]

తా:- ఆ ఈ బ్రహ్మ అద్వయము, బ్రహ్మకనుక నిత్యము, శుద్ధము, ముక్తము, సత్యము, సూక్ష్మము, పరిపూర్ణము, అద్వయము, సదానంద చిన్మాత్రము, ఆత్మయే, ఎవనిచేతను వ్యవహార్యముకాదు. దానినే అప్పుడు ఆత్మను ఓంకారముగా చూచిరి. ఆత్మ సత్యము, బ్రహ్మయే బ్రహ్మాత్మ. ఈ విషయమున సంశయింపవలసినదిలేదు. అట్లే అని సత్యమైన దానిని పండితులే చూచిరి. ఇది అశబ్దము, అస్పర్శము, అరూపము, అరసము, అగంధము, అవక్తవ్యము, అనాదాతవ్యము, అగంతవ్యము, అవిసర్జయితవ్యము, అనానందయితవ్యము. అమంతవ్యము, అబోద్ధవ్యము అనహంకర్తయితవ్యము, అచేతయితవ్యము, అప్రాణయితవ్యము. అనపానయితవ్యము, అవ్యానయితవ్యము, అనుదానయితవ్యము, అసమానయితవ్యము, అనింద్రియము, అవిషయము, అకరణము, అలక్షణము, అసంగము, అగుణము అవిక్రియము, అవ్యపదేశ్యము, అసత్వము, అరజస్కము, అతమనస్కము, అమాయము, అభయమునైనను ఔపనిషదము (ఉపనిషత్తుచేతెలియదగినది) ప్రకాశించుచుండెను.

మం.శ్లో॥ సకృద్విభాతం పురతోఽస్మాత్సర్వస్మాత్సువిభాత మద్వయం పశ్యతహంసన్సోఽహ మితి స హోవాచ కి మేష దృష్టోఽదృష్టోవేతి దృష్టో విదితాఽవిదితా త్పర ఇతి హోచుః

క్వైషా కథ మితి హోచుః కింతేన నకించ నేతి హోచు ర్మాయ మేవాశ్చర్య రూపా ఇతి హోవాచ నచే త్యాహోమి త్యనుజానీధ్వం బ్రూతైనమితి జ్ఞాతోఽజ్ఞాతశ్చేతి హోచుర్నచైన మితి హోచురితి బ్రూతై వైన మాత్మసిద్ధమితి హోవాచ పశ్యామ ఏవ భగవో నచ వయం పశ్యామో నైవ వయం వక్తుం శక్నుమో నమస్తేఽస్తు భగవ న్ప్రసీదేతి హోచు ర్న భేత వ్యం పృచ్ఛతేతి హోవాచ క్వై షానుజ్ఞే త్యేష ఏవాత్మేతి హోవాచ తే హోచు ర్నమస్తుభ్యం వయంత ఇతి హ ప్రజాపతి ర్దేవాననుశశాసానుశశాసేతి తదేష శ్లోకః. ఓత మోతేన జానీయా దనుజ్ఞాతార మాంతరం, అనుజ్ఞా మద్వయం లబ్ధ్వా ఉపద్రష్టార మావ్ర జేదితి [8]

(నృసింహోత్తరతాపి న్యుపనిష త్సమాప్తా.)

తా:- ఒక్కసారిగా ప్రకాశించునది ముందుగా దీనినంటటినుండి. ప్రకాశించు నీ అద్వయమును చూడుడు. 'హంసయే ఆ నేను,' అని తెలిసికొనుడు. ఆ ప్రజాపతి అన్నాడు. ఇతడు కనబడెనా? లేదా? అని. విదితావిదితములకన్న పరుడై చూడబడినాడు అనిరి. ఆ మాయ ఎక్కడ? ఎట్లుండును? అనిరి? దానితో ప్రయోజనమున్నదా? లేదా అనిరి. మీరే ఆశ్చర్యరూపులు అనెను. కాదనిరి. (ఓం) అవుననండి. ఇతనిని గురించి చెప్పుడనిరి. ఆత్మసిద్ధమే అనెను. హేభగవన్ "మేము చూచుచున్నాము కాని చూచుటలేదు. చెప్పుటకు మాకు శక్తిలేదు. హేభగవన్! ప్రసన్నుడవగుము. నమస్తే" అనిరి. "భయపడకుడు ప్రశ్నింపుడు" అనెను. 'అనుజ్ఞ ఏమిటి?' అనగా ఇతడే ఆత్మ అనెను. ఆ దేవతలనిరి. నీకు నమస్కారము అనిరి. ఈ రీతిగా ప్రజాపతి దేవతలను శాసించెను. ఈ విషయమున ఒక్క శ్లోకము:- 'ఓతమును ఓతము చేతనే తెలియవలెను. అంతరమైన (లోపలనున్న) అనుజ్ఞాతను తెలియవలెను. అనుజ్ఞను, అద్వయమునుపొంది ఉపద్రష్టను పొందవలెను' అని. (నృసింహోత్తరతాపి న్యుపనిషత్తు సమాప్తము)

(అథర్వణ వేదశాంతి పాఠము పేజీ 529 చూడుము)

(ఈ నృసింహోత్తరతాపిన్యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A. Ph. d; గారు)

# కాలాగ్ని రుద్రోపనిషత్ - 28

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ 528చూడుము)

శ్లో॥ బ్రహ్మజ్ఞానోపాయతయా యద్విభూతిః ప్రకీర్తితమ్।
త మహం కాలాగ్ని రుద్రం భజతాం స్వాత్మదం భజే॥

తా - బ్రహ్మ జ్ఞానమునకుపాయముగా ఏ విభూతి చెప్పబడినదో తనను సేవించువారికి స్వాత్మనిచ్చు ఆ కాలాగ్ని రుద్రుని నేను సేవింతును

మం శ్లో॥ ఓం అథ కాలాగ్నిరుద్రోపనిషద స్సంవర్తకోగ్నిరృషి, రనుష్టుప్ ఛందః శ్రీకాలాగ్ని రుద్రో దేవతా, శ్రీ కాలాగ్నిరుద్రప్రీత్యర్థే భస్మ త్రిపుంద్ర ధారణే వినియోగః,ఓం అథ కాలాగ్ని రుద్రం భగవంతం సనత్కుమారః ప్రపచ్ఛ, [1]

తా - ఈ కాలాగ్ని రుద్రోపనిషత్తునకు సంవర్తకాగ్ని ఋషి అనుష్టుప్ ఛందస్సు ఆ కాలాగ్ని రుద్రుడు దేవత ఆ కాలాగ్ని రుద్రప్రీతి నిమిత్తమైన భస్మతో త్రిపుండ్రధారణమందు వినియోగము సనత్కుమారుడు భగవంతుడైన కాలాగ్ని రుద్రుని ప్రశ్నించెను

మం.శ్లో॥ అధీహి భగవన్ త్రిపుంద్రవిధిం స తత్వం కిం ద్రవ్యం కియత్ స్థానం కతి ప్రమాణం కా రేఖాః కే మంత్రాః కా శక్తిః కిం దైవతం కః కర్తా కిం ఫల మితిచ తగ్ం హోవాచ భగవా న్కాలాగ్ని రుద్రః, యద్ద్రవ్యం త దాగ్నేయం భస్మ, సద్యోజాతాది పంచబ్రహ్మ మంత్రైః పరిగృహ్య, అగ్ని రితి భస్మ వాయురితి భస్మ వ్యోమేతి భస్మ జల మితి భస్మ స్థల మితి భస్మ ఇత్యనేనాభిమంత్ర్య, మానస్తోక ఇతి సముద్ధృత్య, 'మానో మహాంత' మితి జలేన సంసృజ్య, త్రియాయుషమితి శిరో లలాట వక్షః స్కంధేషు త్రియాయుషై స్త్ర్యంబకై స్త్రిశక్తిభి స్తిర్యక్తిస్రో రేఖాః ప్రకుర్వీత, వ్రత మేత చ్ఛాంభవం సర్వేషు వేదేషు వేదవాదిభి రుక్తం భవతి తస్మా త్తత్సమాచరేన్ముముక్షు ర్న పునర్భవాయ [2]

తా - హే భగవన్ ఏ తత్వముతోకూడిన త్రిపుండ్రధారణ విధిని చెప్పుడు దానికి ద్రవ్యమేది? స్థానమేది? ప్రమాణమేది? రేఖలెవ్వి? మంత్రములేవి? దైవతమేది? కర్తయెవడు? ఫలమేమిటి? అని భగవంతుడైన కాలాగ్ని రుద్రుడు అతనిని గురించి పల్కెను ఆ ఆగ్నేయమైన భస్మ అగ్ని మూలమున అయిన విభూది) సద్యోజాతం ప్రపద్యామి సద్యో జాతాయవై నమోనమ భవే భవే నాతి భవే భవస్వమాం భవోద్భవాయనమ (1 వామ దేవాయ నమో జ్యేష్ఠాయనమ శ్రేష్ఠాయ నమో రుద్రాయ నమః కాలాయ నమ కలవికరణాయ నమో బలవికరణాయ నమో బలాయనమో బలప్రమథనాయ నమస్సర్వభూతదమనాయ నమో మనోన్మనాయ నమః (2 అఘోరేభ్యో థ ఘోరేభ్యో ఘోర ఘోరతరేభ్య సర్వేభ్యస్సర్వశర్వేభ్యో నమస్తే అస్తురుద్రరూపేభ్యః (3) తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్ర ప్రచోదయాత్ (4) ఈశానస్సర్వవిద్యా నాం ఈశ్వరస్సర్వభూతానాం బ్రహ్మాధిపతిః బ్రహ్మణోధిపతి బ్రహ్మా శివోమే అస్తుసదాశివోం 5) - ఈ మంత్రములతో విభూతిని పరిగ్రహించవలెను అగ్ని రితిభస్మ వాయురితిభస్మ వ్యోమేతి భస్మ జలమితి భస్మ స్థలమితి భస్మ అని అభిమంత్రించవలెను మానస్తోకేతనయేమాన ఆయుషి మానోగోషుమానో అశ్వేషురీరిష వీరాన్మానోరుద్ర భామితోఽవధీ హవిష్మంతో నమసావిధేమతే అని చేతులతో రాసికొని మానోమహాంతముతమానో అర్భకంమాన ఉక్షన్తముతమాన ఉక్షితం మానోఽవధీ పితరం మోత

మాతరం ప్రియామానస్తను వోరుద్రరీరిషః" అని వీనితో తడిపి. "త్రియాయుషం జమదగ్నేః కశ్యపస్య త్రియాయుషం యద్దేవానాం త్రియాయుషం తన్మే అస్తు త్రియాయుషం" అని శిరస్సు, మొగము, రొమ్ము, భుజశిరస్సులందు త్రియాయుషములతో, త్ర్యంబకములతో, త్రిశక్తులతో అడ్డముగా మూడు రేఖలుగా రాయవలెను. ఈ శాంభవమైన వ్రతము అన్ని వేదములందు వేదవాదులచే చెప్పబడియున్నది. కాన మోక్షముగోరువాడు దాని నాచరింపవలెను. మరల జన్మయుండదు

మం.శ్లో॥ అథ సనత్కుమారః ప్రపచ్ఛ ప్రమాణమస్య త్రిపుండ్రధారణస్య, త్రిధా రేఖా భవంత్యా లలాటా దాచక్షుషో రామూర్ధ్నో భ్రువోర్మధ్యతశ్చ, యాస్య ప్రథమా రేఖా సా గార్హపత్యశ్చాకారో రజో భూర్లోక ఆత్మా క్రియాశక్తి ర్ఋగ్వేదః ప్రాతస్సవనం మహేశ్వరో దేవతేతి [3]

తా:- తర్వాత సనత్కుమారుడడిగెను - త్రిపుండ్రధారణమునకు ప్రమాణమేది? అనగా అడ్డముగా ఎంత వరకు పెట్టవలెను? అని. సమాధానము చెప్పినాడు-మూడు రేఖలుండును. మొగమున్నంతవరకుగాని, కన్నుల చివర వరకుగాని, తలవరకుగాని కనుబొమ్మలమధ్యనేగాని పెట్టుకోవచ్చును వీనిలో మొదటి రేఖ గార్హపత్యము, అకారము, బ్రహ్మ, భూలోకము, ఆత్మ, క్రియాశక్తి, ఋగ్వేదము, ప్రాతస్సవనము, మహేశ్వరుడు దేవత

మం.శ్లో॥ యాస్య ద్వితీయా రేఖా సాదక్షిణాగ్ని రుకార స్సత్వ మంతరిక్ష మంతరా త్మేచ్ఛా శక్తి ర్యజుర్వేదో మాధ్యందినగ్ం సవనగ్ం సదాశివో దేవతేతి, యాస్య తృతీయా రేఖా సాఽహవనీయో మకార స్తమో ద్యౌర్లోకః పరమాత్మా [4]

తా:- రెండవ రేఖ దక్షిణాగ్ని, ఉకారము, సత్వగుణము, అంతరిక్షము, అంతరాత్మ, ఇచ్ఛాశక్తి, యజుర్వేదము, మాధ్యందిన సవనము, సదాశివుడు దేవత. తృతీయరేఖ అహవనీయము, మకారము, తమోగుణము, ద్యులోకము, పరమాత్మ.

మం.శ్లో॥ జ్ఞానశక్తి స్సామవేద స్తృతీయసవనం మహాదేవో దేవతేతి, ఏవం త్రిపుండ్ర విధిం భస్మనా కరోతి యో విద్వాన్ బ్రహ్మచారీ గృహీ వానప్రస్థో యతిర్వా స మహాపాతకో వపాత కేభ్యః పూతో భవతి, స సర్వేషుతీర్థేషు స్నాతో భవతి స సర్వాన్వేదా నధీతో భవతి, స సర్వాన్ దేవాన్ జ్ఞాతోభవతి, స సతతం సకలరుద్రమంత్రజాపీ భవతి, స సకలభోగాన్ భుంక్తే దేహం త్యక్త్వా శివసాయుజ్యమేతి న స పునరావర్తతే నసపునరావర్తత ఇత్యాహ- భగవాన్కాలాగ్ని రుద్రః, యస్త్వేత ద్వాధీతే సోఽప్యేవమేవ భవతీ త్యోగ్ం సత్య మిత్యుపనిషత్. [5]

(కాలాగ్ని రుద్రోపనిష త్సమాప్తా)

తా:- జ్ఞానశక్తి, సామవేదము, తృతీయ సవనము, మహాదేవుడు దేవత. ఎవరైనా విద్వాంసుడైన బ్రహ్మచారికాని, గృహస్థుకాని, వానప్రస్థుకాని, యతికాని ఈ రీతిగా త్రిపుండ్ర విధిని భస్మతో చేసినచో, అతడు మహాపాతకములనుండి ఉపపాతకములనుండి ముక్తుడై పవిత్రుడగును. అతడన్ని తీర్థములందు స్నానముచేసినట్లే. అతడన్ని వేదములనధ్యయనము చేసినట్లే. అతడందరు దేవతలను తెలిసినవాడగును. అతడెల్లప్పుడును సకల రుద్రమంత్రములను జపించువాడగును. అతడన్ని భోగములననుభవించును. దేహమును విడిచిన తరువాత శివసాయుజ్యమునందును. అతడిక జన్మకై తిరిగి రానేరాడు. అని భగవంతుడైన కాలాగ్నిరుద్రుడు చెప్పియున్నాడు. ఎవడు దీని నధ్యయనము చేయునో వాడును అట్లే అగును. ఓం సత్యం అని ఉపనిషత్తు సంపూర్ణము. (కృష్ణయజుర్వేద శాంతిపాఠము 628 పేజీచూడుము)

(ఈ కాలాగ్నిరుద్రోపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు శ్రీ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M.A., Phd; గారు)

# మైత్రేయోపనిషత్ - 29

(మైత్రేయ్యుపనిషత్ అని గూడ ప్రసిద్ధి)

(సామవేదాంతర్గతము) సామవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 528 చూడుము)

మం.శ్లో॥ఓమ్.బృహద్రథో వై నామ రాజా, రాజ్యే జ్యేష్ఠం పుత్రం నిధావయిత్వేద మశాశ్వతం మన్యమానః, శరీరం వైరాగ్యము పేతోஉరణ్యం నిర్జగామ। స తత్రపరమం తప ఆస్థాయాదిత్య మీక్షమాణ ఊర్ధ్వ బాహుస్తిష్ఠత్యన్తే సహస్రస్య మునిరంతిక మాజగా మాగ్నిరివా ధూమకస్తేజసానిర్దహన్ని వాత్మవిద్భగవాఞ్ఛాకాయన్య ఉత్తిష్ఠోత్తిష్ఠ వరం వృణీష్వేతి రాజానమబ్రవీత్సతస్మై నమస్కృత్యోవాచ। భగవన్నాహ మాత్మవిత్త్వం తత్త్వవిచ్ఛృణుమో వయం సత్వం నో బ్రూహీత్యేతద్వృత్తం పురస్తాదశక్యం మా పృచ్ఛప్రశ్నమైక్ష్వాకాన్యాన్కామాన్వృణీష్వేతి శాకాయన్యస్య చరణావభిమృశ్యమాణో రాజేమాం గాథాం జగాద॥ [1]

తా:- బృహద్రథుడను పేరుగల చక్రవర్తి రాజ్యమును ప్రథమ పుత్రునికిచ్చి, ఈ దేహము శాశ్వతముగాదని భావించి, వైరాగ్యభావముగలవాడై తపస్సు నిమిత్తము అరణ్యమునకు పోయెను. అక్కడ సూర్యుని చూచుచు చేతులు పైకెత్తి వెయ్యి సంవత్సరములు ఘోరతపస్సు చేసెను. అపుడాత్మ తేజస్సుచే వెలుగుచు పొగలేనియగ్నిని బోలువాడును ఆత్మవేత్తయు భగవంతుడునగు శాకాయన్యుడచటికేతెంచి, లెమ్ము, లెమ్ము, వరముగోరుమని చక్రవర్తితో చెప్పెను. ఆరాజు ఆశాకాయన్యునకు నమస్కరించి ఓ భగవంతుడా! నేను తత్త్వవేత్తనుగాను, నీవు తత్త్వము దెలిసిన

వాడవు. ఈ యాత్మతత్త్వము నాకు బోధించుమనెను. రాజునుజూచి శాకాయన్యుఁడో ఇక్ష్వాకువంశ సంజాతా! ఇంకేమైన కోరికలను గోరుము, ఈ యాత్మ తత్వముమాత్రము అసాధ్యమనెను. ఆ రాజు శాకాయన్యుని చరణార విందములను పట్టుకొని ఈ విధముగా ప్రార్థించెను.

మం.శ్లో॥ అథ కిమేతై ర్వాఽన్యానాం శోషణం మహార్ణవానాం శిఖరిణాం ప్రపతనం ధ్రువస్య ప్రచలనం స్థానం వా తరూణాం నిమజ్జనం పృథివ్యాః స్థానాదపసరణం సురాణాం సోఽహమిత్యే తద్విధేఽస్మింత్సంసారే కిం కామోప భోగై ర్యైరేవాశ్రితస్యాసకృదు పావర్తనం దృశ్యత ఇత్యుద్ధర్తుమర్హ సీత్యంధోదపానస్థోభేక ఇవాహమస్మిన్సంసారే భగవంస్త్వం నో గతిరితి॥ [2]

తా:- భగవంతా! బ్రహ్మవిద్యకంటె ఇతరములగు విద్యలవలన నేమి ప్రయోజనము? సముద్రములన్నియు నెండిపోవును, కొండలు పడిపోవును, ధ్రువుడు కదలును. చెట్లు తమ స్థానములను తప్పును. భూమి మునుగును, దేవతలు తమ తావులనుండి తొలగుదురు. పారమార్థికముగ జూడ నేను తత్వరూపుడను. ఈ సంసారమపారము. దీనియందు దగుల్కొని అనవరతములచే కోరికలనుభవించుటచే ప్రయోజనమేమియున్నది? దీని నాశ్రయించిన మాటిమాటికి జన్మము గలుగుచున్నది. ఆత్మతత్త్వము దెలియగోరిన నన్ను కరుణించి తత్త్వమును బోధింపుము. కూపస్థ మండూకముపలె నేమియుండెలియని నన్నుద్ధరింపుము. ఈ సంసారమున మునిగియున్న నాకు నీవే గతి.

మం. శ్లో॥ భగవఞ్ఛరీరమిదం మైథునాదేవో ద్భూతం సంవిద్వ్యపేతం నిరయ ఏవ మూత్రద్వారేణ నిష్క్రాన్తమస్థిభిశ్చితం మాంసేనానులిప్తం చర్మణావబద్ధం విణ్మూత్ర, వాత పిత్త కఫ మజ్జా మేదో వసాభిరన్యైశ్చ మలైర్బహుభిః పరిపూర్ణ మేతాదృశే శరీరే వర్తమానస్య భగవంస్త్వం నో గతిరితి॥ [3]

తా:- భగవంతా! ఈ దేహము తల్లిదండ్రులు తిన్న అన్నమువలన పుట్టిన శుక్ల శోణితములనుండి గలిగినది. చైతన్య రహితమగు ఈ శరీరము నరకప్రాయమే. ఈ దేహము మూత్రమార్గమునుండి వెడలినది. లోపల నెముకలతో నుండి మాంసముచే కప్పబడి, యీకోత తెలియబడకుండ చర్మముచే మూయబడినది. మఱియు మలమూత్రములతోను, వాత పిత్త కఫములతోను వసామజ్జామేదో రక్తాది బహువిధ మలినములతోను నిండియున్నది. ఇట్టి యశుద్ధ దేహమే నేననియెడి యభిమానముతో నిండిన నాకు మీరేగతి. నన్ను కరుణతో కాపాడుడు.

మం.శ్లో॥ అథ భగవాఞ్ఛాకాయన్యః సుప్రీతోఽబ్రవీద్రాజానం, మహారాజ బృహద్రథేక్ష్వాకు వంశ ధ్వజ, శీర్షాత్మజ్ఞః కృతకృత్యస్త్వం, మరున్నామ్నో విశ్రుతోఽసీత్యయం ఖల్వాత్మాతే, కతమో భగవాన్వర్ణ ఇతి తం, హోవాచ॥ [4]

తా:- ఆ పిమ్మట భగవానుడగు శాకాయన్యుడు ఆనందపడినవాడై ఆ రాజుతో నిట్లు చెప్పెను. ఓ రాజా! ఇక్ష్వాకు కులమను ధ్వజమునకు శిరస్సువలె ప్రకాశించు బృహద్రథా! ఆత్మను దెలియగోరిన నీవు ధన్యుడవు. మరుత్తను పేరుచే ప్రసిద్ధుడవు. భగవత్స్వరూపంబగు పరమాత్మ నెంత వర్ణించినను తృప్తిగలుగదు. నాకు దెలిసిన రీతిగా నాత్మను గురించి బోధించెదను. శ్రవణము చేయుము.

మం. శ్లో॥ శబ్ద స్పర్శ మయా యేఽర్థా అనర్థా ఇవ మే స్థితాః॥
యేషాం సక్తస్తు భూతాత్మా న స్మరేచ్చ పరం పదమ్॥ [5]

మం. శ్లో॥ తపసా ప్రాప్యతే సత్త్వం సత్త్వా త్సంప్రాప్యతే మనః ।
మనసా ప్రాప్యతే హ్యాత్మా హ్యాత్మాపత్త్యా నివర్తతే ॥ [6]

తా:- తన్మాత్రలగు శబ్దస్పర్శరూపరస గంధములు అర్థములుగ కనిపించినను అవి అనర్థములు. ఎందువలన ననగా ఆ యర్థములయందు ప్రీతిని జెందిన మనుష్యుడు పరమపదమును గురించి ఆలోచించుటలేదు. — ఆత్మానాత్మ విచారమువలన సత్వగుణము హెచ్చును. సత్వగుణాధిక్యము వలన మనస్సు పరిశుద్ధమగును. రాగద్వేషవిహీనమగు పరిశుద్ధ మనస్సు వలన పరబ్రహ్మము స్ఫురించును; ఆత్మ స్ఫూర్తివలన సంసార దుఃఖము నశించును.

మం. శ్లో॥ యథా నిరింధనో వహ్నిః స్వయమేవోపశామ్యతి ।
తథా వృత్తిక్షయా చ్చిత్తం స్వయమేవోపశామ్యతి ॥ [7]

మం. శ్లో॥ స్వయమేవోపశాన్తస్య మనసః సత్యగామినః ।
ఇంద్రియార్థ విమూఢస్యానృతాః కర్మవశానుగాః ॥ [8]

తా:- కొయ్యలు లేనప్పుడు అగ్ని ఆరిపోవునట్లుగా ఆలోచనలులేని సమయంలో మనస్సు శాంతించును. ఆత్మావలోకనముచేత మనస్సు ఉపశాంతిజెంది కర్మవలన సంప్రాప్తించు ఇంద్రియార్థములచే మూఢత్వము జెందినవానికి, సర్వపదార్థములు మిథ్యాస్వరూపములే యగుచున్నవి.

మం. శ్లో॥ చిత్తమేవ హి సంసార స్తత్ప్రయత్నేన శోధయేత్ ।
యచ్చిత్తస్తన్మయో భవతి గుహ్యమేతత్సనాతనమ్ ॥ [9]

తా:- సమస్త సంసారము చిత్తమే యగును. ఆ చిత్తమును ఏకాగ్రముగా జేయవలయును. ఏ దేహ, ఏ పుత్రాది విషయమందు చిత్తముగలవాడగునో, ఆ దేహ ఆ పుత్రాది విషయమందుగల సాకల్యవైకల్యములను తనయందే యారోపణము జేసికొనుటవలన, ఆ పుత్రాదిరూపము జెందినవాడగును. ఈ యర్థంబనాది సిద్ధమైనట్టి యతి రహస్యమగును. చిత్తసంబంధము చేతనే ప్రాప్తించిన సంసారము చిత్తముయొక్క ఏకాగ్రతవలననే తొలగిపోవును.

మం. శ్లో॥ చిత్తస్య హి ప్రసాదేన హంతి కర్మ శుభాశుభం ।
ప్రసన్నాత్మాత్మని స్థిత్వా సుఖమవ్యయమశ్నుతే ॥ (10)

తా:- చిత్తముయొక్క నిర్మలత్వముచేత సకలపుణ్య పాపకర్మలరాశియు నశించుచున్నది. నిర్మల చిత్తము గలవాడు. స్వస్వరూప సాక్షాత్కారముజెంది నాశములేని బ్రహ్మానంద స్వరూపుడగును.

మం. శ్లో॥ సమాసక్తం యథా చిత్తం జంతోర్విషయగోచరం ।
యద్యేవం బ్రహ్మణిస్యాత్తత్కో న ముచ్యేత బంధనాత్ ॥ (11)

తా:- మానవునకు దృశ్య విషయములయందు ఏ రీతిగా మనస్సు లగ్నమగుచుండునో, అదే రీతిగా పరబ్రహ్మమునందు లగ్నమైనచో మోక్షము సులభముగాకుండునా? తప్పక ముక్తి కలుగును.

మం. శ్లో॥ హృత్పుండరీక మధ్యేతు భావయేత్పరమేశ్వరం।
సాక్షిణం బుద్ధివృత్తస్య పరమ ప్రేమగోచరం॥ (12)

మం. శ్లో॥ అగోచరం మనో వాచా మవధూతాది సంప్లవం।
సత్తామాత్ర ప్రకాశైక స్వభావం భావనాతిగం॥ (13)

తా:- బుద్ధి వృత్తులకు సాక్షియైనవాడును, పరమ ప్రేమాస్పదమైనవాడునునగు పరమాత్మను హృదయ పద్మమధ్య భాగములో భావనచేయవలెను.— ఆ పరమాత్మ యెట్టివాడనగా, వాక్కుచే వివరించి చెప్పుటకును, మనస్సు చేత నూహించుటకును వీలుకానివాడు. ఆ పరమాత్మయే సమస్త దుఃఖములను పారద్రోలుచున్నాడు. భావాతీతమై సచ్చిదానందాత్మమై ఆ పరమాత్మ విరాజిల్లుచున్నాడు.

మం. శ్లో॥ అహేయమనుపాదేయ మసామాన్యవిశేషణం। ధ్రువం స్తిమిత గంభీరం
నతేజో న తమస్తతమ్। నిర్వికల్పం నిరాభాసం నిర్వాణమయ సంవిదమ్॥ (14)

తా:- ఆ పరమాత్మ సామాన్యవిశేషభావములులేనిది. గ్రహించుటకు విడుచుటకు వీలుకానిది. కదలికయుండునది. అట్టి ఆత్మను గంభీరునిగ, సర్వవ్యాపకుడుగ, తేజస్తిమిరములకు సాక్షిగ, నిత్యునిగ, నిశ్చలునిగ సంవిద్రూపము గలవానిగా ధ్యానించవలెను.

మం. శ్లో॥ నిత్యశ్శుద్ధో బుద్ధముక్త స్వభావః సత్యః సూక్ష్మః సవిభుశ్చాద్వితీయః।
ఆనందాబ్ధిర్యః పరః సోఽహమస్మి ప్రత్యగ్ధాతుర్నాత్ర సంశీతిరస్తి॥(15)

తా:- నిత్యము, శుద్ధము, బుద్ధము, నిరావరణ స్వరూపము, సర్వవ్యాపకము, అద్వితీయానంద స్వరూపమగు ఏ పరమాత్మగలడో, ఆ పరబ్రహ్మమే నిస్సంశయముగ ప్రత్యగ్బోధ స్వరూపుడగు నేనే. దేహేంద్రియాది సర్వ ప్రపంచమునకు లోగా బుద్ధ్యాది సాక్షిత్వముచేత ఏ బోధస్వరూపుడగు ప్రత్యగాత్మ స్ఫురించుచున్నాడో ఆ ప్రత్యగాత్మ, అద్వితీయానందరూప పరమాత్మ యగును. ఆ అద్వితీయానందరూప పరమాత్మయు ఈ బోధ స్వరూపుడగు ప్రత్యగాత్మయే యగును.

మం. శ్లో॥ ఆనంద మంతర్నిజమాశ్రయంత మాశాపిశాచీమవ మానయంతమ్।
ఆలోకయంతం జగదింద్రజాల మాపత్కథం మాం ప్రవిశేదసంగమ్॥ [16]

మం. శ్లో॥ వర్ణాశ్రమాచారయుతావిమూఢాః కర్మాను సా రేణ ఫలం లభన్తే।
వర్ణాది ధర్మం హి పరిత్యజంతః స్వానందతృప్తాః పురుషాభవంతి॥ [17]

తా:- అంతరంగమలో ఆనందమును ఆశ్రయించువాడను. ఆశా పిశాచమును అవమానించువాడను. ఈ ప్రపంచమును ఇంద్రజాలమువలె చూచుచున్న వాడను, అసంగుడను. అట్టినాకు ఆపదలెట్లు రాగలవు. బ్రాహ్మణాది వర్ణభేదమును, గృహస్థాద్యాశ్రమభేదమును, దేహాభిమానముగలవానికే గలుగును. వాడె కర్మఫలములగు సుఖదుఃఖములననుభవించును. ఆద్యంతములుగల యీ ధర్మములందాసక్తి లేనివారు ఆత్మానందముతో పూర్ణులగుచున్నారు.

మం.శ్లో॥ వర్ణాశ్రమంసావయవం స్వరూపమాద్యంతయుక్తంహ్యతి కృచ్ఛ్రమాత్రం।
పుత్రాది దేహేష్వభిమానశూన్యం భూత్వావసేత్సౌఖ్యతమేహ్యనంతే॥ [18

తా:- బహుళదుఃఖముల నొసంగునదియు, సావయవమైనదియు, ఆద్యంతములు గలదియునగు వర్ణాశ్రమాచారమును పుత్రాది దేహాభిమానముతోగూడ పరిత్యజించి, సుఖతమమైన పరమానందాత్మయందు నిరతుడు కావలయును.

# ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥ అథ భగవాన్మైత్రేయః కైలాసం జగామ। తం గత్వోవాచ। భో
భగవ న్పరమతత్వరహస్య మనుబ్రూహీతి। పహోవాచ మహాదేవః॥[1]

తా:- ఆ పిమ్మట షడ్గుణైశ్వర్య సంపన్నుడగు మైత్రేయమహర్షి కైలాసమునకుపోయి పరమ తత్త్వ రహస్యమును బోధింపుమని ప్రార్థింపగా ఆ మహాదేవుడిట్లని బోధించెను.

మం.శ్లో॥ దేహో దేవాలయః ప్రోక్తః సజీవః కేవలః శివః।
త్యజేదజ్ఞాన నిర్మాల్యం సోఽహం భావేన పూజయేత్॥ [2]

తా :- మైత్రేయా! వినుము. దేహము దేవాలయమని చెప్పబడినది. జీవుడు కేవలము శివుడే అయియున్నాడు. అజ్ఞానమను నిర్మాల్యమును తొలగించి 'సోఽహం' భావనచే (అ పరమాత్మయే నేను' అను భావనచే) పూజించవలెను.

మం. శ్లో॥ అభేదదర్శనం జ్ఞానం ధ్యానం నిర్విషయం మనః ।
స్నానం మనోమలత్యాగః శౌచమింద్రియ నిగ్రహః ॥ [3]

మం. శ్లో॥ బ్రహ్మామృతం పిబేద్భైక్ష మాచరేద్దేహరక్షణే ।
వసేదేకాన్తికో భూత్వా చైకాంతే ద్వైత వర్జితే॥ [4]

తా :- అభేదదర్శనమే జ్ఞానము. మనస్సును నిర్విషయముగ నుంచుటయే ధ్యానము. మనస్సునందలి మాలిన్యమును, అపవిత్రతను తొలగించుటయే స్నానము, ఇంద్రియనిగ్రహమే శౌచము.—బ్రహ్మానందమను అమృతమును త్రాగవలెను. దేహ సంరక్షణ కొఱకు భిక్షాటన మాచరింపవలెను. ద్వైతవర్జితమగు ఏకాంతమున ఏకాంతుడై (ఒక్కడే) వసించవలెను. ఈ ప్రకారముగ బుద్ధిమంతుడు ఆచరించినచో మోక్షమును పొందగలడు.

మం. శ్లో॥ ఇత్యేవమాచరేద్ధీమా న్స ఏవం ముక్తిమాప్నుయాత్ ।
జాతం మృతమిదం దేహం మాతాపితృమలాత్మకం ॥ [5]

మం. శ్లో॥ సుఖదుఃఖాలయామేధ్యం స్పృష్ట్వా స్నానం విధీయతే ।
ధాతుబద్ధం మహారోగం పాపమందిర మధ్రువమ్ ॥ (6)

తా :- ఈ రీతిగా అచరించు జిజ్ఞాసువునకు మోక్షము సులభము. ఈ శరీరము జననమరణములు కలదె యున్నది. తల్లిదండ్రుల మలరూపముతోనున్నది. సుఖదుఃఖములకు నిలయమైనది. అపవిత్రమైనది.—సుఖదుఃఖములకు తావై, అపవిత్రమై, త్వగ్రుధిరమాంసాది సప్త ధాతువులచే గట్టబడి గొప్పరోగములు గలిగి పాపములకిల్లు అనదగు శరీరమును దాకినచో స్నానము చేయవలయును.

మం. శ్లో॥ వికారాకారవిస్తీర్ణం స్పృష్ట్వా స్నానం విధీయతే ।
నవద్వారం మలస్రావం సదా కాలే స్వభావజం ॥ (7)

తా:- వికారాకారములుగలిగి, తొమ్మిది ద్వారములనుండి నిరంతరము మలము స్రవించుచుండు స్వభావము గల శరీరమునుదాకినచో స్నానముచేయవలయును.

మం. శ్లో॥ దుర్గంధం దుర్మలోపేతం స్పృష్ట్వా స్నానం విధీయతే ।
మాతృసూతక సంబంధం సూతకే సహ జాయతే ॥ [8]

మం. శ్లో॥ మృతసూతకజం దేహం స్పృష్ట్వా స్నానం విధీయతే ।
అహం మమేతి విణ్మూత్ర లేపగంధాది మోచనం ॥ (9)

తా : దుర్గంధముతోను, దుర్మలముతోను నిండియున్నదియు, మాతృగర్భమునుండి బయటకు వచ్చినప్పుడే పుడుటతోనున్న శరీరమును స్పృశించినచో స్నానము చేయవలెను — చచ్చినను, పుట్టినను, దేహమునుతాకిన స్నానముజేయవలయునని నియమమున్నది. నేను, నాది, అను మలమూత్రపూతవలన గలుగు సంబంధమును విడుచుటయే పరిశుద్ధశౌచము.

మం. శ్లో॥ శుద్ధశౌచమితిప్రోక్తం మృజ్జలాభ్యాంతు లౌకికం ।
చిత్తశుద్ధికరం శౌచం వాసనాత్రయ నాశనం ।
జ్ఞానవైరాగ్యమృత్తోయైః క్షాళనాచ్ఛౌచముచ్యతే ॥ (10)

మం. శ్లో॥ అద్వైతభావనాభైక్ష్య మభక్ష్యం ద్వైతభావనం ।
గురుశాస్త్రోక్తభావేన భిక్షోర్భైక్ష్యం విధీయతే ॥ (11)

తా :- కేవలము మట్టితోను, జలముతోను సలుపునట్టి శౌచము లౌకిక శౌచమగును. వాసనాత్రయమును (లోకవాసన, దేహవాసన, శాస్త్రవాసన) పోగొట్టుకొనుట యను శౌచము చిత్తమును శుద్ధమొనర్చును. జ్ఞానమను మృత్తికతోను, వైరాగ్యమను జలముతోను కడుగుటవలన అది శౌచమనిన్నీ చెప్పబడుచున్నది.—శాస్త్రానుసారము భిక్షువునకు భోజనము విధింపబడుచున్నది. సద్గురుశాస్త్రానుసారముగ అద్వైతభావనయే ముఖ్యభిక్ష; ద్వైతభావనయే అభక్ష్యము.

మం. శ్లో॥ విద్వాన్ స్వదేశ ముత్సృజ్య సన్న్యాసానంతరం సతః ।
కారాగారవినిర్ముక్తః చోరవద్దూరతో వసేత్ ॥ (12)

తా :- బుద్ధిమంతుడగు భిక్షువు సన్న్యాసానంతరము స్వదేహమందు అభిమానమును విడిచి, చెరసాలనుండి విడువబడిన చోరునివలె బహుదూరముగ నివసింపవలయును.

మం. శ్లో॥ అహంకారసుతం విత్తభ్రాతరం మోహమందిరం ।
ఆశా పత్నీం త్యజేద్యావ త్తావన్ముక్తో నసంశయః ॥ (13)

తా :- ఎప్పుడు అహంకారమను కుమారుని, ధనమను సోదరుని, మోహమను గృహమును, ఆశయను భార్యను, విడుచునో అప్పుడు ముక్తిజెందినవాడగును. సంశయములేదు. ఈ తత్వమెరిగిన సన్న్యాసి మోహాశాహంకార విత్తములను సంసారమందు మాయాకల్పితమును, అశాశ్వతమునునగు భోగములను విడిచినప్పుడు ముక్తికర్హుడగును. (ఇట్టి సన్న్యాసిని సాయంకాలమున నొక బ్రాహ్మణుడు దర్శించి సంధ్యావందనము చేయరేదేమని యడిగిన సన్న్యాసి వానికి క్రింది విధముగా చెప్పెను.)

మం. శ్లో॥ మృతామోహమయీమాతా జాతో బోధమయః సుతః ।
సూతకద్వయసంప్రాప్తౌ కథం సంధ్యాముపాస్మహే ॥ (14)

తా : అయ్యా! నాకు మోహమను తల్లి మరణించినది జ్ఞానమను పుత్రుడు పుట్టినాడు. ఈ రీతిగా నాకు రెండు సూతకములు వచ్చినందువలన సంధ్యావందనము చేయుట ఎట్లు?

మం. శ్లో॥ హృదాకాశే చిదాదిత్యః సదా భాసతి భాసతి ।
నాస్తమేతి నచోదేతి కథం సంధ్యా ముపాస్మ హే ॥ (15)

మం. శ్లో॥ ఏక మేవాద్వితీయం యద్గురోర్వాక్యేన నిశ్చితం ।
ఏతదేకాన్తమిత్యుక్తం నమఠం నవనాంతరం ॥ (16)

తా :- హృదయాకాశమునందు చిద్రూప సూర్యుడు సదా ప్రకాశించుచున్నాడు. ఆ సూర్యుడు అస్తమించుట లేదు, ఉదయించుటలేదు. కావున సంధ్యవార్చుట యెట్లు?— సద్గురువాక్యములచే 'అద్వితీయమగు పరమాత్మ యొకటియే కలదు' అను నిశ్చయము కలిగియుండుటయే ఏకాంతమని చెప్పబడినది కాని, మఠముగాని, వనాంతరముగాని ఏకాంత ప్రదేశములు కావు.

మం. శ్లో॥ అసంశయవతాం ముక్తిః సంశయావిష్టచేతసాం ।
నముక్తిర్జన్మజన్మాంతే తస్మాద్విశ్వాసమాప్నుయాత్ ॥ (17)

మం. శ్లో॥ కర్మత్యాగాన్న సంన్యాసో నప్రేషోచ్చారణేన తు ।
సంధౌ జీవాత్మనోరైక్యం సంన్యాసః పరికీర్తితః ॥ (18)

తా :- శాస్త్రమునందు, సద్గురు వాక్యములయందు సంశయరహితులైనవారికే మోక్షము కలుగును. సంశయగ్రస్తులైనవారి జన్మజన్మాంతరమందును మోక్షము కలుగదు. కాబట్టి గురుశాస్త్రాదులందు విశ్వాసము కలిగి యుండవలెను. కర్మత్యాగము సన్న్యాసము కాదు. ప్రేషోచ్చారణమును సన్న్యాసము కాదు. జీవాత్మలయొక్క ఐక్యమే సన్న్యాసమని చెప్పబడినది.

మం. శ్లో॥ వమనాహారవద్యస్య భాతి సర్వేషణాదిషు ।
తస్యాధికారః సంన్యాసే త్యక్త దేహాభిమానినః ॥ (19)

మం. శ్లో॥ యదా మనసి వైరాగ్యం జాతం సర్వేషు వస్తుషు ।
తదైవ సన్న్యసేద్విద్వా నన్యథా పతితో భవేత్ ॥ (20)

తా :- సమస్తములైన విషయభోగములందు ఎవనికి వమనాహారము (కక్కిన అన్నము) నందువలె హేయభావము కలుగునో, దేహాభిమానరహితుడైన అట్టివానికే సన్న్యాసమునందు అధికారము కలదు.—సకల వస్తువు లందు వైరాగ్యముగల విద్వాంసుడే సన్న్యసింపవలయును. వైరాగ్యము లేని సన్న్యాసికి పతనము తప్పదని గ్రహింపవలెను.

మం శ్లో॥ ద్రవ్యార్థ మన్న వస్త్రార్థం యః ప్రతిష్ఠార్థమేపవా ।
సన్న్యసేదుభయ భ్రష్టః సముక్తిం నాప్తుమర్హతి ॥ (21)

తా:- ధనమార్జించుటకుగాని, అన్న వస్త్రములకుగాని, తనను అందరును గౌరవింతురనిగాని సన్న్యసించిన యెడల ఉభయలోక భ్రష్టుడగును. అట్టివాడు మోక్షమును పొందుటకు అర్హుడుకాడు.

మం. శ్లో॥ ఉత్తమా తత్త్వచింతాచ మధ్యమం శాస్త్ర చింతనం ।
అధమా మంత్రచింతాచ తీర్థభ్రాంత్యధమాధమా ॥ (22)

తా:- బ్రహ్మతత్త్వచింతన ఉత్తమము. శాస్త్రచింతన మధ్యమము, మంత్రచింతనము అధమము, తీర్థముల యందలి భ్రాంతి అధమాధమము.

మం. శ్లో॥ అనుభూతిం వినా మూఢో వృథాబ్రహ్మణి మోదతే ।
ప్రతిబింబితశాఖాగ్ర ఫలాస్వాదన మోదవత్ ॥ (23)

తా :- అనుభవములేని మూర్ఖుడు "బ్రహ్మసత్యం, జగన్మిథ్యా"యని వాదా దర్పలను సాగించి పలుకుచు సంతసించుట, నీటిలో ప్రతిఫలించిన కొమ్మ మీదనున్న పండ్లను రుచిచూచి సంతసించునట్లు వ్యర్థమేయగును.

మం. శ్లో॥ న త్యజేచ్చేద్యతిర్ముక్తో యోమాధూకరమాతరం ।
వైరాగ్యజనకం శ్రద్ధా కళత్రం జ్ఞాననందనం ॥ (24)

తా:- భిక్షాటనమను తల్లిని, వైరాగ్యమను తండ్రిని, శ్రద్ధయను భార్యను, జ్ఞానమను కుమారుని, విడువని యెడల సన్న్యాసి ముక్తుడగుచున్నాడు.

మం. శ్లో॥ ధనవృద్ధా వయోవృద్ధా విద్యావృద్ధా స్తథైవచ।
తే సర్వే జ్ఞానవృద్ధస్య కింకరాః శిష్యకింకరాః॥ (25)
యన్మాయయా మోహిత చేతసో మా మాత్మాన మాపూర్ణ మలబ్ధవంతః।
పరం విదగ్ధోదరపూరణాయ భ్రమంతి కాకా ఇవ సూరయోపి॥ (26

తా:- లోకమందలి ధనవృద్ధులు, వయోవృద్ధులు, విద్యావృద్ధులు అందరును జ్ఞానవృద్ధునకు భృత్యులే యగుదురు. ఇంతియేగాదు అతని శిష్యులకును భృత్యులే యగుచున్నారు.—కొందరు పండితులై యున్నను నా మాయ చేత మోహితమైన చిత్తముగలవారై, అంతట నిండియున్న ఆత్మనగు నన్ను పొందజాలక కేవలము ఉదరమును నింపు కొనుటకై కాకులవలె అచ్చటచ్చట సంచరించుచున్నారు.

మం. శ్లో॥ పాషాణ లోహమణిమృణ్మయ విగ్రహేషు। పూజా పునర్జనన భోగ
కరీ ముముక్షోః। తస్మాద్యతిః స్వహృదయార్చన మేవకుర్యాత్
బాహ్యార్చనం పరిహరే ద పునర్భవాయ॥ (27)

తా:- యతి శిలామయములను, లోహమయములను, మణిమయములును, మృత్తికామయమును అగు విగ్రహములను కాక తన హృదయమందలి పరమాత్మనే అర్చించవలెను. మోక్షకామియగు "యతి" తన హృదయ స్థితుడగు పరమాత్మనే పూజింపవలయునుగాని బాహ్యార్చనలను చేయరాదు

మం. శ్లో॥ అంతః పూర్ణో బహిః పూర్ణో పూర్ణకుంభ ఇవార్ణవే।అంతఃశూన్యో బహిః
శూన్యః శూన్యకుంభ ఇవాంబరే॥(28) మాభవ గ్రాహ్యభావాత్మా గ్రాహ
కాత్మాచ మాభవ।భావనామఖిలాంత్యక్త్వా యచ్ఛిష్టంతన్మయోభవ॥ (29)

తా:- సముద్రమునందుంచబడిన నిండుకుండవలె పరబ్రహ్మము లోపల వెలుపల పరిపూర్ణమైనది. ఆకాశము నందుంచబడిన శూన్యఘటమువలె సర్వాసంగ స్వరూపమైయున్నది.—నీవు గ్రహింపబడు వస్తువుగాక, గ్రహించు వాడవునుగాక, సకల భావనల నుపేక్షించగా నేది శేషించియున్నదో తత్స్వరూపుడవుగా నగుము.

మం. శ్లో॥ ద్రష్టృ దర్శన దృశ్యాని త్యక్త్వా వాసనయా సహ।
దర్శన ప్రథమాభాస మాత్మానం కేవలం భజ॥ (30)

తా:- ద్రష్టృ, దర్శన, దృశ్యములనెడి త్రిపుటిని సంస్కారములతోగూడ విడిచి, దర్శన ప్రకాశకుడగు కేవల ఆత్మస్వరూపుడుగా నగుము.

మం. శ్లో॥ సంశాంత సర్వ సంకల్పా యా శిలావద వస్థితిః।
జాగ్రన్నిద్రా వినిర్ముక్తా సా స్వరూపస్థితిః పరేతి॥ (31)

తా:- సర్వసంకల్ప రహితమై, జాగ్రన్నిద్రలను విక్షేపావరణరహితంబై, శాతిబండవలె నుండు నిశ్చల సితియే సర్వోత్తమ స్వరూప స్థితియగుచున్నది.

## తృతీయోఽధ్యాయః

మం. శ్లో॥ అహమస్మి పరశ్చాస్మి బ్రహ్మాస్మి ప్రభవోఽ స్మ్యహం।
సర్వలోక గురుశ్చాస్మి సర్వలోకేఽస్మి సోఽస్మ్యహం॥ (1)

తా:- నేను నేనేయగుచున్నాను, నేను పరుడనగుచున్నాను. సర్వలోకములకు గురువు నగుచున్నాను. పర బ్రహ్మనగుచున్నాను, ప్రభువగుచున్నాను. సర్వలోకమందును ప్రవర్తించుచున్నాను. ఆ పరమాత్మ స్వరూపము నేనే యగుచున్నాను.

మం. శ్లో॥ అహమేవాస్మి సిద్ధోఽస్మి శుద్ధోఽస్మి పరమోఽస్మ్యహం।
అహమస్మి సదా సోఽస్మి నిత్యోఽస్మి విమలోఽస్మ్యహం॥ (2)
విజ్ఞానోస్మి విశేషోఽస్మి సోమోఽస్మి సకలోఽస్మ్యహం।
శుభోఽస్మి శోకహీనోఽస్మి చైతన్యోఽస్మి సమోఽస్మ్యహం (3)

తా:- నేనే నేనగుచున్నాను. నేను సిద్ధుడను పరిశుద్ధుడను. నేనే పరముడనగుచున్నాను. అద్వయుడను. సర్వదా ఆ పరబ్రహ్మ స్వరూపుడను, నేను నిత్యుడను. విమలుడను. విజ్ఞానమును నేనే, విశేషమును నేనే, సోముడును నేనే, సమస్తమును నేనే, శుభమును నేనే, శోకహీనుడను నేనే, చైతన్యమును నేనే, సముడను నేనే అగుచున్నాను.

మం. శ్లో॥ మానావమానహీనోఽస్మి నిర్గుణోఽస్మి శివోఽస్మ్యహం।
ద్వైతాద్వైత విహీనోస్మి ద్వంద్వహీనోఽస్మి సోఽస్మ్యహం॥ (4)

తా:- శరీరత్రయనులేమిచే మానావమానములు లేనివాడను, నిర్గుణుడను, ద్వంద్వములు లేనివాడను, సత్వరజస్తమో గుణరహితుడను, నేను కేవల పరమాత్మ నగుచున్నాను.

మం. శ్లో॥ భావాభావ విహీనోఽస్మి భాసాహీనోఽస్మి భాస్మ్యహం।
శూన్యాశూన్యప్రభావోఽస్మి శోభనాశోభనోస్మ్యహం॥ (5)

తా:- నేను సత్యాసత్య విలక్షణుండను, పర ప్రకాశరహిత స్వప్రకాశుఁడను అసంగుఁడనగుటచే శుభాశుభ ములు లేనివాఁడను. శూన్యమును, అశూన్యమును ప్రకాశింపఁజేయువాఁడను, మంగళా మంగళముల కధిపతిని.

మం. శ్లో॥ తుల్యాతుల్యవిహీనోఽస్మి నిత్యశ్శుద్ధస్సదాశివః।
సర్వాసర్వవిహీనోఽస్మి సాత్త్వికోఽస్మి సదాఽప్యహం॥ (6)

తా:- నేను తుల్యాతుల్యములు లేనివాఁడను, నిత్యుఁడను, మాయామలరహితుఁడను. సదా మంగళ స్వరూపుఁడను సర్వాసర్వరహితుఁడను, శుద్ధసాత్త్వికుఁడను. నేనెల్లప్పుడు సత్స్వరూపుఁడ నగుచున్నాను.

మం. శ్లో॥ ఏకసంఖ్యావిహీనోఽస్మి ద్విసంఖ్యావానహం నచ।
సదసద్భేదహీనోఽస్మి సంకల్పరహితోఽస్మ్యహం॥ (7)

తా:- నేను ఏకసంఖ్యగలవాఁడను గాను (అద్వైతుఁడను కాను), ద్విసంఖ్యగలవాఁడను గాను (ద్వైతుఁడను గాను), నేను సదసద్భేదములు లేనివాఁడను, మనస్సు లేనందున నిస్సంకల్పుఁడను.

మం. శ్లో॥ నానాత్వభేదహీనోఽస్మి హ్యఖండానంద విగ్రహః।
నాఽహమస్మి నచాన్యోఽస్మి దేహాది రహితోఽస్మ్యహం॥ (8)

తా:- నేను అనేకత్వభేదము లేనివాఁడను, అఖండానంద స్వరూపుఁడను, అహంకారము లేనివాఁడను, నేను ఇతరుఁడను కాను (లేక దృశ్యపదార్థముకాను), నేను దేహాదిరహితుఁడను అయియున్నాను.

మం. శ్లో॥ ఆశ్రయాశ్రయ హీనోఽస్మి ఆధారరహితోఽస్మ్యహం।
బంధమోక్షాదిహీనోఽస్మి శుద్ధ బ్రహ్మాస్మి సోఽస్మ్యహం॥ (9)

తా:- నేను ఆశ్రయి + ఆశ్రయరహితుఁడను. ఆధారము లేనివాఁడను, కర్తృత్వము లేనందువలన బంధ మోక్షములు లేనివాఁడను, నిస్సంగుఁడనగుటచే శుద్ధమైన పరబ్రహ్మమను, ఆ పరమాత్మను నేనే.

మం. శ్లో॥ చిత్తాది సర్వహీనోఽస్మి పరమోఽస్మి పరాత్పరః।
సదా విచారరూపోఽస్మి నిర్విచారోఽస్మి సోఽస్మ్యహం॥ (10)

మం. శ్లో॥ అకారోకారరూపోఽస్మి మకారోఽస్మి సనాతనః।
ధ్యాతృధ్యానవిహీనోఽస్మి ధ్యేయహీనోఽస్మి సోఽస్మ్యహం॥ (11)

తా:- భేదత్రయము లేనందువలన చిత్తము మున్నగునవి లేనివాడను, సర్వోత్తముడను, పరమాత్మను, సర్వదా నేను ఆత్మవిచార స్వరూపుడను, పరబ్రహ్మను నేనగుటవలన విచారరహితుడను. ఆ పరమాత్మను నేనే.- అకార, ఉకార స్వరూపుడను, మకార స్వరూపుడను. నేనే, సనాతనుడను. ధ్యాతయు, ధ్యానములేనివాడ నగుచున్నాను. ధ్యేయములేనివాడను, ఆ పరమాత్మ స్వరూపుడను నేనే యగుచున్నాను.

మం. శ్లో॥ సర్వపూర్ణ స్వరూపోఽస్మి సచ్చిదానందలక్షణః। సర్వతీర్థస్వరూపోఽస్మి పరమాత్మాస్మ్యహం శివః॥ [12] లక్ష్యాలక్ష్య విహీనోఽస్మి లయహీనరసోఽస్మ్యహం। మాతృమాన విహీనోఽస్మి మేయహీనః శివోఽస్మ్యహం॥ [13]

తా:- నేను సర్వత్ర పరిపూర్ణమైన స్వరూపము గలవాడను, సచ్చిదానందస్వరూపుడను, సర్వతీర్థ స్వరూపుడను, పరమాత్మను శివస్వరూపుడను అగుచున్నాను. లక్ష్యాలక్ష్యములు లేనివాడనగుచున్నాను. నాశములేని యనుభవస్వరూపుడనగుచున్నాను. నేను ప్రమాతృ ప్రమాణములు లేనివాడనగుచున్నాను. మేయములేనివాడను (కొలుచుటకు వీలుకానివాడను) మంగళ స్వరూపుడను.

మం. శ్లో॥ న జగత్సర్వద్రష్టాస్మి నేత్రాది రహితోఽస్మ్యహం। ప్రవృద్ధోఽస్మి ప్రబుద్ధోఽస్మి ప్రసన్నోఽస్మి పరోఽస్మ్యహమ్ [14] సర్వేంద్రియ విహీనోఽస్మి సర్వకర్మకృదప్యహం। సర్వవేదాంతతృప్తోఽస్మి సర్వదా సులభోఽస్మ్యహం॥ [15]

తా:- నేను సకల జగద్ద్రష్టను కాను. నేత్రాదిరహితుడను. వృద్ధిగలవాడను. ప్రబోధగలవాడను. ప్రసన్నుడను పరమాత్మను నేనే. నేను సమస్త కర్మములు చేయుచున్న వాడనైనను, సమస్తేంద్రియములు లేనివాడను. సమస్త వేదాంత సంతుష్టుడను నేనే. నిరంతరము భక్తులకు సులభమైనవాడను నేనే యగుచున్నాను.

మం. శ్లో॥ ముదితా ముదితాఖ్యోఽస్మి సర్వమౌనఫలోఽస్మ్యహం।
నిత్యచిన్మాత్రరూపోఽస్మి సదా సచ్చిన్మయోఽస్మ్యహం॥ [16]

తా:- నేను, ముదిత అముదితయను నామములు గలవాడను, సమస్త మౌనములయొక్క ఫలమునగుచున్నాను. సర్వేంద్రియవృత్తి విముఖులై యుండుటయే సర్వమౌనము. ఆ సర్వమౌనఫలమే నేనగుచున్నాను. నిత్యచిన్మాత్ర రూపుడను నేనే. సదా సచ్చిన్మయుడను నేనే యగుచున్నాను.

మం. శ్లో॥ యత్కించిదపి హీనోఽస్మి స్వల్పమప్య వినాస్మ్యహం।
హృదయగ్రంథిహీనోఽస్మి హృదయాంభోజ మధ్యగః॥ [17]

తా:- కొంచెముగూడలేనివాడను. నేను స్వల్పముగాని అధికముగాని కానివాడను.— హృదయగ్రంథిలేనివాడను. హృదయకమల మధ్యగతుడనయినను. అహంకార మమకారాది హృదయ గ్రంథులు లేనివాడను.

మం శ్లో॥ షడ్వికార విహీనోఽస్మి షట్కోశరహితోఽస్మ్యహం
అరిషడ్వర్గముక్తోఽస్మి అంతరాదంతరోఽస్మ్యహం [18]

తా॥ నేను షడ్భావ వికారములు లేనివాడను షట్కోశములు లేనివాడను అరిషడ్వర్గములు లేనివాడను అంతరమునకంటె అంతరమైనవాడను నేనే యగుచున్నాను

మం శ్లో॥ దేశకాల విముక్తోఽస్మి దిగంబరసుఖోఽస్మ్యహం
నాస్తిబంధ విముక్తోఽస్మి నకార రహితోఽస్మ్యహం॥ (19)

తా॥ దేశకాలములు లేనివాడనగుచున్నాను దిక్కులే అంబరముగ గలవాడనగుటచే సుఖస్వరూపుడనగుచున్నాను బంధములులేనివాడనగుటచే మోక్షరూపుడనగుచున్నాను లేదను లేమియుగూడ లేనివాడనగుచున్నాను

మం. శ్లో॥ అఖండాకాశరూపోఽస్మి హ్యఖండాకారమస్మ్యహం
ప్రపంచముక్తచిత్తోఽస్మి ప్రపంచరహితోఽస్మ్యహం (20)

తా॥ నేను అఖండాకాశ స్వరూపుడను అఖండాకార రూపుడను ప్రపంచ ముక్తచిత్తుడను ప్రపంచ రహితుడను అయియున్నాను

మం. శ్లో॥ సర్వప్రకాశరూపోఽస్మి చిన్మాత్రజ్యోతిరస్మ్యహం
కాలత్రయ విముక్తోఽస్మి కామాదిరహితోఽస్మ్యహం (21)

తా॥ సర్వప్రకాశమే స్వరూపముగా గలవాడను చిన్మాత్రమైన ప్రకాశ స్వరూపుడను మూడు కాలములు లేనివాడను నేను కామాదులు లేనివాడను సూర్యుడు ఘటము మొదలయిన వస్తువులయొక్క ప్రకాశమే నేను నేను కేవలప్రకాశ రూపచిన్మాత్రుడను కాలత్రయమున నేకరీతిగ నుండువాడను అరిషడ్వర్గములు లేనివాడనయియున్నాను

మం. శ్లో॥ కాయికాది విముక్తోఽస్మి నిర్గుణః కేవలోఽస్మ్యహం
ముక్తిహీనోఽస్మి ముక్తోఽస్మి మోక్షహీనోఽస్మ్యహం సదా॥ (22)

తా॥ నేను దేహములు లేనివాడను గుణములు లేనివాడను దేహాత్మ జ్ఞానముతో ముక్తిహీనుడను. బ్రహ్మజ్ఞాన నిశ్చయముతో ముక్తుడనగుదును సహజముగ బద్ధుడనుగాన కావున మోక్షములేనివాడను అవిద్యాక్రాంతమైన పిదప బ్రహ్మజ్ఞానమున అవిద్యతొలగెను కావున ముక్తుడను ఎట్టి అవస్థయు లేనివాడను కావున మోక్షముగూడ లేనివాడనై ఆనందముగా నున్నాను

మం. శ్లో॥ సత్యాసత్యాదిహీనో౽స్మి సన్మాత్రాన్నాస్మ్యహం సదా।
గంతవ్య దేశహీనో౽స్మి గమనాది వివర్జితః॥ (23)

తా:- నేను సత్యాసత్యముల కతీతుడను, నేను సర్వదా సన్మాత్రభిన్న మైనవాడనుగాను, పోవుటకు తగిన దేశములేనివాడను, పరిపూర్ణుడను కావున వెళ్ళుటకు చోటులేదు. గమనాదులు లేనివాడను. అవయవరహితుడను గావున గమనాది క్రియలు లేనివాడను.

మం.శ్లో॥ సర్వదా సమరూపో౽స్మి శాంతో౽స్మి పురుషోత్తమః। ఏవం స్వానుభవోయస్య సోహ మస్మి నసంశయః॥ యః శృణోతి సకృద్వాపి బ్రహ్మైవ భవతి స్వయం బ్రహ్మైవ భవతి స్వయమిత్యుపనిషత్॥ [24] (మైత్రేయోప నిషత్సమాప్తా)

తా:- నేను సదా సమరూపుడనగుచున్నాను. శాంతుడను పురుషోత్తముడను, అని యెవనికి యీ రీతిగా స్వానుభవముగలదో, అతడే నేనగుచున్నాను. సంశయమేమియునులేదు. ఇదియంతయు ఒక పర్యాయమైన యెవడు అధ్యయనము చేయుచున్నాడో, శ్రవణము చేయుచున్నాడో, అతడు పరమాత్మయే యగుచున్నాడు. ఇది ఉపనిషత్తు. (మైత్రేయోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతిపాఠము పేజీ 528 చూడుము) (ప్రాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో, నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. - గత్తి సత్యనారాయణగుప్త)

# సుబాలోపనిషత్ - 30

(శుక్లయజుర్వేదాంతర్గతము)(శుక్లయజుర్వేద శాంతిపాఠం/మంత్రము పేజీ 527 చూడుము)

## ప్రథమః ఖండః

మం. శ్లో॥ తదాహుః కిం తదాసీ త్తస్మై సహోవాచ న సన్నా౽సన్నస దసదితి తస్మా త్తమ స్సంజాయతే, తమసో భూతాది ర్భూతాదే రాకాశ మాకాశా ద్వాయు ర్వాయో రగ్ని రగ్నే రాప అద్భ్యః పృథివీ తదణ్డం సమభవ త్తత్సంవత్సరమాత్ర ముషిత్వా ద్విధా౽కరో దధస్తాత్ [1]

తా:- అప్పుడేమైనదిః అని అడిగిరి. అతడు చెప్పెను:- సత్తుకాదు, అసత్తుకాదు సదసత్తునుకాదు. అతని నుండి

తమస్సు పుట్టెను. తమస్సునుండి భూతాది, భూతాదినుండి ఆకాశము, ఆకాశమునుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్ని నుండి జలము, జలమునుండి పృథివి పుట్టెను. అదొక గ్రుడ్డు (అండము)గా అయ్యెను. అదొక సంవత్సరమునుండి రెండుగా చేసెను. క్రింది భాగము భూమియయ్యెను.

మం.శ్లో॥ భూమి ముపరిష్టా దాకాశం మధ్యే పురుషో దివ్య స్సహస్రశీర్షా పురుష స్సహస్రాక్ష స్సహస్రపాత్ సహస్ర బాహు రితి సోఽగ్రే భూతానాం మృత్యు మసృజత్ త్ర్యక్షరం త్రిశిరస్కం త్రిపాదం ఖణ్డపరశుం తస్య బ్రహ్మేఽభిధేతి సో బ్రాహ్మణ మేవ వివేశ సమాన సాన్ సప్తపుత్రా నసృజ త్తేహ విరాజ స్సప్త మానసా నసృజన్ తేహ ప్రజాపతయో బ్రాహ్మణోఽస్యముఖమాసిత్ బాహూ రాజన్యః కృతః ఊరూతదస్య యద్వైశ్యః పద్భ్యాగ్ం శూద్రో అజాయత చన్ద్రమా మనసో జాత శ్చక్షో స్సూర్యో అజాయత శ్రోత్రా ద్వాయుశ్చ ప్రాణశ్చ హృదయా త్సర్వమిదం జాయతే. [2]

తా:- పై భాగము ఆకాశమయ్యెను. మధ్యన దివ్యపురుషుడు సహస్ర శీర్షములుకలవాడు, వేయి కన్నులు కలవాడు, వెయ్యి పాదములుకలవాడు, వెయ్యి బాహువులుకలవాడు ఉండెను. అతడు ముందుగా మృత్యువును సృష్టించెను. అది మూడక్షరములుకలది, మూడు శిరస్సులుకలది, ఖండపరశువుకలదిన్ని బ్రహ్మయను పేరుకల అతడు బ్రాహ్మణుని ప్రవేశించెను. అతడు ఏడుగురిని మానస పుత్రులను సృజించెను. వారే విరాట్టులు. మరియు ఏడుగురు మానస పుత్రులను సృజించెను. వారు ప్రజాపతులు. అతని ముఖమునుండి బ్రాహ్మణుడు పుట్టెను. బాహువుల నుండి క్షత్రియుడు, ఊరువుల నుండి వైశ్యుడు, పాదముల నుండి శూద్రుడు, మనస్సు నుండి చంద్రుడు, కన్నుల నుండి సూర్యుడు, చెవుల నుండి వాయువు, ప్రాణమును, హృదయమునుండి సర్వజగత్తును పుట్టెను.

## ద్వితీయః ఖండః

మం.శ్లో॥ అపానా న్నిషాదా యక్షరాక్షసగన్ధర్వా శ్చాస్థిభ్యఃపర్వతాలోమభ్య ఓషధివనస్పతయో లలాటాత్ క్రోధజో రుద్రో జాయతే తస్యై తస్య మహతో భూతస్య నిశ్వసిత మేవైత దృగ్వేదో యజుర్వేద స్సామవేదోఽథర్వవేద శ్శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం ఛన్దో జ్యోతి షా మయనం న్యాయో మీమాంసా ధర్మశాస్త్రాణి వ్యాఖ్యానా న్యుపవ్యాఖ్యానాని సర్వాణి చ భూతాని [1]

తా:- అపానమునుండి నిషాదులు, ఎముకలనుండి యక్షులు, రాక్షసులు, గంధర్వులును, రోమములనుండి పర్వతములు, లలాటమునుండి ఓషధులు, వనస్పతులు, క్రోధమునుండి రుద్రుడును పుట్టెను. ఈ మహాభూతముయొక్క

నిట్టూర్పై ఈ ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము, శిక్ష, కల్పము వ్యాకరణము, నిరుక్తము. ఛందస్సు, జ్యోతిషము న్యాయము (తర్కము) మీమాంస, ధర్మశాస్త్రములు వ్యాఖ్యానములు, ఉపవ్యాఖ్యానములు అన్ని భూతములును.

మం.శ్లో॥హిరణ్యజ్యోతి ర్యస్మిన్నయ మాత్మాఽధీక్షియన్తి భువనాని విశ్వా ఆత్మానం ద్విధాకరో దర్ధేన స్త్రీ అర్ధేన పురుషో దేవో భూత్వా దేవా నసృజ దృషి ర్భూత్వా ఋషీన్ యక్ష రాక్షస గన్ధర్వాన్ గ్రామ్యా నారణ్యాంశ్చ పశూ నసృజ దితరా గౌరితరోఽనడ్వా నితరా బడబేతరోఽశ్వ ఇతరా గర్దభీతరో గర్దభ ఇతరా విశ్వమ్భ రేతరో విశ్వమ్భర స్సోఽన్తే వైశ్వానరో భూత్వా సందగ్ధ్వా సర్వాణి భూతాని పృథివ్యప్సు ప్రలీయత ఆప స్తేజసి ప్రలీయంతే తేజో వాయౌ విలీయతే వాయు రాకాశే విలీయత ఆకాశమిన్ద్రియే ష్విన్ద్రియాణి తన్మాత్రేషు తన్మాత్రాణి భూతాదౌ విలీయన్తే భూతాదిర్మహతి విలీయతే మహానవ్యక్తే విలీయతే అవ్యక్త మక్షరే విలీయతే అక్షరం తమసి విలీయతే తమః పరే దేవ ఏకీ భవతి పరస్తా న్నసన్నాసన్నసదసది త్యేత న్నిర్వాణానుశాసన మితి వేదాను శాసన మితి వేదాను శాసనమ్. [2]

తా:- ఎవనిలో విశ్వభువనములు లయమగుచున్నవో అతడు హిరణ్యజ్యోతియైన ఆత్మ. అతడు తనను రెండుగాచేసెను. సగముతో పురుషుడు, సగముతో స్త్రీయునై అయ్యెను. దేవుడై దేవతలను సృజించెను. ఋషియై ఋషులను, యక్షరాక్షస గంధర్వులను, గ్రామ్యములు, అరణ్యములునైన పశువులను సృజించెను. గోవు, వృషభము, ఆడ గుర్రము, మగ గుర్రము, ఆడగాడిద, మగగాడిద, విశ్వంభరుడు విశ్వంభర, ఆఖరికి అతడు వైశ్వానరుడై అన్ని భూతములను దహించెను. పృథివి జలములందు లీనమయ్యెను. జలములు తేజస్సునందు, తేజస్సు వాయువునందు, వాయువు ఆకాశమునందు, ఆకాశమింద్రియమందు, ఇంద్రియములు తన్మాత్రలందు, తన్మాత్రలు భూతాదియందు, భూతాది మహత్తునందు, మహత్తు అవ్యక్తమునందు. అవ్యక్తము అక్షరమందు, అక్షరము తమస్సునందు తమస్సు పరుడైన దేవునియందు ఏకమగుచున్నది. అటుపై సత్తు కాదు, అసత్తుకాదు, సదసత్తునుకాదు. ఇది నిర్వాణానుశాసనము (ఎప్పుడు జరుగు లయ విధానము) వేదానుశాసనము (వేదములో చెప్పబడినది.)

## తృతీయః ఖండః

మం.శ్లో॥అసద్వా ఇద మగ్ర ఆసీ దజాత మభూత మప్రతిష్ఠిత మశబ్ద మస్పర్శ మరూపమరస మగన్ధ మవ్యయం మహాన్తం బృహన్త మజమాత్మానం మత్వా ధీరో నశోచతి అప్రాణ మముఖ మశ్రోత్ర మవాగమ నోఽతేజస మచక్షుష్క మనామగోత్ర మశిరస్క మపాణి

పాద మస్నిగ్ధ మలోహిత మప్రమేయ మహ్రస్వ మదీర్ఘ మస్థూల మన ణ్వనల్ప మపార మనిర్దేశ్య మనపావృత్త మప్రకాశ్య మసంవృత మనన్తర మబాహ్యం [1]

తా :- ఈ జగత్తు సుందుగా అసత్తేఅయియుండెను. ఆత్మను అజాతము (పుట్టనిది), అభూతము, అప్రతిష్ఠితము, అశబ్దము, అస్పర్శము, అరూపము, అరసము, అగంధము, అవ్యయము, మహత్తు, బృహత్తు, అజునిగా తలచి (తెలిసికొని) పండితుడు విచారించడు. మరియును ఆత్మ అప్రాణము, అముఖము, అశ్రోత్రము, అవాక్కు, అమనస్కము, అతేజస్కము, అచక్షుష్కము, అనామగోత్రము, అశిరస్కము, అపాణిపాదము, అస్నిగ్ధము, అలోహితము, అప్రమేయము, హ్రస్వమునుకాదు, దీర్ఘమునుకాదు, స్థూలమునుకాదు, అణువునుకాదు. అనల్పము, అపారము, అనిర్దేశ్యము, అనపావృత్తము, అప్రకాశ్యము, అసంవృతము, అనంతరము, అబాహ్యము.—

మం. శ్లో॥ న త దశ్నాతి కిఞ్చన న తదశ్నాతి కశ్చ నైత ద్వై సత్యేన దానేన తపసాఽనాశకేన బ్రహ్మచర్యేణ నిర్వేదనేనానాశకేన షడంగేనైవ సాధయేదేతత్త్రియం వీక్షేత దమం దానం దయామితి న తస్య ప్రాణా ఉత్క్రామ న్త్యత్రైవ సమవలీయన్తే బ్రహ్మైవ సన్ బ్రహ్మా ప్యేతి య ఏవం వేద. [2]

తా :- అది దేనిని తినదు; దానినెవడు తినలేడు; ఇది సత్యముచేతను; దానముచేతను; తపస్సుచేతను; అనాశకమైన బ్రహ్మచర్యముచేతను, అనాశకమైన నిర్వేదనచేతను, షడంగముచేతను సాధించవలెను. దమము, దానము, దయయను మూడిని పరిగణించవలెను. ఎవడిట్లుండునో వాని ప్రాణములు పైకిపోవు; ఇక్కడనే లీనమగును. బ్రహ్మయే అయి బ్రహ్మను పొందును; ఎవడిట్లు తెలిసికొనునో.

## చతుర్థః ఖండః

మం. శ్లో॥ హృదయస్య మధ్యే లోహితం మాంసపిణ్డం యస్మిన్ తద్దహరం పుణ్డరీకం కుముదమివాఽనేకధా వికసితం హృదయస్య దశఛిద్రాణి భవన్తి యేషు ప్రాణాః ప్రతిష్ఠితాస్స యదా ప్రాణేన సహ సంయుజ్యతే తదా పశ్యతి నద్యో నగరాణి బహూని వివిధాని చ యదా వ్యానేన సహ సంయుజ్యతే తదా పశ్యతి దేవాంశ్చ ఋషీంశ్చ యదాఽపానేన సహ సంయుజ్యతే తదా పశ్యతి యక్షరాక్షస గన్ధర్వాన్ యదోదానేన సహ సంయుజ్యతే తదా పశ్యతి దేవలోకాన్ దేవాన్ స్కన్దం జయన్తం చేతి యదా సమానేన సహ సంయుజ్యతే తదా పశ్యతి దేవలోకా న్ధనా నిచ యదావైరంభేణ సహ సంయుజ్యతే తదా

పశ్యతి దృష్టం చాదృష్టంచ శ్రుతంచాఽశ్రుతం చ భుక్తం చాఽభుక్తంచ సచ్చాఽసచ్చ సర్వం పశ్య త్యథేమామే దశనాడ్యో భవన్తి తాసా మేకైకస్యాం ద్వా సప్తతి. ర్ద్వాసప్తతి శ్శాఖానాడీ సహస్రాణి భవన్తి [1]

తా:- హృదయముయొక్క మధ్యన ఎఱ్ఱని మాంసపుముద్దయున్నది. దీనియందు దహరము తామర మొగ్గ వలెను, కలువవలెను, అనేక విధములుగా వికసించియున్నదో. హృదయమునకు పది ఛిద్రములు (చిల్లులు) ఉన్నవి వేటియందు ప్రాణములు ఉన్నవో. అతడెప్పుడు ప్రాణముతో కలియునో అప్పుడు నదులను పలురకములైన చాల నగరములను చూచును. ఎప్పుడు వ్యానముతో కలియునో అప్పుడు దేవతలను ఋషులను చూచును. ఎప్పుడు అపానముతో కలియునో అప్పుడు యక్షరాక్షస గంధర్వులను చూచును. ఉదానముతో కలిసినప్పుడు దేవలోకములను దేవతలను, స్కందుని, జయంతుని చూచును సమానముతో కలిసినపుడు దేవలోకములను ధనములను చూచును. వైరంభునితో కలిసినపుడు దృష్టమును-అదృష్టమును, శ్రుతమును. అశ్రుతమును భుక్తమును, అభుక్తమును: సత్తును. అసత్తును, సర్వమునుచూచును. ఇచ్చట పదినాడులున్నవి. దానిలో ఒక్కొక్క నాడియందు డెబ్బదిరెండువేల శాఖా నాడులు (చిన్ననాడులు) ఉన్నవి.

మం. శ్లో॥ యస్మి న్నయ మాత్మా స్వపితి శబ్దానాం చ కరోత్యథ ద్వితీయే సంకోశే స్వపితి తదేమం చ లోకం పరంచలోకం పశ్యతి సర్వా న్ఛబ్దా న్విజానాతి స సమ్ప్రసాద ఇత్యా చక్షతే ప్రాణశ్శరీరం పరిరక్షతి హరితస్య నీలస్య పీతస్య లోహితస్య శ్వేతస్య నాడ్యో రుధి రస్య పూర్ణాః ధాత్రైత ద్దహరం పుణ్డరీకం కుముదమివాఽనేకధా వికసితం యథా కేశ స్సహస్రధా భిన్న స్తథా హితానామ నాడ్యో భవన్తి [2]

తా:- దానియందు ఆత్మ నిద్రించినపుడు శబ్దములు చేయును. ద్వితీయకోశమున నిద్రించినపుడు ఈ లోకమును, పరలోకమును చూచును. సర్వశబ్దములను తెలిసికొనును. అది సంప్రసాదమందురు. ప్రాణము శరీరమును రక్షించును. పచ్చని, నల్లని, పసుపుపచ్చని, ఎఱ్ఱని, తెల్లని నాడులు రక్తపూర్ణములై యుండును. ఈ దహరము తామర మొగ్గవలెను, కలువవలెను, అనేక విధములుగా వికసించియుండును. ఒక్క కేశము వెయ్యి విధముల చీలిన నెట్లుండునో ఆ నాడులట్లుండును.

మం. శ్లో॥ హృద్యాకాశే వరే కోశే దివోఽయ మాత్మా స్వపితి యత్ర సుప్తో నకఞ్చన కామం కామయతే నకఞ్చన స్వప్నం పశ్యతి నతత్ర దేవా న దేవలోకా న యజ్ఞా వా న మాతా న పితా న బన్ధు ర్న బాన్ధవో న స్తేనో న బ్రహ్మహా తేజస్కాయ మమృతం సలిల ఏ వేదం సలిలం వనం భూయ స్తేనైవ మార్గేణాజాగ్రాయ ధావతి సమ్రాడితి హోవాచ. [3]

తా:- హృదయాకాశమున, స్వర్గమున్న పరమైన లోకమున ఆత్మ నివసించును. ఎక్కడ నిద్రించినవాడు ఏ కోరికను కోరడో, ఏ స్వప్నమును చూడడో, అక్కడ దేవతలులేరు. దేవలోకములులేవు, యజ్ఞములులేవు, తల్లిలేదు, తండ్రిలేడు, బంధువులేడు, బాంధవుడుచేడు, దొంగలేడు, బ్రహ్మలేడు. తేజస్సు - కాయములేనిదే అమృతమయమైనది. అమృతమనగా సలిలమే; సలిలమన్నను వనమన్నను ఒక్కటే. ఆ మార్గమున అజాగ్రముననుపడవులెత్తువాడు సమ్రాట్టు - అని చెప్పెను.

## పంచమః ఖండః

మం.శ్లో॥ స్థానాని స్థానిభ్యో యచ్ఛతి నాడీ తేషాం నిబన్ధనమ్; చక్షురధ్యాత్మం ద్రష్టవ్య మధిభూత మాదిత్య స్తత్రాఽధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం య శ్చక్షుషి యో ద్రష్టవ్యే య ఆదిత్యే యో నాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సఞ్చరతి సోఽయమాత్మా తమాత్మానముపాసీతాఽజరమమృత మభయ మశోక మనన్తమ్, శ్రోత్ర మధ్యాత్మం శ్రోతవ్య మధిభూతం దిశ స్తత్రాఽధిదైవతం నాడీ తేషాం నిబద్ధనం యః శ్రోత్రే యః శ్రోతయితవ్యే యో దిక్షు యో నాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సఞ్చరతి సోఽయ మాత్మా తమాత్మాన ముపాసీ తాఽజర మమృత మభయ మశోక మనన్తమ్, నాసాధ్యాత్మం ఘ్రాతవ్య మధిభూతం పృథివీ తత్రాఽధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం యో నాసాయాం యో ఘ్రాతవ్యే యః పృథివ్యాం యోనాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యోహృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సఞ్చరతి సోఽయ మాత్మా [1]

తా:- స్థానములను స్థానులకు (స్థానముగలవాడికి) ఇచ్చును. నాడి వాటికి నిబంధనము. చక్షురింద్రియము అధ్యాత్మము. ద్రష్టవ్యము (చూడదగినవస్తువు) అధిభూతము, ఆదిత్యుడచ్చట అధిదైవతము. వాటికి నాడినిబంధనము. చక్షురింద్రియమందు, ద్రష్టవ్యమందు, ఆదిత్యునియందు, నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమందు, ఆనందమందు హృదయాకాశమందు, ఈ సర్వమందు, అంతరమందును ఎవడు సంచరించునో అతడే ఆత్మ, ఆ ఆత్మను అజరము, అమృతము, అభయము, అశోకము, అనంతమునుగా ఉపాసించవలెను. శ్రోత్రేంద్రియము అధ్యాత్మము. శ్రోతవ్యము అధిభూతము, దిక్కులు అధిదైవతము, వాటికి నాడి నిబంధనము. శ్రోత్రమందు, శ్రోతవ్యమందు, దిక్కులందు, నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమందు, ఆనందమందు, హృదయాకాశమందును, ఈ సర్వమందు, అంతరమందు, ఎవడు

సంచరించునో అతడే ఆత్మ. ఆ యాత్మను అజరుపు, అమృతుడు, అభయుడు, అశోకుడు, అనంతుడుగా ఉపాసించవలెను. నాస (ముక్కు) అధ్యాత్మము, ఘ్రాతవ్యము (వాసన చూడదగిన వస్తువు) అధిభూతము, పృథివి అధిదైవతము, నాడి వాటికి నిబంధనము. ఘ్రాణేంద్రియమందు, ఘ్రాతవ్యమందు, పృథివియందు, నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమందు, ఆనందమందు, హృదయాకాశమందు, ఈ సర్వమందు, అంతరమందు ఎవడు సంచరించునో అతడే ఆత్మ.

మం.శ్లో॥ తమాత్మాన ముపాసీతాऽజర మమృత మభయ మశోక మనన్తమ్, జిహ్వా అధ్యాత్మం
రసయితవ్య మధిభూతం వరుణ స్తత్రాధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం యో జిహ్వాయాం
యో రసయితవ్యే యో వరుణే యో నాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో
హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సఞ్చరతి సోऽయ మాత్మా త మాత్మాన
ముపాసీ తాऽజర మమృత మభయ మశోక మనన్తమ్. [2]

తా :- ఆ యాత్మను అజరము, అమృతము, అభయము, అశోకము, అనంతముగా ఉపాసించవలెను. జిహ్వ అధ్యాత్మము, రసయితవ్యము (రుచిచూడదగిన వస్తువు) అధిభూతము, వరుణుడక్కడ అధిదైవతము. నాడి వాటికి సిబంధనము, జిహ్వాయందు, రసయితవ్యమందు, వరుణునందు, నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమంచు, ఆనందమందు, హృదయాకాశమందు, ఈ అంతరమందు ఎవడు సంచరించునో అతడే ఆత్మ. అజరుడు, అమృతుడు, అభయుడు, అశోకుడు, అనంతుడునైన ఆ యాత్మను ఉపాసించవలెను.

మం. శ్లో॥ త్వగధ్యాత్మం స్పర్శయితవ్య మధిభూతం వాయు స్తత్రాధిదైవతం నాడీ తేషాం
నిబన్ధనం య స్త్వచి యః స్పర్శయితవ్యే యో వాయౌ యో నాడ్యాం యః ప్రాణే యో
విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మి న్నన్తరే సంచరతి సోऽయ
మాత్మా త మాత్మాన ముపాసీతాజర మమృత మభయ మశోక మనన్తమ్. [3]

తా:- త్వక్కు (చర్మము) అధ్యాత్మము స్పర్శయితవ్యము అధిభూతము, వాయువచ్చట అధిదైవతము, నాడి వాటికి నిబంధనము. త్వక్కునందు, స్పర్శయితవ్యమునందు, వాయువునందు, నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమందు, ఆనందమందు, హృదయాకాశమందు, ఈ సర్వమందు, అంతరమందు నెవడు సంచరించునో అతడే ఆత్మ. అజరుడు, అమృతుడు, అభయుడు, అశోకుడు, అనంతుడునైన ఆ యాత్మను ఉపాసించవలెను.

మం.శ్లో॥ మనోऽధ్యాత్మం మన్తవ్య మధిభూతం చన్ద్ర స్తత్రాధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం
యో మనసి యో మన్తవ్యే య శ్చన్ద్రే యో నాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే
యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సంచరతి సోऽయ మాత్మా త మాత్మాన
ముపాసీతాऽజర మమృత మభయ మశోక మనన్తమ్, బుద్ధి రధ్యాత్మం బోద్ధవ్య మధి

భూతం బ్రహ్మ తత్రాఽధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం యో బుద్ధౌ యో బోద్ధవ్యే యో బ్రహ్మణి యో నాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సంచరతి సోఽయమాత్మా తమాత్మాన ముపాసీతాఽజర మమృత మభయ మశోక మనన్తమ్, అహంకారోఽధ్యాత్మ మహం కర్తవ్యమధి భూతం రుద్రస్తత్రాఽధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం యోఽహంకారే యోఽహం కర్తవ్యే యో రుద్రే యో నాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సంచరతి సోఽయమాత్మా తమాత్మానముపాసీతాఽజరమమృత మభయ మశోక మనన్తమ్. [4]

తా:- మనస్సు అధ్యాత్మము, మంతవ్యము (మననము చేయదగినది) అధిభూతము, చంద్రుడు అధిదైవతము, నాడి వాటికి నిబంధనము; మనస్సునందు, మంతవ్యమందు, చంద్రునియందు, నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమందు, ఆనందమందు, హృదయాకాశమందు, ఈ సర్వమందు, అంతరమందు నెవడు సంచరించునో వాడే ఆత్మ. ఆ యాత్మను అజరుడు, అమృతుడు, అభయుడు, అశోకుడు అనంతుడుగా ఉపాసించవలెను. బుద్ధి అధ్యాత్మము, బోద్ధవ్యము (తెలియదగినది) అధిభూతము, బ్రహ్మ అధిదైవతము, నాడి వాటికి నిబంధనము; బుద్ధియందు, బోద్ధవ్యమందు, బ్రహ్మయందు నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమందు, ఆనందమందు, హృదయకాశమందు, ఈ సర్వమందు, అంతరమందెవడు సంచరించునో అతడే ఆత్మ. ఆ యాత్మను అజరుడుగా, అమృతుడుగా, అభయుడుగా, అశోకుడుగా, అనంతుడుగా ఉపాసించవలెను. అహంకారము, అధ్యాత్మము; అహంకర్తవ్యము అధిభూతము; రుద్రుడధిదైవతము, నాడి వాటికి నిబంధనము; ఎవడు అహంకారమందు, అహంకర్తవ్యమందు, రుద్రునందు నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమందు, ఆనందమందు, హృదయాకాశమందు, ఈ సర్వమందు సంచరించునో అతడే ఆత్మ. అజరుడు, అమృతుడు అభయుడు, అశోకుడు, అనంతుడునైన ఆ యాత్మను ఉపాసించవలెను.

మం.శ్లో॥ చిత్త మధ్యాత్మం చేతయితవ్య మధిభూతం క్షేత్రజ్ఞస్తత్రాఽధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం యశ్చిత్తే యశ్చేతయితవ్యే యః క్షేత్రజ్ఞే యో నాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సంచరతి సోఽయమాత్మా తమాత్మాన ముపాసీతాఽజర మమృత మభయ మశోక మనన్తమ్, వాగధ్యాత్మం వక్తవ్య మధిభూతమగ్నిస్తత్రాధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం యో వాచి యో వక్తవ్యే యోఽగ్నౌ యో నాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సంచరతి సోఽయమాత్మా [5]

తా - చిత్తము అధ్యాత్మము చేతయితవ్యము (చిత్తముతో తెలియవగినది) అధిభూతము క్షేత్రజ్ఞుడు అధిదైవతము నాడి వాటికి నిబంధనము చిత్తమందు చేతయితవ్యమందు క్షేత్రజ్ఞునియందు నాడియందు ప్రాణమందు విజ్ఞానమందు ఆనందమందు హృదయాకాశమందు ఈ సర్వమందు అంతరమందు ఎవడు సంచరించునో వాడే ఆత్మ ఆ యాత్మను అజరముగా అమృతముగా అభయముగా అశోకముగా అనంతముగా ఉపాసించవలెను వాక్కు అధ్యాత్మము వక్తవ్యము (చెప్పవలసినది) అధిభూతము అగ్ని అధిదైవతము నాడి వాటికి నిబంధనము వాక్కునందు వక్తవ్యమునందు అగ్నియందు నాడియందు ప్రాణమందు విజ్ఞానమందు ఆనందమందు హృదయాకాశమందు ఈ సర్వమందు అంతరమందెవడు సంచరించునో వాడే ఆత్మ

మం శ్లో తమాత్మాన ముపాసీతాఽజర మమృత మభయ మశోక మనన్తమ్, హస్తా వధ్యాత్మ మాదాతవ్య మధిభూత మిన్ద్రస్తత్రాఽధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం యో హస్తే య ఆదాతవ్యే య ఇన్ద్రే యో నాడ్యాం య ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మి న్నన్తరే సంచరతి సోఽయమాత్మా త మాత్మాన ముపాసీతాఽజర మమృత మభయ మశోక మనన్తమ్ [6]

రా - ఆ యాత్మను అజరము అమృతము అభయము అశోకము అనంతముగా ఉపాసించవలెను హస్తములు అధ్యాత్మము ఆదాతవ్యము (గ్రహింపదగినది) అధిభూతము ఇంద్రుడు అధిదైవతము నాడి వాటికి నిబంధనము హస్తమందు ఆదాతవ్యమందు ఇంద్రునియందు నాడియందు ప్రాణమందు విజ్ఞానమందు ఆనందమందు హృదయాకాశమందు ఈ సర్వమందు అంతరమందెవడు సంచరించునో వాడే ఆత్మ ఆ యాత్మను అజరము అమృతము అభయము అశోకము అనంతముగా ఉపాసించవలెను

మం శ్లో పాదా వధ్యాత్మం గన్తవ్య మధిభూతం విష్ణుస్తత్రాఽధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం య పాదే యో గన్తవ్యే యో విష్ణౌ యో నాడ్యాం య ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మి న్నన్తరే సంచరతి సోఽయమాత్మా త మాత్మాన ముపాసీతాఽజర మమృత మభయ మశోక మనన్తమ్ పాయు రధ్యాత్మం విసర్జయితవ్య మధిభూతం మృత్యు స్తత్రాఽధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం య పాయౌ యో విసర్జయితవ్యే యో మృత్యౌ యో నాడ్యాం య ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిం త్సర్వస్మి న్నన్తరే సంచరతి సోఽయమాత్మా తమాత్మాన ముపాసీతాఽజరమమృత మభయ మశోక మనన్తమ్ [7]

తా:- పాదములు అధ్యాత్మము, గంతవ్యము (వెళ్ళవలసినది) అధిభూతము, విష్ణువు అధిదైవతము, నాడి వాటికి నిబంధనము. పాదమందు, గంతవ్యమందు, విష్ణునందు, నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమందు, ఆనందమందు, హృదయాకాశమందు, ఈ సర్వమందు అంతరమందు ఎవడు సంచరించునో అతడే ఆత్మ. ఆ యాత్మను అజరము, అమృతము, అభయము, అశోకము, అనంతముగా ఉపాసించవలెను. పాయువు (మలవిసర్జనావయవము) అధ్యాత్మము, విసర్జయితవ్యము అధిభూతము, మృత్యువు అధిదైవతము, నాడి వాటికి నిబంధనము, పాయువునందు, విసర్జయితవ్యమునందు, మృత్యువునందు, నాడియందు, ప్రాణమందు, విజ్ఞానమందు, ఆనందమందు, హృదయాకాశమందు, ఈ సర్వమందు అంతరమందు ఎవడు సంచరించునో అతడే ఆత్మ. ఆ యాత్మను అజరము, అమృతము, అభయము, అశోకము, అనంతముగా ఉపాసించవలెను.

మం.శ్లో॥ఉపస్థోఽధ్యాత్మ మానన్దయితవ్య మధిభూతం ప్రజాపతిస్తత్రాధిదైవతం నాడీ తేషాం నిబన్ధనం య ఉపస్థే య ఆనన్దయితవ్యే యః ప్రజాపతౌ యో నాడ్యాం యః ప్రాణే యో విజ్ఞానే య ఆనన్దే యో హృద్యాకాశే య ఏతస్మిన్ సర్వస్మిన్నన్తరే సంచరతి సోఽయమాత్మా త మాత్మాన ముపాసీతాఽజర మ్మృమత మభయ మశోక మనన్తమ్, ఏష సర్వజ్ఞ ఏష సర్వేశ్వర ఏష సర్వాధిపతి రేషోఽన్తర్యా మ్యేష యోని స్సర్వస్య సర్వసౌఖ్యై రుపాస్య మానో న చ సర్వసౌఖ్యా నుపాస్యతి వేదశాస్త్రై రుపాస్య మానో నచ వేదశాస్త్రాణ్యుపాస్యతి యస్యాఽన్న మిదం సర్వం న చ యోఽన్నం భవత్యతః[8]

తా:- ఉపస్థ (మర్మాంగము) అధ్యాత్మము, ఆనందయితవ్యము (ఆనందింపదగినది) అధిభూతము ప్రజాపతి అధిదైవతము, నాడి వాటికి నిబంధనము: ఉపస్థయందు, ఆనందయితవ్యమునందు, ప్రజాపతియందు నాడియందు. ప్రాణమందు విజ్ఞానమందు, ఆనందమందు. హృదయాకాశమందు, ఈ సర్వమునందు అంతరమందెవడు సంచరించునో అతడే ఆత్మ. ఆ యాత్మను అజరము, అమృతము, అభయము, అశోకము, అనంతముగా ఉపాసించవలెను. ఇతడే సర్వజ్ఞుడు. ఇతడే సర్వేశ్వరుడు. సర్వాధిపతి, అంతర్యామి, సర్వజగత్తునకు కారణము. సర్వసౌఖ్యములచే ఉపాసింపబడువాడు. సర్వసౌఖ్యముల నుపాసించడు: వేదశాస్త్రములచే ఉపాసింపబడువాడు. వేదశాస్త్రముల నుపాసించడు. ఈ సర్వము నతనికి అన్నము (తినదగినది) ఎవడు అన్నముకాడో .

మం.శ్లో॥పరం సర్వనయన ప్రశస్తాన్నమయో భూతాత్మా ప్రాణమయ ఇంద్రియాత్మా మనోమయ సంకల్పాత్మా విజ్ఞానమయః కాలాత్మాఽఽనన్దమయో లయాత్మైకత్వాన్నాస్తి ద్వైతం కుతో మర్త్యం నాస్త్యమృతం కుతో నాన్తః ప్రజ్ఞో న బహిః ప్రజ్ఞో నోభయతః ప్రజ్ఞో న ప్రజ్ఞానఘనో న ప్రజ్ఞో నాఽప్రజ్ఞోఽపి నోవిదితం వేద్యం నాస్తీత్యేత న్నిర్వాణమను శాసన మితి వేదాఽను శాసనమితి వేదాను శాసనమ్. [9]

తా:- ఈ కారణమువలన పరమైన (ఉత్కృష్టమైన) సర్వనయన ప్రశస్తమైన అన్నమయుడు, భూతాత్మ, ప్రాణమయుడు ఇంద్రియాత్మ, మనోమయుడు సంకల్పాత్మ. విజ్ఞానమయుడు కాలాత్మ, ఆనందమయుడు లయాత్మ. ఒక్కడే కనుక ద్వైతములేదు. ఎట్లుండును? మర్త్యం (మరణించు స్వభావము) లేదు. అమృతము. ఎందుకుకాదు? అంతః ప్రజ్ఞుడుకాడు, బహిః ప్రజ్ఞుడుకాడు. ఉభయతః ప్రజ్ఞుడునుకాడు; ప్రజ్ఞానఘనుడునుకాడు ప్రజ్ఞుడుకాడు, అప్రజ్ఞుడుకాడు, విదితము (తెలియబడినది) కాదు: వేద్యము (తెలియదగినది) కాదు, ఉన్నాదన్నదే నిర్వాణము. ఇది అనుశాసనము, ఇదే వేదానుశాసనము.

## షష్ఠః ఖండః

మం.శ్లో॥నైవేహ కిఞ్చనాగ్ర ఆసీ దమూల మనాధారా ఇమాః ప్రజాః ప్రజాయంతే దివ్యోదేవ ఏకోనారాయణ శ్చక్షుశ్చ ద్రష్టవ్యంచ నారాయణః శ్రోత్రం చ శ్రోతవ్యం చ నారాయణో ఘ్రాణశ్చ ఘ్రాతవ్యంచ నారాయణో జిహ్వా చ రసయితవ్యంచ నారాయణో త్వక్చ స్పర్శయితవ్యంచ నారాయణో మనశ్చ మన్తవ్యంచ నారాయణో బుద్ధిశ్చ బోద్ధవ్యంచ నారాయణో ఽహంకార శ్చాహఙ్కర్తవ్యంచ నారాయణ శ్చిత్తంచ చేతయితవ్యంచ నారాయణో వాక్చ వక్తవ్యంచ నారాయణో హస్తౌ చాదాతవ్యంచ నారాయణః పాదౌచ గన్తవ్యంచ నారాయణః పాయుశ్చ విసర్జయితవ్యం చ నారాయణ ఉపస్థశ్చాఽనన్దయితవ్యంచ నారాయణో ధాతా విధాతా కర్తా వికర్తా దివ్యో దేవ ఏకో నారాయణః [1]

తా:- ఇక్కడముందు (సృష్టికిముందు) ఏమియులేదు. అమూలముగా ఆధారములేకుండ ఈ ప్రజలుపుట్టిరి. దివ్యుడైన దేవుడొక్కడే నారాయణుడు. నేత్రము, ద్రష్టవ్యమును నారాయణుడే. శ్రోత్రము, శ్రోతవ్యము నారాయణుడే. ఘ్రాణము ఘ్రాతవ్యము నారాయణుడే. జిహ్వ, రసయితవ్యము నారాయణుడే. త్వక్కు, స్పర్శయితవ్యము నారాయణుడే, మనస్సు, మంతవ్యమును, బుద్ధి, బోద్ధవ్యమును, అహంకారము, అహంకర్తవ్యమును, చిత్తము, చేతయితవ్యమును; వాక్కు, వక్తవ్యమును, హస్తములు, ఆదాతవ్యమును, పాదములు, గంతవ్యమును, పాయువు, విసర్జయితవ్యమును, ఉపస్థ, ఆనందయితవ్యమును నారాయణుడే. ధాత, విధాత, కర్త, వికర్తయు దివ్యుడైన దేవుడు నారాయణుడొక్కడే.

మం.శ్లో॥ఆదిత్యా రుద్రామరుతో వసవోఽశ్వినావృచో యజూగ్ంషి సామానిమన్త్రా అగ్ని రాజ్య మాహుతి ర్నారాయణ ఉద్భవ స్సమ్భవో దివ్యో దేవ ఏకోనారాయణో మాతా పితా భ్రాతా నివాస శ్శరణం సుహృద్గతి ర్నారాయణో విరాజా సుదర్శనా జితా సౌమ్యా

మోఘా కుమారామృతా సత్యా సుమధ్యమా నాసీరా శిశురాసురా సూర్యా భాస్వతీ విజ్ఞేయాని నాడీనామాని దివ్యాని గిరతి గాయతి వా వర్షతి [2]

తా - ఆదిత్యులు రుద్రులు మరుత్తులు వసువులు, అశ్వినీదేవతలు ఋక్కులు యజుస్సులు సామములు మంత్రములు అగ్ని ఆజ్యము ఆహుతియు నారాయణుడే ఉద్భవము సంభవము దివ్యుడైన దేవుడొక్క నారాయణుడే తల్లి తండ్రి అన్న-దమ్ములు నివాసము శరణము (దిక్కు) సుహృదతియు నారాయణుడే నాడుల పేర్లు - విరాజ సుదర్శన జిత సౌమ్య మోఘ కుమార అమృత సత్య సుమధ్యమ నాసిర శిశువు ఆసుర సూర్య భాస్వతి అనునవి నాడుల దివ్యనామములు గ్రాసును, పాడును వర్షించును

మం. శ్లో॥ వరుణోఽర్యమాచన్ద్రమా కలా కవిర్ధాతా బ్రహ్మ ప్రజాపతిర్మఘవా దివసాశ్చాఽర్ధ దివసాశ్చ కలాః, కల్పా శ్చోర్ధ్వం చ దిశశ్చ సర్వం నారాయణః పురుష ఏవేదగ్ం సర్వం యద్భూతం యచ్చ భవ్యం తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యన్తి సూరయః. దివీవ చక్షురాతతం తద్వి ప్రాసో విపన్యవో జాగృవాగ్ం స స్సమిన్ధతే విష్ణో ర్యత్పరమం పదమ్ తదేత న్నిర్వాణాఽనుశాసన మితి వేదాఽనుశాసన మితి వేదానుశాసనమ్ [3]

తా - వరుణుడు అర్యముడు చంద్రుడు కల కవి ధాత బ్రహ్మ ప్రజాపతి ఇంద్రుడు దినములు అర్ధదినములు కలలు కల్పములు ఊర్ధ్వభాగము దిక్కులు సర్వము నారాయణుడే భూతము భవిష్యత్తు సర్వము పురుషుడే విష్ణువుయొక్క ఆ పరమమైన పదమును (స్థానమును) విద్వాంసులెప్పుడును చూచెదరు ద్యులోకమున తేజస్సు వ్యాపించియుండును పండితులైన విప్రులు జాగరితులై దానినెరుగుదురు ఏది విష్ణువుయొక్క పరమపదమో ఇది నిర్వాణానుశాసనము ఇదే వేదానుశాసనము

## సప్తమః ఖండః

మం. శ్లో॥ అన్తశ్శరీరే నిహితో గుహాయా మజ ఏకో నిత్యో యస్య పృథివీ శరీరం యః పృథివీ మన్తరే సఞ్చరన్ యం పృథివీ న వేద యస్యాఽపశ్శరీరం యోఽపోఽన్తరే సఞ్చర న్యమాపోస్య విదు ర్యస్య తేజశ్శరీరం యస్తేజోఽంతరే సఞ్చరన్యం తేజో నవేద య స వాయు శ్శరీరం యో వాయు మన్తరే సఞ్చర న్యం వాయు ర్న వేద యస్యాఽకాశ

శ్శరీరం య ఆకాశ మన్తరే సఞ్చర న్య మ్యాకాశో న వేద; యస్య మనశ్శరీరం యో మనో౽న్తరే సఞ్చర న్యం మనో నవేద; యస్య బుద్ధి శ్శరీరం యో బుద్ధి మన్తరే సఞ్చర న్యం బుద్ధి ర్న వేద; యస్యా౽హఙ్కార శ్శరీరం యో౽హఙ్కార మన్తరే సఞ్చర న్య మహఙ్కారో న వేద యస్య చిత్తం శరీరం య శ్చిత్త మన్తరే సఞ్చర న్యం చిత్తం న వేద యస్యా౽వ్యక్తం శరీరం యో౽వ్యక్త మన్తరే సంచర న్య మవ్యక్తం న వేద; యస్యా౽క్షరం శరీరం యో౽క్షర మన్తరే సఞ్చర న్య మక్షరం న వేద; యస్య మృత్యు శ్శరీరం యో మృత్యుమన్తరే సంచరన్యం మృత్యు ర్న వేద [1]

తా:- శరీరమునకు లోపలనున్న గుహయందు ఏకము, నిత్యుడు, అజుడునగు ఆత్మయున్నాడు. ఎవనికి పృధివి శరీరమో, పృథివిలోపల తిరుగుచున్నను ఎవనిని పృథివి యెరుగదో, ఎవనికి జలములు శరీరమో, ఎవడు జలములందు సంచరించుచున్నను జలములెవనినెరుగవో, ఎవనికి తేజస్సు (అగ్ని) శరీరమో, ఎవడు తేజస్సులోపల సంచరించుచున్నను తేజస్సెవనినెరుగదో; ఎవనికి వాయువు శరీరమో, ఎవడు వాయువు లోపల తిరుగుచున్నను, వాయునెవనినెరుగదో, ఎవనికి ఆకాశము శరీరమో, ఎవడు ఆకాశములోపల తిరుగుచున్నను ఆకాశమెవని నెరుగదో; మనస్సెవనికి శరీరమో, ఎవడు మనోంతరమున సంచరించుచున్నను మనస్సెవని నెరుగదో; బుద్ధి యెవనికి శరీరమో, ఎవడు బుద్ధిలో సంచరించుచున్నను బుద్ధి యెవని నెరుగదో; అహంకారము ఎవని శరీరమో, ఎవడహంకారము లోపల తిరుగుచున్నను, అహంకారమెవని నెరుగదో; చిత్తమెవని శరీరమో, ఎవడు చిత్తములోపల సంచరించుచున్నను చిత్తమెవనినెరుగదో; ఎవని కవ్యక్తము శరీరమో, ఎవడవ్యక్తములోపల తిరుగుచున్నను, అవ్యక్తమెవని నెరుగదో, ఎవని కక్షరము శరీరమో. ఎవడు అక్షరము లోపల తిరుగుచున్నను, అక్షరమెవనినెరుగదో; ఎవనికి మృత్యువు శరీరమో, ఎవడు మృత్యువులో తిరుగుచున్నను మృత్యువెవని నెరుగదో.

మం.శ్లో॥ స ఏష సర్వభూతా౽న్తరా త్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః ఏతాం విద్యా మపాన్తరతమాయ దదావపాన్తరతమో బ్రహ్మణే దదౌ బ్రహ్మ ఘోరాంగిరసే దదౌ ఘోరాం గిరా రైక్వాయ దదౌ రైక్వో రామాయ దదౌ రామ స్సర్వేభ్యో భూతేభ్యో దదా విత్యేవం నిర్వాణ మనుశాసన మితే వేదా౽నుశాసన మితి వేదా౽నుశాసనమ్. [2]

తా:- అట్టి ఇతడు సర్వభూతములకంతరాత్మయైనవాడు, పాపముల పోగొట్టువాడు, దివ్యదేవుడొక్క నారాయణుడే. నారాయణుడు ఈ విద్యను అపాంతరతమునకిచ్చెను. అతడు బ్రహ్మకిచ్చెను. బ్రహ్మ ఘోరాంగిరసున కిచ్చెను. అతడు రైక్వునకిచ్చెను. రైక్వుడు రామునకిచ్చెను. రాముడన్ని భూతములకు (ప్రాణులకు) ఇచ్చెను. ఇది నిర్వాణ ప్రదమైన అనుశాసనము. ఇది వేదానుశాసనము.

## అష్టమః ఖండః

మం.శ్లో॥అన్తశ్శరీరే నిహితో గుహాయాం శుద్ధస్సోఽయమాత్మా సర్వస్య మేదో మాంస క్లేదావకీర్ణే శరీరమధ్యేఽత్యన్తోపహతే చిత్రభిత్తి ప్రతీకాశే గన్ధర్వనగరోపమే కదళీగర్భవన్నిస్సారే జలబుద్బుదవచ్చఞ్చలే నివసన్త మాత్మాన మచిన్త్యరూపం దివ్యం దేవ మసంగం శుద్ధం తేజస్కాయం సర్వరూపం సర్వేశ్వర మచిన్త్య మశరీరం నిహితం గుహాయా మమృతం విభ్రాజమాన మానందం తం పశ్యతి విద్వాంసస్తేన యేన పశ్యన్తి. [1]

తా:- శుద్ధుడైన ఆ ఆత్మ శరీరములోపల గుహయందున్నాడు. అందరికి మేదస్సు, మాంసము యొక్క తడితోకూడిన, మిక్కిలి రక్షితమైయున్న శరీర మధ్యభాగమున,— అది బొమ్మలగోడవంటిది, గంధర్వనగరము వంటిది (ఈ క్షణమున ఉన్నట్లుండి మరు క్షణమున ఉండనిది) అరటి స్తంభమువలె నిస్సారమైనది; దానిలో నివసించు ఆత్మను— అది అచింత్యరూపము, దివ్యమైనది, దేవుడైనది (ప్రకాశించునది) సంబంధములేనిది; శుద్ధమైనది, తేజస్సుకలది. సర్వజగత్తుయొక్క రూపమైనది. సర్వేశ్వరుడైనది. అచింత్యమైనది ఆశరీరము గుహలోనున్నది. అమరమైనది ప్రకాశించునట్టిది. ఆనందముకలది. అట్టి ఆత్మను విద్వాంసులైన యోగులు కనుగొందురు. దేనితో చూతురో.

## నవమః ఖండః

మం.శ్లో॥అథహైనం రైక్వః ప్రపచ్ఛ భగవన్ కస్మిన్ సర్వేఽస్తం గచ్ఛంతీతి,తస్మై సహోవాచ చక్షురేవాఽప్యేతి యచ్చక్షురేవాఽస్తమేతి ద్రష్టవ్య మేవాఽప్యేతి యో ద్రష్టవ్య మేవాఽస్తమేత్యాదిత్య మే వాఽప్యేతి య ఆదిత్య మేవాఽస్త మేతి విరాజ మేవా ప్యేతి యో విరాజమేవాఽస్త మేతి ప్రాణమేవాఽప్యేతి యః ప్రాణమేవాస్త మేతి విజ్ఞాన మే వాప్యేతి యోవిజ్ఞానమే వాస్తమే త్యానన్దమేవా ప్యేతి య ఆనన్ద మేవాస్త మేతి తురీయ మే వాప్యేతి య స్తురీయ మేవాస్తమేతి త దమృత మభయ మశోక మనన్తం నిర్బీజ మేవాప్యే తీతి హోవాచ శ్రోత్రమే వాప్యేతి యశ్శ్రోత్ర మే వాస్తమేతి శ్రోతవ్య మేవా ప్యేతి య శ్శ్రోతవ్య మే వాస్తమేతి దిశ మేవాప్యేతి యో దిశ మేవాస్తమేతి సుదర్శనమే వాప్యేతి యస్సుదర్శనమే వాస్తమే త్యపాన మేవాప్యేతి యోపానమే వాస్తమేతి విజ్ఞాన మేవా ప్యేతి యోవిజ్ఞాన మేవాస్తమే త్యానన్ద మే వాప్యేతి య ఆనన్దమే వాస్తమేతి తురీయ మే వాప్యేతి య స్తురీయ మేవాస్త మేతి త దమృత మభయ మశోక మనన్తం నిర్బీజ మేవాప్యేతీతి హోవాచ [1]

తా:- ఇతనిని రైక్వుడు ప్రశ్నించెను- "హే భగవన్! ఈ సర్వము దేనియందు అస్తమించును?" అని అతడు రైక్వునితో పలికెను. చక్షుస్సును పొందును. చక్షుస్సే అస్తమించును. ద్రష్టవ్యమును పొందును. ద్రష్టవ్యమస్తమించును. ఎవడు సూర్యుని అస్తమింపజేయునో, అతడు సూర్యుని పొందును. విరాజునిపొందును. విరాజుని అస్తమింపజేయును. ప్రాణమునుపొందును. ప్రాణమున స్తమింపజేయును. విజ్ఞానమునుపొందును. విజ్ఞానమున స్తమింపజేయును. ఆనందమును పొందును. ఆనందమున స్తమింపజేయును. తురీయమును పొందును, తురీయమున స్తమింపజేయును. అది అమృతము, అభయము, అశోకము, అనంతము, నిర్బీజమును పొందును అని చెప్పెను. శ్రోత్రమును పొందును. శ్రోత్రమున స్తమింపజేయును. శ్రోతవ్యమునుపొందును. శ్రోతవ్యమును అస్తమింపజేయును. దిక్కునుపొందును. దిక్కున స్తమింపజేయును. సుదర్శనమునుపొందును. సుదర్శనమున స్తమింపజేయును. అపానమును పొందును. అపానమున స్తమింపజేయును. విజ్ఞానమును పొందును, విజ్ఞానమును అస్తమింపజేయును. ఆనందమును పొందును. ఆనందమున స్తమింపజేయును, తురీయమును పొందును. తురీయము న స్తమింపజేయును. అది అమృతము, అభయము, అశోకము, అనంతము, నిర్బీజమునుకూడ పొందును అనెను.

మం. శ్లో॥ నాసామేవా ప్యేతి యో నాసా మేవా స్తమేతి ఘ్రాతవ్య మేవా ప్యేతి యో ఘ్రాతవ్య మేవా స్తమేతి పృథివీ మేవాప్యేతి పృథివీ మేవా స్త మేతి జితా మేవాప్యేతి యోజితా మేవా స్తమేతి వ్యానమేవాప్యేతి యోవ్యానమే వా స్తమేతి విజ్ఞాన మేవా ప్యేతి యోవిజ్ఞానమే వా స్తమే త్యానన్ద మేవాప్యేతి య ఆనన్ద మేవా స్తమేతి తురీయ మేవా ప్యేతి య స్తురీయ మేవా స్తమేతి తదమృత మభయ మశోక మన న్తం నిర్బీజ మేవా ప్యేతీతి హోవాచ[2]

తా:- నాసను (ముక్కును) పొందును. నాసన స్తమింపజేయును. ఘ్రాతవ్యమును పొందును. ఘ్రాతవ్యము న స్తమింపజేయును. పృథివినిపొందును. పృథివిన స్తమింపజేయును. జితనుపొందును. జితన స్తమింపజేయును.వ్యానమును పొందును. వ్యానమున స్తమింపజేయును. విజ్ఞానమునుపొందును. విజ్ఞానము న స్తమింపజేయును. ఆనందమును పొందును. ఆనందము న స్తమింపజేయును. తురీయమును పొందును. తురీయము న స్తమింపజేయును. అది అమృతము, అభయము అశోకము, అనంతము, నిర్బీజమునే పొందును అనెను.

మం.శ్లో॥ జిహ్వామే వాప్యేతి యోజిహ్వా మేవా స్తమేతి రసయితవ్య మేవా ప్యేతి యో రసయి తవ్య మేవాఽ స్తమేతి వరుణ మేవాప్యేతి యో వరుణ మేవా స్తమేతి సౌమ్యమేవా ప్యేతి యస్సౌమ్య మేవా స్తమే త్యుదాన మేవాప్యేతి య ఉదాన మేవా స్తమేతి విజ్ఞానమేవా ప్యేతి యోవిజ్ఞానమేవా స్తమే త్యానన్దమే వాప్యేతి య ఆనన్ద మేవా స్త మేతి తురీయ మే వాప్యేతి య స్తురీయ మేవా స్తమేతి [3]

తా - జిహ్వను పొందును జిహ్వనెవడ స్తమింపనో రసయితవ్యమును పొందును రసయితవ్యము న స్తమింపజేయును వరుణుని పొందును వరుణున స్తమింపజేయును సౌమ్యుని పొందును సౌమ్యున స్తమింపజేయును ఉదానమును పొందును ఉదానమున స్తమింపజేయును విజ్ఞానమును ఆనందమును తురీయమును పొందను విజ్ఞానమును ఆనందమును తురీయమును అ స్తమింపజేయును

మం శ్లో॥ త దమృత మభయ మశోక మన న్తం నిర్బీజ మేవాప్యేతీతి హోవాచ త్వచమే వాప్యేతి య స్త్వచ మేవా స్తమేతి స్పర్శయితవ్య మేవాప్యేతి యః స్పర్శయితవ్య మేవా స్త మేతి వాయుమే వాప్యేతి యోవాయుమే వా స్తమేతి మోఘు మేవాప్యేతి యో మోఘుమే వా స్తమేతి సమానమే వాప్యేతి మే య స్సమాన మే వా స్త మేతి విజ్ఞాన మే వాప్యేతి యో విజ్ఞాన మేవా స్తమే త్యానన్దమేవాప్యేతి య ఆనన్ద మేవాఽ స్త మేతి తురీయ మేవాప్యేతి య స్తురీయ మేవా స్తమేతి త దమృత మభయ మశోక మనంతం నిర్బీజ మేవాప్యేతీతి హోవాచ, వాచమేవాప్యేతి యోవాచ మేవా స్తమేతి వ క్తవ్య మేవాప్యేతి యోవ క్తవ్య మేవా స్తమేత్యగ్ని మేవాప్యేతి యోఽగ్ని మేవాఽ స్తమేతి కుమార మేవాప్యేతి [4]

తా - అది అమృతము అభయము అశోకము అనంతము నిర్బీజమునే పొందును అనెను త్వక్కునే పొందును త్వక్కు న స్తమింపజేయును స్పర్శయితవ్యమును పొందును స్పర్శయితవ్యమున స్తమింపజేయును వాయువును పొందును వాయువునే అ స్తమించును. మోఘుమును పొందును మోఘుమునే అ స్తమించును సమానమును పొందును సమానమున స్తమించును విజ్ఞానమును ఆనందమును తురీయమును పొందును ఆ విజ్ఞానమును, ఆనందమును తురీయమును అ స్తమింపజేయును అది అమృతము అభయము అశోకము అనంతము నిర్బీజమునే పొందును అనెను వాక్కునే పొందును వాక్కునే అ స్తమించును వ క్తవ్యమును పొందును వ క్తవ్యమున స్తమించును అగ్నిని పొందును అగ్నినే అ స్తమించును కుమారుని పొందును

మం శ్లో॥ యః కుమార మేవా స్తమేతి వై రంభ మేవాప్యేతి యో వై రమ్భమే వా స్త మేతి విజ్ఞాన మేవాప్యేతి యో విజ్ఞాన మేవా స్త మేత్యానంద మేవాప్యేతి య ఆనన్ద మేవా స్తమేతి తురీయ మేవాప్యేతి య స్తురీయ మేవా స్త మేతి త దమృత మభయ మశోక మన న్తం నిర్బీజ మేవా ప్యేతీతి హోవాచ [5]

తా - ఎవడు కుమారునే అ స్తమింపునో వై రంభమును పొందును వై రంభము నెవడ స్తమించునో,

విజ్ఞానమును, ఆనందమును, తురీయమును పొందును. ఎవడు విజ్ఞాన, ఆనంద, తురీయముల నస్తమించునో అతడు అమృతుడు, అభయుడు, అశోకుడు, అనంతుడు. నిర్బీజమునే పొందుననెను.

మం.శ్లో॥హస్తమేవా ప్యేతి యో హస్త మేవాస్త మేత్యా దాతవ్యమే వాప్యేతి య ఆదాతవ్య మేవాస్త మేతీంద్ర మేవాప్యేతి య ఇన్ద్రమేవాస్త మే త్యమృతమే వాప్యేతి యోఽమృత మేవాస్త మేతి ముఖ్య మేవాప్యేతి యో ముఖ్య మేవాస్త మేతి విజ్ఞాన మేవాప్యేతి యో విజ్ఞాన మేవాస్తమే త్యానంద మేవాప్యేతి య ఆనంద మేవాస్తమేతి తురీయ మేవాప్యేతి యస్తురీయ మేవాస్తమేతి [6]

తా:- హస్తమును పొందును. ఎవడా హస్తమునే అస్తమించునో, ఆదాతవ్యమును పొందును. ఆదాతవ్యమునే అస్తమించును. ఇంద్రునిపొందును. ఎవడా యింద్రునే అస్తమించునో, అమృతమునుపొందును. అమృతమునే అస్తమించును. ముఖ్యమునుపొందును. ముఖ్యమునే అస్తమించును. విజ్ఞానమును, ఆనందమును, తురీయమును పొందును. విజ్ఞాన, ఆనంద, తురీయముల నస్తమించును.

మం.శ్లో॥తదమృత మభయ మశోక మనంతం నిర్బీజ మేవాప్యేతీతి హోవాచ, పాద మేవాప్యేతి యో పాదమేవాఽస్త మేతి గంతవ్య మేవాప్యేతి యో గంతవ్య మేవాస్త మేతి విష్ణు మే వాప్యేతి యో విష్ణుమేవాస్త మేతి సత్య మేవా ప్యేతి యస్సత్య మేవాస్త మే త్యంతర్యామ మేవాప్యేతి యోఽన్తర్యామ మేవాఽస్తమేతి విజ్ఞాన మేవాప్యేతి యో విజ్ఞాన మేవాస్తమే త్యానన్దమే వాప్యేతి య ఆనంద మే వాస్త మేతి తురీయమే వాప్యేతి య స్తురీయ మేవాస్త మేతి త దమృత మభయ మశోక మనన్తం నిర్బీజ మేవాప్యేతీతి హోవాచ; పాయు మే వాప్యేతి యః పాయు మేవాస్త మేతి విసర్జయితవ్య మే వాప్యేతి యో విసర్జ యితవ్య మే వాస్తమేతి మృత్యుమే వాప్యేతి యో మృత్యు మేవాస్త మేతి మధ్యమా మే వాప్యేతి యో మధ్యమా మే వాస్తమేతి ప్రభఞ్జన మేవాప్యేతి యః ప్రభఞ్జన మే వాస్తమేతి యో విజ్ఞానమే వాస్తమే త్యానంద మేవాప్యేతి య ఆనంద మే వాస్తమేతి [7]

తా:- అది అమృతము, అభయము, అశోకము, అనంతము నిర్బీజమునేపొందును అనెను. పాదమునే పొందును. పాదమునే అస్తమించును. గంతవ్యమును పొందును. గంతవ్యము నస్తమింపజేయును. విష్ణువును పొందును. విష్ణువునే అస్తమించును. సత్యమునుపొందును. సత్యమునస్తమించును. అంతర్యామమును పొందును. అంతర్యామమునే అస్తమించును. విజ్ఞానమును, ఆనందమును, తురీయమును పొందును. విజ్ఞానమును, ఆనందమును, తురీయమును అస్తమింపజేయును. అది అమృతము, అభయము, అశోకము. అనంతము, నిర్బీజమునే పొందును అనెను. పాయువును

పొందును. పాయువునస్తమింపజేయును. విసర్జయితవ్యమునందును. విసర్జయితవ్యము నస్తమింపజేయును. మృత్యువును పొందును. మృత్యువు నస్తమింపజేయును. మధ్యమును పొందును. మధ్యము నస్తమింపజేయుమ. ప్రభంజనమును పొందును. ప్రభంజనము నస్తమింపజేయును, విజ్ఞానమును, ఆనందమును పొందును. విజ్ఞానమును, ఆనందము నస్తమింపజేయును.

మం.శ్లో॥ తురీయమే వాప్యేతి యస్తురీయ మేవాస్త మేతి తదమృత మభయ మశోక మనంతం నిర్బీజ మేవాప్యేతీతి హోవాచ, ఉపస్థ మేవా ప్యేతి య ఉపస్థ మేవాస్తమే త్యానందయితవ్య మేవాప్యేతి య ఆనందయితవ్య మేవాస్తమేతి ప్రజాపతి మేవా ప్యేతి యః ప్రజాపతి మేవాస్త మేతి నాసీ¹ రామేవా ప్యేతి యోనాసీ రామేవాఽస్తమేతి [8]

తా:- తురీయమును పొందును. తురీయము నస్తమించును. అది అమృతము, అభయము, అశోకము, అనంతము, నిర్బీజమునే పొందునని చెప్పెను. ఉపస్థను పొందును. ఉపస్థ నస్తమించును. ఆనందయితవ్యమునందును. ఆనందయితవ్యము నస్తమింపజేయును. ప్రజాపతిని పొందును. ప్రజాపతినస్తమించును, నాసీరుని (అగ్రేసరుని) పొందును. నాసీరునస్తమింపజేయును.

మం.శ్లో॥ కూర్మీర మేవాఽప్యేతి యః కూర్మీర మేవాస్తమేతి విజ్ఞానమేఽవాప్యేతి యో విజ్ఞాన మేవాస్త మేత్యానంద మేవాఽప్యేతి య ఆనన్ద మేవాఽస్త మేతి తురీయ మేవాఽప్యేతి యస్తురీయ మేవాఽప్యేతి యస్తురీయ మేవాస్తమేతి త దమృత మభయ మశోక మనంతం నిర్బీజ మేవాఽ ప్యేతీతిహోవాచ, మనఏవా ప్యేతి యో మనఏ వాఽస్త మేతి మన్తవ్య మేవాఽప్యేతి యో మన్తవ్య మేవాఽస్త మేతి [9]

తా:- కూర్మీరుని పొందును. కూర్మీరునస్తమింపజేయును, విజ్ఞానమును, ఆనందమును, తురీయమును పొందును. విజ్ఞానమును, ఆనందమును, తురీయమును అస్తమింపజేయును. అది అమృతము, అభయము, అశోకము, అనంతము, నిర్బీజమునే పొందునని చెప్పెను; మనస్సునే పొందును. మనస్సునస్తమింపజేయును, మన్తవ్యమును పొందును, మంతవ్యము నస్తమింపజేయును.

మం.శ్లో॥ చన్ద్రమే వాఽప్యేతి యశ్చంద్ర మేవాఽస్తమేతి శిశు మేవాఽప్యేతి య శ్శిశు మేవాఽస్తమేతి శ్యేన మేవాఽప్యేతి యః శ్యేన మేవాస్త మేతి విజ్ఞాన మేవాప్యేతి యో విజ్ఞాన మేవాఽస్తమే త్యానన్ద మేవాఽప్యేతి య ఆనన్ద మే వాస్తమేతి తురీయమేవాఽప్యేతి యస్తురీయ మేవాస్త మేతి తదమృత మభయ మశోక మనన్తం నిర్బీజ మేవాఽప్యేతీతి

1. నాసీనామేవాప్యేతి యోనాసీనామేవాఽస్తమేతి కుమారమేవాప్యేతి.

హోవాచ బుద్ధి మేవాఽ ప్యేతి యోబుద్ధి మేవాఽస్త మేతి బోద్ధవ్య మేవాఽప్యేతి యో బోద్ధవ్య మేవాఽ స్తమేతి బ్రహ్మాణ మేవాఽప్యేతి యో బ్రహ్మాణ మేవాస్త మేతి సూర్య మేవాఽప్యేతి యస్సూర్య మేవాస్త మేతి కృష్ణ మేవాప్యేతి యః కృష్ణమే వాస్త మేతి విజ్ఞాన మేవా ప్యేతి యో విజ్ఞాన మేవాస్తమే త్యావంద మేవాప్యేతి య ఆనంద మేవాస్తమేతి య స్తురీయ మేవా ప్యేతి య స్తురీయ మేవాస్త మేతి తదమృత మభయ మశోక మనంత నిర్బీజమే వాఽప్యేతీతి హోవాచ [10]

తా॥ చంద్రుని పొందును చంద్రుని అస్తమింపజేయును శివును పొందును శివున స్తమింపచేయును శ్వేనమును పొందును శ్వేనమున స్తమింపజేయును విజ్ఞానమును ఆనందమును తురీయమును పొందును అస్తమింప జేయును అది అమృతము అభయము అశోకము అనంతము నిర్బీజమునే పొందును బుద్ధినిపొందును బుద్ధిన స్తమించును, బోద్ధవ్యమున పొందును బోద్ధవ్యము న స్తమింపజేయును బ్రహ్మనుపొందును బ్రహ్మన స్తమింపజేయును. సూర్యుని పొందును సూర్యున స్తమింపచేయును కృష్ణుని పొందును కృష్ణున స్తమింపజేయును విజ్ఞానమును ఆనంద మును తురీయమును పొందును విజ్ఞానమును ఆనందమును తురీయమును అస్తమింపజేయును. అది అమృతము అభయము అశోకము అనంతమునై నిర్బీజమునే పొందును అని చెప్పెను

మం.శ్లో॥ అహంకార మేవాఽప్యేతి యోఽహంకార మేవాఽస్త మేత్యహంకర్తవ్య మేవాప్యేతి యో హఙ్కర్తవ్య మేవాఽస్త మేతి రుద్ర మేవాఽప్యేతి యో రుద్ర మేవాఽస్త మేత్య సుర మే వాప్యేతి యోఽసుర మేవాఽస్త మేతి శ్వేత మేవా ప్యేతి యః శ్వేత మేవాస్త మేతి విజ్ఞాన మేవాఽప్యేతి యో విజ్ఞాన మేవాఽస్తమేత్యానన్ద మే వాప్యేతి య ఆనన్ద మేవాస్త మేతి [11]

తా॥ అహంకారమును పొందును అహంకారమున స్తమించును అహంకర్తవ్యమును పొందును అహంకర్తవ్యము న స్తమింపజేయును రుద్రునిపొందును రుద్రున స్తమించును అసురుని పొందును అసురన స్తమింపజేయును శ్వేతుని పొందును శ్వేతున స్తమింపజేయును విజ్ఞానమును ఆనందమును పొందును. విజ్ఞానమును ఆనందమును అస్తమింపజేయును

మం శ్లో॥ తురీయ మేవాప్యేతి యస్తురీయ మేవాస్తమేతి తదమృత మభయ మశోక మనంతం నిర్బీజ మేవాప్యేతీతి హోవాచ, చిత్త మేవాప్యేతి యశ్చిత్త మేవాస్త మేతి చేతయితవ్య మేవాప్యేతి యశ్చేతయితవ్య మేవాస్త మేతి, క్షేత్రజ్ఞ మేవాప్యేతి, యః క్షేత్రజ్ఞ మే వాస్త మేతి భాస్వతీ మేవాప్యేతి యోభాస్వతీ మేవాస్తమేతి నాగమేవాప్యేతి యోనాగమే వాస్తమేతి [12]

తా:- తురీయమును పొందును. తురీయము నస్తమింపజేయును. అది అమృతము, అభయము, అశోకము, అనంతమునై నిర్బీజమునే పొందుచున్నది అనెను. చిత్తమునుపొందును. చిత్తమున స్తమింపజేయును, చేతయితవ్యమును పొందును. చేతయితవ్యమును అస్తమింపజేయును. క్షేత్రజ్ఞునిపొందును. క్షేత్రజ్ఞు నస్తమింపజేయును. శాస్వతినిపొందును, శాస్వతిన స్తమింపజేయును. నాగుని పొందును. నాగున స్తమింపజేయును.

మం. శ్లో॥ విజ్ఞాన మేవాప్యేతి యోవిజ్ఞానమేవా స్తమేత్యానంద మేవాప్యేతి య ఆనన్ద మేవా స్తమేతి తురీయ మేవాప్యేతి యస్తురీయ మేవా స్తమేతి తదమృత మభయ మశోకమనంతం నిర్బీజ మేవా ప్యేతీతి హోవాచ, య ఏవం నిర్బీజం వేద నిర్బీజ ఏవ స భవతి న జాయతే న మ్రియతే నముహ్యతే నభిద్యతే న దహ్యతే నఛిద్యతే న కమ్పతే న కుప్యతే న సర్వదహనోఽయమాత్మేత్యాచక్షతే, నైవ మాత్మా ప్రవచనశతేనాపి లభ్యతే నబహు శ్రుతేన నబుద్ధిజ్ఞేన న శ్రుతేన నమేధయా నవేదై ర్న యజ్ఞైర్నతపోభి రుగ్రై ర్న సాంఖ్యై ర్న యోగై ర్నా శ్రమై ర్నాన్యై రాత్మాన ముపలభన్తే, ప్రవచనేన ప్రశంసయా వ్యుత్థానేన తమేతం బ్రాహ్మణా శ్శుశ్రువాంసోఽనూచానా ఉపలభన్తే శాంతో దాంతోపరత స్తితిక్షు స్సమాహితో భూత్వాఽత్మన్యే వాత్మానం పశ్యతి సర్వ స్యాత్మా భవతి య ఏవం వేద. [13]

తా:- విజ్ఞానమును, ఆనందమును, తురీయమును పొందును. విజ్ఞానమును, ఆనందమును, తురీయము న స్తమింపజేయును. అది అమృతము, అభయము, అశోకము, అనంతమునై నిర్బీజమునేపొందును అనెను. ఇట్లు ఎవడు నిర్బీజునిగా తెలిసికొనునో, వాడు నిర్బీజుడగును. పుట్టడు, చావడు, మోహపడడు, భేదింపబడడు, దహింపబడడు, ఛేదింపబడడు, చలించడు, కోపపడడు, సర్వదహనుడునుకాడు, ఈ ఆత్మ అని చెప్పుదురు. ఈ రీతిగా ఆత్మ ప్రవచనములు వందచేసైనను లభించడు. ఎక్కువగా చదివినందువలనను లభించడు, బుద్ధిచే తెలిసికొన్నందునను లభించడు. వినినందువలననుకాడు, తెలివిచేతనుకాడు, వేదములచేతనుకాడు, యజ్ఞములచేతను లభించడు, ఉగ్రమైన తపస్సులచేకాడు, సాంఖ్యములచేతనుకాడు, యోగములచేతనుకాడు, ఆశ్రమములచేతనుకాడు, ఇతరములచేతను ఆత్మను పొందలేరు. ఇక ప్రవచనముచేతను, ప్రశంసచేతను, వ్యుత్థానముచేతను, వినగోరికగల బ్రాహ్మణులు సంప్రదాయముగా ఆ యీ ఆత్మను పొందగలుగుచున్నారు. శాంతుడు, దాంతుడు ఉపరతుడు, తితిక్షువు, సమాహితుడు (ఏకాగ్రతగలవాడు)నై ఆత్మయందే ఆత్మను చూచుచున్నాడు. సర్వమునకు ఆత్మయగుచున్నాడు. ఎవడిట్లు తెలిసికొనునో॰

## దశమః ఖండః

మం శ్లో॥ అథ హైనం రైక్వః పప్రచ్ఛ భగవన్ కస్మిన్ సర్వే సంప్రతిష్ఠితా భవంతీతి తస్మై సహోవాచ రసాతల లోకే ష్వితి హోవాచ కస్మిన్ రసాతలలోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి భూర్లోకే ష్వితి హోవాచ కస్మిన్ భూలోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి భువర్లోకే ష్వితి హోవాచ కస్మిన్ భువర్లోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి సువర్లోకేష్వితి హోవాచ కస్మిన్ సువర్లోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి మహర్లోకే ష్వితి హోవాచ కస్మిన్ మహర్లోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి జనోలోకే ష్వితి హోవాచ కస్మిన్ జనోలోకా ఓతాశ్చ ప్రోతాశ్చేతి తపోలోకే ష్వితి హోవాచ కస్మిన్ తపో లోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి సత్యలోకే ష్వితి హోవాచ కస్మిన్ సత్యలోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి ప్రజాపతిలోకే ష్వితి హోవాచ కస్మిన్ ప్రజాపతి లోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి బ్రహ్మలోకే ష్వితి హోవాచ కస్మిన్ బ్రహ్మలోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి సర్వలోకేష్వితి హోవాచ కస్మిన్ సర్వలోకా ఓతాశ్చ ప్రోతా శ్చేతి సర్వలోక ఆత్మని బ్రహ్మణి మణయ ఇవౌతాశ్చ ప్రోతా శ్చేతి సహోవా చైవ మేతాన్ లోకా నాత్మని ప్రతిష్ఠితాన్వేదాత్మైవ స భవతి నిర్వాణానుశాసన మితి వేదానుశాసన మితి వేదానుశాసనమ్

తా. అనంతరము రైక్వుడితనిని ప్రశ్నించెను హే భగవాన్! అన్నియు దేనియందు స్థితిని పొంది యుండును? అని అతడు చెప్పెను. రసాతలలోకములందు అనెను రసాతలలోకములు ఓతప్రోతములై (పూల వలె గ్రుచ్చబడినట్లు ఒకదానితోనొకటియుండి) దేనియందుండును? అని అడిగెను భూర్లోకములందు అనెను భూలోకములు దేనియందుండును? అని ప్రశ్న భువర్లోకములందు అని సమాధానము భువర్లోకములు దేనియందుండును? సువర్లోకములందు సువర్లోకములు దేనియందు? మహర్లోకములందు మహర్లోకములు దేనియందు? జనోలోకములందు జనోలోకములు దేనియందు? తపోలోకములందు తపోలోకములు దేనియందు? సత్యలోకములందు సత్యలోకములు దేనియందు? ప్రజాపతి లోకములందు ప్రజాపతి లోకములు దేనియందు? బ్రహ్మలోకములందు బ్రహ్మ లోకములు దేనియందు? సర్వలోకములందు సర్వలోకములు దేనియందు? సర్వలోకములు బ్రహ్మయైన ఆత్మయందు సూత్రమున మణులవలె ఓతప్రోతములై యున్నవి అతడనెను. — ఈరీతిగా ఈ లోకములను ఆత్మయందు ప్రతిష్ఠితమైనవాటినిగా నెవడెరుగునో వాడు ఆత్మయేయగుచున్నాడు ఇది నిర్వాణానుశాసనము ఇది వేదానుశాసనము

## ఏకాదశః ఖండః

మం శ్లో॥ అథ హైనం రైక్వః పప్రచ్ఛ భగవన్యోఽయం విజ్ఞాన ఘన ఉత్క్రామన్ సకేన కతర

ద్వావస్థాన ముత్క్రమ్యోత్క్రామతీతి తస్మై సహోవాచ హృదయస్య మధ్యే లోహితం మాంసపిండం యస్మిన్ తద్దహరం పుండరీకం కుముద మివానేకధా వికసితం తస్య మధ్యే సముద్రస్సముద్రస్య మధ్యే కోశ స్తస్మిన్నాడ్య శ్చత స్రోభవంతి తత్ర రమాఽరమేచ్ఛా పునర్భవేతి తత్ర రమా పుణ్యేన పుణ్యం లోకం నయతి అరమా పాపేన పాప మిచ్ఛయా యత్స్మరేతి [1]

తా - తరువాత రైక్వుకితనిని ప్రశ్నించెను హే భగవన్ ఈ విజ్ఞానమనుదున్నాడే అతడు ఉత్క్రమించుచు దేనిచే ఏ స్థానమును వదలి బయల్వెడలును? అని అతడనెను- హృదయము యొక్క మధ్యయందు ఎఱ్ఱని మాంసపిండమున్నది దేనియందు దహరమైన తామరమొగ్గ కలువవలె అనేక విధములుగా వికసించి యుండునో దాని మధ్యన సముద్రమున్నది ఆ సముద్రముమధ్యన కోశమున్నది దానియందు నాల్గునాడులున్నవి- రమ అరమ ఇచ్ఛ పునర్భవ-అని అందు రమ పుణ్యముచే పుణ్యలోకమును పొందించును అరమ పాపముచే పాపలోకమును పొందించును ఇచ్ఛచే దేనిని స్మరించునో -

మం శ్లాఘత దభసంపద్యేత పునర్భవాయ కోశం భనత్తి కోశం భిత్వా శీర్షకపాలం భినత్తి శీర్షకపాలం భిత్వా పృథివీం భినత్తి పృథివీం భిత్వాఽఽపోభినత్త్యాపో భిత్వా తేజో భినత్తి తేజో భిత్వా వాయుం భినత్తి వాయుం భిత్వాఽఽకాశం భినత్త్యాకాశం భిత్వా మనో భినత్తి మనో భిత్వా భూతాదిం భినత్తి భూతాదిం భిత్వా మహాన్తం భినత్తి మహాన్తం భిత్వాఽవ్యక్తం భినత్త్యవ్యక్తం భిత్వాఽక్షరం భినత్త్యక్షరం భిత్వా మృత్యుం భినత్తి మృత్యుర్వై పరే దేవ ఏకీభవతీతి పరస్తాన్న సన్నాసన్న సదసదిత్యేత న్నిర్వాణాను శాసన మితి వేదాను శాసనమితి వేదాను శాసనమ్ [2]

తా - అది కలుగు పునర్భవముచే కోశమును భేదించును కోశమును భేదించి శీర్షకపాలమును భేదించును శీర్షకపాలమును భేదించి పృథివిని భేదించును పృథివిని భేదించి జలములను భేదించును జలములభేదించి తేజస్సును భేదించును తేజస్సును భేదించి వాయువును భేదించును వాయువును భేదించి ఆకాశమును భేదించును ఆకాశమును భేదించి మనస్సును భేదించును మనస్సును భేదించి భూతాదిని భేదించును భూతాదిని భేదించి మహత్తును భేదించును మహత్తును భేదించి అవ్యక్తమును భేదించును అవ్యక్తమును భేదించి అక్షరమును భేదించును అక్షరమును భేదించి మృత్యువును భేదించును మృత్యువు పరుడైన దేవునిలో ఏకమగును అటుపై సత్తునులేదు అసత్తునులేదు సదసత్తును లేదు ఇది నిర్వాణానుశాసనము ఇది వేదానుశాసనము

## ద్వాదశః ఖండః

మం.శ్లో॥నారాయణా ద్వా అన్న మాగతం పక్వం బ్రహ్మలోకే మహాసంవర్తకే పునః పక్వ మాదిత్యే పునః పక్వం క్రవ్యాది పునః పక్వం జ్వాలకీలక్లిన్నం పర్యుషితం పూత మన్న మయాచిత మసంక్ల్ప్తం తదశ్నీయా న్న కఞ్చన యాచేత. [1]

తా:- బ్రహ్మలోకమున పక్వమైన, మహాసంవర్తకమున పక్వమైన, ఆదిత్యునియందు పక్వమైన క్రవ్యాది యందు పక్వమైన అన్నము నారాయణునినుండియే వచ్చును. అది జ్వాలాకీలలతో క్లిన్నమైనది (చమర్చినదై మెత్తబడినది). పర్యుషితము(వండిజాముదాటినది), పూతమైనది, అయాచితమైనది, అసంక్ల్ప్తమైన అన్నమును తినవలెను. ఎవనిని యాచించరాదు.

## త్రయోదశః ఖండః

మం.శ్లో॥ బాల్యేన తిష్ఠాసేత్ బాలస్య భావో౽సంగో నిరవద్యో మౌనేన పాండిత్యేన నిరధికార తయో పలభ్యతే కైవల్య ముక్తం నిగమనం ప్రజాపతి రువాచ మహత్పదం జ్ఞాత్వా వృక్షమూలే వసేత కుచేలో౽సహాయ ఏకాకీ సమాధిస్థ ఆత్మకామ ఆప్తకామో నిష్కామో జీర్ణకామో హస్తిని సింహే దంశే మశకే నకులే సర్ప యక్ష రాక్షస గన్ధర్వే మృత్యో రూపాణి విదిత్వా నబిభేతి కుతశ్చనేతి [1]

తా:- బాలునివలె ఉండగోరవలెను. బాలభావము అసంగము, నిరవద్యమును, మౌనముచే, పాండిత్యముచే నిరధికారిత్వముచే చెప్పబడిన నిగమనమైన కైవల్యము చెప్పబడినది లభించును, ప్రజాపతి చెప్పినాడు - మహత్పదము నెరిగి, వృక్షమూలమున కూర్చుండవలెను. మాసినగుడ్డలు ధరించి, ఏకాకియై, సమాధియందుండి, ఆత్మను కోరినవాడై, ఆప్తకాముడై (కోరికలను పొందినవాడై) నిష్కాముడై, జీర్ణకాముడై ఉండవలెను. ఏనుగునందు, సింహమందు, మశకమందు, ముంగిసయందు, సర్ప, యక్ష, రాక్షస, గంధర్వులయందును మృత్యువుయొక్క రూపములను తెలిసికొన్నవాడు దేనివలనను భయపడడు.

మం.శ్లో॥వృక్షమివ తిష్ఠాసేచ్ఛిద్య మానో౽పి న కుప్యేత న కమ్పే తోత్పల మివ తిష్ఠాసే చ్ఛిద్య మానో౽పి న కుప్యేత న కమ్పేతా౽కాశ మివ తిష్ఠా సే చ్ఛిద్య మానో౽పి నకుప్యేత నకమ్పేత సత్యేన తిష్ఠాసే త్సత్యో౽య మాత్మా సర్వేషామేవ గన్ధానాం పృథివీ హృదయం సర్వేషా మేవ రసానా మాపో హృదయం సర్వేషా మేవ రూపాణాం తేజో హృదయం

సర్వేషా మేవ స్పర్శానాం వాయుర్హృదయం సర్వేషా మేవ శబ్దానా మాకాశం హృదయం సర్వేషా మేవ గీతానా మవ్యక్తం హృదయం సర్వేషామేవ సత్వానాం మృత్యుర్హృదయం మృత్యు ర్వై పరే దేవ ఏకీభవతీతి పరస్తాన్నస న్నాస న్నస దస దిత్యేత న్నిర్వాణాఽనుశాసన మితి వేదానుశాసనమితి వేదాఽను శాసనమ్. [2]

తా:- వృక్షమువలె ఉండగోరవలెను. నరుకబడుచున్నవాడైనను కోపించరాదు; చలించరాదు. ఆకాశమువలె నుండవలెను. కొట్టినను కోపించరాదు, చలింపరాదు. సత్యముతో ఉండవలెను, ఈఆత్మ సత్యస్వరూపము. అన్ని గంధములకు పృథివి హృదయము, రసములన్నిటికి జలము హృదయము, రూపములన్నిటికి తేజస్సు హృదయము, స్పర్శలన్నిటికి వాయువు హృదయము, శబ్దములన్నిటికి ఆకాశము హృదయము, గీతములన్నిటికి అవ్యక్తము హృదయము. సత్త్వములన్నిటికి మృత్యువు హృదయము, మృత్యువు పరుడైన దేవునియందేకీభవించును. అటుపై సత్తులేదు, అసత్తులేదు సదసత్తునులేదు. ఇది నిర్వాణాను శాసనము, ఇది వేదాను శాసనము.

# చతుర్దశః ఖండః

మం.శ్లో॥ పృథివీ వాఽన్న మాపోఽన్నాదాః ఆపో వాఽన్నం జ్యోతిరన్నాదం జ్యోతిర్వాఽన్నం వాయు రన్నాదో వాయు ర్వాఽన్న మాకాశోన్నాద ఆకాశో వాన్న మిన్ద్రియాణ్యన్నాదా నీన్ద్రియాణి వాన్నం మనోఽన్నాదం మనోవాఽన్నం బుద్ధి రన్నాదా బుద్ధి ర్వాన్నమవ్యక్త మన్నాద మవ్యక్తం వాఽన్న మక్షర మన్నాద మక్షరం వాన్నం మృత్యురన్నాదో మృత్యుర్వై పరే దేవ ఏకీభవతీతి పరస్తాన్నసన్నాస న్నసదసదిత్యేత న్నిర్వాణాఽ నుశాసనమితి వేదాఽనుశాసనమితి వేదాఽనుశాసనమ్. [1]

తా:- పృథివి అన్నము, జలములన్నాదములు. జలములన్నము, జ్యోతి అన్నాదము, జ్యోతి అన్నము వాయు వన్నాదము. వాయువన్నము, ఆకాశమన్నాదము. ఆకాశమన్నము, ఇంద్రియములన్నాదములు. ఇంద్రియములన్నము, మనస్సు అన్నాదము. మనస్సు అన్నము, బుద్ధి అన్నాదము. బుద్ధి అన్నము అవ్యక్తమన్నాదము. అవ్యక్తమన్నము. అక్షరమన్నాదము, అక్షరమన్నము. మృత్యువన్నాదము. మృత్యువుపరుడైన దేవునియందేకీభవించును. తర్వాత సత్తునులేదు, అసత్తునులేదు: సదసత్తునులేదు; ఇది నిర్వాణానుశాసనము. ఇదే వేదాను శాసనము.

## పఞ్చదశః ఖండః

మం.శ్లో॥అథ హైనం రైక్వః పప్రచ్ఛ భగవన్ యోఽయం విజ్ఞానఘన ఉత్క్రామన్ స కేన కతరత్స్థానం దహతీతి తస్మై సహోవాచ యోఽయం విజ్ఞానఘన ఉత్క్రామన్ ప్రాణం దహత్యపానం వ్యాన ముదానం సమానం వైరమ్భం ముఖ్య మన్తర్యామం ప్రభఞ్జనం కుమారం శ్యేనం శ్వేతం కృష్ణం నాగం దహతి పృథివ్యాపస్తేజో వాయురాకాశం దహతి జాగరితం స్వప్నం సుషుప్తం చ తురీయం చ మహాన్తం చ లోకం పరంచ లోకం దహతి లోకాలోకం దహతి ధర్మాఽధర్మం దహత్యభాస్వర మమర్యాదం నిరాలోక మతఃపరం దహతి మహాంతం దహత్యవ్యక్తం దహత్యక్షరం దహతి మృత్యుం దహతి మృత్యుర్వై పరే దేవ ఏకీభవతీతి పరస్తాన్న సన్నాస న్న సదస దిత్యేత న్నిర్వాణాఽనుశాసన మితి వేదాఽనుశాసన మితి వేదాఽనుశాసనమ్ [1]

తా:- తరువాత రైక్వుదు ఇతనిని ప్రశ్నించెను. హే భగవన్! ఏ విజ్ఞానమనుదు ఉత్క్రమించునో అతదు దేనిచే ఏ స్థానమును దహించును? అని అతనికతదనెను. ఈ విజ్ఞానఘనుదు ఉత్క్రమించుచున్నవాడై ప్రాణమును దహించును. అపానమును, వ్యానమును. ఉదానమును, సమానమును వైరంభమును, ముఖ్యమును, అన్తర్యామమును, ప్రభంజనమును, కుమారుని, శ్యేనమును, శ్వేతమును, కృష్ణమును, నాగమును దహించును. పృథివిని, జలములను, తేజస్సును, వాయువును, ఆకాశమును దహించును. జాగరితమును, స్వప్నమును, సుషుప్తమును, తురీయమును, మహత్తును, ఈ లోకమును, పరలోకమును దహించును. లోకాలోకమును దహించును. ధర్మాధర్మములను దహించును. అభాస్వరమును, అమర్యాదము, నిరాలోకమును దహించును. మహత్తును, అవ్యక్తమును, అక్షరమును మృత్యువును, దహించును. మృత్యువు పరదేవునియందైక్యమగును. అటుపై సత్తు, అసత్తు సదసత్తులేవు ఇది నిర్వాణానుశాసనము. ఇది వేదానుశాసనము.

## షోడశః ఖండః

మం.శ్లో॥సుబాలబీజబ్రహ్మోపనిషత్ నాఽప్రశాన్తాయ దాతవ్యం నాఽపుత్రాయ నాఽశిష్యాయ నాఽసంవత్సరరాత్రోషితాయ నాఽపరిజ్ఞాత కులశీలాయ దాతవ్యం నైవచ ప్రవక్తవ్యా, యస్య దేవే పరాభక్తి ర్యథాదేవే తథాగురౌ,తస్యైతే కథితాహ్యర్థాః ప్రకాశన్తే మహాత్మన ఇత్యేత న్నిర్వాణానుశాసనమితి వేదాఽనుశాసన మితి వేదాఽనుశాసనమ్ [1]

[సుబాలోపనిషత్సమాప్తా.]

తా:. ఈ సౌబాలబీజ బ్రహ్మోపనిషత్‌ను ప్రశాంతుడు కానివానికియ్యరాదు. పుత్రుడుకానివానికి, శిష్యుడుకానివానికి, ఒక్క సంవత్సరకాలము తన దగ్గర ఉండనివానికి, కులశీలములు తెలియనివానికి ఉపదేశింపరాదు. చెప్పరాదు. ఎవనికి దేవునియందు ఎక్కువ భక్తియుండునో దేవునియందువలెనే గురువునందు భక్తియుండునో ఆ మహాత్మునికి చెప్పిన విషయములు ప్రకాశించును. ఇది నిర్వాణాను శాసనము, ఇది వేదానువాసనము, (సుబాలోపనిషత్ సమాప్తము.)

(శుక్ల యజుర్వేద శాంతి పాఠము పేజీ 527 చూడుము) (ఈ సుబాలోపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు శ్రీ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M.A., Ph.d; గారు.)

# క్షురికోపనిషత్ - 31

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ528చూడుము)

శ్లో॥ త్రైవల్యనాడికాంతస్థ పరాభూమి నివాసినమ్,
క్షురికోపనిషద్యోగ భాసురం రామమాశ్రయే.

మం.శ్లో॥ఓం. క్షురికాం సంప్రవక్ష్యామి ధారణాం యోగ సిద్ధయే, యాం ప్రాప్య న పునర్జన్మ యోగయుక్తస్య జాయతే. [1] వేదతత్త్వార్థవిహితం యథోక్తం హి స్వయంభువా, నిశ్శబ్దం దేశమాస్థాయ తత్రాసన మవస్థితః. [2] కూర్మోఽంగానీవ సంహృత్య మనో హృది నిరుధ్య చ, మాత్రాద్వాదశ యోగేన ప్రణవేన శనైః శ్శనైః [3] పూరయే త్సర్వ మాత్మానగ్ం సర్వద్వారం నిరుధ్య చ, ఉరోముఖ కటిగ్రీవం కించిద్ధృదయ మున్నతమ్ [4]

తా:. త్రైవల్యనాడి మధ్యభాగములో పరాభూమిలో నివసించువాడును, క్షురికోపనిషత్ అను యోగమును ప్రకాశింపజేయువాడును అగు శ్రీరామచంద్రుని ఆశ్రయించుచున్నాను. (క్షురిక=కత్తి) యోగధారణ. యోగసంసిద్ధి లభించుటకు క్షురికోపనిషత్తును ప్రవదించుచున్నాము. ఈ యోగధారణనను స్మరించువారికి పునర్జన్మములేదు. ఆదిలో దీనిని పరమేశ్వరుడు చతుర్ముఖ బ్రహ్మకు ఉపదేశించెను. సాధకుడు జనసంబంధములేని రమ్యమైన ప్రదేశములో ఆసనస్థితుడై సాధనచేయవలెను. - కూర్మము తనయొక్క అవయవములను లోపలికి, బయటకు అవసరము ప్రకారము తెచ్చుకొను రీతిగా 12 మాత్రలుగల యోగమును మెల్లమెల్లగా సాధనచేయవలెను. సర్వద్వారములను నిరోధించి, స్వశరీరమును వాయువుతో పూరించవలెను. 48 మాత్రల కాలము కుంభకము చేయవలెను. హృదయము, ముఖము, వడుము, మెడ, వీనిని కొంచెము ఉన్నతముగా నొనర్చవలెను.

మం.శ్లో॥ ప్రాణాం త్సంధారయే తస్మి న్నా సాభ్యంతరచారిణః, భూత్వా తత్రాయత ప్రాణ శ్శనై రుచ్ఛ్వాస ముచ్ఛ్వసేత్.[5] స్థిర మాత్మదృఢం కృత్వా అంగుష్ఠేన సమాహితః, ద్వే గుల్ఫే తు ప్రకుర్వీత జంఘేచైవ త్రయ స్త్రయః [6] ద్వే జానునీ తథోరూ ద్వే గుదేశిశ్నే త్రయస్త్రయః, పాయో రాయతనం తత్ర నాభిదేశే సమాశ్రయేత్ [7] తత్ర నాడీ సుషుమ్నాతు నాడీభి ర్దశభిర్వృతా, తత్ర రక్తాచ పీతాచ కృష్ణా తామ్రా విలోహితా. [8]

తా:- నాసికలో సంచరించు వాయువుతో ప్రాణాయామమును చేయవలెను. అనగా ఇడానాడితో వాయువును పూరించి, కుంభకమొనర్చి, పింగళానాడితో రేచకము చేయవలెను. అట్లే పింగళానాడితో వాయువును పూరించి కుంభకము చేసి, ఇడానాడితో రేచకముచేయవలెను. — యోగియగు సాధకుడు. స్థిరమైన ఆసనములో కూర్చుండి, సమాహితేంద్రియుడయి, కనిష్ఠిక, అనామిక అంగుళులచేత నాసికారంధ్రములను నిరోధించి: హృదయస్థ మనః ప్రాణములను దృఢమునేసి, ధారణచేయవలెను.—పిమ్మట జంఘా ప్రదేశమునందుగూడ 3 సార్లు వాయువును పూరించవలెను. పాదాంగుళీ గుల్ఫజంఘములయందు, దృష్టి మనః ప్రాణములను క్రమముగా ఆరోపించి అచ్చటనుండి ప్రత్యాహారము చేయవలెను.—అదే రీతిగా జాను, ఊరు, గుద, శిశ్నములయందు మూడగు దృష్టి మనః ప్రాణములను ప్రత్యాహార మొనర్చవలెను. ఈ రీతిగా జానూరు మూలాధార స్వాధిష్ఠానములయందు అచ్చటచ్చట కుంభకముచేసి, మణిపూరకమునందు దృష్టి మనః ప్రాణములను సమారోపించి, తజ్జయపర్యంతము ఆశ్రయించవలెను—ఆ మణి పూరకాశ్రయమగు నాడీకందమునందు, ఇడాపింగళాది నామములుగల 10 నాడులచేత ఆవరింపబడిన సుషుమ్నయను బ్రహ్మనాడికలదు. ఆ నాడీకందమునందు, రక్త, పీత, కృష్ణ, తామ్ర, విలోహిత, పాండరాది విశిష్టములగు సూక్ష్మనాడులు కలవు. (గుల్ఫము - చీలమండ; జంఘము = పిక్కలు, జానువు = మోకాలు.)

మం.శ్లో॥అతిసూక్ష్మాచ తన్వీచ శుక్లాం నాడీం సమాశ్రయేత్, తత్ర సంచారయే త్ప్రాణా నూర్ణనాభీవ తంతునా. [9] తతో రక్తోత్పలా భాసగ్ం హృదయాయతనం మహత్, దహరం పుండరీకం త ద్వేదాంతేషు నిగద్యతే. [10] తద్భిత్వా కంఠ మాయాతి తాం నాడీం పూరయే దితి, మనసస్తు పరం గుహ్యగ్ం సుతీక్ష్ణం బుద్ధి నిర్మలమ్. [11]

తా:- అతి సూక్ష్మములగు దశనాడులును, మొత్తము 72 వేల నాడులునుగలవు. ఆ నాడులన్నిందిలోను ప్రధాన శుక్లనాడి (సుషుమ్నా)ని ఆశ్రయించవలెను. ఆ సుషుమ్నా నాడిలో దృఙ్మనః ప్రాణములను, సాలెపురుగు దారముతో సంచరించురీతిగా. సంచరించునటులచేయవలెను—ఆ సుషుమ్నా మార్గమునుండి, ఎఱ్ఱకలువవలె ప్రకాశించునదియి, సర్వనాడులకంటె విలువైనదియునగు హృదయ కమలమునందు దృఙ్మనః ప్రాణముల మూడిండిని ప్రత్యాహరించవలెను.—ఆ పిమ్మట ఆ హృదయకమలమును భేదించి దృఙ్మనః ప్రాణములను విశుద్ధిచక్రమునకు చేర్చవలెను. ఆ పిమ్మట నిర్మలబుద్ధిని, మనస్సును, దృష్టిని (ఈ మూడింటిని) ఆజ్ఞాచక్రమునకు, సహస్రారమునకు పూరించవలెను.

మం.శ్లో॥ పాదస్యోపరి యన్మర్మ త ద్రూపం నామ చింతయేత్, మనోధారేణ తీక్ష్ణేన యోగ

మా|శిత్య నిత్యశః, [12] ఇంద్ర వజ్ర మితి ప్రోక్తం మర్మజంఘానుకృంతనమ్, తద్ధ్యాన బలయోగేన ధారణాభి ర్నికృంతయేత్ [13] ఊర్వోర్మధ్యేతు సంస్థాప్య మర్మ ప్రాణ విమోచనమ్, చతు రభ్యస్య యోగేన ఛిందే దనభిశంకితః [14] తతః కంఠాంతరే యోగీ సమూహే న్నాడిసంచయమ్, ఏకోత్తరం నాడిశతం తాసాం మధ్యే పరాస్థితా [15].

తా:- విశ్వ, విరాట్, ఓంకారాది పాదత్రయముకంటె పైనసుండు రహస్య స్వరూపమే నేనగుచున్నాడనని సర్వదా ధారణచేయవలెను. తీక్ష్ణమగు మనోధారణతో నిరంతరము యోగమునాశ్రయించవలెను. - ఈ మనోధారణ మను సాధన స్వాజ్ఞానమను పర్వతమును భేదించుటకు ఇంద్రవజ్రమువంటిది. ఈ వజ్రము బ్రహ్మాతిరిక్తమయిన మర్మాద్యవయవములను తెగనరుకును. అట్టి ధ్యానయోగబలముతో స్వాతిరిక్తమయిన భ్రమను భేదించవలెను.— (మరల అట్టి భ్రమ కలిగినచో) ఊరువుయొక్క మధ్యమునందు సమనస్కముగ ప్రాణములను సంస్థాపించి మర్మ ప్రాణముల విమోచనము చేయవలెను. ప్రాతర్మధ్యాహ్న సాయం నిశీథములను 4 కాలములయందు 4 పర్యాయములు యోగధారణను చేయవలెను.- కంఠాంతరము (విశుద్ధము) నందు 101 నాడులున్నవి. ఆ 101 నాడులలో సుషుమ్నా (స్థిరా) నాడి శ్రేష్ఠమయినది.

మం. శ్లో॥ సుషుమ్నాతు పరే లీనా విరజా బ్రహ్మరూపిణీ, ఇడా తిష్ఠతి వామేన. పింగళా దక్షిణేన తు [16] తయోర్మధ్యే వరం స్థానగ్ం యస్తం వేద స వేదవిత్, ద్వా సప్తతి సహస్రాణి ప్రతినాడీషు తైతిలమ్ [17] ఛిద్యతే ధ్యానయోగేన సుషుమ్నైకా నభిద్యతే, యోగనిర్మల సారేణ క్షురే ణానలవర్చసా. [18] ఛిందేన్నాడీశతం ధీరః ప్రభావా దిహ జన్మని, జాతీపుష్పసమం యోగీ యదా పశ్యతి తైతిలమ్ [19]

తా:- ఈ సుషుమ్నానాడి బ్రహ్మమునకు సూత్రభూతమగుటవలన పరబ్రహ్మమునందు లీనమైయున్నది. రజస్తమోగుణ విరహితమైనందున విరజమని చెప్పబడుచున్నది. మరియు నీనాడి బ్రహ్మరూపిణి. సుషుమ్నానాడికి వామభాగమందు ఇడానాడియు, దక్షిణ భాగమునందు పింగళానాడియు కలవు. — ఆ యిడా పింగళానాడులయొక్క మధ్యభాగమునందుగల సుషుమ్నానాడియందు శ్రేష్ఠమయిన బ్రహ్మస్థానముగలదు. ఆ బ్రహ్మస్థానమందున్న పరమాత్మను ఎవ్వడు ప్రత్యగభిన్నముగా తెలిసికొనునో, అట్టి మహాత్ముడే వేదార్థవేత్త. ప్రధాన నాడులు 72 వేలు కలవు. వానిలో ప్రతినాడులుకలవు. ప్రతినాడులలో ప్రాణవాయువు యొక్క తైతిలముగలదు. — నాడీగతమయిన ప్రాణప్రచారమును యోగనిర్మల సారమను కత్తిచే ఛేదించవలెను, సుషుమ్నానాడి మాత్రము ఛేదింపబడదు.— కైవల్య (సుషుమ్న) నాడియందే దృఢమనః ప్రాణప్రచారమును చేయవలెను. యోగియైనవాడు, జాతీపుష్పమునకున్న

తత్పరిమళమునకును అవినాభావసంబంధము ఏ రీతిగానుండునో, అదే రీతిగా నెల్లప్పుడు సుషుమ్నానాడియందు ధృఢమనః ప్రాణతైలమును సర్వదా దర్శించవలెను.

మం.శ్లో॥ ఏవం శుభా శుభై ర్భా వై స్సనాడీనాం విభావయేత్, తద్భావితాః ప్రపద్యంతే పునర్జన్మ వివర్జితాః [20] తపోవిజితచిత్తస్తు నిశ్శబ్దం దేశ మాస్థితః, నిస్సంగ స్సాంగ యోగజ్ఞో నిరపేక్ష శ్శనై శ్శనైః. [21] పాశాగ్ంం ఛిత్వా యథాహగ్ంసో నిర్విశంకం ఖముత్పతేత్. ఛిన్నపాశ స్తథాజీవ స్సంసారం తరతే సదా [22]

తా:- ఈ రీతిగా (సుషుమ్నానాడితప్ప) ఇతర అన్ని నాడులకు శుభాశుభ భావములుగల గమనములున్నవి. సుషుమ్నానాడీగమనము మాత్రము మోక్షప్రదము.—ఇంద్రియము లన్నిటిని నిగ్రహించి, విజితచిత్తుడై, నిశ్శబ్దమైన ఏకాంతవాసమునందు సంగరహితుడై, సాంగయోగము నెరిగినవాడై, నిరపేక్షుడై, మెల్లమెల్లగ పాశమును త్రెంచుకొని, ఆకాశమున ఎగిరిపోవు హంస పక్షివలె, జీవుడు ఛిన్నపాశుడై, సంసారమునుదాటి, మోక్షధామమునుజేరి సుఖించును.

మం.శ్లో॥ యథా నిర్వాణకాలేతు దీపో దగ్ధ్వా లయం వ్రజేత్, తథా సర్వాణి కర్మాణి యోగీ దగ్ధ్వా లయం వ్రజేత్, [23] ప్రాణాయామ సుతీక్ష్ణేన మాత్రాధారేణ యోగవిత్, వైరాగ్యోపలఘృష్టేన ఛిత్వా తంతూ న్న బధ్యతే [24]

తా:- ప్రజ్వలించుచున్న దీపము ఆరిపోవునపుడు తన్నాశ్రయించియుండు వత్తిమున్నగువానిని కాల్చివైచి ఏరీతిగా స్వయోనియందు లయమగుచున్నదో, అదే రీతిగా యోగసాధకుడు తన్నావరించియున్న సర్వ కర్మ జాలమును కాల్చివైచి స్వాత్మలో లయమును పొందుచున్నాడు. — యోగవేత్త ప్రాణాయామాది సాధనాభ్యాసముచేత, తీక్ష్ణమైనదియు తీవ్రతరమైనదియునగు వైరాగ్య శిలయందు జ్ఞానఖడ్గమునకు పదునుపెట్టుచున్నాడు. పదును పెట్టబడిన జ్ఞానఖడ్గముతో సంసారబంధ తంతువులను ఛేదించుచున్నాడు. సత్వరమే సన్మాత్ర స్వరూపుడై ప్రకాశించుచున్నాడు.

మం.శ్లో॥ అమృతత్వం సమాప్నోతి యదా కామాత్ ప్రముచ్యతే, సర్వేషణా వినిర్ముక్త శ్ఛిత్వా తంతుం న బధ్యతే, ఛిత్వా తంతుం నబధ్యత ఇత్యుపనిషత్[25](క్షురికోపనిషత్సమాప్తా)

తా:- వైరాగ్యబలముతో నెప్పుడు సర్వకామములను విడిచిపెట్టుచున్నాడో, అప్పుడే సాధకుడగు యోగి అమృతత్వమును పొందుచున్నాడు. ఈ షణములన్నింటిని ఎప్పుడు వదలుచున్నాడో అప్పుడే ఆ యోగి సంసార పాశములను భేదించుచున్నాడు. (క్షురికోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము పేజీ 628 చూడుము) (ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీయుపనిషత్తునకు తాత్పర్యము వ్రాసియుంటిని. —గత్తి సత్యనారాయణగుప్త)

# మం త్రి కో ప ని ష త్ - 32

(శుక్లయజుర్వేదాంతర్గతము)శుక్లయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 527చూడుము)

శ్లో॥ స్వావిద్యాద్వయ తత్కార్యా పహ్నమజ్ఞాన భాస్కరమ్,
మన్త్రికోపనిషద్వేద్యం రామచన్ద్ర మహంభజే.

తా:- తన అవిద్యాద్వయమును, తత్కార్యము పోగొట్టునట్టియు, అజ్ఞానమునకు సూర్యునివంటి, మన్త్రికోపనిషద్వేద్యుడైన రామచంద్రుని నేను సేవింతును.

మం.శ్లో॥ హరిః ఓమ్. అష్టపాదం శుచిం హంసం త్రిసూత్ర మణు మవ్యయమ్, త్రివర్త్మానం తేజసోఽహం సర్వతః పశ్య న్నపశ్యతి [1] భూత సమ్మోహనే కాలే భిన్నే తమసి వైఖరే, అతః పశ్యన్తి సత్వస్థా నిర్గుణం గుణగహ్వరే [2] అశక్యస్సోఽన్యథా ద్రష్టుం ధ్యాయమానః కుమారకైః, వికారజననీ మాజ్ఞా మష్టరూపా మజాం ధ్రువామ్ [3]

తా:- ఎనిమిది పాదములు కల్గినట్టియు, శుచియైన త్రిసూత్రములుకల, అణురూపమైన, అవ్యయమైన, తేజస్సుయొక్క మూడు మార్గములుకల, హంసను అంతటను చూచుచున్నను చూడనట్లే యుండును (1) భూతములకు (ప్రాణులకు) సమ్మోహజనకమైన కాలమందు తమస్సు (అజ్ఞానము, చీకటి) పోగా సత్వగుణమునందున్న వారు నిర్గుణమును గుణగహ్వరమున చూచెదరు (2) కుమారులచే (పక్వముకానివారు) ధ్యానించబడుచున్న వాడైనను మరొక రీతిగా చూచుటకతడు శక్యుడుగాడు. వికారములకు (మార్పులకు) తల్లియైన, అష్టరూపములుకల, శాశ్వతమైన, భగవదాజ్ఞా రూపమైన అజను (మాయను) - (3)

మం.శ్లో॥ ధ్యాయతేఽధ్యాసితా తేన తన్యతే ప్రేర్యతే పునః, సూయతే పునసార్థంచ తేనైవాఽధిష్ఠితం జగత్ [4] గౌరవాఽద్య న్తవతీ సాజని త్రీభూతభావినీ, సితాఽసితాచ రక్తాచ సర్వకామదుఘా విభోః [5] పిబ న్త్యేనా మవిషయా మవిజ్ఞాతాం కుమారకాః, ఏకస్తు పిబతే దేవ స్స్వచ్ఛన్దోఽత్ర వశానుగః [6] ధ్యానక్రియాభ్యాం భగవాన్ భుంక్తేఽసౌ ప్రహసన్విభుః, సర్వసాధారణీం దోగ్ధ్రీం పీయమానాంతు యజ్వభిః[7] పశ్యత్యస్యాం మహాత్మాన స్సువర్ణం పిప్పలాశనమ్, ఉదాసీనం ధ్రువం హంసం స్నాతకాఽధ్వర్యవో జగుః. [8] శంసంత మనుశంసంతి బహ్వృచా శ్శాస్త్రకోవిదాః, రథంతరం బృహత్సామ

సప్త వైధైస్తు గీయతే [9] మంత్రోపనిషదం బ్రహ్మ పదక్రమ సమన్వితమ్, పఠంతి భార్గవా హ్యేతే హ్యథర్వాణో భృగూత్తమాః [10] సబ్రహ్మచారి వృత్తిశ్చ స్థంభోథ ఫలిత స్తథా. అనడ్వా న్రోహితో చ్ఛిష్టః పశ్యంతో బహువిస్తరమ్ [11] కాలః ప్రాణశ్చ భగవాన్మన్యు శ్శర్వో మహేశ్వరః ఉగ్రో భవశ్చ రుద్రశ్చ ససుర స్సాసుర స్తథా [12]

తా - అతనిచే ధ్యానింపబడుచున్నది అధ్యాసితమైనది పూరించబడినది మాటిమాటికి ప్రేరేపించబడుచున్నది పురుషార్థమును కల్గించుచున్నది దానిచేతనే జగత్తు అధిష్ఠింపబడియున్నది (4) గౌరవమైనది ఆద్యంతములు కలది పుట్టించునది భూతములు భావించునది తెల్లనిది నల్లనిది ఎర్రనిది (త్రిగుణాత్మిక) విభువునకు కోరికలనన్నిటి నిచ్చునది (5) కుమారులు విషయభూతమైన అవిజ్ఞాతమైన దీనిని సేవించుచున్నారు దేవుడొక్కడె తన వశమున ఉన్నవాడై స్వేచ్ఛగా దీనిననుభవించుచున్నాడు (6) సర్వసాధారణమైన కోరికలనిచ్చునట్టి యజ్ఞాలచే అనుభవింపబడునట్టి దీనిని ఈ భగవంతుడు ధ్యానక్రియలచే నవ్వుచున్నవానివలె(హేలగా) అనుభవించుచున్నాడు 7) మహాత్ములు దీనియందు సుపర్ణుడైన పిప్పలాదుని చూచుచున్నారు స్నాతకాధ్వర్యులు హంసను ఉదాసీనునిగాను శాశ్వతునిగాను చెప్పుదురు (ఇది జీవేశ్వరులను చెప్పునది) (8) బహ్వృచులు శాస్త్రకోవిదులు చెప్పబడునతనిని పర్తింతురు రథంతరమను పెద్ద సామము సప్తస్తోభలచే గానము చేయుచున్నది (9) భార్గవులు అథర్వణులనగు భృగూత్తములు పదక్రమములతోకూడిన మంత్రములను ఉపనిషత్తులను వేదమును పఠింతురు (10) బ్రహ్మచారితో నమమైన వృత్తి కలది స్తంభమైన ఎర్రనైన ఉచ్ఛిష్టమైన వృషభము బహువిస్తరముగా వర్ణించినది (11) కాలము ప్రాణము భగవంతుడు మన్యువు శర్వుడు మహేశ్వరుడు ఉగ్రుడు భవుడు రుద్రుడు సురలు అసురులు (12)

మం శ్లో॥ ప్రజాపతి ర్విరాట్చైవ పురుష స్సలిలమేవచ, స్తూయతే మన్త్రసంస్తుత్యై రథర్వవిదితై ర్విభుః [13] తంషడ్వింశక ఇత్యేతే సప్తవింశం తథాఽపరే, పురుషం నిర్గుణం సాంఖ్య మథర్వశిరసో విదుః [14] చతుర్వింశతి సంఖ్యాతం వ్యక్తమవ్యక్తమేవచ, అద్వైతం ద్వైత మిత్యాహు స్త్రిధా తం పఞ్చధా తథా [15] బ్రహ్మాద్యం స్థావరాన్తంచ పశ్యన్తి జ్ఞానచక్షుషః, తమేకమేవ పశ్యంతి పరిశుభ్రం విభుం ద్విజాః [16]

తా - ప్రజాపతి విరాట్టు పురుషుడు నీరు అథర్వవేదోక్తమైన మంత్రములచే ప్రభువు స్తుతింపబడుచున్నాడు (13) ఆ ప్రభువును కొందరు ఇరువదారు పదార్థ సమ్మేళనమని మరికొందరు ఇరువదేడు పదార్థముల కలయికయని చెప్పగా అథర్వోపనిషద్వేత్తలు ఆ పురుషుని నిర్గుణుడని సాంఖ్యుడని ఎరుగుదురు (14). చతుర్వింశతి సంఖ్యకలవాడని వ్యక్తుడని అవ్యక్తుడని అద్వైతుడని ద్వైతుడని మూడు విధములుగా, అయిదు విధములుగా చెప్పుదురు (15) జ్ఞానమను నేత్రముకల పండితులు బ్రహ్మాదిస్థావరాంతము నాపురుషుని చూచెదరు ద్విజులు పరిశుభ్రమైన (నిష్కల్మషమైన) అతనినొక్కనినే చూచెదరు (16)

మం॥ శ్లో॥ యస్మింత్సర్వమిదం ప్రోతం బ్రహ్మస్థావర జఙ్గమమ్ తస్మిన్నేవ లయం యాతి
స్రవన్త్యః సాగరే యథా (17) యస్మిన్ భావాః ప్రలీయన్తే లీనాశ్చాఽవ్యక్తతాం
యయుః, పశ్యన్తి వ్యక్తతాం భూయో జాయన్తే బుద్బుదా ఇవ (18) క్షేత్రజ్ఞాధిష్ఠితం
చైవ కారణై ర్విద్యతే పునః ఎవం స భగవాన్ దేవం పశ్యన్త్యన్యే పునః పునః (19)
బ్రహ్మ బ్రహ్మేత్యథా యాన్తి యే విదుః బ్రాహ్మణా స్తథా అత్రైవ తే లయం
యాన్తి లీనాశ్చాఽవ్యక్తశాలినః లీనాశ్చాఽవ్యక్తశాలిన ఇత్యుపనిషత్ [20]

(మన్త్రికోపనిషత్సమాప్తా)

తా- స్థావర జంగమాత్మకమైన యీ సర్వ ప్రపంచము నెవనియందు గ్రుచ్చబడినట్లున్నదో సముద్రమందు నదులన్నియు కలిసిపోవునట్లు ఆ పురుషునియందే ఈ ప్రపంచము లయమగుచున్నది (17) ఎవనియందు భావము పుట్టుచున్నవో లీనములై అవ్యక్తత్వమును పొందుచున్నవో మరల పుట్టినవై బుడగలవలె వ్యక్తములగుచున్నవో (18) మరల కారణములచే క్షేత్రజ్ఞాధిష్ఠితునిగా నెరుగవలెను ఈ రీతిగా భగవంతుడైన ఆదేవుని తక్కిన వారు మాటిమాటికి చూచెదరు 19 ఏ బ్రాహ్మణులు బ్రహ్మను బ్రహ్మగా నెరుగుదురో వారు బ్రహ్మనే పొందుదురు బ్రహ్మయందే అవ్యక్తశాలులై లీనులై లయము పొందుదురు (20 (మంత్రికోపనిషత్తు సమాప్తము)(శుక్లయజుర్వేద శాంతిపాఠము పే॥ 527 చూడుము) (ఈ మంత్రికోపనిషత్తునకు తాత్పర్యము వ్రాసిన పండితులు తర్కాచార్య భాషా ప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M A P hd గారు)

# సర్వసారోపనిషత్ - 33

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ 528 చూడుము)

శ్లో॥ సర్వసారం నిరాలంబం రహస్యం వజ్రసూచికమ్,
తేజో నాద ధ్యాన విద్యా యోగతత్త్వాత్మ బోధకమ్

మం॥ శ్లో॥ ఓం కథం బంధః? కథం మోక్షః? కావిద్యా? కాఽవిద్యాచేతి? జాగ్రత్స్వప్న సుషుప్తి
స్తురీయం చ కథమ్? అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయానందమయ

కోశాః కథమ్? కర్తాజీవః పంచవర్గః క్షేత్రజ్ఞ స్సాక్షీ కూటస్థోఽంతర్యామీతిచ కథమ్? ప్రత్యగాత్మా పరమాత్మా మాయాచేతికథమ్? కింబ్రహ్మ?కతిపదార్థాః?కామాయాచేతి?(1)

తా:- (12 ప్రశ్నలు) 1. బంధమెట్టిది? 2. మోక్షమెట్టిది? 3. విద్యయనగానేమి? 4. అవిద్యయనగా నెయ్యది? 5. జాగ్రత్‌స్వప్న సుషుప్తి తురీయములెవ్వి? 6. అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయా నందమయ కోశములేవి? 7. కర్త, జీవుడు, పంచవర్గము, క్షేత్రజ్ఞుడు. సాక్షి, కూటస్థుడు, అంతర్యామి ఎయ్యవి 8. ప్రత్యగాత్మ ఎవడు? 9. పరమాత్మ ఎవరు? 10. బ్రహ్మమెయ్యది? 11. పదార్థము లెన్నివిధములు? 12. మాయ యనునదేది?

మం.శ్లో॥ ఆత్మేశ్వర జీవోనాత్మనాం దేహాదినామాత్మ త్వేనాభిమన్యతే, సోఽభిమాన ఆత్మనో బంధః, తన్నివృత్తిర్మోక్షః. యా తదభిమానం కారయతి సాహ్యవిద్యా, సోఽభిమానో యయా నివర్తతే సావిద్యా, మన ఆది చతుర్దశకరణైః పుష్కలై రాదిత్యాద్యనుగృహీతై శ్శబ్దాదీ న్విషయాన్ స్థూలాన్ యదోపలభతే తదాఽఽత్మనో జాగరణమ్ (2)

తా:- ఆత్మేశ్వరుడగు జీవుడు అనాత్మరూపములగు శరీరాదులను ఆత్మగా భావించుచు అభిమానించు చున్నాడు. ఆ శరీరాభిమానమే ఆత్మకు బంధము. ఆ యభిమానముపోవుటయే మోక్షము. అట్టి అభిమానమును కల్గించునది అవిద్య అట్టి అభిమానము దేనివలన తొలగిపోవునో అది విద్య. సూర్యాది అభిమానదేవతలవలన అనుగ్రహింపబడినవియును, పూర్ణమైనవియునగు మనస్సు మొదలగు పదునాలుగు (జ్ఞానేంద్రియములు 5. కర్మేంద్రియములు 5. మనోబుద్ధి చిత్తాహంకారములు 4.) కరణములచేత స్థూలములైన శబ్దాది విషయములను ఎప్పుడు గ్రహించుచున్నాడో అప్పుడు జీవాత్మకు జాగ్రదవస్థ అని చెప్పబడుచున్నది.

మం.శ్లో॥ తద్వాసనాసహితై శ్చతుర్దశకరణైః శబ్దాద్యభావేఽపి వాసనామయాం శ్ఛబ్దాదీం స్తాత్కాలికాన్ యదోప లభతే త దాత్మనః స్వప్నమ్ చతుర్దశకరణోపరమా ద్విశేషవిజ్ఞానా భావా ద్యదా శబ్దాదీ న్నోపలభతే తదాఽఽత్మనః సుషుప్తమ్ (3)

తా:- శబ్దాది విషయములు లేకపోయినను, తత్కాలమునందు కలిగినట్టి వాసనామయమైన శబ్దములను జాగ్రదవస్థయొక్క వాసనలతోకలిసిన కరణములచేత ఎప్పుడు గ్రహించుచున్నాడో అప్పుడు స్వప్నావస్థ అని తెలుపబడుచున్నది.—14 కరణములను ప్రవృత్తిలేక యుండుటచేతను విశేషవిజ్ఞానము లేనందువలనను, శబ్దాది విషయములను ఎప్పుడు తెలిసికొనుటలేదో, అప్పుడు ఆత్మకు సుషుప్తి అని చెప్పబడుచున్నది.

మం.శ్లో॥అవస్థాత్రయభావాభావ సాక్షీ స్వయం భావరహితం నైరంతర్యం చైతన్యం యదా తదా తురీయం చైతన్య మిత్యుచ్యతే, అన్నకార్యాణాం కోశానాం సమూహో ఽన్నమయః

కోశ ఇత్యుచ్యతే, ప్రాణాది చతుర్దశవాయుభేదా అన్నమయకోశే యదా వర్తన్తే తదా ప్రాణమయః కోశ ఇత్యుచ్యతే (4)

తా:- జాగ్రత్ స్వప్న సుషుప్త్యవస్థలయొక్క భావా భావములకు సాక్షిగను, భావాభావములు తనకు లేకయుండు నిరంతర చైతన్య మాత్రముగను ఉండునట్టిస్థితియే తురీయము అని చెప్పబడుచున్నది.—అన్నము వలనగలుగు కార్యములయొక్క సమూహము అన్నమయకోశమని చెప్పబడును.— ప్రాణ అపాన సమాన ఉదాన వ్యాన నాగ కూర్మ కృకర దేవదత్త ధనంజయములనెడి 10 వాయువులు, అంతఃకరణవాయువులు 4. ఈ పదునాల్గు వాయువులు అన్నమయకోశమందెప్పుడు సంచరించునో అప్పుడు ప్రాణమయకోశమని చెప్పబడును.

మం.శ్లో॥ఏతత్కోశద్వయ సంసక్తం మన ఆది చతుర్దశ కరణై రాత్మా శబ్దాదివిషయ సంకల్పా దీన్ధర్మాన్యదా కరోతి తదా మనోమయఃకోశ ఇత్యుచ్యతే. ఏతత్కోశత్రయ సంసక్తం తద్గత విశేషజ్ఞో యదా భాసతే తదా విజ్ఞానమయః కోశ ఇత్యుచ్యతే (5)

తా:- అన్నమయ ప్రాణమయకోశములు రెండిందితో గూడిన జీవాత్మ, మనస్సు మున్నగు 14 కరణముల చేత శబ్దాది విషయసంకల్ప ధర్మములను చేయునపుడు మనోమయకోశమని చెప్పబడును.. పైన తెలిపిన 3 కోశములతో గూడిన అంతఃకరణమునందు, వానిలోగల విశేషమునుగూర్చి ధ్యానమననాది వృత్తులెప్పుడు కలుగునో అప్పుడు విజ్ఞాన మయకోశము అనబడును.

మం.శ్లో॥ ఏతత్కోశ చతుష్టయ సంసక్తం స్వకారణాజ్ఞానే వటకణికాయా మివ వృక్షో యదా వర్తతే తదానన్దమయః కోశ ఇత్యుచ్యతే, సుఖదుఃఖబుద్ధ్యా శ్రేయోఽన్తఃకర్తా యదాతదా ఇష్టవిషయే బుద్ధిః సుఖబుద్ధి రనిష్ట విషయే బుద్ధి ర్దుఃఖబుద్ధిః. శబ్ద స్పర్శ రూప రసగంధాః సుఖదుఃఖ హేతవః పుణ్యపాపకర్మానుసారీ భూత్వా ప్రాప్తశరీరసంయోగ మప్రాప్తశరీర సంయోగ మివ కుర్వాణో యదా దృశ్యతే తదోపహితజీవ ఇత్యుచ్యతే, మన ఆదిశ్చ ప్రాణాదిశ్చే చ్ఛాదిశ్చ సత్త్వాదిశ్చ పుణ్యాది శ్చైతే పంచవర్గాః ఇత్యేతేషాం పంచ వర్గాణాం ధర్మీభూతాత్మా జ్ఞానా దృతేన వినశ్య త్యాన్మసన్నిధౌ నిత్యత్వేన ప్రతీయమాన ఆత్మోపాధి ర్య స్తల్లింగశరీరం హృద్గ్రంథి రిత్యుచ్య తే, తత్ర యత్ప్రకాశతే చైతన్యం స క్షేత్రజ్ఞ ఇత్యుచ్యతే, జ్ఞాతృజ్ఞానజ్ఞేయానా మావిర్భావ తిరోభావజ్ఞాతా స్వయ మావి ర్భావ తిరోభావరహితః స్వయం జ్యోతిః సాక్షీ త్యుచ్యతే, బ్రహ్మాది పిపీలికాపర్యన్తం సర్వప్రాణి బుద్ధిష్వవశిష్టతయోపలంభమానః సర్వప్రాణి బుద్ధిస్థో యదా తదా కూటస్థ ఇత్యుచ్యతే (6)

తా - అజ్ఞానముతో పైన చెప్పిన 4 కోశములతో గూడియుండునపుడు వటబీజములో వటవృక్షము అణగి యుండురీతిగా స్వరూప సుఖమునందు తనయొక్క కారణజ్ఞానము అణగియుండునప్పుడు ఆనందమయకోశము అనబడును - సుఖదుఃఖ బుద్ధి ననుసరించి వాని కోరికతో దేహాంతకరణములుగలవాడు కర్త అనబడుచున్నాడు సుఖబుద్ధి అనగా ఇష్టబుద్ధి దుఃఖబుద్ధి అనగా అనిష్టబుద్ధి ఈ సుఖదుఃఖములకు శబ్దస్పర్శ రూపరసగంధములు కారణములు - పుణ్యపాపకర్మానుసారముగా లభించిన దేహమును తాను అట్లు లభించని దేహమువలె భావించి దేహాత్మ బుద్ధితో నున్నవాడు జీవుడు అనబడును మనోబుద్ధి చిత్తాహంకారములును పంచప్రాణములును సత్త్వరజస్తమస్సులును పంచమహాభూతములును పుణ్యపాపములను ఈ అయిదింటిని పంచవర్గములనెదరు పంచవర ధర్మిగానుండు నట్టియును జ్ఞానము వంటిదప్ప మరిదేనిచేతను నశింపనిదియును ఆత్మసాన్నిధ్యముతో నిత్యమైనదిగా కనిపించు నదియును ఆత్మోపాధియే లింగశరీరము అదియే హృదయగ్రంథి అనబడును ఆ హృదయగ్రంధియందు ప్రతి ఫలించి ప్రకాశించుచున్న చైతన్యమే క్షేత్రజ్ఞుడు - తెలిసికొనువాడు తెలివి తెలియబడునది ఈ మూన్నిటికి ఆవిర్భావ తిరోభావములను తెలిసికొనువాడుగను ఆ యావిర్భావ తిరోభావములు లేనివాడుగను స్వప్రకాశముగల వాడుగ నుండు వాడెవడో వాడే సాక్షియనబడుచున్నాడు - బ్రహ్మమొదలు పిపీలికాది పర్యంతము సకల ప్రాణులయొక్క బుద్ధిగుహలో (సమానముగా) అధిష్ఠించియున్నవాడును సకల ప్రాణులయొక్క బుద్ధిసాక్షికి స్థానమై ఆత్మగా ప్రకాశించువాడుగ నుండువాడే కూటస్థుడు

మం శ్లో॥ కూటస్థోపహితభేదానాం స్వరూపలాభ హేతుర్భూత్వా మణిగణే సూత్రమివ సర్వ క్షేత్రేష్వనుస్యూతత్వేన యదా, కాశతే ఆత్మా తదాన్తర్యామీ త్యుచ్యతే, సత్యం జ్ఞాన మనన్త మానన్దం సర్వోపాధివినిర్ముక్తం కటకమకుటాద్యుపాధిరహిత సువర్ణ ఘనవద్విజ్ఞాన చిన్మాత్రస్వభావాత్మా యదా భాసతే తదా త్వంపదార్థః సః ప్రత్యగాత్మా (7)

తా ప్రతిసితో కూడియుండు కూటస్థుడు మున్నగువారితో భేదములుగల స్వరూపమును దెలిసికొను విషయములో హేతువై నను సకల దేహములయందు మణులలో దారమువలె వరుసగా లోపలనుండి నియమించు వాడుగా ప్రకాశించు ఆత్మయే అంతర్యామి - సత్యజ్ఞాననన్తానందమయమైనదియు అన్ని రకములగు శరీరోపాధులు లేనిదియు కటకమకుటాది భూషణ భేదములులేని బంగారు ముద్దవంటిదియు విజ్ఞానఘనమైనదియు చిత్స్వభావ మైనదియు ఆత్మచైతన్యమైనదియు బ్రహ్మమైనదియు ప్రకాశించునదియు అవిద్యోపాధికి లోబడినదయినను త్వంపదార్థమే ప్రత్యగాత్మ యనబడును

మం శ్లో సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ, సత్య మవినాశి, అవినాశినామ దేశకాలవస్తునిమిత్తేషు వినశ్యత్సు యన్న వినశ్యతి తదవినాశి, జ్ఞానం నామో త్పత్తివినాశరహితం నైరన్తర్యం చైతన్యం జ్ఞాన మిత్యుచ్యతే, అనన్తంనామ మృద్వికారేషు మృదివ స్వర్ణవికారేషు స్వర్ణమివ తంతువికారేషు తంతురివావ్యక్తాది సృష్టిప్రపంచేషు పూర్ణం వ్యాపకం చైతన్య మనంత మిత్యుచ్యతే (8)

తా:- సత్యజ్ఞానానన్తమైనది బ్రహ్మము. సత్యమనగా నశించనిది, అవినాశి, అవినాశియనగా, దేశకాల వస్తు నిమిత్తములు నశించగా ఏది నశించకయుండునో అదియే అవినాశి. జ్ఞానమనగా ఉత్పత్తి వినాశరహితమైనదియు, ఎడతెగక యుండునదియు, స్వయంప్రకాశ చైతన్యమే జ్ఞానము. అనన్తమనగా మృద్వికారములగు ఘటాదులతో మృత్తికవలెను, స్వర్ణవికారములగు భూషణాదులలో స్వర్ణమగను, తంతువికారములగు వస్త్రములతో తంతువులవలెను. అవ్యక్తాది సృష్టి ప్రపంచమునందు పూర్ణముగా వ్యాపించియుండు చైతన్యమే అనంతమని చెప్పబడును.

మం.శ్లో॥ ఆనందం నామ సుఖచైతన్య స్వరూపోఽపరిమితానన్దసముద్రోఽవశిష్ట సుఖస్వరూప శ్చానంద ఇత్యుచ్యతే, ఏత ద్వస్తు చతుష్టయం యస్యలక్షణం దేశకాలవస్తునిమిత్తేష్వ వ్యభిచారీ తత్పదార్థః పరమాత్మే త్యుచ్యతే త్వంపదార్థా దౌపాధికా త్తత్పదార్థా దౌపాధిక భేదా ద్విలక్షణ మాకాశవ త్సూక్ష్మం కేవలసత్తామాత్రస్వభావం పరంబ్రహ్మేత్యుచ్యతే, మాయానామ అనాది ర న్తవతి ప్రమాణా ప్రమాణసాధారణా న సతీ నాసతీ న సదసతీ స్వయ మధికా వికార రహితా నిరూప్యమాణా సతీ తరలక్షణశూన్యా సా మాయే త్యుచ్యతే (9)

తా:- ఆనందమనగా సుఖచైతన్య స్వరూపము, అపరిమితానన్దసముద్రము, అవశిష్టమగు సుఖస్వరూపము అని చెప్పబడుచున్నది. ఈ నాల్గువస్తువులు-సత్యము, జ్ఞానము, అనంతము, ఆనందము, దేనికి లక్షణమో, (లక్షణ మనగా ఒక వస్తువును గుర్తించుటకు వీలైనది) దేశకాల వస్తునిమిత్తములందు అవ్యభిచారిగానున్న తత్‌పదార్థము "పరమాత్మ" అని చెప్పబడుచున్నది. ఔపాధికమైన త్వంపదార్థముకంటె ఔపాధికభేదమైన తత్ పదార్థముకంటె విలక్షణముగా నున్నదియు, ఆకాశమువలె సూక్ష్మమైనదియు, కేవలసత్తామాత్ర స్వభావముకలది పరమాత్మ, అని చెప్పబడుచున్నది. మాయయనగా అనాది: అంతముగలది. ప్రమాణములకును అప్రమాణములకును సాధారణమైనది, సత్తుగాదు, అసత్తుగాదు, సదసత్తునుగాదు, స్వయముగా అధికమైనది, వికారములులేనిది. నిరూపించుటకు వీలైన లక్షణములు లేనిదియే మాయయనబడును.

మం.శ్లో॥ అజ్ఞానం తుచ్ఛా ప్యసతీ కాలత్రయేఽపి పామరాణాం వాస్తవీచ సత్త్వబుద్ధిర్లౌకి కానా మిదమిత్థ మిత్య నిర్వచనీయా వక్తుం నశక్యతే తద్వాసనాసహితై శ్చతుర్దశ కరణై శ్శబ్దాద్యభావేఽపి వాసనామయాం శ్శబ్దాదీన్ యదోపలభతే తదాఽఽత్మనః స్వప్నమ్, చతుర్దశకరణో పరమా ద్విశేషవిజ్ఞానాభావా ద్యదా శబ్దాదీ న్నోపలభతే తదాత్మనస్సుషుప్తమ్ (10)

తా:- పామరులకు అజ్ఞానము మూడు కాలములలోను అసత్తు అయినను వాస్తవముగా కనిపించుచున్నది.

లౌకికులకు సత్త్వబుద్ధినిచ్చును. ఈ యజ్ఞానము ఇదమిత్థ మని నిర్వచించుటకు వీలుకాకయున్నది. వాసనలతోకూడిన చతుర్దశకరణములు, వాసనామయమగు శబ్దములను ఎప్పుడు అనుభవించునో అప్పుడు జీవునకు స్వప్నము కలుగుచున్నది. చతుర్దశకరణములుపరమించినపుడు విశేష విజ్ఞానములేనందున శబ్దాదులను పొందనపుడు ఆత్మకు సుషుప్తి కలుగుచున్నది.

మం. శ్లో॥ అవస్థాత్రయ భావాభావసాక్షి స్వయం భావరహితం నైరంతర్యం చైతన్యం యదా తదా తత్తురీయచైతన్య మిత్యుచ్యతే, అన్న కార్యాణాం కోశానాం సమూహో౽న్నమయకోశ ఇత్యుచ్యతే, ప్రాణాది దశవాయవో౽న్నమయ కోశే యదా వర్తంతే తదా ప్రాణమయకోశ ఇత్యుచ్యతే, ఏతత్కోశద్వయ సంసక్తం మన ఆదిచతుర్దశకరణై రాత్మా శబ్దాది విషయసంకల్పాదిధర్మా న్యదా కరోతి తదా మనోమయకోశ ఇత్యుచ్యతే. [11]

తా:- మూడు అవస్థలయొక్క భావాభావములకు సాక్షియు. స్వయముగా భావరహితమును నిరంతరమైన చైతన్యమెప్పుడో అప్పుడు తురీయచైతన్యమని చెప్పబడుచున్నది. అన్న కార్యములగు కోశములయొక్క సమూహమే అన్నమయకోశముగా చెప్పబడుచున్నది. అన్నమయకోశములో ఎప్పుడు దశవిధప్రాణవాయువులు సంచరించునో అప్పుడు ప్రాణమయకోశమని చెప్పబడుచున్నది. ఈ రెండు కోశములతో కలిసిన జీవుడు 14 కరణములతో శబ్దాది విషయ సంకల్పాది ధర్మములను చేయునప్పుడు మనోమయకోశమని చెప్పబడుచున్నది.

మం. శ్లో॥ ఏతత్కోశత్రయ విశిష్టాంతఃకరణే తద్గత విశేష ధ్యాన మననాదివృత్తయో యదోత్పద్యంతే తదా విజ్ఞానమయకోశ ఇత్యుచ్యతే, ఏతత్కోశచతుష్టయ కారణాజ్ఞాన సంపృక్తం స్వకారణజ్ఞానం స్వరూపసుఖే వటధానాసు వటవృక్షఇవ యదా వర్తతే తదానందమయకోశః కోశోపాధ్యుపహిత ఏవఆత్మా కోశ ఇత్యుపచర్యతే, సుఖదుఃఖబుద్ధ్యాశ్రయ స్తత్తదిచ్ఛయా దేహాంతఃకృతిమాన్కర్తా, ఇష్టమితి వృత్తి స్సుఖ బుద్ధిః, అనిష్టమితి వృత్తి ర్దుఃఖబుద్ధిః, శబ్దస్పర్శరూప రసగంధాస్సుఖ దుఃఖ హేతవః, పుణ్యపాపకర్మానుసారీ భూత్వా ప్రాప్త శరీర సంయోగ మప్రాప్తశరీర సంయోగ మివ కుర్వాణః ప్రాణ్యధ్యాసీ జీవః [12]

తా:- ఈ కోశత్రయములతో కూడిన అంతఃకరణమునందు విశేషధ్యానమననాది వృత్తులు ఎప్పుడు పుట్టుచున్నవో ఆ స్థానము విజ్ఞానమయకోశమని చెప్పబడుచున్నది. ఈ నాలుగు కోశములకు కారణమైన అజ్ఞానముతోకూడియున్నదియు, స్వకారణజ్ఞానమైనదియు, స్వరూప సుఖమునందు వటబీజమునందు వటవృక్షమువలె ప్రవర్తించుకోశమే ఆనందమయకోశము. ఈ కోశములనెడి ఉపాధ్యుపహితుడైన ఆత్మయే కోశమని వ్యవహరింపబడుచున్నది. ఆ జీవుడే

సుఖదుఃఖ బుద్ధ్యాశ్రయుడై ఆయా ఇచ్ఛచే దేహాహంకారముకలవాడు కర్తయగుచున్నాడు. ఇష్టమని ప్రవర్తించుటే సుఖబుద్ధి. అనిష్టమనుకొనుటయే దుఃఖబుద్ధి. శబ్దస్పర్శ రూపరస గంధములు సుఖదుఃఖములకు హేతువులు. పుణ్యాపాప కర్మానుసారియై ప్రాప్తశరీరసంయోగమును, అప్రాప్తశరీర సంయోగముగా భావిం౯ జీవుడు ప్రాణ్యధ్యాసకల్గి ప్రవర్తించుచున్నాడు.

మం.శ్లో॥ మన ఆదిశ్చ ప్రాణాదిశ్చ సత్వాదిశ్చ భూతాదిశ్చ పుణ్యాదిశ్చైతే పంచవర్గాః, పంచవర్గ ధర్మీభూతాత్మ జ్ఞానమృతేన వినశ్య త్యాత్మసన్నిధౌ నిత్యత్వేన ప్రతీయతే చ మూలా విద్యేత్యాత్మోపాధి ర్యస్తదేవ లింగశరీరబీజగ్ం హృదయగ్రంథి రిత్యుచ్యతే తత్రప్రతిఫలితం చైతన్యం యత్ప్రకాశతే సక్షేత్రజ్ఞః [13]

తా:- మనస్సు మున్నగునవి, ప్రాణాదులు (పంచప్రాణములు), సత్వరజస్తమోగుణములు, పంచమహాభూతములు, పుణ్యాదులు ఇవి పంచవర్గములు. పంచవర్గధర్మీభూతమగు ఆత్మజ్ఞానములేనిచో నివినశించవు, ఆత్మ సన్నిధిలో నిత్యమైనవానివలె ప్రవర్తించుచున్నవి. మూలావిద్య ఉపాధిగా కలిగియుండునది లింగశరీరబీజము. దానినే హృదయగ్రంథి అని చెప్పెదరు. ఆ మూలావిద్యలో ప్రతిఫలించు చైతన్యమే క్షేత్రజ్ఞుడు.

మం.శ్లో॥ జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయా దావావిర్భావ తిరోభావ జ్ఞాతా స్వయం తదావిర్భావ తిరోహితః స్వయం జ్యోతి శ్చేతన స్సాక్షీ, బ్రహ్మాది పిపీలికాంతసర్వ ప్రాణిబుద్ధిష్వవిశిష్ట తయోప లభ్య మాన స్సర్వప్రాణి బుద్ధిసాక్ష్యధిష్ఠానాత్మాస్తి భాసతే చస కూటస్థః కూటస్థాద్యు పహితభేదానాం స్వరూపలాభే హేతుర్భూత్వా మణిగణే సూత్రమివ సర్వక్షేత్రేషు యదానుస్యూత అంతర్యమయన్ ప్రకాశతే హ్యాత్మా సోంతర్యామీ [14]

తా:- జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయములనుండి, ఆవిర్భవించుట, నశించుటలను తెలిసికొనువాడును, స్వయముగా ఆయావిర్భావ తిరోభావములే అయియుండువాడును, స్వయంజ్యోతి స్వరూపుడును, చేతనుడునునగు వాతడే సాక్షి. బ్రహ్మాది పిపీలికాది సర్వప్రాణులయొక్క బుద్ధిలో భేదములేకుండ నివసించువాడును, సర్వప్రాణులయొక్క బుద్ధి సాక్షియు, అధిష్ఠానాత్మగానుండి ప్రకాశించువాడుననగు నా ఆత్మయే కూటస్థుడు. కూటస్థాది ఉపాధికృతభేదముల స్వరూపలాభముకల్గగా, మణులలో సూత్రమువలె సర్వశరీరములలో అనుస్యూతముగా లోపలనియమించుచు ప్రకాశించు ఆత్మయే అంతర్యామి.

మం.శ్లో॥ సత్యం జ్ఞాన మనంత మానందగ్ం సర్వ శరీరోపాధివినిర్ముక్తం కటకమకుటాద్యుపాధి రహితసువర్ణఘనవద్విజ్ఞాన ఘన చిన్మాత్ర స్వభావమాత్మచైతన్యం బ్రహ్మ యదవభాసతే తదవిద్యోపాధికం త్వం పదార్థస్స ప్రత్యగాత్మా, సత్యం జ్ఞాన మనంతమానందం సర్వజ్ఞత్వా

ద్యుపేతం మాయోపాధికం తత్పదార్థః పరమాత్మా, సర్వోపాధివిముక్తం నిర్విశేష చిన్మాత్రం సదద్వైత మానందమమాయం బ్రహ్మ తద్ధిత్వం పదార్థాదౌపాధికాత్తత్పదార్థా చ్చౌపాధికబేదా ద్విలక్షణ మభేద మధిష్ఠానత్వోపలక్షితం శుద్ధం పారమార్థికం సత్తామాత్ర మవినాశి [15]

తా - సత్యము జ్ఞానము అనంతము ఆనందము లక్షణముగా గలదియు సర్వశరీరాద్యుపాధిలేనిదియు, కటకమకుటాది భూషణములుకాని కేవల బంగారమువలె విజ్ఞానమున చిన్మాత్ర స్వభావముగానున్నదియునగు ఆత్మ చైతన్యమైనది బ్రహ్మము ఆ బ్రహ్మము అవిద్య ఉపాధిగా కల్గినప్పుడు త్వంపదార్థమగు ప్రత్యగాత్మ యగుచున్నది సత్యము జ్ఞానము అనంతము ఆనందము సర్వజ్ఞత్వము లక్షణములుగా గలిగి మాయోపాధిగాగి ప్రకాశించు తత్పదార్థమే పరమాత్మ సర్వోపాధిరహితమైనదియు నిర్విశేషచిన్మాత్రరూపమైనదియు ద్వైతములేనిదియు ఆనంద మయమైనదియు మాయారహితమైనదియునగు ఆత్మయే బ్రహ్మము ఔపాధికమైన తత్పదార్థముకంటె ఔపాధికమైన త్వంపదార్థముకంటె విలక్షణమైనదియు అధిష్ఠానత్వముకలదియు శుద్ధమైనదియు పారమార్థిక సత్యమైనదియునగు ఆత్మయే అవినాశి

మం శ్లో కిం తత్సత్య మితి, సదతి శ్రౌత ప్రతీతిలక్ష్యం సత్యమ్ అసదిత్యవాచ్యం సత్యమ్, త్రికాలా బాధ్యం సత్యమ్, త్రికాలానుస్యూతం సత్యమ్, యదస్తి తత్సత్యమ్, ఎకమేవా ద్వితీయం సత్యమ్, సజాతి విజాతిభేదరహితం సత్యమ్, సర్వకల్పనాధిష్ఠానం వాసత్యమ్ అవి నాశికమితి, దేశకాల వస్తునిమిత్తాదిషు వినశ్యత్సు యన్న వినశ్యతీతి, కింజ్ఞాన మితి స్వ ప్రకాశం జ్ఞానం సర్వ ప్రకాశం జ్ఞానమ్, నిరావరణ చిన్మాత్రం జ్ఞానమ్, అనాద్యనంతం నిరంతరమవృత్తి సాక్షి చైతన్యమేవ జ్ఞానమ్ [16]

తా - సత్యమనగానేది? సత్యమనగా సత్తను శ్రౌతప్రతీతికి లక్ష్యమైనది అసత్తని చెప్పరానిది సత్యము. త్రికాలా బాధ్యమైనది మూడు కాలములలోను అనుస్యూతముగా నుండునది అస్తిరూపమైనది రెండవదిలేక ఒక్కటే నుండునది సజాతి విజాతి భేదరహితమైనది సర్వకల్పనలకు అధిష్ఠానమైనది నశించనిది దేశకాలవస్తు నిమిత్తాదులు సర్వము నశించుచున్నను నశించకయుండునది జ్ఞానమనగానేది? జ్ఞానమనగా స్వయముగా ప్రకాశించునది సర్వమును ప్రకాశింపజేయునది నిరావరణచిన్మాత్రరూపమైనది అనాది అనంతము నిరంతరము వృత్తిసాక్షి చైతన్యముకావిది

మం.శ్లో॥ కిమనంత మితి, ఉత్పత్తివినాశ రహిత మనంతమ్, షడ్భావవికారరహిత మనంతమ్ సర్వోపాధి వినిర్ముక్త మనంతమ్, మృద్వికారేషు మృదివ స్వర్ణ వికారేషు స్వర్ణమివ తంతు వికారేషు తంతురివ అవ్యక్తాదిసృష్టి ప్రపంచేషు వ్యాప్య పూర్ణమవినాశి చైతన్యమనంతమ్,

కి మానంద మితి. అంశపామర్ణవ ఇవ సుఖచేతనానా మధిష్ఠానం నిత్యశుద్ధాఖండా ద్వైత చిందానందైకరస మానందమ్, [17]

తా॥ అనంతమనగానేమి? అనంతమనగా ఉత్పత్తి వినాశరహితమైనది షడ్భావవికారరహితమైనది సర్వోపాధి వినిర్ముక్తమైనది మట్టితోచేసిన కుండలలో మట్టివలె, బంగారుభూషణములలో బంగారమువలె దారముతోచేసిన వస్త్రములలో దారమువలె అవ్యక్తాది సృష్టిప్రపంచములో వ్యాపకముగానుండునది నాశనములేనిది చైతన్యమైయుండునది — ఆనందమనగానేమి ఆనందమనగా నీళ్ళకు సముద్రమువలె సుఖచైతన్యములకు అధిష్ఠానముగానుండునది నిత్యశుద్ధాఖండా ద్వైత చిదానందైకరసమే ఆనందము

మం శ్లో॥అథ కతిపదార్థా ఇతి, సదసన్మిథ్యాచేతి త్రయః సదేవ తత్ర బ్రహ్మ, అసత్తుచ్ఛం, జగత్కల్పితం బ్రహ్మణ్య సత్యం మిథ్యా, బ్రహ్మై వాత్మా జ్ఞేయః, బ్రహ్మజ్ఞానం సమూలా వాత్మవివర్తకం సద్బ్రహ్మణి విలీయతే, అనాత్మాతు సజీవో వియదాది ప్రపంచః, అనాత్మ మూలం మాయా సాచ బ్రహ్మణ్యాకాశే మేఘాదిరివ దృశ్యతే, మాయా నామ అనాది రంతవతీ ప్రమాణా ప్రమాణసాధారణా నసతీనాసతీ నసదసత్యనిర్వాచ్యాధిష్ఠాన ఏ వావిద్య మానాంతర్వాణి వికల్పనిరూప్యమాణో ద్భావచ వ్యవహార భేదవతీ యా న విద్యతే వస్తుత స్సా మాయా, తత్స్వరూప మజ్ఞానమ్, తదేవ మూలప్రకృతి ర్గుణసామ్య మవిద్యే త్యాద్య నేకా కారా జగదాకారేణ పరిణతా తదేవం బ్రహ్మ విజానాత్యమభవతిచ, తత్రైతే శ్లోకాః [18]

తా - పదార్థములెన్ని విధములు? సత్ అసత్ మిధ్య అని మూడు విధములు వానిలో సత్తే బ్రహ్మము తుచ్ఛమైనది (లేనిది) అసత్తు లేని జగత్తును బ్రహ్మమునందారోపించుట మిధ్య బ్రహ్మమే ఆత్మగా ప్రజ్ఞేయము అనాత్మయైన శరీరాదులను సమూలముగా నివృత్తి చేసికొని సత్తామాత్రమైన పరబ్రహ్మమునందు లయమొందుటయే బ్రహ్మజ్ఞానము జీవుడు మొదలుగా ఆకాశాది ప్రపంచమంతయు అనాత్మయే అనాత్మకు మూలమైనది మాయ అట్టి మాయ ఆకాశమునందు మేఘములు మున్నగునవి కనిపించునట్లు బ్రహ్మమునందు కనిపించుచున్నది ఆ మాయ అనాది అంతముగలది ప్రమాణా ప్రమాణములకు పొత్తైయున్నది ఉన్నదికాదు లేనిదికాదు ఆ రెంటియందును చేరినదిగాదు వాక్కునకందనిది (పరబ్రహ్మమైనది) అధిష్ఠానమునందే లేనిది విద్వాంసులచేత అభివర్ణింపబడు హెచ్చు తక్కువలైన భేదవ్యవహారములుకలది. ఏది యథార్థముగాలేదో అదియే మాయ మాయయొక్క స్వరూప మజ్ఞానము ఆ మాయయే మూలప్రకృతియని చెప్పబడును ఆ మాయ గుణసామ్యము అవిద్య మున్నగు పలురకములైన రూపములు గలది ప్రపంచాకారముగా పరిణమించియుండునది బ్రహ్మజ్ఞాని ఆ మాయను ఈరీతిగా తెలిసికొని అనుభవించుచున్నాడు ఆ విషయమై కొన్ని శ్లోకములు కలవు

మం.శ్లో॥ నైవం భవామ్యహం దేహి నేంద్రియాణి దశైవతు, నబుద్ధిర్మన ఈశశ్చ నాహంకార స్తథైవచ, అప్రాణో హ్యమనా శ్శుభ్రో బుద్ధ్యాదీనాం హి సర్వదా, సాక్ష్యహం సర్వదా నిత్య శ్చిన్మాత్రో౽హం నసంశయః, నాహం కర్తానైవ భోక్తా ప్రకృతే స్సాక్షిరూపకః, మత్సాన్నిధ్యాత్ ప్రవర్తంతే దేహాద్యా అజడా ఇవ, స్థాణుర్నిత్య స్సదానంద శ్శుద్ధో జ్ఞాన మయో౽మలః, ఆత్మాహం సర్వభూతానాం విభుస్సాక్షీ న సంశయః, బ్రహ్మై వాహం సర్వవేదాంతవేద్యం నాహం వేద్యం వ్యోమ వాతాదిరూపమ్, రూపం నాహం నామ నాహం న కర్మ బ్రహ్మైవాహగ్ం సచ్చిదానందరూపమ్, నాహం దేహో జన్మ మృత్యూ కుతో మే నాహం ప్రాణః క్షుత్పిపాసే కుతో మే, నాహం చేతశ్శోకమోహౌ కుతో మే నాహం కర్తా బన్ధమోక్షౌ కుతో మే త్యుపనిషత్[19](సర్వసారోపనిష త్సమాప్తా)

తా - నేను శరీరమునుగాను దశేంద్రియములనుగాను బుద్ధి మనస్సు ఈశ్వరుడనుగాను అదేరీతిగా అహంకారముగూడకాను నేను ప్రాణరహితుడను మనోరహితుడను పరిశుద్ధుడను బుద్ధ్యాదులకు సర్వదా సాక్షిభూతుడను నేను సదానిత్యుడను చిన్మాత్రుడను ఇందులో సంశయములేదు నేను కర్తనుకాను భోక్తనుకాను ప్రకృతికి సాక్షి స్వరూపముగానుండువాడను నాతో కలిసియున్నందువలన దేహాదులు చైతన్యవంతములై కార్యములు చేయుచున్నవి నేను నిశ్చలుడను నిత్యుడను సదా ఆనందస్వరూపుడను శుద్ధుడను జ్ఞానమయుడను నిర్మలుడను సర్వభూతముల యొక్క ఆత్మను సర్వవ్యాపకుడను సాక్షిని ఇందులో సంశయములేదు సర్వవేదాంతవేద్యమగు బ్రహ్మమును నేను నేను అజ్ఞేయుడను ఆకాశాది పంచభూతములు నేనుకాను నేను నామరూపములనుకాను కర్మలుకాను, సచ్చిదానందమయమైన బ్రహ్మమే నేను — నేను దేహమునుకాను కావున జననమరణములు ఇక నాకెట్లు? నేను ప్రాణమునుకాను కావున ఆకలి దప్పికలు ఇక నాకెట్లు? నేను చిత్తమునుకాను కావున శోకమోహములు ఇక నాకెట్లు నేను కర్తనుకాను కావున బంధమోక్షములు ఇక నాకెక్కడనున్నవి? (సర్వసారోపనిషత్తు సమాప్తము) కృష్ణయజుర్వేద (శాంతి పాఠము పేజీ 528 చూడుము) (ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని — గట్టె సత్యనారాయణగుప్త)

# నిరాలంబోపనిషత్ - 34

(శుక్లయజుర్వేదాంతర్గతము) (శుక్లయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ527 చూడుము)

శ్లో॥ యత్రాలంబాలంబిభావో విద్యతే న కదాచన।
జ్ఞ విజ్ఞ స్సమ్యగ్ జ్ఞాలంబం నిరాలంబం హరిం భజే

## నిరాలంబోపనిషత్

మం. శ్లో॥ హరిః ఓమ్ ఓ న్నమశ్శివాయ గురవే సచ్చిదానందమూర్తయే, నిష్ప్రపంచాయ శాన్తాయ నిరాలంబాయ తేజసే, నిరాలంబం సమాశ్రిత్య సాలంబం విజహాతి యః, స సన్న్యాసీచ యోగీచ కైవల్యం పదమశ్నుతే ఏషా మజ్ఞాన జన్తూనాం సమస్తారిష్టశాన్తయే యద్య ద్బోద్ధవ్య మఖిలం తదాశంక్యా బ్రవీ మ్యహమ్ [1]

తా - సద్గురువు సచ్చిదానందమూర్తి ప్రపంచములేనివాడు శాంతుడు నిరాలంబుడు తేజోవంతుడునగు శివునకు నమస్కారము. ఓం ఎవడు ఆలంబనమును వదలిపెట్టి నిరాలంబనమును ఆశ్రయించునో అతడే సన్న్యాసి యోగి అట్టి యోగి కైవల్యమును పొందుచున్నాడు సమస్త అరిష్టములు తొలగిపోవుటకు ఈ అజ్ఞాన జీవులకు బోధింపవలసిన సర్వస్వమును చెప్పుచున్నాను

మం శ్లో॥ కిం బ్రహ్మ క ఈశ్వరః కోజీవః కా ప్రకృతిః కః పరమాత్మా కో బ్రహ్మా కో విష్ణుః కో రుద్రః క ఇన్ద్రః క శ్శమనః కస్సూర్యః క శ్చన్ద్రః కేసురాః కే అసురాః కే పిశాచాః కే మనుష్యాః కా స్త్రియః కే పశ్వాదయః కిం స్థావరం కే బ్రాహ్మణా దయః కా జాతిః కిం కర్మ కిమకర్మ కిం జ్ఞానం కిమ జ్ఞానం కిం సుఖం కిందుఃఖం క స్స్వర్గః కో నరకః కో బన్ధః కోమోక్షః క ఉపాస్యః క శ్శిష్యః కో విద్వాన్ కో మూఢః కి మాసురం కిం తపః కిం పరమం పదం కిం గ్రాహ్యం కి మగ్రాహ్యం క స్సన్న్యాసీ త్యాశంక్యాఽహ (కిం బ్రహ్మేతి హోవాచ) [2]

తా - (41 ప్రశ్నలు) 1) బ్రహ్మము ఏది? 2) ఈశ్వరుడెవడు? 3) జీవుడెవడు 4) ప్రకృతియేది? 5) పరమాత్మ ఎవడు? 6) హిరణ్యగర్భుడు (బ్రహ్మ) ఎవడు? 7) విష్ణువెవడు? 8) రుద్రుడెవడు? 9) ఇంద్రుడెవడు? 10) యముడెవడు? 11) సూర్యుడెవడు? 12) చంద్రుడెవడు? 13 సురలెవరు? 14) అసురులెవరు? 15) పిశాచులెవరు? 16) మనుష్యులెవరు? 17) స్త్రీలెవరు? 18) పశువులెయ్యవి? 19) స్థావరములెయ్యవి? 20) బ్రాహ్మణులెవ్వరు? 21) జాతియేది? 22) కర్మయేది? 23) అకర్మయనగానేది? 24) జ్ఞానమనునదియేది? 25) అజ్ఞానమనునదియేది? 26) ఏది సుఖము? 27) ఏది దుఃఖము? 28) ఏది స్వర్గము? 29) ఏదినరకము? 30) ఏదిబంధము? 31) ఏదిమోక్షము? 32) ఉపాస్యుడెవడు? 33) శిష్యుడెవడు? 34) విద్వాంసుడెవ్వడు? 35) మూఢుడెవ్వడు? 36) ఆసురమేది? 37) తపస్సనగానెయ్యది? 38) ఏది పరమపదము? 39) గ్రహింపదగినదేది? 40) గ్రహింపదగనిది ఎయ్యది? 41) ఎవడు సన్న్యాసి?

మం శ్లో॥ (బ్రహ్మేతిచ) మహదహంకార పృథివ్య ప్తేజో వాయ్వాకాశాఽత్మక త్వేన బృహద్రూపే - ణాణ్డకోశేన కర్మజ్ఞానార్థరూపతయా భాసమాన మద్వితీయ మఖిలోపాధి వినిర్ముక్తం

తత్సకలశక్త్యుపబృంహితమనాద్యంతం శుద్ధం శివం శాన్తం నిర్గుణ మిత్యాది వాచ్య మని ర్వాచ్యం చైతన్యం బ్రహ్మ [3]

తా - (అజ్ఞానమను) మహత్తు అహంకారము పృథివి జలము తేజస్సు, వాయువు ఆకాశము అనునవి గాను బ్రహ్మాండరూపమగు అండకోశముగాను కర్మజ్ఞానఫలమగు బ్రహ్మాది లోకరూపముగాను తోచుచున్నవి. అద్వితీయ మైనదియు సకలోపాధి వినిర్ముక్తమైనదియు సర్వశక్తి సంపన్నమైనదియు ఆద్యంతములు లేనిదియు శుద్ధమైనదియు మంగళకరమైనదియు శాంతమైనదియు నిర్గుణమైనదియు అనిర్వచనీయమైనదియు నగు చైతన్యమే పరబ్రహ్మము

మం శ్లో॥ ఈశ్వర ఇతిచ బ్రహ్మైవ స్వశక్తిం ప్రకృత్యాఽభిధేయ మాశ్రిత్య లోకాన్ సృష్ట్వా ప్రవిశ్యాఽన్తర్యామిత్వేన బ్రహ్మాదీనాం బుద్ధీంద్రియ నియన్తృత్వాదీశ్వరః, జీవ ఇతి చ, జీవం ఇతి చ బ్రహ్మవిష్ణ్వీశానేంద్రాదీనాం నామ రూపద్వారా స్థూలోఽహ మిత్య ధ్యాసవ శాజ్జీవః. సోఽహ మేకోఽపి దేహారమ్భక భేదవశా ద్బహుజీవః [4]

తా - ఈశ్వరుడనగా బ్రహ్మమువలననే స్వశక్తి నాశ్రయించి, ఈశ్వరత్వమునుపొంది తన్నెరుంగని వారిచేత తనకంటె వేరుగానున్నట్లు ఈ కనిపించు లోకములను సృజించి ఆ లోకములయందు తానే అంతర్యామిగా ప్రవేశించి బ్రహ్మనుండి అల్పజీవివరకు సర్వజీవులయొక్క బుద్ధీంద్రియములకు నియంత అగుటవలన ఈశ్వరుడగు చున్నాడు —జీవుడనగా (ఆ ఈశ్వరుడే) బ్రహ్మ విష్ణువు ఈశానుడు ఇంద్రుడు మొదలగువారికి నామరూపముల ద్వారమున నిచ్చిన (మిథ్యయగు) అధ్యాసవలన సర్వస్థూల శరీరములను అభిమానించువాడగు సమష్టిజీవుడగుచున్నాడు ఆ సమష్టిజీవుడు ఒక్కడే అయినను వ్యష్టిదేహములనభిమానించుటకు కారణమగు తూలాంతఃకరణ భేదమునకు వశపడుటవలన అసంఖ్యాకమగు జీవకోటి అగుచున్నాడు.

మం శ్లో॥ ప్రకృతిరితిచ, బ్రహ్మణ స్సకాశా న్నానావిచిత్ర జగన్నిర్మాణ సామర్థ్యకబుద్ధిరూప బ్రహ్మ శక్తిరేవ ప్రకృతిః, పరమాఽత్మే తిచ, దేహాదేః పరతరత్వాత్, బ్రహ్మైవ పరమాఽత్మాస బ్రహ్మా స విష్ణు స్స రుద్ర స్స ఇన్ద్ర స్స శమన స్స సూర్య స్స చంద్ర స్తే సురా స్తే అసురా స్తే పిశాచా స్తే మనుష్యా స్తా స్త్రియ స్తే పశ్వాదయ స్తత్స్థావరం తే బ్రాహ్మణా దయ స్సర్వం ఖల్విదం బ్రహ్మ, నేహ నానా స్తి కిఞ్చన, [5]

తా - ప్రకృతి అనగా బ్రహ్మమునుండి నానావిచిత్ర జగన్నిర్మాణ సమర్థమగు బుద్ధిరూప బ్రహ్మశక్తి. బ్రహ్మశక్తియే ప్రకృతి పరమాత్మ ఎవడు? శరీరాదులకంటె పరతరుడగుటవలన బ్రహ్మమే పరమాత్మ బ్రహ్మ ఎవడు? ఎవరు బ్రాహ్మణాదులు? ఆ బ్రహ్మమే చతుర్ముఖుడగు బ్రహ్మ అతడే విష్ణువు. అతడే రుద్రుడు. అతడే యింద్రుడు, అతడే యముడు, అతడే సూర్యుడు, అతడే చంద్రుడు, వారే (అతడే) సురలు, వారే అసురులు. వారే

పిశాచములు వారే మనుష్యులు వారే స్త్రీలు అతడే పశ్వాదులు ఆదియే స్థావరము. వారే (అతడే) బ్రాహ్మణాదులు. ఈ సర్వస్వము బ్రహ్మమే ఇందు బ్రహ్మదేవుడు మొదలు బ్రాహ్మణాంతమగు భేదము కొంచెమైనను లేదు

మం శ్లో॥ జాతిరితిచ, నచర్మణో నరక్తస్య నమాంసస్య నచాఽస్థినః, నజాతి రాత్మనో జాతిర్వ్యవహార ప్రకల్పితా, కర్మేతిచ, క్రియమాణేంద్రియైః కర్మాణ్యహం కరోమీత్యధ్యాఽత్మ నిష్ఠతయా, కృతం కర్మైవ కర్మ, అకర్మేతిచ, కర్తృత్వ భోక్తృత్వాఽద్యహంకారతయా, బంధరూపం జన్మాదికారణం నిత్యనైమిత్తిక యాగ వ్రత తపోదానాదిషు ఫలాభిసన్ధానం యత్తదకర్మ [6]

తా. - జాతియనగానేది? చర్మమునకు జాతిలేదు రక్తమునకు జాతిలేదు మాంసమునకు జాతిలేదు అస్థికి జాతిలేదు ఆత్మకు జాతిలేదు వ్యవహారమునకు మాత్రమే జాతి పారమార్థికముకాదు కర్మయనగానేది? కర్మేంద్రియములు కర్తను చేయునపుడు ఆ కర్తలను నేను చేయుచున్నాను అని అధ్యాత్మనిష్ఠగా చేయునదియే కర్మ అకర్మయనగానేది? కర్తకాని ఆత్మయందు కర్తృత్వమును భోక్తకాని ఆత్మయందు భోక్తృత్వమును ఆరోపించునదియనగు కర్మ —జన్మాదులగు బంధములకు కారణమని తెలిసి నిత్యనైమిత్తిక కర్మలను యాగవ్రత తపోదానాదులను చేయుచున్నను ఆ కర్మ ఫలములయందు సంగములేనప్పుడు సలుపునట్టి నిష్కామకర్మ అకర్మయేయగును

మం.శ్లో॥ జ్ఞానమితిచ దేహేంద్రియనిగ్రహ సద్గురూపాసన శ్రవణమనన నిదిధ్యాస నైర్యద్య దృగ్దృశ్య స్వరూపం సర్వాంతరస్థం సర్వసమం ఘటపటాది పదార్థమివాఽవికారం వికారేషు చైతన్యం వినా కించిన్నాఽస్తీతి సాక్షాత్కారాఽనుభవ జ్ఞానం అజ్ఞాన మితిచ, రజ్జౌ సర్ప భ్రాన్తిరివాఽ ద్వితీయే సర్వానుస్యూతే సర్వమయే బ్రహ్మణి దేవ తిర్యఙ్నరస్థావర స్త్రీ పురుష వర్ణాఽశ్రమబన్ధ మోక్షోపాధి నానాత్మ భేదకల్పితం జ్ఞాన మజ్ఞానం [7]

తా.- జ్ఞానమననేది? దేహ ఇంద్రియ సంశయముచేతను సద్గురూపాసనచేతను శ్రవణమనన నిదిధ్యాసనములచేతను దృగ్దృశ్య స్వరూపమైనదంతయును సర్వాంతర్యామియైయున్నది సర్వసమానమైనది ఘటపటాది వికారవస్తువులందు వికారరహితమైనదియగు చైతన్యముతప్ప వేరొకటి ఏదియు నిచట లేదని సాక్షాత్కారానుభవమే జ్ఞానము — అజ్ఞానమనగా నెద్ది? త్రాడియందు సర్పభ్రాంతివలె కేవలము సర్వాంతర్యామి సర్వస్వరూపమునగు బ్రహ్మమునందు దేవతలు పశువులు మనుష్యులు స్త్రీలు పురుషులు వర్ణాశ్రమములు బంధమోక్షములు అను అనేక భేదములచే కల్పితమైన జ్ఞానమే అజ్ఞానము

మం శ్లో॥ సుఖమితిచ, సచ్చిదానందస్వరూపం జ్ఞాత్వాఽనన్దరూపావస్థితి రేవ సుఖమ్ దుఃఖమితిచ, అత స్సంసారవిషయసఙ్కల్ప ఏవ దుఃఖమ్ స్వర్గ ఇతిచ, సత్సంసర్గః స్వర్గః. నరక ఇతిచ, అసత్సంసారవిషయజనవ సంసర్గ ఏవ నరకః. బంధఇతిచ, అనాద్యవిద్యా వాసనయా జాతోఽహమిత్యాది సఙ్కల్పో బన్ధః, పితృ మాతృ సహోదర దారాఽపత్య గృహారామక్షేత్రాది మమతా సంసారావరణసఙ్కల్పో బన్ధః, కర్తృ త్వాద్యహఙ్కార సఙ్కల్పో బన్ధః, అణిమాద్యష్టైశ్వర్యాఽశా సిద్ధసఙ్కల్పో బన్ధః, దేవమనుష్యాద్యుపాసనా కామసఙ్కల్పో బన్ధః, యమాద్యష్టాంగయోగాఽభ్యాసాఽది సఙ్కల్పో బన్ధః, వర్ణాశ్రమ ధర్మ కర్మసఙ్కల్పో బన్ధః, అజ్ఞా భయ సంశయాఽత్మ గుణసఙ్కల్పో బన్ధః యజ్ఞ వ్రత తపోదాన విధివిధాన జ్ఞాన సఙ్కల్పో బన్ధః, కేవలమోక్షాఽపేక్షాసఙ్కల్పో బన్ధః, సఙ్కల్పమాత్రసమ్భవో బన్ధః [౮]

తా - సచ్చిదానంద స్వరూపము నెరింగి ఆనంద స్వరూపముతో నుండుటయే సుఖము.— అనాత్మరూపము సంసార విషయములయొక్క సంకల్పమే దుఃఖము సజ్జనుల సాంగత్యమే స్వర్గము సంసార విషయవాంఛలలో మునించిన సంసర్గమే నరకము బంధమనగా అనాదియగు అజ్ఞానముయొక్క వాసనచే నేను జన్మించినవాడను అను ఈ ప్రకారములైన సంకల్పములు కలిగియుండుటయే బంధము తల్లిదండ్రులు సోదరులు భార్య బిడ్డలు గృహము ఉద్యానమ్ము పొలమ్ము మొదలైన వానియందు మమత్వము కలిగియుండి సంసారముయొక్క ఆవరణమునుగూర్చిన సంకల్పము కలిగియుండుటయే బంధము కర్తృత్వాదులు అహంకారము.-వీనిని గూర్చిన సంకల్పమే బంధము అణిమాది అష్టైశ్వర్యములను గూర్చిన ఆశ వానిని గూర్చిన సంకల్పము బంధము కేవలము సంకల్పమాత్రమే బంధము కర్తృత్వాది అహంకార సంబంధ సంకల్పము బంధము అణిమ మహిమ గరిమ లఘిమ ప్రాప్తి ప్రాకామ్యము ఈశత్వము వశిత్వమ్ము అను 8 సిద్ధులయందలి సంకల్పముగూడ బంధము. దేవతలను మనుష్యులను ఉపాసించు కోరికయొక్క సంకల్పము బంధము. యమ నియమ ఆసన ప్రాణాయామ, ప్రత్యాహార ధారణ, ధ్యాన, సమాధి— అను అష్టాంగ యోగాభ్యాసాది సంకల్పము బంధము వర్ణాశ్రమ ధర్మకర్మ సంకల్పము బంధము అజ్ఞ భయము సంశయము మున్నగువానిని ఆత్మగుణములుగా సంకల్పించుట బంధము యజ్ఞ వ్రత తపస్సులు దానములు మున్నగు విధి విధానముల సంకల్పముగూడ బంధము కేవల మోక్షాపేక్ష సంకల్పముగూడ బంధమే సంకల్పమాత్రమున సంభవించున దంతయు బంధమే.

మం శ్లో॥ మోక్ష ఇతిచ, నిత్యాఽనిత్య వస్తువిచారా దనిత్యసంసార సుఖ దుఃఖ విషయ సమస్త క్షేత్ర మమతాఽది సమస్త బన్ధసఙ్కల్పక్షయో మోక్షః ఉపాస్య ఇతిచ, సర్వశరీరస్థ చైతన్య బ్రహ్మ ప్రాపకో గురు రుపాస్యః. శిష్య ఇతిచ, విద్యాధ్వస్త ప్రపంచాఽవగాహిత జ్ఞానాఽవశిష్టం బ్రహ్మైవ శిష్యః [౯]

తా - నిత్యానిత్య వస్తువిచారణచే అనిత్యములైన సంసార సుఖదుఃఖ విషయములగు సమస్త వస్తువులందును మమకారబంధ సంకల్పక్షయమే మోక్షము. సర్వజీవుల శరీరములందున్న చైతన్య బ్రహ్మమును పొందించు గురువు ఉపాసింపదగినవాడు విద్యచేత తనకంటె వేరగు జగత్తు అంతయు అదృశ్యమగునపుడు తనకంటె వేరైన వస్తు వెద్దియున్నను తానొక్కడుగానే మిగిలియుండుటవలన (మిగిలియున్న) శిష్యుడగువాడే శిష్యుడు

మం శ్లో॥ విద్వా నితి చ సర్వాన్తరస్థ స్వసంవిద్విద్వాన్ మూఢ ఇతిచ కర్తృత్వాఽద్యహంకార భావనారూఢో మూఢః అసురఇతి చ, బ్రహ్మవిష్ణ్వీశానేన్ద్రాదీనా మైశ్వర్య కామనయా నిరశన జపాఽగ్ని హోత్రాదిష్వన్తరాఽత్మానం సన్తాపయతి చాత్యుగ్ర రాగద్వేష హింసాదంభాఽద్య పేక్షితం తప ఆసురమ్ [10]

తా - విద్వాంసుడెవడు? బ్రహ్మమొదలు గడ్డిపరక వరకును గల సర్వమునందుగల స్వరూపమగు జ్ఞాన స్వరూపమును తెలిసినవాడే విద్వాంసుడు మూఢుడనగానెవడు? మనుష్యాది శరీరమునందును వర్ణములయందును ఆశ్రయములయందును కర్తృత్వభోక్తృత్వాదులయందును అహంకారభావన నధిష్ఠించినవాడు మూఢుడు. ఏది అసురము? చతుర్ముఖబ్రహ్మను విష్ణుని ఈశానుని దేవేంద్రుని ఉద్దేశించి భోగైశ్వర్యములయందలి కోరికను సాధించుటకు ఉపవాసముచేతను జపముచేతను అగ్నిహోత్రాదులచేతను అంతరాత్మను తపింపజేయుచు అత్యుగ్రరాగద్వేష హింసాదంభాదులతో ఆచరించు అపేక్షాసహిత తపస్సు ఆసురము

మం శ్లో తపఇతిచ బ్రహ్మ సత్యం జగన్మిథ్యేత్యపరోక్షజ్ఞానాఽగ్నినా బ్రహ్మాద్యైశ్వర్యాఽశాసిద్ధసఙ్కల్ప బీజ సంతాపరూపం తపః పరమపద మితిచ ప్రాణేంద్రియాఽద్యంతఃకరణ గుణాదేః పరతరం సచ్చిదానందమయం సర్వసాక్షికం నిత్యముక్త బ్రహ్మస్థానం పరమం పదమ్ గ్రాహ్యమితిచ దేశ కాలవస్తుపరిచ్ఛేదరాహిత్యచిన్మాత్ర స్వరూపం గ్రాహ్యమ్ అగ్రాహ్యమితిచ స్వస్వరూపవ్యతిరిక్త మాయామయ బుద్ధీంద్రియ గోచరజగత్సత్యత్వ చిన్తనమగ్రాహ్యమ్ సన్న్యాసీ ఇతిచ సర్వధర్మాన్ పరిత్యజ్య నిర్మమో నిరహంకారో భూత్వా బ్రహ్మేష్టంశరణ ముపగమ్య తత్త్వమసి సర్వం ఖల్విదం బ్రహ్మ నేహనానాఽస్తి కించనేత్యాది మహావాక్యార్థాఽనుభవజ్ఞానాద్బ్రహ్మైవాఽహమస్మీతి నిశ్చిత్య నిర్వికల్ప సమాధినా స్వతంత్రో యతి శ్చరతి స సన్న్యాసీ స ముక్తః స పూజ్యః స యోగీ స పరమహంసః సోఽవధూతః స బ్రాహ్మణ ఇతి చ [11]

తా - బ్రహ్మాదుల ఐశ్వర్యమందలి ఆశచే సిద్ధించిన సంకల్పబీజమును "బ్రహ్మసత్యము-జగత్తుమిథ్య" అను ప్రత్యక్షజ్ఞానమను జ్ఞానాగ్నిచే ఎండింపజేయుటయే తపము ప్రాణములు ఇంద్రియములు అంతఃకరణము దాని

గుణములు, మున్నగువానికంటె పరతరమును, సచ్చిదానందమయమును, నిత్యమును ముక్తమునునగు బ్రహ్మస్థానమే పరమపదము. దేశకాలవస్తుపరిచ్ఛేదములేని చిన్మాత్ర స్వరూపమే గ్రాహ్యము. స్వస్వరూప వ్యతిరిక్తమైనదియు, మాయామయములగు బుద్ధీంద్రియములకు గోచరమైనదియునగు జగత్తు సత్యమను చింతనము గ్రహింపదగినదికాదు. ఇది అగ్రాహ్యము. ప్రాపంచిక విషయములనెల్ల పరిత్యజించి నిర్మముడు, నిరహంకారుడునై, తన కిష్టమగు బ్రహ్మమును శరణుజొచ్చి "తత్త్వమసి అహంబ్రహ్మాస్మి, సర్వం ఖల్విదం బ్రహ్మ, నేహ నానాస్తికించన". మొదలైన మహావాక్యములయొక్క అర్థమును అనుభవమునకు తెచ్చుకొనుటవలన 'నేను బ్రహ్మమునే యగుదును' అని నిశ్చయముగా నెరిగి నిర్వికల్ప సమాధితోగూడి స్వతంత్రుడై యతి సంచరించుచుండును. అతడే సన్న్యాసి, అతడే ముక్తుడు. అతడే పూజ్యుడు, అతడే యోగి, అతడే పరమహంస. అతడే అవధూత. అతడే బ్రాహ్మణుడు.

మం.శ్లో॥ నిరాలంబోపనిషదం యోధీతే గుర్వనుగ్రహత స్సోఽగ్నిపూతో భవతి సవాయుపూతో భవతి, న స పునరావర్తతే, న స పునరావర్తతే, పునర్నాభిజాయతే పునర్నాభిజాయత ఇత్యుపనిషత్ [నిరాలంబోపనిషత్సమాప్తా]

తా:- సద్గురువుయొక్క అనుగ్రహమువలన, ఎవడు నిరాలంబోపనిషత్తును అధ్యయనముచేయునో, అతడు అగ్నిపూతుడగుచున్నాడు, వాయుపూతుడగుచున్నాడు. అతనికి పునరావృత్తి కలుగదు. అతనికి పునరావృత్తికలుగదు. అతడు మరల జన్మించడు, అతడు మరల జన్మించడు. (నిరాలంబోపనిషత్తు సమాప్తము) (శుక్లయజుర్వేద శాంతిపాఠము పేజీ 527 చూడుము) (ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుండిని — గట్టి సత్యనారాయణగుప్త)

# శుకరహస్యోపనిషత్ - 35

(కృష్ణయజుర్వేదాంతర్గతము) కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ528 చూడుము)

మం.శ్లో॥ ఓం. అథాతో రహస్యోపనిషదం వ్యాఖ్యాస్యామో దేవర్షయో బ్రహ్మాణం సంపూజ్య ప్రణిపత్య పప్రచ్ఛు ర్భగవన్నస్మాకం రహస్యోప నిషదం బ్రూహీతి, సోఽబ్రవీత్, పురావ్యాసో మహాతేజా స్సర్వవేదతపోనిధిః, ప్రణిపత్య శివం సాంబం కృతాంజలి రువాచ హ [1] (శ్రీ వేదవ్యాస ఉవాచ)

తా:- మంగళాచరణము పిమ్మట శ్రీ శుకరహస్యోపనిషత్తును వ్యాఖ్యానము చేయుచున్నాము. (నారదాది)

దేవఋషులు బ్రహ్మదేవుని భక్తితో పూజించి నమస్కరించి "బ్రహ్మదేవా మాకు శుకరహస్యోపనిషత్తును బోధింపుము అని ప్రార్థించిరి పిమ్మట ఆ బ్రహ్మ మహర్షులందరికి ఈ రీతిగా బోధించెను పూర్వకాలములో సకల వేదములకు నిలయమైనవాడును మహాతేజస్సంపన్నుడును అయిన శ్రీ వేదవ్యాసుడు సాంబశివుని సమీపించి సాష్టాంగముగా ప్రణమిల్లి కృతాంజలియై యిట్లు ప్రార్థించెను

మం శ్లో॥దేవ దేవ మహాప్రాజ్ఞ పాశచ్ఛేద దృఢవ్రత శుకస్య మమ పుత్రస్య వేదసంస్కార కర్మణి [2] బ్రహ్మోపదేశకాలోఽయ మిదానీం సముపస్థితః, బ్రహ్మోపదేశః కర్తవ్యో భవతాఽద్య జగద్గురో [3] ఈశ్వరఉవాచ మయోపదిష్టే కైవల్యే సాక్షాద్బ్రహ్మణి శాశ్వతే, విహాయ పుత్రో నిర్వేదా త్ప్రకాశం యాస్యతి స్వయమ్ [4] శ్రీ వేదవ్యాస ఉవాచ - యథా తథా వా భవతు హ్యుపనాయన కర్మణి, ఉపదిష్టే మమ సుతే బ్రహ్మణి త్వ త్ప్రసాదతః [5] సర్వజ్ఞో భవతు క్షిప్రం మమ పుత్రో మహేశ్వర తవ ప్రసాదసంపన్నో లభేన్ముక్తిం చతుర్విధామ్ [6] తచ్ఛ్రుత్వా వ్యాసవచనం సర్వదేవర్షి సంసది ఉపదేష్టుం స్థిత శ్శంభుస్సాంబో దివ్యాసనే ముదా [7] కృతకృత్య శ్శుక స్తత్ర సమాగత్య సుభక్తిమాన్, తస్మా త్స ప్రణవం లబ్ధ్వా పునరిత్యబ్రవీ చ్ఛివమ్ [8] శ్రీశుక ఉవాచ —దేవాదిదేవ సర్వజ్ఞ సచ్చిదానంద లక్షణ, ఉమారమణ భూతేశ ప్రసీద కరుణా నిధే [9] ఉపదిష్టం పరం బ్రహ్మ ప్రణవాంతర్గతం పరమ్, తత్త్వ మస్యాది వాక్యానాం ప్రజ్ఞాదీనాం విశేషతః [10]

తా - దేవదేవా మహాప్రజ్ఞాసముపేతా సర్వసంసారపాప బంధముల ఛేదించునట్టి మహానుభావా దృఢ వ్రతనిష్ఠా నాపుత్రుడగు శుకునకు వైదికసంస్కారకర్మలో బ్రహ్మోపదేశకాలము సమీపించినది అందువలన జగద్గురో స్వయముగా మీచేతనే బ్రహ్మోపదేశము సలుపగలిగియున్నది.— (మహేశుడానతిచ్చెను) ఓ వ్యాసమహామునీ నేను నీ పుత్రునకు శాశ్వతమగు కైవల్యప్రదమగు సాక్షాత్తయిన బ్రహ్మోపదేశమును చేయగా నీ పుత్రుడు నిన్ను విడిచి మహావైరాగ్యముతో నీ సన్నిధిలోనే స్వయముగా ప్రకాశించగలడు. (వేదవ్యాసులు చెప్పెను) దేవా ఈ యుపనయన సమయములో మీ యనుగ్రహభాగ్యముతో నా పుత్రుడు సాక్షాత్ బ్రహ్మోపదేశమును పొందిన పిమ్మట యే విధముగా జరిగినను సమ్మతమే స్వయంప్రకాశుడై సంచరించునుగాక నన్ను విడిచిపెట్టినను సమ్మతమే పరబ్రహ్మ తత్త్వమును మాత్రము తప్పక తెలిసికొనవలెను మహేశా శుకుడు తక్షణమే తమ దయవలన సర్వజ్ఞుడగునుగాక మీయొక్క పరమదయాపాత్రుడై సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్యములను నాలుగు విధములయిన ముక్తులను పొందును

గాక — శ్రీ వేదవ్యాసమునీంద్రుని వాక్యములను భగవంతుడగు సాంబశివుడు వినినవాడై సకలదేవఋషుల సభయందు శ్రీ శుకులవారికి బ్రహ్మోపదేశము జేయ తలంచినవాడై సింహాసనమందు మహాసంతోషముతో వాసీనుడై యుండెను — శ్రీశంకరుని పరబ్రహ్మోపదేశమును పొందినందున కృతకృత్యుడయిన శ్రీశుకుడు పరమభక్తియుతుడై ఈశ్వరసాన్నిధ్యమునుపొంది ఈశ్వరునివలన ప్రణవోపదేశమునుపొంది మరల శంకరునితో నీరీతిగా చెప్పెను — దేవాదిదేవా సర్వజ్ఞా సచ్చిదానంద పరబ్రహ్మలక్షణా ఉమారమణా భూతేశా కరుణాసముద్రా నాకు ప్రసన్నుడవగుము — ప్రణవస్వరూపము ప్రణవవాచ్యమగు పరబ్రహ్మము తత్త్వమస్యాది వాక్యార్థము విశేషముగా నాకుపదేశింపబడెను "ప్రజ్ఞానంబ్రహ్మ మున్నగు మహావాక్యములనుగూడ బోధించియుంటిరి

మం శ్లో॥ శ్రోతుమిచ్ఛామి తత్వాన షడంగాని యథాక్రమం, వక్తవ్యాని రహస్యాని కృపయాద్య సదాశివ [11] శ్రీ సదాశివ ఉవాచ - సాధుసాధు మహాప్రాజ్ఞ శుకజ్ఞాననిధే మునే, ప్రష్టవ్యం తు త్వయా పృష్టం రహస్యం వేదగర్భితమ్ [12] రహస్యోపనిషన్నామ్నా సషడంగమిహోచ్యతే, యస్య విజ్ఞానమాత్రేణ మోక్షస్సాక్షాన్న సంశయః [13] అంగహీనాని వాక్యాని గురుర్నోపదిశే త్పునః సషడంగాన్యుపదిశే న్మహావాక్యాని కృత్స్నశః [14] చతుర్ణామపి వేదానాం యథోపనిషద శ్శిరః, ఇయం రహస్యోపనిషత్తథోపనిషదాం శిరః [15]

తా. - ఇప్పుడు మహావాక్యముల తత్త్వమును విశేషముగా విన కుతూహలుడను మఱియు ఆ మహావాక్యముల షడంగములను క్రమముగా సెలవిండు ఓ సదాశివా పరమదయతో రహస్యములన్నిటిని యిప్పుడు విశదీకరించుడు (శ్రీ మహేశ్వరుడు పలికెను) ఓ మహాప్రజ్ఞా జ్ఞాననిధివగు శుకమహామునీ మీ ప్రశ్న మిక్కిలి బాగున్నది సమస్త వేదరహస్యమైన నిగూఢమైన తెలిసికొనదగిన ప్రశ్నను అడిగియున్నారు — సకలోపనిషద్రహస్యమగు విషయమును షడంగములతో చెప్పుచున్నాను ఆ పరమోత్తమ తత్త్వమును విజ్ఞాన సహితముగ తెలిసికొనినచో మోక్షము సిద్ధించును సంశయములేదు — సద్గురువు అంగహీన మహావాక్యములను బోధించగూడదు షడంగసహిత మహావాక్యములను సంపూర్ణముగా నుపదేశింప వలయును ఏ మంత్రమునయినను ఆరు అంగములతోగూడిన దానినే జపించవలయును అప్పుడే ఆ మంత్రము పరిపూర్ణ ఫలితమునిచ్చును ఈ ప్రకారము మహర్షులయొక్కయు ఉపనిషత్తులయొక్కయు అభిప్రాయమైయున్నది అదియే యిచ్చోట తెలుపబడెను షడంగములు - (1) ఋషి (2) ఛందస్సు (3) దేవత (4) బీజము (5) శక్తి (6) కీలకము — ఉపనిషత్తులన్నియు సకలవేదములకును శిరస్సులై (శ్రేష్ఠములై సారములై) యుండునటుల ఈ రహస్యోపనిషత్తు సకలోపనిషత్తు సారమై రహస్యమైయున్నది

మం శ్లో॥ రహస్యోపనిషద్బ్రహ్మ ధ్యాతం యేనవిపశ్చితా, తీర్థైర్మంత్రైశ్శ్రుతైర్జపైస్తస్య

కింపుణ్య హేతుభిః (16) వాక్యార్థస్య విచారేణ యదాప్నోతి శరచ్ఛతమ్, ఏకవార జపే నైవ ఋష్యాది ధ్యానతశ్చయత్ [17]

తా - ఎట్టి ఆత్మజ్ఞానుల రహస్యోపనిషత్ ప్రతిపాదితమగు పరమాత్మను ధ్యానించుచున్నారో అట్టి బ్రహ్మజ్ఞానులకు తీర్థములు, మన్త్రములు శాస్త్రములు, జపములు అవసరములుగావు పుణ్యాతీత బ్రహ్మజ్ఞాన సంపన్నులకు పుణ్యప్రదములగు తీర్థజపాదులు ముఖ్యములుగావు — వాక్యార్థ విచారణవలన శతసంవత్సరాయుర్దాయములు కలుగుచున్నది అట్టి పూర్ణాయుస్సు ఋష్యాదిధ్యానపూర్వకముగా ఒక్కసారి మహావాక్య జపమువలన ప్రాప్తించుచున్నది

మం శ్లో॥ అస్య శ్రీమహావాక్యమహామంత్రస్య హంస ఋషిః, అవ్యక్తగాయత్రీ ఛందః పరమహంసో దేవతా హం బీజం సః శక్తిః, సోఽహం కీలకం మమ పరమహంస ప్రీత్యర్థే మహావాక్యజపే వినియోగః సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ, అంగుష్ఠాభ్యాం నమః, నిత్యానందో బ్రహ్మ, తర్జనీభ్యాగ్ం స్వాహా నిత్యానందమయం బ్రహ్మ, మధ్యమాభ్యాం వషట్, యోవై భూమా, అనామికాభ్యాం హుం యోవై భూమాధిపతిః కనిష్ఠకాభ్యాంవౌషట్, ఏకమేవా ద్వితీయం బ్రహ్మ, కరతలకరపృష్ఠాభ్యాం ఫట్, సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ, హృదయాయ నమః, నిత్యానందో బ్రహ్మ, శిరసే స్వాహా, నిత్యానందమయం బ్రహ్మ, శిఖాయై వషట్, యోవై భూమా, కవచాయ హుం యో వై భూమాధిపతిః నేత్రత్రయాయ వౌషట్, ఏకమేవాద్వితీయం బ్రహ్మ, అస్త్రాయ ఫట్ భూర్భువస్సువరోమితి దిగ్బంధః ధ్యానం. నిత్యానందం పరమ సుఖదం కేవలం జ్ఞానమూర్తిం విశ్వాతీతం గగనసదృశ్యం తత్త్వమస్యాదిలక్ష్యమ్, ఏకం నిత్యం విమల మచలం సర్వధీ సాక్షిభూతం భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తన్నమామి [18]

తా - ఇక్కడ షడంగములు నిరూపింపబడినవి ఈ రహస్యమును గురుముఖముగా దెలిసికొనవలెను ఈ మహావాక్యమునకు హంసఋషి అవ్యక్తగాయత్రి ఛందస్సు పరమహంస (పర బ్రహ్మము) దేవత హం (ఆత్మ) బీజము స (పరమాత్మ) శక్తి సోహమ్మనునది కీలకము ఇవి షడంగములు పరబ్రహ్మ ప్రీతికొరకు మహావాక్య జపము చేయబడుచున్నది — మహావాక్యముల కరన్యాసము 1 పరబ్రహ్మము సత్యము జ్ఞానము అనంతము 2) బ్రహ్మము నిత్యానందము 3) బ్రహ్మము నిత్యానంద స్వరూపము 4) ఆ బ్రహ్మము భూమాస్వరూపము (మహత్తు) 5) సమస్త విశ్వాధిపతి 6) ఆ పరబ్రహ్మ యొక్కడియే అద్వితీయము — ఇంక పిమ్మట హృదయాది న్యాసము భావముపైన తెలిసినదే భూర్భువస్సువర్లోకములు మూడు ఓంకారవాచ్యమగు పరబ్రహ్మమే నిత్యానందుడును పరమ సుఖము నొసగువాడును కేవలజ్ఞానమూర్తియు దృశ్యాతీతుడును గగనసమానుడును తత్త్వమస్యాది మహావాక్యముల లక్ష్యార్థమైనవాడును అద్వితీయుడును నిత్యుడును విమలుడును అచలుడును బుద్ధ్యాది సర్వేంద్రియములకు

సాక్షిభూతుడును భావాతీతుడును గుణత్రయాతీతుడును అగు శ్రీ సద్గురుమూర్తిని (తత్పదవాచ్య పరబ్రహ్మమును) నమస్కరించుచున్నాను

మం శ్లో॥ అథమహావాక్యాని చత్వారి, యథా, ఓం ప్రజ్ఞానం బ్రహ్మ, ఓం అహం బ్రహ్మాఽస్మి, ఓం తత్త్వమసి, ఓం అయ మాత్మా బ్రహ్మ, తత్త్వమసీత్యభేదవాచక మిదం యే జపంతి తే శివసాయుజ్య ముక్తిభాజో భవంతి, తత్పదమహామంత్రస్య, హంసఋషిః, అవ్యక్త గాయత్రీ ఛందః పరమహంసో దేవతా హం బీజం, సః శక్తిః, సోఽహం కీలకం మమ సాయుజ్యముక్త్యర్థే జపే వినియోగః [19]

తా మహావాక్యములు నాలుగు 1) ప్రజ్ఞానం బ్రహ్మ 2) అహం బ్రహ్మాస్మి 3) తత్త్వమసి 4) అయ మాత్మా బ్రహ్మ ప్రధానముగా తత్త్వమసి మహావాక్యమును వాచ్యార్థ లక్ష్యార్థములతో తెలిసికొనినచో తదితర మహా వాక్యముల అర్థము సులభముగా బోధపడును అందువలన తత్త్వమసి అను వాక్యమును జీవ బ్రహ్మైక్య భావముతో జపించువారు శివసాయుజ్యమును కైవల్యమును పొందుచున్నారు — ఈ మంత్రములయొక్క న్యాసములను ఇంతకు ముందు చెప్పిన రీతిగా గ్రహించవలెను శివసాయుజ్య ముక్తి కొరకు జపించుచున్నాను

మం శ్లో॥ తత్పురుషాయ, అం, ఈశానాయ, త-స్వాహా, అఘోరాయ మధ్య-వౌషట్, సద్యోజాతాయ, అనా - హుం, వామదేవాయ, కనిష్ఠికాభ్యాం వౌషట్, తత్పురుషేశానాఘోర సద్యోజాత వామదేవేభ్యో నమః, కర-ఫట్, ఎవం హృదయాదిన్యాసః, భూర్భువస్సువరో మితి దిగ్బంధః. ధ్యానం: జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యాదతీతం శుద్ధం బుద్ధం ముక్తమ వ్యవ్యయం చ, సత్యం జ్ఞానం సచ్చిదానందరూపం, ధ్యాయే దేవం త న్మహోభ్రా జమానమ్ [20]

తా - కరన్యాసము పూర్వమంత్రములవలె గ్రహించవలెను తత్పురుష ఈశాన అఘోర సద్యోజాత వామదేవ మహర్షులకొరకు నమస్కారము. ఇదే రీతిగా హృదయాదిన్యాసము దిగ్బంధముచేయవలెను (భూర్భువస్సువరో మితి దిగ్బంధ ) (ధ్యానము) జ్ఞానజ్ఞేయస్వరూపుడును జ్ఞానగమ్యమగు జ్ఞేయముకంటె నతీతుడును నాశరహితుడును సత్యజ్ఞానస్వరూపుడును సచ్చిదానందమూర్తియు మహాతేజోరూపియై విరాజిల్లువాడునునైన ఆ పరమాత్మను ధ్యానించు చున్నాను (తత్పదముయొక్క అర్థము)

మం శ్లో॥ త్వం పదమహామంత్రస్య విష్ణు ర్ఋషిః, గాయత్రీఛందః, పరమాత్మా దేవతా ఐం బీజం, క్లీం శక్తిః, సౌః కీలకం, మమ ముక్త్యర్థే జపే వినియోగః వాసుదేవాయ-అం-నమః

సంకర్షణాయ త-హా ప్రద్యుమ్నాయ, మధ్య-వషట్, అనిరుద్ధాయ, అ-హుం, వాసుదేవాయ, కని-వౌషట్, సంకర్షణ వాసుదేవ ప్రద్యుమ్నానిరుద్ధేభ్యః, కర-ఫట్, ఏవం హృదయాదిన్యాసః భూర్భువస్సువరోమితి దిగ్బంధః ధ్యానమ్ జీవత్వం సర్వభూతానాం సర్వత్రాఖండ విగ్రహమ్ చిత్తాహంకారయంతారం జీవాఖ్యం త్వం పదం భజే అసి పద మహామంత్రస్య మన ఋషిః గాయత్రీఛందః, అర్ధనారీశ్వరో దేవతా, అవ్యక్తాదిర్బీజం, నృసింహ శ్శక్తిః పరమాత్మా కీలకం జీవబ్రహ్మైక్యార్థే జపే వినియోగః. పృధ్వీ ద్వ్యణుకాయ-అం, అబ్ద్వ్యణుకాయ, త-స్వాహా తేజోద్వ్యణు కాయ-మధ్య-వషట్, వాయు ద్వ్యణుకాయ, అనా-హుం, ఆకాశద్వ్యణు కాయ, కని-వౌషట్ పృథివ్య ప్తేజో వాయ్వాకాశద్వ్యణుకేభ్యో నమః కరఫట్, భూర్భువస్సువరోమితి దిగ్బంధః ధ్యానమ్ జీవో బ్రహ్మేతి వాక్యార్థం యావదస్తిమనస్థ్సితిః ఐక్యం తత్వం లయే కుర్వన్ ధ్యాయేదసి పదం సదా॥ ఏవం మహావాక్యషడంగాన్యుక్తాని అథ రహస్యోపనిషద్విభాగశో వాక్యార్థ శ్లోకాః ప్రోచ్యంతే యేనేక్షతే శృణోతీదం జిఘ్రతి వ్యాకరోతి చ స్వాద్వస్వాదు విజానాతి తత్ప్రజ్ఞాన ముదీరితమ్ [21]

తా. త్వంపదమహామంత్రమునకు విష్ణువుఋషి గాయత్రి చందస్సు పరమాత్మ దేవత విద్యాబీజమగు ఐం అనునది బీజము కామబీజమగు క్లీం అనునదిశక్తి శత్రువినాశకమగు (అవిద్యను నశింపజేయు) సౌ అనునది కీలకము మోక్షమునిమిత్తము జపించుచున్నాను కరన్యాసమ పూర్వమంత్రమువలె చెప్పుకొనవలెను సంకర్షణ వాసుదేవ ప్రద్యుమ్నానిరుద్ధులకొరకు నమస్కారము హృదయాదిన్యాసముగూడ పూర్వమంత్రములవలెనే చెప్పుకొనవలెను భూర్భువస్సువరోమితి దిగ్బంధ ఇది హృదయాదిన్యాసము దిగ్బంధము ఇవి చేయవలయును (ధ్యానము) సకలభూతములకు జీవత్వమైనవాడును అంతట అఖండస్వరూపుడై ప్రకాశించువాడును చిత్తాహంకారములకు నియామకుడైనవాడునైన జీవుడను త్వంపదమును భజించుచున్నాను (త్వంపదముయొక్క అర్థము విశదీకరింపబడెను)— అసిపదమహామంత్రమునకు మనస్సు ఋషి గాయత్రి ఛందస్సు అర్ధనారీశ్వరుడు దేవత అవ్యక్తాది బీజమ నృసింహుడు శక్తి పరమాత్మ కీలకము జీవబ్రహ్మైక్యము కొరకు జపించుచున్నాను—కరన్యాసము పూర్వమువలెనే పృథివ్య ప్తేజో వాయ్వాకాశ ద్వ్యణుకములకొరకు నమస్కారము ఇదే రీతిగా హృదయాదిన్యాసము. హృదయాదిన్యాసము పూర్వమువలెనే. (భూర్భువస్సువరోమితి దిగ్బంధ) జీవుడనగా బ్రహ్మమే అను వాక్యార్థము నిశ్చయమగునంతవరకు జీవబ్రహ్మలకు ఐక్యమును బోధించునట్టి అసిపదమును నిరంతరము ధ్యానించవలెను ఈరీతిగా మహావాక్యములయొక్క షడంగములు తెలుపబడినవి పిమ్మట ఈ ఉపనిషత్తునందు మహావాక్యార్థమును

బోధించునట్టి శ్లోకము చెప్పబడును (ప్రజ్ఞానం బ్రహ్మ) పరబ్రహ్మమును చూచుచు విషయ వాసనజాలమును విస్తరింపజేయుచు మంచిచెడ్డలను గ్రహించుటయే ప్రజ్ఞానము

మం శ్లో॥ చతుర్ముఖేంద్ర దేవేషు మనుష్యాశ్వగవాదిషు, చైతన్య మేకం బ్రహ్మతః ప్రజ్ఞానం బ్రహ్మ మయ్యపి పరిపూర్ణః పరాత్మాస్మిన్ దేహే విద్యాధికారిణి, బుద్ధే స్సాక్షితయా స్థిత్వా స్ఫురన్నహమితీర్యతే స్వతః పూర్ణః పరాత్మాత్ర బ్రహ్మశబ్దేన వర్ణితః, అస్మీత్యైక్య పరామర్శ స్తేన బ్రహ్మభవా మ్యహమ్. ఏకమే వాద్వితీయం సన్నామరూప వివర్జితమ్, సృష్టేః పురాధునావ్యస్య తాదృక్త్వం తదితీర్యతే [22]

తా. చతుర్ముఖ బ్రహ్మాదిదేవతలయందును మనుష్యాశ్వగవాదులయందును ఏ చైతన్యము ఏకరూపముగా నున్నదో ఆ చైతన్యమే పరబ్రహ్మము అందువలన నాలోనున్న చైతన్యరూపమగు ప్రజ్ఞానముగూడ పరబ్రహ్మమే. ఆత్మజ్ఞానసాధనకు యోగ్యమగు నీ శరీరమునందు సర్వత్ర నిండియున్న పరబ్రహ్మము బుద్ధికిసాక్షియై స్వయముగా ప్రకాశించుచు అహం" శబ్దముతో చెప్పబడుచున్నది — స్వయముగా పరిపూర్ణమైన పరమాత్మ మహావాక్యమునందు బ్రహ్మమను పదముచే చెప్పబడినది. అస్మి అను పదము జీవబ్రహ్మైక్యమును తెలుపుచున్నది అందుచే నేను బ్రహ్మమునే అగుదును — సృష్టికి పూర్వము నామరూపములు లేనిది ఏకమైనది అద్వితీయమైనది అగు ఏ సద్వస్తువు కలదో ఆ సద్వస్తువునకు ఇప్పుడును విచారణచే తత్పదముద్వారా ఆ స్వభావమే చెప్పబడుచున్నది

మం శ్లో॥ శ్రోతు ర్దేహేంద్రియాతీతం వస్త్వత్ర త్వం పదేరితమ్, ఏకతా గృహ్యతేఽసీతి తదైక్య మనుభూయతామ్ స్వప్రకాశాపరోక్షత్వమయ మిత్యుక్తితో మతమ్ అహంకారాది దేహాంతం ప్రత్యగాత్మేతి గీయతే దృశ్యమానస్య సర్వస్య జగతస్తత్త్వ మీర్యతే, బ్రహ్మ శబ్దేన తద్బ్రహ్మ స్వప్రకాశాత్మ రూపకమ్ అనాత్మదృష్టే రవివేకనిద్రా, మహం మమ స్వప్నగతిం గతోఽహమ్, స్వరూపసూర్యేభ్యుదితే స్ఫుటోక్తే ర్గురోర్మహావాక్యపదైః ప్రబుద్ధః [23]

తా. జీవునియొక్క శరీర ఇంద్రియాదులకంటె అతీతమైన సద్వస్తువు మహావాక్యమునందు త్వం పదముచే చెప్పబడినది అసి అనుపదముచే ఐక్యము గ్రహింపబడుచున్నది అట్టి తత్ త్వం పదార్థముల యనుభవమును ముముక్షువు లనుభవింతురుగాక — అయమ్ అను పదముచే ఆత్మ స్వయం ప్రకాశమైనది ప్రత్యక్షమైనది అను అర్థము చెప్పబడినది అది అహంకారము ఆదిగా గలిగి స్థూలశరీరము అంతముగా గల జగత్తుకంటె విలక్షణమైన ప్రత్యగాత్మయని చెప్పబడుచున్నది — బ్రహ్మశబ్దము కనిపించుచున్న పంచభూతాత్మక సకలజగత్తుకు యథార్థమగు అధిష్ఠాన వస్తువును తెలుపుచున్నది ఆ అధిష్ఠాన చైతన్యమే పరబ్రహ్మము అదియే స్వప్రకాశాత్మ రూపముగానున్నది - దృశ్యములగు శరీరాదులయందున్న భ్రాంతిదర్శనమువలన నేనింతవరకు నన్ను నేను తెలిసికొన

లేక అజ్ఞాన నిద్రను పొందియుంటిని. నేను, నాది అను భేదలోకమగు స్వప్నమును గాంచితిని. సద్గురువుయొక్క అనుగ్రహముతో, ఆ మహావాక్య తత్త్వముచే స్వరూపజ్ఞానమను సూర్యోదయము నాకు కలిగెను. అనాది మాయా నిద్ర నుండి మేల్కొంటిని.

మం.శ్లో॥వాచ్యం లక్ష్యమితి ద్విధార్థసరణీ వాచ్యస్య హి త్వంపదే, వాచ్యం భౌతిక మింద్రియాది రపి యల్లక్ష్యం త్వమర్థశ్చ సః। వాచ్యం తత్పద మీశతా కృతమతిర్లక్ష్యం తు సచ్చిత్సుఖా, నంద బ్రహ్మ తదర్థ ఏష చ తయో రైక్యం త్వసీదం పదమ్॥ త్వమితి తదితి కార్యే కారణే స త్యుపాధౌ, ద్వితయ మితర థైకం సచ్చిదానందరూపమ్। ఉభయవచన హేతూ దేశకాలౌచ హిత్వా. జగతి భవతి సోఽయం దేవదత్తో యథైకః॥ కార్యోపాధి రయం జీవః కారణోపాధి రీశ్వరః। కార్య కారణ తాం హిత్వా పూర్ణబోధోఽవశిష్యతే॥ శ్రవణం తు గురోః పూర్వం మననం తదనంతరం। నిదిధ్యాసనమిత్యేతత్పూర్ణ బోధస్య కారణమ్॥ అన్యవిద్యా పరిజ్ఞాన మవశ్యం నశ్వరం భవేత్। బ్రహ్మవిద్యా పరిజ్ఞానం బ్రహ్మ ప్రాప్తికరం స్థితమ్॥ మహావాక్యాన్యుపదిశే త్షడంగాని దేశికః। కేవలం నహి వాక్యాని బ్రహ్మణో వచనం యథా॥ ఈశ్వర ఉవాచః- ఏవ ముక్త్వా మునిశ్రేష్ఠ రహస్యోపనిషచ్ఛుక। మయా పిత్రానునీతేన వ్యాసేన బ్రహ్మవాదినా॥ తతో బ్రహ్మోపదిష్టం వై సచ్చిదానంద లక్షణమ్। జీవన్ముక్త స్సదాధ్యాయ న్నిత్య స్త్వం విహరిష్యసి॥ యోవేదాదౌ స్వరః ప్రోక్తో వేదాంతే చ ప్రతిష్ఠితః। తస్య ప్రకృతిలీనస్య యంః పర స్స మహేశ్వరః॥ [24]

తా:- పదముల అర్థము, వాచ్యార్థము లక్ష్యార్థము అని రెండు రకములు. అందువలన త్వం అను పదము యొక్క వాచ్యార్థము పంచభూతాత్మకమగు శరీరము ఇంద్రియములు మున్నగునవి. లక్ష్యార్థమనగా పరమలక్ష్యమైయున్న ఆ సచ్చిదానంద పరబ్రహ్మము. ఈ రెండును త్వంపదముయొక్క అర్థములు. తత్పదముయొక్క వాచ్యార్థము ఈశత్వ సర్వజ్ఞత్వాదులు. లక్ష్యార్థమో సచ్చిదానంద పరబ్రహ్మము. ఇవి రెండును తత్పదముయొక్క అర్థములు. అసి అను పదముయొక్క అర్థమేమనగా త్వంపద తత్పదముల అర్థములయొక్క కలయికయే అగును. ఈరీతిగా త్వంపద, తత్పద. అసి పదముల అర్థము వివరింపబడినది. — త్వం పదార్థమును గురించి: త్వం అనగా నీవు, తత్ అనగావాడు. జీవుడు, ఈశ్వరుడు అను భేదములు కార్యకారణరూప ఉపాధివలన కలుగుచున్నవి. ఆ రెండు ఉపాధులను తిరస్కరించినచో మిగిలియున్నది. ఆ యద్వితీయ సచ్చిదానంద పరబ్రహ్మము. ఉన్నదొక్కడే. వస్తువులు రెండులేవు ఆ పరబ్రహ్మ మొక్కడియే; అదియే సత్తు చిత్తు ఆనందము దేవదత్తుడొకడే అయినను దేశకాల సంబంధములతో వేరు వేరుగా కనిపించుచున్నాడు. అతడే యీతడు అను ప్రత్యభిజ్ఞానముతో, దేశకాల సంబంధమును త్రోసి పుచ్చగా, ఆ దేవదత్తుడే యీతడను నిశ్చయజ్ఞానము కలుగుచున్నది. అదే రీతిగా కార్యకారణ సంబంధములతో ఒకే పరమాత్మ జీవ, ఈశ్వరులుగా కనిపించుచున్నారు.. మహావాక్య విచారణతో ఆ పరబ్రహ్మమే నేనను జ్ఞానముగలుగును.

ఉపాధిద్వయము గూడ తొలఁగగా ఆ సచ్చిదానందపరబ్రహ్మమే సిద్ధించుచున్నది ఈ రీతిగా జీవేశుల ఏకత్వమును గ్రహించవలయును. కార్యమగు అవిద్యోపాధిని ధరించినవాడు జీవుడు కారణమగు మాయోపాధి గలవాడు ఈశ్వరుడు అని వచించుచున్నారు ఆ కార్యకారణోపాధుల రెంటిని వదలిన సిద్ధించినది పరిపూర్ణబోధయే. ముందు సద్గురువు ద్వారా శ్రవణము చేయవలెను పిమ్మట మనన నిదిధ్యాసనములను సలుపవలెను ఈ మూడింటివలన పరిపూర్ణ అఖండ జ్ఞానముగలుగును ఆత్మజ్ఞానభిన్నములగు ప్రపంచ విద్యలన్నియు నశించును బ్రహ్మవిద్యా పరిజ్ఞానము బ్రహ్మప్రాప్తికరము నిశ్చయము దేవఋషులకు బ్రహ్మ బోధించినరీతిగా మహావాక్యములను షడంగములతోకలిపి సద్గురువు శిష్యులకు బోధించవలెను షడంగహీనముగా ఉపదేశించరాదు ఈరీతిగా ఉపదేశించి ఈశ్వరుడు ఓ శుకమునీ నీతండ్రి కోరిన రీతిగా ఈ రహస్యోపనిషత్తును బోధించితిని అని చెప్పెను ఓ శుకయోగీంద్రా నీ తండ్రి కోరిక ప్రకారము నీవు నా వలన మహావాక్యోపదేశమునుగూడ పొందితివి దీనిని నిరంతరము ధ్యానించి జీవన్ముక్తుడవుకాగలవు వేదములలో మొదట చెప్పబడినదియు వేదాంతములలో ప్రతిష్ఠితమైయున్నదియనగు ఓంకారము (ప్రణవము) గూడ మహాప్రకృతిలో లీనమైపోవుచున్నది శబ్దబ్రహ్మయగు ప్రణవముకంటె పరమైయున్నవాడే మహేశ్వరుడు పరమాత్మ

మం శ్లో॥ ఉపదిష్టశ్శివేనేతి జగత్తన్మయతాంగతః ఉత్థాయ ప్రణిపత్యేశం త్యక్తాశేషపరిగ్రహః॥
పరబ్రహ్మపయోరాశౌ ప్లవన్నివ యయౌ తదా, ప్రవ్రజంతం తమాలోక్య కృష్ణ
ద్వైపాయనో మునిః అనువ్రజన్నాజుహావ పుత్రవిశ్లేషకాతరః, ప్రతినేదుస్తదా సర్వే
జగత్స్థావరజంగమమ్ తచ్ఛ్రుత్వా సకలాకారం వ్యాసస్సత్యవతీసుతః, పుత్రేణ సహితః
ప్రీత్యా పరానందముపేయివాన్. యో రహస్యోపనిషదమధీతే గుర్వనుగ్రహాత్, సర్వ
పాపవినిర్ముక్తస్సాక్షాత్కైవల్యమశ్నుతే, సాక్షాత్కైవల్యమశ్నుత ఇత్యుపనిషత్ [25]

(శుకరహస్యోపనిషత్సమాప్తా)

తా - శ్రీ శుకులవారు పరమేశ్వరుని ఉపదేశమును పొందినవారై జగత్తు పరబ్రహ్మములో లీనమగుటను అనుభవించి ఆసనమునుండిలేచి ఈశ్వరునకు సాష్టాంగముగా ప్రణమిల్లి సమస్త పరిగ్రహములను త్యజించి, నిరభిమానియై పరమానందసాగరమున నిమగ్నుడై ఈదుచున్నవానివలె వెడలెను అప్పుడు ఆ రీతిగా సర్వమును సన్యసించిపోవుచున్న పరమవైరాగ్యమూర్తియగు పుత్రుని చూచి శ్రీ వేదవ్యాసమహాముని తనను విడిచి వెళ్ళుచున్నాడని భావించి భయకంపితుడయ్యెను హా కుమారా హా కుమారా యని బిగ్గరగా పిలిచెను అప్పుడు సర్వభూతములు ప్రతిధ్వనించినవి శ్రీ శుకులవారు సకల జగదాకారుడగుటను జగత్తు అంతయువచించెను సత్యవతీ పుత్రుడగు శ్రీ వేదవ్యాస మహాముని తన పుత్రుడు సర్వమయుడని గ్రహించి పరమానందమును పొందెను ఎవడు శ్రీ గురుదేవుని యనుగ్రహమువలన ఈ శుకరహస్యోపనిషత్తును పఠించుచున్నాడో అతడు సకల పాపములనుండి విముక్తిని బడసినవాడై సాక్షాత్కైవల్యమును పొందుచున్నాడు ఇచ్చట ద్విరుక్తి ఉపనిషదంతమును తెలుపుచున్నది

(శుక రహస్యోపనిషత్తు సమాప్తము) (కృష్ణ యజుర్వేద శాంతి పాఠము పేజీ 628 చూడుము) (ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని — గత్తి సత్యనారాయణగుప్త)

# వజ్రసూచికోపనిషత్ - 36

(సామవేదాంతర్గతము) (సామవేద శాంతిపాఠము / మంత్రము పేజీ 528 చూడుము)
(వజ్రసూచ్యుపనిషత్ అనిగూడ ప్రసిద్ధి)

మం.శ్లో॥ఓం. వజ్రసూచీం ప్రవక్ష్యామి శాస్త్రమజ్ఞాన భేదనమ్, దూషణం జ్ఞానహీనానాం భూషణం జ్ఞానచక్షుషామ్[1] బ్రహ్మ క్షత్త్రియ వైశ్య శూద్రా ఇతి చత్వారో వర్ణాస్తేషాం వర్ణానాం బ్రాహ్మణ ఏవ ప్రధాన ఇతి వేదవచనానురూపం స్మృతిభి రప్యుక్తమ్, తత్ర చోద్య మస్తి [2] కోవా బ్రాహ్మణో నామ? కిం జీవః? కిం దేహః? కిం జాతిః? కిం జ్ఞానం? కిం కర్మ? కిం ధార్మికః? ఇతి [3]

తా:- అజ్ఞానమును ఛేదించునట్టి ఆయుధమును, జ్ఞానరహితులను దూషించునట్టిదియు, జ్ఞానదృష్టిగలవారికి భూషణముగానున్న దియునగు వజ్రసూచికోపనిషత్తును బోధించుచున్నాను.— బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులని నాలుగు వర్ణములున్న వనియు, ఆ వర్ణములలో బ్రాహ్మణుడు శ్రేష్ఠుడనియు వేదవాక్యానుసారము స్మృతులుగూడ తెలుపుచున్నవి. ఆ విషయములను విచారణచేయవలెను. — బ్రాహ్మణుడనగా నెవరు? అతడు జీవుడా? దేహమా? వర్ణమా? జ్ఞానమా? కర్మమా? ధర్మము నాచరించువాడా?

మం.శ్లో॥తత్ర ప్రథమో జీవో బ్రాహ్మణ ఇతి త చ్చేన్న,అతీతానాగతానేక దేహానాం జీవస్యైక రూపత్వాత్, ఏకస్యాపి కర్మవశా దనేక దేహసంభవా త్సర్వశరీరాణాం జీవ స్యైకరూప త్వాచ్చ, తస్మా న్నజీవో బ్రాహ్మణ ఇతి, [4] తర్హి దేహో బ్రాహ్మణ ఇతిచే త్తన్న, ఆచాండాలాది పర్యంతానాం మనుష్యాణాం పాంచభౌతికత్వేన దేహస్యైకరూపత్వాజ్జరామ రణధర్మాధర్మాది సామ్యదర్శనాత్, బ్రాహ్మణః శ్వేతవర్ణః, క్షత్త్రియో రక్తవర్ణః, వైశ్యః పీతవర్ణః, శూద్రః కృష్ణవర్ణ ఇతి నియమాభావాత్, పిత్రాదిశరీరదహనే పుత్రాదీనాం బ్రహ్మహత్యాదిదోషసంభవాచ్చ, తస్మాన్న దేహో బ్రాహ్మణ ఇతి, [5]

తా:- ఈ జీవుడు పైన చెప్పినవానిలో మొదట చెప్పిన బ్రాహ్మణుడని చెప్పుటకు వీలుకాదు. ఎందు

వలననగా గిడిచిపోయినవి రాబోవునవి అగు అనేక దేహములు జవునకు సమానములు జీవుడు ఒక్కడే కర్మాధీనత వలన అనేక శరీరములను ధరించుచున్నాడు సమస్త శరీరములయందును జీవుడు ఒకే రూపములోనున్నాడు అందుచేత జీవుడు బ్రాహ్మణుడని చెప్పుట సరిపోదు — ఈ శరీరమే బ్రాహ్మణుడని చెప్పుటగూడ సరిపోదు ఈ శరీరము పంచ భూత నిర్మితమైనందువలనను చండాలాది పర్యంతము మానవులందరు ఒకే రూపము గిరిగియుండుటవలనను వార్ధక్యము మరణము కర్మాధర్మములు సర్వులకు సమానముగా నున్నందువలనను బ్రాహ్మణుడు తెల్లగానుండవలెనని క్షత్రియుడు ఎర్రగా నుండవలెనని వైశ్యుడు పచ్చగా నుండవలెనని శూద్రుడు నల్లగా నుండవలెనని నియమమేమియు లేనందువలనను పితాదులను దహనము చేయునప్పుడు పుత్రాదులకు బ్రహ్మహత్యాది దోషములుగూడ సంభవించు చున్నందువలనను ఈ శరీరమును బ్రాహ్మణుడని చెప్పగూడదు

మం శ్లో॥ తర్హి జాతిర్బ్రాహ్మణ ఇతి చేత్తన్న తత్ర జాత్యంతరజంతుష్వనేకజాతి సంభవాత్, మహర్షయో బహవస్సంతి ఋష్యశృంగో మృగ్యః, కౌశికః కుశాత్ జాంబూకో జంబుకాత్, వాల్మీకో వల్మీకాత్, వ్యాసః కైవర్తకన్యాయామ్, శశపృష్ఠా ద్గౌతమః, వసిష్ఠ ఊర్వశ్యామ్, అగస్త్యః కలశేజాత ఇతి శ్రుతత్వాత్, ఏతేషాం జాత్యా వినాప్యగ్రే జ్ఞాన ప్రతిపాదితా ఋషయో బహవస్సంతి, తస్మా న్న జాతిః బ్రాహ్మణ ఇతి, [6]

తా - అయిన వర్ణమే బ్రాహ్మణుడని చెప్పుటకూడ పొసగదు ఒకే వర్ణములోగూడ విభిన్న వర్ణము లుండుటవలనను పెక్కురు మహర్షులు ఋష్యశృంగుడు జింకవలనను కౌశికుడు దర్భలనుండి జాంబూకుడు జంబుకమువలనను వాల్మీకి పుట్టనుండి వ్యాసుడు మత్స్యగంధివలనను గౌతముడు కుందేటి వీపునుండి వసిష్ఠుడు ఊర్వశివలనను అగస్త్యుడు కుంభమునుండి జన్మించినట్లు తెలియుటవలనను వీరందరిలో జాతిప్రసక్తిలేకయే జ్ఞానులైనందున అనేకులు మహర్షులై యుండుటవలనను వర్ణమే బ్రాహ్మణుడని చెప్పుట సరిపోదు

మం శ్లో॥ తర్హి జ్ఞానం బ్రాహ్మణ ఇతి చేత్తన్న, క్షత్రియాదయోఽపి పరమార్థదర్శినోఽభిజ్ఞా బహవస్సంతి తస్మాన్న జ్ఞానం బ్రాహ్మణ ఇతి, [7] తర్హి కర్మ బ్రాహ్మణ ఇతిచే త్తన్న సర్వేషాం ప్రాణినాం ప్రారబ్ధసంచితాగామి కర్మసాధర్మ్యదర్శనాత్ కర్మాభి ప్రేరితా స్సంతో జనాః క్రియాః కుర్వంతీతి, తస్మాన్న కర్మ బ్రాహ్మణ ఇతి, [8] తర్హి ధార్మికో బ్రాహ్మణ ఇతి చేత్త న్న, క్షత్రియాదయో హిరణ్య దాతారో బహవ స్సంతి, తస్మా న్న ధార్మికో బ్రాహ్మణ ఇతి, తర్హి కోవా బ్రాహ్మణో నామ? [9]

తా - మరియు జ్ఞానముగూడ బ్రాహ్మణుడని చెప్పుటకు వీలుకాదు క్షత్రియులుగూడ ఎందరో పరమార్థ విజ్ఞానముసు కలిగియున్నారు అందువలన జ్ఞానము బ్రాహ్మణుడని చెప్పగూడదు - మరియు కర్మగూడ బ్రాహ్మణుడని చెప్పుట సరిపోదు సర్వజీవులకును ప్రారబ్ధము సంచితము ఆగామియను మూడు కర్మలు సమానముగా కనిపించు

చున్నందువలనను, కర్మప్రేరితులై జనులందరు ఆయా కర్మములను చేయుచున్నందువలనను, కర్మను బ్రాహ్మణుడని చెప్పగూడదు — మరియు ధార్మికునిగూడ బ్రాహ్మణుడని చెప్పుట సరిపోదు. క్షత్రియులుగూడ ధనమును దానము చేయుచున్నారు. అందువలన ధార్మికుని బ్రాహ్మణుడని చెప్పుట సరిపోదు.— అట్లయినచో బ్రాహ్మణుడనగా నెవడు?

మం.శ్లో॥యః కశ్చి దాత్మాన మద్వితీయం జాతిగుణక్రియాహీనం షడూర్మి షడ్భావేత్యాది సర్వ దోషరహితం సత్యజ్ఞానానందా నంతస్వరూపం స్వయం నిర్వికల్ప మశేషకల్పాధార మశేష భూతాంతర్యామిత్వేన వర్తమాన మంతర్బహి శ్చాకాశవ దనుస్యూత మఖండానంద స్వభావ మప్రమేయ మనుభవైక వేద్య మవరోక్షతయా భాసమానం కరతలామలకవత్సా క్షాదవరోక్షీకృత్య కృతార్థతయా కామ రాగాది దోషరహిత శ్శమదమాది సంపన్నో భావ మాత్సర్య తృష్ణాశా మోహాదిరహితో దంభాహంకారాదిభి రసంస్పృష్టచేతావర్తతే, ఏవ ముక్తలక్షణో య స్స ఏవ బ్రాహ్మణ ఇతి శ్రుతి స్మృతి పురాణేతిహాసానా మభిప్రాయః, అన్యథా బ్రాహ్మణత్వ సిద్ధి ర్నాస్త్యేవ, [10] సచ్చిదానంద మాత్మాన మద్వితీయం బ్రహ్మ భావయే దాత్మానం సచ్చిదానందం బ్రహ్మ భావయే దిత్యుపనిషత్ [11]

## [వజ్రసూచికోపనిషత్సమాప్తా]

తా:- ఎవడైనను అద్వితీయుడును, జాతిగుణక్రియారహితుడును. షడూర్ములును షడ్భావవికారాది దోషములును లేనివాడును, సత్యజ్ఞానానందానంత స్వరూపుడును, నిర్వికల్ప సంకల్పుడును, సకల సంకల్పములకు నాధారుడును, సమస్త భూతములకు, అంతర్యామియు, ఆకాశమురీతిగా బాహ్యాభ్యంతరములలో వ్యాపించియున్నవాడును, అవిచ్ఛిన్నమైన ఆనందముగలవాడును, అప్రమేయుడును, స్వానుభవముతో గ్రహింపదగినవాడును, స్వయంప్రకాశుడగు భగవంతుని కరతలామలకమువలె ప్రత్యక్షము చేసికొని కృతార్థుడైనవాడును, దోషరహితుడును, శాంత్యాది సద్గుణములుగలవాడును, మోహమాత్సర్యాది దోషరహితుడును. దంభాహంకారములను లోపటికి చేరనీయనివాడును.- ఇట్టి సద్గుణములుగలవాడే బ్రాహ్మణుడని శ్రుతి స్మృతి పురాణేతిహాసములయొక్క అభిప్రాయమైయున్నది. పై లక్షణములు లేనిచో బ్రాహ్మణత్వసిద్ధియేలేదు.— పరమాత్మను సచ్చిదానంద స్వరూపునిగను, అద్వితీయునిగను, పరబ్రహ్మగను భావింపవలెను. (రెండు పర్యాయములు చెప్పవలెను.) (వజ్రసూచికోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతిపాఠము పేజీ 528 చూడుము) (ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడి యున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.

—గట్టి సత్యనారాయణగుప్త)

# తేజోబిందూపనిషత్ - 37

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణ యజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ528చూడుము)

## ప్రథమోఽధ్యాయః

మం. శ్లో॥ ఓం. తేజోబిందు పరం ధ్యానం విశ్వాత్మ హృది సగ్ంస్థితం, అణుం శాంభవగ్ం శాంతం స్థూలం సూక్ష్మం పరం చ యత్ [1] దుఃఖాఢ్యంచ దురారాధ్యం దుష్ప్రేక్షం ముక్తమవ్యయమ్. దుర్లభం తత్స్వయం ధ్యానం మునీనాం చ మనీషిణామ్[2]యతాహారో జితక్రోధో జితసంగో జితేంద్రియః,నిర్ద్వంద్వో నిరహంకారో నిరాశీరపరిగ్రహః[3]

తా:- తేజోబిందుపరమైనది, ధ్యానముచేయతగినది, విశ్వమువకాత్మభూతమైనది, అది హృదయమునయుండును. అణురూపమైనది. శంభుసంబంధమైనది, శాంతము, స్థూలము, సూక్ష్మము, ఉత్కృష్టమును, దుఃఖముతోకూడినది, ఆరాధింపశక్యముకానిది, చూడశక్యముకానిది, సర్వసంగముక్తమైనది. నాశనములేనిది, దుర్లభమైనది. అది బుద్ధిమంతులైన మునులకు స్వయముగా ధ్యానయోగ్యమైనది. నియతమైన ఆహారముకలవాడు, క్రోధమును జయించినవాడు, సంగమును వదలినవాడు, ఇంద్రియములను జయించినవాడు, ద్వంద్వములు-సుఖదుఃఖ, శీతోష్ణాదులులేనివాడు, అహంకారములేనివాడు, కోరికలులేనివాడు, పరిగ్రహములేనివాడు—

మం.శ్లో॥ అగమ్యా గమకర్తారో గమ్యాగమనమానసాః[4] ముఖే త్రీణిచ విందంతి త్రిధామా హగ్ంస ఉచ్యతే, పరం గుహ్యతమం విద్ధి హ్యస్తతంద్రీ నిరాశ్రయః, సోమరూప కలాసూక్ష్మా విష్ణో స్తత్పరమం పదం[5] త్రివక్త్రం త్రిగుణం స్థానం త్రిధాతుగ్ం రూప వర్జితం, నిశ్చలం నిర్వికల్పంచ నిరాకారం నిరాశ్రయమ్ [6] ఉపాధిరహితగ్ం స్థానం వాఙ్మనోతీతగోచరమ్, స్వభావం భావసంగ్రాహ్యమసంఘాతం పదాచ్చ్యుతమ్ [7] అనానందమనాతీతం దుష్ప్రేక్ష్యం ముక్త మవ్యయమ్, చింత్య మేవం వినిర్ముక్తం శాశ్వతం ధ్రువ మచ్యుతమ్[8] తద్బ్రహ్మణ స్తదధ్యాత్మం తద్విష్ణోస్తత్పరాయణం, అచింత్యం చిన్మయాత్మానం యద్వ్యోమ పరమగ్ం స్థితమ్ [9] అశూన్యగ్ం శూన్యభావం తు శూన్యాతీతగ్ం హృదిస్థితమ్, నధ్యానం చ నచధ్యాతా నధ్యేయో ధ్యేయ ఏవచ [10] సర్వం చ నవరగ్ం శూన్యం నవరం వాపరాత్పరమ్, అచింత్య మప్రబుద్ధం చ నసత్యం నవరం విదుః [11]

తా:- అగమ్యమైనచోటికి గమనము చేయువారు, గమ్యమైనచోటికి గమనముచేయని మనస్సుకలవారు (లోకదృష్టిలేనివారు, పరమాత్మదృష్టికలవారు అని తాత్పర్యము) ముఖమందు మూడింటిని మూడు విధములుగా తెలిసి కొనుచున్నారు. అది 'హంస' అని చెప్పబడును. అలసత్వములేనివాడు ఆశ్రయములేనివాడునై సోమరూపకళవలె సూక్ష్మమైన విష్ణువుయొక్క పరమపదమునుగుహ్యతమమును పరమునుగా నెరుగుము. మూడు ముఖములుకలది, మూడు గుణములు గలది, మూడు ధాతువులుకలది, రూపములేనిదియునైన స్థానము, నిశ్చలము, నిర్వికల్పము, నిరాకారము నిరాశ్రయమునైనది. ఉపాధిరహితమైనది, వాక్కునకు, మనస్సునకు గోచరముకానిదియునైన స్థానము సహజమైనది. భావముచే సంగ్రహింపదగినది, ఒక్కటే ఉన్నది; పదమునుండి జారినది, అంతకన్న ఆనందము మరొకచోటలేనిది, అతీతముకానిది, చూడవీలుకానిది, అవ్యయమైనది, ముక్తికలది. శాశ్వతమైనది, నిత్యమైనది. భ్రష్టత్వములేనిదియునైనది, చింతింపదగినది. బ్రహ్మయొక్క స్థానమైనది, అధ్యాత్మకమైనది, విష్ణువునకు ముఖ్యస్థానమైనది, చింతించుటకు, మననము చేయుటకు, వీలుకానిది, చిన్మయమైన ఆత్మ స్థానమునైన ఏ ఆకాశభూతమున్నదో పరమైనది అది చింత్యము. శూన్యము కానిది, శూన్యముగా కనబట్టునది; శూన్యమున కతీతమైనది, హృదయమందున్నది, ధ్యానము, ధ్యానించువాడు, ధ్యేయము. ఈ మూడును కానిది, ధ్యానింపదగినది, సర్వాత్మకమైనది, పరముకానిది, శూన్యమైనది, అపరమైనది పరాత్పరముకానిది, చింతించుటకు వీలుపడనిది, తెలియనిది, సత్యమును, పరమునుకానిదానినిగా నెరుగుదురు.

మం.శ్లో॥ మునీనాగ్ం సంప్రయుక్తం చ న దేవా న పరం విదుః, లోభం మోహం భయం
దర్పం కామం క్రోధంచ కిల్బిషమ్ [12] శీతోష్ణే క్షుత్పిపాసే చ సంకల్పక వికల్పకమ్,
న బ్రహ్మకుల దర్పంచ నముక్తి గ్రంథి సంచయమ్ [13] న భయం న సుఖం దుఃఖం
తథా మానావ మానయోః, ఏతద్భావ వినిర్ముక్తం తద్గ్రాహ్యం బ్రహ్మతత్పరమ్ [14]

తా:- మునులకు బాగుగా ప్రయోగలభ్యమగునది, దేవతలంతకన్న పరము నెరుగుదురన్నదిలేదు. అనగా దానినే యెరుగుదురు. లోభమోహ భయదర్ప కామక్రోధ పాపములు, శీతోష్ణములు, ఆకలిదప్పులు, సంకల్ప వికల్పములు, కులదర్పము, ఏవియులేనిది బ్రహ్మ. అదే ముక్తిగ్రంథి. సంచయముకాదు, భయము, సుఖము, దుఃఖము, మానావమానములు.— ఈ భావములులేనిది, బ్రహ్మ. అదే పరమైన బ్రహ్మము.

మం.శ్లో॥ యమో హి నియమస్త్యాగో మౌనం దేశశ్చ కాలతః, ఆసనం మూలబంధశ్చ దేహసా
మ్యం చ దృక్స్థితిః [15] ప్రాణసంయమనం చైవ ప్రత్యాహారశ్చ ధారణాః, ఆత్మధ్యా
నగ్ం సమాధిశ్చ ప్రోక్తాన్యంగాని వై క్రమాత్ [16] సర్వం బ్రహ్మేతి వై జ్ఞానాదింద్రియ
గ్రామసంయమః, యమోఽయమితి సంప్రోక్తోఽభ్యసనీయో ముహుర్ముహుః [17] సజా

తీయ ప్రవాహ శ్చ విజాతీయ తిరస్కృతిః, నియమో హి పరానందో నియమాత్ క్రియతే బుధైః (18)

తా:- యమము, నియమము. త్యాగము, మౌనము, దేశము, కాలము, ఆసనము, మూలబంధము దేహసామ్యము, దృక్‌స్థితి, ప్రాణ సంయమనము, ప్రత్యాహారము, ధారణ, ఆత్మధ్యానము, సమాధి-ఇవి క్రమముగా యోగమునకు అంగములుగా చెప్పబడినవి. 'సర్వమును బ్రహ్మయే' అను జ్ఞానమువలన ఇంద్రియ సముదాయము నిగ్రహించుట 'యమ'మని చెప్పబడును. ఇది మాటిమాటికి అభ్యాసము చేయదగినది. సజాతీయ ప్రవాహము (ఒకేజాతి కల్గిన జ్ఞానము అవిచ్ఛిన్నముగా కల్గుట), విజాతీయము లేకుండుట, ఉత్కృష్టమైన ఆనంతముకల ఈ నియమము విద్వాంసులచే నియమముగా చేయబడును.

మం.శ్లో॥ త్యాగః ప్రపంచరూపస్య సచ్చిదాత్మావలోకనాత్, త్యాగోహి మహతాం పూజ్యస్సద్యో మోక్షప్రదాయకః (19) యస్మాద్వాచో నివర్తంతే అప్రాప్యమనసా సహ, యన్మౌనం యోగిభిర్గమ్యం తద్భవేత్సర్వ దాఽజడైః (20) వాచో యస్మా న్ని వర్తంతే తద్వక్తుం కేన శక్యతే, ప్రపంచో యది వక్తవ్యస్సోపి శబ్దవివర్జితః (21) ఇతివా తద్భవే న్మౌనం సర్వం సహజసంజ్ఞితమ్, గిరా మౌనం తు బాలానామయుక్తం బ్రహ్మవాదినామ్ (22) ఆదావంతేచ మధ్యేచ జనో యస్మిన్న విద్యతే, యేనేదం సతతం వ్యాప్తం స దేశో విజనః స్మృతః (23) కల్పనా సర్వభూతానాం బ్రహ్మాదీనాం నిమేషతః, కాలశబ్దేన నిర్దిష్ట గ్ం హ్యఖండానందమద్వయమ్, (24) సుఖే నై వ భవే ద్యస్మిన్న జస్రం బ్రహ్మచింతనమ్, ఆసనం తద్విజానీయాదన్యత్సుఖ వినాశనమ్ (25) సిద్ధయే సర్వభూతాది విశ్వాధిష్ఠాన మద్వయమ్, యస్మిన్ సిద్ధిం గతా స్సిద్ధా స్తత్సిద్ధాసన ముచ్యతే (26)

తా:- సద్రూపుడు, చిద్రూపుడునగు ఆత్మను చూచుటచే ప్రపంచరూపముయొక్క త్యాగమే త్యాగము. ఇది మహాత్ములకు పూజ్యమైనది, మోక్షదాయకముమైె యున్నది. వాక్కులకందనిది. మనస్సునకందనిది యోగులకు గమ్యమైనదేమున్నదో అదే మౌనమని పండితులు చెప్పుదురు. చెప్పుటకు వాక్యములే లేనప్పుడు దానిని చెప్పుటకెవనికి శక్యమగును? ప్రపంచము చెప్పవలసినదన్నచో అది శబ్దరహితమైనది. ఈ రీతిగానైనను సహజమైన మౌనమగును. మాటలాడకుండుటమాత్రమే మౌనమని బాలురు (తెలియనివారు) చెప్పుదురు. కాని బ్రహ్మవాదులకది యుక్తమైనదికాదు. ఆదియందు, మధ్యయందు అంతమందును ఏ ప్రదేశమున జనులులేరో ఎవనిచే నిదంతయు నెల్లపుడు వ్యాపింపబడి యున్నదో ఆ ప్రదేశము రహస్యమైనది "దేశ"మనబడును. బ్రహ్మాది సర్వభూతములకు నిమిషాదిగా కల్పించబడినది కాలమని చెప్పబడును. ఆ కాలము అఖండమైనది, ఆనందముకలది, అద్వయము-రెండవది దానితో సమానమైనదిలేనిది.

ఏ ఆసనమున కూర్చున్నచో ఎల్లప్పుడు బ్రహ్మను చింతించుట (ధ్యానించుట) సుఖముగా అగునో అది ఆసనమని యెరుగవలెను. తక్కినది సుఖమును చెడగొట్టునది మాత్రమే. సిద్ధులు ఏ ఆసనమున (ఏ పేరుకల - ఏ గతిమైన) కూర్చుండి సర్వభూతముల కాదియైన, విశ్వమున కధిష్ఠానభూతమైన అద్వయమైన బ్రహ్మసిద్ధికై ప్రయత్నించి సిద్ధి పొందిరో, ఆ యాసనమును "సిద్ధాసన" మందురు.

మం.శ్లో॥యన్మూలగ్ం సర్వలోకానాం యన్మూలంచిత్తబంధనమ్, మూలబంధ స్సదా సేవ్యో యోగ్యోఽసౌ రాజయోగినామ్ (27) అంగానాం సమతాం విద్యా త్సమే బ్రహ్మణి లీయతే, నోచే న్నైవ సమానత్వ మృజుత్వగ్ం శుష్కవృక్షవత్(28) దృష్టిం జ్ఞానమయీం కృత్వా పశ్యే ద్బ్రహ్మమయం జగత్, సా దృష్టిః పరమోదారా ననాసాగ్రావలోకినీ (29) దృష్టృ దర్శన దృశ్యానాం విరామో యత్రవా భవేత్, దృష్టి స్తత్రైవ కర్తవ్యా న నాసాగ్రావలోకినీ (30)

తా:- ఈ సర్వలోకములకు నేది మూలమో, ఏది మూలముగా చిత్తమునకు బంధము కల్గుచున్నదో, అది 'మూలబంధము' అది ఎల్లప్పుడు సేవింపదగినది. రాజయోగులకు యోగ్యమైనది. అంగములయొక్క సమత్వమునెరిగి సమమైన బ్రహ్మయందు లీనమునేయవలెను. అట్లుకానిచో ఆ సమానత్వము, ఋజుత్వమును ఎండుకర్రవన్నట్లే కాని ఫలమైనదికాదు దృష్టిని జ్ఞానమయముగాచేసి, జగత్తును బ్రహ్మమయముగా చూడవలెను. అదే పరమోదారమైన గొప్పదైన దృష్టి. అంతేకాని కేవలము నాసాగ్రమును (ముక్కుచివరి భాగమును) చూచు దృష్టి దృష్టికాదు. ఏదృష్టిలో ఏ స్థితిలో ద్రష్ట-చూచువాడు దర్శనము - చూపు, దృశ్యము - చూడదగిన వస్తువు- ఈ మూడిటి విరామము-నాశనము-ఐక్యము కల్గునో అది సరియైన దృష్టి అనబడును. అక్కడనే దృష్టిని కేంద్రీకరించవలెను. అంతేకాని నాసాగ్రమును చూచునది దృష్టికాదు.

మం.శ్లో॥చిత్తాది సర్వభావేషు బ్రహ్మత్వేనైవ భావనాత్, నిరోధ స్సర్వవృత్తీనాం ప్రాణాయామ స్స ఉచ్యతే (31) నిషేధం ప్రపంచస్య రేచకాఖ్య స్సమీరితః, బ్రహ్మైవాస్మీతి యావృత్తిః పూరకో వాయు రుచ్యతే (32) తత స్తద్వృత్తినైశ్చల్యం కుంభకం ప్రాణసంయమః అయం చాపి ప్రబుద్ధానా మజ్ఞానాం ఘ్రాణపీడనమ్ (33) విషయేష్వాత్మతాం దృష్ట్వా మనస శ్చిత్తరంజకమ్, ప్రత్యాహార స్సవిజ్ఞేయోఽభ్యసనీయో ముహుర్ముహుః (34)

తా:- చిత్తాది సర్వభావములందును బ్రహ్మత్వ భావనచే సర్వ వృత్తినిరోధమేదున్నదో అదే ప్రాణాయామము. ప్రపంచమును నిషేధించుటే రేచకము. 'నేనే బ్రహ్మను' అను వృత్తిభావనయే పూరకవాయువు. తరువాత ప్రపంచమును నిషేధించి బ్రహ్మైవాస్మి అను భావనను నిశ్చలముగానుంచుటే కుంభకము. అదే ప్రాణసంయమనము.

తెలివితక్కువవారికిది ప్రాణపీడనమే. బుద్ధిరహితులకు ముక్కుపట్టి పీడించుటే అగును. విషయములందు ఆత్మత్వదృష్టి కల్గి మనస్సును చిత్తమును రంజింపజేయుటే ప్రత్యాహారము. ఇది మాటిమాటికి అభ్యాసము చేయదగినది.

మం.శ్లో॥యత్రయత్ర మనో యాతి బ్రహ్మణ స్తత్రదర్శనాత్, మనసా ధారణం చైవ ధారణా సా పరా మతా (35) బ్రహ్మై వాస్మీతి సద్వృత్త్యా నిరాలంబతయా స్థితిః, ధ్యానశబ్దేన విఖ్యాతః పరమానంద దాయకః (36) నిర్వికారతయా వృత్త్యా బ్రహ్మాకారతయా పునః, వృత్తివిస్మరణగ్ం సమ్యక్ సమాధి రభిధీయతే (37) ఇమంచా కృత్రిమానందం తావ త్సాధు సమభ్యసేత్, లక్ష్యోయావత్ క్షణాత్పుగ్ంసః ప్రత్యక్త్వగ్ం సందధేత్ స్వయమ్ (38) తతస్సాధన నిర్ముక్త స్సిద్ధోభవతి యోగిరాట్, తత్స్వరూపం భవే త్తస్యాఽవిషయో మనసో గిరామ్(39) సమాధౌ క్రియమాణే తు విఘ్నాన్యాయాంతి వై బ లాత్, అనుసంధానరాహిత్య మాలస్యం భోగలాలసమ్ (40) లయ స్తమశ్చ విక్షేప స్తేజః స్వేదశ్చ శూన్యతా, ఏవగ్ంహి విఘ్నబాహుళ్యం త్యాజ్యం బ్రహ్మవిశారదైః (41) భావవృత్త్యా హి భావత్వగ్ం శూన్యవృత్త్యాహి శూన్యతా, బ్రహ్మవృత్త్యాహి పూర్ణత్వం తయా పూర్ణత్వ మభ్యసేత్ (42)

తా:- మనస్సెక్కడెక్కడికిపోవునో-పర్వులెత్తునో, అక్కడక్కడెల్ల బ్రహ్మను చూచుటతో మనస్సు ధారణ చేయుట-బ్రహ్మపై నిల్పుట, ధారణయనబడును. 'నేనే బ్రహ్మను' అను సద్వృత్తితో నిరాలంబముగా-మరొక దృశ్యము లేకుండ, మనస్సుండుట ధ్యానము- అది పరమానందము నిచ్చునది. బ్రహ్మాకారవృత్తితో మరొక వికారములులేకుండ వృత్తిని-మనస్సుతో ధ్యానించు మరొకదానిని, బాగుగా విస్మరించుటయే సమాధి. ఈ సహజమైన ఆనందమును, బాగుగా అభ్యాసము చేయవలెను. అప్పుడు ధ్యానించు పురుషునికి లక్ష్యము ఎప్పటికి సిద్ధించునో అంతవరకు ప్రత్యక్త్వము దానంతట అదే క్షణములో కుదురును. తరువాత సాధనములన్నియుమరలి, ఆ యోగిరాజు సిద్ధుడగును. దాని స్వరూపము మనస్సునకు, వాక్కులకు అందనిది. సమాధిచేయుచుండగా ఎన్నో విఘ్నములు బలవంతముగా వచ్చి మీదపడును. అవేవనగా - అనుసంధానము చెడుట, అలసత్వము - మాంద్యము కల్గుట, భోగములపై కోరిక కల్గుట, లయమగుట, తమస్సు వ్యాపించుట, విక్షేపము - చెదరిపోవుట, తేజస్సు, చెమటపట్టుట, శూన్యత్వము - ఈ రీతిగా కల్గు విఘ్న బాహుళ్యమును బ్రహ్మవిశారదులు విడువవలెను. భావములపై వృత్తికల్గినా భావత్వమబ్బును. శూన్యవృత్తిచే శూన్యత్వము కల్గును. బ్రహ్మను చూచినా పూర్ణత్వము కల్గును. కాన పూర్ణత్వమునే అభ్యసించవలెను.

మం.శ్లో॥యేహి వృత్తిం విహాయైనాం బ్రహ్మాఖ్యాం పావనీం పరామ్, వృథైవ తే తు జీవంతి పశుభిశ్చ సమా నరాః(43) యేతు వృత్తిం విజానంతి జ్ఞాత్వా వై వర్ధయంతి యే, తే వై సత్పురుషా ధన్యా వంద్యాస్తే భువన త్రయే(44) యేషాం వృత్తిస్సమా వృద్ధాపరిపక్వాచ

సా పునః, తే వై సద్బ్రహ్మతాం ప్రాప్తా నేతరే శబ్దవాదినః [45] కుశలా బ్రహ్మవార్తా యాం వృత్తిహీనా స్సురాగిణః, తేఽప్యజ్ఞానతయా నూనం పున రాయాంతి యాంతిచ [46]

తా. ఎవరైతే బ్రహ్మమను ఉత్కృష్టమైన పావనమైన యీ వృత్తిని విడిచి జీవింతురో వారు పశువులతో సమానులై వృథాగా జీవించుచున్నారు ఎవరైతే యీ బ్రహ్మవృత్తి నెరుగుదురో తెలిసికొని వృద్ధిచేయుదురో వారు సత్పురుషులు ధన్యులు ముల్లోకములకు వంద్యులు వారు ఎవరియొక్క యీ బ్రహ్మవృత్తి సమముగానుండి వృద్ధి పొందినదై పరిపక్వమగునో వారు శీఘ్రముగ సద్బ్రహ్మత్వమును పొందెదరు కేవలశబ్దవాదులు మాటలు చెప్పుకొనువారు పొందరు అనగా ఇది చేయవలసినదేకాని చెప్పవలసినదిమాత్రమే కాదని భావము బ్రహ్మవార్తయందు కుశలురై యుండియు బ్రహ్మవృత్తిలేనివారై ఎక్కువగా విషయరాగముకలవారైనవారు అజ్ఞానముచే తప్పక మరల మరల వత్తురు పోదురు అనగా వారికి జనన మరణములు తప్పవు

మం శ్లో॥ నిమిషార్ధం న తిష్ఠంతి వృత్తిం బ్రహ్మమయీం వినా, యథా తిష్ఠంతి బ్రహ్మాద్యా స్సనకాద్యా శ్శుకాదయః [47] కారణం యస్య వై కార్యం కారణం తస్య జాయతే, కారణం తత్వతో నశ్యే త్కార్యాభావే విచారతః [48] అథ శుద్ధం భవే ద్వస్తు యద్వై వాచా మగోచరమ్, ఉదేతి శుద్ధచిత్తానాం వృత్తిజ్ఞానం తతః పరమ్ [49] భావితం తీవ్రవేగేన యద్వస్తు నిశ్చయాత్మకమ్, దృశ్యగ్ం హ్యదృశ్యతాం నీత్వా బ్రహ్మాకారేణ చింత యేత్ [50] విద్వా న్నిత్యం సుఖే తిష్ఠే ద్ధియా చిద్రసపూర్ణయేతి [51]

తా - సనకాదులు శుకాదిమహర్షులును బ్రహ్మాదులువలెనే అర్ధనిమిషముకూడ బ్రహ్మమయమైన వృత్తిలేకుండ ఉండరు. కార్యమున్నచోట కారణము తప్పకయుండును కాన విచారించి కార్యమును పోగొట్టినచో కారణము సహజము గావే నశించును వాక్కులకు గోచరముకాని వస్తువేది (బ్రహ్మము) ఉన్నదో అది శుద్ధమైన వస్తువు పరిశుద్ధమైన చిత్తముకలవారికి ఆ పరిశుద్ధ వస్తువృత్తిజ్ఞానము కల్గును తీవ్రవేగముతో భావింపబడిన వస్తువు నిశ్చయాత్మకత్వమును పొందును కాన దృశ్యమాన ప్రపంచమును అదృశ్యముచేసి బ్రహ్మాకారముగా చింతింపవలెను అప్పుడు బ్రహ్మాకార నిశ్చయజ్ఞానము కల్గును విద్వాంసుడు చిద్రసపూర్ణమైన జ్ఞానముతో నిత్యము సుఖముగా నుండవలెను

# ద్వితీయోఽధ్యాయః

మం శ్లో॥ అథహ కుమార శ్శివం పప్రచ్ఛాఖండైక రస చిన్మాత్ర స్వరూపమను బ్రూహీతి, సహో

వాచ పరమశివః॥ అఖండైక రసం దృశ్య మఖండైక రసం జగత్, అఖండైక రసం భావ మఖండైక రసగ్ం స్వయమ్[1] అఖండైక రసో మంత్ర అఖండైక రసా క్రియా, అఖండైక రసం జ్ఞాన మఖండైక రసం జలమ్[2] అఖండైక రసా భూమి రఖండైక రసం వియత్, అఖండైక రసగ్ం శాస్త్ర మఖండైక రసా త్రయీ[3] అఖండైక రసం బ్రహ్మ చాఖండైక రసం వ్రతమ్, అఖండైక రసో జీవ అఖండైక రసోహ్యజః [4] అఖండైక రసో బ్రహ్మ అఖండైక రసో హరిః అఖండైక రసో రుద్ర అఖండైక రసోఽస్మ్యహమ్ [5] అఖండైక రసో హ్యాత్మా హ్యఖండైక రసో గురుః, అఖండైక రసం లక్ష్యమఖండైక రసం మహః [6] అఖండైక రసో దేహ అఖండైక రసం మనః, అఖండైక రసం చిత్త మఖండైక రసగ్ం సుఖమ్ [7] అఖండైక రసా విద్యా అఖండైక రసో ఽవ్యయః, అఖండైక రసం నిత్య మఖండైక రసం పరమ్ [8] అఖండైక రసం కించిద ఖండైక రసం పరమ్, అఖండైక రసా దన్య న్నాస్తి నాస్తి షడానన [9]

తా:- అనంతరము కుమారస్వామి పరమశివుని ప్రశ్నించెను. 'అఖండైక రసుడగు చిన్మాత్రస్వరూపుని గురించి చెప్పు'మని. ఆ పరమశివుడు అన్నాడు. ఈ దృశ్యమాన (కన్పడునట్టి) జగత్తు అఖండైకరసము (సంపూర్ణమైన ఒకే ఆనందరసముకలది.) భావము తానున్ను అఖండైకరసమే. మంత్రము, క్రియ, జ్ఞానము, జలము, భూమి. ఆకాశము, శాస్త్రము, త్రయి-వేదత్రయము, బ్రహ్మ, వ్రతము, జీవుడు, అజుడు-అన్నియు అఖండైక రసములే, సృష్టికర్తయైన బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, అహం అను నేను (జీవుడు), ఆత్మ, గురువు, లక్ష్యము, మనస్సు దేహము. మనస్సు. చిత్తము, సుఖము, విద్య, అవ్యయుడు. నిత్యుడు, పరము, అన్నియు అఖండైకరసములే. అఖండైకరసము కన్న వేరైన వస్తువు లేదు, లేదు కుమారా! ( అఖండైక రసము = ఖండముకాని అనగా విభజించుటకు వీలుకాని ఏకరసము)

మం.శ్లో॥ అఖండైక రసా న్నాస్తి అఖండైక రసా న్నహి, అఖండైక రసా త్కించి దఖండైక రసాదహమ్ [10] అఖండైక రసం స్థూలం సూక్ష్మంచాఖండరూపకమ్, అఖండైక రసం వేద్య మఖండైక రసో భవాన్ [11] అఖండైక రసం గుహ్య మఖండైక రసాదికమ్, అఖండైక రసో జ్ఞాతా అఖండైక రసా స్థితిః [12] అఖండైక రసా మాతా అఖండైక రసః పితా, అఖండైక రసో భ్రాతా అఖండైక రసః పతిః [13]

తా:- అఖండైక రసముకన్న వేరు వస్తువులేనేలేదు- నేను, స్థూలము, సూక్ష్మము, వేద్యము, నీవు, గుహ్యము, జ్ఞాత, స్థితి, తల్లి, తండ్రి, భ్రాత, పతి-అన్నియు అఖండైక రసములే.

మం.శ్లో॥ అఖండైక రసగ్ం సూత్రమఖండైక రసో విరాట్, అఖండైక రసం గాత్ర మఖండైక

రసం శిరః [14] అఖండైక రసం చాంత రఖండైక రసం బహిః, అఖండైక రసం పూర్ణమఖం డైక రసామృతమ్ [15] అఖండైక రసం గోత్ర మఖండైక రసం గ్రహం అఖండైక రసం గోప్య మఖండైక రస శ్శశీ [16] అఖండైక రసా స్తారా అఖండైక రసో రవిః, అఖండైక రసం క్షేత్ర మఖండైక రసా క్షమా [17]

తా:- సూత్రము, విరాట్టు, గాత్రము, శిరస్సు, అంతర్భాగము, బహిర్భాగము, పూర్ణమైనది, గోత్రము (భూమి), గ్రహము, గోప్యము. చంద్రుడు, నక్షత్రములు, సూర్యుడు, క్షేత్రము, క్షమ అన్నియు అఖండైకరసములే.

మం. శ్లో॥ అఖండైక రసశ్శాంత అఖండైక రసో గుణః, అఖండైక రస స్సాక్షీ అఖండైక రస స్సుహృత్ [18] అఖండైక రసో బంధు రఖండైక రస స్సఖా, అఖండైకరసో రాజా అఖండైక రసం పురమ్ [19] అఖండైక రసగ్ం రాజ్య మఖండైక రసాః ప్రజాః, అఖండైక రసం తార మఖండైక రసో జపః [20] అఖండైక రసం ధ్యాన మఖండైక రసం పదమ్, అఖండైక రసం గ్రాహ్య మఖండైక రస మ్మహత్ [21] అఖండైక రసం జ్యోతి రఖండైక రసం ఘనమ్, అఖండైక రసం భోజ్యమఖండైక రసగ్ం హవిః [22] అఖండైక రసో హోమ అఖండైక రసో జపః, అఖండైక రసం స్వర్గమఖండైక రసః స్వయమ్ [23] అఖండైక రసగ్ం సర్వం చిన్మాత్రమితి భావయేత్, చిన్మాత్రమేవ చిన్మాత్ర మఖండైక రసగ్ం రసమ్ [24] భవవర్జితచిన్మాత్రగ్ం సర్వం చిన్మాత్ర మేవ హి, ఇదం చ సర్వం చిన్మాత్రమయం చిన్మయమేవహి [25] ఆత్మభావం చ చిన్మాత్ర మఖండైక రసం విదుః సర్వలోకం చ చిన్మాత్రం త్వత్తా మత్తా చ చిన్మయమ్ [26] ఆకాశో భూర్జలం వాయురగ్ని ర్బ్రహ్మ హరిశ్శివః, యత్కించి ద్య న్నకించి చ్చ సర్వం చిన్మాత్ర మేవ హి [27]

తా:- శాంతము, గుణము, సాక్షి. స్నేహితుడు, బంధువు, మిత్రుడు, రాజు, పురము, రాజ్యము. ప్రజలు, తారము, జపము, ధ్యానము, పదము, గ్రాహ్యము (గ్రహింపదగిన వస్తువు), మహత్తు, జ్యోతిస్సు, ఘనము, భోజ్యము, హవిస్సు, హోమము, జపము, స్వర్గము, తాను, సర్వమును అఖండైకరసమని చిన్మాత్రమని భావింపవలెను. చిన్మాత్రమే చిన్మాత్రము. అఖండైకరసమః రసము భవములేని చిన్మాత్రమైన సర్వమును చిన్మాత్రమే. ఈ సర్వము చిన్మాత్రమయము. చిన్మయమును, ఆత్మభావమును చిన్మాత్రముగాను, అఖండైకరసమును గాను, ఎరుగుదురు. సర్వలోకము చిన్మాత్రము, త్వత్త, మత్తా (నీవు, నేను) చిన్మయము. ఆకాశము, భూమి, జలము, వాయువు. అగ్ని, బ్రహ్మ, హరి, శివుడు ఉన్నది, లేనిది అన్నియు చిన్మాత్రమే.

మం॥ శ్లో॥ అఖండైక రసగ్ం సర్వం యద్య చ్చిన్మాత్రమేవహి, భూతం భవ్యం భవిష్యచ్చ సర్వం చిన్మాత్రమేవ హి (28) ద్రవ్యం కాలం చ చిన్మాత్రం జ్ఞానం జ్ఞేయం చిదేవహి, జ్ఞాతా చిన్మాత్రరూపశ్చ సర్వం చిన్మయ మేవ హి (29) సంభాషణం చ చిన్మాత్రం యద్య చ్చిన్మాత్ర మేవహి, అసచ్చ సచ్చ చిన్మాత్ర మాద్యంతం చిన్మయగ్ం సదా (30)ఆది రం తశ్చ చిన్మాత్రం గురుశిష్యాది చిన్మయమ్, దృగ్దృశ్యం యది చిన్మాత్ర మ స్తి చేచ్చిన్మయగ్ం సదా (31)

తా - సర్వమును అఖండైకరసము చిన్మాత్రమును భూతము భవ్యము భవిష్యత్తు అంతయు చిన్మాత్రమే ద్రవ్యము కాలము చిన్మాత్రము జ్ఞానము జ్ఞేయమును చిత్తేకదా జ్ఞాత చిన్మాత్రరూపుడు సర్వము చిన్మయమే సంభావణమేదేమన్నదో అంతయు చిన్మాత్రమే సత్తు అసత్తు (భావము అభావమును) ఆది అంతము అంతయు చిన్మాత్రమే ఆది అంతము గురుశిష్యాదులు దృక్కు దృశ్యము-అన్నియు చిన్మాత్రమే

మం శ్లో॥ సర్వాశ్చర్యం చ చిన్మాత్రం దేహ శ్చిన్మాత్రమేవ హి, లింగం చ కారణం చైవ చిన్మాత్రా న్నహి విద్యతే (32) అహం త్వం చైవ చిన్మాత్రం మూర్తా మూర్తాది చిన్మయమ్, పుణ్యం పాపం చ చిన్మాత్రం దేహశ్చిన్మాత్ర విగ్రహః (33) చిన్మాత్రాన్నాస్తి సంకల్ప శ్చిన్మాత్రా న్నాస్తి వేదనమ్, చిన్మాత్రాన్నాస్తి మంత్రాది చిన్మాత్రాన్నాస్తి దేవతా(34) చిన్మాత్రాన్నాస్తి దిక్పాలాశ్చిన్మాత్రా ద్వ్యావహారికమ్ చిన్మాత్రా త్పరమం బ్రహ్మ చిన్మాత్రా న్నాస్తి కోఽపి హి (35)

తా - సర్వాశ్చర్యకరవస్తువు దేహము లింగము కారణము చిన్మాత్రమే చిన్మాత్రభిన్న వేరైనదిలేదు నేను నీవు మూర్తము అమూర్తము (రూపముకలది లేనిది) పుణ్యము పాపము దేహము - అన్నియు చిన్మాత్ర విగ్రహమే చిన్మాత్రభిన్న సంకల్పములేదు వేదనవ (తెలివి) లేదు మంత్రాదులులేవు దేవతలేదు దిక్పాలురులేరు వ్యావహారికములేదు పరబ్రహ్మలేదు ఏదియు ఎవడునులేడు

మం శ్లో॥ చిన్మాత్రాన్నాస్తి మాయా చ చిన్మాత్రా న్నాస్తి పూజనమ్, చిన్మాత్రాన్నాస్తి మంతవ్యం చిన్మాత్రాన్నాస్తి సత్యకమ్ (36) చిన్మాత్రాన్నాస్తి కోశాది చిన్మాత్రాన్నాస్తి వైవసు చిన్మాత్రాన్నాస్తి మౌనం చ చిన్మాత్రాన్నాస్త్య మౌనకమ్ (37) చిన్మాత్రా న్నాస్తి వైరాగ్యగ్ం సర్వం చిన్మాత్ర మేవ హి, యచ్చ యావచ్చ చిన్మాత్రం యచ్చ యావచ్చ దృశ్యతే(38) యచ్చ యావచ్చ దూరస్థగ్ం సర్వం చిన్మాత్రమేవ హి, యచ్చ యావచ్చ భూతాది యచ్చ యావచ్చ లక్ష్యతే(39) యచ్చ యావచ్చ వేదాంతా స్సర్వం

చిన్మాత్ర మేవ హి, చిన్మాత్రా న్నాస్తి గమనం చిన్మాత్రాన్నాస్తి మోక్షకమ్[40] చిన్మాత్రా న్నాస్తిలక్ష్యంచ సర్వం చిన్మాత్రమేనహి, అఖండైక రసం బ్రహ్మ చిన్మాత్రా న్న హి విద్యతే(41) శాస్త్రే మయి త్వయీ శే చ హ్యఖండైకరసో భవాన్, ఇత్యేకరూపకతయా యో వా జానాత్యహం త్వితి, సకృజ్జ్ఞానేన ముక్తస్స్యాత్సమ్యక్జ్ఞానే స్వయం గురురితి(42)

తా :- చిన్మాత్రకన్న మాయలేదు: పూజనములేదు; మంతవ్యములేదు; సత్యములేదు; కోశాదిః ములేదు; ధనములేదు; మౌనములేదు: అమౌనమునులేదు; వైరాగ్యములేదు: సర్వము చిన్మాత్రమే, ఏది ఎంత దృశ్యమగుచున్న దో అంతయు చిన్మాత్రమే. దూరస్థమైనది. భూతాదులు ఏవి ఎంత కన్పడుచున్న దో అంతయు చిన్మాత్రమే. ఉన్న వేదాంతము లన్నియు చిన్మాత్రమే. చిన్మాత్రకన్న గమనములేదు. మోక్షములేదు. లక్ష్యమునులేదు; సర్వము చిన్మాత్రమే. అఖండైక రసమైన బ్రహ్మచిన్మాత్రకన్న వేరుకాదు. శాస్త్రమందు నాయందు, నీయందు: ఈశునియందు, అఖండైకరసుడవై నీవున్నావు. అని ఏకరూపజ్ఞానముతో ఎవరు తెలిసికొనునో అతడు సకృత్జ్ఞానముతో ముక్తుడగును. సమ్యక్జ్ఞానము వచ్చుసరికి స్వయముగానే గురువగును.

# తృతీయోऽధ్యాయః

మం.శ్లో॥ కుమారః పితర మాత్మానుభవ మను బ్రూహీతి ప్రచ్ఛ సహోవాచ పరశ్శివః, పర బ్రహ్మ స్వరూపోऽహం పరమానంద మస్మ్యహమ్, కేవలం జ్ఞానరూపోऽహం కేవలం పరమోऽస్మ్యహమ్[1] కేవలగ్ం శాంతరూపోऽహం కేవలం చిన్మయోऽస్మ్యహమ్, కేవలం నిత్యరూపోऽహం కేవలగ్ం శాశ్వతోऽస్మ్యహమ్[2] కేవలగ్ం సత్వరూపోऽహ మహం త్యక్త్వాऽహ మస్మ్యహమ్, సర్వహీన స్వరూపోऽహం చిదాకాశమయోऽస్మ్యహమ్ [3]

తా:- కుమారస్వామి తండ్రియైన పరమశివుని ఆత్మానుభవమునుగురించి చెప్పుమని ప్రశ్నించెను. ఆ పరమశివుడిట్లు చెప్పెను. నేను పర బ్రహ్మస్వరూపుడను, నేను పరమానందరూపుడను; జ్ఞానరూపుడను; పరముడను. కేవలశాంతరూపుడను, చిన్మయుడను: నిత్యరూపుడను; శాశ్వతుడను, సత్వరూపుడను; నేను విడిచియున్నాను, కలిసియున్నాను. సర్వహీనస్వరూపుడను, చిదాకాశమయుడను.

మం.శ్లో॥ కేవలం తుర్యరూపోऽస్మి తుర్యాతీతోऽస్మి కేవలః, సదా చైతన్యరూపోऽస్మి చిదానందమయోऽస్మ్యహమ్ [4] కేవలాకార రూపోऽస్మి శుద్ధరూపోऽస్మ్యహగ్ం సదా,

కేవలం జ్ఞానరూపో౽స్మి కేవలం ప్రియమస్మ్యహమ్ [5] నిర్వికల్పస్వరూపో౽స్మి నిరీహో౽స్మి నిరామయః, సదానందస్వరూపో౽స్మి నిర్వికారో౽హమవ్యయః [6] సదైకరస రూపో౽స్మి సదా చిన్మాత్రవిగ్రహః, అపరిచ్ఛిన్న రూపో౽స్మి హ్యనంతానంద రూపవాన్ [7]

తా. నేను కేవలము తుర్యరూపుడను తుర్యాతీతుడను చైతన్యరూపుడను చిదానందమయుడను కేవలాకార రూపుడను శుద్ధరూపుడను జ్ఞానరూపుడను ప్రియుడను నిర్వికల్ప స్వరూపుడను నిరీహుడను (కోరికలేనివాడను) నిరామయుడను (రోగములు లేనివాడను) సదానంద స్వరూపుడను నిర్వికారుడను నేను అవ్యయుడను ఎప్పుడును ఏకరసరూపుడను చిన్మాత్రవిగ్రహుడను అంతని పరిమాణములేని రూపముకలవాడను అనంతమైన ఆనంద రూపముకలవాడును

మం.శ్లో॥ సత్పరానందరూపో౽స్మి చిత్పరానందమస్మ్యహమ్, అంతరాంతర రూపో౽హమవాఙ్మానస గోచరః [8] ఆత్మానంద స్వరూపోహగ్ం సత్యానందో౽స్మ్యహగ్ం సదా ఆత్మారామ స్వరూపో౽స్మి హ్యహ మాత్మా సదాశివః [9] ఆత్మప్రకాశరూపో౽స్మి హ్యాత్మజ్యోతీ రసో౽స్మ్యహమ్, ఆదిమధ్యాంతహీనో స్మి హ్యాకాశసదృశో౽స్మ్యహమ్ [10] నిత్యశుద్ధ చిదానందసత్తామాత్రో౽హమవ్యయః నిత్యబుద్ధవిశుద్ధైక సచ్చిదానంద మస్మ్యహమ్ [11] నిత్య శేషస్వరూపో౽స్మి సర్వాతీతో౽స్మ్యహగ్ం సదా, రూపాతీత స్వరూపో౽స్మి పరమాకాశ విగ్రహః [12] భూమానన్ద స్వరూపో౽స్మి భాషాహీనో౽స్మ్యహగ్ం సదా సర్వాధిష్ఠాన రూపో౽స్మి సర్వదా చిద్ఘనో౽స్మ్యహమ్ [13] దేహభావ విహీనో౽స్మి చింతాహీనో౽స్మి సర్వదా చిత్తవృత్తివిహీనో౽హం చిదాత్మైకరసో౽స్మ్యహమ్ [14] సర్వదృశ్యవిహీనో౽హం దృగ్రూపో౽స్మ్యహ మేవహి సర్వదా పూర్ణ రూపో౽స్మి నిత్య తృప్తో౽స్మ్యహగ్ం సదా [15] అహం బ్రహ్మైవ సర్వగ్ంస్యాదహం చైతన్య మేవ హి, అహమేవాహ మేవాస్మి భూమా కాశ స్వరూపనాన్ [16] అహమేవ మహానాత్మా హ్యహమేవ పరాత్పరః, అహమన్యవదాభామి హ్యహమేవ శరీరవత్ [17]

తా. నేను సత్పరానందరూపుడను చిత్పరానందుడను అంతరాంతర రూపుడను వాక్కునకు మనస్సునకు గోచరముకానివాడను ఆత్మానందస్వరూపుడను సత్యానందరూపుడను ఆత్మారామస్వరూపుడను ఆత్మను సదాశివుడను ఆత్మప్రకాశరూపుడను ఆత్మజ్యోతిని రసమను ఆదిమధ్యాంతరహితుడను ఆకాశసదృశుడను నిత్యశుద్ధుడను చిదానందుడను సత్తామాత్రుడను అవ్యయుడను, నిత్యబుద్ధుడను విశుద్ధుడను ఏక సచ్చిదానందుడను నిత్యశేష స్వరూపుడను సర్వాతీతుడను రూపాతీత స్వరూపుడను పరమమైన ఆకాశవిగ్రహుడను భూమానందస్వరూపుడను

భాషాహీనుడను, సర్వాధిష్ఠానరూపుడను, చిద్ఘనుడను, దేహభావవిహీనుడను, చింతాహీనుడను, చిత్తవృత్తిహీనుడను, చిదాత్మైకరసుడను, సర్వదృశ్యవిహీనుడను దృగ్రూపుడను, పూర్ణరూపుడను, సత్యతృప్తుడను. నేనే బ్రహ్మను, సర్వమును నేనే. చైతన్యమును నేనే. నేను నేనే గొప్పదైన ఆకాశస్వరూపుడను, నేనే గొప్పవాడైన ఆత్మను, పరాత్పరుడను, నేను ఎవరోవలె ప్రకాశించుచుందును. నేను శరీరమువలె భాసింతును.

మం.శ్లో॥ అహగ్ం శిష్యవదాభామి హ్యహం లోకత్రయాశ్రయః, అహం కాలత్రయాతీత అహం వేదైరుపాసితః [18] అహగ్ం శాస్త్రేణ నిర్ణీత అహం చిత్తేవ్యవస్థితః, మత్త్యక్తం నాస్తి కించిద్వా మత్త్యక్తం పృథివీచ వా [19] మయాతిరిక్తం యద్యద్వా తత్తన్నాస్తీతి నిశ్చిను, అహం బ్రహ్మాస్మి సిద్ధోఽస్మి నిత్యశుద్ధో ఽ స్మ్యహగ్ం సదా [20] నిర్గుణః కేవలాత్మాఽస్మి నిరాకారోఽస్మ్యహం సదా, కేవలం బ్రహ్మమాత్రోఽస్మి హ్యజరోఽస్మ్యమరో స్మ్యహమ్ [21]

తా:- నేను శిష్యుడువలె భాసింతును. లోకత్రయాశ్రయుడను, కాలత్రయాతీతుడను, వేదములచే ఉపాసింపబడువాడను నేనే. శాస్త్రముచే నిర్ణయింపబడువాడను, చిత్తమున ఉన్నవాడను, నేను విడిచినది (లేనిది) ఏ కొంచెమును లేదు, భూమియులేదు. నాకన్న అతిరిక్తమైనది ఏదైనా లేదని నిశ్చయింపుము. నేను బ్రహ్మను, సిద్ధుడను, నిత్యశుద్ధుడను, నిర్గుణుడను, కేవలాత్మను, నిరాకారుడను, కేవలము బ్రహ్మమాత్రుడను, అజరుడను, అమరుడను.

మం.శ్లో॥ స్వయమేవ స్వయం భామి స్వయ మేవ సదాత్మకః, స్వయమేవాత్మని స్వస్థం స్వయమేవ పరాగతిః [22] స్వయమేవ స్వయంభుంక్తే స్వయమేవ స్వయగ్ం రమే, స్వయమేవ స్వయం జ్యోతిస్స్వయమేవ స్వయమ్మహః [23] స్వస్యాత్మని స్వయగ్ంరంస్యే స్వాత్మన్యేవ విలోకయే, స్వాత్మన్యేవ సుఖాసీనః స్వాత్మమాత్రావశేషకః [24] స్వచైతన్యే స్వయగ్ం స్థాస్యే స్వాత్మ రాజ్యే సుఖే రమే, స్వాత్మసింహాసనే స్థిత్వా స్వాత్మనోఽన్య న్న చింతయే [25]

తా:- నాకు నేనే ప్రకాశింతును, నాకు నేనే సదాత్మకుడను, స్వయముగా ఆత్మయందున్నాను. నాకు పరాగతి నేనే. స్వయముగానే భుజింతును, స్వయముగానే క్రీడింతును. స్వయముగా జ్యోతిస్స్వరూపమను, స్వయముగానే మహారూపమను, నా ఆత్మయందు నేను క్రీడింతును, నా ఆత్మయందే చూచెదను. స్వాత్మయందు సుఖాసీనుడనై, స్వాత్మమాత్రాశిష్టుడనై యుందును. స్వచైతన్యమందు స్వయముగానుందును. స్వాత్మరాజ్యమందు సుఖమందు రమింతును. స్వాత్మసింహాసనమున ఉండి స్వాత్మకన్న ఇతరమైనదానిని చింతింపను.

మం.శ్లో॥ చిద్రూపమాత్రం బ్రహ్మైవ సచ్చిదానంద మద్వయమ్, ఆనందఘన ఏవాహ మహం బ్రహ్మాస్మి కేవలమ్ [26] సర్వదా సర్వశూన్యోఽహగ్ం సర్వాత్మానందవానహమ్, నిత్యా

నందస్వరూపో౽హ మాత్మాకాశో౽స్మి నిత్యదా [27] అహమేవ హృదాకాశే చిదాదిత్య స్వరూపవాన్, ఆత్మనాత్మని తృప్తో౽స్మి హ్యరూపో౽స్మ్యహ మవ్యయః [28] ఏక సంఖ్యా విహీనో౽స్మి నిత్యముక్త స్వరూపవాన్, ఆకాశాదపి సూక్ష్మో౽హమాద్యంతాభావ వానహమ్ [29] సర్వప్రకాశరూపో౽హం పరావరసుఖో౽స్మ్యహమ్, సత్తామాత్ర స్వరూపో౽హం శుద్ధ మోక్షస్వరూపవాన్ [30] సత్యానంద స్వరూపో౽హం జ్ఞానానంద ఘనో౽స్మ్యహమ్, విజ్ఞానమాత్రరూపో౽హగ్ం సచ్చిదానందలక్షణః [31] బ్రహ్మ మాత్రమిదగ్ం సర్వం బ్రహ్మణో౽న్య న్న కించన, తదేవాహగ్ం సదానందం బ్రహ్మై వాహగ్ం సనాతనమ్ [32] త్వమిత్యేత త్తదిత్యేత న్మత్తో౽న్యో నాస్తికించన, చి చ్చైతన్య స్వరూపో౽హ మహమేవ పర శ్శివః [33]

తా:- చిద్రూపమాత్రమైన బ్రహ్మను, సచ్చిదానంద స్వరూపుడను, అద్వయుడను, నేను ఆనందఘనుడను. నేను కేవలము, బ్రహ్మను. నేనెప్పుడును సర్వశూన్యుడను, సర్వాత్మను, ఆనందవంతుడను, నిత్యానంద స్వరూపుడను, ఆత్మాకాశుడను; హృదయాకాశమున చిదాదిత్య స్వరూపుడను నేనే. ఆత్మచే ఆత్మయందు తృప్తుడను, అరూపుడను, అవ్యయుడను, ఏక సంఖ్యావిహీనుడను, నిత్య ముక్తస్వరూపుడను, ఆకాశముకన్న సూక్ష్ముడను, అద్యంతములులేని వాడను, సర్వప్రకాశరూపుడను, పరాపరసుఖస్వరూపుడను, సత్తామాత్రస్వరూపుడను, శుద్ధమోక్షస్వరూపుడను, సత్యానందస్వరూపుడను, జ్ఞానానందఘనుడను, విజ్ఞానమాత్రరూపుడను. సచ్చిదానందలక్షణుడను. ఈ సర్వజగత్తును బ్రహ్మ మాత్రమే; బ్రహ్మకన్న వేరైనదేదియునులేదు, ఆదే నేను, సదానందస్వరూపుడను, సనాతనమైన బ్రహ్మను నేనే, నీవనేది అతడనేది నాకన్న వేరుగా ఏమియునులేదు. చిచ్చైతన్య స్వరూపుడను, నేనే పరమశివుడను.

మం.శ్లో॥ అతిభావ స్వరూపో౽హ మహమేవ సుఖాత్మకః, సాక్ష్యవస్తు విహీనత్వా త్సాక్షిత్వం నాస్తిమే సదా [34] కేవలం బ్రహ్మమాత్రత్వా దహ మాత్మా సనాతనః అహ మేవాది శేషో౽హ మహగ్ం శేషో౽హమేవహి [35] నామరూపవిముక్తో౽హ మహమానంద విగ్రహః, ఇంద్రియాభావరూపో౽హగ్ం సర్వభావ స్వరూపకః [36] బంధముక్తి విహీనో౽హగ్ం శాశ్వతానందవిగ్రహః [37]

తా:- నేను అతిభావస్వరూపుడను, సుఖాత్మకుడను, సాక్ష్యమైన వస్తువు వేరేలేనందున నాకు సాక్షిత్వమే లేదు. కేవలము బ్రహ్మమాత్రమేకనుక నేనే ఆ సనాతనమైన ఆత్మను, ఆదిశేషుడను నేనే. శేషుడను నేనే. నామరూపములు లేనివాడను, ఆనంద విగ్రహుడను. ఇంద్రియా భావరూపుడను, సర్వభావ స్వరూపుడను, బంధవిముక్తి హీనుడను, శాశ్వతానంద విగ్రహుడను.

మం శ్లో॥ ఆదిచైతన్య మాత్రోఽహ మఖండైక రసోఽస్మ్యహమ్, వాఙ్మనోగోచర శ్చాహగ్ం సర్వత్ర సుఖవానహమ్, సర్వత్ర పూర్ణరూపోఽహం భూమానందమయోఽస్మ్యహమ్(38) సర్వత్ర తృప్తిరూపోఽహం పరామృతరసోఽస్మ్యహమ్ ఏకమేవాద్వితీయగ్ం సద్బ్రహ్మైవాహం న సంశయః (39) సర్వశూన్యస్వరూపోఽహగ్ం సకలాగమగోచరః, ముక్తోఽహం మోక్షరూపోఽహం నిర్వాణసుఖరూపవాన్ (40)

తా - ఆది చైతన్యమాత్రుడను అఖండైకరసుడను వాక్కునకు మనస్సునకు గోచరుడను సుఖవంతుడను సర్వప్రదేశములందును పూర్ణరూపుడను భూమానందమయుడను తృప్తిరూపుడను ఉత్కృష్టమైన అమృతరసుడను ఒక్కడనే అద్వితీయుడను సత్తును బ్రహ్మనే నేను సంశయములేదు సర్వశూన్యస్వరూపుడను సకలాగమములందు గోచరుడను ముక్తుడను మోక్షరూపుడను నిర్వాణ (మోక్ష) సుఖరూపుడను.

మం శ్లో॥ సత్యవిజ్ఞాన మాత్రోఽహం సన్మాత్రానన్ద వానహమ్, తురీయాతీతరూపోఽహం నిర్వికల్ప స్వరూపవాన్ [41] సర్వదా హ్యజరూపోఽహం నీరాగోఽస్మి నిరంజనః, అహగ్ం శుద్ధోఽస్మి బుద్ధోఽస్మి నిత్యోఽస్మి విభు రస్మ్యహమ్ [42] ఓంకారార్థస్వరూపోఽస్మి నిష్కళంకమయోఽస్మ్యహమ్, చిదాకారస్వరూపోఽస్మి నాఽహమస్మి నసోఽస్మ్యహమ్ [43] నహికించిత్స్వరూపోఽస్మి నిర్వ్యాపారస్వరూపవాన్, నిరంశోఽస్మి నిరాభాసో న మనోనేంద్రి యోఽస్మ్యహమ్ [44] న బుద్ధి ర్న వికల్పోఽహం న దేహాదిత్రయోఽస్మ్యహమ్, న జాగ్రత్స్వప్న రూపోఽహం న సుషుప్తిస్వరూపవాన్ [45] న తాపత్రయ రూపోఽహం నేషణాత్రయ వానహమ్, శ్రవణం నాస్తి మే సిద్ధేర్మననం చ చిదాత్మని [46] సజాతీయం న మేకించి ద్విజాతీయం నమే క్వచిత్, స్వగతం చ నమే కించి న్న మే దేహత్రయం క్వచిత్ [47]

తా - సత్యవిజ్ఞానమాత్రుడను సన్మాత్రుడను ఆనందముకలవాడను తురీయాతీతరూపుడను నిర్వికల్ప స్వరూపుడను ఎప్పుడును అజరూపుడను రాగములేనివాడను నిరంజనుడను శుద్ధుడను బుద్ధుడను నిత్యుడను విభుడను ఓంకారమున కర్థ స్వరూపమైనవాడను నిష్కళంక మయుడను చిదాకారస్వరూపుడను నేనులేను అతడు నేనుకాదు నేనేస్వరూపమునుకాను నిర్వ్యాపారస్వరూపుడను నిరంశుడను - భాగములేనివాడను నిరాభాసుడను మనస్సునుకాను ఇంద్రియములుకాను బుద్ధినికాను వికల్పముకాను దేహాది త్రయమునుకాను జాగ్రద్రూపముకాను,

మంత్రగ్ం సదాపశ్యేత్ స్వాత్మమంత్రగ్ం సదాఽభ్యసేత్ [59] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం దృశ్య పాపం వినాశయేత్, అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయమన్య మంత్రం వినాశయేత్ [60] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం దేహదోషం వినాశయేత్, అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం జన్మ పాపం వినాశయేత్ [61] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం మృత్యుపాశం వినాశయేత్, అహం బ్రహ్మాఽస్మి మంత్రోయం ద్వైత దుఃఖం వినాశయేత్ [62]

తా. దుఃఖము అదుఃఖము అసత్తే. సర్వము అసన్మయము పూర్ణము అపూర్ణమును అసత్తే ధర్మము అధర్మమును అసత్తే లాభము, అలాభము అసత్తే జయము. అజయము అసన్మయమే సర్వశబము అసత్తె సర్వ స్పర్శము అసత్తే సర్వరూపము అసత్తు సర్వరసము అసన్మయము సర్వగంధము సర్వఅజ్ఞానము భవోద్భవ మరణము అసత్తే గుణమంతయును అసత్తే సన్మాత్రము నేను ఎల్లప్పుడును స్వాత్మమంత్రమునే చూడవలెను స్వాత్మమంత్రమునే అభ్యసించవలెను అహంబ్రహ్మాస్మి (నేనే బ్రహ్మను) అన్న మంత్రము కలిపించు పాపమును నశింపజేయును అహంబ్రహ్మాఽస్మి అను మంత్రము అన్యమంత్రముకు నాశముచేయును ఈ మంత్రము దేహదోషమును నశింపజేయును జన్మపాపమును నశింపజేయును ఈ మంత్రము మృత్యుపాశమును ద్వైత దుఃఖమును నశింపజేయును.

మం. శ్లో॥ అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం భేదబుద్ధిం వినాశయేత్, అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం చింతాదుఃఖం వినాశయేత్ [63] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం బుద్ధి వ్యాధిం వినాశయేత్, అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం చిత్తబంధం వినాశయేత్ [64] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయగ్ం సర్వవ్యాధీన్ వినాశయేత్, అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయదం సర్వశోకం వినాశయేత్ [65]

తా. అహంబ్రహ్మాఽస్మి అను మంత్రము భేదబుద్ధిని చింతాదుఃఖము నశింపజేయును ఇది బుద్ధి వ్యాధిని చిత్తబంధమును సర్వవ్యాధులను సర్వశోకములను నశింపజేయును

మం. శ్లో॥ అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం కామాదీన్నాశయేత్ క్షణాత్, అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం క్రోధవృత్తిం వినాశయేత్ [66] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం చిత్తవృత్తిం వినాశయేత్ [67] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయగ్ం సంకల్పాదీన్

వినాశయేత్ అహంబ్రహ్మాఽస్మి మంత్రోఽయం కోటిదోషం వినాశయేత్, అహంబ్రహ్మాఽస్మి మంత్రోఽయగ్ం సర్వతంత్రం వినాశయేత్ [68]

తా. అహంబ్రహ్మాఽస్మి యను మంత్రము కామాదులను క్రోధవృత్తిని చిత్తవృత్తిని సంకల్పాదులను కోటిదోషములను సర్వతంత్రములను నశింపజేయును

మం శ్లో॥ అహంబ్రహ్మాఽస్మి మంత్రోఽయ మాత్మాజ్ఞానం వినాశయేత్, అహంబ్రహ్మాఽస్మి మంత్రోఽయ మాత్మలోకజయప్రద [69] అహంబ్రహ్మాఽస్మి మంత్రోఽయమప్రతర్క్యసుఖప్రదః, అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయ మజడత్వం ప్రయచ్ఛతి [70] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయ మనాత్మాసురమర్దనః, అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయ మనాత్మాఖ్యగిరీన్‌హరేత్ [71] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయ మనాత్మాఖ్యా సురాన్ హరేత్, అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయగ్ం సర్వాగ్ం స్తాన్మోక్షయిష్యతి [72] అహం బ్రహ్మాఽస్మి మంత్రోఽయం జ్ఞానానందం ప్రయచ్ఛతి, సప్తకోటి మహామంత్రం జన్మకోటి శతప్రదమ్ [73] సర్వమంత్రాన్ సముత్సృజ్య ఏతన్మంత్రగ్ం సదాభ్యసేత్, సద్యో మోక్ష మవాప్నోతి నాస్తి సందేహమణ్వపీతి [74]

తా. అహంబ్రహ్మాఽస్మి యను మంత్రము తనకున్న అజ్ఞానము నశింపజేయును ఆత్మలోక జయము నిచ్చును ఇది ఊహింపశక్యముకాని సుఖమునిచ్చును ఇది బుద్ధికి మాంద్యము లేకపోవుటనిచ్చును ఈ మంత్రము అనాత్మజ్ఞానమను రాక్షసుని మర్దించును అనాత్మగిరులను ఎగురగొట్టును అనాత్మాసురులను హరించును ఇది ఆ అందరికి మోక్షముకల్గజేయును ఇది జ్ఞానానందమునిచ్చును ఇది సప్తకోటిమహామంత్రసమమైనది జన్మకోటి శతముల నిచ్చును అన్ని మంత్రములను వదలి యీ మంత్రమునే ఎల్లపుడు నభ్యసించవలెను వెంటనే మోక్షము పొందుననుటలో అణుమాత్రమైనను సందేహములేదు

## చతుర్థోఽధ్యాయః

మం.శ్లో॥ కుమారః పరమేశ్వరం పప్రచ్ఛ జీవన్ముక్త విదేహ ముక్తయోః స్థితి మనుబ్రూహీతి స హోవాచ పరశ్శివః, చిదాత్మాఽహం పరాత్మాఽహం నిర్గుణోఽహం పరాత్పరః, ఆత్మమాత్రేణ య స్తిష్ఠేత్స జీవన్ముక్త ఉచ్యతే (1) దేహత్రయాతిరిక్తోహగ్ం శుద్ధచైతన్య మస్మ్యహమ్, బ్రహ్మాఽహమితి యస్యాంత స్సజీవన్ముక్త ఉచ్యతే (2) ఆనందఘన రూపోఽస్మి పరానందఘనోఽస్మ్యహమ్, యస్య దేహాదికం నాస్తి యస్య బ్రహ్మేతి నిశ్చయః పరమానందపూర్ణో య స్సజీవన్ముక్త ఉచ్యతే (3)

తా- కుమారస్వామి పరమేశ్వరుని ప్రశ్నించెను జీవన్ముక్తునియొక్క విదేహముక్తునియొక్క స్థితిని చెప్పవలసినది అని పరమశివుడు చెప్పుచున్నాడు- నేను చిదాత్మను నేను పరాత్మను నిర్గుణుడను పరాత్పరుడను అని యెవడు ఆత్మమాత్ర బుద్ధిగోనుండునో వాడు జీవన్ముక్తుడనబడును నేను దేహత్రయాతిరిక్తుడను శుద్ధచైతన్యుడను నేను బ్రహ్మను అని యెవరికి నిశ్చయమున్నదో వాడు జీవన్ముక్తుడు నేనానంద ఘనరూపుడను పరానంద ఘనుడను ఎవరికి దేహాదికము (పై భ్రాంతి) లేదో బ్రహ్మమే అను నిశ్చయమున్నదో ఎవడు పరమానంద పూర్ణుడో వాడు జీవన్ముక్తుడు

మం శ్లో॥ యస్య కించి దహం నాస్తి చిన్మాత్రేణావతిష్ఠతి, చైతన్యమాత్రం యస్యాంత శ్చిన్మాత్రైకస్వరూపవాన్ [4] సర్వత్ర పూర్ణరూపాత్మా సర్వత్రాత్మానశేషకః, ఆనందరతిరవ్యక్తః పరిపూర్ణ శ్చిదాత్మకః [5] శుద్ధచైతన్యరూపాత్మా సర్వసంగ వివర్జితః, నిత్యానందః ప్రసన్నాత్మా హ్యన్యచింతా వివర్జితః [6] కించిద స్తిత్వహీనో య స్స జీవన్ముక్త ఉచ్యతే, న మే చిత్తం న మే బుద్ధి ర్నాహంకారో న చేంద్రియమ్ [7]

తా- ఎవనికి అహంకారము (నేనే చేయుచున్నానను జ్ఞానము) కించిత్తైనాలేదో చిన్మాత్రముగానుండునో ఎవని నిశ్చయము చైతన్యమాత్రమో చిన్మాత్రైకస్వరూపుడో అన్నిట పూర్ణరూపాత్ముడో అన్నిట ఆత్మావశిష్టుడో, ఆనందమందే బుద్ధిస్థితి (రతి) కలవాడో అవ్యక్తుడో పరిపూర్ణుడో చిదాత్మకుడో శుద్ధచైతన్యరూపాత్ముడో సర్వసంగ వివర్జితుడో నిత్యానందుడో ప్రసన్నాత్ముడో అన్యచింతలులేనివాడో ఎవడు కొద్దిగానైన అస్తిత్వములేనివాడో నాకు చిత్తములేదు నాకు బుద్ధిలేదు అహంకారములేదు ఇంద్రియములులేవు అను జ్ఞానముకలదో వాడు జీవన్ముక్తుడు

మం శ్లో॥ మే దేహః కదాచి ద్వా నమే ప్రాణాదయః క్వచిత్, న మే మాయా న మే కామో న మే క్రోధః పరోఽస్మ్యహమ్ [8] న మే కించి దిదం వాఽపి న మే కించిత్ క్వ చిజ్జగత్, న మే దోషో న మే లింగం నమే చక్షు ర్న మే మనః [9] నమే శ్రోత్రం న మేనాసా నమే జిహ్వా నమే కరః, నమే జాగ్ర న్న మే స్వప్నం నమే కారణమణ్వపి [10] నమే తురీయ మితి య స్స జీవ న్ముక్త ఉచ్యతే, ఇదగ్ం సర్వం నమే కించి దయగ్ం సర్వం నమే క్వచిత్ [11] నమే కాలో నమే దేశో నమే వస్తు న మే మతిః, నమే స్నానం నమే సంధ్యా నమే దైవం వ మే స్థలమ్ [12] న మే తీర్థం న మే సేవా నమే జ్ఞానం న మే

పదమ్, నమే బంధు ర్న మే జన్మ నమే వాక్యం నమే రవిః [13] నమే పుణ్యం నమే పాపం నమే కార్యం నమే శుభమ్, నమే జీవ ఇతి స్వాత్మా నమే కించి జ్జగత్త్రియమ్ [14]

తా:- నాకెప్పుడును దేహములేదు, నాకెప్పుడును ప్రాణాదులులేవు, మాయలేదు, కామములేదు, క్రోధము లేదు, నేను పరుడను, నాకేమియునులేదు, నాకి జగత్తేమీలేదు, దోషములేదు, లింగములేదు, నేత్రములేదు. మనస్సు లేదు, చెవిలేదు, ముక్కులేదు, జిహ్వలేదు, చేతులులేవు, జాగ్రదవస్థలేదు, స్వప్నములేదు, కారణమే అణుమాత్రమును లేదు, నాకు తురీయములేదు-అనుకొన్నవాడు జీవన్ముక్తుడు. ఈ సర్వము నాకేమియునులేదు. నాకు కాలములేదు, దేశము లేదు, ఏ వస్తువునులేదు, మతిలేదు, స్నానముసంధ్యలేవు, దైవము - స్థలములేదు, తీర్థములేదు, సేవలేదు, జ్ఞానము, పదములేదు, బంధువు-జన్మ, వాక్యము, రవిలేదు. పుణ్యపాపములులేవు, కార్యములేదు, శుభములేదు, జీవుడులేదు. ముల్లోకములులేవు, స్వాత్మయే నేను.

మం॥శ్లో॥ నమే మోక్షో నమే ద్వైతం నమే వేదో నమే విధిః, న మేఽంతికం నమే దూరం నమే బోధో నమే రహః [15] నమే గురు ర్న మే శిష్యో నమే హీనో నచాధికః, నమే బ్రహ్మ నమే విష్ణు ర్నమే రుద్రో నచంద్రయోః [16] నమే పృథ్వీ నమే తోయం నమే వాయుర్న మే వియత్, నమే వహ్ని ర్న మే గోత్రం నమే లక్ష్యం నమే భవః [17] నమే ధ్యాతా నమే ధ్యేయం నమే ధ్యానం నమే మనుః, నమే శీతం నమే చోష్ణం నమే తృష్ణా నమే క్షుధా [18]

తా:- మోక్షములేదు, ద్వైతములేదు. వేదములేదు, విధిలేదు, దగ్గర-దూరములేదు, బోధలేదు, రహస్యము లేదు, గురువు - శిష్యుడులేరు, హీనుడు అధికుడులేరు, బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, చంద్రుడులేరు. పృథివి, నీరు, వాయువు, ఆకాశము, అగ్ని, గోత్రము, లక్ష్యము, భవము (పుట్టుక) లేవు, ధ్యాత, ధ్యేయము, ధ్యానము మనువు (మూల మంత్రము) లేవు. శీతము-ఉష్ణము, ఆకలి దప్పికలులేవు.

మం.శ్లో॥ నమే మిత్రం నమే శత్రు ర్న మేమోహో న మే జయః, నమే పూర్వం నమే పశ్చా న్న మే చోర్ధ్వం నమే దిశః [19] నమే వక్తవ్య మల్పంవా నమే శ్రోతవ్య మణ్వపి, నమే గంతవ్య మీష ద్వా నమే ధ్యాతవ్య మణ్వపి [20] నమే భోక్తవ్యమీష ద్వా నమే స్మర్తవ్య మణ్వపి, నమే భోగో నమే రాగో నమే యోగో నమే లయః [21]

తా:- నాకు మిత్రుడు - శత్రువు, మోహము, జయము, పూర్వము (తూర్పు) పడమర, ఊర్ధ్వభాగము, దిక్కులులేవు, కొద్దిగానైనా వక్తవ్యములేదు, శ్రోతవ్యమునులేదు, గంతవ్యములేదు, ధ్యాతవ్యమునులేదు, భోక్తవ్యము లేదు, స్మర్తవ్యములేదు, భోగము, రోగము, యోగము, లయము ఏమియునులేవు.

మం.శ్లో॥ నమే మౌర్ఖ్యం నమే శాంతం నమే బంధం నమే ప్రియమ్, నమేమోదః ప్రమోదోవా నమే స్థూలం నమే కృశమ్ [22] నమే దీర్ఘం నమే హ్రస్వం నమే వృద్ధిర్న మే క్షయః, అధ్యారోపోపవాదోవా నమే చైకం నమే బహు [23] నమే ఆంధ్యం నమే మాంద్యం నమే పట్విదమప్యపి, నమే మాగ్ంసం నమే రక్తం నమే మేదో నమే హ్యసృక్ [24] నమే మజ్జా నమేఽస్త్యస్థి నమే త్వగ్ధాతుసప్తకమ్, నమే శుక్లం నమే రక్తం నమే నీలం నమే పృథక్ [25] నమే తాపో నమే లాభో నముఖ్యం గౌణం నమే క్వచిత్, నమే భ్రాంతిర్న మే స్థైర్యం నమే గుహ్యం నమే కులమ్ [26] నమేత్యాజ్యం నమే గ్రాహ్యం నమే హాస్యం నమే నయః, నమే వ్రతం నమే గ్లాని ర్న మేశోచ్యం నమే సుఖమ్ [27] నమే జ్ఞాతా నమే జ్ఞానం నమే జ్ఞేయం నమే స్వయమ్, నమే తుభ్యం నమే మహ్యం నమే త్వంచ నమే త్వహమ్ [28] నమే జరా నమే బాల్యం నమే యౌవన మప్యపి, అహం బ్రహ్మ స్మ్యహం బ్రహ్మ స్మ్యహం బ్రహ్మేతి నిశ్చయః [29]

తా:- నాకు మూర్ఖతలేదు. శాంతము, బంధము, ప్రియము, మోదము, ప్రమోదము, స్థూలము, కృశము, లేవు. దీర్ఘము, హ్రస్వము, వృద్ధి-క్షయము, అధ్యారోపము, అపవాదము, ఏకము, బహు-ఏమియునులేవు. గ్రుడ్డితనము, మాంద్యము, సామర్థ్యము, మాంసము, మేదస్సు, రక్తము, మజ్జ, ఎముకలు, త్వగాదిధాతుసప్తకము, శుక్లము, ఎరుపు, పీలము, తాపము, లాభము, ముఖ్యము, అముఖ్యము, భ్రాంతి, స్థైర్యము, గుహ్యము, కులము, త్యాజ్యము, గ్రాహ్యము, హాస్యము, నయము, వ్రతము, గ్లాని, శోచ్యము, సుఖము, జ్ఞాత, జ్ఞానము, జ్ఞేయము, తాను, నీకు, నాకు, నీవు - నేను, ముసలితనము, బాల్యము, యౌవనము-ఏమియునులేవు. నేనే బ్రహ్మను. నేనే బ్రహ్మను అని నాకు నిశ్చయము.

మం.శ్లో॥ చిదహం చిదహం చేతి స జీవన్ముక్త ఉచ్యతే, బ్రహ్మైవాహం చిదేవాహం పరోవాహం నసంశయః [30] స్వయమేవ స్వయం హంసః స్వయ మేవ స్వయం స్థితః, స్వయ మేవ స్వయం పశ్యే త్స్వాత్మ రాజ్యే సుఖే వసేత్ [31] స్వాత్మానందగ్ం స్వయం భుంక్తే స జీవన్ముక్త ఉచ్యతే, స్వయ మేవైక వీరోఽగ్రే స్వయ మేవ ప్రభుః స్మృతః స్వస్వరూపే స్వయం స్వప్స్యేత్ స జీవన్ముక్త ఉచ్యతే [32]

తా:- చిత్తును (చిదాత్మకుడు) నేనే, బ్రహ్మను, చిత్తును, పరుడను, సంశయములేదు అనుజ్ఞానముకలవాడు జీవన్ముక్తుడు. స్వయముగా తానే హంసుడు, స్వయముగా ఉన్నవాడు, తననుతానే చూచుకోవలెను. స్వాత్మరాజ్యమున సుఖముగానుండవలెను. స్వయముగా స్వాత్మానందముననుభవించువాడు జీవన్ముక్తుడు. స్వయముగా ఏకవీరుడు, తానే ప్రభువు, తన స్వరూపమున తానే నిద్రించవలెను. వాడు జీవన్ముక్తుడు.

మం శ్లో॥ బ్రహ్మభూతః ప్రశాంతాత్మా బ్రహ్మానందమయ స్సుఖీ, స్వచ్ఛరూపో మహా మౌనీ వై దేహీ ముక్త ఏవ సః [33] సర్వాత్మా సమరూపాత్మా శుద్ధాత్మా త్వహ ముత్థితః ఏక వర్జిత ఏకాత్మా సర్వాత్మా స్వాత్మమాత్రకః [34] అజాత్మా చామృతాత్మాహగ్ం స్వయ మాత్మాహ మవ్యయః లక్ష్యాత్మా లలితాత్మాహం తూష్ణీ మాత్మస్వభావవాన్ [35]

తా. బ్రహ్మభూతుడు (బ్రహ్మమేయైనవాడు) ప్రశాంతాత్ముడు బ్రహ్మానందమయుడ సుఖవంతుడు స్వచ్ఛరూపుడు మహామౌని యైన దేహముక్తుడే అగును సర్వాత్ముడు సమరూపాత్ముడు శుద్ధాత్ముడు అహంలేని వాడు ఏకవర్జితుడు ఏకాత్ముడు సర్వాత్ముడు స్వాత్మమాత్రుడు నేను అజత్ముడను (పుట్టుకలేని ఆత్మకలవాడను) అమృతాత్ముడను (మరణములేని ఆత్మకలవాడను స్వయముగా ఆత్మను అవ్యయుడను లక్ష్యాత్ముడను లలితాత్ముడను ఆత్మ స్వభావము ఉదాసీనముగా కలవాడను

మం శ్లో॥ ఆనందాత్మా ప్రియో హ్యాత్మా మోక్షాత్మా బంధవర్జితః, బ్రహ్మైవాహం చిదేవాహ మేవం వాపి నచింత్యతే [36] చిన్మాత్రేణైవ య స్తిష్ఠే ద్వైదేహీ ముక్త ఏవసః [37] నిశ్చయంచ పరిత్యజ్య అహం బ్రహ్మేతి నిశ్చయమ్, ఆనందభరిత స్స్వాంతో వై దేహీ ముక్త ఏవసః [38] సర్వ మస్తీతి నాస్తీతి నిశ్చయం త్యజ్య తిష్ఠతి అహం బ్రహ్మాస్మి నాస్మీతి సచ్చిదానంద మాత్రకః [39] కించి త్క్వచిత్కదాచిచ్చ ఆత్మానం నస్పృశ త్యసౌ, తూష్ణీ మేవగ్ం స్థి తస్తూష్ణీం తూష్ణీం సత్యం నకించన [40] పరమాత్మా గుణాతీత స్సర్వాత్మా భూత భావనః, కాలభేదం వస్తుభేదం దేశ భేదగ్ం స్వ భేదకమ్ [41] కించిద్భేదం నతస్యాస్తి కించి ద్వాపి న విద్యతే అహంత్వం తదిదం సోయం కాలాత్మా కాలహీనకః [42]

తా. ఆనందాత్ముడను ప్రియుడను ఆత్మను మోక్షాత్ముడను బంధవర్జితుడను నేను బ్రహ్మనే చిత్తును నేనే అని ఈ రీతిగా కూడ చింతింపరాదు చిన్మాత్రుడుగా ఎవడుండునో ఆ దేహాభిమానములేనివాడు ముక్తుడు నిశ్చయమునువదలి అహం బ్రహ్మ నేనే బ్రహ్మనను నిశ్చయముకల్గి ఆనందభరితస్వాంతుడైన వై దేహీ ముక్తుడు సర్వము ఉన్నది-లేదు అని నిశ్చయమును వదలియుండును నేనే బ్రహ్మను బ్రహ్మనుకాను అను నిశ్చయమునుకూడ వదలి సచ్చిదానందమాత్రుడై యుండను ఎప్పుడైనా ఎక్కడైనా కొద్దిగానైనా ఆత్మ నితడు స్పృశించడు ఉదాసీనముగానే ఉండును ఏమియులేకయుండును పరమాత్మ గుణాతీతుడు సర్వాత్మ భూతభావనుడలవాడు కాల భేదము వస్తు భేదము దేశభేదము స్వభేదమును ఏకించిద్భేదమును అతనికిలేదు నేను - నీవు అన్నదిలేదు అతడు కాలాత్మ కాలహీనుడును

మం శ్లో శూన్యాత్మా సూక్ష్మరూపాత్మా విశ్వాత్మా విశ్వహీనకః దేవాత్మా దేవహీనాత్మా మే యాత్మా మేయవర్జితః [43] సర్వత్ర జడహీనాత్మా సర్వేషామంతరాత్మకః, సర్వసంకల్ప

హీనాత్మా చిన్మాత్రోస్మీతి సర్వదా (44) కేవలః పరమాత్మాహం కేవలో జ్ఞానవిగ్రహః, సత్తామాత్రస్వరూపాత్మా నాన్యత్కించిజ్జగద్భయమ్ (45) జీవేశ్వరేతి వాక్యేతి వేద శాస్త్రాద్యహంత్వితి, ఇదంచైతన్య మేవేతి అహం చైతన్య మిత్యపి (46)

తా:- శూన్యాత్మ సూక్ష్మరూపాత్మ, విశ్వాత్మ, విశ్వహీనుడు. దేవాత్మ, దేవహీనాత్మ, మేయమైన ఆత్మ కలవాడు, మేయములేనివాడు, జడహీనమైన ఆత్మకలవాడు, అందరికి అంతరాత్మ, సర్వసంకల్పములులేనివాడు, ఎప్పుడు చిన్మాత్రుడను, నేను కేవలము పరమాత్మను. జ్ఞానవిగ్రహుడను సత్తామాత్ర స్వరూపాత్మను, నాకేజగత్తు వలన భయమునులేదు. జీవుడని, ఈశ్వరుడని, వారెక్కడని, వేదశాస్త్రాదులలో విమర్శయున్నది. అది నేనే, ఈ చైతన్యము నేనే, నేనే చైతన్యము అని.

మం.శ్లో॥ ఇతి నిశ్చయశూన్యో యో వై దేహీ ముక్త ఏవసః, చైతన్యమాత్ర సంసిద్ధః స్వాత్మారామ స్సుఖాసనః (47) అపరిచ్ఛిన్న రూపాత్మా అణుస్థూలాదివర్జితః, తుర్యతుర్యః పరానందో వై దేహీ ముక్త ఏవ సః (48) నామరూపవిహీనాత్మా పరసంవిత్సుఖాత్మకః, తురీయాతీత రూపాత్మా శుభాశుభవివర్జితః (49) యోగాత్మా యోగయుక్తాత్మా బంధముక్తి వివర్జితః, గుణాగుణ విహీనాత్మా దేశకాలాది వర్జితః (50)

తా:- అనునిశ్చయములేని దేహి ముక్తుడే. చైతన్యమాత్రము సిద్ధించినవాడు, స్వాత్మారాముడు, సుఖాసనుడు. అపరిచ్ఛిన్న రూపాత్మ, అణు-స్థూలములేనివాడు, తుర్యతుర్యుడు. పరానందుడునగు దేహిముక్తుడు. నామరూపములులేని ఆత్మకలవాడు, ఉత్కృష్టమైన సంవిత్, సుఖస్వరూపమైనవాడు, తురీయాతీతరూపాత్ముడు, శుభాశుభవర్జితుడు, యోగాత్ముడు, యోగయుక్తాత్ముడు బంధముక్తిహీనుడు, గుణాగుణములులేనివాడు, దేశకాలములులేనివాడు.

మం.శ్లో॥ సాక్ష్యసాక్షిత్వహీనాత్మా కించిత్కించి న్నకించన, యస్యప్రపంచ మానం న బ్రహ్మాకార మపీహ న (51) స్వస్వరూపే స్వయంజ్యోతిః స్వస్వరూపే స్వయం రతిః వాచామగోచరానందో వాఙ్మనోఽగోచరః స్వయమ్ (52) అతీతాతీతభావో యో వై దేహీ ముక్త ఏవ సః, చిత్తవృత్తే రతీతో యశ్చిత్తవృత్త్యవభాసకః (53) సర్వవృత్తి విహీనాత్మా వైదేహీ ముక్త ఏవసః, తస్మిన్కాలే విదేహీతి దేహస్మరణ వర్జితః (54) ఈషన్మాత్రగ్ం స్మృతం చేఽద్యస్తదా సర్వ సమన్వితః, పరై రదృష్ట బాహ్యాత్మా పరమానంద చిద్ఘనః (55) పరై రదృష్ట బాహ్యాత్మా సర్వవేదాంతగోచరః, బ్రహ్మామృత రసాస్వాదో బ్రహ్మామృత

రసాయనః (56) బ్రహ్మామృతరసాసక్తో బ్రహ్మామృతరసః స్వయమ్, బ్రహ్మామృతరసే మగ్నో బ్రహ్మానందశివార్చనః (57) బ్రహ్మామృతరసే తృప్తో బ్రహ్మానందానుభావకః, బ్రహ్మానంద శివానందో బ్రహ్మానందరసప్రభః (58) బ్రహ్మానంద పరంజ్యోతిః బ్రహ్మానంద నిరంతరః, బ్రహ్మానందరసా న్నాదో బ్రహ్మానంద కుటుంబకః (59)

తా:- సాక్షిత్వాసాక్షిత్వములులేనివాడు, ఏమియులేనివాడు. ఎవనికి ప్రపంచమానములేదో, బ్రహ్మాకారమునులేదో తన స్వరూపమందు స్వయంజ్యోతియై, తన రూపమందు ఇష్టముకల్గి రమించువాడై, వాక్కులకందని ఆనందముకల్గినవాడై, స్వయముగా వాఙ్మనస్సుల కగోచరుడై అతీతాతీతభావుడునైన వైదేహి (విదేహముకలవాడు-దేహాభిమానములేనివాడు) ముక్తుడు. ఎవడు చిత్తవృత్తికతీతుడో, చిత్తవృత్త్యవభాసుడో, సర్వ వృత్తులులేని ఆత్మ కలవాడునైన దేహి ముక్తుడు. ఆ కాలమందు విదేహి అని దేహస్మరణలేనివాడు, కొంచెము స్మరించినచో సర్వము గుర్తుకుతెచ్చుకొనువాడు, పరులచే చూడరాని బాహ్యాత్మకలవాడు, పరమానంద చిద్ఘనుడు, పరులచే అదృష్టమైన బాహ్యాత్మకలవాడు, సర్వవేదాంతగోచరుడు. బ్రహ్మామృత రసాస్వాదముకలవాడు. బ్రహ్మామృతమే రసాయనముగా కలవాడు, బ్రహ్మామృతరసాసక్తుడు స్వయముగా బ్రహ్మామృతరసుడు, బ్రహ్మామృతరసమున మునిగినవాడు. బ్రహ్మానంద శివార్చనుడు. బ్రహ్మామృతరసమున తృప్తుడు, బ్రహ్మానందముననుభవించినవాడు, బ్రహ్మానందశివానందుడు, బ్రహ్మానంద రసప్రభుడు. బ్రహ్మానంద పరంజ్యోతి, బ్రహ్మానందము నిరంతరముగా కలవాడు, బ్రహ్మానందరసమును అన్నము భుజించువాడు బ్రహ్మానందకుటుంబకుడు.

మం. శ్లో॥ బ్రహ్మానంద రథారూడో బ్రహ్మానందైక చిద్ఘనః, బ్రహ్మానందరసోద్వాహో బ్రహ్మానంద రసంభరః (60) బ్రహ్మానందజనైర్యుక్తో బ్రహ్మానందాత్మని స్థితః, ఆత్మ రూప మిదగ్ం సర్వ మాత్మనోఽన్యన్న కించన (61) సర్వమాత్మాహ మాత్మాస్మి పరమాత్మా పరాత్మకః, నిత్యానందస్వరూపాత్మా వైదేహీముక్త ఏవ సః (62) పూర్ణరూపో మహానాత్మా ప్రీతాత్మా శాశ్వతాత్మకః, సర్వాంతర్యామిరూపాత్మా నిర్మలాత్మా నిరాత్మకః (63).

తా:- బ్రహ్మానందరథారూఢుడు; బ్రహ్మానందైకచిద్ఘనుడు, బ్రహ్మానందరసమే ఉద్వాహము (పెళ్ళి)గా కలవాడు, బ్రహ్మానందరసంభరుడు, బ్రహ్మానందముకల జనులతోకూడినవాడు. బ్రహ్మానందముకల ఆత్మయందున్నవాడు, ఈ సర్వమును ఆత్మయొక్క రూపమే. ఆత్మకన్న వేరైనదేదియునులేదు. నేను సర్వాత్మను. ఆత్మను, పరమాత్మను, పరాత్మకుడను, నిత్యానందస్వరూపమైన ఆత్మ కలవాడను అనుకొను వైదేహిముక్తుడు, పూర్ణరూపుడు, మహాత్ముడు, ప్రీతాత్ముడు, శాశ్వతాత్ముడు, సర్వాంతర్యామిరూపమైన ఆత్మకలవాడు, నిర్మలాత్ముడు, నిరాత్మకుడు.

మం. శ్లో॥ నిర్వికారస్వరూపాత్మా శుద్ధాత్మా శాంత రూపకః, శాంతాశాంతస్వరూపాత్మా నైకాత్మ

త్వవివర్జితః (64) జీవాత్మపరమాత్మేతి చింతాసర్వస్వవర్జితః, ముక్తాముక్త స్వరూపాత్మా ముక్తాముక్త వివర్జితః (65) బంధమోక్ష స్వరూపాత్మా బంధమోక్షవివర్జితః, ద్వైతాద్వైత స్వరూపాత్మా ద్వైతాద్వైత వివర్జితః (66) సర్వాసర్వ స్వరూపాత్మా సర్వాసర్వ వివర్జితః, మోద ప్రమోదరూపాత్మా మోదాది వినివర్జితః (67)

తా:- నిర్వికార స్వరూపాత్ముడు, శుద్ధాత్ముడు, శాంతరూపుడు, శాంతశాంతస్వరూపాత్ముడు అనేకాత్మత్వములేనివాడు, జీవాత్మ - పరమాత్మయను చింతలేనివాడు, ముక్తస్వరూపాత్ముడు, అముక్త స్వరూపాత్ముడు, ముక్తాముక్తవర్జితుడు, బంధస్వరూపాత్ముడు, మోక్షస్వరూపాత్ముడు, బంధమోక్షవర్జితుడు, ద్వైతస్వరూపుడు, అద్వైత స్వరూపుడు, ద్వైతా ద్వైతవర్జితుడు, సర్వాసర్వస్వరూపాత్ముడు, సర్వాసర్వవర్జితుడు. మోదరూపుడు, ప్రమోదరూపాత్ముడు, మోదాదులులేనివాడు.

మం.శ్లో॥ సర్వసంకల్పహీనాత్మా వై దేహీముక్త ఏవ సః, నిష్కళాత్మా నిర్మలాత్మా బుద్ధాత్మా పురుషాత్మకః (68) ఆనందాది విహీనాత్మా అమృతాత్మా ఽమృతాత్మకః, కాలత్రయ స్వరూపాత్మా కాలత్రయ వివర్జితః (69) అఖిలాత్మా హ్యమేయాత్మా మానాత్మా మాన వర్జితః, నిత్యప్రత్యక్షరూపాత్మా నిత్యప్రత్యక్ష వర్జితః (70) అన్యహీన స్వభావాత్మా అన్య హీనస్వయం ప్రభః, విద్యావిద్యాది మేయాత్మా విద్యావిద్యాది వర్జితః (71) నిత్యానిత్య విహీనాత్మా ఇహాముత్ర వివర్జితః, శమాదిషట్కశూన్యాత్మా ముముక్షుత్వాది వర్జితః (72) స్థూల దేహవిహీనాత్మా సూక్ష్మదేహవివర్జితః, కారణాది విహీనాత్మా తురీయాది వివర్జితః (73) అన్నకోశ విహీనాత్మా ప్రాణకోశవివర్జితః, మనఃకోశ విహీనాత్మా విజ్ఞానాది వివర్జితః [74] ఆనందకోశహీనాత్మా పంచకోశ వివర్జితః, నిర్వికల్పస్వరూపాత్మా సవికల్పవివర్జితః (75) దృశ్యానువిద్ధహీనాత్మా శబ్దవిద్ధవివర్జితః, సదా సమాధిశూన్యాత్మా ఆది మధ్యాంతవర్జితః (76) ప్రజ్ఞానవాక్యహీనాత్మా అహం బ్రహ్మాస్మి వర్జితః, తత్త్వమస్యాదిహీనాత్మా అయ మాత్మే త్య భావకః (77)

తా:- సర్వసంకల్పములులేని ఆత్మకలవాడునైన వై దేహి ముక్తుడు. నిష్కళాత్మ, నిర్మలాత్మ, బుద్ధాత్మ, పురుషాత్మ, ఆనందాదివిహీనాత్మ. అమృతాత్మ, అమృతాత్మకుడు, కాలత్రయస్వరూపాత్మ, కాలత్రయవర్జితుడు, అఖిలాత్మ, అమేయాత్మ, మానాత్మ, మానవర్జితుడు, నిత్యప్రత్యక్షరూపాత్మ, నిత్యప్రత్యక్షవర్జితుడు; అన్యహీన స్వభావాత్మ, అన్యహీనస్వయంప్రభుడు, విద్యామేయాత్మ, అవిద్యామేయాత్మ, విద్యావిద్యాదివర్జితుడు, నిత్యానిత్య విహీనాత్ముడు, ఇహాముత్రవివర్జితుడు, శమాదిషట్కశూన్యాత్ముడు, ముముక్షుత్వాదివర్జితుడు, స్థూలదేహములేని - ఆత్మ

కలవాడు సూక్ష్మదేహవర్జితుడు కారణాదివిహీనాత్ముడు తురీయాదివర్జితుడు అన్నకోశవిహీనాత్ముడు ప్రాణకోశ వర్జితుడు మనకోశవిహీనాత్ముడు విజ్ఞానాదివర్జితుడు ఆనందకోశహీనాత్ముడు పంచకోశవర్జితుడు (అన్నమయ ప్రాణ మయ మనోమయ విజ్ఞానమయ ఆనందమయకోశములు 5) నిర్వికల్ప స్వరూపాత్ముడు సవికల్పవివర్జితుడు దృశ్యానువిద్ధహీనుడు శబ్దవిద్ధావర్జితుడు సమాధిశూన్యాత్ముడు ఆదిమధ్యాంతవర్జితుడు ప్రజ్ఞానవాక్యహీనాత్ముడు అహం బ్రహ్మాస్మి వర్జితుడు తత్త్వమస్యాదిహీనాత్ముడు అయమాత్మేతి జ్ఞానశూన్యుడు

మం శ్లో ఓంకారవాచ్యహీనాత్మా సర్వవాచ్యవివర్జితః, అవస్థాత్రయహీనాత్మా అక్షరాత్మా చిదాత్మకః (78) ఆత్మజ్ఞేయాది హీనాత్మా యత్కించి దిద మాత్మకః భానాభాన విహీనాత్మా వైదేహీ ముక్త ఏవ సః (79) ఆత్మానమేవ వీక్షస్వ ఆత్మానం బోధయ స్వకమ్, స్వమాత్మానం స్వయం భుంక్ష్వ స్వస్థో భవ షడానన (80) స్వ ఆత్మని స్వయం తృప్తః స్వమాత్మానగ్ం స్వయం చర ఆత్మానమేవ మోదస్వ వైదేహీ ముక్తికో భవేత్యుపనిషత్ (81)

తా - ఓంకార వాచ్యహీనాత్ముడు సర్వవాచ్యవర్జితుడు అవస్థాత్రయహీనాత్ముడు యత్కించిత్స్వరూపుడు భానాభానవిహీనాత్ముడు అగు వైదేహీ ముక్తుడు ఓ కుమారా నిన్ను (నీ ఆత్మను) నీవుచూచుకొమ్ము నీయాత్మను ప్రబోధింపుము నీయాత్మను నీవు అనుభవింపుము (షడుడు) స్వస్థుడవగుము నీ యాత్మయందు నీవు స్వయముగా తృప్తుడవై నీయాత్మను నీవు అనుభవింపుము నిన్ను నీవు సంతోషపెట్టుము వైదేహివై ముక్తుడవగుము అని ఉపనిషత్తు నిర్వచనము (భానాభాన విహీనాత్ముడు=జ్ఞానా జ్ఞానములు లేనివాడు)

## పంచమోఽధ్యాయః

మం. శ్లో॥ నిదాఘోనామ వై మునిః పప్రచ్ఛ ఋభుం భగవంత మాత్మానాత్మ వివేకమను బ్రూహీతి సహోవాచ హ ఋభుః - సర్వవాచోఽవధిః బ్రహ్మ సర్వచింతావధిర్గురుః సర్వకారణ కార్యాత్మా కార్యకారణవర్జితః (1) సర్వసంకల్పరహిత స్సర్వనాదమయ శ్శివః, సర్వవర్జిత చిన్మాత్ర స్సర్వానందమయః పరః (2) సర్వతేజః ప్రకాశాత్మా నాదానంద మయాత్మకః సర్వానుభవ నిర్ముక్త స్సర్వధ్యాన వివర్జిత (3)

తా . నిదాఘుడను ముని ఋభువను మహర్షిని ప్రశ్నించెను - ఆత్మానాత్మ వివేకమును గురించి తెలుప వలసినదని ఋభుమహర్షి చెప్పినారు-బ్రహ్మ సర్వవాక్కులకు అవధియైనవాడు గురువు సర్వ చింతలకు అవధియైన వాడు సర్వకారణములకు కార్యాత్మయైనవాడు కార్యకారణవర్జితుడును సర్వసంకల్పరహితుడు సర్వనాదమయుడు శివుడు (మంగళ ప్రదుడు) సర్వవర్జితుడు చిన్మాత్రుడు సర్వానందమయుడు పరుడు సర్వతేజః ప్రకాశాత్ముడు, నాదానందమయుడు సర్వానుభవ నిర్ముక్తుడు సర్వధ్యానవర్జితుడు

మం.శ్లో॥సర్వనాదకలాతీత ఏష ఆత్మాఽహ మవ్యయః, ఆత్మానాత్మ వివేకాది భేదాభేద వివర్జితః [4] శాంతాశాంత విహీనాత్మా నాదాంతజ్యోతిరూపకః [5] మహావాక్యార్థతో బ్రహ్మాఽస్మీత్యతి దూరతః, తచ్ఛబ్దవర్జ స్త్వం శబ్దహీనో వాక్యార్థ వర్జితః, క్షరాక్షర విహీనో యో నాదాంతజ్యోతి రేవ సః [6] అఖండైకరసోవాహ మానందోఽస్మీతివర్జితః, సర్వాతీత స్వభావాత్మా నాదాంతజ్యోతి రేవ సః [7] ఆత్మేతి శబ్దహీనోఽయం ఆత్మశబ్దార్థవర్జితః, సచ్చిదానందహీనో య ఏషై వాత్మాసనాతనః [8] సనిర్దేష్టుమశక్యో యో వేదవాక్యై రగమ్యగః, యస్య కంచిద్బహిర్నాస్తి కించి దంతః కియ న్నచ [9] యస్యలింగం ప్రపంచం వా బ్రహ్మై వాత్మా నసంశయః, నాస్తి యస్య శరీరంవా జీవోవా భూతభౌతికః [10] నామరూపాదికం నాస్తి భోజ్యంవా భోగభుక్చవా, సద్వాసద్వా స్థితి ర్వాపియస్య నాస్తి క్షరాక్షరమ్ [11]

తా:- ఈ ఆత్మ అహం అని చెప్పబడువాడు నాదకలాతీతుడు, అవ్యయుడు, ఆత్మానాత్మ వివేకాది భేదాభేద వర్జితుడు, శాంతాశాంతవిహీనాత్ముడు, నాదాంతజ్యోతీరూపుడు, మహావాక్యార్థమునకు బ్రహ్మాస్మి అనుదానికి అతి దూరమున నున్నవాడు, తచ్ఛబ్దవర్జుడు, త్వంశబ్దహీనుడు, వాక్యార్థవర్జితుడు, క్షరముకానివాడు, అక్షరముకానివాడు, నాదాంత జ్యోతిస్సు, అఖండైకరసుడనే నేను అని, ఆనందమే నేను అనునదిలేనివాడు, సర్వాతీత స్వభావాత్ముడు, నాదాంత జ్యోతిస్సు ఆత్మయను శబ్దములేనివాడు, ఆత్మశబ్దార్థవర్జితుడు, సనాతనుడైన యీ ఆత్మ సచ్చిదానందహీనుడు, నిర్దేశింపశక్యము కానివాడు. వేదవాక్యములకగమ్యుడు, అంతరము, బాహ్యము లేనివాడు. ఎవనికి లింగములేదో, ప్రపంచములేదో, అతడు బ్రహ్మ, ఆత్మయే సంశయములేదు. శరీరములేదు, జీవుడులేదు, భూతభౌతికములేదు. నామరూపాదికములేదు. భోజ్యములేదు, భోగభుక్కులేదు, సత్తులేదు, అసత్తులేదుదు. స్థితిలేదు, క్షరములేదు. అక్షరములేదు.

మం.శ్లో॥గుణంవా విగుణంవాపి సమ ఆత్మా నసంశయః, యస్యవాచ్యం వాచకం వా శ్రవణం మననంచ వా [12] గురుశిష్యాదిభేదంవా దేవలోకా స్సురా సురాః, యత్ర ధర్మ మధర్మంవా శుద్ధంవా శుద్ధ మణ్వపి [13] యత్రకాల మకాలం వా నిశ్చయ స్సంశయో నహి, యత్ర మంత్ర మమన్త్రంవా విద్యావిద్యే నవిద్యతే[14] ద్రష్టృ దర్శన దృశ్యంవా ఈషన్మాత్రం కలాత్మకమ్, అనాత్మేతి ప్రసంగో వా హ్యనాత్మేతి మనోఽపివా [15]

తా:- గుణములేదు విగుణములేదు, సముడు, ఆత్మయే, నిస్సంశయము. ఎవనికి వాచ్యము, వాచకము లేవో, వినుట, మననములేవో, గురుశిష్యాదిభేదములేదో, దేవలోకము, సురులు, అసురులులేరో, ఎక్కడ ధర్మముకాని అధర్మముకాని, శుద్ధముకాని, అణుమాత్రమైన అశుద్ధముకాని లేదో, ఎక్కడ కాలము, అకాలము నిశ్చయము

సంశయము లేవో, ఎక్కడ మంత్రము, అమంత్రము, విద్య - అవిద్య లేవో, ద్రష్ట, దర్శనము, దృశ్యము ఈషన్మాత్రమైనా లేవో, అనాత్మయను ప్రసంగమున్కాని, అనాత్మయను మనస్సుకాని లేవో.

మం.శ్లో॥ అనాత్మేతి జగద్వాపి నాస్తి నాస్తీతి నిశ్చిను, సర్వసంకల్ప శూన్యత్వా త్సర్వ కార్యవివర్జనాత్ [16] కేవలం బ్రహ్మమాత్రత్వా న్నాస్త్యనాత్మేతి నిశ్చిను, దేహత్రయ విహీనత్వా త్కాలత్రయ వివర్జనాత్ [17] జీవత్రయగుణాభావా త్తాపత్రయ వివర్జనాత్, లోకత్రయ విహీనత్వా త్సర్వమాత్మేతి శాసనాత్ [18] చిత్తాభావా చ్చింతనీయం దేహాభావాజ్జరానచ, పాదాభావాద్గతిర్నాస్తి హస్తాభావా త్క్రియానచ [19]

తా:- అనాత్మయను జగత్తుకాని లేదు, లేదని నిశ్చయించుకొనుము. సర్వసంకల్పములులేవు కనుకను, సర్వకార్యములులేవు కనుకను. కేవలము బ్రహ్మమాత్రమే కనుకను, దేహత్రయములేదు కనుక, కాలత్రయములేదు కనుక అనాత్మ కాదని నిశ్చయింపుము. జీవత్రియగుణములులేవు కనుకను, తాపత్రయములేదు కనుకను, లోకత్రయములేదు కనుకను సర్వము ఆత్మయే అని శాసించుటవలనను, చిత్తములేదు కనుక చింతింపదగినదిలేదు. దేహములేనందున ముసలితనములేదు, పాదములు లేవు కనుక గమనములేదు. చేతులులేవు కనుక క్రియలేదు.

మం.శ్లో॥ మృత్యుర్నాస్తిజనాభావా ద్బుద్ధ్య భావాత్సుఖాదికమ్, ధర్మోనాస్తి శుచిర్నాస్తి సత్యం నాస్తి భయం నచ [20] అక్షరోచ్చారణం నాస్తి గురుశిష్యాది నాస్త్యపి, ఏకాభావే ద్వితీయన్న నద్వితీయే నచైకతా [21] సత్యత్వ మస్తిచే త్కించి దసత్యం నచ సంభవేత్, అసత్యత్వం యదిభవే త్సత్యత్వం నఘటిష్యతి [22] శుభం యద్యశుభం విద్ధి హ్యశుభాచ్ఛుభ మిష్యతే, భయం యద్యభయం విద్ధి నభయా ద్భయమాపతేత్ [23] బంధత్వ మపిచే న్మోక్షో బంధాభావేన మోక్షతా, మరణం యది చే జ్జన్మ జన్మాభావే మృతిర్నచ [24] త్వమి త్యపి భవే చ్చాహం త్వం నోచే దహమేవ న, ఇదం యతి తదేవాస్తి తదభావా దిదం నచ [25] అస్తీతి చేన్నాస్తి తదానాస్తిచేదస్తి కించన, కార్యం చేత్కారణం కించి త్కార్యాభావే న కారణమ్ (26) ద్వైతం యది త దాద్వైతం ద్వైతాభావే ద్వయం నచ, దృశ్యం యది దృగవ్యస్తి దృశ్యాభావే దృగేవ న [27]

తా:- పుట్టుకలేనందున మరణములేదు, బుద్ధిలేదు కనుక సుఖాదులులేవు, ధర్మము, శుచి, సత్యము, భయము- ఏమియులేవు. అక్షరోచ్చారణములేదు. గురువులేడు, శిష్యుడులేడు. ఏకములేకపోతే ద్వితీయములేదు. ద్వితీయములేదు కనుక ఏకత్వములేదు, సత్యత్వముండెనా అసత్యత్వముండదు. అసత్యత్వమున్నచో సత్యత్వముండదు. శుభమున్న

అశుభముండును, అశుభమున్న శుభముండును. భయమున్న అభయముండును, అభయమున్న భయముండును. బంధత్వమున్న మోక్షముండును, బంధములేదు కనుక మోక్షములేదు. మరణమున్నచో జన్మ ఉండియుండవలెను. జన్మయేలేమి కనుక మరణమునులేదు. నీవున్నచో నేనుండును. నీవు లేనందువ నేనులేదు. ఇది ఉన్నచో అది ఉండును అది లేదు కనుక ఇదియునులేదు. ఉన్నచో లేకపోవుట, లేదన్నచో కొద్దిగానైనా ఉండును. కార్యమైనచో కారణముండును. కార్యముకాదు కనుక కారణము లేదు. ద్వైతమున్నచో అద్వైతముండును. ద్వైతములేదు కనుక ద్వయమేలేదు. దృశ్యమైనచో దృక్కుండును. దృశ్యముకాదు కనుక దృక్కేలేదు.

మం.శ్లో॥ అంతర్యది బహి స్సత్య మంతాభావే బహిర్న చ, పూర్ణత్వ మస్తి చే త్కించి దపూర్ణ త్వం ప్రసజ్యతే [28] తస్మా దేత త్క్వచిన్నాస్తి త్వంచాహం వా ఇమే ఇదమ్, నాస్తి దృష్టాంతగ్ం నిత్యే నాస్తి దార్ ష్టాంతికగ్ం హ్యజే [29] పరం బ్రహ్మాహమస్మీతి స్మర ణస్య మనో నహి, బ్రహ్మమాత్రం జగదిదం బ్రహ్మమాత్రం త్వమప్యహమ్ [30] చిన్మాత్రం కేవలం చాహం నా స్త్యనాత్మేతి నిశ్చిను, ఇదం ప్రపంచం నాస్త్యేవ నోత్ప న్నం నోస్థితం క్వచిత్ [31]

తా:- లోపలిభాగమున్నచో బహిర్భాగముండును. లోపలి భాగములేదు కనుక బహిర్భాగమునులేదు. పూర్ణత్వమున్నచో కొద్దిగా అపూర్ణత్వమునుండును. కావున నీవు, నేను, ఇవి, ఇది. ఏమియులేవు. నిత్యమైన అజునికి దృష్టాంతములేదు, దార్ష్టాంతికమునులేదు. ఉపమానోపమేయభావములేదు. అతనితో సమమైన రెండవవస్తువులేదు కనుక, పరంబ్రహ్మాస్మి అను స్మరణమునకు మనస్సులేదు, ఈ జగత్తంతయు బ్రహ్మమే. నీవు - నేను బ్రహ్మమే. నేను కేవలము చిన్మాత్రమను అనాత్మకాదని నిశ్చయింపుము. ఈ ప్రపంచము లేనేలేదు. పుట్టలేదు, ఎక్కడను ఉండలేదు.

మం.శ్లో॥ చిత్తం ప్రపంచ మిత్యాహుర్నాస్తి నాస్త్యేవ సర్వదా, న ప్రపంచం నచిత్తాది నాహం కారో, న జీవకః [32] మాయా కార్యాదికం నాస్తి మాయా నాస్తి భయం నహి, కర్తా నాస్తి క్రియా నాస్తి శ్రవణం మననం నహి [33] సమాధి ద్వితయం నాస్తి మాతృ మానాది నాస్తిహి। అజ్ఞానం చాపి నాస్త్యేవ హ్యవివేకం కదాచన [34] అనుబంధచతుష్కం స సంబంధత్రయ మేవ న, నగంగా వగయా సేతుర్న భూతం నాన్య దస్తి హి [35]

తా:- చిత్తమునే ప్రపంచమందురు. అదిలేదు, ప్రపంచమునులేదు, చిత్తాదియులేదు, అహంకారములేదు, జీవుడునులేడు. మాయాకార్యములేదు. మాయయులేదు. భయములేదు, కర్త, క్రియ, శ్రవణము. మననము-లేవు. రెండు, సమాధులులేవు. మాత (ప్రమాణము చేయువాడు), మానములేదు. అజ్ఞానము, అవివేకములేవు, అనుబంధచతుష్టయము లేవు. సంబంధత్రయములేదు. గంగ, గయ, సేతువు, భూతము-లేవు.

మం.శ్లో॥ నభూమి ర్న జలం నాగ్ని ర్న వాయుర్న చ ఖం క్వచిత్, నదేవా నచ దిక్పాలా నవేదా నగురుః క్వచిత్ [36] నదూరం నాంతికం నాన్తం నమధ్యం నక్వచిత్ స్థితమ్, నాద్వైతం ద్వైతసత్యం వాహ్యసత్యం వా ఇదంనచ[37] బంధమోక్షాదికం నాస్తిసద్వాఽసద్వా సుఖాదివా, జాతిర్నాస్తి గతిర్నాస్తి వర్ణో నాస్తి నలౌకికమ్[38] సర్వం బ్రహ్మేతి నాస్త్యేవ బ్రహ్మ ఇత్యేవ నాస్తిహి, చిది త్యే వేతి నాస్త్యేవ చిదహం భాషణం నహి[39] అహం బ్రహ్మాస్మి నాస్త్యేవ నిత్యశుద్ధోఽస్మి న క్వచిత్, వాచాయదుచ్యతే కించిన్మనసా మనుతే క్వచిత్ [40] బుద్ధ్యానిశ్చినుతే నాస్తి చిత్తేనజ్ఞాయతే నహి, యోగీ యోగాదికం నాస్తి సదా సర్వగ్ం సదా నచ [41] అహోరాత్రాదికం నాస్తి స్నానధ్యానాదికం నహి, భ్రాంతిరభ్రాంతి రపి న నాస్త్యనాత్మేతి నిశ్చను [42] వేదం శాస్త్రం పురాణంచ కార్యం కారణ మీశ్వరః, లోకోభూతం జన స్త్వైక్యగ్ం సర్వం మిథ్యా న సంశయః [43]

తా:- భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, దేవతలు, దిక్పాలురు. వేదములు, గురువు-ఏమియు లేవు. దూరము-దగ్గర అంతము, మధ్యము, అద్వైతము, ద్వైతసత్యము, అసత్యము, ఏమియులేవు. బంధము-మోక్షము, సత్తు-అసత్తు, సుఖాదికము, జాతి, గతి, వర్ణము, లౌకికము-లేవు. సర్వం బ్రహ్మ అన్నదిలేదు; బ్రహ్మ అన్నదియు లేదు. చిత్తులేదు, చిత్తు నేనసుటయులేదు, అహంబ్రహ్మాస్మి అనుటలేదు, నిత్యశుద్ధోస్మిలేదు. వాక్కుచే ఏది చెప్పబడు చున్నదో, మనస్సుచే నేది తలపబడుచున్నదో, బుద్ధిచే నేది నిశ్చయింపబడుచున్నదో. చిత్తముననేది తెలియబడుచున్నదో- అవేవియునులేవు, యోగి యోగాదికము-సర్వములేదు. అహోరాత్రాదికములేదు. స్నానధ్యానాదికములేదు. భ్రాంతి, అభ్రాంతి, అనాత్మ, లేదని నిశ్చయింపుము-వేదము, శాస్త్రము, పురాణము, కార్యము, కారణము, ఈశ్వరుడు, లోకము, భూతము, జనులు ఐక్యము-ఈ సర్వము మిథ్యయే సంశయములేదు.

మం.శ్లో॥ బంధో మోక్షస్సుఖం ధ్యానం చిత్తం సురాసురాః, గౌణం, ముఖ్యం పరంచాన్య త్సర్వం మిథ్యా న సంశయః [44] వాచా వదతి యత్కించి త్సంకల్పైః కల్ప్యతే, క్వచిత్ మనసా చింత్యతే యద్య త్సర్వం మిథ్యాన సంశయః [45] బుద్ధ్యా నిశ్చీయతే కించి చ్చిత్తే నిశ్చీయతే క్వచిత్, శాస్త్రైః ప్రపంచ్యతే యద్య న్నేత్రేణైవ నిరీక్ష్యతే[46] శ్రోత్రాభ్యాం శ్రూయతే యద్య దన్య త్సద్భావ మేవచ, నేత్రం శ్రోత్రం గాత్ర మేవ మిథ్యేతి చ సునిశ్చితమ్ [47]

తా - బంధము-మోక్షము సుఖము-దుఃఖము ధ్యానము చిత్తము సురాసురలు గౌణము ముఖ్యము పరము-ఇదంతయు మిథ్యయే నిస్సంశయము వాక్కుచే పల్కడిది సంకల్పములచె కల్పించబడునది మనస్సుచే చింతింపబడునది సర్వము మిథ్యయే బుద్ధిచే నిశ్చయింపబడెడిది చిత్తమున నిశ్చయింపబడునది శాస్త్రములచే విస్తరింపబడునది కన్నులతో చూడబడునది చెవులతో వినబడునది సద్భావమైనది నేత్రము శ్రోత్రము గాత్రము-సర్వము మిథ్యయే సునిశ్చితము

మం శ్లో॥ ఇదమిత్యేవ నిర్దిష్ట మయ మిత్యేవ కల్ప్యతే త్వ మహం తదిదగ్ం సోఽహ మన్య త్సద్భావ మేవచ [48] యద్య త్సంభావ్యతే లోకే సర్వసంకల్పసంభ్రమః, సర్వాధ్యా నగ్ం సర్వ గోప్యగ్ం సర్వభోగ ప్రభేదకమ్, [49] సర్వదోషప్రభేదాశ్చ నాస్త్యనాత్మేతి నిశ్చిను, మదీయంచ త్వదీయంచ మమేతిచ తవేతిచ [50] మహ్యం తుభ్యం మయేత్యాది తత్సర్వం వితథం భవేత్ రక్షకో విష్ణు రిత్యాది బ్రహ్మ సృష్టేస్తు కారణమ్ [51]

తా - ఇవి అని నిర్దేశింపబడునది ఇది అని దూరమునుండి కల్పింపబడునది నీవు-నేను అది-ఇది వాడు-నేను మరొకరు సద్భావము ఏదేది సంభావింపబడుచున్నదో సర్వసంకల్పభ్రాంతియె సర్వ అధ్యాసము సర్వ గోప్యము సర్వభోగము సర్వదోషప్రభేదములు-లేవు అనాత్మలేదని నిశ్చయింపుము నాది నీది నాది-వానిది నీకొరకు నాకొరకు నాచే నీచే ఇత్యాది సర్వమున మిథ్యయే రక్షకుడు విష్ణువు బ్రహ్మ సృష్టికి కారణము

మం శ్లో॥ సగ్ంహారే రుద్ర ఇత్యేవగ్ం సర్వం మిథ్యేతి నిశ్చిను, స్నానం జప స్తపో హోమ స్స్వాధ్యాయో దేవపూజనమ్ (52) మంత్రం తంత్రంచ సత్సంగో గుణదోషవిజృంభణమ్, అంతఃకరణసద్భావ అవిద్యాయాశ్చ సంభవః (53) అనేకకోటిబ్రహ్మాండగ్ం సర్వం మిథ్యేతి నిశ్చిను, సర్వదేశికవాక్యోక్త్యా యేన కేనాపి నిశ్చితమ్ (54) దృశ్యతే జగతి యద్య ద్యద్యజ్జగతి వీక్ష్యతే, వర్తతే జగతి యద్య త్సర్వం మిథ్యేతి నిశ్చిను, (55) యేన కేనాక్షరే ణోక్తం యేన కేన వినిశ్చితమ్, యేన కేనాపి గదితం యేనకేనాపి మోదితమ్ (56) యేనకేనాపి యద్దత్తం యేన కేనాపి యత్కృతమ్ యత్రయత్ర శుభం కర్మ యత్రయత్రచ దుష్కృతమ్ (57) యద్య త్కరోషి సత్యేన సర్వం మిథ్యేతి నిశ్చిను, త్వమేవ పరమాత్మాసి త్వమేవ పరమో గురు (58) త్వమే వాకాశ రూపోఽసి సాక్షిహీనోఽసి సర్వదా, త్వమేవ సర్వభావోఽసి త్వం బ్రహ్మాసి నసంశయః, (59)

తా. సంహారమునకు రుద్రుడు ఇదంతయూ మిథ్యయే స్నానము జపము హోమము స్వాధ్యాయము దేవపూజనము మంత్రము తంత్రము సత్సంగము గుణదోషవిజృంభణము అంతఃకరణ సద్భావము అవిద్యయొక్క పుట్టుక అనేకకోటి బ్రహ్మాండము-సర్వము మిథ్యయే గురువాక్యముచే ఎవరిచేతనైనా నిశ్చయింపబడినది జగత్తు నందు ఏది కనబడుచున్నదో ఏది చూడబడుచున్నదో ఏదేది ఉన్నదో అంతయు మిథ్యయే ఏదో అక్షరముచే చెప్పబడినది ఎవనిచేతనో నిశ్చయింపబడినది ఎవనిచేతనో పలుకబడినది ఎవనిచేతనో ఆమోదింపబడినది ఎవరో యొకరిచే ఇవ్వబడినది ఎవనిచేతనో చేయబడినది ఎక్కడెక్కడ శుభకర్మయున్నదో దుష్కృతమున్నదో ఏది నిజముగా చేయుచున్నావో అంతయు మిథ్యయే నీవే పరమాత్మవు నీవే పరమగురువవు నీవే ఆకాశరూపుడవు సాక్షివిహీనుడవు నీవే సర్వభావుడవు నీవే బ్రహ్మవు సంశయములేదు

మం శ్లో॥ కాలహీనోఽసి కాలోఽసి సదా బ్రహ్మాసి చిద్ఘనః, సర్వతః స్వస్వరూపోఽసి చైతన్య ఘనవానసి [60] సత్యోఽసి సిద్ధోఽసి సనాతనోఽసి ముక్తోఽసి మోక్షోఽసి ముదామృతోఽసి, దేవోఽసి శాంతోఽసి నిరామయోఽసి బ్రహ్మాసి పూర్ణోఽసి పరాత్పరోఽసి [61] సమోఽసి సచ్చాఽసి సనాతనోఽసి సత్యాదివాక్యైః ప్రతిబోధితోఽసి, బ్రహ్మేంద్ర రుద్రాది విభావితోఽసి [62]

తా. నీవు కాలహీనుడవు కాలుడవు బ్రహ్మవు చిద్ఘనుడవు స్వస్వరూపుడవు చైతన్యఘనుడవు సత్యుడవు సిద్ధుడవు సనాతనుడవు ముక్తుడవు మోక్షుడవు అమృతుడవు దేవుడవు శాంతుడవు నిరామయుడవు బ్రహ్మవు పూర్ణుడవు పరాత్పరుడవు సముడవు సత్తువు సనాతనుడవు సత్యాదివాక్యములచే ప్రతిబోధితుడవు బ్రహ్మ ఇంద్ర రుద్రాదులుగా భావింపబడినవాడవు

మం శ్లో సర్వప్రపంచభ్రమవర్జితోఽసి సర్వేషు భూతేషుచ భాసితోఽసి, సర్వత్రసంకల్ప వివర్జితోఽసి సర్వాగమాంతాఽర్థవిభావితోఽసి [63] సర్వత్రసంతోషసుఖాసనోఽసి సర్వత్ర గత్యాదివివర్జితోఽసి, సర్వత్ర లక్ష్యాదివివర్జితోఽసి ధ్యాతోఽసి విష్ణ్వాది సురైరజస్రమ్ [64] చిదాకార స్వరూపోఽసి చిన్మాత్రోఽసి నిరంకుశ ఆత్మన్యేవ స్థితోఽసి త్వగ్ం సర్వశూన్యోఽసి నిర్గుణ [65] ఆనందోఽసి పరోఽసి త్వమేక ఏవాద్వితీయక, చిద్ఘనానన్దరూపోఽసి పరిపూర్ణ స్వరూపక [66]

తా. నీవు సర్వప్రపంచభ్రమవర్జితుడవు అన్ని భూతములందు భాసించువాడవు సంకల్పవర్జితుడవు సర్వవేదాంతార్థములందు భావింపబడువాడవు అన్నిచోట్ల సంతోషసుఖాసనుడవు అన్నిచోట్లకి గతిలేనివాడవు లక్ష్యాది వర్జితుడవు విష్ణువు మున్నగు దేవతలచే నెల్లపుడును ధ్యానింపబడువాడవు చిదాకారస్వరూపుడవు చిన్మాత్రుడవు

నిరంకుశుడవు, ఆత్మయందే ఉన్నవాడవు. సర్వశూన్యుడవు, నిర్గుణుడవు, ఆనందరూపుడవు, పరుడవు, నీవు రెండవ వాడులేని ఏకస్వరూపుడవు, చిద్ఘనానందరూపుడవు. పరిపూర్ణ స్వరూపుడవు,

మం.శ్లో॥ సదసిత్వమసి జ్ఞోఽసి సోఽసి జానాసి పశ్యసి, సచ్చిదానందరూపోఽసి వాసుదేవోఽసి వై విభుః(67) అమృతోఽసి విభుశ్చాసి చంచలో హ్యచలోహ్యసి, సర్వోఽసి సర్వహీనోఽసి శాంతాశాంత వివర్జితః (68) సత్తామాత్ర ప్రకాశోఽసి సత్తాసామాన్యకో హ్యసి। నిత్య సిద్ధ స్వరూపోఽసి సర్వసిద్ధి వివర్జితః(69) ఈషన్మాత్రవిశూన్యోఽసి అణుమాత్రవివర్జితః,అస్తిత్వ వర్జితోఽసి త్వం నాస్తిత్వాది వివర్జితః (70) లక్ష్యలక్షణహీనోఽసి నిర్వికారో నిరామయః సర్వనాదాంతరోసి త్వం కలాకాష్ఠావివర్జితః (71) బ్రహ్మవిష్ణ్వీశహీనోఽసి స్వస్వరూపం ప్రపశ్యసి, స్వస్వరూపవిశేషోఽసి స్వానందాబ్ధౌ నిమజ్జసి (72) స్వాత్మరాజ్యే స్వమేవాసి స్వయంభావవిర్జితః శిష్టపూర్ణ స్వరూపోఽసి స్వస్మాత్కించిన్న పశ్యసి(73) స్వస్వరూపా న్న చలసి స్వస్వరూపేణ జృంభసి, స్వస్వరూపా దనన్యోఽసి హ్యహమేవాసి నిశ్చిను(74)

తా:- సత్తువు, నీవు, పండితుడవు. అతడివి తెలిసికొనుచున్నావు, చూచుచున్నావు, సచ్చిదానందరూపుడవు, వాసుదేవుడవు, విభుడవు, అమృతుడవు. ప్రభువవు, చంచలుడవు, అచంచలుడవు. సర్వుడవు. సర్వహీనుడవు, శాంతాశాంతవర్జితుడవు. సత్తామాత్రప్రకాశుడవు. సత్తాసామాన్యుడవు. నిత్యసిద్ధస్వరూపుడవు, సర్వసిద్ధివర్జితుడవు, ఈషన్మాత్రములేనివాడవు, అణుమాత్రవర్జితుడవు, అస్తిత్వములేనివాడవు, నాస్తిత్వములేనివాడవు లక్ష్యలక్షణహీనుడవు, నిర్వికారుడవు, నిరామయుడవు, సర్వనాదాంతరుడవు, కలాకాష్ఠావర్జితుడవు. బ్రహ్మవిష్ణ్వీశహీనుడవు, స్వస్వరూపమును చూచుచున్నావు. స్వస్వరూపవిశేషుడవు, స్వానందసముద్రమున మునుగుచున్నావు. స్వాత్మరాజ్యమున నీవే ఉన్నావు. స్వయంభావవర్జితుడవు, శిష్టపూర్ణ స్వరూపుడవు. తనకన్న వేరు మరొకదానిని చూచుటలేదు, స్వస్వరూపమునుండి చలింపవు. స్వస్వరూపముతోనే పెరుగుచున్నావు. స్వస్వరూపముకన్న అన్యుడవుకావు. నేనే అని నిశ్చయింపుము.

మం.శ్లో॥ ఇదం ప్రపంచం యత్కించి ద్యద్య జ్జగతి విద్యతే, దృశ్యరూపంచ దృగ్రూపగ్ం సర్వగ్ం శశవిషాణవత్(75) భూమిరాపోఽ నలో వాయుః ఖం మనోబుద్ధి రేవచ, అహం కారశ్చ తేజశ్చ లోకం భువన మండలమ్ (76) నాశం జన్మచ సత్యం చ పుణ్యపాప జయాదికమ్, రాగః కామః క్రోధలోభౌ ధ్యానం ధ్యేయం గుణం పరమ్(77) గురుశిష్యోప దేశాది రాదిరంత శ్శమం శుభమ్, భూతం భవ్యం వర్తమానం లక్ష్యం లక్షణ మద్వయమ్ (78)

తా:- ఈ ప్రపంచము, ఈ జగత్తులో ఏది ఉన్నదో దృశ్యరూపము, దృగ్రూపము సర్వమును, శశవిషాణమువంటిది (కుందేటికొమ్ము=ఏమియులేనిది) భూమి, జలము, అగ్ని. వాయువు, ఆకాశము, మనస్సు బుద్ధి,

అహంకారము, తేజస్సు, లోకము, భువనమండలము. నాశనము. జన్మ, సత్యము, పుణ్యము, పాపము. జయము, రాగము, కామము, క్రోధము, లోభము, ధ్యానము, ధ్యేయము, గుణము, పరము, గురుశిష్యోపదేశాదికము, ఆది, అంతము, శమము, శుభము, భూతము, భవ్యము, వర్తమానము. లక్ష్యము, లక్షణము.

మం.శ్లో॥ శమో విచార స్సంతోషో భోక్తృభోజ్యాది రూపకమ్, యమాద్యష్టాంగయోగం చ గమనాగమనాత్మకమ్ [79] ఆదిమధ్యాంతరంగం చ గ్రాహ్యగ్ం త్యాజ్యగ్ం హరి శ్శివః, ఇంద్రియాది మనశ్చైవ అవస్థాత్రితయం తథా [80] చతుర్విగ్ంశతి తత్వం చ సాధనానాం చతుష్టయమ్, సజాతీయం విజాతీయం లోకా భూరాదయః క్రమాత్ [81]

తా:- శమము, విచారము, సంతోషము, భోక్త, భోజ్యము. యమాద్యష్టయోగములు, గమనాగమనములు ఆది, మధ్య, అంతరంగము, గ్రాహ్యము, త్యాజ్యము, హరి, శివుడు, ఇంద్రియములు, మనస్సు, అవస్థాత్రయము చతుర్వింశతి తత్వములు, సాధనచతుష్టయము, సజాతీయము, విజాతీయము, భూమ్యాదిలోకములు.

మం.శ్లో॥ సర్వవర్ణాశ్రమాచారం మంత్రతంత్రాదిసంగ్రహమ్, విద్యావిద్యాదిరూపంచ సర్వవేదం జడాజడమ్ [82] బంధమోక్షవిభాగంచ జ్ఞానవిజ్ఞానరూపకమ్, బోధాబోధ స్వరూపంవా ద్వైతా ద్వైతాదిభాషణమ్[83] సర్వవేదాంతసిద్ధాంతగ్ం సర్వశాస్త్రార్థనిర్ణయమ్, అనేక జీవసద్భావ మేకజీవాది నిర్ణయమ్ (84) యద్యద్ధ్యాయతి చిత్తేన యద్యత్సంకల్పతే క్వచిత్, బుద్ధ్యా నిశ్చీయతే యద్య ద్గురుణా సగ్ంశృణోతి యత్ [85] యద్య ద్వాచా వ్యాకరోతి యద్య దాచార్యభాషణమ్, యద్య త్సర్వేంద్రియైర్భావ్యం యద్యన్మీమాంస్యతే పృథక్ [86] యద్య న్న్యాయేన నిర్ణీతం మహద్భిర్వేదపారగైః శివో రక్షతి లోకాన్వై విష్ణుః పాతి జగత్త్రయమ్ [87] బ్రహ్మా సృజతి లోకాన్వై ఏవమాది క్రియాదికమ్, యద్యదస్తి పురాణేషు యద్య ద్వేదేషు నిశ్చయమ్ [88] సర్వోపనిషదాం భావగ్ం సర్వగ్ం శశవిషాణవత్, దేహోఽహమితి సంకల్పం తదంతః కరణగ్ం స్మృతమ్ [89] దేహోఽహమితి సంకల్పో మహత్సగ్ంసార ఉచ్యతే, దేహోఽహమితి సంకల్పం తద్బంధమితి చోచ్యతే [90],

తా:- సర్వవర్ణాశ్రమాచారము, మంత్రతంత్రాది సంగ్రహము, విద్యావిద్యాదిరూపము, సర్వవేదములు, జడము, అజడము, బంధము, మోక్షము, జ్ఞానము, విజ్ఞానము, బోధాబోధస్వరూపము. ద్వైతాద్వైతాదిభాషణము, సర్వవేదాంతసిద్ధాంతము, సర్వశాస్త్రార్థ నిర్ణయము, అనేక జీవసద్భావము, ఏక జీవాది నిర్ణయము. చిత్తముతో దేనిని ధ్యానించునో, ఏది సంకల్పించునో, బుద్ధిచే దేనిని నిశ్చయించునో, గురువుద్వారా దేనిని వినునో, వాక్కుతో దేనిని వ్యాకరించునో, ఆచార్యభాషణమేదున్నదో, సర్వేంద్రియములచే ఏది భావింపబడునో, ఏది వేర్వేరుగా చర్చింపబడునో,

ఏ న్యాయముచే నిర్ణయింపబడునో, ఏపుడు లోకములను కాపాడువారైన మహాపరంగతులంచే రక్షింపబడున్నాడు విష్ణువు జగత్త్రయమును పాలింపుచున్నాడు బ్రహ్మ లోకములను సృజించుచున్నాడు. ఈ మొదలైన క్రియాదికము పురాణములలో లేదున్నదో వేదములలో ఏ నిశ్చయమున్నదో సర్వోపనిషత్తులలోని భావము.సర్వము శశవిషాణతుల్యము దేహమే నేనను సంకల్పము అంతఃకరణమని చెప్పబడును దేహమే నేనను సంకల్పము మహా సంసారమనబడును అది బంధమనబడును

మం.శ్లో॥ దేహోఽహమితి సంకల్పం తద్దుఃఖమితి చోచ్యతే దేహోఽహమితి యద్జ్ఞానం తదేవ నరకం స్మృతమ్ [91] దేహోఽహ మితి సంకల్పం జగత్సర్వ మితీర్యతే, దేహోఽహమితి సంకల్పో హృదయగ్రంథిరీరిత [92] దేహోఽహమితి యద్జ్ఞానం తదేవాజ్ఞానముచ్యతే, దేహోఽహమితి యద్జ్ఞానం తదసద్భావ మేవచ [93] దేహోఽహమితి యాబుద్ధి స్సాచా విద్యేతి భణ్యతే, దేహోఽహమితియద్ జ్ఞానం తదేవ ద్వైతముచ్యతే [94]

తా. దేహమే నేనను సంకల్పము దుఃఖమనబడును అది నరకమనబడును ఆ సంకల్పము సర్వజగత్తు హృదయగ్రంథి అనబడును దేహమే నేనను జ్ఞానము అజ్ఞానము అసద్భావము అది అవిద్య అదే ద్వైతము

మం శ్లో॥ దేహోఽహ మితి సంకల్ప స్సత్యజీవ స్సఏవహి, దేహోఽహ మితియద్ జ్ఞానం పరిచ్ఛిన్న మితీరితమ్ [95] దేహోఽహమితి సంకల్పో మహాపాపమితి స్ఫుటమ్, దేహోఽహ మితి యా బుద్ధి స్తృష్ణాదోషామయ కిల యత్కించిదపి సంకల్పం తాపత్రయ మితీరితమ్[96] కామం క్రోధం బంధనం సర్వదుఃఖం విశ్వం దోషం కాలనాభస్వరూపమ్, యత్కించేదగ్ం సర్వసంకల్ప జాలం తత్కించేదగ్ం మానగ్ం సౌమ్యవిద్ధి [97]

తా. ఆ సంకల్పము సత్యజీవుడు ఆ జ్ఞానము పరిచ్ఛిన్నము (పరిమితము) అది మహాపాపము ఆ బుద్ధి తృష్ణా దోషమయము అది తాపత్రయము కామము క్రోధము బంధనము సర్వదుఃఖము విశ్వము దోషము కాలనాభిస్వరూపము సర్వసంకల్పసముదాయమును ఓ సౌమ్యుడా మానముగా తెలిసికొనుము

మం శ్లో॥మనఏవ జగత్సర్వం మనఏవ సదారిపు, మనఏవ హి సంసారో మనఏవ జగత్త్రియమ్ [98] మన ఏవ మహ ద్దుఃఖం మనఏవ జరాదికమ్, మనఏవహి కాలశ్చ మనఏవ మలం తథా [99] మనఏవ హి సంకల్పో మనఏవ హి జీవక, మనఏవహి చిత్తంచ మనోఽహంకార ఏవచ [100] మనఏవ మహద్బంధం మనోఽంత కరణంచ తత్, మన ఏవ హి భూమిశ్చ మనఏవ హి తోయకమ్ [101] మనఏవహి తేజశ్చ మనఏవ మరున్మహాన్,

మనఏవ హి చాకాశం మనఏవహి శబ్దకమ్ (102) స్పర్శారూపం రసం గంధం కోశాః పంచ మనోభవాః, జాగ్రత్స్వప్న సుషుప్త్యాది మనోమయ మితీరితమ్ (103) దిక్పాలా వసవో రుద్రా ఆదిత్యాశ్చ మనోమయాః, దృశ్యం జడం ద్వంద్వజాత మజ్ఞానం మానసం స్మృతమ్ (104) సంకల్ప మేవ యత్కించి త్తత్త్వం నాస్తీతి నిశ్చిను, నాస్తినాస్తి జగత్సర్వం గురుశిష్యాదికం నహి త్యుపనిషత్ [105]

తా:- మనస్సే జగత్తంతయు, మనస్సే శత్రువు, మనస్సే సంసారము, జగత్త్రియము, మహా దుఃఖము, జరాదికము, కాలము, మలము, సంకల్పము. జీవము, చిత్తము, అహంకారము. మహాబంధము. అంతఃకరణము, భూమి, నీరు, తేజస్సు, వాయువు, ఆకాశము, శబ్దము, స్పర్శ, రూపము, రసము. గంధము, పంచకోశములు, మనోజములైనవి. జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి, అంతయు మనోమయమే. దిక్పాలురు, వసువులు. రుద్రులు, ఆదిత్యులు, మనోమయులు. దృశ్యము, జడము, ద్వంద్వములు - శీతోష్ణాదులు - ఇదంతయు మానసమైన అజ్ఞానమే. ఏ సంకల్పమున్నదో అదంతయు లేదని నిశ్చయింపుము. సర్వజగత్తులేదు గురు శిష్యాదికములేదు. ఇది ఉపనిషత్తు.

## షష్ఠోఽధ్యాయః

మం.శ్లో॥ ఋభుః. సర్వగ్ం సచ్చిన్మయం విద్ధి సర్వగ్ం సచ్చిన్మయం తతమ్, సచ్చిదానంద మద్వైతగ్ం సచ్చిదానంద మవ్యయమ్ (1) సచ్చిదానంద మాత్రగ్ంహి సచ్చిదానంద మన్యకమ్, సచ్చిదానందరూపోఽహగ్ం సచ్చిదానందమేవ ఖమ్ (2) సచ్చిదానంద మేవ త్వగ్ం సచ్చిదానంద కోఽస్మ్యహమ్, మనోబుద్ధ్యహంకార చిత్తసంఘాతకా హ్యమీ (3) నత్వం నాహం నచాన్యం వా సర్వం బ్రహ్మైవ కేవలమ్, నవాక్యం నపదం వేదం నాక్షరం నజడం క్వచిత్ (4)

తా:- ఋభుమహర్షి చెప్పుచున్నారు:- సర్వప్రపంచము సచ్చిన్మయము, సచ్చిదానందము, అద్వైతము, అవ్యయము. సచ్చిదానందమాత్రము, సచ్చిదానందరూపము. ఆకాశము నీవు సచ్చిదానందము, నేను సచ్చిదానందము. మనస్సు, బుద్ధి అహంకారము, చిత్తము నీవులేవు. నేనులేను. మరొకరులేరు. సర్వము కేవలము బ్రహ్మమే. వాక్యము, పదము, వేదము, అక్షరము. జలము - ఏమియులేదు.

మం.శ్లో॥ న మధ్యం నాది నాంతం వా న సత్యం న నిబంధనమ్, న దుఃఖం న సుఖం భావం న మాయా ప్రకృతి స్తథా (5) న దేహం న ముఖం ఘ్రాణం న జిహ్వా నచతాలునీ, నదం

తోష్ఠౌ లలాటంచ నిశ్వాసోచ్ఛ్వాస ఏవచ (6) నస్వేదమస్థి మాగ్ంసం చ నరక్తం నచ మూత్రకమ్, నదూరం నాంతికం నాంగం నోదరం న కిరీటకమ్ (7) నహస్తపాదచలనం నశాస్త్రం నచ శాసనమ్ న వేత్తా వేదనం వేద్యం నజాగ్రత్ స్వప్న సుప్తయః (8)

తా. మధ్యము ఆది అంతము సత్యము నిబంధనము దుఃఖము సుఖము భావము మాయ ప్రకృతి దేహము ముఖము ముక్కు జిహ్వ చెవులు దంతములు పెదవులు లలాటము నిశ్వాసము ఉచ్ఛ్వాసము స్వేదము అస్థి మాంసము రక్తము మూత్రము దూరము - దగ్గర అంగము ఉదరము కిరీటము-ఏవియులేవు కాలు-చేతులు కదపుట శాస్త్రము శాసనము వేదనము వేత్త వేద్యము జాగ్రత్ స్వప్న సుషుప్తులు-ఏమియులేవు

మం శ్లో॥ తుర్యాతీతం నమే కించిత్సర్వగ్ం సచ్చిన్మయం తతమ్ నాధ్యాత్మికం నాధిభూతం నాధి దైవం నమాయికమ్ (9) నవిశ్వస్తైజసః ప్రాజ్ఞో విరాట్సూత్రాత్మకేశ్వరా, న గమాగమ చేష్టాచ ననష్టం నప్రయోజనమ్ (10) త్యాజ్యం గ్రాహ్యం నదూష్యంవా హ్యమేధ్యామేధ్యకం తథా, నపీనం నకృశం క్లేదం నకాలం దేశభాషణమ్ (11) నసర్వం నభయం ద్వైతం న వృక్షస్తృణ పర్వతా న ధ్యానం యోగ సగ్ంసిద్ధిర్న బ్రహ్మక్షత్రవైశ్యకమ్ (12) నపక్షీ నమృగో నాంగీ న లోభో మోహ ఏవ చ, న మదో నచమాత్సర్యం కామక్రోధాదయస్తథా (13) నస్త్రీ శూద్ర బిడాలాది భక్ష్యభోజ్యాది కంచ యత్, న ప్రౌఢ హీనో నాస్తిక్యం న వార్తావసరోఽస్తి హి (14)

తా. తుర్యాతీతమేమియులేదు అంతయు సచ్చిన్మయము అధ్యాత్మికము అధిభూతము అధిదైవము మాయికము-లేవు విశ్వుడు తైజసుడు ప్రాజ్ఞుడు విరాట్టు సూత్రాత్మకేశ్వరులు గమా గమచేష్టలు నష్టము ప్రయోజనము-లేవు త్యాజ్యము గ్రాహ్యము దూష్యము మేధ్యము అమేధ్యము పీనము కృశము క్లేదము కాలము దేశము భాషణము భయము ద్వైతము వృక్షము తృణము పర్వతములు ధ్యానము యోగసంసిద్ధి బ్రహ్మక్షత్రవైశ్యులు పక్షి మృగము అంగి లోభము మోహము మదము మాత్సర్యము కామము క్రోధము స్త్రీ శూద్రులు బిడాలము భక్ష్యము భోజ్యము ప్రౌఢము నాస్తిక్యము వార్తావసరము-ఏమియులేవు

మం శ్లో॥ నలౌకికోఽలౌకికో వా న వ్యాపారో న మూఢతా, నభోక్తా భోజనం భోజ్యం న మాతామానమేయకమ్ (15) న శత్రుమిత్రపుత్రాదిర్న మాతా నపితా స్వసా, నజన్మ నమృతిర్వృద్ధిర్న దేహోఽహమితి భ్రమః (16) నశూన్యం నాపిచాశూన్యం నాంత కరణ సగ్ంసృతిః, నరాత్రిర్న దివానక్తం న బ్రహ్మ నహరిశ్శివః (17) నవారపక్షమాసాదివత్సరం

నచ చంచలమ్ న బ్రహ్మలోకో వైకుంఠో నకైలాసో న చాన్యత (18) నస్వర్గోఽపి వచ దేవేంద్రో నాగ్నిలోకో నచాగ్నికః, న యమో యమలోకో వాన్యలోకా లోకపాలకా (19)

తా. లౌకికాలౌకిక వ్యాపారములు సార్థక్యము భోక్త భోజనము భోజ్యము మాత మానము మేయము శత్రుమిత్ర పుత్రాదులు తల్లి తండ్రి చెల్లెలు జన్మ మరణము వృద్ధి దేహమే నేనను భ్రాంతి శూన్యము అంతకరణము సంసారము రాత్రి పగలు నక్షత్రము బ్రహ్మ హరి శివుడు వారము పక్షము మాసము సంవత్సరము చంచలము బ్రహ్మలోకము వైకుంఠము కైలాసము సువర్లోకము దేవేంద్రుడు అగ్నిలోకము అగ్ని యముడు యమలోకము తక్కిన లోకములు లోకపాలురు - ఏమియులేదు

మం శ్లో॥ నభూర్భువస్స్వస్త్రైలోక్యం నపాతాళం నభూతలమ్ నావిద్యా నచ విద్యా చ నమాయా ప్రకృతిర్జడా (20) నస్థిరం క్షణికం నాశం నగతిర్నచ ధావనమ్, నధ్యాతవ్యం నమే స్నానం న మంత్రో నజపః క్వచిత్ (21) న పదార్థం నపూజార్థం నాభిషేకం నచార్చనమ్, న పుష్పం న ఫలం పత్రం గంధపుష్పాదిధూపకమ్ (22) న స్తోత్రం న నమస్కారో నప్రదక్షిణ మణ్వపి న ప్రార్థనాపృథగ్భావో నహవిర్న నివేదనమ్ (23)

తా భూలోక భువర్లోక స్వర్లోక త్రిలోకములు పాతాళము భూతలము అవిద్య విద్య మాయ ప్రకృతి జడము స్థిరము క్షణికము నాశము గతి ధావనము ధ్యాతవ్యము స్నానము మంత్రము జపము-ఏమియు లేవు పదార్థము పూజ అభిషేకము అర్చనము పుష్పము ఫలము పత్రము గంధము పుష్పము ధూపము స్తోత్రము నమస్కారము ప్రదక్షిణము ప్రార్థన హవిస్సు నివేదనము - ఏమియులేవు

మం శ్లో న హోమో నచ కర్మాణి నదుర్వాక్యగ్ం సుభాషణమ్, నగాయత్రీ న వా సంధిర్న మనస్యం నదుస్థితిః (24) నదురాశా నదుష్టాత్మా నచండాలో నపౌల్కసః, నదుస్సహం దురాలాపం నకిరాతో నకైతవమ్ (25) నపక్షపాతం పక్షం వా నవిభూషణ తస్కరౌ, నచదంభో దాంభికో వా నహీనో నాధికో నరః (26) నైకం ద్వయం త్రయం తుర్యం నమహత్త్వం నచాల్పతా, నపూర్ణం న పరిచ్ఛిన్నం నకాశీ నవ్రతం తపః (27) నగోత్రం నకులగ్ం సూత్రం నవిభుత్వం నశూన్యతా నస్త్రీ నయోషి న్నోవృద్ధా నకన్యా నవితంతుతా (28) నసూతకం నజాతం వా నాంతర్ముఖ సువిభ్రమః, న మహావాక్య మైక్యంవా నాణిమాదివిభూతయః (29) సర్వం చైతన్యమాత్రత్వాత్సర్వదోష స్సదా నహి, సర్వగ్ం సన్మాత్రరూపత్వా త్సచ్చిదానందమాత్రకమ్ (30)

తా:- హోమము, కర్మలు, దుర్వాక్యము, మంచిమాటలు, గాయత్రి, సంధి, మనస్థ్యము, దుస్థితి, దురాశ, దుష్టాత్మ, చండాలుడు, పుల్కసుడు, దుస్సహము, దురాలాపము, కిరాతుడు, కైతవము, పక్షపాతము, పక్షము విభూషణము, తస్కరుడు, దంభము, దాంభికుడు, హీనుడు, అధికుడు, ఏకము, ద్వయము, త్రయము, తుర్యము, మహత్త్వము, అల్పత్వము, పూర్ణత్వము పూర్ణము, పరిచ్ఛిన్నము, కాశి, పుణ్యము, తపస్సు, గోత్రము, కులము సూత్రము, విభుత్వము, శూన్యత్వము, స్త్రీ, యోషిత్, వృద్ధ, కన్య, వితంతువు, సూతకము, జాతము, అంతర్ముఖము విభ్రమము, మహావాక్యము, ఐక్యము, అణిమాద్యష్టసిద్ధులు, చైతన్యమాత్రమగుటవలన సర్వము సర్వదోషములు కలిగిలేదు, సర్వము సన్మాత్రరూపమగుటవలన సచ్చిదానందమాత్రకమే.

మం.శ్లో॥ బ్రహ్మైవ సర్వం నాన్యోఽస్తి తదహం తదహం తథా, తదేవాహం తదేవాహం బ్రహ్మైవాహగ్ం సనాతనమ్ (31) బ్రహ్మైవాహం నసగ్ంసారీ బ్రహ్మైవాహం నమే మనః బ్రహ్మైవాహం నమే బుద్ధి ర్బ్రహ్మైవాహం నచేంద్రియమ్ (32) బ్రహ్మైవాహం న దేహోఽహం బ్రహ్మైవాహం నగోచరః, బ్రహ్మైవాహం నజీవోఽహం బ్రహ్మైవాహం న చేదభూః (33) బ్రహ్మైవాహం జడో నాహమహం బ్రహ్మ న మేమృతిః, బ్రహ్మైవాహం న చప్రాణో బ్రహ్మైవాహం పరాత్పరః (34)

తా:- సర్వము బ్రహ్మమే. అన్యములేదు. అదే నేను, అదే నేను. బ్రహ్మమే నేను. నేను బ్రహ్మనే. సంసారినికాను. నాకు మనస్సులేదు. బ్రహ్మమే నేను. నాకు బుద్ధిలేదు. నాకింద్రియములేదు. బ్రహ్మనే నేను, దేహమును కాను, గోచరుడనుకాను, జీవుడనుకాను, భూమినికాను, బ్రహ్మనే నేను, జడుడనుకాను, నాకు మృతిలేదు, నేను ప్రాణము కాను, నేను పరాత్పరుడను.

మం.శ్లో॥ ఇదం బ్రహ్మ పరం బ్రహ్మ సత్యం బ్రహ్మ ప్రభుర్హి సః, కాలో బ్రహ్మ కలా బ్రహ్మ సుఖం బ్రహ్మ స్వయం ప్రభమ్ (35) ఏకం బ్రహ్మ ద్వయం బ్రహ్మ మోహో బ్రహ్మ శమాదికమ్, దోషో బ్రహ్మ గుణో బ్రహ్మ దమ శ్శాంతం విభుః ప్రభుః (36) లోకో బ్రహ్మ గురుర్బ్రహ్మ శిష్యో బ్రహ్మ సదాశివః, పూర్వం బ్రహ్మ పరం బ్రహ్మ శుద్ధం బ్రహ్మ శుభాశుభమ్ (37) జీవఏవ సదా బ్రహ్మ సచ్చిదానంద మస్మ్యహమ్, సర్వం బ్రహ్మమయం ప్రోక్తం సర్వం బ్రహ్మమయం జగత్ (38)

తా:- ఈ బ్రహ్మ పరబ్రహ్మ, సత్యము బ్రహ్మ, అతడే ప్రభువు. కాలము బ్రహ్మ, కల బ్రహ్మ. సుఖము స్వయం ప్రభమైన బ్రహ్మ ఏకము, ద్వయము, మోహము, శమాదికము, దోషము, గుణము, దమము, శాంతము

విభువు ప్రభువు బ్రహ్మమే లోకము గురువు శిష్యుడు సదాశివుడు పూర్వము-పరము శుద్ధము శుభము అశుభము బ్రహ్మమే జీవుడే బ్రహ్మ నేను సచ్చిదానందుడను సర్వము బ్రహ్మమయము సర్వజగత్తు బ్రహ్మమయము

మం శ్లో స్వయం బ్రహ్మ నసందేహః స్వస్మా దన్య న్న కించన, సర్వమాత్మైవ శుద్ధాత్మా సర్వం చిన్మాత్రమద్వయమ్ (39) నిత్యనిర్మలరూపాత్మా హ్యాత్మనోఽన్యన్న కించన అణుమాత్ర లస ద్రూప మణుమాత్రమిదం జగత్ (40) అణుమాత్రం శరీరం వా హ్యణు మాత్ర మసత్యకమ్, అణుమాత్రమచింత్యంవా చింత్యంవాహ్యణుమాత్రకమ్(41) బ్రహ్మైవ సర్వం చిన్మాత్రం బ్రహ్మమాత్రం జగత్త్రియమ్ ఆనన్దం పరమానన్ద మన్యత్కించిన్న కించన (42) చైతన్యమాత్ర మోంకారం బ్రహ్మైవ సకలగ్ం స్వయమ్, అహమేవ జగత్సర్వ మహమేవ పరంపదమ్ (43) అహమేవ గుణాతీత అహమేవ పరాత్పరః అహమేవ పరం బ్రహ్మ అహమేవ గురోర్గురుః (44) అహమేవా ఖిలాధార అహమేవ సుఖాత్సుఖమ్, ఆత్మనోఽన్యజ్జగన్నాస్తి ఆత్మనోఽన్యత్సుఖం చ న(45) ఆత్మనోఽన్యాగతిర్నాస్తి సర్వమాత్మమయం జగత్ ఆత్మనోన్య న్న హి క్వాపి ఆత్మనోఽన్య త్తృణం నహి (46)

తా. తానే బ్రహ్మ సందేహములేదు తనకన్న వేరైనదేదియునులేదు సర్వము ఆత్మయే శుద్ధాత్మ సర్వము చిన్మాత్రము అద్వయము నిత్యనిర్మలరూపాత్మ ఆత్మకన్న వేరుగా మరొకటిలేదు ప్రకాశించు రూపము కలది అణుమాత్రమైనదీజగత్తు శరీరము అణుమాత్రము అసత్యము అచింత్యము చింత్యము అణుమాత్రము సర్వము బ్రహ్మమే చిన్మాత్రమే జగత్త్రియము బ్రహ్మమాత్రమే ఆనందపత్త పరమానందరూపము వేరుగా ఏమియునులేదు చైతన్య మంత్రము ఓంకారను సకలము స్వయముగా బ్రహ్మము జగత్తంతా నేనే నేనే పరమ పదము నేనే గుణాతీతుడు పరాత్పరుడుకు నేనే పరంబ్రహ్మ గురువునకు గురువు నేనే అఖిలాధారుడను సుఖము కన్న సుఖమను ఆత్మకన్న వేరైన జగత్తులేదు ఆత్మకన్న వేరు సుఖములేదు ఆత్మకన్న అన్యమైనగతిలేదు సర్వ జగత్తు ఆత్మమయము ఎక్కడను ఆత్మకు వేరుగా ఏమియునులేదు ఆత్మకాక తృణముకూడలేదు

మం శ్లో॥ ఆత్మనోఽన్య త్తుషన్నాస్తి సర్వమాత్మమయం జగత్, బ్రహ్మమాత్ర మిదగ్ం సర్వం బ్రహ్మమాత్ర మస న్నహి (47) బ్రహ్మమాత్రం శ్రుతం సర్వం స్వయం బ్రహ్మైవ కేవలమ్, బ్రహ్మమాత్రం వృతం సర్వం బ్రహ్మమాత్రం రసం సుఖమ్ (48) బ్రహ్మ మాత్రం చిదాకాశం సచ్చిదానందమవ్యయమ్, బ్రహ్మణోఽన్యతరన్నాస్తి బ్రహ్మణోఽన్యజ్జగ న్న చ (49) బ్రహ్మణోఽన్యదహంనాస్తి బ్రహ్మణోఽన్యత్ఫలంనహి, బ్రహ్మణోఽన్య త్తృణ న్నాస్తి బ్రహ్మణోఽన్య త్పదం నహి (50)

తా - ఆత్మకన్న వేరుగా ఏకపాయకూడాలేదు సర్వజగత్తు ఆత్మమయము ఇది బ్రహ్మమాత్రమే బ్రహ్మమాత్రముకానిదేదియులేదు శ్రుతమంతయు బ్రహ్మమాత్రమే స్వయముగా కేవలము బ్రహ్మమే వృతము రామ సుఖము బ్రహ్మమాత్రమే చిదాకాశము సచ్చిదానందము అవ్యయము బ్రహ్మము బ్రహ్మకన్న వేరైనది జగత్తు లేనేలేదు బ్రహ్మకన్న వేరైన అహంలేదు ఫలములేదు ఋణములేదు పదములేదు

మం శ్లో॥ బ్రహ్మణోఽన్యద్గురుర్నాస్తి బ్రహ్మణోఽన్య దసద్వపుః, బ్రహ్మణోఽన్య న్న చాహంతా త్వత్తే దంతే నహి క్వచిత్ (51) స్వయం బ్రహ్మాత్మకం విద్ధి స్వస్మా దన్య న్న కించన, యత్కించి ద్దృశ్యతే లోకే యత్కించిద్భాష్యతే జనైః (52) యత్కించి ద్భుజ్యతే క్వాపి తత్సర్వ మసదేవ హి, కర్తృభేదం క్రియాభేదం గుణభేదం రసాదికమ్ (53) లింగ భేద మిదగ్ం సర్వ మసదేవ సదాసుఖమ్, కాలభేదం దేశభేదం వస్తుభేదం జయాజయమ్ (54)

తా - బ్రహ్మకన్న వేరైన గురువులేదు శరీరములేదు అహంలేదు త్వత్త ఇదంత వు స్వయము బ్రహ్మాత్మకముగా తెలియుము తనకన్న వేద ఏమియులేదు లోకము హూదబడునది జనులచే చెప్పబడునది భుజింపబడునది అంతయు అసత్తే కర్తృభేదము క్రియాభేదము గుణభేదము రసాదికము లింగభేదము అసత్తే కాలభేదము దేశభేదము వస్తుభేదము జయము అజయము

మం. శ్లో॥ యద్య ద్భేదం చ తత్సర్వ మసదేవ హి కేవలమ్ అసదంతఃకరణక మసదేవేంద్రియాదికమ్ (55) అసత్ప్రాణాదికం సర్వం సంఘాత మసదాత్మకమ్ అసత్యం పంచకోశాఖ్య మసత్యం పంచదేవతాః (56) అసత్యగ్ం షడ్వికా రాది అసత్యమరివర్గకమ్ అసత్యగ్ం షడృతు శ్చైవ అసత్యగ్ం షడ్రస స్తథా (57) సచ్చిదానందమాత్రోఽహమనుత్పన్న మిదం జగత్, ఆత్మైవాహం చిదానందో నాన్యా స్సగ్ంసారదృష్టయః (58) సత్యమానందరూపోఽహం చిద్ఘనానందవిగ్రహః జ్ఞానాకార మిదగ్ం సర్వం జ్ఞానానందోఽహమద్వయః (59) సర్వ ప్రకాశరూపోఽహగ్ం సర్వాభావ స్వరూపకః (60) అహ మేవ సదా భామీత్యేవగ్ం రూపం కుతోఽప్యసత్, త్వమిత్యేవం పరం బ్రహ్మ చిన్మయానంద రూపవాన్ (61) చిదాకారం చిదాకాశం చిదేవ పరమగ్ం సుఖమ్, ఆత్మైవాహ మసన్నాహం కూటస్థోఽహం గురుః వరః (62)

తా - ఏయే బేదములున్నవో అవన్నియు అసత్తే అంత కరణము ఇంద్రియాదికము ప్రాణాదికము సముదాయము పంచకోశములు పంచదేవతలు అసత్తే షడ్వికారములు అరిషడ్వర్గము షడృతువులు షడ్రసవలు -

అసత్తే. నేను సచ్చిదానందమాత్రుడను. ఈ జగత్తు పుట్టలేదు. నేనే ఆత్మను. చిదానందుడను, ఇతర సంసారదృష్టులు లేవు. నేను ఆనందరూపుడను, చిద్ఘనానందవిగ్రహుడను, ఈ సర్వము జ్ఞానాకారము. నేను అద్వయుడను, జ్ఞానానందుడను, సర్వప్రకాశరూపుడను, సర్వభావస్వరూపుడను, నేనే ఎల్లప్పుడును ప్రకాశించుచున్నాను. అన్నదెట్లు అసత్తగును? నీవును ఈ రీతిగా పరబ్రహ్మవే. చిన్మయానందరూపుడవే. చిదాకారము, చిదాకాశము, పరమసుఖము చిత్తే; నేను ఆత్మను, అసతునుకాను నేను కూటస్థుడను, పరమగురుడను

మం.శ్లో॥సచ్చిదానందమాత్రోఽహమనుత్పన్నమిదంజగత్, కాలం నాస్తి జగన్నాస్తి మాయా ప్రకృతి రేవ న [63] అహమేవ హరి స్సాక్షా దహ మేవ సదాశివః, శుద్ధచైతన్యభావో హగ్ం శుద్ధసత్త్వానుభావనః[64] అద్వయానందమాత్రోఽహం చిద్ఘనైకరసోఽస్మ్యహమ్, సర్వం బ్రహ్మైవ సతతగ్ం సర్వం బ్రహ్మైవ కేవలమ్ [65] సర్వం బ్రహ్మైవ సతతగ్ం సర్వం బ్రహ్మైవ చేతనమ్, సర్వాంతర్యామి రూపోహగ్ం సర్వసాక్షిత్వ లక్షణః [66]

తా: నేను సచ్చిదానందమాత్రుడను. ఈ జగత్తు పుట్టలేదు, కాలములేదు, జగత్తు లేదు. మాయాప్రకృతి లేదు. నేనే హరిని, సదాశివుడను, శుద్ధచైతన్యభావుడను, శుద్ధసత్త్వానుభావనుడను. నేను అద్వయానందమాత్రుడను, చిద్ఘనైకరసుడను, అంతయు బ్రహ్మమే, అంతయు కేవలము బ్రహ్మమే; అంతయు బ్రహ్మయే. చేతనమంతయు బ్రహ్మయే, నేను సర్వాంతర్యామిరూపుడను. సర్వసాక్షిత్వలక్షణుడను.

మం.శ్లో॥పరమాత్మా పరంజ్యోతిః పరంధామ పరాగతిః, సర్వవేదాంత సారోఽహగ్ం సర్వశాస్త్ర సునిశ్చితః [67] యోగానందస్వరూపోఽహం ముఖ్యానందమహోదయః, సర్వజ్ఞాన ప్రకాశోఽస్మి ముఖ్యవిజ్ఞాన విగ్రహః [68] తుర్యాతుర్యప్రకాశోఽస్మి తుర్యాతుర్యాది వర్జితః, చిదక్షరోఽహం సత్యోఽహం వాసుదేవోఽజరోఽ మరః [69]

తా:- పరమాత్మ, పరంజ్యోతి పరంధామ, పరాగతి. సర్వవేదాంతసారము నేనే. సర్వశాస్త్ర నిశ్చయము నేనే యోగానందస్వరూపుడను, ఆనందమహోదయమును, సర్వజ్ఞాన ప్రకాశుడను, జ్ఞానవిగ్రహుడను, తుర్యాతుర ప్రకాశుడను, తుర్యాతుర్యవర్జితుడను, చిదక్షరుడను, సత్యుడను, వాసుదేవుడను, అజరుడను, అమరుడను.

మం.శ్లో॥ అహంబ్రహ్మచిదాకాశం నిత్యం బ్రహ్మ నిరంజనమ్। శుద్ధం బుద్ధం సదాముక్తమ నాత్మకమరూపకమ్[70] సచ్చిదానందరూపోఽహమనుత్పన్నమిదం జగత్, సత్యాసత్యం జగన్నాస్తి సంకల్ప కలనాదికమ్ [71] నిత్యానందమయం బ్రహ్మ కేవలగ్ం సర్వదా స్వయమ్, అనంతమవ్యయగ్ం శాంత మేకరూప మనామయమ్ [72] మత్తోఽన్యదస్తి

చేన్మిథ్యా యథామరుమరీచికా, వంధ్యాకుమారవచనే భీతిశ్చేదస్తికించన [73] శశశృంగేణ నాగేంద్రో మృతశ్చే జ్జగదస్తి తత్, మృగతృష్ణాజలం పీత్వా తృప్తశ్చేదస్త్విదం జగత్ [74] నరశృంగేణ నష్టశ్చే త్కశ్చి దస్త్విద మేవ హి, గంధర్వనగరే సత్యే జగద్భవతి సర్వదా [75] గగనే నీలిమాసత్యే జగత్సత్యం భవిష్యతి, శుక్తికా రజతం సత్యం భూషణం చే జ్జగద్భవేత్ [76]

తా :- నేను చిదాకాశమను, బ్రహ్మను, నిత్యను, నిరంజనము, శుద్ధము, బుద్ధము, సదాముక్తము, అనాత్మకము, అరూపకమునైన బ్రహ్మను. నేను సచ్చిదానందరూపుడను, జగత్తు అనుత్పన్నము. సంకల్పకలనము, సత్యాసత్యమునైన జగత్తు లేదు. బ్రహ్మ కేవలము నిత్యానందమయము. అనంతము, అవ్యయము, శాంతము, ఏకరూపము, అనామయము; నాకన్న వేరుగా ఏదైన ఉన్నచో అది నిర్జలప్రదేశములోని ఎండమావివలె మిథ్య. వంధ్యాకుమార వచనమందు భయమేమిటి? కుందేటికొమ్ముచే సర్పము చంపబడినచో జగత్తున్నది. (అదిలేదు - ఇది లేదని భావము) ఎండమావిలో నీరు త్రాగి తృప్తుడైనచో జగత్తున్నది. మనిషియొక్క కొమ్ముచే ఎవడైన నష్టుడైనచో ఈ జగత్తున్నది. గంధర్వనగరము సత్యమైనచో ఈ జగత్తు సత్యము. ఆకాశమందు నీలిమ ఉన్నచో జగత్తు సత్యమగును. ముత్యపు చిప్పను చూచి భ్రాంతిపడిన వెండితో భూషణము అగుచో జగత్తు ఉండును. (ఇవన్నియు అసంభవమైన ఉదాహరణములు - అట్లే జగిత్తుకూడ అనిత్యము - అసంభవము అని భావము)

మం. శ్లో॥ రజ్జుసర్పేణ దష్టశ్చేన్నరో భవతు సంసృతిః, జాతరూపేన బాణేన జ్వాలాగ్నౌ నాశితే జగత్ [77] వింధ్యాటవ్యాం పాయసాన్న మస్తిచే జ్జగదుద్భవః, రంభాస్తంభేన కాష్ఠేన పాకే సిద్ధే జగద్భవేత్ [78] సద్యః కుమారికా రూపైః పాకే సిద్ధే జగద్భవేత్, చిత్రస్థదీపైస్తమసో నాశశ్చే దస్త్విదంజగత్ [79] మాసాత్పూర్వం మృతో మర్త్యో హ్యాగతశ్చేద్భవేజ్జగత్, తక్రం క్షీరస్వరూపం చేత్క్వచి న్నిత్యం జగద్భవేత్ [80]

తా:- త్రాడునుచూచి అనుకొన్న పాముచే నరుడు కరువబడినచో సంసారము నిజము. బంగారుమయమైన బాణముతో జ్వాలాగ్నియందు నాశమైనచో జగత్తుండును. వింధ్యాటవియందు పాయసాన్నముండుచో జగత్తుండును. అరటిబోదెలోని కఱ్ఱతో వంటఅగుచో జగత్తుండును. అప్పటికప్పుడు కుమారికారూపములతో వంట అయినచో జగత్తుండును. బొమ్మలలోని దీపములతో చీకటిపోయినచో జగత్తుండును. నెలక్రిందట చనిపోయిన మనిషి తిరిగి వచ్చినచో జగత్తుండును. మజ్జిగ పాలవలెనయినచో జగత్తు నిత్యముగానుండును.

మం. శ్లో॥ గోస్తనాదుద్భవం క్షీరం పునరారోపణే జగత్, భూరజోఽబ్ధౌ సముత్పన్నం జగద్భ

అసత్తే. నేను సచ్చిదానందమాత్రుడను. ఈ జగత్తు పుట్టలేదు. నేనే ఆత్మను. చిదానందుడను, ఇతర సంసారదృష్టులు లేవు. నేను ఆనందరూపుడను, చిద్ఘనానందవిగ్రహుడను, ఈ సర్వము జ్ఞానాకారము. నేను అద్వయుడను, జ్ఞానానందుడను, సర్వప్రకాశరూపుడను, సర్వభావస్వరూపుడను, నేనే ఎల్లప్పుడును ప్రకాశించుచున్నాను. అన్న దెట్లు అసత్తగును? నీవును ఈ రీతిగా పరబ్రహ్మవే. చిన్మయానందరూపుడవే. చిదాకారము, చిదాకాశము, పరమసుఖము చిత్తే; నేను ఆత్మను, అసతుడుకాను నేను కూటస్థుడను, పరమగురుడను

మం.శ్లో॥సచ్చిదానందమాత్రోఽహమనుత్పన్న మిదంజగత్, కాలం నాస్తి జగన్నాస్తి మాయా ప్రకృతి రేవ న [63] అహమేవ హరి స్సాక్షా దహ మేవ సదాశివః, శుద్ధచైతన్యభావోహగ్ం శుద్ధసత్వానుభావనః[64] అద్వయానందమాత్రోఽహం చిద్ఘనైకరసోఽస్మ్యహమ్, సర్వం బ్రహ్మైవ సతతగ్ం సర్వం బ్రహ్మైవ కేవలమ్ [65] సర్వం బ్రహ్మైవ సతతగ్ం సర్వం బ్రహ్మైవ చేతనమ్, సర్వాంతర్యామి రూపోహగ్ం సర్వసాక్షిత్వ లక్షణః [66]

తా: నేను సచ్చిదానందమాత్రుడను. ఈ జగత్తు పుట్టలేదు, కాలములేదు, జగత్తు లేదు, మాయాప్రకృతి లేదు. నేనే హరిని, సదాశివుడను, శుద్ధచైతన్యభావుడను, శుద్ధసత్వానుభావనుడను. నేను అద్వయానందమాత్రుడను, చిద్ఘనైకరసుడను, అంతయు బ్రహ్మమే, అంతయు కేవలము బ్రహ్మమే; అంతయు బ్రహ్మయే, చేతనమంతయు బ్రహ్మయే, నేను సర్వాంతర్యామిరూపుడను, సర్వసాక్షిత్వలక్షణుడను.

మం.శ్లో॥పరమాత్మా పరంజ్యోతిః పరంధామ పరాగతిః, సర్వవేదాంత సారోఽహగ్ం సర్వశాస్త్ర సునిశ్చితః [67] యోగానందస్వరూపోఽహం ముఖ్యానందమహోదయః, సర్వజ్ఞాన ప్రకాశోఽస్మి ముఖ్యవిజ్ఞాన విగ్రహః [68] తుర్యాతుర్య ప్రకాశోఽస్మి తుర్యాతుర్యాది వర్జితః, చిద క్షరోఽహం సత్యోఽహం వాసుదేవోఽజరోఽ మరః [69]

తా:- పరమాత్మ, పరంజ్యోతి పరంధామ, పరాగతి. సర్వవేదాంతసారము నేనే. సర్వశాస్త్ర నిశ్చయము నేనే యోగానందస్వరూపుడను, ఆనందమహోదయమును, సర్వజ్ఞాన ప్రకాశుడను, జ్ఞానవిగ్రహుడను, తుర్యాతుర ప్రకాశుడను, తుర్యాతుర్యవర్జితుడను, చిదక్షరుడను, సత్యుడను, వాసుదేవుడను, అజరుడను, అమరుడను.

మం.శ్లో॥ అహంబ్రహ్మచిదా కాశం నిత్యం బ్రహ్మ నిరంజనమ్। శుద్ధం బుద్ధం సదాముక్తమ నాత్మకమరూపకమ్[70] సచ్చిదానందరూపోఽహమనుత్పన్న మిదం జగత్, సత్యాసత్యం జగన్నాస్తి సంకల్ప కలనాదికమ్ [71] నిత్యానందమయం బ్రహ్మ కేవలగ్ం సర్వదా స్వయమ్, అనంతమవ్యయగ్ం శాంత మేకరూప మనామయమ్ [72] మత్తోఽన్యద స్తి

చేన్మిథ్యా యథామరుమరీచికా, వంధ్యాకుమారవచనే భీతిశ్చేదస్తికించన [73] శశశృంగేణ నాగేంద్రో మృతశ్చేజ్జగదస్తి తత్, మృగతృష్ణాజలం పీత్వా తృప్తశ్చేదస్త్విదం జగత్ [74] నరశృంగేణ నష్టశ్చేత్కశ్చిదస్త్విదమేవ హి, గంధర్వనగరే సత్యే జగద్భవతి సర్వదా [75] గగనే నీలిమాసత్యే జగత్సత్యం భవిష్యతి, శుక్తికారజతం సత్యం భూషణం చేజ్జగద్భవేత్ [76]

తా:- నేను చిదాకాశమను, బ్రహ్మను, నిత్యను, నిరంజనము, శుద్ధము, బుద్ధము, సదాముక్తము, అనాత్మకము, అరూపకమునైన బ్రహ్మను. నేను సచ్చిదానందరూపుడను, జగత్తు అనుత్పన్నము. సంకల్పకలనము, సత్యాసత్యమునైన జగత్తు లేదు. బ్రహ్మ కేవలము నిత్యానందమయము. అనంతము, అవ్యయము, శాంతము, ఏకరూపము, అనామయము; నాకన్న వేరుగా ఏదైన ఉన్నచో అది నిర్జలప్రదేశములోని ఎండమావివలె మిథ్య. వంధ్యాకుమార వచనమందు భయమేమిది? కుందేటికొమ్ముచే సర్పము చంపబడినచో జగత్తున్నది. (అదిలేదు - ఇది లేదని భావము) ఎండమావిలో నీరు త్రాగి తృప్తుడైనచో జగత్తున్నది. మనిషియొక్క కొమ్ముచే ఎవడైన నష్టుడైనచో ఈ జగత్తున్నది. గంధర్వనగరము సత్యమైనచో ఈ జగత్తు సత్యము. ఆకాశమందు నీలిమ ఉన్నచో జగత్తు సత్యమగును. ముత్యపు చిప్పను చూచి భ్రాంతిపడిన వెండితో భూషణము అగుచో జగత్తు ఉండును. (ఇవన్నియు అసంభవమైన ఉదాహరణములు - అట్లే జగిత్తుకూడ అనిత్యము - అసంభవము అని భావము)

మం.శ్లో॥ రజ్జుసర్పేణ దష్టశ్చేన్నరో భవతు సంసృతిః, జాతరూపేన బాణేన జ్వాలాగ్నౌ నాశితే జగత్ [77] వింధ్యాటవ్యాం పాయసాన్నమస్తిచేజ్జగదుద్భవః, రంభాస్తంభేన కాష్ఠేన పాకే సిద్ధే జగద్భవేత్ [78] సద్యః కుమారికారూపైః పాకే సిద్ధే జగద్భవేత్, చిత్రస్థదీపైస్తమసో నాశశ్చేదస్త్విదంజగత్ [79] మాసాత్పూర్వం మృతో మర్త్యో హ్యాగతశ్చేద్భవేజ్జగత్, తక్రం క్షీరస్వరూపం చేత్క్వచిన్నిత్యం జగద్భవేత్ [80]

తా:- త్రాడునుచూచి అనుకొన్న పాముచే నరుడు కరువబడినచో సంసారము నిజము. బంగారుమయమైన బాణముతో జ్వాలాగ్నియందు నాశమైనచో జగత్తుండును. వింధ్యాటవియందు పాయసాన్నముండుచో జగత్తుండును. అరటిబోదెలోని కర్రతో వంటఅగుచో జగత్తుండును. అప్పటికప్పుడు కుమారికారూపములతో వంట అయినచో జగత్తుండును. బొమ్మలలోని దీపములతో చీకటిపోయినచో జగత్తుండును. నెలక్రిందట చనిపోయిన మనిషి తిరిగి వచ్చినచో జగత్తుండును. మజ్జిగ పాలవలెనయినచో జగత్తు నిత్యముగానుండును.

మం.శ్లో॥ గోస్తనాదుద్భవం క్షీరం పునరారోపణే జగత్, భూరజోఽబ్ధౌ సముత్పన్నం జగద్భ

వతు సర్వదా [81] కూర్మరోమ్ణా గజేబద్ధే జగదస్తు మదోత్కటే, నాళస్థతంతునా మేరు శ్చాలితశ్చే జ్జగ గ్భవేత్ [82] తరంగమాలయా సింధుర్బద్ధశ్చే దస్త్విదం జగత్, అగ్నేరధ శ్చే జ్జ్వలనం జగ ద్భవతు సర్వధా [83] జ్వాలావహ్నిః శ్శీతళశ్చే దస్తిరూప మిదం జగత్, జ్వాలాగ్ని మండలే పద్మవృద్ధి శ్చే జ్జగద స్త్విదమ్ [84]

తా:- ఆవు పొదుగునుండి పితికిన పాలు తిరిగి పొదుగులోనికి వెళ్ళినచో జగత్తుండును. పరాగము సముద్రములో కల్గినచో జగత్తెప్పుడునుండును. తాబేలు రోమములచే మదించిన ఏనుగుకట్టబడినచో జగత్తుండును. తామరకాడలోని దారముతో మేరువుకదపబడినచో జగత్తుండును. తరంగమాలచే సముద్రము కట్టుటకు వీలైనచో జగత్తుండును. అగ్నికి క్రిందువైపుగామంట (జ్వాల) ఉంచుచో జగత్తుండును. అగ్నిజ్వాల చల్లగానుండుచో జగత్తునకు రూపముండును. జ్వాలాగ్ని మండలమున పద్మవృద్ధి జరిగినచో జగత్తుండును.

మం.శ్లో॥ మహచ్చైచ్ఛలేంద్రనీలం వాస్పంభవశ్చేదిదం జగత్, మేరురాగత్య పద్మాక్షే స్థిత శ్చేద స్త్విదం జగత్ [85] నిగిరి శ్చే ద్భృంగ సూను ర్మేరు శ్చలవ దస్త్విదమ్, మశకేన హతే సింహే జగ త్సత్యం తదాఽస్తుతే [86] అణుకోటర విస్తీర్ణే త్రైలోక్యం చేజ్జగద్భవేత్, తృణానలశ్చ నిత్యశ్చే త్క్షణికం త జ్జగద్భవేత్ [87] స్వప్న దృష్టం చ యద్వస్తు జాగరే చే జ్జగద్భవః, నదీవేగో నిశ్చల శ్చే త్కేనాపీదం జగద్భవేత్ [88] క్షుధితస్యాగ్నిః భోజ్యశ్చేత్ నిమిషం కల్పితం భవేత్, జాత్యంధై రత్న విషయ స్సుజ్ఞాతశ్చేజ్జగత్సదా [89] నపుంసక కుమార స్య స్త్రీసుఖంచే ద్భవేజ్జగత్, నిర్మిత శ్శశశృంగేణ రథ శ్చేజ్జగ దస్తి తత్ [90]

తా:- ఇంద్రనీలపర్వతము నీటిలో పుట్టినచో మేరువువచ్చి పద్మమున ఉన్నచో జగత్తుండును. తుమ్మెద కూయకుండినను, మెరువు చలించినను, దోమచే సింహము చంపబడినను జగిత్తు సత్యమగును. అణుపరిమాణముకల రంధ్రమున జగత్తుండగల్గినచో, గడ్డిపరకనున్న నిప్పు చాలసేపుండుచో, జగత్తు క్షణమైననుండును. కలలో చూచిన వస్తువు మేల్కాంచిన తర్వాత ఉన్నచో, నదీవేగము కదలకున్నచో జగత్తుండును. ఆకలిగొన్నవానికి అగ్ని ఆహారమయినచో, పుట్టుగ్రుడ్డివారిచే రత్న విషయము తెలియబడినచో జగత్తు నిత్యమగును. నపుంసక కుమారునికి స్త్రీ సుఖము తెలిసినచో, శశశృంగముచే రథము నిర్మింపబడినచో జగత్తు సత్యమగును.

మం.శ్లో॥ సద్యోజాతాతు యాకన్యా భోగయోగ్యా భవేజ్జగత్, వంధ్యా గర్భాప్తిత సౌఖ్యం జాతం చేద స్త్విదం జగత్ [91] కాకోవా హంసవ ద్గచ్ఛే జ్జగ ద్భవతు నిశ్చలమ్. మహా ఖరోవా సింహేన యుధ్యతే చే జ్జగత్ స్థితిః [92] మహాఖరో గజగతిం గత శ్చే జ్జగదస్తు తత్, సంపూర్ణ చంద్ర స్సూర్యశ్చే జ్జగ ద్భాతు స్వయం జడమ్ [93] చంద్ర సూర్యాది కౌత్యక్త్వా రాహుశ్చే ద్దృశ్యతే జగత్, భ్రష్టబీజసముత్పన్న వృద్ధి శ్చే జ్జగ దస్తుతత్ [94]

తా:- అప్పుడేకప్పుడు పుట్టినకన్య భోగయోగ్య అయినచో, వంధ్యాసుతునివలన సౌఖ్యము కల్గినచో, జగత్తుండును. కాకి హంసవలె ఎగురగల్గినచో, గాడిద సింహముతో యుద్ధముచేయగల్గినచో జగత్తునకు స్థితికల్గును. గాడిదకు ఏనుగువంటి గమనము కల్గినను, పూర్ణచంద్రుడు సూర్యుడైనను, జడమైన జగత్తు స్వయముగా భాసించును. చంద్రసూర్యులను వదలి రాహువు కనబడినచో, వేయించిన విత్తనములు మొలచినను జగత్తుండును.

మం.శ్లో॥ దరిద్రో ధనికానాం చ సుఖం జానాతి చే జ్జగత్. శునా వీర్యేణ సింహస్తు జితో యది జగత్తదా [95] జ్ఞానినో హృదయా మూఢైః జ్ఞాతంచే త్కల్పనం తదా, శ్వానేన సాగరే పీతే నిశ్శేషేణ మనో భవేత్ [96] శుద్ధాకాశో మనుష్యేషు పతితశ్చే త్తదాజగత్, భూమౌ వా పతితం వ్యోమ వ్యోమపుష్పం సుగంధకమ్ [97] శుద్ధాకాశే వనే జాతే చలితే తు తదా జగత్, కేవలే దర్పణే నాస్తి ప్రతిబింబం తదా జగత్ [98].

తా:- దరిద్రుడు ధనికులయొక్క సుఖము నెరిగినచో, కుక్క బలముచే సింహమును గెలిచినను, జగత్తుండును. జ్ఞానియొక్క హృదయము మూఢులచే తెలియబడినను, కుక్క సముద్రమును నిశ్శేషముగా త్రాగినను, మనస్సుండును. శుద్ధాకాశము మనుష్యులపై బడినను, ఆకాశము భూమిపై పడినను, ఆకాశమున పుట్టిన పువ్వు పరిమళించినను, శుద్ధాకాశమున వనము పుట్టినను, కేవలము అద్దమందు (బింబములేకుండా) ప్రతిబింబమున్నచో జగత్తుండును.

మం.శ్లో॥ అజకుక్షౌ జగన్నాస్తి హ్యాత్మకుక్షౌ జగ న్నహి, సర్వదా భేదకలనం ద్వైతాద్వైతం న విద్యతే [99] మాయాకార్య మిదం భేద మస్తిచే ద్బ్రహ్మభావనమ్, దేహోఽహమితి దుఃఖం చేద్బ్రహ్మాహమితి నిశ్చయః [100] హృదయగ్రంథి రస్తిత్వే ఛేదనే బ్రహ్మచక్రకం, సగ్ంశయే సమనుప్రాప్తే బ్రహ్మనిశ్చయ మాశ్రయేత్ [101] అనాత్మరూప చోర శ్చేదాత్మ రత్నస్య రక్షణం, నిత్యానందమయం బ్రహ్మ కేవలగ్ం సర్వదా స్వయమ్ [102] ఏవ మాది సుదృష్టాంతై స్సాధితం బ్రహ్మమాత్రకం, బ్రహ్మైవ సర్వభవనం భువనం నామ సంత్యజ [103] అహం బ్రహ్మేతి నిశ్చిత్య అహం భావం పరిత్యజ, సర్వ మేవ లయం యాతి సుప్తహస్తస్థ పుష్పవత్ [104] నదేహో నచ కర్మాణి సర్వం బ్రహ్మైవ కేవలమ్, నభూతం నచ కార్యంచ నచావస్థా చతుష్టయమ్ [105] లక్షణా త్రయ విజ్ఞానగ్ం సర్వం బ్రహ్మైవ కేవలమ్, సర్వవ్యాపార ముత్సృజ్య అహం బ్రహ్మేతి భావయ [106]

తా:- జగత్తు నేక కడుపులోలేదు, తన కడుపులోనులేదు, భేదబుద్ధి, ద్వైతాద్వైతములేదు. మాయాకారమైన ఈ భేదమున్నచో బ్రహ్మభావనయుండదు. నేను దేహమనుకొన్నచో దుఃఖము. నేనే బ్రహ్మను అను నిశ్చయముండవలెను. హృదయగ్రంథియున్నచో దానిని భేదించునది బ్రహ్మమను చక్రము. సంశయము కల్గినపుడు బ్రహ్మ నిశ్చయము నాశ్రయింపవలెను. అనాత్మరూపచోరుడున్నందున ఆత్మ రత్నమును రక్షింపవలెను. బ్రహ్మ కేవలము నిత్యానందమయము, తానే. ఈ మొదలైన మంచి దృష్టాంతములచే బ్రహ్మ సాధింపబడును. సర్వజగత్తు బ్రహ్మమే, లోకమే అను పేరు వదలుము. నేనే బ్రహ్మను అని నిశ్చయించుకొని, అహంభావమును వదలుము. నిదురించువాని చేతిలోని పువ్వువలె అన్నియు లయమగును. దేహములేదు, కర్మలులేవు, సర్వము కేవలము బ్రహ్మమే. భూతము, కార్యము, అవస్థా చతుష్టయములేదు. లక్షణాత్రయ విజ్ఞానము కేవలము బ్రహ్మమే. సర్వవ్యాపారములను వదలి, "అహం బ్రహ్మ" నేనే బ్రహ్మనని భావించుము.

మం.శ్లో॥ అహం బ్రహ్మ న సందేహో హ్యహం బ్రహ్మ చిదాత్మకమ్, సచ్చిదానందమాత్రోఽ
హ మితి నిశ్చిత్య తత్త్యజ (107) శాంకరం తు మహాశాస్త్రం నదేయం యస్య కస్యచిత్,
నాస్తికాయ కృతఘ్నాయ దుర్వృత్తాయ దురాత్మనే(108) గురుభక్తివిశుద్ధాంతఃకరణాయ
మహాత్మనే, సమ్యక్పరీక్ష్య దాతవ్యం మాసగ్ం షాణ్మాసవత్సరమ్ (109) సర్వోపనిషద
భ్యాసం దూరతస్త్యజ్య సాదరమ్, తేజోబిందూపనిషదమభ్యసేత్సర్వదా ముదా(110)సకృద
భ్యాసమాత్రేణ బ్రహ్మైవ భవతి స్వయ మిత్యుపనిషత్ (111) (తేజోబిందూపనిషత్సమాప్తా)

తా:- నేనే బ్రహ్మము, సందేహములేదు, నేనే చిదాత్మక బ్రహ్మను సచ్చిదానందమాత్రుడను, అని నిశ్చయించి అజ్ఞానమును వదలుము. శంకరసంబంధమైన మహా శాస్త్రము ఎవనికో యొకనికియ్యరాదు. నాస్తికునికి, కృతఘ్నునికి, దుర్వృత్తునికి, దురాత్మునికి అసలియ్యరాదు. గురుభక్తి విశుద్ధమైన అంతఃకరణ కల్గిన, ఉదారాశయములు కల్గిన శిష్యునికి నెలయో, ఆరు నెలలో, సంవత్సరమో పరీక్షించి, ఇయ్యవలెను, సర్వోపనిషదభ్యాసమును వదలి, ఆదరముతో తేజోబిందూపనిషత్తు నభ్యసించవలెను. ఒక్కసారి అభ్యసించినంతమాత్రాన తాను బ్రహ్మయే అగును, అని ఉపనిషదుక్తి, సూక్తి. ఇది తేజోబిందూపనిషదర్థము.

(కృష్ణయజుర్వేద శాంతి పాఠము పేజి 528 చూడుము) (ఈ తేజోబిందూపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు, తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M.A.Ph:D గారు)

# నా ద బిం దూ ప ని ష త్ - 38

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 527 చూడుము)

శ్లో॥ వైరాజా త్మో పాసనయా సంజాత జ్ఞానవహ్నినా
దగ్ధ్వా కర్మత్రయం యాతి యత్పదం యాతి తద్భజే॥

తా. వైరాజమైన ఆత్మోపాసనచే కలిగిన జ్ఞానమను వహ్నిచే కర్మత్రయమును (ఆగామి సంచిత ప్రారబ్ధములను) దహించి ఏ పదమును పొందునో దానిని సేవింతును

మం. శ్లో॥ ఓం. అకారో దక్షిణః పక్ష ఉకార స్తూత్తర స్స్మృతః
మకారః పుచ్ఛమిత్యాహు రర్ధమాత్రాతు మస్తకమ్॥ (1)

తా. ఓంకారమను హంస పక్షికి) అకారము కుడిరెక్క ఉకారము ఎడమరెక్క మకారము తోక అర్ధమాత్రయే మస్తకము

మం. శ్లో పాదాదికం గుణా స్తస్య శరీరం తత్త్వ ముచ్యతే
ధర్మో ఽస్య దక్షిణం చక్షు రధర్మోధో ఽపరః స్మృతమ్ (2)

తా. (ఆ హంసపక్షికి) పాదములే గుణములు శరీరమే ప్రణవతత్త్వము దానియొక్క కుడి కన్ను ధర్మము ఎడమ కన్ను అధర్మము

మం. శ్లో॥ భూర్లోకః పాదయో స్తస్య భువర్లోకస్తు జానునీ
సువర్లోకః కటీ దేశే నాభిదేశే మహర్జగత్॥ (3)

తా. ఆ ప్రణవ హంసపక్షియొక్క పాదములు భూర్లోకము జానువులు భువర్లోకము కటిప్రదేశము సువర్లోకము నాభిప్రదేశము మహర్లోకము

మం. శ్లో జనోలోకస్తు హృదయే కంఠే లోక స్తప స్తతః
భ్రువో ర్లలాట మధ్యేతు సత్యలోకో వ్యవస్థితః (4)

తా:- దాని హృదయము జనోలోకము. కంఠము తపోలోకము. భ్రూమధ్యభాగములో సత్యలోకమున్నది.

మం. శ్లో॥ సహస్రారమితి వాత్ర మంత్ర ఏష ప్రదర్శితః।
ఏవమేతాం సమారూఢో హంసయోగ విచక్షణః ॥ (5)

తా:- దాని సహస్రార భాగములో ప్రణవమంత్రము ప్రదర్శితమైయున్నది. ఈ ప్రణవ మంత్రపక్షిని ఆధిరోహించినవాడు హంసయోగ విచక్షణుడు.

మం. శ్లో॥ నభిద్యతే కర్మచారైః పాపకోటి శతైరపి।
ఆగ్నేయీ ప్రథమా మాత్రా వాయవ్యేషా తథా పరా॥ (6)

తా:- ప్రణవోపాసనను శతకోటి పాపకర్మలుగూడ బాధించలేవు. ప్రణవముయొక్క మొదటి మాత్ర అగ్ని దేవతాకము. రెండవ మాత్ర వాయుదేవతాకము

మం. శ్లో॥ భానుమండల సంకాశా భవేన్మాత్రా తథోత్తరా।
పరమాచార్ధ మాత్రాయా వారుణీం తాం విదుర్బుధాః॥ (7)

తా:- ఓంకారముయొక్క ఉత్తరమాత్ర సూర్యమండలమువలె ప్రకాశించును, పరమమైన అర్ధమాత్రను, వరుణదేవతాకముగా పండితులెరుగుదురు.

మం. శ్లో॥ కాలత్రయేఽపి యస్యేమా మాత్రా నూనం ప్రతిష్ఠితాః।
ఏష ఓంకార ఆఖ్యాతో ధారణా భిర్నిబోధత॥ (8)

తా :- త్రికాలములను భూత భవిష్యత్ వర్తమానకాలములందును, ఇన్ని మాత్రలతో ఓంకారము ప్రతిష్ఠితమైయున్నది. నిరంతర ధారణాభ్యాసమువలననే ఓంకారతత్త్వము విశదమగుచున్నది.

మం. శ్లో॥ ఘోషిణీ ప్రథమా మాత్రా విద్యున్మాత్రా తథా పరా।
పతంగినీ తృతీయాస్యా చ్చతుర్థీ వాయువేగినీ॥ (9)

తా:- (ప్రణవమునకు పన్నెండు మాత్రలు ప్రసిద్ధములుగా నున్నవి. వాని పేర్లు వరుసగా చెప్పుచున్నారు) 1) ప్రథమ మాత్ర ఘోషిణీ 2) ద్వితీయ మాత్ర విద్యుత్తు 3) తృతీయ మాత్ర పతంగిని 4) చతుర్థ మాత్ర వాయువేగిని.

మం. శ్లో॥ పంచమీ నామధేయాతు షష్ఠీచైంద్ర్యభి ధీయతే।
సప్తమీ వైష్ణవీ నామ అష్టమీ శాంకరీతి చ॥ (10)

తా:- 5) పంచమ మాత్ర నామధేయ, 6) షష్ఠ మాత్ర ఐంద్రి 7) సప్తమ మాత్ర వైష్ణవి, 8) అష్టమ మాత్ర శాంకరి.

మం. శ్లో॥ నవమీ మహతీ నామ ధృతిస్తు దశమీ మతా।
ఏకాదశీ భవేన్నారీ బ్రాహ్మీతు ద్వాదశీ పరా॥ (11)

తా:- 9) నవమమాత్ర మహతి, 10) దశమ మాత్ర ధృతి 11) ఏకాదశమాత్ర నారి, 12) ద్వాదశ మాత్ర బ్రాహ్మి.

మం శ్లో॥ ప్రథమాయాంతు మాత్రాయాం యది ప్రాణై ర్వియుజ్యతే,
భరతే వర్షరాజాఽసౌ సార్వభౌమః ప్రజాయతే॥ (12)

తా:- (ప్రణవోపాసకులకు మరణించిన పిమ్మట కలుగు ఫలములను చెప్పుచున్నారు) ప్రథమ మాత్రలో మరణించినవాడు, భారతదేశములో సార్వభౌముడుగా తిరిగి జన్మించును.

మం. శ్లో॥ ద్వితీయాయాం సముత్క్రాంతో భవేద్యక్షో మహాత్మవాన్।
విద్యాధరః తృతీయాయాం గాంధర్వస్తు చతుర్థికా॥ (13)

తా:- ద్వితీయ మాత్రలో దేహము విడిచినవాడు యక్షగణములో మహాత్ముడుగా జన్మించుచున్నాడు తృతీయ మాత్రలో ప్రాణము విడిచినవాడు విద్యాధరుడుగా జన్మించుచున్నాడు. చతుర్థమాత్రలో చనిపోయినవాడు గంధర్వుడుగా జన్మించుచున్నాడు.

మం. శ్లో॥ పంచమ్యా మథ మాత్రాయాం యదిప్రాణై ర్వియుజ్యతే।
ఉషిత స్సహ దేవ త్వం సోమలోకే మహీయతే॥ (14)

తా:- పంచమ మాత్రలో ప్రాణములను విడిచినవాడు, చంద్రలోకమున దేవత్వముతో నివసించుచున్నాడు

మం. శ్లో॥ షష్ఠ్యా మింద్రస్య సాయుజ్యం సప్తమ్యాం వైష్ణ వం పదమ్,
అష్టమ్యాం వ్రజతే రుద్రం పశూనాంచ పతిం తథా॥ (15)

తా:- షష్ఠ మాత్రలో మరణించినవానికి దేవేంద్రసాయుజ్యము లభించుచున్నది. సప్తమ మాత్రలో మరణించినవానికి, వైష్ణవపదము ప్రాప్తించుచున్నది. అష్టమ మాత్రలో మరణించినవారు రుద్రలోకములో రుద్రుని, పశుపతిని పొందగలుగుచున్నారు.

మం. శ్లో॥ నవమ్యాంతు మహర్లోకం దశమ్యాంతు జనం వ్రజేత్।
ఏకాదశ్యాం తపోలోకం ద్వాదశ్యాం బ్రహ్మ శాశ్వతమ్॥ (16)

తా:- నవమ మాత్రలో మరణించినవారికి మహర్లోకప్రాప్తి కలుగుచున్నది. దశమమాత్రలో మరణించినవారు జనోలోకమును చేరుచున్నారు. ఏకాదశ మాత్రలో మరణించినవారు తపోలోకమును చేరుచున్నారు. ద్వాదశ మాత్రలో మరణించినవారు శాశ్వతమగు బ్రహ్మలోకమును పొందగల్గుచున్నారు.

మం. శ్లో॥ తతః పరతరం శుద్ధం వ్యాపకం నిర్మలం శివమ్।
సదోదితం పరం బ్రహ్మ జ్యోతిషా ముదయో యతః॥ (17)

తా:- ఆ పిమ్మట పరతరము, శుద్ధము, వ్యాపకము, నిర్మలము, శివము. ఎవనివలన జ్యోతిస్సులు పుట్టునో ఆ పరబ్రహ్మను పొందుదురు.

మం. శ్లో॥ అతీంద్రియం గుణాతీతం మనోలీనం యదా భవేత్।
అనూపమం శివం శాంతం యోగ యుక్త స్సదా విశేత్॥ (18)

తా:- యోగయుక్తుడు, ఇంద్రియములను జయించి, గుణాతీతుడై ఎప్పుడైతే మనస్సును లయమును చేయుచున్నాడో, అప్పుడే శివము, శాంతమునగు బ్రహ్మమును పొందుచున్నాడు.

మం. శ్లో॥ త ద్యుక్త స్తన్మయో జంతు శ్శనై ర్ముచ్యే [1] త్కలే జనమ్।
సంస్థితో యోగధర్మేణ సర్వ సంగ వివర్జితః॥ (19)

తా:- యోగయుక్తుడు, తన్మయుడు, సర్వసంగ వివర్జితుడునగు, యోగి యోగధర్మములోనున్నవాడై తన కులములోని జనులందరికి ముక్తి కల్గజేయును.

మం. శ్లో॥ తతో విలీన పాశోఽసౌ విమలః కమలా ప్రభుః।
తేనైవ బ్రహ్మభావేన పరమానంద మశ్నుతే॥ (20)

తా:- ఆ పిమ్మట సర్వపాశములను వదలించుకున్నవాడై, సూర్యునివలె నిర్మలుడై, ప్రకాశించును. ఆ బ్రహ్మభావముచేతనే జీవుడు పరమానందమును పొందును.

---

1. త్కలేబరం

మం. శ్లో॥ ఆత్మానం సతతం జ్ఞాత్వా కాలం నయ మహామతే।
ప్రారబ్ధమఖిలం భుంజ న్నోద్వేగం కర్తు మర్హసి॥ [21]

తా:- ఓ బుద్ధిమంతుడా! సతతము ఆత్మను తెలిసికొని, కాలమును గడుపవలయును, ప్రారబ్ధమును పూర్తిగా అనుభవించుచు, ఉద్వేగపడరాదు.

మం. శ్లో॥ ఉత్పన్నే ౽ప్యాత్మ విజ్ఞానే ప్రారబ్ధం నైవ ముంచతి।
తత్త్వజ్ఞానోదయా దూర్ధ్వం ప్రారబ్ధంనైవ విద్యతే॥ [22]

తా :- ఆత్మ విజ్ఞానము కల్గినంతలో ప్రారబ్ధము వదలదు. తత్త్వజ్ఞానోదయమైన పిమ్మట, ఇక ప్రారబ్ధముండదు.

మం. శ్లో॥ దేహాదీనామసత్వాత్తు యథా స్వప్నే విబోధతః।
కర్మ జన్మాంతరీయం యత్ ప్రారబ్ధ మితి కీర్తితమ్॥ [23]

తా :- స్వప్నమున దేహాదులు లేకున్నను జ్ఞానమెట్లు కల్గుచున్నదో, అట్లే జన్మాంతరీయమైన కర్మ ప్రారబ్ధముగానుండును.

మం. శ్లో॥ తత్తు జన్మాంతరా భావా త్పుంసో నైవాస్తి కర్హిచిత్।
స్వప్న దేహో యథా౽ధ్యస్త స్తథైవా౽యం హి దేహకః॥ [24]

తా:- పురుషునికి అదైతే జన్మాంతరములేనందున ఎప్పుడు నుండదు. స్వప్నములో దేహాధ్యాసయెట్లో అట్లే యీ దేహమును అధ్యాస మాత్రమే.

మం. శ్లో॥ అధ్యస్తస్య కుతో జన్మ జన్మాభావే కుతః స్థితిః।
ఉపాదానం ప్రపంచస్య మృద్భాండ స్యేవ పశ్యతి॥ [25]

తా :- అధ్యాసచేయబడినవానికి జన్మ యెట్లుండును? జన్మయే లేనిచో స్థితియేది? మట్టికుండవలెనే ప్రపంచమునకు ఉపాదానకారణమును చూడుము. ఉపాదానకారణమనగా ప్రధానకారణము- ఉదా:- కుండకు మట్టి, బట్టకు దారములు.

మం. శ్లో॥ అజ్ఞానం చేతి వేదాంతై స్తస్మిన్నష్టే క్వవిశ్వతా।
యథా రజ్జుం పరిత్యజ్య సర్పం గృహ్ణాతి వై భ్రమాత్॥ [26]

తా:- పూర్తిగా నట్టి యజ్ఞానము తొలగినచో, ప్రపంచమెక్కడ నున్నది? భ్రమవలన త్రాడును విడచి, సర్పము నేరీతిగా గ్రహించుచున్నాడో, అదే విధముగా సత్యమును మరచి మూఢబుద్ధి గలవాడు ఈ జగత్తును తెలిసికొనుచున్నాడు. త్రాడి తునకయను జ్ఞానము కలిగినచో, పాము అను భ్రమ తొలగిపోవుచున్నది.

మం. శ్లో॥ తద్వ త్సత్య మవిజ్ఞాయ జగత్పశ్యతి మూఢధీః।
రజ్జుఖండే పరిజ్ఞాతే సర్పరూపం న తిష్ఠతి॥ [27]

తా:- అట్లే నిజమెరుగలేక మూఢబుద్ధికలవాడు జగత్తును సత్యముగా చూచుచున్నాడు, త్రాడని తెలియగనే సర్పమను భ్రాంతి ఇక ఉండదుకదా.

మం. శ్లో॥ అధిష్ఠానే తథా జ్ఞాతే ప్రపంచే శూన్యతాం గతే।
దేహస్యాపి ప్రపంచత్వాత్ ప్రారబ్ధావస్థితిః కుతః॥ [28]

తా:- అధిష్ఠానముగానున్న ఆత్మను (బ్రహ్మమును) తెలిసికొన్నప్పుడు ప్రపంచము శూన్యత్వము పొందుచున్నప్పుడు, దేహముకూడ ప్రపంచమే కనుక (ప్రపంచమే శూన్యమైనపుడు) ప్రారబ్ధమెక్కడనుండును?

మం. శ్లో॥ అజ్ఞాన జన బోధార్థం ప్రారబ్ధమితి చోచ్యతే।
తతః కాలవశాదేవ ప్రారబ్ధేచ క్షయం గతే॥ [29]

తా:- అజ్ఞాన జనుల నిమిత్తమై ప్రారబ్ధమున్నదని చెప్పుచున్నారు. ఆ పిమ్మట కాలవశాత్తు ప్రారబ్ధము క్షయముకాగా.—

మం. శ్లో॥ బ్రహ్మ ప్రణవ సంధాన నాదో జ్యోతిర్మయ శ్శివః।
స్వయమావిర్భవే దాత్మా మేఘాపాయేఽంశు మానివ॥ [30]

తా:- అప్పుడు బ్రహ్మ ప్రణవముల సంధానమువలన నాదము కల్గును. అదే జ్యోతిర్మయుడైన శివుడు, మబ్బులు తొలగగానే సూర్యుడువలె స్వయముగా అవిర్భవించును. (పుట్టును.)

మం. శ్లో॥ సిద్ధాసన స్థితో యోగీ ముద్రాం సంధాయ వైష్ణవీం।
శృణుయాద్దక్షిణే కర్ణే నాదమంతర్గతం సదా॥ [31]

తా:- యోగియైనవాడు, సిద్ధాసనములో కూర్చుండి, వైష్ణవీ ముద్రను సంధించి, కుడిచెవినుండి, అంతర్గత నాదమును వినవలెను.

మం. శ్లో॥ అభ్యస్యమానో నాదోఽయం బాహ్యమావృణుతే ధ్వనిమ్।
పక్షా ద్విపక్ష మఖిలం జిత్వా తుర్యపదం వ్రజేత్॥ (32)

తా:- ఈ ప్రణవనాదమభ్యసింపబడునదై బాహ్యధ్వని నావరించును. పక్షమునుండి సమస్త విపక్షమును జయించి తురీయపదమును పొందవలెను.

మం. శ్లో॥ శ్రూయతే ప్రథమాభ్యాసే నాదో నానావిధో మహాన్।
వర్ధమానస్తథాభ్యాసే శ్రూయతే సూక్ష్మ సూక్ష్మ తః॥ (33)

తా:- ప్రథమాభ్యాస దశలో, ప్రణవనాదమును, అనేక విధమహానాదములుగా వినబడును. నిరంతరాభ్యాసము చేయగా, ప్రయత్నము వలెంచి సూక్ష్మాతి సూక్ష్మమైన నాదముగా వినబడును.

మం. శ్లో॥ ఆదౌ జలధి జీమూత భేరీ నిర్ఝర సంభవః।
మధ్యే మర్దళ శబ్దాభో ఘంటా కాహళజ స్తథా॥ (34)

తా:- ప్రారంభములో సముద్ర ఘోష, మేఘ గర్జనము, భేరీనినాదము, నదీప్రవాహశబ్దమువంటి ప్రణవ నాదములను వినును. సాధనమధ్యలో మద్దెలశబ్దము, ఘంటానాదము కాహళ శబ్దము వినును. (ఇవన్నియు ధ్యానము లోని దశలు.)

మం. శ్లో॥ అంతేతు కింకిణీ వంశ వీణా భ్రమర నిస్వనః।
ఇతి నానావిధా నాదా శ్రూయంతే సూక్ష్మసూక్ష్మతః॥ (35)

తా:- ప్రణవధ్యానముయొక్క అంత్యములో, కింకిణీ (చిరుమువ్వలు) నాదము, వేణుగాననాదము, వీణా నాదము, భ్రమర ఝుంకారనాదము మొదలగు నానావిధ నాదములు అత్యంత సూక్ష్మముగా వినబడును. (ఇవే చిత్కళలు)

మం. శ్లో॥ మహతి శ్రూయమాణేతు మహాభేర్యాదికధ్వనౌ।
తత్ర సూక్ష్మం సూక్ష్మతరం నాద మేవ పరామృశేత్॥ (36)

తా:- ధ్యాన స్థితిలో అధికముగా శ్రవణము చేయునప్పుడు మహాభేరీనాద శబ్దములు వినిపించును. అప్పుడు అత్యంత సూక్ష్మనాదములను గమనించవలెను.

మం. శ్లో॥ ఘనముత్సృజ్య వా సూక్ష్మే సూక్ష్మ ముత్సృజ్యవా ఘనే।
రమమాణ మపి క్షిప్తం మనో నాన్యత్ర చాలయేత్॥ (37)

తా:- సూక్ష్మనాదమును వినునప్పుడు, ఘననాదమును విడిచిపెట్టవలెను. ఘననాదమును వినునప్పుడు సూక్ష్మనాదమును విడిచిపెట్టవలెను. ఆ నాదమును విని ఆనందించు మనస్సును అన్యత్ర సంచరింపనీయకూడదు.

మం. శ్లో॥ యత్ర కుత్రాపి వా నాదే లగతి ప్రథమం మనః।
తత్ర తత్ర స్థిరీ భూత్వా తేన సార్థం విలీయతే॥ (38)

తా:- ఏదోయొక నాదమందు ముందుగా మనస్సు లగ్నమగును. అక్కడనే స్థిరమై దానితో లీనమగును.

మం. శ్లో॥ విస్మృత్య సకలం బాహ్యం నాదే దుగ్ధాంబువన్మనః।
ఏకీభూయాథ సహసా చిదాకాశే విలీయతే (39)

తా:- ప్రణవోపాసనలోని మనస్సు, సకల బాహ్య స్మృతులను విడిచిపెట్టి, క్షీర నీరములవలె ఏకమై చిదాకాశములో విలీనమగుచున్నది.

మం. శ్లో॥ ఉదాసీనః స్థితో భూత్వా సదాభ్యాసేన సంయమీ।
ఉన్మనీకారకం సద్యో నాదమేవావధారయేత్॥ (40)

తా:- సంయమియైన యోగి ఉదాసీనస్థితిలోనుండి, ఉన్మనీకారకమైన ప్రణవనాదమును సదా అభ్యాసము చేయుచు ఉపాసన చేయవలెను.

మం. శ్లో॥ సర్వచింతాం సముత్సృజ్య సర్వచేష్టా వివర్జితః।
నాదమేవానుసందధ్యా న్నాదే చిత్తం విలీయతే॥ (41)

తా:- సర్వచింతలను విడిచిపెట్టి, సర్వచేష్టలను విసర్జించి, ప్రణవనాదమును మాత్రమే అనుసంధానము చేయవలెను. ప్రణవనాదములో చిత్తము లయమును పొందుచున్నది.

మం. శ్లో॥ మకరందం పిబన్ భృంగో గంధాన్ నాపేక్షతే యథా।
నాదాసక్తం సదా చిత్తం విషయం నహి కాంక్షతే॥ (42)

తా:- పుష్పమునందలి మకరందమును పానము చేయుచు, తుమ్మెద, గంధమును అపేక్షింపని విధముగా, చిత్తము సదా ప్రణవనాదమునందు లగ్నమై బాహ్యవిషయములను వాంఛింపదు.

మం. శ్లో॥ బద్ధ స్సునాద గంధేన సద్య స్సంత్యక్త చాపలః।
నాదగ్రహణతశ్చిత్త మంతరంగం భుజంగమమ్ (43)

తా:- సునాదగంధముతో బద్ధుడై, చపలత్వమును విడిచిపెట్టినవాడు, నాగస్వరముతో పాము తన్మయత్వమును పొందునట్లు, ప్రణవనాద గ్రహణముతో చిత్తమును జయముసు చేయుచున్నాడు.

మం. శ్లో॥ విస్మృత్య విశ్వమేకాగ్రం కుత్ర చిన్న హి ధావతి।
మనోమత్త గజేంద్రస్య విషయోద్యాన చారిణః॥ (44)

తా:- ఉన్మత్తగజేంద్రము వనములో చపలముగా సంచరించు రీతిగా, విషయసుఖములయందు అలవాటు పడిన మనస్సు, విశ్వమును మరచినను ఏకాగ్రతను పొందకయున్నది.

మం. శ్లో॥ నియామన సమర్థోఽయం నినాదో నిశితాంకుశః।
నాదోఽంతరంగ సారంగబంధనే వాగురాయతే॥ (45)

తా:- నియమించుటకు (కట్టుబాటులో పెట్టుటకు) సమర్థమైన వాడియైన అంకుశమువంటిదీనినాదము. ఈ నాదము అంతరంగమను లేడిని కట్టుటకు వలవంటిది.

మం. శ్లో॥ అంతరంగ సముద్రస్య రోధే వేలాయతేఽపి చ।
బ్రహ్మ ప్రణవసంలగ్నవాదో జ్యోతిర్మయాత్మకః॥ (46)

తా:- జ్యోతిర్మయము, బ్రహ్మప్రణవములందు లగ్నమైన నాదము, అంతరంగమను సముద్రమును అదుపుచేయుట చెలియలికట్టవలె నగును.

మం. శ్లో॥ మన స్తత్ర లయం యాతి తద్విష్ణోః పరమం పదమ్।
తావ దాకాశసంకల్పో యావచ్ఛబ్దః ప్రవర్తతే॥ (47)

తా:- మనస్సు ఎచ్చట లయమును జెందునో అదియే విష్ణువుయొక్క సర్వోత్తమ స్థానమైయున్నది. (ఆకాశములో శబ్దములవలె మనస్సులో సంకల్పములు ప్రవర్తించుచున్నవి.) ఎంతకాలము శబ్దముండునో అంతకాలమే ఆకాశ సంకల్పముండును.

మం. శ్లో॥ నిశ్శబ్దం తత్పరం బ్రహ్మ పరమాత్మా సమీయతే।
నాదో యావన్మనస్తావ న్నాదాంతే తు మనోన్మనీ॥ (48)

తా:- నిశ్శబ్దమైన పరబ్రహ్మ పరమాత్మ ఏకమగును, నాదమున్నంతవరకే మనస్సుండును. నాదాంతమున మనోన్మనియగును. (అది దాని తర్వాతి యవస్థ)

మం. శ్లో॥ సశబ్దశ్చాక్షరే లీనో నిశ్శబ్దం పరమం పదమ్।
సదా నాదాను సంధానా త్సంక్షీణా వాసనాతు యా॥ (49)

తా:- ఆ శబ్దము అక్షరబ్రహ్మములో లీనమగును. నిశ్శబ్దమే పరమపదము. నిరంతరనాదాను సంధానము వలన సర్వ వాసనలు క్షీణించును.

మం. శ్లో॥ నిరంజనే విలీయేతే మనో వాయూ న సంశయః।
నాదకోటి సహస్రాణి బిందుకోటి శతానిచ॥ (50)

తా:- మనో వాయువులు నిరంజన బ్రహ్మములో లీనమైనప్పుడు. నాదకోటి సహస్రములు శతకోటి బిందువులుగూడ లీనమగుచున్నవి. ఇందులో సందేహములేదు.

మం. శ్లో॥ సర్వే తత్ర లయం యాంతి బ్రహ్మప్రణవనాదకే।
సర్వావస్థా వినిర్ముక్త సర్వచింతా వివర్జితః॥ (51)

తా:- బ్రహ్మ ప్రణవనాదములో సర్వము లయమును పొందుచున్నవి. యోగి సర్వావస్థల నుండి విముక్తుడై, సర్వ విచారములనుండి విడువడినవాడై -

మం. శ్లో॥ మృతవత్తిష్ఠతే యోగీ సముక్తో నాత్ర సంశయః।
శంఖ దుందుభి నాదంచ నశృణోతి కదాచన॥ (52)

తా:- మృతుడువలె నెవడుండునో ఆ యోగి ముక్తుడనుటలో సంశయములేదు. ఇక ఎప్పుడును శంఖ దుందుభినాదములను వినడు.

మం. శ్లో॥ కాష్ఠవద్ జ్ఞాయతే దేహ ఉన్మన్యావస్థయా ధ్రువమ్।
న జానాతి నశీతోష్ణం న దుఃఖం న సుఖం తథా॥ (53)

తా:- జీవుడు ఉన్మనీ స్థితిని (మనస్సును దాటినస్థితిని) పొందినపుడు దేహము నిక్కముగ కర్రవలె తోచును. అట్టి జ్ఞానికి శీతోష్ణములు, సుఖదుఃఖములు బాధనకురావు.

మం. శ్లో॥ సమానం నావమానంచ సంత్యక్త్వాథ సమాధినా।
అవస్థాత్రయ మన్వేతి న చిత్తం యోగిన స్సదా॥ (54)

తా:- యోగీశ్వరునియొక్క చిత్తము, సమాధిలో, మానావమానములను విడిచిపెట్టి, అవస్థాత్రయమును దాటును.

మం. శ్లో॥ జాగ్రన్నిద్రా విని ర్ముక్తః స్వరూపావస్థతా మియాత్॥ (55)

తా:- అట్టివాడు (పరిపక్వధ్యానాభ్యాసముచేత) జాగ్రదవస్థ, నిద్రావస్థ లేనివాడై స్వరూప (ఆత్మ) అవస్థను పొందును.

మం.శ్లో॥దృష్టిః స్థిరా యస్య వినా సదృశ్యం వాయుః స్థిరో యస్య వినా ప్రయత్నమ్। చిత్తం స్థిరం యస్య వినావలంబం స బ్రహ్మతారాంతరనాదరూప మిత్యుపనిషత్ (56)

(నాద బిందూపనిషత్సమాప్తా)

తా:- దృశ్యములేకున్నను ఎవని దృష్టి స్థిరముగానుండునో, ప్రయత్నము లేకుండగనే ఎవనికి వాయువు స్థిరముగానుండునో, అవలంబము (ఆధారము) లేకుండగనే ఎవని చిత్తము స్థిరముగానుండునో, అతడు బ్రహ్మతారాంతర నాదరూపమునందును. అని ఉపనిషత్తు (నాదబిందూపనిషత్తు సమాప్తము) (ఋగ్వేదశాంతిపాఠము పేజీ 527 చూడుము.)

(ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. -గట్టి సత్యనారాయణగుప్త)

# ధ్యానబిందూపనిషత్ - 39

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ528చూడుము)

## ప్రథమోఽధ్యాయః

మం.శ్లో॥ఓం.యది శైలసమం పాపం విస్తీర్ణం బహుయోజనం, భిద్యతే ధ్యానయోగేన నాన్యో భేదః కదాచన (1) బీజాక్షరం పరం బిందునాదం తస్యోపరిస్థితమ్, స శబ్దశ్చాక్షరే క్షీణే నిశ్శబ్దం పరమంపదమ్ (2) అనాహతంతు యచ్ఛబ్దం తస్య శబ్దస్య యత్పరం, తత్పరం విందతే యస్తు స యోగీ ఛిన్న సంశయః (3)

తా - పర్వతమంతగాని బహుయోజన విస్తీర్ణమైనట్టిగాని పాపమైనను ధ్యానయోగముచే నశించిపోవును మరియొక భేదోపాయముతో పనిలేదు — ఓంకారము పరమబీజాక్షరము బిందునాదములకు పైనన్నది ఆ ప్రణవ శబ్దాక్షరములు క్షీణింపగా నిశ్శబ్దమగు పరమపదము గానున్నది — ఎవర అనాహత చక్రములో వినిపించు శబ్దము (ప్రణవము) వినుచున్నరో అట్టి యోగ సంశయములేనివాడగుచున్నాడు

మం శ్లో వాలాగ్రశతసాహస్రం తస్యభాగస్య భాగినః తస్య భాగస్య భాగార్ధం తత్ష యేతు నిరంజనమ్[4] పుష్పమధ్యే యథా గంధః పయో మధ్యే యథా ఘృతమ్, తిలమధ్యే యథా తైలం, పాషాణే ష్వివ కాంచనమ్ [5] ఏవం సర్వాణి భూతాని మణౌ సూత్ర ఇవాత్మని, స్థిరబుద్ధి రసమ్మూఢో బహ్మవి ద్బ్రహ్మణి స్థితః [6] తిలానాంతు యథా తైలం పుష్పే గంధ ఇవా శ్రితః, పురుషస్య శరీరేతు సబాహ్యాభ్యంతరే స్థితః[7] వృక్షం తు సకలం విద్యా చ్ఛాయా తస్యైవ నిష్కళా, సకలే నిష్కళే భావే సర్వ త్రాత్మా వ్యవస్థితః[8]ఓమిత్యేకాక్షరం బ్రహ్మ ధ్యేయం సర్వముముక్షుభిః పృధి వ్యగ్నిశ్చ ఋగ్వేదో భూ రిత్యేవ పితామహః అకారేతు లయం ప్రాప్తే ప్రథమే ప్రణవాంశకే [9]

తా - వాలాగ్రము(తలవెంట్రుక)యొక్క లక్షాంశభాగమును పొందిన అంశమే ఈదేహములో అణురూపములోనున్న పరమాత్మ యోగములో మనస్సు లయించిన పిమ్మట బ్రహ్మచైతన్యములోనున్న యోగి నిరంజన భావమును పొందుచున్నాడు — పుష్పమందు గంధమువలెను పాలయందు నేయివలెను నువ్వులయందు నూనెవలెను రాళ్ళయందు బంగారమువలెను మణిహారమందు దారమువలె సమస్త ప్రాణులును ఆత్మయందు కూర్పబడియున్నవి స్థిరబుద్ధియు విజ్ఞుడును బ్రహ్మవేత్తయునగు వాడు అట్టి బ్రహ్మమునందు స్థితికలిగియుండును — నువ్వులయందు నూనెవలెను పుష్పమునందు గంధమువలెను మనుజుని శరీరమందు ఆ పరమాత్మ బాహ్యాభ్యంతరములందు వ్యాపించియున్నాడు — ఈ కనిపించుచున్నట్టి సర్వస్వమును వృక్షముగా తెలియుము ఆ వృక్షముయొక్క నీడను (ఛాయ) నిష్కళమైనదానినిగా గ్రహించుము సకలనిష్కళ భావములయందంతటను ఆత్మ వ్యాపించియున్నదని గ్రహించుము — ఓమ్ అను ఏకాక్షరరూపమగు పర బ్రహ్మ ముముక్షువులచేత ధ్యానము చేయదగినది ఈ ప్రణవముయొక్క ప్రథమాంశమయిన అకారములో భూమియు అగ్నియు ఋగ్వేదము భూ అను వ్యాహృతియు బ్రహ్మయు లీనమైయున్నవి

మం శ్లో॥అంతరిక్షం యజు ర్వాయుర్భువో విష్ణుర్జనార్దనః ఉకారేతు లయం ప్రాప్తే ద్వితీయే ప్రణవాంశకే[10]ద్యౌ స్సూర్య స్సామవేదశ్చ స్వరిత్యేవ మహేశ్వరః మకారేతు లయం ప్రాప్తే తృతీయే ప్రణవాంశకే [11] అకారః పీతవర్ణస్స్యా ద్రజోగుణ ఉదీరితః ఉకార స్సాత్త్విక శ్శుక్లో మకారః కృష్ణతామసః [12] అష్టాంగం చ చతుష్పాదం త్రిస్థానం పంచదైవతమ్॥ ఓంకారం యో నజానాతి బ్రాహ్మణో నభవేత్తు సః [13]

తా:- ఉకారము లయమైనప్పుడు అంతరిక్షము, యజుర్వేదము, వాయువు, భువ. అను వ్యాహృతి శ్రీ మహావిష్ణువు లీనమైయున్నవి. — ఈ ప్రణవముయొక్క తృతీయాంశమైన మకారమునందు, స్వర్గలోకము, సూర్యుడు, సామవేదము, స్వః అను వ్యాహృతి, మహేశ్వరుడు లీనమైయున్నవి. — అకారము పీతవర్ణములో రజోగుణముతో కూడియున్నది. ఉకారము శ్వేతవర్ణములో సాత్త్వికగుణముతో కూడియున్నది. మకారము నీల (నల్లని) వర్ణములో తమోగుణముతో కూడియున్నది.— (అకార, ఉకార, మకార, అర్ధమాత్ర, బిందు, నాద, కళ, కళా తీతములను) 8 అంగములచే ప్రకాశించునదియు, 4 పాదములుగలదియు, మూడు వ్యాహృతులను 8 స్థానములు గలదియు, అయిదుగురు అధిదేవతలు గలదియునగు ఓంకారము నెవ్వడు తెలియలేడో, అతడు బ్రాహ్మణుడు అని అనిపించుకొనడు.

మం.శ్లో॥ ప్రణవో ధను శ్శరో హ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే (14) అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మ యో భవేత్, నివర్తంతే క్రియా స్సర్వా స్తస్మిన్ దృష్టే పరావరే (15) ఓంకార ప్రభవా వేదా ఓంకార ప్రభవాః స్వరాః, ఓంకార ప్రభవం సర్వం త్రైలోక్యం సచరా చరమ్ (16) హ్రస్వోదహతి పాపాని దీర్ఘస్సంపత్ ప్రదోఽవ్యయః, అర్ధమాత్రా సమాయుక్తః ప్రణవో మోక్షదాయకః (17)

తా:- ప్రణవము ధనుస్సుగా మనస్సును బాణముగా బ్రహ్మను లక్ష్యస్థానముగా నియమించి జాగ్రత్త వృత్తితో భేదింపవలెను. బ్రహ్మస్వరూప లక్ష్యమునందు ప్రయోగించిన మనస్సనెడు బాణము బ్రహ్మమయమగుచున్నది. ఈ రీతిగా పరమాత్మయందును ప్రపంచమునందును సమభావముకలిగియున్నయెడల సర్వప్రపంచ కార్యములు నివృత్తిని పొందుచున్నవి.—ఓంకారమువలననే 4 వేదములు, షోడశ స్వరములు, మూడు లోకములు ఈ కనిపించు సర్వసృష్టి కలిగియున్నవి.—హ్రస్వమైన ప్రణవము పాపములను భస్మముచేయును. దీర్ఘప్రణవము సకలసంపదలను ప్రసాదించును. అర్ధమాత్రతోకూడిన ప్రణవము మోక్షము నొసంగును.

మం.శ్లో॥ తైలధారా మివాచ్ఛిన్నం దీర్ఘ ఘంటా నినాదవత్, అవాచ్యం ప్రణవస్యాగ్రం యస్తం వేద స వేదవిత్ (18) హృత్పద్మకర్ణికా మధ్యే స్థిరదీపనిభాకృతిమ్, అంగుష్ఠమాత్ర మచలం ధ్యాయే దోంకార మీశ్వరమ్ (19) ఇడయా వాయు మాపూర్య పూరయిత్వోదర స్థితమ్, ఓంకారం దేహమధ్యస్థం ధ్యాయే జ్జ్వాలావళీవృతమ్(20) బ్రహ్మాపూరక ఇత్యుక్తో విష్ణుః కుంభక ఉచ్యతే, రేచో రుద్ర ఇతి ప్రోక్తః ప్రాణాయామస్య దేవతాః (21)ఆత్మాన మరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్, ధ్యాననిర్మథనాభ్యాసా ద్దేవం పశ్యేన్నిగూఢ వత్ (22) ఓంకారధ్వనినాదేన వాయోస్సంహరణాంతికమ్, యావద్బలం సమాదధ్యా త్సమ్య జ్నాద లయావధి (23)

తా:- తైలధారవలె అవిచ్ఛిన్నమైనదియు, ఘంటానినాదమువలె దీర్ఘమైనదియు, అనిర్వచనీయమైనదియు నగు ప్రణవముయొక్క అగ్రమును ఎవడు తెలిసికొనునో, ఆతడు వేదము నెరింగినవాడగును.— హృదయపద్మము నందలి కర్ణికయందు నిశ్చలదీపమువలె ప్రకాశించువాడును, అంగుష్ఠమాత్ర ప్రమాణముకలవాడును. నిశ్చలుడును ప్రణవస్వరూపుడునునగు పరమేశ్వరుని ధ్యానించవలెను.— ఎడమవైపుననున్న ఇడానాడిచే వాయువును పూరించి ఆ వాయువును కుంభకమందు నిలిపి, దేహమధ్యమందు తేజోమయమైయున్న ఓంకారమును ధ్యానము చేయవలెను. ప్రాణాయామాధిదేవతలు: పూరకమునకు బ్రహ్మ. కుంభకమునకు విష్ణువు, రేచకమునకు రుద్రుడు. జీవాత్మను క్రింద నున్న అరణి కొయ్యగాను పరమాత్మను పైనున్న అరణి కొయ్యగాను భావించి, ధ్యానమనియెడు నిర్మథనాభ్యాసముతో గూఢముగానున్న పరమాత్మ దేవుని చూడవలెను.— అట్టి ఓంకార నాదముతో రేచకపూరక కుంభకాదుల నాదము లయించువరకు శక్తికొలదిగా యోగము చేయవలెను.

మం.శ్లో॥ గమాగమస్థం గమనాదిశూన్య మోంకార మేకం రవికోటిదీప్తమ్, పశ్యంతి యే సర్వ జనాంతరస్థం హంసాత్మకం తే విరజాభవంతి (24) యన్మనస్త్రిజగత్సృష్టి స్థితి వ్యసనకర్మ కృత్, తన్మనో విలయం యాతి తద్విష్ణోః పరమం పదమ్(25)అష్టపత్రంతు హృత్పద్మం ద్వాత్రింశత్కేసరాన్వితమ్, తస్యమధ్యే స్థితో భాను ర్భాను మధ్యే గత శ్శశీ (26) శశి మధ్య గతో వహ్నిర్వహ్ని మధ్యగతా ప్రభా, ప్రభామధ్యగతం పీఠం నానారత్న ప్రవేష్టితమ్ (27) తస్య మధ్యగతం దేవం వాసుదేవం నిరంజనమ్, శ్రీవత్సకౌస్తుభోరస్కం ముక్తామణి విభూషితమ్ (28) శుద్ధస్ఫటిక సంకాశం చంద్రకోటి సమప్రభమ్, ఏవం ధ్యాయేన్మహా విష్ణు మేవంవా వినయాన్వితః (29) అతసీపుష్ప సంకాశం నాభిస్థానే ప్రతిష్ఠితమ్, చతుర్భుజం మహావిష్ణుం పూరకేణ విచింతయేత్ (30)

తా:- గమనాగమనములందుండునదియు, వాస్తవముగ గమనాదులులేనిదియు, కోటిసూర్య ప్రకాశము కలదియు, సర్వజీవుల హృదయమునందుండునదియును, హంస స్వరూపమైనదియు, ఏకమైనదియునగు ఓంకారమును ఎవరు దర్శించుదురో వారు రజోగుణరహితులై మోక్షభాగులగుదురు.— మూడు జగత్తులయొక్క సృష్టిస్థితి లయ కర్మలకు ఏమనస్సు కారణభూతముగానున్నదో, ఆ మనస్సు లయమును పొందుటయే విష్ణుపదమని చెప్పబడును.— 8 దళములచేత ప్రకాశించు హృదయకమలము 32 కేసరములతోకూడియుండును. ఆ హృదయ కమలమధ్యమున సూర్యమండలము, ఆ సూర్యమండల మధ్యమున చంద్రమండలము, చంద్రమండలమధ్యమున అగ్నిమండలము. అగ్నిమండల మధ్యమున అవ్యయమగు ప్రభ. ఆ ప్రభామధ్యమున రత్న ఖచితమైన పీఠముకలదు. ఆ పీఠముయొక్క మధ్యమున నిరంజన వాసుదేవ పరమాత్మ నివసించియుండును. ఈ రీతిగా శ్రీ మహావిష్ణువును వినయముతో ధ్యానించవలెను.— అతసీపుష్పమువలె నల్లని వర్ణముగలవాడును, నాలుగు భుజములు గలవాడును, నగు శ్రీ మహావిష్ణువును నాభిస్థాన నివాసిగా పూరక ప్రాణాయామములో ధ్యానించవలెను. (యోగశాస్త్రము ప్రకారము హృదయ కమలమునకు 12 దళములని ప్రసిద్ధి.)

మం.శ్లో॥ కుంభకేన హృది స్థానే చింతయేత్కమలాసనమ్, బ్రహ్మాణం రక్తగౌరాభం చతుర్వక్త్రం పితామహమ్(31)రేచకేన తు విద్యాత్మా లలాటస్థం త్రిలోచనమ్, శుద్ధస్ఫటికసంకాశం నిష్కళం పాపనాశనమ్ (32) అబ్జపత్ర మధఃపుష్ప మూర్ధ్వనాళ మథోముఖమ్, కదళీపుష్పసంకాశం సర్వవేదమయం శివమ్ (33) శతారం శతపత్రాఢ్యం విప్రకీర్ణాబ్జకర్ణికమ్, తత్రచంద్రార్కవహ్నీనా ముపర్యుపరి చింతయేత్ (34) పద్మస్యోద్ఘాటనం కృత్వా సూర్య చంద్రాగ్ని వర్చసః, తస్య హ్రీం బీజ మాహృత్య ఆత్మానం చరతే ధ్రువమ్ (35) త్రిస్థానంచ త్రిమాత్రంచ త్రిబ్రహ్మచ త్రియక్షరమ్, త్రిమాత్ర మర్ధమాత్రం వా యస్తం వేద సవేదవిత్ (36) తైలధారామివాచ్ఛిన్నం దీర్ఘఘంటా నినాదవత్, [1] బిందునాద కళాతీతం యస్తం వేద స వేదవిత్ (37)

తా:- కుంభక ప్రాణాయామములో హృదయస్థానమునందు, పచ్చని రత్నమువలె ప్రకాశించువానును, కమలాసనుడును, చతుర్ముఖుడును, పితామహుడునునగు బ్రహ్మను ధ్యానించవలెను — రేచక ప్రాణాయామములో లలాట తలమునందు జ్ఞానాత్మకలవాడై, త్రినేత్రుడును శుద్ధ స్ఫటికమువలె తెల్లనిదేహముకలవాడును, నిష్కళంకుడును, పాపనాశనుండునునగు శంకరుని ధ్యానించవలెను. (ఇది త్రిరావృత్త ప్రాణాయామము)— యోగియైనవాడు అధోభాగమందున్న పుష్పమును, ఊర్ధ్వభాగమున నాళముకలిగి, క్రిందనున్న తామరాకునకు క్రిందుగా సర్వవేదమయమును, శివస్వరూపమును, నూరంచులు గలదియును, నూరురేకులతో నున్నదియునునగు హృదయకమలమును భావించి పిదప మైన నడిబొడ్డుగలిగి అరటిమొగ్గవలె నున్నదివలె ధ్యానించవలెను. మరియు నా హృదయకమలమునందున్న చంద్ర సూర్యాగ్ని తేజస్సులను ఒకదానిపై ఒకటి యున్నట్లు ధ్యానించవలెను.— సూర్యచంద్రాగ్ని వర్చస్సుగల ఆ కమలమును రేచక ప్రాణాయామముతో ఊర్ధ్వముగా వికసింపజేయవలెను. ఆ కమలమునందు హ్రీం అను బీజము న్నాశ్రయించి తిరుగు జీవాత్మను మూడు వ్యాహృతులే మూడు స్థానములుగా గలదియు, మూడు మాత్రలుగలదియు, త్రిబ్రహ్మాత్మకమైనదియు, మూడు అక్షరములుగలదియు, మూడు అంశలనుగలదియు, అక్షరమాత్రాత్మకమైనదియునగు ఓంకార స్వరూపునిగా నెవడు తెలిసికొనుచున్నాడో అతడే వేదవేత్తయనబడును.— తైలధారవలె అఖండమైనదియు, దీర్ఘఘంటానాదమువలె అవిచ్ఛిన్నమైనదియు, నాదబిందు కళలకు అతీతమైనదియునగు ఓంకార పరమాత్మను ఎవడు తెలిసికొనునో, అతడే వేదవేత్తయనంబడును.

మం.శ్లో॥యథైవోత్పలనాళేన తోయ మా కర్షయే న్నరః, తథైవోత్కర్షయే ద్వాయుం యోగీ యోగపదే స్థితః (38) అర్ధమాత్రాత్మకం కృత్వా కోశభూతంతు పంకజమ్, కర్షయేన్నాళ మార్గేణ భ్రువో ర్మధ్యే లయం నయేత్ (39) భ్రువో ర్మధ్యే లలాటే తు నాసికాయాస్తు

[1] అవాచ్యం ప్రణవస్యాగ్రం యస్తం వేద స వేదవిత్.

మూలతః। జానీయా దమృతస్థానం తద్బ్రహ్మాయతనం మహత్ (40) ఆసనం ప్రాణ సంరోధః ప్రత్యాహారశ్చ ధారణా, ధ్యానం సమాధి రేతాని యోగాంగాని భవంతి షట్ (41) ఆసనాని చ తావంతి యావంత్యో జీవజాతయః, ఏతేషా మతులాన్ భేదాన్ విజానాతి మహేశ్వరః(42)సిద్ధం భద్రం తథా సిహ్మం పద్మం చేతి చతుష్టయమ్, ఆధారం ప్రథమం చక్రం స్వాధిష్ఠానం ద్వితీయకమ్ (43) యోనిస్థానం తయో ర్మధ్యే కామరూపం నిగద్యతే, ఆధారాఖ్యే గుదస్థానే పంకజం యచ్చతుర్దళమ్ (44) తన్మధ్యే ప్రోచ్యతే యోనిః కామాఖ్యా సిద్ధవందితా, యోనిమధ్యే స్థితం లింగం పశ్చిమాభిముఖం తథా (45)

తా:- మధ్యలో రంధ్రమున్న కలువకాడతో మానవుడు జలముల నెట్లు తీసికొనుచున్నాడో, అదే రీతిగా యోగియైనవాడు దేహమునందంతటను నిండియుండు వాయువు నాకర్షించినచో యోగపదములో స్థిరుడగును.—భ్రూమధ్యస్థానమునకు అధోభాగమున రెండు దళములుగల కమలముండును. ఆ కమలమును అర్ధమాత్రాత్మకముగా భావించి మనస్సును ఆ చైతన్యములో లయింపజేయవలెను.—నాసికాగ్రములో లలాటములోనున్న భ్రూమధ్యములో మహత్తరమైన బ్రహ్మానందమునిచ్చు అమృత స్థానముగలదు.—ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి—అను ఈ ఆరును యోగముయొక్క అంగములని చెప్పబడినవి.—84 లక్షల జీవరాసులున్నవి గావున, అన్ని ఆసనభేదములుగలవు, అన్ని ఆసనములను మహేశ్వరుడు మాత్రమే తెలియును.—(వానిలో ముఖ్యములైన ఆసనములు) 1) సిద్ధాసనము 2) భద్రాసనము 3) సింహాసనము 4) పద్మాసనము.— (చక్రములను గురించి) 1) మూలాధారము 2) స్వాధిష్ఠానము. గుదస్థానమునకుపైన లింగస్థానమునకు క్రింద మూలాధార చక్రమున్నది. ఆ చక్రములో 4 దళముల కమలమున్నది. వ శ ష స అను 4 బీజములున్నవి.—కామమను పేరుగల యోనిస్థానము సిద్ధులచే నమస్కరింపబడినది. ఆ యోనినడుమ పశ్చిమాభిముఖమగు లింగమున్నది.

మం.శ్లో॥మస్తకే మణివద్భిన్నం యోజానాతి సయోగవిత్(46)తప్తచామీకరాకారం తటిల్లేఖేవ విస్ఫురత్।చతురశ్ర ముపర్యగ్నే రధోమేఢ్రా త్ప్రతిష్ఠితమ్ (47) స్వశబ్దేన భవేత్ప్రాణః స్వాధిష్ఠానం తదాశ్రయమ్ । స్వాధిష్ఠానం తత శ్చక్రం మేఢ్రమేవ నిగద్యతే (48) మణి వత్తంతునా యత్ర వాయునా పూరితం వపుః। తన్నాభిమండలం చక్రం ప్రోచ్యతే మణిపూరకమ్(49)ద్వాదశార మహాచక్రే పుణ్యపాప నియంత్రితః, తావ జ్జీవో భ్రమత్యేవం యావత్తత్త్వం నవిందతి, ఊర్ధ్వం మేఢ్రా దధో నాభేః కందో యోఽస్తి ఖగాండవత్। తత్ర నాడ్య స్సముత్పన్నాః సహస్రాణి ద్విసప్తతిః (50) తేషు నాడీ సహస్రేషు ద్విసప్తతి రుదాహృతాః (51)

తా:- ఆ లింగము అగ్రమున మణివలె భిన్నమైయున్నది. దీనిని తెలిసినవాడు వేదవేత్తయనిపించుకొనును.— తప్తసువర్ణమువలె నుండునదియు, విద్యుల్లతవలె ప్రకాశించునదియు, 4 కోణములు గలదియు, జఠరాగ్నికి పైభాగమునందును, మేఢ్రమునకు క్రిందభాగమునందును నుండు నీ చక్రము స్వశబ్దవాచ్యమగు ప్రాణవాయువునకు ఆధారము గనుక స్వాధిష్ఠానచక్రమని తెలుపబడినది. ఈ స్వాధిష్ఠాన చక్రమునకే మేఢ్రమనిగూడ పేరుగలదు.—దారముతో గూర్చబడిన మణివలె, వాయుప్రేరణగల స్వరూపముగలిగి, నాభిస్థానమునందుండు చక్రము మణిపూరకమని చెప్పంబడును.— పంద్రెండు ఆకులుగల చక్రమునందు జీవుడు పుణ్యపాప నియంత్రితుడై, బ్రహ్మతత్త్వము తెలిసికొననంతవరకు తిరుగుచునేయుండును.— మేఢ్రమునకు పైభాగమునందును, నాభికి క్రిందిభాగమునందును పక్షియొక్క గ్రుడ్డువలె నొక గడ్డయున్నది. ఆ గడ్డయందు 72 వేల నాడులు పుట్టుచున్నవి. ఆ 72 వేల నాడులలో ప్రాణవాహినులైన ప్రధానములైన 72 ముఖ్య నాడులు కలవు. (12 ఆకులు గల చక్రము అనాహతము - అనాహతములో జీవుడుండును.)

మం. శ్లో॥ ప్రధానాః ప్రాణవాహిన్యో భూయస్తత్ర దశస్మృతాః, ఇడాచ పింగళా చైవ సుషుమ్నా చ తృతీయకా [52] గాంధారీ హస్తిజిహ్వాచ పూషాచైవ యశస్వినీ, అలంబుసా కుహూరత్ర శంఖినీ దశమీస్మృతా [53] ఏవం నాడీమయం చక్రం విజ్ఞేయం యోగినా సదా, సతతం ప్రాణవాహిన్య స్సోమసూర్యాగ్ని దేవతాః [54] ఇడా పింగళా సుషుమ్నాస్తిస్రో నాడ్యః ప్రకీర్తితాః, ఇడా వామే స్థితా భాగే పింగళా దక్షిణే స్థితా [55] సుషుమ్నా మధ్య దేశస్థా ప్రాణమార్గా స్త్రయః స్మృతాః, ప్రాణోఽపాన స్సమాన శ్చోదానో వ్యానస్తథైవచ [56] నాగః కూర్మశ్చ కృకరో దేవదత్తో ధనంజయః, ప్రాణాఖ్యాః పంచ విఖ్యాతా నాగాద్యాః పంచవాయవః [57] ఏతే నాడీ సహస్రేషు వర్తంతే జీవరూపిణః, ప్రాణా పానవశో జీవో హ్యధ శ్చోర్ధ్వం ప్రధావతి [58]

తా:- ప్రధానములగు 72 ప్రాణవాహినుల (నాడుల) లో పది ముఖ్యములైన నాడులున్నవి. దశనాడులకు గల పేర్లు 1) ఇడ, 2) పింగళ, 3) సుషుమ్న, 4) గాంధారి, 5) హస్తిజిహ్వ, 6) పూషా, 7) యశస్విని, 8) అలంబుసా, 9) కుహూ, 10) శంఖినీ - ఈ విధముగానున్న నాడీ చక్రమును యోగియగువాడు తెలిసికొనదగియున్నది. ఇడా, పింగళా, సుషుమ్నా అను నీ మూడు ముఖ్యనాడులు నిరంతరము ప్రాణములను వహించుచున్నవి. ఇడానాడికి చంద్రుడు, పింగళానాడికి సూర్యుడు, సుషుమ్నా నాడికి అగ్ని అధిదేవతలు. దేహమునకు కుడిభాగమునందు పింగళయు, ఎడమభాగమునందు ఇడయు, మధ్యమ భాగమునందు సుషుమ్నయు నున్నవి. ఈ 3 నాడులే ప్రాణమార్గములు. ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానములను అయిదు ప్రాణవాయువులు. నాగ, కూర్మ కృకర, దేవదత్త, ధనంజయములను అయిదు ఉపప్రాణవాయువులు. ఈ పది వాయువులు నాడీసహస్రమునందు జీవరూపములుగా సంచరించుచున్నవి. జీవుడు ప్రాణాపానములకు వశుడై పైకి క్రిందికి పరువులెత్తుచున్నాడు.

మం.శ్లో॥ వామదక్షిణమార్గేణ సంచలత్వా న్న దృశ్యతే, అక్షిప్తో భుజదండేన యథోచ్చలతి కందుకః [59] ప్రాణాపానసమాక్షిప్త స్తద్వ జ్జీవో నవిశ్రమేత్, అపానాత్కర్షతి ప్రాణో ఽపానః ప్రాణాచ్చ కర్షతి [60] ఖగరజ్జువదిత్యేతద్యో జానాతి స యోగవిత్, హకారేణ, బహిర్యాతి సకారేణ విశేత్పునః[61] హంసహంసేత్యముం మంత్రం జీవో జపతి సర్వదా, శతాని షడ్దివారాత్రగ్ం సహస్రాణ్యేకవిగ్ం శతిః॥ [62] ఏతత్సంఖ్యాన్వితం మంత్రం జీవో జపతి సర్వదా, అజపా నామ గాయత్రీ యోగినాం మోక్షదా సదా [63] అస్యా స్సంకల్పమాత్రేణ నరః పాపైః ప్రముచ్యతే, అనయా సదృశీ విద్యా అనయా సదృశో జపః [64] అనయా సదృశం పుణ్యం నభూతం న భవిష్యతి, యేన మార్గేణ గంతవ్యం బ్రహ్మస్థానం నిరామయమ్ [65]

తా:- కుడి ఎడమ భాగములయందు తిరుగుచుండుటవలన జీవుడు కనిపించడు. భుజదండముచేత కొట్టబడిన బంతివలె ప్రాణాపానాక్షిప్తుడై క్రిందికి మీదికి విశ్రాంతిలేక జీవుడు తిరుగుచుండును. ప్రాణవాయువుతో పైకి, అపాన వాయువుతో క్రిందికి ఈడ్వబడుచున్నాడు. త్రాడిచే కట్టబడినవానివలె విరామములేక తిరుగుచున్నాడు. ఈ విధమును తెలిసినవాడే యోగవేత్త.— "హ" కారముతో బయల్వెడలును. సకారముతో లోనికేగును. ఈ ప్రకారముగ శ్వాస, ప్రశ్వాసలతో జీవుడు సదా "సోఽహం" మంత్రమును జపించుచున్నాడు.— జీవుడు అహోరాత్రము 21600 పర్యాయములు ఈ సోఽహం మంత్రమును సర్వదా జపించుచున్నాడు.— అజపా గాయత్రి అను నీ మంత్రము సదా మోక్ష మొసంగునది. ఈ మంత్రమును స్మరించినంతమాత్రముననే జీవుడు సమస్త పాపములనుండి విముక్తుడగు చున్నాడు.— దీనికి సమానమైన విద్యయు, దీనికి సమానమైన జపంబును, దీనికి సమానమైన పుణ్యంబును, భూత భవిష్యత్కాలములయందులేదు నిరామయమగు బ్రహ్మస్థానమును ఈ మార్గములో చేరదగియున్నది.

మం.శ్లో॥ముఖే నాచ్ఛాద్య తద్ద్వారం ప్రసుప్తా పరమేశ్వరీ, ప్రబుద్ధా వహ్నియోగేన మనసా మరుతా సహ [66] సూచీవ ద్గుణ మాదాయ వ్రజ త్యూర్ధ్వం సుషుమ్నయా, ఉద్ఘాట యేత్కవాటం తు యథా కుంచికయా హఠాత్ [67] కుండలిన్యా తథా యోగీ మోక్ష ద్వారం విభేదయేత్ [68] కృత్వా సంపుటితౌ కరౌ దృఢతరం బధ్వాథ పద్మాసనమ్, గాఢం వక్షసి సన్నిధాయ చుబుకం ధ్యానం చ తచ్చేతసి, వారంవార మపాన మూర్ధ్వ మనిలం ప్రోచ్చారయన్ పూరితం, ముంచన్ ప్రాణ ముపైతి బోధ మతులం శక్తిప్రభావా న్నరః[69] పద్మాసనస్థితో యోగీ నాడీ ద్వారేషు పూరయన్, మారుతం కుంభయ న్యస్తు సముక్తో నాత్ర సంశయః [70]

తా:- పరమేశ్వరస్వరూపమగు కుండలిని నిజముఖముతో నాచ్ఛాదించుకొని పండుకొనియున్నది. ఆకుండలిని వహ్ని యోగముతో (సుషుమ్నా నాడి కలియుటవలన) లేచుచున్నది. దారముతో గూడిన సూదివలె, ఆ కుండలిచేత యోగి యైనవాడు కుంచకోలతో తలుపును తీయునట్లు, బలాత్కారముగా మోక్షద్వారమును భేదించవలసియున్నది.— యోగ సాధకుడు రెండు చేతులను ముకుళించి. పద్మాసనమును దృఢముగా బంధించి కూర్చొని, గడ్డమును వక్షమునకు చేర్చి, యోగవిశుద్ధ చిత్తమునందు పరమాత్మను ధ్యానించవలెను. మాటిమాటికి అపానవాయువును ఊర్ధ్వమునకు పంపించుచు, పూరక ప్రాణాయామమున ప్రాణవాయువును బ్రహ్మరంధ్ర మార్గమున పంపించి, కుండలి ప్రభావమున యోగి అసమాన బ్రహ్మజ్ఞానమును పొందుచున్నాడు — పద్మాసనాసీనుడై నాడీద్వారములయందు వాయువును పూరించి కుంభక యోగమును పొందిన యోగి ముక్తుడగుచున్నాడు. ఈ విషయమునందు సందేహములేదు.

మం..శ్లో॥ అంగానాం మర్దనం కృత్వా శ్రమజాతేన వారిణా, కట్వామ్లలవణత్యాగీ క్షీరపానరత స్సుఖీ [71] బ్రహ్మచారీ మితాహారీ యోగీయోగపరాయణః, అబ్దాదూర్ధ్వం భవేత్సిద్ధో నాత్ర కార్యా విచారణా [72] కంఠోర్ధ్వకుండలీశక్తి స్స యోగీ సిద్ధిభాజనమ్, అపాన ప్రాణయోరైక్యం క్షయా న్మూత్రపురీషయోః [73] యువా భవతి వృద్ధోఽపి సతతం మూల బంధనాత్, పార్ష్ణిభాగేన సంపీడ్య యోని మాకుంచయే ద్గుదమ్ [74] అపాన మూర్ధ్వముత్కృష్య మూలబంధోయ ముచ్యతే, ఉడ్యాణం కురుతే యస్మా దవిశ్రాంత మహాఖగః [75] ఉడ్డియాణం తదేవ స్యా త్తత్ర బంధో విధీయతే, ఉదరే పశ్చిమం తాణం నాభేరూర్ధ్వం తు కారయేత్ [76] ఉడ్డియాణోఽప్యయం బంధో మృత్యుమాతంగ కేసరీ, బధ్నాతి హి శిరోజాత మధోగామీ నభో జలం, తతో జాలంధరో బంధః, కంఠ దుఃఖౌఘ నాశనః [77]

తా:- పరిశ్రమచేసి స్వేదము దేహములో నింకునట్లుగా అంగములను మర్దించవలెను. కారము, పులుపు, ఉప్పు వదలినవారై పాలు త్రాగుచున్న సాధకుడు సుఖవంతుడగును.— బ్రహ్మచారి, మితాహారి, యోగపరాయణుడు అయిన యోగి సంవత్సరము గడచిన పిమ్మట సిద్ధినిపొందును. ఈ విషయములో విచారణ చేయవలసినపనిలేదు.— కంఠదేశమునకు పై భాగమున ఎవడు కుండలినీ శక్తి చేర్చుచున్నాడో ఆ యోగి యోగసిద్ధికి పాత్రుడు. అట్టి యోగి యొక్క అపానప్రాణములకు ఐక్యము కలుగుచున్నది. ఆ యైక్యమువలన మలమూత్రములు క్షీణించుచున్నవి. ఇట్టి మూలబంధమును ఎల్లప్పుడు చేయుటవలన వృద్ధుడుగూడ యువకుడగుచున్నాడు. కాలిమడిమతో గుదస్థానమును పీడించి, అపానమును ఊర్ధ్వమున కాకర్షించి యోనిస్థానమును ముడుచవలెను. ఇదియే మూలబంధము.— హంస స్వరూపుడైన జీవుడు నాసికామూలమునకు పై భాగమునుండు ఆజ్ఞా చక్రమునకు ఎడతెగక ఊర్ధ్వముగా ప్రయాణము చేయుటయే ఉడ్యాణబంధము.— (మరియొక విధముగాగూడ ఉడ్యాణ బంధము చేయవచ్చును.) జీవుడు నాభిస్థానమున కూర్ధ్వముగ ఉదరములోని పశ్చిమ భాగమున గురించి యోగబలమున తెలిసికొనుటగూడ ఉడ్యాణబంధము. ఇది మృత్యువను

గజమునకు సింహమువంటిది.— శిరస్సునందు పుట్టి క్రిందికి ప్రవహించు ఆకాశగంగను ఏ యోగి కంఠస్థానమునందు బంధించుచున్నాడో అయ్యదియే జాలంధరబంధము. ఈ జాలంధరబంధము కంఠమున కలుగు సర్వ దుఃఖ సమూదాయములను పోగొట్టుచున్నది.

మం.శ్లో॥జాలంధరే కృతే బందే [1] కంఠదుఃఖౌఘభక్షణే [78] నపీయూషం పతత్యగ్నౌ నచ వాయుః ప్రధావతి, కపాల కుహరే జిహ్వా ప్రవిష్టా విపరీతగా [79] భ్రువో రంతర్గతా దృష్టి ర్ముద్రా భవతి ఖేచరీ, న రోగో మరణం తస్య ననిద్రా నక్షుధా తృషా [80] నచ మూర్ఛా భవేత్తస్య యో ముద్రాం వేత్తి ఖేచరీమ్, పీడ్యతే నచ రోగేణ లిప్యతే నచ కర్మణా [81] బధ్యతే నచ కాలేన యస్య ముద్రాఽస్తి ఖేచరీ, చిత్తం చరతి ఖే యస్మా జ్జిహ్వా భవతి ఖే గతా [82] తే నైషా ఖేచరీ నామ ముద్రా సిద్ధనమస్కృతా, ఖేచర్యా ముద్రయా యస్య వివరం లంబికోర్ధ్వతః [83] బిందుః క్షరతి నో యస్య కామిన్యా లింగితస్య చ, యావద్బిందుః స్థితో దేహే తావన్మృత్యుభయం కుతః [84] యావద్బద్ధా నభో ముద్రా తావద్బిందు ర్నగచ్ఛతి, గళితోఽపి యదాబిందు స్సంప్రాప్తో యోని మండలే [85] వ్రజత్యూర్ధ్వం హఠాచ్ఛక్త్యా నిబద్ధో యోని ముద్రయా, సఏవ ద్వివిధో బిందుః పాండరో లోహిత స్తథా [86]

తా:- కంఠమునందున్న సర్వదుఃఖములను పోగొట్టు జాలంధర బంధము చేసినచో అగ్నియందు అమృత బిందువుపడదు. వాయువులు సంచరించవు.— నాలుక వెనుక విపరీతముగా త్రిప్పి కపాలకుహరమునందు చేర్చి, దృష్టిని భ్రూమధ్యలో చేర్చవలెను. ఇదియే ఖేచరీముద్ర. ఇట్టి ఖేచరీముద్రను అభ్యసించు యోగికి వ్యాధులురావు; మరణములేదు; ఆకలి, దప్పిక, నిద్ర, మూర్ఛ, ఇవియేమియులేవు. మరియు ఆగామి, సంచిత, ప్రారబ్ధకర్మలులేవు; కాలత్రయబాధలులేవు, చిత్తము దహరాకాశమునందు సంచరించుచున్నది. నాలుక కపాలకుహరమునందు చేరుచున్నది. అందువలననిది ఖేచరీముద్రయని చెప్పబడును. యోగసిద్ధులు ఖేచరీముద్రను నమస్కరించుచున్నారు.— (యోని ముద్రను గురించి) ఖేచరీముద్రచేత ప్రాప్తించిన లంబికాయోగమును సాధనముచేయు యోగికి, ప్రియకామినియొక్క ఆలింగనము గలిగినను శుక్లబిందు పతనముకాదు. బిందు పతనములేని జితేంద్రియుడైన యోగికి మరణ భయములేదు. ఇట్టి ఖేచరీముద్ర ధరింపబడియున్నంతవరకు రేతస్సు స్ఖలనముగాదు. ఒకప్పుడు స్ఖలనమైనను ఊర్ధ్వమున కెగసిపోవుచున్నది. దీనినే యోనిముద్రయందురు. యోనియందు స్రవించు రజోబిందువునుసహా ఆకర్షించి లంబికయందు స్థిరముగా చేర్చినప్పుడు త్రికాలజ్ఞానము కలుగును. హఠయోగ ప్రదీపికయందు వజ్రోలిముద్రయని చెప్పబడినది. పైన చెప్పబడిన బిందువు శుక్లమని, రక్తమని, రెండు విధములు.

1. కర్ణ సంకోచలక్షణే; కంఠ సంకోచలక్షణే

మం.శ్లో॥ పాండురం శుక్ల మిత్యాహు ర్లోహితాఖ్యం మహారజః, విద్రుమద్రుమ సంకాశం యోని స్థానే స్థితం రజః[87] శిశ్న స్థానే వసేద్బిందు స్తయో రైక్యం సుదుర్లభం, బిందు శ్శివో రజశ్శక్తి ర్బిందు రిందూ రజో రవిః[88] ఉభయో స్సంగమా దేవ ప్రాప్యతే పరమం వపుః। వాయునా శక్తిచాలేన ప్రేరితం ఖే యదా రజః [89] రవి నైకత్వ మాయాతి భవేద్దివ్య వపు స్తథా, శుక్లం చంద్రేణ సంయుక్తం రజస్సూర్య సమన్వితమ్[90] ద్వయోస్సమరసీ భావం యోజానాతి సయోగవిత్, శోధనం మలజాలానాం ఘటనం చంద్రసూర్యయోః[91] రసానాం శోషణం సమ్యజ్మహాముద్రాభిధీయతే,[92] వక్షో న్యస్తహను ర్నిపీడ్య సుషిరం యోనేశ్చ వామాంఘ్రిణా। హస్తాభ్యా మనుధార యన్ ప్రవితతం పాదం తథా దక్షిణమ్, ఆపూర్య శ్వసనేన కుక్షియుగళం బధ్వా శనై రేచయే|దేషా పాతకనాశినీ నను మహా ముద్రా నృణాం ప్రోచ్యతే [93]

తా:- పురుషసంబంధమైన పాండుర బిందువు శుక్లము. స్త్రీ సంబంధమగు రజోబిందువు రక్తము. రజోబిందువు పగడమువలె ఎర్రగానుండును. పురుషబిందువు తెల్లగనుండును. శిశ్నమునందలి శుక్లబిందువునకు స్త్రీ యొక్క యోని స్థానము నందలి రక్త బిందువునకు ఐక్యము, కడుదుర్లభము. శుక్లబిందువు శివస్వరూపము. శోణితబిందువు శక్తి స్వరూపము. శుక్ల బిందువు చంద్ర స్వరూపము. రజోబిందువు సూర్యస్వరూపము. ఈ రెండు కలియుటవలన శ్రేష్ఠమగు స్థూలశరీరమేర్పడుచున్నది. వాయుప్రేరితమైన రజస్సు ఆకాశమునందు (దహరమునందు) సూర్యునితో నేకత్వమును పొందినయెడల దివ్యశరీర మేర్పడును. చంద్రసూర్య స్వరూపములైన ఈ శుక్లశోణితముల సంయోగమందలి సమరసీ భావమును ఎవరు తెలిసికొనునో, అతడు యోగవేత్తయగుచున్నాడు.— రజస్వలాదోషముతో సంభవించిన మలజాలములు పోయి రజస్సు శుద్ధమైనప్పుడు యోని శుద్ధమై గర్భధారణమునకు కారణమగును. యోనికమలము వికసించి నప్పుడు పురుషభాగమగు శుక్లము స్త్రీ భాగమగు శోణితమునుచేరి ఆ రెండింటియందలి రసాంశము ఇంకును; అప్పుడే గర్భధారణము సంభవించును. ఇదియే మహాముద్ర.— ఎడమ చెంపను వక్షస్థలమునందుంచి, యోనిస్థానరంధ్రమును ఎడమపాదముచేత బిగియబట్టి, కుడిపాదమును చాచి రెండు చేతులచేత ఆ కుడిపాదమును పట్టుకొని. వాయువుచేత పొత్తికడుపును పూరించి బంధించి, మెల్లగా రేచక ప్రాణాయామమును చేయవలెను. ఇది పాతకములను నశింపచేయు మహాముద్ర. ఈ ముద్రను మనుష్యులకు ముఖ్యముగా చెప్పబడినది.

## ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥ అథాత్మ నిర్ణయం వ్యాఖ్యాస్యే హృదిస్థానే అష్టదళపద్మం వర్తతే, తన్మధ్యే రేఖా

వలయం కృత్వా జీవాత్మరూపం జ్యోతీరూప మణుమాత్రం వర్తతే, తస్మిం త్సర్వం ప్రతిష్ఠితం భవతి సర్వం జానాతి, సర్వం కరోతి, సర్వమేత చ్చరిత మహం కర్తాఽహం భోక్తా సుఖీ దుఃఖీ కాణః ఖంజో బధిరో మూకః కృశః స్థూలోఽనేన ప్రకారేణ స్వతంత్రవాదేన వర్తతే, పూర్వదళే విశ్రమతే, పూర్వదళం శ్వేతవర్ణం, తదా భక్తిపురస్సరం ధర్మ మతిర్భవతి, యదాఽగ్నేయదళే విశ్రమతే, తదాఽగ్నేయదళం రక్తవర్ణం, తదా నిద్రాలస్యమతిర్భవతి, యదా దక్షిణదళే విశ్రమతే తద్దక్షిణదళం కృష్ణవర్ణం, తదా ద్వేష కోప మతిర్భవతి, యదా నైరృతిదళే విశ్రమతే, నైరృతదళం నీలవర్ణమ్, తదా పాపకర్మ హింసా మతిర్భవతి [1]

తా:- ఇప్పుడు జీవాత్మ స్వరూపము చెప్పబడుచున్నది. హృదయ స్థానమునందు 8 దళములుగల పద్మమున్నది. ఆ పద్మమునకు నడుమ రేఖారూపములైన 8 వలయములున్నవి. ఆ వలయములను చుట్టుకొని జ్యోతి రూపములో అణుమాత్ర స్వరూపముతో జీవాత్మ సర్వాభిమానకర్తయై ప్రకాశించుచున్నాడు ఆ జీవాత్మయందే యీ ప్రపంచమంతయునున్నది. ఆ జీవాత్మయే అన్నింటిని తెలియువాడను, అన్ని పనులను చేయువాడను, సర్వకర్తను, సర్వభోక్తను, సుఖవంతుడను, దుఃఖవంతుడను, గ్రుడ్డివాడను, గూనివాడను, చెవిటివాడను, మూగవాడను, కృశించిన వాడను, బలిసినవాడను, స్వతంత్రుడను అని చెప్పుచున్నాడు. తనకు స్త్రీ పుం రూపములు లేకపోయినను దేహభ్రాంతి చేత నానారీతుల వ్యవహరించుచున్నాడు. ఎప్పుడు ఆ హృదయపద్మముయొక్క పూర్వదళమునందు సంచారము చేయుచు తిరుగునో, ప్రవర్తించునో, అప్పుడు శ్వేతవర్ణముగానున్న ఆ దళమునందు భక్తిపూర్వక ధర్మబుద్ధిగలవాడగును ఎఱ్ఱని వర్ణముగల ఆగ్నేయదళమునందు వర్తించునప్పుడు నిద్రయు ఆలస్యముకలవాడగును. కృష్ణవర్ణము కలిగిన దక్షిణ దళమునందు సంచరించునప్పుడు ద్వేషము కోపము కలిగిన బుద్ధికలవాడగును. నీలవర్ణముగల నైరృతిదళమునందు చేరునప్పుడు పాపకర్మలను హింసలను చేయుబుద్ధికలవాడగును. (హృదయ పద్మము (అనాహతము)నకు 12 దళములని యోగశాస్త్రము చెప్పుచున్నది. వానిలో 8 దళములు ప్రధానములని తెలియవలెను.)

మం.శ్లో॥ యదా పశ్చిమదళే విశ్రమతే, తత్పశ్చిమదళం స్ఫటికవర్ణమ్, తదా క్రీడావినోదే మతిర్భవతి, యదా వాయవ్య దళే విశ్రమతే, వాయవ్యదళం మాణిక్యవర్ణమ్, తదాగమన చంచల వైరాగ్యే మతిర్భవతి, యదోత్తరదళే విశ్రమతే, తదుత్తరదళం పీతవర్ణమ్, తదా సుఖశృంగారమతి ర్భవతి, యదీశానదళే విశ్రమతే, తదీశానదళం వైడూర్యవర్ణం తదా దానాది కృపా మతిర్భవతి, యదా సంధి సంధిషు మతిర్భవతి, తదా వాత పిత్త శ్లేష్మ మహావ్యాధి ప్రకోపో భవతి, యదా మధ్యే తిష్ఠతి, తదా సర్వం జానాతి గాయతి నృత్యతి పఠత్యానందం కరోతి [2]

తా:- స్ఫటికవర్ణముగల పశ్చిమదళమునందు ఎప్పుడు సంచరించునో అప్పుడు క్రీడా వినోదములయందు బుద్ధిగలవాడగును. మాణిక్య వర్ణముగల వాయవ్యదళమునందు ఎప్పుడు సంచరించునో అప్పుడు నడచుట, చాంచల్యము, వైరాగ్యముగలవాడగును. పచ్చని వర్ణముగల ఉత్తరపు దళమునందెప్పుడు సంచరించునో అప్పుడు భోగసుఖ శృంగారముల బుద్ధిగలవాడగును. వైడూర్యవర్ణముగల ఈశాన్యదళమునందెప్పుడు సంచరించునో అప్పుడు అపరిమిత దయాశీలుడగును. దళములయొక్క సంధి ప్రదేశములయందెప్పుడు సంచరించునో అప్పుడు వాత పైత్య శ్లేష్మనాడీ వ్యత్యాసముచేత అధిక వ్యాధులుగలవాడగును. ఎప్పుడు మధ్యమందు చేరునో అప్పుడు సర్వమును తెలిసినవాడగు చున్నాడు. సంగీతమును పాడుచున్నాడు. నృత్యము చేయుచున్నాడు. మాటలాడుచున్నాడు. ఆనందమునసుభవించు చున్నాడు.

మం.శ్లో॥ యదా నేత్రశ్రమో భవతి, శ్రమనిర్హరణార్థం ప్రథమ రేఖావలయం కృత్వా మధ్యే నిమజ్జనం కురుతే, ప్రథమరేఖా బన్ధూక పుష్పవర్ణా తదా నిద్రావస్థా భవతి, నిద్రావస్థా మధ్యే స్వప్నావస్థా భవతి, స్వప్నావస్థా మధ్యే దృష్టం శ్రుతమను మానసంభవా వార్తా ఇత్యాది కల్పనాం కరోతి, తదాఽధిక శ్రమో భవతి, శ్రమనిర్హరణార్థం ద్వితీయ రేఖావలయం కృత్వా మధ్యే నిమజ్జనం కురుతే, ద్వితీయరేఖా ఇంద్రగోపవర్ణా తదా సుషుప్త్యవస్థా భవతి, సుషుప్తౌ కేవల పరమేశ్వర సంబంధినీ బుద్ధిర్భవతి, నిత్యబోధస్వరూపా భవతి, పశ్చాత్పరమేశ్వర స్వరూపేణ ప్రాప్తిర్భవతి, తృతీయ రేఖావలయం కృత్వా మధ్యే నిమజ్జనం కురుతే, తృతీయరేఖా పద్మరాగవర్ణా తదా తురీయావస్థా భవతి, [3]

తా:- ఎప్పుడు సర్వేంద్రియ వ్యాపారమువలన కలిగిన శ్రమ నేత్రములయందు వ్యాపించునో, ఆ శ్రమను తీర్చుకొనుటకు దాసానిపువ్వువలె నెర్రగనుండు ప్రథమరేఖను వలయమును జేసికొని ఆ వలయములో మునుగు చున్నాడు. ఆ సమయములో బహిరింద్రియవ్యాపారము నిలిచిపోవుటచేత, నేత్రములకు కలిగిన శ్రమ నివారణ కొరకు నిద్రపోవుచున్నాడు. ఆ నిద్రావస్థయొక్క మధ్యలో స్వప్నావస్థ కలుగుచున్నది. ఆ స్వప్నావస్థ మధ్యలో చూడ బడినవి, వినబడినవి, అనుమానగ్రస్తమైనవి, మొదలగు వ్యవహారములు కలుగుచున్నవి. అప్పుడు అధికముగా శ్రమ కలుగుచున్నది. ఆ శ్రమ పోగొట్టుకొనుటకై ఇంద్రగోపమను పురుగుకు సమానముగానున్న రంగుగల రెండవరేఖా వలయమును చుట్టుకొని దాని నడుమ అణగియుండును. అప్పుడు సుషుప్త్యవస్థ కలుగుచున్నది. ఆ సుషుప్త్యవస్థ యందు కేవల పరమేశ్వర సంబంధమైన బుద్ధి కలుగుచున్నది. ఆ బుద్ధి నిత్యబోధరూపమైనది. ఇట్టి సుషుప్త్యవస్థానం తరము పరమేశ్వరరూపుడే అగుచున్నాడు. పద్మరాగమణివర్ణముగల తృతీయరేఖను వలయముగా చుట్టుకొని అణగి యున్నపుడు తురీయావస్థ కలుగుచున్నది. తురీయావస్థయందు కేవల పరమాత్మ సంబంధ బుద్ధి కలుగుచున్నది.

మం.శ్లో॥ తురీయే కేవల పరమాత్మ సంబంధినీ భవతి నిత్యబోధ స్వరూపా భవతి తదా శనైః శ్శనైరుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా, ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చింతయేత్తదా ప్రాణాపానయోరైక్యం కృత్వా సర్వం విశ్వమాత్మ స్వరూపేణ లక్ష్యం

ధారయతి, తదా తురీయాతీతావస్థా తదా సర్వేషా మానందస్వరూపో భవతి, ద్వంద్వాతీతో భవతి, యావద్దేహధారణా వర్తతే తావత్తిష్ఠతి, పశ్చాత్పరమాత్మస్వరూపేణ ప్రాప్తిర్భవతీత్యనేన ప్రకారేణ మోక్షో భవతీదమే వాత్మదర్శనోపాయం భవతి చతుష్పథ సమాయుక్త మహాద్వార గవాయునా, సమాస్థిత త్రికోణార్ధా గమనే దృశ్యతేఽచ్యుతః పూర్వోక్త త్రికోణ స్థానా దుపరి పృథివ్యాధి పంచవర్ణకం ధ్యేయం ప్రాణాది పంచవాయశ్చ బీజం వర్ణంచ స్థానకమ్, యకారం ప్రాణబీజం చ నీలజీమూత సన్నిభమ్, రకార మగ్ని బీజం చ అపానాదిత్యసన్నిభమ్ లకారం పృథివీరూపం వ్యానం బంధూకసన్నిభమ్, వకారం జీవ బీజం చ ఉదానం శంఖవర్ణకమ్ హకారం విశ్వరూపంచ సమానం స్ఫటిక ప్రభమ్, హృన్నాభి నాసా కర్ణంచ పాదాంగుష్ఠాది సంస్థితః [4]

తా:- తురీయమునందు బ్రహ్మవిష్ణుని స్థితి పరమాత్మ సంబంధము గలదియగును. అది నిత్యబోధస్వరూపమైనది. అపుడు సాధకుడు ధైర్యముతోగూడిన బుద్ధిద్వారా మనస్సును బాహ్యవిషయములనుండి మరలించి అంతర్ముఖము చేసి హృదయమునందు నిలిపి ఇతర చింతనలను వీడి సదా బ్రహ్మమునే ధ్యానించవలెను. అపుడు ప్రాణాపానములను ఏకముచేసి సర్వజగత్తును బ్రహ్మముగా గాంచగలడు, అదియే తురీయాతీతదశయగును. అపుడు తాను సర్వజీవులకును ఆనందస్వరూపుడుగా గోచరించును. ద్వంద్వ రహితుడగును. శరీరధారణ యున్నంతవరకును ఇట్లుండును. తదుపరి (విదేహముక్తినొంది) పరమాత్మలో లీనుడగును. ఈ ప్రకారముగ జీవునకు మోక్షము కలుగుచున్నది. పరమాత్మను పొందుట కిదియే సరియైన ఉపాయము అయియున్నది.—(ఇడా, పింగళ, సుషుమ్న, పురీత) నాలుగు నాడీమార్గములు కలుగుటకు కూటస్థానమైన కంఠదేశమునందు ప్రాణవియోగసమయమునందును, సమాధి నిష్ఠాకాలమునందును, దేహములోనున్న సర్వవాయువులును సభారూపములో చేరుకొనుచున్నవి. అట్టి సభలో కూడియుండు సుషుమ్నారంధ్రమునకే మహాద్వారమనిపేరు. ఈ జీవుడు 4 త్రోవలుగల సహస్రార చక్రములో అచ్యుతుడైన పరమాత్మను దర్శించుచున్నాడు. పూర్వము చెప్పబడిన త్రికోణ స్థానమునకు పైభాగములో మూలాధారమునకు పైన పృథి వ్యాపస్తేజో వాయు రాకాశములలెడి పంచభూతములును ఆయా స్థానములయందు ఆయా వర్ణములు కలిగియున్నవి. ఆయా వర్ణములతో పంచభూతములను ధ్యానింపదగినది. పంచప్రాణవాయువులను, వానిలోనుండు పంచ బీజములను వర్ణములతో ధ్యానింపదగినది. నీలమేఘవర్ణముగల ప్రాణబీజమగు యకారమును,అపానస్థానములో ఆదిత్యకాంతిగల అగ్ని బీజమగు రకారమును పృథివీ రూపమగు లకారమును, దాసానిపువ్వువలె ప్రకాశించుచు సర్వ శరీరమునందును సంచరించు వ్యానవాయువును అమృతరూపములో జీవ బీజమైన వకారమును, శంఖవర్ణములో కంఠస్థానమునందుండు ఉదానవాయువును, విశ్వరూపమగు హకార బీజమును, స్ఫటికకాంతితో నాభియందుండు సమాన వాయువును; హృదయ, నాభి, నాసా, కర్ణ. పాదాంగుష్ఠాది స్థానములలో దేహమంతటా సంచరించుచు ఈ జీవుడు ధ్యానము చేయవలసియున్నది.

మం.శ్లో॥ద్విసప్తతి సహస్రాణి నాడీమార్గేషు వర్తతే, అష్టావింశతి కోటీషు రోమకూపేషు సంస్థితః సమాన ప్రాణ ఏకస్తు జీవస్స్యేకఏవహి, రేచకాది త్రయం కుర్యాద్దృఢచిత్త స్సమాహితః శనైస్సమస్త మాకృష్య హృత్సరోరుహ కోటరే, ప్రాణాపానౌ చ బధ్వాతు ప్రణవేన సముచ్చరేత్ కంఠసంకోచనం కృత్వా లింగసంకోచనం తథా, మూలాధారాత్సుషుమ్నాచ పద్మతంతు నిభా శుభా అమూర్తో వర్తతే నాదో వీణాదండసముత్థితః శంఖనాదాదిభిశ్చైవ మధ్య మేవ ధ్వని ర్యథా వ్యోమరంధ్ర గతో నాదో మాయూరం నాదమేవ చ, కపాలకుహరే మధ్యే చతుర్ద్వారస్య మధ్యమే తదాత్మా రాజతే తత్ర యథా వ్యోమ్ని దివాకరః, కోదండద్వయమధ్యే తు బ్రహ్మరంధ్రేషు శక్తితః స్వాత్మానం పురుషం పశ్యేన్మన స్తత్ర లయం గతమ్, రత్నాని జ్యోత్స్నినాదం బిందుం మాహేశ్వరం పదమ్ య ఏవం వేద పురుష స్సకైవల్యం సమశ్నుత ఇత్యుపనిషత్ [౨]

(ధ్యానబిందూపనిషత్సమాప్తా)

తా:- ఈ రీతిగా ఈజీవుడు 72వేల నాడీమార్గములయందు వర్తించుచుండును. మరియు 28 కోట్ల సంఖ్య గల రోమకూపములయందు సంచరించుచుండును. నాభిస్థానమునందుండు సమానవాయువుతో ఒక్కడైన జీవుడే యీ శరీరభారమును భరించుటకు కారణమైయున్నాడు. ఇట్టి దేహమునందుండు జీవుడు స్థిరచిత్తుడై, సమాహితుడై, రేచక పూరక కుంభక ప్రాణాయామ త్రయమును చేయుచు, మెల్ల మెల్లగ పైన చెప్పిన రీతిగ సమస్తమును ఆకర్షించుచున్నాడు. హృదయ పద్మముయొక్క కోటరమునందు ప్రాణపానములను ఐక్యముచేసి, ప్రణవమును బోధించి, ఆ పిమ్మట కంఠసంకోచనమును లింగసంకోచనమునుచేసి యోగమును చేయుచున్నాడు. మూలాధారము మొదలుగా గలదియు, పద్మతంతునిభమైనదియు, శుభమైనదియు, వీణాదండమువలెనున్నదియు, నగు సుషుమ్నానాడినుండియే ప్రణవరూప మహానాదము స్వరూపములేనిదై పుట్టుచున్నది. దానినుంచి అంతర్నాదముగూడ పుట్టుచున్నది, మధ్యమ ధ్వనివలననే శంఖనాదాదులతోనొప్పి యీ ప్రణవనాదము క్రమక్రమముగ వ్యోమరంధ్రమగు సహస్రారము చేరినప్పుడు షడ్జమ స్వరమయిన మయూర కూజితమువంటి ధ్వనిచే ధారణయందు నిలిచియుండును. ఈ రీతిగా కపాల కుహరముయొక్క 4వ ద్వారమధ్యమునందు సమాధియోగములో జగత్తును మరచియుండి, పరమాత్మసాక్షాత్కారమున ఆనందపరవశుడై యుండి అచ్చటసర్వలోకములను ప్రకాశింపజేయును. అంతరిక్షసంచారియైన దినకరునివలె పరమాత్మతో నైక్యమును పొందుటకు భ్రూమధ్యస్థానమునందు నిలిచి, బ్రహ్మరంధ్రస్థానమునందు స్వశక్తితో లక్ష్యమును నిలిపి, తన స్వస్వరూపమును తాను తెలిసికొని, జీవాత్మ పరమాత్మలు ఏకరూపమని దృఢబుద్ధిని వ్యాపింపజేసి, అహం బ్రహ్మాస్మి అను జ్ఞానమునందు మనోలయమును చేయుచున్నాడు. అనేక రత్నముల కాంతివలెను, శరత్కాల చంద్రిక

వలెను, ప్రకాశించు బిందురూప మహేశ్వర పదమునుచేరి సాయుజ్యమోక్షమును పొందుచున్నాడు. ఏ యోగి యీ ప్రకారముగ పురుషుని తెలియుచున్నాడో, అట్టి యోగి పునరావృత్తిరహితమగు కైవల్యమును పొందుచున్నాడు. (ధ్యానబిందూపనిషత్తుసమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము పేజీ 528 చూడుము) (వ్రాసిన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. — గత్తి సత్యనారాయణగుప్త)

# బ్రహ్మవిద్యోపనిషత్ - 40

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ528చూడుము)

మం.శ్లో॥ ఓం. ప్రసాదా ద్బ్రహ్మణ స్తస్య విష్ణోరద్భుతకర్మణః, రహస్యం బ్రహ్మవిద్యాయా ధ్రువాగ్నిస్సంప్రచక్షతే[1] ఓ మి త్యేకాక్షరం బ్రహ్మ యదుక్తం బ్రహ్మవాదిభిః, శరీరం తస్య వక్ష్యామి స్థానం కాలత్రయం తథా[2] తత్ర దేవా స్త్రయః ప్రోక్తా లోకా వేదా స్త్రయోఽగ్నయః, తిస్రో మాత్రార్ధమాత్రాచ త్ర్యక్షరస్య శివస్య తు [3]

తా:- అద్భుతమైన కర్మకల, పరబ్రహ్మయైన విష్ణువుయొక్క అనుగ్రహమువలన బ్రహ్మవిద్యయొక్క రహస్యమును ధ్రువాగ్ని చెప్పుచున్నాడు. 'ఓం' అను ఒక్క అక్షరమే బ్రహ్మ అని బ్రహ్మవాదులచే ఏది చెప్పబడినదో, దానియొక్క శరీరమును, స్థానమును, కాలత్రయమును చెప్పుదును. అందు దేవతలు ముగ్గురు, లోకములు మూడు, వేదములు, అగ్నులును మూడు, మూడు మాత్రలు ఒక్క అర్థమాత్రయు, మూడు అక్షరములు దానిలో ఉన్నవి.

మం.శ్లో॥ఋగ్వేదో గార్హపత్యం చ పృథివీ బ్రహ్మఏవ చ, అకారస్య శరీరం తు వ్యాఖ్యాతం బ్రహ్మ వాదిభిః[4] యజుర్వేదోఽంతరిక్షంచ దక్షిణాగ్ని స్తథై వచ, విష్ణుశ్చ భగవాన్దేవ ఉకారః పరికీర్తితః [5] సామవేద స్తథా ద్యౌశ్చాహవనీయ స్తథై వచ, ఈశ్వరః పరమోదేవో మకారః పరికీర్తితః [6] సూర్యమండల మధ్యేఽథ హ్యకారశ్శంఖమధ్యగః, ఉకారశ్చంద్ర సంకాశ స్తస్య మధ్యే వ్యవస్థితః [7] మకార స్త్వగ్ని సంకాశో విధూమో విద్యుతోపమః, తిస్రో మాత్రా స్తథా జ్ఞేయా స్సోమసూర్యాగ్ని రూపిణః [8] శిఖాతు దీప సంకాశా తస్మిన్ను పరివర్తతే, అర్ధమాత్రా తథా జ్ఞేయా ప్రణవస్యోపరి స్థితా [9] పద్మసూత్రనిభా సూక్ష్మ శిఖా సా దృశ్యతే పరా, సా నాడీ సూర్యసంకాశా సూర్యం

భిత్వా తథా పరా [10] ద్విసప్తతి సహస్రాణి నాడీం భిత్వాచ మూర్ధని, వరద స్సర్వ భూతానాం సర్వం వ్యాప్యావతిష్ఠతే [11] కాంస్యఘంటానినాదస్తు యథా లీయేత శాంతయే, ఓంకారస్తు తథా యోజ్య శ్శాంతయే సర్వ మిచ్ఛతా [12]

తా:- ఋగ్వేదము, గార్హపత్యాగ్ని, పృథివీలోకము, బ్రహ్మదేవత, ఇవి అకారమునకు శరీరమని బ్రహ్మవాదులచే వ్యాఖ్యానింపబడినది. యజుర్వేదము, అంతరిక్షము, దక్షిణాగ్ని, భగవాన్ విష్ణువు, ఉకార శరీరము. సామవేదము, ద్యులోకము (స్వర్గలోకము) ఆహవనీయాగ్ని, పరమదేవుడగు ఈశ్వరుడు మకారశరీరము. అకారము సూర్యమండలమధ్యయందు శంఖమధ్యమున ఉన్నది. ఉకారము చంద్రసమమైనది, చంద్రుని మధ్యలో ఉన్నది. మకారము అగ్ని సమమైనది, ధూమములేనిది, మెరుపుతో సమమైనది. మూడు మాత్రలు సోమ, సూర్య అగ్నిరూపులు. దానిపై దీపసమమైనది శిఖ ఉన్నది. ప్రణవముపైన అర్ధమాత్రయని తెలియదగినది. తామరకాడలోని దారమువలె సూక్ష్మమైనదా శిఖ (జ్వాల). అది సూర్యసమమైనది. సూర్యునిభేదించియుండును. డెబ్బదిరెండువేల నాడులను భేదించి శిరస్సునందు సర్వభూతములకు వరములనిచ్చునదై, సర్వమును వ్యాపించిఉన్నది. శాంతికై కంచుగంటయొక్క నాదమెట్లు లీనమగుదుకో, అట్లే ఓంకారనాదమునను శాంతికై లీనముకావలెను.

మం.శ్లో॥ యస్మిం న్విలీయతే శబ్దస్తత్పరం బ్రహ్మ గీయతే, ధియం హి లీయతే బ్రహ్మ సోఽమృతత్వాయ కల్పతే [13] వాయుః ప్రాణ స్తథాఽఽకాశ స్త్రివిధో జీవసంజ్ఞకః, సజీవః ప్రాణ ఇత్యుక్తో వాలాగ్రశత కల్పితః [14] నాభిస్థానే స్థితం విశ్వం శుద్ధతత్వం సునిర్మలం, ఆదిత్యమివ దీప్యంతం రశ్మిభి శ్చాఖిలం శివమ్ [15] సకారంచ హకారంచ జీవో జపతి సర్వదా, నాభిరంధ్రా ద్వినిష్క్రాంతం విషయ వ్యాప్తివర్జితం [16]

తా:- ఆ శబ్దము దేనియందు లీనమగునో అదే పరబ్రహ్మమని చెప్పబడును. బ్రహ్మను బుద్ధిని లీనము చేసినవాడు అమృతత్వమునందును. వాయువు, ప్రాణము, ఆకాశము-అని జీవములు మూడు విధములు. ఆ జీవుడు కేశాగ్రశతములచే కల్పింపబడి ప్రాణమనబడును. నాభిస్థానమున ఉన్నట్టియు, విశ్వాత్మకమైన, శుద్ధతత్వమైన, నిర్మలమైన, సూర్యుడువలె కిరణములచే ప్రకాశించు, మంగళప్రదమైన సకారమును, హకారమును జీవుడెప్పుడును జపించును. అవి నాభిరంధ్రమునుండి బయల్వెడలినవి, విషయవ్యాప్తిలేనివి.

మం.శ్లో॥ తేనేదం నిష్కలం విద్యాత్క్షీరా త్సర్పి ర్యథా తథా, కారణే నాత్మనా యుక్తః ప్రాణాయామైశ్చ పంచభిః [17] చతుష్కలా సమాయుక్తో భ్రామ్యతేచ హృది స్థితః, గోళకస్తు యదాదేహే క్షీరదండేన వా హతమ్ [18] ఏతస్మిన్వసతే శీఘ్ర మవిశ్రామం మహాఖగః, యావన్నిశ్వసితో జీవ స్తావన్నిష్కళతాం గతః [19] నభస్థం నిష్కళం ధ్యాత్వా ముచ్యతే భవబంధనాత్, అనాహతధ్వనియుతం హంసం యో వేద హృద్గతమ్ [20]

తా :- అందుచే ఇది పాలనుండి నేయివలె నిష్కలమైవచ్చునని తెలియవలెను. పంచప్రాణాయామముల తోను, కారణమైన ఆత్మతోను కూడినదైయుండును. నాల్గుకళలతోకూడినదై హృదయమునందు, కర్రతో కొట్టబడిన బంతివలె దేహమందు తిరుగుచుండును. ఈ శరీరమందు ఆ పక్షి (హంస) విశ్రాంతిలేకుండా తిరుగుచుండును. జీవుడు నిశ్వసించునంతవరకు నిష్కళమైయుండును. హృదయాకాశమునసున్న నిష్కళమైనదానిని ధ్యానించి భవబంధమునుండి ముక్తి నొందును. హృద్గతమైన, అనాహతధ్వనికల హంసను ఎవడెరుగునో-

మం.శ్లో॥స్వప్రకాశ చిదానందం స హంస ఇతి గీయతే, రేచకం పూరకం ముక్త్వా కుంభకేన స్థిత స్సుధీః[21] నాభికందే సమౌ కృత్వా ప్రాణాపానౌ సమాహితః, మస్తకస్థా మృతా స్వాదం పీత్వా ధ్యానేన సాదరమ్ (22) దీపాకారం మహాదేవం జ్వలంతం నాభి మధ్యమే, అభిషిచ్యామృతేనైవ హంసహంసేతి యో జపేత్ (23) జరామరణరోగాది న తస్య భువి విద్యతే, ఏవం దినే దినే కుర్యాదణిమాది విభూతయే(24) ఈశ్వరత్వ మవా ప్నోతి సదాభ్యాసరతః పుమాన్, బహవో నైకమార్గేణ ప్రాప్తా నిత్యత్వ మాగతాః (25) హంసవిద్యామృతే లోకే నాస్తి నిత్యత్వ సాధనమ్, యో దదాతి మహావిద్యాం హంసాఖ్యాం పారమేశ్వరీమ్ (26) తస్య దాస్యం సదా కుర్యా త్ప్రజ్ఞయా పరయా సహ, శుభంవా శుభమన్యద్వా య దుక్తం గురుణా భువి (27)

తా :- స్వప్రకాశము, చిదానందమునైనదానిని 'హంస' అందురు. రేచకమును, పూరకమునువదలి, పండితుడు కుంభకమున ఉన్నవాడై ప్రాణాపానములను నాభికందమున సమములుగాఉంచి, ఏకాగ్రతకలవాడై, ధ్యానముచే శిరస్సు నందున్న అమృతాస్వాదమును ఆదరముతో చవిచూచి, నాభిమధ్యన దీపాకారుడై ప్రకాశించు మహాదేవుని, ఆ అమృతము తోనే అభిషేకముచేసి, 'హంస హంస' అని ఎవడు జపించునో వానికి జరామరణములు రోగములు ఉండవు. ఇట్లు అణిమాది సిద్ధికొరకై ప్రతి దినము సాధించవలెను. ఎల్లపుడు నభ్యాసముచేయువాడు ఈశ్వరత్వమును పొందును. చాల మంది అనేక మార్గములచే నిత్యత్వమును పొందినారు. హంసవిద్యకాక లోకమున నిత్యత్వసాధనము మరొకటిలేదు హంసయను పరమేశ్వర సంబంధమైన మహావిద్యను ఎవడు దానముచేయునో, మంచిబుద్ధితో వానికి ఎల్లపుడును దాస్యము చేయవలెను. గురువుచేతను చెప్పబడినదే మంచిదైనా చెడుదైనా మంచిదే అగును.

మం.శ్లో॥తత్కుర్యా దవిచారేణ శిష్యస్సంతోష సంయుతః, హంసవిద్యా మిమాం లబ్ధ్వా గురు శుశ్రూషయా నరః (28) ఆత్మాన మాత్మనా సాక్షా ద్బ్రహ్మబుధ్వా సునిశ్చలమ్, దేహ జాత్యాది సంబంధా న్వర్ణాశ్రమసమన్వితాన్(29) వేదశాస్త్రాణి చాన్యాని పదపాంసు మివ త్యజేత్, గురుభక్తిం సదాకుర్యా చ్ఛ్రేయసే భూయసే నరః (30) గురు రేవ హరి స్సాక్షా

న్నాన్య ఇత్యబ్రవీచ్ఛ్రుతిః, శ్రుత్యా యదుక్తం పరమార్థమేవ తత్సంశయో నాత్ర తత స్సమస్తమ్। శ్రుత్యా విరోధే న భవేత్ప్రమాణం భవేదనర్థాయ వినా ప్రమాణమ్॥ దేహస్థ స్సకలో జ్ఞేయో నిష్కలో దేహవర్జితః (31)

తా:- శిష్యుడు సంతోషముతోకూడినవాడై వెనుకముందు లాలోచించక, గురువు చెప్పినదానిని చేయవలెను. గురుశుశ్రూషచే నడచి హంసవిద్యనుపొంది, ఆత్మచే ఆత్మను సాక్షాత్తు బ్రహ్మనుగా తెలిసికొని, వర్ణాశ్రమములను, దేహబాల్యాది సంబంధములను, తక్కిన వేదశాస్త్రములను కాలియొక్క ధూళివలె వదలవలెను. నరుడు ఎక్కువ శ్రేయస్సునకై గురుభక్తిని ఎప్పుడును చేయవలెను. గురువే సాక్షాత్తు మహావిష్ణువని శ్రుతి చెప్పుచున్నది. శ్రుతిచే నేది చెప్పబడినదో అది పరమార్థమే. అక్కడ సంశయములేదు. శ్రుతికి విరోధించినచో అది ప్రమాణముకాదు. ప్రమాణము లేనిది అనర్థము కల్గించును. దేహమందున్న వాడు సకలుడు, దేహములేనివాడు నిష్కలుడును.

మం.శ్లో॥ఆప్తోపదేశగమ్యోఽసౌ సర్వతః కిమవస్థితః, హంసహంసేతి యో బ్రూయా ద్ధంసోనామ హరి శ్శివః। గురువక్త్రాత్తు లభ్యేత ప్రత్యక్షం సర్వతో ముఖమ్, తిలేషుచ యథా తైలం పుష్పే గంధ ఇవాశ్రితః (32) పురుషస్య శరీరేఽస్మింత్సబాహ్యాభ్యంతరే తథా, ఉల్కా యస్తో యథాలోకే ద్రవ్య మాలోక్యతాం త్యజేత్, జ్ఞానేన జ్ఞేయమాలోక్య పశ్చాద్ జ్ఞానం పరిత్యజేత్, పుష్పవత్సకలం విద్యాద్గంధ స్తస్య తు నిష్కళః (33)

తా:- అంతటను ఉన్నవాడైనను ఆప్తుని యుపదేశముచే ఇతడు గమ్యుడు. "హంస హంస" అని ఎవడు పల్కునో, హంస అనగా హరి, శివుడును. సర్వతోముఖమైన ప్రత్యక్షము గురుముఖతః పొందవలెను. నువ్వులలో నూనె ఉన్నట్లు పువ్వులలో సువాసన ఉన్నట్లు దేహములో ఇతడున్నాడు. పురుషునియొక్క ఈ శరీరమునందు లోపల-వెలుపల ఆశ్రయించియున్నాడు. లోకమందు ఏదైనా ద్రవ్యమును దీపముచేతిలో పట్టుకొనిచూచి, తర్వాత ఆ దీపమును వదలినట్లుగా, జ్ఞానముచే జ్ఞేయమైన ఆత్మనెరిగి, తర్వాత జ్ఞానమును వదలవలెను. సకల ప్రపంచము పువ్వువంటిది నిష్కళుడు గంధమువంటివాడని తెలియవలెను.

మం.శ్లో॥వృక్షస్తు సకలం విద్యా చ్ఛాయా తస్యతు నిష్కళా, నిష్కళ స్సకళో భావ స్సర్వత్రైవ వ్యవస్థితః, ఉపాయస్సకళ స్తద్వ దుపేయ శ్చైవ నిష్కళః, సకళే సకళో భావో నిష్కళే నిష్కళ స్తథా, (34) ఏకమాత్రో ద్విమాత్రశ్చ త్రిమాత్రశ్చైవ భేదతః, అర్ధమాత్రా పరా జ్ఞేయా తత ఊర్ధ్వం పరాత్పరమ్ పంచధా పంచదైవత్యం సకళం పరిపఠ్యతే, బ్రహ్మణో

హృదయం స్థానం కంఠే విష్ణు స్సమాశ్రితః (35) తాలు మధ్యే స్థితో రుద్రో లలాటస్థో మహేశ్వరః, నాసాగ్రే అచ్యుతం విద్యా త్తస్యాంతేతు పరంపదం| పరత్వాత్తు పదం నాస్తీ త్యేవం శాస్త్రస్య నిర్ణయః, దేహాతీతం తు తం వింద్యా న్నాసాగ్రే ద్వాదశాంగుళమ్ (36) తదంతం తం విజానీయా త్తత్రస్థం వ్యాపయేత్ప్రభుః, మనోఽప్యన్యత్ర విక్షిప్తం చక్షు రన్యత్ర పాతితమ్|తథాఽపి యోగినాం యోగో హ్యవిచ్ఛిన్నః ప్రవర్తతే, ఏతత్తు పరమం గుహ్యమేతత్తు పరమం శుభమ్ (37)

తా:- సకల ప్రపంచము వృక్షముపంటిదైన, నిష్కళ నీడవంటిది. నిష్కళము, సకళమునైన భావము అంతట ఉన్నది. ఉపాయము సకళమైన, నిష్కళము ఉపేయము (పొందదగినది) సకళమందు సకళ భావముండగా, నిష్కళునియందు నిష్కళ భావమున్నది. ఏకమాత్ర, ద్విమాత్ర త్రిమాత్ర అను భేదములతో ఉన్నది. ఆపైన అర్ధమాత్ర యున్నది. దానికిపై పరాత్పరమైన సకళము పంచదైవత్యమైయున్నది. బ్రహ్మ హృదయమును, విష్ణువు కంఠమును ఆశ్రయించియున్నారు. తాలు (చెవుల) మధ్య రుద్రుడు, లలాటమున మహేశ్వరుడు, నాసాగ్రమున అచ్యుతుడు, ఉన్నారు. దాని చివరన పరమపదమున్నది. అదే పరము (ఉత్కృష్టము) కనుక అంతకన్న పరమమైన పదములేదని శాస్త్ర నిర్ణయము. అతనిని దేహాతీతుడుగా నెరుగవలెను. నాసాగ్రమున పంద్రెండంగుళములమేర దాని చివరభాగము, అక్కడ ఉండి, అంతట వ్యాపించినవాడు ప్రభువు. మనస్సు వేరొకచోటికి వెళ్ళియున్నది. కన్ను మరొకచోట పడినది. అయినను యోగుల యోగము అవిచ్ఛిన్నమై ప్రవర్తించుచునేయుండును. ఇది చాలా రహస్యాతిరహస్యము, ఇది పరమ శుభమైనదియు.

మం.శ్లో॥నాతః పరతరం కించి న్నాతఃపరతరం శుభమ్| శుద్ధజ్ఞానామృతం ప్రాప్య పరమాక్షర నిర్ణయమ్| గుహ్యా ద్గుహ్యతమం గోప్యం గ్రహణీయం ప్రయత్నతః, నాపుత్రాయ ప్రదాతవ్యం నాశిష్యాయ కదాచన (38) గురుదేవాయ భక్తాయ నిత్యం భక్తిపరాయచ, ప్రదాతవ్య మిదం శాస్త్రం నేతరేభ్యః ప్రదాపయేత్, దాతాస్య నరకం యాతి సిద్ధ్యతే నకదాచన, గృహస్థో బ్రహ్మచారీచ వానప్రస్థ శ్చ భిక్షుకః (39)

తా:- దీనికన్న గొప్పదేదియులేదు. దీనికన్న శుభమునులేదు. పరమమైన, అక్షరనిర్ణయమైన శుద్ధజ్ఞానమును అమృతమునుపొంది, రహస్యాతిరహస్యమైనదానిని ప్రయత్నముతో గ్రహించవలెను. దీనిని పుత్రుడుకానివానికి, శిష్యుడు కానివానికి ఇయ్యరాదు. గురువే దేవుడనుకొనువానికి, భక్తునకు, నిత్యము భక్తిపరునకు, ఈ శాస్త్రము చెప్పదగినది. ఇతరులకియ్యరాదు. ఒకవేళ అట్లిచ్చినచో, ఇచ్చినవాడు నరకము పొందును. ఇదెప్పటికిని సిద్ధించదు. గృహస్థుకాని, బ్రహ్మచారికాని, వానప్రస్థుడుకాని, సన్యాసికాని..

మం.శ్లో॥యత్ర యత్ర స్థితో జ్ఞానీ పరమాక్షరవిత్సదా, విషయీవిషయాసక్తో యాతి దేహాంతరే శుభమ్।జ్ఞానాదేవాస్య శాస్త్రస్య సర్వావస్థోఽపి మానవః, బ్రహ్మహత్యాశ్వమేధాద్యైః పాప పుణ్యైర్న లిప్యతే(40) చోదకో బోధకశ్చైవ మోక్షదశ్చ పరస్మృతః, ఇత్యేషాం త్రివిధో జ్ఞేయ ఆచార్యస్తు మహీతలే।చోదకో దర్శయేన్మార్గం బోధకస్థాన మాచరేత్, మోక్షదస్తు పరం తత్త్వం యద్ జ్ఞాత్వా పర మశ్నుతే (41)

తా:- పరమమైన అక్షర బ్రహ్మవేత్తయైన జ్ఞాని యెక్కడెక్కడనుండునో దేహాంతరమందు విషయాసక్తుడై శుభమును పొందుచున్నాడు. ఈ శాస్త్రముయొక్క జ్ఞానమువలననే అన్ని అవస్థలయందును మానవుడు బ్రహ్మహత్య, అశ్వమేధము మొదలైన పాపపుణ్యములతో సంబంధించడు. ఆచార్యుడు మూడు రకములు- 1) చోదకుడు. 2) బోధకుడు, 3) మోక్షదుడు. ఇతడుత్తముడు. చోదకుడు మార్గము చూపును. బోధకుడు స్థానము నాచరించును. మోక్షదుడు పరతత్త్వమును బోధించును. దానిని తెలిసికొని పరమునందును.

మం.శ్లో॥ప్రత్యక్షయజనం దేహే సంక్షేపాచ్ఛృణు గౌతమ, తేనేష్ట్వా స నరో యాతి శాశ్వతం పద మవ్యయమ్ । స్వయమేవ తు సంపశ్యేద్దేహే బిందుం చ నిష్కళమ్, అయనే ద్వే చ విషువే సదా పశ్యతి మార్గవిత్ (42) కృత్వా యామం పురా వత్స రేచ పూరక కుంభకాన్, పూర్వం చోభయముచ్చార్యహ్యర్చయేత్తు యథాక్రమమ్, నమస్కారేణ యోగేన ముద్రయాఽఽరభ్యచార్చయేత్ సూర్యస్య గ్రహణం వత్స ప్రత్యక్షయజనం స్మృతమ్ (43) జ్ఞానాత్సాయుజ్య మేవోక్తం తోయే తోయం యథా తథా, ఏతే గుణాః ప్రవర్తంతే యోగాభ్యాస కృతశ్రమైః తస్మాద్యోగం సమాధాయ సర్వదుఃఖ బహిష్కృతః, యోగ ధ్యానం సదా కృత్వా జ్ఞానం తన్మయతాం వ్రజేత్(44) జ్ఞానాత్స్వరూపం పరమం హంస మంత్రం సముచ్చరేత్, ప్రాణినాం దేహమధ్యే తు స్థితో హంసస్సదాఽచ్యుతః హంస ఏవ పరం సత్యం హంస ఏవతు శక్తికమ్,హంస ఏవ పరం వాక్యం హంస ఏవతు వైదికమ్(45)

తా:- హే గౌతమ! దేహమందు ప్రత్యక్షయజనమును గురించి వినుము. దానిప్రకారము యాగము చేసిన జనుడు అవ్యయమైన శాశ్వతమైన పదవినందును, దేహమందు బిందువును, నిష్కళమును స్వయముగా చూడవలెను. రెండు అవయవములు, రెండు విషువత్తులు, మార్గవేత్త ఎప్పుడు చూచును. ఓవత్సా! జాము (3 గంటలు) కాలము రేచక పూరకకుంభకములను ప్రాణాయామమునుచేసి, ముందుగా రెండిని ఉచ్చరించి. యథాక్రమముగా అర్చింపవలెను. నమస్కారముచేతను, యోగముచేతను, ముద్రచేతను, ఆరంభించి అర్చింపవలెను. వత్సా! సూర్యగ్రహణము ప్రత్యక్ష యజనమనిపించుకొనును. దీనిని తెలిసినందున నీటిలో నీరు కలియునట్లు సాయుజ్యముక్తి కల్గును. యోగాభ్యాసమున

పరిశ్రమచేసినవారికి ఈ గుణములు ప్రవర్తించును. కావున యోగమునభ్యసించి, సర్వదుఃఖములను దూరముచేసి యోగ ధ్యానము నెల్లప్పుడునుచేసి, జ్ఞానమును, తన్మయత్వమునందవలెను. జ్ఞానమువలన పరమమైన రూపముకల్గిన హంస మంత్రమునుచ్చరింపవలెను. ప్రాణులయొక్క దేహమధ్యమందు అద్భుతమైన హంస ఎప్పుడు ఉన్నది. హంసయే పరసత్యము; హంసయే శక్తి; హంసయే పరవాక్యము: హంసయే వైదికము.

మం.శ్లో॥ హంస ఏవ పరో రుద్రో హంస ఏవ పరాత్పరః, సర్వదేహస్య మధ్యస్థో హంస ఏవ మహేశ్వరః, పృథివ్యాది శివాంతంతు అకారాద్యాశ్చ వర్ణకాః। కూటాంతా హంస ఏవస్యా న్మాతృకేతి వ్యవస్థితాః, మాతృకా రహితా మంత్రా ఆదిశంతే న కుత్రచిత్ (46) హంస జ్యోతిరనూపమ్యం మధ్యే దేవం వ్యవస్థితమ్, దక్షిణాముఖ మాశ్రిత్య జ్ఞానముద్రాం ప్రకల్పయేత్। సదా సమాధిం కుర్వీత హంసమంత్ర మనుస్మరన్, నిర్మల స్ఫటికాకారం దివ్యరూప మనూపమమ్ (47)

తా:- హంసయే పరుడగు రుద్రుడు: పరాత్పరుడు; సర్వదేహమునకు మధ్యనున్న హంసయే మహేశ్వరుడు, పృథివ్యాది శివాంతమైన జగత్తు, అకరాద్యక్షరములు, కూటాంతమైన మాతృకలు హంసలే. మాతృకారహిత మంత్రము లెక్కడను ఆదేశింపబడవు. పోలికలేని హంసజ్యోతి దేహమధ్యన ఉన్నది. దక్షిణముఖముగా తిరిగి జ్ఞానముద్రను చూపవలెను. హంస మంత్రమునుచ్చరించుచు, ఎల్లపుడును సమాధిని చేయవలెను. నిర్మలమైన స్ఫటికమువంటి ఆకారముకల్గిన, నిరుపమానమైన దివ్యరూపమును -

మం.శ్లో॥ మధ్య దేశే పరం హంసం జ్ఞానముద్రాత్మరూపకమ్, ప్రాణోఽపాన స్సమానశ్చోదాన వ్యానౌ చ వాయవః। పంచకర్మేంద్రియైర్యుక్తాః క్రియాశక్తిబలోద్యతాః। నాగః కూర్మశ్చ కృకరో దేవదత్తో ధనంజయః(48) పంచజ్ఞానేంద్రియై ర్యుక్తా జ్ఞానశక్తి బలోద్యతాః। పావక శ్శక్తి మధ్యేతు నాభిచక్రే వ్యవస్థితః। బంధముద్రా కృతా యేన నాసాగ్రేతు స్వలోచనే, అకారే వహ్ని రిత్యాహు రుకారే హృది సంస్థితః (49) -

తా:- మధ్యదేశమందు జ్ఞానముద్రాత్మరూపమైన పరమహంసను; ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానము. పంచప్రాణవాయువులు; పంచకర్మేంద్రియములతో - వాక్కు, పాణి, పాద, పాయు, ఉపస్థలతో, కలిసి క్రియాశక్తి బలముకలవి. నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము, పంచజ్ఞానేంద్రియములతో (త్వక్, చక్షుస్సు శ్రోత్రము, జిహ్వా, ఘ్రాణములు) కలిసి జ్ఞానశక్తి బలములు కలవైనవి. శక్తి మధ్యమైన నాభి చక్రమమున పావకుడున్నాడు. ఎవనిచే తన నేత్రములను నాసాగ్రమునందు బంధముద్ర చేయబడినదో; అకారమున వహ్ని, ఉకారము హృదయమందున్నది.

మం.శ్లో॥మకారే చ భ్రువో ర్మధ్యే ప్రాణశక్త్యా ప్రబోధయేత్, బ్రహ్మ గ్రంధి రకారేచ విష్ణుగ్రంధిః హృది స్థితః, రుద్రగ్రంధిః భ్రువో ర్మధ్యే భిద్యతేఽక్షరవాయునా, అకారే సంస్థితో బ్రహ్మ ఉకారే విష్ణు రాస్థితః [౫౦] మకారే సంస్థితో రుద్ర స్తతోఽస్యాం తత్పరాత్పరః, కంఠం సంకుంచ్య నాడ్యాదౌ స్తంభితే యేన శక్తితః, రసనా పీడ్యమానేయం షోడశీవోర్ధ్వగామినీ, త్రికూటం త్రివిధం చైవ గోలాకం నిఖరం తదా [౫౧] త్రిశంఖం వజ్రమోంకార మూర్ధ్వ నాశం భ్రువో ర్ముఖమ్, కుండలీం చాలయన్ప్రాణాన్భేదయం చ్ఛశి మండలం। సాధయ న్వజ్రకుంభాని నవద్వారాణి బంధయేత్, సుమనః పవనారూఢ స్సరాగో నిర్గుణ స్తథా [౫౨] బ్రహ్మస్థానేతు నాదస్స్యా చ్ఛంఖి న్యామృతవర్షిణీ, షట్చక్రమండలోద్ధారం జ్ఞానదీపం ప్రకాశయేత్. సర్వభూతస్థితం దేవం సర్వేశం నిత్యమర్చయేత్, ఆత్మరూపం తమాలోక్య జ్ఞానరూపం నిరామయమ్ [౫౩] దృశ్యం తం దివ్యరూపేణ సర్వవ్యాపీ నిరంజనః। హంస హంస వదే ద్వాక్యం ప్రాణినాం దేహ మాశ్రితః [౫౪]

తా: భ్రూమధ్యన మకారమందును ప్రాణశక్తిచే మేల్కొల్పవలెను. బ్రహ్మగ్రంధి అకారమందుండును; హృదయమందు విష్ణుగ్రంధియుసుండును. రుద్రగ్రంధి అక్షరవాయువుచే భేదింపబడి భ్రూమధ్యన ఉండును. అకారమందు బ్రహ్మ ఉన్నాడు. ఉకారమందు విష్ణువున్నాడు. మకారమందు రుద్రుడున్నాడు. కాన దీనియందు పరాత్పరుదున్నాడు. నాడ్యాదియందు కంఠమును సంకోచించి, దీనిచేత స్తంభించినచో జిహ్వా పీడింపబడినదై ఊర్ధ్వగామినియైన షోడశివలె ఇడియుండును. త్రికూటము, త్రివిధమైనది, గోలాకము, నిఖరమును త్రిశంఖము, వజ్రము, ఓంకారము, ఊర్ధ్వనాశము, భ్రూముఖము కుండలిని చలింపజేయుచు, ప్రాణములను భేదించుచు, శశిమండలమును సాధించుచు, వజ్రకుంభములైన నవద్వారములను బంధించవలెను. సుమనోవాయువుతోకూడిన ఆ రాగము నిర్గుణము. శంఖినిచే అమృతవర్షిణియగు నాదము బ్రహ్మస్థానమందు కల్గును. షట్చక్రమండలముసుద్ధరించు జ్ఞానదీపమును ప్రకాశింపజేయవలెను. సర్వ భూతములందున్న సర్వేశ్వరుని నిత్యము నర్చించవలెను. జ్ఞానరూపుడు, నిరామయుడు. ఆత్మరూపుడునైనవానిని చూచి అర్చించవలెను. దివ్యరూపముతో కన్పడునట్టి సర్వవ్యాపియైన, నిరంజనుడగు, "హంస హంస" అను వాక్యమును ప్రాణుల దేహము నాశ్రయించినవాడు.—

మం.శ్లో॥స ప్రాణాపానయో ర్గ్రంధి రజపేత్యభిధీయతే, సహస్రమేకం ద్వ్యయుతం షట్శతం చైవ సర్వదా, ఉచ్చర న్పఠితో హంస స్సోఽహమిత్యభిధీయతే। పూర్వభాగే హ్యధో లింగం శిఖిన్యాం చైవ పశ్చిమమ్, జ్యోతిర్లింగం భ్రువో ర్మధ్యే నిత్యం ధ్యాయే త్సదా

**యతిః** [౫౫] అచ్యుతోఽహమచింత్యోఽహ మతర్క్యోఽహమజోఽస్మ్యహమ్, అప్రాణోఽహ మకాయోఽహ మసంగోఽస్మ్యభయోఽస్మ్యహమ్ [౫6]

తా:- ఆ ప్రాణాపానముల గ్రంథి 'అజప' అనబడును. ఒక వెయ్యి, ఇరువదివేలు, ఆరువందలు (21,600) ఎప్పుడు ఉచ్చరించుచు పఠింపబడిన హంస 'సోహం' అని చెప్పబడును. పూర్వభాగమున లింగమును, శిఖియందు పశ్చిమమును, భ్రూమధ్యయందు జ్యోతిర్లింగమును యతి నిత్యము ధ్యానించవలెను. నేను అచ్యుతుడను, అచింత్యుడను, అతర్క్యుడను అజుడను, అప్రాణుడను, అకాయుడను, అసంగుడను, అభయుడను.

మం.శ్లో॥ అశబ్దోఽహ మరూపోఽహ మస్పర్శోఽస్మ్యహమద్వయః, అరసోఽహ మగంధోఽహ మనాదిరమృతోఽస్మ్యహమ్। అక్షయోఽహమలింగోఽహ మజరోఽస్మ్యకలోఽస్మ్యహమ్, అప్రాణోఽహ మమూకోఽహ మచింత్యోఽస్మ్యకృతోఽస్మ్యహమ్ [౫7] అంతర్యామ్యహ మగ్రాహ్యోఽనిర్దేశ్యోఽహ మలక్షణః, అగోత్రోఽహమగాత్రోఽహ మచక్షుష్కోఽస్మ్యవాగహమ్, అదృశ్యోఽహ మవర్ణోఽహ మఖండోస్మ్యహ మద్భుతః, అశ్రుతోఽహ మదృష్టోఽహ మన్వేష్ట వ్యోమరోఽస్మ్యహమ్, [౫8]

తా:- నేను అశబ్దుడను, అరూపుడను, అస్పర్శుడను, అద్వయుడను, అరసుడను, అగంధుడను, అనాదిని, అమృతుడను, అక్షయుడను, అలింగుడను, అజరుడను, అకళుడను, అప్రాణుడను, అమూకుడను, అచింత్యుడను, అమృతుడను, అంతర్యామిని, అగ్రాహ్యుడను, అనిర్దేశ్యుడను, అలక్షణుడను అగోత్రుడను, అగాత్రుడను: అచక్షుష్కుడను, అవాక్కును అదృశ్యుడను, అవర్ణుడను, అఖండుడను, అద్భుతుడను, అశ్రుతుడను, అదృష్టుడను, వెదకదగినవాడను, అమరుడను.

మం.శ్లో॥ అవాయు రప్యనాకాశోఽతైజసోఽవ్యభిచార్యహమ్, అమృతోఽహ మజాతోఽహ మతిసూక్ష్మోఽ వికార్యహమ్। అరజస్కోఽతమస్కోఽహ మసత్త్వో స్మ్యగుణోఽస్మ్యహమ్, అమాయోఽనుభ వాత్మాఽహ మనన్యో విషయోఽస్మ్యహమ్ [౫9] అద్వైతోఽహమపూర్ణోఽహ మబాహ్యోఽహ మనంతరః, అశ్రోత్రోఽహ మదీర్ఘోఽహ మ వ్యక్తోఽహ మనామయః, అద్వయానందవిజ్ఞానఘనోఽ స్మ్యహ మవిక్రియః, అనిచ్ఛోఽహ మలేపోఽహ మకర్తాస్మ్యహమద్వయః [60] అవిద్యా కార్యహీనోఽహ మవాఙ్మనసగోచరః, అనల్పోఽహ మశోకోఽహ మవికల్పోస్మ్యవిజ్వలన్, ఆదిమధ్యాంతహీనోఽహ మాకాశసదృశోస్మ్యహమ్। ఆత్మ చైతన్యరూపోఽహ మహ మానంద చిద్ఘనః, ఆనందామృతరూపోఽహ మాత్మ సంస్థోఽహ మంతరః,[61] ఆప్త కామోఽహ మాకాశా త్పరమాత్మేశ్వరోస్మ్యహమ్, ఈశానోఽస్మ్యహమీడ్యోఽహ మహ ముత్తమ పూరుషః। ఉత్కృష్టోఽహ ముపద్రష్టా అహ ముత్తరతోస్మ్యహమ్, కేవలోఽహం కవిః కర్మాధ్యక్షోఽహం కరణాధిపః, గుహాశయోఽహం గోప్తాఽహం చక్షుష శ్చక్షురస్మ్యహమ్ [62]

తా:- అవాయువును, అనాకాశుడను, అతైజసుడను, అవ్యభిచారిని, అమృతుడను, అజాతుడను, అతిసూక్ష్ముడను, అవికారిని, అరజస్కుడను, అతమస్కుడను. అసత్వుడను, అగుణుడను, అమాయుడను, అనుభవాత్మను అనన్య విషయుడను. అద్వైతుడను, అపూర్ణుడను, అబాహ్యుడను, అనంతపుడను, అశ్రోత్రుడను, అదీర్ఘుడను, అవ్యక్తుడను, అనామయుడను, అద్వయానంద విజ్ఞానఘనుడను, అవిక్రియుడను, అనిచ్ఛుడను, అలేపుడను, అకర్తను, అప్రేయుడను, అవిద్యాకారిని, అహీనుడను, అవాఙ్మనసగోచరుడను, అనల్పుడను, అశోకుడను, అవికల్పుడను, ప్రజ్వలింపనివాడను, ఆదిమధ్యాంతహీనుడను, ఆకాశసదృశుడను, ఆత్మచైతన్యరూపుడను, ఆనందచిద్ఘనుడను, ఆనందామృతరూపుడను, ఆత్మ సంస్థుడను, ఆప్తకాముడను, పరమాత్మయైన ఈశ్వరుడను, ఈశానుడను, ఈడ్యుడను, (పొగడదగినవాడను) ఉత్తమ పురుషుడను, ఉత్కృష్టుడను, ఉపద్రష్టను, కేవలుడను, కవిని, కర్మాధ్యక్షుడను, ఇంద్రియాది పుడను, గుహాశయుడను, గోప్తను (రక్షకుడను) నేత్రమునకు దృష్టిని .

మం.శ్లో॥ చిదానందోఽస్మ్యహంచేతా చిద్ఘన శ్చిన్మయోస్మ్యహమ్, జ్యోతిర్మయోస్మ్యహం జ్యాయాన్ జ్యోతిషాం జ్యోతిరస్మ్యహమ్, తమస స్సాక్ష్యహం తుర్య స్తుర్యోహం తమసః పరః, దివ్యో దేవోస్మి దుర్దర్శో ద్రష్టా ధ్యేయో ధ్రువోస్మ్యహమ్, (63) నిత్యోహం నిరవద్యోహం నిష్క్రియోస్మి నిరంజనః, నిర్మలో నిర్వికల్పోహం నిరాఖ్యాతోస్మి నిశ్చలః, నిర్వికారో నిత్యపూతో నిర్గుణో నిస్పృహో స్మ్యహమ్, నిరింద్రియో నియంతాహం నిరపేక్షోఽస్మి నిష్కళః, పురుషః పరమాత్మాహం పురాణపరమోఽస్మ్యహమ్ (64)

తా:- చిదానందుడను, చేతను, చిద్ఘనుడను, చిన్మయుడను, జ్యోతిర్మయుడను, గొప్పవాడను, జ్యోతిసులకు జ్యోతిని, తమస్సునకు సాక్షిని, తుర్యుడను, తమసఃపరుడను, దివ్యుడను, దేవుడను, దుర్దర్శుడను, ద్రష్టను ధ్యేయుడను, ధ్రువుడను, నిత్యుడను, నిరవద్యుడను, నిష్క్రియుడను, నిరంజనుడను, నిర్మలుడను, నిర్వికల్పుడను, నిరాఖ్యాతుడను, నిశ్చలుడను నిర్వికారుడను, నిత్యపూతుడను. నిర్గుణుడను, నిస్పృహుడను, నిరింద్రియుడను, నియంతను, నిరపేక్షుడను. నిష్కళుడనైన పురుషుడను. పరమాత్మను. పురాణుడను, పరముడను.

మం.శ్లో॥ పరావరోఽస్మ్యహం ప్రాజ్ఞః ప్రపంచోపశమోఽస్మ్యహమ్. పరామృతోఽస్మ్యహం పూర్ణః ప్రభురస్మి పురాతనః। పూర్ణానందైక బోధోఽహం ప్రత్యగేకరసోఽస్మ్యహమ్, ప్రాజ్ఞాతోఽహం ప్రశాంతోఽహం ప్రకాశః పరమేశ్వరః (65) ఏకథా చింత్యమానోఽహం ద్వైతాద్వైత విలక్షణః బుద్ధోఽహం భూతపాలోఽహం భారూపో భగవానహమ్, మహాదేవో మహానస్మి మహాజ్ఞేయో మహేశ్వరః, విముక్తోహం విభురహం వరేణ్యో వ్యాపకోఽస్మ్యహమ్ (66)

తా:- పరావరుడను, ప్రాజ్ఞుడను, ప్రపంచోపశముడను, పరామృతుడను, పూర్ణుడను, ప్రభువను, పురాతనుడను, పూర్ణానందైకబోధుడను, ప్రత్యగేకరసుడను, ప్రాజ్ఞాతుడను, ప్రశాంతుడను, ప్రకాశుడను, పరమేశ్వరుడను, ఒకే రీతిగా చింతింపదగినవాడను, ద్వైతాద్వైతవిలక్షణుడను, బుద్ధుడను, భూతపాలుడను, భారూపుడను, (ప్రభారూపుడు) భగవంతుడను, మహాదేవుడను, గొప్పవాడను, మహాజ్ఞేయుడను మహేశ్వరుడను. విముక్తుడను, విభువను, వరేణ్యుడను, వ్యాపకుడను.

మం.శ్లో॥వైశ్వానరో వాసుదేవో విశ్వతశ్చక్షురస్మ్యహమ్, విశ్వాధికోఽహం విశదో విష్ణుర్విశ్వకృదస్మ్యహమ్, శుద్ధోఽస్మి శుక్రశ్శాంతోఽస్మి శాశ్వతోఽస్మి శివోఽస్మ్యహమ్, (67) సర్వభూతాంతరాత్మాహ మహమస్మి సనాతనః, అహం సకృద్విభాతోఽస్మి స్వే మహిమ్ని సదా స్థితః (68) సర్వాంతరః స్వయం జ్యోతి స్సర్వాధిపతి రస్మ్యహమ్, సర్వభూతాధివాసోఽహం సర్వవ్యాపీ స్వరాడహమ్, సమస్తసాక్షీ సర్వాత్మా సర్వభూతగుహాశయః, (69) సర్వేంద్రియగుణాభాస స్సర్వేంద్రియవివర్జితః, స్థానత్రయవ్యతీతోఽహం సర్వానుగ్రాహకో స్మ్యహమ్, సచ్చిదానంద పూర్ణాత్మా సర్వప్రేమాస్పదోఽస్మ్యహమ్, సచ్చిదానంద మాత్రోఽహం స్వప్రకాశోఽస్మి చిద్ఘనః, (70) సత్య స్వరూప శ్చిన్మాత్ర సిద్ధస్సర్వాత్మకోఽస్మ్యహమ్ సర్వాధిష్ఠాన చిన్మాత్రః స్వాత్మ బంధహరో స్మ్యహమ్, సర్వగ్రాసోస్మ్యహం సర్వద్రష్టా సర్వానుభూరహమ్, (యేచ బ్రహ్మవిదస్సిద్ధా స్సర్వఏవం వదంతి హి.) ఏవం యో వేద తత్త్వేన స వై పురుష ఉచ్యతే ఇత్యుపనిషత్(71)(బ్రహ్మవిద్యోపనిషత్సమాప్తా)

తా:- వైశ్వానరుడను వాసుదేవుడను విశ్వతశ్చక్షువను విశ్వాధికుడను విశదుడను విష్ణువను విశ్వకృత్తును శుద్ధుడను శుక్రుడను శాంతుడను శాశ్వతుడను శివుడను సర్వభూతాంతరాత్మను సనాతనుడను సకృద్విభాతుడను నా మహిమయందున్నవాడను సర్వాంతరుడను స్వయంజ్యోతిని సర్వాధిపతిని సర్వభూతాదివాసుడను సర్వవ్యాపిని స్వరాట్టును సమస్తసాక్షిని సర్వాత్మను సర్వభూతగుహాశయుడను సర్వేంద్రియగుణాభాసుడను సర్వేంద్రియ వివర్జితుడను స్థానత్రయవ్యతీతుడను; సర్వానుగ్రాహకుడను సచ్చిదానంద పూర్ణాత్మను సర్వప్రేమాస్పదుడను సచ్చిదానందమాత్రుడను స్వప్రకాశుడను చిద్ఘనుడను సత్యస్వరూపుడను చిన్మాత్రుడను సిద్ధుడను సర్వాత్మకుడను సర్వాధిష్ఠాన చిన్మాత్రుడను స్వాత్మబంధహరుడను సర్వగ్రాసుడను సర్వద్రష్టను సర్వానుభవుడను ఏ బ్రహ్మవేత్తలున్నారో సిద్ధులు వారందరు నిట్లు చెప్పుదురు. ఎవడీరీతిని తత్త్వముచే నెరుగునో వాడే పురుషుడన బడును. ఇది యుపనిషత్తు. (బ్రహ్మవిద్యోపనిషత్తు సమాప్తము) (యజుర్వేద శాంతిపాఠము పేజీ 528 చూడుము)

(ఈ బ్రహ్మ విద్యోపనిషత్తునకు తాత్పర్యము వ్రాసిన పండితులు; తర్కాచార్య. భాషాప్రవీణ, డాక్టరు శ్రీ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A., Ph. D., గారు)

# యోగతత్త్వోపనిషత్ - 41

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ528చూడుము)

శ్లో॥ యోగైశ్వర్యం చ కైవల్యం జాయతే యత్ప్రసాదతః
తద్వైష్ణవం యోగతత్త్వం రామచంద్ర పదం భజే॥

మం శ్లో॥ఓం. యోగతత్త్వం ప్రవక్ష్యామి యోగినాం హితకామ్యయా యచ్ఛ్రుత్వా చ పఠిత్వా చ సర్వపాపైః ప్రముచ్యతే,[1] విష్ణుర్నామ మహాయోగీ మహాభూతో మహాతపాః తత్త్వమార్గే యథా దీపో దృశ్యతే పురుషోత్తమః [2] తమారాధ్య జగన్నాథం ప్రణిపత్య పితామహః పప్రచ్ఛ యోగతత్త్వం మే బ్రూహిచాష్టాంగ సంయుతమ్ [3]

తా - యోగైశ్వర్యము కైవల్యము ఎవని ప్రసాదమువలన కలుగుచున్నవో అట్టి వైష్ణవమగు యోగతత్త్వమును చెప్పుచున్నాను శ్రీరామచంద్ర పదమును భజించుచున్నాను — యోగులయొక్క హితము నిమిత్తము యోగతత్త్వమును చెప్పుచున్నాను దీనిని శ్రవణము చేసినను పఠించినను సకల పాపములనుండి విముక్తుడగుచున్నాడు — పురుషోత్తముడగు శ్రీ మహావిష్ణువు మహాయోగియై సమస్త భూతములకు నాశ్రయుడై మహా తపస్సంపన్నుడై తత్త్వమార్గమునందు దీపమువలె ప్రకాశించుచున్నాడు — జగన్నాథుడగు ఆ విష్ణువును బ్రహ్మదేవుడు ఆరాధించి నమస్కరించి అష్టాంగ యోగసహిత యోగ తత్త్వమును నాకు బోధించుమని అడిగెను

మం శ్లో॥తమువాచ హృషీకేశో వక్ష్యామి శృణు తత్త్వతః సర్వే జీవాః సుఖైర్దుఃఖైర్మాయాజాలేన వేష్టితాః [4] తేషాం ముక్తికరం మార్గం మాయాజాలనికృంతనమ్, జన్మ మృత్యు జరా వ్యాధి నాశనం మృత్యుతారకమ్ [5] నానామార్గైస్తు దుష్ప్రాపం కైవల్యం పరమం పదమ్, పతితాః శాస్త్రజాలేషు ప్రజ్ఞయా తేన మోహితాః[6]అనిర్వాచ్యపదం వక్తుం నశక్యం తైః సురైరపి స్వాత్మ ప్రకాశరూపం తత్కిం శాస్త్రేణ ప్రకాశ్యతే, [7] నిష్కళం నిర్మలం శాంతం సర్వాతీతం నిరామయమ్, తదేవ జీవరూపేణ పుణ్యపాప ఫలైర్వృతమ్ [8] పరమాత్మ పదం నిత్యం తత్కథం జీవతాం గతమ్, సర్వభావ పదాతీతం

జ్ఞానరూపం నిరంజనమ్[9] వారివత్ స్ఫురితం తస్మిన్ తత్రాహంకృతి రుత్థితా, పంచాత్మక మభూ త్పిండం ధాతుబద్ధం గుణాత్మకమ్[10]సుఖదుఃఖై స్సమాయుక్తం జీవభావ నయా కురు, తేన జీవాభిధా ప్రోక్తా విశుద్ధే పరమాత్మని [11] కామ క్రోధం భయం చాపి మోహలోభం మదో రజః, జన్మమృత్యుశ్చ కార్పణ్యం శోక స్తంద్రః క్షుధా తృషా[12]

తా:- అప్పుడు హృషీకేశుడు బ్రహ్మదేవుని చూచి "తత్త్వమును జెప్పెదను వినుము" సమస్త జీవులును సుఖములచేతను, దుఃఖములచేతను, మాయచేతను ఆవరింపబడియున్నారు.— జీవులకు మోక్షమువచ్చు మార్గము, మాయనుపోగొట్టు మార్గము చెప్పుచున్నాను. జననము మరణము, వార్ధక్యము, వ్యాధి పీటన్నింటిని నశింపజేయునదియు, మరణరహితమైనదియు అనేక భక్త్యాది మార్గములతో పొందదగినదియునగు కైవల్యము పరమపదమై యున్నది. అయ్యది భౌతిక మార్గముల ద్వారా పొందరానిది. కొందరు శాస్త్రవాదములలో పడి ప్రజ్ఞతో మోహితులై ఆత్మతత్త్వమును తెలియలేకయున్నారు— అనిర్వాచ్యమైన మోక్షపదమును గూర్చి వచించుటకు దేవతలకును సాధ్యముకాదు. స్వాత్మ ప్రకాశరూపము శాస్త్రముచేత ప్రకాశింపజేయసాధ్యమా. నిష్కళమై, నిర్మలమై శాంతమై, సర్వాతీతమై, నిరామయమైన బ్రహ్మమే పుణ్యపాప ఫలములతో గూడి జీవరూపముగ నున్నది.— పరమాత్మ రూపమై, నిత్యమైయుండు ఆయాత్మ వస్తువు జీవుడుగా నెట్లయ్యెను? సకల విషయముల కంటెను వేరుగానున్నదై, జ్ఞానస్వరూపముగా నున్నదై, నిరంజనమైనదైయుండు ఆ వస్తువు జలమువలె ప్రకాశించుచున్నది. ఆ వస్తువునుండియే అహంకారము పుట్టినది.— అహంకారమునుండి పంచభూతసహితమైనదియు, సప్తధాతువులతో బంధింపబడినదియు, త్రిగుణస్వరూపమైనదియు, సుఖదుఃఖములతో గూడినదియునగు జీవరూపము ఏర్పడుచున్నది. అందువలన మహాత్ములు పరమాత్మయందే జీవుడను పేరు చెప్పెదరు.— జీవుడు కామము, క్రోధము, భయము, మోహము, లోభము, మదము, రజోగుణము, జన్మము, మరణము, కృపణత్వము, శోకము, సోమరితనము, ఆకలి దప్పిక, ఈ దోషములను విడిచిపెట్టవలెను.

మం.శ్లో॥తృష్ణా లజ్జా భయం దుఃఖం విషాదో హర్ష ఏవచ, ఏభి ర్దోషైర్వినిర్ముక్త స్సజీవః కేవలో మతః [13] తస్మాద్దోష వినాశార్థ ముపాయం కథయామి తే, యోగహీనం కథం జ్ఞానం మోక్షదం భవతి ధ్రువమ్, [14] యోగోఽపి జ్ఞానహీనస్తు నమోక్షో మోక్ష కర్మణి, తస్మాద్ జ్ఞానంచ యోగంచ ముముక్షు ర్దృఢమభ్యసేత్, [15] అజ్ఞానాదేవ సంసారో జ్ఞానాదేవ విముచ్యతే, జ్ఞానస్వరూపమేవాదౌ జ్ఞానం జ్ఞేయైకసాధనమ్, [16] జ్ఞాతం యేన నిజం రూపం కైవల్యం పరమం పదమ్, నిష్కళం నిర్మలం సాక్షా త్సచ్చిదానంద రూపకమ్[17] ఉత్పత్తి స్థితి సంహార స్ఫూర్తి జ్ఞాన వివర్జితమ్, ఏతద్జ్ఞానమితి ప్రోక్త మథయోగం బ్రవీమి తే, [18] యోగోహి బహుధా బ్రహ్మన్ భిద్యతే వ్యవహారతః, మంత్రయోగో లయశ్చైవ హఠోఽసౌ రాజ యోగకః, [19]

తా:- తృష్ణ, లజ్జ, భయము, దుఃఖము, విషాదము, హర్షము— ఈ మున్నగు దోషములనుండి విముక్తుడైన జీవుడు కేవలము పరమాత్మగా తలంపబడుచున్నాడు— అందువలన దోషముల వినాశము కొఱకు నీకు ఉపాయము చెప్పుచున్నాను. యోగము లేక జ్ఞానము నిశ్చయముగ మోక్షమెట్లు ఒసంగగలదు? యోగముగూడ, జ్ఞానము లేక మోక్షమొసంగలేదు. కావున యోగమును, జ్ఞానమును రెంటిని ముముక్షువు దృఢముగ అభ్యసించి సాధనచేయవలెను.— అజ్ఞానమువలననే జీవునకు సంసారమేర్పడుచున్నది. జ్ఞానమువలన జీవుడు ముక్తుడగుచున్నాడు. అందువలన ముందుగా జ్ఞానమును సంపాదించవలెను. జ్ఞానముద్వారా మానవుడు జ్ఞేయమును తెలియగలడు.— కైవల్యరూపమై, పరమపదమై, నిష్కలమై, నిర్మలమై, సాక్షాత్తు సచ్చిదానందరూపమైనట్టి తనయొక్క ఆత్మస్వరూపమును తెలియుటయే జ్ఞానము.— ఉత్పత్తి స్థితి సంహారము వృద్ధిపొందుట అనునవి లేనివై యుండు పరమపదమే కైవల్యము. అదియే ఆత్మ జ్ఞానము. ఇంక యోగమును చెప్పుచున్నాను. వినుము. అని విష్ణువు బ్రహ్మదేవునకు చెప్పెను.— ఓ బ్రహ్మదేవా! వ్యవహారములో యోగములనేక రీతులుగానున్నవి. అనగా మంత్రయోగము, లయయోగము. హఠయోగము, రాజయోగము అని ప్రశస్తయోగములు కలవు.

మం.శ్లో॥ఆరంభశ్చ ఘటశ్చైవ తథా పరిచయః స్మృతః, నిష్పత్తిశ్చేత్యవస్థా చ సర్వత్ర పరికీర్తితాః [20] ఏతేషాం లక్షణం బ్రహ్మన్ వక్ష్యే శృణు సమాహితః, మాతృకాదియుతం మంత్రం ద్వాదశాబ్దం ప్రయోజయేత్, క్రమేణ లభతే జ్ఞాన మణిమాదిగుణాన్వితమ్ [21] అల్పబుద్ధి రిమం యోగం సేవతే సాధకాధమః, లయయోగ శ్చిత్తలయః కోటిశః పరికీర్తితః, [22] గచ్ఛన్ తిష్ఠం త్స్వపన్ భుంజన్ ధ్యాయే న్నిష్కళ మీశ్వరమ్, సఏవ లయయోగ స్స్యాద్ధఠయోగ మతశ్శృణు, [23] యమశ్చ నియమశ్చైవ ఆసనం ప్రాణసంయమః [24] ప్రత్యాహారో ధారణాచ ధ్యానం భ్రూమధ్యమే హరిమ్, సమాధి స్సమతావస్థా సాష్టాంగో యోగ ఉచ్యతే, [25] మహాముద్రా మహాబంధో మహావేధశ్చ ఖేచరీ, జాలంధరోడ్డియాణశ్చ మూలబంధ స్తథైవచ, [26] దీర్ఘప్రణవసంధానం సిద్ధాంతశ్రవణం పరమ్, వజ్రోళీ చామరోళీచ సహజోళీ త్రిధామతాః [27]

తా:- అన్ని యోగములకును ఆరంభము, ఘటము, పరిచయము, నిష్పత్తి అను 4 అవస్థలు కలవు— బ్రహ్మదేవా! పైన వివరించినవాని లక్షణములను చెప్పెదను. సావధానచిత్తుడవై వినుము.— మాతృకాధ్యానము మున్నగువానితో గూడిన మంత్రమును 12 సంవత్సరములు జపించువాడు అణిమాద్యష్టసిద్ధులతో గూడిన జ్ఞానమును క్రమముగా పొందును. అల్పబుద్ధిగల అధముడు మాత్రమే యీ మంత్రయోగమును సాధనచేయును — లయయోగ మనునది చిత్తలయమని కోటిపర్యాయములు చెప్పబడియున్నది. ఈ లయయోగమును నడచుచున్నప్పుడు, నిలబడియున్నపుడు, నిద్రపోవుచున్నప్పుడు, భుజించుచున్నపుడు, నిష్కళరూపుడగు పరమాత్మను ధ్యానము చేయవలెను. ఇదియే

లయయోగము. ఇంక హఠయోగమును చెప్పుచున్నాను, వినుము.— యమము. నియమము, ఆసనము, ప్రాణాయామము ప్రత్యాహారము, ధారణము, భ్రూమధ్యలో ధ్యానము, సమాధి, ఈ 8 అంగములు గలది యోగమని చెప్పెదరు.— మహా ముద్ర, మహాబంధము, మహావేధ, ఖేచరి. జాలంధరబంధము, ఉడ్డియాణబంధము, మూలబంధము, దీర్ఘకాల ప్రణవ ధ్యానము, యోగలక్షణ సిద్ధాన్తమును వినుట, అను వీనిని గురించియు: మరియు వజ్రోలి, అమరోలి, సహజోలి, అను ఈ మూడింటిని గురించియు: లక్షణములను ప్రత్యేక ప్రత్యేకముగా బోధించెదను. వినుమని శ్రీమన్నారాయణుడు బ్రహ్మ దేవునితో చెప్పెను.

మం.శ్లో॥ ఏతేషాం లక్షణం బ్రహ్మన్ ప్రత్యేకం శృణుతత్త్వతః, లఘ్వాహారో యమేష్వేకో ముఖ్యో భవతి నేతరః (28) అహింసా నియమేష్వేకా ముఖ్యావై చతురానన। సిద్ధం పద్మం తథా సింహం భద్రంచేతి చతుష్టయమ్, (29) ప్రథమాభ్యాసకాలే తు విఘ్నాస్స్యుశ్చతురానన। ఆలస్యం కత్థనం ధూర్త గోష్ఠీమంత్రాది సాధనమ్,(30) ధాతు స్త్రీలౌల్యకాదీని మృగతృష్ణామయాని వై, జ్ఞాత్వా సుధీ స్త్యజేత్సర్వాన్ విఘ్నాన్పుణ్యప్రభావతః,(31) ప్రాణాయామం తతః కుర్యాత్పద్మాసనగతస్స్వయమ్, సుశోభనం మఠం కుర్యాత్సూక్ష్మ ద్వారంతు నిర్వ్రణమ్, (32) సుష్ఠు లిప్తం గోమయేన సుధయా వా ప్రయత్నతః, మత్కుణై ర్మశకై ర్లూతై ర్వర్జితంచ ప్రయత్నతః,(33) దినేదినేచ సమ్మృష్టం సమ్మార్జన్యా విశేషతః, వాసితంచ సుగంధేన ధూపితం గుగ్గులాదిభిః (34)

తా:- వీనియొక్క లక్షణమును ప్రత్యేకముగా తత్త్వజ్ఞానముతో చెప్పెదను. అని బ్రహ్మదేవునితో నారాయణుడు వచించెను. యమమునందు లఘువుగా భుజించుట మిక్కిలి ముఖ్యమైనది. మరియొకటికాదు.—చతురాననా! నియమమునందు అహింస మిక్కిలి ముఖ్యమైయున్నవి. ఆసనములలో సిద్ధాసనము, పద్మాసనము, సింహాసనము, భద్రాసనము, అనునీనాలుగు ఆసనములు అతి ముఖ్యమైయున్నవి.— చతుర్ముఖా! ప్రారంభదశలో అభ్యాసకాలమున కొన్ని విఘ్నములు కలుగును. అవి యేవియనిన సోమరితనము, ఆత్మశ్లాఘము, దుష్టజనులతో సంభాషణము, మంత్రాది సాధనములు, సువర్ణము చేయుట, స్త్రీలోలత్వము మొదలగునవి. ఇవి ఎండమావులవంటివని తెలిసికొనే బుద్ధిమంతుడు ఆ విఘ్నము లన్నింటిని పుణ్యప్రభావముచే విడిచిపెట్టవలెను.— అత్యంత సుందరమైనదియును, స్వల్పద్వారము కలదియును, రంధ్రములు లేనిదియును. గోమయముతో అందముగా అలికినట్టిదియును, (సున్నముతో బాగుగా అలికినదియును) నల్లులు, దోమలు, సాలెపురుగులు లేనిదియును, ప్రతినిత్యము శుభ్రముగా చిమ్మినట్టిదియును, సుగంధము వాసంగు సాంబ్రాణి మొదలగువానితో పొగవేయబడియున్నదియునగు మఠమును నిర్మాణము చేసికొనవలెను.

మం.శ్లో॥నాత్యుచ్ఛ్రితం నాతి నీచం చేలాజిన కుశోత్తరమ్,తత్రోపవిశ్య మేధావీ పద్మాసన సమన్వితః (35) ఋజుకాయః ప్రాంజలిశ్చ ప్రణమే దిష్టదేవతామ్, తతోదక్షిణహస్తస్య అంగు

ష్ఠేనైవ పింగళామ్(36) నిరుధ్య పూరయే ద్వాయు మిడయాతు శనైశ్శనైః, యథాశక్త్య విరోధేన తతః కుర్యాచ్చ కుంభకమ్ (37) పునస్త్యజే త్పింగళయా శనైరేవ న వేగతః పునః పింగళయా పూర్య పూరయే దుదరం శనైః(38) ధారయిత్వా యథాశక్తి రేచయే దిడయా శనైః, యయా త్యజే త్తయాఽఽపూర్య ధారయే దవిరోధతః (39) జానూ ప్రదక్షిణీకృత్య న ద్రుతం న విలంబితమ్, అంగుళీస్ఫోటనం కుర్యాత్సా మాత్రా పరిగీయతే(40) ఇడయా వాయు మారోప్య శనైః షోడశమాత్రయా, కుంభయే త్పూరితం పశ్చాత్ చతుష్షష్ట్యాతు మాత్రయా(41) రేచయే త్పింగళా నాడ్యా ద్వాత్రింశన్మాత్రయా పునః పునః పింగళయాఽఽపూర్య పూర్వవత్సు సమాహితః (42)

తా. - ఎక్కువ ఎత్తుగాను ఎక్కువ తక్కువయు లేనిదియు దర్భాసనము దానిపైన కృష్ణాజినము దానిపైన వస్త్రము కల్గియున్నదియునగు ఆసనముమీద బుద్ధిమంతుడగు జ్ఞాని పద్మాసనములో కూర్చుని సాధన చేయవలెను దేహము నిటారుగానుంచి యిష్టదేవతకు హస్తములు ముకుళించి నమస్కరించవలెను — ఆపిమ్మట కుడిచేతి బొటనవ్రేలితో పింగళను అణచియుంచుకొని యిడానాడితో వాయువును మెల్లగా పూరించవలెను ఆ పిమ్మట శక్తికొలందిగా విరోధించక కుంభకముచేయవలెను — ఆ పిమ్మట వేగములేని మెల్లగా కుడిముక్కు (పింగళ)తో విడువవలెను ఆ పిమ్మట పింగళతో నిదానముగా పొట్టను పూరించవలెను — అలస్యముచేయక మోకాలిని ప్రదక్షిణముచేసి చిటికెకాలము (ఒక మాత్ర) ఇడానాడితో మెల్లగా వాయువును 16 మాత్రల సమయము పూరించి కుంభకముచేయవలెను — ఈ రీతిగా కుంభించిన వాయువును 64 మాత్రల సమయము పింగళా (కుడిముక్కు) నాడితో విడిచిపెట్టవలెను ఆ పిమ్మట 32 మాత్రలకాలము అతిజాగ్రత్తగా పింగళానాడితో వాయువును పూర్వమువలె కుంభించవలెను

మం.శ్లో॥ ప్రాతర్మధ్యందినే సాయ మర్ధరాత్రేచ కుంభకాన్, శనై రశీతిపర్యంతం చతుర్వారం సమభ్యసేత్(43) ఏవం మాసత్రయాభ్యాసా న్నాడీశుద్ధి స్తతో భవేత్, యదాతు నాడీ శుద్ధి స్స్యా త్తదా చిహ్నాని బాహ్యతః (44) జాయంతే యోగినో దేహే తాని వక్ష్యా మ్యశేషతః, శరీరలఘుతా దీప్తి ర్జాఠ రాగ్ని వివర్ధనమ్ [45] కృశత్వంచ శరీరస్య తదా జాయేత నిశ్చితమ్, యోగవిఘ్నకరాహారం వర్జయే ద్యోగవిత్తమః[46] లవణం సర్షపం చామ్ల ముష్ణం రూక్షంచ తీక్ష్ణకమ్, శాకజాతం రామఠాది వహ్ని స్త్రీ పథసేవనమ్ [47] ప్రాతస్స్నా నోపవాసాది కాయక్లేశాంశ్చ వర్జయేత్ అభ్యాసకాలే ప్రథమం శస్తం క్షీరాజ్య భోజనమ్ [48] గోధూమ ముద్గ శాల్యన్నం యోగవృద్ధికరం విదుః తతఃపరం

యథేష్టంతు శక్తస్స్యాద్వాయుధారణే [49] యథేష్టధారణా ద్వాయో స్సిద్ధ్యేత్కేవల కుంభకః కేవలే కుంభకే సిద్ధే రేచపూర విర్జితే [50] నతస్య దుర్లభం కించి త్త్రిషు లోకేషు విద్యతే, ప్రస్వేదో జాయతే పూర్వం మర్దనం తేన కారయేత్ [51]

తా - ఈ రీతిగా ఉదయము మధ్యాహ్నము సాయంత్రము అర్ధరాత్రము-అనుని 4 సమయములలో మెల్లగా 80 పర్యాయములు కుంభకమును సాధనచేయవలెను రోజుకి 4 పర్యాయములు ఈ రీతిగా అభ్యాసము చేయవలెను — ఇట్లు 3 మాసములు అభ్యసించినయెడల నాడీశుద్ధికలుగును ఎప్పుడు నాడీశుద్ధికలుగునో అప్పుడు ఆ సాధకునకు దేహమునందు కలుగు బాహ్యచిహ్నములను చెప్పుచున్నాను వినుము — దేహము తేలికగానుండును కాంతికలిగియుండును, జఠరాగ్ని బాగుగా జ్వలించును- శరీరము క్షీణించును ఇవన్నియు యథార్థముగా కలుగును యోగసాధనలను చేయువారు యోగవిఘ్నములగు ఆహారములను భుజించకూడదు — ఉప్పు ఆవాలు చింతపండు వేడి పదార్థములు కారము కాకచేయు ఆహారము ఆకుకూరలు ఇంగువ తెల్లయుల్లి వీనిని తగ్గించవలెను అగ్నితో పనులు స్త్రీతో సంచారముగూడ మానుకొనవలెను ప్రాతఃకాలస్నానము ఉపవాసము మున్నగు దేహక్లేశములను త్యజించవలెను — యోగసాధన చేయుసమయములలో పాలు నేయి వీనితోకలిసిన భోజనము ఉత్తమమైనది — యోగసాధకుడు గోధుమలు పెసలు మంచి వరియన్నము వీనిని భుజించినచో యోగసిద్ధి కలుగునని తెలిసికొనవలెను — యోగసిద్ధికలిగిన పిమ్మట యిష్టానుసారముగా వాయుధారణచేయుశక్తికలవాడగును ఈ రీతిగా ఇష్టప్రకారము వాయుధారణ చేయుచున్నందువలన కేవలకుంభకము సిద్ధించును రేచకపూరకములులేని కేవలకుంభకము సిద్ధించిన వానికి మూడులోకములయందును కావలసినవి ఏవియునుండవు —యోగసాధనకాలములో ముందు స్వేదము జనించును ఆ చెమటను-ఎప్పటికప్పుడు (బయటకు పోనీయక) తుడుచుకొనుచుండవలెను

మం శ్లో తతోఽపి ధారణా ద్వాయోః క్రమేణైవ శనైః శనైః కఫో భవతి దేహస్య ఆసనస్థస్య దేహినః [52] తతోఽధికతరాభ్యాసా ద్దారుణాత్స్వేద ఉద్భవేత్ యదాచ దార్దురో భావ ఉత్ప్లుత్యోత్ప్లుత్య గచ్ఛతి [53] పద్మాసనస్థితో యోగీ తథా గచ్ఛతి భూతలే తతోఽధికతరాభ్యాసా ద్భూమిత్యాగశ్చ జాయతే [54] పద్మాసనస్థ ఏవాసౌ భూమి ముత్సృజ్య వర్తతే అతి మానుషచేష్టాది తథా సామర్థ్యముద్భవేత్ [55] న దర్శయేచ్చ సామర్థ్యం దర్శనం వీర్యవత్తరమ్, స్వల్పం వా బహుధా దుఃఖం యోగీ నవ్యథతే తదా [56] అల్ప మూత్రపురీషశ్చ స్వల్పనిద్రశ్చ జాయతే, కీలవో దూషికా లాలా స్వేద దుర్గంధ తాననే [57] ఏతాని సర్వథా తస్య నజాయంతే తతః పరమ్, తతోఽధికతరాభ్యాసా ద్బల ముత్పద్యతే బహు [58] యేన భూచరసిద్ధిస్స్యా ద్భూచరాణాం జయే క్షమః, వ్యాఘ్రోవా శరభోవాఽపి గజో గవయ ఏవవా సింహోవా యోగినా తేన మ్రియంతే హస్తతాడితాః [59]

తా:- ఆ పిమ్మట క్రమముగ, మెల్లమెల్లగ వాయుధారణ చేయుటవలన ఆసనమునందున్న యోగికి కదలిక (వణకు) పుట్టును.—కుంభకముచేయు సమర్థత కలిగినపిమ్మట, అధికాభ్యాసము చేయుటవలన దేహమునందు వేడిగల స్వేదము జనించును. ఆ పిమ్మట కప్పవలె దుముకునట్టి దార్దురీశక్తి కలుగును. పద్మాసనములోనుండి అధికముగా అభ్యసించు యోగి దుముకుచుపోవగలుగును. ఇంకను బాగుగా అభ్యసించినప్పుడు భూమిపైనుండి పైకి ఎగయు శక్తి కలుగును. ఈ రీతిగా అభ్యాసము బలమువలన మానవాతీతకార్యములను చేయుటకు సమర్థతకలుగుచుండును.— యోగి తన శక్తిసామర్థ్యములను, మహిమాన్వితమైన వ్యక్తిత్వమును అన్యులకు చూపరాదు. స్వల్పమైననుగాని, అధికమైనను గాని దుఃఖము కలిగినపుడు యోగి బాధపడడు.— ఇట్టి యోగికి మలమూత్రములును, నిద్రయు, మిక్కిలి తక్కువగా నుండును. మరియు చెవిలో గుమిలి, కంటి పుసి, జొల్లు, చెమట, నోటి దుర్వాసన, ఇవి సర్వదా కనిపించవు.— ఆ పిమ్మట అభ్యాస బలమువలన గొప్ప దేహబలము కలుగును. అందువలన భూచరసిద్ధి యేర్పడును. భూమిపై సంచరించు జంతువులనన్నిండిని జయించు సమర్థతకలుగును. వ్యాఘ్రము, శరభము, గజము, గవయమ్మ(?)ము, సింహము, వీనిని ఈ యోగి తన హస్తముతో కొట్టినచో, ఆ జంతువులు మరణించును.

మం.శ్లో॥ కందర్పస్య యథారూపం తథాస్యా దపి యోగినః (60) తద్రూపవశగా నార్యః కాంక్షంతే తస్య సంగమమ్, యది సంగం కరోత్యేష తస్య బిందుక్షయో భవేత్ (61) వర్జయిత్వాస్త్రియా స్సంగం కుర్యాదభ్యాస మాదరాత్, యోగినోఽంగే సుగంధశ్చ జాయతే బిందు ధారణాత్ (62) తతో రహస్యుపావిష్టః ప్రణవం ప్లుతమాత్రయా, జపే త్పూర్వార్జి తానాంతు పాపానాం నాశ హేతవే (63) సర్వవిఘ్నహరో మంత్రః ప్రణవ స్సర్వదోషహా, ఏవ మభ్యాసయోగేన సిద్ధిరారంభసంభవా(64) తతో భవే ద్ఘటావస్థా పవనాభ్యాసతత్పరా, ప్రాణాఽపానో మనోబుద్ధి ర్జీవాత్మపరమాత్మనోః(65) అన్యోన్యస్యా విరోధేన ఏకతా ఘటతే యదా, ఘటావస్థేతి సా ప్రోక్తా తచ్చిహ్నాని బ్రవీమ్యహమ్(66) పూర్వం యః కథితోఽభ్యాస శ్చతుర్థాంశం పరిగ్రహేత్, దివా వా యదివా సాయం యామమాత్రం సమభ్యసేత్ (67) ఏకవారం ప్రతిదినం కుర్యా త్కేవలకుంభకమ్, ఇంద్రియాణీంద్రియార్థేభ్యో యత్ప్రత్యాహరణం స్ఫుటమ్(68) యోగీ కుంభక మాస్థాయ ప్రత్యాహార స్స ఉచ్యతే, య ద్య త్పశ్యతి చక్షుర్భ్యాం త త్తదాత్మేతి భావయేత్, యద్యచ్ఛృణోతి కర్ణాభ్యాం త త్తదాత్మేతి భావయేత్ (69)

తా:- ఇట్టి యోగి మన్మథునివలె సౌందర్యవంతుడై యుండును. స్త్రీలు ఈతని అందమునుజూచి మోహింతురు. అప్పుడే యోగి స్త్రీలతో సంభోగము చేసినచో శుక్లము నష్టమగును. అందువలన స్త్రీ సాంగత్యమును పరిత్యజించవలెను. అధిక శ్రద్ధతో యోగాభ్యాసమును చేయవలెను. ఈ రీతిగా అభ్యాసముచేయుచు, ఇంద్రియమును నష్టపరచుకొనకయుండు

యోగియొక్క దేహమందు సుగంధము వ్యక్తమగును – యోగి ఏకాంతముగ కూర్చుని పూర్వార్జితములైన పాపములను నశింపజేయుటకొఱకై ప్రణవమంత్రమును జపించవలెను ప్రణవమంత్రము (ఓంకారము) సర్వవిఘ్నములను నశింపజేయునదియు సమస్తదోషములను తొలగించునదియునయి యున్నది – ఈ రీతిగా ప్రణవజపము చేసినందువలన ప్రారంభములోనే సిద్ధికలుగును ఆ పిమ్మట ప్రణవజపముయొక్క అధికాభ్యాసమువలన ఘటావస్థ యేర్పడును. ప్రాణము అపానము మనస్సు బుద్ధి జీవాత్మ పరమాత్మ వీనికి అన్యోన్య విరోధము లేనిరీతిగా ఐక్యమెప్పుడు కలుగునో అప్పుడు ఘటావస్థ కలిగినదని గ్రహించవలెను ఘటావస్థయొక్క లక్షణమును వివరించెదను వినుము – పూర్వము ఏ యభ్యాసము చేయబడినదో ఆ యభ్యాసములో నాలుగింట ఒక భాగమును గ్రహించవలెను (అనగా పూర్వమువలె 4 పర్యాయములు చేయనక్కరలేదు రోజూ ఒక్కసారి చాలును) ప్రతి నిత్యము నొక్కసారి కేవలకుంభకమును అభ్యసించవలెను. యోగియగునతడు కేవలకుంభకావస్థలోనుండి విషయములను దేహేంద్రియమునుండి మరలించుటయే ప్రత్యాహారము. మానవుడు నేత్రములతో ఏయే రూపములను చూచునో అవియన్నియు ఆత్మయే యని భావించవలెను కర్ణములతో నెయ్యది వినునో అదియంతయు ఆత్మయేయని భావించవలెను

మం.శ్లో॥ లభతే నాసయా యద్య త్తత్తదాత్మేతి భావయేత్, జిహ్వయా యద్రసం హ్యత్తి తత్త దాత్మేతి భావయేత్(70) త్వచా యద్యత్ స్పృశే ద్యోగీ తత్తదాత్మేతి భావయేత్, ఏవం జ్ఞానేంద్రియాణాం తు తత్తత్సౌఖ్యం తు సాధయేత్[71] యామమాత్రం ప్రతిదినం యోగీ యత్నాదతంద్రితః, యథా వా చిత్తసామర్థ్యం జాయతే యోగినో ధ్రువమ్ [72] దూరశ్రుతి ర్దూరదృష్టిః క్షణాద్దూరాగమ స్తథా, వాక్సిద్ధిః కామరూపత్వ మదృశ్య కరణీ తథా [73] మలమూత్రప్రలేపేన లోహాదే స్స్వర్ణతా భవేత్, ఖేగతి స్తస్య జాయేత సంతతాభ్యాసయోగతః[74] సదా బుద్ధిమతా భావ్యం యోగినా యోగసిద్ధయే, ఏతే విఘ్నా మహాసిద్ధే ర్న రమే త్తేషు బుద్ధిమాన్(75) నదర్శయేత్ స్వసామర్థ్యం యస్య కస్యాపి యోగిరాట్, యథా మూఢో యథా మూర్ఖో యథా బధిర ఏవ వా (76) తథా వర్తేత లోకస్య స్వసామర్థ్యస్య గుప్తయే (77)

తా. ముక్కుతో వాసన జూచునట్టి సకల గంధములను జిహ్వతో రుచిజూచు సమస్త రసములను, చర్మముతో స్పృశించు సకల వస్తువులను ఆత్మయేయని భావించవలెను ఈ రీతిగా 5 జ్ఞానేంద్రియములయొక్క అనుభవములను చక్కగా సాధించవలెను. యోగి ప్రతినిత్యము సోమరితనమువదలి ఒక జాము యోగసాధన చేసిన యెడల అట్టి యోగికి సర్వసామర్థ్యములును కలుగును – అదే విధముగా దూరశ్రవణశక్తియు దూరదర్శన శక్తియు, క్షణకాలములో దూరప్రయాణము చేయుశక్తియు నిగ్రహానుగ్రహ వాక్సిద్ధియు కామరూపధారణ శక్తియు అదృశ్యముగా నుండగల శక్తియు కలుగును మరియు నిట్టి యోగియొక్క మలమూత్రములను ఇనుము మున్నగు

లోహములకు రాసినయెడల, ఆ లోహములు స్వర్ణముగామారును. సర్వదా యోగాభ్యాసము చేయు యోగికి ఆకాశమునందు సంచరించు శక్తికలుగును.— యోగియగు నతడు యోగసిద్ధకావలెనను సంకల్పముతో యోగసాధన చేయవలెను. ఇంతకుముందు చెప్పిన యోగసిద్ధులన్నియు పరమాత్మ స్థితికి విఘ్నములుగానున్నవి. అందువలన బుద్ధిమంతుడగువాడు ఆ యోగసిద్ధులను అభిలషింపగూడదు.— రాజయోగి తన యోగబలము ఏ విధముగా గూడ ప్రకటించగూడదు.— యోగి లోకమునకు తనయొక్క సమర్థతను తెలియనీయక రహస్యముగా నుంచుకొను నిమిత్తమై మూఢునివలెను, మూర్ఖునివలెను, బధిరునివలెను సంచరించుచుండవలెను.

మం.శ్లో॥శిష్యాశ్చ స్వస్వకార్యేషు ప్రార్థయంతి న సంశయః, తత్తత్కర్మకరవ్యగ్రః స్వాభ్యాసే విస్మృతో భవేత్, అవిస్మృత్య గురో ర్వాక్య మభ్యసే త్తదహర్నిశమ్ (78) ఏవం భవే ద్ఘటావస్థా సంతతాభ్యాసయోగతః అనభ్యాసవత శ్చైవ వృథా గోష్ఠ్యా న సిద్ధ్యతి (79) తస్మాత్సర్వప్రయత్నేన యోగమేవ సదాఽభ్యసేత్, తతః పరిచయావస్థా జాయతేఽభ్యాసయోగతః (80) వాయుః పరిచితో యత్నా దగ్నినా సహ కుండలీ, భావయిత్వా సుషుమ్నాయాం ప్రవిశే దనిరోధతః (81) వాయునా సహ చిత్తం చ ప్రవిశే చ్చ మహాపదమ్, యస్య చిత్తం స్వపవన స్సుషుమ్నాం ప్రవిశే దిహ (82) భూమి రాపోఽనలో వాయు రాకాశ శ్చేతి పంచకమ్, ఏషు పంచసు దేహానాం ధారణా పంచధోచ్యతే (83) పాదాది జానుపర్యంతం పృథివీ స్థానముచ్యతే, పృథివీ చతురశ్రం చ పీతవర్ణం లవర్ణకమ్ (84) పార్థివే వాయు మారోప్య లంకారేణ సమన్వితమ్, ధ్యాయం శ్చతుర్భుజాకారం చతుర్వక్త్రం హిరణ్మయమ్ (85) ధారయే త్పంచఘటికాః పృథివీ జయ మాప్నుయాత్, పృథివీ యోగతో మృత్యు ర్న భవే దస్య యోగినః (86)

తా:- శిష్యులు తమతమ కార్యములు సిద్ధించునిమిత్తము గురువును ప్రార్థించెదరు. అప్పుడు ఆయా కార్యక్రమములలో నిమగ్నమైనచో, యోగి తనయొక్క యోగసాధన మరచిపోవును. గురువుయొక్క బోధను జ్ఞాపకముంచుకొని రాత్రింబవళ్ళు యోగసాధన చేయవలెను.— ఈ రీతిగా నిరంతరము యోగసాధన చేయుచున్నచో ఘటావస్థ కలుగును. అభ్యాసముచేయనివానికి వృథా గోష్ఠివలన ఘటావస్థ సిద్ధించదు. అందువలన సర్వప్రయత్నములతో సర్వదా యోగాభ్యాసము చేయవలెను.— ఈ రీతిగా అభ్యాసయోగము సిద్ధించిన పిమ్మట పరిచయావస్థ కలుగును — ఈ రీతిగా వాయువుయొక్క పరిచయావస్థ వచ్చిన పిమ్మట అగ్నితో కుండలిని భావించి సుషుమ్నయందు అనిరుద్ధముగా ప్రవేశించును. పరిచయావస్థ సిద్ధించిన యోగియొక్క (ప్రాణ) వాయువు, మహామార్గమైన సుషుమ్న

యందు విచిత్రముగా ప్రవేశించును.— ఏ యోగి యొక్క చిత్తము వాయువుతో సుషుమ్నయందు ప్రవేశించునో ఆ యోగికి పంచభూతములయొక్క ధారణము దేహమునందు పంచ విధములుగా కలుగును.— పాదము మొదలు మోకాలివరకు పృథివీస్థానము, పృథివి చదరముగను, పసుపురంగుగను, లం అను బీజముగలదిగను నుండును. పృథివీ స్థానమునందు లకారముతో వాయువును జేర్చి, చతుర్భుజములుగలవాడును, చతుర్ముఖములతో గూడినవాడును సువర్ణ, వర్ణముగలవాడునునగు బ్రహ్మదేవుని 5 గడియలు ధారణచేసి ధ్యానించవలెను. అప్పుడు భూమిని జయించుశక్తి కలుగును. ఇట్టి యోగికి భూమి సంబంధముతో మరణముకలుగును.

మం.శ్లో॥ అజానోః పాయువర్యంతమపాం స్థానం ప్రకీర్తితమ్, ఆపో౽ర్ధ చంద్రశ్శుక్లం చ వంబీజం పరికీర్తితం (87) వారుణే వాయుమారోప్య వకారేణ సమన్వితమ్, స్మరన్నారాయణం దేవం చతుర్బాహుం కిరీటినమ్ (88) శుద్ధస్ఫటికసంకాశం పీతవాసస మచ్యుతమ్, ధారయేత్పంచఘటికా స్సర్వపాపైః ప్రముచ్యతే (89) తతో జలాద్భయం నాస్తి జలే మృత్యుర్నవిద్యతే, ఆపాయోర్హృదయాంతం చ వహ్నిస్థానం ప్రకీర్తితమ్ (90) వహ్నిః త్రికోణరక్తంచ రేఫాక్షరసముద్భవమ్, వహ్నౌ చానిలమారోప్య రేఫాక్షరసముజ్జ్వలమ్ (91) త్రియక్షం వరదం రుద్రం తరుణాదిత్యసన్నిభమ్, భస్మోద్ధూలిత సర్వాంగం సుప్రసన్న మనుస్మరన్ (92) ధారయేత్పంచఘటికా వహ్నినా౽సౌ న దహ్యతే, న దహ్యతే శరీరంచ ప్రవిష్టస్యాగ్ని కుండకే (93)

తా:- మోకాలు మొదలుకొని గుదమువరకు జలస్థానమని చెప్పుదురు. జలము అర్ధచంద్రాకృతిగను, తెల్లగను, వం అను బీజము కలదిగనుసుండును. వకారముతోగూడ వాయువును జలస్థానమునందు జేర్పవలెను.— చతుర్బాహుడు, కిరీటధారియు, శుద్ధస్ఫటికమువలె ప్రకాశమానుడును. పీతవస్త్రధారియు, అచ్యుతుడును, దేవుడును అగు నారాయణుని స్మరించుచు 5 గడియలు ధారణ యొనర్చినచో యోగి సమస్త పాపములనుండియు విడివడును.— ఆ పిమ్మట జలభయము కలుగదు. జలసంబంధముగా మృత్యువుకలుగదు.— ఆధారమునుండి హృదయమువరకు అగ్ని స్థానమని చెప్పబడును. అగ్ని త్రికోణాకారముగను, రక్తవర్ణముగలదిగను, రక్తవర్ణమునుండి జనించినదిగను నున్నది. రం అను బీజముతో ప్రకాశించువాయువును అగ్నితోజేర్చి, త్రినేత్రుడును వరదుడును, బాలసూర్య సంకాశకాంతి దేహము కలవాడును, భస్మోద్ధూళిత సర్వాంగుడును, సుప్రసన్నుడునునగు ఆ రుద్రమూర్తిని 5 గడియలు ధ్యానించుచు ధారణము చేసినచో, అగ్నిచే దహించబడడు. అగ్ని కుండమునందు దూకినను దహింపబడడు.

మం.శ్లో॥ఆహృదయాద్భ్రువోర్మధ్యం వాయుస్థానం ప్రకీర్తితమ్, వాయుష్షట్కోణకం కృష్ణం యకారాక్షర భాసురమ్ (94) మారుతం మరుతాం స్థానే ప్రాదీ ప్రాణం సమాహితః ధారయేత్తత్ర సర్వజ్ఞమీశ్వరం విశ్వతో ముఖమ్ (95) ధారయేత్పంచఘటికా వాయువ

ద్వ్యోమగో భవేత్, మరణం న తు వాయోస్తు భయం భవతి యోగినః (96) ఆభ్రూ మధ్యాత్తు మూర్ధాంత మాకాశ స్థాన ముచ్యతే, వ్యోమ వృత్తంచ ధూమ్రంచ హ కా రాక్షర భాసురమ్ (97) ఆకాశే వాయు మారోప్య హకారోపరి శంకరమ్, బిందురూపం మహాదేవం వ్యోమాకారం సదాశివం (98) శుద్ధస్ఫటికసంకాశం ధృతబాలేందుశేఖరమ్, పంచవక్త్ర యుతం సౌమ్యం దశబాహుం త్రిలోచనమ్(99) సర్వాయుధై ర్ధృతాకారం సర్వభూషణ భూషితమ్, ఉమార్ధదేహం వరదం సర్వకారణ కారణమ్ (100)

తా:- హృదయతలము నుండి భ్రూమధ్యమువరకు వాయుస్థానమని చెప్పబడును. వాయుస్థానము షట్కోణముగను, కృష్ణవర్ణముగలదిగను యం అను బీజాక్షరములతో తేజోవంతముగానున్నది. యం అను బీజాక్షరముతో ప్రకాశించు వాయువును వాయుస్థానమునందుచేర్చి, సర్వజ్ఞుడును సర్వవ్యాపియునగు నీశ్వరుని ధారణచేయుచు 5 గడియలు ధ్యానము చేసినచో, వాయువువలె గగనసంచారముచేయగల శక్తికలుగును. ఇట్టి యోగికి వాయువువలన భయము లేదు. మరణభయములేదు.- భ్రూమధ్యమునుండి సహస్రారమువరకు ఆకాశస్థానమని చెప్పబడును. ఆకాశము వర్తులాకారము గలదిగను, ధూమ్రవర్ణముతో నుండునదిగను, హం అను బీజాక్షరముతో ప్రకాశించుచున్నదిగను నుండును. ఆకాశమునందు వాయువును చేర్చి, హ కారముతో ప్రకాశించు బిందురూపుడును, మహాదేవుడును, గగన సంకాశుడును, సదాశివుడును, పరిశుద్ధ స్ఫటికము రీతిగా ప్రకాశించువాడును, చంద్రరేఖను శిరోభూషణముగా ధరించినవాడును, 5 ముఖములుగలవాడును, సుప్రసన్నుడును, 10 హస్తములుగలవాడును, త్రినేత్రుడును, సకలాయుధములను ధరించినవాడును, సమస్త భూషణములను ధరించినవాడును, అర్ధనారీశ్వరుడును. వరదుడును, సమస్త కారణహేతుభూతుడును, నగు నీశ్వరుని ధ్యానము చేయవలెను.

మం.శ్లో॥ఆకాశ ధారణా త్తస్య ఖేచరత్వం భవే ద్ధ్రువమ్, యత్ర కుత్ర స్థితో వాపి సుఖమత్యంత మశ్నుతే (101) ఏవంచ ధారణాః పంచ కుర్యా ద్యోగీ విచక్షణః, తతో దృఢశరీరస్యాస్య మృత్యుస్తస్య నవిద్యతే (102) బ్రహ్మణః ప్రళయేనాపి న సీదతిమహామతిః, సమభ్యసే త్తథా ధ్యానం ఘటికా షష్టి మేవచ(103) వాయుం నిరుధ్య చాకాశే దేవతా మిష్టదా మితి, సగుణం ధ్యాన మేత త్స్యా దణిమాదిగుణప్రదం(104) నిర్గుణధ్యానయుక్తస్య సమాధిశ్చ తతో భవేత్, దినద్వాదశ కేనైవ సమాధిం సమవాప్నుయాత్ (105) వాయుం నిరుధ్య మేధావీ జీవన్ముక్తో భవత్యయమ్, సమాధి స్సమతావస్థా జీవాత్మపరమాత్మనోః (106) యది స్వదేహ ముత్స్రష్టు మిచ్ఛాచే దుత్సృజేత్ స్వయమ్, పరబ్రహ్మణి లీయేత న తస్యో త్క్రాంతిరిష్యతే (107) అథ నోచే త్సముత్స్రష్టుం స్వశరీరం ప్రియం యది,

సర్వలోకేషు విహరన్నణిమాదిగుణాన్వితః(108) కదాచిత్స్వేచ్ఛయా దేవో భూత్వా స్వర్గే మహీయతే, మనుష్యో వాపి యక్షో వా స్వేచ్ఛయాపి క్షణాద్భవేత్ (109)

తా:- ఆకాశమునందు 5 గడియలు ధారణచేసినచో. గగన సంచారశక్తికలుగును. ఇట్టి యోగి యే ప్రదేశమునందున్నను సుఖముగానుండును.— ఈరీతిగా యోగి బుద్ధిమంతుడై పంచమహాభూతములయొక్క ధ్యానమును చేయవలెను. ఆ పిమ్మట ఆతని దేహము దృఢముగా నుండును. మృత్యువు సమీపించదు.— ఇట్టి యోగి బ్రహ్మప్రళయమునందుగూడ మరణమునొందడు. అందువలన రాత్రింబవళ్ళు సదా యోగి యోగసాధన చేయవలెను.— వాయువును ఆకాశమునందు కలిపి. యిష్టదేవతా ధ్యానముసుచేయుట సగుణారాధన అని చెప్పెదరు. సగుణారాధనవలన అణిమాది అష్టసిద్ధులు లభించును. (అష్టసిద్ధులు: 1) అణిమ; 2) మహిమ; 3) గరిమ; 4) లఘిమ, 5) ప్రాప్తి. 6) ప్రకామ్యము, 7) ఈశత్వము; 8) వశిత్వము, సగుణధ్యానసిద్ధి కలిగినపిమ్మట నిర్గుణధ్యానము చేయునట్టి యోగికి సమాధిసిద్ధి. ఏర్పడును. ఇట్టి యోగి 12 రోజులలో సమాధినిపొందును.— బుద్ధిబలముగల అట్టి యోగి ప్రాణవాయువును నిరోధించి జీవన్ముక్తుడగుచున్నాడు. జీవాత్మ పరమాత్మలయొక్క ఐక్యమే సమాధి.— తన దేహమును విడిచిపెట్టవలెనను వాంఛ కలిగినప్పుడు విడిచిపెట్టవచ్చును. పరబ్రహ్మమునందు లయమునుపొందియున్నను ఆ యోగికి ఉత్క్రాంతి కలుగదు.- మరియు నాయోగి తన దేహమును వదలిపెట్టుటకు ఇష్టములేనిచో, అణిమాదిసిద్ధులుకలవాడై అన్ని లోకములలో సంచారము చేయును. ఇట్టి యోగి మానవుడే అయియున్నను తన కోరిక ప్రకారము యక్షుడుగా మారవచ్చును.

మం.శ్లో॥ సింహో వ్యాఘ్రో గజో వాశ్వః స్వేచ్ఛయా బహుతా మియాత్, యథేష్ట మేవ వర్తేత యద్వా యోగీ మహేశ్వరః (110) అభ్యాసభేదతో భేదః ఫలంతు సమమేవ హి, పార్ష్ణిం వామస్య పాదస్య యోనిస్థానే నియోజయేత్ (111) ప్రసార్య దక్షిణం పాదం హస్తాభ్యాం ధారయేద్దృఢమ్, చుబుకం హృది విన్యస్య పూరయే ద్వాయునా పునః (112) కుంభకేన యథా శక్త్యా ధారయిత్వాతు రేచయేత్, వామాంగేన సమభ్యస్య దక్షాంగేన తతోఽభ్యసేత్ (113) ప్రసారితస్తు యత్పాద స్తమూరూపరి యోజయేత్, అయమేవ మహాబంధ ఉభయ త్రైవమభ్యసేత్ (114) మహాబంధ స్థితో యోగీ కృత్వా పూరకమేకధీః, వాయునా గతి మావృత్య నిభృతం కంఠముద్రయా (115) పుటద్వయం సమాక్రమ్య వాయుః స్ఫురతి సత్వరమ్, అయమేవ మహావేధ స్సిద్ధై రభ్యస్యతేఽనిశమ్ (116)

తా:- సింహము, వ్యాఘ్రము, ఏనుగు, అశ్వము, వీనియొక్క రూపములను యోగి తన యిష్టానుసారము ధరించవచ్చును. ఇష్టానుసారము ప్రవర్తించవచ్చును గూడ. తాను మహేశ్వరుడుగా మారవచ్చును. అభ్యాసభేదముల వలన భేదములున్నప్పటికిని, ఫలితములలో భేదములులేవు.— ఎడమకాలిగుదిని లింగస్థానమునందుంచవలెను. కుడికాలినిచాచి రెండు హస్తములతో బాగుగా పట్టుకొనవలెను. గడ్డమును వక్షస్థలమునందుంచవలెను. తదుపరి వాయువుతో పూరించవలెను

శక్తికొలఁదిగా కుంభకముచేసి మరల వాయువును రేచింపవలెను. ఈ రీతిగా ఎడమవైపున అభ్యాసముచేసి ఆ పిమ్మట కుడివైపునగూడ అభ్యాసము చేయవలెను. చాపబడిన పాదమును తొడపై నుంచవలెను. ఇదియే మహాబంధము, కుడి యెడమలు రెండువైపులలోగూడ అభ్యాసము చేయవలెను.— మహా బంధమునందున్న యోగి స్థిరమనస్సుగలవాడై పూరకము నభ్యాసముచేసి, వాయువును చలింపనీయక. కంఠముద్రతో రెండు ముక్కులనుండియు వాయువును గ్రహించినచో శీఘ్రముగా వాయువును కుంభకముచేయగలుగును. దీనినే మహావేధమందురు. యోగులు దీనిని నిరంతరము సాధన చేయుచున్నారు.

మం. శ్లో॥ అంతః కపాలకుహరే జిహ్వాం వ్యావృత్య ధారయేత్, భ్రూమధ్య దృష్టి రప్యేషా ముద్రా భవతి ఖేచరీ [117] కంఠ మాకుంచ్య హృదయే స్థాపయే ద్దృఢయా ధియా, బంధో జాలంధరాఖ్యోయం మృత్యుమాతంగ కేసరీ[118] బంధో యేన సుషుమ్నా యాం ప్రాణ స్తూడ్డీయతే యతః, ఉడ్యాణాఖ్యో హి బంధోఽయం యోగిభి స్సముదాహృతః [119] పార్ష్ణిభాగేన సంపీడ్య యోని మాకుంచయే ద్దృఢమ్, అపానమూర్ధ్వ ముత్థాప్య యోనిబంధోఽయ ముచ్యతే [120] ప్రాణాపానౌ నాదబిందూ మూలబంధేన చైకతామ్, గత్వా యోగస్య సంసిద్ధిం యచ్ఛతో నాత్ర సంశయః [121] కరణీ విపరీతాఖ్యా సర్వవ్యాధి వినాశినీ, నిత్య మభ్యాసయుక్తస్య జాఠరాగ్ని వివర్ధనీ[122] ఆహారో బహుళ స్తస్య సంపాద్య స్సాధకస్యచ, అల్పాహారో యది భవే దగ్ని ర్దేహం హరేత్ క్షణాత్ [123] అథ శ్శిరశ్చోర్ధ్వపాదః క్షణం స్యా త్ప్రథమే దినే, క్షణాచ్చ కించ దధిక మభ్యసేత్తు దినేదినే [124] వలీ చ పలితం చైవ షణ్మాసార్ధా న్నదృశ్యతే, యామ మాత్రంతు యో నిత్య మభ్యసే త్సతు కాలజిత్ [125]

తా:- కపాలమునందుండు రంధ్రములో (అంగిరి బెజ్జమునందు) నాలుకయొక్క కొనను పెట్టవలెను. దృష్టిని భ్రూమధ్యములోనుంచవలెను. ఇదియే ఖేచరీముద్ర.. దృఢబుద్ధితో కంఠమును హృదయమునందుంచుట జాలంధరబంధమని చెప్పబడును. ఇయ్యది మృత్యుమాతంగమునకు సింహమువంటిది (చిరకాలము జీవించవచ్చునని భావము) — సుషుమ్నా నాడియందు బంధించబడిన ప్రాణమును ఏ శక్తితో మీదికెత్తబడుచున్నదో అయ్యది ఉడ్యాణ బంధమని యోగి బృందముచే చెప్పబడుచున్నది.— గుదికాలిచే యోనిభాగమును బాగుగానదిమి, అపానమును మీదికి ఎత్తుటయే, యోనిబంధమని చెప్పబడును.— ప్రాణాపానములును, నాదబిందువులును, మూలబంధముచే ఒక్కటిగా చేర్పబడి యోగసిద్ధినిచ్చుచున్నవి. ఇందులో సంశయములేదు.— విపరీతకరణి సమస్తవ్యాధులను పోగొట్టును. దీనిని

నిత్యమును అభ్యసించు యోగికి జఠరాగ్ని అభివృద్ధియగును.— విపరీతకరణిని సాధనచేయు యోగికి ఆహారము అధికముగా అవసరముండును. ఆహారమును తక్కువగా భుజించుచున్నచో, జఠరాగ్ని దేహమును క్షణములో దహించ గలదు.— ప్రథమ దినమునందు ఒక్క క్షణకాలము తలక్రిందుగను కాళ్ళుమీదుగను నుంచి విపరీతకరణిని సాధనచేయ వలెను, ఈ రీతిగా రోజునకొక క్షణకాలము అధికముచేయుచు అభ్యాసము చేయవలెను.— పైన చెప్పిన రీతిగా విపరీత కరణిని సాధనచేయు యోగికి 3 నెలలలో ముసలితనముపోయి దేహమునకు మంచి యౌవనము కలుగును. దీనిని ప్రతి నిత్యము యామము (జాము) కాలము అభ్యసించుచున్నచో కాలమును జయించువాడగును.

మం.శ్లో॥వజ్రోళీ మభ్యసే ద్యస్తు సయోగీ సిద్ధి భాజనమ్, లభ్యతే యది తస్యైవ యోగసిద్ధిః కరేస్థితా (126) అతీతానాగతం వేత్తి ఖేచరీ చ భవేద్ధ్రువమ్, అమరీం యః పిబే న్నిత్యం నస్యం కుర్వన్ దినే దినే (127) వజ్రోళీ మభ్యసే న్నిత్య మమరోళీతి కథ్యతే, తతో భవే ద్రాజయోగో నాంతరా భవతి ధ్రువమ్ (128) యదా తు రాజయోగేన నిష్పన్నా యోగిభిః క్రియా, తదా వివేకవైరాగ్యం జాయతే యోగినో ధ్రువమ్ (129) విష్ణు ర్నామ మహాయోగీ మహాభూతో మహాతపాః, తత్త్వమార్గే యథాదీపో దృశ్యతే పురుషోత్తమః (130) యః స్తనః పూర్వపీత స్తం నిష్పీడ్య ముద మశ్నుతే, యస్మా జ్జాతో భగా త్పూర్వం తస్మిన్నేవ భగే రమన్ (131) యా మాతా సా పునర్భార్యా యా భార్యా మాతృ కైవ హి, యః పితా స పునః పుత్రో యః పుత్ర స్స పునః పితా (132) ఏవం సంసార చక్రేణ కూపచక్రే ఘటా ఇవ, భ్రమంతో యోనిజన్మాని కృత్వా లోకాం త్సమశ్నుతే (133)

తా:- వజ్రోళినభ్యసించెడి యోగి సకల సిద్ధులను పొందును. ఎవరికి ఈ వజ్రోళి సిద్ధించియున్నదో, ఆ యోగి భూతభవిష్యత్తులను తెలిసికొనును. మరియు గగనసంచార శక్తికలవాడగును.— ప్రతి నిత్యము అమృత పానముచేసి, ఆ యమృతమునే నస్యముచేసికొని వజ్రోళిముద్రయందుండి అభ్యాసముచేయుట అమరోళి యనబడును. అమరోళియొక్క అభ్యాసము పిమ్మట రాజయోగము సిద్ధించును, వేరు విధముగా సిద్ధించదు (అమరి=యోగామృతము)- ఎప్పుడు రాజయోగమువలన యోగులకు సకలకార్యములును సిద్ధించునో అప్పుడు వివేక వైరాగ్యములు తప్పక కలుగును.- విష్ణు నామధేయుడగు శ్రీ మహావిష్ణువు, మహాయోగియు మహా తపస్వియు తత్త్వమార్గమునందు దీపమువలె దర్శనమిచ్చుచున్నాడు. ఆ దేవుడొక్కడే పురుషోత్తముడై దర్శనమిచ్చుచున్నాడు.— సంసారమున జీవుడు పూర్వము తాను పాలుత్రాగిన స్తనమునే మర్దించి సంతోషపడుచున్నాడు. తాను పూర్వము పుట్టిన యోనియందే రమించుచున్నాడు.— ఏయమ్మ పూర్వము తల్లిగానుండెనో, ఆ యమ్మయే నీకు భార్యయగుచున్నది. భార్యగా నిప్పుడున్న కాంతయే మరొక జన్మలో తల్లియగుచున్నది. ఎవడు మొదట తండ్రియో, ఆతడే మరల పుత్రుడగు

చున్నాడు. ఎవడు మొదట పుత్రుడో వాడే మరల తండ్రియగుచున్నాడు.. ఈ రీతిగా సంసార చక్రముతో, బావిలో నీళ్ళుతోడు చక్రమునందున్న కుండలవలె తిరుగుచు, అనేక యోనులయందు పుట్టుచుండువాడు ఈ యుపనిషత్తును శ్రవణము చేసినచో దేవలోకములను పొందుదురు.

మం.శ్లో॥ త్రయోలోకా స్త్రయో వేదా స్త్రిస్సన్ధ్యా స్త్రయః స్వరాః, త్రయోఽగ్నయ శ్చ త్రిగుణాః స్థితా స్సర్వే త్రయాక్షరే (134) త్రయాణామక్షరాణాం చ యోఽధీతే వ్యర్థ మక్షరమ్, తేన సర్వమిదం ప్రోతం తత్సత్యం తత్పరం పదమ్(135) పుష్పమధ్యే యథా గంధః పయోమధ్యే యథా ఘృతమ్, తిలమధ్యే యథా తైలం పాషాణేష్వివ కాంచ నమ్ (136) హృదిస్థానే స్థితం పద్మం తస్య వక్త్ర మధో ముఖమ్, ఊర్ధ్వనాళ మధో బిందుం తస్యమధ్యే స్థితం మనః(137) అకారే రేచితం పద్మ ముకారేణై వ భిద్యతే, మకారే లభతే నాద మర్ధమాత్రాతు నిశ్చలా(138) శుద్ధస్ఫటిక సంకాశం నిష్కళం పాపనాశనమ్, లభతే యోగయుక్తాత్మా పురుష స్తత్పరం పదమ్ (139) కూర్మః స్వపాణిపాదాది శిర శ్చాత్మని ధారయేత్, ఏవం ద్వారేషు సర్వేషు వాయుపూరితరేచితః (140) నిషిద్ధంతు నవద్వారే ఊర్ధ్వం ప్రాజ్నిశ్వసం స్తథా, ఘటమధ్యే యథాదీపో నివాతః కుంభకం విదుః(141) నిషిద్ధై ర్నవభి ర్ద్వారై ర్నిర్జనే నిరుపద్రవే, నిశ్చితం త్వాత్మమాత్రేణా వశిష్టం యోగసేవయా॥ ఇత్యుపనిషత్॥ (142) (యోగతత్త్వోపనిషత్సమాప్తా)

తా:- లోకములు (స్వర్గమర్త్య పాతాళములు) మూడు. వేదములు (ఋగ్యజుస్సామములు) మూడు. స్వరములు (ఉదాత్తానుదాత్తస్వరితములు) మూడు. అగ్నులు (దక్షిణ గార్హపత్యాహవనీయములు) మూడు. గుణములు (సత్త్వరజస్తమములు) మూడు— ఈ రీతిగా అన్నియు మూడు సంఖ్యలోనున్నవి. అదే విధముగా ప్రణవము (అ, ఉ, మ) మూడు అక్షరములలోనున్నది.- ఈ మూడు అక్షరములలో, అర్ధ అక్షరమైనను ఎవడు అధ్యయనము చేయునో అతడు శాశ్వత మోక్షపదనిని పొందును. సమస్తమును ఆ ఓంకారమునందే లీనమైయున్నది.- పుష్పము యొక్క మధ్యలో గంధమువలెను, క్షీరము లోపల నెయ్యివలెను. తిలలమధ్యలో నూనెవలెను, రాతిలో బంగారమువలెను హృదయభాగము మధ్యలో పద్మమున్నది. ఆ పద్మము అధోముఖముగానున్నది. ఆ పద్మనాళము ఊర్ధ్వముఖముగా నున్నది. బిందువుయొక్క మధ్యలో మనస్సున్నది.- అకారముతో రేచించిన పద్మము ఉకారముతో వికసించుచున్నది. మకారముతో నాదరూపమును పొందుచున్నది.- యోగయుక్తుడగు పురుషుడు శుద్ధస్ఫటిక సంకాశమైనదియు, నిష్కళ మైనదియు, పాపములను నశింపజేయునదియు, అగు పరమపదమును పొందును.. కూర్మము తన కాళ్ళను చేతులను శిరస్సును తన లోపలకు తీసికొనును. అదే విధముగా అన్ని ద్వారముల నుండియు వాయువును పూరించి, రేచించి శ్వాసలతో ప్రాణాయామమును చేయవలెను.- ఘటమధ్యమునందున్న దీపమువలె, చలనములేక యుండునట్టి స్థితినే

కుంభకమవెదరు. జనసంచారములేని ఉపద్రవములేని ఏకాంత ప్రదేశమునందు నవద్వారములను బంధించి యోగ సాధనచేయుచున్నచో ఆత్మమాత్రముగా శేషింపవచ్చును (ఆత్మగా మారవచ్చును) ఇది నిశ్చయము ఇదియే ఉపనిషత్తు యొక్క అభిప్రాయము (యోగతత్త్వోపనిషత్తు సమాప్తము) (కృష్ణయజుర్వేద శాంతిపాఠము పేజీ 528 చూడుము) (ప్రాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని - శ్రీ సత్యనారాయణ గుప్త)

# ఆత్మబోధోపనిషత్ - 42

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేద శాంతిపాఠము / మంత్రము పేజీ 527 చూడుము)

శ్లో॥ శ్రీమన్నారాయణాకార మష్టాక్షర మహాశయమ్
స్వమాత్రానుభవాత్ సిద్ధ మాత్మబోధం హరిం భజే

తా. శ్రీమన్నారాయణాకారుడు అష్టాక్షర మహాశయుడు స్వమాత్రానుభవవ న సిద్ధుడునగు ఆత్మ బోధుడైన హరిని సేవింతును

మం శ్లో ఓం ప్రత్యగానందం బ్రహ్మ పురుషం ప్రణవ స్వరూపమ్, అకార ఉకారో మకార ఇతి త్ర్యక్షరం ప్రణవమ్ తదేత దోమితి యముక్త్వా ముచ్యతే యోగీ జన్మసంసార బంధనాత్, ఓం నమో నారాయణాయ శంఖ చక్ర గదాధరాయ, తస్మాదోం నమో నారాయణాయేతి మంత్రోపాసకో వైకుంఠభవనం గమిష్యతి (1)

తా. ప్రత్యగానంద స్వరూపుడు ఓంకారస్వరూపుడునగు పరమపురుషుడే పరబ్రహ్మము అకార ఉకార మకారములను మూడు అక్షరముల కలయికయే ప్రణవము ఆ ప్రణవమే ఓంకారము ఏ ప్రణవమును జపించి బ్రహ్మ జ్ఞాని జన్మ సంసారబంధములనుండి విముక్తినందుచున్నాడో - ఓం నమోనారాయణాయ - శంఖచక్ర గదాధరాయ అను మంత్రములను జపించుచున్న ఉపాసకుడు వైకుంఠమును పొందుచున్నాడు

మం శ్లో యదిదం బ్రహ్మపురం పుండరీకం తస్మాత్తటిదాభిమాత్రం దీపవత్ప్రకాశమ్, బ్రహ్మణ్యో దేవకీపుత్రో బ్రహ్మణ్యో మధుసూదనః బ్రహ్మణ్యః పుండరీకాక్షో బ్రహ్మణ్యో విష్ణురచ్యుతః సర్వభూతస్థ మేకం నారాయణం కారణపురుషమకారణమ్ వరం బ్రహ్మోం॥ (2)

తా:- పద్మమువంటి బ్రహ్మపట్టణము ఏదైతే ఉన్నదో అయ్యది తటిల్లతవలె దీపమువలె ప్రకాశించుచున్నది. దేవకీ పుత్రుడే పరబ్రహ్మము; మధుసూదనుడు, పుండరీకాక్షుడు, విష్ణువు, అచ్యుతుడు ఆ పరబ్రహ్మమే. సర్వ భూతములయందున్నవాడును, ఒక్కడును నారాయణుడును కారణపురుషుడును, అకారణుడును ఆ పరబ్రహ్మమే. ఓంకారము నాలదే.

మం. శ్లో॥ శోకమోహవినిర్ముక్తం విష్ణుం ధ్యాయన్న సీదతి, ద్వైతా ద్వైత మభయం భవతి, మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి, హృత్పద్మమధ్యే సర్వం తత్ ప్రజ్ఞానేత్రం ప్రజ్ఞానేత్రే ప్రతిష్ఠితం। ప్రజ్ఞానేత్రో లోకః ప్రజ్ఞా ప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ। ఏతేన ప్రజ్ఞే నాత్మనాఽస్మా ల్లోకా దుత్క్రమ్యాముష్మిం త్స్వర్గే లోకే సర్వాన్కామా నాప్త్వాఽమృత స్సమభవ త్సమభవత్॥ [౩]

తా:- శోకమోహరహితుడగు శ్రీ మహావిష్ణువును ధ్యానించినచో ద్వైతా ద్వైతములనుండి, భయము నుండి విముక్తుడగును. ఎవడీ లోకములో నానాత్వమునే చూచుచున్నాడో వాడు మృత్యువునుండి మృత్యువునే పొందుచున్నాడు. హృదయపుండరీక మధ్యములో ప్రజ్ఞానేత్రము ప్రతిష్ఠితమైయున్నది. ప్రజ్ఞానేత్రుడే లోకము. ప్రజ్ఞయే ప్రతిష్ఠ. ప్రజ్ఞానమే పరబ్రహ్మము: ఈ ప్రజ్ఞాన సహితమైన స్వర్గలోకమును సర్వకామములు పొంది, ఆత్మచే ఈ లోకము నుండి పైకిపోయి అమృతుడగుచున్నాడు.

మం. శ్లో॥ యత్ర జ్యోతి రజస్రం యస్మిన్ లోకేఽభ్యర్హితం తస్మి న్మాం దేహి ప్లవమానాఽమృతే లోకే అక్షితే అమృతత్త్వం చ గచ్ఛత్యోన్నమః॥ [4]

తా:- ఎక్కడ ఎల్లపుడును జ్యోతియుండునో. ఏ లోకమున జ్యోతి పూజింపబడినదో, అక్కడ నన్ను చేర్చుము. అక్కడికిచేరి, ఆ అమృతమయమైన లోకమున, అమృతత్వమును పొందుదును.

మం. శ్లో॥ ప్రగళిత నిజమాయోఽహం నిస్తులదృశిరూప వస్తుమాత్రోఽహం, అ స్తమితాహంతోఽహం ప్రగళిత జగదీశజీవ భేదోఽహమ్॥ ప్రత్యగభిన్నపరోఽహం విధ్వస్తాశేష విధినిషేధోఽహమ్, సముదస్తాశ్రమ కోఽహమ్, ప్రవితత సుఖపూర్ణ సంవిదే వాహమ్॥ [౫]

తా:- పోయిన మాయకలవాడను నేను, నిరుపమానమైన దృశ్యవస్తుమాత్రుడను నేనే. అహంకారము పోయినవాడను నేను, ఈశజీవభేదముపోయినవాడను, ప్రత్యగాత్మకు నాకు భేదములేదు. అశేషవిధి నిషేధములు నాకు పోయినవి. ఆశ్రమము పోయినది. వ్యాప్తమైన సుఖసంపూర్ణమైన సంవిన్మయుడను నేనే.

మం.శ్లో॥ సాక్ష్యహ మనపేక్షోఽహం నిజమహిమని సంస్థితోఽహ మచలోఽహం, అజరోఽహ మవ్యయోఽహమ్ పక్షవిపక్షాది భేదవిధురోఽహం॥ అవబోధైక రసోఽహం మోక్షానందైక సింధురేవాఽహమ్। సూక్ష్మోఽహ మక్షరోఽహం విగళితగుణజాల కేవలాత్మాఽహమ్॥ నిస్త్రైగుణ్య పదోఽహం కుక్షిస్థానేక లోకకలనోఽహం, కూటస్థచేతనోఽహం నిష్క్రియధామాహ మప్రతర్క్యోఽహమ్॥ [6]

తా:- నేనే సర్వసాక్షిని. అపేక్షారహితుడను. నిజమహిమలో స్థితుడనై యున్నాను, అచలుడను, అజరుడను, అనంతుడను, పక్షవిపక్షాది భేదరహితుడను. ఆత్మబోధైకరసుడను నేనే. నేనే మోక్షానందసముద్రుడను. సూక్ష్ముడను, అక్షరుడను; సకల గుణరహిత కేవలాత్మను నేనే. త్రిగుణరహిత పదమును నేనే. సకలలోకములు కుక్షియందున్న వాడను నేనే. కూటస్థచేతనుడను నేనే. క్రియారహితుడను, ఊహింపశక్యముకానివాడను నేనే.

మం.శ్లో॥ఏకోఽహ మవికలోఽహం నిర్మలనిర్వాణమూర్తిరేవాహమ్, నిరవయవోఽహ మజోఽహం, కేవల సన్మాత్రసారభూతోఽహం, నిరవధి నిజబోధోఽహం శుభతర భావోఽహ మప్రభేద్యోఽహమ్, విభురహ మనవద్యోఽహం, నిరవధి నిస్సీమ సత్వమాత్రోఽహమ్॥[7]

తా:- నేను ఒక్కడుగానున్నాను వికలరహితుడను. నిర్మల నిర్వాణమూర్తిని నేనే. అవయవరహితుడను; పుట్టుకలేనివాడను. కేవల సన్మాత్ర సారభూతుడను. నిరవధికమైన నిజబోధ స్వరూపుడను. శుభతర భావమును నేనే. నేను అప్రభేద్యుడను, విభుడను: అనవద్యుడను. అవధులు ఎల్లలులేని సత్వమాత్రుడను నేనే.

మం. శ్లో॥ వేద్యోఽహ మాగమాంతై రారాధ్య స్సకలభువన హృద్యోఽహమ్, పరమానందఘనోఽహం పరమానందైక భూమరూపోఽహమ్, శుద్ధోఽహ మద్వయోఽహం సంతతభావోఽహ మాదిశూన్యోఽహమ్॥ [8]

తా:- వేద్యుడను. ఉపనిషత్తులతో ఆరాధింపబడువాడను. సకల భువన హృద్యుడను నేనే. పరమానంద ఘనుడను. పరమానందైక భూమరూపుడను, శుద్ధుడను, అద్వయుడను, సంతత భావరూపుడను, ఆదిలేనివాడను.

మం. శ్లో॥ శమితాంత త్రితయోఽహం, బుద్ధో ముక్తోఽహ మద్భుతాత్మాహమ్, శుద్ధోఽహమాంత రోఽహం, శాశ్వతవిజ్ఞాన సమరసాత్మాఽహమ్, శోధిత పరతత్త్వోఽహమ్, బోధానందైక మూర్తిరేవాఽహమ్॥ [9]

తా:- శమితాంత ద్రితయుడను, బుద్ధుడను ముక్తుడను, అద్భుతాత్మను, శుద్ధుడను, లోపల తెలియబడువాడను. శాశ్వత విజ్ఞాన సమరసాత్ముడను. పరతత్త్వమును శోధించినవాడను. బోధానందైకమూర్తిని నేనే.

మం. శ్లో॥ వివేకయుక్తి బుద్ధ్యాహం జానామ్యాత్మాన మద్వయమ్, తథాపి బంధ మోక్షాది వ్యవహారః ప్రతీయతే, నివృత్తోఽపి ప్రపంచో మే సత్యవద్భాతి సర్వదా, సర్పాదౌ రజ్జుసత్తేవ బ్రహ్మ సత్తైవ కేవలమ్॥ [10]

తా:- అద్వయ పరమాత్మను, వివేకబుద్ధితో తెలిసికొంటిని. అయినను బంధమోక్షములు వ్యవహారములో గోచరించుచున్నవి. ప్రపంచము వాస్తవముగ లేనప్పటికిని ఉన్నదానివలె భాసించుచున్నది. సర్పాదులందు రజ్జుసత్త వలె కేవలము బ్రహ్మసత్తయే ఇచట కలదు.

మం.శ్లో॥ ప్రపంచాధారరూపేణ వర్తతేఽతో జగన్నహి, యథేక్షురస సంవ్యాప్తా శర్కరా వర్తతే తథా, అద్వయ బ్రహ్మరూపేణ వ్యాప్తోహం వై జగత్త్రయమ్ బ్రహ్మాది కీటపర్యంతాః ప్రాణినో మయికల్పితాః॥ [11]

తా:- ఇక్షురసములో పంచదార వ్యాపించియున్నట్లే, ఈ జగత్తంతయు, ఆధారరూపములో వ్యాపించియున్నాను. నిజమునకు ఈ జగత్తు వేరే లేనేలేదు. నేను అద్వయ బ్రహ్మరూపమున ముల్లోకములందును వ్యాపించియున్నాను. బ్రహ్మదేవుడు మొదలుకొని కీటకముపరకుగల ప్రాణులన్నియు నాయందు కల్పింపబడినవి.

మం. శ్లో॥ బుద్బుదాది వికారాంతా స్తరంగా స్సాగరే యథా, తరంగస్థం ద్రవం సింధు ర్నవాంఛతి యథా తథా, విషయానందవాంఛా మే మా భూదానంద రూపతః, దారిద్ర్యాశా యథా నాస్తి సంపన్నస్య తథా మమ॥ [12]

తా:- బుద్బుదాది వికారములు, తరంగములు, సముద్రజలములే. సముద్రము, తరంగస్థద్రవమును కోరదు. బ్రహ్మానందస్వరూపుడనైన నాకు, విషయానందవాంఛ కలుగకుండునుగాక! ధనసంపన్నునకు దారిద్ర్య సంబంధమగు ఆశ కలుగదుగదా!

మం.శ్లో॥ బ్రహ్మానందే నిమగ్నస్య విషయాశా న తద్భవేత్, విషం దృష్ట్వాఽమృతం దృష్ట్వా విషం త్యజేతి బుద్ధిమాన్, ఆత్మాన మపి దృష్ట్వాఽహ మనాత్మానం త్యజామ్యహమ్॥ [13]

తా:- బ్రహ్మానందమునందు మునిగియున్నవానికి, విషయసుఖమునందలి ఆశకలుగదు. విషమును చూచి అమృతమునుచూచి, వివేకవంతుడు విషమును వదలిపెట్టుచున్నాడు. అదే విధముగా ఆత్మను చూచి అనాత్మను వదలిపెట్టుచున్నాను.

మం. శ్లో॥ ఘటావభాసకో భాను ర్ఘట నాశే, న నశ్యతి, దేహావభాసక స్సాక్షీ దేహనాశే ననశ్యతి, న మే బంధో నమే ముక్తి ర్న మే శాస్త్రం నమే గురుః॥ [14]

తా॥. కుండను ప్రకాశింపజేయు సూర్యుడు, కుండ నశించుటవలన నశించుటలేదు. అదే రీతిగా శరీరమును ప్రకాశింపజేయు సాక్షియైన పరమాత్మ, శరీరము నశించిన వెంటనే నశించుటలేదు. నాకు బంధమూలేదు, మోక్షములేదు. శాస్త్రమూలేదు గురువూలేడు.

మం.శ్లో॥మాయామాత్ర విలాసత్వాన్మాయాతీతోఽహ మద్వయః, ప్రాణా శ్చలంతు తద్ధర్మైః కామై ర్వాహన్యతాం మనః, [1] స్వభావానందపూర్ణస్య మమ దుఃఖం కథం భవేత్॥ [15]

తా:. ఇదియంతయు మాయావిలాసము, నేను మాయాతీతుడనైన అద్వయ పరబ్రహ్మను, ప్రాణములు వాని ధర్మములతో సంచరించునుగాక. మనస్సు కామనలతో చలించునుగాక. బ్రహ్మానంద పరిపూర్ణుడనైన నాకు దుఃఖ మెట్లు కలుగును?

మం.శ్లో॥ఆత్మాన మంజసా వేద్మి క్వాప్యజ్ఞానం పలాయితమ్, కర్తృత్వ మపి మే నష్టం కర్తవ్యం వాపి న క్వచిత్, బ్రాహ్మణ్యం కులగోత్రేచ నామసౌందర్యజాతయః, స్థూలదేహగతా ఏతే స్థూలాద్భిన్నస్య మే నహి॥ [16]

తా:. నేను ఆత్మను వాస్తవముగా తెలిసికొంటిని. అజ్ఞాన మెచటికో పాఱిపోయినది. నాకు కర్తృత్వము కూడ నశించిపోయినది. నాకు కర్తవ్య మేదియునులేదు. బ్రాహ్మణత్వము, కులగోత్రములు, నామము, సౌందర్యము, జాతి మొదలైనవి స్థూలశరీరమునకు చెందినవి, స్థూలశరీరముకంటె వేరైన నాకు అవి యేవియునులేవు.

మం.శ్లో॥క్షుత్పిపాసాన్ధ్య బాధి ర్య కామ క్రోధాదయోఽఖిలాః, లింగదేహగతా ఏతే హ్యలింగస్య నవిద్యతే, జడత్వ ప్రియమోదత్వ ధర్మాః కారణదేహగాః॥ [17]

తా:. ఆకలి, దప్పిక, గ్రుడ్డితనము, చెవుడు, కామము, క్రోధము మొదలైనవి సూక్ష్మదేహమునకు చెందినవి. సూక్ష్మదేహ రహితుడనగు నా కవిలేవు. జడత్వము, ప్రియత్వము, మోదత్వము మొదలగు ధర్మములు కారణ శరీరమునకు సంబంధించినవి.

మం.శ్లో॥ నసంతి మమ నిత్యస్య నిర్వికారస్వరూపిణః, ఉలూకస్య యథాభాను రంధకారః ప్రతీయతే, స్వప్రకాశే పరానందే తమోమూఢస్య జాయతే॥ [18]

తా:. నిత్యుడను, నిర్వికారుడను అగు నాకు అవియేమియులేవు. గుడ్లగూబకు సూర్యుడు అంధకారముగ తోచునట్లు మూఢునకు స్వయంప్రకాశమైన పరమానందమునందు తమస్సు తోచుచుండును.

---

[1] ఆనంద బుద్ధి పూర్ణస్య

మం.శ్లో॥ చక్షుర్దృష్టి నిరోధేఽభ్రైస్సూర్యో నాస్తీతి మన్యతే, తథాఽజ్ఞానావృతో దేహీ బ్రహ్మ నాస్తీతి మన్యతే, యథాఽమృతం విషా ద్భిన్నం విషదోషైర్న లిప్యతే, నస్పృశామి జడా ద్భిన్నో జడదోషా న్ప్రకాశతః॥ (19)

తా:- మేఘములు క్రమ్ముకొనినపుడు ఆకాశమున సూర్యుడు గోచరింపనికాలమున, సూర్యుడు లేడని అజ్ఞాని తలంచునట్లు, అజ్ఞానావృతుడైన జీవుడు దేహియగు బ్రహ్మములేదని తలంచును. విషముకంటె వేరైన అమృతము విషదోషములచే అంటబడనట్లు, జడముకంటె వేరై ప్రకాశస్వరూపుడైన నేను జడదోషములను తాకుటలేదు.

మం.శ్లో॥ స్వల్పాఽపి దీపకణికా బహుళం నాశయే త్తమః, స్వల్పోఽపి బోధో వ్యజ్ఞానం బహుళం నాశయే త్తథా, కాలత్రయే యథా సర్పో రజ్జౌ నాస్తి తథా మయి॥ [20]

తా:- చిన్న దీపమైనను పెద్ద చీకటిని పోగొట్టును. అదే రీతిగా స్వల్ప జ్ఞానముకూడ ఎక్కువ అజ్ఞానమును నశింపజేయును. మూడు కాలములలోను, త్రాడునందు పాములేని రీతిగా.—

మం.శ్లో॥ అహంకారాదిదేహాంతం జగ న్నాస్త్యహ మద్వయః, చిద్రూపత్వా న్న మే జాడ్యం సత్యత్వా న్నానృతం మమ, ఆనందత్వా న్న మే దుఃఖ మజ్ఞానా ద్భాతి సత్యవత్, ఇత్యాత్మప్రబోధోపనిషదం ముహూర్త ముపాసిత్వా నచ పునరావర్తతే న చ పునరావర్తత ఇత్యుపనిషత్॥ [21] (ఆత్మబోధోపనిష త్సమాప్తా)

తా:- నాలో అహంకారము మొదలు శరీరమువరకు గల ఈ జగత్తు లేనేలేదు. నేను అద్వయమగు ఆత్మను, చిద్రూపుడనై యున్నందున నాకు జాడ్యములేదు. సత్యస్వరూపుడనై యున్నందున నాలో అనృతత్వములేదు. ఆనంద రూపుడనయి యున్నందున నాకు దుఃఖములేదు. అజ్ఞానమువలన అసత్యము సత్యమువలె గోచరించుచున్నది. ఆత్మ ప్రబోధరూపమగు ఈయుపనిషత్తును ముహూర్తకాల ముపాసించినను అట్టివానికి పునర్జన్మలేదు. ఇది ఆత్మబోధోపనిషత్.

(ఆత్మబోధోపనిషత్తు సమాప్తము) (ఋగ్వేద శాంతిపాఠము పేజీ 527 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. — గజ్జె సత్యనారాయణగుప్త)

# నారదపరివ్రాజకోపనిషత్ - 43

(అథర్వణ వేదాంతర్గతము) అథర్వణ వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 529 చూడుము)

శ్లో॥ పారివ్రాజ్యధర్మపూగాఽలంకారా యత్ప్రబోధతః ।
దశప్రణవ లక్ష్యార్థం యాంతి తం రామమాశ్రయే ॥

తా:- పరివ్రాజకునకు అలంకారముగానున్న (సన్యాసి) ధర్మములు, ఏ పరమాత్మ సంబంధ జ్ఞానమువలన, దశ ప్రణవ సంస్కారమగు పరబ్రహ్మను పొందుచున్నవో, అట్టి శ్రీరామ బ్రహ్మను ఆశ్రయించుచున్నాను.

# ప్రథమోపదేశః

మం.శ్లో॥ పరివ్రాట్త్రిశిఖీ సీతా చూడా నిర్వాణ మండలమ్, దక్షిణా శరభం స్కందం మహానారాయణాద్వయమ్. ఓం అథ కదాచి త్పరివ్రాజకాభరణో నారద స్సర్వలోక సంచారం కుర్వ న్నపూర్వపుణ్యస్థలాని పుణ్యతీర్థాని తీర్థీ కుర్వ న్నవలోక్య చిత్తశుద్ధిం ప్రాప్య నిర్వైర శ్శాంతో దాంత స్సర్వతో నిర్వేద మాసాద్య స్వరూపానుసంధాన మనుసంధాయ నియమానంద విశేషగణ్యం మునిజనై రుపసంకీర్ణం నైమిశారణ్యం పుణ్యస్థల మవలోక్య సరిగమ పదనిస సంజ్ఞై ర్వైరాగ్యబోధకరైః స్వరవిశేషైః ప్రాపంచిక పరాఙ్ముఖై ర్హరి కథాలాపైః స్థావరజంగమ నామకై ర్భగవద్భక్తి విశేషై ర్నర మృగ కింపురుషామర కిన్న రాప్సరోరగ గణాం స్సంమోహయన్ [1]

తా:- 11 ఉపనిషత్తులసారమే యీ నారదపరివ్రాజకోపనిషత్. అవి యేవనగా 1) పరివ్రాజక 2) త్రిశిఖి 3) సీతా 4) చూడా 5) నిర్వాణ 6) మండల 7) దక్షిణామూర్తి 8) శరభ 9) స్కంద 10) మహానారాయణ 11) అద్వయ.— పూర్వమొకప్పుడు పరివ్రాజకాభరణుడగు నారదమహర్షి, సకలలోకములను సంచారముచేయుచు, నూతన పుణ్యస్థలములను, పుణ్యతీర్థములను చూచి, వాటన్నింటిని తీర్థములుగా పవిత్రములుగా చేసెను. ఆ మహర్షి చిత్తశుద్ధినిపొంది నిర్వైరుడై శాంతుడై, దాంతుడై సకలేంద్రియ నిగ్రహముగలవాడై, అంతటా వైరాగ్యభావమును జూపుచు, స్వస్వరూపాను సంధానము ననుసంధించెను. నియమానంద విశేష గణ్యమైనదియు, మహర్షులతో నిండియున్నదియు, నగు పరమపవిత్రనై మిశారణ్యమును చేరెను. ఆ యరణ్యములో వైరాగ్య బోధలను చేయుచు, సరిగమాది సప్త స్వరములతో, ప్రపంచ విషయములను తెలుపక, కేవల నివృత్తి మార్గములను తెలుపు హరికథాలాపములతో, స్థావర జంగమ నామధేయములగు మానవులను, మృగములను, కింపురుషులను, దేవతలను, కిన్నరులను, అప్సరో గణములను ఆనందింపజేయుచుండెను.

మం.శ్లో॥ ఆగతం బ్రహ్మాత్మజం భగవద్భక్తం నారద మవలోక్య ద్వాదశవర్ష సత్రయాగోపస్థితాః శ్రుతాధ్యయనసంపన్నా స్సర్వజ్ఞా స్తపోనిష్ఠా పరాశ్చ జ్ఞాన వైరాగ్యసంపన్నా శ్శౌనకాది మహర్షయః ప్రత్యుత్థానం కృత్వా నత్వా యథోచితాతిథ్య పూర్వక ముపవేశయిత్వా స్వయం సర్వేఽ ప్యుపవిష్టా భో భగవన్ బ్రహ్మపుత్ర కథం ముక్త్యుపాయోఽస్మాకం

వక్తవ్య మిత్యూచు రిత్యుక్తః తాన్ స హోవాచ నారద స్సత్కులభవః ఉపనీత స్సమ్య గుపనయన పూర్వకం చతుశ్చత్వారింశ త్సంస్కార సంపన్నః స్వాభి మతైక గురుసమీపే స్వశాఖాధ్యయనపూర్వకం సర్వవిద్యాభ్యాసం కృత్వా ద్వాదశవర్షశుశ్రూషా పూర్వకం బ్రహ్మచర్యం, పంచవింశతి వత్సరం గార్హస్థ్యం, పంచవింశతి వత్సరం వానప్రస్థాశ్రమం, తద్విధివత్క్రమాన్నిర్వర్త్య చతుర్విధబ్రహ్మచర్యం షడ్విధగార్హస్థ్యం చతుర్విధ వానప్రస్థధర్మం సమ్యగభ్యస్య, తదుచితం కర్మ సర్వం నిర్వర్త్య, సాధనచతుష్టయ సంపన్న స్సర్వ సంసారోపరి మనోవాక్కాయకర్మభి ర్యథాశా నివృత్త స్తథా వాసనైషణోపర్యపి నిర్వైర శ్శాంతో దాంతః సన్న్యాసీ పరమహంసాశ్రమేణాస్ఖలితః స్వస్వరూపధ్యానేన దేహత్యాగం కరోతి స ముక్తోభవతీ త్యుపనిషత్ [2]

తా: అక్కడకు వచ్చియున్న బ్రహ్మపుత్రుడును, భగవద్భక్తుడునునగు నారదమహర్షిని శౌనకాది మహర్షులనుచూచి ఎదురుగా నడచివెళ్ళి నమస్కరించి అర్ఘ్య పాద్యాదుల నొసంగి సత్కరించిరి. ఆ శౌనకాది మహర్షులు 12 సంవత్సరముల పరిమితిగల సత్రయాగ దీక్షలోనున్నారు. ఆ మహర్షులందరును వేదశాస్త్రాది పఠనాధ్యయనముల యందు కడుంగడు సమర్థులు, సర్వజ్ఞులు. ఆ నారదమహర్షి సముచితాసనమున కూర్చున్న పిమ్మట, భక్తితో నీరీతిగా ప్రశ్నించిరి. "భగవంతా! బ్రహ్మపుత్రా! ఏ సాధనతో మాకు మోక్షము లభించునో ఆ యుపాయమును మాకు బోధింపుడు".— ఆ నారదమునీంద్రుడు ఆ మునిపుంగవులతో నీ రీతిగా చెప్పెను. సద్వంశ సంజాతుడును, శాస్త్రవిధి విధానములో నుపనీతుడును, ఉపనయనాది 44 సంస్కారములు గలవాడును, తనకునచ్చిన సద్గురువు సన్నిధిలో సకల విద్యలను వేదములను నభ్యసించినవాడును, 12 సంవత్సరములు గురుకులవాసములో శుశ్రూషలు చేసినవాడును, 25 సంవత్సరముల వరకు బ్రహ్మచర్య దీక్షలో నుండినవాడును, ఆ పిమ్మట 25 సంవత్సరములు గృహస్థాశ్రమము లోనున్నవాడును, ఆ పిమ్మట వానప్రస్థాశ్రమములోగూడ సద్గురువు బోధప్రకారము గడపినవాడును, చతుర్విధ బ్రహ్మచర్యములను, షడ్విధగార్హస్థ్యములను, చతుర్విధ వానప్రస్థ ధర్మములను అభ్యసించి తెలిసికొనినవాడును సాధన చతుష్టయ సంపదగలవాడును, సంసారభోగములను మనోవాక్కాయములతో పరిత్యజించినవాడును, ఆశారహితుడును, ఈషణత్రయములయందు వాంఛలేనివాడును, నిర్వైరుడును, శాంతుడును, దాంతుడునునగు సన్యాసి పరమహంసాశ్రమస్వీకరణచేసి, చ్యుతిరహిత స్వస్వరూప ధ్యానములో శరీరమును త్యాగముచేసినవాడు ముక్తుడగుచున్నాడు; తప్పక మోక్షమును పొందును.

# ద్వితీయోపదేశః

మం. శ్లో॥ అథహైనం భగవంతం నారదం సర్వే శౌనకాదయః ప్రపచ్ఛు ర్భో భగవం త్సన్న్యాస విధిం నోబ్రూహీతి తా నవలోక్య నారద స్త త్స్వరూపం సర్వం పితామహముఖేనైవ జ్ఞాతు

ముచిత మిత్యుక్త్వా సత్రయాగ పూర్త్యనంతరం తైస్సహ సత్యలోకం గత్వా విధివ ద్బ్రహ్మ నిష్ఠాపరం పరమేష్ఠినం నత్వా స్తుత్వా యథోచితం తదాజ్ఞయా తై స్సహోపవిశ్య నారదః పితామహ మువాచ గురు స్త్వం జనక స్త్వం సర్వవిద్యారహస్యజ్ఞ స్సర్వజ్ఞ స్త్వమతో మదిష్టం రహస్య మేకం వక్తవ్యం త్వద్వినా మదభిమతరహస్యం వక్తుం క స్సమర్థః కిమితిచే త్పారివ్రాజ్యస్వరూపక్రమం నో బ్రూహీతి నారదేన ప్రార్థితః పరమేష్ఠీ సర్వత స్సర్వానవలోక్య ముహూర్తమాత్రం సమాధినిష్ఠో భూత్వా సంసారార్తి నివృత్త్యే స్వేషణ మితి నిశ్చిత్య నారదమవలోక్య తమాహ పితామహః [1]

తా:- ఆ పిమ్మట భగవంతుడు నా నారదమునీంద్రుని శౌనకాది మహర్షులందరును, భగవంతా! మాకు సన్యాసవిధిని బోధించుడు అని అడిగిరి. నారదమహర్షి ఆ మునీంద్రుల నవలోకించి ఆ సన్యాసివిధినంతయు తన తండ్రి యగు బ్రహ్మదేవుని ముఖముగా తెలిసికొనుట శ్రేష్ఠమని తలంచినవాడై, ఆ సత్రయాగము పూర్తి అయిన పిమ్మట శౌనకాది మహర్షులతో సత్యలోకమునకుపోయెను. బ్రహ్మనిష్ఠాపరుడైన హిరణ్యగర్భునకు విధివిధానముగా నమస్కరించి, స్తుతించి, ఆ పితామహుని ఆజ్ఞతో ఆ మునీశ్వరులతో కూర్చుండి యీ విధముగాస్తుతించి ప్రార్థించెను.— నీవే గురు దేవుడవు, జనకుడవు, సకలవిద్యా రహస్యములను గ్రహించినవాడవు, సర్వజ్ఞుడవు. అందువలన నా నిమిత్తముగా ఒక రహస్యమును నీవు చెప్పవలసియున్నది. నాకభీష్టమగు నీ రహస్యమును నీవుగాక మరెవ్వరు చెప్పుటకు సమర్థులగుదురు? ఆ రహస్య విషయమేదియనగా పరివ్రాజకునియొక్క స్వరూప ధర్మ విధానమును నాకు చెప్పవలెను. ఈ రీతిగా ముని పుంగవుడగు నారదునిచే పితామహుడు ప్రార్థింపబడినవాడై, అన్ని ప్రక్కలనున్న సమస్త మునీశ్వరులను చూచి, సంసారబాధానివృత్తిని చూచుటకొరకు కొంత సేపు సమాధినిష్ఠుడై ఈ రీతిగా నిశ్చయించి నారదుని చూచి ఇట్లుచెప్పెను.

మం.శ్లో॥ పురా మత్పుత్ర పురుషసూక్తోపనిష ద్రహస్య ప్రకార నిరతిశయాకారావలంబినా విరా ట్పురుషేణోపదిష్టం రహస్యం తే వివిచ్యోచ్యతే, తత్క్రమ మతిరహస్యం బాఢ మవహితో భూత్వా శ్రూయతామ్, భో నారద! విధివదా దా వనుపనీతోపనయనానంతరం త త్సత్కుల ప్రసూతః పితృమాతృవిధేయః పితృసమీపా దన్యత్ర సత్పం ప్రదాయస్థం శ్రద్ధా వంతం సత్కులభవం శ్రోత్రియం శాస్త్రవాత్సల్యం గుణవంత మకుటిలం సద్గురు మాసాద్య నత్వా యథోపయోగం శుశ్రూషాపూర్వకం స్వాభిమతం విజ్ఞాప్య ద్వాదశవర్ష సేవాపుర స్సరం సర్వవిద్యాభ్యాసం కృత్వా తదనుజ్ఞయా స్వకులానురూపామభిమత కన్యాం వివాహ్య పంచవింశతి వత్సరం గురుకులవాసం కృత్వాఽథ గుర్వనుజ్ఞయా గృహస్థోచిత కర్మ కుర్వన్ దౌర్బ్రాహ్మణ్య నివృత్తి మేత్య స్వవంశవృద్ధికామః పుత్ర మేక మాసాద్య

గార్హస్థ్యోచిత పంచవింశతి వత్సరం తీర్త్వా తతః పంచవింశతివత్సర పర్యంతం త్రిషవణ ముదక స్పర్శన పూర్వకం చతుర్థకాల మేకవార మాహార మాహర న్నయ మేకఏవ వనస్థో భూత్వా పుర గ్రామ ప్రాక్తన సంచారం విహాయ వికిరవిరహిత తదాశ్రిత కర్మోచితకృత్యం నిర్వర్త్య దృష్ట శ్రవణ విషయ వైతృష్ణ్య మేత్య చత్వారింశ త్సంస్కారసంపన్న స్సర్వతో విరక్త శ్చిత్త శుద్ధిమేత్యాశాసూ యేర్ష్యాఽహంకారం దగ్ధ్వా సాధన చతుష్టయ సంపన్న స్సన్యస్తు మర్హతీ త్యుపనిషత్॥ [2]

తా:- నా పుత్రా! పూర్వము నిరతిశయాకారము నవలంబించిన విరాట్పురుషుని వలన పురుషసూక్తము ఉపనిషత్తులు వాటియొక్క రహస్య విశేషములను బోధింపబడినవి. ఆ రహస్యము నీ నిమిత్తముగా విపులముగా బోధింపబడుచున్నది. ఆ క్రమవిధానము అత్యంత రహస్యము. సావధాన చిత్తముతో చక్కగా శ్రవణము చేయుము. ఓ నారదా! అనుపనీతుడు విధివిధానముగా ఉపనయనమును చేసికొనిన పిమ్మట, సద్వంశ సంజాతుడును, తల్లిదండ్రులకు విధేయుడునునగు నాతడు తండ్రి సమీపముననగాక మరియొక సద్గురువు నాశ్రయించవలెను. ఆ సద్గురువు సత్సంప్రదాయ సమన్వితుడును, శ్రద్ధావంతుడును, శుద్ధవంశసంజాతుడును, శ్రోత్రియుడును, శాస్త్రప్రీతిగలవాడును, సద్గుణవంతుడును, కపటరహితుడును నయియుండవలెను. అట్టి సద్గురువునకు నమస్కరించి, శుశ్రూషనుజేసి, తన అభీప్సితమును తెలియపరచి 12 సంవత్సరములు సద్గురు సేవను భక్తి శ్రద్ధలతో సలుపుచు సమస్త శాస్త్రములను అభ్యాసముచేసి నేర్చుకొనవలెను. ఆ పిమ్మట గురుదేవుల అనుమతినిపొంది తన వంశమునకు తగినదియు, అభిమతమైనదియునగు కన్యకను పరిణయము చేసికొనవలెను. 25 సంవత్సరములు వయస్సు వరకు గురుకులవాసముచేసిన పిమ్మట, గురువుగారి అనుమతిని పొంది, గృహస్థాశ్రమమునకు అనుకూలమగు కర్మలను చేయుచు, బ్రాహ్మణ విరుద్ధములగు కర్మలను విడిచిపెట్టి, నిజ వంశవృద్ధి నిమిత్తము, ఒక పుత్రుని పొందవలెను. గృహస్థాశ్రమమును 25 సంవత్సరములు గడుపవలెను. ఆ పిమ్మట 25 సంవత్సరములు జల స్పర్శనపూర్వకముగా త్రిసంధ్యలయందును స్నానమునుచేయుచు, ఆ మూడవ (50/75) వయస్సును పూర్తి చేయవలెను. ఆ పిమ్మట ఒక్కపూట భోజనముచేయుచు. ఏకాకియై అరణ్యములో సంచరించవలెను. పట్టణములు, పల్లెలు (సంచారమును) విడిచిపెట్టి, జనసమూహములేని పర్ణశాలలో తదుచిత సత్కర్మల నాచరించవలెను. ఇహపరలోక సుఖముల నిమిత్తము, చూచినట్టి వినినయట్టి విషయములయందు ఆశను త్యజించవలెను. 4 సంస్కారములు గలవాడై, అన్నింటి యందును విరక్తుడై, చిత్తశుద్ధినిపొంది, ఆశ, అసూయ, ఈర్ష్య, అహంకారములను దహింపజేయవలెను. ఇట్లు నిర్వర్తించినవాడు సాధన చతుష్టయ సంపదతో సన్న్యాసమునకు తగినవాడగుచున్నాడు.

## తృతీయోపదేశః

మం.శ్లో॥ అథ హైనం నారదః పితామహం పప్రచ్ఛ భగవన్ కేన సన్న్యాసాధికారీ వేత్యేవ మాదౌ సన్న్యాసాధికారిణం నిరూప్య పశ్చా త్సన్న్యాసవిధి రుచ్యతే, అవహితః శృణు,

అథ షండః పతితోఽంగవికలః స్త్రైణో బధిరోఽర్భకో మూకః పాషండ శ్చక్రీ లింగీ వైఖానస హర ద్విజౌ భృతకాధ్యాపక శ్శిపివిష్టోఽనగ్నికో ఽ వైరాగ్యవంతోప్యేతే న సన్న్యసార్హా స్సన్న్యస్తా యద్యపి మహావాక్యోపదేశే నాధికారిణః, పూర్వసన్న్యాసీ పరమహంసోధికారీ, పరేణై వాత్మనశ్చాపి పరస్యైవాత్మనా తథా, అభయం సమవాప్నోతి స పరివ్రా డితి స్మృతః [1]

తా:- నారదమహాముని బ్రహ్మదేవుని గురించి ప్రశ్నించెను. సన్న్యాసమునకు అర్హత సంపాదించుటకు కారణమెయ్యది? సన్న్యాసాధికారులెవరు? అట్టివారు ఎట్టి లక్షణములు కలిగియుందురు? అని బ్రహ్మ: నారదా! ముందు సన్న్యాస స్వీకారమునకు యోగ్యుడెవడో ఆ వివరమును చెప్పి, ఆ పిమ్మట సన్న్యాసవిధిని వివరించెదను. సావధాన చిత్తుడవై వినుము. 1) నపుంసకుడు, 2) భ్రష్టుడు, 3) అంగహీనుడు, 4) స్త్రీ సంపర్కముగలవాడు. 5) చెవిటివాడు, 6) బాలుడు, 7) మూగవాడు, 8) నాస్తికుడు 9) చక్రాంకితమైనవాడు, 10) జీవనోపాధి నిమిత్తము సన్న్యసించి ధనవంతుల గృహములలోనుండువాడు, 11) వైఖానసుడు, 12) శైవార్చకుడు, 13) ధనమునిమిత్తము వేదాధ్యయనము చేయించువాడు, 14) కుష్ఠురోగి, 15) అగ్నిహోత్రము చేయనివాడు- ఇట్టివారందరు వైరాగ్యముగలవారలై యున్నను సన్న్యాస స్వీకారమునకు అర్హులుకారు. సాధన చతుష్టయసంపదకలవాడే పరమహంస పదవికి యోగ్యుడు. అతడే సన్న్యాసాధికారి.— పరివ్రాట్ అనగా సమస్తమును విడిచిపెట్టువాడు సకల భూతములు తనవలనను, సకలభూతముల వలన తాను అభయమును పొందునతడే పరివ్రాట్ అని స్మృతి తెలుపుచున్నది.

మం.శ్లో॥ షండోఽథ వికలోఽప్యంధో బాలక శ్చాపి పాతకీ, పతితశ్చ పరద్వారీ వైఖానస హర ద్విజౌ, చక్రీ లింగీచ పాషండీ శిపివిష్టోఽప్యనగ్నికః, ద్వి త్రి వారేణ సన్న్యస్తో భృతకాధ్యాపకోఽపిచ ఏతే నార్హంతి సన్న్యాస మాతురేణ వినా క్రమమ్। ఆతురస్య కథం కాలః కథ మార్యస్య సమ్మతః, ప్రాణస్యోత్క్రమణాసన్నకాలస్త్వాతు రసంజ్ఞికః, నేతరస్త్వాతురః కాలో ముక్తిమార్గప్రవర్తకః, ఆతురేఽపిచ సన్న్యాసే తత్తన్మంత్ర పురస్సరమ్, మంత్రా వృత్తిం చ కృత్వైవ సన్న్యసేద్విధివద్బుధః, ఆతురేఽపి క్రమేచాఽపి ప్రైష భేదో న కుత్రచిత్। నమంత్రం కర్మరహితం కర్మ మంత్రమపేక్షతే, అకర్మ మంత్ర రహితం నాతో మంత్రం పరిత్యజేత్, మంత్రం వినా కర్మ కుర్యా ద్భస్మన్యాహుతివద్భవేత్, విధ్యుక్తకర్మ సంక్షేపా త్సన్న్యాస స్త్వాతురః స్మృతః, తస్మా దాతుర సన్న్యాసే మంత్రావృత్తివిధి ర్మునే, ఆహితాగ్ని ర్విరక్త శ్చే ద్దేశాంతరగతో యది, ప్రాజాపత్యేష్టి

మప్స్వేవ నివృత్త్యై వాథ సన్న్యసేత్, మనసా వాథ విధ్యుక్త మంత్రావృత్త్యాథ వాజలే, శ్రుత్యనుష్ఠాన మార్గేణ కర్మానుష్ఠాన మేవ వా, సమాప్య సన్న్యసే ద్విద్వా న్నో చేత్పా తిత్య మాప్నుయాత్ [2]

తా:- 1) నపుంసకుడు, 2) అంగవిహీనుడు, 3) అంధుడు, 4) బాలకుడు, 5) పాపి, 6) పతితుడు, 7) జీవనోపాధికి ఇతరులవాకిటనుండువాడు, 8) వైఖానసుడు, 9) శివార్చకుడు, 10) చక్రాంకితుడు, 11) పాషండుడు, 12) జట్టితలగలవాడు, 13) అగ్నికార్యముచేయనివాడు, 14) రెండుమూడుసార్లు వైరాగ్యములేనందున సన్యసించినవాడు, 15) ధనమునిమిత్తము వేదాధ్యయనముచేయువాడు, వీరందరును ఆతురపడి సన్యసించినను, సన్యాసమునకు అర్హులు కారు.— ఆతురకాలమనగా ప్రాణముపోవుటకు ముందున్న కొంత సమయము. మరణమాసన్నమగునప్పుడు తీసికొను సన్యాసమును ఆతురసన్యాసమని చెప్పెదరు. అట్టి ఆతుర సమయముగూడ మోక్షమార్గమును చూపుచున్నది. తదితర సమయమును ఆతురకాలమని చెప్పగూడదు. ప్రాణముపోవు కాలములో తప్ప తదితర సమయములలో ఆతుర సన్యాసమును స్వీకరించరాదు. అట్టి ఆతురసన్యాసము మోక్షమునీయలేదు. ఆతుర సన్యాసమునందుగూడ ఆయా మంత్ర విధానములతో శాస్త్ర పద్ధతిలో విబుధుడు సన్యాసమును స్వీకరించవలెను. ఆతురసన్యాసమునందును, క్రమసన్యాసమునందును, ప్రైష మంత్ర భేదములేదు. కర్మరహితమగు మంత్రములేదు. కర్మగూడ మంత్ర పద్ధతిని అపేక్షించును. మంత్రశూన్యమగు కర్మ, కర్మ అనిపించుకొనదు. అకర్మయే యగును. అందువలన అన్ని కర్మలయందును మంత్రమును విడిచిపెట్టగూడదు. మంత్రరహితమగు కర్మ భస్మములో వ్రేల్చిన హోమమువలె వ్యర్థమగుచున్నది. ఆతుర సన్యాసమనగా విధి విధానముగా చెప్పబడిన కర్మ సంగ్రహమగును. అందువలననో నారదా! ఆతురసన్యాసమునకు గూడ మంత్రావృత్తి విధింపబడి యున్నది. ఆహితాగ్నియగువాడు విరక్తుడైనప్పుడు దేశాంతరములోనుండి సర్వస్వదక్షిణ స్వరూపమగు ప్రాజాపత్య యాగమును జలమునందు నిర్వర్తించి ఆ పిమ్మట సన్యాసమును స్వీకరించవలెను. మనస్సుతోగాని, శాస్త్రవిధిగాగాని, మంత్రావృత్తితోగాని జలమునందు వేదోక్తముగా అనుష్ఠానమును పూర్తిచేసి విరక్తిగల విద్వాంసుడు సన్యసించవలెను, అట్లు చేయనిచో పతితుడగును.

మం.శ్లో॥యదా మనసి సంజాతం వైతృష్ణ్యం సర్వవస్తుషు, తదా సన్న్యాస మిచ్ఛంతి పతితః స్యా ద్విపర్యయే, విరక్తః ప్రవ్రజే ద్ధీమాన్ సరక్తస్తు గృహే వసేత్, సరాగో నరకం యాతి ప్రవ్రజన్ హి ద్విజాధమః। యస్యైతాని సుగుప్తాని జిహ్వోపస్థోదరం కరః, సన్న్యసే దకృతో ద్వాహో బ్రాహ్మణో బ్రహ్మచర్యవాన్, సంసార మేవ నిస్సారం దృష్ట్వా సార దిదృక్షయా, ప్రవ్రజంత్యకృతో ద్వాహాః పరం వైరాగ్య మాశ్రితాః, ప్రవృత్తి లక్షణం కర్మ జ్ఞానం సన్న్యాసలక్షణమ్, తస్మాత్ జ్ఞానం పురస్కృత్య సన్న్యసే దిహ బుద్ధిమాన్, యదాతు విదితం తత్త్వం పరం బ్రహ్మ సనాతనమ్, తదైకదండం సంగృహ్య సోపవీతం శిఖాం త్యజేత్ [3]

తా:- మనస్సులో నెప్పుడు సమస్త వస్తువులయందును వైరాగ్యము కలుగునో, అప్పుడే సన్న్యాసమును స్వీకరించవలెను. అట్లుకానిచో పతితుడగును. విరక్తుడగు ధీమంతుడు మాత్రమే సన్న్యసించవలెను. వైరాగ్యములేనివాడు గృహస్థాశ్రమములోనే గడుపవలెను. సరక్తుడు సన్న్యసించినచో నరకమును పొందును. అట్టివాడు ద్విజాధముడగును.— ఎవనికి జిహ్వోపస్థలు, ఉదరము, హస్తము, ఈనాల్గు స్వవశములోనుండి కాపాడబడుచున్నవో, అట్టి విజితేంద్రియుడు, బ్రహ్మచర్య వ్రతనిష్ఠుడు, పెండ్లి మానినవాడై సన్న్యాసమును స్వీకరించవలెను. సంసారమును నిస్సారముగా గ్రహించి పరబ్రహ్మను చూడవలెనను. భావముతో పరమవైరాగ్యమును నాశ్రయించినవాడై, వివాహమును మానుకొని సన్న్యాసాశ్రమమును స్వీకరించుచున్నాడు. కర్మ ప్రవృత్తిరూపముగానున్నది. జ్ఞానము నివృత్తిరూపము, మరియు సన్న్యాస రూపములో నున్నది. అందువలన బుద్ధిమంతుడు ఈ లోకములో జ్ఞానార్జనముచేసి సన్న్యసించవలెను. ఈ విధముగా చెప్పుటవలన వేదోక్త రీతిగా సమస్త కర్మ మంత్రాదులను త్యజించియున్నను అది సన్న్యాసమనిపించుకొనదు; అది మరొక రూపములో కర్మయేయగుచున్నది. ఎంతవరకు సర్వేంద్రియములును చంచలముగానుండునో, అంతవరకు ప్రవృత్తి మయమగు ధర్మముండును. జ్ఞానమనగా నివృత్తిమార్గములో సర్వేంద్రియములు సంచలనములేనివై పరమాత్మ ప్రకాశకములై యుండుట (తెలిసికొనుట). ఇదియే జ్ఞానము ఇదియే సన్న్యాసము. ఈ రీతిగా సన్న్యసించినవాడే పరివ్రాజ పదవికి తగినవాడు. ఎప్పుడు పరమాత్మతత్త్వమును గ్రహించుచున్నాడో, సనాతనమగు పరబ్రహ్మమును తెలిసికొనుచున్నాడో, అప్పుడు ఒక దండమును స్వీకరించి యజ్ఞోపవీతమును, శిఖను విడిచిపెట్టవలెను.

౩౧. శ్లో॥ పరమాత్మని యో రక్తో విరక్తోఽపరమాత్మని, సర్వేషణావినిర్ముక్త స్స భైక్షం భోక్తుమర్హతి, పూజితో వందిత శ్చైవ సుప్రసన్నో యథా భవేత్, తథా చేత్తాడ్యమానస్తు తదా భవతి భైక్షభుక్, అహమేవాక్షరం బ్రహ్మ వాసుదేవాఖ్య మద్వయమ్, ఇతి భావో ధ్రువో యస్య తదా భవతి భైక్షభుక్, యస్మిన్ శాంతిశ్శమశ్శౌచం సత్యం సంతోష ఆర్జవమ్, అకించిన్యమదంభశ్చ సకైవల్యాశ్రమే వసేత్. యదా న కురుతే భావం సర్వభూతేషు పాపకమ్, కర్మణా మనసా వాచా తదా భవతి భైక్షభుక్, దశలక్షణకం ధర్మ మనుతిష్ఠన్ సమాహితః, వేదాంతాన్ విధివచ్ఛ్రుత్వా సన్న్యసే దనృణో ద్విజః, ధృతిః క్షమా దమోఽస్తేయం శౌచ మింద్రియ నిగ్రహః, ధీర్విద్యా సత్య మక్రోధో దశకం ధర్మ లక్షణమ్ [4]

తా:- ఎవడు పరమాత్మకంటె వేరుగానున్న అనాత్మవస్తువులయందు పూర్తిగా ఆసక్తిని విడిచిపెట్టి, సర్వ ఈషణములను త్యజించి, పరబ్రహ్మమునందు అనురక్తుడగుచున్నాడో, అతడే భిక్షాన్నమును భుజించుటకు అర్హుడగుచున్నాడు. సర్వపూజితుడై, సర్వులతో నమస్కరింపబడినవాడై సుప్రసన్న ముఖపద్మముగలవాడైనట్లే, ఇతరులచేత కొట్టబడినను దూషింపబడినను ప్రసన్న శాంతియుత వదనపద్మముగలవాడైనచో, అప్పుడే అతడు భిక్షాన్న భోజనమునకు

అర్హులగుచున్నారు. ఈ రీతిగా చెప్పుటవలన, స్తుతి నిందలయందును, గౌరవతాడన సమయములయందును, స్థిర చిత్తముగలవారై ప్రకృతి మాయలోబడక, అపస్నియు సమానములని భావించుచు సర్వదా ఆత్మారాములగుచున్నారు. అట్టివారే నిజమైన భిక్షువు. సర్వవ్యాపకుడగు వాసుదేవుడను, అద్వయమైన అక్షరపరబ్రహ్మను నేనే అయియున్నాను; ఇట్టి భావము ఎవరికి నిశ్చయముగా నుండునో అతడే భిక్షాన్నమును భుజించుటకు అర్హుడు. ఎవరికి శాంతి, శమము, శౌచము, సంతసము, సత్యము, ఆర్జవము, దీనత్వము లేకుండుట, దంభములేకుండుట, ఈ 8 లక్షణములున్నవో అతడే కైవల్యాశ్రమమున నివసించును. ఎవరు త్రికరణశుద్ధిగా, హింసామయ పాపభావమును, ఏ ప్రాణికిగూడ సలుపకయున్నాడో, సర్వులకు హితమునే చేయుచున్నాడో అట్టి అతడు భిక్షువని చెప్పబడుచున్నాడు. దశ లక్షణములుగల ధర్మమునే సలుపుచు, నిశ్చల చిత్తుడై విధివిధానములో వేదాంతశ్రవణము చేయుచు, ఋణత్రయవిముక్తుడగు బ్రహ్మనిష్ఠుడు సన్యాసమును స్వీకరించవలెను. దశ లక్షణములనగా 1) ధైర్యము, 2) క్షమ 3) బహిరింద్రియ నిగ్రహము, 4) అస్తేయము, 5) బాహ్యాంతర శుచి, 6) ఇంద్రియ నిగ్రహము, 7) ప్రజ్ఞ, 8) బ్రహ్మవిద్య, 9) సత్యము, 10) క్రోధరాహిత్యము. ఇయ్యవియే ధర్మలక్షణములు.

మం.శ్లో॥ అతీతాన్నస్మరేద్భోగాన్న తథాఽనాగతానపి। ప్రాప్తాంశ్చ నాభినందేద్యస్స కైవల్యాశ్రమే వసేత్, అంతస్థానింద్రియాణ్యంతర్బహిష్ఠాన్విషయాన్బహిః॥ శక్నోతి యస్సదా కర్తుం స కైవల్యాశ్రమే వసేత్, ప్రాణే గతే యథా దేహస్సుఖం దుఃఖం న విందతి, తథా చేత్ప్రాణయుక్తోఽపి స కైవల్యాశ్రమే వసేత్, కౌపీనయుగళం కంథా దండఏకః పరిగ్రహః, యతేః పరమహంసస్య నాధికంతు విధీయతే, యదివా కురుతే రాగాదధికస్య పరిగ్రహమ్, రౌరవం నరకం గత్వా తిర్యగ్యోనిషు జాయతే, విశీర్ణాన్యమలాన్యేవ చేలాని గ్రథితానితు, కృత్వా కంథాం బహిర్వాసో ధారయేద్ధాతురంజితమ్, ఏకవాసా అవాసావా ఏకదృష్టి రలోలుపః, ఏక ఏవ చరేన్నిత్యం వర్షాస్వేకత్ర సంవసేత్ [౫]

తా:. ఎవరు పూర్వము అనుభవించిన భోగములను, ముందు రాబోవు సుఖములను స్మరించకయుండునో, ప్రాప్తించిన ఈనాటి భోగములనుగూడ అభినందించడో, అట్టివాడే ముక్తినిపొందును. అంతరింద్రియములను లోపలనే, బాహ్యేంద్రియములను బయటనే నిరోధించుచు, విషయవిరక్తుడైయుండునో, బహిరింద్రియములను అంతర్ముఖము చేయుచు, అంతరేంద్రియమును బహిర్ముఖముచేయుచు అసంగుడైయుండునో, అతడే సర్వదా కైవల్యాశ్రయములో నుండును. ప్రాణము పోయిన పిమ్మట దేహము ఏరీతిగా సుఖదుఃఖములను గ్రహించుటలేదో, అదే రీతిగా ప్రాణముతో నున్నప్పుడుగూడ సుఖదుఃఖములను అనుభవించకయుండి సమచిత్తుడై ఎవరు సంచరించునో అతడు మోక్షమార్గమున సంచరించును.— కౌపీనయుగళమును, కంబళిని, ఏక దండమును, ఈ మూడిందిని మాత్రమే యతియైన పరమహంస సన్యాసి స్వీకరించవలెను. ఇంతకంటే అధికముగా చెప్పబడలేదు. అట్టి సన్యాసి యెప్పుడైనను ఆసక్తితో అధికముగా

గ్రహించినచో రౌరవనరకమును పొంది తిర్యగ్యోనులయందు జన్మించుచున్నాడు — కౌపీనమును కట్టుకొని దానిపై ఒక పొంతగా తయారుచేసి కాషాయముగద్ది ఏకవస్త్రముగా ధరించవలెను వస్త్రమును ధరించిగాని దిగంబరుడుగా గాని ఏకాగ్రతగలవాడై నిశ్చలుడై అభేద దృష్టిగలవాడై ఆకారరహితుడై సర్వదా ఏకాకిగా సంచరించవలెను వర్షాకాలములో మాత్రము ఒకే ప్రదేశములో నివాసము చేయవలెను

మం శ్లో॥ కుటుంబం పుత్రదారాంశ్చ వేదాంగానిచ సర్వశః, యజ్ఞం యజ్ఞోపవీతంచ త్యక్త్వా గూఢ శ్చరేద్యతిః కామః క్రోధ స్తథా దర్పో లోభమోహాదయశ్చ యే, తాంస్తు దోషాన్ పరిత్యజ్య పరివ్రాణ్ణిర్మమో భవేత్, రాగద్వేషవియుక్తాత్మా సమలోష్టాశ్మ కాంచనః, ప్రాణి హింసా నివృత్తశ్చ మునిః స్యాత్సర్వ నిస్పృహః, దంభాహంకార నిర్ముక్తో హింసా పైశున్య వర్జితః ఆత్మజ్ఞాన గుణోపేతో యతి ర్మోక్ష మవాప్నుయాత్ ఇంద్రియాణాం ప్రసంగేన దోష మృచ్ఛ త్యసంశయమ్ సన్నియమ్యతు తాన్యేవ తత స్సిద్ధిం నిగచ్ఛతి, న జాతు కామః కామానా ముపభోగేన శామ్యతి, హవిషా కృష్ణవర్త్మేవ భూయ ఏవాభి వర్ధతే శ్రుత్వా స్పృష్ట్వాచ భుక్త్వాచ దృష్ట్వా ఘ్రాత్వాచ యో నరః, న హృష్యతి గ్లాయతి వా స విజ్ఞేయో జితేంద్రియః, యస్య వాఙ్మనసీ శుద్ధే సమ్యగ్గుప్తేచ సర్వదా స వై సర్వ మవాప్నోతి వేదాంతోపగతం ఫలమ్ [6]

తా. నిజ కుటుంబమును దారాపుత్రులను విడిచిపెట్టి అదే రీతిగా సమస్తమైన వేదాంగములను వ్యాకరణాదులను యజ్ఞమును యజ్ఞోపవీతమును కూడ త్యజించినవాడై యతి రహస్యముగా సంచారముచేయుచుండవలెను కామక్రోధ దర్ప లోభమోహాదులగు దోషముల నన్నింటిని పూర్ణముగా పరిత్యజించి మమకారరహితుడైయున్నవాడే పరివ్రాజకుడు రాగద్వేషములులేనివాడై మట్టిని బంగారమును సమానమగు దృష్టితో చూచుచున్నవాడై నిజప్రవర్తనలో ఏ జీవికిగూడ దుఃఖమును కలుగజేయనివాడై దేనియందును కొంచెముకూడ ఆశలేనివాడే మునీశ్వరుడు దంభాహంకారములు హింసాలోభత్వ దీనత్వములు ఇటువంటి దుర్గుణములులేనివాడు ఆత్మజ్ఞాన పరమగుణ సమృద్ధుడగు యతీశ్వరుడు ముక్తిని పొందుచున్నాడు ఇంద్రియ ప్రసంగసుఖములకు వశమైనచో అజ్ఞానరూప దుఃఖమును పొందుచున్నాడు ఇందు సంశయములేదు సర్వేంద్రియములను నియమించినవాడు జ్ఞానసిద్ధిని పొందుచున్నాడు తమ యిష్టప్రకారము స్వేచ్ఛగా భోగములననుభవించుటవలన కామమెప్పుడును శాంతించదు హోమద్రవ్యములతో అగ్ని యెక్కువగా ప్రజ్వలించునట్లు ఈ కామాగ్నిగూడ విషయానుభవమువలన అభివృద్ధిని పొందుచుండును అగ్ని కుండములో హవిస్సునుంచినప్పుడు కొంతసేపు అగ్ని శమించినట్లుండును. వెంటనే అనేక రెట్లు అధికముగా ప్రజ్వరిల్లుచున్నది అదేరీతిగా కామాగ్నితో నిండిన హృదయకుండమునందు కామభోగములననుభవించినప్పుడు కొంతసేపు మాత్రము కామాగ్ని తగ్గినట్లుగానుండును కాని వెంటనే ఆ కామాగ్ని భోగేచ్ఛలను జ్వాలలతో ప్రజ్వలించి అభివృద్ధిని పొందును అందువలన కామభోగములకు వశుడుకాగూడదు ఇష్టానిష్టములను వినియు కోమలకఠోరవస్తువులను

స్పృశించియు, రుచి గలవి రుచిలేనివి భుజించియు, వికారములను సుందరములను చూచియు, సుగంధ దుర్గంధములను వాసనచూచియు, ఏ మానవుడు హర్షశోకములను పొందడో అతడే జితేంద్రియుడని తెలియవలెను. ఎవడు వాఙ్మనస్సులను పరిశుద్ధముచేసి రహస్యముగా తిరుగుచు వాడిని తన వశములోనుంచుకొనునో అతడే ముక్తిని పొందుచున్నాడు.

మం.శ్లో॥ సన్మానా ద్బ్రాహ్మణో నిత్యముద్విజేత విషాదివ, అమృతస్యేవ చాకాంక్షే దవమానస్య సర్వదా, సుఖం హ్యవమత శ్శేతే సుఖం చ ప్రతిబుధ్యతే, సుఖం చరతి లోకేఽస్మి న్నవమంతా వినశ్యతి, అతివాదాం స్తితిక్షేత నావమన్యేత కంచన, నచేమం దేహ మాశ్రిత్య వైరం కుర్వీత కేనచిత్, క్రుధ్యంతం న ప్రతిక్రుధ్యే దాకృష్టః కుశలం వదేత్, సప్త ద్వారావకీర్ణం చ న వాచ మనృతాం వదేత్, అధ్యాత్మరతి రాసీనో నిరపేక్షో నిరాశిషః ఆత్మనైవ సహాయేన సుఖార్థీ విచరే దిహ, ఇంద్రియాణాం నిరోధేన రాగద్వేష క్షయేణ చ, అహింసయాచ భూతానా మమృతత్వాయ కల్పతే, అస్థిస్థూణం స్నాయుబద్ధం మాంస శోణితలేపితమ్, చర్మావబద్ధం దుర్గంధి పూర్ణం మూత్రపురీషయోః, జరాశోకసమావిష్టం రోగాయతనమాతురమ్, రజస్వల మనిత్యంచ భూతావాస మిమం త్యజేత్, మాంసాసృక్పూయ విణ్మూత్ర స్నాయు మజ్జాస్థి సంహతౌ, దేహేచేత్ ప్రీతిమా న్మూఢో భవితా నరకేఽపి సః, సాకాల సూత్రపదవీ సా మహావీచివాగురా, సాఽసి పత్రవనశ్రేణీ యా దేహోఽహ మితి స్థితిః, సా త్యాజ్యా సర్వయత్నేన సర్వనాశేఽప్యుపస్థితే, స్పృష్టవ్యా సా న భవ్యేన స శ్వమాంసేవ పుల్కసీ [7]

తా:- బ్రహ్మనిష్ఠుడు సన్మానములను స్వీకరించరాదు; వానిని విషమువలె త్యజించవలెను. గౌరవములయందు కోరికలేనివాడై ఉద్వేగముతోనుండవలెను. సర్వదా పరులనుండి అవమానమును అమృతమువలె వాంఛించవలెను. ఇతరులను అవమానము కలిగినప్పుడు తనకు అహంకారము కలుగును. తనను అవమానపరచినప్పుడు అహంకారము నశించును. సంచిత పాపకర్మగూడ నశించును. మరియు తితిక్ష అను పరమ ధర్మముగూడ అలవాటు అగును: తన ఉన్నత స్థితికి దాటియగును. అందువలన అవమానమును అమృతముగా భావించవలెను. ఇతరులు తనను సన్మానించి సంభావనలు దక్షిణలు ఇచ్చినప్పుడు, తన సంచితపుణ్యము మెల్లగా నశించిపోవును. అందువలన ఈ రహస్యమును గ్రహించి పిరాగుడు గౌరవమును విషముగాను అవమానమును అమృతముగాను భావించును.— అవమానింపబడినవాడు ఆనందముగా మేల్కొనుచున్నాడు. సుఖముగా సంచరించుచున్నాడు. అవమానము చేసినవాడు పాపచిత్తుడగుట వలన ఇందుకు విరుద్ధముగా దుఃఖముగా నిద్రించుచున్నాడు; దుఃఖములోనే మేల్కొనుచున్నాడు; దుఃఖముతోనే సంచరించి చివరకు నశించుచున్నాడు. పరులనుండి వచ్చు నిందను ఓర్చుకొనవలెను. ఏయొక్క ప్రాణినిగూడ అగౌరవ

పరచగూడదు. నీ దేహేంద్రియములతో ఎవరితోడను విరోధమునవలంబించరాదు. నీపై కోపముపొందువానిని గురించి నీవు కోపముతెచ్చుకొనగూడదు. శాంతమువహించవలెను. ఇతరులు నిన్ను కోపముచేసినను కోపముతో నీవు ఆక్రమింప బడ గూడదు. నిన్ను కోపించినవానిని కుశలమునే అడుగవలెను. సప్తద్వారములతో (సప్తేంద్రియములతో) గూడిన అసత్యమును పలుకరాదు. శబ్దములు సప్తస్థానములనుండి పుట్టుచున్నవి.— అధ్యాత్మజ్ఞాన నిష్ఠులై, నిరపేక్షులై, ఇతరులను ఆశీర్వదించవలెను, ఆశలేనివారై, ఆత్మబల సంపన్నులై, సుఖస్వరూపులై సంచరించవలెను. ఇంద్రియ నిగ్రహము వలనను, రాగద్వేషనాశనము వలనను, సకల ప్రాణులయందు దయవలనను, అమృతత్వమును పొందుచున్నాడు. ఎముకలతో నరములతో కూడినదియు, రక్తమాంసములతో నిండినదియు, చర్మముతో కప్పబడినదియు, దుర్గంధముగలదియు, మలమూత్రములతో నున్నదియు, జరాదుఃఖములతో నాక్రమింపబడినదియు, వ్యాధులకు నిలయమైనదియు, పాపలతో నిండియున్నదియు, రజోదూషిత మైనదియు, అశాశ్వత మైనదియు, పంచభూతమయ మైనదియునగు నీ దేహమును త్యజించవలెను. 1) మాంసము, 2) రక్తము, 3) దుర్గంధము, 4) మలమూత్రములు, 5) నరములు, 6) క్రొవ్వుపదార్థము, 7) ఎముకలు - అనునీసప్తధాతువులతోనిండిన దేహమునందు ఆసక్తిగల మూఢాత్ముడు నరకమును పొందును. ఈ శరీరమునందు నేను అను అహంకారమే మృత్యుమార్గమును చూపుచున్నది; సంకల్పములనెడి తరంగములే ఉచ్చులు. అహంకారమే యమలోకములోనున్న ఖడ్గపత్రవనమునకు దారి చూపుచున్నది; సమస్తనాశనములకు కారణమగు అహంబుద్ధిని ప్రయత్నముతో త్యజించవలెను. శ్వపచుని పవిత్రుడెట్లు స్పృశించడో ఆ రీతిగా అహంకారబుద్ధిని స్పర్శచేయగూడదు.

మం. శ్లో॥ ప్రియేషు స్వేషు సుకృత మప్రియేషుచ దుష్కృతమ్, విసృజ్య ధ్యాన యోగేన బ్రహ్మేప్యేతి సనాతనమ్, అనేన విధినా సర్వాం స్త్యక్త్వా సంగాన్ శనైశ్శనైః, సర్వ ద్వంద్వై ర్వినిర్ముక్తో బ్రహ్మణ్యేవావతిష్ఠతి, ఏకఏవ చరే న్నిత్యం సిద్ధ్యర్థమసహాయకః, సిద్ధి మేకస్య పశ్యన్ హి న జహాతి నహీయతే, కపాలం వృక్షమూలాని కుచేలాన్య సహాయతా, సమతా చైవ సర్వస్మి న్నేత న్ముక్తస్య లక్షణమ్, సర్వభూతహిత శ్శాంత స్త్రిదండీ సకమండలుః, ఏకారామః పరివ్రజ్య భిక్షార్థం గ్రామ మావిశేత్, ఏకో భిక్షు ర్యథో క్తస్స్యా ద్ద్వావేవ మిథునం స్మృతమ్, త్రయో గ్రామ స్సమాఖ్యాత ఊర్ధ్వం తు నగరాయతే, నగరం నహి కర్తవ్యం గ్రామేవా మిథునే తథా, ఏతత్త్రియం ప్రకుర్వాణః స్వధర్మా చ్చ్యవతే యతిః, రాజవార్తాదితేషాం స్యా ద్భిక్షావార్తా వరస్పరమ్, స్నేహపైశున్య మాత్సర్యం సన్నికర్షాన్న సంశయః, ఏకాకీ నిస్పృహ స్తిష్ఠే న్న హి కేన సహాలపేత్, దద్యా న్నారాయణేత్యేవం ప్రతివాక్యం సదా యతిః, ఏకాకీ చింతయే ద్బ్రహ్మ మనోవాక్కాయ కర్మభిః, మృత్యుం చ నాభినందేత జీవితం వా కథంచన, కాలమేవ ప్రతీక్షేత యావ దాయు స్స మాప్యతే, నాభినందేత మరణం నాభినందేత జీవితమ్, కాలమేవ ప్రతీక్షేత నిదేశం భృతకో యథా [8]

తా:- తనను ప్రేమించువానియందు పుణ్యమును, ద్వేషించువారియందు పాపమును - త్యజించి, ధ్యాన యోగముతో సనాతన పరమాత్మను పొందుచున్నాడు. తనను ప్రేమించువారుచేయు స్తుతివలన కలుగు పుణ్యమును, ద్వేషించువారుచేయు నిందవలన వచ్చు పాపమును నశించుచున్నవి. ఈ రీతిగా సంచిత పుణ్యపాపములు నశించగా, తాను పరిశుద్ధచిత్తుడై మోక్షమున కర్హుడగుచున్నాడు. ఈ విధముగా నిదానముగా సమస్త బంధములను ప్రతిబంధకములను త్యజించి, సుఖదుఃఖ లాభనష్ట శీతోష్ణాది ద్వంద్వములను త్యజించి, పరమాత్మయందే నివసించుచున్నాడు. తాను ఒంటరిగా సంచరించవలెను. ఎవరి సహకారమును ఆకాంక్షించగూడదు. ఈరీతిగానున్నవాడు సర్వదా సిద్ధినిపొందుచున్నాడు. ఒక్కడుగా సంచరించువానికి జ్ఞానసిద్ధి లభించునని గ్రహించినవాడు. ఆత్మసిద్ధిని విడిచిపెట్టడు. తనకేమియు లోపముండదు. భిక్షాన్నమునకు ఒక కపాలమును, నివాసమునకు వృక్షమూలములను, దేహాచ్ఛాదనమునకు నిర్మల వస్త్రఖండములను స్వీకరించి, నిరపేక్షుడై, సర్వప్రాణులయందును సమానబుద్ధిగలవాడై ఎవ్వడుండునో, అతడే జీవన్ముక్తుడు. సర్వభూతహితుడై, శాంతుడై, త్రిదండముగలవాడై కమండలుధారియై, పరబ్రహ్మమునందు రమించువాడు సన్యసించి, భిక్షనిమిత్తము గ్రామములో ప్రవేశించవలెను. ఒక్క క్షణముగూడ కాలమును వృధాచేయక, ఆత్మరతి చేయువానికే భిక్షాటనము విధింపబడినది.— పైన చెప్పిన లక్షణములన్నియు కలిగి సంచరించువాడే భిక్షువు. ఇద్దరు కలసినచో జంటయనియు, ముగ్గురుగానున్నచో గ్రామమనియు చెప్పెదరు. ముగ్గురుకంటె అధికముగాకూడియున్నచో నగరమనియే భావించవలెను. నగరముగా నుండుట పనికిరాదు. గ్రామముగా, మిథునముగాగూడ, నుండుటపనికిరాదు. మిథున గ్రామ నగరములను చేయు సన్యాసి స్వధర్మమునుండి క్రిందికిపోవుచున్నాడు. ఆ విధముగా గ్రామనగరాదులను సలుపు భిక్షువులకు రాజవార్తలు, భిక్షావార్తలు పరస్పరము పెరుగుచుండును. ఒకరికి ఇద్దరు చేరుటవలన స్నేహము లోభత్వము మాత్సర్యము మున్నగు గుణములుచేరును. ఇందులో సంశయములేదు. పరస్పర సంబంధమువలన ఆత్మ ధ్యాననిష్ఠ తగ్గును. లోకవార్తలు పెరుగును. రాగద్వేషాదులు పెరుగును. ఒంటరిగానుండి సర్వవిషయములయందును కోరికను విడిచియుండవలెను. జవాబు చెప్పునప్పుడు ప్రతివాక్యమునకు నారాయణయను భగవన్నామమును చేర్చవలెను.— సర్వదా అసహాయుడై మనోవాక్కాయములతో పరమాత్మ చింతన సలుపవలెను. వాక్కుతో పరబ్రహ్మ విషయములగు ఉపనిషత్తులనే పఠించవలెను. దేహముతో ఆత్మనిష్ఠుడై ధ్యానాసనాదులను చేయుచుండవలెను. మరణమును గాని, జీవితమునుగాని ఎప్పుడూ గొప్పగా చెప్పగూడదు. మరణజీవితముల రెండిందిని అభినందించక ఆయుర్దాయము పూర్తియగువరకు, రాజాజ్ఞను నిరీక్షించు భృత్యునివలె, కాలమును నిరీక్షించుచుండవలెను.

మం. శ్లో॥ అజిహ్వ షండకః పంగు రంధో బధిర ఏవచ, ముగ్ధశ్చ ముచ్యతే భిక్షు షడ్భి రేతై
ర్న సంశయః। ఇదం మృష్ట మిదం నేతి యోఽశ్నన్నపి న సజ్జతి, హితం సత్యం మితం
వక్తి త మజిహ్వం ప్రచక్షతే, అద్య జాతాం యథా నారీం తథా షోడశ వార్షికీమ్,
శతవర్షాం చ యోదృష్ట్వా నిర్వికార స్సషండకః, భిక్షార్థ మటనం యస్య విణ్మూత్రకరణా
యచ, యోజనా న్న పరం యాతి సర్వథా పంగు రేవ సః, తిష్ఠతో వ్రజతోవాపి యస్య

చక్షుర్న దూరగమ్, చతుర్యుగాం భువం ముక్త్వా పరివ్రాట్సోఽంధ ఉచ్యతే, హితాహితం మనో రామం వచ శ్శోకావహం తు యత్, శ్రుత్వాపి నశృణోతీవ బధిర స్స ప్రకీర్తితః, సాన్నిధ్యే విషయాణాం య స్సమర్థో వికలేంద్రియః, సుప్తవద్వర్తతే నిత్యం స భిక్షు ర్ముగ్ధ ఉచ్యతే [9]

తా:- నాలుక (ఉండియు) లేనివాడుగను, పుంసత్వముండియు నపుంసకుడుగను, కాళ్ళు ఉండియు కుంటి వాడుగను, కండ్లుండియు అంధుడుగను, చెవులుండియు చెవిటివాడుగను, సర్వజ్ఞుడై యుండియు నేమియు తెలియనివానిగను తిరుగుచు నీ ఆరులక్షణములుగలవాడే భిక్షువు. అట్టి భిక్షువు సర్వబంధ వినిర్ముక్తుడగుచున్నాడు. ఇందులో సంశయము లేదు.— భిక్షువుయొక్క షడ్విధ ధర్మములను ప్రత్యేకముగా చెప్పుచున్నాడు. 1) అజిహ్వుడు: భోజనములో ఇష్టము అనిష్టము అను భావములేనివాడు. మరియు మితముగా సత్యముగా భాషించువాడు 2) షండుడు: పసిబాలికయందును, షోడశ వర్ష యువతియందును, నూరేండ్లుగల వృద్ధురాలియందును సమానభావముతో మెలంగుచు వికారములు లేనివాడు. 3) పంగువు: పాదేంద్రియములను స్వవశములో నుంచుకున్నవాడు. యోజనముల నడచుటకు శక్తియున్నను భిక్షాటనము నకు మాత్రము సంచారముచేయుచు మిగిలిన సమయములో అనుష్ఠానముచేసికొనువాడు. 4) అంధుడు: పోవుచున్నపుడు గాని, నిలుచున్నపుడుగాని అతని దృష్టి నాలుగు కాడిమానులదూరముకన్న అధికముగా ప్రసరించదు. నేత్రేంద్రియమును నియమములోనుంచి బ్రహ్మ దృష్టితో ఋజుమార్గములో నడచువాడు. 5) బధిరుడు: శ్రవణేంద్రియమును నియమములో నుంచినవాడు స్తుతినిందలయందు సమానబుద్ధి గలవాడు. 6) ముగ్ధుడు: సన్నిధిలో సమస్త విషయములున్నను సర్వేంద్రియములను జయించినవాడు గనుక యెట్టి ఆకర్షణలకు వశముగానివాడు. లోకవ్యవహారములతో సంబంధము పెట్టుకొననివాడు. సారాంశమేమనగా బలమైన జిహ్వేంద్రియముండియు మితముగా మెలగువాడు. బలమైన దేహసౌందర్య ముండియు నపుంసకునివలెనుండువాడు: బలమైన పాదములుండియు కుంటివానివలే పాదముల నుపయోగించనివాడు: బలమైన నేత్రేంద్రియముండియు కన్నులనుపయోగించనివాడు, బలమైన శ్రవణేంద్రియముండియు చెవిటి వానివలే మెలగువాడు, సర్వజ్ఞుడై యుండియు పిచ్చివానివలె తిరుగువాడు.

మం.శ్లో॥ నటాది ప్రేక్షణం ద్యూతం ప్రమదాం సుహృదం తథా, భక్ష్యం భోజ్య ముదక్యాం చ షణ్ణపశ్యేత్కదాచన, రాగం ద్వేషం మదం మాయాం ద్రోహం మోహం పరాత్మను, షడేతాని యతిర్నిత్యం మనసాపి న చింతయేత్, మంచకం శుక్ల వస్త్రంచ స్త్రీకథాలౌల్య మేవచ, దివా స్వాపం చ యానంచ యతీనాం పాతకాని షట్, దూరయాత్రాం ప్రయత్నేన వర్జయేదాత్మ చింతకః, సదోపనిషదం విద్యా మభ్యసే న్ముక్తిహైతుకీమ్, నత్తీర్థసేవీ నిత్యం స్యాన్నోపవాసవరో యతిః, నచాధ్యయన శీల స్స్యాన్న వ్యాఖ్యాన పరో భవేత్, అపాప మశఠం వృత్త మజిహ్మం నిత్య మాచరేత్, ఇంద్రియాణి సమాహృత్య

కూర్మోఽఙ్గానీవ సర్వశః, క్షీణేంద్రియమనోవృత్తి ర్నిరాశీ ర్నిష్పరిగ్రహః, నిర్ద్వంద్వో నిర్న మస్కారో నిస్స్వధాకార ఏవచ, నిర్మమో నిరహంకారో నిరపేక్షో నిరామిషః, వివిక్త దేశసంసక్తో ముచ్యతే నాత్ర సంశయ ఇతి [10]

తా:- 1) నటకులను నాట్యములను చూచుట, 2) జూదము, 3) కామవాంఛగల కాంతలతో స్నేహము, 4) భక్ష్యములు, 5) భోజ్యములు, 6) రజస్వలాస్త్రీ దర్శనము- వీని అనుభవము యతికి పనికిరాదు. ఈ ఆరును బంధించునవిగనుక పూర్తిగా త్యజించవలెను. రాగద్వేష మద మాయా ద్రోహ మోహములను మనస్సులోగూడ యతి సంకల్పించరాదు.— 1) మంచము, 2) శుక్లవస్త్రము, 3) శృంగారకథాశ్రవణము, 4) చంచలముగా ప్రవర్తించుట, 5) పగటినిద్ర, 6) దూరయానము- ఈ ఆరు సుఖములు యతీశ్వరునకు పతనహేతువులగును. నిరంతరము బ్రహ్మ చింతనచేయువాడు ప్రయత్నముతో సుదూరయాత్రలను త్యజించవలెను, మోక్షము నొసంగు ఉపనిషద్వాక్యము సర్వదా అభ్యసించుచుండవలెను.— యతి తీర్థయాత్రలను ఎప్పుడు చేయగూడదు. ఉపవాసదీక్షలుగూడ సర్వదా పనికిరాదు. నిజధ్యానములను విడిచిపెట్టి కేవల అధ్యయనశీలుడు కాగూడదు. కేవల వ్యాఖ్యానపరాయణుడుకాగూడదు. వ్యాఖ్యానములు వాదించుటకు అవకాశమిచ్చును. కేవల అధ్యయన భాష్యాదులు శాస్త్రవాసనను పెంచుచుండును. బుద్ధికి అవలీదగు బ్రహ్మ చింతనకంటె, వేదాంత గ్రంథములను పఠించుట స్వల్పసాధన అగుచున్నది.— పాపరహితమైన, కపటశూన్యమైన, మూర్ఖతలేని పరిశుద్ధ జీవితమును గడుపవలెను. కూర్మము ఏ రీతిగా తన అవయవములను అవసరమైనపుడు లోపలకు తీసికొనునో, అదే రీతిగా యతీశ్వరుడు తన యింద్రియములను తన వశములోనుంచుకొని లోపలకు తీసికొనవలెను. సర్వేంద్రియ మనోవృత్తులను నశింపజేయవలెను. దేనియందును ఆసక్తిలేనివాడై, పరిగ్రహవర్జితుడై, సుఖ దుఃఖాది ద్వంద్వములకు వశముకానివాడై, పరుల నమస్కారములయందు ప్రీతిలేనివాడై, యితరుల నాశీర్వదించుట యందుగూడ కాంక్షలేనివాడై, అహంకార మమకారరహితుడై, అపేక్షాశూన్యుడై, ఆశలేనివాడై, యేకాంతనివాసియై యున్న యతీశ్వరుడు సర్వబంధములనుండి విముక్తుడగుచున్నాడు. ఇందులో సంశయములేదు.

మం. శ్లో॥ అప్రమత్తః కర్మభక్తిజ్ఞానసంపన్నః స్వతంత్రో వైరాగ్య మేత్య బ్రహ్మచారీ గృహీ వానప్రస్థో వా ముఖ్యవృత్తికా వి ద్బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవే ద్గృహా ద్వనీ భూత్వా ప్రవ్రజేద్యది వేతరథా బ్రహ్మచర్యా దేవ ప్రవ్రజే ద్గృహా ద్వా వనాద్వా థ పునర వ్రతీ వా వ్రతీవా స్నాతకో వాఽస్నాతకోవా ఉత్సన్నాగ్ని రగ్నికో వా య దహ రేవ విరజే త్త దహరేవ ప్రవ్రజే త్తద్దైకే ప్రాజాపత్యామేవేష్టిం కుర్వం త్యథవా స కుర్యా దాగ్నేయ్యామేవ కుర్యా దగ్నిర్హి ప్రాణః ప్రాణ మేవైతయా కరోతి తస్మాత్ త్రైధా తవీయా మేవ కుర్యా దేతయైవ త్రయో ధాతవో యదుత సత్త్వం రజ స్తమ ఇతి [11]

తా:- అప్రమత్తుడై కర్మశక్తిజ్ఞాన సమన్వితుడై స్వతంత్రుడై, వైరాగ్యము గలవాడై బ్రహ్మచారిగా గాని, గృహస్థుడుగాగాని, వానప్రస్థుడుగాగాని సన్యసింపవచ్చును, క్రమమేదియనగా బ్రహ్మచర్యమును పూర్తి చేసికొని గృహస్థుడుకావలెను. గృహమునుండి వానప్రస్థుడై సన్యాసమును స్వీకరించవలెను. ఇయ్యది క్రమపద్ధతి. లేదా పూర్ణవైరాగ్యముగలవాడైనచో బ్రహ్మచర్యమునుండియే సన్యసింపవచ్చును. గృహస్థుడు గృహస్థాశ్రమము నుండియే, వానప్రస్థుడు వానప్రస్థాశ్రమమునుండియే, పరివ్రాజకుడుగా మారవచ్చును, వ్రతమును చేసినవాడును వ్రతములను చేయనివాడును, స్నాతకుడును, స్నాతకవ్రతమును లేనివాడును, అగ్నికార్యము పూర్తి చేసినవాడును. పూర్తి చేయనివాడును, ఎవరైనను ఎప్పుడు వైరాగ్యము కలుగునో అప్పుడే సన్యాసమును స్వీకరించవలెను. ఈ రీతిగా గూడ కొందరు చెప్పుచున్నారు. మరికొందరు ప్రాజాపత్యయాగమును చేయవలెననియు, కనీసము అగ్నిదేవతాక యాగమైనను చేయవలెననియు చెప్పుచున్నారు.— ఎందువలన ననగా అగ్నియే ప్రాణము. ఆగ్నేయ యజ్ఞమువలననే ప్రాణముకలవాడగుచున్నాడు. అందుచేత త్రిధాతుసంబంధయాగమును చేయవలెను. అనగా త్రేతాగ్నులను వేల్చ వలెను. సత్త్వరజస్తమో గుణములే త్రిధాతువులనిగూడ చెప్పెదరు. ఆ మూడు గుణములను అగ్నియందు హోమము చేయవలెను.

మం. శ్లో॥ "అయంతే యోని ర్ఋత్విజో యతో జాతో అరోచథాః, తంజాన న్నగ్న అరోహాథానో వర్ధయా రయి" మిత్యనేన మంత్రేణాగ్ని మాజిఘ్రేదేషవా వై అగ్నేర్యోని ర్యః ప్రాణః ప్రాణం గచ్ఛ స్వాం యోనిం గచ్ఛ స్వాహేతి ఏవ మే వైతదాహవనీయా దగ్ని మాహృత్య పూర్వవ దగ్ని మాజిఘ్రే ద్యదగ్నిం నవిందే దప్సు జుహుయా దాపో వై సర్వా దేవతా స్సర్వాభ్యో దేవతాభ్యో జుహోమి స్వాహేతి హుత్వోద్ధృత్య త దుదకం ప్రాశ్నీయాత్, సాజ్యం హవి రనామయం మోక్షద మతిశిఖాం యజ్ఞోపవీతం పితరం పుత్రం కళత్రం కర్మ చాధ్యయనం మంత్రాంతరం విసృజ్యైవ పరివ్రజ త్యాత్మవి న్మోక్షమం త్రై స్త్రిధా తదీయై ర్విధై స్తద్బ్రహ్మ తదుపాసితవ్య మే వై త దితి, పితామహం పునః ప్రచ్ఛ నారదః కథ మయజ్ఞోపవీతీ బ్రాహ్మణ ఇతి [12]

తా:- "అయం తే యోనిః" అను మంత్రము మొదలు "రయిం" అను వరకుగల ఈ మంత్రముతో అగ్నిని ఆవాహనము చేయవలెను. "ఏషవా" అనుమంత్రము మొదలు "గచ్ఛ స్వాహా" అనుమంత్రమువరకు మంత్రముతో ఆహవనీయాగ్నినుండి అగ్నిని తీసికొని "అయంతేయోనిః" అను మంత్రముతో పూర్వమువలెనే అగ్ని యొక్క ఆవాహనము చేయవలెను. ఆ రీతిగా అగ్ని లభించనియప్పుడు, నీటిలో హోమము చేయవలెను. ఆ క్రమమెట్లనగా "ఆపోవై సర్వా" అనుమంత్రముమొదలు "జుహోమిస్వాహా" అను మంత్రముతో హోమముచేసి ఆ జలమును తీసికొని "సాజ్యం హవి రనామయం మోదమితి" అను మంత్రముతో ప్రాశనము చేయవలెను. శిఖను, యజ్ఞోపవీతమును,

తండ్రిని, కుమారుని, భార్యను, కర్మను, అధ్యయనమును, ఇతర మంత్రములను, విడిచిపెట్టి, (ఆత్మజ్ఞాన) ధాతు త్రయమునకు సంబంధించిన మోక్షమంత్రములతో సన్యాసమును స్వీకరించుచున్నాడు. శాస్త్రవిధానము ప్రకారము అతడు పరమాత్మను మాత్రమే ఉపాసన చేయవలెను. ఆ పిమ్మట నారదమహర్షి యజ్ఞోపవీతశూన్యుడు బ్రాహ్మణు డెట్లగునని బ్రహ్మదేవుని ప్రశ్నించెను.

మం.శ్లో॥ త మాహ పితామహః, హృదిస్థా దేవతాస్సర్వాః హృది ప్రాణాః ప్రతిష్ఠితాః, హృది ప్రాణశ్చ జ్యోతిశ్చ త్రివృత్సూత్రం విదుర్బుధాః, సశిఖం వపనం కృత్వా బహి స్సూత్రం త్యజే ద్బుధః, యదక్షరం పరం బ్రహ్మ తత్సూత్ర మితి ధారయేత్, సూచనా త్సూత్ర మిత్యాహు స్సూత్రం నామ పరంపదమ్, తత్సూత్రం విదితం యేన సవిప్రో వేదపారగః. యేన సర్వ మిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ, తత్సూత్రం ధారయే ద్యోగీ యోగ విత్తత్వదర్శనః, బహి స్సూత్రం త్యజే ద్విద్వా న్యోగ ముత్తమ మాస్థితః, బ్రహ్మభావ మిదం సూత్రం ధారయే ద్య స్స చేతనః, ధారణా త్తస్య సూత్రస్య నోచ్ఛిష్టో నాశుచి ర్భవేత్, సూత్ర మంతర్గతంయేషాం జ్ఞాన యజ్ఞోపవీతినామ్, తేవై సూత్రవిదో లోకే తేచ యజ్ఞోపవీతినః, జ్ఞానశిఖినో జ్ఞాననిష్ఠా జ్ఞానయజ్ఞోపవీతినః, జ్ఞానమేవ పరం తేషాం పవిత్రం జ్ఞాన ముచ్యతే, అగ్నే రివ శిఖా నాన్యా యస్య జ్ఞానమయీశిఖా, సశిఖీ త్యుచ్యతే విద్వా న్నేతరే కేశధారిణః, కర్మణ్యధికృతాయేతు వైదికే బ్రాహ్మణాదయః, తేభి ర్ధార్య మిదం సూత్రం క్రియాంగం తద్ధి వై స్మృతమ్, శిఖా జ్ఞానమయీ యస్య ఉపవీతంచ తన్మయమ్, బ్రాహ్మణ్యం సకలం తస్య ఇతి బ్రహ్మవిదో విదు రితి (13)

తా:- పితామహుడు ఆ నారదమహర్షితో నిట్లు చెప్పెను: సర్వదేవతలును హృదయములోనే ప్రాణ రూపములో ప్రతిష్ఠితులైయున్నారు. పండితులు హృదయగతప్రాణమును జ్యోతిరూపములో త్రివృత్సూత్రముగా తెలిసికొనుచున్నారు. బ్రహ్మజ్ఞాని శిఖనుగూడ క్షౌరములో తీసివేసి, బహిర్గతముగానున్న యజ్ఞోపవీతమునుగూడ త్యజించవలెను. అక్షర పరబ్రహ్మమే సూత్రముగనుక, ఆ యక్షర పరబ్రహ్మమను సూత్రముమాత్రమే ధరించవలెను. అన్ని పదార్థములలోను సూక్ష్మరూపములోనుండి సర్వమును సూచించుచున్నది గనుక ఆ సర్వాంతర్యామినే సూత్రముగా తెలిపిరి. అందువలన సూత్రమనగా పరమపదమే. అట్టి యథార్థపరంపద పరబ్రహ్మసూత్రమును ఎవడు తెలిసికొనుచున్నాడో అతడే సమస్త బ్రహ్మజ్ఞానసంపన్నుడు. సూత్రమునందు మణులు మాలగానున్నట్లు, పరమాత్మవలన సర్వ భూతములు మాలగా కూర్చబడియున్నవి. అట్టి పరమాత్మసూత్రమును ధరించుచున్న యోగియే యోగవిదుడు. తత్త్వజ్ఞుడు గనుక బ్రహ్మజ్ఞానసంపన్నుడు, ఉత్తమయోగమునాశ్రయించినవాడై బాహ్యసూత్రమును త్యజించవలెను.

ఎవడు పరమాత్మభావమను సూత్రమును ధరించుచున్నాడో అతడే చైతన్యవంతుడు. అట్టి సూత్రధారణవలన ఎంగిలి భోజనము భుజించిన దోషములేదు. అతడు అశుచికాడు. జ్ఞానమను సూత్రముగలవానికి, బ్రహ్మసూత్రమంతర్గతముగా నుండును. అట్టి జ్ఞానులే సూత్రవిదులు, అట్టివారే యథార్థ యజ్ఞోపవీతము ధరించినవారు. జ్ఞానయజ్ఞోపవీతులకు, జ్ఞానమే శిఖ, జ్ఞానమే అనుష్ఠానము. జ్ఞానమే పరమాత్మ. జ్ఞానమే పవిత్రముగానున్నది. అగ్నికి వెలిగా (జ్వాల) శిఖ యున్నదో, జ్ఞానికిగూడ జ్ఞానమే శిఖగానున్నది. బాహ్యశిఖ, శిఖ అనిపించుకొనదు. అట్టి జ్ఞానికే శిఖ అని అనెదరు. అతడే విద్యావేత్త. తక్కినవారు జందెము ధరించినవారుమాత్రమే, శిఖకలవారుకారు.—వైదిక కర్మానుష్ఠానమునకు బ్రాహ్మణాది పాఠకులకు మాత్రమే బాహ్యసూత్రము చెప్పబడినది. అట్టి సూత్రధారణము వైదిక క్రియాకలాపము. ఎవనికి జ్ఞానమే శిఖగానున్నదో, జ్ఞానమే జందెముగానున్నదో, అట్టివానికే సకల బ్రాహ్మణ ధర్మములుగలవని బ్రహ్మవిదులు తెలుపుచున్నారు.

మం. తదేత ద్విజ్ఞాయ బ్రాహ్మణః పరివ్రాజ్య పరివ్రాడేకశాటీ ముండో௨పరిగ్రహ శ్శరీర క్లేశా సహిష్ణుశ్చే దథవా యథా విధి శ్చేజ్జాతరూపధరో భూత్వా స్వపుత్ర మిత్ర కళత్రాప్త బంధ్వాదీన్ స్వాధ్యాయం సర్వకర్మాణిచ సన్న్యస్యాయం బ్రహ్మాండంచ సర్వం కౌపీనం దండ మాచ్ఛాదనంచ త్యక్త్వా ద్వంద్వసహిష్ణు ర్న శీతం నచోష్ణం నసుఖం నదుఃఖం ననిద్రాం నమానావమానేచ షడూర్మివర్జితో నిందాహంకార మత్సర గర్వ దంభేర్ష్యా సూ యేచ్ఛా ద్వేష సుఖ దుఃఖ కామ క్రోధ లోభ మోహాదీ న్విసృజ్య స్వవపుశ్శవా కారమివ స్మృత్వా స్వవ్యతిరిక్తం సర్వ మంతర్బహి రమన్యమానః కస్యాపి వందన మకృత్వా న నమస్కారో న స్వాహాకారో న స్వధాకారో న నిందాస్తుతి ర్యాదృచ్ఛికో భవే ద్యదృచ్ఛాలాభ సంతుష్ట స్సువర్ణాదీ న్న పరిగ్రహే న్నావాహనం నవిసర్జనం నమంత్రం నామంత్రం నధ్యానం నోపాసనం నలక్ష్యం నాలక్ష్యం నపృథ క్నాపృథ క్త్వన్య త్ర సర్వత్రానికేత స్థిరమతి శ్శూన్యాగార వృక్షమూల దేవగృహ తృణకూట కులాలశాలాగ్ని హోత్రశా లాగ్ని దిగంతర నదీతట పులిన భూగృహకందర నిర్ఝరస్థండిలేషు వనేవా శ్వేతకేతు ఋభు నిదాఘ ఋషభ దుర్వాస సంవర్తక (సనత్సుజాత జైదేహ జడ భరత శుక వామదేవ) దత్తాత్రేయ రైవతక (గోరక్షనాథ) వదవ్యక్త లింగోవ్యక్తాచారో బాలోన్మత్త పిశాచవ దనున్మత్తో న్మత్తవ దాచరన్ త్రిదండం శిక్యం పాత్రం కమండలుం కటిసూత్రం కౌపీనం దండం వస్త్రం సర్వ మప్సు విసృజ్యాథ జాతరూపధర శ్చరే దాత్మాన మన్విచ్ఛే ద్యథా జాతరూపధరో నిర్ద్వంద్వో నిష్పరిగ్రహ స్తత్త్వ బ్రహ్మమార్గే సమ్యక్

క్షుంపన్నః శుద్ధమానసః ప్రాణ సంధారణార్థం యథోక్తకాలే కరపాత్రేణాన్యేన వా యాచితాహార మాహరన్ లాభాలాభయో స్సమో భూత్వా నిర్మమ శ్శుక్ల ధ్యాన పరాయణోఽధ్యాత్మనిష్ఠ శ్శుభాశుభకర్మ నిర్మూలనపర స్సన్యస్య పూర్ణానందైక బోధ స్తద్బ్రహ్మాహమస్మీతి, బ్రహ్మ ప్రణవ మనుస్మరన్ భ్రమరకీట న్యాయేన శరీర త్రయముత్సృజ్య సన్యాసేనైవ దేహత్యాగం కరోతి స కృతకృత్యో భవతీత్యుపనిషత్ [14]

తా:- సర్వజ్ఞుడగు విద్వాని సన్యసించి, ద్వంద్వములతో వచ్చు దేహక్లేశమును సహించగలిగినచో, ఏక వస్త్రమును ధరించవచ్చును. అట్టి సన్యాసి శిరోముండనముగలవాడై అపరిగ్రహవ్రతమునాచరించువాడై యుండవలెను. తీవ్రవైరాగ్యము కలిగియున్నచో సర్వ ద్వంద్వములను సహించుకొనవలెను. జాతరూపధరుడై (అప్పుడే పుట్టిన బిడ్డ వలె) ఉండవలెను. సమస్త బ్రహ్మాండము మిథ్యగా భావించి పుత్రులు భార్య మిత్రులు ఆప్తులు బంధువులు మున్నగు వారి సంబంధమును త్యజించవలెను. అధ్యయనమును సర్వకర్మలను కౌపీనదండములను వస్త్రమును వదలిపెట్టవలెను. ఆకలి దప్పులు మున్నగు షడూర్ములను వర్జించవలెను.— నింద అహంకారము మాత్సర్యము గర్వము దంభము ఈర్ష్య అసూయ రాగద్వేషములు సుఖదుఃఖములు కామక్రోధములు లోభమోహములు మున్నగు దుర్గుణములను విడిచిపెట్టవలెను. తన దేహమును శవముగా భావించవలెను. పరబ్రహ్మ స్వరూపమగు స్వస్వరూపమును అంతరంగములో బహిరంగములో పూర్ణముగా భావించవలెను. ఎవరికి నమస్కారము చేయగూడదు. నమస్కారపారాయణుడు కాగూడదు. అగ్నికార్యములను త్యజించవలెను. ఆశీర్వాదములను చేయగూడదు. నిన్దాస్తుతులను విసర్జించవలెను. స్వేచ్ఛగా సంచరించవలెను. యాదృచ్ఛికముగా ప్రాప్తించిన వానితో తృప్తిచెంది స్వర్ణము మున్నగువానిని పరిగ్రహించకయుండవలెను. అట్టి యోగీశ్వరునకు ఆవాహన విసర్జనములు, మంత్రామంత్రములు, ధ్యానోపాసనలు, లక్ష్యాలక్ష్యములు, భేదాభేద భావములు, స్వదేశ, విదేశములులేవు. అన్ని ప్రదేశములయందును స్థిరమతియై స్థిరనివాసములేనివాడై సంచరించుచుండును.— జీర్ణగృహములయందును, దేవాలయములలోను, పర్ణశాలలలోను, కుమ్మరి గృహములయందును, యాగశాలలలోను, హోమగుండముల దగ్గరను, దిగన్తరములయందును, నదీతీరములలోను, ఇసుకతిన్నెలయందును, భూగృహములయందును, కొండగుహలలోను, నదులున్నచోటులయందును, భూప్రదేశములలోను, అడవులయందును విహరించుచుండవలెను.— శ్వేతకేతు, ఋభు నిదాఘ, ఋషభ, దుర్వాస, సంవర్తక, దత్తాత్రేయ, రైవతక, మహర్షులవలెనే గూఢవేషముగలవాడై, ప్రచ్ఛిప్త ఆచారముగలవాడై తిరుగుచుండును. బాలుడు, పిచ్చివాడు, పిశాచము రీతిగా, సర్వజ్ఞుడై యుండియు ఉన్మత్తునివలె సంచరించుచుండును. "త్రిదండం శిక్యం పాత్రం కమండలుం కటిసూత్రం కౌపీనంచ తత్సర్వం భూ స్వాహా" అను మంత్రములతో జలమునందు మంత్రములతో, మొలనూలును, కౌపీనమును, దండమును, వస్త్రమును, కమండలువును, సర్వమును వదలి జాతరూపధరుడై సంచరించవలెను. పరబ్రహ్మమునే వెదుకవలెను. పసిపిల్లవానివలెనుండవలెను. ద్వంద్వాతీతుడై పరిగ్రహరహితుడై యుండవలెను. యథార్థపరబ్రహ్మ మార్గములో చక్కగా విహారము చేయుచు, పరిశుద్ధచిత్తుడై, ప్రాణధారణకు మాత్రమే నియమకాలములలో, దోసిలియందుగాని,

ఏదో యొక పాత్రయందుగాని భిక్షాన్నమును తెచ్చుకొని భుజించుచుండవలెను. లాభాలాభములలో సమానబుద్ధిగలిగి, అహంకార, మమకారరహితుడై, పరిశుద్ధమగు ధ్యాననిష్ఠ ఆత్మనిష్ఠగలిగియుండి, పుణ్యపాపకర్మలకు దూరముగానున్న వాడై, సర్వమును త్యజించి, పరిపూర్ణ బ్రహ్మానంద బోధస్వరూపుడై, "అహం బ్రహ్మాస్మి" అని బ్రహ్మప్రణవమును సంస్మరించుచు భ్రమరకీట న్యాయానుసారము మూడు శరీరములను త్యజించి, సన్యాసదీక్షలో, ఈ శరీరమును త్యజించుచున్నాడు. అట్టి పరివ్రాజకుడే కృతకృత్యుడు . ఈ రీతిగా ఉపనిషత్తు.

# చతుర్థోపదేశః

మం.శ్లో॥త్యక్త్వా లోకాంశ్చ వేదాంశ్చ విషయానింద్రియాణిచ;ఆత్మన్యేవ స్థితో యస్తు సయాతి పరమాం గతిమ్. నామగోత్రాదివరణం దేశకాలం శ్రుతం కులమ్, వయోవృత్తం వ్రతం శీలం ఖ్యాపయే నైవ సద్యతిః, అసంభాషే త్స్త్రియాకాంచి త్పూర్వదృష్టాంచ న స్మరేత్, కథాంచ వర్జయే త్తాసాం నపశ్యే ల్లిఖితా మపి, ఏతచ్చతుష్టయం మోహాత్ స్త్రీణా మాచ రతో యతేః. చిత్తం విక్రియతేఽవశ్యం తద్వికారాత్ ప్రణశ్యతి, తృష్ణా క్రోధోఽనృతం మాయా లోభమోహౌ ప్రియా ప్రియే, శిల్పం వ్యాఖ్యానయోగశ్చ కామో రాగపరిగ్రహః. అహంకారో మమత్వంచ చికిత్సా ధర్మసాహసమ్, ప్రాయశ్చిత్తం ప్రవాసశ్చ మంత్రౌషధ గతాశిషః, ప్రతిషిద్ధాని చైతాని సేవమానో వ్రజేదధః, ఆగచ్ఛ గచ్ఛ తిష్ఠేతి స్వాగతం సుహృదోఽపివా, సన్మాననంచ నబ్రూయా న్ముని ర్మోక్షపరాయణః, ప్రతిగ్రహం నగృహ్ణీయా న్నైవచాన్యం ప్రదాపయేత్ [1]

తా:- ఏయోగి లోకములను వేదములను, విషయములను, ఇంద్రియములను త్యజించి పరబ్రహ్మమునందే రమించుచుండునో, అట్టి యోగియే మోక్షమును (పరమగతిని) పొందుచున్నాడు. నామగోత్రాదులను ఋత్విక్ వరణమును, దేశకాలములను, శాస్త్రమును, వంశమును, వయోవృత్తమును, వ్రతమును, శీలమును, యతిపుంగవుడు బయటకు ప్రకటనచేసికొనగూడదు. కామప్రవృత్తిగల యే స్త్రీతోగూడ సంభాషించగూడదు. ఇంతకుముందుచూచియున్న స్త్రీని స్మరించగూడదు. స్త్రీలయొక్క కథలను శ్రవణముచేయరాదు. సుందరవనితల చిత్రములనుగూడ చూడగూడదు. మోహముతో స్త్రీలను దర్శించుట స్త్రీలతో సంభాషించుట, స్త్రీల కథలను వినుట, స్త్రీలను స్మరించుట ఈ నాలుగు దోషములకు యతీశ్వరుడు దూరముగానుండవలెను; లేనిచో మనోవికారముకలుగును. ఆ వికారమువలన అతని జీవితము నాశనమగును. ఇంకను అంతేగాక 1) ఆశ, 2) క్రోధము, 3) అసత్యభాషణము, 4) మాయ, 5) లోభము, 6)మోహము, 7) ప్రియము, 8) అప్రియము, 9) చిత్రలేఖనము, 10) వ్యాఖ్యానము, 11) కామము, 12) రాగము, 13) పరిగ్రహము, 14) అహంకారము, 15) మమకారము,16) వైద్యము, 17) ఆవేశ ధర్మాచరణము, 18) ప్రాయశ్చిత్తము

19) విదేశసంచారము, 20) మంత్రములు, 21) ఔషధములు 22) పరుల నాశీర్వదించుట, ఇవన్నియు యతీశ్వరునకు నిషిద్ధములు. వీటిని ఆశ్రయించినచో సన్యాసి పతితుడగును. మిత్రునికిగూడ రమ్మని ,పొమ్మని, ఉండుమని స్వాగతము చెప్పగూడదు. వారి సన్మానములను గురించిగూడ సంభాషించగూడదు. మోక్షాపేక్షగల ముని ఏ పదార్థములనుగూడ పరిగ్రహించగూడదు. ఇతరులెవ్వరికి ఏ వస్తువులను ఇప్పించగూడదు. ఇవన్నియు యతీశ్వరునకు ప్రతిబంధకములని భావించవలెను. ఇతర సంకల్పము లెవ్వియుచేయక సర్వదా పరబ్రహ్మ తత్పరుడై యుండవలెను.

మం.శ్లో॥ ప్రేరయేద్వా తథా భిక్షుః స్వప్నే పి న కదాచన, జాయా భ్రాతృసుతాదీనాం బంధూనాంచ శుభాశుభమ్, శ్రుత్వా దృష్ట్వా న కంపేత శోకహర్షౌ త్యజేద్యతిః, అహింసా సత్య మస్తేయం బ్రహ్మచర్యాపరిగ్రహః, అనౌద్ధత్య మదీనత్వం ప్రసాద స్థైర్య మార్జవం, అస్నేహో గురు శుశ్రూషా శ్రద్ధా క్షాంతి ర్దమశ్శమః, ఉపేక్షా స్థై ర్యమాధుర్యే తితిక్షా కరుణా తథా, హ్రీ స్తథా జ్ఞానవిజ్ఞానే యోగో లఘ్వశనం ధృతిః, ఏష స్వధర్మో విఖ్యాతో యతీనాం నియతాత్మనామ్, నిర్ద్వంద్వో నిత్యసత్వస్థ స్సర్వత్ర సమదర్శనః [2]

భా:- భిక్షువు స్వప్నములో గూడ పరిగ్రహమునుగురించి చింతించగూడదు. భార్యా భ్రాతృపుత్రాదుల యొక్క శుభాశుభములను చూచినప్పుడు, వినినప్పుడు, యతియగువాడు దుఃఖమునుగాని, సంతసమునుగాని పొంద గూడదు. 1) అహింస, 2) సత్యము, 3) అస్తేయము (దొంగిలింపకుండుట), 4) బ్రహ్మచర్యము. 5) అపరిగ్రహము, 6) గర్వరాహిత్యము, 7) అదీనత్వము, 8) ఇంద్రియశుద్ధి, 9) స్థైర్యము, 10) ఆర్జవము, 11) స్నేహములేకుండుట, 12) గురుశుశ్రూష, 13) శ్రద్ధ, 14) సహనము. 15 దమము (బాహ్యేంద్రియ నిగ్రహము), 16) శమము (అంతరింద్రియ నిగ్రహము), 17) ఉదాసీనభావము, 18) ధైర్యము, 19) మధురభావము, 20) తితీక్ష, 21) కరుణ, 22) లజ్జ, 23) శాస్త్రజ్ఞానము, 24) విజ్ఞానము, 25) యోగము, 26) మితభోజనము, 27) ధృతి - ఈ 27 ధర్మములు నియమశీలురగు భిక్షువులు అవశ్యముగా అనుష్ఠింపదగినవి. మరియు సన్యాసి ద్వంద్వాతీతుడుగను, సర్వదా సత్వ గుణాశ్రితుడుగను, సర్వభూతములయందు సమాన భావముగలవాడుగను నుండవలెను.

మం.శ్లో॥ తురీయః పరమో హంస స్సాక్షా న్నారాయణో యతిః, ఏకరాత్రం వసేద్గ్రామే నగరే పంచరాత్రకమ్, సర్వా భ్యోఽన్యత్ర వర్షాసు సమాసాం శ్చతురో వసేత్, ద్విరాత్రం న వసేద్గ్రామే భిక్షుర్యది వసే త్తదా, రాగాదయః ప్రసజ్యేరన్ తేనాసౌ నారకీ భవేత్, గ్రామాంతే నిర్జనే దేశే నియతాత్మాఽనికేతనః, పర్యటేత్కీటవ ద్భూమౌ వర్షాస్వేకత్ర సంవసేత్, ఏకవాసా అవాసావా ఏకదృష్టి రలోలుపః, అదూషయన్ సతాం మార్గం

ధ్యానయుక్తో మహీం చరేత్, శుచౌ దేశే సదా భిక్షుః స్వధర్మమనుపాలయన్, పర్యటేత సదా యోగీ వీక్షయన్వసుధాతలమ్, నరాత్రౌ నచ మధ్యాహ్నే సంధ్యయోర్నైవ పర్యటన్, న శూన్యే న చ దుర్గేవా ప్రాణిబాధాకరే నచ, ఏకరాత్రం వసే ద్గ్రామే పట్టణేతు దినత్రయం, పురే దినద్వయం భిక్షు ర్నగరే పంచరాత్రకమ్, వర్షాస్వేకత్ర తిష్ఠేత స్థానే పూర్ణజలావృతే [3]

తా:- తురీయుడగు పరమహంస యతీశ్వరుడు, సాక్షాత్తు శ్రీమన్నారాయణస్వరూపుడు. అట్టి యతీశ్వరుడు గ్రామమునందు ఒక్క రోజు, నగరమునందు 5 రోజులు నివాసము చేయవలెను. ఇట్టి నియమము వర్షాకాలము తప్ప యితరకాలములలో చెప్పబడినది. వర్షాకాలములో ఒకేచోట 4 నెలలు నివసించవలెను.— గ్రామములో యతి ఒక్క రోజుకన్న ఎక్కువగా నివసించినచో అక్కడ రాగద్వేషములు సంభవించును. వాటివలన నరకమును పొందును. అందువలన గ్రామాంతమునందు, జనములేని స్థలములలో నియతాత్ముడై, స్థిరనివాసరహితుడై కీటకమువలె సంచరించ వలెను.— వర్షాకాలములో మాత్రము ఒకే ప్రదేశములో నివసింపవచ్చును. ఏకవస్త్రధరుడుగను లేదా దిగంబరుడుగను, అభేద దృష్టిగలవాడుగను, నిరపేక్షుడుగను నుండవలెను. సంతపురుషుల మార్గమును ద్వేషింపక సర్వదా పరమాత్మను ధ్యానించువాడై భూమిపై సంచరించవలెను. నిరంతరము భిక్షువు స్వధర్మమును శీలించుచున్నవాడై పరిశుద్ధప్రదేశము నందే సంచరించవలెను. ఈ పృథ్వియంతయు పరమాత్మగా దర్శించుచు పర్యటనము చేయవలెను. రాత్రియందు, మధ్యాహ్నమునందు, సాయంప్రాతఃసంధ్యలయందు తిరుగగూడదు. శూన్యమైనట్టియు, దుర్గమమైనట్టియు, బాధాకరమైనట్టియు ప్రదేశములలో తిరుగరాదు.—ఒక్కరోజు గ్రామమునందును, 2 రోజులు పురమునందును, 3 రోజులు పట్టణమునందును, 5 రోజులు గొప్పనగరమునందును, నివాసముచేయవచ్చును. చాతుర్మాస్య సమయమునందుమాత్రము పవిత్రజలముగల ప్రదేశమునందు ఒకేచోట నివాసము చేయవలెను.

మం.శ్లో॥ ఆత్మవత్సర్వభూతాని పశ్య న్భిక్షు శ్చరే న్మహీమ్, అంధవ త్కుబ్జవ చ్చైవ బధిరోన్మత్త మూకవత్, స్నానం త్రిషవణం ప్రోక్తం బహూదకవనస్థయోః, హంసేతు సకృదేవస్యా త్పరహంసేన విద్యతే, మౌనం యోగాసనం యోగః తితిక్షై కాంతశీలతా, నిస్పృహత్వం సమత్వం చ సప్తై తాన్యేక దండినామ్, పరహంసాశ్రమస్థో హి స్నానాదే రవిధానతః, అ శేష చిత్తవృత్తీనాం త్యాగం కేవల మాచరేత్, త్వఙ్మాంస రుధిర స్నాయు మజ్జామేదోఽస్థి సంహతౌ, విణ్మూత్రపూయే రమతాం క్రిమీనాం కియదంతరమ్‚ క్వ శరీర మశేషాణాం శ్లేష్మాదీనాం మహాశయః, క్వ చాంగ సౌరభీ శోభా కమనీయా దయో గుణాః [4]

తా:- భిక్షువు సమస్తప్రాణులను తనవలె చూచుకొనుచు భూమిపై సంచరించవలెను. అంధునివలె వికలాంగునివలె, చెవిటివానివలె, పిచ్చివానివలె, మూగవానివలె సంచరించవలెను.— బహూదక కుటీచక భిక్షువులకు మూడు వేళలయందు స్నానము చెప్పబడియున్నది హంసునికి ఒకపూట స్నానము విధింపబడియున్నది. పరమహంసునికి స్నానము చేయవలెనను నియమవిధిలేదు.— ఏకదండ సన్న్యాసులకు 1) మౌనము, 2) యోగాసనము, 3) ధ్యానాదులు, 4) సకల క్లేశసహనము, 5) ఏకాంతముగా నివసించుట, 6) నిస్పృహత్వము, 7) సమత్వబుద్ధి, ఈ 7 నియమములు పరమధర్మములని గ్రహించవలెను.— పరమహంసయగు సన్న్యాసి సర్వదా పరమాత్మ రూపుడైయున్నందువలన నిరంతరము పవిత్రుడు. అందువలన వానికి స్నాన భోజన నియమము లవ్వియులేవు. అయినను చిత్తవృత్తిని నిశ్శేషముగా నశింపవలెనను పరమధర్మమును కలిగియుండవలెను.— చర్మము, మాంసము, రక్తము, నరములు, మజ్జ, క్రొవ్వు, ఎముకలు మొదలైనవాని సముదాయమును, మలమూత్రములచే మలినమును అగు దేహమందు రమించువానికిని, క్రిములకును భేదమేమియున్నది? శ్లేష్మాదు లన్నింటియొక్క సముదాయమైన దేహమెచట? శరీర సౌందర్యము మొదలైన మనోహర గుణము లెచట?

మం.శ్లో॥మాంసాసృక్పూయ విణ్మూత్ర స్నాయు మజ్జాస్థి సంహతౌ, దేహే చేత్ప్రీతిమాన్మూఢో భవితా నరకేఽపి సః, స్త్రీణా మవాచ్యదేశస్య క్లిన్న నాడీవ్రణస్య చ, అభేదేఽపి మనోభేదా జ్జనః ప్రాయేణ ఉచ్యతే, చర్మఖండం ద్విధాభిన్న మపానోద్గారదూషితమ్, యే రమంతి నమస్తేభ్య స్సాహసం కి మతః పరమ్, న తస్య విద్యతే కార్యం న లింగంవా విపశ్చితః నిర్మమో నిర్భయ శ్శాంతో నిర్ద్వంద్వోఽవర్ణభోజనః, మునిః కౌపీనవాసాః స్యాన్నగ్నో వా ధ్యానతత్పరః, ఏవం ధ్యానపరో యోగీ బ్రహ్మ భూయాయ కల్పతే, లింగే సత్యపి ఖల్వస్మిన్ జ్ఞాన మేవహి కారణమ్, నిర్మోక్షా యేహ భూతానాం లింగ గ్రామో నిరర్థకః [౫]

తా:- మాంసము, రక్తము, మలమూత్రములు, నరములు, మజ్జ, ఎముకలు మున్నగువాని సమూహమగు దేహమునందు ఆసక్తిగల మూర్ఖుడు నరకమునందును ఆశకలవాడే అగుచున్నాడు.— స్త్రీలయొక్క జననేంద్రియ ప్రదేశమునకును, తడిసిన నాడులతో నిండిన వ్రణమునకును ఏ భేదములేకున్నను, మోహావేశముతో మానవులు మనోభేదమువలన సర్వదా వంచింపబడుచున్నారు.— రెండుగా చీలియున్నదియు, అపానవాయువుతో దూషితమైయున్నదియు, నగు చర్మఖండమునందు రమించుచున్నవానికి వందనముచేయుచున్నాను. ఇంతకుమించిన సాహస కృత్యము ఇంకెక్కడనున్నది? ఆత్మజ్ఞానికి చేయవలసిన కార్యమేమియులేదు. బ్రహ్మజ్ఞానికి సన్న్యాస వేషముగూడ అక్కరలేదు. అహంకార మమకారవర్జితుడై, భయరహితుడై, శాంతుడై, ద్వంద్వాతీతుడై వర్ణనియమములను గూడ విడిచిపెట్టి, తన కిష్టమువచ్చినచోట తిరుగుచు భుజించుచు సంచరించుచుండును.— మునియగువాడు. కౌపీనమును

ధరించినవాడై కాని, దిగంబరుడుగా గాని, గడుపుచు ధ్యానపరుడై ప్రవర్తింపవలెను. ధ్యానపరుడగు యోగి బ్రహ్మత్వముకు పొందుటకు అర్హుడగుచున్నాడు.— మునియొక్క బాహ్యవర్తనములు సన్యాసమునకు కారణములుకావు. ఆత్మజ్ఞానమే సన్యాసమునకు కారణము. మోక్షమును పొందుటకు కేవల సన్యాస చిహ్నములు వ్యర్థములు.

మం. శ్లో॥ యన్న సంతం నచాసంతం నాశ్రుతం నబహు శ్రుతమ్. నాసువృత్తం నదుర్వృత్తం వేద కశ్చిత్స బ్రాహ్మణః, తస్మాదలింగో ధర్మజ్ఞో బ్రహ్మ వృత్త మను వ్రతమ్, గూఢధర్మా శ్రితో విద్వా నజ్ఞాత చరితం చరేత్, సందిగ్ధ స్సర్వభూతానాం వర్ణాశ్రమ వివర్జితః, అంధవ జ్జడవచ్చాపి మూకవచ్చ మహీం చరేత్, తంధృష్ట్వా శాంతమనసం స్పృహయన్తి దివౌకసః, లింగాభా వాత్తు కైవల్య మితి బ్రహ్మను శాసన మితి [6]

తా:- ఎవడు ఇది సత్తని, ఇది అసత్తని, ఇది శాస్త్రమని, ఇది అశాస్త్రమని, ఇది మంచిదని ఇది చెడ్డదని, భేదములు వదలిపెట్టునో, ద్వంద్వాతీతుడగునో, అతడే యథార్థమగు ఆత్మజ్ఞాని.— అందువలన బాహ్య చిహ్నము లన్నియు విడిచిపెట్టినవాడై, ధర్మజ్ఞుడై బ్రహ్మవృత్తియందే సర్వదా వర్తించుచున్నవాడై, నిగూఢముగా నిజధర్మముల నాశ్రయించిన బ్రహ్మజ్ఞాని, తన ప్రవర్తనను రహస్యముగా నుంచుకొని ఇతరులకు తెలియనీయక సంచరించును.- సర్వులకు తన తత్త్వమును తెలియనీయక సంశయముకలుగు విధముగా పిచ్చివానివలెను. అంధునివలెను, జడునివలెను, మూగవానివలెను, వర్ణాశ్రమ ధర్మములను త్యజించి సంచరించవలెను. శాంతమనస్కుడైన ఆ మునిని చూచి దేవతలు వాంఛించుదురు. ప్రకృతి రాహిత్యమువలన అతనికి మోక్షము కలుగునని బ్రహ్మనుశాసనము (ఉపనిషదాదులు) వచించుచున్నది.

మం. శ్లో॥ అథ నారదః పితామహం సన్న్యాసవిధిం నో బ్రూహీతి పప్రచ్ఛ పితామహ స్తథేత్యంగీకృత్య ఆతురేవా క్రమే వాపి తురీయా శ్రమస్వీకారార్థం కృచ్ఛ్రప్రాయశ్చిత్తపూర్వక మష్టశ్రాద్ధం కుర్యాత్ దేవర్షి దివ్య మనుష్య భూత పితృ మాత్రాత్మే త్యష్ట శ్రాద్ధాని కుర్యాత్ ప్రథమం సత్యవసుసంజ్ఞికాన్ విశ్వాన్ దేవాన్ దేవశ్రాద్ధే బ్రహ్మ విష్ణు మహేశ్వరాన్ ఋషిశ్రాద్ధే దేవర్షి క్షత్రర్షి మనుష్యర్షీన్ దివ్యశ్రాద్ధే వసురుద్రాదిత్యరూపాన్ మనుష్యశ్రాద్ధే సనక సనందన సనత్కుమార సనత్సుజాతాన్ భూతశ్రాద్ధే పృథివ్యాది పంచమహాభూతాని చక్షురాది కరణాని చతుర్విధ భూతగ్రామాన్ పితృశ్రాద్ధే పితృ పితామహ ప్రపితామహాన్ మాతృశ్రాద్ధే మాతృ పితామహీ ప్రపితామహీః ఆత్మశ్రాద్ధే ఆత్మ పితృ పితామహాన్ జీవత్పితృక శ్చేత్పితరం త్యక్త్వా ఆత్మపితామహ ప్రపితా మహా నితి సర్వత్ర యుగ్మ క్లప్త్యా బ్రాహ్మణానర్చయేత్ [7]

తా:- ఆ పిమ్మట నారదమహర్షి సన్యాసవిధిని బోధించుమని బ్రహ్మదేవుని కోరెను. పితామహుడు అంగీకరించి యీ రీతిగా చెప్పుచున్నాడు: ఆతురసన్యాసమునకుగాని, క్రమసన్యాసమునకుగాని, తురీయాశ్రమమును స్వీకరించుటకు కృచ్ఛ్రవ్రత ప్రాయశ్చిత్తముల 8 రకముల శ్రాద్ధములను చేయవలెను. 1) దేవ, 2. ఋషి, 3. దివ్య, 4) మనుష్య, 5) భూత, 6) పితృ, 7) మాతృ, 8) ఆత్మ శ్రాద్ధములను శ్రద్ధతో చేయవలెను. ముందు 1) దేవ శ్రాద్ధమునందు సత్యవసువులను పేరుగల విశ్వేదేవతలను బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను 2) ఋషిశ్రాద్ధమునందు దేవ ఋషులను మనుష్యఋషులను, 3) దివ్యశ్రాద్ధమునందు వసురుద్రాదులను, 4) మనుష్యశ్రాద్ధమునందు సనక సనందన సనత్సుజాతులను, 5) భూత శ్రాద్ధమునందు పంచమహాభూతములను, 6) పితృశ్రాద్ధమునందు మూడు తరములవరకు తండ్రిని వారి తండ్రిని వారి తండ్రిని, 7) మాతృశ్రాద్ధమునందు తల్లిని తండ్రి తల్లిని, తాత తల్లిని, 8) ఆత్మ శ్రాద్ధమునందు తనను తండ్రిని తాతను వీరందరిని స్మరించి క్రమరీతిలో శ్రాద్ధము పెట్టవలెను. తన తండ్రి జీవించి యున్నచో తండ్రిని విడిచి, తనను తాతను, వారి తాతను స్మరించి శ్రాద్ధము పెట్టవలెను. అన్ని శ్రాద్ధములలోను ఇద్దరిద్దరి పంతున బ్రాహ్మణులను పిలిపించి పూజించవలెను.

మం.శ్లో॥ఏకాధ్వర పక్షే అష్టాధ్వరపక్షే వా స్వశాఖానుగతమంత్రైరష్టశ్రాద్ధా న్యష్టదినేషువా ఏక దినేవా పితృయాగోక్తవిధానేన బ్రాహ్మణా నభ్యర్చ్య ముక్త్యంతం యథావిధి నిర్వర్త్య పిండప్రదానాని నిర్వర్త్య సదక్షిణాతాంబూలైస్తోషయిత్వా బ్రాహ్మణా న్ప్రేష యిత్వా శేషకర్మసిధ్యర్థం సప్తకేశా న్విసృజ్య శేషకర్మసిధ్యర్థం కేశాం త్సప్తాష్టవా ద్విజస్సంక్షిప్య వాపయేత్, పూర్వం కేశ శ్మశ్రు నఖాని చేతి సప్తకేశాన్ సంరక్ష్య [8]

తా:- ఒక్కరోజు పూర్తిచేయు యజ్ఞమును ఏకాధ్వరమనియు, 8 రోజులలో పూర్తిచేయు యజ్ఞమును అష్టాధ్వరమనియు చెప్పెదరు. ఏకాధ్వర కార్యములోగాని, అష్టాధ్వరకార్యములోగాని తనయొక్క శాఖా వేదమంత్రములతో, అష్టశ్రాద్ధములను చేయవలెను. ఈ అష్టశ్రాద్ధములను వేరువేరుగా 8 రోజులలో చేయవచ్చును. ఒకే రోజులోగూడ అన్ని శ్రాద్ధములను చేయవచ్చును. పితృయజ్ఞ పద్ధతివలెనే బ్రాహ్మణులను పూజించి, వారి భోజనము పూర్తియగువరకు శాస్త్రప్రకారము కర్మను నిర్వహించి, పిండప్రదానములను సలిపి, ఆ బ్రాహ్మణులకు దక్షిణతాంబూలముల నొసంగి వారలను సంతోషముగా పంపించి, ఆ పిమ్మట శేషకర్మలను చేయుటకు శిరస్సునుండి 7 వెంట్రుకలను వదలవలెను.... శేషకర్మసిద్ధి నిమిత్తము 7, 8 కేశములను వదలి, వెంట్రుకలను గడ్డము మీసములను క్షౌరము చేయించుకొనవలెను. ఇట్టి మంత్రప్రకారము 7 కేశములను సంరక్షించి—

మం.శ్లో॥కక్షోపస్థవర్జం క్షౌర పూర్వకం స్నాత్వా సాయం సంధ్యావందనం నిర్వర్త్య సహస్ర గాయత్రీం జప్త్వా బ్రహ్మయజ్ఞం నిర్వర్త్య స్వాధీనాగ్ని ముపస్థాప్య స్వశాఖోపసంహరణం

కృత్వా తదుక్తప్రకారే ణాజ్యాహుతి మాజ్యభాగాంతం హుత్వాఽఽహుతివిధిం సమాప్య ఆత్మాదిభి స్త్రివారం సక్తుప్రాశనం కృత్వాఽఽచమనపూర్వక మగ్నిం సంరక్ష్య స్వయ మగ్నే రుత్తరతః కృష్ణాజినోపరి స్థిత్వా పురాణశ్రవణపూర్వకం జాగరణం కృత్వా చతుర్థ యామాంతే స్నాత్వా తదగ్నౌ చరుం శ్రపయిత్వా పురుషసూక్తే నాన్నం షోడశా హుతీర్హుత్వా విరజాహోమం కృత్వా అథాచమ్య సదక్షిణం వస్త్రం సువర్ణపాత్రం ధేనుం దత్వా సమాప్య బ్రహ్మోద్వాసనం కృత్వా [9]

తా:- చంకలోనున్న మర్మ ప్రదేశములోనున్న కేశములను విడిచి, శిరస్సును మాత్రము క్షౌరము చేయించుకొని, సాయంకాల సంధ్యావందనముచేసి, సహస్రగాయత్రిని జపించి, బ్రహ్మయజ్ఞమును నాచరించి, తన దగ్గరనున్న అగ్నిని సమీపములో స్థాపించి, తనయొక్క వేదశాఖను విడిచిపెట్టి, ఆవేదోక్త విధానముగా ఆజ్యభాగమువరకునున్న మంత్రములతో ఆజ్యమును హోమముచేసి, ఆ యాహుతి పద్ధతిని పూర్తిచేసి, తాను తనతోనున్న వారితో 8 పర్యాయములు సక్తు ప్రాశనమునుచేసి, ఆచమనవిధితో అగ్నిని రక్షించి, అగ్నికి ఉత్తరదిశగా తాను జింకచర్మముపై కూర్చుని, పురాణశ్రవణముచేయుచు (రాత్రి) జాగరణముండవలెను.— నాలుగవ జాముయొక్క చివరలో స్నానముచేసి, ఆ యగ్నిలో అన్నమును (చరువును) వండి, పురుషసూక్త మంత్రములతో అన్నమును 16 ఆహుతుల విధానములో హోమముచేసి ఆ పిమ్మట ఆచమనమాచరించి, సదక్షిణముగా వస్త్రమును, స్వర్ణపాత్రను, ఆవును దానముచేసి, ఆ కార్యమునంతయు పూర్తిచేసి, బ్రహ్మోద్వాసనమును సలుపవలెను.

మం.శ్లో॥ సం మా సించంతు మరుత స్సమింద్ర స్సం బృహస్పతిః, సం మాయమగ్ని స్సించ త్వాయుషా చ ధనేనచ, బలేనచవా ఆయుష్మంతం కరోతు మేతి, యాతే అగ్నే యజ్ఞయా తనూ స్తయే హ్యారో హాత్మాఽత్మాన మచ్ఛావసూని కృణ్వ న్నస్మైనర్యా పురూణి యజ్ఞో భూత్వా యజ్ఞమాసీద స్వాం యోనిం జాతవేదో భువ ఆజాయమాన స్సక్షయ ఏ ధీత్య నే నాగ్ని మాత్మ న్యారోప్య ధ్యాత్వాగ్నిం ప్రదక్షిణ నమస్కారపూర్వక ముద్వాస్య ప్రాత స్సంధ్యా ముపాస్య సహస్ర గాయత్రీ పూర్వకం సూర్యోపస్థానం కృత్వా నాభి దఘ్నోదక ముపావిశ్య అష్టదిక్పాలకార్ఘ్య పూర్వకం గాయత్ర్యుద్వాసనం కృత్వా సావి త్రీం వ్యాహృతిషు ప్రవేశయిత్వా [10]

తా:- "సంమా...ఏధి" అను మంత్రముతో అగ్నిని ఆత్మలో ఆరోపించుకొని, అగ్నిని ధ్యానముచేసి ప్రదక్షిణ నమస్కారముతో ఉద్వాసనముచేయవలెను. సహస్రగాయత్రీ జపముచేయవలెను. సూర్యోపస్థానమునుచేసి, జలములో నాభివరకు మునుగునట్లుగూర్చొని అష్టదిక్పాలకులకు అర్ఘ్యప్రదానము చేయవలెను. గాయత్రియొక్క ఉద్వాసనచేసి సావిత్రిని భూః భువః మున్నగు వ్యాహృతులయందు ప్రవేశపెట్టవలెను.

మం.శ్లో॥అహం వృక్షస్య రేరివ కీర్తిః పృష్ఠం గిరే రివ, ఊర్ధ్వ పవిత్రోవాజినీ వ స్వమృత మస్మి, ద్రవిణగ్ం సువర్చసం, సుమేధా అమృతో క్షితః, ఇతి త్రిశంకో ర్వేదానువచనమ్, యశ్ఛందసా మృషభో విశ్వరూపః, ఛందోభ్యోఽధ్యమృతా త్సంబభూవ, సమేంద్రో మేధయా స్పృణోతు, అమృతస్య దేవ ధారణో భూయాసమ్, శరీరం మే విచర్షణం, జిహ్వా మే మధుమత్తమా, కర్ణాభ్యాం భూరి విశ్రువమ్, బ్రహ్మణః కోశోఽసి మేధయా పిహితః శ్రుతం మే గోపాయ, దారైషణాయాశ్చ ధనేషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యుత్థితోఽహమ్, ఓంభూః సన్యస్తం మయా, ఓం భువః సన్యస్తం మయా, ఓగ్ం సువః సన్యస్తం మయా, ఓంభూర్భువస్సువ స్సన్యస్తం మయేతి, మంద్ర మధ్యమ తార ధ్వనిభిః మనసా వాచోచ్చార్యాభయం సర్వభూతేభ్యో మత్తస్సర్వం ప్రవర్తతే స్వాహేత్యనేన జలం ప్రాశ్య ప్రాచ్యాం దిశి పూర్ణాంజలిం ప్రక్షిప్యోం స్వాహేతి శిఖా ముత్పాట్య[11]

తా:- సంసార వృక్షమునకు నేను పోషకుడను. నాయొక్క యశస్సు పర్వతశిఖరము రీతిగా సమున్నతముగానున్నది. నాకు కారణము పరమాత్మయే. సూర్యభగవానునిలో నున్నట్లే నాలోగూడ పరిశుద్ధాత్మ తత్వము గలదు. ప్రకాశవంతమగు జ్ఞానధనమును నేను. నా బుద్ధిలో సర్వజ్ఞ లక్షణమున్నది. నేను నశించువాడనుకాను: అని త్రిశంకుని వేదానువచనము.— ఎట్టి ప్రణవము వేదములో శ్రేష్ఠముగానున్నదో. వేదామృతమునుండియే వచ్చియున్నదో, అట్టి పరబ్రహ్మ స్వరూపమగు ప్రణవము నన్ను ప్రజ్ఞతో సంతృప్తిని చేయునుగాక! తేజస్వరూపమగునో ప్రణవమా! ఆత్మజ్ఞానమును ధరించియున్నవాడనగుదునుగాక! నా దేహము జ్ఞానార్హతను పొందునుగాక! నా రసనము మధురముగా భాషించుచుండునుగాక! నా చెవులతో వేదాంతమును విందునుగాక! ఓ ప్రణవమా! పరమాత్మకు నీవు నివాసము గుచున్నావు. అయినను లోకజ్ఞానముతో నీవు మూసివేయబడితివి.— దారేషణ, ధనేషణ, లోకేషణలను ఈషణత్రయము నుండి ఉద్ధరింపబడితిని.— భూర్భువర్లోకములు నానుండియే విడువబడియున్నవి. "అహం వృక్షస్య రేరివ" అను మంత్రము నుండి "సన్యస్తం మయా" అను మంత్రముపరకుగల మంత్రములను మెల్లగను, కొంచెము బిగ్గరగను, ఉచ్చైస్స్వరముతోను, మనస్సుతోను, వాక్కుతోను ఉచ్చరించవలెను.— "అభయం సర్వభూతేభ్యో మత్తస్సర్వం ప్రవర్తతే స్వాహా" అను మంత్రముతో జలప్రాశనము చేయవలెను. తూర్పుదిక్కునందు పూర్ణాంజలిని (దోసిలి) ధరించి "ఓం స్వాహా" అను మంత్రముతో శిఖను (ఛేదించి) తీసివేయవలెను.

మం.శ్లో॥యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్, ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః, యజ్ఞోపవీతంబహిర్న నివసే త్త్వమంతః ప్రవిశ్య మధ్యేహ్యజస్రం పరమం పవిత్రం యశోబలం జ్ఞానం వైరాగ్యం మేధాం ప్రయచ్ఛేతి, యజ్ఞోపవీతం ఛిత్వా ఉదకాంజలినా సహ ఓంభూః సముద్రం గచ్ఛ స్వాహే

త్యప్సు జుహుయా దోం భూః సన్య స్తం మయా ఓం భువః సన్య స్తం మయా ఓగ్ం సువ స్సన్య స్తం మయేతి త్రిరు క్త్వా త్రివారమభిమంత్ర్య తజ్జలం ప్రాశ్యాచమ్య ఓంభూః స్వాహేత్యప్సు వస్త్రం కటిసూత్రమపి విసృజ్య సర్వకర్మ నివర్తకో౽హమితి స్మృత్వా [12]

తా:- "యజ్ఞోపవీతం పరమం పవిత్రం" అను మంత్రము మొదలు మేధాంప్రియచ్ఛేతి" అను మంత్రము వరకు యజ్ఞోపవీత మంత్రమైయున్న ?. ఆ యజ్ఞోపవీతము మొట్టమొదట బ్రహ్మదేవునకు సహజముగాను పవిత్రము గాను నుండియున్నది. ఆ సూత్రము ఆయుర్వృద్ధిని కలుగజేయును. అత్యంత శ్రేష్ఠమైనది. ఓ యజ్ఞోపవీతమా! నాకు ఫలములను ప్రసాదించుమా! యజ్ఞోపవీతము ప్రకాశవంతముగా బలవంతముగా అగునుగాక! ఓయజ్ఞోపవీతమా! నీవు బాహ్యముగానుండక, నా హృదయ మధ్య భాగములోచేరి, పరమపావన స్వరూపముతో నా నిమిత్తము సర్వదా కీర్తిని బలమును జ్ఞానవైరాగ్యములను సాధుబుద్ధిని ప్రసాదించుమా! ఈ యజ్ఞోపవీతమంత్రముతో జందెమును తెంపివేసి, హస్తాంజలితో జలమును తీసికొని "ఓం భూః సముద్రం గచ్ఛ స్వాహా" అనుమంత్రమును చెప్పి నీటియందు జందెమును విడిచిపెట్టవలెను. "ఓం భూః" అను మంత్రమును మూడు పర్యాయములుచెప్పి, అభిమంత్రించి, ఆ నీటిని ఆచమనము చేసి "ఓం భూః స్వాహా" అను మంత్రమును చెప్పి వస్త్రమును మొలనూలునుగూడ జలములయందు విడిచిపెట్టవలెను. సర్వ కర్మలను నిర్వర్తించియుంటిని అని జ్ఞాపకము చేసికొనవలెను.

మం.శ్లో॥జాతరూపధరో భూత్వా స్వరూపానుసంధానపూర్వక మూర్ధ్వబాహు రుదీచీం గచ్ఛేత్ పూర్వవ ద్విద్వత్సన్న్యాసీ చే ద్గురోః ప్రణవ మహావాక్యోపదేశం ప్రాప్య యథాసుఖం విహరన్ మత్తః కశ్చి న్నాన్యో వ్యతిరిక్త ఇతి ఫలపత్రోదకాహారః పర్వత వన దేవ తాలయేషు సంచరేత్, సన్న్యస్యాథ దిగంబరః, సకలసంచారకః సర్వదానందస్వాను భవైకపూర్ణ హృదయః కర్మాతి దూరలాభః ప్రాణధారణపరాయణః ఫల రస త్వక్పత్ర మూలోదకై ర్మోక్షార్థీ గిరికందరేషు విసృజే ద్దేహం స్మరన్ తారకమ్ [13]

తా:- ఆ పిమ్మట జాతరూపధరుడై, స్వస్వరూపమును అనుసంధానము చేయుచున్నవాడై, హస్తములను పైకి ధరించినవాడై, ఉత్తరదిశవైపునకు పోవలెను. విద్వత్సన్యాసి అయినచో ఇంతకుముందు చెప్పిన రీతిగా సద్గురువు నుండి ప్రణవోపదేశమును మహావాక్యోపదేశమును పొందినవాడై. సుఖముగా సంచరించుచున్నవాడై, పరమాత్మ స్వరూపుడనగు నాకంటె అన్యపదార్థము మరియొకటిలేదు. అని నిశ్చయబుద్ధిగలవాడై యుండవలెను. ఫలములను, పత్రములను. జలములను మాత్రమే భోజనముగా గ్రహించుచు, కొండలయందును, అరణ్యములయందును, దేవాలయ ములయందును తిరుగుచున్నవాడై, సర్వమును త్యజించి దిగంబరుడై, అంతట సంచరించుచు సర్వదా స్వస్వరూపా నంద పూర్వక స్వానుభవహృదయుడై, కర్మలను త్యజించినవాడై ప్రాణాయామ శీలుడై, ఫలరసచర్మ పత్రకంద జలములతో జీవితమును గడుపవలెను మోక్షాపేక్షగలవాడై, అవసాన సమయమున తారకమంత్రమును జపించుచు పర్వతగుహాలలో నిజశరీరమును విడిచిపెట్టవలెను.

మం.శ్లో॥ వివిదిషాసన్న్యాసీచే చ్ఛతపథం గత్వాఽఽచార్యాదిభి ర్విప్రై స్తిష్ఠతిష్ఠమహాభాగ దండం వస్త్రం కమండలుం గృహాణ ప్రణవ మహావాక్య గ్రహణార్థం గురునికట మాగచ్ఛే దిత్యాదిష్ట ఆచార్యై ర్దండం కటిసూత్రం కౌపీనం శాటీమేకాం కమండలుం పాదాది మస్తక ప్రమాణ మవ్రణం సమం సౌమ్య మకాకపృష్ఠం సలక్షణం వైణవం దండ మేక మాచమన పూర్వకం సఖా మాగోపాయోజ స్సఖాయోఽసీంద్రస్య వజ్రోఽసి వార్త్రఘ్న శ్శర్మ మే భవ యత్పాపం తన్నివారయేతి దండం పరిగ్రహే జ్జగజ్జీవనం జీవనాధారభూతం మాతే మా మంత్రయస్వ సర్వదా సర్వసౌమ్యేతి ప్రణవపూర్వకం కమండలుం పరిగృహ్య కౌపీనాధారం కటిసూత్రమోమితి గుహ్యాచ్ఛాదనం కౌపీన మోమితి శీతవాతోష్ణ త్రాణకరం దేహైక రక్షణం వస్త్ర మోమితి కటిసూత్రం కౌపీనం వస్త్ర మాచమన పూర్వకం యోగపట్టాభిషిక్తో భూత్వా కృతార్థోఽహమితి మత్వా స్వాశ్రమాచారపరో భవే దిత్యుపనిషత్ [14]

తా:- 1. విద్వత్సన్న్యాసి, 2. వివిదిషా సన్న్యాసి అని సన్న్యాసులు రెండు రకములుగా నున్నారు. బ్రహ్మజ్ఞానము కలిగినపిమ్మట సన్న్యసించినవాడు విద్వత్సన్న్యాసి. బ్రహ్మజ్ఞానమును సాధనచేయుటకై సన్న్యసించినవాడు వివిదిషా సన్న్యాసి. జాతరూపధరాది ధర్మములు విద్వత్సన్న్యాసి నిమిత్తము చెప్పబడినవి. వివిదిషా సన్న్యాసికి విధించిన ధర్మములు: సన్న్యాసకర్మలను పూర్తిచేసిన పిమ్మట నూరు అడుగులు నడవవలెను. ఆచార్యాది బ్రాహ్మణులు ఓ మహా భాగా! నిలువుము, నిలువుము, దండ కమండలు వస్త్రములను గ్రహించుము, అని చెప్పవలెను. ప్రణవమహావాక్యబోధ నిమిత్తము సద్గురువు సన్నిధికి చేరవలెను. దండకటిసూత్రకౌపీనములను ఏకవస్త్రమును, కమండలువును గ్రహించవలెను. నిలువు (ఎత్తు) ప్రమాణముగలదియు, గణుపులులేనిదియు, వంకరలేనిదియు, అందమైనదియు, చివరలో నల్లగానుండనిదియు, సల్లక్షణములతోనున్నదియునగు వేణుదండమును ఆచమనపూర్వకముగా "సఖామాగోపా......తన్నివారయ" అను మంత్రమునుచెప్పి పరిగ్రహించవలెను. (పై మంత్రముయొక్క భావము: మిత్రుడవగునో దండమా! నన్ను కాపాడుము. నాకు ఓజస్సువౌసంగుము. నీవు దేవేంద్రుని వజ్రమువంటిదానవు. ఇంద్రునికి స్నేహితుడవు. అట్టి యింద్రసంబంధ దండరాజమా! నా పాపములను నశింపజేసి నాకు ఆనందమునిమ్ము.) "జగజ్జీవనం......సర్వసౌమ్య" అను మంత్రముతో ప్రణవమునుచ్చరించుచు కమండలువును గ్రహించవలెను. కౌపీనాధారం కటి సూత్రమోమితి, గుహ్యాచ్ఛాదకం కౌపీన మోమితి, శీతవాతోష్ణత్రాణకం దేహైక రక్షణమోమితి - అను ఈ మూడు మంత్రములను పఠించుచు, క్రమముగా కటిసూత్ర కౌపీన వస్త్రములను ఆచమన పూర్వకముగా గ్రహించవలెను. యోగపట్టాభిషిక్తుడనై నేనిప్పుడు కృతార్థుడనై యుంటిని అని భావించి తన సన్న్యాసాశ్రమపరుడుగా కావలెను.

# పంచమోపదేశః

మం.శ్లో॥అథహైనం పితామహం నారదః పప్రచ్ఛ, భగవంత్సర్వకర్మ నివర్తక స్సన్యాస ఇతి త్వయైవోక్తః పునఃస్వాశ్రమాచార పరో భవే దిత్యుచ్యతే, తతః పితామహ ఉవాచ,శరీరస్య దేహినో జాగ్రత్స్వప్న సుషుప్తి తురీయావస్థా స్సంతి తదధీనాః కర్మజ్ఞాన వైరాగ్య ప్రవర్తకాః పురుషా జంతవ స్తదనుకూలాచారా స్సంతి తథైవచే ద్భగవం త్సన్న్యాసాః కతి భేదా స్తదనుష్ఠాన భేదాః కీదృశా స్తత్త్వతోఽస్మాకం వక్తుమర్హసీతి [1]

తా:- భగవంతా! సన్యాసమనగా సర్వకర్మరాహిత్యమని మీరే చెప్పియుంటిరి. మరల స్వాశ్రమధర్మములను ఆచరింపవలెనని పలుకుచున్నారు. ఈ బోధ పరస్పర విరుద్ధముగానున్నది గదా! విశదముచేయమని నారదుడు బ్రహ్మదేవుని ప్రశ్నించెను. ఆ పిమ్మట బ్రహ్మ యీ రీతిగా చెప్పెను. ఓ నారదా! దేహములోనున్న జీవాత్మకు జాగ్రత్ స్వప్న సుషుప్తి తురీయావస్థలు నాలుగున్నవి. ఆ నాలుగు అవస్థలకు వశులైన పురుషులు కర్మజ్ఞానవైరాగ్యములయందు ప్రవర్తించుచున్నారు. అందువలన వారికి తగిన ఆచారములుగూడ ఉన్నవి.—అట్లైనచో భగవంతా! సన్యాసములు ఎన్ని విధములుగానున్నవి? వాటి అనుష్ఠాన విభేదములెన్ని? యథార్థముగా బోధించుటకు మీరే అర్హులైయున్నారు. అని నారదమహర్షి అడిగెను.

మం.శ్లో॥తథే త్యంగీకృత్య తం పితామహేన సన్న్యాసభేదై రాచార భేదః కథితః కథ మితిచేత్తత్త్వత స్త్వేకఏవ సన్న్యాస అజ్ఞానేనా శక్తివశా త్కర్మలోపశ్చ త్రైవిధ్య మేత్య వైరాగ్య సన్న్యాసో జ్ఞానసన్న్యాసో జ్ఞాన వైరాగ్యసన్యాసః కర్మసన్యాస శ్చేతి చాతుర్విధ్యము పాగత స్తద్య థేతి, దుష్టమదనాభావా చ్చేతి విషయవైతృష్ణ్య మేత్య ప్రాక్పుణ్యకర్మవశా త్సన్యస్త స్సవైరాగ్యసన్న్యాసీ, శాస్త్రజ్ఞానా త్పాప పుణ్యలోకానుభవశ్రవణా త్ప్రపంచో పరతః క్రోధేర్ష్యాసూయాహంకారాభిమానాత్మక సర్వసంసారం నివర్త్య దారైషణ ధనైషణ లోకైషణాత్మక దేహవాసనాం శాస్త్రవాసనాం లోకవాసనాం త్యక్త్వా వమనాన్న మివ ప్రాకృతికం సర్వ మిదం హేయం మత్వా సాధన చతుష్టయ సంపన్నో య స్సన్న్యస్యతి స ఏవ జ్ఞానసన్యాసీ, క్రమేణ సర్వమభ్యస్య సర్వమనుభూయ జ్ఞాన వైరాగ్యాభ్యాం స్వరూపానుసంధానేన దేహ మాత్రావశిష్ట స్సన్యస్య జాతరూపధరో భవతి స జ్ఞానవైరాగ్య సన్న్యాసీ, బ్రహ్మచర్యం సమాప్య గృహీ భూత్వా వానప్రస్థాశ్రమ మేత్యవైరాగ్యా భావేఽప్యాశ్రమక్రమానుసారేణ యస్సన్న్యస్యతి స కర్మ సన్న్యాసీ [2]

తా:- అట్లే అని బ్రహ్మదేవుడంగీకరించినవాడై యిట్లు చెప్పెను. సన్యాసమనునది ఒక్కటే అయినను ఆచారభేదములతో అజ్ఞానముతో కర్మలోపమువలన నాలుగు రకములుగానున్నది. 1. వైరాగ్యసన్యాసము, 2. జ్ఞాన సన్యాసము, 3. జ్ఞానవైరాగ్యసన్యాసము, 4. కర్మసన్యాసము.—దుష్టమన్మథ వికారములు లేక సమస్త శబ్దాది విషయములయందు నిస్పృహకలిగి పూర్వపుణ్యభాగ్యముతో వైరాగ్యముతో సన్యసించువాడు వైరాగ్యసన్యాసి.—శాస్త్రజ్ఞానమువలనను పుణ్యపాపలోకానుభవ శ్రవణమువలనను, లోకమునుండి విరక్తుడై, క్రోధము, ఈర్ష్య, అసూయ, అహంకారము, అభిమానము మొదలైన సంసారభావములను విడిచి, దారైషణ, ధనైషణ లోకైషణలను ఈషణత్రయమును త్యజించి, దేహవాసన శాస్త్రవాసన, లోకవాసనలను వదలి, ప్రాకృతమైన ఈ సమస్త జగత్తును కక్కిన అన్నమువలె హేయముగాఎంచి, సాధన చతుష్టయసంపన్నుడై సన్న్యసించువాడు జ్ఞానసన్న్యాసియని చెప్పెదరు.— క్రమముగా సర్వవిద్యలను నేర్చుకొని, అన్ని సుఖములను అనుభవించి, జ్ఞానవైరాగ్యములతో స్వస్వరూపానుసంధానమును అభ్యసించుచు, శరీరమును మాత్రము ధరించి, సర్వమును త్యజించి, జాతరూపధరుడగునతడు జ్ఞానవైరాగ్యసన్యాసి.— బ్రహ్మచర్యమును, గృహస్థాశ్రమమును క్రమముగా గడపి, వానప్రస్థమునుగూడ పూర్తిచేసికొని, వైరాగ్యమునాశ్రయించి క్రమరీతిలో సన్యసించు యోగి కర్మసన్యాసి (క్రమసన్యాసి).

మం.శ్లో॥ బ్రహ్మచర్యేణ సన్న్యస్య సన్న్యాసా జ్ఞాతరూపధరో వైరాగ్య సన్న్యాసీ, విద్వత్స
న్న్యాసీ జ్ఞానసన్న్యాసీ వివిదిషా సన్న్యాసీ కర్మసన్న్యాసీ చేతి చతుర్థా, కర్మసన్న్యాసోఽ
పి ద్వివిధః, నిమిత్తసన్న్యాసోఽనిమిత్తసన్న్యాస శ్చేతి, నిమిత్తస్త్వాతురః, అనిమిత్తః
క్రమ సన్న్యాసః, ఆతుర స్సర్వకర్మలోపః, ప్రాణస్యోత్క్రమణకాల సన్న్యాస స్సనిమిత్త
సన్యాసః, దృఢాంగో భూత్వా సర్వం కృతకం నశ్వరమితి దేహాదికం సర్వం హేయం
ప్రాప్య, హగ్ంస శ్శుచిష ద్వసురంతరిక్షస ద్ధోతా వేదిష దతిథి ర్దురోణ సత్, నృష
ద్వరస దృతస ద్వ్యోమ సదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్, బ్రహ్మవ్యతిరిక్తం
సర్వం నశ్వరమితి నిశ్చిత్య క్రమేణ య స్సన్న్యస్యతి స సన్న్యాసోఽనిమిత్తసన్యాసః[౪]

తా:- బ్రహ్మచర్యాశ్రమములోనే సన్యాసమును స్వీకరించి జాతరూపధరుడైనవాడు వైరాగ్యసన్యాసి. జ్ఞాన సన్యాసి అనగా విద్వత్ సన్యాసి. వివిదిషా సన్యాసి అనగా కర్మసన్యాసి.— నిమిత్త సన్యాసము, అనిమిత్తసన్యాసము అని కర్మసన్యాసము రెండు విధములు. నిమిత్త సన్యాసమునే ఆతుర సన్యాసమని చెప్పుదురు. అనిమిత్తసన్యాసమనగా క్రమసన్యాసము. ఆతురసన్యాసమనగా కర్మలనన్నిటిని పూర్తిగాచేయక, అవసర కర్మలను మాత్రముచేసి మరణసమయమునకు కొంచెము ముందుగా స్వీకరించు సన్యాసము. దీనినే నిమిత్తసన్యాసమనిగూడ అందురు. అనిమిత్త (క్రమ) సన్యాసమనగా: బలమగు అవయవములు కలవాడై ఈ కల్పిత దేహేంద్రియాదులు నశించునవి, హేయములు అని భావించి నిష్కళంకుడై సన్యాసమును స్వీకరించవలెను. దివ్యరూపుడును అంతరిక్షనివాసియు, యజ్ఞవేదికలోనున్న అగ్ని స్వరూపుడును, ద్రోణకలశములోని సోమరస స్వరూపుడును, గృహములలో అతిథిరూపములోనున్నవాడును,

మానవులలో దేవతలలో అంతర్యామిగా నున్న వాడును, సత్స్వరూపుడును, గగనమునందున్నవాడును, శంఖాదులయం దును పృథివియందును యజ్ఞాంగములయందును జన్మించిన వాడును అగు పరబ్రహ్మమునకంటె అన్యమగునదంతయు నశ్వరమని నిశ్చయించుకొని జ్ఞానవైరాగ్యసంపన్నుడై, బ్రహ్మచర్యాది ఆశ్రమములననుభవించి నాల్గవ ఆశ్రమములో సన్యసించునతడు క్రమసన్యాసి.

మం.శ్లో॥సన్న్యాసః షడ్విధో భవతి, కుటీచకో బహూదకో హంసః పరమహంసస్తురీయాతీతోఽ వధూతశ్చేతి, కుటీచక శ్శిఖా యజ్ఞోపవీత దండ కమండలుధరః కౌపీనకంథాధరః పితృ మాతృ గుర్వారాధనపరః పిఠరఖని త్రశిక్యాది మంత్రసాధనపర ఏకత్రాన్నాదనపరః శ్వేతోర్ధ్వ పుండ్రధారీ త్రిదండః; బహూదక శ్శిఖాకంథాదిధర స్త్రిపుండ్రధారీ కుటీచకవత్స ర్వసమో మధుకరవృత్త్యాష్టకబళాశీ; హంసో జటాధారీ త్రిపుండ్రోర్ధ్వపుండ్రధారీ అసం క్లప్త మధు కరాన్నాశీ కౌపీనఖండతుండధారీ; పరమహంస శ్శిఖాయజ్ఞోపవీతరహితః పంచ గృహేష్వేక రా త్రాన్నాదానపరః కరపాత్రీ ఏకకౌపీనధారీ శాటీ మేకామేకం వైణవం దండం ఏకశాటీధరో వా భస్మోద్ధూళనపర స్సర్వత్యాగీ; తురీయాతీతో గోముఖః ఫలాహారీ అన్నాహారీ చేద్గృహత్రయే దేహమాత్రావశిష్టో దిగంబరః కుణపమివ శరీరవృత్తికః, అవ ధూత స్త్వనియమ అభిశస్త పతిత వర్జన పూర్వకం సర్వవర్ణేష్వజగరవృత్త్యాహార పరః స్వరూపాను సంధానపరః [4]

తా:- సన్యాసము 6 విధములుగా నున్నది. 1. కుటీచకుడు, 2. బహూదకుడు, 3. హంసుడు, 4. పరమ హంసుడు, 5. తురీయాతీతుడు, 6. అవధూత. 1. కుటీచకః= శిఖాయజ్ఞోపవీత దండ కమండలువులను ధరించువాడు, కౌపీనమును బొంతను ధరించువాడు, తల్లి తండ్రి గురువులను పూజించువాడు, పిఠరఖనిత్రాది మంత్రములను జపించు వాడు, ఒకే ప్రదేశములో భుజించువాడు. తెల్లని ఊర్ధ్వపుండ్రములను పెట్టుకొనియుండు త్రిదండి. 2. బహూదకః= శిఖాయజ్ఞోపవీత దండకమండలు కౌపీనకంథములను ధరించువాడును, త్రిపుండ్ర ధరుడును, మాధుకర భిక్షలో 8 కబళములను మాత్రము భక్షించువాడును, తదితర ప్రవర్తనలలో కుటీచకునితో సమానుడు. 3 హంసః=జటాధారి, ఊర్ధ్వత్రిపుండ్రధారి, గృహములనే నియమములను పాటించక మాధుకరభిక్షలో భిక్షాన్నమును భుజించువాడు. కౌపీన కపాలములను ధరించువాడు. 4. పరమహంసః=శిఖాయజ్ఞోపవీతరహితుడు, రోజునకు అయిదు గృహములలో మాత్రము భిక్షాన్నమును స్వీకరించువాడు, హస్తములోనే భుజించువాడు, ఒక్క కౌపీనమును ఏకవస్త్రమును ఒక్కవేణుదండమును ధరించియుండువాడు, మరియు సర్వత్రత్యాగియై దేహమంతయు విభూతిని పూసికొనియుండువాడు. 5 తురీయాతీతః=గోవు వలె నోటితోనే ఆహారమును భుజించువాడు (గోముఖఫలాహారి), అన్నమును తినువాడైనచో 3 గృహములలో మాత్రము

భిక్షను స్వీకరించువాడు, దేహమాత్రావశిష్టుడై దిగంబరుడై శవమువలె ఇంద్రియవృత్తులు లేనివాడుగానున్నవాడు. 6 అవధూత—ఎట్టి నియమములులేనివాడు, సర్వవర్ణముల (కులముల) నుండి అజగరవృత్తితో ఆహారమును భుజించువాడు. స్వస్వరూపాను సంధానశీలుడు.

మం.శ్లో॥ఆతురో జీవతి చేత్, క్రమసన్న్యాసః కర్తవ్యః, కుటీచక బహూదక హంసానాం బ్రహ్మచర్యాశ్రమాది తురీయాశ్రమవత్ కుటీచకాదీనాం సన్న్యాసవిధిః, పరమహంసాది త్రయాణాం న కటిసూత్రం న కౌపీనం న వస్త్రం న కమండలుః నదండ స్సార్వవర్ణిక భిక్షాటనపరత్వం జాతరూపధరత్వం విధి స్సన్న్యాసకాలే వ్యలంబుద్ధి పర్యంతం అధీత్య తదనంతరం కటిసూత్రం కౌపీనం దండం వస్త్రం కమండలుం సర్వమప్సు విసృజ్యాథ జాతరూపధర శ్చరే న్న కంథాలేశో నాధ్యేతవ్యో నవక్తవ్యో న శ్రోతవ్య మన్యత్కించి త్ప్రణవాదన్యం నతర్కం పఠే న్న శబ్దమపి బహూంఛబ్దా న్నాధ్యాయే న్న మహద్వాచో విగ్లాపనం గిరా ప్రాద్యాదీనాం సంభాషణం నాన్యభాషా విశేషణం నశూద్రస్త్రీపతితో దక్యాది సంభాషణం న యతేర్దేవపూజా నోత్సవదర్శనం తీర్థయాత్రావృత్తిః [5]

తా: ఆతురుడు అనగా మరల జీవించియుండిన క్రమసన్యాసము సర్వకర్మసహితమగు క్రమసన్యాసము గూడ కర్తవ్యమైయున్నది. కుటీచక బహూదక హంసులకు, బ్రహ్మచర్యాది మూడు ఆశ్రమములనుండియు సన్యాసవిధి చెప్పబడియున్నది.— పరమహంస, తురీయాతీత, అవధూత సన్యాసులు.1) మొలత్రాడు, 2) కౌపీనము, 3) వస్త్రము, 4) కమండలువు, 5) దండము వీటిని ధరించవలసిన అవసరములేదు. ఈ సన్యాసులకు అన్నివర్ణములవారి గృహములయందు భిక్షాటనము, జాతరూపధరుడుగానుండుటయు విధింపబడియున్నవి. సన్యాసజీవితములోగూడ తృప్తికలుగునంతవరకు శాస్త్రములనధ్యయనముచేసి, ఆ పిమ్మట, మొలనూలు, కౌపీనము, వస్త్రము కమండలము పీటన్నిందిని నీటిలో విడిచిపెట్టి జాతరూపధరుడుగా సంచరించవలెను. వేదాంతములేని ఇతర శాస్త్రములను అధ్యయనము చేయగూడదు. ప్రణవనాదముతప్ప యితర శబ్దములను శ్రవణము చేయగూడదు. తర్క-వ్యాకరణ శాస్త్రములను అభ్యసించగూడదు. కఠిన వాక్యములను పలికించగూడదు. వాక్యములచే వాక్కునకు దుఃఖమును కలుగజేయగూడదు. తాను సర్వదా పరబ్రహ్మభావనాశీలుడగుటవలన శాంతముగా మెల్లగా సంభాషించవలెను. ఎటువంటి విశేషభావములను చర్చించక సంజ్ఞలతో సంభాషించవలెను. కామప్రసంగములుచేయు స్త్రీలతో సంభాషించగూడదు. ఇట్టి లక్షణములుగల యతికి దేవతాపూజ, ఉత్సవముల దర్శనము, తీర్థయాత్రలు ఇవి స్వధర్మములుకావు.

మం.శ్లో॥పున ర్యతివిశేషః కుటీచకస్యైకత్ర భిక్షా బహూదక స్యా సంక్ల్ప్తం మాధూకరం హంస స్యాష్టగృహే ష్వష్టకబళం పరమహంసస్య పంచ గృహేషు కరపాత్రం ఫలాహారగోముఖం

తురీయాతీతస్యావధూతస్యా జగరవృత్తి స్సార్వవర్ణికేషు యతిర్నైకరాత్రి ర్వసే న్న
కస్యాపి సమే త్తురీయాతీతావధూతయోః న జ్యేష్ఠో యో నస్వరూపజ్ఞో జ్యేష్ఠోఽపి కనిష్ఠో
హస్తాభ్యాం నద్యుత్తరణం నకుర్యా న్న వృక్ష మారో హే న్న యానాది రూఢో నక్రయ
విక్రయపరో న కించిద్వినిమయపరో నదాంభికో నానృతవాదీ నయతేః కించిత్కర్తవ్యమ
స్త్యస్తిచే త్సాంకర్యం తస్మా న్మననాదౌ సన్న్యాసినా మధికారః [6]

తా:- పిమ్మట యతీశ్వరులయొక్క భేదవిశేషములను, వారి ధర్మములను చెప్పుచున్నారు. కుటీచకునకు ఒకేచోట భిక్ష: బహూదకునకు మాధుకరవృత్తి, గృహనియమములేదు: హంసునకు 8 గృహములలో 8 కబళములు మాత్రమే; పరమహంసునకు 5 గృహములలో హస్తపాత్ర భిక్ష; తురీయాతీతునకు (గోముఖమువలె) ఆహారమును నోటితోనే తీసికొని భుజించుట; అవధూతకు అన్ని వర్ణములయందు అజగరవృత్తితో భిక్షను గ్రహించి భుజించుట; ఈ విధముగా యతీశ్వరులకు భోజన (భిక్ష) విధిని చెప్పియున్నారు. యతీశ్వరుడు ఒకేచోట ఒక్క రాత్రిగూడ పూర్తిగా గడుపగూడదు. ఎక్కడ నిద్రవచ్చిన అక్కడనే పరుండవలెను. యతీశ్వరుడెవ్వరికి నమస్కారము చేయగూడదు.— తురీయాతీతావధూతలు సంపూర్ణ స్వస్వరూపజ్ఞానముకలవారు. అందువలన వారిలో శ్రేష్ఠుడు కనిష్ఠుడు అని భేదము చెప్పుటకు వీలులేదు, వారిరువురును సమాన జ్ఞానముకలవారే. ఎంతటి జ్యేష్ఠుడైనను స్వస్వరూపజ్ఞానములేనిచో కనిష్ఠుడే అగును. నదిలో ఈతకొట్టుట, వృక్షములనారోహించుట, వాహనములపై నాసీనులగుట, విక్రయించుట, పదార్థములను బదులిచ్చుట, ఈ కార్యములెవ్వియు చేయగూడదు. ఇట్టి కార్యములు చేయుచున్నచో ఇంద్రియ చాపల్యముకలుగును. రాగద్వేషములు కలుగును. ఈ దోషములన్నియు నింద్యములు. జ్ఞానదండమును ధరించినవాడే యేకదండిసన్యాసి. జ్ఞానము నార్జించక దండమునుమాత్రము హస్తమున ధరించువాడు ఘోరములగు రౌరవాదినరకములను పొందుచున్నాడు.

మం.శ్లో॥ఆతురకుటీచకయోః భూలోకభువర్లోకౌ బహూదకస్య స్వర్గలోకో హంసస్య తపోలోకః
పరమహంసస్య సత్యలోక స్తురీయాతీ తావధూతయోః స్వాత్మ న్యేవ కైవల్యం స్వరూపాను
సంధానేన భ్రమర కీటన్యాయవత్. యం యంవాపి స్మరన్ భావం త్యజత్యంతే కళేబరం,
తంతమేవ సమాప్నోతి నాన్యథా శ్రుతిశాసనమ్, తదేవం జ్ఞాత్వా స్వరూపాను సంధానం
వినాఽన్యథాఽఽచారపరో నభవే త్తదాచారవశా త్తత్తల్లోక ప్రాప్తి ర్జ్ఞానవైరాగ్య సంపన్న
స్య స్వస్మిన్నేవ ముక్తి రితి న సర్వత్రాచార ప్రసక్తి స్తదాచారః [7]

తా:- (సన్యాసులయొక్క లోకప్రాప్తిని గురించి) స్వస్వరూప జ్ఞానములేని కుటీచకుడు మరణించి, మరల భూలోకములోనే జన్మించును. అదే విధముగా బహూదకునకు స్వర్గలోకప్రాప్తియు, హంసునికి తపోలోక ప్రాప్తియు పరమహంసునికి సత్యలోకప్రాప్తియు కలుగును. తురీయాతీతావధూతలు స్వస్వరూపజ్ఞానము కలవారలైనందున వారికి స్వీయాత్మయందే ముక్తి లభించుచున్నది; వీరలెప్పుడును భ్రమరకీటన్యాయములో స్వస్వరూపానందములోనుందురు—

ఎవడు ఏయే భావమును స్మరించుచు ఈ దేహమును త్యజించుచున్నాడో, వాడు అట్టి భావమునకు తగిన జన్మనే పొందుచున్నాడు. ఇంతకుమించి అన్యముగా శ్రుతి శాసించుటలేదు. ఈ రీతిగా గ్రహించి స్వస్వరూపానుసంధానమును సలుపుచుండవలెను. ఇతరములైన ఆచారములకోలికిపోగూడదు. ఎవడు ఏ సంప్రదాయము నాచరించునో ఆలోకమునకు వెళ్ళుచున్నాడు. ఆత్మజ్ఞాన వైరాగ్యసంపన్నుడు తన ఆత్మలోనే మోక్షమును పొందుచున్నాడు. అందరి విషయములో ఆచార ప్రసంగములేదు.

మం.శ్లో॥జాగ్రత్స్వప్న సుషుప్తిష్వేక శరీరస్య జాగ్రత్కాలే విశ్వః స్వప్నకాలేతైజసస్సుషుప్తికాలే ప్రాజ్ఞ అవస్థాభేదా దవస్థేశ్వరభేద స్తాను చతుర్దశకరణానాం బాహ్యవృత్తయో ఽంతర్వృత్తయ స్తేషా ముపాదానకారణం వృత్తయ శ్చత్వారః మనోబుద్ధిరహంకార శ్చిత్తంచేతి తత్తద్వృత్తివ్యాపార భేదేన పృథగాచారభేదః,నేత్రస్థం జాగరితం విద్యాత్కంఠే స్వప్నం సమావిశత్, సుషుప్తం హృదయస్థం తు తురీయం మూర్ధ్ని సంస్థితమ్, తురీయ మక్షర మితి జ్ఞాత్వా జాగరితే సుషుప్త్యవ స్థావన్న ఇవ యద్యచ్ఛ్రుతం యద్యద్దృష్టం తత్త త్సర్వమవిజ్ఞాత మివ యోవసే త్తస్య స్వప్నావస్థాయా మపి తాదృగవస్థా భవతి స జీవన్ముక్త ఇతి వదంతి సర్వశ్రుత్యర్థ ప్రతిపాదనమితి తస్యైవ ముక్తి రితి [8]

తా:- జాగ్రత్ స్వప్నసుషుప్తి అవస్థాభేదములతో ఏకరూపుడుగానున్న ఆత్మ జాగ్రదవస్థలో విశ్వుడుగను, స్వప్నావస్థలో తైజసుడుగను, సుషుప్తిలో ప్రాజ్ఞుడుగను అనుచున్నాడు. కార్యభేదమువలన కారణభేదము ఏర్పడుచున్నది. అందువలన కార్యరూప జీవాత్మభేదమువలన కారణరూప ఈశ్వరభేదము ఆయా అవస్థలననుసరించి యేర్పడుచున్నది. (విరాట్టు, హిరణ్యగర్భుడు, అవ్యాకృతుడు) కర్మేంద్రియములు, జ్ఞానేంద్రియములు, అంతరింద్రియములుచేరి మొత్తము 14 ఇంద్రియములు గలవు. ఆయా యింద్రియములలో అంతరింద్రియవృత్తులు బాహ్యేంద్రియ వృత్తులకు ఉపాదానకారణములు. అంతరింద్రియవృత్తిలేనిదే బాహ్యేంద్రియవృత్తి కలుగదు. మనోబుద్ధి చిత్తాహంకారములు నాలుగు అంతరముగా జనించు వృత్తులు. ఆయా వృత్తుల భేదము ప్రకారమే చేష్టలలో భేదముకనిపించుచున్నది.ఇప్పుడు జీవుని స్థానములనుగూడ తెలుపుచున్నారు. ఈ జీవుడు జాగ్రత్ అవస్థలో నేత్రములయందును, స్వప్నావస్థలో కంఠమునందును, సుషుప్తిలో హృదయమునందును, తురీయావస్థలో సహస్రారముందును, నివాసముగా నుంటున్నాడు. తురీయావస్థ నశించనిది. తురీయాత్మ అక్షరుడు. అవస్థలు మార్పుచెందుచుండును. సమాధి మార్పులేనిది. ఏకరూపముతో ప్రకాశించునది అని తెలిసికొని జీవుడు జాగ్రదవస్థయందును, సుషుప్తిలోను, ఏమియు తెలియనివానివలె ప్రపంచాతీతుడై నివసించును. అట్టి జీవుడు స్వప్నావస్థయందుగూడ ప్రపంచాతీతుడుగనే యుండును. ఈ ప్రకారము 3 అవస్థలయందును స్వరూపజ్ఞానముగలవాడగును. అట్టివాడే జీవన్ముక్తుడు. అట్టి జీవన్ముక్తునికే మోక్షముకలదని సకల వేదార్థములును ప్రవచించుచున్నవి.

మం.శ్లో॥భిక్షుర్నైహికాముష్మికా పేక్షా యద్యపేక్షాఽస్తిచే త్తదనురూపో భవతి స్వరూపానుసంధాన వ్యతిరిక్తాన్య శాస్త్రాభ్యాసై రుష్ట్ర కుంకుమ భారవద్వ్యర్థో నయోగశాస్త్ర ప్రవృత్తి ర్న సాంఖ్య శాస్త్రాభ్యాసో నమంత్ర తంత్రవ్యాపార ఇతరశాస్త్ర ప్రవృత్తి ర్యతే రస్తిచే చ్ఛవాలంకారవ చ్చర్మకారవ దతి విదూర కర్మాచారవిద్యాదూరో నప్రణవకీర్తనపరో యద్యత్కర్మకరోతి తత్తత్ఫలమనుభవతి ఏరండతైల ఫేనవ దతస్సర్వం పరిత్యజ్య తత్ప్రసక్తం మనోదండం కరపాత్రం దిగంబరం దృష్ట్వా పరివ్రజేద్భిక్షుః, బాలోన్మత్త పిశాచవన్మరణం జీవితం వా నకాంక్షేత కాలమేవ ప్రతీక్షేత నిర్దేశ భృతకన్యాయేన పరివ్రాడితి, తితిక్షా జ్ఞాన వైరాగ్య శమాది గుణవర్జితః, భిక్షామాత్రేణ జీవీ స్యాత్సయతి ర్యతి వృత్తిహా [౧]

తా:- ఇహపరలోక భోగములయందు ప్రీతిగలవాడు. భిక్షువుకాలేదు. అతనికి ఎట్టి ఆపేక్షయుండునో అందుకు తగిన ఫలము కలుగుచున్నది.— బ్రహ్మాను సంధానముకంటె పరమగు శాస్త్రాభ్యాసము ఒంటె కుంకుమ బరువును మోయురీతిగా వ్యర్థమే యగును. అట్లే యోగశాస్త్రప్రవేశము, సాంఖ్యశాస్త్రాభ్యాసము, మంత్రతంత్ర వ్యాసంగము మొదలైనవన్నియు యతికి ఉన్న యెడల అవి శవమునకుచేయు అలంకారమువలె వ్యర్థమేయని తెలియవలెను.— యోగవిద్యలయందు, శాస్త్రాభ్యాసములయందు పారంగతుడు కాగూడదు. మంత్రతంత్ర విద్యలయందును రమించగూడదు. భౌతిక విద్యలయందు ప్రవృత్తిగల భిక్షువు శవాలంకారమువలెను, చర్మము కుట్టువానివలెను, కర్మాచారమునకు శాస్త్రమునకు దూరుడగుచున్నాడు. అట్టివాడు ఓంకారమును పలుకగూడదు. ఎవరు ఏవిధమగు కర్మలను చేయుచున్నారో అందుకు తగిన ఫలములనే పొందుచున్నారు. అందువలన ఆముదమునందలి నురుగువలె సర్వమును విసర్జించి, మనస్సును దండముగా చేసికొని, హస్తమును పాత్రగా నుపయోగించుకొనుచు దిగంబరుడై సంచరించవలెను.— యతి బాలునివలెను, పిచ్చివానివలెను, పిశాచమువలెను మెలగుచు మరణమునుగాని, జీవితమునుగాని కోరక, కేవలము కాలమునే ఎదురుచూడవలెను. రాజాజ్ఞను భృత్యుడు పాటించు రీతిగా తన దేహమును విడిచిపెట్టు సమయమును నిరీక్షించుచుండవలెను. తితీక్ష, జ్ఞాన, వైరాగ్య, శమాది లక్షణములను కలిగియుండక భిక్షాన్నమును భుజించు లక్షణమొక్కటి మాత్రముకలవాడు యతికాదు. అట్టివాడు యతి వృత్తిని పాడుచేసినవాడగుచున్నాడు.

మం.శ్లో॥నదండ ధారణేన నముండనేన వేషేణ నదంభాచారేణ ముక్తిః। జ్ఞానదండో ధృతో యేన ఏకదండీ సఉచ్యతే, కాష్ఠదండో ధృతో యేన సర్వాశీ జ్ఞానవర్జితః, స యాతి నరకాన్ఘోరాన్, మహారౌరవ సంజ్ఞితాన్॥ ప్రతిష్ఠా సూకరీ విష్ఠా సమాగీతా మహర్షిభిః, తస్మా దేనాం పరిత్యజ్య కీటవత్పర్యటే ద్యతిః॥ అయాచితం యథాలాభం భోజనాచ్ఛాదనం భవేత్, పరేచ్ఛయాచ దిగ్వాసాః స్నానం కుర్యా త్పరేచ్ఛయా స్వప్నేఽపి యో హి యుక్తస్స్యా జ్జాగ్రతీవ విశే

షతః, ఈదృక్చేష్టః స్మృతః శ్రేష్ఠో వరిష్ఠో బ్రహ్మవాదినామ్॥ అలాభేన విషాదీస్యాల్లాభే చైవ నహర్షయేత్। ప్రాణయాత్రికమాత్ర స్స్యాన్మాత్రాసంగాద్వినిర్గతః॥ అభిపూజితలాభాంశ్చ జుగుప్సేతైవ సర్వశః, అభిపూజితలాభైస్తు యతిర్ముక్తోఽపి బధ్యతే [10]

తా:- కేవలము దండమును ధరించుట చేతగాని, ముండనముచేతగాని, కాషాయాంబరవేషము చేతగాని మోక్షము లభించదు.—జ్ఞానదండమును ధరించినవాడే ఏకదండి సన్యాసి. జ్ఞాన వర్జితుడగు సన్యాసి సర్వాశాపూరితుడై దండమును మాత్రము హస్తమున ధరించువాడు ఘోరములగు రౌరవాది నరకములను పొందుచున్నాడు.—కీర్తి ప్రతిష్ఠలు పంది మలముతో సమానములని మహర్షులుచెప్పిరి, కాబట్టి యతి కీర్తి ప్రతిష్ఠలనువీడి కీటకమువలె సంచరింపవలయును.— అయాచితముగా లభించిన భోజన వస్త్రములను తీసికొనవలెను. ఇతరుల ఇష్టప్రకారమే వస్త్రములు మార్చుట, స్నానము చేయుట జరుగవలెను. ఏ బ్రహ్మనిష్ఠుడు స్వప్నమందును, జాగ్రత్తునందు వలె ధ్యానశీలుడై విచారణాశీలుడై యుండునో, అట్టివాడు బ్రహ్మవాదులలో శ్రేష్ఠుడుగా పరిగణింపబడుచున్నాడు.— వస్తువు లభించనియప్పుడు దుఃఖించగూడదు. లభించినప్పుడు సంతుష్టుడుకాగూడదు. ప్రాణధారణకు అవసరమగు పనులయందుమాత్రము సంబంధ కార్యములయందు ప్రవర్తించుచున్న వాడై, పంచతన్మాత్రల సంబంధములేనివాడై యుండవలెను.— ఇతరులు తనను సన్మానించుటయందును, పూజించుటయందును, లాభమందును, పూర్తిగా ప్రీతిలేనివాడు కావలెను. ఎందువలననగా- పూజాలాభములవలన ముక్తుడైన యతిగూడ మరల బంధితుడగును.

మం.శ్లో॥ ప్రాణయాత్రా నిమిత్తంచేత్ వ్యంగారే భుక్తవజ్జనే, కాలే ప్రశస్తవర్ణానాం భిక్షార్థం పర్యటేద్గృహాన్, పాణిపాత్రశ్చర న్యోగీ నాసకృద్భైక్ష మాచరేత్, తిష్ఠన్భుంజ్యా చ్చరన్ భుంజ్యా న్మధ్యే నాచమనం తథా, అబ్ధీవ ధృతమర్యాదా భవంతి విశదాశయాః, నియతిం న విముంచంతి మహాంతో భాస్కరా ఇవ, ఆస్యేనతు యదాఽఽహారం గోవన్ మృగయతే మునిః, తదా సమస్స్యాత్ సర్వేషు సోఽమృతత్వాయ కల్పతే, అనింద్యం వై వ్రజన్ గేహం నింద్యం గేహంతు వర్జయేత్, అనావృతే విశేద్ద్వారి గేహేనైవా వృతే వ్రజేత్, పాంసునా చ ప్రతిచ్ఛన్న శ్శూన్యాగార ప్రతిశ్రయః, వృక్షమూలనికేతోవా త్యక్తసర్వ ప్రియాప్రియః. యత్రాస్తమితశాయీ స్యా న్నిరగ్నిరనికేతనః, యథాలబ్ధోపజీవీ స్యా న్మునిర్దాంతో జితేంద్రియః [11]

తా:- (గృహస్థులు) వంటచేసికొనిన పిమ్మట వారి భోజనానంతరము, ప్రాణయాత్ర నిమిత్తము అయిన సమయమున భిక్షాటనము చేయవలెను.—కరతల భిక్షను స్వీకరించువాడు అనేక పర్యాయములు భిక్షకుపోగూడదు.

నడచుచున్నపుడు, నిలుచున్నయప్పుడు అప్పుడికప్పుడే భక్షించవలెను. మధ్యలో ఆచమనముగూడ చేయరాదు.— నిర్మల హృదయులగు మహనీయులు సముద్రమువలె మర్యాదను దాటక యుందురు. మరియు సూర్యునివలె నియమమును వదలకయుందురు.— గోవు తన ముఖముతో ఏ రీతిగా ఆహారమును తీసికొని తిరుగుచుండునో అదే రీతిగా యతీశ్వరుడు తన నోటితోనే భోజనమును తీసికొనుచు సంచరించవలెను. అట్టి యతీశ్వరుడు సర్వప్రాణులయందును సమానముగ అమృత స్వరూపుడుగానుండును.— అసంధ్యమగు గృహమునకు మాత్రమే వెళ్ళవలెను. సంధ్యమగు గృహమునకు పోగూడదు. గృహముయొక్క తలుపు తెరిచియున్నపుడు మాత్రమే భిక్షాటనము చేయవలెను. తలుపు మూసియుండిన గృహమునకు పోగూడదు.— ధూళిధూసరితమగు గృహమునుగాని, వృక్షమూలమునుగాని ఆశ్రయించిన వాడై, ఇష్టానిష్టములు లేనివాడై యుండవలెను.— సూర్యుడస్తమించిన సమయములో అచ్చటనే పరుండవలెను. అగ్ని కార్యము, స్థిరనివాసము పనికిరాదు. లభించినదానితో తృప్తిని జెందవలెను. అట్టి దాంతుడు, జితేంద్రియుడు మాత్రమే మునీశ్వరుడు.

మం.శ్లో॥నిష్క్రమ్య వన మాస్థాయ జ్ఞానయజ్ఞో జితేంద్రియః, కాలకాంక్షీ చరన్నేవ బ్రహ్మ భూయాయ కల్పతే, అభయం సర్వభూతేభ్యో దత్వా చరతి యో మునిః, న తస్య సర్వ భూతేభ్యో భయ ముత్పద్యతే క్వచిత్, నిర్మాన శ్చానహంకారో నిర్ద్వంద్వ శ్ఛిన్న సంశయః, నైవక్రుధ్యతి నద్వేష్టి నానృతం భాషతే గిరా, పుణ్యాయతనచారీచ భూతానా మవిహింసకః, కాలే ప్రాప్తే భవే ద్భైక్షం కల్ప్యతే బ్రహ్మభూయసే॥ వానప్రస్థ గృహ స్థాభ్యాం నసంసృజ్యేత కర్హిచిత్, అజ్ఞాతచర్యాం లిప్సేత నచైనం హర్ష ఆవిశేత్, అధ్వా సూర్యేణ నిర్దిష్టః కీటవ ద్విచరే న్మహీమ్, ఆశీర్యుక్తాని కర్మాణి హింసాయుక్తాని యానిచ, లోక సంగ్రహయుక్తాని నైవకుర్యా న్న.కారయేత్ [12]

తా:- ఇంటినుండి బయలుదేరి వనము నాశ్రయించి, జ్ఞానయజ్ఞమును చేయుచున్నవాడై, జితేంద్రియుడై, కాలముకొరకు నిరీక్షించుచు సంచరించుచు పరబ్రహ్మనే పొందుచున్నాడు.— ఏముని సర్వజీవులకును అభయము నొసంగుచు చరించునో, అట్టివానికి ఏ జీవివలనను భయము కలుగదు. యతి అభిమానము లేనివాడై, అహంకార శూన్యుడై, ద్వంద్వరహితుడై, సంశయవర్జితుడై, ఎవనిని కోపింపక, ద్వేషింపక, అసత్యమాడక సంచరించును.— ఏ జీవికిని హింసచేయక ప్రవర్తించువాడును, దేవాలయములయందు నివసించువాడును, ఆకలికలిగినపుడు మాత్రమే భిక్షను స్వీకరించువాడును, నగు మునీశ్వరుడు పరబ్రహ్మ స్వరూపుడే అగుచున్నాడు.— సన్యాసి యెప్పుడును వానప్రస్థ గృహస్థులతో కలిసిమెలసి సంచరించగూడదు. ప్రచ్ఛన్నముగా సంచరించుట కోరుకొనుచుండవలెను. శబ్దాది విషయసుఖములలో సంతృప్తి చెందగూడదు. ఏ సుఖములభించినను సంతోషమును పొందరాదు.— సూర్యప్రకాశ మున్నంతవరకు భూమిపై కీటకమువలె తిరుగుచుండవలెను. ఆశీర్వాదములను చేయుట, హింసాకర్మలను చేయుట లౌకిక కార్యములనుచేయుట, ఇవన్నియు చేయించుట యతీశ్వరునకు పనికిరాదు.

మం.శ్లో॥ నాసచ్ఛాస్త్రేషు సజ్జేత నోపజీవేత జీవికామ్, అతివాదాం స్త్యజే త్తర్కాన్ పక్షం కంచన నాశ్రయేత్, న శిష్యాననుబధ్నీత గ్రంథాన్నై వాభ్యసే ద్బహూన్, నవ్యాఖ్యా ముప యుంజీత నారంభా నారభేత్ క్వచిత్, అవ్యక్తలింగోఽవ్యక్తార్థో ముని రున్మత్తబాలవత్॥ కవి ర్మూకవదాత్మానం తద్దృష్ట్యా దర్శయేన్నృణామ్, నకుర్యాన్నవదేత్కించి న్నధ్యాయే త్సాధ్వసాధువా, ఆత్మారామోఽనయావృత్త్యా విచరే జ్జడవన్మునిః, ఏకశ్చరే న్మహీ మేతాం నిస్సంగ స్సంయతేంద్రియః, ఆత్మరతి క్రీడ ఆత్మ రాత్మవాన్ త్సమదర్శనః [13]

తా:- ధర్మవిరుద్ధము ను శాస్త్రాభ్యాసమునందు రక్తికలిగి యుండగూడదు. జీవనాధార నిమిత్తము ఒక వృత్తిని నిర్వహించుచు జీవించగూడదు. వితర్కకుతర్కములు పనికిరావు; ప్రతిపక్షము నాశ్రయించగూడదు. శిష్యులను చేర్చుకొనుటకు ప్రయత్నించగూడదు. నిరంతర గ్రంథాభ్యాసమునందే కాలమును గడుపగూడదు. ప్రతివ్యాఖ్యానములను చేయగూడదు. అధిక వాక్యకలాపములయందు ప్రయత్నము పనికిరాదు.—తనయొక్క మహిమ లను సిద్ధులను గంభీరార్థములను బహిర్గతముచేయరాదు. ఉన్మత్తబాలునివలె ప్రవర్తించుచు, తననుచూచువారికి మూగ వానివలె సంచరించవలెను. (ప్రపంచవాసనలకు నవకాశమీయగూడదని అభిప్రాయము). అధిక కార్యములను చేయ గూడదు. ఇతర విషయములను ప్రవచించగూడదు. ఇది మంచిది, ఇది చెడ్డది అని ఆలోచించగూడదు. లోక విషయ ములయందు ఉదాసీనుడై సర్వదా ఆత్మారామపరుడై సంచరించవలెను. తానెప్పుడు ఒంటరిగానే తిరుగుచుండవలెను. నిస్సంగుడును, సంయతేంద్రియుడును, ఆత్మలో క్రీడించువాడును, ఆత్మరతిగలవాడును, ఆత్మ స్వరూపుడును. సమదర్శనుడును అయియుండవలెను

మం.శ్లో॥ బుద్ధో బాలకవత్క్రీడః కుశలో జడవ చ్చరేత్, వదేదున్మత్తవ ద్విద్వాన్ గోచర్యాం నైగమ శ్చరేత్, క్షిప్తోఽవమానితోఽసద్భిః ప్రబుద్ధోఽసూయితోపివా, తాడిత స్సన్నిరుద్ధోవా వృత్త్యావా పరితాపితః, విష్ఠితో మూత్రితో వాఽజ్ఞైర్బహు ధైవం ప్రకంపితః, శ్రేయ స్కామః కృచ్ఛ్రగత ఆత్మనాఽఽత్మాన ముద్ధరేత్, సమ్మాననం పరాంహానిం యోగర్ధేః కురుతే యతః। జనేనావమతోయోగీ యోగసిద్ధిం చ విందతి, తథాచరేత వై యోగీ సతాం వర్త్మనదూషయన్, జనా యథావమన్యేర న్గచ్ఛేయుర్నైవ సంగతిమ్, జరాయుజాండ జాదీనాం వాఙ్మనఃకాయకర్మభిః, యుక్తం కుర్వీత నద్రోహం సర్వ సంగాంశ్చ వర్జయేత్, కామక్రోధౌ తథా దర్పలోభమోహాదయశ్చయే, తాంస్తు దోషా న్పరిత్యజ్య పరివ్రాడ్భ య వర్జితః [14]

తా:- బుద్ధుడగు యతి సర్వజ్ఞుడై బాలునివలె క్రీడించవలెను. కుశలుడైయుండియు జడునివలె తిరుగు

చుండవలెను. బ్రహ్మజ్ఞానియైయుండి ఉన్మత్తునివలె మాట్లాడుచుండవలెను. వేదాంతవేత్తయైయుండి గోవృత్తివలె భిక్షాటనము చేయుచుండవలెను.— దుష్టులు దూరముగానెట్టి పంపించినను, అవమానించినను, వంచించినను, అసూయతో చూచినను, కొట్టినను, అడ్డగించినను, తన వృత్తినుండి తరిమివేసినను క్షమాగుణముతో సహించుకొనవలెను. మలమూత్రములతో నిండియున్నాడని అజ్ఞులు అనేక విధములుగా నిందించినను, కల్పనావాక్యములతో అవమానించినను, తనపై మలమూత్రములు విడిపించినను, శ్రేయోరూపమగు మోక్షమునపేక్షించుచు యతి సకల కష్టముల నోర్చుకొని ఆత్మోద్ధరణమును చేసికొనవలెను.— ఇతరులు తనను నిందించుట, హాని కలుగునట్లుగా ప్రవర్తించుట, ఇవన్నియు తన మేలుకే జరిగినవని భావించి, యోగయుక్తుడగు మహాత్ముడు అవమానములను సహించి యోగ సిద్ధిని పొందుచున్నాడు.— ప్రజలు తనకు అవమానమును చేయుచుండి దగ్గరకు చేరక యుండునట్లుగా ప్రవర్తించవలెను. సజ్జనుల మార్గమును దూషించక సంచరించవలెను. — మానవులకు పశుపక్ష్యాదులకు త్రికరణములతో ద్రోహమును చేయకయుండవలెను. యోగయుక్తుడై సర్వసంగవర్జితుడుకావలెను.— కామక్రోధాది అరిషడ్వర్గములకు లోనుగాక, భయరహితుడై పరివ్రాజకుడుగా సంచరించవలెను.

మం.శ్లో॥ భైక్షాశనంచ మౌనత్వం తపో ధ్యానం విశేషతః, సమ్యగ్ జ్ఞానంచ వైరాగ్యం ధర్మోయం భిక్షుకే మతః, కాషాయవాసా స్సతతం ధ్యానయోగపరాయణః, గ్రామాంతే వృక్షమూలే వా వసే ద్దేవాలయేఽపివా, భైక్షేణ వర్తయేన్నిత్యం నైకాన్నాశీ భవే త్క్వచిత్, చిత్తశుద్ధి ర్భవే ద్యావ త్తావన్నిత్యం చరే త్సుధీః, తతః ప్రవ్రజ్య శుద్ధాత్మా సంచరే ద్యత్ర కుత్రచిత్, బహిరంతశ్చ సర్వత్ర సంపశ్యన్ హి జనార్దనమ్, సర్వత్ర విచరే న్మౌనీ వాయువ ద్వీతకల్మషః, సమదుఃఖసుఖః క్షాంతో హస్తప్రాప్తంచ భక్షయన్, నిర్వైరేణ సమం పశ్యన్ ద్విజ గోఽశ్వ మృగాదిషు, భావయ న్మనసా విష్ణుం పరమాత్మాన మీశ్వరమ్, చిన్మయం పరమానందం బ్రహ్మైవాహ మితి స్మరన్, జ్ఞాత్వైవం మనోదండం ధృత్వా ఆశానివృత్తో భూత్వా ఆశాంబరధరో భూత్వా సర్వదా మనోవాక్కాయకర్మభి స్సర్వ సగ్ంసార ముత్సృజ్య ప్రపంచావాఙ్ముఖః స్వరూపానుసంధానేన భ్రమరకీటన్యాయేన ముక్తో భవతీత్యుపనిషత్ [15]

తా:- భిక్షాన్నమును భుజించుట, మౌనముగానుండుట, అధికముగా తపోధ్యానాదుల నాచరించుట, సమ్యక్ జ్ఞానముకలిగియుండుట, వైరాగ్యము కలిగియుండుట, భిక్షుకునియొక్క ధర్మములుగానున్నవి.— సర్వదా ధ్యానయోగ తత్పరుడై, కాషాయవస్త్రమును ధరించి, ఊరికి బయటగాని వృక్షమూలమునగాని, దేవాలయములోగాని, నివాసము చేయవలెను.— ఎల్లప్పుడు భిక్షాటనము చేయుచుండవలెను. ఒకే గృహము దగ్గర భుజించగూడదు. మనస్సు పరిశుద్ధమగు వరకు ఈరీతిగా సంచరించుచుండవలెను.— చిత్తశుద్ధికలిగిన పిమ్మట దోషరహితుడై ఎచ్చటనైనను సంచారము చేయవచ్చును. మునీశ్వరుడు బాహ్యమున, అభ్యంతరమున అంతటను జనార్దనుని (పరమాత్మను) దర్శించుచు, సుఖ దుఃఖములను సమానముగ భావించుచు, క్షమాశీలుడై కరపాత్రమునందు దొరికినదానిని భుజించుచు, వాయువువలె

నిష్కల్మషులై అంతటను సంచరించవలయును.—బిక్షువు విరోధములేనివాడై, ద్విజులు, గోవులు, గుఱ్ఱములు, మృగములు మొదలైనవానిని ప్రీతితో, సమదృష్టితో దర్శించుచు, మనస్సుతో విష్ణువు, ఈశ్వరుడునగు పరమాత్మను ధ్యానించుచు నుండవలెను.— నిర్వైరుడై బ్రాహ్మణునియందును, ఆవు, అశ్వము, మృగము మున్నగు జంతువుల యందును, సమానముగానున్న పరమాత్మను దర్శించుచున్నవాడై, సర్వమును నియమించు పరబ్రహ్మమును సర్వదా సంభాషించుచు, చిద్రూప పరమానందమగు పరమాత్మయే తానని అనుభవించుచు, పరబ్రహ్మైక్య జ్ఞానముతో ప్రకాశించుచు, మనోదండమును స్వీకరించి, సర్వవాంఛావర్జితుడై, త్రికరణములలోను సకల సంసార వాసనలను త్యజించినవాడై, లౌకిక భోగవిరక్తుడై, స్వస్వరూపాను సంధానపరుడై యుండువాడే మోక్షమును పొందును. ఇదియే ఉపనిషత్తు.

## షష్ఠోపదేశః

మం.శ్లో॥ అథ నారదః పితామహ మువాచ - భగవన్ తదభ్యాసవశాత్ భ్రమరకీటన్యాయవత్తదభ్యాసః కథమితి, త మాహ, పితామహస్సత్యవాక్ జ్ఞానవైరాగ్యాభ్యాం విశిష్టదేహావశిష్టో వసేత్, జ్ఞానం శరీరం వైరాగ్యం జీవనం విద్ధి శాంతి దాంతీ నేత్రే మనో ముఖం బుద్ధిః కళా పఞ్చవింశతితత్వాన్యవయవాన్యవస్థా పంచమహాభూతాని కర్మభక్తిజ్ఞాన వైరాగ్యాని శాఖా జాగ్రత్ స్వప్న సుషుప్తి తురీయావస్థా శ్చతుర్దశకరణాని పంక స్తంభాకారాణీతి, ఏవమపి నావ మపి పంకం కర్ణధార ఇవ యంతేవ గజం స్వబుద్ధ్యా స్వవశీకృత్యాస్మ ద్వ్యతిరిక్తం సర్వం కృతకం నశ్వర మితి మత్వా విరక్తః పురుష స్సర్వదా బ్రహ్మాహ మితి వ్యాహరే న్నాన్యత్కించి ద్వేదితవ్యం స్వవ్యతిరేకేణ జీవన్ముక్తో వసేత్ కృత కృత్యో భవతి న నాహం బ్రహ్మేతి వ్యవహరే త్కింతు బ్రహ్మా హమస్మీ త్యజస్రం జాగ్రత్స్వప్న సుషుప్తిషు తుర్యావస్థాం ప్రాప్య తుర్యాతీతత్వం వ్రజేత్ [1]

తా:- మరల నారదుడు తన తండ్రియగు బ్రహ్మదేవునితో నిట్లు చెప్పెను. భగవంతా! స్వస్వరూపాను సంధానమును అభ్యసించుటవలన మోక్షమని తెలిపియున్నారుగదా! భ్రమరకీటకన్యాయము ప్రకారము ఆ స్వరూపాను సంధానమును ఏ రీతిగా అభ్యాసము చేయవలెను? అని ప్రశ్నించెను. ఆ నారదమహర్షికి బ్రహ్మదేవుడు ఈ రీతిగా బోధించుచున్నాడు. సత్యవాక్పాలకుడై, జ్ఞానవైరాగ్యసహితుడై, కేవలము శరీరము మాత్రము మిగిలినవాడై (సర్వసంగ పరిత్యాగియై) జీవించవలెను. అనగా జ్ఞానమే దేహముగా, వైరాగ్యమే జీవనముగా గ్రహించుము. అట్టి ఆత్మజ్ఞానికి శాంతిదాంతులే నేత్రములు. మనస్సే ముఖము. ప్రజ్ఞయే (బుద్ధియే) విద్య. పృథివ్యాది 25 తత్త్వములు అంగములు. పంచమహాభూతములే అవస్థలు. కర్మ భక్తి జ్ఞానవైరాగ్యములు శిరస్సు (అగ్రభాగము). జాగ్రత్ స్వప్న

సుషుప్తి తురీయావస్థలు బాహ్యేంద్రియ అంతరేంద్రియాదులగు 14 ఇంద్రియములు; ఇవన్నియు పంక(బురద) స్తంభముల ఆకారముతో జడములైయుండి సాధనములగుచున్నవి.— ఈ విధముగా విచారణచేసి బురదలో కూరుకొన్న పడవను నావికునివలెను, మదగజమును మావటివానివలెను, స్వబుద్ధితో దేహేంద్రియ సంఘాతమును వశముచేసికొని, తన స్వరూపముకంటె అన్యమైనదంతయు కల్పితమనియు నశించునదనియు గ్రహించి, విరక్తమానవుడై ప్రవర్తించవలెను. తాను సర్వదా ఆ శుద్ధ నిర్గుణ పరమాత్మయేయని భావించుచుండవలెను. తనకంటె అన్యమైనది తెలిసికొనదగినది మరొకటిలేదు. తనను మాత్రమే తెలిసికొనవలెను. ఇట్టి ఆత్మస్వరూపుడగు జీవన్ముక్తుడు కృతకృత్యుడు. యతి "నేను బ్రహ్మనుకాను" అని ఎప్పుడూ తలంచగూడదు. 3 అవస్థలలోను తాను ఆత్మయే అయియున్నానను నిశ్చయముతో నుండవలెను. తురీయావస్థయను సమాధి ననుభవించి, తురీయాతీతమగు పరబ్రహ్మను చేరవలెను.

మం.శ్లో॥దివం జాగ్రన్నక్తం స్వప్నం సుషుప్తమర్ధరాత్రం గతమిత్యేకావస్థాయాం చతస్రోఽవస్థాస్వేకైక కరణాధీనానాం చతుర్దశ కరణానాం వ్యాపారాశ్చక్షురాదీనాం చక్షుషో రూపగ్రహణం శ్రోత్రయో శ్శబ్దగ్రహణం జిహ్వాయా రసాస్వాదనం ఘ్రాణస్య గంధగ్రహణం వచసో వాగ్వ్యాపారః పాణే రాదానం పాదయో స్సంచారః పాయో రుత్సర్గ ఉపస్థస్యానందగ్రహణం త్వచః స్పర్శగ్రహణం తదధీనా చ విషయగ్రహణా బుద్ధిః బుద్ధ్యా బుధ్యతి చిత్తేన చేతయత్యహంకారేణాహంకరోతి విసృజ్య జీవ ఏతాం దేహాభిమానేన జీవో భవతి [2]

తా:- పగలు జాగ్రదవస్థలోను, రాత్రి స్వప్నావస్థలోను, అర్ధరాత్రము సుషుప్తిదశలోను గడచిపోవుచున్నవి. ఆ పిమ్మట తురీయావస్థనుచేరి తురీయాతీతుడుకావలెను. మరియు ఒకే అవస్థలో 4 అవస్థలుకలవు. ఒక్కొక్క కార్యమునకు సాధనములైన నేత్రాది 4 ఇంద్రియములకు వేరు వేరుగా వ్యాపారములున్నవి. నేత్రములకు రూపదర్శనము, కర్ణములకు శబ్దములను వినుట, నాలుకకు రుచిచూచుట, ముక్కునకు వాసనచూచుట, వాక్కునకు మాట్లాడుట, హస్తములకు పదార్థములను గ్రహించుట, పాదములకు నడచుట, గుదమునకు మలమును అపానమును విసర్జించుట, ఉపస్థకు రతిసుఖానందమును అనుభవించుట, చర్మమునకు స్పృశించుట మరియు శబ్దాది విషయములను, వాగాదివ్యాపారములను గ్రహించునట్టి మనస్సు ఈ 10 ఇంద్రియములకు అధీనమైయున్నది. అందువలన జీవుడు బుద్ధితో తెలిసికొనుచున్నాడు. చిత్తముతో చింతించుచున్నాడు. అహంకారముతో అహంకరించుచున్నాడు. ఈ యింద్రియము లన్నింటికి విలక్షణుడగు జీవుడు శరీరాభిమానమువలన జీవత్వభావమును పొందుచున్నాడు.

మం.శ్లో॥గృహాభిమానేన గృహస్థ ఇవ శరీరే జీవ స్సంచరతి ప్రాగ్దళే పుణ్యవృత్తి రాగ్నేయ్యాం నిద్రాలస్యే దక్షిణాయాం క్రౌర్యబుద్ధి ర్నైరృత్యాం పాపబుద్ధిః పశ్చిమే క్రీడారతి ర్వాయవ్యాం గమనే బుద్ధి రుత్తరే శాంతి రీశాన్యే జ్ఞానం కర్ణికాయాం వైరాగ్యం

కేసరేష్వాత్మ చింతా ఇత్యేవం వక్త్రం జ్ఞాత్వా జీవదవస్థా ప్రథమం జాగ్రద్ద్వితీయం స్వప్నం, తృతీయం సుషుప్తం, చతుర్థం తురీయం, చతుర్భిర్విరహితం తురీయాతీతం, విశ్వతైజస ప్రాజ్ఞ తటస్థ భేదై రేకఏవ ఏకో దేవ స్సాక్షీ నిర్గుణశ్చ తద్బ్రహ్మాహ మితి వ్యాహరేన్నో చే జ్జాగ్రదవస్థాయాం జాగ్రదాది చతస్రోఽవస్థాః స్వప్నే స్వప్నాది చతస్రోఽవస్థాస్సుషుప్తే స్సుషుప్త్యాది చతస్రోఽవస్థా స్తురీయే తురీయాది చతస్రోఽవస్థా న త్వేవం తురీయాతీతస్య నిర్గుణస్య స్థూలసూక్ష్మకారణరూపై ర్విశ్వ తైజస ప్రాజ్ఞేశ్వరై స్సర్వావస్థాసు సాక్షిత్వేనైక ఏవావతిష్ఠతే [3]

తా:- గృహములో నివసించునతడు గృహముయొక్క అభిమానముతో జీవించు రీతిగా, దేహములోనున్న ఈ జీవుడు దేహాభిమానముతోనే సంచరించుచున్నాడు. జీవునియొక్క ముఖపద్మము అష్టదళములు గలిగియున్నది. అదియే హృదయకమలము. హృదయపద్మములో జీవుడు సంచారముచేయుచున్నాడు. జీవునియొక్క అనుభవమును తెలుపుచున్నారు. 1) తూర్పుదిక్కులోనున్న దళమునందు పుణ్యానుభవము. 2) ఆగ్నేయ దళమునందు నిద్రాలస్యములు, 3) దక్షిణదళమునందు క్రూరచింతన, 4) నైఋతి దళమునందు పాపబుద్ధి, 5) పశ్చిమదళమునందు క్రీడాభిలాష, 6) వాయవ్యదళమునందు సంచరించవలెనను సంకల్పము, 7) ఉత్తరదళమునందు శాంతి, 8) ఈశాన్య దళమునందు జ్ఞానము, జీవునకు కలుగుచున్నవి. ఇదే రీతిగా పద్మముయొక్క మధ్యనున్న మేరయందున్నప్పుడు వైరాగ్యము, కింజల్కములయందున్నప్పుడు బ్రహ్మచింతయు జీవునకుకలుగును. ఈ రీతిగా జీవుని సంచారనిలయమగు ద్వారమును తెలిసికొనవలెను. జీవునికి మొదటి అవస్థజాగ్రత్తు, రెండవది స్వప్నము, మూడవది సుషుప్తి, నాలుగవది తురీయము. ఈ 4 అవస్థలు దాటిన పిమ్మట తురీయాతీతము. తురీయాతీతములోనున్న పరబ్రహ్మము తేజోవంతుడై జాగ్రత్ స్వప్న సుషుప్తి తురీయావస్థలకు అభిమానులగు విశ్వతైజస ప్రాజ్ఞ తటస్థులుగా నివసించుచు సాక్షిగా నిర్గుణుడైయున్నాడు. అతడే పరమాత్మ. ఆ పరమాత్మయే నేనని తెలిసికొనవలెను. లేదా ఈ విశేష ప్రకారముగానైనను తెలిసికొనవలెను. జాగ్రదవస్థయందు: 1) జాగ్రత్ జాగ్రత్. 2) జాగ్రత్ స్వప్నము, 3) జాగ్రత్సుషుప్తి 4) జాగ్రత్తురీయము అనియు, స్వప్నావస్థయందు: 1) స్వప్నజాగ్రత్, 2) స్వప్నస్వప్నము, 3) స్వప్నసుషుప్తి. 4) స్వప్నతురీయము అనియు, సుషుప్తి అవస్థయందు: 1) సుషుప్తి జాగ్రత్, 2) సుషుప్తి స్వప్నము, 3) సుషుప్తి సుషుప్తి, 4) సుషుప్తి తురీయము అనియు, తురీయావస్థయందు: 1) తురీయ జాగ్రత్, 2) తురీయ స్వప్నము, 3) తురీయ సుషుప్తి, 4) తురీయ తురీయము అనియు ప్రతి అవస్థలోను 4, 4 అవాంతరావస్థలుగలవు. ఈ యవస్థలన్నియు తురీయాతీతుడగు నిర్గుణపరబ్రహ్మకు లేవు. స్థూల సూక్ష్మకారణ మహాకారణ దేహములకు అభిమానులగు విశ్వ, తైజస, ప్రాజ్ఞ ఈశ్వర భేదములతో ఒకే ఆత్మ అవస్థలయందును సాక్షిగా ప్రకాశించుచున్నాడు.

మం.శ్లో॥ ఉత తటస్థో ద్రష్టా తటస్థో నద్రష్టా ద్రష్టృత్వా న్న ద్రష్టైవ కర్తృత్వ భోక్తృత్వా

హంకారాదిభిః స్పృష్టో జీవో జీవేతరో నస్పృష్టో జీవోఽపి నస్పృష్ట ఇతిచేన్న జీవాభిమానేన క్షేత్రాభిమానశ్శరీరాభిమానేన జీవత్వం జీవత్వం ఘటాకాశమహాకాశ వద్వ్యవధాన మస్తి వ్యవధానవశాదేవ హంసస్సోఽహ మితి మంత్రేణో చ్ఛ్వాస నిశ్వాసవ్యపదేశేనానుసంధానం కరోతి ఏవం విజ్ఞాయ శరీరాభిమానం త్యజేన్న శరీరాభిమానీ భవతి సఏవ బ్రహ్మే త్యుచ్యతే॥ త్యక్తసంగో జితక్రోధో లఘ్వాహారో జితేంద్రియః, పిధాయ బుద్ధ్యా ద్వారాణి మనోధ్యానే నివేశయేత్ [4]

తా:. లేదా మధ్యవర్తి, సమస్తము దర్శించువాడు (ద్రష్ట) అగును, అట్లు భావించుటకు వీలుకాదు. అతడు దృష్టకాడు. ద్రష్ట సర్వమును దేహేంద్రియాది దృశ్యజాతమంతయు తెలిసికొనుచున్నాడు. అందువలన ద్రష్టృత్వము ఆ తటస్థునికి సంభవించుటవలన, తటస్థుడనబడు తురీయావస్థ సాక్షిచైతన్యము ద్రష్టకాలేదు. కర్తృత్వ భోక్తృత్వ అహంకారాదులతోనిండిన జీవుడే ద్రష్టయగునుగదా. లేదా ఆత్మయే ద్రష్ట అని చెప్పినచో దానివెంట దర్శన దృశ్యములుగూడ నున్నవిగదా. అందువలన ఆత్మ త్రిపుటీరహితుడు. అట్టి పరబ్రహ్మమే జీవత్వములేనివాడు జీవుడు గూడ అహంకార రహితుడని వచించుటకు వీలుకాదు. దేహాభిమానముగలవాడే జీవుడుగనుక అహంకారాదులు జీవునికి కలవు. మరియును ఘటాకాశ మహాకాశములవలె జీవత్వ ఈశ్వరత్వములకు భేదమున్నది. కావున జీవుడు ఉచ్ఛ్వాస నిశ్వాస రూపములతో సోఽహమను అజపగాయత్రిని సర్వదా జపించుచునేయున్నాడు. ఈ రీతిగా గ్రహించి దేహాభిమానమును త్యజించవలెను. దేహాభిమానరహితుడే పరమాత్మ అగును.— నిస్సంగుడై, జితక్రోధుడై మితాహారుడై జితేంద్రియుడై బుద్ధితో 9 ద్వారములను బంధించి, మనస్సును పరబ్రహ్మ ధ్యానమునందు నిలుపవలెను.

మం.శ్లో॥శూన్యేష్వేవావకాశేషు గుహాసు చ వనేషుచ, నిత్యయుక్త స్సదాయోగీ ధ్యానం సమ్య గుపక్రమేత్, ఆతిథ్య శ్రాద్ధ యజ్ఞేషు దేవయాత్రోత్సవేషుచ, మహాజనేషు సిద్ధ్యర్థీ న గచ్ఛేద్యోగ విత్క్వచిత్, యథైనమవమన్యంతే జనాః పరిభవంతిచ, తథా యుక్తశ్చ రేద్యోగీ సతాం వర్త్మ న దూషయేత్, వాగ్దండః కర్మదండశ్చ మనోదండశ్చ తే త్రయః, యస్యైతే నియతా దండా స్స త్రిదండీ మహాయతిః, విధూమేచ ప్రశాంతేఽగ్నౌ యస్తు మాధుకరీం చరేత్, గృహేచ విప్రముఖ్యానాం యతి స్సర్వోత్తమః స్మృతః, దండం భిక్షాం చ యః కుర్యాత్ స్వధర్మే వ్యసనం వినా, యస్తిష్ఠతి న వైరాగ్యం యాతి నీచయతిర్హి సః, యస్మిన్ గృహే విశేషేణ లభే ద్భిక్షాం చ వాసనాత్, తత్ర నో యాతి నో భూస్స యతి ర్నేతరస్స్మృతః, యశ్శరీరేంద్రియాదిభ్యః విహీనం సర్వసాక్షిణమ్,

పారమార్థిక విజ్ఞానం సుఖాత్మానం స్వయం ప్రభమ్ పరతత్త్వం విజానాతి సో౽తివర్ణాశ్రమీభవేత్, సర్వాశ్రమాదయో దేహే మాయయా పరికల్పితాః [5]

తా:- జనసంచారములేని ప్రదేశములయందును, తన అనుష్ఠానమునకు అనుకూల ప్రదేశములయందును, కొండగుహలయందును, వనములయందును, నిత్యయుక్తుడగు యోగి సర్వదా బ్రహ్మాత్మైక్యధ్యానమును చక్కగా అభ్యాసము చేయుటకు ఉపక్రమించవలెను. యోగీశ్వరుడు. ఆతిథ్యమునిచ్చు స్థలములకు, శ్రాద్ధయజ్ఞములకు, దేవోత్సవయాత్రోత్సవములకు, మహాజన సంచారమున్నచోట్లకు ఎప్పుడును పోగూడదు. యోగియగునతడు నిరంతర యోగాభ్యాసన శీలుడై యుండవలెను. జనులు అవమానించు విధమున తిరస్కరించు విధమున ప్రవర్తించవలెను. సత్పురుష్ల మార్గమును నిందించగూడదు. ఇతరులనుండి అవమాన తిరస్కారములనే కాంక్షించుచుండవలెను. వాగ్దండము, కర్మదండము, మనోదండము ఈ 3 దండములు నియమముగాకలవాడు త్రిదండి సన్యాసి. వాక్ నియమము, మనోనియమము, కర్మానుష్ఠానము యతికి నియమములు.—అగ్ని చల్లారిన పిమ్మట పొగలేకుండపోయిన పిమ్మట (వంట పూర్తి అయిన పిమ్మట) విప్రోత్తముల గృహములయందు మాధుకర వృత్తితో భిక్షాటనము చేయునతడు ఉత్తమయతి.— ఎవడు ధర్మానుష్ఠానమునందు ప్రీతిలేనివాడో, ఇతరులను బాధించుచు భిక్షాటనము చేయుచున్నాడో, వైరాగ్యరహితుడో, ఆతడు నీచుడు; యతికాడు.— అధిక పరిచయమున్నందున ఎవని గృహములో అధికముగా భిక్ష లభించునో అట్టి గృహములకు మరల మరల పోగూడదు. ఇతరత్రా భిక్షాటనము చేయుచుండవలెను. అట్టి వైరాగ్యనిధియే యతీశ్వరుడు.—ఏజ్ఞాని దేహేంద్రియరహితమైనదియు, సర్వసాక్షియు, యథార్థవిజ్ఞానరూపియు, సుఖస్వరూపమైయున్నదియు, స్వయం ప్రకాశమునగు బ్రహ్మతత్త్వమును తెలిసికొనుచున్నాడో, ఆ జ్ఞానియే వర్ణాశ్రమాతీతుడగు పరమయోగిరాజు. మాయవలన శరీరమునందు వర్ణాశ్రమాదికర్మములు కల్పించబడినవి. ఆ పరబ్రహ్మకులేవు.

మం. శ్లో॥ నాత్మనో బోధరూపస్య మమత్వే సంతి సర్వదా, ఇతియో వేదవేదాంతై స్సో౽తివర్ణాశ్రమీ భవేత్, యస్య వర్ణాశ్రమాచారో గళితః స్వాత్మదర్శనాత్ సవర్ణాశ్రమాం త్సర్వా నతీత్య స్వాత్మని స్థితః, యో౽తీత్య స్వాశ్రమాన్ సర్వానాత్మన్యేవ స్థితః పుమాన్, సో౽తి వర్ణాశ్రమీ ప్రోక్తస్సర్వ వేదార్థవేదిభిః, తస్మాదన్యగతావర్ణా ఆశ్రమాఅపి నారద॰ ఆత్మ న్యారోపితాస్స ర్వే భ్రాన్త్యా తేనాత్మ వేదినా, నవిధిర్నని షేధశ్చ నవర్జ్యా వర్జ్య కల్పనా, బ్రహ్మవిజ్ఞానినామ స్తి తథా నాన్యచ్చ నారద [6]

తా:- ఆత్మరూపుడను, బోధరూపుడను, అట్టి నాకు వర్ణాశ్రమాది ధర్మములు ఎన్నడునులేవు. ఈ రీతిగా ఏతత్త్వవేత్త వేదాంతశాస్త్రబోధతో తెలిసికొనుచున్నాడో, అట్టి యోగియే వర్ణాశ్రమాతీతుడు.— ఎవడు స్వీయాత్మను దర్శించినందున, వర్ణాశ్రమాచార రహితుడై యున్నాడో, అట్టి మహాత్ముడే సమస్త వర్ణాశ్రమములను అతిక్రమించి

పరబ్రహ్మయందే నివసించుచున్నాడు. ఎవడు వర్ణాశ్రమధర్మములకు అతీతుడై పరబ్రహ్మరూపమగు స్వస్వరూపస్థితిలో వసించుచున్నాడో. అతడే వర్ణాశ్రమాతీతస్థితిలోనున్నాడని సర్వవేదార్థవేదులు తెలుపుచున్నారు.— నారదా! అతివర్ణాశ్రమి యొక్క స్థితి ఆ రీతిగా నుండుటవలన ఆత్మస్వరూపవేత్తయగు జ్ఞాని, శరీరధర్మములైన వర్ణాశ్రమాదులు నాత్మయందు భ్రాంతితో కల్పితములై యున్నవని నిశ్చయించియున్నాడు. నారదా! బ్రహ్మజ్ఞానులకు విధినిషేధములు త్యజింపదగినవి. ఇది పనికిరాదు అను భేదకల్పనలు జ్ఞానికిలేవు. అట్లే ఆత్మస్వరూపుడగు జ్ఞానికి అన్యవస్తువు లేవియులేవు.

మం.శ్లో॥ విరజ్య సర్వభూతేభ్య ఆవిరించిపదాదపి, ఘృణాం విపాట్య సర్వస్మిన్ పుత్ర మిత్రాది కేష్వపి, శ్రద్ధాళుర్ముక్తిమార్గేషు వేదాంతజ్ఞానలిప్సయా, ఉపాయనకరో భూత్వా గురుం బ్రహ్మవిదం వ్రజేత్, సేవాభిః పరితోష్యైనం చిరకాలం సమాహితః, సదా వేదాంతవాక్యార్థం శృణుయా త్సు సమాహితః, నిర్మమో నిరహంకార స్సర్వసంగ వివర్జితః సదా శాంత్యాది యుక్తస్సన్ ఆత్మన్యాత్మాన మీక్షతే, సంసారదోషదృష్ట్యైవ విరక్తిర్జాయతే సదా విరక్తస్య తు సంసారా త్సన్న్యాస స్స్యా న్నసంశయః, ముముక్షుః పరహంసాఖ్య స్సాక్షా న్మోక్షైక సాధనమ్, అభ్యసే ద్బ్రహ్మవిజ్ఞానం వేదాంత శ్రవణాదినా [7]

తా:- యోగి బ్రహ్మదేవుని పదము మొదలుకొని సమస్త పదములనుండియు, సర్వజీవులనుండియు, విరక్తుడై, పుత్రమిత్రాదులయందు ప్రీతినివదలి శ్రద్ధాళువై, ముక్తిమార్గములందు వేదాంతజ్ఞానమును పొందగోరువాడై పత్రపుష్పఫలాదులను గైకొని బ్రహ్మవేత్తయైన సద్గురువును ఆశ్రయించవలెను. సద్గురువును సేవాదులతో సంతోషింపజేసి వారియొద్ద చాలకాలము సావధానముగ మిక్కిలి ఏకాగ్రతతో వేదాంత వాక్యార్థములను నిరంతరము శ్రవణము చేయవలయును.— శిష్యుడు అహంకార మమకారవర్జితుడై, సర్వసంగ వివర్జితుడై, సదా శాంత్యాది సద్గుణములతో గూడియుండి తన హృదయమునందు పరబ్రహ్మను వీక్షించును.— సంసారమునందు దోషదృష్టి కలుగుటచేతనే సదా వైరాగ్యము జనించును. విరక్తునకు సంసారమునుండి సన్యాసము సంభవించును, ఇందులో సంశయము లేదు.— మోక్షమునుకోరు పరమహంస, ప్రత్యక్షముగా ముక్తికి ముఖ్యసాధనమైన ఆత్మవిజ్ఞానమును, వేదాన్త శ్రవణ మననాదులను అభ్యాసము చేయవలెను.

మం.శ్లో॥ బ్రహ్మవిజ్ఞానలాభాయ పరమహంస సమాహ్వయః, శాంతిదాంత్యాదిభి స్సర్వైః సాధనైస్సహితోభవేత్, వేదాంతాభ్యాసనిరత శ్శాంతో దాంతో జితేంద్రియః, నిర్భయో నిర్మమో నిత్యో నిర్ద్వంద్వో నిష్పరిగ్రహః జీర్ణకౌపీనవాసా స్స్యాన్ముండీ నగ్నోఽథవా భవేత్, ప్రాజ్ఞో వేదాంత విద్యోగీ నిర్మమో నిరహంకృతిః, మిత్రాదిషు సమో మైత్ర స్సమస్తే ష్వేవ జంతుషు, ఏకో జ్ఞానీ ప్రశాంతాత్మా స సంతరతి నేతరః గురూణాంచ హితే

యుక్తస్తత్ర సంవత్సరం వసేత్, నియమేష్వప్రమత్తస్తు యమేషుచ సదా భవేత్, ప్రాప్యచాంతే తతశ్చైవ జ్ఞానయోగ మనుత్తమమ్, అవిరోధేన ధర్మస్య సంచరేత్పృథివీ మిమామ్, తతస్సంవత్సరస్యాంతే జ్ఞానయోగ మనుత్తమమ్, ఆశ్రమత్రయ ముత్సృజ్య ప్రాప్తశ్చ పరమాశ్రమమ్, అనుజ్ఞాప్య గురూంశ్చైవ చరేద్ధి పృథివీ మిమామ్, త్యక్త సంగో జితక్రోధో లఘ్వాహారో జితేంద్రియః [౮]

తా:- పరమహంసయగు యతి ఆత్మసాక్షాత్కార జ్ఞానము నిమిత్తము అంతరింద్రియనిగ్రహము బాహ్యేంద్రియనిగ్రహము మున్నగు సర్వసాధనలను నిరంతరము చేయవలెను.— వేదాంతాభ్యాసనిరతుడై, శాంతుడై, దాంతుడై, జితేంద్రియుడై, భయరహితుడై మమకారరహితుడై, నిత్యుడై ద్వంద్వాతీతుడై, పరిగ్రహవర్జితుడై, యతీశ్వరుడు ప్రవర్తించవలెను.— సన్యాసి జీర్ణకౌపీనమును ధరించవలెను. లేదా దిగంబరిగానుండవలెను. ముండనముచేసికొని యుండవలెను. వేదాంత విజ్ఞానియైయుండవలెను. ప్రజ్ఞగలిగియుండవలెను. అహంకార మమకారరహితుడై యోగియై యుండవలెను.— మిత్రులయందును శత్రువులయందును సమానభావముగలిగియుండవలెను. సమస్త జీవులయందును మైత్రీభావముగలిగియుండవలెను. ఏకాకియై జ్ఞానియై ప్రశాంతాత్ముడై యుండునతడు తరించుచున్నాడు. తదితరుడు తరించలేడు.— గురుసేవా తత్పరుడై వేదాంతజ్ఞానార్జన నిమిత్తము సంవత్సరకాలము సద్గురువు సన్నిధిలోనుండవలెను. నియమములయందు ప్రమాదరహితుడై యుండవలెను. యమములయందు ప్రీతిగలవాడై యుండవలెను.— ఆ పిమ్మట సంవత్సరము పిమ్మట ఉత్తమజ్ఞానమునార్జించి, యతిధర్మమునకు విరుద్ధములేకుండ పృథ్వినంతయు సంచారము చేయవలెను.— మరియు సంవత్సరాంతమున ఉత్తమజ్ఞానయోగమును పొంది, బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థములను మూడిండిని అనుభవించి, వాటికి అతీతుడై సన్యాసాశ్రమమును స్వీకరించవలెను. ఆ పిమ్మట సద్గురుదేవుల అనుమతితో లోకసంచారమును చేయవలెను. నిస్సంగుడుగను, కోపరహితుడుగను, మితాహారుడుగను, జితేంద్రియుడుగనయి ప్రవర్తించవలెను.

మం. శ్లో॥ ద్వావిమౌ న విరాజేతే విపరీతేన కర్మణా, నిరారంభో గృహస్థశ్చ కార్యవాంశ్చైవ భిక్షుకః, మాద్యతి ప్రమదాం దృష్ట్వా సురాం పీత్వాచ మాద్యతి, తస్మా ద్దృష్టివిషాం నారీం దూరతః పరివర్జయేత్, సంభాషణం సహ స్త్రీభిరాలాపః ప్రేక్షణం తథా, నృత్తం గానం సహాసంచ పరివాదాంశ్చ వర్జయేత్, న స్నానం న జపః పూజా న హోమో నైవ సాధనమ్, నాగ్ని కార్యాదికార్యంచ నైతస్యాస్తీహ నారద, నార్చనం పితృకార్యంచ తీర్థ యాత్రా వ్రతానిచ, ధర్మాధర్మాదికం నాస్తి న విధిర్లౌకికీ క్రియా, సంత్యజే త్సర్వ కర్మాది లోకాచారం చ సర్వశః, క్రిమి కీట పతంగాంశ్చ తథా యోగీ వనస్పతీన్, న నాశయే ద్బుధో జీవాన్ పరమార్థమతి ర్యతిః, నిత్యమంతర్ముఖః స్వచ్ఛః ప్రశాంతాత్మా

స్వపూర్ణధీః, అంతస్సంగం పరిత్యాగీ లోకే విహర నారద, నారాజకే జనపదే చరత్యేక చరోమునిః, నిస్తుతి ర్నిర్నమస్కారో నిస్వధాకార ఏవచ, చలాచలనికేతశ్చ యతి ర్యాదృచ్ఛికోభవేత్॥ ఇత్యుపనిషత్ [9]

తా:- ప్రయత్నము చేయలేని గృహస్థుడును బహుకార్యకలాపదక్షుడగు యతి. వీరిద్దరును విపరీతకర్మలు చేయుచున్నాడు. అట్టి వీరు వైరాగ్యపరులుకాలేరు.— మానవుడు యౌవన మదములోనున్న స్త్రీని దర్శించి, మద్యపానము చేసినవానివలె మదమును గలిగియున్నాడు. అందువలన చూపులలో కామముగల దుష్టవనితను దూరమునుండియే పరిత్యజించవలెను — స్త్రీలతో కామ ప్రసంగములనుచేయుట, విషయములను వర్ణించుట, చూచుట, వారితో నాట్యము చేయుట, గానముచేయుట, పరిహాసములాడుట, వీటన్నిందిని విడిచిపెట్టవలెను.— సర్వదా బ్రహ్మానందములో క్రీడించు మునికి, స్నానము, జపము, యజ్ఞము, పూజ, యోగసాధనలు, అగ్ని కార్యములు మున్నగునవేమియునుండవు. అట్లే అర్చన, పితృకార్యములు తీర్థయాత్రలు, వ్రతములు, ధర్మాధర్మములు, లౌకిక కార్యములుగూడలేవు. అట్టి యతికి పరమాత్మ రతియే నియమము.— పరమార్థబుద్ధిగల యతి, సమస్త కర్మలను లోకాచారములను విడనాడవలెను. క్రిమి కీటకములను, పక్షులను, వృక్షములను, జీవులను నశింపజేయరాదు. సదా అంతర్ముఖుడై, నిర్మలుడై, ప్రశాంతుడై పూర్ణబుద్ధికలవాడై యుండవలెను.— నారదా! ఆ విధముగ అంతస్సంగమును పరిత్యజించినవాడవై లోకమునందు సంచరించుము. ఒంటరిగా తిరుగుచు మననశీలుడై ప్రభుత్వములేనిదేశములో తిరుగగూడదు. మరియు స్తోత్రములను, వందనములను, ఆశీర్వాదములను పరిత్యజించినవాడై, కొండగుహలయందు, వృక్షమూలములయందు నివసించుచు స్వేచ్ఛగా యతి సంచరించవలెను.

## సప్తమోపదేశః

మం.శ్లో॥ అథ యతే ర్నియమః కథమితి పృష్టం నారదం పితామహః పురస్కృత్య విరక్త స్సన్యాసీ వర్షాసు ధ్రువశీలోఽష్టౌ మాసానేకాకీ చరే న్నైకరాత్రం నివసే ద్భిక్షుర్భయా త్సారంగవ దేకత్ర న తిష్ఠేత్ స్వగమన నిరోధ గ్రహణం నకుర్యా ద్ధస్తాభ్యాం నద్యుత్తరణం నకుర్యా న్నవృక్షారోహణ మపి నదేవోత్సవదర్శనం కుర్యా న్నైకరాత్రాశీ నబాహ్య దేవతార్చనం కుర్యాత్ స్వవ్యతిరిక్తం సర్వం త్యక్త్వా మధుకరవృత్త్యాఽఽహార మాహరన్ కృశోభూత్వా [1]

తా:- ఆ విధముగ యతీశ్వరుని నియమమెట్టిదని ప్రశ్నించగా, నారదునితో పితామహుడు చెప్పుచున్నాడు. విరక్తుడగు యతి వర్షఋతువులోమాత్రము ఒకేచోట నివసించవలెను. మిగతా 8 నెలలలోను ఏకాకిగా సంచారము చేయు

చుండవలెను. భిక్షువు భయముకల జింకవలె ఒకేచోట నిలువగూడదు. తనయొక్క యాత్రాసంచారమును నిలుపగూడదు. చేతులతో నదిలో ఈతకొట్టగూడదు. పెద్ద చెట్లపైకి ఎక్కగూడదు. దేవతా మహోత్సవములను దర్శించగూడదు. ఒకే ప్రదేశములో భుజించగూడదు. స్వస్వరూపమగు ఆత్మకంటె అన్యమును విడిచిపెట్టి మాధుకరవృత్తితో భోజనమును తీసికొనుచు తపస్సుతో కృశించుచుండవలెను.

మం.శ్లో॥మేదోవృద్ధి మకుర్వ న్నాజ్యం రుధిర మివ త్యజే దేకరాత్రాన్నం పలలమివ గంధలేపన మశుద్ధలేపన మివ క్షార మంత్యజ మివ వస్త్ర ముచ్ఛిష్ట పాత్రమివాభ్యంగం స్త్రీసంగమివ మిత్రాహ్లాదకం మూత్రమివ స్పృహాం గోమాంసమివ జ్ఞాతచరదేశం చండాలవాటికా మివ స్త్రియమహిమివ సువర్ణం కాలకూటమివ సభాస్థలం శ్మశానస్థల మివ రాజధానీం కుంభీపాక మివ శవపిండవదేక రాత్రాన్నం న దేహాంతరదర్శనం, ప్రపంచవృత్తిం పరిత్యజ్య స్వదేశ ముత్సృజ్య జ్ఞాతచర దేశం విహాయ విస్మృత్య పదార్థం పునః ప్రాప్తహర్ష ఇవ స్వమా నందమనుస్మరన్ న్వశరీరాభిమానదేశ విస్మరణం మత్వా స్వశరీరం శవమివ హేయ మువ గమ్య కారాగృహ వినిర్ముక్తచోరవత్పుత్రాప్తబంధుభవస్థలం విహాయ దూరతో వసేత్ [2]

తా:- మేదస్సును పెంచుకొనగూడదు. నేతిని నెత్తురువలె త్యజించవలెను. ఒకేచోట అన్నమును మాంసము వలెను, సుగంధలేపనమును అశుద్ధమువలెను, లవణమును చండాలునివలెను, వస్త్రమును ఉచ్ఛిష్టముగను, అభ్యంగస్నానమును స్త్రీసంగమువలెను, మిత్రులతో సంతోషపడుట మూత్రమువలెను, ఆసక్తిని గోమాంసమువలెను, సుపరిచిత స్థలమును చండాల గ్రామమువలెను, స్త్రీని సర్పమువలెను, సువర్ణమును విషమువలెను, సభాస్థలమును శ్మశానవాటిక వలెను, రాజధానిని కుంభీపాక నరకమువలెను ఒకే యింటిలో తినుట శవపిండభక్షణమువలెను, విసర్జించవలెను. మరియు పునర్దర్శనరహితుడై లోకవ్యవహారములను విడిచిపెట్టి, స్వదేశమును వ్యతిరేకించి, తెలిసియున్న దేశమును వర్జించి, ఆత్మకంటె అన్యమైన వస్తువులను విస్మరించి, హర్షముగలవాడై, స్వాత్మానందమును భావించుచు, దేహాభిమానమును దేశాభిమానమును విడిచిపెట్టి, స్వీయదేహమును శవముగా హేయముగా భావించి. పుత్రులను ఆప్తులను బంధువులను కారాగృహ విముక్తచోరులుగా తలంచి జన్మస్థలమును విడిచిపెట్టి, సుదూరముగా నివాసము చేయవలెను.

మం.శ్లో॥అయత్నేన ప్రాప్తమాహరన్ బ్రహ్మప్రణవధ్యానానుసంధానపరో భూత్వా సర్వకర్మ వినిర్ముక్తః కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాదికం దగ్ధ్వా త్రిగుణాతీతః షడూర్మి రహితః షడ్భావ వికారశూన్యః సత్యవాక్శుచిరద్రోహీ గ్రామైక రాత్రం, పత్తనే పంచ రాత్రం, క్షేత్రే పంచరాత్రం, తీర్థే పంచరాత్ర మనికేతః స్థిర మతిర్నానృతవాదీ గిరికంద

రేషువసేత్. ఏకఏవ ద్వావా చరే ద్గ్రామం త్రిభి ర్నగరం చతుర్గ్రామ మిత్యేకశ్చరే ద్భిక్షు శ్చతుర్దశకరణానాం నతత్రావకాశం దద్యా దచ్ఛిన్నజ్ఞానా ద్వైరాగ్య సంపత్తి మను భూయ మత్తో నకశ్చిదన్యోఽతిరిక్త ఇత్యాత్మ న్యాలోచ్య సర్వతః స్వరూపమేవ పశ్యన్ జీవన్ముక్తిమవాప్య ప్రారబ్ధప్రతిభాసనాశ పర్యంతం చతుర్విధం స్వరూపం జ్ఞాత్వా దేహ పతన పర్యంతం స్వరూపాను సంధానేన వసేత్ [3]

తా:- అప్రయత్నముగా ప్రాప్తించినదానిని స్వీకరించుచు, బ్రహ్మప్రణవధ్యానము ననుసంధానము చేయుచున్న వాడై, సర్వకర్మ వినిర్ముక్తుడై, కామక్రోధ లోభమోహ మదమాత్సర్యాదులను దహించినవాడై, త్రిగుణాతీతుడై, షడూర్మి రహితుడై, షడ్భావ వికారశూన్యుడై, సత్యవాక్కుగలిగి పరిశుద్ధుడుగనుండి, ద్రోహచింతనారహితుడై యుండవలెను. గ్రామములో ఒకరాత్రియు, పట్టణములో 5 రాత్రులు, క్షేత్రమునందు 5 రాత్రులు, తీర్థమునందు 5 రాత్రులు నివాసము చేయుచు, స్థిరబుద్ధిగలవాడై, స్థిరనివాసరహితుడై, సత్యవ్రతుడై, పర్వతగుహలలో నివసించవలెను. ప్రయాణముచేయుచున్నప్పుడు ఒక్కరుగాగాని, ఇద్దరుగాగాని ఉండవచ్చును. గ్రామమునందు ముగ్గురితోడను, నగరములో నలుగురితోడను, లేదా గ్రామములో ఒంటరిగాను, సంచారము చేయవలెను.—భిక్షువు తన 14 ఇంద్రియములకు కొంచెముగూడ అవకాశమునీయక నిరంతర జ్ఞానబలముతో వైరాగ్యభాగ్యమునసుభవించవలెను. స్వీయాత్మ స్వరూపముకంటె అన్యముగానేదియు లేదని లోపల భావించుకొని సర్వత్ర స్వస్వరూపమునే దర్శించవలెను. జీవన్ముక్తపదవి నధిరోహించి ప్రారబ్ధలేశమున్నంతవరకు విశ్వ తైజస ప్రాజ్ఞ పరమాత్మలకు సంబంధించిన 4 రకములగు స్వరూపమును తెలిసికొని శరీర పతనమువరకు సర్వదా స్వస్వరూపానుసంధానపరుడై నివసించవలెను.

మం. శ్లో॥ త్రిషవణస్నానం కుటీచకస్య, బహూదకస్య ద్వివారం, హంసస్యైకవారం, పరమహంసస్య మానసిక స్నానం, తురీయాతీతస్య భస్మస్నాన, మవధూతస్య వాయవ్యస్నాన, మూర్ధ్వపుండ్రం కుటీచకస్య, త్రిపుండ్రం బహూదకస్య, ఊర్ధ్వపుండ్రం త్రిపుండ్రం హంసస్య, భస్మోద్ధూళనం పరమహంసస్య, తురీయాతీతస్య తిలకపుండ్ర, మవధూతస్య నకించి, త్తురీయాతీతావధూతయోః ఋతుక్షౌరం, కుటీచకస్యర్తు ద్వ్యయక్షౌరం, హంసస్య పరమహంసస్య నక్షౌర మస్తిచే దయనక్షౌరం తురీయాతీతావధూతయో ర్నక్షౌరం, కుటీచకస్య ఏకాన్నం, మాధూకరం బహూదకస్య, హంస పరమహంసయోః కరపాత్రం, తురీయాతీతస్య గోముఖ మవధూతస్యా జగరవృత్తిః, శాటీద్వయం కుటీచకస్య, బహూదక స్యైకశాటీ, హంసస్యఖండం, దిగంబరం పరమహంసస్య, ఏకకౌపీనం వా తురీయాతీతావధూతయో ర్జాతరూపధరత్వం, హంస పరమ హంసయో రజినం నత్వన్యేషామ్ [4]

తా:- కుటీచకునికి 3 వేళలలోను స్నానము: బహూదకునికి రెండు పూటలలో స్నానము: హంసునికి స్నానము ఒక్కసారి మాత్రమే: పరమహంసునికి మానసస్నానము: తురీయాతీతునకు భస్మస్నానము: అవధూతకు వాయువుతోనే స్నానము విధింపబడియున్నవి.— కుటీచకునకు ఊర్ధ్వపుండ్రము, బహూదకునకు త్రిపుండ్రము, హంసునకు ఊర్ధ్వపుండ్రము త్రిపుండ్రము రెండును, పరహంసునకు భస్మలేపనము, తురీయాతీతునకు తిలకపుండ్రము విధింపబడియున్నవి. అవధూతకు ఈ విధానములేవియులేవు.— క్షౌరమును గురించి:- తురీయాతీతావధూతలకు 2 మాసములకొకసారి క్షౌరము. కుటీచకునికి 4 మాసములకొకసారి. బహూదకునకు క్షౌరములేదు. హంస పరమహంస లకుగూడ క్షౌరవిధిలేదు. ఒకవేళ పద్ధతి పెట్టుకొన్నను అయనమునకు (6 నెలలకు) ఒకసారిమాత్రమే. తురీయాతీతావ ధూతలకుగూడ ముండనములేదని ఒక పక్షము. భిక్షాటనవిధి:- కుటీచకునకు ఒక గృహములోనే భోజనము, బహూదకునకు మాధుకరభిక్ష, హంస పరమహంసలకు కరపాత్రభిక్ష, తురీయాతీతునకు గోముఖవృత్తి (నోటితోనే ఆహారమును స్వీకరించుట), అవధూతలకు అజగరవృత్తి విధింపబడియున్నవి. వస్త్రధారణ:- కుటీచకునకు 2 వస్త్రములు, బహూదకు నకు ఒక వస్త్రము, హంసునకు వస్త్రఖండము, పరమహంసునికి నగ్నములేదా ఒక్క కౌపీనము, తురీయాతీతావధూతలకు జాతరూప ధరత్వము (దిగంబరత్వము) విధింపబడియున్నవి. హంస పరమహంసలు జింకచర్మము ధరింపవచ్చును. ఇతరులు ధరించగూడదు.

మం.శ్లో॥ కుటీచకబహూదకయో ర్దేవార్చనం హంసపరమహంసయో ర్మానసార్చనం తురీయా తీతావధూతయో స్సోఽహంభావనా, కుటీచకబహూదకయో ర్మంత్రజపాధికారో హంస పరమహంసయో ర్ధ్యానాధికార స్తురీయాతీతావధూతయో ర్నత్వన్యాధికారః కింతు తురీయాతీతావధూతయో ర్మహా వాక్యోపదేశాధికారః పరమహంసస్యాపి, కుటీచకబహూదక హంసానాం నాన్యస్యోపదేశాధికారః, కుటీచకబహూదకయో ర్మానుషప్రణవో హంస పరమ హంసయో రాంతరప్రణవ స్తురీయాతీతావధూతయో ర్బ్రహ్మప్రణవః, కుటీచక బహూ దకయోః శ్రవణం హంసపరమహంసయో ర్మననం తురీయాతీతావధూతయో ర్నిదిధ్యాస నమ్ సర్వేషా మాత్మానుసంధానవిధి రిత్యేవం ముముక్షు స్సర్వదా సంసారతారకం తారక మనుస్మరన్ జీవన్ముక్తో వసే దధికార విశేషేణ కైవల్య ప్రాప్త్యుపాయ మన్విష్యేద్యతి రిత్యుపనిషత్ [6]

తా:- దేవతార్చనావిధి:- కుటీచక బహూదకులు దేవతార్చనను, హంస పరమహంసలు మానసార్చనను, తురీయాతీతావధూతలు సోహంభావనను చేయవలెను. జపవిధి:- కుటీచక బహూదకులకు మంత్రజపముచేయుటయందును, హంస పరమహంసలకు ధ్యానాభ్యాసమునందును, అధికారముగలదు. తురీయాతీతావధూతలకు స్వస్వరూపానుసంధానము తప్ప యితరాభ్యాసములకు అధికారములేదు; మరియు వీరిరువురకు మహావాక్యోపదేశమునకు అధికారమున్నది. అదే

రీతిగా పరమహంస యతీశ్వరునకు మహావాక్యోపదేశాధికారముగలదు. కుటీచక బహూదక హంసులకు ఇతరులకు మంత్రోపదేశముచేయుటయందు అధికారములేదు. ప్రణవమంత్రవిధి:.. కుటీచక బహూదకులకు మానుష ప్రణవము (అందరూ జపించు పద్ధతి), హంస పరమహంసలకు (ఓం) అంతర ప్రణవము, తురీయాతీతావధూతలకు బ్రహ్మ ప్రణవము విధింపబడియున్నది. కుటీచక బహూదకులు తత్త్వమును శ్రవణముచేయవలెను. హంస పరమహంసలు మననమును చేయవలెను. తురీయాతీతావధూతలు నిదిధ్యాసనమును చేయవలెను. పైన తెలిపిన అందరును స్వస్వరూపాను సంధానమును తప్పనిసరిగా చేయవలెను. అందువలన ముముక్షువు సంసారతారకమగు తారకమంత్రమును సర్వదా స్మరించుచు జీవన్ముక్తుడై యుండవలెను. అధికారవిశేషమునసుసరించి సర్వులును ఏదోయొక విధముగా మోక్షమును పొందుటకు ఉపాయమునన్వేషించవలెను. ఈ రీతిగా ఉపనిషత్తు.

## అష్టమోపదేశః

మం.శ్లో॥ అథ హైనం భగవంతం పరమేష్ఠినం నారదః పప్రచ్ఛ సంసార తారకం ప్రసన్నో బ్రూహీతి తథేతి పరమేష్ఠీ వక్తుముపచక్రమే, ఓమితి బ్రహ్మేతి వ్యష్టి సమష్టిప్రకారేణ, కా వ్యష్టిః కా సమష్టిస్సంహారప్రణవః సృష్టిప్రణవశ్చాంతర్బహి శ్చోభయాత్మకత్వాత్ త్రివిధో, బ్రహ్మ ప్రణవః, అంతః ప్రణవో, వ్యావహారిక ప్రణవో బాహ్యప్రణవ ఆర్షప్రణవ ఉభయాత్మకో విరాట్ ప్రణవః, సంహారప్రణవో బ్రహ్మప్రణవోర్ధమాత్ర ప్రణవః ఓమితి బ్రహ్మ ఓమిత్యేకాక్షర మంత్రః ప్రణవం విద్ధి స చాష్టధా భిద్యతే అకార ఉకారో మకార అర్ధమాత్రా నాదబిందుకలాశక్తిశ్చేతి తత్ర చత్వార అకారశ్చాయుతాఽవయవాన్విత ఉకార స్సహస్రావయవాన్వితో మకారః శతావయవోపేతోఽర్ధమాత్రా ప్రణవోఽనంతా వయ వాకారః సగుణో విరాట్సృష్టిణవ స్సంహారో నిర్గుణప్రణవ ఉభయాత్మకోత్పత్తిప్రణవో యథాప్లుతో విరాట్ ప్లుతః ప్లుత స్సంహారః విరాట్ ప్రణవ షోడశమాత్రాత్మక షట్త్రింశ త్తత్త్వాతీతః [1]

తా:- ఆ పిమ్మట నారదమహాముని సంసారమును తరింపజేయు బోధను ప్రసన్నతతో వచింపుమని భగవంతుడగు పితామహుని అడిగెను. అప్పుడు పరమేష్ఠి ఓంకారముయొక్క బ్రహ్మముయొక్క విభాగములను వ్యష్టి సమష్టి రూపములతోనున్న వానిని వివరించుటకుపక్రమించెను. వ్యష్టి అనగా నెయ్యది? సమష్టి అనగా నెయ్యది? వివరములు చెప్పుచున్నారు. ప్రణవరూపములు పది: 1) సంహారప్రణవము, 2) సృష్టిప్రణవము (బ్రహ్మప్రణవము బహిరంతరు భయాత్మకము-త్రివిధము), 3) ఆన్తరబ్రహ్మప్రణవము, 4) బాహ్యబ్రహ్మప్రణవము, 5) బాహ్యాభ్యంతర బ్రహ్మ ప్రణవము, 6) అన్తఃప్రణవము, 7) వ్యావహారికప్రణవము, 8) బాహ్యప్రణవము, 9) ఆర్షప్రణవము, 10) ఉభయాత్మకవిరాట్ ప్రణవము. మరియు సంహారప్రణవ బ్రహ్మప్రణవములు అర్ధమాత్రసమయమందునవి.

అందులో వ్యావహారిక ప్రణవమనగా సాధారణముగా మానవులందరు జపించునది. దీనినే మానుషప్రణవమనిగూడ చెప్పుదురు. బాహ్యప్రణవమనగా భేరీ స్వరనినాదాది శబ్దరూపము. ఆర్షప్రణవమనగా మహర్షులు మాత్రాగణనవిధిలో స్వరయుక్తముగా చెప్పునది. ఇతరములగు ప్రణవములు: ప్రణవమనగా పరబ్రహ్మమే. ఓం అను ఏకాక్షరమును అంతః ప్రణవముగా తెలియుము. అంతఃప్రణవము 8 విధములు: 1. అకారము 2, ఉకారము 3. మకారము 4. అర్ధమాత్ర 5. నాదము 6. బిందువు 7. కళ 8. శక్తి. వీనిలో అకార ఉకార మకార అర్ధమాత్రలు ఈ నాలుగు మరికొన్ని అవయవములతో కలసియున్నవి. అకారమునకు పదివేల అవయవములున్నవి. ఉకారమునకు వెయ్యి అవయవములు, మకారమునకు నూరు అవయవములు. అర్ధమాత్రకు అవయవములు అనంతముగానున్నవి. విరాట్ ప్రణవము సగుణము. సంహార ప్రణవము నిర్గుణము. సృష్టిప్రణవము సగుణనిర్గుణ స్వరూపము. ఆ సృష్టిప్రణవము ప్లుతరూపములోనున్నది. విరాట్ ప్రణవముగూడ ప్లుతమే. సంహార ప్రణవము ప్లుతకాలీనము. ప్లుతమునకు 3 మాత్రలు. విరాట్ ప్రణవమునకు 14 మాత్రలు. షట్ త్రింశత్ తత్త్వములకు అతీతమైయున్నది.

మం. శ్లో॥ షోడశ మాత్రాత్మక త్వం కథ మిత్యుచ్యతే, అకారః ప్రథమ ఉకారో ద్వితీయో మకార స్తృతీయ అర్ధమాత్రశ్చతుర్థో నాదః పంచమీ బిందు షష్ఠీ కలా సప్తమీ కలాతీతాష్టమీ శాంతి ర్నవమీ శాంత్యతీతా దశమీ ఉన్మన్యేకాదశీ మనోన్మనీ ద్వాదశీ పురీ త్రయోదశీ మధ్యమా చతుర్దశీ పశ్యంతీ పంచదశీ పరా షోడశీ పునశ్చతుష్షష్టిమాత్రా ప్రకృతి పురుష ద్వైవిధ్య మాసాద్యాష్టావింశ త్యుత్తర శతభేదమాత్రా స్వరూప మాసాద్య సగుణ నిర్గుణత్వ ముపైత్యేకోఽపి బ్రహ్మ ప్రణవః, సర్వాధారః పరంజ్యోతి రేషసర్వేశ్వరో విభుః సర్వ దేవమయ స్సర్వ ప్రపంచాధార గర్భితః [2]

తా:- విరాట్ ప్రణవమునకు 16 మాత్రలు తెలుపబడుచున్నవి. 1. అకారము ప్రథమమాత్ర 2. ఉకారము ద్వితీయమాత్ర 3. మకారము తృతీయమాత్ర 4. అర్ధమాత్ర చతుర్థమాత్ర 5. నాదము పంచమమాత్ర 6. బిందువు షష్ఠిమాత్ర 7. కళ సప్తమి 8. కళాతీతము అష్టమము 9. శాంతి నవమము 10. శాంత్యతీతము దశమము .11. ఉన్మనీ ఏకాదశమాత్ర 12. మనోన్మని ద్వాదశి 13. పురి త్రయోదశి 14. మధ్యమ చతుర్దశి 15. పశ్యంతి పంచదశి 16. పరా షోడశిమాత్ర. ఈ రీతిగా మరల ఈ ప్రణవము స్థూల, సూక్ష్మ, బీజ, తురీయములను 4 భేదములతో 64 మాత్రలగుచున్నది. ఒక్కొక్క మాత్రకు ప్రకృతిపురుషులయొక్క భేదముతో రెండు విధములగుచున్నది. మొత్తము 128 భేదములతో నిండిన మాత్రాస్వరూపమునుపొంది సగుణ నిర్గుణ స్వరూపమును దాల్చుచున్నది. బ్రహ్మప్రణవమునకు రూపమొక్కటే. సకల జగత్తులకు ఆధారముగాను, పరంజ్యోతి స్వరూపముగాను, సర్వప్రపంచములకు నియామకుడుగాను, వ్యాపకముగాను, సర్వదేవతాస్వరూపమై సకలప్రపంచమును తనలోనే లీనముచేసికొనియున్నది.

మం.శ్లో॥సర్వాక్షరమయః కాల స్సర్వాగమ మయ శ్శివః, సర్వ శ్రుత్యుక్త మోమ్యగ్ర్య స్సకలోపనిషన్మయః, భూతం భవ్యం భవిష్య ద్యత్త్రిలోకాదిత మవ్యయమ్, తదప్యోంకార మేవార్య విద్ధి మోక్షప్రదాయకమ్, తదేవాత్మాన మిత్యేత ద్బ్రహ్మశబ్దేన వర్ణితమ్, తదేక మమృత మజర మనుభూయ తథోమితి, స శరీరం సమారోప్య తన్మయత్వం తథోమితి, త్రిశరీరం స్వ మాత్మానం పరంబ్రహ్మ వినిశ్చను, పరంబ్రహ్మానుసందధ్యాద్విశ్వాదీనాం క్రమః క్రమాత్, స్థూలత్వాత్ స్థూలభుక్త్వాచ్చ సూక్ష్మత్వా త్సూక్ష్మభు క్పరమ్, ఐక్యత్వా నంద భోగాచ్చ సోఽయమాత్మా చతుర్విధః, చతుష్పా జ్జాగరితః స్థూలః స్థూలప్రజ్ఞో హి విశ్వభుక్ [౬]

తా:- ఎయ్యది సర్వాక్షర మయ కాలమైయున్నదో, సర్వాగమమయమైయున్నదో, సర్వ వేదములకు మూలభూతమైయున్నదో, సకలోపనిషత్తుల రూపమైయున్నదో, అదియే పరబ్రహ్మము.—భూత భవిష్యద్వర్తమాన కాలములలో స్వరూపముగానున్నదియు, మూడుకాలములయందును అవిర్భూతమై అవ్యయ స్వరూపముగా నుండునదియు మోక్షప్రదమునునగు పరబ్రహ్మ స్వరూపమే ప్రణవమని తెలియుము.— "తమేవాత్మానం విద్ధి" అను శ్రుతి ప్రమాణముతో పరబ్రహ్మము వర్ణింపబడియున్నది. ఆ పరబ్రహ్మము ఏకము, అమృతము, అజరము. ఆ పరమాత్మను ఓంకార రూపముగా గుర్తు తెలిసిన జ్ఞాని పరమాత్మ స్వరూపుడగుచున్నాడు.— ఈ దేహమున్నప్పుడే ప్రణవవాచ్యమగు పరమాత్మ స్వరూపుడుకావలెను. స్థూల సూక్ష్మ కారణములను 3 దేహములను చైతన్యవంతములుగాజేయు ఆత్మయే పరమాత్మగా నిశ్చయించుము.—వరుసగా విశ్వ తైజస ప్రాజ్ఞాది స్వరూపములను తెలిసికొని పరబ్రహ్మను సంధాన మును చేయవలెను. స్థూలదేహములో నుండి స్థూలపదార్థములతో సంబంధమువలన స్థూలభుక్కని తెలుపబడువాడు విశ్వుడు. సూక్ష్మస్వరూపుడై సూక్ష్మదేహముతో సంబంధించియుండుటవలన సూక్ష్మభుక్కని పిలువబడునతడు తైజసుడు. కారణదేహమునకు సంబంధించిన ఆనందమునను భవించునతడు ప్రాజ్ఞుడు. ఏకస్వరూపుడై ప్రకాశించునతడు పరమాత్మ. ఈ రీతిగా ఆత్మ 4 రకములుగా వ్యవహరింపబడుచున్నది. ఈ విధముగా 4 పాదములుగల ప్రత్యగాత్మ జాగ్రదవస్థలో నుండి స్థూలస్వరూపుడై, స్థూలప్రజ్ఞుడై విశ్వభుక్ అని పిలువబడుచున్నాడు. అతడే వైశ్వానరుడు, విశ్వుడు.

మం.శ్లో॥ఏకోనవింశతిముఖ స్సాష్టాంగ స్సర్వగః ప్రభుః, స్థూలభుక్ చతురాత్మాఽథ విశ్వో వైశ్వానరః పుమాన్, విశ్వజి త్ప్రథమః పాదః స్వప్న స్థానగతః ప్రభుః, సూక్ష్మ ప్రజ్ఞః స్వతోఽష్టాంగ ఏకో నాన్యః పరంతప, సూక్ష్మభుక్చతురాత్మాథ తైజసో భూత రాడయమ్, హిరణ్యగర్భః స్థూలోఽంతర్ద్వితీయః పాద ఉచ్యతే, కామం కామయతే యావ ద్యత్ర సుప్తో నకంచన, స్వప్నం పశ్యతి నైవాత్ర తత్సుషుప్త మితి స్ఫుటమ్, ఏకీభూ

తస్సుషుప్తస్థః ప్రజ్ఞానఘనవాం త్సుఖీ, నిత్యానందమయోఽప్యాత్మా సర్వజీవాంతరస్థితః తథాప్యానందభుక్చేతో ముఖ స్సర్వగతోఽవ్యయః, చతురాత్మేశ్వరః ప్రాజ్ఞ స్తృతీయః పాదసంజ్ఞితః, ఏష సర్వేశ్వరశ్చైషస్సర్వజ్ఞ స్సూక్ష్మభావనః। ఏషోంఽతర్యా మ్యేష యోని స్సర్వస్య ప్రభవాప్యయౌ [4]

తా :- ఈ వైశ్వానరాత్మకు 19 ముఖములు, 8 అంగములు కలవు 19 ముఖములు : 1) త్వక్కు 2) చక్షుస్సు 3) శ్రోత్ర 4) జిహ్వా 5) ఘ్రాణము 6) వాక్కు 7) పాణి 8) పాదము 9) పాయువు 10) ఉపస్థ 11) ప్రాణము 12) అపానము 13) వ్యానము 14) ఉదానము 15) సమానను 16) మనస్సు 17) బుద్ధి 18) చిత్తము 19) అహంకారము. అష్టాంగములు: 1) విశ్వ 2) తైజస 3) ప్రాజ్ఞ 4) ప్రత్యగాత్మ 5) విరాట్ 6) హిరణ్యగర్భ 7) అవ్యాకృత 8) పరమాత్మ. మరియు నీయాత్మ సర్వప్రాణులయందున్నది. ప్రభువుగాను స్థూలభుక్‌గానునున్నది. ఈ యాత్మయే విశ్వుడు.— నారదా! ఈ ఆత్మయొక్క ప్రథమ పాదము విశ్వుడు. స్వప్న స్థానగతుడును, ప్రభువుగా నున్నవాడును, అంతః ప్రజ్ఞుడును, (ఇంతకుముందు తెలిపిన) అష్టాంగసహితుడనునగు ఏకరూపుడు తైజసుడు— చతురాత్మయను నీ ప్రత్యగాత్మ సూక్ష్మభుక్. ఈ యాత్మనే తైజసుడనియు, హిరణ్యగర్భుడనియు, చెప్పుచున్నారు. తైజసుడు ద్వితీయపాదముగా తెలియవలెను.— ఎచ్చట సుషుప్తినిపొందినవాడై యే కోరికను కాంక్షించడో, స్వప్నముసుగూడ గాంచడో, అచ్చటనుండునతడే ప్రాజ్ఞుడు. అది సుషుప్తి అని స్పష్టము.- సుషుప్తి యందున్నవాడై, ఏకరూపుడై, ఘనీభవించిన ప్రజ్ఞానముగలవాడై, నిత్యానందమయుడై, సర్వజీవుల హృదయములలో నున్నవాడు ప్రాజ్ఞుడు.— 4 పాదములుగల యీ ప్రాజ్ఞుడు. ఆనందమునసుభవించుచున్నాడు. చేతస్సు ముఖముగా గలవాడు, సర్వగతుడు, అవ్యయుడు, ఈశ్వరుడునగుచున్నాడు. ఈ ప్రాజ్ఞుడు ఆత్మకు 3వ పాదము.— ఈ ప్రాజ్ఞుడు సర్వేశ్వరుడు, సర్వజ్ఞుడు, సూక్ష్మరూపుడు, అంతర్యామి, సర్వభూతములయొక్క ఉత్పత్తిలయములకు కారణమైనవాడు.—

మం.శ్లో॥ భూతానాం త్రయమప్యేతత్సర్వోపరమబాధకమ్, తత్సుషుప్తంహి యత్స్వప్నం మాయా మాత్రం ప్రకీర్తితమ్, చతుర్థశ్చతురాఽత్మాపి సచ్చిదేకరసోఽవ్యయః, తురీయావసితత్వాచ్చ ఏకైకత్వానుసారతః, జ్ఞాతానుజ్ఞాత్రనుజ్ఞాత్వా ద్వికల్పజ్ఞాన సాధనమ్, వికల్పత్రయ మత్రాపి సుషుప్తం స్వప్నమాంతరమ్, మాయామాత్రం విదిత్వైవం సచ్చిదేకరసోఽప్యథ, విభక్తోహ్యయ మాదేశో న స్థూలప్రజ్ఞమన్వహమ్, న సూక్ష్మప్రజ్ఞ మత్యంతం న ప్రజ్ఞం న క్వచిన్మునే, నైవాప్రజ్ఞం నోఽభయతః ప్రజ్ఞం నప్రజ్ఞమాంతరమ్, నా ప్రజ్ఞమపి ప్రజ్ఞానఘనంచాదృష్ట మేవచ, తదలక్షణమగ్రాహ్య మవ్యవహార్య మచింత్య, మవ్య పదేశ్య మేకాత్మ ప్రత్యయసారం ప్రపంచోపశమం శివం

శాంత మద్వైతం చతుర్థం మన్యంతే స బ్రహ్మ ప్రణవస్స విజ్ఞేయో నాపర స్తురీయ స్సర్వత్ర భానువ న్ముముక్షూణా మాధారః స్వయంజ్యోతి ర్బ్రహ్మాకాశ స్సర్వదా విరాజతే వరం బ్రహ్మత్వా దిత్యుపనిషత్ [౮]

తా:- సర్వభూతములకు ఉత్పత్తిస్థితి లయములును, ఆనందరూప సుషుప్తియు, స్వప్నము, ఇవియన్నియు, మాయవలన ప్రకీర్తితమగుచున్నవి.— ఈ రీతిగా ఒక్కొక్క పాదమును వివరించిన పిమ్మట మిగిలిన నాల్గవ పాదము ప్రత్యగాత్మ ఈ విధముగా 4 రూపములలోనున్న ఆత్మ సత్తు చిత్తు ఏకరసమైయున్నది.— ఈ 3 అవస్థలను వివరించినప్పుడు ప్రతి అవస్థయందును 1) జ్ఞాత 2) అనుజ్ఞాత 3) అననుజ్ఞాత. ఈ విధముగా 3 వికల్పములు జనించుచున్నవి.— ఇంతకుముందు చెప్పిన అవస్థలు, విశ్వతైజసాది వ్యవహారములు మున్నగునవన్నియు అవిద్యా కల్పితములే. ఆ పరమాత్మ ఒక్కడియే పరిశిష్టమైయున్నది. అయ్యది సచ్చిదానంద స్వరూపము. వీటన్నింటికి విలక్షణముగానున్నదని ఉపనిషన్మతము. ఆ పరమాత్మ స్థూలప్రజ్ఞకలదిగాదు, అత్యంతసూక్ష్మ ప్రజ్ఞాన్వితముగాదు, అప్రజ్ఞయుగాదు, ప్రజ్ఞా ప్రజ్ఞలమూడికయుగాదు, జాగ్రత్స్వప్నావస్థల మధ్య ప్రజ్ఞయుగాదు. అంతరప్రజ్ఞయుగాదు. నారదా! ఈ రీతిగా ఆ యాత్మ స్వరూపమును తెలిసికొనుము.— మరియు తురీయమగు నాయాత్మను ప్రజ్ఞారహితముగను, ప్రజ్ఞాసమన రహితముగను, ఇంద్రియాగోచరమైన దానిగను, వ్యవహరించుటకు వీలుకానిదిగను, గ్రహించుటకు వీలుకానిదిగను, లక్షణశూన్యమైనదానిగను, చింతనచేయుటకు వీలుకానిదిగను, శబ్దములతో వచించుటకు సాధ్యముకానిదిగను, కేవలాత్మ జ్ఞానసారముగను, లోకవాసనారహితమైనదానిగను, మంగళస్వరూపముగను, అద్వయముగను భావించుచున్నారు. దీనినే బ్రహ్మప్రణవమని తెలియవలెను. సర్వత్రా సూర్యునివలె ప్రకాశించుచున్నది. ముముక్షువులకాధారమై స్వయంజ్యోతియై వెలుగుచున్నది. అయ్యదియే పరబ్రహ్మము. గగనమువలెవ్యాపించినదై సర్వదా ప్రకాశించుచున్నది. ఇది ఉపనిషత్తు.

## నవమోపదేశః

మం.శ్లో॥ అథ వరబ్రహ్మస్వరూపం కథమితి నారదః వప్రచ్ఛ తగ్ంహోవాచ పితామహః, కిం బ్రహ్మస్వరూపమిత్యన్యోఽసావన్యోఽహమస్మీతి యే విదుస్తే వశవో న స్వభావ వశవ స్త మేవం జ్ఞాత్వా విద్వాన్ మృత్యుముఖా త్ప్రముచ్యతే నాన్యః వంథా విద్యతేఽయనాయ, కాలః స్వభావో నియతి ర్యదృచ్ఛా భూతాని యోనిః పురుష ఇతి చింత్యమ్, సంయోగ ఏషాం నత్వాత్మ భావా దాత్మాహ్యనీశ స్సుఖదుఃఖ హేతోః, తే ధ్యానయోగానుగతా అపశ్యన్ దేవాత్మశక్తిం స్వగుణై ర్విగూఢామ్, యః కారణాని నిఖిలాని తాని కాలాత్మ యుక్తాన్యధి తిష్ఠత్యేకః, త మేకస్మిన్ త్రివృతం షోడశాంతం శతార్ధారం వింశతి ప్రత్య రాభిః, అష్టకై షడ్భి ర్విశ్వరూపైక పాశం త్రిమార్గభేదం ద్వినిమిత్తైకమోహమ్ [1]

తా:- ఆ పిమ్మట నారదమహాముని పరబ్రహ్మ స్వరూపమెట్లుండును? అని పితామహుని ప్రశ్నించెను. నారదునితో పితామహుడు చెప్పుచున్నాడు. ఎవరు ఆ పరబ్రహ్మముకంటె వేరుగానున్నాను అని భావించుచున్నారో, అట్టివారు పశువులు. విచారణచేసి ఉపాసించువారు పశువులుకారు. జ్ఞానహీనులు మృగప్రాయులు. ఇట్టి సత్యమును తెలిసికొని విద్వాంసుడు ఆ పరమాత్మయే తానని ఉపాసనచేసి (సంసారరూప) మృత్యుముఖమునుండి విముక్తుడగుచున్నాడు. మోక్షము పొందుటకు ఇంతకంటె అన్యమార్గములేదు. కాలాదులు జగత్కారణములుకావు. 1. కాలము 2. స్వభావము 3. నియతి (భాగ్యము-పుణ్యపాప రూపకర్మ) 4. యదృచ్ఛ 5. పంచభూతములు 6. పురుషుడు.- ఇవి ప్రత్యేకముగా జగత్కారణములుకావు. జీవుడుగూడ సుఖదుఃఖములననుభవించుచుండుటవలన జగత్తునకు కారణభూతుడుగాడు.—అద్వితీయుడగు పరమాత్మ కారణభూతములగు కాలస్వభావాదులను నియమించుచున్నాడు. అట్టి దైవశక్తిని బ్రహ్మజ్ఞానులు ధ్యానయోగములో దర్శించిరి. ఆ బ్రహ్మశక్తి త్రిగుణసహితముగానున్నది.— ఆకారణ బ్రహ్మము బండిచక్ర రూపములోనున్నది. ఆకారణ బ్రహ్మమనెడి చక్ర (అవ్యాకృత)మునకు కారణావస్థ అను పట్టాగలదు; సత్త్వ రజస్తమస్సులను 3 గుణములుగలవు; సాంతములగు షోడశవికారములు గలవు; 50 భేదరూపములగు ఆకులున్నవి; ఆ ఆకులను పోషించు 20 కీలకములున్నవి; 6 అష్టకములున్నవి; విశ్వరూపములో కామ్యపాశము (త్రాడు) గలదు; 3 మార్గములయొక్క భేదముగలదు; ద్వంద్వములకు నిలయమైన అజ్ఞానమున్నది. అట్టి కారణ బ్రహ్మచక్రమును మహర్షులు దర్శించిరి. షోడశవికారములు :- పంచభూతములు 5, దశేంద్రియములు 10, అంతఃకరణము 1. ఆరు అష్టకములు:- 1. ప్రకృత్యష్టకము 2. ధాత్వష్టకము 3. ఐశ్వర్యాష్టకము (అణిమాదులు) 4. భావాష్టకము 5. దేవాష్టకము 6. ఆత్మగుణాష్టకము.

మం.శ్లో॥ పంచస్రోతోంబుం పంచయోన్యుగ్రవక్రాం పంచప్రాణోర్మిం పంచబుద్ధ్యాది
మూలామ్, పంచావర్తాం పంచదుఃఖౌఘవేగాం పంచాశద్భేదాం పంచపర్వామధీమః,
సర్వాజీవే సర్వసంస్థే బృహంతే తస్మిన్ హంసో భ్రామ్యతే బ్రహ్మచక్రే, పృథగాత్మానం
ప్రేరితారం చ మత్వా జుష్టస్తత స్తేనామృతత్వ మేతి, ఉద్గీథమేతత్పరమం తు బ్రహ్మ
తస్మింస్త్రయం స్వప్రతిష్ఠాక్షరంచ, అత్రాంతరం వేదవిదో విదిత్వా లీనా బ్రహ్మణి పరే
తత్పరాయణాః [2]

తా :- (కార్యబ్రహ్మము మహానదిరూపము) జ్ఞానేంద్రియములే ప్రవాహముగా గలదియు, పంచభూతములే ఉగ్రకుటిల గమనముగా గలదియు, కర్మేంద్రియములే తరంగములుగా గలదియు, పంచజ్ఞానములకు (బుద్ధులకు) మూలకారణమైనదియు, పంచవిషయములే సుడిగుండములుగా గలదియు, పంచదుఃఖములే ప్రవాహవేగముగాగలదియు, 50 భేదములతోగూడియున్నదియు, పంచక్లేశములే మధ్యభాగముగా గలదియునగు ఆ కార్యబ్రహ్మ మహానదిని మేము ఉపాసించుచున్నాము. ఈ విధముగా మహర్షులు గ్రహించిరి.—జీవుడు తనను ఈశ్వరుని వేరువేరుగా భావించి, సర్వమునకు జీవనరూపమును, సర్వమునకు లయస్థానమును, విశాలమునునగు బ్రహ్మచక్రమను సంసారమునందు జనన

మరణములను పొందుచు భ్రమించుచున్నాడు. అట్టి జీవుడు చిదానంద బ్రహ్మస్వరూపముతో "అహం బ్రహ్మాస్మి" అని తెలిసికున్నప్పుడు, శరీరేంద్రియాది సంసారమును త్యజించి బ్రహ్మానందములో మునిగి ముక్తుడగుచున్నాడు.—అట్టి పరమాత్మయందు భోక్తృభోగ్య ప్రేరకులను త్రిరూప ప్రపంచము (భ్రాంతిగా) ప్రతిష్ఠింపబడియున్నది. ఈ ప్రపంచమునకు ఆ పరబ్రహ్మమే స్థిర ప్రతిష్ఠ. జగత్తుమిథ్య, బ్రహ్మసత్యము, అక్షరము. బ్రహ్మజ్ఞానులు పంచకోశ వికారమగు ఈ శరీరమునందు, సర్వశేషిగానుండు పరమాత్మను తెలిసికొని, ఆ పరమాత్మయందే లీనమై మూలప్రకృతి నుండి విముక్తులగుచున్నారు.

మం.శ్లో॥సంయుక్తమేతత్క్షరమక్షరం చ వ్యక్తా వ్యక్తం భరతే విశ్వమీశః, అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్ జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః, జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశావజా హ్యేకా భోక్తృ భోగార్థయుక్తా, అనంత శ్చాత్మా విశ్వరూపో హ్యకర్తా త్రయం యదా విందతే బ్రహ్మ మేతత్, క్షరం ప్రధాన మమృతాక్షరం హరః క్షరాత్మానావీశతే దేవ ఏకః, తదభిధ్యానా ద్యోజనా త్తత్త్వభావా ద్భూయ శ్చాంతే విశ్వమాయా నివృత్తిః, జ్ఞాత్వాదేవం ముచ్యతే సర్వపాశైః క్షీణైః క్లేశై ర్జన్మమృత్యుప్రహాణిః, తస్యా భిధ్యానా త్తృతీయం దేహ భేదే విశ్వైశ్వర్యం కేవల ఆత్మకామః [3]

తా:- వికారసహిత క్షర జగత్తు, వికారరహితాక్షర బ్రహ్మము— ఈ రెండితో నొకటి నశించునదిగాను, మరొకటి నాశరహితముగానున్నవి. ఈ క్షరాక్షరములు రెండును కలిసియున్న జగత్తును స్వతంత్రుడగు ఈశ్వరుడును, అస్వతంత్రుడగు జీవుడును ఇద్దరును భరించుచున్నారు. కర్తృత్వ భోక్తృత్వ భావములన జీవుడు బంధింపబడుచున్నాడు. అయినను ఆ జీవుడే తాను నిరుపాధిక పరమాత్మయని గ్రహించినప్పుడు సర్వ పాశములనుండి విముక్తుడగుచున్నాడు.— జన్మరహితులగు జీవేశ్వరు లిరువురును క్రమముగా అనంతుడగు ఈశ్వరుడుగాను, అసమర్థుడగు జీవుడుగాను అగుచున్నారు. ఇంకను జన్మయేలేని మాయ భోక్తృ భోగ్యవస్తువులతోకూడియున్నది. ఈ రీతిగా జీవేశ్వరులను కల్పించుచున్న మాయ అనిర్వచనీయమై ఈశ్వర సన్నిధానమునందున్నది. ఈరీతిగా ఈశ-జీవ-మాయ=ఈ మూడింటిని బ్రహ్మస్వరూపముగా తెలిసికొన్నపుడు జీవుడుగూడ విశ్వరూపుడుగా నగుచున్నాడు — మాయ క్షరము. అవిద్యాదులను నశింపజేయు పరమేశ్వరుడు అక్షరుడు, అద్వితీయుడు, స్వయం ప్రకాశుడు, పరమాత్మ. ఆ పరమాత్మయే మాయా పురుషులను నియమించినాడు. ఆ పరమాత్మను ధ్యానించుటవలన, "నేనే బ్రహ్మను" అని స్వస్వరూపమును భావించుటవలన, ఈ విశ్వమాయా నివృత్తి కలుగుచున్నది.— ఆ పరబ్రహ్మమే తానని తెలిసికొన్నప్పుడు సమస్త సంసారపాశములు తెగుచున్నవి. అవిద్యాది పంచక్లేశ నాశనమువలన, జనన మరణములు రహితమగుచున్నవి. ఆ పరబ్రహ్మ ధ్యానమువలన ఈ దేహముయొక్క భేదమునందు మూడవదియైన ఈశ్వరతత్త్వమును తెలిసికొని కేవల స్వరూపుడై ఆప్తకాముడై అమృతత్త్వమును పొందుచున్నాడు.

మం.శ్లో॥ ఏతద్ జ్ఞేయం నిత్యమేవాత్మసంస్థం నాతఃపరం వేదితవ్యం హి కించిత్, భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా సర్వం ప్రోక్తం త్రివిధం బ్రహ్మమేతత్, ఆత్మవిద్యా తపోమూలం తద్బ్రహ్మోపనిషత్పరమ్, య ఏవం విదిత్వా స్వరూప మేవానుచింతయన్, తత్ర కో మోహః కః శోక ఏకత్వమను పశ్యతః, తస్మా ద్విరాడ్భూతం భవ్యం భవిష్య ద్భవత్యనశ్వరస్వరూపమ్, అణోరణీయాన్మహతో మహీయానాత్మాస్య జంతోర్నిహితో గుహాయామ్,త మక్రతుః పశ్యతి వీతశోకో ధాతుః ప్రసాదా న్మహిమాన మీశమ్,అపాణిపాదో జవనోగ్రహీతా పశ్యత్యచక్షు స్స శృణోత్యకర్ణః, స వేత్తి వేద్యం నచ తస్యాస్తి వేత్తా తమాహు రగ్ర్యం పురుషం మహాంతమ్ [4]

తా:- నిత్యము ఈ శరీరమునందు సుస్థిరముగా ప్రకాశించుచున్న పరమాత్మను నాశరహితముగా నెరుంగవలెను. ఇంతకంటె వేరొక ఉత్తమపదార్థము తెలిసికొనదగినది కొంచెముగూడ లేనేలేదు. భోక్తయగు జీవుని, భోగ్యమగు పదార్థమును, ప్రేరకుడగు ఈశ్వరుని, ఈ మూడు రూపములుగాను, ప్రపంచరూపముగాను బ్రహ్మమును తెలిసికొనుము.— ఆత్మ విద్యకు, తపస్సునకు మూలకారణముగానున్నది ఆ పరబ్రహ్మమే. ఆ బ్రహ్మము బ్రహ్మోపనిషన్మూలమైయున్నది. ఈ రీతిగా నెవరు గ్రహించి, స్వస్వరూపమును ధ్యానించుచున్నాడో అట్టి మహాత్మునకు శోకమోహము లెక్కడనున్నవి?— అంతటను ఏకత్వమును దర్శించుటవలన శోక మోహములుండవు. మూడు కాలములును ఆ విరాట్ పరమాత్మయొక్క స్వరూపములే. ఆ విరాడ్రూపాత్మ అవినాశి. ఆ బ్రహ్మము అణువుకంటె చిన్నది, మహత్తుకంటె పెద్దది. ఈ సమస్త ప్రాణి సమూహముయొక్క బుద్ధి గుహలో సంచరించియున్నది. ఈశ్వరానుగ్రహముతో నెవడు ఆ ఆత్మను దేనికి వశముగానిదిగను, విషయ భోగసంకల్పరహితముగను, సమర్థమైనదిగను, పరమాత్మనుగను తెలిసికొనుచున్నాడో ఆ మహాత్ముడు సమస్త శోకశూన్యుడగుచున్నాడు.— ఆ పరబ్రహ్మము పాదరహితుడై సుదూరగమనము చేయుచున్నాడు; హస్తరహితుడై సర్వమును గ్రహించుచున్నాడు; నేత్రరహితుడై సర్వమును దర్శించుచున్నాడు. కర్ణరహితుడై సర్వమును వినుచున్నాడు; వానిని తెలిసికొనువాడు మరొకడులేడు. ఆ పురుషునే శ్రేష్ఠునిగా బ్రహ్మవేత్తలు వచించుచున్నారు.

మం.శ్లో॥ అశరీరం శరీరేష్వనవస్థే ష్వవస్థితమ్, మహాంతం విభు మాత్మానం మత్వా ధీరో న శోచతి, సర్వస్యధాతారమచింత్యశక్తిం సర్వాగమాంతార్థవిశేషవేద్యమ్, పరాత్పరం పరమం వేదితవ్యం సర్వావసానే సకృద్వేదితవ్యమ్, కవిం పురాణం పురుషోత్తమోత్తమమ్ సర్వేశ్వరం సర్వదేవై రుపాస్యమ్, అనాదిమధ్యాంతమనంత మవ్యయం శివాచ్యుతాంభోరుహగర్భభూరుహమ్, స్వేనాహృతం సర్వమిదం ప్రపంచం పంచాత్మకం పంచసు

వర్తమానమ్, పంచీకృతానంతభవ ప్రపంచం పంచీకృతస్వావయవైరసంవృతమ్, పరాత్పరం యన్మహతో మహాంతం స్వరూపతేజోమయ శాశ్వతం శివమ్ [౫]

తా :- ధీమంతుడు ఆత్మను అశరీరునిగను, అనిత్యములగు శరీరములయందున్న వానిగను, గొప్పవానిగను, ప్రభువుగను తెలిసికొని శోకమును పొందడు.— సర్వమునకు సృష్టికర్తయైనవాడును, ఊహించుటకు వీలుకాని శక్తి కలవాడును, వేదార్థ విశేష విజ్ఞానవేద్యుడును, పరముకంటె పరమైనవాడును, సర్వోత్కృష్టుడును, నశ్వరమగు నీ సృష్టిలో ఒక్కసారియైన తెలియదగినవాడునునగు ఆపరబ్రహ్మమును తెలిసికొనిన నతడు శోకరహితుడగును— సర్వజ్ఞ కవియు, పురాణపురుషుడును, పురుషోత్తముడును, సర్వేశ్వరుడును, సర్వదేవతలచే నుపాసింపదగినవాడును, ఆదిమధ్యాన్త రహితుడును, అనన్తుడును, అవ్యయుడును, బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపుడును, అగు పరబ్రహ్మను తెలిసికొనిన ధీమంతుడు దుఃఖవిముక్తుడగును.— పంచభూతాత్మకమై పంచమహాభూతములయందున్నట్టిదియు, పంచీకరణముతో ననంత తత్త్వసహితమై అనన్త సంసార విస్తారమైయున్నదియనగు ఈసమస్త జగత్తు ఆ పరబ్రహ్మ శక్తిచే ఆవరింపబడియున్నది. ఇంకను పంచీకరణ తత్త్వములకు అన్యముగానున్నదై ఏ పరమతత్త్వము మహత్తుకంటె మహత్తై, స్వరూపతేజోమయమై, శాశ్వతమై, శివమైయున్నదో ఆయాత్మయే పరబ్రహ్మము. పరమునకు పరమగు ఆ పరమేశ్వర తత్త్వమును దర్శించినవాడే ముక్తుడు.

మం.శ్లో॥ నావిరతో దుశ్చరితాన్నాశాంతో నాసమాహితః, నాశాంతమానసో వాపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్, నాంతః ప్రజ్ఞం నబహిః ప్రజ్ఞం నస్థూలం నాస్థూలం నజ్ఞానం నాజ్ఞానం నోభయతః ప్రజ్ఞమగ్రాహ్య మవ్యవహార్యం స్వాంత స్స్థితం స్వయ మేవేతి యఏవం వేద స ముక్తోభవతి స ముక్తోభత్యాహ భగవాన్ పితామహః, స్వస్వరూపజ్ఞః పరివ్రాట్పరివ్రా డేకాకీ చరతి భయత్రస్త సారంగ ఇవ తిష్ఠతి, గమనవిరోధం నకరోతి స్వశరీర వ్యతిరిక్తం సర్వం త్యక్త్వా షట్పదవృత్త్యా స్థిత్వా స్వరూపానుసంధానం కుర్వన్ సర్వ మనన్యబుద్ధ్యా స్వస్మిన్నేవ ముక్తో భవతి, సపరివ్రాట్సర్వ క్రియాకారక నివర్తకో గురుశిష్యశాస్త్రాదివినిర్ముక్త స్సర్వసంసారం విసృజ్యచామోహితః పరివ్రాట్కథం నిర్ధనికస్సుఖీ ధనవాన్ జ్ఞానాజ్ఞానోభయాతీత స్సుఖ దుఃఖాతీతః స్వయం జ్యోతిః ప్రకాశః సర్వవేద్యః సర్వజ్ఞః సర్వసిద్ధిద స్సర్వేశ్వర స్సోఽహ మితి తద్విష్ణోః పరమంపదం యత్ర గత్వా ననివర్తంతే యోగిన స్సూర్యో న తత్ర భాతి న శశాంకోఽపి న సపునరావర్తతే న స పునరావర్తతే తత్కైవల్య మిత్యుపనిషత్ [౬] (నారదపరివ్రాజకోపనిష త్సమాప్తా)

తా:- దుష్టచరిత్ర నుండి దూరముకానివాడు ఈ ఆత్మను పొందలేడు. ఇంద్రియలోలుడై అశాంతి ననుభవించువాడు ఆత్మను పొందలేడు. అశాంత మనస్కుడు ఆత్మను పొందలేడు. ప్రజ్ఞానముచేతనే (బ్రహ్మజ్ఞానముతో) ఈ ఆత్మను పొందుచున్నాడు. ఆ యాత్మ అన్తః ప్రజ్ఞకలదికాదు. బహిః ప్రజ్ఞకలదిగూడకాదు, స్థూలస్వరూపముకాదు. అస్థూలస్వరూపముకాదు. జ్ఞానముకాదు, అజ్ఞానముకాదు. ఉభయప్రజ్ఞముకాదు. మరియు నా యాత్మ అగ్రాహ్యము, అవ్యవహార్యము. ఇట్టి పరబ్రహ్మను స్వస్వరూపములో స్వయముగా నెవడు తెలిసికొనుచున్నాడో, ఆ మహాత్ముడే ముక్తుడగుచున్నాడు. ఆ మహాత్ముడే ముక్తుడు. ఈ రీతిగా భగవంతుడగు బ్రహ్మదేవుడు (మానసపుత్రుడు) నారదమహామునికి బోధించెను.— పరివ్రాజకుడు స్వస్వరూపము నెరిగినవాడై ఏకాంతముగా సంచరించుచున్నాడు. భయపడియున్న జింకవలె తిరుగుచు, ఒకేచోట నివసించడు. తన దేహమునుతప్ప మిగిలిన సర్వస్వమును విసర్జించినవాడై, షట్పదవృత్తితో మాధుకరభిక్షలను తీసికొనుచు, స్వస్వరూపమగు బ్రహ్మను సంధానమునుచేయుచు, సర్వమును తానుగా భావించును, తనయందే ముక్తినిపొందుచున్నాడు.— సర్వ క్రియాకారకనివర్తకుడగు పరివ్రాట్టు, గురుశిష్యభావమును, శాస్త్రాదులను త్యజించినవాడై, సమస్త సంసారమును విడిచిపెట్టి మోహరహితుడగుచున్నాడు. ధనహీనుడు సుఖమునందలేడు. ధనవంతుడే సుఖమును పొందుచున్నాడు. అదే విధముగా జ్ఞానాజ్ఞానములకు అతీతమగు ఆత్మతత్త్వమును తెలిసినవాడై, సుఖదుఃఖములకు అతీతుడై, స్వయంజ్యోతి ప్రకాశుడై, సర్వవేద్యుడై, సర్వజ్ఞుడై, సర్వసిద్ధులను ప్రసాదించువాడై, సర్వేశ్వరుడై ఆ పరబ్రహ్మమే తానగుచున్నాడు.— ఆ పరబ్రహ్మను వేనని అనుభవించుటయే విష్ణుస్థానమగు పరమపదము. అక్కడకుచేరిన మహాయోగులు తిరిగి జన్మించరు. ఆ పరబ్రహ్మస్థానములో సూర్యచంద్రులు ప్రకాశించలేరు. ఆ సూర్యచంద్రులు ఆ పరబ్రహ్మముయొక్క జ్యోతితో ప్రకాశించుచున్నారు. అక్కడకుపోయిన జ్ఞాని తిరిగిరాడు: తిరిగి జన్మించడు. జనన మరణరహితుడగుచున్నాడు. ఇయ్యది యే కైవల్యము. పరమపదము. ఈ రీతిగా ఉపనిషత్తు. (నారద పరివ్రాజకోపనిషత్తు సమాప్తము) అథర్వణవేద శాంతిపాఠము పేజీ 529 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు శ్రీ శ్రీ శ్రీ శుద్ధ చైతన్య స్వాములవారి వ్యాఖ్యానము ననుసరించి యీయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.-గట్టెసత్యనారాయణగుప్త)

# త్రిశిఖి బ్రాహ్మణోపనిషత్ - 44

(శుక్ల యజుర్వేదాంతర్గతము)శుక్ల యజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ 527 చూడుము)

మం.శ్లో॥ఓమ్ త్రిశిఖీ బ్రాహ్మణ ఆదిత్యలోకం జగామ, తం గత్వోవాచ భగవన్ కిం దేహః? కిం ప్రాణః? కిం కారణం? కిమాత్మా? సహోవాచ సర్వమిదం శివ ఏవ విజానీహి, కింతు నిత్య శ్శుద్ధో నిరఞ్జనో విభురద్వయ శ్శివ ఏకః స్వేన భాసేదం సర్వం దృష్ట్వా తప్తాయః పిణ్డవ దేకం భిన్నవ దవభాసతే (1)

తా:- "త్రిశిఖి"యను పేరుగల బ్రాహ్మణుడు సూర్యలోకమునకుపోయి ఆ సూర్యమండలాన్తర వర్తియగు ఆదిత్యుని ఇట్లు ప్రశ్నించెను. మహానుభావా! దేహమననేమి? ప్రాణమనగా ఏమి? ఆత్మయనగానేమి?— ఆదిత్య భగవానుడిట్లు సమాధానమును చెప్పెను. ఓ త్రిశిఖీ! నీవడిగిన దేహప్రాణాత్మలు మూడును శివస్వరూపమే. నిత్యుడును, శుద్ధుడును, నిరంజనుడును, విభువును, అద్వయానందుడునగు శివుడొక్కడే తన తేజస్సుచేతనే దృశ్యమానమగు ప్రపంచమును సృజించి, తప్తాయః పిండమువలె ఐక్యమునుపొంది అజ్ఞదృష్టిచేత భిన్నుడయినవానివలె ప్రకాశించు చున్నాడు. (తప్తాయః పిండము = కాచిన ఇనుప ముద్ద.)

మం. శ్లో॥ తద్భాసకం కిమితి చేదుచ్యతే సచ్ఛబ్దవాచ్య మవిద్యాశబళం బ్రహ్మ, బ్రహ్మణోఽవ్యక్తమ్ అవ్యక్తాన్మహత్ మహతోఽహఙ్కారః అహఙ్కారాత్పఞ్చతన్మాత్రాణి పఞ్చతన్మాత్రేభ్యః పఞ్చమహాభూతాని పంచమహాభూతేభ్యోఽఖిలం జగత్ [2] తదఖిలం కిమితి భూతవికార విభాగాదిరితి ఏకస్మిన్ పిణ్డే కథం భూత వికార విభాగ ఇతి తత్తత్కార్య కారణ భేద రూపేణాంశ తత్త్వవాచక వాచ్యస్థానభేదవిషయ దేవతా కోశభేదవిభాగా భవన్తి [౩] అథాఽఽకాశోఽన్తఃకరణ మనోబుద్ధి చిత్తాఽహఙ్కారాః వాయుస్సమానోదాన వ్యానాఽపాన ప్రాణాః వహ్నిః శ్రోత్ర త్వక్చక్షుర్జిహ్వ ఘ్రాణాని ఆప శ్శబ్ద స్పర్శరూపరస గన్ధాః పృథివీ వాక్పాణి పాద పాయూపస్థాః [4] జ్ఞానసంకల్పనిశ్చయాఽనుసన్ధానాఽభిమానా ఆకాశ కార్యాఽన్తః కరణవిషయాః సమీకరణోన్నయన గ్రహణ శ్రవణోచ్ఛ్వాసా వాయుకార్య ప్రాణాదివిషయాః [౫]

తా:- భాసకమగునది ఏయ్యది? ఇదియే సత్తు. అవిద్యాశబల బ్రహ్మము స్వరూపముచేత బ్రహ్మమగు చున్నది. శబల బ్రహ్మమునుండి అవ్యక్తము పుట్టినది. అవ్యక్తమునుండి మహత్తు పుట్టినది. మహత్తత్వమునుండి అహంకారముపుట్టినది. అహంకారమునుండి పంచతన్మాత్రలు పుట్టినవి. పంచతన్మాత్రల నుండి పంచమహాభూతములు పుట్టినవి. పంచీకృత పంచమహాభూతములనుండి సకల జగత్తు ప్రాదుర్భవించినది.— ప్రశ్న: ఏకపిండమగు జగత్తు సర్వము ఎట్లగును? సమా: పంచీకృత పంచమహాభూత వికారవిభాగమువలన ఈ జగత్తు సర్వాత్మకమగుచున్నది. ప్రశ్న: పిండాత్మకమగు ఒక్క జగత్తులో భూతవికార విభాగమెట్లు కలిగినది? సమా: తత్తత్కార్యకారణ భేదరూపమువలన పృథివ్యాది పంచభూత విభాగము ఆకాశాద్యంశ శ్రోత్రాది తత్త్వభేదముచేతను, ఆ యంశ తత్త్వాదికము యొక్క అభిధాన అభిధేయ భేదముచేతను అనేక విధములుగ విభాగములుండుట ఉపపన్నమే యగుచున్నది. ఏకముగా నున్న అవిద్యాపిండమునందు భూతభౌతిక వికార విభాగము ఉపపన్నమే. ఆకాశాంశములు:- అంతఃకరణ మనోబుద్ధి చిత్తాహంకారములు. వాయ్వంశములు:- సమాన, ఉదాన, వ్యాన, అపాన ప్రాణములు. అగ్న్యంశములు:- శ్రోత్ర, త్వక్, చక్షుస్, జిహ్వా, ఘ్రాణములు. జలాంశములు:- శబ్ద స్పర్శ రూప రసగంధములు. పృథివ్యంశములు:- వాక్, పాణి, పాద, పాయు, ఉపస్థలు. జ్ఞాన, సంకల్ప, నిశ్చయ, అనుసంధాన, అభిమానములు ఆకాశకార్యములు, అంతః

కరణ విషయములు. సమీకరణ, ఉన్నయన, గ్రహణ, శ్రవణ ఉచ్ఛ్వాసములు వాయుకార్యములు, ప్రాణాది విషయములు.

మం.శ్లో॥ శబ్దస్పర్శ రూప రస గన్ధా అగ్ని కార్యజ్ఞానేన్ద్రియ విషయా అబాశ్రితాః, వచనాఽదాన గమన విసర్గాఽనన్దాః పృథివీకార్యకర్మేన్ద్రియ విషయాః కర్మజ్ఞానేన్ద్రియ విషయేషు ప్రాణ తన్మాత్రవిషయా అన్తర్భూతాః మనోబుద్ధ్యోశ్చిత్తాఽహంకారౌ చాఽన్తర్భూతౌ [6]
అవకాశవిధూతదర్శన పిణ్డీకరణ ధారణా సూక్ష్మతమా ఏవ తన్మాత్రవిషయాః [7]

తా:- శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు, అగ్నికార్యములు; జ్ఞానేంద్రియ విషయములు, అబాశ్రితములు. వచన, ఆదాన, గమన విసర్గ, ఆనందములు పృథివికార్యములు; కర్మేంద్రియ విషయములు. కర్మజ్ఞానేంద్రియ విషయములందు ప్రాణ తన్మాత్ర విషయములంతర్భూతములు. మనోబుద్ధులందు చిత్తాహంకారములంతర్భూతములు. అవకాశ, విధూత, దర్శన, పిండీకరణ, ధారణములను అతి సూక్ష్మములైనవియే సూక్ష్మభూతమాత్రలని తెలియవలెను.

మం.శ్లో॥ ఏవం ద్వాదశాంగాని ఆధ్యాత్మికా న్యాధిభౌతికా న్యాధిదైవికాని అత్ర నిశాకర చతుర్ముఖ దిగ్వాతాఽర్క వరుణాఽశ్వ్యగ్నీంద్రోపేంద్ర ప్రజాపతి యమా ఇత్యధిదేవతా రూపైః ద్వాదశ నాడ్యన్తః ప్రవృత్తాః ప్రాణా ఏవాఽఙ్గాన్యఙ్గజ్ఞానం తదేవ జ్ఞాతేతి [8]
అథ వ్యోమానిలానల జలాన్నానాం పఞ్చీకరణమితి జ్ఞాతృత్వం సమానయోగేన శ్రోత్ర ద్వారా శబ్దగుణో వాగధిష్ఠితే, ఆకాశే తిష్ఠతి, ఆకాశస్తిష్ఠతి [9]

తా:- ఈ రీతిగా ఆధ్యాత్మికములును, ఆధిభౌతికములును, ఆధిదైవికములును అగు ద్వాదశాంగములు చెప్పబడినవి. చంద్ర, బ్రహ్మ, దిక్, వాయు, సూర్యుడు, వరుణుడు, అశ్వినీదేవతలు, అగ్ని, ఇంద్రుడు, ఉపేంద్రుడు, ప్రజాపతి, యములను 12 ఇంద్రియాధిదేవతలు. ఇట్టి రూపములతో సుషుమ్నాది ద్వాదశనాడులయొక్క లోపల ప్రవర్తించిన ప్రాణములే ద్వాదశాంగములని తెలియవలెను. ఈ ద్వాదశాంగములను గురించి చక్కగా తెలిసినవాడే జ్ఞాతయని తెలియవలెను. ఆకాశ, వాయు, అగ్ని, జల, భూతములయొక్క పంచీకరణము చెప్పబడుచున్నది. జ్ఞాత సమానవాయు సంబంధముతో శ్రోత్రమార్గముగ శబ్దగుణముగలవాడై, వాక్కును అధిష్ఠించి ఆకాశస్వరూపుడై ఆకాశమునందు జ్ఞాతృ వ్యాపారాస్థితుడై యుండును.

మం.శ్లో॥ మనో వ్యానయోగేన త్వగ్ద్వారా స్పర్శగుణః పాణ్యధిష్ఠితో వాయౌ తిష్ఠతి, వాయు స్తిష్ఠతి; బుద్ధి రుదాన యోగేన చక్షుర్ద్వారా రూపగుణః పాదాధిష్ఠితోఽగ్నౌ తిష్ఠత్యగ్ని స్తిష్ఠతి; చిత్తమపానయోగేన జిహ్వాద్వారా రసగుణ ఉపస్థాధిష్ఠితోఽప్సు తిష్ఠత్యాప స్తిష్ఠతి; అహంకారః ప్రాణయోగేన ఘ్రాణద్వారా గన్ధగుణో గుదాధిష్ఠితః పృథివ్యాం తిష్ఠతి పృథివీ తిష్ఠతీత్యేవం వేద. అత్రైతే శ్లోకా భవన్తి [10] పృథగ్భూతే షోడశకలా స్వార్ధ భాగాన్ పరాన్ క్రమాత్, అన్తఃకరణ వ్యానాక్షిరస పాయు నభః క్రమాత్, ముఖ్యా త్పూర్వోత్తరై ర్భాగై ర్భూతే భూతేచతుశ్చతుః, పూర్వమాకాశ మాశ్రిత్య పృథివ్యాదిషు సంస్థితాః, ముఖ్యా దూర్ధ్వే పరా జ్ఞేయా నపరా నుత్తరా న్విదుః। ఏవ మంశో అభూత్తస్మాత్తేభ్యశ్చాంశో అభూత్తథా, తస్మాదన్యోన్య మాశ్రిత్య హ్యోతం ప్రోత మనుక్రమాత్ [11]

తా:- మనస్సు వ్యానవాయువు సంబంధముచేత త్వక్కుయొక్క మార్గములో రూపగుణముగలదై, పాణి నాశ్రయించి, వాయు స్వరూపమయి, వాయువునందుండును.— బుద్ధి ఉదానవాయుసంబంధముచేత చక్షుర్మార్గముగ రూపగుణముగలదై పాదాధిష్ఠితమయి అగ్ని స్వరూపమై అగ్ని యందుండును.—చిత్తము అపానవాయుసంబంధముచేత జిహ్వాద్వారముగ రసగుణముగలదియయి, ఉపస్థాధిష్ఠితమయి, జలస్వరూపమయి, జలములయందుండును.— అహంకారము ప్రాణవాయు సంబంధముచేత ఘ్రాణద్వారముగ గంధగుణముగలదియయి, గుదాధిష్ఠితమయి, భూస్వరూపమయి భూమియందుండును. ఎవడు ఈ పంచీకరణమును పంచభూత తత్కార్య సంఘాంతర్యామియగు పరమాత్మను తెలిసికొనుచున్నాడో, ఆతడు అంతర్యామి స్వరూపుడగుచున్నాడు. ఈ విషయములను చెప్పు మంత్రములుగూడగలవు. ప్రాణాది షోడశకళలకంటె విలక్షణుడైనట్టియు నిష్కళుడైనట్టియు బ్రహ్మమునందు ఆరోపితమగుచున్నది. అంతఃకరణ వ్యానాక్షి రస పాయు శబ్దములచేత ఆకాశ, వాయు, అగ్ని, జల, భూతములు పరిగ్రహింపబడుచున్నవి. ఆకాశాదికములగు పంచభూతములయందు, ఆయా భూతములయొక్క అర్ధభాగమును ప్రత్యేకించి ఆయా భూతములయందుచేర్చి మిగిలిన అర్ధభాగమును 4 గుగ విభజించినయెడల వచ్చెడి ఒక్కొక్క భాగమును వాయ్వాది భూత చతుష్టయమునందు చేర్చవలెను. (ఇది పంచమహాభూత పంచీకరణము) ఈ విభాగములలో ఆయా భూతములయొక్క అర్ధ విభాగములు ముఖ్యములు. మిగిలిన అర్ధభాగముయొక్క 4 భాగములు గౌణములు. ఇటుల ఆయా భూతములయొక్క ముఖ్య భాగములతో కూడియున్న పంచభూతములయందు ఆయా భూతములయొక్క గౌణాంశలు అనుక్రమముగ ఓతప్రోతములయి ఆశ్రయించి యుంటున్నవి.

మం.శ్లో॥ పఞ్చభూతమయా భూమి స్సా చేతన సమన్వితా, తత ఓషధయోఽన్నంచ తతః పిణ్డా శ్చతుర్విధాః, రసా సృఙ్మాంస మేదోఽస్థి మజ్జ శుక్లాని ధాతవః, కేచి త్తద్యోగతః పిణ్డా భూతేభ్య స్సంభవాః క్వచిత్ [12]

తా:- ఈ భూమి పంచభూతాత్మకమైయున్నది. చేతన సమన్వితమయిన ఈ భూమినుండి ఓషధులు పుట్టుచున్నవి. చైతన్యవంతములైన ఓషధులనుండి అన్నముద్భవించుచున్నది. అన్నమునుండి చతుర్విధములైన

(పిండములు) ప్రాణులు పుట్టుచున్నారు. చైతన్యాధిష్ఠితమైన ఆ యన్నమునుండియే రస, రక్త, మాంస మేదస్సు అస్థి, మజ్జా, శుక్లములను ధాతువులు పుట్టినవి. కొందరు శుక్లశోణిత సంయోగమువలన ప్రాణులు పుట్టుచున్నారని పలుకుచున్నారు.

మం.శ్లో॥ తస్మిన్నన్నమయః పిణ్డో నాభిమణ్డలసంస్థితః, అస్య మధ్యేఽస్తి హృదయం సనాళం పద్మకోశవత్, సత్త్వాఽన్తర్వర్తినో దేవాః కర్త్రహంకారచేతనాః, అస్య బీజం తమఃపిణ్డం మోహరూపం జడం ఘనమ్, వర్తతే కంఠ మాశ్రిత్య మిశ్రీభూతమిదం జగత్, ప్రత్యగానన్ద రూపాఽఽత్మా మూర్ధ్ని స్థానే పరం పదే। అనన్తశక్తిసంయుక్తో జగద్రూపేణ భాసతే [13]

తా:- ఈ ప్రాణ సముదాయమునందు అన్నమయపిండము నాభిమండల మధ్యస్థమయి యొప్పుచున్నది. ఈ హృదయము పద్మకోశమువలె నాళసమన్వితమైయున్నది. ఈ హృదయకోశము నాశ్రయించి సత్త్వాంతర్వర్తినులు (బ్రహ్మాది దేవతలు) ఉన్నారు. (లేక యింద్రియాధిష్ఠాన దేవతలున్నారు.) ఈ హృదయకోశమునకు మూలకారణము మోహరూపమును, జడమును. అజ్ఞానముననగు తమః పిండము. మనస్సు కంఠమునాశ్రయించియున్నది. అజ్ఞాన మిశ్రితమైన మనస్సుతో, నిజమనస్సు మిళితమైయున్నది. పరమపద స్థానమునందున్న ప్రత్యగానందరూపాత్మయే, ఈశ్వరాత్మ స్వరూపమున అనంతశక్తి సంయుక్తుడయి జగద్రూపముగా ప్రకాశించుచున్నాడు.

మం.శ్లో॥ సర్వత్ర వర్తతే జాగ్రత్స్వప్నం జాగ్రతి వర్తతే, సుషుప్తంచ తురీయంచ నాన్యావస్థాసు కుత్రచిత్, సర్వదేశే ష్వనుస్యూత శ్చతూరూపశ్శివాఽఽత్మకః, యథా మహాఫలే సర్వే రసాస్సర్వ ప్రవర్తకాః, తథైవాఽన్న మయేకోశే కోశా స్తిష్ఠన్తి చాన్తరే, యథాకోశ స్తథా జీవో యథాజీవ స్తథాశివః, సవికార స్తథా జీవో నిర్వికార స్తథా శివః కోశా స్తస్య వికారాస్తే హ్యవస్థాను ప్రవర్తకాః, యథా రసాశయే ఫేనం మధనాదేవ జాయతే, మనో నిర్మథనా దేవ వికల్పా బహవ స్తథా [14]

తా:- ప్రపంచ వ్యాపారము తెలిసికొనుటకు జాగ్రదవస్థ ప్రవర్తించుచున్నది. ఈ జాగ్రదవస్థ ననుసరించియే, స్వప్నావస్థ, సుషుప్తి, తురీయావస్థ కలుగుచున్నవి. ప్రత్యగాత్మ జాగ్రదాద్యవస్థలయందంతటను సర్వదా వర్తించుచున్నాడు. మహాఫలమునందంతట తదంతర్గతమగు ఫలరసమేరీతిగా వ్యాపించియున్నదో, అదే రీతిగా అన్నమయ కోశమునందు తదితర ప్రాణమయాది కోశములు వ్యాపించియున్నవి. అన్నమయకోశమును ప్రాణమయాది కోశము లేరీతిగా వ్యాపించియున్నవో, అదే రీతిగా సవికారుడగు జీవుడు ఈ అన్నమయాది సకల కోశవికారజాతమును అభిమానముతో వ్యాపించియున్నాడు. అదే రీతిగా ఈశ్వరుడు సకలకోశ సమూహమును, అభిమానరహితుడై వ్యాపించియున్నాడు. వికారములతో నిండినవాడు జీవుడు. నిర్వికారుడు శివుడు. సకలకోశములు వానియొక్క వికారములు అయా

అవస్థలకు ప్రవర్తకములగుచున్నవి. కుంకుడుకాయ మున్నగునవి చేతులతో మథించినయెడల దానినుండి నురుగు ఏరీతిగా బయలువెడలుచున్నదో అదే రీతిగా మన స్సంకల్పమువలననే బహువిధ వికారములు కలుగుచున్నవి.

మం.శ్లో॥కర్మదా వర్తతే కర్మ తత్త్యాగా చ్ఛాన్తి మాప్ను యాత్, అయనే దక్షిణే ప్రాప్తే ప్రపంచాఽభిముఖం గతః, అహంకారాభిమానేన జీవ స్స్యాద్ధి సదాశివః స చాఽవివేక ప్రకృతి సఙ్గత్యా తత్ర ముహ్యతే, నానాయోనిశతం గత్వా శేతేఽసౌ వాసనావశాత్, విమోక్షే త్సఞ్చరత్యేవ మత్స్యః కూలద్వయం యథా, తతః కాలవశాదేవ హ్యాత్మజ్ఞానవివేకతః, ఉత్తరాఽభిముఖో భూత్వా స్థానాత్ స్థానాన్తరం క్రమాత్, మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణా న్యోగాభ్యాసస్థిత శ్చరన్ [15]

తా:- ఈ రీతిగా మన స్సంకల్పజాతమగు వివిధ కర్మజాలముచేత, కర్మియగు జీవుడు, మనస్సంకల్ప కల్పిత సంసారపాశముచేత బద్ధుడయి దుఃఖపరంపరలననుభవించుచున్నాడు. ఎప్పుడు ఈ జీవుడు ఆత్మజ్ఞానముచేత, నిజాజ్ఞాన తత్కార్యములను వదలుచున్నాడో. అప్పుడు భ్రాంతి నశించుచున్నది గావున సుఖించుచున్నాడు. కామ సంకల్పాదులతో కర్మలనాచరించుటవలన అహంకారాభిమానము కలిగి, దక్షిణ మార్గమునుపొంది సదాశివుడు జీవుడగుచున్నాడు; ఆ యీ వాసనలననుసరించి నానా యోనులయందు పుట్టుచు గిట్టుచు సుఖదుఃఖముల ననుభవించుచున్నాడు. మహామత్స్యము నదియొక్క రెండు ఒడ్డులయందు గమనాగమనములనెట్లు చేయుచుండునో, ఆ రీతిగా విమోక్షమునందు వరకు జీవుడు సంచరించుచుండును. ఆ పిమ్మట కాలక్రమముగ ఆత్మజ్ఞాన వివేకమువలన ఉత్తరమార్గాభిముఖుడయి, యోగశాస్త్ర ప్రసిద్ధమయిన ఆసనాదిష్ఠితుడయి, తన యొక్క ప్రాణములను సుషుమ్నా మార్గముగ సహస్రార కమలమునకు చేర్చి, యోగాభ్యాసముచేయుచు బ్రహ్మమును పొందుచున్నాడు.

మం.శ్లో॥ యోగా త్సంజాయతే జ్ఞానం జ్ఞానా ద్యోగః ప్రవర్తతే, యోగజ్ఞానపరో నిత్యం స యోగీ న ప్రణశ్యతి, వికార స్తం శివం పశ్యే ద్వికారశ్చ శివేనతు, యోగప్రకాశకం యోగైః ధ్యాయే చ్చానన్య భావనః [16]

తా:- యోగమువలన ఆత్మజ్ఞానము కలుగును. సమ్యక్ జ్ఞానమువలన యోగాభ్యాసము ఏర్పడుచున్నది. ఇట్టి యోగజ్ఞానపరుడగు సాధకుడు మూఢునివలె నశించడు. స్వాజ్ఞ దృష్టి ప్రసక్త సర్వ వికారములయందు (శివుని) బ్రహ్మమును చూచుచుండవలెను. ఈ రీతిగా సర్వము బ్రహ్మమే అను దృఢభావము సిద్ధించినప్పుడు, వికారసమూహము బ్రహ్మము (శివుని) నందు లేదను దృఢనిశ్చయ మేర్పడును.

మం.శ్లో॥యోగజ్ఞానే నవిద్యేతే తస్య భావో న సిద్ధ్యతి, తస్మా దభ్యాసయోగేన మనః ప్రాణా న్నిరోధయేత్, యోగీ నిశితధారేణ క్షురేణేవ నికృన్తయేత్, శిఖా ప్రాణమయీ వృత్తి

ర్యమాద్యష్టాఽఙ్గసాధ్యనైః [17] జ్ఞానయోగః కర్మయోగ ఇతియోగో ద్విధామతః, క్రియాయోగ మథేదానీం శృణు బ్రాహ్మణసత్తమ, అవ్యాకులస్య చిత్తస్య బన్ధనం విషయే క్వచిత్, యత్సంయోగో ద్విజశ్రేష్ఠ స చ ద్వైవిధ్యమశ్నుతే, కర్మకర్తవ్యమిత్యేవ విహితేష్వేవ కర్మసు, బన్ధనం మనసో నిత్యం కర్మయోగ స్స ఉచ్యతే[18]యత్తు చిత్తస్య సతత మర్థే శ్రేయసి బన్ధనమ్, జ్ఞానయోగ స్సవిజ్ఞేయ స్సర్వసిద్ధికర శ్శివః, యస్యోక్త లక్షణే యోగే ద్వివిధేఽవ్యయం మనః, సయాతి పరమం శ్రేయో మోక్షలక్షణ మఞ్జసా [19]

తా:- అధికారికానివానికి యోగముకాని, జ్ఞానముకాని లభింపజాలదు. అందువలన యోగి అభ్యాస యోగముతో మనస్సును, ప్రాణములను, ఇంద్రియములను నిరోధించవలెను. తీవ్రధారణతో సంకల్పములను మంచి పదునుగల కత్తితోవలె, సమూలముగా ఖండించివేయవలెను. ముందు చెప్పబోవు యమాద్యష్టాంగ సాధనోపాయములతో ప్రాణమయమైన వృత్తియే 'యోగశిఖి' అనబడును.— యోగము జ్ఞానయోగము, కర్మయోగము అని రెండు విధములుగ విభజింపబడినది. ముందుగా కర్మ (క్రియా) యోగమును గురించి చెప్పబడుచున్నది. సంకల్పరహితమగు మనస్సును ఒకానొక విషయమునందు సంబంధము కలుగజేయుటయే యోగము. విహితకర్మలను కర్తవ్యముగా భావించి ఆచరించుటయే కర్మయోగమని చెప్పబడుచున్నది. చిత్తమును శ్రేయోమార్గమునందు సంలగ్నమొనర్చుట జ్ఞాన యోగము. ఈ జ్ఞానయోగము సర్వసిద్ధికరమును మంగళప్రదమును అగుచున్నది. ఈ కర్మయోగ జ్ఞానయోగములు రెండును ఉపాయోపేయభూతములు. ఉపేయమనగా పొందదగినది. ఉపేయము జ్ఞానమార్గము. ఆ మార్గమును పొందు టకు సాధనము కర్మయోగము. ఎవ్వనికి (ఈ రెండు విధములును) కర్మయోగ జ్ఞానయోగములు మనస్సులో సర్వదా సంలగ్నమైయుండునో, అతడు పరమశ్రేయోరూపమయిన మోక్షమును వెంటనే పొందుచున్నాడు.

మం.శ్లో॥ దేహేన్ద్రియేషు వైరాగ్యం యమ ఇత్యుచ్యతే బుధైః, అనురక్తిపరే తత్త్వే సతతం నియమః స్మృతః, సర్వవస్తున్యుదాసీన భావమాసన ముత్తమమ్, జగత్సర్వ మిదం మిథ్యా ప్రతీతిః ప్రాణ సంయమః, చిత్తస్యాఽన్తర్ముఖీభావః ప్రత్యాహారస్తుసత్తమ, చిత్తస్యనిశ్చలీభావో ధారణాఽధారణం విదుః, సోఽహం చిన్మాత్ర మేవేతి చిన్తనం ధ్యానముచ్యతే, ధ్యానస్య విస్మృతిస్సమ్య క్సమాధిరభిధీయతే [20]

తా:- దేహేంద్రియములయందు వైరాగ్యము కలిగియుండుట యమమని బుధులచే చెప్పబడుచున్నది. సంతతము పరమాత్మ తత్త్వమునందు అభిలాష కలిగియుండుట నియమమని చెప్పబడియున్నది. సమస్త దృశ్య వస్తువులయందును ఉదాసీనభావము ఆసనమని చెప్పబడుచున్నది. ఈ సమస్త దృశ్యజగత్తు మిథ్యగా భావించుటయే ప్రాణాయామమని చెప్పబడును. చిత్తమును అంతర్ముఖము చేయుటయే ప్రత్యాహారము, మనస్సును నిశ్చలముగా

నుంచుటయే ధారణయని చెప్పబడును. "ఆ పరబ్రహ్మమే నేను, నేను చిన్మాత్రుడను" అని భావనచేయుటయే ధ్యానమని చెప్పబడుచున్నది. ధ్యానమును పూర్ణముగా విస్మరించుటయే సమాధియని చెప్పబడుచున్నది.

మం.శ్లో॥అహింసా సత్య మస్తేయం బ్రహ్మచర్యం దయాఽఽర్జవమ్, క్షమా ధృతి ర్మితాహార శ్శౌచం చేతి యమా దశ, తప స్సన్తుష్టి రాస్తిక్యం దాన మారాధనం హరేః, వేదాన్త శ్రవణం హ్రీశ్చ జపవ్రత్యాదిలక్షణమ్ [21] ఆసనాని తదంగాని స్వస్తికా దీనివై ద్విజ। వర్ణ్యంతే స్వస్తికం పాదతలయో రుభయోరపి, పూర్వోత్తరే జానునీ ద్వే కృత్వాసన ముదీరితమ్, సవ్యే దక్షిణ గుల్ఫం తు పృష్ఠపార్శ్వే నియోజయేత్, దక్షిణేఽపి తథా సవ్యం గోముఖం గోముఖం యథా, ఏకం చరణ మన్యస్మి న్నూరావారోప్య నిశ్చలః, ఆస్తే యదిదమేనోఘ్నం వీరాసన ముదీరితమ్ [22]

తా:- అహింస, సత్యము, దొంగతనము చేయకుండుట, బ్రహ్మచర్యము, దయ, ఆర్జవము, క్షమ. ధైర్యము, మితాహారము, శౌచము అను నీ పదియు 'యమ' మనబడును. తపస్సు, సంతోషము, ఆస్తికభావము, దానము, శ్రీహరిని ఆరాధించుట, వేదాంతశ్రవణము, లజ్జ, సద్బుద్ధి, జపము, వ్రతము . అనునీ పది నియమములనబడును.— (స్వస్తికాది 17 ఆసనములు) కుడిపాదమును ఎడమకాలి పిక్కకు తొడకును మధ్యభాగమునందును, ఎడమపాదమును కుడికాలియొక్క పిక్కకు తొడకు మధ్య భాగమునందును ఉంచి (సిద్ధాసనమువలె) కూర్చుండుట స్వస్తికాసనము.—కటి ప్రదేశమునకు క్రిందుగ ఎడమకాలి మడమను కుడిపార్శ్వము ప్రక్కగను, కుడికాలిమడమను ఎడమ పార్శ్వము ప్రక్కగనువుంచి మోకాలుమీద మోకాలు గదియుంచి భ్రూమధ్యమును చూచుచుండుట గోముఖాసనము.—ఒక తొడమీద నొక పాదమును, మరొక పాదముమీద తక్కిన తొడనుచేర్చి సమగ్రీవ శిరఃకాయుడై కూర్చుండుట వీరాసనము. (కుడిపాదము ఎడమ తొడమీదను, ఎడమ పాదముమీద కుడి తొడను చేర్చుట.)

మం.శ్లో॥గుదం నియమ్య గుల్ఫాభ్యాం వ్యుత్క్రమేణ సమాహితః, యోగాసనం భవేదేత దితి యోగ విదో విదుః, ఊర్వో రుపరి వై ధత్తే యదా పాదతలే ఉభే, పద్మాసనం భవేదేత త్సర్వవ్యాధివిషాపహమ్, పద్మాఽసనం తు సంస్థాప్య తదంగుష్ఠ ద్వయం పునః, వ్యుత్క్రమేణైవ హస్తాభ్యాం బద్ధ పద్మాసనం భవేత్, పద్మాసనం సుసంస్థాప్య జానూర్వో రన్తరే కరౌ, నివేశ్య భూమౌ వాతిష్ఠేద్వ్యోమస్థః కుక్కుటాసనః। కుక్కుటాసనబన్ధస్థో దోర్భ్యాం సంబధ్య కన్ధరమ్, శేతే కూర్మవదుత్తాన ఏతదుత్తాన కూర్మకమ్, పాదాంగుష్ఠౌతు పాణిభ్యాం

గృహీత్వా శ్రవణావధి, ధనురాకర్ష ణాకృష్టం ధనురాసనమీరితమ్, సీవనీం గుల్ఫ దేశాభ్యాం నిపీడ్య వ్యుత్క్రమేణతు ప్రసార్య జానునో హస్తా వాసనం సింహ రూపకమ్ [23]

తా:- మూలాధారమునకు రెండువైపుల రెండు కాళ్ళ మడమలను వ్యుత్క్రమముగ (కుడికాలి మడమను ఎడమకాలివైపున ఎడమకాలి మడమను కుడివైపునచేర్చి) సమగ్రీవ శిరఃకాయుడయి సావధానముగా కూర్చుండుట యోగాసనము.— కుడిపాదమును ఎడమతొడమీదను, ఎడమపాదమును కుడి తొడమీదను ఉంచి, చేతులను వీపుపై నుంచి త్రిప్పి కుడిచేతి అంగుష్ఠ తర్జనులతో, కుడికాలి బొటనవ్రేలును ఎడమచేతి అంగుష్ఠ తర్జనులతో, ఎడమకాలి బొటనవ్రేలును పట్టుకొనియుండుట పద్మాసనము.—పైన చెప్పిన పద్మాసనమును అవలంబించినవాడై గడ్డమును రొమ్మున కుంచి భ్రూమధ్యమునందు దృష్టియుంచి శరీరమును వంకరగా లేక సమానముగానుంచి సమగ్రీవశిరఃకాయుడయియుండుట బద్ధపద్మాసనము. పద్మాసనమునుండి పిక్కలకును తొడలకును నడుమ చేతులనుదూర్చి భూమిపై మోపి ఆ చేతులమీదుగ పైకెగసినటులయుండుట కుక్కుటాసనము.— కుక్కుటాసనమునుండి రెండు చేతులతో కంఠమును పట్టుకొని, భుజములను రెండు పార్శ్వములయందుచేర్చి కూర్మమువలె వెలికిలబడియుండుట ఉత్తానకూర్మాసనము.—పాదాంగుష్ఠములు రెంటిని రెండు చేతులతో ధనురాకృతిగ వీపువెనుక చెవులవరకు సరిగలాగి పట్టుకొనియుండుటను ధనురాసనము.—అండకోశమునకు క్రింది భాగమునందుండు నాడి "సీవనీనాడి" ఆ సీవనీనాడికి రెండు ప్రక్కలయందును రెండు మడమలను (కుడివైపున యెడమ మడమను, యెడమవైపున కుడిమడమను చేర్చియుంచి) కుడి యెడమ చేతుల వ్రేళ్ళను దాచి కుడి యెడమ మోకాళ్ళపైనుంచి సావధానముగ కూర్చుండి నోరు తెరచి నాలుకను వెలుపలకుదాచి నాసికాగ్రమును ఏకదృష్టితో చూచుచుండుట సింహాసనము అనంబడును.

మం.శ్లో॥గుల్ఫౌచ వృషణ స్యాఽథ సీవిన్యుభయ పార్శ్వయోః। నివేశ్య పాదౌ హస్తాభ్యాం బద్ధ్వా భద్రాఽసనం భవేత్, సీవనీ పార్శ్వ హృదయం గుల్ఫాభ్యాం వ్యుత్క్రమేణతు, నిపీడ్యాఽసనమేతచ్చ ముక్తాసన ముదీరితమ్, అవష్టభ్య ధరాం సమ్య క్తలాభ్యాం హస్త యోర్ద్వయోః, కూర్పరౌనాభిపార్శ్వేతు స్థాపయిత్వా మయూరవత్, సమున్నతశిరః పాదం మయూరాఽసన మిష్యతే [24]

తా:- సీవనీనాడికి రెండు ప్రక్కలయందును రెండు కాళ్ళ మడమలను ఉంచవలయును, అనగా కుడికాలి మడమను కుడిప్రక్కను, ఎడమకాలి మడమను ఎడమ ప్రక్కను చేర్పవలెను. సీవనీ పార్శ్వ భాగములకు దగ్గరగానున్న పాదములను రెండు చేతులతోను చలనములేకుండ పట్టుకొనవలెను. ఇదివి భద్రాసనమందురు— సీవనీనాడి యొక్క రెండు పార్శ్వములను వ్యుత్క్రమముగ మడమలచేతతాకి కూర్చుండుట ముక్తాసనమనంబడును.—చాచిన వ్రేళ్ళుగల రెండు అరచేతులను భూమియందు ఆనించి రెండు మోచేతులను నాభికి రెండు వైపులయందును చేర్చి, ఆ

చేతులపైన దేహమును పైకెత్తి ముఖము ఊర్ధ్వముగనుంచి కాళ్ళను దండమువలె మీదికి చాచియుండుట మయూరాసనము అని చెప్పబడును

మం శ్లో॥ వామోరుమూలే దక్షాంఘ్రిం జాన్వో ర్వేష్టిత పాణినా, వామేన వామాంగుష్ఠంతు గృహీతం మత్స్యపీఠకమ్, యోనిం వామేన సంపీడ్య మేఢ్రా దుపరి దక్షిణమ్, ఋజుకాయ స్సమాసీన స్సిద్ధాసనముదీరితమ్, ప్రసార్య భువిపాదౌతు దోర్భ్యా మంగుష్ఠ మాదరాత్ జానూపరి లలాటంతు పశ్చిమం తానముచ్యతే, యేనకేన ప్రకారేణ సుఖం ధార్యంచ జాయతే తత్సుఖాసనమిత్యుక్త మశక్త స్తత్సమాచరేత్, ఆసనం విజితం యేన జితం తేన జగత్త్రియమ్ [౨౫]

తా - కుడిపాదమును ఎడమతొడమీదనుంచి ఎడమచేతిని వీపుపైనుండి త్రిప్పి తీసికొనివచ్చి కుడికాలి మడిమను పట్టుకొని పిమ్మట యెడమకాలిమడిమ కుడికాలికి తగులునటులనుంచి కుడిచేతిని ఎడమమోకాలి వెలుపలనుండి త్రిప్పి తీసికొనివచ్చి యెడమపాదాంగుష్ఠమును పట్టుకొనుట మత్స్యాసనమనంబడును — లింగముయొక్క పైభాగమునందు ఎడమకాలిమడమనుచేర్చి యెడమపాదముమీద కుడికాలి మడమనుచేర్చి యుండుట సిద్ధాసనమనంబడును — కూర్చుండి రెండు కాళ్ళను చాచి కుడిచేతితో కుడికాలి బొటనవ్రేలిని ఎడమచేతితో ఎడమకాలి బొటనవ్రేలిని పట్టుకొని లలాటము మోకాలికి తగులునటుల ఉంచి మోకాళ్ళను భూమినుండి పైకి ఎత్తకుండ భూమికి అందించి ఉంచి భ్రూమధ్యస్థానమును చూచుచు జాలంధర బంధమున కూర్చుండుట పశ్చిమతానాసనమని చెప్పబడును— ఏ రీతిగా కూర్చున్న యెడల సాధకునకు సుఖముగానుండునో ఆ రీతిగా కూర్చుండియుండుట సుఖాసనమని చెప్పబడును — పైన చెప్పిన స్వస్తికాద్యాసనములను వేయుటకు శక్తిలేనివాడు సుఖాసనమునందు కూర్చుండి యోగసాధనమును చేయవలయును పైన తెలిపిన ఆసనములన్నిందిని సునాయాసముగ వేయగల సమర్థతగలవాడు ఈ సర్వజగత్తును జయించుచున్నాడు

మం.శ్లో॥ యమైశ్చ నియమైశ్చైవ ఆసనైశ్చ సుసంయుతః, నాడీశుద్ధిం చ కృత్వాదౌ ప్రాణాయామం సమాచరేత్, దేహమానం స్వాంగుళిభి షణ్ణవత్యంగులాయతమ్, ప్రాణశ్శరీరాదధికో ద్వాదశాంగుళమానతః దేహస్థ మనిలం దేహసముద్భూతేన వహ్నినా, న్యూనం సమం వా యోగేన కుర్వన్ బ్రహ్మవి దిష్యతే [26]

తా. (పూర్వము చెప్పిన) యమనియమాసనములచేత సమన్వితుడయి ఆదియందు నాడీశుద్ధిచేసి ప్రాణాయామమును ప్రారంభించవలెను వారి వారి అంగుళములతో శరీరముయొక్క పరిమాణము 96 అంగుళముల పొడవుగలిగి యుండును ప్రాణము దేహముకంటె 12 అంగుళముల అధికపరిమాణము కలిగియుండును యోగాభ్యాసబలమువలన తన శరీరమునందున్న ప్రాణవాయువును తన శరీరమునందు పుట్టిన అగ్ని చేత తక్కువగను, సమానముగను చేయుటను తెలిసిన సాధకుడు బ్రహ్మజ్ఞానియగును

మం.శ్లో॥ దేహ మధ్యే శిఖిస్థానం తప్తజాంబూనద ప్రభమ్, త్రికోణం ద్విపదా మన్యచ్చతు
రశ్రం, చతుష్పదాం, వృత్తం విహఙ్గమానాంతు షడశ్రం సర్పజన్మనామ్, అష్టాశ్రం
స్వేదజానాం తు తస్మిన్ దీపవదుజ్జ్వలమ్, కన్దస్థానం మనుష్యాణాం దేహమధ్యం నవాఽం
గుళమ్, చతురంగుళ ముత్సేధం, చతురంగుళ మాయతమ్, అణ్డాఽకృతి తిరశ్చాం చ
ద్విజానాంచ చతుష్పదామ్ తున్దమధ్యం తదిష్టంవై తన్మధ్యం నాభి రిష్యతే [27]

తా:- మానవులయొక్క శరీరమధ్య భాగమునందుండు, మూలాగ్ని మండలము తప్తసువర్ణ వర్ణముకలిగి త్రికోణాకార రూపములోనుండును. చతుష్పాద జంతువులయొక్క మూలాగ్నిమండలము (శిఖిస్థానము) చతురస్రాకారముగ నుండును. పక్షులయందుండు మూలాగ్ని మండలము వృత్తాకారముగనుండును. సర్పములయందుండు మూలాగ్ని మండలము షట్కోణాకారమయి యుండును. స్వేదజములగు ప్రాణులదేహమునందుండు మూలాగ్ని మండలము అష్టకోణాత్మకమయి దీపమువలె ప్రకాశించుచుండును. మనుష్యులకు నవాంగుళపరిమాణముగల కందస్థానము శరీరమధ్య భాగమని తెలియవలెను. ఈ దేహమధ్యము 4 అంగుళముల ఎత్తును, 4 అంగుళముల వెడల్పును కలిగియుండును. చతుష్పాత్తులగు తిర్యగ్జంతువుల యొక్కయు, పక్షులయొక్కయు, శరీరమధ్యము అండాకృతికలిగియుండును. ఇదియే తుందమధ్యము. తుందము అనగా ఉదరముయొక్క మధ్యభాగమగు నాభిస్థానము.

మం.శ్లో॥ తత్ర చక్రం ద్వాదశారం తేషు విష్ణ్వాదిమూర్తయః, అహం తత్ర స్థిత శ్చక్రం భ్రామ
యామి స్వమాయయా, అరేషు భ్రమతే జీవః క్రమేణ ద్విజసత్తమ, తన్తుపంజరమధ్యస్థా
యథా భ్రమతి లూతికా, ప్రాణాఽధిరూఢ శ్చరతి జీవస్తేన వినా నహి [28] తస్యోర్ధ్వే
కుండలీస్థానం నాభే స్తిర్యగధోర్ధ్వతః, అష్టప్రకృతిరూపా సా చాష్టధా కుణ్డలీకృతా,
యథావ ద్వాయుసారం చ జ్వలనాది చ నిత్యశః, పరితః కన్దపార్శ్వే తు నిరుధ్యైవ సదా
స్థితా, ముఖేనైవ సమావేష్ట్య బ్రహ్మరంధ్ర ముఖం తథా, యోగకాలేన మరుతా సాఽగ్నినా
బోధితా సతీ, స్ఫురితా హృదయాకాశే నాగరూపా మహోజ్జ్వలా [29]

తా:- ఆ నాభిమధ్య భాగమునందు 12 దళములుగల నాభిచక్రముగలదు. ఈ నాభిచక్రమునందు విష్ణ్వాది సకల దేవతామూర్తులున్నారు. నేనచ్చట అంతర్యామిరూపములో నివసించుచు స్వకీయమాయాబలముచేత సర్వము నడిపించుచున్నాను. జీవుడు నాభిచక్రమందుగల దళమునందు, సాలెపురుగు తన గూడులోపల ఎట్లు తిరుగుచున్నదో, అదే రీతిగ ఏవిధముగ ప్రాణము నధిష్ఠించినవాడయి సంచరించుచున్నాడు. ప్రాణాధారములేనిదే జీవుడు ప్రత్యేకముగా నుండలేడు.— నాభిచక్రముయొక్క పై భాగమునందు కుండలీస్థానముగలదు. ఈ నాభికి క్రిందుగ మీదుగ నాలుగు వైపులలో ఆ కుండలినీ శక్తి అష్టప్రకృతిరూపముగలదై 8 విధములుగ చుట్టుకొనియున్నది. ఆ శక్తి ప్రాణాపాన వాయుసంచారమును నైక్యముచేయుచు, భుజించిన జలాన్నాదులను జీర్ణింపజేసి, ఆయానాడులకు ప్రసరింపజేయుచు,

దేహమందంతట నిరోధించియున్నదై తన ముఖముచేత బ్రహ్మరంధ్రద్వారమును కప్పియున్నది. యోగాభ్యాస సమయములో అగ్ని సహితవాయువుచేత శరీరమందున్న అగ్ని జ్వలింపగా, ఆ వేడిమికి మేలుకున్నదై, చుట్టచుట్టు కొనియున్న పాము దండాహతమైనపుడు పడగవిప్పి ఆడునప్పుడుగల మహోగ్రరూపముతో ఆ కుండలినీశక్తి హృదయాకాశమునందు ప్రకాశించుచుండును.

మం.శ్లో॥అపానా ద్వ్యంగులా దూర్ధ్వ మధో మేఢ్రస్య తావతా, దేహమధ్యం మనుష్యాణాం హృన్మధ్యం తు చతుష్పదామ్, ఇతరేషాం తున్దమధ్యే ప్రాణాఽపానసమాయుతాః, చతుష్ప్రకార ద్వ్యయుతే దేహమధ్యే సుషుమ్నయా, కన్దమధ్యే స్థితా నాడీ సుషుమ్నా సుప్రతిష్ఠితా, పద్మసూత్ర ప్రతీకాశా ఋజురూర్ధ్వ ప్రవర్తినీ [30] బ్రహ్మణో వివరం యావ ద్విద్యుదాభాసనాళకమ్, వైష్ణవీ బ్రహ్మనాడీ చ నిర్వాణప్రాప్తిపద్ధతిః, ఇడాచ పింగళా చైవ తస్యా స్సవ్యేతరే స్థితే, ఇడా సముత్థితా కన్దా ద్వామనాసాపుటావధిః, పింగళా చోత్థితా తస్మా ద్దక్షనాసాపుటావధిః [31]

తా:- గుదమునకు రెండు అంగుళములపైన, లింగమునకు రెండు అంగుళముల క్రింద, మనుష్యులకు దేహ మధ్యస్థానమని చెప్పబడుచున్నది. చతుష్పాత్తులకు హృదయము దేహమధ్యమని చెప్పబడును. తదితరములకు ఉదరము దేహమధ్యమని తెలియవలెను. ఈ దేహమధ్యము (తుందము) నానావిధ నాడీసహితమైయుండును. ఈ నాడీ కందమధ్యభాగమునందు సుషుమ్నానాడి సుప్రతిష్ఠితమైయున్నది. ఈ సుషుమ్నా నాడి, తామరతూడులోనున్న తంతువు వలె, సన్నగానుండి నిడుపుగ ఊర్ధ్వప్రవృత్తిగలదై మెరుపువలె ప్రకాశించుచు సహస్రారమువరకు వ్యాపించి యుండును, ఈ నాడి వైష్ణవి అని చెప్పబడును. ఈ నాడి బ్రహ్మలోక ప్రాప్తికి కారణమగుచున్నది మరియు మోక్షప్రాప్తికరము. ఈ నాడీకందమునుండి పుట్టిన ఇడానాడి ఎడమముక్కు రంధ్రమువరకు వ్యాపించియున్నది: పింగళానాడి కుడిముక్కు రంధ్రమువరకు వ్యాపించియున్నది.

మం.శ్లో॥గాన్ధారి హస్తిజిహ్వా చ ద్వేచాఽన్యే నాడికే స్థితే, పురతః పృష్ఠత స్తస్య వామేతర దృశౌ ప్రతి, పూషా యశస్వినీ నాడ్యౌ తస్మాదేవ సముత్థితే, సవ్యేతర శ్రుత్యవధి పాయుమూ లావలంబుసా, అధో గతా శుభా నాడీ మేఢ్రాన్తావధిరాయతా, పాదాంగుష్ఠావధిః కన్దా దధోయాతాచ కౌశికీ [32]

తా:- గాంధారి, హస్తిజిహ్వా అను రెండు నాడులును, ఈ సుషుమ్నా నాడియొక్క ముందు వెనుక బయలువెడలి వామదక్షిణ నేత్రములవరకు వ్యాపించియున్నవి. పూషా, యశస్విని అను రెండు నాడులు ఈ నాడీ కందమునుండి బయలువెడలి వామదక్షిణ కర్ణములవరకు వ్యాపించియున్నవి. అలంబుసానాడి పాయు మూలమువరకు

వ్యాపించియున్నది. శిఖానాడి అధోగతమయి లింగస్థానమువరకు వ్యాపించియున్నది. కౌశికీనాడి నాడీకందమునుండి పాదాంగుష్ఠమువరకు వ్యాపించియున్నది.

మం.శ్లో॥ దశప్రకార భూతాస్తాః కథితాః కన్దసమ్భవాః, తన్మూలా బహవో నాడ్యః స్థూల సూక్ష్మాశ్చ నాడికాః, ద్వాసప్తతి సహస్రాణి స్థూలా స్సూక్ష్మాశ్చ నాడయః, సంఖ్యాతుం నైవ శక్యంతే స్థూలమూలాః పృథగ్విధాః, యథాఽశ్వత్థదళే సూక్ష్మాః స్థూలాశ్చ వితతా స్తథా [33]

తా:- నాడీకందస్థానము నుండి ఆయా అవయవముల పర్యంతము వ్యాపించియున్న దశవిధనాడులను గురించి వివరించియుంటిమి. ఇదే రీతిగ ఈ నాడీకందమును ఆధారముగ చేసికొని, స్థూలమూలములను, సూక్ష్మములును అయిన అనేక నాడులు 72 వేల సంఖ్యలో వెలయుచున్నవి. ఈ నాడులు రావియాకునందు పెద్ద పెద్ద ఈనెలును, వానిని ఆశ్రయించియున్న సన్నవి ఈనెలును ఏ రీతిగనున్నవో, ఆ రీతిగ స్థూలమూలములును సూక్ష్మములును అయియుండును.

మం.శ్లో॥ ప్రాణాఽపాన సమానాశ్చ ఉదానో వ్యాన ఏవచ, నాగః కూర్మశ్చ కృకరో దేవదత్తో ధనంజయః, చరన్తి దశనాడీషు దశప్రాణాదివాయవః ప్రాణాదిపంచకం తేషు ప్రధానం తత్రచ ద్వయమ్, ప్రాణ ఏవాఽథవా శ్రేష్ఠో జీవాఽత్మానం బిభర్తి యః, ఆస్య నాసిక యోర్మధ్యం హృదయం నాభిమండలమ్, పాదాంగుష్ఠమితి ప్రాణస్థానాని ద్విజసత్తమ, అపానశ్చరతి బ్రహ్మన్ గుద మేఢ్రోరు జానుషు, సమాన స్సర్వగాత్రేషు సర్వవ్యాపీ వ్యవస్థితః, ఉదాన స్సర్వసన్ధిస్థః పాదయోర్హస్తయో రపి, వ్యాన శ్శ్రోత్రోరు కట్యాం చ గుల్ఫ స్కంధ గళేషుచ [34]

తా:- ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానములను ఐదు ప్రధాన వాయువులును; నాగ, కూర్మ, కృకర, దేవదత్త, ధనంజయములను ఐదు ఉపవాయువులును కలిసి మొత్తము 10 వాయువులును నాడులయందు సంచరించుచున్నవి. ఈ పది వాయువులలో ప్రాణాది వాయుపంచకము శ్రేష్ఠమని కొందరును, ప్రాణాపానములను 2 వాయువులు మాత్రమే ముఖ్యములని కొందరును, జీవాత్మను ధరించు ఒక్క ప్రాణవాయువుమాత్రమే శ్రేష్ఠమని కొందరును భావించుచున్నారు.— ఆస్య నాసికలయొక్క మధ్యభాగము, హృదయము, నాభిస్థానము, పాదాంగుష్ఠము ఇవి ప్రాణమునకు నిలయములని చెప్పబడుచున్నవి.— అపానవాయువు గుద, లింగ, ఊరు, జాను - ప్రదేశములను ఆశ్రయించియున్నది.— సమానవాయువు సర్వము వ్యాపించియుండును. ఉదానము సర్వసంధులలో నుండును. వ్యానవాయువు కర్ణములు, తొడలు, కటిస్థానము, గుల్ఫము, స్కంధము, కంఠము అనుస్థానముల నాశ్రయించి యుండును.—

మం.శ్లో॥నాగాదివాయవః పఞ్చ త్వగస్థ్యాదిషు సంస్థితాః, తున్దస్థం జలమన్నం చ రసాదీని సమీకృతమ్, తున్దమధ్యగతః ప్రాణ స్తాని కుర్యాత్ పృథక్ పృథక్, ఇత్యాదిచేష్టనం ప్రాణః కరోతిచ పృథక్ స్థితమ్, అపానవాయుర్మూత్రాదేః కరోతి చ విసర్జనమ్, ప్రాణాపానాది చేష్టాది క్రియతే వ్యానవాయునా [35]

తా:- నాగకూర్మాది 5 ఉపవాయువులును, చర్మము, ఎముకలు, మున్నగువాని నాశ్రయించియున్నవి.— ప్రాణవాయువు శరీరమధ్యభాగస్థమయి మనము భుజించు అన్నమును, త్రాగు జలమును, రసాదులను సమీకరణము చేసి వేరువేరుగా భాగములుగా చేయుచున్నది.— అపానవాయువు మలమూత్రాది విసర్జనము చేయించుచున్నది.— ప్రాణాపాన వాయు చేష్టాదికము వ్యానవాయువుచేత జరుపబడుచున్నది.

మం.శ్లో॥ఉజ్జీర్యతే శరీరస్థ ముదానేన నభస్వతా, పోషణాది శరీరస్య సమానః కురుతే సదా, ఉద్గారాది క్రియో నాగః కూర్మోఽక్ష్యాది నిమీలనః, కృకరః క్షవయోః కర్తా దత్తో నిద్రాది కర్మకృత్, మృతగాత్రస్య శోభాది ధనంజయ ఉదాహృతః,[36] నాడీభేదం మరుద్భేదం మరుతాం స్థాన మేవచ, చేష్టాశ్చ వివిధా స్తేషాం జ్ఞాత్వైవం ద్విజసత్తమ, శుద్ధౌ యతేత నాడీనాం పూర్వోక్త జ్ఞానసంయుతః [37]

తా:- ఉదానవాయువు దేహమునందున్న అన్నాదికమును జీర్ణము చేయుచున్నది. — సమానవాయువు ఈ దేహ పోషణాదికమును చేయుచున్నది.— (ఇంక ఉపవాయువుల గురించి చెప్పబడును) నాగవాయువు త్రేపులు మున్నగువానిని కలుగజేయును. కూర్మవాయువు నేత్రనిమీలనాది కార్యములను చేయును. కృకరవాయువు నిమేషోన్మేషముల నొనర్చును. దేవదత్తవాయువు నిద్రాది కార్యములనుచేయును. ధనంజయవాయువు మరణించిన శరీరమును ఉబ్బునట్లుచేయును.— నాడీస్థానముల భేదమును, ఆయా ప్రాణాదివాయువుల భేదమును, ఆ వాయువులుండు స్థానములను, ఆయా వాయువులచేయు వివిధ కార్యములను తెలిసిన పిమ్మట వాని విషయములను తెలిసికొని, ఆ నాడుల యొక్క శుద్ధికర్మకుముందు చెప్పబోవు విధానముల నభ్యసించవలెను.

మం.శ్లో॥వివిక్తదేశ మాసాద్య సర్వసమ్బన్ధవర్జితః, యోగాంగ ద్రవ్యసంపూర్ణం తత్ర దారుమయే శుభే, ఆసనే కల్పితే దర్భ కుశ కృష్ణాఽజినాదిభిః, తావ దాననముత్సేధే తావద్ద్వయ సమాయతే, ఉపవిశ్యాఽసనం సమ్యక్ స్వస్తికాది యథా రుచి [38] బధ్వా ప్రాగాసనం విప్ర ఋజుకాయ స్సమాహితః, నాసాఽగ్ర న్యస్తనయనో దన్తైర్దంతా నసంస్పృశన్, రసనాం తాలుని న్యస్య స్వస్థచిత్తో నిరామయః, ఆకుంచితశిరః కించిన్ని బధ్న న్యోగ

ముద్రయా, హస్తౌ యథోక్తవిధినా ప్రాణాయామం సమాచరేత్ [39] రేచనం పూరణం వాయోశ్శోధనం రేచనం తథా, చతుర్భిః క్లేశనం వాయోః ప్రాణాయామ ఉదీర్యతే[40]

తా:- వివిక్త ప్రదేశమునందు ఆశ్రమమును నిర్మాణముచేసికొని. ఆ యాశ్రమమునందు దారునిర్మితమగు ఆసనమును వేసికొని, ఆ పీటయందు, మిగుల ఎత్తును, మిగుల వెడల్పును లేనటుల చేలాజిన కుశోత్తరముగ ఆస్తరణమును అమర్చుకొని, యోగాభ్యాసమునకు ఉపయుక్తమగు స్వస్తికాద్యాసనములలో తనకు ఇష్టమయిన ఆసనములో కూర్చుని (సాధనచేయవలెను.)-సమాహిత చిత్తముగలవాడయి, ఋజుకాయుడయి, నాసాగ్రనిక్షిప్త దృష్టిగలవాడయి, ఉభయదంతములను స్పృశించనివాడయి, నాలుకను తాలువులలో నుంచినవాడయి, స్వస్థచిత్తుడయి, నిరామయుడయి, యోగముద్రతో కొంచెము వంచిన శిరస్సుగలవాడయి, చిన్ముద్రను ధరించినవాడయి, ప్రాణాయామాభ్యాసమును చేయవలెను.- రేచకపూరకములతో వాయు శోధనమును చేయవలెను. రేచకము, పూరకము అంతరకుంభకము, బాహ్యకుంభకము ఈ నాలుగు, వాయువుయొక్క క్లేశనములను ప్రాణాయామమని చెప్పెదరు.

మం.శ్లో॥హస్తేన దక్షిణేనైవ పీడయే న్నాసికాపుటమ్, శనై శ్శనై రథ బహిః ప్రక్షిపే త్పింగళాఽనిలమ్, ఇడయా వాయు మాపూర్య బ్రహ్మన్ షోడశమాత్రయా, పూరితం కుమ్భయే త్పశ్చా చ్చతుష్ష ష్ట్యాతు మాత్రయా, ద్వాం త్రింశన్మా త్రయా సమ్య గ్రేచయే త్పింగళాఽనిలమ్, ఏవం పునః పునః కార్యం వ్యుత్క్రమానుక్రమేణతు [41]

తా:- కుడిచేతితో నాసికాపుటమును పీడించి మెల్లమెల్లగా పింగళానాడిచేత లోపలనుండు ప్రాణవాయువును బయటకు వదలవలెను: ఇడానాడిచేత వాయువును 16 మాత్రలకాలము పూరించి, ఆ పూరించిన వాయువును 64 మాత్రలకాలము కుంభించవలెను. కుంభించిన వాయువును 32 మాత్రంచేత పింగళానాడి మార్గముగా రేచించవలెను. ఈ రీతిగ పలుమార్లు వ్యుత్క్రమముగను, అనుక్రమముగను ప్రాణాయామము చేయవలెను.

మం.శ్లో॥సమ్పూర్ణ కుమ్భవద్దేహం కుమ్భయే న్మాతరిశ్వనా, పూరణా న్నాడయ స్సర్వాః పూర్యంతే మాతరిశ్వనా, ఏవం కృతేసతి బ్రహ్మన్ చరన్తి దశవాయవః, హృదయామ్భోరుహంచాఽపి వ్యాకోచం భవతి స్ఫుటమ్ [42]

తా:- కుంభమునందు నీళ్ళు నిండుగాపోయు రీతిగా, వాయువుతో శరీరమునంతయు నింపించవలెను. దేహమునంతయు నిండుగ వాయువును పూరించుటవలన, నాడులన్నియు వాయువుతో సంపూరితములగును. ఈ రీతిగా అభ్యసించుటవలన 10 వాయువులు మిక్కిలి చలనముగలవియగుచున్నవి. హృదయకమలముగూడ ప్రాణాయామాభ్యాసమువలన వికసించుచున్నది.

మం.శ్లో॥తత్ర పశ్యేత్పరాఽత్మానం వాసుదేవమకల్మషమ్, ప్రాతర్మాధ్యన్దినేసాయమర్ధరాత్రేచ

కుమ్భకాన్, శనై రశీతిపర్యన్తం చతుర్వారం సమభ్యసేత్, ఏకాహమాత్రం కుర్వాణ స్సర్వపాపైః ప్రముచ్యతే, సంవత్సరత్రయా దూర్ధ్వం ప్రాణాయామపరో నరః, యోగసిద్ధో భవే ద్యోగీ వాయుజి ద్విజితేన్ద్రియః, అల్పాశీ స్వల్పనిద్రశ్చ తేజస్వీ బలవాన్ భవేత్, అపమృత్యు మవక్రమ్య దీర్ఘ మాయు రవాప్నుయాత్, [43] ప్రస్వేదజననం యస్య ప్రాణాయామస్తు సోఽధమః, కమ్పనం వపుషో యస్య ప్రాణాయామేషు మధ్యమః, ఉత్థానం వపుషో యస్య స ఉత్తమ ఉదాహృతః, అధ మే వ్యాధిపాపానాం నాశ స్స్యాన్మధ్యమే పునః, పాపరోగమహావ్యాధినాశ స్స్యాదుత్తమే పునః, అల్పమూత్రో ఽల్పవిష్ఠశ్చ లఘుదేహో మితాశనః, పట్వింద్రియః, పటుమతిః, కాలత్రయ విదాత్మవాన్ [44]

తా:- అట్టి హృదయకమలమునందు కల్మషరహితుడగు పరమాత్మను సందర్శించవలెను. ప్రాతర్మధ్యాహ్న అర్ధరాత్రములయందును ఈ రీతిగ నాలుగుపూటల దినైకమాత్ర వృద్ధిగ 80 ప్రాణాయామములను అభ్యసించవలెను. ఈ రీతిగ ఒకరోజు ప్రాణాయామము చేసినను సమస్త పాపములనుండి ముక్తుడగును; 3 సంవత్సరములు అభ్యసించిన వానికి యోగసిద్ధి తప్పక కలుగును. ఇట్టి యోగసిద్ధివలన జితేంద్రియత్వము, అల్పాహారిత్వము, అల్పనిద్ర, తేజస్సు, బలము మున్నగు సద్గుణములు చేకూరును. అపమృత్యువు నశించి, దీర్ఘాయుస్సు కలుగును.— ప్రాణాయామాభ్యాసము చేయునప్పుడు, శరీరమందంతట చెమటపుట్టినచో, అది అధమ ప్రాణాయామము; కంపనము చలనము కలిగినచో, అట్టి ప్రాణాయామము మధ్యమ ప్రాణాయామము. దేహమునకు ఉత్థానము (పైకిలేచుట) కలిగినచో అది ఉత్తమ ప్రాణాయామము. అధమ ప్రాణాయామమువలన వ్యాధులు పాపములు నశించును. మధ్యమ ప్రాణాయామమువలన పాపరోగములు మహావ్యాధులు నశించును. ఉత్తమ ప్రాణాయామమువలన అల్పమూత్రము, అల్పమలము, దేహము చులకనయగుట, మితాహారము, ఇంద్రియపాటవము, యోగ్యబుద్ధి, కాలత్రయ పరిజ్ఞానము, ఆత్మజ్ఞానము కలుగును.

మం.శ్లో॥ రేచకం పూరకం ముక్త్వా కుమ్భీకరణమేవ యః, కరోతి త్రిషు కాలేషు నైవ తస్యాఽస్తి దుర్లభమ్, నాభికన్దేచ నాసాగ్రే పాదాంగుష్ఠేచ యత్నవాన్, ధారయే న్మనసా ప్రాణాన్ సన్ధ్యాకాలేషు వా సదా, సర్వరోగై ర్వినిర్ముక్తో జీవే ద్యోగీ గతక్లమః, కుక్షిరోగ వినాశస్స్యా న్నాభికన్దేషు ధారణాత్, నాసాగ్రే ధారణా ద్దీర్ఘ మాయుష్యం దేహలాఘవమ్ [45]

తా:- రేచక పూరకములు లేకయే, ఎవరికి కుంభకము సహజముగ సిద్ధించునో, అట్టి కుంభకమును ఎవరు త్రికాలములయందు అభ్యసించుచుందురో, అట్టి వారికి ముల్లోకములయందు దుర్లభమగునదిలేదు.— సంధ్యా

సమయములలోగాని, సర్వకాలములయందుగాని, ప్రయత్నముతో, నాభికందమునందో, నాసికాగ్రమునందో, కాలిబొటన వ్రేలియందో మనఃపూర్వకముగా ప్రాణములను ధరించియుండువాడు సర్వరోగవిముక్తుడయి ఆనందముగా జీవించును. నాభికందమునందు ప్రాణవాయువు ధారణముచేయుటవలన ఉదరరోగములు నశించును. నాసాగ్రమునందు ప్రాణ ధారణము చేయుటవలన శరీరము లాఘవమగును; ఆయుర్వృద్ధి కలుగును.

మం. శ్లో॥ బ్రాహ్మే ముహూర్తే సంప్రాప్తే వాయుమాకృష్య జిహ్వయా, పిబతస్త్రిషు మాసేషు వాక్సిద్ధిర్మహతీ భవేత్. అభ్యాసతశ్చ షణ్మాసా న్మహారోగవినాశనమ్, యత్రయత్ర ధృతో వాయురంగే రోగాది దూషితే, ధారణాదేవ మరుత స్తత్త దారోగ్య మశ్నుతే [46]

తా. బ్రాహ్మ ముహూర్తమునందు జిహ్వతో వాయువునాకర్షించి కుంభకముచేయుట అభ్యసించినచో 3 నెలలకు గొప్ప వాక్సిద్ధి కలుగును. అదే రీతిగా 6 నెలలు అభ్యాసము చేసిన యెడల మహావ్యాధులు నశించును. శరీరమునందు ఏయే భాగము రోగాక్రాంతమైయుండునో, ఆయా భాగమునందు వాయువును కుంభించి ధరించినయెడల ఆ రోగముపోయి ఆరోగ్యమేర్పడును.

మం. శ్లో॥ మనసో ధారణా దేవ పవనోధారితో భవేత్, మనసస్థాపనే హేతు రుచ్యతే ద్విజ పుంగవ, కరణాని సమాహృత్య విషయేభ్య స్సమాహితః, అపానమూర్ధ్వమాకృష్య దుదరోపరి ధారయేత్, బధ్నన్ కరాభ్యాం శ్రోత్రాది కరణాని యథాతథమ్, యుంజానస్య యథోక్తేన వర్త్మనా స్వవశంమనః, మనః కృష్టశ్చవై వాయుః స్వవశే స్థాప్యతే సదా। నాసికా పుటయోః ప్రాణః పర్యాయేణ ప్రవర్తతే, తిస్రశ్చ నాడికా స్తాసు సయావన్తం చరత్యయమ్, శంఖినీ వివరే యామ్యే ప్రాణః ప్రాణభృతాం సతామ్, తావన్తం చ పునః కాలం సౌమ్యే చరతి సన్తతమ్ [47]

తా:- మనస్సు ధరింపబడినయెడల ప్రాణముగూడ ధరింపబడియుండును. అందువలన మనస్సును స్థాపించుటకు కారణమగు ఉపాయము చెప్పబడుచున్నది. స్వస్థచిత్తుడయి ఇంద్రియములను విషయములనుండి వెనుకకు మరలించి, అపానవాయువును ఊర్ధ్వమునకులాగి, ఉదరమునకుపైగా ధరించవలెను. చేతివ్రేళ్ళతో శ్రోత్రనేత్ర నాసికాపుటములను మూసినవాడయి, ప్రాణాయామకుంభకమును శాస్త్రీయముగ సలుపువానికి మనస్సు అధీనములోనుండును. మనోవశము సిద్ధించిన పిమ్మట ప్రాణవాయువుగూడ అధీనమగుచున్నది.— ఇడా, పింగళా, సుషుమ్న లను 3 నాడులు సంచరించుచున్నవి. ఆ 3 నాడులలో శంఖినీ వివరమునందు, సుషుమ్నా నాడియందుమాత్రము యోగీశ్వరులగువారలకు వాయువు సంచరించుచుండును, తదితరులకు పింగళానాడియందును, ఇడానాడియందును వాయువుసంచరించును. ఈ రీతిగ యావజ్జీవము ప్రాణవాయువు సాధారణముగ సంచరించుచుండును.

మం.శ్లో॥ఇత్థం క్రమేణ చరతా వాయునా వాయుజిన్నరః అహశ్చ రాత్రిం పక్షంచ మాసం మత్వాఽయనాఽదికమ్, అన్తర్ముఖో విజానీయా త్కాలభేదం సమాహితః, అంగుష్ఠాది స్వావయవస్ఫురణాదశనేరపి, అరిష్టై ర్జీవితస్యాఽపి జానీయా త్క్షయ మాత్మనః, జ్ఞాత్వా యతేత కైవల్యప్రాప్తయే యోగవిత్తమః [48]

తా:- ఈ రీతిగ అభ్యాసము చేయుసాధకుడు క్రమముగవాయువును జయించినవాడయి, సావధానచిత్తుడయి, అహోరాత్ర పక్షమాస ఋతు అయనాదికములను అంతర్ముఖుడయి తెలిసికొనవలెను. అదేరీతిగ అంగుష్ఠాద్యవయవములందు స్ఫురణలేకపోవుట మొదలగు సూచనలవలన తనకు రానున్న అవసానకాల సమీపమును గుర్తెరింగినవాడయి మోక్షప్రాప్తికొరకు శీఘ్రసాధనలను సలుపవలెను.

మం.శ్లో॥పాదాంగుష్ఠే కరాంగుష్ఠే స్ఫురణం యస్య నశ్యతి తస్య సంవత్సరాదూర్ధ్వం జీవితస్య క్షయో భవేత్, మణిబన్ధే తథా గుల్ఫే స్ఫురణం యస్య నశ్యతి, షాణ్మాసావధి రేతస్య జీవితస్య స్థితిర్భవేత్, కూర్పరే స్ఫురణం యస్య తస్య త్రైమాసికీ స్థితిః, కుక్షి మేహన పార్శ్వేచ స్ఫురణానుపలమ్భనే। మాసావధి జీవితంస్యాత్ [49]

తా:- ఎవరికి పాదాంగుష్ఠమునందు కరాంగుష్ఠమునందు, స్ఫురణము నశించునో, అట్టివారికి ఒక్క సంవత్సరమునకు మరణము సంభవించునని తెలియవలెను. చేతిమణికట్టునందు గుల్ఫమునందు స్ఫురణము నశించినచో అట్టివాని ఆయుర్దాయము 6 నెలలున్నదని గ్రహించవలెను. కూర్పరములయందు, మోచేతులయందు స్ఫురణము నశించిన వానికి 3 నెలలు మాత్రమే ఆయుస్సు అని తెలియవలెను. చంకలయందును, మేహన పార్శ్వములయందును స్ఫురణము నశించినవానికి ఒక నెలమాత్రమే ఆయుర్దాయమని తెలియవలెను. (మేహనము = శిశ్నము)

మం.శ్లో॥తదర్ధం సత్త్వ దర్శనే। ఆశ్రితే జఠరే ద్వారే దినాని దశ జీవితమ్, జ్యోతిః ఖద్యోత వద్యస్య తదర్ధం తస్య జీవితమ్, జిహ్వాగ్రా దర్శనే త్రీణి దినాని స్థితిరాత్మనః, జ్వాలాయా దర్శనే మృత్యుర్ద్విదినే భవతి ధ్రువమ్, ఏవ మాదీన్యదృష్టాని దృష్ట్వాయుః క్షయ కారణమ్ । నిశ్శ్రేయసాయ యుంజీత జపధ్యానపరాయణః, మనసా పరమాత్మానం ధ్యాత్వా తద్రూపతామియాత్। యద్యష్టాదశభేదేషు మర్మ స్థానేషు ధారణమ్, స్థానాత్ స్థానం సమాకృష్య ప్రత్యాహార స్స ఉచ్యతే, పాదాంగుష్ఠం తథా గుల్ఫం జంఘామధ్యం తథైవచ, మధ్యమూర్వోశ్చ మూలం చ పాయుర్హృదయ మేవచ [50]

తా:- జఠరమునందు స్ఫురణములేనిచో 10 రోజులే ఆయుర్దాయమని తెలియవలెను. మిణుగురుపురుగువలె కాంతి ఎప్పుడూ కనిపించుచున్నచో, అట్టి వానికి ౮ రోజులుమాత్రమే జీవితమని తెలియవలెను. తన నాలుకయొక్క కొన కనిపించనిచో, అట్టివానికి 3 రోజులే ఆయుస్సు అని తెలియవలెను. తన నేత్రములకు ముందున్న జ్వాలవలె ఊరకనే కనిపించుచున్నచో అట్టివానికి రెండురోజులు జీవితమని తెలియవలెను. పైన చెప్పిన రీతిగా అరిష్టసూచకము లగు నిమిత్తములను దర్శించి జీవితకాలము సమీపించుచున్నదని గ్రహించినవాడయి, జపధ్యానపరాయణుడయి, మోక్షముకొరకు ప్రయత్నించవలెను. నిశ్చల మనస్సుతో సర్వేశ్వరుని ధ్యానించినవాడు తద్రూపుడగుచున్నాడు.— అష్టాదశ భేదములుగల మర్మస్థానములయందు ధరించిన ప్రాణవాయువును, ఒకచోటనుండి మరొక చోటునకు చేర్చుట, ఆరోహణావరోహణములుగ ఆకర్షించుట ప్రత్యాహారమని చెప్పబడును. అష్టాదశ భేదములుగల మర్మస్థానముల వివర ములు చెప్పబడుచున్నవి.— పాదాంగుష్ఠములు, గుల్ఫము, (పిక్కలు), పిక్కలు, ఊరుమధ్యము, ఊరుమూలము, వాయువు, హృదయము.—

మం.శ్లో॥ మేహనం దేహమధ్యంచ నాభించ గళకూర్పరమ్, తాలుమూలంచ మూలంచ ఘ్రాణ స్యాక్ష్ణోశ్చ మండలమ్, భ్రువోర్మధ్యం లలాటంచ మూలమూర్ధ్వం చ జానునీ, మూలంచ కర్ణయోర్మూలం మహాన్త్యేతాని వై ద్విజ। పఞ్చభూతమయే దేహే భూతేష్వేతేషు పంచసు, మనసో ధారణం యత్తద్యుక్తస్యచ యమాదిభిః, ధారణా సాచ సంసార సాగరోత్తార కారణమ్ [౫౧]

తా:- లింగము, దేహమధ్యమగు నాభి, కంఠకూర్పరము, తాలుమూలము, ఘ్రాణమూలము, నేత్ర గోళకములు, భ్రూమధ్యము, లలాటము, జానువులు, మూర్ధము, కరమూలము అనునవి ముఖ్యస్థానములు.— పాంచభౌతికమయిన దేహమునందున్న పంచభూతములయందు, యమనియమాది సంస్కృతమయిన మనస్సు నుంచి ధారణము చేయుట ధారణయని చెప్పబడును. ఇట్టి ధారణ సంసార సముద్రమును దాటుటకు కారణమని తెలియవలెను.

మం.శ్లో॥ ఆజానుపాదపర్యంతం పృథివీస్థాన మిష్యతే, పిత్తలా చతురస్రాచ వసుధా వజ్రలాం ఛితా, స్మర్తవ్యా పంచఘటికా తత్రాఽరోప్య ప్రభంజనమ్, ఆజానుకటిపర్యంతమపాం స్థానం ప్రకీర్తితం, అర్ధచంద్ర సమాకారం శ్వేతమర్జునలాంఛితం, స్మర్తవ్య మమ్భః శ్వసన మారోప్య దశనాడికాః, ఆదేహమధ్యకట్యంత మగ్నిస్థాన ముదాహృతమ్, తత్ర సిందూర వర్ణోగ్నిః జ్వలనం దశపంచచ।స్మర్తవ్యా ఘటికా ప్రాణం[1] [౫౨]

తా:- పృథివీధారణ: పాదములు మొదలు మోకాలివరకు పృథివీస్థానము. ఈ పృథివి పీతవర్ణముకలిగి చతురస్రముగా వజ్రలాంఛితమయియుండును. భూమితత్త్వమును హృదయమునందు ఆరోపించి 5 ఘడీకలకాలము కుంభక ప్రాణాయామముచేయవలెను. అంభసిధారణ: మోకాలు మొదలుకొని కటిప్రదేశమువరకు జలస్థానము. ఈ నీరు అర్ధచంద్రసమానాకారమయి, శ్వేతవర్ణములో అర్జునలాంఛితమయియుండును. ఈ జలతత్త్వమును హృదయమునందారో

[1] కృత్వా కుంభేత థేరితమ్

పించి 10 ఘటికలకాలము కుంభక ప్రాణాయామముచేయవలెను. అగ్నేయీధారణ: కటిప్రదేశము మొదలుకొని దేహ మధ్యము నాభివరకు అగ్నిస్థానము. ఈ అగ్ని సిందూరవర్ణములోనుండును. జ్వలన లాంఛనము. ఈ అగ్నితత్త్వము నందు హృదయమును ఆరోపించి 15 ఘటికలకాలము కుంభక ప్రాణాయామము చేయవలెను.

మం.శ్లో॥ నాభే రుపరి నాసాంతం వాయుస్థానం తు తత్రవై, వేధికాకారవద్ధూమ్రో బలవాన్ భూత మారుతః, స్మర్తవ్యః కుమ్భకేనైవ ప్రాణ మారోప్య మారుతమ్, ఘటికా వింశతి స్తస్మా ద్వాయోర్ద్రా ద్బ్రహ్మబిలావధి, వ్యోమస్థానం నభస్తత్ర భిన్నాంజన సమప్రభమ్, ధ్యేయం మారుత మారోప్య కుమ్భకే నైవ యత్నవాన్ పృథివ్యంశే తు దేహస్య చతుర్బాహుం కిరీటినమ్, అనిరుద్ధం హరిం యోగీ యతేత భవముక్తయే, అంబశే పూరయేద్యోగీ నారాయణ ముదగ్రధీః, ప్రద్యుమ్నమగ్నౌ వాయ్వంశే సంకర్షణ మతఃపరమ్, వ్యోమాంశే పరమాత్మానం వాసుదేవం సదా స్మరేత్, అచిరాదేవ తత్ప్రాప్తి ర్యుంజానస్య న సంశయః [53]

తా:- వాయవీధారణ: నాభిప్రదేశము మొదలుకొని నాసాంతమువరకు వాయుస్థానము. వేదికాకారము, ధూమ్రవర్ణము. ఈ వాయుతత్త్వమునందు హృదయమును ఆరోపించి 20 ఘటికల సమయము కుంభక ప్రాణాయామము చేయవలెను. ఆకాశధారణ: నాసారంధ్రము మొదలు, బ్రహ్మరంధ్రమువరకు ఆకాశస్థానము. ఇది నిరాకారము, కాటుక వలె నుండును. ఇట్టి ఆకాశతత్త్వమునందు హృదయమును ఆరోపించి 20 ఘటికలకాలము కుంభక ప్రాణాయామము చేయవలెను.— దేహముయొక్క పృథివ్యంశమునందు సాధకుడగు యోగి, చతుర్బాహుడును, కిరీటధారియు, నగు అనిరుద్ధుని ధ్యానించవలెను. ఈ సాధనవలన సంసారబంధమునుండి విముక్తి కలుగును.— దేహమునందుగల జలాంశము నందు నారాయణుని, అగ్న్యంశమునందు ప్రద్యుమ్నుని, వాయ్వంశమునందు సంకర్షణుని, ఆకాశాంశమునందు పర బ్రహ్మ స్వరూపుడగు వాసుదేవుని స్మరించవలెను. ఈ రీతిగా స్మరించుచుండువానికి శీఘ్రముగ ఆయా అనిరుద్ధాదుల ప్రాప్తి తప్పక కలుగును.

మం.శ్లో॥ బధ్వా యోగాసనం పూర్ణం హృద్దేశే హృదయాంజలిః, నాసాగ్రన్యస్త నయనో జిహ్వాం కృత్వా చ తాలుని, దన్తైర్దన్తా నసంస్పృశ్య ఊర్ధ్వకాయ స్సమాహితః। సంయమే చ్చేంద్రియ గ్రామ మాత్మబుద్ధ్యా విశుద్ధయా, చింతనం వాసుదేవస్య పరస్య పరమాత్మనః, స్వరూప వ్యాప్తరూపస్య ధ్యానం కైవల్యసిద్ధిదమ్, యామమాత్రం వాసుదేవం చింతయే త్కుమ్భకేన యః, సప్తజన్మార్జితం పాపం తస్య నశ్యతి యోగినః [54]

తా:- సాధకుడైన యోగి యోగాసనమునందాసీనుడై, నాసికాగ్రమునందు దృష్టిని నిలిపి, తాలు ప్రదేశమునందు నాలుకను ప్రవేశపెట్టి, దంతములతో దంతములను తాకనీయక, సమగ్రీవశిరఃకాయుడయి, సమాహిత చిత్తుడయి, నిర్మలబుద్ధితో జితేంద్రియుడయి, స్వస్వరూపములో సర్వవ్యాపియైయున్న వాడును, పరుడునునగు వాసుదేవపరమాత్మను ధ్యానించుట మోక్షప్రదము. ఈ రీతిగా కుంభక ప్రాణాయామమునందు ఆ వాసుదేవపరమాత్మను ధ్యానించిన సాధకునకు సప్తజన్మార్జితములగు పాతకములన్నియు పూర్తిగ తొలగిపోవుచున్నవి.

మం. శ్లో॥ నాభికన్దాత్సమారభ్య యావద్ధృదయగోచరమ్, జాగ్రద్వృత్తిం విజానీయాత్కణ్ఠస్థం స్వప్నవర్తనమ్, సుషుప్తం తాలుమధ్యస్థం తుర్యం భ్రూమధ్యసంస్థితం, తుర్యాతీతం పరం బ్రహ్మ బ్రహ్మరన్ధ్రేతు లక్షయేత్, జాగ్రద్వృత్తిం సమారభ్య యావద్బ్రహ్మ బిలాంతరమ్, తత్రాత్మాయం తురీయస్య తుర్యాంతే విష్ణురుచ్యతే [55]

తా:- నాభికందమునుండి హృదయమువరకు గోచరించెడివానిని జాగ్రద్వృత్తియని తెలియవలెను. హృదయమునుండి కంఠప్రదేశమువరకు నుండు చైతన్యమును స్వప్నవర్తనుడని తెలియవలెను. తాలుమధ్యలో నున్నవానిని సుషుప్తునిగ తెలియవలెను. భ్రూమధ్యమునందుండువానిని తుర్యునిగ తెలియవలెను. తుర్యాతీతమయిన పరబ్రహ్మమును బ్రహ్మరంధ్రమునందు లక్ష్యము చేసికొనవలెను. జాగ్రద్వృత్తి మొదలుకొని బ్రహ్మరంధ్రమువరకునుండు ఆత్మచైతన్యమును తురీయమని చెప్పబడును. తురీయాతీతమును విష్ణువుగా తెలియవలెను.

మం. శ్లో॥ ధ్యానేనైవ సమాయుక్తో వ్యోమ్ని చాత్యంతనిర్మలే, సూర్యకోటిద్యుతి ధరం నిత్యోదిత మధోక్షజమ్, హృదయామ్బురుహాసీనం ధ్యాయేద్వా విశ్వరూపిణమ్, అనేకాకారఖచిత మనేకవదనాన్వితమ్, అనేక భుజసంయుక్త మనేకాయుధమణ్డితమ్, నానావర్ణధరం దేవం శాంతముగ్ర ముదాయుధమ్, అనేక నయనాకీర్ణం సూర్యకోటి సమప్రభమ్, ధ్యాయతో యోగిన స్సర్వం మనోవృత్తి ర్వినశ్యతి [56]

తా:- ఈ రీతిగా నిర్మల హృదయాకాశమునందు, కోటిసూర్య ప్రకాశసమాన కాంతిగలవాడును, నిత్యుడును, విశ్వరూపుడును అగు అధోక్షజుని (శ్రీ మహావిష్ణువును) హృదయ కమలమునందాసీనుడయి యున్న వానినిగా ధ్యానింపవలెను. మరియు నా శ్రీ మహావిష్ణువును, అనేకాకారములుగల వానినిగను, విరాట్ స్వరూపముతో అనేక ముఖములు, భుజములు ఆయుధములుగలవానినిగను, నానావిధ వర్ణములు ధరించిన వానినిగను, శాంతునిగను, ఉగ్రునిగను, ఉద్యతాయుధునిగను, అనేక నేత్రములుగలవానినిగను, సూర్యకోటి సమప్రభునిగను ధ్యానించవలెను. ఈ రీతిగా ధ్యానించు వారికి మనోవృత్తులన్నియు నశించును.

మం.శ్లో॥హృత్పుండరీకమధ్యస్థం చైతన్యం జ్యోతి రవ్యయమ్, కదమ్బగోళకా కారం తుర్యాతీతం పరాత్పరమ్, అనంతమానన్దమయం చిన్మయం భాస్కరం విభుమ్, నివాతదీప సదృశ మకృత్రిమమణి ప్రభమ్ । ధ్యాయతో యోగిన స్తస్య ముక్తిః కరతలే స్థితా [౫౭]

తా:- హృదయకమల మధ్యలోనుండువాడును, చైతన్యజ్యోతిరూపుడును, అవ్యయుడును, (సహస్రార కమలమునందు) కదంబగోళకాకారుడును, తుర్యాతీతుడును, పరాత్పరుడును, అనంతుడును. ఆనందమయుడును, చిన్మయుడును, భాస్కరుడును, విభువును, నివాతదీపసదృశుడును, అకృత్రిమ (కౌస్తుభాది) మణికాంతుడును, అగు పరబ్రహ్మమును ఎవరు స్వమాత్రముగ భావించి ధ్యానించుచుందురో, అట్టి యోగికి విదేహముక్తి కరతలామలకముపలె సంసిద్ధము. (చేతిలో సున్న ఉసిరికపండువలె సులభము)

మం.శ్లో॥విశ్వరూపస్య దేవస్య రూపం యత్కించిదేవహి। స్థవీయ స్సూక్ష్మమన్యద్వా పశ్యన్ హృదయపఙ్కజే, ధ్యాయతో యోగినో యస్తు సాక్షాదేవ ప్రకాశతే, అణిమాది ఫలం చైవ సుఖేనై వోపజాయతే, జీవాత్మనః పరస్యాపి యద్యేవ ముభయో రపి, అహమేవ వరం బ్రహ్మ బ్రహ్మాహమితి సంస్థితిః (౫౮)

తా:- విశ్వరూపుడగు దేవునియొక్క స్థూలమో సూక్ష్మమో అగు ఏదో ఒక రూపమును తన హృదయ పద్మమునందు భావించుకొని సర్వదా ధ్యానము చేయునట్టి (సకామ) యోగికి అణిమాది సిద్ధులు సులభముగా సిద్ధించును అట్టి అణిమాది సిద్ధులను అపేక్షింపక నిష్కాముడయి, భగవంతుని ఏదో ఒక రూపమును నిరంతరము ధ్యానించువానికి త్వరలో సమాధి సిద్ధించును. "నేనే బ్రహ్మము - బ్రహ్మము నేనే" అని జీవాత్మ పరమాత్మలకు అభేదమయిన స్థితిలో నుండుటయే సమాధి.

మం.శ్లో॥సమాధి స్సతు విజ్ఞేయ స్సర్వవృత్తి వివర్జితః, బ్రహ్మ సంపద్యతే యోగీ న భూయ స్సంసృతిం వ్రజేత్, ఏవం విశోధ్య తత్త్వాని యోగీ నిస్పృహచేతసా, యథా నిరిన్ధనో వహ్ని స్స్వయమేవ ప్రశామ్యతి, గ్రాహ్యాభావే మనః ప్రాణో నిశ్చయజ్ఞాన సంయుతః, శుద్ధసత్త్వే పరేలీనో జీవః సైన్ధవపిణ్డవత్, మోహజాలక సంఘాతో విశ్వం పశ్యతి స్వప్న వత్, సుషుప్తి వ ద్యశ్చరతి స్వభావపరినిశ్చలః, నిర్వాణపద మాశ్రిత్య యోగీ కైవల్య మశ్నుతే ఇత్యుపనిషత్ [౫౯] (త్రిశిఖిబ్రాహ్మణోపనిష త్సమాప్తా)

తా:- ఈ రీతిగ ప్రత్యగభిన్న బ్రహ్మరూపముతో నుండుటయే, అసంప్రజ్ఞాత నిర్వికల్ప సమాధి. ఈ నిర్వికల్ప సమాధియొక్క బలముతో పరబ్రహ్మ స్వరూపుడగుచున్నాడు. ఈ రీతిగా యోగియైనవాడు తత్త్వమును శోధించి, నిస్పృహ మనస్సుతో బ్రహ్మమును పొందుచున్నాడు. కట్టెలులేని అగ్ని యెట్లు చల్లారిపోవునో, అదే రీతిగా,

నిశ్చయ జ్ఞానముతోగూడిన మనః ప్రాణము (జీవుడు) శుద్ధ సత్త్వమయిన పరమాత్మయందు లీనుడై. నీదిలోపడిన ఉప్పుగడ నీరుగామారిన రీతిగా, జీవభావమును వదలి బ్రహ్మభావమును పొందును. అట్టి బ్రహ్మజ్ఞానికి ఒకప్పుడు ఈ ప్రపంచముగలదను స్ఫూర్తికలిగినచో, ఈ ప్రపంచమును స్వప్న ప్రపంచమువలె ఆభాసమాత్రమని భావించును. అట్టి స్వాతిరిక్త ప్రపంచజ్ఞానములేని యోగి, స్వభావ నిశ్చయుడయి సుషుప్తియందువలెనుండును. బ్రహ్మజ్ఞానియగు యోగి నిర్వాణపదమును కైవల్యమును పొందుచున్నాడు. (త్రిశిఖి బ్రాహ్మణోపనిషత్తు సమాప్తము) (శుక్లయజుర్వేద శాంతి పాఠము పేజీ 527 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసి యుంటిని. — గత్తి సత్యనారాయణగుప్త)

# సీతోపనిషత్ - 45

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 528చూడుము)

మం. శ్లో॥ ఇచ్ఛా జ్ఞాన క్రియాశక్తి త్రయం యద్భావసాధనమ్।
తద్బ్రహ్మసత్తా సామాన్యం సీతాతత్త్వ ముపాస్మహే॥

మం. శ్లో॥ ఓం, దేవాహవై ప్రజాపతి మబ్రువన్, కా సీతా కిం
రూప మితి, సహోవాచ, ప్రజాపతిః, సా సీతా ఇతి [1]

తా:- ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తులు మూడును ఎట్టి భావమును సాధించుటకు ఉపయోగపడునో, అట్టి బ్రహ్మసత్తా సామాన్యమగు సీతామహాదేవి తత్త్వమును ఉపాసించుచున్నాను.— దేవతలు బ్రహ్మ సమీపమునకుపోయి ఈ రీతిగా అడిగిరి. సీత అనగా ఎవరు? ఆ సీత యెట్టి రూపము కలిగియుండును?

మం.శ్లో॥మూల ప్రకృతి రూపత్వా త్సాసీతా ప్రకృతిఃస్మృతా, ప్రణవ ప్రకృతి రూపత్వా త్సా సీతా ప్రకృతి రుచ్యతే, సీతా ఇతి త్రివర్ణాత్మా సాక్షా న్మాయా మయీ భవేత్, విష్ణుః ప్రపంచ బీజం చ మాయా ఈకార ఉచ్యతే, సకార స్సత్య మమృతం ప్రాప్తిః సోమశ్చ కీర్త్యతే, తకార స్తారలక్ష్మ్యాచ వై రాజః ప్రస్తరః స్మృతః, ఇకార రూపిణీ సోమాఽమృతా వయవదివ్యాలంకార స్రజ్మౌక్తి కాద్యాభరణాలంకృతా మహామాయాఽ వ్యక్తరూపిణీ

వ్యక్తా భవతి, ప్రథమా శబ్దబ్రహ్మమయీ స్వాధ్యాయకాలే ప్రసన్నా, ఉద్భావనకరీ ఆత్మికా, ద్వితీయా భూతలే హలాగ్రే సముత్పన్నా, తృతీయా ఈకారరూపిణీ అవ్యక్త స్వరూపా భవతీతి సీతా ఇత్యుదాహరంతి శౌనకీయే శ్రీరామసాన్నిధ్యవశా జ్జగదానంద కారిణీ, ఉత్పత్తిస్థితి సంహార కారిణీ సర్వదేహినాం సీతా భగవతీ జ్ఞేయా మూలప్రకృతి సంజ్ఞితా, ప్రణవత్వాత్ ప్రకృతి రితి వదంతి బ్రహ్మవాదిన ఇతి, అథాతో బ్రహ్మజిజ్ఞాసేతిచ, సా సర్వవేదమయీ సర్వదేవమయీ సర్వలోకమయీ సర్వకీర్తిమయీ సర్వమయీ సర్వ ధర్మమయీ సర్వాధార కార్య కారణమయీ మహాలక్ష్మీర్దేవేశస్య భిన్నా భిన్న రూపా చేతనాచేతనాత్మికా బ్రహ్మస్థావరాత్మా తద్గుణకర్మ విభాగ భేదాచ్ఛరీరరూపా దేవర్షి మనుష్య గంధర్వ రూపా అసురరాక్షస భూత ప్రేత పిశాచ భూతాది భూతశరీరరూపా భూతేం ద్రియ మనః ప్రాణరూపేతి చ విజ్ఞాయతే [2]

తా:- అప్పుడు బ్రహ్మ ఈ రీతిగా చెప్పెను; ఆ సీతాదేవి మూలప్రకృతియొక్క రూపమే అయి యున్నందువలన ప్రకృతి అని చెప్పబడుచున్నది. సీతా అను పదములో 3 అక్షరములున్నవి. ఆయమ సాక్షాత్ మాయాస్వరూపమైయున్నది, విష్ణువు ప్రపంచ బీజము. ఈకారము మాయ, సకారము, సత్యము, అమృతము ప్రాప్తము సోముడని చెప్పబడును. లక్ష్మీబీజము తకారము, శ్రీంకారము, వైరాజము. సోమ, అమృతావయవముకలదేవి ఇకార రూపిణియగుచున్నది. ఆదేవి అలంకార ఆభరణ మౌక్తికాదులతో అలంకరింపబడియున్నది. అట్టి రూపము ధరించి యున్న మొట్టమొదటి మహామాయ శబ్దబ్రహ్మరూపము. అందువలన స్వాధ్యాయసమయములో ప్రసన్నురాలగుచున్నది. సమున్నత భావనలనుత్పత్తిచేయును. రెండవ మాయ పృథ్వీభాగములో హలాగ్రమున జన్మించియున్నది. ఈకార స్వరూపిణి ఆ దేవియొక్క శివ మాయ; అవ్యక్తరూపములోనుండును. శౌనకీయమగు శౌనక తంత్రములో సీతాదేవిని గురించి యీ రీతిగా వర్ణింపబడియున్నది. శ్రీరాముని సన్నిధిలో జగదానందకారిణియైనది. సృష్టి స్థితి లయకారిణిగూడ ఆ సీతాదేవియే. వ్యక్తముగానున్న అన్ని శరీరములయందు మూలప్రకృతి స్వరూపిణియై సీతాభగవతి జ్ఞేయరూపములో నున్నది. ప్రణవమగుటవలన ప్రకృతి అని చెప్పెదరు. బ్రహ్మవాదిని అనిగూడ వచించెదరు. అథాతో బ్రహ్మ జిజ్ఞాస స్వరూపిణి. ఆదేవి సర్వవేదమయి, సర్వదేవమయి, సర్వకీర్తిమయి, సర్వమయి, సర్వధర్మమయి, సర్వలోకమయి, సర్వాధార కార్యకారణమయి: మరియు మహాలక్ష్మి దేవేశులయొక్క భిన్నా భిన్న రూప చేతనాచేతనాత్మిక, బ్రహ్మస్థావ రాత్మ, గుణకర్మ విభాగ భేదములో దేహస్వరూపిణి. దేవ ఋషి మనుష్య గంధర్వ స్వరూపిణి, అసుర రాక్షస భూత ప్రేత పిశాచ భూతాది భూతదేహస్వరూపిణి, భూతేంద్రియ ప్రాణరూపిణి అని తెలియనగుచున్నది.

మం.శ్లో॥ సా దేవీ త్రివిధా భవతి శక్త్యాత్మనా, ఇచ్ఛాశక్తి క్రియాశక్తి స్సాక్షాచ్ఛక్తిరితి, ఇచ్ఛా శక్తి స్త్రివిధా భవతి, శ్రీభూమి నీళాత్మికా, భద్ర రూపిణీ ప్రభావరూపిణీ సోమసూర్యాగ్ని

రూపా భవతి, సోమాత్మికా ఓషధీనాం ప్రభవతి కల్పవృక్ష పుష్ప ఫల లతా గుల్మాత్మికా ఔషధ భేషజాత్మికా అమృతరూపా దేవానాం మహస్తోమఫలప్రదా అమృతేన తృప్తిం జనయతి, దేవానా మన్నేన, పశూనాం తృణేన, తత్తజ్జీవానాం [౩]

తా:- ఆ సీతాదేవి మూడు రూపములతో శక్తిస్వరూపిణిగానున్నది. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, సాక్షాత్ శక్తి అను నామములతోనున్నది. శ్రీ, భూ, నీలా, భద్రరూపిణీ, ప్రభావరూపిణీ. సోమ సూర్యాగ్నిరూపిణీ యగుచున్నది. సోమరూపిణి ఓషధులను పుట్టించుచున్నది. కల్పవృక్ష, పుష్ప, ఫల, లతా, గుల్మాత్మలగు ఔషధ భేషజాత్మికగానున్నది. అమృతరూపములో దేవతలకు మహస్తోమఫలములనిచ్చుచున్నది. దేవతలకు అమృతరూపముగను, మానవులకు అన్నరూపముగను, పశువులకు తృణముచేతను జీవులకు అనేక విధములుగా ఆహారమును ప్రసాదించుచున్నది.

మం.శ్లో॥సూర్యాది సకలభువన ప్రకాశినీ దివాచ రాత్రిః కాలకలా నిమేషమారభ్య ఘటికాష్ట యామ దివస వార రాత్రి భేదేన పక్ష మాస ర్త్వయన సంవత్సర భేదేన మనుష్యాణాం శతాయుః కల్పనయా ప్రకాశమానా చిరక్షిప్ర వ్యపదేశేన నిమేష మారభ్య పరార్థపర్యంతం కాలచక్రం జగచ్చక్ర మిత్యాది ప్రకారేణ చక్రవత్పరివర్తమానా సర్వస్య తస్యైవ కాలస్య విభాగ విశేషాః, ప్రకాశరూపాః కాలరూపా భవంతి [4]

తా:- సూర్యాదులతో సకల భువనములను ప్రకాశింపజేయుచున్నదియు, రాత్రింబవళ్ళ రూపమున కాలరూపములో కలా నిమేషము మొదలుకొని ఘడియ 8 జాములు దివసము వారము రాత్రిభేదములతో పక్ష మాస ఋతు అయన సంవత్సర భేదములతో మనుష్యులకు శతసంవత్సర కల్పనతో ప్రకాశించుచున్నదియు, చిర క్షిప్ర రూపములో నిమేషమునుండి పరారమువరకు కాలచక్రమును చక్రము రీతిగా త్రిప్పుచు తనయొక్క కాలవిభాగ విశేషముతో ప్రకాశించుచు ఆ దేవి కాలరూప యగుచున్నది.

మం.శ్లో॥ అగ్నిరూపా అన్న పానాది ప్రాణినాం క్షుత్తృష్ణాత్మికా దేవానాం ముఖరూపా వనౌషధీనాం శీతోష్ణరూపా కాష్ఠేష్వంతర్బహిశ్చ నిత్యానిత్యరూపా భవతి [౫]

తా:- ఆదేవి అగ్నిరూపముగలదియై ప్రాణులకు ఆకలి దాహము రూపములోను (అన్నపానాదిరూపములో), దేవతలకు ముఖరూపములోను, వనౌషధులకు శీతోష్ణరూపములోను, కాష్ఠముల లోపల బైట నిత్యానిత్య రూపములోను, నుండును.

మం.శ్లో॥ శ్రీదేవీ త్రివిధం రూపం కృత్వా భగవత్సంకల్పానుగుణ్యేన లోకరక్షణార్థం రూపం

ధారయతి, శ్రీరితి లక్ష్మీ రితి లక్ష్యమాణా భవతీతి విజ్ఞాయతే, భూదేవీ ససాగరాంభ స్సప్తద్వీపా వసుంధరా భూరాది చతుర్దశ భువనానా మాధారాధేయా ప్రణవాత్మికా భవతి, నీళాచ ముఖవిద్యున్మాలినీ సర్వౌషధీనాం సర్వ ప్రాణినాం పోషణార్థం సర్వరూపాభవతి, సమస్త భువనస్యాధోభాగే జలాకారాత్మికా మండూకమయేతి భువనాధారేతి విజ్ఞాయతే [6]

తా:- శ్రీదేవి 3 రూపములను ధరించి, భగవంతుని సంకల్పము ప్రకారముగ, లోకములను రక్షించు నిమిత్తము ఆయా రూపమును ధరించుచుండును. శ్రీ అనియు, లక్ష్మీ అనియు, లక్షింపబడును. భూదేవి సప్తసాగ రాంభస్సుగను, సప్తద్వీపా వసుంధరగను, భూరాది 14 భువనములకు ఆధారాధేయ ప్రణవాత్మికారూపముగను నుండును. నీళాదేవి ముఖవిద్యున్మాలినియై సకల ఓషధులకును, ప్రాణులకును పోషణము నిమిత్తమై సర్వస్వరూపగా నుండును. మరియు నీదేవి సమస్త భువనముంకు అధోభాగమున జలాకారాత్మికగా మండూకరూపములో భువనాధార ముగా తెలియబడుచుండును.

మం.శ్లో॥ క్రియాశక్తి స్వరూపమ్, హరేర్ముఖా న్నాదః, తన్నాదా ద్బిందు ర్బిందోరోంకార, ఓంకారాత్పరతో రామ వైఖానసపర్వత స్తత్పర్వతే కర్మజ్ఞానమయాభి ర్బహుశాఖా భవంతి, తత్ర త్రయీమయం సర్వార్థదర్శనమ్, ఋగ్యజుస్సామరూపత్వా త్త్రయీతి పరికీర్తితా, హేతునా కార్యసిద్ధేన చతుర్థావరికీర్తితా, ఋచో యజూంషి సామాన్యధర్వాంగిరస స్తథా, చతుర్ణాం త్వప్రధానత్వాల్లింగాది త్రితయం త్రయీ, అధర్వాంగిరసం రూపం సామ ఋగ్యజురాత్మకమ్, తథా వింశ త్యాభిచారసామాన్యేన ప్పథక్ పృథక్, ఏకవింశతి శాఖాయా మృగ్వేదః పరికీర్తితః, శతం చ నవశాఖాస్స్యు ర్యజుషామేవ జన్మనామ్, సామ్నస్సహస్ర శాఖాస్స్యుః, పంచశాఖా అధర్వణః, వైఖానస మత స్తస్మి న్నాదౌ ప్రత్యక్ష దర్శనమ్, స్మర్యతే మునిభిర్నిత్యం వైఖానస మతఃపరమ్, కల్పో వ్యాకరణం శిక్షా నిరుక్తం జ్యోతిషం ఛందః, ఏతాని షడంగాని, ఉపాంగమయనం చైవ మీమాంసాన్యాయవిస్తరః। ధర్మజ్ఞ సేవితార్థంచ వేదవేదోఽధికం తథా, నిబంధా స్సర్వశాఖాచ సమయాచార సంగతిః. ధర్మ శాస్త్రం మహర్షీణా మంతఃకరణసంభృతమ్, ఇతిహాసపురాణాఖ్యముపాంగశ్చ ప్రకీర్తితమ్, వాస్తువేదో ధనుర్వేదో గాంధర్వశ్చ తథామునే, ఆయుర్వేదశ్చ పంచైతే ఉపవేదాః ప్రకీర్తితాః, దండో నీతిశ్చ వార్తాచ విద్యా వాయుజయః పరః, ఏకవింశతిభేదోఽయం

స్వప్రకాశః ప్రకీర్తితః, వైఖానసఋషేః పూర్వం విష్ణోర్వాణీ సముద్భవేత్, త్రయీరూపేణ సంకల్ప్య ఇత్థం దేహీ విజృంభతే; సంఖ్యారూపేణ సంకల్ప్య వైఖానసఋషేః పురా, ఉదితో యాదృశః పూర్వం తాదృశం శృణు మేఽఖిలమ్ [7]

తా:- (క్రియాశక్తియొక్క స్వరూపము) శ్రీహరియొక్క ముఖమునుండి నాదమును, ఆ నాదమునుండి బిందువును, ఆ బిందువునుండి ప్రణవమును, ఆ యోంకారమునకు పిదప రామవైఖానస పర్వతములును, ఆ పర్వతమునకు కర్మజ్ఞానమయమగును శాఖలు వచ్చినవి. ఆచోట త్రయీమయరూపములో సర్వార్థ దర్శనమేర్పడును. ఋక్ యజు స్సామములను మూడువేదములను త్రయీ అని చెప్పెదరు; కార్యసిద్ధి నిమిత్తమై నాలుగవ వేదమేర్పడియున్నది. వానిని ఋగ్యజుస్సామాంగిరసములందురు. చతుర్హోతృప్రధానములగుటవలన అంగాది త్రితయము త్రయీ అనుచున్నది. అథర్వాంగిరసరూపముగూడ, సామఋగ్యజురాత్మకమేయగును. అభిచారభేద సామాన్యముతో ప్రత్యేకముగా దర్శనమగుచున్నవి. ఋగ్వేదము 21 శాఖలతోనున్నది. సామవేదము 1000 శాఖలతోనున్నది. అథర్వణవేదము 5 శాఖలతోనున్నది. ముందుగా వైఖానసదర్శనము ప్రత్యక్ష దర్శనముగానున్నది. ఋషులందరు మొట్టమొదట వైఖానస దర్శనమును స్మరించెదరు. ఆ పిమ్మట కల్పము, వ్యాకరణము, శిక్ష, నిరుక్తము, జ్యోతిషము, ఛందస్సు- ఇవి షడంగములు (వేదాంగములు). మరియు నుపాంగములు మీమాంస, న్యాయములై యున్నవి. ధర్మమును తెలిసికొనుటకు వేదవేదాంగములన్నిండికంటే అధికముగ సమయానుకూలముగ ధర్మశాస్త్రిములేర్పడి యున్నవి. మునీశ్వరుల అంతఃకరణ ప్రవృత్తియే ధర్మశాస్త్రమైయున్నది. ఇంకను ఇతిహాస పురాణాదులుపాంగములుగనున్నవి. వాస్తువేదము, ధనుర్వేదము, గాంధర్వవేదము, మునివేదము, ఆయుర్వేదము- ఈ 5 వేదములును ఉపవేదములై యున్నవి. దండము, నీతి, వార్త, విద్య, వాయుజయము.- వీనితో 21 రూపములుగ స్వప్రకాశములై శాస్త్రములున్నవి. వైఖానసమహర్షికి పూర్వము శ్రీమహావిష్ణువుయొక్క వాక్కు ప్రభవించియుండెను. మూడు వేదముల (త్రయీ) రూపములో సంకల్పించి, ఈ రీతిగా దేహి విజృంభించుచున్నది. వైఖానసమహర్షికి ముందుగా సాంఖ్యశాస్త్రరూపములో, ఏరీతిగా అయ్యది పుట్టినదో, దానిని గురించి బోధించెదను. శ్రవణము చేయుము.

మం. శ్లో॥ శశ్వద్బ్రహ్మమయం రూపం క్రియాశక్తి రుదాహృతా, సాక్షాచ్ఛక్తిర్భగవతః స్మరణ మాత్ర రూపాఽఽవిర్భావ ప్రాదుర్భావాత్మికా నిగ్రహానుగ్రహరూపా శాంతి తేజోరూపా వ్యక్తా వ్యక్త కారణచరణ సమగ్రావయవముఖముర్ధ భేదాభేదరూపా భగవత్సహచారిణీ అనపాయినీ అనవరత సహాయాశ్రయణీ ఉదితానుదితాకారా నిమేషోన్మేష సృష్టి స్థితి సంహార తిరోధానానుగ్రహాది సర్వశక్తి సామర్థ్యాత్సాక్షాచ్ఛక్తి రితి గీయతే [8]

తా:- ఆ క్రియాశక్తి ఉత్తమమగు బ్రహ్మమయరూపము; సాక్షాత్తు బ్రహ్మముయొక్క శక్తి. స్మరించినంత మాత్రముననే ఆవిర్భావప్రాదుర్భావాత్మికగా అనుభవమునిచ్చును. మరియు నాదేవి నిగ్రహానుగ్రహరూప; శాంతి

తేజోరూప: వ్యక్తావ్యక్త కారణచరణ; సమగ్రావయవరూపములో భేదాభేదరూపముగ ప్రకాశించును. భగవంతునకు సహచారిణిగా నుండును. అనపాయిని. అనవరతము సహాయాశ్రయములను ప్రసాదించుదేవి ఉన్మించియు ఉన్మించని యట్లుండును. నేత్రములు మూసికొని తెరచుచుకొనునంత సమయములో సృష్టి, స్థితి, సంహార, తిరోధాన, అనుగ్రహాది సర్వశక్తులను ప్రదర్శింపగలదేవి. సమర్థతలో సాక్షాత్ శక్తిగా ప్రస్తుతింపబడుచున్నది.

మం.శ్లో॥ఇచ్ఛాశక్తి స్త్రివిధా ప్రలయావస్థాయాం విశ్రమణార్థం భగవతో, దక్షిణవక్షస్థలే శ్రీవత్సాకృతిర్భూత్వా విశ్రమయతీతి సా యోగశక్తిః, భోగశక్తి ర్భోగరూపా కల్పవృక్ష కామధేను చింతామణి శంఖ పద్మ నిధ్యాది నవనిధిసమాశ్రితా భగవదుపాసకానాం కామనయా అకామనయా వా భక్తియుక్త నరం నిత్య నైమిత్తిక కర్మభి రగ్నిహోత్రాదిభిర్వా యమ నియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణ సమాధిభిర్వా లమనణ్వపి గోపుర ప్రాకారాదిభి ర్విమానాదిభి స్సహ భగవద్విగ్రహార్చా పూజాకర్మకరణై రర్చనైః స్నానాది భిర్వా పితృపూజాదిభి రన్నపానాదిభిర్వా భగవత్ప్రీత్యర్థముక్త్వా సర్వం క్రియతే [9]

తా:- ఇచ్ఛాశక్తి మూడు విధములుగానున్నది. ప్రళయకాలములో విశ్రాంతిచెందుటకు భగవంతుని దక్షిణ వక్షస్థలమునందు శ్రీవత్సాకారములో ఆ యోగశక్తి విశ్రమించుచుండును. భోగశక్తి భోగరూపములో, కల్పవృక్ష, కామధేను, చింతామణి, శంఖ పద్మాది నవనిధులను ఆశ్రయించియుండును. భగవదుపాసకులకు కామముతోగాని, అకామముతోగాని, భక్తియుక్తులగు మానవులకు నిత్యనైమిత్తిక కర్మలతోను అనుగ్రహించును. మరియు భక్తులు అగ్నిహోత్రాములతోను, యమనియమ ఆసనప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణ సమాధులచేతను, గోపుర ప్రాకారాదులచేతను, విమానాదులచేతను, భగవద్విగ్రహార్చా పూజాకర్మస్నానాదులచేతను, పితృపూజాదులచేతను, అన్నపానాదులచేతను భగవత్ ప్రీత్యర్థమని చెప్పుచు సర్వారాధనలను సలుపుచున్నారు.

మం.శ్లో॥అథాతో వీరశక్తి శ్చతుర్భుజా భయ వరద పద్మధరా కిరీటాభరణాదియుతా సర్వదేవైః పరివృతా కల్పతరు మూలే చతుర్భిర్గజైః రత్నఘటై రమృతజలై రభిషిచ్యమానా సర్వదైవతై ర్బ్రహ్మాదిభి ర్వంద్యమానా అణిమాద్యష్టైశ్వర్యయుతా సమ్ముఖే కామధేనునా స్తూయమానా వేదశాస్త్రాదిభిః స్తూయమానా జయాద్యప్సర స్త్రీభిః పరిచర్యమాణా ఆదిత్యసోమాభ్యాం దీపాభ్యాం ప్రకాశ్యమానా తుంబురునారదాదిభిర్గీయమానా రాకా సినీవాలీభ్యాం ఛత్రేణ హ్లాదినీ మాయాభ్యాం చామరేణ స్వాహా స్వధాభ్యాం వ్యజనేన భృగుపుణ్యాదిభి రభ్యర్చ్యమానా దేవీ దివ్యసింహాసనే పద్మాసనారూఢా సకల కారణకార్యకరీ లక్ష్మీర్దేవస్య పృథగ్భవన కల్పనా, అలంచకార స్థిరా ప్రసన్నలోచనా సర్వదైవతైః పూజ్యమానా వీరలక్ష్మీ రితి విజ్ఞాయత ఇత్యుపనిషత్ [10] (సీతోపనిషత్సమాప్తా)

తా:- ఆ పిమ్మట ఆ సీతాదేవి వీరశక్తియుత చతుర్భుజయై, అభయవరద పద్మములను గలిగియున్నదై, కిరీటాద్యాభరణములను ధరించియున్నదై, సర్వదేవతాపరివృతయై, కల్పవృక్షమూలమున నాలుగు ఏనుంగులు రత్న ఘటములయొక్క అమృతజలములతో నభిషేకము చేయుచుండగా ప్రకాశించుచున్నదై, సమస్తదేవతలచేతను బ్రహ్మాదుల చేతను వంద్యమానయై, అణిమాద్యష్టైశ్వర్యశోభితయై, సమ్ముఖమున కామధేనువుచే స్తుతింపబడుచున్నదియై, వేద శాస్త్రములచే ప్రస్తుతింపబడుచున్నదై, జయాద్యప్సరస స్త్రీలచే పరిచర్యలనందుకొనుచున్నదై, సూర్యచంద్రులను దీపములచే ప్రకాశింపబడుచున్నదై, నారద తుంబురాదులయొక్క గానముతో నుతింపబడుచున్నదై, రాకా సినీవాలియను ఛత్రచ్ఛాయలతో నలంకృతయై, హ్లాదిని అను మాయతో చామరము వీవబడుచున్నదియై, స్వాహా స్వధాదులనువారల వ్యజనముతో పూజింపబడుచున్నదియై, భృగువుమున్నగు పుణ్యపురుషులచే నర్చింపబడుచున్నదియై, దివ్యసింహాస నాసీనురాలై, సకల కారణకార్యకారియగు లక్ష్మీదేవియొక్క భవనమునకు వేరుగా స్థిరముగానున్నదియై, ప్రసన్న లోచనయై, సర్వదేవతా పూజ్యమానయై, వీరలక్ష్మియను నామముతో ప్రసిద్ధిగానున్నది. (సీతోపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతిపాఠము పేజీ 529 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో ఈయుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని. మరియు మహామండలేశ్వర్ శ్రీ రామ శరణ్ బ్రహ్మశ్రీ కుందుర్తి వేంకట నరసయ్యగారు రచించిన మహా వ్యాఖ్యానమును గూడ అనుసరించి వ్రాసియుంటిని. -గజ్జె సత్యనారాయణగుప్త)

# యో గ చూ డా మ ణ్యు ప ని ష త్ - 46

## (సామవేదాన్తర్గతము) (సామవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 528 చూడుము)

శ్లో॥ మూలాధారాది షట్చక్ర సహస్రారోపరి స్థితమ్।
యోగజ్ఞానైక ఫలకం రామచంద్రపదం భజే॥

తా:- మూలాధారాది ఆరు చక్రములలోను సహస్రారచక్రముపైన ఉన్నట్టి, యోగజ్ఞానమునకు ముఖ్యఫల మైన ఆ రామచంద్రుని పాదమును సేవింతును.

మం.శ్లో॥ఓం యోగచూడామణిం వక్ష్యే యోగినాం హితకామ్యయా, కైవల్యసిద్ధిదం గూఢం సేవితం యోగవిత్తమైః, ఆసనం ప్రాణసంరోధః, ప్రత్యాహారశ్చ ధారణా, ధ్యానం సమాధి రేతాని యోగాంగాని భవంతి షట్, ఏకం సిద్ధాసనం ప్రోక్తం ద్వితీయం కమలాసనమ్। షట్చక్రం షోడశాధారం త్రిలక్ష్యం వ్యోమపంచకమ్ [1]

తా:- శైవల్యసిద్ధినిచ్చునట్టిదియు, గూఢమైన, యోగవేత్తలచే సేవింపబడు యోగచూడామణ్యుపనిషత్తును యోగులహితముకోరి చెప్పుదును. ఆసనము, ప్రాణసంరోధము, ప్రత్యాహారము ధారణ, ధ్యానము, సమాధి-ఈ ఆరున్ను యోగాంగములు. 1) సిద్ధాసనము, 2) కమలాసనము (పద్మాసనము); షట్చక్రము, షోడశాధారము, త్రిలక్ష్యము, వ్యోమపంచకము.

మం.శ్లో॥ స్వదేహే యో నజానాతి తస్య సిద్ధిః కథం భవేత్, చతుర్దళం స్యాదాధారం స్వాధిష్ఠానం చ షడ్దళమ్, నాభౌ దశదళం పద్మం హృదయం ద్వాదశారకమ్, షోడశారం విశుద్ధాఖ్యం భ్రూమధ్యే ద్విదళం తథా, సహస్రదళ సంఖ్యాతం బ్రహ్మరంధ్రే మహాపథి, ఆధారం ప్రథమం చక్రం, స్వాధిష్ఠానం ద్వితీయకమ్, యోనిస్థానం ద్వయో ర్మధ్యే కామరూపం నిగద్యతే, కామాఖ్యంచ గుదస్థానే పంకజంతు చతుర్దళమ్, తన్మధ్యే ప్రోచ్యతే యోనిః కామాఖ్యా సిద్ధవందితా, తస్య మధ్యే మహాలింగం పశ్చిమాభిముఖం స్థితమ్, నాభౌతు మణివద్బింబం యో జానాతి స యోగవిత్, తప్తచామీకరాభాసం తటిల్లేఖేవ విస్ఫురత్, త్రికోణం తత్పురం వహ్నేరధోమేఢ్రాత్ ప్రతిష్ఠితమ్, సమాధౌ పరమం జ్యోతి రనంతం విశ్వతోముఖమ్, తస్మిన్ దృష్టే మహాయోగే యాతాయాతో నవిద్యతే, స్వశబ్దేన భవేత్ ప్రాణః స్వాధిష్ఠానం తథాశ్రయః, స్వాధిష్ఠా నాశ్రయాదస్మాన్మేఢ్రమే వాభిధీయతే [2]

తా:- ఎవడైతే తన దేహమందున్న వాటి నెరుగడో, వానికి సిద్ధి యెట్లుకల్గును? ఆధారచక్రము చతుర్దళము; స్వాధిష్ఠానచక్రము షడ్దళము; నాభియందు దశదళపద్మము; హృదయము ద్వాదశదళము; విశుద్ధచక్రము షోడశదళము; భ్రూమధ్యనున్నది ద్విదళము; మహామార్గమైన బ్రహ్మరంధ్రమున నున్నది సహస్రారచక్రము. మొదటిది ఆధారము, రెండు-స్వాధిష్ఠానము; మూడు-పై రెండిటిమధ్యయందున్న యోనిస్థానము కామరూపమనబడును. కామమనియు పేరు. గుదస్థానమున (పురీషోత్సర్జనద్వారమున) ఉన్నది చతుర్దళ పద్మము. దానిమధ్యన సిద్ధవందితమైన, కామాఖ్యమైన యోని యున్నది. దానిమధ్యలో పశ్చిమాభిముఖమైన మహాలింగమున్నది. నాభియందు మణివంటి బింబము నెవడు తెలిసికొనునో వాడు యోగవేత్తయే. మేలిమిబంగారువంటిది, మెరుపుతీగవలె ప్రకాశించునట్టి వహ్నిస్థానము మేఢ్రమునకు (పురుష లింగము) దిగువన ఉన్నది. సమాధియందు పరమమైన తేజస్సు విశ్వతోముఖమైనది, అనంతమైనది ఉండును. అది చూడబడినచో మహాయోగము. వానికి రాక-పోకలు (చావు-పుట్టుకలు) లేవు. స్వాధిస్థానమున స్వ - అనగా ప్రాణము. దానికాశ్రయముకాన స్వాధిష్ఠానమైనది. ఇందువలన స్వాధిష్ఠానాశ్రయమగుటవలన మేఢ్రమే చెప్పబడును

మం.శ్లో॥ తంతునా మణివత్ప్రోతో యోత్రకంద స్సుషుమ్నయా తన్నాభిమండలే చక్రం ప్రోచ్యతే మణిపూరకమ్, ద్వాదశారే మహాచక్రే పుణ్యపాపవివర్జితే, తావజ్జీవో భ్రమత్యేవం

యావత్తత్వం న విందతి, ఊర్ధ్వంమేఢ్రా దధో నాభేః కందే యోనిః ఖగాండవత్, తత్ర నాడ్యస్సముత్పన్నా సహస్రాణం ద్విసప్తతిః, తేషునాడీసహస్రేషు ద్విసప్తతి రుదాహృతాః, ప్రధానాః ప్రాణవాహిన్యో భూయ స్తాసు దశస్మృతాః [౩]

తా:- సుషుమ్నా నాడిచే ఏ కందము దారముచే మణివలె గ్రుచ్చబడినదో, నాభిమండలమందున్న ఆ చక్రము మణిపూరకము. ఎంతవరకు తత్త్వము నెరుగలేడో అంతవరకు జీవుడు పుణ్యపాప వివర్జితమైన ద్వాదశార మహా చక్రమందు తిరుగుచుండును. మేఢ్రముకన్న పైన. నాభికి క్రిందనున్న కందమందు పక్షిగ్రుడ్డువలె యోనియున్నది. అందు డెబ్బదిరెండువేల నాడులు సముత్పన్నములైనవి. వాటిలో ప్రధానములుగా డెబ్బదిరెండు చెప్పబడినవి. వాటిలో ప్రాణవాహకములుగా సాధారణముగా పది చెప్పబడినవి.

మం.శ్లో॥ఇడాచ పింగళాచైవ సుషుమ్నాచ తృతీయగా, గాంధారీ హస్తిజిహ్వాచ పూషా చైవ యశస్వినీ, అలంబుసా కుహూశ్చైవ శంఖినీ దశమీ స్మృతా, ఏతన్నాడీ మహాచక్రం జ్ఞాతవ్యం యోగిభిస్సదా ఇడా వామే స్థితా భాగే దక్షిణే పింగళా స్థితా, సుషుమ్నా మధ్యదేశే తు గాంధారీ వామచక్షుషి, దక్షిణే హస్తిజిహ్వాచ పూషా కర్ణేచ దక్షిణే, యశస్వినీ వామకర్ణే చాననే చాప్యలంబుసా, కుహూశ్చలింగదేశేతు మూలస్థానేతు శంఖినీ [4]

తా:- 1. ఇడానాడి, 2. పింగళానాడి, 8. సుషుమ్న మూడవది. 4. గాంధారి, 5. హస్తి జిహ్వ, 6. పూష, 7. యశస్విని, 8. అలంబుస, 9. కుహువు, 10. శంఖిని. ఈ నాడిచక్రము యోగులచే నెప్పుడును తెలియదగినది. ఎడమ భాగముననున్నది ఇడానాడి, కుడివైపున నున్నది పింగళానాడి, మధ్య దేశమున సుషుమ్న, ఎడమ కంటిలో గాంధారి, కుడికంటిలో హస్తి జిహ్వ, కుడిచెవిలో పూష, ఎడమచెవిలో యశస్విని, ముఖమునందు అలంబుస, లింగ దేశమున కుహువు, మూలస్థానమున శంఖిని.

మం.శ్లో॥ఏవం ద్వారం సమాశ్రిత్య తిష్ఠంతే నాడయః క్రమాత్, ఇడా పింగళ సౌషుమ్నాః ప్రాణమార్గాశ్చ సంస్థితాః, సతతం ప్రాణవాహిన్య స్సోమసూర్యాగ్ని దేవతాః, ప్రాణాపాన సమానాఖ్యా వ్యానోదానౌ చ వాయవః, నాగ కూర్మో ఒథ కృకరో దేవదత్తో ధనంజయః, హృది ప్రాణ స్థ్సితో నిత్య మపానో గుదమండలే, సమానో నాభిదేశేతు ఉదానః కంఠ మధ్యగః, వ్యాన స్సర్వ శరీరేతు ప్రధానాః పంచవాయవః, ఉద్గారే నాగ ఆఖ్యాతః కూర్మ ఉన్మీలనే తథా, కృకరః క్షుత్కరో జ్ఞేయో దేవదత్తో విజృంభణే, నజహాతి మృతం వాపి సర్వవ్యాపీ ధనంజయః, ఏతే నాడీషు సర్వాసు భ్రమంతే జీవజంతవః, ఆక్షిప్తో భుజదండేన యథా చలతి కందుకః, ప్రాణాపానసమాక్షిప్త స్తథా జీవో న తిష్ఠతి, ప్రాణాపాన వశో

జీవో హ్యధ శ్చోర్ధ్వంచ ధావతి, వామ దక్షిణ మార్గాభ్యాం చంచలత్వా న్నదృశ్యతే, రజ్జుబద్ధో యథాశ్యేనో గతో ప్యాకృష్యతే పునః, గుణబద్ధ స్తథాజీవః ప్రాణాపానేన కర్షతి, ప్రాణాపానవశో జీవః హ్యధశ్చోర్ధ్వం చ ధావతి, అపానః కర్షతి ప్రాణం ప్రాణోఽపానంచ కర్షతి, ఊర్ధ్వాధస్సంస్థితావేతౌ యో జానాతి స యోగవిత్ [5]

తా:- ఈ రీతిగా ద్వారము నాశ్రయించుకొని క్రమముగా నాడులున్నవి ఇడాపింగళా సుషుమ్నలు ప్రాణ మార్గము నాశ్రయించియున్నవి. వీటికి సోమ, సూర్య, అగ్నులు దేవతలు. ఇవి యెల్లప్పుడును ప్రాణవాహనముచేయునవి. ప్రాణ, అపాన, సమాన, వ్యాన, ఉదానములని ప్రాణములైదు. నాగ, కూర్మ, కృకర, దేవదత్త. ధనంజయములని ఉపప్రాణములైదు. హృదయమున ప్రాణము, గుదస్థానమున అపానము, నాభిదేశమున సమానము, కంఠమధ్యన ఉదానము, సర్వశరీరమందు వ్యానము. ఇట్లు ప్రధానములైన పంచవాయువులున్నవి. నాగము దోకు వచ్చునపుడును, కన్ను తెరచునపుడు కూర్మమును, తుమ్ము వచ్చునపుడు కృకరమును, ఆవలింతలో దేవదత్తమును సాయపడును. ధనంజయవాయువు చనిపోయినను మనుష్యునివదలివెళ్ళదు. ఈ వాయువులు ప్రాణాధారములైనవి నాడులందు తిరుగు చుండును. చేతిలో విసరిన బంతి అటుంటు చలించునట్లు ప్రాణాపానములచే కొట్టబడి జీవుడు పైకి క్రిందికి పర్వులెత్తు చుండును. ఒకచోట నిలకడగా ఉండదు. కుడి-యెడమ మార్గములవెంట తిరుగుచున్నను చంచలత్వమువలన కనబడదు. త్రాటిచే కట్టబడిన డేగ పైకెగిరినను, మరల క్రిందికి లాగబడినట్లు గుణబద్ధుడగు జీవుడు ప్రాణాపానములచే ఆకర్షించబడును. ప్రాణాపానవశమైన జీవుడు క్రిందికి - పైకి తిరుగుచుండును. అపానము ప్రాణము నాకర్షించును; ప్రాణమపానము నాకర్షించును. పైన క్రింద ఉన్న యీ ప్రాణాపానములనెవడెరుగునో వాడే యోగవేత్త.

మం.శ్లో॥ హకారేణ బహి ర్యాతి సకారేణ విశేత్పునః, హంసహంసేత్యముం మంత్రం జీవో జపతి సర్వదా, షట్ళతాని దివా రాత్రం సహస్రాణ్యేకవింశతిః, ఏతత్సంఖ్యాన్వితం జీవో జపతి సర్వదా, అజపానామ గాయత్రీ యోగినాం మోక్షదా సదా, అస్యాస్సంకల్ప మాత్రేణ సర్వపాపైః ప్రముచ్యతే, అనయా సదృశీ విద్యా అనయా సదృశో జపః అనయా సదృశం జ్ఞానం న భూతం న భవిష్యతి [6]

తా:- హకారముచే వెలుపలికి వెళ్ళును; సకారముచే తిరిగి లోపలికి ప్రవేశించును. "హంస హంస" అను నీ మంత్రములను జీవుడెప్పుడును జపించుచుండును - రేయింబవళ్ళు ఇరువదొక్కవెయ్యి ఆరువందలసార్లు (21600) ఈ మంత్రమును జీవుడు జపించును. అజపాగాయత్రి యోగులకు మోక్షము నిచ్చునది. దీనియొక్క సంకల్ప మాత్రముననే అన్ని పాపములనుండి విముక్తుడగును. దీనితో సమమైన విద్య, జపము. జ్ఞానము, లేదు. ఇట్టిది ఇదివరకులేదు.— ఇటుపై నుండబోదు.

మం.శ్లో॥కుండలిన్యాం సముద్భూతా గాయత్రీ ప్రాణధారిణీ, ప్రాణవిద్యా మహావిద్యా యస్తాం వేద స వేదవిత్, కందోర్ధ్వే కుండలీశక్తి రష్టధా కుండలాకృతిః, బ్రహ్మద్వార ముఖం నిత్యం ముఖేనాచ్ఛాద్య తిష్ఠతి, యేన ద్వారేణ గంతవ్యం బ్రహ్మద్వార మనామయమ్, ముఖేనాచ్ఛాద్య తద్ద్వారం ప్రసుప్తా పరమేశ్వరీ, ప్రబుద్ధా వహ్నియోగేన మనసా మరుతాసహ [౭]

తా- కుండలినియందు పుట్టిన గాయత్రి ప్రాణధారకమైనది. అది ప్రాణవిద్య, మహావిద్య. దాని నెవడెరుగునో వాడే వేదవేత్త. కందమునకు పైభాగమున కుండలీశక్తి కుండలాకృతిలో ఎనిమిది విధములుగా నున్నది. దాని ముఖముతో బ్రహ్మద్వారముఖమును నిత్యము ఆచ్ఛాదించియుండును. ఏ ద్వారమున జీవుడు వెళ్ళవలెనో, అదే అనామయమైన బ్రహ్మద్వారము. పరమేశ్వరియైన కుండలిని ముఖముచే ఆ ద్వారము నాచ్ఛాదించి ప్రసుప్తయై యుండును, వహ్ని యోగముచే మరుత్తుతో కూడిన మనస్సుచే ప్రబోధింప (లేప) బడును.

మం.శ్లో॥సూచివ ద్గాత్ర మాదాయ వ్రజత్యూర్ధ్వం సుషుమ్నయా। ఉద్ఘాటయేత్కవాటం తు యథా కుంచికయా గృహమ్. కుండలిన్యా తథా యోగీ మోక్షద్వారం ప్రభేదయేత్। కృత్వా సంపుటితౌ కరౌ దృఢతరం బధ్వా తు పద్మాసనం, గాఢం వక్షసి సన్నిధాయ చుబుకం ధ్యానం చ తచ్చేష్టితమ్। వారంవారమపానమూర్ధ్వ మనిలం ప్రోచ్ఛారితం పూరితం, ముంచన్ప్రాణ ముపైతి బోధ మతులం శక్తి ప్రభావా న్నరః॥ అంగానాం మర్దనం కృత్వా శ్రమసంజాతవారిణా। కట్వామ్లలవణత్యాగీ క్షీరభోజనమాచరేత్॥ బ్రహ్మచారీ మితాహారీ యోగీ యోగపరాయణః। అబ్దాదూర్ధ్వం భవే త్సిద్ధో నాత్ర కార్యా విచారణా॥ సుస్నిగ్ధమధురాహార శ్చతుర్థాంశవివర్జితః। భుంజతే శివసంప్రీత్యా మితాహార స్స ఉచ్యతే॥ కందోర్ధ్వే కుండలీశక్తి రష్టధా కుండలాకృతిః। బంధనాయ చ మూఢానాం యోగినాం మోక్షదా సదా॥ మహాముద్రా నభోముద్రా ఓడ్యాణంచ జలంధరమ్, మూలబంధంచ యో వేత్తి స యోగీ ముక్తిభాజనమ్॥ (౮)

తా:- సూదివిధముగా శరీరమును గ్రహించి సుషుమ్నచే పైకి వెళ్ళును. తాళపుచెవితో తలుపు తెరచినట్లు కవాటమును లేవనెత్తవలెను. యోగి కుండలినిచే మోక్షద్వారమును భేదించ (తెరవ) వలెను. గట్టిగా పద్మాసనము వేసికొని, రెండు చేతులను సంపుటితములుచేసి, గడ్డమును వక్షస్థలమున గాఢముగానుంచి, ధ్యానమును, చేష్టను అట్లేయుంచి, మాటిమాటికి అపానవాయువును పూరించి పైకిపంపుచు, ప్రాణమును వదలుచు, నరుడు శక్తి ప్రభావమువలన సాటిలేని

జ్ఞానమును పొందును. శ్రమతోవచ్చిన చెమటతో అవయవములను మర్దించి, ఉప్పు, పులుపు, కారము వదలి, పాలు అన్నము తినవలెను. బ్రహ్మచర్యముచేయుచు మితమైన ఆహారముకలవాడై, యోగి, యోగమందాసక్తికలిగి యున్నచో సంవత్సరమునకు పైన సిద్ధుడగును. ఈ విషయమున విచారణ చేయనక్కరలేదు. స్నిగ్ధమైన (నేయి, నూనెకల) మధుర మైన ఆహారముకలవాడై, తినవలసిన ఆహారమున నాల్గవ పంతును వదలి (తినక) శివప్రీతిగా తినువాడు మితాహారుడన బడును. కందమునకు పైనున్న కుండలీశక్తి కుండలాకృతిగా ఎన్మిది విధాలుగానున్నది. అవి మూఢులకు బంధనమును యోగులకు మోక్షమునిచ్చును. మహాముద్ర, నభోముద్ర, ఓడ్యాణము, జలంధరము, మూలబంధము-వీని నెవడెరుగునో ఆయోగి ముక్తికి పాత్రుడగును.

మం.శ్లో॥పార్ష్ణి ఘాతేన సంపీడ్య యోని మాకుంచయే ద్దృఢమ్, అపాన మూర్ధ్వ మాకృష్య మూలబంధో విధీయతే, అపాన ప్రాణయో రైక్యం క్షయాన్మూత్రపురీషయోః, యువా భవతి వృద్ధోఽపి సతతం మూలబంధనాత్, ఓడ్యాణం కురుతే యస్మా దవిశ్రాంతం మహా ఖగః, ఓడ్డియాణం తదేవ స్యా న్మృత్యుమాతంగకేసరీ, ఉదరాత్పశ్చిమం తాణ మధో నాభే ర్నిగద్యతే [౯]

తా:- యోనిని పార్ష్ణిఘాతముచే (తిపుగవేసిన మడమపై భాగముచే) నొక్కిపట్టి దృఢముగా ముడవవలెను. అపానమును పైకిలాగినచో మూలబంధమనబడును, మూత్రపురీషములు నశించినందున అపానప్రాణములకైక్యము కల్గును. ఎల్లప్పుడును ఈ మూలబంధనమువలన వృద్ధుడుకూడ పడుచువాడగును. ఎల్లప్పుడును ఓడ్యాణమును చేయు వాడు పక్షివలెనగును. ఆ ఓడ్యాణమే మృత్యుమాతంగకేసరి. అనగా మృత్యువును జయించునది. కడుపునకు పశ్చిమమున నాభికి దిగువన తాణమనబడును.

మం.శ్లో॥ఓడ్యాణ ముదరే బంధ స్తత్ర బంధో విధీయతే, బధ్నాతి హి శిరోజాత మధోగామి నభో జలమ్, తతో జాలంధరోబంధః కంఠదుఃఖౌఘనాశనః, జాలంధరే కృతే బంధే కంఠసంకో చ లక్షణే, నపీయూషం పతత్యగ్నౌ నచ వాయుః ప్రధావతి, కపాలకుహరే జిహ్వా ప్రవిష్టా విపరీతగా, భ్రువోరంతర్గతా దృష్టి ర్ముద్రా భవతి ఖేచరీ, నరోగో మరణం తస్య ననిద్రా నక్షుధా తృషా, నచమూర్ఛా భవేత్తస్య యో ముద్రాం వేత్తి ఖేచరీమ్ [10]

తా:- ఓడ్యాణమన కడుపుదగ్గర బంధము. కాన అక్కడనే బంధముచేయబడును. శిరస్సున పుట్టిన అధోగామియైన, నభోజలమును బంధించును కాన జాలంధరబంధము కంఠదుఃఖము పోగొట్టునది. కంఠసంకోచము లక్షణముగాగల జాలంధరబంధము చేయబడినచో అగ్నియందు పీయూషముపడదు. వాయువు సంచరించదు. కపాల కుహరమున నాలుకను వెనుకకు విరిచి ప్రవేశపెట్టినచో, దృష్టి భ్రూమధ్యగతమైన, ఖేచరీముద్రయగును. అట్టివానికి రోగము, మరణము, నిద్ర, ఆకలి, దప్పిక - ఏమి వుండవు. ఖేచరీముద్ర నెరిగినవానికి మూర్ఛరాదు.

మం.శ్లో॥ పీడ్యతే నచరోగేణ లిప్యతే నచ కర్మభిః, బాధ్యతే నచ కేనాపి యో ముద్రాం వేత్తి ఖేచరీమ్, చిత్తం చరతి ఖే యస్మాజ్జిహ్వా చరతి ఖే యతః, తేనేయం ఖేచరీ ముద్రా సర్వ సిద్ధనమస్కృతా, బిందుమూలశరీరాణి సిరా యత్ర ప్రతిష్ఠితాః, భావయంతి శరీరాణి ఆపాదతలమస్తకమ్, ఖేచర్యాముద్రితం యేన వివరం లంబికోర్ధ్వతః న తస్య క్షీయతే బిందుః కామిన్యాలింగితస్యచ, యావద్బిందుః స్థితో దేహే తావన్మృత్యుభయం కుతః। యావద్బద్ధా నభో ముద్రా తావద్బిందు ర్నగచ్ఛతి, జ్వలితోఽపి యథా బిందు స్సంప్రాప్తశ్చ హుతాశనమ్, వ్రజత్యూర్ధ్వం గత శ్శక్త్యా నిరుద్ధో యోనిముద్రయా, స పున ర్ద్వివిధో బిందుః పాండరో లోహిత స్తథా, పాండరం శుక్ల మిత్యాహు ర్లోహితాఖ్యం మహారజః, సిందూరవ్రాతసంకాశం రవిస్థానస్థితం రజః, శశిస్థాన స్థితం శుక్లం తయో రైక్యం సుదుర్లభం, బిందుబ్రహ్మరజశ్శక్తి ర్బిందురిందూ రజోరవిః, ఉభయోస్సంగమా దేవ ప్రాప్యతే పరమంపదమ్, వాయునా శక్తిజాతేన ప్రేరితంచ యథారజః యాతి బిందు సదైకత్వం భవే ద్దివ్యవపు స్తదా, శుక్లం చంద్రేణ సంయుక్తం రజస్సూర్యేణ సంగతమ్, తయో స్సమరసైకత్వం యో జానాతి స యోగవిత్, శోధనం నాడిజాలస్య చాలనం చంద్ర సూర్యయోః, రసానాం శోషణం చైవ మహాముద్రాఽభిధీయతే [11]

తా:- రోగములచే పీడింపబడదు. కర్మలతో సంబంధముండదు. ఖేచరీముద్ర నెరిగినచో దేనిచేతను బాధింపబడదు. ఎందువలన జిహ్వ ఆకాశమున చరించునో, చిత్తమాకాశమున చరించునో, అందుచే దీనికి ఖేచరీముద్రయని పేరు. ఇది సిద్ధులందరిచే నమస్కరింపబడునది. దేనియందు బిందుమూలము, శరీరములు, సిరలు నిల్చునో, ఆపాదమస్తకము శరీరములు భావింపబడునో, ఎందుచే ఖేచరిచే ముద్రితమై వివరము (కన్నము) పైకి వ్రేలాడునో, స్త్రీని ఆలింగనము చేసికొన్నను వానికి బిందువు క్షీణించదు. బిందువు శరీరమున ఉన్నంతసేపు మృత్యువువలన భయమెక్కడిది? నభో ముద్ర బద్ధమైనంతసేపు బిందువువెళ్ళదు. జ్వలితమైనను, అగ్నిని పొందినను బిందువు యోనిముద్రచే నిరుద్ధమైనదై దానిశక్తిచే ఊర్ధ్వమునకేగును. ఆ బిందువు రెండు విధములు - (పాండరము) ఎరుపు-తెలుపు కలిగిన రంగది, ఎర్రనిది. పాండరమైన దానిని శుక్లమందురు. లోహితమన్నది మహారజస్సు, సిందూర సముదాయముతో సమమైన రజస్సు రవి స్థానమున ఉండును, శశిస్థానమున శుక్లముండును. ఈ రెండికి ఐక్యము దుర్లభమైనది. బిందువు బ్రహ్మ, రజస్సు శక్తి; బిందువు చంద్రుడు, రజస్సు సూర్యుడు. ఈ రెండికి కలయికవలననే పరమపదము పొందబడును. శక్తివలన పుట్టిన వాయువుచే ప్రేరితమై రజస్సు బిందువుతో ఐక్యముపొందిన, దివ్యశరీరము కల్గును. శుక్లము చంద్రునితో కలిసినది. రజస్సు సూర్యునితో కలిసినది. వాటికి సమరసముగా ఏకత్వము నెవడెరుగునో వాడే యోగవేత్త. నాడీజాలముయొక్క శోధనము చంద్ర సూర్యుల చలనము, రసముల శోషణమే మహాముద్ర అనబడును.

మం.శ్లో॥వక్షోన్యస్తహను ర్ని పీడ్యసుచిరం యోనించ వామాంఘ్రిణా, హస్తాభ్యా మనుధారయన్ ప్రసరితం పాదం తథా దక్షిణమ్। ఆపూర్య శ్వసనేన కుక్షియుగళం బధ్వా శనైరేచయే, దేత ద్వ్యాధి వినాశినీ సుమహతీ ముద్రా నృణాం కథ్యతే, చంద్రాంశేన సమభ్యస్య సూర్యాంశే నాభ్యసే త్పునః, యాతుల్యా తు భవే త్సంఖ్యా తతో ముద్రాం విసర్జయేత్ [12]

తా:- గడ్డమును రొమ్ముపైనుంచి, ఎడమకాలితో యోనినినొక్కి, దాపిన కుడికాలిని రెండు చేతులతోను పట్టుకొని, పొట్టలను గాలితోనింపి (పూరించి) బంధించి మెల్లగా వదలవలెను. ఇది మహాముద్ర, వ్యాధి నాశకమైనదని చెప్పబడును. చంద్రాంశతో, అభ్యాసముచేసి, మరల సూర్యాంశముతో అభ్యసించవలెను. సంఖ్య సమముగానున్నచో, తర్వాత ముద్రను వదలవలెను.

మం.శ్లో॥నహి పథ్యమపథ్యం వా రసా స్సర్వే౽పి నీరసాః, అతిభుక్తం విషం ఘోరం పీయూషమివ జీర్యతే, క్షయ కుష్ఠ గుదావర్త గుల్మా జీర్ణ పురోగమాః, తస్య రోగాః క్షయం యాంతి మహాముద్రాంతు యో౽భ్యసేత్,కథితేయం మహాముద్రా మహాసిద్ధికరీ నృణామ్, గోపనీయా ప్రయత్నేన నదేయా యస్య కస్యచిత్, పద్మాసనం సమారుహ్య సమకాయ శిరోధరః, నాసాగ్రదృష్టి రేకాంతే జపే దోంకార మవ్యయమ్ [13]

తా:- పథ్యము, అపథ్యము అనిలేదు. రసములు - నీరసములు అనిలేదు. ఎక్కువగాతిన్నా, విషమైనా, ఘోరమైనా అమృతమువలె జీర్ణమగును. మహాముద్ర నభ్యసించినవానికి క్షయ, కుష్ఠ, గుదావర్తము, గుల్మము, అజీర్ణము మున్నగు రోగములు నశించును. మనుష్యులకు మహాసిద్ధినిచ్చునట్టి యీ మహాముద్ర ప్రయత్నించి రహస్యముగా నుంచదగినది. ప్రతివానికి నియ్యరాదు. పద్మాసనముపై కూర్చుండి శరీరము తల సమముగానుంచి, ముక్కు చివర దృష్టికలవాడై ఏకాంతమున అవ్యయమైన ఓంకారమును జపించవలెను.

మం.శ్లో॥ఓం నిత్యం శుద్ధం బుద్ధం నిర్వికల్పం నిరంజనం నిరాఖ్యాత మనాదినిధన మేకం తురీయం యద్భూతం భవద్భవిష్య త్పరివర్తమానం సర్వదానవచ్ఛిన్నం పరం బ్రహ్మ తస్మాజ్జాతా పరాశక్తిః స్వయ్యం జ్యోతిరాత్మికా, ఆత్మన ఆకాశ స్సంభూతః, ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః, అగ్నే రాపః, అద్భ్యః పృథివీ, తేషాం పంచభూతానాం పతయః పంచ, సదాశివేశ్వర రుద్ర విష్ణు బ్రహ్మణశ్చేతి, తేషాం బ్రహ్మ విష్ణు రుద్రాశ్చోత్పత్తి స్థితి లయ కర్తారః, రాజసో బ్రహ్మ, సాత్వికో విష్ణుః, తామసో రుద్రఇతి, ఏతే త్రయో గుణయుక్తాః,

బ్రహ్మ దేవానాం ప్రథమస్సంబభూవ, ధాతా చ సృష్టౌ, విష్ణుశ్చ స్థితౌ, రుద్రశ్చ నాశే, భోగాయ చేంద్రః, ప్రథమజా బభూవుః। ఏతేషాం బ్రహ్మణో లోకా దేవ తిర్యఙ్నర స్థావ రాశ్చ జాయంతే, తేషాం మనుష్యాదీనాం పంచభూత సమవాయ శ్శరీరం జ్ఞానకర్మేంద్రియైః జ్ఞానవిషయైః ప్రాణాదిపంచవాయు మనో బుద్ధి చిత్తాహంకారైః స్థూల కలితై స్సోఽపి స్థూలప్రకృతి రిత్యుచ్యతే [14]

తా:- పరబ్రహ్మ నిత్యము, శుద్ధము, బుద్ధము, నిర్వికల్పము, నిరంజనము, నిరాఖ్యాతము, అనాదినిధనము, ఏకము, తురీయము, భూతము, భవత్తు, భవిష్యము ఎప్పుడు తిరుగునది, దేనితో సంబంధములేనిది. దానినుండి స్వయం జ్యోతిరాత్మికయైన పరాశక్తి పుట్టినది. ఆత్మనుండి ఆకాశము, ఆకాశమునుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్ని నుండి జలము, జలమునుండి పృథివి పుట్టినవి. ఆ పంచభూతములకు అధిపతులైదుగురు.— సదాశివుడు, ఈశ్వరుడు, రుద్రుడు, విష్ణువు, బ్రహ్మ - అని వారిలో బ్రహ్మ విష్ణు రుద్రులు సృష్టిస్థితిలయకర్తలు. బ్రహ్మ రాజసుడు, విష్ణువు సాత్వికుడు, రుద్రుడు తామసుడు; ఈ ముగ్గురు సగుణులు, బ్రహ్మ దేవతలకుముందు పుట్టెను. సృష్టియందు ధాత, స్థితియందు విష్ణువు, నాశమందు రుద్రుడు; ఇంద్రుడు భోగమునకు, ముందు పుట్టినవారైరి. వీరిలో బ్రహ్మయొక్క లోకమునుండియే తిర్యక్కులు, నరులు, స్థావరములు పుట్టుచున్నవి. వానిలో మనుష్యాదులయొక్క శరీరము పంచభూత సముదాయము, జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములతోను, ప్రాణాది పంచవాయువులతోను, మనోబుద్ధి చిత్తాహంకారములతోను, కలిసినది స్థూలమైనది, స్థూలప్రకృతి అనబడును.

మం.శ్లో॥ జ్ఞానకర్మేంద్రియైః జ్ఞానవిషయైః ప్రాణాదిపంచవాయు మనో బుద్ధిభిశ్చ సూక్ష్మస్థోఽపి లింగ మేవేత్యుచ్యతే, గుణత్రయయుక్తం కారణమ్, సర్వేషా మేవం త్రీణి శరీరాణి వర్తంతే, జాగ్రత్ స్వప్న సుషుప్తి తుర్యాశ్చేత్యవస్థా శ్చతస్రః, తాసామవస్థానా మధిపతయ శ్చత్వారః పురుషాః [15]

తా:- జ్ఞాన విషయములైన జ్ఞానేంద్రియ కర్మేంద్రియములచే, ప్రాణాది పంచవాయు మనోబుద్ధులచే సూక్ష్మస్థుడు లింగమనబడును. గుణత్రయయుక్తమైనది కారణశరీరము. అందరికి ఈ రీతిగా మూడు శరీరములుండును. అవస్థలు జాగ్రత్తు, స్వప్న, సుషుప్తి, తుర్యములని నాలుగు. ఆ అవస్థలకు నల్గురు పురుషులు అధిపతులు.

మం.శ్లో॥ విశ్వ తైజస ప్రాజ్ఞాత్మాన శ్చేతి, విశ్వోహి స్థూలభుఙ్నిత్యం తైజసః ప్రవివిక్తభుక్, ఆనందభుక్తథా ప్రాజ్ఞ స్సర్వసాక్షీ త్యతః పరమ్, ప్రణవస్సర్వదా తిష్ఠే త్సర్వజీవేషు భోగతః, అభిరామస్తు సర్వాసు హ్యవస్థాసు హ్యధోముఖః, అకార ఉకారో మకారాశ్చేతి,

త్రయోవర్ణా స్త్రయో వేదా స్త్రయోలోకా స్త్రయో గుణాః, త్ర యోఽక్షరాణి త్రయః స్వరా ఏవ ప్రణవః ప్రకాశతే [16]

తా:- విశ్వుడు, తైజసుడు, ప్రాజ్ఞుడు, ఆత్మ అని. విశ్వుడు స్థూలభుక్కు. తైజసుడు నిత్యము రహస్యభుక్కు. ప్రాజ్ఞానందభుక్కు. సర్వసాక్షిగా, సర్వజీవులయందును భోగమునకై ప్రణవముండును. అభిరామము అన్ని అవస్థలందును అధోముఖమై యుండును. ప్రణవము-ఓంకారము-అకార ఉకార మకారముల సంపుటి. మూడు వర్ణములు' మూడు వేదములు, మూడు లోకములు, మూడు గుణములు, మూడు అక్షరములు, మూడు స్వరములే ప్రణవముగా ప్రకాశించుచున్నది.

మం.శ్లో॥అకారో జాగ్రతి నేత్రే వర్తతే సర్వజంతుషు, ఉకారః కంఠతః స్వప్నే మకారో హృది సుప్తితః, విరాడ్విశ్వస్థూలశ్చాకారః, హిరణ్యగర్భస్తైజస సూక్ష్మశ్చ ఉకారః, కారణా వ్యాకృత ప్రాజ్ఞశ్చ మకారః, అకారో రాజసో రక్తో బ్రహ్మచేతన ఉచ్యతే, ఉకార స్సాత్త్విక శ్శుక్లో విష్ణురిత్యభిధీయతే, మకారస్తామసః కృష్ణో రుద్ర శ్చేతి తథోచ్యతే, ప్రణవాత్ ప్రభవో బ్రహ్మ ప్రణవాత్ ప్రభవో హరిః, ప్రణవాత్ ప్రభవో రుద్రః ప్రణవోహి పరో భవేత్, అకారే లీయతే బ్రహ్మ హ్యుకారే లీయతే హరిః, మకారే లీయతే రుద్రః ప్రణవో హి ప్రకాశతే, జ్ఞానినా మూర్ధ్వభాగోఽభూ దజ్ఞానే స్యాదధోముఖః, ఏవం వై ప్రణవ స్తిష్ఠే ద్య స్తం వేద స వేదవిత్ [17]

తా:- అకారము జాగ్రదవస్థలో సర్వజంతువులందు నేత్రమందుండును. ఉకారము స్వప్నావస్థలో కంఠదేశమున ఉండును. మకారము సుషుప్త్యవస్థలో హృదయమున నుండును. అకారము విరాట్టు, విశ్వుడు, స్థూలమును; ఉకారము హిరణ్యగర్భుడు, తైజసుడు, సూక్ష్మమును; మకారము కారణుడు, అవ్యాకృత ప్రాజ్ఞుడు. అకారము రాజసము, రక్తము బ్రహ్మ, చేతనమున్ను, ఉకారము సాత్త్వికము, శుక్లము, విష్ణువు; మకారము తామసము, కృష్ణము, రుద్రుడున్ను. ప్రణవమునుండి బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు పుట్టినారు. ప్రణవమే పరుడు. అకారమున బ్రహ్మ ఉకారమున విష్ణువు, మకారమున రుద్రుడు లీనమగుచున్నారు. ప్రణవము ప్రకాశించుచున్నది. అది జ్ఞానులకు ఊర్ధ్వభాగముగాను, అజ్ఞానులకు అధోముఖముగాను ఉండును. ఇట్లున్న ప్రణవము నెవడెరుగునో వాడే వేదవేత్త.

మం.శ్లో॥అనాహతస్వరూపేణ జ్ఞానినా మూర్ధ్వగో భవేత్, తైలధారా మివాచ్ఛిన్నం దీర్ఘఘంటా నినాదవత్, ప్రణవస్య ధ్వని స్తద్వ త్తదగ్రం బ్రహ్మ చోచ్యతే, జ్యోతి ర్మయం తదగ్రం స్యా దవాచ్యం బుద్ధిసూక్ష్మతః, దదృశు ర్యే మహాత్మానో య స్తం వేద సవేదవిత్,

నాగ్రగ న్నేత్రద్వయో ర్మధ్యే హంస ఏవ ప్రకాశతే, సకారః ఖేచరీ ప్రోక్తా స్త్వం వదం చేతి నిశ్చితమ్, హకారః పర మేశస్స్యా త్తత్పదం చేతి నిశ్చితమ్, సకారో ధ్యాయతే జంతు ర్హకారోహి భవే ద్ధ్రువమ్ [18]

తా:- జ్ఞానులకు అనాహత స్వరూపమున ఊర్ధ్వగమైయుండును. తైలధారవలె అవిచ్ఛిన్నముగాను. దీర్ఘమైన ఘంటానినాదమువలెను ప్రణవముయొక్క ధ్వని ఉండును. దాని అగ్రము బ్రహ్మఅని చెప్పబడును. తదగ్రము జ్యోతిర్మయము, బుద్ధిసూక్ష్మతవలన అవాచ్యమైపడి. ఏ మహాత్ములు దాని నెరుగుదురో వారే వేదవేత్తలు' నాగ్రదవస్థలో రెండు నేత్రములమధ్యలో హంసయే ప్రకాశించుచుండును. సకారము ఖేచరి, త్వంపదమున్ను; హకారము పరమేశుడు, తత్పదమున నిశ్చయింపబడినది. సకారము జంతువుగా ధ్యానింపబడును. హకారమున్ను.

మం.శ్లో॥ ఇంద్రియై ర్బధ్యతే జీవ ఆత్మాచైవ న బధ్యతే, మమత్వేన భవేజ్జీవో నిర్మమత్వేన కేవలః, భూర్భువస్స్వరిమే లోకాః సోమసూర్యాగ్ని దేవతాః, యస్య మాత్రాసు తిష్ఠంతి తత్పరం జ్యోతి రోమితి, క్రియా ఇచ్ఛా తథాజ్ఞానం బ్రాహ్మీ రౌద్రీచ వైష్ణవీ, త్రిధా మాత్రా స్థితి ర్యత్ర తత్పరం జ్యోతి రోమితి, వచసా తజ్జపే న్నిత్యం వపుషా తత్స మభ్యసేత్ [19]

తా:- జీవుడు ఇంద్రియములచే బంధింపబడును. ఆత్మ బంధింపబడదు. జీవుడు మమకారముతో కలిసి యుండును. కేవలుడు నిర్మమత్వముతో నుండును. భూలోక, భువర్లోక, సువర్లోకములు సోమ, సూర్య, అగ్ని దేవతాకములు, దేనియొక్క మాత్రలయందున్నవో ఆ పరంజ్యోతి ఓం అన్నది. క్రియ, ఇచ్ఛ, జ్ఞానము, - బ్రాహ్మి' రౌద్రి, వైష్ణవిగా మువ్విధములుగా మాత్రాస్థితి ఎక్కడున్నదో అది పరంజ్యోతి "ఓం" అన్నది. వాక్కుచే నిత్యము దానిని జపించవలెను. శరీరముచే దానినెపుడును అభ్యసించవలెను.

మం.శ్లో॥ మనసా తజ్జపే న్నిత్యం తత్పరం జ్యోతిరోమితి, శుచిర్వా ప్యశుచి ర్వాపి యో జపేత్ ప్రణవం సదా, స న లిప్యతి పాపేన పద్మపత్రమివాంభసా. చలే వాతే చలో బిందు ర్నిశ్చలే నిశ్చలో భవేత్, యోగీ స్థాణుత్వ మాప్నోతి తతో వాయుం నిరుందయేత్, యావ ద్వాయుః స్థిరో దేహే తావ జ్జీవో నముంచతి, మరణం తస్య నిష్క్రాంతి స్తతో వాయుం నిరుంధయేత్, యావ ద్బద్ధో మరుద్దేహే తావ జ్జీవో నముంచతి, యావద్దృష్టిః భ్రువో ర్మధ్యే తావత్కాలం భయం కుతః, అల్పకాలభయా ద్బ్రహ్మ ప్రాణాయామ పరో భవేత్, యోగినో మునయ శ్చైవ తతః ప్రాణం నిరుంధయేత్, షడ్వింశదంగులి హంసః ప్రయాణం కురుతే బహిః [20]

తా:- మనస్సుచే దానిని నిత్యము జపించవలెను. ఆ పరంజ్యోతి 'ఓ'మ్మని. శుచియైనా, అశుచియైనా ఎవరైతే నిత్యము ప్రణవమును జపించునో, అతడు తామరాకు నీటిచేవలె పాపముచే పూయబడదు. వాతము చలించిన బిందువు చలించును. నిశ్చలమైనచో నిశ్చలముగానుండును. యోగి వాయువును నిరోధించి స్థాణుత్వమును పొందును. వాయువెంత వరకు దేహమున స్థిరముగానుండునో అంతవరకు జీవుడు వదలడు. వానికి మరణముండదు. కాన వాయువును నిరోధించవలెను. దేహమున మరుత్తు బద్ధమైనంతవరకు జీవుడు వదలడు. భ్రూమధ్యదేశమున దృష్టియున్నంతవరకు భయమెందులకు? బ్రహ్మ అల్పకాల భయమువలన ప్రాణాయామపరుడగును. యోగులు మునులును అందుకే ప్రాణముల నిరోధించవలెను. హంస బయట ఇరువదారు అంగుళముల దూరము ప్రయాణించును.

మం.శ్లో॥వామ దక్షిణ మార్గేణ ప్రాణాయామో విధీయతే, శుద్ధిమేతి యదా సర్వం నాడీచక్రం మలాకులమ్, తదైవ జాయతే యోగీ ప్రాణసంగ్రహణ క్షమః, బద్ధపద్మాసనో యోగీ ప్రాణం చంద్రేణ పూరయేత్, ధారయే ద్వా యథా శక్త్యా భూయ స్సూర్యేణ రేచయేత్, అమృతోదధి సంకాశం గోక్షీరధవళోపమమ్, ధ్యాత్వా చాంద్రమసం బింబం ప్రాణాయామే సుఖీ భవేత్ [21]

తా:- వామ దక్షిణమార్గముచే ప్రాణాయామము చెప్పబడినది. మలాకులమైన సర్వనాడీచక్రము ఎప్పుడు శుద్ధిని పొందునో అప్పుడే యోగి ప్రాణమును సంగ్రహించుటయందు సమర్థుడగును. పద్మాసనమునబద్ధుడై యోగి చంద్రనాడిచే ప్రాణమును పూరించవలెను. యథాశక్తిగా ధరించి (నిలిపి) సూర్యనాడిచే విడువవలెను. ప్రాణాయామమందు అమృత సముద్రముతో సమమైన, ఆవుపాలతో సమమైన తెల్లని చంద్రబింబమును ధ్యానించి సుఖవంతుడగును.

మం.శ్లో॥స్ఫురత్ ప్రజ్వలనం జ్వాలా పూజ్య మాదిత్య మండలమ్, ధ్యాత్వా హృది స్థితం యోగీ ప్రాణాయామే సుఖీ భవేత్, ప్రాణం చేదిడయాపిబేన్నియమితం భూయోఽన్యయో రేచయే, త్పీత్వా పింగళయా సమీరణమథో బధ్వా త్యజేద్వా యయా। సూర్యాచంద్ర మనో రనేన విధినా బిందుద్వయం ధ్యాయత, శ్శుద్ధా నాడిగణాభవంతి యమినో మాస ద్వయా దూర్ధ్వతః॥ యథేష్ట ధారణం వాయోరనలస్య ప్రదీపనమ్, నాభివ్యక్తిక రారోగ్యం జాయతే నాడిశోధనాత్॥ [22]

తా:- ప్రాణాయామమందు ప్రకాశించు జ్వాలకలది, జ్వాలచే పూజ్యమైన, హృదయస్థమైన ఆదిత్య మండలమును ధ్యానించి, యోగి సుఖవంతుడగును. నియమితమైన ప్రాణమును ఇడానాడిచే త్రాగవలెను. త్రాగి, పింగళచే వాయువును విడువవలెను. బంధించి విడుచుచుండవలెను. ఈ విధిప్రకారము సూర్యచంద్రులయొక్క బిందు ద్వయమును ధ్యానించు యోగియొక్క నాడీగణము రెండు నెలల తర్వాత శుద్ధములగును. ఇష్టమువచ్చినంతసేపు ధారణ చేయుట, అనలముయొక్క ప్రదీపనముచేయుట, నాడిశోధనవలన నాభివ్యక్తికరమైన ఆరోగ్యము కల్గును.

మం శ్లో॥ ప్రాణో యావత్ స్థితో దేహే అపానం తు నిరోధయేత్, ఏకశ్వాస మయీ మాత్రా ఊర్ధ్వాధో గగనే స్థితిః, రేచకః పూరకశ్చైవ కుంభకః ప్రణవాత్మకః, ప్రాణాయామో భవే దేవం మాత్రా ద్వాదశ సంయుతః మాత్రా ద్వాదశసంయుక్తౌ దివాకరనిశాకరౌ, దోషజాల మబధ్నంతౌ జ్ఞాతవ్యౌ యోగిభి స్సదా, పూరకం ద్వాదశం కుర్యా త్కుంభకం షోడశం భవేత్, రేచకం దశ చోంకారః ప్రాణాయామ స్స ఉచ్యతే, అధమే ద్వాదశా మాత్రా మధ్యమే ద్విగుణా మతా, ఉత్తమే త్రిగుణా ప్రోక్తా ప్రాణాయామస్య నిర్ణయః, అధమే స్వేద జననం కంపో భవతి మధ్యమే ఉత్తమే స్థాన మాప్నోతి తతో వాయుం నిరుంధ యేత్ [౨౩]

తా - దేహమున ప్రాణమున్నంతసేపు అపానమును నిరోధించవలెను మాత్ర ఏకశ్వాసమయి క్రిందికి పైకి గగనమున నుండును ప్రణవాత్మకమైనది రేచకము పూరకము కుంభకము. ఇట్లు ప్రాణాయామము ద్వాదశమాత్రలు కలది ద్వాదశమాత్రలతోకూడిన సూర్యచంద్రులు దోషములను బంధించనివారుగా యోగులచే తెలియదగినవారు ద్వాదశము పూరకము కుంభకము షోడశము రేచకము దశ ఓంకారమైన అది ప్రాణాయామమనబడును అధమము ద్వాదశమాత్రలు మధ్యమము ఇరువదినాల్గు ఉత్తమము ముప్పదారుమాత్రలు ఇవి ప్రాణాయామమునకు నిర్ణయము అధమము చెమటపుట్టుట మధ్యమము కంపము ఉత్తమము స్థానముననుండుట - అటుపై వాయువును నిరోధించవలెను

మం శ్లో॥ బద్ధపద్మాసనో యోగీ నమస్కృత్య గురుం శివమ్ నాసాగ్రదృష్టి రేకాకీ ప్రాణాయామం సమభ్యసేత్, ద్వారాణాం నవ సంనిరుధ్య మరుతం బధ్వా దృఢాం ధారణాం, నీత్వా కాలమపానవహ్ని సహితం శక్త్యా సమం చాలితమ్ ఆత్మధ్యానయుత స్త్వనేన విధినా విన్యస్య మూర్ధ్ని స్థిరం, యావత్తిష్ఠతి తావదేవ మహతాం సంగో న సంస్తూయతే॥ [౨౪]

తా - యోగి పద్మాసనము వేసికొని గురువును శివుని నమస్కరించి ఏకాకియై నాసాగ్రదృష్టికలవాడై ప్రాణాయామము నభ్యసించవలెను నవద్వారములను నిరోధించి వాయువును బంధించి దృఢమైన ధారణకలిగి అపాన వహ్ని సహితమైన శక్తితోకూడిన చలింపబడిన కాలమును గడపి ఈ విధిప్రకారము శిరస్సునందు స్థిరముగానుంచి ఆత్మధ్యానము కలవాడై ఎంతసేపుండునో అంతసేపు మహాత్ములకు సంగముండదు

మం.శ్లో॥ ప్రాణాయామో భవే దేవం పాతకేంధన పావకః, భవోదధి మహాసేతుః ప్రోచ్యతే యోగిభి స్సదా ఆసనేన రుజం హంతి ప్రాణా యామేవ పాతకమ్, వికారం మానసం

యోగీ ప్రత్యాహారేణ ముంచతి ధారణాభి ర్మనోధైర్యం యాతి చైతన్య మద్భుతమ్, సమాధౌ మోక్ష మాప్నోతి త్యక్త్వా కర్మ శుభాశుభమ్ ప్రాణాయామద్విషట్కేన ప్రత్యాహారః ప్రకీర్తితః, ప్రత్యాహార ద్విషట్కేన జాయతే ధారణా శుభా॥ [25]

తా:- ఈ రీతిగా పాతకములనెడి సమిధలకు అగ్నివంటి, జన్మయనెడి సముద్రమునకు సేతువైన ప్రాణాయామము యోగులచే చెప్పబడును. యోగి ఆసనముచే రోగమును, ప్రాణాయామముచే పాతకమును, ప్రత్యాహారముచే మానసవికారమును విడుచును. ధారణలచే మనోధైర్యమును పొందును. అద్భుతమైన చైతన్యమునుపొందును. సమాధియందు శుభాశుభ కర్మలను వదలి మోక్షముపొందును. పన్నెండు ప్రాణాయామములైన ప్రత్యాహారమన బడును. పన్నెండు ప్రత్యాహారములైన శుభమైన ధారణయగును.

మం.శ్లో॥ధారణా ద్వాదశ ప్రోక్తం ధ్యానం యోగవిశారదైః, ధ్యాన ద్వాదశకేనైవ సమాధి రభిధీయతే, యత్సమాధౌ పరంజ్యోతి రనంతం విశ్వతో ముఖమ్, తస్మిన్ దృష్టే క్రియా కర్మ యాతాయాతో నవిద్యతే॥ సంబద్ధాసన మేఢ్రమంఘ్రి యుగళం కర్ణాక్షినాసాపుట, ద్వారా నంగుళిభి ర్నియమ్య పవనం వక్త్రేణ వా పూరితమ్। బధ్వా వక్షసి బహ్వపాన సహితం మూర్ధ్ని స్థితం ధారయే, దేవం యాతి విశేష తత్వసమతాం యోగీశ్వర స్తన్మయః॥ గగనం పవనే ప్రాప్తే ధ్వని రుత్పద్యతే మహాన్। ఘంటాదీనాం ప్రవాద్యానాం నాదసిద్ధి రుదీరితా॥ ప్రాణాయామేన యుక్తేన సర్వరోగక్షయో భవేత్, ప్రాణాయామ వియుక్తేభ్య స్సర్వరోగ సముద్భవః, హిక్కాకాస స్తథా శ్వాస శ్శిరః కర్ణాక్షి వేదనాః, భవంతి వివిధా రోగాః పవన వ్యత్యయ క్రమాత్, యథా సింహో గజో వ్యాఘ్రో భవేద్వశ్య శ్శనైశ్శనైః, తథైవ సేవితో వాయు రన్యథా హంతి సాధకమ్॥ [26]

తా:- పన్నెండు ధారణలైనచో ధ్యానమగును. పన్నెండు ధ్యానములైన సమాధియగును. సమాధియందు అనంతమైన విశ్వతోముఖమైన ఏ పరంజ్యోతియుండునో, దానిని చూచినచో క్రియాకర్మలకు యాతాయాతములుండవు. సంబద్ధాసనుడై మేఢ్రమును పాదద్వయమును బంధించి, కర్ణ, అక్షి, నాసాపుటద్వారా అంగుళులచే నియమించి, నోటితో వాయువును పూరించి, రొమ్మువద్ద బంధించి, బహు అపానసహితమును శిరస్సున ధారణచేయవలెను. ఇట్లు యోగీశ్వరుడు తన్మయుడై విశేషతత్త్వసమత్వమును పొందుచున్నాడు. వాయువు శిరస్సును ప్రవేశించగా గొప్ప ధ్వనిపుట్టును. గంట వాయించునప్పుడు కల్గినట్లు కల్గును. యుక్తమైన ప్రాణాయామముచే సర్వరోగక్షయమగును. ప్రాణాయామములేనివారి కన్ని రోగములుకల్గును. ఎక్కిళ్ళు, కాస, శ్వాస, తలపోటు, చెవిపోటు, కంటిపోటు, వాయువు వ్యత్యయముగా ఉన్నందున ఎన్నో రోగములు పుట్టును. సింహము, ఏనుగు, వ్యాఘ్రము మెల్ల మెల్లగా వశ్యమైనట్లు అభ్యసింపబడినదై వాయువువశమగును. లేనిచో సాధకుని చంపును.

మం.శ్లో॥యుక్తం యుక్తం ప్రబధ్నీయా దేవం సిద్ధి మవాప్నుయాత్, చరతాం చక్షురాదీనాం విషయేషు యథాక్రమమ్, తత్ప్రత్యాహరణం తేషాం ప్రత్యాహార స్స ఉచ్యతే, యథా తృతీయకాలేతు రవిః ప్రత్యాహరేత్ ప్రభామ్, తృతీయాంగస్థితో యోగీ వికారం మానసం హరే దిత్యుపనిషత్ [27] (యోగ చూడామణ్యుపనిష త్సమాప్తా)

తా:- యోగముతో కూడినట్లుగా మెల్ల మెల్లగా బంధించవలెను. అట్టైన సిద్ధిని పొందును. విషయములందు చక్షు రాదులయొక్క ప్రత్యాహరణము (త్రిప్పి వెనుకకు తెచ్చుట) ప్రత్యాహారమనబడును. సూర్యుడు తృతీయకాలమున (మధ్యాహ్నము దాటిన తర్వాత) తన కాంతిని మరలించుకొన్నట్లుగా యోగి తృతీయాంగస్థితుడై మానస వికారమును హరించును; అని ఉపనిషత్తు. (యోగచూడామణ్యుపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతి పాఠము పేజీ 528 చూడుము.) (ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య. భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M. A. Ph. D.గారు)

# నిర్వాణోపనిషత్ - 47

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేద శాంతి పాఠము / మంత్రము పేజీ 527 చూడుము)

శ్లో॥ నిర్వాణోపనిషద్వేద్యం నిర్వాణానంద తుందిలమ్।
త్రైపదానంద సామ్రాజ్యం స్వమాత్రమితి చింతయేత్ ॥

తా:- నిర్వాణోపనిషత్తుచే తెలియదగిన, మోక్షానందముకల, మోక్షపదానంద సామ్రాజ్యముకల స్వమాత్రమును చింతించవలెను.

మం.శ్లో॥ఓం అథ నిర్వాణోపనిషదం వ్యాఖ్యాస్యామః, పరమహంస సోఽహమ్, పరివ్రాజకాః పశ్చిమలింగాః, మన్మథక్షేత్రపాలాః, గగన సిద్ధాంతః, అమృతకల్లోలనదీ, అక్షయం నిరంజనమ్, నిస్సంశయఋషిః, నిర్వాణో దేవతా, నిష్కులప్రవృత్తిః, నిష్కేవలజ్ఞానం, ఊర్ధ్వామ్నాయః, నిరాలంబపీఠః, సంయోగదీక్షా, వియోగోపదేశః, దీక్షా సంతోషపానం చ, ద్వాదశాదిత్యావలోకనమ్ [1]

తా - నిర్వాణోపనిషత్తును వ్యాఖ్యానింతుము నేనే పరమహంసను పరివ్రాజకులు తర్వాతి చిహ్నములు కలవారు మన్మథక్షేత్రపాలురు ఆకాశసిద్ధాంతము అమృత కల్లోలముఃకలనది క్షయముకానిది నిర్మలమైనది సంశయములేకపోవుటే ఋషి మోక్షమే దేవత నిష్కలమే ప్రవృత్తి నిష్కేవలమే జ్ఞానము ఊర్ధ్వామ్నాయము నిరాలంబమైనది పీఠము సంయోగమే దీక్ష వియోగమే ఉపదేశము సంతోషపానము దీక్ష ద్వాదశాదిత్యులనుచూచుట

మం శ్లో॥ వివేకరక్షా, కరుణైవ ఆనందమాలా, ఏకాసనగుహాయాం ముక్తాసన సుఖ గోష్ఠీ, అకల్పిత భిక్షాశీ, హంసాచారః, సర్వభూతాంతర్వర్తీ హంస ఇతి ప్రతిపాదనమ్, ధైర్యకంథా, ఉదాసీన కౌపీనమ్, విచారదండః బ్రహ్మావలోకో యోగపట్టః, శ్రియాం పాదుకాపరేచ్ఛా చరణమ్ కుండలినీబంధః పరాపవాదముక్తో జీవన్ముక్తః, శివయోగనిద్రా ఖేచరీ ముద్రాచ, పరమానందీ, నిర్గతగుణత్రయమ్, వివేకలభ్యమ్, మనోవాగగోచరమ్, అనిత్యం జగద్యజ్జనితమ్, స్వప్న జగదభ్ర గజాదితుల్యమ్ తథా దేహాది సంఘాతమ్, మోహగుణజాల కలితమ్, తద్రజ్జుసర్పవత్కల్పితమ్, విష్ణు విద్యాధి శతాభిధాన లక్ష్యమ్, అంకుశో మార్గః, శూన్యం న సంకేతః, పరేశ్వర సత్తా సత్యసిద్ధయోగోమఠః, అమరపదం న తత్ స్వరూపం [౨]

తా - వివేకమే రక్ష కరుణయే ఆనందమాల హంసవలె నడచుకొనుట హంస సర్వభూతాంతర్వర్తియని ప్రతిపాదింపబడినది ధైర్యమనుబొంత ధరింపవలెను ఉదాసీనతయను కౌపీనమును విచారణయను దండమును బ్రహ్మదర్శనమను యోగపట్టమును ధరింపవలెను ఆచరణము శ్రీ పాదుకాపరమైన ఇచ్ఛయే కుండలిని బంధించుట పరాపవాదమునుండిముక్తుడే జీవన్ముక్తుడు శివయోగనిద్రాముద్ర ఖేచరీముద్రయువేయవలెను పరమానందము కల్గియుండవలెను గుణత్రయమును వదలవలెను వివేకముచే పొందదగిన అవాఙ్మనసగోచరుడైన బ్రహ్మను ధ్యానింపవలెను పుట్టిన జగత్తు అంతయు అనిత్యము స్వప్న జగత్తు ఆకాశములోని గజమువంటిది అట్లే దేహమున్న మోహగుణముతో నిండినది రజ్జుసర్పమువలె కల్పితము విష్ణు విద్యాది వందకుమించిన పేర్లకు లక్ష్యమైనది మార్గము కష్టమైనది సంకేతము శూన్యముకాదు పరేశ్వరుడని సత్తిసత్యా సిద్ధయోగము మఠముండిది అమర పదము దాని స్వరూపముకాదు

మం శ్లో॥ ఆది బ్రహ్మస్వసంవిత్, అజపా గాయత్రీ, వికారదండో ధార్యః, మనో నిరోధినీ కంథా, యోగేన సదానంద స్వరూపదర్శనమ్, ఆనందభిక్షాశీ, మహా శ్మశానేప్యానందవనే వాసః ఏకాంతస్థానమానందమఠమ్, ఉన్మన్యవస్థా, శారదా చేష్టా, ఉన్మనీగతిః, నిర్మలగాత్రమ్, నిరాలంబపీఠమ్, అమృతకల్లోలానందక్రియా, పాండరగగన మహాసిద్ధాంతః, శమదమాది దివ్యశక్త్యాచరణే క్షేత్రపాత్రపటుతా, పరావర సంయోగః, తారకోపదేశః [౩]

తా:- ఆదిబ్రహ్మయొక్క తన యొక్క జ్ఞానము. అజపాగాయత్రి ఉపాస్యము. వికారమను దండము ధరింపదగినది. యోగముచే సదానంద స్వరూపమును చూడవలెను. ఆనందమను భిక్షను తినవలెను. మహాశ్మశానమున ఆనందవనమున నివసింపవలెను. ఆనందమఠమున ఏకాంతస్థానమే; పిచ్చెక్కినట్లుండుట. చేష్టవిద్యా సంబంధిని. గతికూడ ఉన్మనియే (పిచ్చెక్కినట్లే) నిర్మలమైన శరీరము, నిరాలంబమైనది పీఠము. అమృత కల్లోలములుకల ఆనందమే క్రియ. గగనమువంటి సిద్ధాన్తము. శమదమాదులను దివ్యశక్తితో ఆచరించుటయందు క్షేత్రముయొక్క పాత్రముయొక్క పటుత్వము. పరుని అపరుని సంయోగింపజేయవలెను. అదే తారకోపదేశము.

మం.శ్లో॥ అద్వైత సదానందో దేవతా, నియమః స్వాంతరింద్రియ నిగ్రహః, భయ మోహ శోక క్రోధ త్యాగ స్త్యాగః, పరావరైక్య రసాస్వాదనమ్, అనియామకత్వ నిర్మలశక్తిః, స్వప్రకాశ బ్రహ్మతత్త్వే శివశక్తి సంపుటిత ప్రపంచఛేదనమ్, తథా పత్రాక్షాక్షికమండలు భావా భావ దహనమ్, బిభ్రత్యాకాశాధారమ్, శివం తురీయం యజ్ఞోపవీతమ్, తన్మయా శిఖా [4]

తా:- అద్వైతానందమే దేవత. తన అంతరింద్రియ నిగ్రహమే నియమము. త్యాగమనగా భయమోహశోక క్రోధములను వదలుటే. పరాపరుల ఐక్య రసాస్వాదనమే కర్తవ్యము. అనియామకత్వమున నిర్మలమైన శక్తియుండవలెను. స్వప్రకాశమైన బ్రహ్మతత్త్వమున శివశక్తి సంపుటీకరించి ప్రపంచమును ఛేదించవలెను. అట్లే పత్రాక్షము అక్షికమండలువు. వీటి భావాభావదశను దహించవలెను. బిభ్రత్యాకాశము ఆధారము. శివమే తురీయ యజ్ఞోపవీతము. శివమయమైనదే శిఖయు.

మం.శ్లో॥ చిన్మయం చోత్సృష్టి దండమ్, సంతతాక్షికమండలుమ్, కర్మనిర్మూలన కథా, మాయా మమతాహంకార దహనమ్ శ్మశానే అనాహతాంగీ, నిస్త్రైగుణ్య స్వరూపాను సంధానం సమయమ్, భ్రాంతిహరణమ్, కామాది వృత్తిదహనమ్, కాఠిన్యదృఢకౌపీనమ్, చీరాజిన వాసః, అనాహతమంత్రః అక్రియైవ జుష్టమ్, స్వేచ్ఛాచారో స్వస్వభావో మోక్షః, పరబ్రహ్మ ప్లవదాచరణమ్, బ్రహ్మచర్యశాంతిసంగ్రహణమ్, బ్రహ్మచర్యాశ్రమేఽధీత్య వానప్రస్థాశ్రమేఽధీత్య, స సర్వవిన్యాసం సన్యాసమ్, అంతే బ్రహ్మాఖండాకారమ్, నిత్యం సర్వసందేహ నాశనమ్. ఏతన్నిర్వాణ దర్శనం పుత్రం వినా శిష్యం వినా నదేయ మిత్యుపనిషత్ [౫]

(నిర్వాణోపనిషత్సమాప్తా)

తా:- చిన్మయమైనది ఉత్సృష్టిదండము. (దండమునుగూడ విడిచిపెట్టియుండుట). అక్షికమండలమును

ఎప్పుడు ధరింపవలెను. కర్మ నిర్మూలనము గురించియే సంభాషణ. మాయా, మమత, అహంకారముల దహింపవలెను. శ్మశానమున బాధలేని శరీరము కల్గియుండవలెను. త్రిగుణవర్జితమైన స్వరూపాను సంధానమే ప్రతిజ్ఞ. భ్రాంతిని పోగొట్టుకోవలెను. కామాదివృత్తులను దహింపవలెను. కాఠిన్యమను గట్టి కౌపీనమును కట్టుకోవలెను. నారచీరలు, కృష్ణాజినమును బట్టగా ధరింపవలెను. అనాహతమంత్రము, క్రియారహితముగా నుండవలెను. స్వేచ్ఛయైన ఆచారమే, స్వభావమే మోక్షము. పరబ్రహ్మవలె ఆచరింపవలెను. బ్రహ్మచర్యమును, శాంతిని సంగ్రహించవలెను. బ్రహ్మచర్యాశ్రమమున అధ్యయనముచేసి, వానప్రస్థమున చదివి, సర్వవిన్యాస సహితమైన సన్యాసమును, అంతమున బ్రహ్మాఖండాకారమును, నిత్యమైన సర్వసందేహనాశనమైన స్థితిని పొందవలెను. ఈ నిర్వాణ దర్శనమును పుత్రుడుకానివానికి, శిష్యుడు కానివానికి, ఇయ్యరాదు ఇది ఉపనిషత్తు (ఇది నిర్వాణోపనిషత్ సమాప్తము) (ఋగ్వేద శాంతి పాఠము పేజీ 527 చూడుము) ఈ యుపనిషత్తునకు తాత్పర్యము వ్రాసిన పండితులు :- తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M. A., Phd., గారు.)

# మండలబ్రాహ్మణోపనిషత్ - 48

(శుక్లయజుర్వేదాంతర్గతము) శుక్లయజుర్వేద శాంతి పాఠము/మంత్రము పేజీ 527చూడుము)

## ప్రథమం బ్రాహ్మణమ్

మం.శ్లో॥ఓం.యజ్ఞవల్క్యో హ వై మహాముని రాదిత్యలోకం జగామ, తమాదిత్యం నత్వా భో భగవన్నాదిత్యాత్మన్ తత్వమనుబ్రూహీతి, సహోవాచ నారాయణః, జ్ఞాన యుక్త యమాద్యష్టాంగయోగ ఉచ్యతే, శీతోష్ణాహార నిద్రావిజయః, సర్వదా శాన్తిః నిశ్చలత్వం విషయేన్ద్రియ నిగ్రహ శ్చైతే యమాః, గురుభక్తిః సత్యమార్గాఽనురక్తిః సుఖానుగత వస్త్వనుభవశ్చ తద్వస్త్వనుభవేన తుష్టి ర్నిస్సఙ్గతా ఏకాన్తవాసో మనోనివృత్తిః ఫలాన భిలాషో వైరాగ్యభావశ్చ నియమాః, సుఖాసనవృత్తిః చిరవాసశ్చ, ఏవ మాసననియమా భవన్తి, పూరక కుమ్భక రేచకై ష్షోడశచతుష్షష్టి ద్వాత్రింశ త్సంఖ్యయా యథాక్రమం ప్రాణా యామః, విషయేభ్య ఇన్ద్రియార్థేభ్యో మనోనిరోధనం ప్రత్యాహారః, సర్వశరీరేషు చైతన్యైకతానతా ధ్యానమ్, విషయవ్యావర్తనపూర్వకం చైతన్యే చైతన్య స్థాపనం ధారణా భవతి, ధ్యానవిస్మృతి స్సమాధిః, ఏవం సూక్ష్మాఽంగాని య ఏవం వేద, స ముక్తిభాగ్భవతి [1]

తా:- యాజ్ఞవల్క్యమహర్షి ఆదిత్యలోకమునకుపోయి, ఆదిత్యదేవుని దర్శించి నమస్కరించి, భగవంతా! ఆదిత్యదేవా! నాకు దయతో బ్రహ్మతత్త్వమును ఉపదేశింపుము అని ప్రార్థించెను. ఈ రీతిగా యాజ్ఞవల్క్యుడు కోరగనే ఆదిత్యరూపములోనున్న శ్రీమన్నారాయణమూర్తి యిట్లు చెప్పెను. జ్ఞానసహితమగు యమాద్యష్టాంగయోగము చెప్పబడుచున్నది. శీతోష్ణములను, ఆకలిదప్పులను, నిద్రను జయించుట, సర్వదా శాంతముతోనుండుట, నిశ్చలత్వము, దేహేంద్రియములను నిగ్రహించుట అను వీనిని యమమని చెప్పెదరు. గురుభక్తి, తత్త్వమార్గానురక్తి, మోక్షసంబంధ విషయములలో అనుభవము, ఆ యనుభవమువలన గలిగిన సంతుష్టి, సంగరాహిత్యము, దుష్టసంకల్ప నివృత్తి, నిష్కామభావము, వైరాగ్యము అను వీనిని నియమమని చెప్పెదరు. స్థిర సుఖాసనములో ఎక్కువకాలముండుట ఆసనమని చెప్పెదరు. ఇట్లు ఆసన నియమము ఏర్పడుచున్నది, 16 మాత్రలు పూరకమును, 64 మాత్రలు కుంభకమును, 32 మాత్రలు రేచకమును, అప్రయత్నముగా క్రమముగా చేయుట ప్రాణాయామమని చెప్పెదరు. ఇంద్రియార్థముల నుండి మనస్సును నిగ్రహించుటయే ప్రత్యాహారమని చెప్పెదరు. చిత్తమును చైతన్యప్రజ్ఞలో విషయవ్యావర్తన పూర్వకముగా స్థాపించుటయే ధారణయని చెప్పెదరు. సర్వదేహములయందును చైతన్యమొక్కటియేయని భావించియుండుటయే ధ్యానమని చెప్పెదరు. అట్టి ధ్యానమునుగూడ మరచియుండుటయే సమాధియని చెప్పెదరు — ఈ రీతిగా సూక్ష్మములైన 8 అంగములను ఎవడు పూర్తిగా తెలిసికొనుచున్నాడో, అతడు మోక్షమును పొందుటకు అర్హతకలవాడగుచున్నాడు.

మం.శ్లో॥ దేహస్య పఞ్చదోషా భవన్తి, కామ క్రోధ నిశ్వాస భయ నిద్రాః, తన్నిరాసస్తు నిస్సఙ్కల్ప క్షమా లఘ్వాహారాఽ ప్రమాదతా తత్త్వసేవనమ్, నిద్రా భయ సరీ సృపం హింసాది తరఙ్గం తృష్ణావర్తం దారపఙ్కం సంసారవార్ధిం తర్తుం సూక్ష్మమార్గ మవలమ్బ్య సత్త్వాదిగుణానతిక్రమ్య తారక మవలోకయేత్, భ్రూమధ్యే సచ్చిదానన్దతేజః కూటరూపం తారకం బ్రహ్మ, తదుపాయం లక్ష్యత్రయావలోకనమ్, మూలాధారాదారభ్య బ్రహ్మరన్ధ్రపర్యన్తం సుషుమ్నా సూర్యాభా, తన్మధ్యే తటిత్కోటిసమా మృణాళతన్తు సూక్ష్మా కుణ్డలినీ, తత్ర తమో నివృత్తిః, తద్దర్శనా త్సర్వపాపనివృత్తిః, తర్జన్యగ్రోన్మీలిత కర్ణ రన్ధ్రద్వయే ఫూత్కారశబ్దో జాయతే తత్ర స్థితే మనసి చక్షుర్మధ్యనీలజ్యోతిః పశ్యతి, ఏవం హృదయేఽపి, బహిర్లక్ష్యంతు నాసాఽగ్రే చతుష్షడష్టదశ ద్వాదశాఽంగుళీభిః క్రమా న్నీలద్యుతిశ్యామత్వ సదృగ్రక్త భంగిస్ఫురచ్ఛుక్ల పీతవర్ణ ద్వయోపేతం వ్యోమతత్వం పశ్యతి, స తు యోగీ, చలదృష్ట్యా వ్యోమభాగవీక్షితుః, పురుషస్య దృష్ట్యగ్రే జ్యోతిర్మయూఖా వర్తన్తే, తద్దృష్టిః స్థిరా భవతి, శీర్షోపరి ద్వాదశాంగులమానజ్యోతిః పశ్యతి, తదాఽమృతత్వమేతి, మధ్యలక్ష్యంతు ప్రాతశ్చిత్రాఽది వర్ణసూర్యచన్ద్ర వహ్ని జ్వాలాఽవలీవత్తద్విహీనా న్తరిక్షవ త్పశ్యతి తదాకారాకారీ భవతి, అభ్యాసా న్నిర్వికారం

గుణరహితాఽకాశం భవతి, విస్ఫురత్తారకాకార గాఢతమోపమం పరాఽకాశం భవతి, కాలాఽనల సముద్యోతమానం మహాకాశం భవతి, సర్వోత్కృష్ట పరమద్యుతి ప్రద్యోతమానం తత్వాఽకాశం భవతి, కోటిసూర్య ప్రకాశం సూర్యాకాశం భవతి, ఏవ మభ్యాసా త్తన్మయో భవతి, య ఏవం వేద [౭]

తా:- కామ క్రోధ భయ నిశ్వాస నిద్రలను పంచదోషములు ఈ దేహమునకుకలవు. ఈ దోషములను వృత్తిక్రమముగా చెప్పబడుచున్నవి. కామము నిస్సంకల్పమువలనను, క్రోధము ఓర్పుచేతను, భయము భ్రాంతిని తొలగించుటవలనను, నిశ్వాసము మితభోజనము చేతను, నిద్ర తత్త్వ విచారణవలనను నివృత్తియగును. నిద్రాభయము లనెడి సర్పమును, హింసాది తరంగమును, ఆశయనెడి సుడిగుండమును, భార్యయనెడి బురదయునుగల సంసార సముద్రమును దాటుటకు సూక్ష్మమార్గమునవలంబించవలెను. సత్త్వాది గుణముల నతిక్రమించి తారకమును అవలోకించవలెను. భ్రూమధ్యలోనున్న సచ్చిదానంద ప్రకాశకమైన కూర్మరూప తారకమును బ్రహ్మమని చెప్పెదరు. లక్ష్యత్రయమును వీక్షించుటయే దానికి ఉపాయము. సుషుమ్నానాడి మూలాధారము నుండి ప్రారంభమై సహస్రారము (బ్రహ్మరంధ్రము) వరకు సూర్య తేజస్సువలె ప్రకాశించుచున్నది. దాని మధ్య భాగములో విద్యుత్కోటి సమానమై తామరతూడు దారమువలె అత్యంత సూక్ష్మమై కుండలినీ మహాశక్తి ప్రకాశించుచున్నది. అచ్చట తమస్సు నశించును. ఆ (ఆత్మ) ప్రకాశముయొక్క దర్శనమువలన సమస్త పాపములు నశించుచున్నవి. చూపుడువ్రేళ్ళకొనలతో కర్ణ రంధ్రములను మూసినచో ఫూత్కారశబ్దము విననగును. అప్పుడు స్థితప్రజ్ఞగల మనస్సునందు వేత్రమధ్యమునందున్న నీలజ్యోతిని దర్శించవలెను.

ఈ రీతిగా హృదయమునందును తేజోదర్శనమును చేయవలెను. (ఇది అంతర్లక్ష్యము) బహిర్లక్ష్యమనగా నాసికాగ్రములో 4, 6, 8, 10, 12 అంగుళములతో క్రమముగా, నీలవర్ణకాంతిగను, రక్తసహిత శ్యామలవర్ణ సమానకాంతిగను, శ్వేతపీత మిశ్రవర్ణకాంతిగను, కనిపించు ఆకాశతత్త్వమును దర్శించుచున్నాడు. అట్టివాడే యోగి. చలనదృష్టితో ఆకాశభాగమును దర్శించు యోగి దృష్టియొక్క అగ్రభాగమునందు జ్యోతికిరణములు కనిపించును.— ఈ సాధనలో దృష్టి స్థిరమగుచున్నది. శిరస్సుపైన 12 అంగుళములకుపైన జ్యోతిస్సమూహము కనిపించినచో అమృతత్త్వము ప్రాప్తించుచున్నది (ఇది బహిర్లక్ష్యము). మధ్య లక్ష్యమనగా, తన హృదయములో పలు రకములగు వర్ణములతో గూడినదియు, సూర్యచంద్రాగ్నులవంటి తేజస్సుతో గూడినదియు, అవన్నియులేనిదియు రెండు విధములుగా ఆకాశమువలె దర్శించుచున్నాడు. అప్పుడు ఆ ప్రకారమైనవాడుగా ప్రకాశించుచున్నాడు (ఇది మధ్యలక్ష్యము). నిరంతరాభ్యాసమువలన గుణరహితాకాశమగుచున్నది. చక్కగా ప్రకాశింపబడిన తారకరూప గాఢతమ సమానమైన పరాకాశమగుచున్నది. ప్రళయాగ్ని సమానమైన ప్రకాశముగల మహాకాశమగుచున్నది. సర్వోత్కృష్ట పరమప్రకాశ ప్రకాశసమానమైన తత్త్వాకాశమగుచున్నది. కోటి సూర్యప్రకాశమైన సూర్యాకాశమగుచున్నది. ఈ రీతిగా బాహ్యాభ్యంతరములలోగల ఆకాశపంచకమైన తారకమును అభ్యసించినచో అమనస్కమైన తన్మయత్వము కలుగును. ఈ రీతిగా యోగియైనవాడు తెలిసికొనుచున్నాడు.

మం. శ్లో॥ తద్యోగం చ ద్విధా విద్ధి పూర్వోత్తర విభాగతః, పూర్వంతు తారకం విద్యా దమనస్కం

తదుత్తర మితి, తారకం ద్వివిధం మూర్తితారక మమూర్తితారకమితి, యదిన్ద్రియాఽన్తం తన్మూర్తితారకమ్, యద్భ్రూయుగాతీతం తదమూర్తితారక మితి, ఉభయమపి మనోయుక్త మభ్యసేత్, మనోయుక్తాఽన్తర్దృష్టిస్తారకప్రకాశాయ భవతి, భ్రూయుగమధ్యబిలే తేజస ఆవిర్భావః, ఏతత్పూర్వతారకమ్।ఉత్తరం తదమనస్కమ్, తాలుమూలోర్ధ్వభాగే మహజ్జ్యోతిర్విద్యతే, తద్దర్శనా దణిమాది సిద్ధిః, లక్ష్యేఽన్తర్బాహ్యాయాం దృష్టౌ నిమేషోన్మేషవర్జితా యాంచ ఇయం శామ్భవీ ముద్రా భవతి, సర్వతన్త్రేషు గోప్యా మహావిద్యా భవతి, తద్జ్ఞానేన సంసారనివృత్తిః, తత్పూజనం మోక్షఫలదమ్, అన్తర్లక్ష్యం జలజ్యోతి స్స్వరూపం భవతి, మహర్షి వేద్య మన్తర్బాహ్యేన్ద్రియై రదృశ్యమ్ [3]

తా:- పూర్వోత్తర విభాగమువలన ఆ యోగము రెండు విధములు. పూర్వభాగము తారకయోగమనియు, ఉత్తర భాగము అమనస్కయోగమనియు చెప్పెదరు. మూర్తితారకమనియు అమూర్తి తారకమనియు తారకము రెండు భాగములుగానున్నది. మూర్తి తారకము సకలేంద్రియ సహితము. అమూర్తితారకము భ్రూమధ్య సంబంధమును అతిక్రమించుచున్నది. ఈ రెండు తారకములను మనస్సుతోకలిపి అభ్యాసముచేయవలెను. మనస్సుతోచేరిన అంతర దృష్టి తారకప్రకాశముగానుండును. భ్రూమధ్యలోనున్న రంధ్రములో తేజస్సు పుట్టుచున్నది; దీనిని పూర్వతారక మనెదరు. ఉత్తర తారకమే అమనస్కము. తాలుమూలముయొక్క పైభాగములో మహాజ్యోతికలదు. ఆ జ్యోతి దర్శనము వలన అణిమాది సిద్ధులు సంప్రాప్తమగును. శాంభవీముద్రను, బాహ్యమునందును, అంతరమందును, లక్ష్యమును గ్రహించి సాధనచేయవలెను; ఇది నిశ్చలదృష్టితో సిద్ధించును. ఇయ్యది సమస్తయోగశాస్త్ర రహస్యమైన మహావిద్య. ఈ విద్య సిద్ధించినచో సంసారము నివృత్తియగును. దీనిని ఆరాధించినచో మోక్షము సంప్రాప్తమగును. అంతర్లక్ష్యము జలజ్యోతి స్వరూపముగానున్నది. ఈ జలజ్యోతిని మహర్షులు యోగములో తెలిసికొనిరి. ఈ జ్యోతిని బాహ్యేంద్రియములచేతను, అంతరింద్రియములచేతను తెలిసికొనుటకు వీలుకాదు.

మం.శ్లో. సహస్రారే జలజ్యోతి రన్తర్లక్ష్యమ్, బుద్ధిగుహాయాం సర్వాఙ్గసున్దరం పురుషరూప మన్తర్ల క్ష్యమిత్యపరే, శీర్షాఽన్తత మణ్డలమధ్యగం పఞ్చవక్త్ర ముమాసహాయం నీలకణ్ఠం ప్రశాన్త మన్తర్లక్ష్య మితి కేచిత్, అంగుష్ఠమాత్రః పురుషోఽన్తర్లక్ష్య మిత్యేకే, (దర్శనేన జీవన్ముక్త దశాయాం స్వయమన్తర్లక్ష్యో భూతా పరమమిత్యపరే), ఉక్తవికల్పం సర్వ మాత్మైవ, తల్లక్ష్యం శుద్ధాత్మదృష్ట్యా వా యః పశ్యతి స ఏవ బ్రహ్మనిష్ఠోభవతి, జీవః పఞ్చవింశకః స్వకల్పితచతుర్వింశతి తత్త్వం పరిత్యజ్య షడ్వింశః పరమాత్మాఽహ మితి నిశ్చయాజ్జీవన్ముక్తో భవతి, ఏవమన్తర్లక్ష్యదర్శనేన జీవన్ముక్తిదశాయాం స్వయమన్తర్లక్ష్యో భూత్వా పరమాఽకాశాఽఖణ్డమణ్డలో భవతి [4]

తా:. సహస్రారకమలములో జలజ్యోతి అంతర్లక్ష్యముగానున్నది. బుద్ధిగుహలో సర్వాంగసుందరమైన పురుష (శ్రీమన్నారాయణ) స్వరూపము అంతర్లక్ష్యమని కొందరు చెప్పుచున్నారు. శిరస్సులో బ్రహ్మరంధ్రమునందు పంచవక్త్రుడును, ప్రశాంతుడునగు శివుడే అంతర్లక్ష్యమని మఱికొందరు తెలిపిరి. ఈ వికల్పములన్నియు పరమాత్మయే యని తెలియవలెను. ఆ యంతర్లక్ష్యమును పరిశుద్ధాత్మ దృష్టితో నెవడు చూచుచున్నాడో ఆతడే బ్రహ్మజ్ఞానియగు చున్నాడు 25 తత్త్వములతోనున్న జీవుడు తాను కల్పించుకున్న 24 తత్త్వములను విడిచిపెట్టి, తనకంటె అధికముగా 26వ తత్త్వముగానున్న పరమాత్మయే తానను నిశ్చయముతో జీవన్ముక్తుడగుచున్నాడు. ఈ రీతిగా అంతర్లక్ష్య దర్శనము వలన ప్రాప్తించిన జీవన్ముక్తిదశయే పరమాకాశమైన అఖండమండలమగుచున్నది.

## ద్వితీయం బ్రాహ్మణమ్

మం.శ్లో॥ అథహ యాజ్ఞవల్క్య ఆదిత్యమణ్డలపురుషం పప్రచ్ఛ భగవన్నన్తర్లక్ష్యాదికం బహుధోక్తమ్, మయా తన్న జ్ఞాతమ్, తద్ బ్రూహి మహ్యమ్, త దుహో వాచ, పఞ్చ మహాభూతకారణం తటిత్కూటాఽభం తద్వచ్చతుఃపీఠమ్, తన్మధ్యే తత్త్వప్రకాశో భవతి॰ సోఽతిగూఢ అవ్యక్తశ్చ, తద్జ్ఞానప్లవాధిరూఢేన జ్ఞేయమ్, తద్బాహ్యాభ్యన్తర్లక్ష్యమ్, తన్మధ్యే జగల్లీనమ్, తన్నాద బిన్దు కలాతీత మఖణ్డమణ్డలమ్, తత్ సగుణనిర్గుణ స్వరూపమ్, తద్వేత్తా విముక్తః ఆదావగ్ని మండలమ్, తదుపరి సూర్యమణ్డలమ్, తన్మధ్యే సుధా చన్ద్ర మణ్డలమ్, తన్మధ్యే అఖణ్డబ్రహ్మతేజోమణ్డలమ్, తద్విద్యుల్లేఖావచ్ఛుక్లభాస్వరమ్, తదేవ శామ్భవీ లక్షణమ్, తద్దర్శనే తిస్రో దృష్టయః, అమా ప్రతిప్రత్పూర్ణిమాచేతి, నిమీలితదర్శన మమాదృష్టిః, అర్ధోన్మీలితం ప్రతిపత్, సర్వోన్మీలనం పూర్ణిమా భవతి, తాసు పూర్ణిమాభ్యాసః కర్తవ్యః, తల్లక్ష్యం నాసాగ్రమ్॰ తదా తాలుమూలే గాఢతమో దృశ్యతే, తదభ్యాసా దఖణ్డమణ్డలాకార జ్యోతిః దృశ్యతే తదేవ సచ్చిదానన్దం బ్రహ్మభవతి, ఏవం సహజానన్దే యదా మనో లీయతే తదా శామ్భవీ భవతి, తామేవ ఖేచరీమాహుః, తదభ్యాసాన్మనః స్థైర్యమ్, తతో వాయుస్థైర్యమ్, తచ్చిహ్నాని, ఆదౌ తారకవద్దృశ్యతే, తతో వజ్రదర్పణమ్, తతః పరిపూర్ణచంద్ర మణ్డలమ్, తతో నవరత్న ప్రభామణ్డలమ్, తతో మధ్యాఽహ్నార్క మణ్డలమ్, తతో వహ్ని శిఖామణ్డలమ్, క్రమాద్దృశ్యతే [1]

తా:- యాజ్ఞవల్క్యమహర్షి ఆదిత్యమండలపురుషుని (శ్రీమన్నారాయణుని) ఆశ్రయించి యిట్లు ప్రార్థించెను. "ఓ భగవంతా! అంతర్లక్ష్యాదులను అనేక రీతులుగా చెప్పుచున్నారు. ఆయాత్మ స్థానము నాకు సరిగా బోధపడలేదు దయతో సంతృప్తిగా బోధించుము." అంతర్లక్ష్యమును ఈ రీతిగా చెప్పుచున్నాడు; పంచమహాభూతకారణము త్రికూటస్థలమని చెప్పబడుచున్నది. అదే రీతిగా చతుష్పీఠమునని తెలియవలెను. దాని మధ్యభాగములో తత్త్వ ప్రకాశమున్నది· అయ్యది అత్యంత రహస్యమును అవ్యక్తమునునయియున్నది. దానిని జ్ఞాననౌకనధిష్ఠించిన సద్గురువులవలన తెలిసికొనవలెను. అదియే బాహ్యాంతరలక్షణము. దీని మధ్య భాగములో సమస్త జగత్తును లీనమైయున్నది. ఇయ్యదియే నాదబిందుకళాతీతమైన అఖండమండలాకారము. ఇయ్యదియే సగుణ నిర్గుణ స్వరూపము. ఈ తత్త్వరహస్యమును తెలిసికొనిన యోగి జీవన్ముక్తుడగుచున్నాడు. ఆదిలో అగ్నిమండలము (బింబము). దానికి పైద (మధ్య) సూర్యమండలము. దాని మధ్యలో సుధాచంద్రమండలము. దానినడుమ అంకురరూపములో అఖండ బ్రహ్మతేజోమండలము. ఇయ్యది విద్యుత్ కాంతివలె తెల్లని ప్రకాశముతోనుండును. అదియే శాంభవీముద్రా లక్షణము. ఆ ప్రకాశము నీవారశూకమువంటిది. దాని శిఖయందు పరమాత్మ ప్రకాశించుచున్నది. ఆ పరమాత్మను బ్రహ్మ విష్ణు శివాది నామములతో ఆయా యుపాసకులు ధ్యానించుచున్నారు. అదియే అక్షరము, పరమస్వరాట్టు అయియున్నది. శాంభవీముద్రయే వేదబ్రహ్మము ఈ ముద్రను అభ్యసించుటవలన మనోధైర్యము, వాయుస్థైర్యము కలుగును. (మనస్సు, వాయువు చలనముగానున్నప్పుడు జ్యోతి దర్శనముకాదు.) దానియొక్క చిహ్నములు :- ఆదిలో తారకము నక్షత్రమువలెను, పిమ్మట వజ్రదర్పణమువలెను, ఆ పిమ్మట పరిపూర్ణ చంద్రమండలమువలెను, ఆ పిమ్మట నవరత్న ప్రకాశమువలెను, ఆ పిమ్మట మధ్యాహ్న సూర్యునివలెను. ఆ పిమ్మట అగ్నిశిఖలవలెను క్రమముగా కనిపించును. (ఇంకను బహువిధములైన చిహ్నములు కనిపించును. ఇవి అంతర్లక్ష్య చిహ్నములు.)

మం.శ్లో॥ తదా పశ్చిమాభిముఖ ప్రకాశః, స్ఫటిక ధూమ్ర బిన్దు నాద కలా నక్షత్ర ఖద్యోత దీప నేత్ర సువర్ణ నవరత్నాది ప్రభా దృశ్యన్తే, తదేవ ప్రణవస్వరూపమ్, ప్రాణాఽపానయోరైక్యం కృత్వా ధృతకుమ్భకో నాసాఽగ్రదర్శన దృఢభావనయా ద్వికరాఽఙ్గులీభిష్షణ్ముఖీకరణేన ప్రణవధ్వనిం నిశమ్య మనస్తత్ర లీనం భవతి, తస్య న కర్మలేపః, రవేరుదయాస్తమయయోః కిం కర్మకర్తవ్యమ్, ఏవం విపశ్చిదాదిత్యస్యోదయాఽస్తమయాభావాత్సర్వకర్మాఽభావః, శబ్దకాల లయేన దివారాత్ర్యతీతో భూత్వా సర్వపరిపూర్ణ జ్ఞానేనోన్మన్యవస్థావశేన, బ్రహ్మైక్యం భవతి, ఉన్మన్యా అమనస్కం భవతి, తస్య నిశ్చిన్తతా ధ్యానమ్, సర్వకర్మనిరాకరణమావాహనమ్, నిశ్చయజ్ఞానమాసనమ్, ఉన్మనీభావః పాద్యమ్, సదాఽమనస్కమర్ఘ్యమ్, సదాదీప్తి రాచమనం, అపారామృతవృత్తిః స్నానమ్, సర్వాఽత్మభావనా గన్ధః, దృక్స్వరూపాఽవస్థాన మక్షతాః, చిదాప్తిః పుష్పమ్, చిదగ్ని

స్వరూపం ధూపః, చిదాదిత్యస్వరూపం దీపః, పరిపూర్ణచన్ద్రామృతస్యైకీకరణం నైవేద్యమ్, నిశ్చలత్వం ప్రదక్షిణమ్, సోఽహంభావో నమస్కారః, మౌనం స్తుతిః, సర్వ సన్తోషో విసర్జన మితి య ఏవం వేద [2]

తా:- అప్పుడు పశ్చిమముఖ ప్రకాశముగలదు. స్ఫటికసమాన శ్వేతకాంతియు; బిందునాద కళానక్షత్రములతో సమానమగు కాంతియు; విద్యుత్తు, దీపము, బంగారము, రత్నములు వీటితో సమానమగు కాంతియు కనిపించును. ఇయ్యదియే ప్రణవస్వరూపము. ప్రాణాపాన వాయువులను ఐక్యముచేసి, కుంభక ప్రాణాయామమును చేసిన యోగికి, నాసాగ్రదర్శన దృఢభావన వలన, షణ్ముఖీ ముద్రనభ్యసించుటవలనను, ప్రణవనాదమును నిరోధించుటవలనను మనస్సు లక్ష్యస్థానమునందు లీనమగుచున్నది. కుంభకాభ్యాసము సలిపిన యోగికి కర్మములేదు. సూర్యోదయాస్తమయ పర్యంతము కర్మలు జరుగుచుండును. ఈరీతిగా తెలిసికొనిన చిదాదిత్యునకు ఉదయాస్తమయములు లేనందువలన, ఏ కర్మ (బంధము) మునులేదు. శబ్దకాల లయమువలన రాత్రింబగళ్ళను అతిక్రమించి సర్వపరిపూర్ణ జ్ఞానోన్మన్యవస్థావశము వలన బ్రహ్మైక్యము కలుగుచున్నది. ఆ (జీవ) బ్రహ్మైక్యముయొక్క నిశ్చింతయే ధ్యానము; సర్వకర్మ త్యాగమే ఆవాహనము; నిశ్చయజ్ఞానమే ఆసనము; ఉన్మనీభావమే పాద్యము; నిరంతర అమనస్కమే అర్ఘ్యము; సర్వదా ప్రకాశమే ఆచమనము; అపారామృత వృత్తియే స్నానము; సర్వాత్మ భావనమే గంధము; దృష్టియొక్క స్వరూపస్థితియే అక్షతలు; చిత్ ప్రాప్తియే పుష్పము: చిదగ్ని స్వరూపమే ధూపము; చిదాత్మస్వరూపమే దీపము; పరిపూర్ణ చంద్రామృతము యొక్క యేకీకరణమే నైవేద్యము; నిశ్చలత్వమే ప్రదక్షిణము; సోఽహం భావనమే నమస్కారము; మౌనమే సంస్తుతి; సర్వతోముఖ సంతోషమే విసర్జనము, ఇట్లు వేదవాక్యము.

మం.శ్లో॥ ఏవం త్రిపుట్యాం నిరస్తాయాం నిస్తరఙ్గసముద్రవన్నివాతస్థితదీపవ దచలసమ్పూర్ణ భావాఽభావ విహీన కైవల్యజ్యోతి ర్భవతి, జాగ్రన్నిద్రాన్తపరిజ్ఞానేన బ్రహ్మవిద్భవతి సుషుప్తి సమాధ్యో ర్మనోలయా విశేషేఽపి మహదస్త్యుభయో ర్భేదః తమసి లీనత్వాన్ముక్తి హేతుత్వాఽభావాచ్చ, సమాధౌ మృదిత తమో వికారస్య తదాకారాకారితాఽఖణ్డాఽకార వృత్త్యాఽత్మక సాక్షిచైతన్యే ప్రపఞ్చలయ స్సమ్పద్యతే ప్రపంచస్య మనః కల్పితత్వాత్, తతో భేదాఽభావాత్, కదాచి ద్బహిర్గతేఽపి మిథ్యాత్వభావాత్, సకృద్విభాత సదాఽనన్దాఽనుభవైకగోచరో బ్రహ్మవిత్తదేవ భవతి, యస్య సఙ్కల్పనాశః స్యాత్తస్య ముక్తిః కరే స్థితా, తస్మా ద్భావాఽభావౌ పరిత్యజ్య పరమాత్మ ధ్యానేన ముక్తో భవతి, పునఃపునస్స ర్వావస్థాసు జ్ఞానజ్ఞేయౌ ధ్యానధ్యేయౌ లక్ష్యాలక్ష్యే దృశ్యాఽదృశ్యే చోహాపోహాది పరిత్యజ్య జీవన్ముక్తోభవేత్, య ఏవంవేద [3]

తా :- ఈ రీతిగా త్రిపుటి విరస్తమగు ప్రదేశములో, తరంగరహిత సముద్రమువలెను, గాలిలేనిచోట వెలుగు దీపమువలెను, నిశ్చల సంపూర్ణ భావాభావరహిత కైవల్యజ్యోతి యేర్పడుచున్నది. జాగ్రదవస్థ నిద్రావస్థ-పీవి అంతమును తెలిసికొనుటవలన బ్రహ్మవేత్తయగుచున్నాడు. సుషుప్తియందును, సమాధియందును, మనోలయము సంతృప్తిగా లేకపోయినను ఆ రెండింటికి అధికభేదములు కలదు. తమస్సులో లీనమైనందువలన మోక్షమునకు యోగ్యత లేదు. సమాధిలో వశించియున్న తమోవికారమునకు, దానియొక్క రూపముచేత ఆకారియైన అఖండాకార వృత్తిరూప సాక్షిచైతన్యమునందు సమస్తజగత్తు లయమగుచున్నది. ఈ జగత్తు మనస్సుతో కల్పింపబడియున్నందువలన దానిచేత భేదములేదు ఒక్కొక్కప్పుడు మనస్సు బాహ్యములో ప్రవర్తించినను, మిథ్యాభావము పూర్తిగానున్నందువలన భేదబుద్ధి కలుగదు. అప్పుడప్పుడు ప్రకాశింపబడిన సచ్చిదానందానుభవమును గోచరింపజేయు బ్రహ్మజ్ఞాని తదాకారమగుచున్నాడు (ముక్తుడగుచున్నాడు). ఎవ్వరికి సంకల్పము నశించుచున్నదో, వారికి మోక్షము హస్తగతమైయున్నది. అందువలన భావాభావములను విసర్జించి పరమాత్మధ్యానమువలన జీవన్ముక్తుడగుచున్నాడు. మరల మరల సర్వావస్థలయందును జ్ఞాన జ్ఞేయములను, ధ్యానధ్యేయములను, లక్ష్యాలక్ష్యములను, దృశ్యాదృశ్యములను, ఊహాఽపోహాదులను వదలిపెట్టి జీవన్ముక్తుడగుచున్నాడు; అని యీ విధముగా తెలియవలెను.

మం.శ్లో॥ పంచావస్థాః జాగ్రత్స్వప్న సుషుప్తి తురీయ తురీయాతీతాః, జాగ్రతి ప్రవృత్తో జీవః ప్రవృత్తి మార్గాసక్తః, పాపఫల నరకాదిమాంస్తు, శుభకర్మఫల స్వర్గఫల మస్త్వితి కాంక్షతే, స ఏవ స్వీకృతవైరాగ్యా త్కర్మఫలజన్మాలం సంసారబన్ధన మలమితి విముక్త్యభి ముఖ నివృత్తి మార్గప్రవృత్తో భవతి, స ఏవ సంసారతారణాయ గురు మాశ్రిత్య కామాది త్యక్త్వా విహిత కర్మాఽచరన్ సాధనచతుష్టయసమ్పన్నో హృదయకమలమధ్యే భగవత్సత్తా మాత్రాఽన్తర్లక్ష్యరూప మాసాద్య సుషుప్త్యవస్థాయాం ముక్త బ్రహ్మాఽనన్దస్మృతిం లబ్ధ్వా ఏక ఏవాఽహ మద్వితీయః కంచిత్కాల మజ్ఞానవృత్త్యా విస్మృతజాగ్రద్వాసనాఽనుఫలేన తైజసోఽస్మీతి తదుభయనివృత్త్యా ప్రాజ్ఞ ఇదానీ మస్మీ త్యహ మేక ఏవ స్థానభేదా దవస్థా భేదస్య పరంతు, నహి మదన్యదితి జాతవివేకః, శుద్ధాద్వైత బ్రహ్మాఽహమితి భిదా గన్ధం నిరస్య స్వాన్తర్విజృమ్భిత భానుమణ్డలధ్యానతదాఽకారాకారిత పరంబ్రహ్మాఽకార ముక్తిమార్గ మారూఢః పరిపక్వో భవతి, సఙ్కల్పాఽదికం మనోబన్ధ హేతుః, తద్విముక్తం మనో మోక్షాయ భవతి, తద్వాంశ్చక్షురాది బాహ్యప్రపంచోపరతః విగత ప్రపఞ్చగన్ధ స్సర్వం జగదాత్మత్వేన పశ్యన్ త్యక్తాఽహంకారో బ్రహ్మాఽహ మస్మీతి చిన్తయ న్నిదం సర్వం యదయమాత్మేతి భావయన్ కృతకృత్యో భవతి [4]

తా :- అవస్థలు 5 కలవు. 1 జాగ్రత్తు. 2 స్వప్నము. 3 సుషుప్తి. 4 తురీయము. 5. తురీయాతీతము. జాగ్రదవస్థలో ప్రవర్తించిన జీవుడు ప్రవృత్తిమార్గాసక్తుడనంబడును. ఇట్టి జీవుడు పాపఫలమైన నరకాద్యనుభవము రాకూడదనియు, పుణ్యకర్మఫలమైన స్వర్గలోకసౌఖ్యములు రావలెననియు కోరుచుండును. జాగ్రదవస్థలో ప్రవర్తించినవాడుమాత్రమే స్వీకరించిన వైరాగ్యమువలన కర్మము వ్యర్థమనియు, తత్ఫలము వ్యర్థమనియు జన్మము వ్యర్థమనియు, సంసారసంబంధము వ్యర్థమనియు చింతనచేయును. మోక్షాపేక్షతో నివృత్తిమార్గ ప్రవృత్తికలవాడగుచున్నాడు. జాగ్రదవస్థలో మాత్రమే సంసార రాహిత్యము నిమిత్తమై సద్గురువు నాశ్రయించి, సత్కర్మలననుష్ఠించి, సాధనచతుష్టయసంపన్నుడై, హృదయపద్మ మధ్యభాగములో, భగవంతునియొక్క సత్తామాత్రమైన అంతర్లక్ష్య రూపమును ధరించి, సుషుప్త్యవస్థలో చెప్పబడిన బ్రహ్మానందానుభవమును పొందుచున్నాడు. నేను ఒక్కడనే అద్వితీయుడను, నేను కొంతకాలము అజ్ఞాన ప్రవృత్తిచేత, స్మరణములేని జాగ్రద్వాసనల ఫలముచేత తైజసుడనయియున్నాడననియు, వాని నివృత్తివలన ఇప్పుడు ప్రాజ్ఞుడనై యున్నాడననియు నేనొక్కడనే స్థానభేదమువలన అవస్థాభేదములను పొందియున్నాడననియును చింతించవలెను. మరియు జాగ్రదవస్థలో వర్తించు యోగి నాకంటె నితరమైన దేడియు లేదనెడి వివేకభావముకలవాడై, పరిశుద్ధాద్వైత పరబ్రహ్మమే నేనని భావించి, భేదవాసనలను పరిత్యజించి, తనలో నుద్భవించియున్న సూక్ష్మమండల ధ్యానముచే, తదాకారమైన పరబ్రహ్మాకార మోక్షమార్గము నధిరోహించిన యోగి పరిపక్వసిద్ధిని పొందినవాడగుచున్నాడు. సంకల్పాదులు మనో బంధమునకు కారణములై యున్నవి. నిస్సంకల్ప మనస్సు మోక్షమునకు యోగ్యమైయున్నవి. సర్వసంకల్ప రహితుడు చక్షురాదిబాహ్య ప్రపంచములేనివాడై, సర్వలోక వాసనలను పరిత్యజించి, ప్రపంచమును పరమాత్మరూపముగా దర్శించువాడై, అహంకారమును విడిచి, నేనే పరబ్రహ్మనని భావించి, సర్వము ఆ పరమాత్మయేయని నిర్ణయించి కృతకృత్యుడగుచున్నాడు.

మం.శ్లో॥ సర్వపరిపూర్ణతురీయాఽతీత బ్రహ్మభూతో యోగీ భవతి, తం బ్రహ్మేతి స్తువన్తి సర్వలోక స్తుతిపాత్ర స్సర్వదేశ సంచారశీలః, పరమాఽత్మగగనే బిన్దుం నిక్షిప్య శుద్ధాఽద్వైతాఽజాడ్యసహజామనస్క యోగనిద్రాఽఖణ్డాఽనన్దపదాఽనువృత్త్యా జీవన్ముక్తో భవతి' తచ్చాఽనన్ద సముద్రమగ్నా యోగినో భవన్తి, తద పేక్షయా ఇన్ద్రాదయః స్వల్పాఽనన్దాః, ఏవం ప్రాప్తానన్దః పరమయోగీ భవతీత్యుపనిషత్ [5]

తా :- సర్వపరిపూర్ణ తురీయాతీత పరబ్రహ్మముగా యోగి అగుచున్నాడు. ఆ యోగి సమస్తజనులచే సంస్తుతింపబడుచున్నాడు. సకలదేశములను సంచరించగలుగుచున్నాడు. పరబ్రహ్మరూపాకాశములో బిందువును నిక్షేపించి, పరిశుద్ధాద్వైతాజాడ్య సహజామనస్క యోగనిద్రయైన అఖండానందపదముయొక్క అనువృత్తివలన జీవన్ముక్తుడగుచున్నాడు. ఇట్టి ఉత్తమపరిస్థితి బ్రహ్మానందసాగరమునందు మునిగియుండు యోగులకు సంభవించుచున్నది. ఈ పరమానందముయొక్క సాపేక్షతో దేవేంద్రాదులు అతి స్వల్పమైన ఆనందమును అనుభవించుచున్నారు. ఈ రీతిగా బ్రహ్మానందమును అనుభవించి, పరమయోగియగుచున్నాడు. ఇదియే యీ ఉపనిషత్తు.

# తృతీయం బ్రాహ్మణమ్

మం.శ్లో॥ యాజ్ఞవల్క్యో మహాముని ర్మణ్డలపురుషం పప్రచ్ఛ స్వామిన్ అమనస్కలక్షణ ముక్తమపి విస్మృతం పున స్తల్లక్షణం బ్రూహీతి, తథేతి మండలపురుషోఽబ్రవీత్, ఇద మమనస్క మతిరహస్యమ్, యద్ జ్ఞానేన కృతాఽర్థో భవతి, తన్నిత్యం శాంభవీముద్రాన్వితం పరమాత్మదృష్ట్యా తత్ ప్రత్యయలక్ష్యాణి దృష్ట్వా తదను సర్వేశ మప్రమేయ మజం శివం పరాఽకాశం నిరాలమ్బ మద్వయం బ్రహ్మవిష్ణురుద్రాదీనా మేకలక్ష్యం సర్వకారణం పరం బ్రహ్మాఽత్మన్యేవ పశ్యమానో గుహావిహరణ మేవం నిశ్చయేన జ్ఞాత్వా భావాఽభావాది ద్వన్ద్వాఽతీత స్సంవిదిత మనోన్మన్యనుభవ స్తదన న్తర మఖిలేన్ద్రియ క్షయవశా దమనస్క సుఖం బ్రహ్మానన్ద సముద్రే మనఃప్రవాహ యోగరూప నివాతస్థిత దీపవదచలం పరం బ్రహ్మ ప్రాప్నోతి, తత శ్శుష్కవృక్షవత్, మూర్ఛా నిద్రామయ నిశ్వాసోచ్ఛ్వాసాఽభావాన్నష్ట ద్వంద్వస్సదా చఞ్చలగాత్రః పరమశాన్తిం స్వీకృత్య మనః ప్రచారశూన్యం పరమాఽత్మని లీనం భవతి, పయఃస్రావాఽనన్తరం ధేను స్తనక్షీరమివ సర్వేన్ద్రియవర్గే పరినష్టే మనోనాశం భవతి, తదేవాఽమనస్కమ్, తదను నిత్యశుద్ధః పరమాత్మాఽహ మేవేతి తత్త్వ మసీత్యుపదేశేన త్వమేవాఽహ మహమేవ త్వమితి తారకయోగమార్గేణాఽఖణ్డానన్ద పూర్ణః కృతాఽర్థో భవతి [1]

తా :- యాజ్ఞవల్క్యమహాముని మండలపురుషుడగు సూర్యభగవానునితో నిట్లుచెప్పెను. స్వామీ! అమనస్కలక్షణమును సంపూర్తిగా నాకు ఉపదేశించివారు. దానిని నేను విస్మరించితిని. దయతో మరల నాకు దానిని బోధించవలెను. అనగా సూర్యభగవానుడు అట్లేనని మరల చెప్పుచున్నాడు. ఈ అమనస్కయోగము అతిరహస్యమైనది. ఏ జ్ఞానముతో కృతార్థుడవగుచున్నావో, ఆ జ్ఞానము నిత్యమును శాంభవీముద్రతో కూడియున్నది. పరబ్రహ్మ దృష్టితో దానియొక్క ప్రత్యయదృష్టిని తెలిసికొని, ఆపిమ్మట సర్వేశ్వరుడును, అప్రమేయుడును, అజుడును, శివుడును, ప్రకాశ స్వరూపుడును, నిరాలంబుడును, అద్వయుడును, బ్రహ్మ విష్ణు రుద్రాదులకు ఏకలక్ష్యమైనవాడును, సర్వకారణమునగు పరమాత్మను ఆత్మయందే దర్శించువాడు, గుహలేనిదానిని తెలిసికొని, భావాభావాది ద్వంద్వముల నతిక్రమించి, గ్రహించియున్న మనోన్మనియొక్క అనుభవముగలవాడై ఆనందించును. ఆ పిమ్మట సర్వేంద్రియ రహితుడగుటవలన, అమనస్కసుఖ బ్రహ్మానంద సముద్రమునందు మనఃప్రవాహయోగరూపమైన, నివాతప్రదేశదీపము

వలె, అచల పరబ్రహ్మమును పొందుచున్నాడు. ఆ పిమ్మట ఎండిన వృక్షమువలె-మూర్ఛ, నిద్ర, రూపము, ఉచ్ఛ్వాస నిశ్వాసములు, ఇవన్నియు లేనందువలన ద్వంద్వము నష్టమైనందున నిరంతరము నిశ్చేష్టితుడై పరమశాంతినిపొంది నిశ్చల మనస్కుడై పరబ్రహ్మమునందైక్యమును జెందుచున్నాడు. పాలుపిండిన పిమ్మట పశుస్తనమందు ఎట్లు పాలు రావో, ఆ రీతిగా సర్వేంద్రియ సమూహము నశించిన పిమ్మట మనస్సుగూడ నశించుచున్నది. ఇదియే అమనస్క యోగము. ఆ నిత్య శుద్ధ పరమాత్మ స్వరూపుడను నేనేయని తత్త్వమసి యున్నగు మహావాక్యోపదేశముచేత "నీవే నేను; నేనే నీవు" అను తారకయోగమార్గము వలన అఖండానంద పరిపూర్ణుడై కృతార్థుడగుచున్నాడు.

మం.శ్లో॥ పరిపూర్ణ పరమాకాశ మగ్నమానః ప్రాప్తోన్మన్యవస్థ స్సన్న్యస్త సర్వేన్ద్రియవర్గ
అనేక జన్మాఽర్జిత పుణ్యపుఞ్జపక్వ కైవల్యఫలోఽఖణ్డాఽనన్ద నిరస్త సర్వక్లేశకశ్మలో
బ్రహ్మాఽహ మస్మీతి కృతకృత్యోభవతి, త్వమే వాఽహం నభేదోఽస్తి పూర్ణత్వా త్పర
మాత్మనః, ఇత్యుచ్చరన్ సమాలిఙ్గ్య శిష్యం జ్ఞప్తిమనీనయత్ [2]

తా:- పరిపూర్ణ పరమాకాశమునందు మునిగియుండువారు ఉన్మనీ అవస్థను అనుభవించి, సర్వేంద్రియ వర్గమును విడిచిపెట్టి, అనేక జన్మలలో సంపాదించిన అనంతపుణ్య పరిపక్వఫలమగు అఖండానందమును అనుభవించి, సర్వక్లేశకల్మషరహితమగు పరబ్రహ్మమును నేనే అని భావించి, కృతకృత్యులగుచున్నారు. "నీవే నేను, భేదములేదు, పరబ్రహ్మము పరిపూర్ణము" అని వచించి, శిష్యుని చక్కగా ఆలింగనము చేసికొని, శిష్యునికి స్మృతిజ్ఞానమును ప్రసాదించవలెను.

## చతుర్థం బ్రాహ్మణమ్

మం.శ్లో॥ అథహ యాజ్ఞవల్క్య మణ్డలపురుషం పప్రచ్ఛ వ్యోమపఞ్చక లక్షణమ్, విస్తరేణాఽను
బ్రూహీతి, సహోవాచాఽఽకాశం పరాకాశం మహాఽఽకాశం సూర్యాఽఽకాశం పరమాకాశ
మితి పఞ్చభవన్తి, బాహ్యాఽభ్యన్తర మన్ధకార మయ మాకాశమ్, బాహ్యాభ్యన్తరే కాలానల
సదృశం పరాకాశమ్, స బాహ్యాభ్యన్తరేఽపరిమితద్యుతినిభం తత్త్వమహాకాశమ్, స బా
హ్యాఽభ్యన్తరే సూర్యనిభం సూర్యాకాశమ్, అనిర్వచనీయజ్యోతి స్సర్వవ్యాపకమ్, నిరతి
శయాఽనన్ద లక్షణమ్ పరమాకాశమ్, ఏవం తత్తల్లక్ష్యదర్శనా త్తత్ద్రూపో భవతి,
నవచక్రం షడాధారమ్, త్రిలక్ష్యం వ్యోమపఞ్చకమ్, సమ్యగేత న్నజానాతి సయోగీ
నామతో భవేత్.

తా:- బాహ్యాంతర అంధకారమయము ఆకాశము. బాహ్యాంతరములయందును కాలాగ్ని సదృశమైనది పరాకాశము, బాహ్యాంతరములయందు అపరిమిత ప్రకాశమైన తత్త్వము మహాకాశము. బాహ్యాభ్యంతరములయందు సూర్య సదృశము సూర్యాకాశము అనిర్వచనీయ జ్యోతితో సర్వవ్యాపక నిరతిశయానంద లక్షణముగానున్నది పరమాకాశము. ఈ రీతిగా ఆయా లక్ష్యములను దర్శించినయెడల, ఆయా స్వరూపమగుచున్నాడు. నవచక్రము, షడాధారము, లక్ష్యత్రయము, ఆకాశపంచకము. వీనిని తెలియనివాడు నామమాత్రముగా యోగియగుచున్నాడు.

# పంచమం బ్రాహ్మణమ్

మం.శ్లో॥ స విషయం మనోబన్ధాయ, నిర్విషయం ముక్తయే భవతి, అతస్సర్వం జగచ్చిత్త గోచరమ్, తదేవ చిత్తం నిరాఽశ్రయం మనోన్మన్యవస్థా పరిపక్వం లయయోగ్యం భవతి. తల్లయం పరిపూర్ణే మయి సమభ్యసేత్, మనోలయకారణ మహమేవ, అనాహతస్య శబ్దస్య తస్య శబ్దస్య యోధ్వనిః, ధ్వనే రన్తర్గతం జ్యోతిః జ్యోతిరన్తర్గతం మనః, యన్మనస్త్రి జగత్ సృష్టి స్థితివ్యసన కర్మకృత్, తన్మనో విలయం యాతి తద్విష్ణోః పరమం పదం, తల్లయాచ్ఛుద్ధాఽద్వైతసిద్ధిః, భేదాఽభావాత్, ఏతదేవ పరమతత్వమ్. స తజ్జ్ఞో బాలోన్మత్త పిశాచవ జ్జడవృత్త్యా లోకమాచరేత్ ఏవమమనస్కాఽభ్యాసేనైవ నిత్యతృప్తి రల్పమూత్ర పురీష మితభోజన దృఢాంగాజాడ్య నిద్రా దృగ్వాయుచలనాఽభావబ్రహ్మ దర్శనాజ్ఞాత సుఖస్వరూప సిద్ధిర్భవతి, ఏవం చిరసమాధిజనిత బ్రహ్మాఽమృతపాన పరాయణోఽసౌ సన్యాసీ పరమహంసావధూతో భవతి, తద్దర్శనేన సకలం జగత్పవిత్రం భవతి, తత్సేవా పరోఽజ్ఞోఽపి ముక్తో భవతి, తత్కుల మేకోత్తరశతం తారయతి, తన్మాతృ పితృ జాయాఽపత్యవర్గం చ ముక్తం భవతీత్యుపనిషత్ (మండల బ్రాహ్మణోపనిషత్సమాప్తా)

తా:- విషయములతో నిండిన మనస్సు బంధముకొరకగుచున్నది. విషయరహితమగు మనస్సు మోక్షము కొరకగుచున్నది. దీనివలన సకల జగత్తును చిత్తమునకు గోచరించుచున్నది. ఆ చిత్తమునకు ఆశ్రయములేనిపక్షములో మనోన్మన్యవస్థా పరిపక్వలయ యోగ్యమగుచున్నది. ఆ లయమును పరిపూర్ణుడనగు నాయందు చక్కగా అభ్యసించవలెను. మనోలయకారణమును నేనే. అనాహత శబ్దమధ్యభాగములో ధ్వనియున్నది. ఆ ధ్వని మధ్యభాగములో జ్యోతి కలదు. ఆ జ్యోతి మధ్య భాగములో మనస్సున్నది. ఏ మనస్సు మూడుజగముల యొక్క సృష్టిస్థితి సంహారములను చేయుచున్నదో, ఆ మనస్సుయొక్క లయమే విష్ణువుయొక్క పరమపదమును చేర్చుచున్నది. మనోలయము

వలన భేదభావన రహితమై అద్వైతసిద్ధి సిద్ధించుచున్నది. అదియే పరమతత్త్వము. దీనిని తెలిసికొనిన యోగి బాలునివలెను, పిచ్చివానివలెను, పిశాచమువలెను జడవృత్తితో లోకములో సంచరించుచుండును. ఈ రీతిగా అమనస్క-యోగాభ్యాసముచేతనే, నిత్యతృప్తియు, అల్పమూత్ర పురీషములును, మితాహారమును, దృఢ శరీరమును, ఆరోగ్యమును, వాయునిరోధమును కలుగుచున్నవి. ఇందువలన బ్రహ్మదర్శనమగుచున్నది. బ్రహ్మదర్శనము వలన సుఖస్వరూప సిద్ధికలుగుచున్నది. ఈ రీతిగా బహుకాలము సమాధిననుభవించిన యోగి బ్రహ్మామృతపాన పరాయణుండై, సన్యాసియనియు, పరమహంస యనియు, అవధూత యనియు, ప్రసిద్ధిని బొందుచున్నాడు. ఇట్టి మహాత్ముని దర్శన భాగ్యమువలన సమస్త ప్రపంచము పావనమగుచున్నది. అట్టి వానిని సేవించునతడు మూర్ఖుడైనను ముక్తిని పొందును. ఆతడు తనయొక్క 101 వంశములను పవిత్రముచేయుచున్నాడు. సంసార సాగరము నుండి తరింపజేయుచున్నాడు. ఆతని జననీజనకులును, భార్యయు, సంతానము మున్నగువారందరును మోక్షమును పొందెదరు. ఈ రీతిగా నీ యుపనిషత్ బోధించెను. (మండల బ్రాహ్మణోపనిషత్ సమాప్తము) (శుక్లయజుర్వేద శాంతి పాఠము పేజీ 527 చూడుము.) (ప్రాచీన అర్వాచీన పండితుల యొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని—గట్టి సత్యనారాయణగుప్త)

# దక్షిణామూర్త్యుపనిషత్ - 49

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేదశాంతిపాఠము/మంత్రము పేజీ528చూడుము)

శ్లో॥ యన్మౌనవ్యాఖ్యయా మౌని పటలం క్షణమాత్రతః।
మహామౌన పదం యాతి స హి మే పరమాగతిః॥

మం.శ్లో॥ఓం బ్రహ్మావర్తే మహాభాండీరవటమూలే మహాసత్రాయ సమేతా మహర్షయ శ్శౌనకాదయ స్తేహ సమిత్పాణయ స్తత్త్వజిజ్ఞాసవో మార్కండేయం చిరంజీవిన ముపసమేత్య ప్రపచ్ఛుః [1]

తా:- ఎవరు మౌనవ్యాఖ్యతో, మునిబృందమును క్షణకాలములో మహామౌన పదమునకు తీసికొనిపోవుచున్నాడో, అట్టి దక్షిణామూర్తియే నాకు పరమగతి యగుచున్నాడు.— బ్రహ్మావర్తపుణ్యప్రదేశములో, భాండీర వట వృక్షచ్ఛాయలో, శౌనకాది మునీశ్వరులు మహాసత్రయాగమును సలుపుటకై సమిత్పాణులై వచ్చిరి. ఆ సమయములో వారందరు తత్త్వజ్ఞానమును తెలిసికొనవలెననెడి వాంఛతో, అక్కడకు విచ్చేసిన చిరంజీవి మార్కండేయమహర్షిని సమీపించి యీ రీతిగా అడిగిరి.

మం.శ్లో॥ కేన త్వం చిరంజీవసి కేన వానందమనుభవసీతి, పరమరహస్య శివతత్వజ్ఞానేనేతి స హోవాచ, కింతత్పరమరహస్య శివతత్త్వజ్ఞానం? కో దేవః? తత్ర కో జపః? కే మన్త్రాః? కాముద్రా? కా నిష్ఠా? కింతద్ జ్ఞానసాధనం? కః పరికరః? కో బలిః? కం కాలః? కింస్థానమితి? సహోవాచ, యేన దక్షిణాముఖః శ్శివో పరోక్షీకృతో భవతి, తత్పరమరహస్య శివతత్వజ్ఞానమ్, య స్సర్వోపరమే కాలే సర్వా నాత్మ న్యుపసంహృత్య స్వాత్మానందే సుఖే మోదతే ప్రకాశతే వా స దేవః, అత్రైతే మంత్ర రహస్యశ్లోకా భవంతి, మేధా దక్షిణామూర్తిమంత్రస్య బ్రహ్మ ఋషిర్గాయత్రీ ఛందో దేవతా దక్షిణాఽఽస్యో మంత్రే ణాంగన్యాసః [2]

తా:- భగవంతా! శాశ్వతమగు నీ ఆత్మస్థితి మీకు ఎట్లు కలిగినది? ఈ బ్రహ్మానందానుభవను మీకు ఏ రీతిగా ప్రాప్తించినది? ఈ స్థితి పరమరహస్య శివతత్త్వ జ్ఞానమువలన నాకు ప్రాప్తించినది, అని మార్కండేయమహర్షి చెప్పెను.— అప్పుడు శౌనకాది మునులు మార్కండేయ మహర్షినిచూచి పరమరహస్య శివతత్త్వ జ్ఞానమనగా నేట్టిది? ఆ జ్ఞానమునకు దేవత ఎవరు? జపమెయ్యది? మంత్రమెయ్యది? ముద్రయెట్టిది? నిష్ఠయెద్ది? ఆ జ్ఞానముయొక్క సాధన మేమి? సహాయపరికరమేది? బలి (అర్పణము) ఎయ్యది? కాలమెయ్యది? అని అడిగిరి. మార్కండేయమహర్షి యిట్లు చెప్పిరి. దక్షిణాభిముఖుడగు పరమశివుని ప్రత్యక్షముగా అనుభవించి గ్రహించెడి జ్ఞానమే పరమరహస్య శివతత్త్వ జ్ఞానము. ఈ పరమశివుడే ప్రళయ (సంహార) కాలమునందు సమస్తమును తనలో లీనముచేసికొని, తన స్వరూపమైన బ్రహ్మనందముచేతనే ఆనందించుచు ప్రకాశించుచుండును. ఇక్కడ శ్రీ దక్షిణామూర్తి మంత్రరహస్యము శ్లోకములలో నున్నది. శ్రీ మేధా దక్షిణామూర్తి మంత్రమునకు బ్రహ్మయే ఋషి. గాయత్రీ ఛందస్సు, శ్రీ దక్షిణామూర్తి స్వామియే దేవత. అంగన్యాసాదులు చెప్పబడుచున్నవి.

మం.శ్లో॥ ఓమాదౌ నమ ఉచ్చార్య తతో భగవతే పదమ్, దక్షిణేతి పదం పశ్చాత్ మూర్తయే పదముద్ధరేత్, అస్మచ్ఛబ్దం చతుర్థ్యంతం మేధాం ప్రజ్ఞాపదం వదేత్, సముచ్చార్య తతో వాయుబీజం ఛం చ తతః పఠేత్, వహ్నిజాయాం తత స్త్వేష చతుర్వింశాక్షరో మనుః, ధ్యానమ్: స్ఫటికరజతవర్ణం మౌక్తికీ మక్షమాలా మమృతకలశవిద్యాం జ్ఞానముద్రాం కరాగ్రే। దధత మురగ కక్షం చంద్రచూడం త్రినేత్రం విధృత వివిధభూషం దక్షిణామూర్తి మీడే. మన్త్రేణ న్యాసః, ఆదౌ వేదాదిముచ్చార్య స్వరాద్యం సవిసర్గకమ్, పంచార్ణం తత ఉద్ధృత్య అంతరం సవిసర్గకమ్, అంతే సముద్ధరేత్తారం మను రేష నవాక్షరః॥ ముద్రాం భద్రార్థధాత్రీం స పరశు హరిణం బాహుభిర్బాహు మేకం జాన్వాసక్తం దధానో భుజగ

వర సమూబద్ధకక్ష్యో వటాధః। ఆసీనశ్చంద్రఖండ ప్రతిఘటిత జటా క్షీర గౌర స్త్రినేత్రో
దద్యాదాద్యై శ్శుకాద్యై ర్మునిభి రభివృతో భావశుద్ధిం భవో నః [౩]

తా:- 'ఓ మాదౌ...నుండి...' 'చతుర్వింశాక్షరోమనుః' వరకుగల మంత్రమును గురుముఖతః చెప్పించుకొనవలెను.— ధ్యానము: స్ఫటికమువలెను, వెండివలెను తెల్లగా ప్రకాశించు దేహముకలవాడును. ముక్తాలహారమును అమృతకలశమును గ్రంథమును చిన్ముద్రను హస్తములయందుగలవాడును, పామును నడుమునందు ధరించినవాడును, చంద్రుని తలపై ధరించినవాడును, త్రిలోచనుడును, అనేక భూషణములను ధరించినవాడును, అగు శ్రీదక్షిణామూర్తిదేవుని ధ్యానించుచున్నాను. "మన్త్రేణన్యాసః" నుండి "నవాక్షరః" వరకునున్న న్యాసమంత్రములను గురువునుండి చెప్పించుకొనవలెను.— ప్రార్థన: క్షీరమువలె తెల్లని వర్ణముగలవాడును, వటవృక్షచ్ఛాయలో శ్రీశుకాది మునీశ్వరులచేత పరివృతుడైనవాడును, చిన్ముద్ర టంక పరశువు హస్తములయందుగలవాడును ఒక హస్తమును మోకాలిపైనుంచుకొని యున్నవాడును, పాము మొలనూలుగా కలవాడును, చంద్రకళను జటలో ధరించినవాడును, అగు శ్రీదక్షిణామూర్తి మాకు భావశుద్ధిని ప్రసాదించునుగాక!

మం.శ్లో॥మన్త్రేణ న్యాసః, బ్రహ్మఋషిన్యాసః, తారం బ్లూం నమఉచ్చార్య మాయాం వాగ్భవ
మేవచ, దక్షిణాపద ముచ్చార్య తత స్స్యాన్మూర్తయే పదమ్, జ్ఞానం దేహి తతః పశ్చాత్
వహ్నిజాయాం తతో వదేత్, మను రష్టాదశార్ణోఽయం సర్వమంత్రేషు గోపితః॥ ధ్యానమ్:
భస్మవ్యాపాండురాంగ శ్శశిశకలధరో జ్ఞానముద్రాక్షమాలా, వీణాపుస్తైర్విరాజత్కరకమల
ధరో యోగపట్టాభిరామః, వ్యాఖ్యాపీఠే నిషణ్ణో మునివర నికరైః స్సేవ్యమానః ప్రసన్నః
స్సవ్యాళః కృత్తివాసా స్సతత మవతు నో దక్షిణామూర్తి రీశః॥ మన్త్రేణ న్యాసః, బ్రహ్మ
ఋషిః, న్యాసః. తారం మాయాం రమాబీజం పదం సాంబశివాయచ, తుభ్యం చానల
జాయాం చ మను ర్ద్వాదశవర్ణ కః [4]

తా:- "మన్త్రేణ న్యాసః" నుండి "గోపితః" వరకు సద్గురు సన్నిధిలో చెప్పుకొనవలెను. ప్రార్థన: విభూతిధారణతో శోభాయమానుడై తెల్లని కాంతిగలవాడును, చంద్రకళను ధరించినవాడును, తన హస్తపద్మములయందు చిన్ముద్ర అక్షమాల వీణ గ్రంథము అను వీనిని ధరించి ప్రకాశించుచున్నవాడును, యోగపట్టాభిరాముడును, వ్యాఖ్యాపీఠమునందాసీనుడై మునీశ్వరబృందముచే పరివేష్టితుడైయున్నవాడును, సర్పాభరణుండునువగు దక్షిణామూర్తీశ్వరుడు మమ్ములను రక్షించునుగాక! "మన్త్రేణన్యాసః" నుండి "వర్ణకః" వరకు గురువుసన్నిధిలో చెప్పుకొనవలెను.

మం.శ్లో॥ వీణాం కరైః పుస్తకమక్షమాలాం, బిభ్రాణ మభ్రాభ గళం వరాఢ్యమ్। ఫణీంద్రకక్ష్యం మునిభి శ్శుకాద్యైః, సేవ్యం వటాధః కృతనీడ మీడే। విష్ణూఋషిః, అనుష్టుప్ఛందో దేవతా దక్షిణాఽఽస్యో మంత్రేణాంగన్యాసః. తారం నమో భగవతే తుభ్యం వటపదం తతః, మూలేతి పద ముచ్చార్య వాసినే పద ముద్ధరేత్, [1] వాగీశాయపదం పశ్చాత్ మహాజ్ఞానపదం తతః, దాయినే పదముచ్చార్య మాయినే నమ ఉద్ధరేత్, [2] ఆనుష్టుభో మంత్రరాజ స్సర్వమంత్రో త్తమో త్తమః॥ ధ్యానమ్: ముద్రాపుస్తకవహ్నినాగ విలసద్బాహుం ప్రసన్నాననం, ముక్తాహారవిభూషణం శశికలా భాస్వత్కిరీటో జ్జ్వలమ్, అజ్ఞానాపహ మాదిమాదిమగిరా మర్థం భవానీపతిం న్యగ్రో ధాన్తనివాసినం సురగురుం ధ్యాయే దభీష్టాప్తయే [౨]

తా:- వీణ గ్రంథము అక్షమాల అను వీనిని హస్తములయందు ధరించియున్నవాడును, మేఘమువంటి గళముకలవాడును, వరములొసంగు దేవుడును, ఫణీంద్రము మొలనూలుగా కలవాడును, శుకాదిమహర్షులు సేవించుట కొరకు వటవృక్షచ్ఛాయలో నివసించువాడుననగు దక్షిణామూర్తిదేవుని ధ్యానించెదము. "విష్ణూఋషిః" నుండి "మంత్రోత్తమోత్తమః" వరకు సద్గురుసన్నిధిలో చెప్పుకొనవలెను.— ధ్యానము: వేదప్రతిపాద్యుఁడును, గ్రంథము అగ్ని, సర్పము, అను వీనిచే ప్రకాశించు బాహువులు గలవాడును, ముక్తాహార విభూషితుడును, చంద్రకళతో ప్రకాశించు కిరీటము కలవాడును, ప్రసన్నవదనుడును, వటవృక్షమూలమునందు నివసించుచున్నవాడును, గిరిదేవి భర్తయు, అజ్ఞానము నశింపజేయువాడును, అగు పరమసద్గురుమూర్తిని ఉన్నతస్థితిని పొందుటకు ధ్యానించుచున్నాను.

మం.శ్లో॥ మౌనముద్రా, సోఽహమితి యావదాస్థితి స్సా నిష్ఠా భవతి, తద భేదేన మన్వామ్రేడనం జ్ఞానసాధనం, చిత్తే తదేక తానతా పరికరః, అంగచేష్టార్పణం బలిః, త్రీణి ధామాని కాలః, ద్వాదశాంతపదం స్థాన మితి తేహ పునః శ్రద్ధధానాస్తం ప్రత్యూచుః, కథం వాఽస్యోదయః? కింస్వరూపమ్? కోవాస్యో పాసకః? ఇతి. సహోవాచ:- వైరాగ్యతైలసంపూర్ణే భక్తివర్తి సమన్వితే, ప్రబోధపూర్ణ పాత్రేతు జ్ఞప్తిదీపం విలోకయేత్, మోహాంధకారే నిస్సారే ఉదేతి స్వయ మేవహి, వైరాగ్య మరణిం కృత్వా జ్ఞానం కృత్వోత్తరారణిం,

1. ప్రజ్ఞామేధాపదం పశ్చాదాది సిద్ధిం తతోవదేత్.
2. వాగీశాయ తతః పశ్చాన్మహాజ్ఞానపదం తతః, వహ్నిజాయాం తత స్త్వేష ద్వాత్రింశద్వర్ణకో మనుః॥

గాఢతామిస్ర సంశాంతం గూఢమర్థం నివేదయేత్, మోహభానుజ సంక్రాంతం వివేకాఖ్యం మృకండుజమ్, తత్వా విచారపాశేన బద్ధం ద్వైతభయాతురం, ఉజ్జీవయ న్నిజానందే స్వస్వరూపేణ సంస్థితః, శేముషీ దక్షిణా ప్రోక్తా సా యస్యాభిక్షణే ముఖం, దక్షిణాభిముఖః ప్రోక్తః శివోఽసౌ బ్రహ్మవాదిభిః [6]

తా:- మౌనముగానుండుటయే ముద్రయని చెప్పబడును. "ఆ బ్రహ్మమే నేను" అను స్థితియే నిష్ఠ. అభేదమైన "సోఽహం" మంత్రజపమే సాధనము. చిత్తమును ఏకాగ్రముచేసి ఆత్మయందు నిలుపుటయే పరికరము (సహాయము). సమస్త కరణముల (అంగముల) చేష్టలను ఈశ్వరార్పణము చేయుటయే బలి. అవస్థాత్రయమూలే కాలము. ద్వాదశాంతపదమగు బ్రహ్మరంధ్రమే స్థానము. (మార్కండేయమహర్షి చెప్పిరి). మరల శౌనకాదిమునులు అత్యంత శ్రద్ధతో "అతడెట్లు ప్రాప్తించును? అతని స్వరూపమెయ్యది? అతని ఉపాసకుడెవడు?" అని ప్రశ్నించిరి. మార్కండేయులవారు చెప్పుచున్నారు.— వైరాగ్యమను తైలముతో నిండినదియు, భక్తి అనువత్తికలదియునగు ప్రబోధపూర్ణ పాత్రమునందు, జ్ఞానదీపమును దర్శించవలెను. అప్పుడు మోహాంధకారము నశించును; శివుడు స్వయముగా సాక్షాత్కరించును. వైరాగ్యమును క్రిందనున్న అరణిగాను, జ్ఞానమును ఉత్తరారణిగానుచేసి మథించినచో వేదాంతార్థ జ్యోతి బోధపడును.— వివేకమనెడి మార్కండేయముని, మోహమనెడి యమునిచే అర్థగింపబడినవాడై, తత్త్వహీన పాశముతో బంధింపబడి ద్వైతభయమునకు పాత్రుడై పరితపించుచుండగా, స్వస్వరూపములోనున్న నిజానంద పరమాత్మ ప్రాణము నొసంగి (జన్మరాహిత్యమును) ప్రసాదించెను.—దక్షిణా అనగా బుద్ధి. బుద్ధి (మేధా) నేత్రమునకు ఎదురుగా బోధపడుటవలన, పరమశివుడు దక్షిణామూర్తి అని బ్రహ్మవేత్తలు చెప్పెదరు.

మం. శ్లో॥ సర్గాదికాలే భగవాన్ విరించిరుపాస్యైనం సర్గసామర్థ్యమాప్య, తం తోష చిత్తే వాంఛితార్థాంశ్చ లబ్ధ్వా ధన్య స్సోఽస్యోపాసకో భవతి ధాతా, య ఇమాం పరమరహస్య శివతత్త్వవిద్యా మధీతే, స సర్వపాపేభ్యో ముక్తో భవతి, య ఏవం వేద, స కైవల్య మనుభవతి ఇత్యుపనిషత్ [7] (దక్షిణామూర్త్యుపనిషత్సమాప్తా).

తా:- సృష్టి సమయమునందు బ్రహ్మదేవుడు పరమశివుని ఉపాసించి సృష్టిచేయు శక్తిని ఆర్జించి సంతోషించెను. ఇట్టి స్థితిని పొందిన ఉపాసకుడు ఇటువంటి సిద్ధులను సంపాదించి సంతోషించును. ఈ పరమరహస్య పర బ్రహ్మ రహస్యమును (శివతత్త్వవిద్యను) పఠించు భక్తులు సమస్తపాపవినిర్ముక్తులై మోక్షమును పొందెదరు. ఇది ఉపనిషత్తు. (దక్షిణామూర్త్యుపనిషత్తు సమాప్తము). కృష్ణయజుర్వేద (శాంతి పాఠము) పేజీ 528 చూడుము (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.—గట్టి సత్యనారాయణ గుప్త)

# శరభోపనిషత్ - 50

(అథర్వణవేదాంతర్గతము) అథర్వణవేద శాంతి పాఠము/మంత్రము పేజీ 529 చూడుము)

మం.శ్లో॥ఓం అథ హైనం పైప్పలాదో బ్రహ్మాణ మువాచ భో, భగవన్ బ్రహ్మవిష్ణురుద్రాణాం మధ్యే కోవాఽధికతరో ధ్యేయః స్యాత్తత్త్వమేవ నో బ్రూహీతి, తస్మై సహోవాచ, పితామహశ్చ, హే పైప్పలాద శృణు వాక్య మేతత్, బహూని పుణ్యాని కృతాని యేన, తేనైవ లభ్యః పరమేశ్వరోఽసౌ యస్యాంగజోఽహం హరిరింద్రముఖ్యాః మోహాన్న జానంతి సురేంద్రముఖ్యాః ప్రభుం వరేణ్యం పితరం మహేశం [1]

తా:- పైప్పలాదుడు బ్రహ్మదేవునడిగెను. "భో భగవన్! బ్రహ్మ, విష్ణు, రుద్రులమధ్యలో ఎవరు అధిక తరుడు? ధ్యానింపదగినవారు? మాకు తత్త్వమును చెప్పుము" అని. ఆ పితామహుడు- బ్రహ్మ, అతనికిట్లు చెప్పెను. హే పైప్పలాద! ఈ వాక్యము వినుము. ఎవనిచే అనేక పుణ్యములు చేయబడినవో, వానిచేతనే యీ పరమేశ్వరుడు లభ్యుడు- పొందదగినవాడు. నేనెవరి శరీరమునుండి పుట్టితినో, విష్ణువు, ఇంద్రుడు మొదలైన దేవతలు అందరు, ప్రభువు, శ్రేష్ఠుడు, లోకముల కన్నిటికి తండ్రియైన మహేశ్వరుని మోహమువలన ఎరుగలేరో.

మం.శ్లో॥యో బ్రహ్మాణం విదధాతి తస్మై వేదాంశ్చ సర్వాన్ ప్రహిణోతి చాగ్ర్యమ్, తం వై ప్రభుం పితరం దేవతానాం మమాపి విష్ణోర్జనకం దేవమీడ్యమ్, యోఽంతకాలే సర్వ లోకాన్ సంజహార స ఏకశ్రేష్ఠశ్చ సర్వశాస్తా స ఏవ, యో ఘోరం వేష మాస్థాయ శరభాఖ్యం మహేశ్వరః, నృసింహం లోకహంతారం సంజఘాన మహాబలః, హరిగ్ం హరం తం పాదాభ్యా మనుయాంతి సురేశ్వరాః। మావధీః పురుషం విష్ణుం విక్రమస్వ మహానిశి, కృపయా భగవా న్విష్ణుం విదదార నఖైః ఖరైః, చర్మాంబరో మహావీరో వీరభద్రో బభూవ హ, స ఏకో రుద్రో ధ్యేయ స్సర్వేషాం సర్వసిద్ధయే, యో బ్రహ్మణః పంచమవక్త్రహంతా తస్మై రుద్రాయ నమో అస్తు, యోఽపి స్ఫులింగేన లలాటజేన సర్వం జగద్భస్మసాద్వై కరోతి [2]

తా:- ఎవడు బ్రహ్మను సృష్టించి, అతనికి సర్వ వేదములను ప్రసాదించెనో, ఆ ప్రభువును, సర్వదేవతలకు తండ్రిని, నాకు విష్ణువునకు తండ్రిని, స్తుతింపదగిన దేవుని దేవతలు మోహమువలన ఎరుగలేరు. ప్రళయకాలమున ఎవడు

సర్వలోకములను సంహరించెనో. అతడొక్కడే శ్రేష్ఠుడు, అతడే సర్వజగత్తులను శాసించువాడు. ఏ మహేశ్వరుడు శరభమను ఘోరమైన వేషము (అవతారము) ధరించి, బహుబలుడై లోకహంతయైన నృసింహుని విష్ణుని జయించెనో ఆ శివుని దేవతలు పాదములపై బడుచు అనుసరించి 'మహేశ్వరా! విష్ణువును చంపవలదు; అర్ధరాత్ర సమయమున విక్రమించుము.' అని ప్రార్థించగా, ఆ పరమేశ్వరుడు దయతో విష్ణువును వాడియైన గోళ్ళతో చీరెను. మహావీరుడగు చర్మాంబరుడగు రుద్రుడు వీరభద్రుడయ్యెను. ఆ రుద్రుడొక్కడే అందరికి సర్వసిద్ధులకు ధ్యానింపదగినవాడు. ఎవడు బ్రహ్మయొక్క అయిదవ ముఖమునునరికెనో ఆ రుద్రునికి నమస్కారము. ఎవడైతే లలాటమున నున్న నేత్రమునుండి పుట్టిన నిప్పుతో సర్వజగత్తును భస్మముచేయునో. (శరభః = శరభ మృగముయొక్క ఆకారమువలె అవతరించిన వీరభద్రుడు.)

మం.శ్లో॥ పునశ్చ సృష్ట్వా పునరవ్యరక్ష దేవగ్ం స్వతంత్రం ప్రకటీకరోతి, తస్మై రుద్రాయ నమో అస్తు యో వామపాదేన జఘాన కాలం ఘోరం పపావథ హాలాహలం తమ్ తస్మై రుద్రాయ నమో అస్తు, యోవామపాదార్చితవిష్ణునేత్ర స్తస్మై దదౌ చక్రమతీవ హృష్టః, తస్మై రుద్రాయ నమో అస్తు, యో దక్షయజ్ఞే సురసంఘా న్విజిత్య విష్ణుం బబంధోరుపాశేన వీరః, తస్మై రుద్రాయ నమో అస్తు [౩]

తా:- తిరిగి సృష్టించి, తిరిగి రక్షించెనో, దేవుడై స్వతంత్రమును ప్రకటించెనో ఆ రుద్రునికి నమస్కారము. ఏ మహాదేవుడు ఎడమకాలితో ఘోరుడైన యమునితన్నెనో, హాలాహలమును త్రాగెనో, ఆ రుద్రునికి నమస్కారము. ఎవని ఎడమపాదముపై విష్ణువునేత్రముతో అర్చించెనో, దానికి మిక్కిలి సంతోషించి చక్రమును విష్ణునకిచ్చెనో ఆ రుద్రునకు నమస్కారము. ఏ వీరుడు దక్షయజ్ఞమును సురసంఘములను జయించి, పెద్ద పాశముచే విష్ణువును బంధించెనో, ఆ రుద్రునికి నమస్కారము.

మం.శ్లో॥ యో లీలయైవ త్రిపురం దదాహ కామం కాలం సోమసూర్యాగ్ని నేత్రః, సర్వే దేవాః పశుతా మవాపుః స్వయం తస్మా త్పశుపతి ర్బభూవ, తస్మై రుద్రాయ నమో అస్తు, యో మత్స్య కూర్మాది వరాహ సింహా న్విష్ణుం క్రమంతం వామన మాదివిష్ణుమ్, వివిక్లబం పీడ్యమానం జఘాన భస్మీచకార మన్మథం యమంచ, తస్మై రుద్రాయ నమో అస్తు, ఏవం ప్రకారేణ బహుధా ప్రతుష్ట్వా క్షమాపయామాసు ర్నీలకంఠం మహేశ్వరమ్ [4]

తా:- ఎవడు విలాసముగా త్రిపురాసురులను దహించెనో, కాముని కాలుని దహించెనో, ఎవడు చంద్ర సూర్య అగ్నులు నేత్రములుగాకలవాడో, దేవతలనందరిని పశువులనుచేసి, తాను పశుపతి అయ్యెనో, ఆ రుద్రునికి నమస్కారము. ఎవడు మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామనమూర్తులైన మహావిష్ణువును మనసు సరిలేక పీడించువానిని చంపెనో, మన్మథుని, యముని భస్మము చేసెనో, ఆ రుద్రునికి నమస్కారము. ఈ ప్రకారముగా నీలకంఠుడైన మహేశ్వరుని స్తుతించి దేవతలు క్షమాపణ వేడుకొనిరి.

మం.శ్లో॥ తాపత్రయ సముద్భూత జన్మ మృత్యు జరాదిభిః, నానావిధాని దుఃఖాని జహార పరమేశ్వరః, ఏవం మంత్రైః ప్రార్థ్యమాన ఆత్మా వై సర్వదేహినామ్, శంకరో భగవా నాద్యో రరక్ష సకలాః ప్రజాః, యత్పాదాంభోరుహ ద్వంద్వం మృగ్యతే విష్ణు సాధునా, స్తుత్వా స్తుత్యం మహేశాన మవాఙ్మానస గోచరం, భక్త్యా నమ్రతనోః విష్ణోః ప్రసాద మకరో ద్విభుః, యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ, ఆనందం బ్రహ్మణో విద్వా న్న బిభేతి కదాచన, అణోరణీయా న్మహతో మహీయానాత్మాస్య జంతోర్ని హితో గుహాయామ్, త మక్రతుం పశ్యతి వీత శోకో ధాతుః ప్రసాదా న్మహిమాన మీశమ్, వసిష్ఠ వైయాసికి వామదేవ విరించిముఖ్యైః హృది భావ్యమానః, సనత్సుజాతాది సనాతనాద్యై రీడ్యో మహేశో భగవా నాదిదేవః, సత్యో నిత్య స్సర్వసాక్షీ మహేశో నిత్యానందో నిర్వికల్పో నిరాఖ్యః। అచింత్యశక్తిర్భగవాన్గిరీశః స్వా విద్యయా కల్పిత మానభూమిః, అతిమోహకరీ మాయా మమ విష్ణోశ్చ సువ్రత, తస్య పాదాంబుజధ్యానా ద్దుస్తరా సుతరా భవేత్ [౯]

తా:- తాపత్రయముతో కల్గు జన్మమృత్యుజరాదులతో కూడిన నానా దుఃఖములను పరమేశ్వరుడు హరించెను. ఇట్లు మంత్రములచే ప్రార్థింపబడు మహేశ్వరుడే సర్వదేహులకు ఆత్మయైనవాడు. భగవంతుడైన ఆద్యుడైన శంకరుడు సకల ప్రజలను రక్షించెను. ఏ మహాదేవునియొక్క పాదపద్మ ద్వంద్వము ఇప్పటికిని విష్ణువుచే వెదుకబడుచున్నదో, స్తుతింపదగిన, అవాఙ్మానసగోచరుడైన మహేశ్వరుని భక్తితో స్తుతించి, వంగియున్న విష్ణువుపై ఆ ప్రభువు అనుగ్రహముచూపెను. వాక్కులు మనస్సుతోసహా పొందలేక, ఎవరి నుండి మరలుచున్నవో, అట్టి ఆనందమయుడైన బ్రహ్మనెరిగినవాడు ఇక దేనివలన ఎప్పుడును భయమును పొందడు. ఈ ప్రాణియొక్క హృదయగుహయందు, అణువుకన్న అణువైన, మహత్తుకన్న గొప్పదైన ఆత్మ ఉంచబడినది. బ్రహ్మయొక్క అనుగ్రహమువలన శోకముపోయిన పండితుడు గొప్పవాడైన ఆ ఈశ్వరుని చూచుచున్నాడు. వసిష్ఠుడు, శుకుడు, వామదేవుడు, విరించి, మొదలైనవారిచే హృదయమందు భావింపబడువాడును, సనత్సుజాతాది సనాతనులచే స్తుతింపబడువాడును, మహేశుడు, భగవంతుడు, ఆదిదేవుడునగు; మహేశుడు సత్యుడు, నిత్యుడు, సర్వసాక్షి, నిత్యానందుడు. అతడు నిర్వికల్పుడు, నిరాఖ్యుడు-పేరులేనివాడు, ఊహింపరాని శక్తికలవాడు, భగవంతుడు, తనకు ప్రభువు లేనివాడు, తన అవిద్యచే కల్పింపబడిన ప్రపంచము కలవాడు. అతి మోహకరియైన, నాయొక్క, విష్ణువుయొక్క, దుస్తరమైన మాయ ఆ మహేశుని పాదాంబుజ ధ్యానమువలన సుతరయగును.

మం శ్లో॥ విష్ణుర్విశ్వ జగద్యోనిః స్వాంశభూతైస్స్వకైస్సహ, మమాంశసంభవో భూత్వా పాలయత్యఖిలం జగత్, వినాశం కాలతో యాతి తతోఽన్యత్సకలం మృషా, ఓం తస్మై మహాగ్రాసాయ మహాదేవాయ శూలినే, మహేశ్వరాయ మృడాయ తస్మై రుద్రాయ నమో అస్తు [6]

తా. - విష్ణువు తన అంశలైన తన వారితోసహా విశ్వజగత్తునకు కారణమైనవాడు అతడు నా అంశవలన పుట్టి అఖిలజగత్తును పాలించుచున్నాడు కాలమువలననే వినాశమును పొందుచున్నది ఆ రుద్రునికన్న వేరైనదంతయు అబద్ధమే మహాగ్రాసుడు మహాదేవుడు శూలి మహేశ్వరుడు మృడుడునైన ఆ రుద్రునకు నమస్కారము

మం శ్లో॥ ఏకో విష్ణు ర్మహద్భూతం పృథగ్భూతా న్యనేకశః, త్రీన్ లోకాన్వ్యాప్య భూతాత్మా భుంక్తే విశ్వభు గవ్యయః, చతుర్భిశ్చ చతుర్భిశ్చ ద్వాభ్యాం పంచభిరేవచ, హూయతే చ పునర్ద్వాభ్యాం సమే విష్ణుః ప్రసీదతు బ్రహ్మార్పణం బ్రహ్మహవిః బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్, బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా శరా జీవా స్తదంగేషు భాతి నిత్యం హరిస్స్వయమ్ బ్రహ్మైవ శరభ స్సాక్షాన్మోక్షదోఽయం మహామునే [7]

తా. - విష్ణువొక్కడే మహాభూతము తక్కిన భూతములన్నియు చిన్నవే విశ్వభుక్కు అవ్యయుడైన భూతాత్మ మూడు లోకములను వ్యాపించి అనుభవించుచున్నాడు ఏ విష్ణువును గురించి నాలుగిటిచేతను (అస్తుశ్రౌషట్ మరి నాలుగిటిచేతను (ఆశ్రావయ) రెండింటిచేతను (యజ) అయిదిటి చేతను (యేయజామహే) రెండింటిచేతను (వషట్) హోమము చేయబడుచున్నదో ఆ విష్ణువు నాకు ప్రసన్నుడగుగాక అర్పించునది బ్రహ్మము హవిస్సు బ్రహ్మము అగ్ని బ్రహ్మము హోమము చేయువాడు బ్రహ్మము పొందదగిన లక్ష్యమును బ్రహ్మమే చేయుకర్మ సమాధియు బ్రహ్మమే జీవులందరు బాణములు వారి శరీరములందు నిత్యము హరి స్వయము బ్రహ్మగా శరభమై సాక్షాత్తు గోచరించును ఓ మహామునీ ఇతడు మోక్షదాత (శరభము - ఒంటెపిల్ల ఏనుగుగున్న)

మం శ్లో॥ మాయావశాదేవ దేవా మోహితా మమతాఽదిభిః, తస్య మాహాత్మ్య లేశాంశ మపి వక్తుం న శక్యతే, పరాత్పరతరం బ్రహ్మ యత్పరాత్పరతో హరిః తత్పరాత్పరతోఽధీశ స్తస్మాత్తుల్యోఽధికో నహి ఏక ఏవ శివో నిత్య స్తతోఽన్య త్సకలం మృషా, తస్మాత్స ర్వాన్పరిత్యజ్య ధ్యేయాన్విష్ణ్వాదికాన్ సురాన్, శివ ఏవ సదాధ్యేయ స్సర్వసంసార మోచకః, తస్మై మహాగ్రాసాయ మహేశ్వరాయ నమః, పైప్పలాద మహాశాస్త్రం న దేయం యస్య కస్యచిత్, నాస్తికాయ కృతఘ్నాయ దుర్వృత్తాయ దురాత్మనే దాంభికాయ నృశంసాయ శఠాయాఽనృతభాషిణే, సువృత్తాయ సుభక్తాయ సువ్రతాయ సుశీలినే,

గురుభక్తాయ దాంతాయ శాంతాయ ఋజుచేతసే శివభక్తాయ దాతవ్యం బ్రహ్మకర్మోక్త ధీమతే స్వభక్తాయైవ దాతవ్యమకృతఘ్నాయ సువ్రత న దాతవ్యం సదా గోప్యం యతో నైవ ద్విజోత్తమ పైప్పలాదం మహాశాస్త్రం యోఽధీతే శ్రావయేత్ ద్విజః, స జన్మమరణేభ్యో ముక్తో భవతి యో జానీతే సోఽమృతత్వంచ గచ్ఛతి గర్భవాసాద్విముక్తో భవతి [8]

తా - ఎవని మాయవలన మమకారముకలిగి దేవతలు మోహితులగుదురో ఆ మహేశ్వరుని మాహాత్మ్యములో లేశలేశమైనను చెప్పుటకు శక్యముకాదు పరాత్పరతరుడు బ్రహ్మ ఆ పరాత్పరుడు హరి ఆ పరునికన్న పరుడు ఈశుడు అతని సముడుగాని అధికుడుగానిలేడు శివుడొక్కడే నిత్యుడు అతనికన్న వేరైనదంతయు అబద్ధమే (లేనిదే) కావున విష్ణువు మొదలైనవారిని వదలిపెట్టి సర్వులకు సంసారమోచకుడైన శివుడొక్కడే సదాధ్యేయుడుగా తలంపుము అట్టి మహాగ్రాసుడైన మహేశ్వరునికి నమస్కారము. ఈ పైప్పలాదమహాశాస్త్రము ఎవరో తెలియనివానికి ఇయ్యరాదు నాస్తికునకు కృతఘ్నునకు చెడునడతకలవానికి చెడుస్వభావముకలవానికి దాంభికునకు కఠినునకు శఠునకు అసత్యవాదికి ఉపదేశింపరాదు మంచి నడతకలవానికి భక్తునికి సువ్రతునికి మంచిశీలముకలవానికి గురుభక్తునకు దాంతునకు శాంతునకు మంచి మనస్సుకలవానికి శివభక్తునకు బ్రహ్మకర్మోక్తమైన బుద్ధిమంతునకు కృతజ్ఞుడైన తన భక్తునకు ఇయ్యదగినది ఇయ్యరానిది గోప్యమైనదికానిదియునైన యీ పైప్పలాదశాస్త్రమును ఎవడధ్యయనముచేయునో ఎవడు వినిపించునో ఆ ద్విజుడు జన్మమరణములనుండి ముక్తుడగును ఎవడు తెలిసికొనునో వాడు అమృతత్వమును పొందును గర్భవాసమునండి విముక్తుడగును (అనగా జీవన్ముక్తుడగును )

మం శ్లో॥ సురాపానాత్పూతో భవతి స్వర్ణస్తేయాత్పూతో భవతి బ్రహ్మహత్యాత్పూతో భవతి గురుతల్పగమనాత్పూతో భవతి ససర్వాన్వేదానధీతో భవతి స సర్వాన్ దేవాన్ ధ్యాతో భవతి స సమస్తమహాపాతకాత్పూతో భవతి తస్మాదవిముక్తమాశ్రితో భవతి సతతం శివప్రియో భవతి స శివసాయుజ్యమేతి నసపునరావర్తతే నసపునరావర్తతే బ్రహ్మైవ భవతీత్యాహ భగవాన్ బ్రహ్మేత్యుపనిషత్ [9] (శరభోపనిషత్సమాప్తా)

తా - సురాపానమునుండి పవిత్రుడగును స్వర్ణస్తేయము (బంగారము దొంగిలించుట) నుండి పవిత్రుడగును బ్రహ్మహత్యనుండి పవిత్రుడగును గురుతల్పగమనమునుండి పూతుడగును అన్ని వేదములు చదివినవాడగును అందరు దేవతలను ధ్యానించినవాడగును సమస్త మహాపాతకములనుండి పవిత్రుడగును కాశీనగరమును సేవించినవాడగును సతతము శివప్రియుడగును అతడు శివసాయుజ్యముపొందును అతడిక జన్మకై తిరిగిరానేరాడు బ్రహ్మమే అగునని భగవాన్ బ్రహ్మదేవుడు చెప్పెను ఇది ఉపనిషత్తు (శరభోపనిషత్తు సంపూర్ణము) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 529 చూడుము) ఈ యుపనిషత్తునకు తాత్పర్యము వ్రాసిన - పండితులు - తర్కాచార్య భాషా ప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M A Phd గారు )

# స్కందోపనిషత్ - 51

(కృష్ణయజుర్వేదాంతర్గతము)(కృష్ణయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ528చూడుము)

మం.శ్లో॥ ఓం అచ్యుతోస్మి మహాదేవ, తవ కారుణ్యలేశతః
విజ్ఞాన ఘన ఏవాస్మి శివోస్మి కిమతః పరమ్॥ [1]

తా. ఓమ్ మహాదేవా (నృసింహా) నీ యొక్క కృపాలేశముచేత నేను శాశ్వతుడనై యున్నాడను నేను విజ్ఞానఘనుడనై (అఖండజ్ఞాన స్వరూపుడనై) యున్నాడను మంగళ స్వరూపుడనై యున్నాడను దీనికంటె శ్రేష్ఠమైనదేది?

మం శ్లో॥ ననిజం నిజవద్భాతి, అంతఃకరణ జృంభణాత్ అన్తఃకరణ నాశేన, సంవిన్మాత్ర
స్థితో హరిః సంవిన్మాత్ర స్థితశ్చాహ మజోస్మి కిమతః పరమ్॥ [2]

తా. అన్తకరణముయొక్క కలవరముచేత సత్యమైనవి సత్యముగా తోచలేదు అన్తకరణ నాశముచేత హరి (విష్ణువు) జ్ఞానరూపుడుగా నున్నాడు నేనును జ్ఞానస్వరూపుడనై యుండుటచేత జన్మము లేనివాడనై యున్నాను ఇంతకంటె శ్రేష్ఠమైనదేమున్నది?

మం.శ్లో॥ వ్యతిరిక్తం జడం సర్వం, స్వప్న వచ్చ వినశ్యతి
చిజ్జడానాంతు యోద్రష్టా, సోఽచ్యుతో జ్ఞానవిగ్రహః [3]

తా. (ఆత్మకు) అన్యమైన జడవస్తువులన్నియును స్వప్నమువలె నశించునట్టివి చిత్ జడములను (చేతన-అచేతన ప్రపంచములను) చూచువాడే అచ్యుతుడు (విష్ణు) అతడు జ్ఞానమే స్వరూపముగా గలవాడు

మం.శ్లో సఏవ హి మహాదేవ స్స ఏవహి మహా హరిః
స ఏవజ్యోతిషాం జ్యోతి స్సఏవ పరమేశ్వరః॥ [4]

తా. అతడే (ఆ విష్ణువే) మహాదేవుడు అతడే హరి (సకల జన్మములను పోగొట్టువాడు) అతడే జ్యోతులకెల్ల జ్యోతియైనవాడు అతడే పరమేశ్వరుడు

మం.శ్లో స ఏవహి పరంబ్రహ్మ, తద్బ్రహ్మాఽహం న సంశయః।
జీవ శ్శివ శ్శివో జీవ స్సజీవః కేవల శ్శివః॥ [5]

తా. - అతడే (ఆ విష్ణువే) పరబ్రహ్మము నేను ఆ బ్రహ్మమే దీనికి సంశయములేదు జీవుడే శివుడు శివుడే జీవుడు ఆ జీవుడే శివుడు

మం.శ్లో॥ తుషేణ బద్ధో వ్రీహిః స్యాత్, తుషాఽభావేతు తణ్డులః
ఏవం బద్ధస్తథా జీవః, కర్మనాశే సదాశివః॥ [6]

తా. - ఊకచేత కట్టబడి (కప్పబడి) యుండునపుడు వడ్లుగా నున్నది - (వడ్లు) అని చెప్పబడుచున్నది. ఊక లేనప్పుడు అవి (ఆ వడ్లు) బియ్యముగా నున్నవి మాయా బద్ధుడు జీవుడు మాయారహితుడు శివుడు అట్లు జీవుడు (కర్మముచేత (కట్టబడియున్నాడు) కర్మము నాశమైనపుడు నిత్యమంగళ స్వరూపుడై శాశ్వతుడైయున్నాడు

మం.శ్లో॥ పాశ బద్ధ స్సదాజీవః, పాశముక్త స్సదాశివః।
శివాయ విష్ణురూపాయ, శివ రూపాయ విష్ణవే॥ [7]

తా.- కర్మపాశముచేత కట్టబడియుండు నంతవరకును జీవుడుగా నున్నాడు పాశమునుండి విడివడు నపుడు శివుడగుచున్నాడు విష్ణుస్వరూపుడైన శివుని కొరకును శివస్వరూపుడైన విష్ణువు కొరకును (నమస్కారము)

మం.శ్లో॥ శివస్యహృదయం విష్ణుః, విష్ణోశ్చ హృదయం శివః।
యథా శివమయోవిష్ణు రేవం విష్ణుమయ శ్శివః॥ [8]

మం.శ్లో॥ యథాన్తరం నపశ్యామి, తథామే స్వస్తిరాయుషి
యథాఽన్తరం నభేదా స్స్యుశ్శివ కేశవయో స్తథా॥ [9]

తా. - శివునియొక్క హృదయమే విష్ణువు విష్ణువుయొక్క హృదయమే శివుడు ఏ ప్రకారము నేను శివ విష్ణువులయందు భేదము వేరు లేదో ఆ ప్రకారము నాకు సంతోషమును ఆయుస్సును (జన్మములేని స్థితియును) కలుగునుగాక శివకేశవులలో భేదములేదు

మం.శ్లో॥ దేహో దేవాలయః ప్రోక్తో, జీవో దేవ స్సదాశివః
త్యజే దజ్ఞాన నిర్మాల్యం, సోఽహం భావేన పూజయేత్॥ [10]

తా. - దేహము దేవాలయమని చెప్పబడుచున్నది జీవుడు సదా మంగళస్వరూపియై దేవుడైయున్నాడు. అజ్ఞానమనెడి నిర్మాల్యమును త్యజించి (వాడు) (ఆ శివుడు) నేనే యనెడి భావముతో పూజింపవలయును

మం శ్లో॥ అభేద దర్శనం జ్ఞానం, ధ్యానం నిర్విషయం మనః స్నానం మనోమలత్యాగశ్శౌచ
మిన్ద్రియ నిగ్రహః॥ బ్రహ్మామృతం పిబే ద్భైక్షమాచరే ద్దేహరక్షణే॥ [11]

తా - అభేదముగా జూచుటయే (జాతి వ్యత్యాసమును మతవ్యత్యాసమునులేక చూచుటయే) జ్ఞానము మనస్సు విషయములతో చేరకుండుటయే ధ్యానము మనస్సునందలి దోషములను పోగొట్టుటయే స్నానము ఇంద్రియను లను ఇష్టానుసారముగ పోనీయక నిగ్రహించుటయే శౌచము బ్రహ్మామృతముసుపానము చేయవలసినది బ్రహ్మా మృతమే ఆచమనీయమని భావము దేహ సంరక్షణార్థము భిక్షమెత్తి భుజింపవలసినది (అనగా అన్నార్థమై పాప కార్యములందు ప్రవర్తించరాదు)

మం.శ్లో॥ ఏసే దేకాన్తికో భూత్వా, చైకాన్తే ద్వైత వర్జితే
ఇత్యేవమాచరేద్ధీమాన్, స ఏవం ముక్తి మాప్నుయాత్ [12]

తా - ఒక్కరుడుగనే (ఏకాకిగనే) ఏకాంతమైన స్థలమునందు రెండవది లేనివారై బ్రహ్మముతప్ప తదితరమును జూడనివారై వసింపవలయును ఈ ప్రకారముగ వర్తించునట్టి (బ్రహ్మమునే చింతించునట్టి) బుద్ధిమంతుడెవడో వాడే ముక్తిని బొందును

మం.శ్లో॥ శ్రీ మత్పరమ ధామ్నే స్వస్తి చిరాయుష్యోన్నమ ఇతి॥ [13]

తా - శ్రీ పరంజ్యోతి కొరకు నమస్కారము సంతోషమును చిరాయువును (జన్మరాహిత్య స్థితియును) కలుగును గాక

మం.శ్లో॥ విరించి నారాయణ శంకరాత్మకం నృసింహ దేవేశ తవ ప్రసాదతః
అచిన్త్య మవ్యక్త మనన్త మవ్యయం దేవాత్మకం బ్రహ్మ నిజం విజానతే [14]

తా - ఓ నృసింహా దేవేశా నీయొక్క ప్రసాదముచేత త్రిమూర్తి స్వరూపముగను అచింత్యముగను అవ్యయముగను దేవాత్మకముగనుండు పరబ్రహ్మముయొక్క నిజస్వరూపమును దెలిసికొనుచున్నాను

మం.శ్లో తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యన్తి సూరయః దివీవ చక్షు రాతతమ్
తద్విప్రాసో విపన్యవో, జాగృవాంస స్సమిన్ధతే విష్ణో ర్యత్పరమం పదమ్॥
ఇత్యేవం నిర్వాణాను శాసనమ్ వేదానుశాసన మిత్యుపనిషత్ [15]

తా - ఆకాశమునందు వ్యాపించియుండు నేత్రములవలె (ఆకాశమున గనంబడు వస్తువులను నేత్రము చూచునట్లు) ఆ విష్ణువుయొక్క పరమపదమును జ్ఞానులు సదా చూచుచున్నారు సదా మేల్కొనియుండు జ్ఞాన

నేత్రములుగల బ్రహ్మవేత్తలు విష్ణువుయొక్క పరమపదమును అనేక విధములుగా స్తుతించుచు ప్రకాశము చేయు చున్నారు ఇట్లు వేదముయొక్క మోక్షవిషయమైన యాజ్ఞ అని ఉపనిషత్తు (స్కన్దోపనిషత్తు సమాప్తము) (కృష్ణ యజుర్వేద శాంతిపాఠము పేజీ 528 చూడుము)

# మహానారాయణోపనిషత్-52

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణ వేదశాంతిపాఠము/మంత్రము పేజీ 529 చూడుము)

(ఈ యుపనిషత్తును త్రిపాద్విభూతి మహానారాయణోపనిషత్ అని ప్రసిద్ధిగా చెప్పెదరు యజుర్వేదాంతర్గత మగు మరొక మహానారాయణోపనిషత్తుగలదు (ముక్తికోపనిషత్తు ప్రకారము - యజుర్వేదాంతర్గత మహానారాయణో పనిషత్తును 108 ఉపనిషత్తులలో చేర్చలేదు)

శ్లో॥ యత్రాపహ్నవతాం యాతి స్వావిద్యా పద విభ్రమః
త్రిపాన్నారాయణాఖ్యం తత్ స్వమాత్ర మవశిష్యతే ॥

తా - తన అవిద్యా పద విలాసమెక్కడ అపహ్నవమగునో (కరగిపోవునో) త్రిపాత్తగునారాయణాఖ్యమైన ఆ స్వమాత్రము అవశేషించును

## ప్రథమోఽధ్యాయః (పూర్వకాండః)

మం.శ్లో॥ ఓం అథ పరమ తత్త్వరహస్యం జిజ్ఞాసుః పరమేష్ఠీ దేవమానేన సహస్రసంవత్సరం తపశ్చచార సహస్రవర్షేఽతీతేఽత్యుగ్ర తీవ్ర తపసా ప్రసన్నం భగవంతం మహావిష్ణుం బ్రహ్మ పరిపృచ్ఛతి భగవన్ పరమ తత్త్వరహస్యం మే బ్రూహీతి [1]

తా - పరమ తత్త్వరహస్యము నెరుగగోరి పరమేష్ఠి బ్రహ్మదేవుడు దేవమానము ప్రకారము వేయి సంవత్సరములు తపస్సు చేసెను వేయేండ్లునిండగా అత్యుగ్రమైన తీవ్రమైన తపస్సుచే ప్రసన్నుడైన భగవంతుడైన మహావిష్ణువును బ్రహ్మ అడిగెను. హేభగవన్ పరమతత్త్వ రహస్యము నాకు చెప్పుము అని

మం.శ్లో॥ పరమ-తత్వరహస్యస్య వక్తా త్వమేవ, నాన్యః కశ్చి దస్తి తత్కథ మితి తదే

వోచ్యతే త్వమేవ సర్వజ్ఞః, త్వమేవ సర్వశక్తిః, త్వమేవ సర్వాధారః, త్వమేవ సర్వస్వరూపః, త్వమేవ సర్వేశ్వరః, త్వమేవ సర్వప్రవర్తకః, త్వమేవ సదసదాత్మకః, త్వమేవ సదసద్విలక్షణః, త్వమేవాంతర్బహిర్వ్యాపకః, త్వమేవాతిసూక్ష్మతరః, త్వమేవాతిమహతో మహీయాన్, త్వమేవాసి మూలావిద్యా విరహః, త్వమేవ మహామూలావిద్యా నివర్తకః, త్వమేవ సర్వమూలావిద్యా నివర్తకః, త్వమేవ విద్యాధారకః, త్వమేవావిద్యావేద్యః, త్వమేవావిద్యా స్వరూపకః, త్వమేవ విద్యాతీతః, త్వమేవ సర్వకారణ హేతుః, త్వమేవ సర్వకారణసమష్టిః, త్వమేవ స్వకారణవ్యష్టిః, త్వమే వాఖండానందః, త్వమేవ పరిపూర్ణానందః, త్వమేవ నిరతిశయానందః, త్వమేవ తురీయతురీయః, త్వమేవ తురీయాతీతః, త్వమేవానంతోపనిష ద్విమృగ్యః [2]

తా :- పరమ తత్త్వ రహస్యమును చెప్పెడివాడవు నీవే. మరెవ్వరునులేరు. అదెట్లన-అదే చెప్పబడుచున్నది. నీవే సర్వజ్ఞుడవు. నీవే సర్వశక్తివి. నీవే సర్వాధారుడవు; నీవే సర్వస్వరూపుడవు, నీవే సర్వేశ్వరుడవు. నీవే సర్వప్రవర్తకుడవు. నీవే సదసదాత్మకుడవు,-నీవే సదసద్విలక్షణుడవు. నీవే అంతర్బహిర్వ్యాపకుడవు. నీవే అతిసూక్ష్మతరుడవు. నీవే అతిమహత్తుకన్న మహత్తముడవు. నీవే మూలావిద్యలేనివాడవు, నీవే మహామూలావిద్యా నివర్తకుడవు. నీవే విద్యాధారకుడవు. నీవే అవిద్యావేద్యుడవు, నీవే అవిద్యా స్వరూపుడవు, విద్యాతీతుడవునీవే, సర్వకారణకారణుడవు నీవే, సర్వకారణ సమష్టివి నీవే, సర్వకారణవ్యష్టివి నీవే, అఖండానందుడవు, పరిపూర్ణానందుడవు, నిరతిశయానందుడవు, తురీయతురీయుడవు, తురీయాతీతుడవు, అనంతోపనిషత్తులచే వెదుకదగినవాడవు.

మం.శ్లో॥ త్వమేవాఖిలశాస్త్రైర్విమృగ్యః, త్వమేవ బ్రహ్మేశాన పురందర పురోగమైరఖిలామరైరఖిలాగమై ర్విమృగ్యః, త్వమేవ సర్వముముక్షుభి ర్విమృగ్యః. త్వమేవామృతమయై ర్విమృగ్యః, త్వమేవామృతమయః, త్వమేవామృతమయః, త్వమేవామృతమయః, త్వమేవ సర్వం త్వమేవ సర్వం త్వమేవ సర్వమ్, త్వమేవ మోక్షః త్వమేవ మోక్షదః త్వమేవాఖిలమోక్ష సాధనమ్, న కించిదస్తి త్వద్వ్యతిరిక్తమ్, త్వద్వ్యతిరిక్తం యత్కించిత్ప్రతీయతే తత్సర్వం బాధిత మితి నిశ్చితమ్, తస్మా త్త్వమేవ వక్తా త్వమేవ గురుః, త్వమేవ పితా, త్వమేవ సర్వనియంతా, త్వమేవ సర్వమ్, త్వమేవ సదా ధ్యేయ ఇతి సునిశ్చితః, పరమ తత్త్వజ్ఞస్త ముహాచ, మహావిష్ణు రతిప్రసన్నో భూత్వా సాధుసాధ్వితి సాధుప్రశగ్ంసాపూర్వకగ్ం సర్వం పరమతత్త్వరహస్యం తే కథయామి, సావధానేన

శృణు బ్రహ్మన్, దేవదర్శి శ్యాఖ్యాధర్వణశాఖాయాం పరమ తత్త్వరహస్యాఖ్యాధర్వణ మహానారాయణోపనిషది గురుశిష్య సంవాదః పురాతనః ప్రసిద్ధతయా జాగర్తి [3]

టా- నీవే అఖిలశాస్త్రవిమృగ్యుడవు నీవే బ్రహ్మరుద్ర ఇంద్రాది సర్వదేవతలచేతను సర్వ ఆగమములచేతను విమృగ్యుడవు సర్వముముక్షులచేతను మృగ్యుడవు అమృతమయులచే మృగ్యుడవు అమృతమయుడవు నీవే సర్వ ప్రపంచమున్ను నీవే నీవే నీవే మోక్షము మోక్షకుడవు అఖిలమోక్షసాధనమున్ను నీవే నీకన్న నీవేదియు లేదు నీకన్న వేరుగానేదైనా ఉన్నదనుకొన్నచో అదంతయు బాధితమే అని నిశ్చితము కాన నీవేవక్త నీవే గురువవు నీవే తండ్రి సర్వనియంత సర్వము సదాధ్యేయుడవని నిశ్చితము అని బ్రహ్మ అనెను అప్పుడు పరమతత్త్వజ్ఞుడనెను మహావిష్ణువతి ప్రసన్నుడై బాగు బాగు అని సాధుప్రశంసా పూర్వకముగా సర్వమై పరమతత్త్వ రహస్యమును నీకు చెప్పుదున సావధానముగా వినుమో బ్రహ్మ అనెను దేవదర్శి అను పేరుకల అధర్వణశాఖలో పరమ తత్త్వరహస్యమను అధర్వణ మహానారాయణోపనిషత్తులో పురాతనమైన గురుశిష్య సంవాదము ప్రసిద్ధముగా ఉన్నది

మం శ్లో॥పురా తత్స్వరూపజ్ఞానేన మహాంతస్సర్వే బ్రహ్మభావం గతాః, యస్య శ్రవణేన సర్వ బంధాః ప్రవినశ్యంతి, యస్య జ్ఞానేన సర్వరహస్యం విదితం భవతి తత్స్వరూపం కథమితి, శాంతో దాంతోఽతివిరక్తస్సుశుద్ధో గురుభక్తస్తపో నిష్ఠశ్శిష్యో బ్రహ్మనిష్ఠం గురుమాసాద్య ప్రదక్షిణపూర్వకం దండవత్ప్రణమ్య ప్రాంజలిర్భూత్వా వినయేనోపసంగమ్య భగవన్ గురో మే పరమతత్వ రహస్యం వివిచ్య వక్తవ్యమితి అత్యాదరపూర్వక మతిహర్షేణ శిష్యం బహూకృత్య గురుర్వదతి, పరమతత్త్వరహస్యోపనిషత్క్రమః కథ్యతే, సావధానేన శ్రూయతాం, కథం బ్రహ్మ, కాలత్రయాబాధితం బ్రహ్మ, సర్వకాలాబాధితం బ్రహ్మ, సగుణనిర్గుణస్వరూపం బ్రహ్మ, ఆదిమధ్యాంతశూన్యం బ్రహ్మ, సర్వం ఖల్విదం బ్రహ్మ, మాయాతీతం గుణాతీతం బ్రహ్మ, అనంత మప్రమేయాఖండం పరిపూర్ణం బ్రహ్మ, అద్వితీయ పరమానంద శుద్ధ బుద్ధ ముక్త సత్యస్వరూప వ్యాపకాభిన్నాపరిచ్ఛిన్నం బ్రహ్మ సచ్చిదానందస్వప్రకాశం బ్రహ్మ, మనో వాచామగోచరం బ్రహ్మ, అఖిలప్రమాణ గోచరం బ్రహ్మ, అమితవేదాంతవేద్యం బ్రహ్మ, దేశతః కాలతో వస్తుతః పరిచ్ఛేద రహితం బ్రహ్మ [4]

టా- పూర్వము తత్స్వరూప జ్ఞానముచే మహాత్ములు అందరు బ్రహ్మ భావమును పొందిరి దేనిని వినుటచే సర్వ బంధములున్ను నశించునో దేని జ్ఞానముచే సర్వరహస్యము తెలిసినదగునో దాని స్వరూపమెట్టిదనిన-శాంతుడు

దాంతుడు, అతివిరక్తుడు, సుశుద్ధుడు. గురుభక్తుడు, తపోనిష్ఠుడునైన శిష్యుడు బ్రహ్మనిష్ఠుడైన గురునిచేరి, ప్రదక్షిణ పూర్వకముగా, సాష్టాంగనమస్కారముచేసి, దోసిలొగ్గి, వినయముగాచేరి, హేభగవన్! గురో! నాకు పరమతత్త్వరహస్యమును వివేచనచేసి చెప్పవలసినది. అని అడిగెను. గురువు అత్యాదరపూర్వకముగా శిష్యుని గౌరవించి. పల్కుచున్నాడు.-

-పరమ రహస్యోపనిషత్తు చెప్పబడుచున్నది. సావధానముగా వినుము. బ్రహ్మ యెట్టిదనగా- కాలత్రయమున అబాధితమైనది, సర్వకాలములందు ఉండునది. సగుణ, నిర్గుణస్వరూపము, ఆదిమధ్య అంతశూన్యము, ఈ సర్వ ప్రపంచము బ్రహ్మయే, మాయాతీతము, గుణాతీతము, అనంతము, అప్రమేయము, అఖండము, పరిపూర్ణము, అద్వితీయము, పరమానందము, శుద్ధబుద్ధముక్తస్వభావము, సత్యస్వరూపము, వ్యాపకాభిన్నము, అపరిచ్ఛిన్నము, సచ్చిదానంద స్వప్రకాశము, మనోవాచామగోచరము, అఖిలప్రమాణగోచరము. అమిత వేదాంతవేద్యము, దేశాపరిచ్ఛేద్యము, కాలాపరిచ్ఛిన్నము, వస్తుతః పరిచ్ఛేద రహితమును.

మం.శ్లో॥ సర్వపరిపూర్ణం బ్రహ్మ, తురీయం నిరాకార మేకం బ్రహ్మ, అద్వైత మనిర్వాచ్యం బ్రహ్మ, ప్రణవాత్మకం బ్రహ్మ, ప్రణవాత్మకత్వేనోక్తం బ్రహ్మ, ప్రణవాద్యఖిల మంత్రాత్మకం బ్రహ్మ, పాదచతుష్టయాత్మకం బ్రహ్మ, కిం తత్పాదచతుష్టయం (బ్రహ్మ, భవతి) అవిద్యాపాద స్సువిద్యాపాద శ్చానందపాద స్తురీయపాద శ్చేతి, తురీయపాద స్తురీయ తురీయం తురీయాతీతంచ, కథం పాదచతుష్టయస్య భేదః, అవిద్యాపాదః ప్రథమః పాదో విద్యాపాదో ద్వితీయ ఆనన్దపాద స్తృతీయ స్తురీయపాద స్తురీయ ఇతి, మూలావిద్యా ప్రథమపాదేనాన్యత్ర, విద్యానన్ద తురీయాగ్ంశా స్సర్వేషు పాదేషు వ్యాప్య తిష్ఠంతి, ఏవం తర్హి విద్యాదీనాంభేదః కథ మితి, తత్త ప్రాధాన్యేన తత్తద్వ్యపదేశో వస్తుత స్త్వభేద ఏవ, తత్రా ధస్తన మేకం పాద మవిద్యాశబళం భవతి, ఉపరితనపాదత్రయగ్ం శుద్ధబోధానందలక్షణ మమృతం భవతి, తచ్చా లౌకికపరమానంద లక్షణాఖండామితతేజో రాశిః జ్వలతి, తచ్చానిర్వాచ్య మనిర్దేశ్య మఖండానందైకరసాత్మకం భవతి, తత్ర మధ్యమపాదం మధ్యప్రదేశే అమితతేజః ప్రవాహాకారతయా నిత్యవైకుంఠం విభాతి [౬]

తా:- సర్వపరిపూర్ణము, తురీయము, నిరాకారము, ఏకము, అద్వైతము, అనిర్వాచ్యము, ప్రణవాత్మకము ప్రణవాత్మకముగా చెప్పబడినది. ప్రణవాది అఖిలమంత్రాత్మకము, పాదచతుష్టయాత్మకము, ఆపాద చతుష్టయ మేదనగా - అవిద్యాపాదము, సువిద్యాపాదము, ఆనందపాదము, తురీయపాదము - అని. తురీయపాదము తురీయ తురీయము, తురీయాతీతమును. పాదచతుష్టయము భేదమెట్లనగా - అవిద్యాపాదము ప్రథమము, విద్యాపాదము రెండవది. ఆనందపాదము మూడవది, తురీయపాదము నాల్గవది. ప్రథమపాదమున మూలావిద్య ఉండును, మరెక్కడనుండదు. విద్యానంద తురీయాంశలు సర్వపాదములందు వ్యాపించియుండును. అట్లయిన విద్యాదులకు భేదమెట్లనిన - తత్తత్

ప్రాధాన్యముచే ఆయా పేర్లుతప్ప, యథార్థమునకు భేదములేదు. అందు క్రిందిపాదము అవిద్యకలది, పైపాదత్రయము శుద్ధబోధానందలక్షణము, అమృతము అగును. అది అలౌకికమైన పరమానందలక్షణమైన అఖండ తేజోరాశియై ప్రకాశించును. అది అనిర్వాచ్యము, అనిర్దేశ్యము, అఖండానందైక రసాత్మకము అగును. అందు మధ్యమపాదము మధ్య ప్రదేశమున అమితతేజః ప్రవాహాకారమున నిత్యమై కుంతమై ప్రకాశించును.

మం.శ్లో॥తచ్చ నిరతిశయానందాఖండ బ్రహ్మానంద నిజమూర్త్యాకారేణ జ్వలతి, అపరిచ్ఛిన్న మండలాని యథాదృశ్య న్తే, తద్వదఖండానందామిత వైష్ణవ దివ్య తేజో రాశ్యంతర్గత విలసన్మహా విష్ణోః పరమంపదం విరాజతే, దుగ్ధోదధి మధ్యస్థితామృత కలశవద్వైష్ణవం ధామ పరమగ్ం సంద్పృశ్యతే, సుదర్శనదివ్యతేజో உంతర్గత స్సుదర్శనపురుషో యథా, సూర్యమండలాంతర్గత స్సూర్యనారాయణ అమితాపరిచ్ఛిన్నాద్వైత పరమానందలక్షణ తేజోరాశ్యంతర్గత ఆదినారాయణ స్తథా సంద్పృశ్యతే, సఏవ తురీయం బ్రహ్మ సఏవ తురీయాతీత స్సఏవ విష్ణు స్సఏవ సమ స్త బ్రహ్మవాచక వాచ్య స్సఏవ పరంజ్యోతి స్సఏవ మాయాతీత స్సఏవ గుణాతీత స్సఏవ కాలాతీత స్సఏవాఖిలకర్మాతీత స్సఏవ సత్యఉపాధి రహిత స్సఏవ పరమేశ్వర స్సఏవ చిరంతనః పురుషః ప్రణవాద్యఖిలమంత్రవాచక వాచ్య ఆద్య న్త శూన్య ఆది దేశకాలవస్తు తురీయ సంజ్ఞానిత్యపరిపూర్ణః పూర్ణ స్సత్యసంకల్ప ఆత్మారామః కాల త్రయాబాధిత నిజస్వరూప స్స్వయంజ్యోతి స్స్వయంప్రకాశ మయ స్స్వసమానాధికరణ శూన్యస్స్వ సమానాధికశూన్యో న దివారాత్రి విభాగోన సంవత్సరాది కాలవిభాగ స్స్వానందమయానంతాచింత్య విభవ ఆత్మాంతరాత్మా పర మాత్మా జ్ఞానాత్మా తురీయాత్మే త్యాది వాచక వాచ్య అద్వైత పరమానందో విభు ర్నిత్యో నిష్కళంకో నిర్వికల్పో నిరంజనో నిరాఖ్యాత శ్శుద్ధోదేవ ఏకోనారాయణో నద్వితీయోஉ స్తి కశ్చిదితి య ఏవంవేద స పురుష స్తదీయోపాసనయా తస్య సాయుజ్య మేతీత్యసగ్ం శయ మిత్యుపనిషత్[8] (ఇత్యథర్వణ మహానారాయణోపనిషది పాదచతుష్టయ స్వరూప నిరూపణం నామ ప్రథమోధ్యాయః)

తా:- అది నిరతిశయ ఆనందాఖండ బ్రహ్మానందమై నిజమూర్త్యాకారమున ప్రకాశించును. అపరిచ్ఛిన్న మండలములెట్లు కనిపించునో అట్లు అఖండానంద అమితవైష్ణవ దివ్యతేజోరాశ్యంతర్గతమై ప్రకాశించు మహావిష్ణువుయొక్క పరమపదము ప్రకాశించును. పాలసముద్రమధ్యమునున్న కలశమువలె వైష్ణవ పరమపదము కనపడును. సుదర్శన దివ్య తేజోంతర్గతుడైన సుదర్శనపురుషుడట్లు సూర్యమండలాంతర్గతుడైన ఆ సూర్యనారాయణుడు అపరిమిత, అపరిచ్ఛిన్న

అద్వైత పరమానందలక్షణ తేజోరాశ్యంతర్గతుడు ఆదినారాయణుడట్లు కనపడును. అతడే తురీయబ్రహ్మ, అతడే తురీయాతీతుడు, అతడే విష్ణువు, అతడే బ్రహ్మవాచకవాచ్యుడు, అతడే పరంజ్యోతి, అతడే మాయాతీతుడు, గుణాతీతుడు, కాలాతీతుడు, అఖిలకర్మాతీతుడు, సత్యుడు, ఉపాధిరహితుడు. అతడే పరమేశ్వరుడు, చిరంతనుడైన పురుషుడు, ప్రణవాద్యఖిల మంత్రవాచకవాచ్యుడు. ఆద్యంతశూన్యుడు. ఆది దేశకాలవస్తు తురీయసంజ్ఞా నిత్యపరిపూర్ణుడు, సత్య సంకల్పుడు, ఆత్మారాముడు కాలత్రయాబాధిత నిజస్వరూపుడు, స్వయంజ్యోతి, స్వయంప్రకాశుడు, స్వసమానాధి కరణశూన్యుడు, తనతో సమానుడు - అధికుడులేనివాడు. అతనికి దివారాత్రి విభాగములేదు. సంవత్సరాదికాల విభాగములేదు. స్వానందమయుడు, అనంతాచింత్యవిభవుడు, ఆత్మ, అంతరాత్మ, పరమాత్మ, జ్ఞానాత్మ, తురీయాత్మ-ఇత్యాదివాచక వాచ్యుడు. అద్వైత పరమానందుడు, విభువు, నిత్యుడు, నిష్కళంకుడు, నిర్వికల్పుడు, నిరంజనుడు, నిరాఖ్యాతుడు, శుద్ధుడు, దేవుడు, ఏకుడైన నారాయణుడు - రెండవదిలేదని ఎవడెరుగునో, అతడు తదీయోపాసనచే అతని సాయుజ్యము పొందునని ఉపనిషత్తు.

## ద్వితీయోఽధ్యాయః (పూర్వకాండః)

మం.శ్లో॥ఓం. అథేతిహోవాచ ఛాత్రో గురుం భగవంతం, భగవన్వైకుంఠస్య నారాయణస్యచ నిత్యత్వముక్తమ్, సఏవ తురీయమిత్యుక్తమేవ, వైకుంఠస్సాకారో నారాయణస్సాకారశ్చ, తురీయంతు నిరాకారమ్, సాకారస్సావయవో నిరవయవం నిరాకారమ్, తస్మాత్సాకార మనిత్యమ్, 'నిత్యం నిరాకార' మితిశ్రుతేః, యద్యత్సావయవం తత్తదనిత్య మిత్యనుమానాచ్చేతి, ప్రత్యక్షేణ దృష్టత్వాచ్చ, అతస్తయో రనిత్యత్వమేవ వక్తుముచితం భవతి, కథ ముక్తం నిత్యత్వమితి, 'తురీయ మక్షర' మితి శ్రుతేస్తురీయస్య నిత్యత్వం ప్రసిద్ధమ్ [1]

తా:- అంతట శిష్యుడు భగవంతుడైన గురువునడిగెను. 'హే భగవాన్!' వైకుంఠమునకు. నారాయణునకు నిత్యత్వము చెప్పబడినది. అతడే తురీయమని చెప్పితిరి కదా. వైకుంఠము సాకారము, నారాయణుడు సాకారుడు. తురీయము నిరాకారము సాకారము సావయవము, నిరాకారము నిరవయవము. కాన సాకారము అనిత్యము నిరాకారము నిత్యమని శ్రుతియున్నది. ఏది సావయవమో అది అనిత్యమను అనుమాన ప్రమాణమువలనను, ప్రత్యక్షముగా కనబడుచున్నది కనుకను. కాన సాకారమైన వాటికి అనిత్యత్వము చెప్పుటయే ఉచితముగదా, నిత్యమని యెట్లు చెప్పినారు? తురీయము అక్షరమను శ్రుతిచే తురీయునికి నిత్యత్వము ప్రసిద్ధమే.

మం.శ్లో॥నిత్యత్వానిత్యత్వే పరస్పరవిరుద్ధధర్మౌ, తయో రేకస్మిన్ బ్రహ్మణ్యత్యంత విరుద్ధం భవతి, తస్మాద్వైకుంఠస్యచ నారాయణస్య చ నిత్యత్వమేవ వక్తుముచితం భవతి,

సత్యమేవ భవతీతి దేశికః పరిహరతి, సాకారస్తు ద్వివిధః, సోపాధికో నిరుపాధికశ్చ తత్ర సోపాధిక స్సాకారః కథమితి, ఆవిద్యకమఖిల కార్యకారణజాలమవిద్యాపాద ఏవ, నాన్యత్ర తస్మా త్సమస్తావిద్యోపాధి స్సాకార స్సావయవ ఏవ, సావయవత్వా దవశ్య మనిత్యం భవ త్యేవ, సోపాధికసాకారో వర్ణితః, తర్హి నిరుపాధికసాకారః కథమితి, నిరుపాధిక సాకార స్త్రివిధః, బ్రహ్మవిద్యాసాకార శ్చానందసాకార ఉభయాత్మక సాకార శ్చేతి, త్రివిధసాకారో ఽపి పునఃద్వివిధో భవతి, నిత్యసాకారో ముక్తసాకార శ్చేతి, నిత్య సాకారస్త్వాద్యంతశూన్య శ్శాశ్వతః, ఉపాసనయా యే ముక్తిం గతా స్తేషాగ్ం సాకారో ముక్తసాకారః, తస్యాఖండ జ్ఞానేనావిర్భావో భవతి, సోఽపి శాశ్వతః, ముక్తసాకారస్త్వైచ్ఛిక ఇత్యన్యే వదంతి, శాశ్వతత్వం కథమితి, అద్వైతాఖండ పరిపూర్ణ నిరతిశయ పరమానంద శుద్ధ బుద్ధ ముక్త సత్యాత్మక బ్రహ్మ చైతన్య సాకారత్వాత్ [2]

తా:- నిత్యత్వానిత్యత్వములు పరస్పర విరుద్ధధర్మములు. అందొకటి బ్రహ్మయందత్యంత విరుద్ధము. కాన వైకుంఠునికి నారాయణునికి నిత్యత్వమే చెప్పుట ఉచితమగును. సత్యమే అని గురువు పరిహరించుచున్నాడు. సాకారుడు- సోపాధికుడు, నిరుపాధికుడు - అని రెండు విధములు. అందు సోపాధికుడు సాకారుడెట్లన - అవిద్యాకారణమైన సకల కార్యకారణజాలమున్ను అవిద్యాపాదమే. దానికన్న వేరుగాకాదు. సమస్త అవిద్యోపాధియు సాకారము సావయవమును. సావయవము కనుక అవశ్యము అనిత్యమే అగును. ఇది సోపాధిక సాకారము వర్ణింపబడినది. నిరుపాధిక సాకారమెట్లన నిరుపాధిక సాకారము మూడు విధములు- బ్రహ్మవిద్యా సాకారము, ఆనంద సాకారము, ఉభయాత్మక సాకారము-అని. ఈ మూడు విధములైన సాకారమును మరల రెండు రకములు - నిత్యసాకారము, ముక్తసాకారము - అని. నిత్య సాకారము ఆద్యంతశూన్యము, శాశ్వతమున్ను, ఉపాసనచే ఎవరు ముక్తిని పొందుదురో వారి సాకారము ముక్తసాకారము. అఖండజ్ఞానముచే దాని ఆవిర్భావమగును. అతడును శాశ్వతుడే ముక్తసాకారుడు ఐచ్ఛికుడని కొందరందురు. శాశ్వ తత్వ మెట్లనగా - అద్వైత, అఖండ, పరిపూర్ణ, నిరతిశయ, పరమానంద, శుద్ధ, బుద్ధ, ముక్త, సత్యాత్మకమైన బ్రహ్మ చైతన్య సాకారము కల్గుటవలన కల్గును.

మం.శ్లో॥నిరుపాధికసాకారస్య నిత్యత్వం సిద్ధమేవ, తస్మాదేవ నిరుపాధిక సాకారస్య నిరవయవ త్వాత్ స్వాధికమపి దూరతో నిరస్త మేవ, నిరవయవం బ్రహ్మ చైతన్య మితి సర్వోప నిషత్సు సర్వశాస్త్రసిద్ధాంతేషు శ్రూయతే, అథచ విద్యానందతురీయాణామ భేదఏవ శ్రూయతే సర్వత్ర, విద్యాది సాకారభేదః కథమితి, సత్యమే వోక్త మితి దేశికః పరిహరతి, విద్యా

ప్రాధాన్యేన విద్యాసాకారః, ఆనన్ద ప్రాధాన్యేనానందసాకారః ఉభయప్రాధాన్యేనో భయాత్మకసాకారశ్చేతి, ప్రాధాన్యేనాత్రభేదఏవ, న భేదో వస్తుతస్త్వభేద ఏవ భగవన్న ఖండాద్వైత పరమానంద లక్షణ పరంబ్రహ్మణ స్సాకారనిరాకారౌ విరుద్ధధర్మౌ, విరుద్ధో భయాత్మకత్వం కథ మితి, సత్య మేవేతి గురుః పరిహరతి, యథా సర్వగతస్య నిరాకారస్య మహావాయోశ్చ తదాత్మకస్య త్వక్పతిత్వేన ప్రసిద్ధస్య సాకారస్య మహావాయు దేవస్య చాభేద ఏవ శ్రూయతే సర్వత్ర, యథా పృథివ్యాదీనాం వ్యాపకశరీరాణాంచ దేవ విశేషాణాం తద్విలక్షణ తదభిన్న వ్యాపకాపరిచ్ఛిన్నాః నిజమూర్త్యాకార దేవతాః శ్రూయంతే సర్వత్ర, తద్వత్పరబ్రహ్మణ స్సార్వాత్మికస్య సాకార నిరాకార భేదవిరోధో నాస్త్యేవ, వివిధ విచిత్రానంత శక్తేః పరబ్రహ్మణః స్వరూపజ్ఞానేన విరోధో విద్యతే తద భావే సత్యనంత విరోధో విభాతి [౩]

టా - నిరుపాధిక సాకారునకు నిత్యత్వము సిద్ధమైనదే అందుచేతనే నిరుపాధికసాకారుడు నిరవయవుడు కనుక స్వాధికత్వమున్నులేదు బ్రహ్మచైతన్యము నిరవయవము అని సర్వ ఉపనిషత్తులందు సర్వశాస్త్ర సిద్ధాంతములందును వినబడుచున్నది విద్యాదిసాకారభేదమెట్లన - నిజమే చెప్పబడినదని పరిహరించుచున్నాడు దేశికుడు విద్యయొక్క ప్రాధాన్యముచే విద్యాసాకారుడగును ఆనంద ప్రాధాన్యముచే ఆనందసాకారుడు ఉభయప్రాధాన్యముచే ఉభయాత్మక సాకారుడు ఆ ప్రాధాన్యముచేతనే వీరిలో భేదము ఆ భేదము వాస్తవభేదముకాదు భగవన్ అఖండ అద్వైత పరమానంద లక్షణుడైన పరబ్రహ్మకు సాకార నిరాకారములు విరుద్ధధర్మము లెట్లు? విరుద్ధోభయాత్మకత్వమెట్లు? నిజమే అని గురువు పరిహరించుచున్నాడు సర్వగతుడై నిరాకారుడైన మహావాయువునకు తదాత్మకుడై త్వగధిపతిగా ప్రసిద్ధుడైన మహా వాయుదేవునకు సర్వత్ర అభేదమే వినబడుచున్నది వ్యాపకశరీరములుకల దేవతా విశేషములైన పృథివ్యాదులకు తద్విలక్షణమై తదభిన్నమై వ్యాపకాపరిచ్ఛిన్నములైన నిజమూర్త్యాకారదేవతలు వినబడుచున్నారు అట్లే సార్వాత్మికుడగు పరబ్రహ్మకు సాకారనిరాకార భేదవిరోధములేదు వివిధ విచిత్ర అనంతశక్తికల పరబ్రహ్మకు స్వరూపజ్ఞానముచే విరోధములేదు అదిలేనిచో అనంత విరోధము కన్పట్టును

మం శ్లో॥ అథచ రామకృష్ణాద్యవతారేష్వప్యద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మణః పరమ తత్త్వ పరమ విభవానుసంధానగ్ం స్వీయత్వేన శ్రూయతే సర్వత్ర సర్వపరిపూర్ణస్యాద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మవస్తునః కిం వక్తవ్యమ్ అన్యథా సర్వపరిపూర్ణస్య పరబ్రహ్మణః పరమార్థత స్సాకారం వినా కేవల నిరాకారత్వం యద్యభిమతం తర్హి కేవల నిరాకారస్య గగనస్యేవ పరబ్రహ్మణోఽపి జడత్వమాపాద్యతే, తస్మాత్పరబ్రహ్మణః

పరమార్థత స్సాకారనిరాకారౌ స్వభావసిద్ధౌ, తథావిధస్యాద్వైత పరమానందలక్షణస్యాది నారాయణస్యోన్మేష నిమేషాభ్యాం మూలావిద్యోదయస్థితిలయా జాయంతే, కదాచిదాత్మారామస్యాఖిల పరిపూర్ణ స్యాది నారాయణస్య స్వేచ్ఛానుసారేణోన్మేషో జాయతే [4]

తా:- రామకృష్ణాద్యవతారములందుకూడ అద్వైతపరమానందలక్షణుడైన పరబ్రహ్మకు పరమతత్వ, పరమవిభవాను సంధానము స్వీయము (తనదే) అని వినబడుచున్నది. సర్వపరిపూర్ణునకు అద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మ వస్తువునకు చెప్పెడిదేమి? అట్లుగాక, సర్వపరిపూర్ణుడైన పరబ్రహ్మకు పరమార్థముగా సాకారములేకుండా నిరాకారమే అభిమతమైనచో, కేవలనిరాకారుడైన బ్రహ్మకు ఆకాశమునకువలెనే జడత్వము ఆపాదించబడును. కాన పరబ్రహ్మకు పరమార్థముగా సాకార నిరాకారములు స్వభావసిద్ధములు. అట్టి అద్వైత పరమానంద లక్షణుడైన ఆదినారాయణునియొక్క ఉన్మేష నిమేషములచే మూలావిద్యా ఉదయస్థితిలయములు కలుగుచున్నవి. ఒకప్పుడు ఆత్మారాముడు అఖిల పరిపూర్ణుడైన ఆదినారాయణునకు స్వేచ్ఛానుసారముగా ఉన్మేషము కల్గును.

మం. శ్లో॥ తస్మాత్పర బ్రహ్మణోఽధ స్తనపాదే సర్వకారణే మూలకారణావ్యక్తా విర్భావో భవతి, అవ్యక్తా న్మూలావిర్భావో మూలావిద్యావిర్భావశ్చ, తస్మాదేవ సచ్ఛబ్దవాచ్యం బ్రహ్మ విద్యాశబళం భవతి, తతో మహత్, మహతోఽహంకారః, అహంకారాత్పంచతన్మాత్రాణి, పంచతన్మాత్రేభ్యః పంచమహాభూతాని, పంచమహాభూతేభ్యో బ్రహ్మైకపాదం వ్యాప్తమ్, ఏకమవిద్యాండం జాయతే, తత్ర తత్వతో గుణాతీత శుద్ధసత్వమయో లీలాగృహీత నిరతిశయానందలక్షణో మాయోపాధికో నారాయణ ఆసీత్. స ఏవ నిత్యపరిపూర్ణః పాదవిభూతి వైకుంఠ నారాయణః, సచానంతకోటి బ్రహ్మాండానాముదయస్థితిలయాద్యఖిల కార్యకారణజాల పరమకారణభూతో మహామాయాతీత స్తురీయః పరమేశ్వరో జయతి, తస్మాత్ స్థూల విరాట్స్వరూపో జాయతే, స సర్వకారణ మూలవిరాట్స్వరూపో భవతి, సోఽనంత శీర్షా పురుష అనంతాక్షి పాణి పాదో భవతి, అనంతశ్రవణ స్సర్వ మావృత్య తిష్ఠతి, సర్వవ్యాపకో భవతి, సగుణ నిర్గుణ స్వరూపో భవతి, జ్ఞానబలైశ్వర్య శక్తి తేజః స్వరూపో భవతి, వివిధ విచిత్రానన్త జగదాకారో భవతి, నిరతిశయానంద మయానంతపరమ విభూతి సమష్ట్యా విభ్వాకారో భవతి, నిరతిశయ నిరంకుశ సర్వజ్ఞ సర్వశక్తి సర్వనియంతృత్వాద్యనంత కల్యాణ గుణాకారో భవతి [5]

తా:- అందువలన పరబ్రహ్మయొక్క సర్వకారణమైన క్రింది పాదమందు మూలకారణమైన అవ్యక్తావిర్భావము కల్గును. అవ్యక్తమునుండి మూలావిర్భావము; మూలావిద్యావిర్భావమున్ను అగును. దానినుండియే బ్రహ్మవిద్యా శబళము కల్గును. దానినుండి మహత్తు, మహత్తునుండి అహంకారము, అహంకారమునుండి పంచతన్మాత్రలు, పంచతన్మాత్రలనుండి పంచమహాభూతములు. పంచమహాభూతములనుండి బ్రహ్మయొక్క ఒక పాదము వ్యాప్తమైనది. ఒక అవిద్యాండము పుట్టినది. అందు నిజమునపు గుణాతీతుడు, శుద్ధసత్త్వమయుడు, లీలాగృహీతనిరతిశయానందలక్షణుడు, మాయోపాధికుడునైన నారాయణుడు కల్గెను. అతడే నిత్యపరిపూర్ణుడు, పాదవిభూతి వైకుంఠనారాయణుడు. అతడే అనంతకోటి బ్రహ్మాండముల ఉదయస్థితిలయాది అఖిల కార్యకారణజాలమునకు పరమ కారణభూతుడు, మహా మాయాతీతుడు. తురీయుడు. పరమేశ్వరుడు జయించుచున్నాడు. అతనినుండి స్థూలవిరాట్టుయొక్క స్వరూపమైనది. అతడు సర్వకారణ మూలవిరాట్ స్వరూపుడగును. అతడు అనంత శిరస్కుడు అనంత నేత్రుడు అనంత పాణిపాదుడునైన పురుషుడు. అనంత శ్రవణుడై సర్వము నావరించియుండును. సర్వవ్యాపకుడగును. సగుణ నిర్గుణ స్వరూపుడు. జ్ఞాన బలైశ్వర్య శక్తితేజస్స్వరూపుడు, వివిధ విచిత్ర అనంత జగదాకారుడు, నిరతిశయ ఆనందమయ అనంతపరమ విభూతి సమష్టిదేవిశ్వాకారుడు. నిరతిశయ నిరంకుశ, సర్వజ్ఞ, సర్వశక్తి, సర్వనియంతృత్వాది అనంత కల్యాణ గుణాకారుడు అగును.

మం. శ్లో॥ వాచామగోచరానంత దివ్య తేజో రాశ్యాకారో భవతి, సమస్తావిద్యాండవ్యాపకో భవతి, స చానంతమహామాయా విలాసానామధిష్ఠాన విశేష నిరతిశయాద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మ విలాస విగ్రహో భవతి, అస్యైకైక రోమకూపాంత ర్వే ష్వనంత కోటి బ్రహ్మాండాని స్థావరాదిచ జాయంతే, తేష్వండేషు సర్వేష్వేకైక నారాయణావతారో జాయతే, నారాయణాద్ధిరణ్యగర్భో జాయతే, నారాయణా దండవిరాట్స్వరూపో జాయతే, నారాయణాదఖిలలోక స్రష్టృ ప్రజాపతయో జాయంతే, నారాయణా దేకాదశ రుద్రాశ్చ జాయంతే, నారాయణాదఖిలలోకాశ్చ జాయంతే, నారాయణా దింద్రో జాయతే, నారాయణా త్సర్వే దేవాశ్చ జాయంతే, నారాయణా ద్ద్వాదశాదిత్యాస్సర్వే వసవ స్సర్వే ఋషయ స్సర్వాణి భూతాని సర్వాణి ఛందాగ్ంసి, నారాయణా దేవ సముత్పద్యంతే, నారాయణాత్ప్రవర్తంతే, నారాయణే ప్రలీయంతే, అథ నిత్యోఽక్షరః, పరమః స్వరాట్, బ్రహ్మ నారాయణః, శివశ్చ నారాయణః, శక్రశ్చ నారాయణః, దిశశ్చ నారాయణః, విదిశశ్చ నారాయణః, కాలశ్చ నారాయణః, కర్మాఖిలంచ నారాయణః, మూర్తామూర్తంచ నారాయణః, కారణాత్మకగ్ం సర్వం కార్యాత్మకగ్ం సకలం నారాయణః, తదుభయ విలక్షణో నారాయణః, పరంజ్యోతిః స్వప్రకాశమయః, బ్రహ్మానందమయః, నిత్యో నిర్వికల్పో నిరంజనో నిరా

ఖ్యాత శ్శుద్ధో దేవ ఏకో నారాయణః, న ద్వితీయోఽస్తి కశ్చిత్, నసమానాధిక ఇత్యసగ్ంశయం పరమార్థతో యఏవం వేద సకలబంధాంశ్ఛిత్వా మృత్యుం తీర్త్వా స ముక్తో భవతి స ముక్తో భవతి, య ఏవం విదిత్వా సదా త ముపాస్తే పురుష స్సనారాయణో భవతి స నారాయణో భవతీ త్యుపనిషత్ [6] (ఇత్యథర్వణ మహానారాయణోపనిషది పరబ్రహ్మణ స్సాకార నిరాకార స్వరూప నిరూపణం నామ ద్వితీయోఽధ్యాయః)

తా . వాగ్గోచరముకాని అనంత దివ్యతేజోరాశ్యాకారుడగును సమస్త అవిద్యాండవ్యాపకుడగును అతడు అనంత మహామాయా విలాసములకధిష్ఠానమైన విశేష నిరతిశయా ద్వైతపరమానందలక్షణుడైన పరబ్రహ్మ విలాస విగ్రహుడగును ఇతని ఒక్కొక్క రోమకూపాంతరములనుండి అనంతకోటి బ్రహ్మాండములు స్థావరములు పుట్టును ఆ అన్ని అండములందును ఒక్కొక్క నారాయణావతారము పుట్టును నారాయణునినుండి హిరణ్యగర్భుడు పుట్టును నారాయణునుండి అండవిరాట్‌స్వరూపము పుట్టును నారాయణునుండి అఖిలలోక స్రష్టలైన ప్రజాపతులు ఏకాదశ రుద్రులు అఖిలలోకములు ఇంద్రుడు సర్వదేవతలు ద్వాదశాదిత్యులు సర్వవసువులు ఋషులు సర్వభూతములు సర్వఛందస్సులు అన్నీ పుట్టును నారాయణునివలననే ప్రవర్తించును నారాయణునియందే లీనమగును నిత్యుడు అక్షరుడు పరముడు స్వరాట్టు నారాయణుడే. బ్రహ్మ శివుడు ఇంద్రుడు దిక్కులు విదిక్కులు కాలము అఖిలమైన కర్మము మూర్తా మూర్తములు సర్వకారణములు సర్వకార్యములు తదుభయవిలక్షణుడు నారాయణుడు పరంజ్యోతి స్వప్రకాశమయుడు బ్రహ్మానందమయుడు నిత్యుడు నిర్వికల్పుడు నిరంజనుడు నిరాఖ్యాతుడు శుద్ధుడు దేవుడు ఏకోనారాయణుడు రెండవవాడెవడునులేడు సమానుడులేడు అధికుడునులేడు అని నిస్సంశయముగా పరమార్థమున ఎవడెరుగునో వాడు సర్వబంధములను ఛేదించి మృత్యువును తరించి ముక్తుడగును ఎవడిట్లు తెలిసికొని ఎల్లపుడు నతని నుపాసించునో ఆ పురుషుడు నారాయణుడగును అని ఉపనిషత్తు

# తృ తీ యో౽ ధ్యా యః (పూర్వకాండః)

మం శ్లో॥ఓం అథభాత్ర స్తథేతి హోవాచ, భగవన్ దేశిక పరమతత్త్వజ్ఞ సవిలాస మహామూలావిద్యోదయక్రమః కథితః, తథా ప్రపంచోత్పత్తిక్రమః కీదృశో భవతి, విశేషేణ కథనీయః, తస్య తత్వం వేదితుమిచ్ఛామి, తథేత్యుక్త్వా గురురిత్యువాచ, తథాఽనాది సర్వప్రపంచో దృశ్యతే నిత్యోఽ నిత్యోవేతి సగ్ంశయతే, ప్రపంచోఽపి ద్వివిధః విద్యా

ప్రపంచశ్చా విద్యాప్రపంచ శ్చేతి, విద్యాప్రపంచస్య నిత్యత్వగ్ం సిద్ధమేవ, నిత్యానంద చిద్విలాసాత్మకత్వాత్, అథ చ శుద్ధ బుద్ధ ముక్త సత్యానందస్వరూపత్వాచ్చ, అవిద్యా ప్రపంచస్య నిత్యత్వమనిత్యంవా కథమితి [1]

తా :- అంతట శిష్యుడు 'హే భగవన్! దేశిక! పరమతత్త్వజ్ఞ! సవిలాస! మహామూలా విద్యోదయ క్రమము చెప్పితిరి. అట్లే ప్రపంచోత్పత్తి క్రమమెట్టిదో విశేషించి చెప్పదగినది. దాని తత్వము నెరుగగోరుచున్నాను.' అనగా గురువట్లే అని ఇట్లు చెప్పెను. అట్టి సర్వ ప్రపంచము అనాదిగా కన్పడుచున్నది. అది నిత్యమా? అనిత్యమా? అని సంశయము కల్గుచున్నదిగదా. ప్రపంచము రెండు విధములు. విద్యా ప్రపంచము, అవిద్యా ప్రపంచము అని. విద్యా ప్రపంచము నిత్యమన్నది సిద్ధమే, నిత్యానందచిద్విలాసాత్మకము కనుక, శుద్ధ, బుద్ధ, ముక్త, సత్యానంద స్వరూపము కనుకను. ఇక అవిద్యాప్రపంచమునకు అనిత్యత్వమో, నిత్యత్వమో ఎట్లనిన—

మం. శ్లో॥ ప్రవాహతో నిత్యత్వం వదంతి కేచన, ప్రళయాదికగ్ం శ్రూయమాణత్వాద నిత్యత్వం వదంత్యన్యే, ఉభయ న్న భవతి, పునః కథమితి, సంకోచ వికాసాత్మక మహామాయా విలాసాత్మక ఏవ సర్వోఽప్య విద్యావిలాసత్వాత్, తత్కథమితి, ఏకమేవాద్వయం బ్రహ్మ, నేహ నానాస్తి కించన, తస్మా ద్బ్రహ్మవ్యతిరిక్తగ్ం సర్వం బాధిత మేవ, సత్యమేవ పరం బ్రహ్మ, సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ, తతస్సవిలాసమూలా విద్యోపసగ్ంహార క్రమః కథ మితి, అత్యాదర పూర్వక మతి హర్షేణ దేశిక ఉపదిశతి, చతుర్యుగ సహస్రాణి బ్రహ్మణో దివసం భవతి, తావతా కాలేన పున స్తస్య రాత్రిర్భవతి, ద్వే అహోరాత్రీ ఏకం దినం భవతి, తస్మి న్నేకస్మి న్దినే అసత్య లోకానాముదయస్థితిలయా జాయంతే, పంచదశ దినాని పక్షోభవతి, పక్షద్వయం మాసో భవతి, మాసద్వయ మృతుర్భవతి, ఋతుత్రయ మయనం భవతి, అయనద్వయం వత్సరో భవతి, వత్సరశతం బ్రహ్మమానేన బ్రహ్మణః పరమాయుః ప్రమాణమ్, తావత్కాల స్తస్య స్థితి రుచ్యతే, స్థిత్యంతే అండవిరాట్పురుషః స్వాగ్ంశగ్ం హిరణ్యగర్భమభ్యేతి, హిరణ్య గర్భస్య కారణం పరమాత్మాన మణ్డపరిపాలకం నారాయణమభ్యేతి, పునర్వత్సరశతం తస్య ప్రళయో భవతి [2]

తా : ప్రవాహమువలె నిత్యత్వమును కొందరు చెప్పెదరు. ప్రళయాదికము వినబడుచున్నందున అనిత్యమని కొందరు చెప్పుదురు. ఉభయమునుకాదు. ఇక ఎట్లన - సర్వమున్ను సంకోచ, వికాసాత్మకమైన మహామాయా విలాసాత్మకమే, అవిద్యావిలాసము కనుక. అదెట్లన- అద్వయమైన బ్రహ్మ ఏకమే ఉన్నది. ఇక్కడ మరేదియు నానాకారములులేదు. కాన బ్రహ్మవ్యతిరిక్తమైన సర్వమును బాధితమే, పరబ్రహ్మ సత్యము బ్రహ్మసత్యము, జ్ఞానము,

అనంతమును అతనినుండి సవిలాసమూలంమైన అవిద్యోపసంహారక్రమమెట్టిన - దేశికుడు అత్యాదరపూర్వకముగా అతిహర్షముతో ఉపదేశించుచున్నాడు. నాల్గువేల యుగములు బ్రహ్మకు దినమగును. అంత ప్రమాణమే రాత్రియును. రెండు కలిసిన దినమగును. ఆ ఒక్కరోజులో సత్యలోకమువరకు అన్నిటికి ఉదయ, స్థితి లయములు జరుగును. పదేను దినములు పక్షము. రెండు పక్షము లొక మాసము. రెండు మాసము లొక ఋతువు. మూడు ఋతువులు ఒక అయనము. రెండయనములు ఒక సంవత్సరము. బ్రహ్మ మానమున వందేండ్లు బ్రహ్మకు పరమాయువు. అతవి స్థితి అంతకాలమే. స్థిత్యంతమున అండ విరాట్పురుష స్వాంశమును హిరణ్యగర్భుని చేరును. హిరణ్యగర్భునికి కారణమైన, పరమాత్మయు, అండపరిపాలకుడునైన నారాయణుని చేరును. మరల వందేళ్ళు అతనికి ప్రళయమగును.

మం.శ్లో॥తదా జీవా స్సర్వే ప్రకృతౌ ప్రలీయంతే, ప్రళయే సర్వశూన్యం భవతి, తస్య బ్రహ్మణః స్థితిప్రళయావాది నారాయణస్యాగ్ంశేనావతీర్ణస్యాణ్డాండ పరిపాలకస్య మహా విష్ణో రహోరాత్ర సంజ్ఞికౌ, తే అహోరాత్రే ఏకం దివం భవతి, ఏవం దిన పక్ష మాస సంవత్సరాది భేదాచ్చ తదీయమానేవ శతకోటి వత్సరకాల స్తస్య స్థితి రుచ్యతే, స్థిత్యంతే స్వాగ్ంశం మహావిరాట్పురుష మభ్యేతి, తత స్సావరణం బ్రహ్మండం వినాశ మేతి, బ్రహ్మండావరణం వినశ్యతి, తద్ధి విష్ణోఃస్వరూపమ్, తస్య తావత్ ప్రళయో భవతి, ప్రళయే సర్వశూన్యంభవతి, అండపరిపాలక మహావిష్ణోః స్థితి ప్రళయావాది విరాట్పురుషస్యాహోరాత్ర సంజ్ఞికౌ, తే అహోరాత్రీ ఏకం దినం భవతి ఏవం దిన పక్ష మాస సంవత్సరభేదాచ్చ, తదీయమానేన శతకోటివత్సర కాల స్తస్య స్థితిరుచ్యతే [౩]

తా:- అప్పుడు జీవులందరు ప్రకృతియందు లీనమగుదురు. ప్రళయమున సర్వశూన్యమగును. ఆ బ్రహ్మయొక్క స్థితి ప్రళయములు ఆదినారాయణునియొక్క అంశచే అవతరించిన, అణ్డాండపరిపాలకుడైన మహావిష్ణువుయొక్క అహోరాత్రములు. ఆ అహోరాత్రములొక దినము. ఇట్లే విష్ణువునకును దినపక్షమాస ఋతుసంవత్సరములు. ఆయన మానముచే శతకోటివత్సరములకాలము ఆయన స్థితియుండును. స్థిత్యంతమున స్వాంశమైన మహావిరాట్పురుషుని చేరును. అంతట సావరణ బ్రహ్మాండ వినాశమగును. బ్రహ్మాండావరణము నశించును. అది విష్ణువుయొక్క స్వరూపము. అతనికిన్ని ప్రళయమంతే ప్రమాణముండును. ప్రళయమున సర్వశూన్యమగును. అండపరిపాలక మహావిష్ణువుయొక్క స్థితి ప్రళయములు ఆదివిరాట్పురుషునికి అహోరాత్రములు, ఆ అహోరాత్రములు ఒక దినము. ఇట్లే దినపక్ష మాస సంవత్సరములగును. అతని స్థితియు అతని మానముచే శతకోటి సంవత్సరములకాలమే.

మం.శ్లో॥స్థిత్యంతే ఆదివిరాట్పురుషః స్వాగ్ంశం మాయోపాధిక నారాయణమభ్యేతి తస్య

విరాట్పురుషస్య యావత్థ్సితికాల స్తావత్ ప్రళయో భవతి, ప్రళయే సర్వశూన్యం భవతి, విరాట్స్థితి ప్రళయౌ మూలావిద్యాండపరిపాలక స్యాదినారాయణ స్యాహోరాత్ర సంజ్ఞికౌ, తే అహోరాత్రే ఏకం దినం భవతి, ఏవం దిన పక్ష మాస సంవత్సర భేదాచ్చ, తదీయ మానేన శతకోటివత్సరకాల స్తస్య స్థితి రుచ్యతే, స్థిత్యంతే త్రిపాద్విభూతి నారాయణ స్వేచ్ఛావశా న్నిమేషో జాయతే, తస్మా న్మూలావిద్యాండస్య సావరణస్య విలయో భవతి, తత స్సవిలాసా మూలావిద్యా సర్వకార్యోపాధి సమన్వితా సదసద్విలక్షణా నిర్వాచ్య లక్షణ శూన్యావిర్భావ తిరోభావాత్మికానాద్యఖిల కారణకారణానంత మహామాయా విశేషణ విశేషితా పరమసూక్ష్మమూలకారణ మవ్యక్తం విశతి, అవ్యక్తం విశే ద్బ్రహ్మణి, నిరింధనో వైశ్వానరో యథా, తస్మాన్మాయోపాధిక ఆదినారాయణ స్తథా స్వస్వరూపం భజతి, సర్వే జీవాశ్చ స్వస్వరూపం భజంతే, యథా జపాకుసుమ సాన్నిధ్యా ద్రక్త స్ఫటిక ప్రతీతిః, తదభావే శుద్ధస్ఫటిక ప్రతీతిః, బ్రహ్మణోఽపి మాయోపాధివశాత్సగుణపరిచ్ఛిన్నాది ప్రతీతిః, ఉపాధివిలయాన్ని ర్గుణనిరవయవాది ప్రతీతిరిత్యుపనిషత్ [4] (ఇత్యథర్వణ మహా నారాయణోపనిషది మూలావిద్యాప్రళయ స్వరూప నిరూపణం నామ తృతీయోఽధ్యాయః)

తా:- స్థిత్యంతమున ఆదివిరాట్పురుషుడు స్వాంశమైన మాయోపాధిక నారాయణునిచేరును. ఆ విరాట్పురుషుని స్థితికాలమెంతో అంతే ప్రళయకాలమున్ను. ప్రళయమున సర్వశూన్యమగును. విరాట్టుని స్థితి ప్రళయములు మూలావిద్యాండ పరిపాలకుడైన ఆదినారాయణునకు అహోరాత్రములు. ఆ అహోరాత్రములొక దినమగును. ఇట్లే దిన పక్ష మాసర్తు సంవత్సరములు. ఆయన స్థితి ఆయన మానముచే శతకోటి సంవత్సరములు. స్థిత్యంతమున త్రిపాద్విభూతి నారాయణునియొక్క ఇచ్ఛావశమున నిమేషమగును. దానితో సావరణమైన మూలావిద్యాండముయొక్క విలయమగును. అంతట సవిలాసమైన మూలావిద్య సర్వకార్యోపాధి సమన్వితయై, సదసద్విలక్షణయై నిర్వాచ్యలక్షణశూన్యయై, ఆవిర్భావ తిరోభావాత్మికయై, అనాద్యఖిలకారణ కారణ అనంతమహామాయా విశేషణ విశేషితయై పరమసూక్ష్మమూల కారణమైన అవ్యక్తమును చేరును. అవ్యక్తము బ్రహ్మనుచేరును. ఇంధనములేని అగ్నివలె, మాయోపాధికుడైన ఆదినారాయణుడు స్వస్వరూపము పొందును. జీవులందరును స్వస్వరూపమునందుదురు. మంకెనపువ్వు దగ్గరగానున్నప్పుడు స్ఫటికమణి ఎర్రగానైనట్లుగా, అది లేనప్పుడు తెల్లగానున్నట్లుగా, బ్రహ్మకుకూడ మాయోపాధివశమున సగుణ, పరిచ్ఛిన్నాది ప్రతీతికల్గును; ఉపాధిపోయినంతనే నిర్గుణ నిరవయవాది ప్రతీతి కల్గును. అని ఉపనిషత్తు. ఇది తృతీయాధ్యాయము.

# చతుర్థోఽధ్యాయః (పూర్వకాండః)

మం.శ్లో॥ఓం తత స్తస్మాన్నిర్విశేష మతి నిర్మలం భవతి, అవిద్యాపాదమతిశుద్ధం భవతి, శుద్ధ బోధా నందలక్షణకైవల్యం భవతి, బ్రహ్మణః పాదచతుష్టయం నిర్విశేషం భవతి. అఖండ లక్షణానంత పరిపూర్ణ సచ్చిదానంద స్వప్రకాశం భవతి, అద్వితీయ మనీశ్వరం భవతి, అఖిలకార్య కారణస్వరూపమ్, అఖండ చిద్ఘనానందస్వరూపమ్, అతిదివ్య మంగళాకారమ్, నిరతిశయానంద తేజోరాశి విశేషమ్, సర్వపరిపూర్ణానంద చిన్మయ స్తంభాకారమ్, శుద్ధ బోధానంద విశేషాకారమ్, అనంతచిద్విలాస విభూతి సమష్ట్యాకారమ్, అద్భుతానందాశ్చర్య విభూతి విశేషాకారమ్, అనంతపరిపూర్ణానందదివ్య సౌదామనీ నిచయాకారమ్, ఏవ మాకార మద్వితీయా ఖండానంద బ్రహ్మస్వరూపం నిరూపితమ్ [1]

తా:- అంతట అతనికన్న విశేషములేనందున అతినిర్మలమగును. అవిద్యాపాదము అతిశుద్ధమగును. శుద్ధ బోధానందలక్షణ కైవల్యమగును. బ్రహ్మయొక్క నాల్గుపాదములున్ను విశేషములేనివి (సమమైనవి) అగును. అఖండ లక్షణము, అనంతపరిపూర్ణము, సచ్చిదానంద స్వప్రకాశమగును. అద్వితీయము, అనీశ్వరము అగును. అఖిలకార్యకారణ స్వరూపము. అఖండచిద్ఘనానంద స్వరూపము. అతిదివ్యమంగళాకారము, నిరతిశయ ఆనందతేజోరాశి విశేషము, సర్వ పరిపూర్ణానంద చిన్మయస్తంభాకారము, శుద్ధబోధానంద విశేషాకారము, అనంతచిద్విలాస విభూతిసమష్ట్యాకారము, అద్భుతానంద ఆశ్చర్యవిభూతి విశేషాకారము, అనంతపరిపూర్ణ ఆనంద దివ్యసౌదామనీ నిచయాకారము, అగును. ఇట్టి ఆకారముకల అద్వితీయానంద బ్రహ్మస్వరూపము నిరూపితమైనది.

మం.శ్లో॥అథ ఛాత్రో వదతి, భగవన్పాదభేదాదికం కథమ్, కథ మద్వైతస్వరూపమితి నిరూపితమ్, దేశికః పరిహరతి.—విరోధో న విద్యతే. బ్రహ్మాద్వైతమేవ సత్యమ్, తథైవోక్తంచ బ్రహ్మ భేదో నకథితః, బ్రహ్మవ్యతిరిక్తం నకించి దస్తి, పాదభేదాదికథనం తు బ్రహ్మ స్వరూపకథన మేవ, తదేవోచ్యతే పాదచతుష్ట యాత్మకం బ్రహ్మ, తత్రైకమవిద్యాపాదమ్, పాదత్రయ మమృతం భవతి, శాఖాంతరోపనిషత్స్వరూపమేవ నిరూపితమ్. తమసస్తు పరంజ్యోతిః పరమానందలక్షణమ్, పాదత్రయాత్మకం బ్రహ్మకైవల్యం శాశ్వతం పరమితి, వేదాహమేతం పురుషం మహాంతం, ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్, త మేవం విద్వా

నమృత ఇహభవతి, నాన్యః పంథా విద్యతేఽయనాయ, సర్వేషాం జ్యోతిషాం జ్యోతి స్తమనః పరముచ్యతే, సర్వస్యధాతార మంచిత్యరూప మాదిత్యవర్ణం పరంజ్యోతి స్తమస ఉపరి విభాతి, యదేక మవ్యక్త మనంతరూపం విశ్వం పురాణం తమసః పరస్తాత్, తదే వర్తం తదు సత్యమాహు స్తదేవసత్యం తదేవ బ్రహ్మపరమం విశుద్ధమ్, కథ్యతే తమశ్శబ్దేనా విద్యా, పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి, త్రిపాదూర్ధ్వ ఉదై త్పురుషః, పాదోస్యేహా భవాత్పునః, తతో విష్వ జ్వ్యక్రామత్, సాశనానశనే అభి, విద్యానంద తురీయాఖ్య పాదత్రయ మమృతం భవతి [2]

తా:- అంతట శిష్యుడడిగినాడు- భగవన్! పాదభేదాదికమెట్లు? అద్వైతస్వరూపమెట్లు నిరూపించబడినది? అని. దేశికుడు పరిహరించుచున్నాడు. విరోధములేదు. బ్రహ్మ అద్వైతమే. సత్యము. అట్లే చెప్పబడినది. బ్రహ్మభేదము చెప్పబడలేదు. బ్రహ్మవ్యతిరిక్తమైనదేమియులేదు. పాదభేదాదికథనము బ్రహ్మస్వరూప కథనమే. అదే చెప్పబడినది. బ్రహ్మపాదచతుష్టయాత్మకము. అందొకటి అవిద్యాపాదము, పాదత్రయము అమృతము. శాఖాంతరోపనిషత్స్వరూపమే నిరూపించబడినది. తమస్సునకు పరమైన జ్యోతి పరమానందలక్షణము, పాదత్రయాత్మకమైన బ్రహ్మకైవల్యము, శాశ్వతము- అని. మహత్తు. ఆదిత్యవర్ణుడు. తమస్సునకు పరమైన యీ పురుషుని నేనెరుగుదును. ఈ పురుషునీరీతిగా తెలిసినవాడు - విద్వాంసుడు, ఇక్కడ అమృతుడగును. మోక్షమునకు మరొకదారిలేదు. ఆ ఆత్మ అన్ని తేజస్సులకు తేజస్సు, తమస్సునకు పరము, జగత్తునకు స్రష్ట, అచింత్యరూపము. ఆదిత్యవర్ణముకల, పరంజ్యోతి తమస్సునకు పైభాగమందు ప్రకాశించుచున్నది. ఏది అవ్యక్తము, అనంతరూపము, విశ్వరూపము, పురాతనము, అవిద్యకు పరముగా ఉన్నదో, దానినే ఋతము, సత్యము అందురు. అదే సత్యము. అదే పరమము, విశుద్ధమైన బ్రహ్మము. ఈ ప్రకార మున తమ శబ్దముచే అవిద్య చెప్పబడినది. ఇతని ఒక పాదము విశ్వభూతములును, మూడు పాదములు ద్యులోకమున ఉన్నవి. మూడు పాదములూర్ధ్వముగా పురుషుడుండెను. ఇక్కడ ఒక పాదముండెను. దానితో అంతయు నాక్రమిం చెను. అశనము, అనశనము కలవాడు. పాదత్రయమనగా - విద్యా, ఆనంద, తురీయాఖ్యములు, అమృతములు.

మం. శ్లో॥ అవశిష్ట మవిద్యాశ్రయమితి, ఆత్మారామస్యాది నారాయణస్య కీదృశావున్మేష నిమేషా తయోః స్వరూపం కథ మితి, గురుర్వదతి, పరాగ్దృష్టిరున్మేషః, ప్రత్య గ్దృష్టి ర్నిమేషః, ప్రత్యగ్దృష్ట్యా స్వస్వరూప చింతనమేవ నిమేషః, పరాగ్దృష్ట్యా స్వస్వరూపచింతనమేవో న్మేషః, యావ దున్మేషకాల స్తావన్నిమేషకాలో భవతి, అవిద్యాయా స్థితి రున్మేషకాలే, నిమేషకాలే తస్యాః ప్రళయో భవతి, యథా ఉన్మేషో జాయతే తథా చిరం తనాతి సూక్ష్మ వాసనాబలా త్పునర విద్యాయా ఉదయో భవతి, యథాపూర్వ మవిద్యాకార్యాణి జాయంతే,

కార్యకారణోపాధిభేదా జ్జీవేశ్వర భేదోఽపి దృశ్యతే, కార్యోపాధి రయం జీవః, కారణో పాధి రీశ్వరః, ఈశ్వరస్య మహామాయా తదాజ్ఞావశవర్తినీ తత్సంకల్పాను సారిణీ [3]

తా:- మిగిలినది అవిద్యాశ్రయమని. ఆత్మారాముడైన ఆదినారాయణునియొక్క ఉన్మేషనిమేషములెట్టివి? వాటి స్వరూపమెట్లు? ప్రత్యగ్దృష్టిచే స్వస్వరూపచింతనమే ఉన్మేషము. ఉన్మేషకాలమెంతో నిమేషకాలమునంతే. ఉన్మేష కాలమున అవిద్యాస్థితి ఉండును. నిమేషకాలమున ఆ అవిద్యకు ప్రళయముకల్గును. ఎట్లున్మేషము కల్గునో అట్లే చిరం తనమైన అతిసూక్ష్మవాసనాబలమువలన తిరిగి అవిద్యయొక్క ఉదయమగును. పూర్వమైనట్లే అవిద్యాకార్యములు పుట్టును. కార్య కారణోపాధిభేదమున జీవేశ్వరభేదము కనబడును. కార్యోపాధికలవాడే ఈ జీవుడు. కరణోపాధికలవాడు ఈశ్వరుడు. ఈశ్వరునియొక్క మహామాయ తదాజ్ఞానువర్తిని, తత్సంకల్పానుసారిణియును.

మం.శ్లో॥ వివిధా నంతమహామాయా శక్తిసంసేవితా, అనంతమహామాయాజాల జననమందిరా, మహావిష్ణోః క్రీడాశరీరరూపిణీ, బ్రహ్మాదీనా మగోచరా, ఏతాం మహామాయాం తరంత్యేవ, యే విష్ణు మేవ భజంతి, నాన్యే తరంతి కదాచన వివిధోపాయై రపి, అవిద్యాకార్యాణ్యంతః కరణా న్యతీత్య కాలానను తాని జాయంతే, బ్రహ్మచైతన్యం తేషు ప్రతిబింబితం భవతి, ప్రతిబింబా ఏవ జీవా ఇతి కథ్యంతే, అంతఃకరణోపాధి కా స్సర్వే జీవా ఇత్యేవం వదంతి, మహాభూతోత్థ సూక్ష్మాంగోపాధికా స్సర్వే జీవా ఇత్యేకే వదంతి, బుద్ధిప్రతిబింబితచైతన్యం జీవా ఇత్యపరే మన్యంతే, ఏతేషాముపాధినానాత్వమేవ భేదో నవిద్యతే, సర్వపరిపూర్ణో నారాయణ స్త్వనయా నిజయా క్రీడతి స్వేచ్ఛయా సదా, తద్వదవిద్యమానఫల్గువిషయ సుఖాశయా స్సర్వే జీవాః ప్రధావన్త్య సారసంసారచక్రే, ఏవ మనాది పరంపరా వర్తతే, అనాదిసంసార విపరీత భ్రమాత్ ఇత్యుపనిషత్ [4] (ఇత్యథర్వణశాఖాయాం త్రిపాద్విభూతిమహానారాయణోపనిషది మహామాయాతీతా ఖండాద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మణః పరమతత్వస్వరూప నిరూపణం నామ చతుర్థోఽధ్యాయః పూర్వకాండః, సమాప్తః)

తా:- వివిధ అనంతమహామాయాశక్తి సంసేవిత, అనంతమహామాయాజాలమునకు పుట్టిల్లు, మహావిష్ణువునకు క్రీడాశరీరరూపిణి, బ్రహ్మాదులకు గోచరముకానిది. ఎవరు విష్ణువునే సేవింతురో, వారు ఈ మహామాయను తరింతురు. ఇతరులు వివిధోపాయములచేతనన్ను తరింపలేరు. అవిద్యాకార్యములు అంతఃకరణముల నతిక్రమించి కాలమునననుసరించి పుట్టును. వాటియందు బ్రహ్మచైతన్యము ప్రతిబింబితమగును. ఆ ప్రతిబింబములే జీవులని చెప్పబడుదురు. అంతః కరణో పాధికులందరు జీవులే అని కొందరు చెప్పుదురు. బుద్ధి ప్రతిబింబిత చైతన్యమే జీవులని మరికొందరు తలంతురు. ఈ జీవులకు ఉపాధి నానాత్వమే. కాని భేదములేదు; సర్వపరిపూర్ణుడైన నారాయణుడే నిజమైన స్వేచ్ఛతో ఎల్లపుడు

క్రీడించుచుండును. అట్లే. లేని, అసారమైన విషయ సుఖములందు ఆశయములుకల జీవులందరు అపార సంసార చక్రమున పరువులెత్తుచుందురు. ఇట్లు అనాది పరంపర ప్రవర్తించుచున్నది. అనాది సంసార విపరీత భ్రమపలన. ఇది ఉపనిషత్తు. పూర్వకాండ సమాప్తము.

# పంచమో౽ధ్యాయః (ఉత్తర కాండః)

మం.శ్లో॥ హరిః ఓం. అథశిష్యోవదతి గురుం భగవంతం నమస్కృత్య భగవన్సర్వాత్మనా నష్టాయా అవిద్యాయాః పున రుదయః కథమ్, సత్యమేవేతి గురు రితి హోవాచ? ప్రావృట్కాల ప్రారంభే యథా మండూకాదీనాం ప్రాదుర్భావః, తద్వత్సర్వాత్మనా నష్టాయా అవిద్యాయా ఉన్మేష కాలే పున రుదయో భవతి, భగవ న్కథం జీవానామనాది సగ్ంసార భ్రమః. తన్నివృత్తి ర్వా కథ మితి కోవా మోక్షమార్గ స్వరూపం చ, మోక్షసాధనం కథ మితి కోవా మోక్షోపాయః, కీదృశం మోక్షస్వరూపమ్, కావా సాయుజ్య ముక్తిః, ఏతత్సర్వం తత్త్వతః కథసీయ మితి, అత్యాదరపూర్వక మతి హర్షేణ శిష్యం బహూకృత్య గురుర్వదతి, శ్రూయతాగ్ం సావధానేన [1]

తా:- అంతట భగవంతుడైన గురుని నమస్కరించి శిష్యుడన్నాడు. హే భగవన్! పూర్తిగా (సర్వాత్మనా) నశించిన అవిద్య మరలనెట్లు పుట్టినది? గురువు - సత్యమే అని యిట్లు చెప్పెను. వర్షాకాల ప్రారంభమున కప్పలు పుట్టునట్లుగా సర్వాత్మనా నశించిన అవిద్య ఉన్మేషకాలమున మరల పుట్టును. భగవాన్! జీవులకు అనాది సంసార భ్రమ మెట్లు? దాని నివృత్తి యెట్లు? మోక్షమార్గ స్వరూపమేది? మోక్షసాధనమేది? మోక్షోపాయమేది? మోక్షస్వరూపమెట్టిది? సాయుజ్య ముక్తియేది? ఇవంతయు నాకు తత్త్వతః చెప్పదగినది. అని శిష్యుడడుగగా గురువు అత్యాదరపూర్వకముగా అతి హర్షముతో శిష్యుని బహూకరించి చెప్పుచున్నాడు. సావధానముగా వినుము.

మం.శ్లో॥కుత్సితానంతజన్మజన్మాభ్యస్తా త్యంతోత్కృష్ట వివిధ విచిత్రానంత దుష్కర్మ వాసనా జాల విశేషైర్దేహాత్మ వివేకో న జాయతే, తస్మా దేవ దృఢతరదేహాత్మ భ్రమో భవతి, అహ మజ్ఞః కించిద్ జ్ఞో౽హ మహం జీవో౽హ మత్యంతదుఃఖా కారో౽హ మనాది సంసారీతి భ్రమవాసనాబలా త్సగ్ంసార ఏవ ప్రవృత్తి స్తన్నివృత్త్యుపాయః కదాపి న విద్యతే, మిథ్యా భూతాన్ స్వప్నతుల్యా న్విషయభోగా నను భూయ వివిధా న సంఖ్యా నతి దుర్లభా న్మనోరథా ననవరతమాశాన్యమాన అతృప్త స్సదా పరిధావతి, వివిధ విచిత్ర

స్థూలసూక్ష్మోత్కృష్ట నికృష్టానంతదేహా న్పరిగృహ్యాత త్తద్దేహ విహిత వివిధ విచిత్రా నేకశుభాశుభ ప్రారబ్ధ కర్మాణ్యనుభూయ త త్తత్కర్మఫల వాసనాజాల వాసితాంతః కరణానాం పునః పున స్తత్కర్మ ఫలవిషయ ప్రవృ త్తి రేవ జాయతే, సగ్ంసార నివృ త్తి మార్గ ప్రవృ త్తి రపి న జాయతే, తస్మాదనిష్టమేవేష్టమివ విభాతి, ఇష్టమేవానిష్ట మివ భాతి॰ అనాది సగ్ంసార విపరీత భ్రమాత్, తస్మా త్సర్వేషాం జీవానా మిష్టవిషయే బుద్ధి స్సుఖబుద్ధి ర్దుఃఖబుద్ధిశ్చ భవతి, పరమార్థత స్త్వబాధిత బ్రహ్మ సుఖవిషయ ప్రవృ త్తి రేవనజాయతే[2]

తా :- కుత్సితమైన అనంతమైన జన్మ జన్మాభ్య స్తములైన అత్యంత ఉత్కృష్ట వివిధ విచిత్ర అనంత దుష్కర్మ వాసనాజాలవిశేషములచే దేహాత్మ వివేకముకలుగదు. అందుచేతనే గట్టిగా దేహాత్మ భ్రమకల్గును. నేను అజ్ఞుడను, కించిద్‌జ్ఞుడను, జీవుడను, అత్యంత దుఃఖాకారుడను, అనాది సంసారిని నేను, అను భ్రమవాసనా బలము వలన సంసారమందే ప్రవృ త్తి కల్గును. దానికి నివృత్త్యుపాయము ఎన్నటికిని కలుగదు. మిథ్యాభూతములు, స్వప్న తుల్యములు నైన విషయభోగములననుభవించి, వివిధములు, అసంఖ్యాకములు, అతిదుర్లభములునైన మనోరథములను కోరుచున్న వారై తృ ప్తిలేనివారై ఎల్లపుడు పరువులెత్తును. వివిధములు, విచిత్రములు. స్థూల సూక్ష్మ ఉత్కృష్ట, నికృష్టములైన అనంతదేహములను పరిగ్రహించి, ఆయా దేహములందు విహితములైన, విచిత్రములైన అనేక శుభాశుభ ప్రారబ్ధ కర్మలననుభవించి, ఆయా కర్మఫలవాసనాజాలవాసితమైన అంతఃకరణములుకలవారికి మరల మరల ఆయా కర్మ ఫల విషయ ప్రవ త్తియే కల్గును. సంసార నివృ త్తి మార్గ ప్రవృ త్తికూడ కలుగదు. అందుచే అనిష్టమే ఇష్టముగా భాసించును. ఇష్టము అనిష్టముగా భాసించును. ఇదంతా అనాది సంసార విపరీత భ్రమవలన జరుగును. కాన సర్వ జీవులకు ఇష్టవిషయమందు బుద్ధి, సుఖ బుద్ధి, దుఃఖ బుద్ధియు కల్గును. ఇక పరమార్థతః (నిజముగా) అబాధిత బ్రహ్మ సుఖ విషయ ప్రవృ త్తియేకల్గదు.

మం. శ్లో॥ తత్స్వరూపజ్ఞానాభావాత్, తత్కథ మితి న విద్యతే, కథం బంధః కథం మోక్ష ఇతి విచారా భావా చ్చ, తత్కథ మితి, అజ్ఞానప్రాబల్యాత్, కస్మా దజ్ఞాన ప్రాబల్య మితి, భ క్తిజ్ఞానవైరాగ్యవాసనాభావాచ్చ, తదభావః కథమితి, అత్యంతాంతః కరణమాలిన్య విశేషాత్ అసత్సగ్ంసారతరణోపాయః కథ మితి, దేశిక స్తమేవ కథయతి, సకల వేద శాస్త్రసిద్ధాంతరహస్యం జన్మ జన్మాభ్యస్తాత్యంతోత్కృష్ట సుకృత పరిపాకవశా త్సద్భి స్సంగో జాయతే, తస్మా ద్విధినిషేధ వివేకో భవతి, తత స్సదాచార ప్రవృ త్తిర్జాయతే, సదాచారాదఖిలదురితక్షయో భవతి, తస్మా దంతఃకరణమతి విమలం భవతి, తత స్సద్గురు

కటాక్ష మంతఃకరణమా కాంక్షతి, తస్మాత్సద్గురుకటాక్షలేశ విశేషేణ సర్వసిద్ధయ స్సిధ్యంతి సర్వబంధాః ప్రవినశ్యంతి, శ్రేయో విఘ్నా స్సర్వే ప్రళయం యాంతి, సర్వాణి శ్రేయాంసి స్వయమేవాయాంతి [3]

తా:- దాని స్వరూపజ్ఞానమే లేనందున అదెందుకు కల్గదు? బంధమెట్లు? మోక్షమెట్లు? అను విచారణయే లేనందున అదెట్లన- అజ్ఞానప్రాబల్యమున. అజ్ఞానప్రాబల్యమెట్లువచ్చెననగా-భక్తిజ్ఞాన, వైరాగ్యవాసనాఽభావమువలన. అది లేకపోవుటయెట్లన-అత్యంతము అంతఃకరణమాలిన్యమువలన. ఈ చెడు సంసారమును తరించు నుపాయమేది? దేశికుడు దానినే చెప్పుచున్నాడు. ఇది సకల వేదశాస్త్ర సిద్ధాన్తరహస్యము. జన్మజన్మలందు అభ్యస్తమైన అత్యంత ఉత్కృష్టపుణ్యపరిపాకవశమున సత్సంగముకల్గును. దానితో విధి నిషేధ వివేకముకల్గును. దానితో సదాచార ప్రవృత్తి కల్గును. సదాచారమువలన అఖిలదురితక్షయమగును. దానితో అంతఃకరణము అతివిమలమగును. అంతట అంతఃకరణము సద్గురు కటాక్షమునపేక్షించును. ఆ సద్గురు కటాక్షలేశవిశేషముచే సర్వసిద్ధులు సిద్ధించును. సర్వబంధములు నశించును. శ్రేయోవిఘ్నములన్నియుపోవును. సర్వశ్రేయస్సులు వాటంతటవే వచ్చును.

మం.శ్లో॥ యథా జాత్యంధస్య స్వరూపజ్ఞానం న విద్యతే తథా గురూపదేశేన వినా కల్పకోటి శతైరపి తత్త్వజ్ఞానం న జాయతే, తస్మాత్సద్గురుకటాక్ష లేశవిశేషేణ చిరాదేవ తత్త్వ జ్ఞానం భవతి, యదా సద్గురుకటాక్షో భవతి, తదా భగవత్కథాశ్రవణధ్యానాదౌ శ్రద్ధా జాయతే' తస్మాద్ధృదయ స్థితానాది దుర్వాసనా గ్రంథివినాశో భవతి, తతో హృదయస్థితాః కామా స్సర్వే వినశ్యంతి, తస్మాద్ధృదయ పుండరీక కర్ణికాయాం పరమాత్మా విర్భావో భవతి, తతో దృఢతరా వైష్ణవీభక్తిర్జాయతే, తతో వైరాగ్య ముదేతి, వైరాగ్యాద్బుద్ధివిజ్ఞానా విర్భావో భవతి, అభ్యాసాత్తద్ జ్ఞానం క్రమేణ పరిపక్వం భవతి, పక్వవిజ్ఞానా జ్జీవన్ముక్తో భవతి, తత శ్శుభాశుభ కర్మాణి సర్వాణి స వాసనాని నశ్యంతి. తతో దృఢతరశుద్ధసాత్త్విక వాసనయా భక్త్యతిశయో భవతి, భక్త్యతిశయేన నారాయణ స్సర్వమయ స్సర్వా వస్థాసు ప్రవిభాతి, సర్వాణి జగంతినారాయణ మయాని ప్రవిభాంతి, నారాయణ వ్యతి రిక్తం న కించిదస్తి [4]

తా :- పుట్టుగ్రుడ్డివానికి స్వరూపజ్ఞానమెట్లుండదో, అట్లే గురూపదేశములేకుండా కల్పకోటిశతములైనా తత్త్వజ్ఞానము కలుగదు. కావున సద్గురు కటాక్షలేశవిశేషముచే అచిరకాలముననే తత్త్వ జ్ఞానముకల్గును. ఎప్పుడు సద్గురు కటాక్షము కల్గునో, అప్పుడు భగవత్కథాశ్రవణధ్యానాదులందు శ్రద్ధకల్గును. దానితో హృదయస్థితమైన అనాదిదుర్వాసనా గ్రంధి వినాశమగును. అంతట హృదయమందున్న సర్వకామములు నశించును. దానితో హృదయ పుండరీకకర్ణికయందు పరమాత్మావిర్భావముకల్గును. అంతట దృఢతరమైన విష్ణుభక్తి కల్గును. అంతట వైరాగ్యము కల్గును. వైరాగ్యమువలన

బుద్ధి విజ్ఞానావిర్భావమగును. అభ్యాసమువలన ఆ జ్ఞానము క్రమముగా పరిపక్వమగును. పక్వమైన విజ్ఞానమువలన జీవన్ముక్తుడగును. దానితో వాసనతోకూడిన శుభాశుభకర్మలు సర్వము నశించును. అంతట దృఢతరమైన శుద్ధసాత్త్విక వాసనచే భక్త్యతిశయము కల్గును. భక్త్యతిశయముచే సర్వావస్థలందును సర్వమయుడగు నారాయణుడు భాసించును. సర్వజగత్తులు నారాయణమయములుగా భాసించును. నారాయణునికన్న వేరైనదేదియును లేదు.

మం.శ్లో॥ ఇత్యేతద్బుద్ధ్వా విహరత్యుపాసకస్సర్వత్ర, నిరంతర సమాధి పరంపరాభిర్జగదీశ్వరాకారా స్సర్వత్ర సర్వావస్థాసు ప్రవిభాంతి, అస్య మహాపురుషస్య క్వచిత్క్వచిదీశ్వర సాక్షాత్కారో భవతి, అస్య దేహత్యాగేచ్ఛా యదా భవతి తదా వైకుంఠపార్షదాస్సర్వే సమాయాంతి, తతో భగవద్ధ్యానపూర్వకం హృదయకమలే వ్యవస్థిత మాత్మానం స్వమంత రాత్మానం సంచింత్య సమ్యగుపచారై రభ్యర్చ్య, హగ్ంస మంత్రముచ్చరన్ సర్వాణి ద్వారాణి సంయమ్య సమ్యఙ్మనో నిరుధ్య చోర్ధ్వగేన వాయునా సహ ప్రణవేన ప్రణవాను సంధానపూర్వకం శనైశ్శనై రా బ్రహ్మరంధ్రాద్వినిర్గత్య సోఽహమితి మంత్రేణ ద్వాదశాంత స్థిత పరమాత్మాన మేకీకృత్యపంచోప చారై రభ్యర్చ్య, పునస్సోఽహమితి మంత్రేణ షోడ శాంత స్థిత జ్ఞానాత్మాన మేకీకృత్య, సమ్యగుపచారై రభ్యర్చ్య, ప్రాకృత పూర్వదేహం పరిత్యజ్య [౨]

తా:- ఇది తెలిసికొని ఉపాసకుడు సర్వత్ర విహరించును. జగదీశ్వరాకారములు నిరంతర సమాధి పరంపరలచే అన్నిచోట్ల అన్ని అవస్థలందును భాసించును. ఈ మహాపురుషుని కప్పుడప్పుడు ఈశ్వరసాక్షాత్కారమగును. ఇతనికి దేహత్యాగేచ్ఛ కలిగినపుడు వైకుంఠపారిషదులు అందరును వత్తురు. అంతట భగవద్ధ్యానపూర్వకముగా హృదయకమలమున ఉన్న ఆత్మను, తనను, అంతరాత్మను చింతించి, బాగుగా ఉపచారములచే పూజించి, హంసమంత్రము నుచ్చరించుచు సర్వద్వారములను సంయమనముచేసి బాగుగా మనస్సును నిరోధించి, ఊర్ధ్వగమైన వాయువుచే ప్రణవముతో సహ ప్రణవానుసంధానపూర్వకముగా మెల్లమెల్లగా బ్రహ్మరంధ్రమునుండి బయల్వెడలి సోహమను మంత్రముతో షోడశాంతస్థితమైన జ్ఞానాత్మను ఏకముచేసి, బాగుగా ఉపచారముచే పూజించి, ప్రాకృతమైన పూర్వదేహమును వదలి;

మం.శ్లో॥ పురఃకల్పిత మంత్రమయ శుద్ధ బ్రహ్మతేజోమయ నిరతిశయానందమయ మహావిష్ణు సారూప్యవిగ్రహంపరిగృహ్య, సూర్యమండలాంతర్గతానంత దివ్యచరణారవిందాంగుష్ఠనిర్గత నిరతిశయానందమయామరనదీ ప్రవాహమాకృష్య భావనయాఽత్ర స్నాత్వా వస్త్రాభరణా ద్యుపచారై రాత్మపూజాం విధాయ, సాక్షాన్నారాయణో భూత్వా తతో గురు

నమస్కారపూర్వకం ప్రణవగరుడం ధ్యాత్వా ధ్యానేనావిర్భూత మహాప్రణవగరుడం పంచోపచారై రారాధ్య గుర్వనుజ్ఞయా ప్రదక్షిణనమస్కార పూర్వకం ప్రణవగరుడ మారుహ్య మహావిష్ణో స్సమస్తాసాధారణచిహ్నచిహ్నితో మహావిష్ణోస్సమస్తాసాధారణ దివ్య భూషణై ర్భూషిత స్సుదర్శన పురుషం పురస్కృత్య విష్వక్సేన పరిపాలితో వైకుంఠ పార్షదైః పరివేష్టితో నభోమార్గ మావిశ్య పార్శ్వద్వయస్థితానేకపుణ్యలోకా నతిక్రమ్య తత్ర త్యైః పుణ్యపురుషై రభిపూజిత స్సత్యలోక మావిశ్య బ్రహ్మాణ మభ్యర్చ్య బ్రహ్మణాచ సత్యలోక వాసిభి స్సర్వై రభిపూజితః [6]

తా :- ఎదుట కల్పించబడిన మంత్రమయమైన, శుద్ధబ్రహ్మ తేజోమయమైన, నిరతిశయానందమయమైన, మహావిష్ణు సారూప్య విగ్రహమును పరిగ్రహించి, సూర్యమండలాంతర్గత, అనంత దివ్యచరణారవింద అంగుష్ఠమునుండి వెల్వడిన నిరతిశయానందమయమైన గంగానదీ ప్రవాహము నాకర్షించి, భావనచే అందు స్నానముచేసి, వస్త్రాభరణాది ఉపచారములచే ఆత్మపూజనుచేయవలెను. సాక్షాత్తు నారాయణుడై, తర్వాత గురునమస్కారపూర్వకముగా ప్రణవ గరుడుని ధ్యానించి, ధ్యానముచే ప్రత్యక్షమైన మహా ప్రణవగరుడుని పంచోపచారములచే ఆరాధించి, గుర్వనుజ్ఞచే ప్రదక్షిణ నమస్కారపూర్వకముగా ప్రణవగరుడు నధిరోహించి, మహావిష్ణువుయొక్క సమస్త అసాధారణచిహ్న చిహ్నితుడై, మహావిష్ణువు నసాధారణ దివ్యభూషణములచే భూషితుడై సుదర్శనపురుషుని పురస్కరించికొని, విష్వక్సేన పరిపాలితుడై, వైకుంఠపారిషదులచే పరివేష్టితుడై నభోమార్గమును ప్రవేశించి, పార్శ్వద్వయమున ఉన్న అనేక పుణ్య లోకముల నతిక్రమించి, అక్కడనున్న పుణ్యపురుషులచే పూజితుడై సత్యలోకము ప్రవేశించి, బ్రహ్మను పూజించి బ్రహ్మచేతను సత్యలోకవాసులగు అందరిచేతను పూజితుడై;

మం.శ్లో॥ శైవ మీశాన కైవల్యమాసాద్య శివం ధ్యాత్వా శిరమభ్యర్చ్య శివగణై స్సర్వై శ్శివేన చాభిపూజితో గ్రహర్షి మండలా నతిక్రమ్య సూర్యసోమమండలే భిత్వా కీలకనారాయణం ధ్యాత్వా ధ్రువమండలస్య దర్శనం కృత్వా భగవంతం ధ్రువ మభిపూజ్య తతశ్శిగ్ంశుమార చక్రం విభిద్య శిగ్ంశుమార ప్రజాపతి మభ్యర్చ్య చక్రమధ్యగతం సర్వాధారం సనాతనం మహావిష్ణు మారాధ్య తేన పూజిత స్తత ఉపర్యుపరి గత్వా పరమానందం ప్రాప్య ప్రకాశతే, తతో వైకుంఠ వాసినస్సర్వే సమాయాంతి, తాంత్సర్వాంస్తు సంపూజ్య తైస్సర్వైరభిపూజిత శ్చోపర్యుపరి గత్వా విరజానదీం ప్రాప్య తత్ర స్నాత్వా భగవద్ధ్యానపూర్వకం పునర్ని మజ్జ్య తత్రాపంచీకృతభూతోత్థ సూక్ష్మాంగం భోగసాధనం సూక్ష్మశరీరముత్సృజ్య కేవల

మంత్రమయ దివ్య తేజోమయ నిరతిశయానందమయ మహావిష్ణుసారూప్య విగ్రహం పరిగృహ్య తత ఉన్మజ్యాత్మపూజాం విధాయ ప్రదక్షిణనమస్కార పూర్వకం బ్రహ్మమయ వైకుంఠ మావిశ్య [7]

తా : శైవమైన ఈశానకైవల్యముపొంది, శివుని ధ్యానించి, శివుని పూజించి, శివగణములన్నిటిచేతను శివునిచేతను పూజితుడై, గ్రహమండలములను ఋషిమండలమునతిక్రమించి, సూర్యచంద్రమండలములను భేదించి, శింశుమార చక్రమును నారాయణుని ధ్యానించి, ధ్రువమండలదర్శనముచేసి, భగవంతుడగు ధ్రువుని పూజించి, శింశుమారచక్రమును భేదించి, శింశుమార ప్రజాపతిని పూజించి, చక్రమధ్యగతుడు సర్వాధారుడు, సనాతనుడునగు మహావిష్ణువు నారాధించి, అతనిచే పూజితుడై దానికన్న పైపైకివెళ్ళి పరమానందముపొంది ప్రకాశించును. అంతట వైకుంఠవాసులందరును వత్తురు. వారందరిని పూజించి, వారందరిచే పూజితుడై, ఇంకా పైపైకి వెళ్ళి విరజానదినిపొంది అక్కడ స్నానము చేసి, భగవద్ధ్యానపూర్వకముగా మరల మునిగి, అక్కడ అపంచీకృతభూతములచే తయారైన సూక్ష్మాంగము, భోగ సాధనమైన సూక్ష్మశరీరము వదలి, కేవలమంత్రమయ, దివ్యతేజోమయ, నిరతిశయ, ఆనందమయ మహావిష్ణు సారూప్య విగ్రహమును పరిగ్రహించి, అక్కడినుండి ఉన్మజ్జనముచేసి, ఆత్మ పూజనుచేసి, ప్రదక్షిణ నమస్కార పూర్వకముగా బ్రహ్మమయ వైకుంఠమును ప్రవేశించి,

మం.శ్లో॥ తత్రత్యా న్విశేషేణ సంపూజ్య తన్మ ధ్యేచ బ్రహ్మానందమయానంత ప్రాకార ప్రాసాద తోరణ విమానోపవనావళీభిః జ్వలచ్ఛిఖరై రుపలక్షితో నిరుపమనిత్య నిరవద్య నిరతిశయ నిరవధిక బ్రహ్మానందాచలో విరాజతే, తదుపరి జ్వలతి నిరతిశయా నంద దివ్య తేజోరాశిః, తదభ్యంతర సగ్ంస్థానే శుద్ధ బోధానందలక్షణం విభాతి, తదంతరాళే చిన్మయ వేదికా, ఆనందవేదికానందవనవిభూషితా, తదభ్యంతరే అమితతేజోరాశి స్తదుపరి జ్వలతి, పరమ మంగళాసనం విరాజతే, తత్పద్మ కర్ణికాయాం శుద్ధశేషభోగాసనం విరాజతే, తస్యో పరి సమాసీన మానందపరిపాలక మాదినారాయణం ధ్యాత్వా త మీశ్వరం వివిధోపచారై రారాధ్య ప్రదక్షిణనమస్కారా న్విధాయ తదను జ్ఞాత శ్చోపర్యుపరి గత్వా పంచవైకుంఠా నతీత్యాష్ట విరాట్కైవల్యం ప్రాప్య తగ్ం సమారాధ్యోపాసకః పరమానందం ప్రాప్తేత్యు పనిషత్ [8] (ఇత్యథర్వణమహానారాయణోపనిషది సంసారతరణోపాయ కథనద్వారా పరమ మోక్షమార్గ స్వరూప నిరూపణం నామ పంచమోఽధ్యాయః)

తా :- అక్కడివారిని విశేషముగా పూజించి, వారి మధ్యన బ్రహ్మానందమయమైన, అనంత ప్రాకార ప్రాసాద

తోరణ విమానములతోను ఉపవనములతోను, ప్రకాశించు శిఖరములతోను గుర్తింపదగినదై నిరుపమ, నిత్య, నిరవద్య, నిరతిశయ, నిరవధిక, బ్రహ్మానందాచలము ప్రకాశించును. దానిపై నిరతిశయ ఆనంద దివ్యతేజోరాశి ప్రకాశించు చుండును. దాని మధ్యనున్న సంస్థానమున శుద్ధ బోధానందలక్షణము ప్రకాశించును. దానిమధ్యలో చిన్మయవేదిక, ఆనందవనవిభూషితమగు ఆనందవేదిక, దానిమధ్యలో అమితతేజోరాశి, దానిపైన ప్రకాశించును. పరమమంగళాసనము ప్రకాశించును. దాని పద్మ కర్ణికయందు శుద్ధశేషభోగాసనము ప్రకాశించును. దానిపైన ఆసీనుడైన ఆనందపరిపాలకుడైన ఆదినారాయణుని ధ్యానించి, ఆ యీశ్వరుని వివిధోపచారములతోను ఆరాధించి, ప్రదక్షిణనమస్కారములుచేసి, ఆయన అనుజ్ఞ తీసికొని పైపైకి వెళ్ళి పంచవైకుంఠములు నతిక్రమించి అద్వవిరాట్కైవల్యముపొంది, ఆయన నారాధించి ఉపాసకుడు పరమానందముపొందునని ఉపనిషత్తు. ఇది పంచమాధ్యాయము.

# షష్ఠోఽధ్యాయః (ఉత్తర కాండః)

మం.శ్లో॥ఓం. తత ఉపాసకః పరమానందం ప్రాప్య, సావరణం బ్రహ్మాండం చ భిత్వా పరిత స్స్వమవలోక్య బ్రహ్మాండస్వరూపం నిరీక్ష్య పరమార్థత స్తత్స్వరూపం బ్రహ్మజ్ఞానేనావబుధ్య సమస్తవేదశాస్త్రేతిహాస పురాణాని సమస్తవిద్యాజాలాని బ్రహ్మాదయ స్సురా స్సర్వే సమస్తాః పరమర్షయ శ్చాండాభ్యంతర ప్రపంచైకదేశమేవ వర్ణయంత్యండస్వరూపం నజానంతి బ్రహ్మాండా ద్బహిః ప్రపంచజ్ఞానం నజానంత్యేవ, కుతోఽండాంతరాంతర్బహిః ప్రపంచజ్ఞానం దూరతో మోక్షప్రపంచజ్ఞాన మవిద్యే ప్రపంచజ్ఞానం చేతి, కథం బ్రహ్మాండ స్వరూప మితి, కుక్కుటాండాకారం మహదాది సమష్ట్యాకారమ్, అండం తపనీయ మయమ్, త ప్తజాంబూనదప్రభమ్, ఉద్యత్కోటిదివాకరాభమ్, చతుర్విధ సృష్ట్యుపలక్షితమ్. మహా భూతైః పంచభిరావృతమ్, మహదహంకృతి తమోభిశ్చ, మూల ప్రకృత్యా పరివేష్టితమ్, అండభిత్తివిశాలగ్ం సపాదకోటియోజన ప్రమాణమ్, ఏకైకావరణం తథైవ, అండ ప్రమాణం పరిత అయుతద్వయకోటియోజనప్రమాణమ్, మహామండూకాద్యనంత శక్తిభి రధిష్ఠితమ్, నారాయణక్రీడాకందుకమ్ [1]

తా :- అంతట ఉపాసకుడు పరమానందమునుపొంది, సావరణమైన బ్రహ్మాండమును భేదించి, అంతట చూచి, బ్రహ్మాండ స్వరూపమును నిరీక్షించి, పరమార్థమున దాని స్వరూపమును బ్రహ్మజ్ఞానముచే తెలిసికొని, సమస్త వేద, శాస్త్ర, ఇతిహాసపురాణములు, సమస్త విద్యాజాలములు, బ్రహ్మాదిదేవతలందరు, సమస్త పరమర్షులు, అండా

భ్యంతరముననున్న ప్రపంచముయొక్క కొంత ప్రదేశమును మాత్రమే వర్ణించెదరు. అంత స్వరూపము నెరుగరు. బ్రహ్మాండమునకు వెలుపలనున్న ప్రపంచజ్ఞానము నెరుగనే యెరుగరు. ఇక ఇతర అంత అంతర్బహిః ప్రపంచజ్ఞాన మెక్కడ? మోక్ష ప్రపంచజ్ఞానమసలే తెలియదు. బ్రహ్మాండ స్వరూపమెట్లు? అన-మహదాదిసమష్ట్యాకారము కోడిగ్రుడ్డు ఆకారములోనుండును. అంతయు బంగారుమయము. మేలిమిబంగారుకాంతికలది. ఉదయించు కోటి సూర్యుల కాంతికలది. నాల్గురకముల సృష్టికలది. పంచమహాభూతములచే ఆవృతమైనది. మహదహంకృతి తమస్సులతో ఆవృతమైనది. మూలప్రకృతిచే పరివేష్టితము. అండభిత్తి వైశాల్యము సపాదకోటి యోజనప్రమాణము, ఒక్కొక్క ఆవరణమును అట్లే ఉండును. అంతప్రమాణముచుట్టును ఇరువదివేలకోట్ల యోజనముల ప్రమాణము మహామండూకాది అనంతశక్తులచే అధిష్ఠితమైనది, నారాయణుని క్రీడాకందుకము.

మం. శ్లో॥ పరమాణువద్విష్ణులోమసు సులగ్నమ్, అదృష్టాశ్రుతవివిధవిచిత్రానంత విశేషైరుపలక్షితమ్, అస్య బ్రహ్మాండస్య సమంతతః స్థితాన్యేతాదృశాన్యనంతకోటి బ్రహ్మాండాని సావరణాని జ్వలంతి, చతుర్ముఖ పంచముఖ షణ్ముఖ సప్తముఖాష్టముఖాది సంఖ్యాక్రమేణ సహస్రావధి ముఖాంతైర్నారాయణాంశైః రజోగుణప్రధానైరేకైక సృష్టికర్తృభిరధిష్ఠితాని, విష్ణుమహేశ్వరాఖ్యైర్నారాయణాంశైస్సత్త్వతమోగుణప్రధానైరేకైక స్థితి సంహార కర్తృభిరధిష్ఠితాని, మహాజలౌఘ మత్స్యబుద్బుదానంతసంఘవద్భ్రమంతి, క్రీడాసక్తజాలక కరతలామలక బృందవత్ మహావిష్ణోః కరతలే విలసన్త్యనంతకోటి బ్రహ్మాండాని, జలయంత్రస్థ ఘటమాలికాజాలవన్మహావిష్ణోరేకైకరోమకూపాంతరేష్వనంతకోటి బ్రహ్మాండాని సావరణాని భ్రమంతి [2]

తా :- పరమాణువువలె విష్ణువుయొక్క రోమములందు బాగా లగ్నమైనది. అదృష్టమైన, అశ్రుతమైన, వివిధ విచిత్ర అనంత విశేషములచే ఉపలక్షితమైనది. ఈ బ్రహ్మాండమునకంతట ఇటువంటి అనంతకోటి బ్రహ్మాండము సావరణములు ప్రకాశించుచున్నవి. చతుర్ముఖ, పంచముఖ, షణ్ముఖ, సప్తముఖ, అష్టముఖాది సంఖ్యాక్రమమున సహస్రమువరకున్న ముఖములుకల నారాయణాంశలచే రజోగుణప్రధానులగు ఒక్కొక్క సృష్టికర్తలచేఅధిష్ఠితములు. విష్ణు, మహేశ్వరాఖ్యులగు సత్త్వతమోగుణ ప్రధానులైన నారాయణాంశలచే ఒక్కొక్క స్థితి సంహారకర్తలచే అధిష్ఠితములు. మహాజల ప్రవాహములోని మత్స్యములు, బుద్బుదముల అనంత సంఘమువలె తిరుగుచున్నవి. క్రీడాసక్తమైన బాలకము, కరతలామలకబృందమువలె మహావిష్ణువుయొక్క కరతలమున అనంతకోటి బ్రహ్మాండములు విలసిల్లుచున్నవి. జలయంత్రమునందున్న ఘటమాలికాజాలమువలె మహావిష్ణువుయొక్క ఒక్కొక్క రోమకూపాంతరము లందు అనంతకోటి బ్రహ్మాండములు సావరణములు తిరుగుచున్నవి.

మం. శ్లో॥ సమస్తబ్రహ్మాండాంతర్బహిః ప్రపంచరహస్యం బ్రహ్మజ్ఞానేనావబుధ్య వివిధ విచిత్రా

నంత పరమవిభూతి సమష్టి విశేషాన్ సమవలోక్యాశ్చర్యామృతసాగరే నిమజ్జన్నిరతిశయానంద పారావారో భూత్వా సమస్తబ్రహ్మాండజాలాని సముల్లంఘ్యామితావరిచ్ఛిన్నా నంత తమస్సాగర ముత్తీర్య మూలావిద్యా పురం దృష్ట్వా వివిధవిచిత్రానంత మహామాయా విశేషైః పరివేష్టితాం, అనంతమహామాయాశక్తి సమష్ట్యాకారా మనంతదివ్య తేజోజ్వాలా జాలై రలంకృతా మనంతమహామాయా విలాసానాం పరమాధిష్ఠాన విశేషాకారాం శశ్వదమితానందాచలోపరి, విహారిణీం మూలప్రకృతి జననీ మవిద్యాలక్ష్మీ మేవం ధ్యాత్వా వివిధోపచారై రారాధ్య సమస్త బ్రహ్మాండ సమష్టిజననీం వైష్ణవీం మహామాయాం నమస్కృత్య తయాచానుజ్ఞాత శ్చోపర్యుపరి గత్వా మహా విరాట్పదం ప్రాప, మహావిరాట్స్వరూపం కథమితి, సమస్తావిద్యాపాదకో విరాట్, విశ్వత శ్చక్షురుత విశ్వతో ముఖో విశ్వతో హస్త ఉత విశ్వత స్పాత్, సంబాహుభ్యాం నమతి సంపతత్రైః ద్యావా పృథివీ జనయన్ దేవ ఏకః [3]

తా :- సమస్త బ్రహ్మాండములలోపల-వెలుపల ప్రపంచ రహస్యమును బ్రహ్మజ్ఞానముచే తెలిసికొని, వివిధ విచిత్ర అనంత పరమవిభూతి సమష్టి విశేషములనుచూచి, ఆశ్చర్యామృతసాగరమున మునిగితేలుచు, నిరతిశయ ఆనందపారావారుడై సమస్త బ్రహ్మాండజాలములను దాటి, అమితమైన అపరిచ్ఛిన్నమైన అనంత తమస్సాగరమును దాటి, మూలావిద్యాపురమును వివిధవిచిత్ర అనంతమహామాయా విశేషములచే పరివేష్టితమైన దానిని చూచి, అనంత మహా మాయాశక్తి సమష్ట్యాకారయు, అనంతదివ్యతేజో జ్వాలాజాలములచే అలంకృతయు, అనంత మహామాయా విలాసములకు పరమధిష్ఠాన విశేషాకారయు మాటిమాటికి అమితానందాచలముపై విహరించు మూలప్రకృతి జననియగు అవిద్యాలక్ష్మిని ఇట్లు ధ్యానించి, వివిధోపచారములచే ఆరాధించి, సమస్త బ్రహ్మాండ సమష్టి జననియగు వైష్ణవి మహా మాయను నమస్కరించి, ఆమెచే అనుజ్ఞాతుడై, పైపైకి వెళ్ళి, మహావిరాట్పదమును పొందెను. మహావిరాట్స్వరూపమెట్లన, సమస్త అవిద్యాపాదకుడు విరాట్టు, అంతటను కన్నులు, ముఖములు, హస్తములు, పాదములుకలిగి, బాహువులతో భూమ్యాకాశముల నేకముచేయు ఒకే దేవుడు.

మం.శ్లో॥నసంద్పృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చ నైనమ్, హృదా మనీషా మనసాభిక్లప్తో య ఏనం విదు రమృతాస్తే భవంతి, మనోవాచామగోచర మాదివిరాట్స్వరూపం ధ్యాత్వా వివిధోపచారై రారాధ్య తదనుజ్ఞాతశ్చోపర్యుపరి గత్వా వివిధచిత్రానంత మూలా విద్యావిలాసా నవలోక్యోపాసకః పరమకౌతుకం ప్రాప అఖండపరిపూర్ణ పరమానందలక్షణ పరబ్రహ్మణ స్సమస్త స్వరూప విరోధకారిణీ, అపరిచ్ఛిన్న తిరస్కరిణ్యాకారా వైష్ణవీ

మహాయోగ మాయా మూర్తిమద్భి రంతర్మహామాయాజాలవిశేషైః పరిసేవితా, తస్యాః పుర మతికౌతుక మత్యాశ్చర్య సాగరానందలక్షణ మమృతం భవతి, అవిద్యాసాగర ప్రతిబింబిత నిత్యవైకుంఠ ప్రతివైకుంఠ మివ విభాతి, ఉపాసక స్తత్పురం ప్రాప్య యోగమాయాలక్ష్మీం ధ్యాత్వా వివిధోపచారై రారాధ్య తయా సంపూజిత శ్చానుజ్ఞాత శ్చోపర్యుపరి గత్వానంత యోగ మాయా విలాసా నవలోక్యోపాసకః పరమకౌతుకం ప్రాప, తత ఉపరిపాద విభూతివైకుంఠపుర మాభాతి [4]

తా :- ఇతని రూపము చూచుటకు నిలువదు. ఎవడును ఇతనిని కంటితో చూడలేదు. హృదయముచేతను, కోరికచేతను, మనస్సుచేతను ఊహింపబడునితని నెవరెరుగుదురో వారు అమృతులగుదురు. వాఙ్మనస్సులకగోచరుడగు ఆది విరాట్స్వరూపుని ధ్యానించి వివిధోపచారములచేతను ఆరాధించి, ఆయనచే అనుజ్ఞాతుడై పైపైకివెళ్ళి, వివిధ విచిత్ర అనంతమూలావిద్యావిలాసములను చూచి, ఉపాసకుడు పరమ కౌతుకమునుపొందెను. అఖండ పరిపూర్ణ పరమానంద లక్షణ పరబ్రహ్మయొక్క సమస్త స్వరూపములకు విరోధముచేయునట్టి, అపరిచ్ఛిన్న తిరస్కారిణ్యాకారముకల వైష్ణవ మహాయోగమాయామూర్తిమంతములైన అంతర్మహామాయాజాల విశేషములచే సేవింపబడుచున్నది. ఆమె పురము అతికౌతుకము అత్యాశ్చర్యసాగరానంద లక్షణము, అమృతముగాను ఉండును. అవిద్యాసాగర ప్రతిబింబితమైన నిత్య వైకుంఠ ప్రతి వైకుంఠమువలె ప్రకాశించును. ఉపాసకుడాపురమునుపొంది, యోగమాయాలక్ష్మిని ధ్యానించి, వివిధో పచారములచేతను ఆరాధించి, ఆమెచే పూజితుడై అనుజ్ఞాతుడై, ఇంకా పైపైకివెళ్ళి అనంతయోగమాయావిలాసములను చూచి, ఉపాసకుడు పరమ కౌతుకమునందెను. ఆ పైన పాదవిభూతి వైకుంఠపురము ప్రకాశించుచున్నది.

మం.శ్లో॥ అత్యాశ్చర్యానంత విభూతి సమష్ట్యాకారమ్, ఆనందరసప్రవాహై రలంకృతమ్, అమిత తరంగిణ్యాః ప్రవాహై రతి మంగళమ్, బ్రహ్మతేజోవిశేషాకారై రనంత బ్రహ్మవనై రభిత స్తతమ్, అనంతనిత్యముక్తై రభివ్యాప్తమ్,అనంత చిన్మయప్రాసాద జాలసంకులమ్, అనాది పాదవైకుంఠ మేవ భాతి, తన్మధ్యేచ చిదానందాచలో విభాతి, తదుపరి జ్వలతి విభూతి నిరతిశయానంద దివ్యతేజో రాశిః, తదభ్యంతరే పరమానంద విమానం విభాతి, తదభ్యంతర సంస్థానే చిన్మయాసనం విరాజతే, తత్పద్మకర్ణికాయాం నిరతిశయదివ్యతేజో రాశ్యంతర సమాసీన మాదినారాయణం ధ్యాత్వా వివిధోపచారై స్తగ్ం సమారాధ్యతేనాభిపూజిత స్తదనుజ్ఞాత శ్చోపర్యుపరి గత్వా సావరణ మవిద్యాండం చ భిత్త్వా విద్యాపాద

ముల్లంఘ్య విద్యా విద్యయో స్సంధౌ విష్వక్సేనవైకుంఠపుర మాభాతి, అనంతదివ్య తేజోజ్వాలాజాలై రభితోఽనిశం ప్రజ్వలంత మనంతబోధానంద వ్యూహై రభిత స్తతం శుద్ధబోధవిమానావళిభి ర్విరాజిత మనంతానంద పర్వతైః పరమకౌతుక మాభాతి, తన్మధ్యేచ కల్యాణాచ లోపరిశుద్ధా నందవిమానం విభాతి [5]

తా :- ఆత్యాశ్చర్య అనంత విభూతి నమస్త్యాకారము, ఆనందరస ప్రవాహములచే అలంకృతము, అమిత తరంగిణి యొక్క ప్రవాములచే అతిమంగళము, బ్రహ్మ తేజోవిశేషాకారములుకల బ్రహ్మవనములచే అంతటను వ్యాప్తమైనవి, అనంతనిత్యముక్తులచే అంతటను వ్యాప్తమైనది. అనంత చిన్మయ ప్రాసాదజాలసంకులమైన అనాదిపాద వైకుంఠమే ప్రకాశించుచున్నది దానిమధ్యలో చిదానందాచలము ప్రకాశించుచుండును. దానిపై విభూతి నిరతిశయ ఆనందదివ్యతేజోరాశి ప్రకాశించుచుండును. దానిమధ్యలో పరమానంద విమానము ప్రకాశించును. దాని మధ్యనున్న సంస్థానమున చిన్మయాసనము ప్రకాశించును. దాని పద్మకర్ణికయందు నిరతిశయ దివ్యతేజోరాశిమధ్య ఆసీనుడైన ఆదినారాయణుని ధ్యానించి, వివిధోపచారములచేతను అతని నారాధించి అతనిచే పూజితుడై, తదనుజ్ఞాతుడై ఇంకా పైపైకి వెళ్ళి, సావరణమైన అవిద్యాండమును భేదించి, విద్యాపాదమునుదాటి, విద్యా విద్యల సంధియందు విష్వక్సేన వైకుంఠపురము ప్రకాశించుచుండును. అనంత దివ్యతేజోజ్వాలా జాలములచే అంతటను ఎల్లప్పుడును ప్రజ్వలించునట్టి, అనంత బోధానంద వ్యూహములచే అంతటా వ్యాప్తమైన, శుద్ధబోధ విమానావళులచే ప్రకాశించునట్టి, అనంత ఆనంద పర్వతములచే పరమ కౌతుకము ప్రకాశించును. దాని మధ్యన కల్యాణాచలముపైన శుద్ధానందవిమానము ప్రకాశించు చుండును.

మం.శ్లో॥తదభ్యంతరే దివ్యమంగళాసనం విరాజతే, తత్పద్మ కర్ణికాయాం బ్రహ్మతేజోరాశ్యం తర సమాసీనం భగవదనంతవిభూతి విధినిషేధ పరిపాలకమ్, సర్వ ప్రవృత్తి సర్వ హేతు నిమిత్తకమ్, నిరతిశయలక్షణ మహావిష్ణుస్వరూపమ్, అఖిలాపవర్గపరిపాలకమ్, అమిత విక్రమ మేవం విధం విష్వక్సేనం ధ్యాత్వా ప్రదక్షిణనమస్కారాన్విధాయ వివిధోపచారై రారాధ్య తదనుజ్ఞాత శ్చోపర్యుపరిగత్వా విద్యా విభూతిం ప్రాప్య విద్యామయానానంత వైకుంఠాన్ పరితోఽవ స్థితాన్ బ్రహ్మతేజో మయా నవలోక్యోపాసకః పరమానందం ప్రాప, విద్యామయా ననంతసముద్రా నతిక్రమ్య బ్రహ్మవిద్యాతరంగిణీ మాసాద్య తత్ర స్నాత్వా భగవతో ధ్యానపూర్వకం పునర్నిమజ్య మంత్రమయశరీర ముత్సృజ్య విద్యానంద మయామృతదివ్యశరీరం పరిగృహ్య నారాయణసారూప్యం ప్రాప్యాత్మపూజాం విధాయ బ్రహ్మమయ వైకుంఠవాసిభి స్సర్వైర్నిత్యముక్తై స్సుపూజిత స్తతో బ్రహ్మవిద్యా ప్రవాహై రానంద రసనిర్ఘరైః క్రీడానంత పర్వతై రనంతై రభివ్యాప్తమ్ [6]

తా :- దానిమధ్యలో దివ్యమంగళాసనము ప్రకాశించును. దాని పద్మ కర్ణికయందు బ్రహ్మతేజోరాశ్యంతరమున ఆసీనుడైన, భగవదనంత విభూతి, విధినిషేధ పరిపాలకుడు, సర్వప్రవృత్తి సర్వహేతు నిమిత్తకుడు, నిరతిశయ లక్షణ మహావిష్ణుస్వరూపుడు, అఖిలాపవర్గ పరిపాలకుడు, అమిత విక్రముడునైన, ఇటువంటి విష్వక్సేనుని ధ్యానించి, ప్రదక్షిణ నమస్కారములుచేసి, వివిధోపచారములచేతను ఆరాధించి, ఆయన అనుజ్ఞ తీసికొని, పైపైకివెళ్ళి, విద్యా విభూతినిపొంది, విద్యామయములైన, అంతటనున్న అనంత వైకుంఠములను, బ్రహ్మతేజోమయములనుచూచి, ఉపాసకుడు పరమానందము పొందెను. విద్యామయములగు అనంత సముద్రముల నతిక్రమించి, బ్రహ్మవిద్యాతరంగిణిని చేరి, అందు స్నానముచేసి, భగవంతునియొక్క ధ్యానపూర్వకముగా తిరిగి మునిగి, మంత్రమయ శరీరమును వదలి, విద్యానందమయమైన అమృతదివ్య శరీరమును పరిగ్రహించి, నారాయణసారూప్యమునుపొంది, ఆత్మపూజచేసి, నిత్య ముక్తులైన బ్రహ్మమయవైకుంఠవాసులందరిచేతను సుపూజితుడై, అక్కడినుండి ఆనందరస నిర్భరములైన బ్రహ్మ విద్యా ప్రవాహముల చేతను, అనంతములైన క్రీడానంత పర్వతములచేతను అభివ్యాప్తమైనట్టియు,

మం.శ్లో॥ బ్రహ్మవిద్యామయై స్సహస్రప్రాకారై రానందామృతమయై ర్దివ్యగంధైః స్వభావై శ్చిన్మయై రనంత బ్రహ్మవనై రతిశోభితమ్, ఉపాసక స్త్వేవం విధం బ్రహ్మవిద్యావైకుంఠ మావిశ్య తదభ్యంతరస్థితాత్యంతోన్నత బోధానంద ప్రాసాదాగ్రస్థిత ప్రణవవిమానోపరి స్థితామ్, అపార బ్రహ్మవిద్యా సామ్రాజ్యాధిదేవతాం, అమోఘనిజమందకటాక్షేణా నాది మూలావిద్యా ప్రళయకరీం అద్వితీయా మేకాం అనంత మోక్షసామ్రాజ్యలక్ష్మీ మేవం ధ్యాత్వా ప్రదక్షిణనమస్కారా న్విధాయ వివిధోపచారై రారాధ్య పుష్పాంజలిగ్ం సమర్ప్య స్తుత్వా స్తోత్ర విశేషై స్తయాభిపూజిత స్తదనుజ్ఞాత శ్చోపర్యుపరిగత్వా బ్రహ్మ విద్యా తీరే గత్వా బోధానందమయా ననంతవైకుంఠా నవలోక్య నిరతిశయానందం ప్రాప్య బోధానందమయా ననంత సముద్రానతిక్రమ్య గత్వా గత్వా బ్రహ్మవనేషు పరమ మంగళాచల శ్రేణీషు తతో బోధానందవిమానపరంపరా ముపాసకః పరమానన్దం ప్రాప, తతః శ్రీతులసీ వైకుణ్ఠపురమాభాతి [7]

తా :- ఆనందామృతమయములు, బ్రహ్మవిద్యామయములునైన సహస్ర ప్రాకారములతోను, దివ్యగంధములు కలవి, స్వభావములు చిన్మయములునైన, అనంత బ్రహ్మవనములతో అతిశోభితమును, ఇటువంటి బ్రహ్మవిద్యా వైకుంఠమును ఉపాసకుడు ప్రవేశించి, దాని మధ్యనఉన్న అత్యంతోన్నతమైన బోధానంద ప్రాసాదాగ్రమందున్న ప్రణవ విమానముమీదనున్నట్టి అపార బ్రహ్మవిద్యాసామ్రాజ్యాధి దేవతను, అమోఘమైన నిజమంద కటాక్షముచే అనాదిమూల అవిద్యను నాశనముచేయుదానిని, అద్వితీయను, ఏకను, అనంతమోక్షసామ్రాజ్యలక్ష్మిని ఇట్లు ధ్యానించి, ప్రదక్షిణ నమస్కారములుచేసి, వివిధోపచారములతో ఆరాధించి, పుష్పాంజలి సమర్పించి, స్తోత్రవిశేషములచే స్తుతించి,

ఆమెచే అభిపూజితుడై, ఆమె అనుజ్ఞగైగొని, ఇంకను పైపైకి వెళ్ళి బ్రహ్మవిద్యాతీరమున వెళ్ళి, బోధానందమయములైన అనంత సముద్రములను అతిక్రమించి, బ్రహ్మవనములందు పరమమంగళ అచలశ్రేణులందు వెళ్ళివెళ్ళి, అంతట బోధానంద విమాన పరంపరలందు ఉపాసకుడు పరమానందము పొందెను. తరువాత శ్రీతులసీవైకుంఠపురమున్నది.

మం.శ్లో॥ పరమకల్యాణ మనంతవిభవమ్, అమితతేజోరాశ్యాకారమ్, అనంత బ్రహ్మతేజో రాశి సమష్ట్యాకారమ్, చిదానందమయానేకప్రాకార విశేషైః పరివేష్టితం అమితబోధానందాచలోపరిస్థితమ్, బోధానంద తరంగిణ్యాః ప్రవాహైరతిమంగళమ్, నిరతిశయానందై రనంత బృందావనై రభిశోభితమ్, అఖిలపవిత్రాణాం పరమపవిత్రమ్ చిద్రూపై రనంతనిత్యముక్తై రత్యభివ్యాప్తమ్, ఆనందమయానంతవిమానజాలై రలంకృతమ్, అమితతేజోరాశ్యంతర్గత దివ్యతేజోరాశి విశేషమ్, ఉపాసక స్త్వేవమాకారం తులసీవైకుంఠం ప్రవిశ్య తదంతర్గతదివ్య విమానోపరిస్థితామ్, సర్వపరిపూర్ణస్య మహావిష్ణోస్సర్వాంగేషు విహారిణీమ్, నిరతిశయ సౌందర్యలావణ్యాధిదేవతామ్, బోధానందమయై రనంతనిత్యపరిజనైః పరిసేవితామ్ [8]

తా: - అది పరమకల్యాణము, అనంత విభవము, అమితతేజోరాశ్యాకారము, అనంత బ్రహ్మ తేజోరాశి సమష్ట్యాకారము, చిదానందమయమైన అనేక ప్రాకార విశేషములచే పరివేష్టితము, అమితబోధానందాచలముపైనున్నది. బోధానందతరంగిణియొక్క ప్రవాహములచే అతిమంగళము, నిరతిశయానందములైన అనంత బృందావనములచే శోభితమైనది. అఖిలపవిత్రములలోను పరమపవిత్రము, అనంతనిత్యముక్తులైన చిద్రూపులచే వ్యాప్తమైనది. ఆనందమయమైన అనంత విమానజాలములచే అలంకరింపబడినది. అమితతేజోరాశ్యంతర్గతమైన దివ్యతేజోరాశి విశేషముకలది. ఇట్టి ఆకారముకల శ్రీతులసీవైకుంఠమును ఉపాసకుడు ప్రవేశించి, దానిలోపలనున్న దివ్య విమానముపైనున్న, సర్వ పరిపూర్ణుడైన మహావిష్ణువుయొక్క సర్వాంగములందు విహరించునట్టి, నిరతిశయసౌందర్య లావణ్యాధిదేవతను, బోధానందమయులగు అనంతనిత్యపరిజనులచే సేవింపబడుదేవిని—

మం.శ్లో॥ శ్రీసఖీం తులసీ మేవం లక్ష్మీం ధ్యాత్వా ప్రదక్షిణనమస్కారా న్విధాయ వివిధోపచారై రారాధ్య స్తుత్వా స్తోత్ర విశేషై స్తయాభిపూజిత స్తత్రత్యై శ్చాభిపూజిత స్తదనుజ్ఞాత శ్చోపర్యుపరి గత్వా పరమానందతరంగిణ్యా స్తీరే గత్వా తత్ర పరితోఽవస్థితాన్ శుద్ధబోధానందమయా ననంతవైకుంఠా నవలోక్య నిరతిశయానందం ప్రాప్య తత్ర త్యైశ్చిద్రూపైః పురాణపురుషై శ్చాభిపూజిత స్తతో గత్వా గత్వా బ్రహ్మవనేషు దివ్యగన్ధానందపుష్పవృష్టిభి స్సమన్వితేషు దివ్యమఙ్గళాలయేషు నిరతిశయానందామృతసాగరేష్వమిత తేజోరాశ్యా

కారేషు కల్లోలవన సంకులేషు తతోఽనంతశుద్ధబోధవిమానజాలసంకులానందాచల శ్రేణీమూపాసక స్తత ఉపర్యుపరి గత్వా విమానపరంపరాస్వనంత తేజః పర్వత రాజిష్వేవం క్రమేణ ప్రాప్య విద్యానందమయయో స్సంధిం, తత్రానందతరంగిణ్యాః ప్రవాహేషు స్నాత్వా బోధానందవనం ప్రాప్య శుద్ధబోధపరమానందాకారవనం సంతతామృత పుష్పవృష్టిభిః పరివేష్టితం, పరమానందప్రవాహై రభివ్యాప్తం మూర్తిమద్భిః పరమమంగళైః పరమకౌతుకం, అపరిచ్ఛిన్నానంద సాగరాకారం, క్రీడానంద పర్వతై రభిశోభితం [9]

తా:- శ్రీ సఖియగు తులసిని, ఇట్లు లక్ష్మిని ధ్యానించి, ప్రదక్షిణ నమస్కారములుచేసి, వివిధోపచారములచే ఆరాధించి, స్తోత్రవిశేషములచే స్తుతించి, ఆమెచే అభిపూజితుడై, అక్కడున్న వారిచేతను అభిపూజితుడై, ఆమెచే అనుజ్ఞాతుడై పైపైకి వెళ్ళి పరమానంద తరంగిణియొక్క తీరమునకువెళ్ళి, అక్కడ అంతటను ఉన్న శుద్ధబోధానందమయములైన అనంత వైకుంఠములను చూచి, నిరతిశయానందమును పొంది అక్కడ ఉన్న చిద్రూపులైన పురాణ పురుషులచే అభిపూజితుడై అటనుండి, దివ్యగంధానందవృక్షములతో కూడిన దివ్య మంగళాలయములైన, బ్రహ్మవనములందు వెళ్ళి వెళ్ళి, నిరతిశయానందామృత సాగరములందు, అమితతేజో రాశ్యాకారములందు, కల్లోల వనసంకులములందు వెళ్ళి, అటనుండి అనంత శుద్ధబోధ విమానజాలసంకుల, ఆనందాచల శ్రేణులందువెళ్ళి, ఉపాసకుడు, అంతకన్న పైపైకి విమానపరంపరలందు, అనంత తేజః పర్వత పంక్తులందువెళ్ళి ఈ క్రమమున విద్యానందమయముల సంధినిపొంది, అక్కడ ఆనందతరంగిణియొక్క ప్రవాహములందు స్నానముచేసి, బోధానంద వనముచేరి, శుద్ధబోధ పరమానందాకారవనమును చేరి, సంతతము అమృతపుష్పవర్షములచే పరివేష్టితము, పరమానంద ప్రవాహములచే అభివ్యాప్తము, మూర్తిమంతములైన పరమమంగళములచే పరమకౌతుకమును, అపరిచ్ఛిన్న ఆనందసాగరాకారమును, క్రీడానంద పర్వతములచే అభిశోభితమును. అగు ప్రదేశమును చేరును.

మం.శ్లో॥ తన్మధ్యేచ శుద్ధబోధానందవైకుంఠం యదేవ బ్రహ్మవిద్యాపాదవైకుంఠంసహస్రానంద ప్రాకారై స్సముజ్వలతి, అనంతానంద విమానజాలసంకులమ్, అనంతబోధనిధివిశేషై ర్విశేషితం, బోధానందమయానంత పరమఛత్రధ్వజచామర వితానతోరణై రలంకృతం, పరమానందవ్యూహై ర్నిత్యముక్తై రభిత స్తతం, అనంతదివ్యతేజః పర్వతసమష్ట్యాకారం, అపరిచ్ఛిన్నానంతశుద్ధబోధానందమండలమ్, వాచామగోచరానంద బ్రహ్మతేజోరాశి మండలమ్, అఖండతేజోమండల విశేషమ్, శుద్ధానంద సమష్టిమండలవిశేషం అఖండచిద్ఘనానందవిశేషం, ఏవం విధం బోధానందవైకుంఠ ముపాసకః ప్రవిశ్య తత్రత్యై స్సర్వై

రభిపూజితః, పరమానందాచలోపర్యఖండబోధవిమానం ప్రజ్వలతి, తదభ్యంతరే చిన్మయాసనం విరాజతే [10]

తా:- దానిమధ్యలో శుద్ధబోధానందవైకుంఠమును, సహస్రానంద ప్రాకారములచే ప్రకాశించు బ్రహ్మవిద్యాపాదవైకుంఠమేదున్నదో దానినిచేరెను. అది అనంతానంద విమానజాల సంకులము, అనంతబోధసౌధ విశేషములచే విశేషితము, బోధానందమయ, అనంతపరమఛత్ర, ధ్వజ, చామర, వితానతోరణములచే అలంకరింపబడినది. నిత్యముక్తులైన పరమానందవ్యూహములచే అంతట వ్యాప్తమైనది. అనంత దివ్యతేజః పర్వత సమష్ట్యాకారముకలది. అపరిచ్ఛిన్న అనంత శుద్ధబోధానందమండలము, అవాగ్గోచరమైన ఆనంద బ్రహ్మతేజోరాశిమండలము, అఖండతేజోమండల విశేషము, శుద్ధానంద సమష్టిమండల విశేషము, అఖండచిద్ఘనానంద విశేషమున్ను - ఇటువంటి బోధానందవైకుంఠమును ఉపాసకుడు ప్రవేశించి, అక్కడున్న అందరిచేతను అభిపూజితుడయ్యెను. పరమానందాచలముపైన అఖండబోధ విమానము ప్రకాశించుచున్నది. దానిమధ్యలో చిన్మయాసనము విరాజిల్లుచున్నది.

మం.శ్లో॥ తదుపరి విఖ్యాత్యఖండానంద తేజోమండలమ్, తదభ్యంతరసమాసీన మాదినారాయణం ధ్యాత్వా ప్రదక్షిణనమస్కారా న్విధాయ వివిధోపచారైః స్సంపూజ్య పుష్పాంజలిగ్ం సమర్ప్య స్తుత్వా స్తోత్రవిశేషైః స్వరూపేణావస్థితముపాసక మవలోక్య త ముపాసక మాదినారాయణః స్వసింహాసనేషు సంస్థాప్య తద్వైకుంఠ వాసిభి స్సర్వైః స్సమన్విత స్సమస్త మోక్షసామ్రాజ్య పట్టాభిషేక ముద్దిశ్య సంత్రపూతై రుపాసకమానంద కలశై రభిషిచ్య దివ్యమంగళ మహావాద్య పురస్సరం వివిధోపచారై రభ్యర్చ్య మూర్తిమద్భి స్సర్వైః స్వచిహ్నై రలంకృత్య ప్రదక్షిణ నమస్కారా న్విధాయ, త్వం బ్రహ్మాసి, అహం బ్రహ్మాస్మి, ఆవయోరంతరం న విద్యతే, త్వమేవాహమ్, అహమేవ త్వమ్, ఇత్యభిధాయేత్యుక్త్వాదినారాయణ స్తిరోదధే తదేత్యుపనిషత్ [11] (ఇత్యథర్వణ మహానారాయణోపనిషది పరమమోక్షమార్గస్వరూప నిరూపణం నామ షష్ఠోఽధ్యాయః)

తా:- దానిపై అఖండానందతేజోమండలము ఉన్నది. దాని మధ్యలో ఆసీనుడైయున్న ఆదినారాయణుని ధ్యానించి, ప్రదక్షిణ నమస్కారములుచేసి, వివిధోపచారములచేతను బాగుగా పూజించి, పుష్పాంజలి సమర్పించి, స్తోత్ర విశేషములచే స్తుతించి, స్వరూపముననున్న ఉపాసకునిచూచి, ఆదినారాయణుడు తన సింహాసనములందు కూర్చుండబెట్టి, ఆ వైకుంఠవాసులందరితో కూడినవాడై సమస్తమోక్ష సామ్రాజ్య పట్టాభిషేకమునుద్దేశించి, మంత్రపూతములైన ఆనంద కలశములతో ఉపాసకుని అభిషేకించి, దివ్యమంగళ మహావాద్య పురస్సరముగా వివిధోపచారములతోను పూజించి, మూర్తిమంతములైన తన సమస్త చిహ్నములతోను అలంకరించి, ప్రదక్షిణ నమస్కారములు చేసి, నీవు బ్రహ్మవైతివి, "నేను బ్రహ్మనైతిని. మన యిద్దరికి భేదములేదు. నీవే నేను, నేనే నీవు;" అని పలికెనని చెప్పి ఆదినారాయణుడంతర్ధానమయ్యెను. ఇది ఉపనిషత్తు. ఇది షష్ఠాధ్యాయము.

# సప్తమోఽధ్యాయః (ఉత్తరకాండః)

మం. శ్లో॥ అథోపాసక స్తదాజ్ఞయా నిత్యగరుడమారుహ్య వైకుంఠవాసిభి స్సర్వైః పరివేష్టితో మహా సుదర్శనం పురస్కృత్య విష్వక్సేనపరిపాలిత శ్చోపర్యుపరి గత్వా బ్రహ్మానంద విభూతిం ప్రాప్య సర్వత్రావస్థితాన్ బ్రహ్మానందమయానన్తవైకుంఠా నవలోక్య నిరతిశయానంద సాగరో భూత్వా ఆత్మారామానందవిభూతిపురుషా ననంతానవలోక్య తాన్ సర్వానుపచారై స్సమభ్యర్చ్య తై స్సర్వై రభిపూజిత శ్చోపాసక స్తత ఉపర్యుపరి గత్వా బ్రహ్మానంద విభూతిం ప్రాప్యానంతదివ్యతేజః పర్వతై రలంకృతాన్ పరమానంద లహరీ వనశోభితా నసంఖ్యాకా నానంద సముద్రా నతిక్రమ్య వివిధవిచిత్రానంత పరమ తత్త్వ విభూతి సమష్టి విశేషాన్ పరమకౌతుకాన్ బ్రహ్మానందవిభూతివిశేషా నతిక్రమ్యో పాసకః పరమకౌతుకం ప్రాప, తతస్సుదర్శన వైకుంఠపుర మాభాతి, నిత్యమంగళ మనంతవిభవమ్, సహస్రానంద ప్రాకార పరివేష్టితమ్, అయుతకుక్ష్యుపలక్షితమ్, అనంతోత్కటజ్వలదరమండలమ్, నిరతిశయదివ్యతేజోమండలం బృందారకపరమానందం, శుద్ధ బుద్ధ స్వరూపమ్, అనంతానంద సౌదామినీ పరమవిలాసమ్, నిరతిశయపరమానందపారావారమ్, అనంతైరానంద పురుషై శ్చిద్రూపై రధిష్ఠితమ్ [1]

తా :- అంతట ఉపాసకుడు ఆయన ఆజ్ఞచే నిత్యగరుడు నధిష్ఠించి, వైకుంఠవాసులందరితోకూడినవారై మహాసుదర్శనుని పురస్కరించుకొని, విష్వక్సేనపరిపాలితుడై పైపైకి వెళ్ళి బ్రహ్మానందవిభూతినిపొంది, అన్నిచోట్ల ఉన్న బ్రహ్మానందమయములగు అనంతవైకుంఠములనుచూచి, నిరతిశయసాగరుడై, ఆత్మారాములైన ఆనందవిభూతి పురుషులను లెక్కలేనంతమందినిచూచి, వారందరిని ఉపచారములచే పూజించి, వారందరిచేతను అభిపూజితుడై, ఉపాసకుడు పైపైకివెళ్ళి, బ్రహ్మానంద విభూతినిపొంది, అనంత దివ్యతేజః పర్వతములచే అలంకరింపబడిన, పరమానందలహరీ వనశోభితములైన, అసంఖ్యాకములైన ఆనందసముద్రముల నతిక్రమించి, వివిధ విచిత్ర, అనంతపరమతత్త్వ విభూతి సమష్టి విశేషములను పరమకౌతుకమును, బ్రహ్మానంద విభూతి విశేషములను అతిక్రమించి ఉపాసకుడు పరమ కౌతుకమును పొందెను. తర్వాత సుదర్శనవైకుంఠపురమున్నది. అది నిత్యమంగళము. అనంతవిభవము, సహస్రానంద ప్రాకారపరివేష్టితము, అయుతకుక్ష్యుపలక్షితము, అనంతోత్కటమై ప్రకాశించు చక్రపు ఆకులుకలది, నిరతిశయ

దివ్యతేజోమండలము, బృందారక పరమానందము, శుద్ధ బుద్ధస్వరూపము, అనంతానంద సౌదామినీ పరమవిలాసము, నిరతిశయ పరమానందపారావారము, అనంతులైన చిద్రూపులైన ఆనందపురుషులచే అధిష్ఠితము.

మం.శ్లో॥ తన్మధ్యేచ సుదర్శనం మహాచక్రం చరణం పవిత్రం వితతం పురాణం, యేనపూతస్తరతిదుష్కృతాని, తేన పవిత్రేణ శుద్ధేన పూతా అతిపాప్మానమరాతిం తరేమ, లోకస్య ద్వార మర్చి మత్పవిత్రమ్, జ్యోతిష్మద్భ్రాజమానం మహస్వత్, అమృతస్య ధారాబహుధా దోహమానమ్, చరణం నో లోకే సుధితాం దధాతు, అయుతారం జ్వలంతమ్, అయుతార సమష్ట్యాకారమ్, నిరతిశయవిక్రమ విలాసమ్, అనంతదివ్యాయుధ దివ్యశక్తిసమష్టిరూపమ్, మహావిష్ణోరనర్గళ ప్రతాపవిగ్రహం అయుతాయుతకోటియోజన విశాలం అనంతజ్వాలా జాలై రలంకృతం సమస్తదివ్యమంగళనిదానం అనంతదివ్యతీర్థానాం నిజమందిరం ఏవగ్ం సుదర్శనం మహాచక్రం ప్రజ్వలతి, తస్యనాభిమండల సగ్ంస్థానే ఉపలక్ష్యతే నిరతిశయానంద దివ్యతేజోరాశిః [2]

తా :- దానిమధ్యన సుదర్శన మహాచక్రము, దేనిచే పవిత్రులై అతిమహాపాపములను తరింతురో అట్టి పవిత్రము, వితతము, పురాతనమునైన చరణము కలది. శుద్ధమైన అట్టి పవిత్రముచే పవిత్రులై ఎక్కువ పాపముల శత్రువును మించగలరు. లోకమునకు ద్వారము ప్రకాశముకలది, పవిత్రమైనది, కాంతికలది, ప్రకాశించునది తేజస్సు కలది, అనేక విధములుగా అమృత ధారలను పితుకునది, యగు చరణము లోకమున మాకు పాండిత్యమును కలుగజేయుగాక ! పదివేల ఆకులుకలది. ప్రకాశించునది అయుతార సమష్ట్యాకారముకలది, నిరతిశయ విక్రమ విలాసముకలది, అనంతమైన దివ్యాయుధముల దివ్యశక్తి సమష్టిరూపము, మహావిష్ణువుయొక్క అనర్గళ ప్రతాప విగ్రహమైనది, అయుతాయుతకోటి యోజనములు విశాలమైనవి, అనంతజ్వాలాజాలములచే అలంకృతమైనది. సమస్త దివ్యమంగళములకు ఆదికారణమైనది, అనంత దివ్యతీర్థములకు నిజమందిరమైనది. ఇట్లు సుదర్శనచక్రము ప్రకాశించుచున్నది. దాని నాభి మండల సంస్థానమున నిరతిశయ ఆనందదివ్య తేజోరాశి కన్పించుచున్నది.

మం.శ్లో॥ తన్మధ్యేచ సహస్రారచక్రం ప్రజ్వలతి తదఖండదివ్య తేజోమండలాకారమ్, పరమానంద సౌదామినీ నిచయోజ్జ్వలం, తదభ్యంతరసగ్ంస్థానే షట్ఛతారచక్రం ప్రజ్వలతి, తస్యామిత పరమతేజః పరమవిహారసగ్ంస్థానవిశేషమ్, విజ్ఞానఘన స్వరూపమ్, తదంతరాళే త్రిశతార చక్రంవిభాతి, తచ్చ పరమకల్యాణ విలాస విశేషమ్, అనంతచిదాదిత్యసమష్ట్యాకారమ్, తదభ్యంతరే శతార చక్రమాభాతి, తచ్చ పరమతేజోమండలవిశేషమ్, తన్మధ్యేచ షష్ట్యర చక్రమాభాతి, తచ్చ బ్రహ్మతేజః పరమవిలాసవిశేషం, తదభ్యంతరగ్ంస్థానే షట్కోణ

చక్రం ప్రజ్వలతి, తచ్చాపరిచ్ఛిన్నానంత దివ్యతేజో రాశ్యాకారమ్, తదభ్యంతరే మహా నందపదం విభాతి, తత్కర్ణికాయాగ్ం సూర్యేందు వహ్నిమండలాని చిన్మయాని జ్వలంతి, తత్రోపలక్ష్యతే నిరతిశయ దివ్యతేజోరాశిః, తదభ్యంతరసగ్ంస్థానే యుగపదుదితానంతకోటి రవిప్రకాశ స్సుదర్శనపురుషో విరాజతే, సుదర్శనపురుషో మహావిష్ణురేవ [3]

తా :- దానిమధ్యలో సహస్రారచక్రము శోభిల్లుచున్నది. అది అఖండదివ్యతేజోమండలాకారము; పరమానంద సౌదామినీ నిచయోజ్జ్వలమును. దాని అభ్యంతర సంస్థానమున షట్ఛతారచక్రము (600 ఆకులుకలది) ఉన్నది. దాని అమితపరమతేజస్సు పరమ విహార సంస్థానవిశేషము, విజ్ఞాన ఘనస్వరూపము, దానిమధ్యలో త్రిశతారచక్రము (300 ఆకులుకలది) ప్రకాశించుచున్నది. అదివ్ని పరమకల్యాణ విలాసవిశేషము, అనంత చిదాదిత్య సమష్ట్యాకారము, దానిమధ్యలో శతారచక్రము(100 ఆకులు)ప్రకాశించును. అదిన్ని పరమతేజోమండల విశేషముకలది. దానిమధ్యలో షష్ట్యరచక్రము (60 ఆకులుకలవి) ఉన్నది. అదిన్ని బ్రహ్మతేజః పరమవిలాస విశేషముకలది. దాని మధ్యలో షట్కోణ చక్రము ప్రజ్వలించుచున్నది. అదిన్ని అపరిచ్ఛిన్న, అనంత,దివ్యతేజోరాశ్యాకారము, దాని మధ్యలో మహానందపదము భాసించుచున్నది. దాని కర్ణికయందు సూర్యచంద్ర అగ్నిమండలములు చిన్మయములు ప్రజ్వరిల్లుచున్నవి. అక్కడ నిరతిశయ దివ్యతేజోరాశి కనపడుచున్నది. దాని అభ్యంతర సంస్థానము ఒక్కసారిగా ఉదయించిన అనంతకోటి సూర్య ప్రకాశముకల సుదర్శనపురుషుడు విరాజిల్లుచున్నాడు. సుదర్శనపురుషుడు మహావిష్ణువే.

మం.శ్లో॥ మహావిష్ణో స్సమస్తాసాధారణచిహ్న చిహ్నితః, ఏవ ముపాసకస్సుదర్శన పురుషం ధ్యాత్వా వివిధోపచారై రారాధ్య ప్రదక్షిణనమస్కారాన్విధాయోపాసక స్తేనాభిపూజిత స్తదనుజ్ఞాత శ్శ్చ పర్యుపరిగత్వా పరమానందమయా ననంతవైకుంఠా నవలోక్యోపాసకః పరమానందం ప్రాప, తతఉపరి వివిధవిచిత్రానంత చిద్విలాస విభూతి విశేషానతిక్రమ్యా నంత పరమానందవిభూతిసమష్టి విశేషాననంత నిరతిశయానంద సముద్రావతీర్యోపాసకః క్రమేణాద్వైతసంస్థానం ప్రాప, కథ మద్వైతసగ్ంస్థానం అఖండానందస్వరూపం, అనిర్వాచ్యమమితబోధసాగరం అమితానంద సముద్రమ్,విజాతీయ విశేషవివర్జితం సజాతీయ విశేష విశేషితం, నిరవయవం నిరాధారం, నిర్వికారం నిరంజనం, అనంత బ్రహ్మానంద సమష్టి కందం, పరమచిద్విలాస సమష్ట్యాకారం, నిర్మలం నిరవద్యం నిరాక్రియం, అతి నిర్మలానంతకోటి విప్రకాశైక స్ఫుటలింగం, అనంతోపనిషదర్థస్వరూపం, అఖిల ప్రమాణా తీతం [4]

తా :- మహావిష్ణువుయొక్క సమస్త, అసాధారణచిహ్న చిహ్నితుడు; ఇట్లు ఉపాసకుడు సుదర్శనపురుషుని ధ్యానించి, వివిధోపచారములతో ఆరాధించి ప్రదక్షిణనమస్కారములుచేసి, వానిచే అభిపూజితుడై, తదనుజ్ఞాతుడై పైపైకి వెళ్ళి, పరమానందమయములైన అనంతవైకుంఠములనుచూచి, ఉపాసకుడు పరమానందముపొందెను. అటుపై వివిధ విచిత్ర, అనంతచిద్విలాస విభూతి విశేషములను అతిక్రమించి, అనంతపరమానంద విభూతి సమష్టి విశేషములను అనంత నిరతిశయానంద సముద్రములనుదాటి, ఉపాసకుడు క్రమముగా అద్వైత సంస్థానమునుచేరెను. అద్వైతసంస్థాన మెట్లున్నదీ: అఖండానంద స్వరూపము, అనిర్వాచ్యము, అమితబోధసాగరము, అమితానంద సముద్రము, విజాతీయ విశేషరహితము, సజాతీయ విశేష విశేషితము, నిరవయవము, నిరాధారము, నిర్వికారము, నిరంజనము, అనంత బ్రహ్మానంద సమష్టికందము, పరమచిద్విలాససమష్ట్యాకారము, నిర్మలము, నిరవద్యము, నిరాక్రియము, అతినిర్మల అనంతకోటి విప్రకాశైక్య స్ఫుటలింగము, అనంత ఉపనిషదర్థస్వరూపము, అఖిల ప్రమాణాతీతము.

మం.శ్లో॥ మనోవాచామగోచరం, నిత్యముక్తస్వరూపం, అనాధార మాదిమధ్యాంతశూన్యం, కైవల్యం, పరమగ్ం శాంతం, సూక్ష్మాత్సూక్ష్మతరం, మహతో మహత్తరం, అపరిమితానందవిశేషం, శుద్ధబోధానందవిభూతివిశేషం, అనంతానందవిభూతి విశేషసమష్టి రూపం, అక్షరమనిర్దేశ్యం కూటస్థ మచలం ధ్రువ మదిగ్దేశకాలం, అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య పరిపూర్ణం పరమయోగిభి ర్విమృగ్యం, దేశతః కాలతో వస్తుతః పరిచ్ఛేదరహితం నిరంతరాభినవం నిత్యపరిపూర్ణం, అఖండానందామృత విశేషం, శాశ్వతం పరమపదం నిరతిశయానందానంత తటిత్పర్వతాకారం, అద్వితీయగ్ం స్వయంప్రకాశ మనిశం జ్వలతి, పరమానంద లక్షణాపరిచ్ఛిన్నా నంత పరంజ్యోతి శ్శాశ్వతగ్ం శశ్వద్విభాతి, తదభ్యంతర సగ్ంస్థానే అమితానంద చిద్రూపాచలం అఖండపరమానంద విశేషం బోధానంద మహోజ్వలం, నిత్యమంగళమందిరం, చిన్మథనావిర్భూతచిత్సారం, అనంతాశ్చర్యసాగరం, అమిత తేజో రాశ్యంతర్గత తేజోవిశేషమ్, అనంతానందప్రవాహై రలంకృతం నిరతిశయానంద పారావారాకారం [౨]

తా :- అవాఙ్మానసగోచరము, నిత్యముక్త స్వరూపము, అనాధారము, ఆదిమధ్యాంతశూన్యము, కైవల్యము, పరమము, శాంతము, సూక్ష్మముకన్న సూక్ష్మతరము, మహత్తుకన్న మహత్తరము, అపరమితానంద విశేషము. శుద్ధబోధానంద విభూతి విశేషముకలది, అనంత ఆనందవిభూతి విశేష సమష్టిరూపము, అక్షరము, అనిర్దేశ్యము, కూటస్థము, అచలము, ధ్రువము, అదిగ్దేశకాలము, లోపల,వెలుపల వ్యాపించి, దానినంతను వ్యాపించి, పరిపూర్ణమై పరమయోగులచే వెదుకబడునది, దేశమువలన, కాలమువలన,వస్తువువలన పరిచ్ఛిన్నముకానిది, నిరంతరము అభినవమైనది, నిత్యపరిపూర్ణమైనది. అఖండానందామృత విశేషము, శాశ్వతము, పరమపదము, నిరతిశయానందానంత తటిత్పర్వతాకారము, అద్వితీయమునైన స్వయంప్రకాశము ఎల్లప్పుడు ప్రకాశించుచున్నది.పరమానందలక్షణ అపరిచ్ఛిన్న అనంత పరంజ్యోతి

శాశ్వతముగా మాటి మాటికి ప్రకాశించుచున్నది. దాని మధ్యలో అమితానంద చిద్రూపాచలము అఖండ పరమానంద విశేషమగు, బోధానందమహోజ్జ్వలమైన, నిత్యమంగళ మందిరమైన, చిన్మథనావిర్భూతచిత్సారమైన, అనంతానంద ప్రవాహముచే అలంకృతమైన, నిరతిశయానంద పారావారాకారమైన.

మం.శ్లో॥నిరుపమనిత్యనిరవద్యనిరతిశయ నిరవధిక తేజోరాశి విశేషం, నిరతిశయానందసహస్ర ప్రాకారై రలంకృతం, శుద్ధబోధ సౌధావళి విశేషై రలంకృతం, చిదానందమయానంత దివ్యారామై స్సుశోభితం, శశ్వదమితపుష్పవృష్టిభి స్సమంతతస్సంతతం, తదేవ త్రిపాద్విభూతి వైకుణ్ఠస్థానం, తదేవ పరమకైవల్యమ్, తదేవాబాధిత పరమతత్త్వమ్, తదేవానంతోపనిషద్విమృగ్యమ్, తదేవ పరమయోగిభి ర్ముముక్షుభి స్సర్వై రాశాస్యమానమ్, తదేవ సద్ఘనంతదేవ చిద్ఘనం తదేవానన్దఘనం, తదేవ శుద్ధబోధ ఘన విశేషమ్, అఖండానన్ద బ్రహ్మచైతన్యాధి దేవతా స్వరూపమ్, సర్వాధిష్ఠానమద్వయ పరబ్రహ్మవిహార మండలమ్, నిరతిశయానంద తేజోమండలమ్, అద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మణః పరమాధిష్ఠాన మండలం నిరతిశయ పరమానంద పరమమూర్తి విశేషమండలమ్, అనంత పరమమూర్తి సమష్టి మండలమ్, నిరతిశయ పరమానందలక్షణ పరబ్రహ్మణః, పరమమూర్తి పరమ తత్త్వవిలాస విశేష మండలమ్ [6]

తా:- నిరుపమ, నిత్య, నిరవద్య, నిరతిశయ నిరవధిక తేజోరాశి విశేషము. నిరతిశయానంద సహస్ర ప్రాకారములచే అలంకృతము, శుద్ధబోధసౌధావళి విశేషములచే అలంకృతము, చిదానందమయ, అనంతదివ్యారామములచే సుశోభితము, మాటి మాటికి అమితపుష్పవర్షములచే అంతట వ్యాపించినది, అదే త్రిపాద్విభూతివైకుంఠ స్థానము. అదే పరమ కైవల్యము, అదే అబాధితపరమతత్త్వము, అదే అనంత ఉపనిషద్విమృగ్యము, అదే ముముక్షువులైన సర్వ యోగులచేతను కోరబడునది. అదే సద్ఘనము, అదే చిద్ఘనము. అదే ఆనందఘనము, అదే శుద్ధబోధ ఘన విశేషము: అఖండ ఆనంద బ్రహ్మచైతన్యాధిదేవతా స్వరూపము, సర్వాధిష్ఠానము, అద్వయ పరబ్రహ్మ విహార మండలము, నిరతిశయ ఆనంద తేజోమండలము. అద్వైత పరమానంద లక్షణుడైన పరబ్రహ్మ యొక్క పరమాధిష్ఠానమండలము, నిరతిశయ పరమానంద పరమమూర్తి విశేషమండలము, అనంత పరమమూర్తి సమష్టి మండలము, నిరతిశయ పరమానందలక్షణ పరబ్రహ్మయొక్క పరమమూర్తి పరమతత్త్వ విలాస విశేషమండలము.

మం.శ్లో॥బోధానందమయానంత పరమవిలాస విభూతివిశేష సమష్టిమండలమ్,అనంతచిద్విలాస విభూతి విశేష సమష్టి మండలమ్, అఖండ శుద్ధచైతన్యనిజమూర్తి విశేషవిగ్రహమ్, వాచామ

గోచరానంత శుద్ధబోధవిశేష విగ్రహమ్, అనంతానన్ద సముద్ర సమష్ట్యాకారమ్, అనంత బోధాచలై రధిష్ఠితం నిరతిశయానన్ద పరమమంగళవిశేష సమష్ట్యాకారమ్, అఖండాద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మణః పరమమూర్తి పరమతేజః పుంజ పిండవిశేషమ్, చిద్రూపాదిత్యమండలమ్, ద్వాత్రింశ ద్వ్యూహ భేదై రధిష్ఠితమ్, వ్యూహభేదాశ్చ, కేశవాది చతుర్వింశతిః, సుదర్శనాదిన్యాసమంత్రాః, సుదర్శ నాదియంత్రోద్ధారః, అనంత గరుడ విష్వక్సేనాశ్చ, నిరతిశయానందా శ్చ ఆనందవ్యూహ మధ్యే సహస్రకోటియోజనాయతో న్నత చిన్మయప్రాసాదమ్, బ్రహ్మానందమయ విమానకోటిభి రతిమంగళమ్, అనంతో పనిషదర్థారామజాలసంకులమ్, సామహగ్ంస కూజితై రతిశోభితమ్, ఆనందమయాన న్తశిఖరై రలంకృతమ్, చిదానందరసనిర్ఝరై రభివ్యాప్తమ్, అమితానంద తేజోరాశ్యం తరస్థితమ్ [7]

తా:- బోధానందమయ అనంత పరమ విలాసభూతి విశేష సమష్టి మండలము, అనంత చిద్విలాస విభూతి విశేషసమష్టిమండలము, అఖండ శుద్ధ చైతన్య నిజమూర్తి విశేష విగ్రహములుకలది. అవాగ్గోచరమైన అనంతశుద్ధ బోధ విశేష విగ్రహము, అనంతానంద సముద్ర సమష్ట్యాకారము, అనంత బోధాచలములచే అధిష్ఠితము, నిరతిశయానంద పరమ మంగళ విశేష సమష్ట్యాకారము. అఖండాద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మయొక్క పరమమూర్తి పరమ తేజఃపుంజ పింద విశేషము, చిద్రూపాదిత్యమండలము. ద్వాత్రింశద్వ్యూహభేదములుకలది. వ్యూహభేదము లేవన- కేశవాది చతుర్వింశతి(24), సుదర్శనాది న్యాస మంత్రములు, సుదర్శనాది యంత్రోద్ధారము, అనంత, గరుడ, విష్వక్సేనులు, నిరతిశయానందులు, ఆనందవ్యూహమధ్యమున సహస్రకోటి యోజనాయతము, ఉన్నతమునైన చిన్మయ ప్రాసాదము, బ్రహ్మానందమయ విమానకోటులచే అతి మంగళము, అనంత ఉపనిషదర్థారామజాల సంకులము, సామహంస కూజితములచే అతిశోభితము, ఆనందమయ అనంత శిఖరములచే అలంకృతము, చిదానందరస నిర్ఝరము లచే అభివ్యాప్తము, అమితానంద తేజోరాశ్యంతరమున ఉన్నది.

మం.శ్లో॥ అనంతానందాశ్చర్యసాగరమ్ తదభ్యంతరసగ్ంస్థానే అనంతకోటి రవిప్రకాశాతిశయ ప్రకారమ్, నిరతిశయానందలక్షణమ్, ప్రణవాఖ్యవిమానం విరాజతే, శతకోటిశిఖరై రానందమయై స్స్వముజ్వలతి, తదంతరాళే బోధానందాచలోపర్యష్టాక్షరీమంటపో విభాతి, తన్మధ్యేచ చిదానందమయవేదికా ఆనందవనభూషితా, తదుపరి జ్వలతి నిరతిశయానంద తేజోరాశిః, తదభ్యంతరసగ్ంస్థానే అష్టాక్షరీపద్మవిభూషితం చిన్మయాసనం విరాజతే, ప్రణవకర్ణికాయాగ్ం సూర్యేందువహ్నిమండలాని చిన్మయాని జ్వలంతి, తత్రాఖండా

నంద తేజోరాశ్యంతర్గతం పరమమంగళాకార మనంతాసనం విరాజతే, తస్యోపరిచమహా యంత్రం ప్రజ్వలతి, నిరతిశయ బ్రహ్మానందపరమమూర్తి మహాయన్త్రమ్, సమస్త బ్రహ్మ తేజోరాశి సమష్టిరూపమ్, చిత్స్వరూపం, నిరంజనం పరబ్రహ్మ స్వరూపమ్ పర బ్రహ్మణః పరమరహస్యకైవల్యమ్, మహాయంత్రమయపరమ వైకుంఠనారాయణ యంత్రం విజయతే, తత్స్వరూపం కథ మితి, దేశిక స్తథేతి హోవాచ [8]

తా:- అనంతానందాశ్చర్యసాగరము, దానిమధ్య సంస్థానమున అనంతకోటి రవి ప్రకాశాతిశయ ప్రకారము, నిరతిశయానంద లక్షణము, ప్రణవాఖ్య విమానము ప్రకాశించుచున్నది. ఆనందమయములైన శతకోటి శిఖరములతో సముజ్వలించుచున్నది. దానిమధ్యలో బోధానందాచలముపైన అష్టాక్షరీమంటపము ప్రకాశించుచున్నది. దాని మధ్యన చిదానందమయవేదిక, ఆనందవనభూషితమైయున్నది. దానిపైన నిరతిశయానందతేజోరాశి ప్రకాశించుచున్నది. దాని మధ్య సంస్థానమున అష్టాక్షరీపద్మ విభూషితమగు చిన్మయాసనము విరాజిల్లుచున్నది. ప్రణవకర్ణికయందు సూర్యచంద్ర అగ్ని మండలములు చిన్మయములు ప్రకాశించుచున్నవి. అందు అఖండానంత తేజోరాశ్యంతర్గతమైన పరమ మంగళా కారమైన అనంతాసనము ప్రకాశించుచున్నది. దానిపైన మహాయంత్రము ప్రకాశించున్నది. అది నిరతిశయ బ్రహ్మానంద పరమమూర్తి మహాయంత్రము. అది సమస్త బ్రహ్మతేజోరాశి సమష్టిరూపము, చిత్స్వరూపము, నిరంజనము, పరబ్రహ్మ స్వరూపము. పరబ్రహ్మయొక్క పరమరహస్యకైవల్యము, మహాయంత్రమయ పరమవైకుంఠ నారాయణయంత్రము విజయముతోనున్నది. దాని స్వరూపమెట్లన - దేశికుడట్లే అని చెప్పెను.

మం.శ్లో॥ఆదౌ షట్కోణచక్రం, తన్మధ్యే షడ్దళపద్మమ్, తత్కర్ణికాయాం ప్రణవః, ఓమితి. ప్రణవ మధ్యే నారాయణ బీజమమితి. తత్సాధ్యగర్భితమ్, మమ సర్వాభీష్ట సిద్ధిం కురుస్వాహేతి, తత్పద్మదళేషు విష్ణునృసింహ షడక్షరమంత్రౌ, ఓంనమో విష్ణవే. ఐం క్లీం శ్రీం హ్రీం క్ష్రౌం ఫట్, తద్దళకపోలేషు రామకృష్ణ షడక్షరమంత్రౌ, రాం రామాయనమః, క్లీం కృష్ణాయ నమః, షట్కోణేషు సుదర్శనషడక్షరమంత్రః, సహస్రారహుం ఫడితి, షట్కోణకపోలేషు ప్రణవయుక్త శివపంచాక్షరమంత్రః, ఓం నమశ్శివాయేతి, తద్బహిః ప్రణవమాలాయుక్తం వృత్తమ్, వృత్తాద్బహి రష్టదళపద్మమ్. తేషు దళేషు నారాయణ నృసింహాష్టాక్షర మంత్రౌ, ఓం నమో నారాయణాయ, జయ జయ నృసింహ, తద్దళసంధిషు రామకృష్ణ శ్రీకరాష్టాక్షరమంత్రాః, ఓంరామాయ హుంఫట్ స్వాహా, క్లీం దామోదరాయ నమః ఉత్తిష్ఠ శ్రీకరస్వాహా, తద్బహిః ప్రణవమాలాయుక్తం వృత్తం, వృత్తాద్బహిర్నవదళ

పద్మం, తేషు దళేషు రామకృష్ణ హయగ్రీవ నవాక్షరమన్త్రాః ఓం రామచన్ద్రాయ నమః ఓం. క్లీం కృష్ణాయ గోవిందాయ క్లీం. హ్స్రౌం హయగ్రీవాయనమః హ్స్రౌం, తద్దళ కపోలేషు దక్షిణామూర్తి నవాక్షరమంత్రః, ఓం దక్షిణామూర్తిరీశ్వరోమ్ [9]

తా:- ముందు షట్కోణచక్రము, దానిమధ్యలో షడ్దళపద్మము, దాని కర్ణికయందు ప్రణవము, ఓం అని. ప్రణవమధ్యమున నారాయణ బీజము, 'అం' అని అదిసాధ్యగర్భితము. మమ సర్వాభీష్టసిద్ధింకురు కురుస్వాహా అని! తత్పద్మదళములందు విష్ణు నృసింహా షడక్షరమంత్రములు, 'ఓం నమోవిష్ణవే' 'ఐం క్లీం శ్రీం హ్రీం క్ష్రాం ఫట్. అని తద్దళ కపోలముంద రామకృష్ణ షడక్షర మంత్రములు - రాంరామాయనమః; క్లీం కృష్ణాయనమః. షట్కోణము లందు సుదర్శన షడక్షరమంత్రము, 'సహస్రార హుం ఫట్' అని షట్కోణకపోలములందు ప్రణవముతోకూడిన శివపంచాక్షర మంత్రము'- ఓం నమశ్శివాయ' అని. దాని వెలుపల ప్రణవమాలాయుక్తమైన వృత్తము- వృత్తమునకు వెలుపల అష్టదళపద్మము. ఆ దళములందు నారాయణ. నృసింహాష్టాక్షరమంత్రములు, 'ఓం నమోనారాయణాయ: జయ జయ నృసింహ' అని. ఆ దళసంధులందు రామకృష్ణ శ్రీకరాష్టాక్షరమంత్రములు- "శ్రీ రామాయ హుం ఫట్ స్వాహా, క్లీం దామోదరాయ నమః, ఉత్తిష్ఠ శ్రీకర స్వాహా" అని దాని వెలుపల ప్రణవమాలా యుక్తమైన వృత్తము' వృత్తమునకు వెలుపల నవదళ పద్మము. ఆ దళములందు- రామకృష్ణ హయగ్రీవ నవాక్షరమంత్రములు - ఓం రామచంద్రాయనమః. ఓం, క్లీం కృష్ణాయ గోవిందాయక్లీం, హ్స్రౌంహయగ్రీవాయ నమహ్స్రౌం. ఆదళకపోలములందు దక్షిణామూర్తి నవాక్షర మంత్రము - "ఓం దక్షిణామూర్తిరీశ్వరోం" అని.

మం.శ్లో॥తద్బహిః నారాయణ బీజయుక్తవృత్తం వృత్తాద్బహిర్దశదళపద్మమ్, తేషు దళేషు రామ కృష్ణ దశాక్షరమంత్రౌ, హుం జానకీవల్లభాయ స్వాహా, గోపీజనవల్లభాయ స్వాహా, తద్దళసంధిషు నృసింహమాలామంత్రః, ఓం నమో భగవతే శ్రీమహానృసింహాయ కరాళ దంష్ట్రవదనాయ మమ విఘ్నాన్ పచపచ స్వాహా, తద్బహిర్నృసింహైకాక్షరయుక్తం వృత్తమ్, క్ష్రౌమిత్యేకాక్షరమ్, వృత్తాద్బహిర్ద్వాదశదళపద్మమ్, తేషు దళేషు నారాయణ వాసుదేవ ద్వాదశాక్షరమంత్రౌ, ఓం నమో భగవతే నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ, తద్దళకపోలేషు, మహావిష్ణు రామకృష్ణద్వాదశాక్షరమంత్రాశ్చ, ఓం నమో భగవతే మహావిష్ణవే, ఓం హ్రీం భరతాగ్రజ రామ క్లీం స్వాహా, శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ నమః, తద్బహిర్జగన్మోహన బీజయుక్తం వృత్తం, క్లీమితి, వృత్తాద్బహిశ్చతుర్దశదళపద్మమ్, తేషు దళేషు లక్ష్మీనారాయణ హయగ్రీవ గోపాల దధి వామనమంత్రాశ్చ, ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీవాసుదేవాయ నమః [10]

తా :- దాని వెలుపల నారాయణబీజయుక్తవృత్తము. వృత్తమునకు వెలుపల దశదళపద్మము, ఆ దళములందు రామకృష్ణ దశాక్షర మంత్రములు - 'హుం జానకీవల్లభాయ స్వాహా, గోపీజనవల్లభాయ స్వాహా,' అని. ఆ దళ సంధులందు నృసింహమాలామంత్రము- 'ఓం నమో భగవతే శ్రీ మహా నృసింహాయ కరాళదంష్ట్ర వదనాయ మమ విఘ్నాన్ పచపచ స్వాహా' అని. దాని వెలుపం నృసింహైకాక్షరయుక్తమైన వృత్తము 'క్ష్రౌం' అని ఏకాక్షరము. వృత్తమునకు వెలుపల ద్వాదశదళ పద్మము. ఆ దళములందు నారాయణ, వాసుదేవ ద్వాదశాక్షర మంత్రములు-ఓం నమో భగవతే నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ అని. ఆ దళకపోలములందు మహావిష్ణు, రామ, కృష్ణ ద్వాదశాక్షర మంత్రములు. "ఓం నమో భగవతే మహా విష్ణవే, ఓం హ్రీం భరతాగ్రజ రామ క్లీం స్వాహా, శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ నమః' దాని వెలుపల జగన్మోహన బీజయుక్తమైన వృత్తము 'క్లీం' అని. వృత్తమునకు వెలుపల చతుర్దశదళపద్మము- ఆ దళములందు లక్ష్మీనారాయణ, హయగ్రీవ, గోపాల, దధి వామన మంత్రములు. ఓం హ్రీం హ్రీం శ్రీం శ్రీం లక్ష్మీదేవాయ నమః.

మం.శ్లో॥ ఓం నమ స్సర్వకోటి సర్వవిద్యారాజాయ, క్లీం కృష్ణాయ గోపాలచూడామణయే స్వాహా, ఓం నమో భగవతే దధివామనాయ (ఓం) తద్దళసంధి ష్వన్నపూర్ణేశ్వరీమంత్రః హ్రీం పద్మావత్యన్నపూర్ణే మాహేశ్వరి స్వాహా, తద్బహిః ప్రణవమాలాయుక్తం వృత్తమ్, వృత్తాద్బహి ష్షోడశదళపద్మమ్, తేషు దళేషు శ్రీకృష్ణ సుదర్శన షోడశాక్షరమంత్రౌ చ' ఓం నమో భగవతే రుక్మిణీవల్లభాయ స్వాహా, ఓన్నమో భగవతే మహాసుదర్శనాయ హుంఫట్, తద్దళసంధిషు స్వరాస్సుదర్శనమాలా మంత్రాశ్చ [1]అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః, సుదర్శనమహాచక్రాయ దీప్తరూపాయ సర్వతో మాం రక్ష రక్ష సహస్రార హుం ఫట్ స్వాహా, తద్బహి ర్వరాహబీజయుక్తం వృత్తమ్, తద్భుమితి, వృత్తా ద్బహి రష్టాదశదళపద్మమ్, తేషు దళేషు శ్రీకృష్ణవామనాష్టాదశాక్షర మంత్రౌ, క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయ స్వాహా, ఓం నమో విష్ణవే సురపతయే మహాబలాయ స్వాహా, తద్దళకపోలేషు గరుడ పంచాక్షరమంత్రో గరుడమాలామంత్రశ్చ' క్షిపఓగ్ం స్వాహా! ఓన్నమః పక్షిరాజాయ సర్వవిషభూతరక్షః కృత్యాది భేదనాయ సర్వేష్ట సాధకాయ స్వాహా! తద్బహిర్మాయాబీజయుక్తం [2]వృత్తమ్, వృత్తా ద్బహిః పునరదష్టదళ పద్మమ్, తేషు దళేషు శ్రీకృష్ణవామనాష్టాక్షరమంత్రౌ, ఓం నమో దామోదరాయ, ఓం వామనాయ నమః [11]

---

[1]అం ఆం ఇతి బిందుసహితః. [2]వృత్తం హ్రామితి ('హ్రీం' అని ప్రసిద్ధము)

"ఓం నమస్సర్వకోటి సర్వవిద్యారాజాయ: క్లీం కృష్ణాయ గోపాల చూడామణయే స్వాహా, ఓం నమో భగవతే దధి వామనాయ (ఓం) ఆ దళ సంధులందు అన్న పూర్ణేశ్వరీమంత్రము. హ్రీం పద్మావత్యన్న పూర్ణే మాహేశ్వరి స్వాహా,,, అని. దాని వెలుపల ప్రణవమాలాయుక్తమైన వృత్తము, వృత్తము వెలుపల షోడశదళ పద్మము. ఆ దళములందు శ్రీకృష్ణ, సుదర్శన, షోడశాక్షరమంత్రములు. "ఓం నమో భగవతే రుక్మిణీవల్లభాయ స్వాహా, ఓన్న మో భగవతే మహాసుదర్శనాయ హుం ఫట్' అని. ఆ దళసంధులందు స్వరములు, సుదర్శనమాలా మంత్రములును. అం ఆం... ఓం అం అః. సుదర్శనమహాచక్రాయ దీప్తరూపాయ సర్వతోమాం రక్ష రక్ష సహస్రార హుం ఫట్ స్వాహా అని. దాని వెలుపల వరాహబీజయుక్తమైన వృత్తము 'హుం'అని. వృత్తము వెలుపల అష్టాదశదళపద్మము. ఆ దళములందు శ్రీకృష్ణ వామన అష్టాదశాక్షరమంత్రములు. క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయ స్వాహా; ఓం నమో విష్ణవే సురపతయే మహాబలాయ స్వాహా' అని. ఆ దళకపోలములందు గరుడ పంచాక్షర మంత్రము, గరుడమాలా మంత్రమున్ను. 'క్షిప ఓగ్ం స్వాహా, ఓన్న మః పక్షిరాజాయ సర్వవిష భూతరక్షః కృత్యాది భేదనాయ సర్వేష్ట సాధకాయ స్వాహా' అని. దాని వెలుపల మాయాబీజయుక్తమైన వృత్తము 'హ్రాం' అని. (హ్రీంఅని ప్రసిద్ధము) వృత్తము వెలుపల మరల అష్టదళ పద్మము. ఆ దళములందు శ్రీకృష్ణవామనాష్టాక్షర మంత్రములు. "ఓం నమో దామోదరాయ, ఓం వామనాయనమః' అని.

మం.శ్లో॥ తద్దళ కపోలేషు నీలకంఠ త్ర్యక్షరీ గరుడపంచాక్షరీ మంత్రౌచ, ప్రేంరీంఠః శ్రీకంఠః, నమోఽండజాయ, తద్బహి ర్మన్మథబీజయుక్తం వృత్తమ్, వృత్తా ద్బహి శ్చతుర్విగ్ంశతి దళ పద్మమ్, తేషు దళేషు శరణాగతనారాయణమంత్రో నారాయణ హయగ్రీవ గాయత్రీ మంత్రౌచ, శ్రీమన్నారాయణచరణౌ శరణం ప్రపద్యే, శ్రీమతే నారాయణాయ నమః ద్వయమ్ ద్వయమ్, నారాయణాయ విద్మహే, వాసుదేవాయ ధీమహి, తన్నో విష్ణుః ప్రచోదయాత్, వాగీశ్వరాయ విద్మహే, హయగ్రీవాయ ధీమహి, తన్నో హగ్ంసః ప్రచోదయాత్, తద్దళకపోలేషు నృసింహసుదర్శన బ్రహ్మగాయత్రీమంత్రాశ్చ, వజ్రనఖాయ విద్మహే, తీక్ష్ణదగ్ంష్ట్రాయ ధీమహి, తన్నో నృసింహః ప్రచోదయాత్, సుదర్శనాయవిద్మహే, హేతిరాజాయ ధీమహి, తం న శ్చక్రః ప్రచోదయాత్, తత్సవితు ర్వరేణ్యం, భర్గోదేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్, తద్బ హి ర్హయగ్రీవై కాక్షర యుక్తం వృత్తమ్, హ్సౌమితి, వృత్తాద్బహి ర్ద్వాత్రిగ్ంశ ద్దళపద్మమ్ [12]

తా:- ఆ దళకపోలములందు నీలకంఠత్ర్యక్షరీ గరుడ పంచాక్షరీ మంత్రములు, 'ప్రేంకీంఠః, శ్రీకంఠ, నమోండజాయ' అని. దాని వెలుపల మన్మథబీజయుక్తమైన వృత్తము. వృత్తము వెలుపల చతుర్వింశతిదళ పద్మము. ఆ దళము లంద శరణాగత నారాయణ మంత్రము, నారాయణ హయ గ్రీవ గాయత్రీ మంత్రమున్ను. 'శ్రీమన్నారాయణ

చరణౌ శరణం ప్రపద్యే, శ్రీమతే నారాయణాయ నమః, ఇవి రెండేసిసార్లున్ను, 'నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి తన్నో విష్ణుః ప్రచోదయాత్. వాగీశ్వరాయ విద్మహే హయగ్రీవాయ ధీమహి తన్నో హగ్ంస ప్రచోదయాత్' అని. ఆ దళ కపోలములందు నృసింహ, సుదర్శన, బ్రహ్మగాయత్రీమంత్రములు. 'వజ్రనఖాయ విద్మహే తీక్ష్ణ దగ్ంష్ట్రాయ ధీమహి, తన్నో నృసింహః ప్రచోదయాత్, సుదర్శనాయ విద్మహే హేతిరాజాయ ధీమహి, తన్నశ్చక్రః ప్రచోదయాత్,' తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్. దాని వెలుపల హయగ్రీవ ఏకాక్షరయుక్తమైన వృత్తము 'హ్సౌం' అని వృత్తము వెలుపల ద్వాత్రింశద్దళ పద్మము.

మం.శ్లో॥ తేషుదళేషు నృసింహ హయగ్రీవానుష్టుభమంత్రౌ, "ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలం తగ్ం సర్వతో ముఖమ్, నృసింహం భీషణం భద్రం మృత్యు మృత్యుం నమామ్యహమ్," "ఋగ్యజుస్సామ రూపాయ వేదాహరణ కర్మణే, ప్రణవోద్గీథవపుషే మహాశ్వశిరసే నమః" తద్దళ కపోలేషు రామకృష్ణానుష్టుభమంత్రౌ,"రామభద్ర మహేష్వాస రఘువీర నృపసత్తమ భో దశాస్యాంతకాస్మాకం రక్షాం దేహి శ్రియం చ తే," "దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే, దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతః," తద్బహిః ప్రణవసంపుటితాగ్ని బీజయుక్తం వృత్తమ్, ఓం రం ఓమితి, వృత్తాద్బహి షట్త్రిగ్ంశద్దళపద్మమ్, తేషు దళేషు హయగ్రీవషట్త్రింశదక్షరమంత్రః, పునరష్టత్రింశదక్షరమంత్రశ్చ, హగ్ంసః విశ్వోత్తీర్ణరూపాయ చిన్మయానందరూపిణే. తుభ్యం నమో హయగ్రీవ విద్యారాజాయ విష్ణవే-సో౽హమ్, హ్సౌమోన్నమో భగవతే హయగ్రీవాయ సర్వవాగీశ్వరేశ్వరాయ సర్వవేదమయాయ సర్వవిద్యాం మే దేహి స్వాహా, తద్దళకపోలేషు ప్రణవాది నమో౽ంతా శ్చతుర్థ్యంతాః కేశవాది చతుర్విగ్ంశతి మంత్రాశ్చ [13]

తా:- ఆ దళములందు నృసింహ, హయగ్రీవ అనుష్టుభ మంత్రములు, 'ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతోముఖం। నృసింహం భీషణం భద్రం మృత్యు మృత్యుం నమామ్యహం॥ ఋగ్యజుస్సామరూపాయ వేదాహరణ కర్మణే। ప్రణవోద్గీథ వపుషే మహాశ్వ శిరసే నమః॥ ఆ దళకపోలములందు రామకృష్ణ అనుష్టుభ మంత్రములు. "రామభద్రమహేష్వాస రఘువీరనృపసత్తమ। భో దశాస్యాంతకాస్మాకం రక్షాందేహి శ్రియంచ తే॥ దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే। దేహిమే తనయం కృష్ణ త్వామహం శరణం గతః॥" దాని వెలుపల ప్రణవ సంపుటిత అగ్నిబీజయుక్తమైన వృత్తము. 'ఓం రం ఓం' అని, వృత్తమునకు వెలుపల షట్త్రింశద్దళ పద్మము. ఆ దళములందు హయగ్రీవ షట్త్రింశదక్షరమంత్రము-మరల అష్టత్రింశదక్షర మంత్రమున్ను, హంసః విశ్వోత్తీర్ణరూపాయ చిన్మయానంద రూపిణే। తుభ్యం నమోహయగ్రీవ విద్యారాజాయ విష్ణవే॥ సో౽హం, హ్సౌమోన్న మోభగవతే హయగ్రీవాయ

సర్వ వాగీశ్వ రేశ్వరాయ సర్వవేదమయాయ, సర్వ విద్యాం మే దేహి స్వాహా." అని. ఆ దశకహోమములందు ప్రణ వాది నమోంతములు చతుర్థ్యంతములైన కేశవాది చతుర్వింశతి మంత్రములున్నూ.

మం.శ్లో॥ అవశిష్టద్వాదశస్థానేషు రామకృష్ణ గాయత్రీద్వయవర్ణచతుష్టయ మేకైకస్థలే, ఓం కేశవాయ నమః, ఓం నారాయణాయ నమః, ఓం మాధవాయనమః, ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః, ఓం మధుసూదనాయనమః, ఓం త్రివిక్రమాయ నమః ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః, ఓం హృషీకేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః, ఓం దామోదరాయ నమః, ఓం సంకర్షణాయ నమః, ఓం వాసుదేవాయ నమః, ఓం ప్రద్యుమ్నాయ నమః, ఓం అనిరుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః, ఓం అధోక్షజాయ నమః, ఓం నారసింహాయ నమః, ఓం అచ్యుతాయ నమః, ఓం జనార్దనాయ నమః, ఓం ఉపేంద్రాయ నమః, ఓం హరయే నమః, ఓం శ్రీకృష్ణాయ నమః, దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి, తన్నో రామః ప్రచోదయాత్, దామోదరాయ విద్మహే వాసుదేవాయ ధీమహి, తం నః కృష్ణః ప్రచోదయాత్ [14]

తా:- మిగిలిన పంద్రెండు స్థానములందు రామకృష్ణ గాయత్రీద్వయ వర్ణచతుష్టయము ఒక్కొక్క స్థలమున ఉంచవలెను. "ఓం కేశవాయనమః... శ్రీ కృష్ణాయనమః, దాశరథాయ విద్మహే సీతావల్లభాయ దీమహి. తన్నో రామః ప్రచోదయాత్ దామోదరాయ విద్మహే వాసు దేవాయ ధీమహి, తన్నః కృష్ణః ప్రచోదయాత్," అను మంత్రములుండవలెను.

మం.శ్లో॥తద్బహిః ప్రణవసంపుటితాంకుశబీజయుక్తం వృత్తమ్, ఓం క్రోం ఓ మితి, తద్బహిః పునర్వృత్తమ్, తన్మధ్యే ద్వాదశ కుక్షిస్థానాని సాంతరాళాని, తేషు కౌస్తుభవనమాలా శ్రీవత్స సుదర్శన గరుడపద్మధ్వజానంత శార్ఙ్గ గదా శంఖ నందక మంత్రాః ప్రణవాది నమోఽంతా శ్చతుర్థ్యంతాః క్రమేణ ఓం కౌస్తుభాయనమః, ఓం వనమాలాయై నమః, ఓం శ్రీవత్సాయనమః ఓం సుదర్శనాయ నమః, ఓం గరుడాయనమః,ఓం పద్మాయ నమః, ఓం ధ్వజాయనమః, ఓం అనంతాయనమః, ఓం శార్ఙ్గాయనమః, ఓం గదాయై నమః, ఓం శంఖాయ నమః, ఓం నందకాయ నమః, తదంతరాళేషు ఓం విష్వక్సేనాయ నమః, ఓం అచక్రాయ స్వాహా, ఓం విచక్రాయ స్వాహా, ఓం సుచక్రాయ స్వాహా, ఓం ధీచక్రాయ స్వాహా, ఓం సం చక్రాయ స్వాహా, ఓం జ్వాలాచక్రాయస్వాహా, ఓం క్రుద్ధోల్కాయ

స్వాహా, ఓం మహోల్కాయస్వాహా, ఓం వీర్యోల్కాయ స్వాహా, ఓం వ్యుల్కాయ స్వాహా, ఓం సహస్రోల్కాయ స్వాహా, ఇతి ప్రణవాది మంత్రాః [15]

తా:- దాని వెలుపల ప్రణవసంపుటితమైన అంకుశబీజయుక్తమైన వృత్తము, 'ఓం క్రోం ఓం' అని. దాని వెలుపలమరల వృత్తము, దాని మధ్యన అంతరాళములతో కూడిన ద్వాదశకుక్షిస్థానములు. వాటియందు కౌస్తుభవనమాలా శ్రీవత్ససుదర్శన గరుడపద్మధ్వజ అనంత, శార్‌జ్గ, గదాశంఖనందకమంత్రములు, ప్రణవాది నమోంతములు చతుర్థ్యంతములు. క్రమముగా 'ఓంకౌస్తుభాయనమః...ఓం నందకాయనమః' అని, వాటిమధ్యలో 'ఓం విష్వక్సేనాయ నమః...ఓం సహస్రోల్కాయ స్వాహా' అని ప్రణవాది మంత్రములు.

మం.శ్లో॥ తద్బహిః ప్రణవసంపుటిత గరుడపంచాక్షరయుక్తం వృత్తమ్, ఓం క్షిప ఓం స్వాహా ఓం, తచ్చ ద్వాదశపత్రైస్సాంత రాళై రలంకృతమ్. తేషు పత్రేషు, ఓం పద్మ నిధయే నమః, మహాపద్మనిధయే నమః, ఓం గరుడనిధయే నమః, ఓం శంఖనిధయే నమః, ఓం మకరనిధయే నమః, ఓం కచ్ఛపనిధయే నమః, ఓం విద్యానిధయే నమః, ఓం పరమానంద నిధయే నమః, ఓం మోక్షనిధయే నమః, ఓం లక్ష్మీనిధయే నమః, ఓం బ్రహ్మనిధయే నమః, ఓం వైకుంఠ నిధయే నమః, తత్సంధిస్థానేషు, ఓం విద్యాకల్పకతరవే నమః, ఓం ఆనందకల్పకతరవే నమః, ఓం బ్రహ్మకల్పకతరవే నమః, ఓం ముక్తికల్పకతరవే నమః, ఓం అమృతకల్పకతరవే నమః, ఓం బోధకల్పకతరవే నమః, ఓం విభూతికల్పకతరవే నమః, ఓం వైకుంఠకల్పకతరవే నమః, ఓం వేదకల్పకతరవే నమః, ఓం యోగకల్పకతరవే నమః, ఓం యజ్ఞ కల్పకతరవే నమః, ఓం పద్మకల్పకతరవే నమః [16]

తా:- దాని వెలుపల ప్రణవసంపుటిత గరుడ పంచాక్షరయుక్తమైన వృత్తము. 'ఓంక్షిప ఓం స్వాహా ఓం' అనిన్ని అంతరాళములతోకూడిన ద్వాదశ పత్రములతో అలంకృతమైనది. ఆ పత్రములందు "ఓం పద్మనిధయే నమః...ఓం వైకుంఠనిధయేనమః" అని, దాని సంధిస్థానములందు "ఓం విద్యాకల్పకతరవే నమః...పద్మకల్పకతరవే నమః అని వ్రాయవలెను.

మం.శ్లో॥తచ్చ శివగాయత్రీ పర బ్రహ్మ మంత్రాణాం వర్ణైర్వృత్తాకారేణ సంవేష్ట్య,తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి, తన్నో రుద్రః ప్రచోదయాత్, శ్రీమన్నారాయణో జ్యోతి రాత్మా నారాయణః పరః. నారాయణపరం బ్రహ్మ నారాయణ నమోస్తుతే,

తద్బహిః ప్రణవసంపుటిత శ్రీబీజయుక్తం వృత్తమ్. ఓం శ్రీం ఓమితి వృత్తాద్బహిశ్చ త్వారిగ్ంశద్దళపద్మమ్, తేషు దళేషు వ్యాహృతి శిరస్సంపుటిత వేదగాయత్రీ పాదచతుష్టయ సూర్యాష్టాక్షరీ మంత్రౌ, ఓం భూః, ఓభువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం, ఓం తత్సవితుర్వరేణ్యం, ఓం భర్గో దేవస్య ధీమహి, ఓం ధియో యోనః ప్రచోదయాత్, ఓం పరోరజసావదోమ్, ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువ స్సువరోమ్, ఓం ఘృణి స్సూర్య ఆదిత్యః, తద్దళసంధిషు ప్రణవ శ్రీబీజసంపుటిత నారాయణబీజగ్ం సర్వత్ర, ఓం శ్రీం అం శ్రీం ఓమ్, తద్బహి రష్టశూలాంకిత భూచక్రం చక్రాంతశ్చతుర్దిక్షు హగ్ంసస్సోఽహం మంత్రౌ, ప్రణవ సంపుటితౌ, నారాయణాస్త్ర మంత్రశ్చ [17]

తా:- దానిని శివగాయత్రీ పరబ్రహ్మమంత్రముల వర్ణములచే వృత్తాకారముగా చుట్టవలెను. 'తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి, తన్నో రుద్రః ప్రచోదయాత్; శ్రీమన్నారాయణో జ్యోతిరాత్మా నారాయణః పరః నారాయణ పరంబ్రహ్మ నారాయణ నమోస్తుతే' అని దాని వెలుపల ప్రణవ సంపుటితమైన శ్రీ బీజయుక్తమైన వృత్తము ఓం శ్రీం ఓం' అని. వృత్తమునకు వెలుపల చత్వారింశద్దళపద్మము. ఆ దళములందు వ్యాహృతిశిరస్సంపుటితమైన వేదగాయత్రిపాద చతుష్టయము, సూర్యాష్టాక్షరీ మంత్రమున్ను; "ఓం భూః ఓం భువః... ప్రచోదయాత్, ఓం పరోరజసావదోం, ఓమా పో జ్యోతి రసోమృతం బ్రహ్మభూర్భువస్సువరోం, ఓం ఘృణిస్సూర్య ఆదిత్యః" ఆ దళసంధు లందు ప్రణవశ్రీబీజ సంపుటిత భూచక్రమును, చక్రములోపల నాలుగు దిక్కులందును 'హంసస్సోహం' ప్రణవ సంపుటితముగాను, నారాయణాస్త్ర మంత్రమును.

మం.శ్లో॥ ఓం హంస స్సోఽహ మోమ్, ఓం నమో నారాయణాయ హుం ఫట్, తద్బహిః ప్రణవ మాలాసంయుక్తం వృత్తమ్, వృత్తాద్బహిః పంచాశద్దళ పద్మమ్, తేషు దళేషు మాతృకా పంచాశదక్షరమాలా లకారవర్ణ్యా, తద్దళసంధిషు ప్రణవ శ్రీబీజసంపుటిత రామ కృష్ణమాలా మంత్రౌ, ఓం శ్రీం ఓం నమోభగవతే రఘునందనాయ రక్షోఘ్న విశదాయ మధుర ప్రసన్న వదనాయ అమితతేజసే బలాయ రామాయ విష్ణవే నమః శ్రీం ఓమ్, ఓం శ్రీం ఓం నమః, కృష్ణాయ దేవకీపుత్రాయ వాసుదేవాయ (నిర్గళ) నిగళచ్ఛేదనాయ సర్వలోకాధిపతయే సర్వజగన్మోహనాయ విష్ణవే కామితార్థదాయ స్వాహా, శ్రీం ఓం తద్బహి రష్టశూలాంకిత భూచక్రమ్, తేషు ప్రణవసంపుటిత మహానీలకంఠమంత్రవర్ణాని, ఓమోం నమో నీలకంఠాయ ఓం, శూలాగ్రేషు లోకపాలమంత్రాః [18]

తా :- 'ఓం హంసస్సోహమోం' 'ఓం నమో నారాయణాయ హుంఫట్' అని. దాని వెలుపల ప్రణవ మాలాసంయుక్తమైన వృత్తము. వృత్తమునకు వెలుపల పంచాశద్దళపద్మము. ఆ దళములందు మాతృకా పంచాశదక్షర మాలను లకారములేకుండ వ్రాయవలెను. ఆ దళ సంధులందు ప్రణవ శ్రీబీజ సంపుటిత రామకృష్ణమాలా మంత్రములు- "ఓం శ్రీం ఓం నమోభగవతే రఘునందనాయ రక్షోఘ్న విశదాయ మధుర ప్రసన్న వదనాయ అమితతేజసే బలాయ రామాయ విష్ణవే నమః. శ్రీం ఓం. ఓం శ్రీం ఓం నమః. కృష్ణాయ దేవకీపుత్రాయ వాసుదేవాయ నిగళచ్ఛేదనాయ సర్వలోకాధిపతయే సర్వజగన్మోహనాయ విష్ణవే కామితార్థదాయ స్వాహా శ్రీం ఓం" దాని వెలుపల అష్టశూలాంకిత భూచక్రము. వాదియందు ప్రణవ సంపుటిత మహానీలకంఠ మంత్రవర్గములు; "ఓమోంనమో నీలకంఠాయ ఓం" శూలాగ్రములందు లోకపాల మంత్రములు.

మం.శ్లో॥ ప్రణవాది నమోంత శ్చతుర్థ్యంతాః క్రమేణ,ఓం ఇంద్రాయనమః ఓం అగ్నయే నమః, ఓం యమాయ నమః, ఓం నిర్ఋతయే నమః, ఓం వరుణాయ నమః ఓం వాయవే నమః, ఓం సోమాయ నమః, ఓం ఈశానాయ నమః, తద్బహిః ప్రణవమాలాయుక్తం వృత్త త్రయమ్, తద్బహి ర్భూపురచతుష్టయం చతుర్ద్వారయుతమ్, చక్రకోణచతుష్టయం మహా వజ్రవిభూషితమ్, తేషు వజ్రేషు ప్రణవశ్రీబీజ సంపుటితామృత బీజద్వయమ్, ఓం శ్రీం ఠం వం శ్రీం ఓమితి, బహిర్భూపురవీథ్యాం ఓం ఆధారశక్త్యే నమః, ఓం మూలప్రకృత్యై నమః, ఓం ఆదికూర్మాయ నమః, ఓం అనంతాయ నమః, ఓం పృథివ్యై నమః, మధ్య భూపురవీథ్యామ్, ఓం క్షీరసముద్రాయ నమః, ఓం రత్నద్వీపాయ నమః, ఓం రత్నమంట పాయ నమః, ఓం శ్వేతచ్ఛత్రాయ నమః, ఓం కల్పకవృక్షాయ నమః, ఓం రత్నసింహాస నాయ నమః, ప్రథమభూపురవీథ్యాం, ఓం ధర్మజ్ఞాన వైరాగ్యైశ్వర్యాధర్మాజ్ఞానా వైరాగ్యా నైశ్వర్య సత్వరజస్తమోమాయావిద్యానంతపద్మాః ప్రణవాది నమోంతా శ్చతుర్థ్యంతా క్రమేణ, బాహ్యవృత్తవీథ్యాం విమలోత్కర్షిణీ జ్ఞానక్రియాయోగాః [19]

తా :- ప్రణవాది నమోంతములు చతుర్థ్యంతములు. క్రమముగా- "ఓం ఇంద్రాయనమః...ఓం ఈశానాయ, నమః" అని. దానివెలుపల ప్రణవమాలాయుక్తమైన వృత్తత్రయము, దాని వెలుపల భూపుర చతుష్టయము చతుర్ద్వారయుతము. చక్రకోణచతుష్టయము. మహావజ్రవిభూషితము. ఆ వజ్రములందు ప్రణవ శ్రీ బీజ సంపుటిత అమృతబీజద్వయము. "ఓం శ్రీం ఠం వం శ్రీం ఓం" అని. వెలుపల భూపురవీధిలో "ఓం ఆధారశక్తయేనమః...ఓం పృథివ్యైనమః" అని; మధ్య భూపురవీధిలో-"ఓం క్షీరసముద్రాయ నమః.... ఓం రత్నసింహాసనాయ నమః" అని. ప్రథమ భూపురవీధిలో-ఓం ధర్మ, జ్ఞాన, వైరాగ్య, ఐశ్వర్య, అధర్మ, అజ్ఞాన, అవైరాగ్య, అనైశ్వర్య,సత్వరజస్తమో

మాయా విద్యానంత పద్మనులు ప్రణవాది నమోంతములు చతుర్థ్యంతములు క్రమముగాను, బాహ్యావృత్త పీఠిలో - విమల, ఉత్కర్షిణీ, జ్ఞాన, క్రియాయోగములు.

మం.శ్లో॥ ప్రహ్వీస్సత్యేశానాః ప్రణవాది నమోఽంతా శ్చతుర్థ్యంతాః క్రమేణ, అంతర్వృత్త పీఠ్యాం, ఓం అనుగ్రహాయైనమః, ఓం నమోభగవతే విష్ణవే సర్వభూతాత్మనే వాసుదేవాయ సర్వాత్మసంయోగపీఠాత్మనే నమః, వృత్తావకాశేషు. బీజం ప్రాణంచ శక్తించ దృష్టిం వశ్యాదికం తథా, మంత్ర యంత్రాఖ్యగాయత్రీ ప్రాణస్థాపనమేవ చ.భూత దిక్పాల బీజాని యంత్రస్యాంగానివై దశ, మూల మంత్ర మాలా మంత్ర కవచ దిగ్బంధనమంత్రాశ్చ, ఏవం విధ మేతద్యంత్రం మహామంత్రమయమ్, యోగధీరాంతైః పరమంత్రై రలం కృతమ్, షోడశోపచారై రభ్యర్చితం, జపహోమాదినాసాధిత మేత ద్యంత్రం, శుద్ధబ్రహ్మ తేజోమయమ్, సర్వభయంకరం, సమస్తదురితక్షయకరం, సర్వాభీష్ట సంపాదకం, సాయుజ్యముక్తిప్రదం, ఏత త్పరమవైకుంఠ మహానారాయణ యంత్రం ప్రజ్వలతి, తస్యోపరిచ నిరతిశయానంద తేజోరాశ్యభ్యంతరమాసీనం వాచామగోచరానంద తేజోరాశ్యా కారం, చిత్పారావిర్భూతానంద విగ్రహం, బోధానంద స్వరూపం, నిరతిశయ సౌందర్య పారావారమ్, తురీయస్వరూపం తురీయాతీతంచ, అద్వైత పరమానందం, నిరంత రాతి తురీయ నిరతిశయ సౌందర్యానంద పారావారం, లావణ్యవాహినీ కల్లోలతటిద్భా సురం [20]

తా :- ప్రహ్వీస్సత్యేశానులు ప్రణవాది నమోంతములు చతుర్థ్యంతములును, అంతర్వృత్తపీఠిలో - 'ఓం అనుగ్రహాయైనమః ఓన్న మోభగవతే ... పీఠాత్మనే నమః' అని. వృత్తావకాశమందు, బీజమును, ప్రాణమును, శక్తిని, దృష్టిని వశ్యాదికము, మంత్రగాయత్రిని, యంత్రగాయత్రిని. ప్రాణస్థాపనను, భూతదిక్పాల బీజములను దశ యంత్రాంగములను, మూలమంత్ర, మాలామంత్ర, కవచ దిగ్బంధన మంత్రములు వ్రాయవలెను. ఇటువంటి ఈ యంత్రము మహాయంత్రమయము, యోగధీరాంతములైన పరమంత్రముల అలంకృతమునైనదానిని షోడశోపచారములచేతను పూజింపబడి, జపహోమములచే సాధింపబడిన యీ యంత్రము శుద్ధబ్రహ్మ తేజోమయము, సర్వభయంకరము, సమస్త దురితక్షయకరము, సర్వాభీష్ట సంపాదకము సాయుజ్యముక్తి ప్రదమున్ను అయియున్నది. ఈ పరమవైకుంఠ మహానారాయణ యంత్రము ప్రకాశించుచున్నది. దానిపైన నిరతిశయానంద తేజోరాశిమధ్యన ఆసీనుడైన, అవాగ్గోచరమైన ఆనందతేజోరాశ్యాకారుడు, చిత్పారావిర్భూతానంద విగ్రహుడు, బోధానందస్వరూపుడు, నిరతిశయ సౌందర్య పారావారుడు, తురీయ స్వరూపుడు, తురీయాతీతుడు, అద్వైతపరమానందుడు, నిరంతరాతి తురీయ, నిరతిశయ సౌందర్యానందపారావారుడు, లావణ్యవాహినీకల్లోల తటిద్భాసురుడు.

మం.శ్లో॥ దివ్యమంగళవిగ్రహం, మూర్తిమద్భిః పరమమంగళై రుపసేవ్యమానం చిదానందమయై రనంతకోటిరవిప్రకాశై రనంతభూషణై రలంకృతం, సుదర్శన పాంచజన్య పద్మ గదాసి శార్ఙ్గముసల పరిఘాద్యై శ్చిన్మయై రనేకాయుధగణై ర్మూర్తిమద్భి స్సుసేవితం, శ్రీవత్స కౌస్తుభ వనమాలాంకితవక్షసమ్, బ్రహ్మకల్ప వనామృతపుష్పవృష్టిభి స్సంతత మానందం బ్రహ్మానందరసనిర్భరై రసంఖ్యై రతిమంగళం, శేషాయుతఫణాజాల విపుల చ్ఛత్రశోభితం, తత్ఫణామండలోదర్చి ర్మణిద్యోతిత విగ్రహం, తదంగ కాంతినిర్గళై స్తతం, నిరతిశయ బ్రహ్మగన్ధ స్వరూపం, నిరతిశయానంద బ్రహ్మగంధ విశేషాకారం అనంత బ్రహ్మగంధాకార సమష్టి విశేషం, అనంతానంద తులసీమాల్యై రభినవం, చిదానందమయానంతపుష్పమాల్యై ర్విరాజమానం, తేజః ప్రవాహ తరంగతత్పరం పరాభిర్జ్వలంతం, నిరతిశ యానంత కాంతివిశేషా వర్తై రభితోఽనిశం ప్రజ్వలంతం, బోధానంద మయా నంత ధూపదీపావళిభి రతిశోభితం, నిరతిశయానంద చామరవిశేషైః పరిషేవితం, నిరంత నిరుపమ నిరతిశయోత్కట జ్ఞానానందా నంతగుచ్ఛఫలై రలంకృతం, చిన్మయానందదివ్యవిమాన చ్ఛత్ర ధ్వజ రాజిభి ర్విరాజమానం, పరమమంగళానంత దివ్య తేజోభి ర్జ్వలంత మనిశం, వాచామగోచరానంత తేజోరాశ్యంతర్గతం, అర్ధమాత్రాత్మకం, తుర్యం ధన్యాత్మకం, తురీయాతీత మవాచ్యం, నాదబిందుకళాద్యాత్మస్వరూపం చేతి, ఇత్యాద్యనంతాకారేణావస్థితమ్, నిర్గుణం నిష్క్రియం నిర్మలం నిరవద్యం నిరంజనం నిరాకారం నిరాశ్రయం నిరతిశయాద్వైత పరమానందలక్షణ మాదినారాయణం ధ్యాయే దిత్యుపనిషత్ [21] (ఇత్యథర్వణ మహానారాయణోపనిషది పరమ మోక్షస్వరూప నిరూపణ ద్వారా త్రిపాద్విభూతి పరమ వైకుంఠ మహానారాయణ యంత్రస్వరూప నిరూపణం నామ సప్తమోఽధ్యాయః.)

తా:- దివ్యమంగళ విగ్రహుడు, మూర్తిమంతములైన పరమ మంగళములచే సేవింపబడువాడు, చిదానందమయములు, అనంతకోటి రవిప్రకాశములునైన అనంతభూషణములచే అలంకృతుడు, సుదర్శన, పాంచజన్య, పద్మ, గదా, ఖడ్గ, శార్ఙ్గ, ముసల, పరిఘాది చిన్మయములైన మూర్తిమంతములైన అనేకాయుధ గణములచే సేవింపబడువాడు, శ్రీవత్స, కౌస్తుభ, వనమాలలతో చిహ్నితమైన వక్షస్థలముకలవాడు, బ్రహ్మకల్పవనములోని అమృతపుష్పవర్షములచే ఎప్పుడు నానందపడువాడు, బ్రహ్మానంద రసనిర్భరులగు, అసంఖ్యాకులచే అతిమంగళకరుడు, శేషుని పదివేల పడగ

లనెడి విశాలమైన ఛత్రముచే శోభితుడు, ఆ పరగంమీది కాంతివంతములైన మణులచే ప్రకాశింపజేయబడిన విగ్రహము కలవాడు, తదవయవ కాంతి ప్రవాహములచే వ్యాప్తమైనవాడు, నిరతిశయ బ్రహ్మగంధస్వరూపుడు, నిరతిశయ బ్రహ్మగంధ విశేషాకారుడు, అనంతబ్రహ్మ గంధాకార సమష్టి విశేషుడు, అనంతానంద తులసీమాలికలచే అలినవుడు, చిదానందమయ అనంత పుష్పమాలికలచే విరాజమానుడు, తేజః ప్రవాహ తరంగములచేతను, తత్పరంపరంచేతను ప్రజ్వలించువాడు, నిరతిశయ అనంతకాంతి విశేషావర్తములచే అంతట, ఎల్లప్పుడు ప్రజ్వలించువాడు, బోధానందమయ, అనంత ధూపదీపావళులతో శోభితుడు, నిరతిశయానందచామర విశేషములచే సేవితుడు, నిరంత, నిరుపమ, నిరతిశయ, ఉత్కట జ్ఞానానంద, అనంతగుచ్ఛ ఫలములచే అలంకృతుడు, చిన్మయానంద దివ్యవిమాన, ఛత్ర ధ్వజపంక్తులచే విరాజమానుడు. పరమ మంగళ, అనంత దివ్యతేజస్సులచే ఎల్లప్పుడు ప్రకాశించువాడు, వాగ్గోచరముకాని అనంత తేజో రాశిలో అంతర్గతుడు, అర్ధమాత్రాత్మకుడు, తుర్యధ్వన్యాత్మకుడు, తుర్యాతీతుడు, అవాచ్యుడు, నాదబిందు కళాది ఆత్మ స్వరూపుడు-ఇత్యాది అనంతాకారముగాఉన్న, నిర్గుణుడు, నిష్క్రియుడు, నిర్మలుడు, నిరవద్యుడు, నిరంజనుడు, నిరాకారుడు, నిరాశ్రయుడు, నిరతిశయ అద్వైత పరమానందలక్షణుడైన ఆదినారాయణుని ధ్యానించవలెను అని ఉపనిషత్తు. (ఇది సప్తమాధ్యాయము.)

# అష్టమోఽధ్యాయః (ఉత్తరకాండః)

మం.శ్లో॥ఓం తతః పితామహః పరిపృచ్ఛతి భగవంతం మహావిష్ణుం, భగవన్ శుద్ధాద్వైతపరమానందలక్షణ పరబ్రహ్మణస్తవ కథం విరుద్ధవైకుంఠ ప్రాసాద ప్రాకార విమానాద్యనంత వస్తుభేదః, సత్యమేవోక్తమితి భగవాన్ మహావిష్ణుః పరిహరతి, యథా శుద్ధసువర్ణస్య కటకమకుటాంగదాదిభేదః, యథా సముద్రసలిలస్య స్థూలసూక్ష్మతరంగ ఫేన బుద్బుద కరక లవణ పాషాణా ద్యనంతవస్తు భేదః యథా భూమేః పర్వత వృక్ష తృణ గుల్మ లతాద్యనంత వస్తుభేదః, తథై వాద్వైతపరమానంద లక్షణ పరబ్రహ్మణో మమ సర్వాద్వైత ముపపన్నం భవత్యేవ, మత్స్వరూపమేవ సర్వమ్, మద్వ్యతిరిక్త మణుమాత్రం నవిద్యతే, పునః పితామః పరిపృచ్ఛతి, భగవన్ పరమవైకుంఠ ఏవ పరమమోక్ష స్త్వేక ఏవ శ్రూయతే సర్వత్ర, కథమనంతవైకుంఠా శ్చానంతానంద సముద్రాదయ శ్చానంత మూర్తయ స్సంతీతి, తథేతి హోవాచ భగవాన్ మహావిష్ణుః [1]

తా :- అంతట పితామహుడు భగవంతుడైన మహావిష్ణువునడుగును-హేభగవన్! శుద్ధ అద్వైత పరమానంద లక్షణమైన పరబ్రహ్మవైన నీకు విరుద్ధమైన వైకుంఠప్రాసాదప్రాకార విమానాద్యనంతవస్తుభేదమెట్లు? సత్యమే అని భగవాన్ విష్ణువు పరిహరించుచున్నాడు. శుద్ధసువర్ణమునకు కంకణములు, కిరీటములు, భుజకీర్తులు మున్నగువానితో

భేదమున్నట్లే. సముద్రసలిలమునకు స్థూలసూక్ష్మతరంగములు, నురుగు, బుడగలు, వడగళ్ళు, ఉప్పురాళ్ళు మున్నగు అనంత వస్తువులతో భేదమున్నట్లే, భూమికి పర్వత, వృక్ష, తృణ, గుల్మ, లతాది అనంతవస్తుభేదమున్నట్లే, అద్వైత పరమానంద లక్షణపరబ్రహ్మనైన నాకు సర్వాద్వైతము ఉపపన్నమగును. సర్వము నాస్వరూపమే. నాకన్న వేరైనది అణుమాత్రమును లేదు; అనగా పితామహుడు మరల అడుగుచున్నాడు-భగవన్ పరమవైకుంఠమే ఒక్కటే పరమ మోక్షముగా అంతటను వినబడుచున్నది. అనంత వైకుంఠములు, అనంత ఆనంద సముద్రాదులు, అనంత మూర్తులున్నాయన్నది ఎట్లు కుదురును? అట్లే అని భగవంతుడైన మహావిష్ణువు చెప్పెను.

మం.శ్లో॥ ఏకస్మిన్నవిద్యాపాదే అనంతకోటిబ్రహ్మాండాని సావరణాని శ్రూయంతే, తస్మిన్నేకస్మిన్నండే బహవోలోకాశ్చ బహవోవైకుంఠాశ్చానంత విభూతయశ్చ సంత్యేవ సర్వాండేష్వనంతలోకాశ్చానంతవైకుంఠాస్సంతీతి సర్వేషాం ఖల్వభిమతమ్, పాదత్రయేఽపి కిం వక్తవ్యమ్, నిరతిశయానందావిర్భావో మోక్ష ఇతి మోక్షలక్షణం పాదత్రయే వర్తతే, తస్మాత్పాదత్రయం పరమమోక్షః, పాదత్రయం పరమవైకుంఠః, పాదత్రయం పరమకైవల్యమితి, తత శ్శుద్ధచిదానందబ్రహ్మవిలాసానందాశ్చానంత పరమానంద విభూతయశ్చానంతవైకుంఠాశ్చానంతపరమానంద సముద్రాదయస్సంత్యేవ, ఉపాసకస్తతోఽభ్యేత్య, ఏవం విధం నారాయణం ధ్యాత్వా ప్రదక్షిణ నమస్కారాన్ విధాయ వివిధోపచారైరభ్యర్చ్య, నిరతిశయాద్వైత పరమానందలక్షణో భూత్వా తదగ్రే సావధానేనోపవిశ్యాద్వైతయోగమాస్థాయ సర్వాద్వైత పరమానందలక్షణాఖండామితతేజో రాశ్యాకారం విభావ్యోపాసకస్స్వయం శుద్ధబోధానందమయామృత నిరతిశయానంద తేజోరాశ్యాకారో భూత్వా మహావాక్యార్థమనుస్మరన్, బ్రహ్మాఽహ మస్మి, అహ మస్మి, బ్రహ్మాఽహమస్మి, యోఽహమస్మి, బ్రహ్మాఽహమస్మి [2]

తా:- ఒక అవిద్యాపాదమున సావరణములైన అనంతకోటి బ్రహ్మాండములున్నవని వినబడుచున్నది. ఆ ఒక్క అండమున చాల లోకములు, చాల వైకుంఠములు, అనంత విభూతులు ఉన్నవి. సర్వాండములందు అనంత లోకములు, అనంతవైకుంఠములు ఉన్నవని అందరి అభిమతము. పాదత్రయమున ఇక చెప్పేదేమి? నిరతిశయానందావిర్భావము మోక్షమని మోక్షలక్షణము పాదత్రయమున ఉన్నది, కావున పాదత్రయము పరమమోక్షము, పాదత్రయము పరమవైకుంఠము, పరమకైవల్యము అని. అందుచే శుద్ధచిదానంద, బ్రహ్మవిలాసానందములు, అనంతపరమానంద విభూతులు, అనంతవైకుంఠములు, అనంతపరమానంద సముద్రాదులుఉన్నవే. అంతట ఉపాసకుడు దగ్గరగాచేరి,

ఇటువంటి నారాయణుని ధ్యానించి, ప్రదక్షిణ నమస్కారములుచేసి, వివిధోపచారములతోను పూజించి, నిరతిశయ అద్వైత పరమానందలక్షణుడై ఆయన యెదుట సావధానముగా కూర్చుండి, అద్వైతయోగముకల్గి, సర్వాద్వైత పరమానందలక్షణ, అఖండ, అమితతేజోరాశ్యాకారమును భావించి, ఉపాసకుడు స్వయముగా శుద్ధబోధానందమయ అమృత నిరతిశయానంద తేజోరాశ్యాకారుడై మహావాక్యార్థమును స్మరించుచు, బ్రహ్మను నేనైతిని. నేనైతిని బ్రహ్మను నేను, నేనెవడను, బ్రహ్మను నేను-

మం శ్లో॥ అహమేవాహం మాం జుహోమి స్వాహా, అహం బ్రహ్మేతిభావనయా యథా పరమ తేజోమహానదీ ప్రవాహ పరమతేజః పారావారే ప్రవిశంతి, యథా పరమతేజః పారావార తరంగాః పరమతేజః పారావారే ప్రవిశంతి, తథైవ సచ్చిదానందాత్మోపాసక స్సర్వపరి పూర్ణాద్వైత పరమానందలక్షణపరబ్రహ్మణి నారాయణేమయి సచ్చిదానందాఽ త్మకోఽహ మజోఽహం పరిపూర్ణోఽహ మస్మీతి ప్రవివేశ. తత ఉపాసకో నిస్తరంగా ద్వైతాపార నిరతిశయ సచ్చిదానంద సముద్రో బభూవ యస్త్వనేన మార్గేణ సమ్యగాచరతి స నారాయణో భవత్యసగ్ంశయ మేవ, అనేన మార్గేణ సర్వే మునయ స్సిద్ధిం గతాః, అసంఖ్యాతాః పరమయోగినశ్చ సిద్ధిం గతాః, తత శ్శిష్యో గురుం పరి పృచ్ఛతి, భగవన్ సాలంబ నిరాలంబ యోగౌ కథమితి, సాలంబస్తు, కరచరణాదిమూర్తివిశిష్టం మండలాద్యా లంబనగ్ం సాలంబయోగః, నిరాలంబస్తు సమస్తనామరూపకర్మాతిదూరతయా సర్వకా మాద్యంతఃకరణవృత్తిసాక్షితయా తదాలంబనశూన్యతయాచ భావనం నిరాలంబ యోగః [౩]

తా:- నేనే నేను. నన్ను హోమముచేయుచున్నాను అని అహంబ్రహ్మ అను భావనచే పరమ తేజో మహానది పరమతేజః పారావారమున ప్రవేశించునట్లుగా, పరమతేజః పారావారతరంగములు పరమ తేజః పారావారమున ప్రవేశించునట్లు, సచ్చిదాత్మోపాసకుడు సర్వపరిపూర్ణ అద్వైతపరమానందలక్షణమైన పరబ్రహ్మయైన నారాయణుడనైన నా యందు నేను సచ్చిదాత్మకుడను, అజుడను, పరిపూర్ణుడనైతి ననుచుప్రవేశించెను. తరువాత ఉపాసకుడు నిస్తరంగ అద్వైత అపారనిరతిశయ సచ్చిదానంద సముద్రుడయ్యెను. ఎవడీ మార్గముచే బాగుగా ఆచరించునో వాడు నారాయణు డగును సంశయములేదు. ఈ మార్గముననే సర్వమునులును సిద్ధిపొందిరి. అంతట శిష్యుడు గురువును ప్రశ్నించు చున్నాడు. హే భగవన్ ! సాలంబ, నిరాలంబయోగములెట్లు? అని. సాలంబము కరచరణాదిమూర్తి విశిష్టుని, మండలా ద్యాలంబనమును చేసిన సాలంబయోగము: నిరాలంబమన-సమస్త నామ, రూప, కర్మలకు అతిదూరముగా, సర్వకామాది అంతఃకరణ వృత్తిసాక్షిగా, తదాలంబనశూన్యముగా భావనము, నిరాలంబయోగము.

మం.శ్లో॥ అథచ నిరాలంబయోగాధికారీ కీదృశో భవతి, అమానిత్వాదిలక్షణోపలక్షితో యః పురుష స్స ఏవ నిరాలంబ యోగాధికారీ, కార్యః కశ్చి దస్తి, తస్మా త్సర్వేషామధికారణా మనధి

కారిణాం భక్తి యోగఏవ ప్రశస్యతే, భక్తియోగో నిరుపద్రవః, భక్తియోగాన్ముక్తిః, బుద్ధిమతా మనాయాసేనాచిరాదేవ తత్త్వజ్ఞానం భవతి, తత్కథ మితి భక్తవత్సలః స్వయ మేవ సర్వేభ్యో మోక్షవిఘ్నేభ్యో భక్తినిష్ఠాన్ సర్వాన్ పరిపాలయతి, సర్వాభీష్టాన్ ప్రయ చ్ఛతి, మోక్షం దాపయతి చతుర్ముఖాదీనాం సర్వేషామపి వినా విష్ణుభక్త్యా కల్పకోటిభి ర్మోక్షో నవిద్యతే, కారణేనవినా కార్యం నోదేతి, భక్త్యావినా బ్రహ్మజ్ఞానం కదాపి నజా యతే, తస్మాత్త్వమపి సర్వోపాయాన్ పరిత్యజ్య భక్తిమాశ్రయ, భక్తినిష్ఠోభవ భక్తినిష్ఠో భవ, భక్త్యా సర్వసిద్ధయ స్సిద్ధ్యంతి, భక్తేర్న సాధ్యం నకించి దస్తి, ఏవం విధం గురూప దేశ మాకర్ణ్య సర్వం పరమతత్వరహస్య మవబుధ్య సర్వసంశయా న్విధూయ క్షిప్రమేవ మోక్షగ్ం సాధయామీతి నిశ్చిత్య [4]

తా:- ఇక, నిరాలంబయోగాధికారి ఎట్టివాడు? ఏ పురుషుడు అమానిత్వాది లక్షణోపలక్షితుడో వాడే నిరాలంబ యోగాధికారి. కార్యమొకటున్నది. కాన అధికారులందరికి, అనధికారులకున్ను భక్తియోగమే ప్రశస్తమైనది. భక్తి యోగము నిరుపద్రవమైనది. భక్తియోగమువలన ముక్తి, బుద్ధిమంతులకు అనాయాసముగా అచిరకాలముననే తత్త్వ జ్ఞానము కలుగును. అదెట్లన - భక్తవత్సలుడు స్వయముగా మోక్షవిఘ్నములన్నిటినుండి భక్తినిష్ఠులైనవారందరిని పరిపాలించును. సర్వాభీష్టములను ఇచ్చును- మోక్షమును ఇప్పించును, చతుర్ముఖాదులందరికిని విష్ణుభక్తి వినా కల్పకోటి సంవత్సరములైనా మోక్షమురాదు. కారణములేనిదే కార్యము కల్గదుకదా! భక్తివినా బ్రహ్మజ్ఞానమెన్నడికిని కల్గనేరదు. కావున నీవుకూడ సర్వోపాయములను వదలి, భక్తినాశ్రయించుము. భక్తినిష్ఠుడవగుము. భక్తిచే సర్వసిద్ధులు సిద్ధించును. భక్తికి సాధ్యముకానిది కొద్దిగానైనను లేదు. ఇటువంటి గురూపదేశమును విని సమస్తమైన పరమతత్వ రహస్యమును తెలిసికొని, సర్వసంశయములను పోగొట్టుకొని, త్వరగా మోక్షమును సాధింతునని నిశ్చయించుకొని -

మం.శ్లో॥ తత శ్శిష్య స్సముత్థాయ ప్రదక్షిణనమస్కారం కృత్వా గురుభ్యో,గురుపూజాం విధాయ గుర్వనుజ్ఞయా క్రమేణ భక్తినిష్ఠోభూత్వా భక్త్యతిశయేన పక్వవిజ్ఞానం ప్రాప్య, తస్మా దనాయాసేన శిష్యః క్షిప్రమేవ సాక్షాన్నారాయణో బభూవేత్యుపనిషత్. తతః ప్రోవాచ భగవాన్మహావిష్ణు శ్చతుర్ముఖ మవలోక్య బ్రహ్మన్ పరమతత్వ రహస్యం తే సర్వం కథి తమ్, తత్స్మరణమాత్రేణ మోక్షోభవతి, తదనుష్ఠానేన సర్వ మవిదితం విదితం భవతి. యత్స్వరూపజ్ఞానేన స్సర్వ మవిదితం విదితం భవతి, తత్సర్వం పరమరహస్యం కథితమ్, గురుః క ఇతి, గురు స్సాక్షాదాదినారాయణః పురుషః, స ఆదినారాయణోఽహమేవ, తస్మా

న్మామేకగ్ం శరణం వ్రజ మద్భక్తి నిష్ఠోభవ, మదీయోపాసనాం కురు, మా మేవ ప్రాప్స్యసి, మద్వ్యతిరిక్తగ్ం సర్వం బాధితమ్, మద్వ్యతిరిక్త మబాధితం నకించి దస్తి, నిరతిశయానందాద్వితీయో ౽హమేవ, సర్వపరిపూర్ణోహమేవ, సర్వాశ్రయో ౽హమేవ, వాచామగోచర నిరాకార పరబ్రహ్మస్వరూపో ౽హమేవ, మద్వ్యతిరిక్త మణుమాత్రం నవిద్యతే, ఇత్యేవం మహావిష్ణోః పర మిద ముపదేశం లబ్ధ్వా, పితామహః పరమానందం ప్రాప [౫]

తా:. శిష్యుడులేచి, ప్రదక్షిణ నమస్కారముచేసి, గురువులకు గురుపూజచేసి, గురువు నసుజ్ఞచే క్రమముగా భక్తినిష్ఠుడై, భక్త్యతిశయముచే పక్వ విజ్ఞానముపొంది, దానివలన అనాయాసముగా, శిష్యుడు త్వరగా సాక్షాత్తు నారాయణుడయ్యెనని ఉపనిషత్తు. అంతట భగవంతుడైన మహావిష్ణువు చతుర్ముఖునిచూచి, బ్రహ్మన్! నీకు పరమతత్త్వ రహస్యమంతయు చెప్పబడినది. దేని స్వరూపము తెలిసినవానికి తెలియనిదంతయు తెలియునో, ఆ పరమ రహస్య మంతయు చెప్పబడినది. గురువెవరు? అని. గురువు సాక్షాత్తు ఆదినారాయణ పురుషుడు. ఆ ఆదినారాయణుడు నేనే. కావున నన్నొకనినే శరణుపొందుము. నాయందు భక్తినిష్ఠుడవగుము. నా ఉపాసనచేయుము. నన్నే పొందగలవు. నాకన్న వేరైనదంతయు బాధితమే. నాకు వ్యతిరిక్తమైనది కొద్దియైనాలేదు. నిరతిశయ ఆనంద అద్వితీయుడను నేనే. సర్వాశ్రయుడను నేనే. అవాగ్గోచరుడైన నిరాకార పరబ్రహ్మ స్వరూపుడను నేనే. నాకు వ్యతిరిక్తమైనది అణు మాత్రములేదు. అని ఈ రీతిగా మహావిష్ణుయొక్క ఈ గొప్ప ఉపదేశముపొంది (విని) - పితామహుడు పరమా నందము పొందెను.

మం.శ్లో॥ విష్ణోః కరాభిమర్శనేన దివ్యజ్ఞానం ప్రాప్య పితామహ స్తతస్సముత్థాయ ప్రదక్షిణ నమస్కారాన్ విధాయ వివిధోపచారైర్మహావిష్ణుం ప్రపూజ్య ప్రాంజలి ర్భూత్వా వినయే నోపసంగమ్య భగవన్ భక్తినిష్ఠాం మే ప్రయచ్ఛ త్వదభిన్నం మాం పరిపాలయ కృపా లయ, తథైవసాధుసాధ్వితి సాధు ప్రశంసాపూర్వకం మహావిష్ణుః ప్రోవాచ మదుపాసక స్సర్వోత్కృష్ట స్సభవతి, మదుపాసనయా సర్వమఙ్గళానిభవంతి, మదుపాసనయా సర్వం జయతి, మదుపాసక స్సర్వవంద్యో భవతి, మదీయోపాసకస్యాసాధ్యం నకించి దస్తి, సర్వబంధాః ప్రవినశ్యంతి, సద్వృత్తిమివ సర్వే దేవా స్తం సేవంతే, మహాశ్రేయాంసిచ సేవంతే, మదుపాసక స్తస్మా న్నిరతిశయాద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మ భవతి, యోవై ముముక్షు రనేన మార్గేణ సమ్యగాచరతి, స పరమానందలక్షణపరం బ్రహ్మ భవతి, యస్తుపరమతత్త్వ రహస్యాథర్వణ మహానారాయణోపనిషద మధీతే స సర్వేభ్యః పాపేభ్యో ముక్తో భవతి, జ్ఞానాజ్ఞానకృతేభ్యః పాతకేభ్యో ముక్తోభవతి [6]

తా :- విష్ణువుయొక్క కరాభిమర్శచే పితామహుడు దివ్యజ్ఞానముపొంది, లేచి, ప్రదక్షిణనమస్కారములు చేసి, వివిధోపచారములచే మహావిష్ణువును పూజించి, ప్రాంజలియై (దోసిలొగ్గి) వినయముగా దగ్గరకుచేరి, హే భగవన్! భక్తినిష్ఠను నాకు ప్రసాదింపుము. ఓ కృపాలయా! నీకన్న భేదములేని నన్ను పరిపాలింపుము! అనగా, అట్లే, బాగు బాగు, అని సాధు ప్రశంసాపూర్వకముగా మహావిష్ణువనెను. నా ఉపాసకుడు సర్వోత్కృష్టుడగును. నా ఉపాసనచే సర్వమంగళములు చేకూరును నా ఉపాసనచే సర్వమును జయించును. నా ఉపాసకుడు సర్వవంద్యుడగును. మదుపాసకునకు అసాధ్యమేదియులేదు. సర్వబంధములు నశించును. దేవతలందరును సద్భృత్తివలె అతనిని సేవింతురు. మహా శ్రేయస్సులును సేవించును. మదుపాసకుడు నిరతిశయ అద్వైతపరమానందలక్షణుడైన పరబ్రహ్మయగును. ముముక్షువైన యెవడు ఈ మార్గమున లెస్సగా ఆచరించునో, అతడు పరమానంద లక్షణుడైన పరబ్రహ్మయగును. ఎవడైతే పరమ తత్త్వరహస్య అథర్వణమహానారాయణోపనిషత్తు నధ్యయనము చేయునో వాడు సర్వపాపములనుండి విముక్తుడగును. తెలిసిచేసిన, తెలియకచేసిన పాపములనుండి ముక్తుడగును.

మం.శ్లో॥ మహాపాతకేభ్యః పూతో భవతి, రహస్యకృత ప్రకాశకృత చిరకాలాత్యంతకృత స్తేభ్యస్స ర్వేభ్యః పాపేభ్యో ముక్తో భవతి, స సకలలోకాన్ జయతి, స సకలమంత్రజపనిష్ఠో భవతి, స సకలవేదాంతరహస్యాధిగత పరమార్థజ్ఞో భవతి, స సకలభోగభుగ్భవతి, స సకలయోగ విద్భవతి, స సకలజగత్పరిపాలకో భవతి, సోఽద్వైతపరమానందలక్షణపరబ్రహ్మ భవతి, ఇదం పరమ తత్త్వరహస్యం నవాచ్యం గురుభక్తివిహీనాయ నచా శుశ్రూషవే వాచ్యం న తపోవిహీనాయ నాస్తికాయ నడాంభికాయ మద్భక్తివిహీనాయ మాత్సర్యాంకిత తనవే నవాచ్యమ్, నవాచ్యం మదసూయాపరాయ కృతఘ్నాయ, ఇదం పరమ రహస్యం యో మద్భక్తేష్వభిధాస్యతి, మద్భక్తినిష్ఠో భూత్వా మామేవ ప్రాప్స్యతి, ఆవయో ర్యఇమగ్ం సంవాద మధ్యేష్యతి. స నరో బ్రహ్మనిష్ఠో భవతి, శ్రద్ధావా ననసూయః శృణుయా త్పఠతి వా య ఇమగ్ం సంవాద మావయో స్స పురుషో మత్సాయుజ్య మేతి, తతో మహావిష్ణు స్తిరోదధే, తతో బ్రహ్మ స్వస్థానం జగామే త్యుపనిషత్ [7] (ఇత్యథర్వణ మహా నారాయణోపనిషది పరమసాయుజ్య ముక్తిస్వరూపణం నామ అష్టమోఽధ్యాయః. త్రిపాద్విభూతి మహానారాయణోపనిష త్సమాప్తా)

తా :- మహాపాతకములనుండి పవిత్రుడగును, రహస్యకృత, ప్రకాశకృత, చిరకాల, అత్యంతకృతములైన సర్వపాపములనుండి విముక్తుడగును. సకలలోకములను జయించును. సకల మంత్రజపనిష్ఠుడగును. సకల వేదాంత రహస్యాధిగత పరమార్థజ్ఞుడగును. సకలభోగభోక్తకుడు సకల యోగవేత్తఅగును. సకల జగత్పరి పాలకుడగును. అతడద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మయగును. ఈ పరమ తత్త్వరహస్యము గురుభక్తివర్జితునకు చెప్పరాదు,

న్మామేకగ్ం శరణం వ్రజ మద్భక్తి నిష్ఠోభవ, మదీయోపాసనాం కురు, మా మేవ ప్రాప్స్యసి, మద్వ్యతిరిక్తగ్ం సర్వం బాధితమ్, మద్వ్యతిరిక్త మబాధితం నకించి దస్తి, నిరతిశయానందాద్వితీయోఽహమేవ, సర్వపరిపూర్ణోహమేవ, సర్వాశ్రయోఽహమేవ, వాచామగోచర నిరాకార పరబ్రహ్మస్వరూపోఽహమేవ, మద్వ్యతిరిక్త మణుమాత్రం నవిద్యతే, ఇత్యేవం మహావిష్ణోః పర మిద ముపదేశం లబ్ధ్వా, పితామహః పరమానందం ప్రాప [౫]

తా:. శిష్యుడులేచి, ప్రదక్షిణ నమస్కారముచేసి, గురువులకు గురుపూజచేసి, గురువు నసుజ్ఞచే క్రమముగా భక్తినిష్ఠుడై, భక్త్యతిశయముచే పక్వ విజ్ఞానముపొంది, దానివలన అనాయాసముగా, శిష్యుడు త్వరగా సాక్షాత్తు నారాయణుడయ్యెనని ఉపనిషత్తు. అంతట భగవంతుడైన మహావిష్ణువు చతుర్ముఖునిచూచి, బ్రహ్మన్! నీకు పరమతత్త్వ రహస్యమంతయు చెప్పబడినది. దేని స్వరూపము తెలిసినవానికి తెలియనిదంతయు తెలియునో, ఆ పరమ రహస్య మంతయు చెప్పబడినది. గురువెవరు? అని. గురువు సాక్షాత్తు ఆదినారాయణ పురుషుడు. ఆ ఆదినారాయణుడు నేనే. కావున నన్నొకనినే శరణుపొందుము. నాయందు భక్తినిష్ఠుడవగుము. నా ఉపాసనచేయుము. నన్నే పొందగలవు. నాకన్న వేరైనదంతయు బాధితమే. నాకు వ్యతిరిక్తమైనది కొద్దియైనాలేదు. నిరతిశయ ఆనంద అద్వితీయుడను నేనే. సర్వాశ్రయుడను నేనే. అవాగ్గోచరుడైన నిరాకార పరబ్రహ్మ స్వరూపుడను నేనే. నాకు వ్యతిరిక్తమైనది అణు మాత్రములేదు. అని ఈ రీతిగా మహావిష్ణుయొక్క ఈ గొప్ప ఉపదేశముపొంది (విని) - పితామహుడు పరమా నందము పొందెను.

మం.శ్లో॥ విష్ణోః కరాభిమర్శనేన దివ్యజ్ఞానం ప్రాప్య పితామహ స్తతస్సముత్థాయ ప్రదక్షిణ నమస్కారాన్ విధాయ వివిధోపచారైర్మహావిష్ణుం ప్రపూజ్య ప్రాంజలి ర్భూత్వా వినయే నోపసంగమ్య భగవన్ భక్తినిష్ఠాం మే ప్రయచ్ఛ త్వదభిన్నం మాం పరిపాలయ కృపా లయ, తథైవసాధుసాధ్వితి సాధుప్రశంసాపూర్వకం మహావిష్ణుః ప్రోవాచ మదుపాసక స్సర్వోత్కృష్ట స్సభవతి, మదుపాసనయా సర్వమఙ్గళానిభవంతి, మదుపాసనయా సర్వం జయతి, మదుపాసక స్సర్వవంద్యో భవతి, మదీయోపాసకస్యాసాధ్యం నకించి దస్తి, సర్వబంధాః ప్రవినశ్యంతి, సద్భృత్తిమివ సర్వే దేవా స్తం సేవంతే, మహాశ్రేయాంసిచ సేవంతే, మదుపాసక స్తస్మా న్నిరతిశయాద్వైత పరమానందలక్షణ పరబ్రహ్మ భవతి, యోవై ముముక్షు రనేన మార్గేణ సమ్యగాచరతి, స పరమానందలక్షణపరంబ్రహ్మ భవతి, యస్తుపరమతత్త్వ రహస్యాథర్వణ మహానారాయణోపనిషద మధీతే స సర్వేభ్యః పాపేభ్యో ముక్తో భవతి, జ్ఞానాజ్ఞానకృతేభ్యః పాతకేభ్యో ముక్తోభవతి [౬]

తా :- విష్ణువుయొక్క కరాభిమర్శచే పితామహుడు దివ్యజ్ఞానముపొంది, లేచి, ప్రదక్షిణనమస్కారములు చేసి, వివిధోపచారములచే మహావిష్ణువును పూజించి, ప్రాంజలియై (దోసిలొగ్గి) వినయముగా దగ్గరకుచేరి, హే భగవన్! భక్తినిష్ఠను నాకు ప్రసాదించుము. ఓ కృపాలయా! నీకన్న భేదములేని నన్ను పరిపాలించుము! అనగా, అట్లే, బాగు బాగు, అని సాధు ప్రశంసాపూర్వకముగా మహావిష్ణువనెను. నా ఉపాసకుడు సర్వోత్కృష్టుడగును. నా ఉపాసనచే సర్వమంగళములు చేకూరును నా ఉపాసనచే సర్వమును జయించును. నా ఉపాసకుడు సర్వవంద్యుడగును. మదుపాసకునకు అసాధ్యమేదియులేదు. సర్వబంధములు నశించును. దేవతలందరును సద్వృత్తినివలె అతనిని సేవింతురు. మహాశ్రేయస్సులును సేవించును. మదుపాసకుడు నిరతిశయ అద్వైతపరమానందలక్షణుడైన పరబ్రహ్మయగును. ముముక్షువైన యెవడు ఈ మార్గమున లెస్సగా ఆచరించునో, అతడు పరమానంద లక్షణుడైన పరబ్రహ్మయగును. ఎవడైతే పరమ తత్త్వరహస్య అథర్వణమహానారాయణోపనిషత్తు నధ్యయనము చేయునో వాడు సర్వపాపములనుండి విముక్తుడగును. తెలిసిచేసిన, తెలియకచేసిన పాపములనుండి ముక్తుడగును.

మం.శ్లో॥ మహాపాతకేభ్యః పూతో భవతి, రహస్యకృత ప్రకాశకృత చిరకాలాత్యంతకృత స్తేభ్యస్సర్వేభ్యః పాపేభ్యో ముక్తో భవతి, స సకలలోకాన్ జయతి, స సకలమంత్రజపనిష్ఠో భవతి, స సకలవేదాంతరహస్యాధిగత పరమార్థజ్ఞో భవతి, స సకలభోగభుగ్భవతి, స సకలయోగవిద్భవతి, స సకలజగత్పరిపాలకో భవతి, సోఽద్వైతపరమానందలక్షణపరబ్రహ్మ భవతి, ఇదం పరమ తత్త్వరహస్యం నవాచ్యం గురుభక్తివిహీనాయ నచాశుశ్రూషవే వాచ్యం న తపోవిహీనాయ నాస్తికాయ నడాంభికాయ మద్భక్తివిహీనాయ మాత్సర్యాంకిత తనవే నవాచ్యమ్, నవాచ్యం మదసూయాపరాయ కృతఘ్నాయ, ఇదం పరమ రహస్యం యో మద్భక్తేష్వభిధాస్యతి, మద్భక్తినిష్ఠో భూత్వా మామేవ ప్రాప్స్యతి, ఆవయో ర్యఇమగ్ంసంవాద మధ్యేష్యతి. స నరో బ్రహ్మనిష్ఠో భవతి, శ్రద్ధావా ననసూయః శృణుయాత్పఠతి వా య ఇమగ్ం సంవాద మావయో స్స పురుషో మత్సాయుజ్య మేతి, తతో మహావిష్ణుస్తిరోదధే, తతో బ్రహ్మ స్వస్థానం జగామే త్యుపనిషత్ [7] (ఇత్యథర్వణ మహానారాయణోపనిషది పరమసాయుజ్య ముక్తిస్వరూపణం నామ అష్టమోఽధ్యాయః. త్రిపాద్విభూతి మహానారాయణోపనిష త్సమాప్తా)

తా :- మహాపాతకములనుండి పవిత్రుడగును, రహస్యకృత, ప్రకాశకృత, చిరకాల, అత్యంతకృతములైన సర్వపాపములనుండి విముక్తుడగును. సకలలోకములను జయించును. సకల మంత్రజపనిష్ఠుడగును. సకల వేదాంత రహస్యాధిగత పరమార్థజ్ఞుడగును. సకలభోగభోక్తకుడు సకల యోగవేత్తఅగును. సకల జగత్పరి పాలకుడగును. అతడద్వైత పరమానంద లక్షణ పరబ్రహ్మయగును. ఈ పరమ తత్త్వరహస్యము గురుభక్తివర్జితునకు చెప్పరాదు,

శుశ్రూష చేయనివానికి, తపోవిహీనునికి, నాస్తికునకు, దాంభికునకు, నా భక్తిలేనివానికి, మాత్సర్యము కలవానికి, నాయందు సూయాపడునకు, కృతఘ్నునకును చెప్పరాదు. దీనిని నా భక్తులకెవరు చెప్పునో, వాడు మద్భక్తి నిష్ఠుడై నన్నే పొందగలడు. మా ఈ సంవాదమునెవరు పఠించునో, ఆ నరుడు బ్రహ్మ నిష్ఠుడగును. మా యీ సంవాదమును శ్రద్ధ కలవాడు, అసూయలేనివాడునై ఎవరు వినునో, పఠించునో ఆ పురుషుడు నాసాయుజ్యము పొందును. అని మహావిష్ణు వంతర్ధానమందెను. అంతట బ్రహ్మ స్వస్థానమునకేగెను. ఇది ఉపనిషత్తు. (ఇది అథర్వణ మహానారాయణోపనిషత్తులోని అష్టమాధ్యాయము సర్వము సంపూర్ణము.) (అథర్వణవేద శాంతి పాఠము పేజీ 529 చూడుము.) (ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M.A; Ph. D; గారు)

# అద్వయతారకోపనిషత్ - 53

(శుక్లయజుర్వేదాంతర్గతము)(శుక్లయజుర్వేద శాంతిపాఠము/మంత్రము పేజీ527 చూడుము)

**శ్లో॥ ద్వైతాసంభవ విజ్ఞాన సంసిద్ధాద్వయ తారకమ్।**
**తారక బ్రహ్మేతి యత్ గీతం, వన్దే శ్రీరామ వైభవమ్॥**

మం.శ్లో॥ ఓమ్. అథాతోఽద్వయ తారకోపనిషదం, వ్యాఖ్యాస్యామో యతయే జితేంద్రియాయ, శమదమాది షడ్గుణ పూర్ణాయ; చిత్ స్వరూపోఽహమితి, సదా భావయన్ సమ్యక్ నిమీలితాక్షః కించి దున్మీలితాక్షో వాఽన్తర్దృష్ట్వా భ్రూదహరాదుపరి సచ్చిదాఽనన్దతేజః కూటరూపం పరబ్రహ్మాఽవలోకయన్ తద్రూపో భవతి గర్భజన్మజరామరణ సంసార మహద్భయాత్ సన్తారయతి, తస్మాత్తారకమితి [1]

తా:- ద్వైతసంజనిత విజ్ఞానముతో సంసిద్ధమగు అద్వయతారకమయమగు తారకబ్రహ్మగీతమును, శ్రీరామ వైభవమును గురించి నమస్కరించుచున్నాను.— ఇప్పుడు అద్వయతారకోపనిషత్తును వ్యాఖ్యానించుచున్నాము. ఈ యుపనిషత్తు జితేంద్రియుడును, శమాది షడ్గుణ సంపూర్ణుడును, అగు సన్యాసికొరకు చెప్పబడియున్నది. నేను చిత్ స్వరూపుడను అని సర్వదా భావించి కన్నులు మూసికొని, కొద్దిగా తెరచిన (నిమీలితనేత్రుడై) కన్నులుకలవాడై అంతరదృష్టితో భ్రూమధ్యమునందున్న దహరాకాశమునకు పైన సచ్చిదానంద తేజోకూటరూపమగు పరమాత్మను సందర్శించుచు తదాకారమును పొందుచున్నాడు.— గర్భ, జన్మ, జరా, మరణ దుఃఖములతో నిండిన సంసారమును మహాభయమునుండి తరింపజేయును. అందువలననిది తారకమని చెప్పబడినది.

మం.శ్లో॥ జీవేశ్వరౌ మాయికా వితి విజ్ఞాయ సర్వవిశేషం నేతినేతీతి విహాయ యదవశిష్యతే తదద్వయం బ్రహ్మ, తత్సిద్ధ్యై లక్ష్యత్రయాఽనుసన్ధానం కర్తవ్యః [2]

తా:- జీవేశ్వరులు మాయాసంబంధముగలవారలని గ్రహించి. సర్వవిషయములను 'లేదు లేదు' (నేతి, నేతి) అని విడిచిపెట్టగా, ఎయ్యది శేషించుచున్నదో, అదియే అద్వయ పరబ్రహ్మము. ఆ పరబ్రహ్మసిద్ధికొరకు, అంతర్లక్ష్యము, బహిర్లక్ష్యము, మధ్యలక్ష్యము అను 3 లక్ష్యములను అభ్యాసము (అనుసంధానము) చేయవలెను.

మం.శ్లో॥ దేహమధ్యే బ్రహ్మనాడీ సుషుమ్నా సూర్యరూపిణీ పూర్ణ చన్ద్రాభా వర్తతే, సాతు మూలాధారా దారభ్య బ్రహ్మరన్ధ్రగామినీ భవతి, తన్మధ్యే తటిత్కోటి సమానకాన్త్యా మృణాళ సూత్రవ త్సూక్ష్మాఙ్గీ కుణ్డలినీ ప్రసిద్ధాఽస్తి, తాం దృష్ట్వా మనసైవ నర స్సర్వ పాపవినాశ ద్వారా ముక్తో భవతి, ఫాలోర్ధ్వగ లలాట విశేషమండలే నిరన్తరం తేజస్తారక యోగ విస్ఫురణేన పశ్యతిచే త్సిద్ధో భవతి, తర్జన్యగ్రోన్మీలిత కర్ణరన్ధ్రద్వయే తత్ర ఫూత్కారశబ్దో జాయతే తత్రస్థితే, మనసి చక్షుర్మధ్యగత నీలజ్యోతి స్థ్సలం విలోక్యాఽన్తర్దృష్ట్వా నిరతిశయసుఖం ప్రాప్నోతి, ఏవం హృదయే పశ్యతి, ఏవ మన్తర్లక్ష్య లక్షణం ముముక్షుభి రుపాస్యమ్ [3]

తా:- అంతర్లక్ష్య లక్షణము: దేహముయొక్క మధ్యభాగమునందు బ్రహ్మనాడి, సుషుమ్న సూర్యరూపము కలది, పూర్ణచంద్ర తేజస్సుతోనున్నది. ఆ సుషున్నానాడి మూలాధారమునుండి బ్రహ్మరంధ్రమువరకు పోవుచున్నది. దాని మధ్యభాగములో (మిక్కిలి చిన్న రంధ్రమునందు) కోటి మెరుపుల కాంతితో తామరకాడలోని నూలువలె అత్యంత సూక్ష్మరూపముగల కుండలినీ మహాశక్తి భాసించుచున్నది. పురుషుడు ఆ కుండలినీ మహాశక్తిని మనస్సుతో తెలిసికొని, సర్వపాప వినిర్ముక్తుడై మోక్షమును పొందుచున్నాడు. లలాట దేశమునందున్న చంద్రమండలమునందు, తారక యోగ నిరంతరానుభవముతో కుండలినీ మహాతేజస్సును దర్శించు యోగి సిద్ధుడగుచున్నాడు. తర్జనీ (చూపుడువ్రేలు) చివరి భాగములతో కర్ణరంధ్రములను మూసికొనినచో "ఫూ" అను ధ్వని వినబడును. మనస్సు ఆ శబ్దమును వినునప్పుడు నేత్రముల మధ్యలోనున్న నీలజ్యోతి స్థానమును దర్శించి అంతర దృష్టిలో అమందానందమును అనుభవించుచున్నాడు. ఈ రీతిగా హృదయమునందుగూడ దర్శించుచున్నాడు. ఈ విధముగా అంతర్లక్ష్య లక్షణమును ముముక్షువులు ఉపాసించవలెను.

మం.శ్లో॥ అథ బహిర్లక్ష్యలక్షణమ్, నాసికాఽగ్రే చతుర్భి ష్షడ్భి రష్టభి ర్దశభి ర్ద్వాదశభిః క్రమాదంగుళాన్తే నీలద్యుతి శ్యామత్వ సదృగ్రక్త భంగీస్ఫుర త్పీతవర్ణద్వయోపేతం వ్యోమ యది పశ్యతి, స తు యోగీ భవతి, చల దృష్ట్యా వ్యోమభాగం వీక్షితుః పురుషస్య

దృష్ట్యగ్రే జ్యోతిర్మయూఖా పశ్యంతే, తద్దర్శనేన యోగీ భవతి, తప్తకాంచనసంకాశా జ్యోతిర్మయూఖా అపాంగాన్తే భూమౌవా పశ్యతి, తద్దృష్టిః స్థిరా భవతి, శీర్షోపరి ద్వాదశాంగుళ సమ మీక్షితు రమృతత్వం భవతి, యత్రకుత్రస్థితస్య శిరసి వ్యోమ జ్యోతిః దృష్టం చే త్సతు యోగీ భవతి [1]

తా :- బహిర్లక్ష్య లక్షణము : నాసికాగ్రమునందు క్రమముగా 4, 6, 8, 10, 12 అంగుళములకు పైన నీలకాంతి, శ్యామవర్ణము, ఎరుపురంగు, పసుపురంగు, తెలుపురంగులతోగూడిన గగనతలమును దర్శించువాడు యోగీశ్వరుడు చలనదృష్టితో ఆకాశమును దర్శించునపుడు జ్యోతిర్మయకిరణములు కనిపించును. ఇట్లు చూచుటవలన యోగియగుచున్నాడు. తప్తసువర్ణ సమానమగు జ్యోతియొక్క కిరణములను అపాంగమునందుగాని, పృథివియందుగాని దర్శించుచున్నాడు. అట్టి దృష్టి స్థిరముగానుండును. శిరస్సునకుపైన 12 అంగుళముల జ్యోతిని దర్శించువానికి అమృతత్వము సిద్ధించును. అట్టి యోగి యెక్కడనుండినను వానికి వ్యోమజ్యోతి కనిపించినచో అతడు యోగియగును.

మం.శ్లో॥ అథ మధ్య లక్ష్య లక్షణమ్, ప్రాత శ్చిత్రాదివర్ణాఖణ్డ సూర్యచక్రవ ద్వహ్నిజ్వాలావలీవ త్తద్విహీనాఽన్తరిక్షవ త్పశ్యతి, తదాకారాఽకారితయాఽవతిష్ఠతి, తద్భూయో దర్శనేన గుణరహితాఽకాశం భవతి, విస్ఫురత్తారకాకార సందీప్యమానా గాఢతమోపమం పరమాఽకాశం భవతి, కాలానలసమద్యోతమానం మహాకాశం భవతి, సర్వోత్కృష్ట పరమద్యుతి ప్రద్యోతమానం తత్త్వాకాశం భవతి, కోటిసూర్యప్రకాశ వైభవసంకాశం సూర్యాఽకాశం భవతి, ఏవం బాహ్యాఽభ్యన్తరస్థ వ్యోమపఞ్చకం తారకలక్ష్యమ్, తద్దర్శీ విముక్త ఫలస్తాదృగ్వ్యోమ సమానో భవతి, తస్మాత్తారక ఏవ లక్ష్యమమనస్క ఫలప్రదం భవతి [2]

తా :- మధ్యమ లక్ష్యలక్షణము : (తన దేహములో) అనేక వర్ణసహిత అఖండ సూర్యమండలమువలెను అగ్నిజ్వాలాపుంజమువలెను, ఇవన్నియులేని నిర్మలాకాశమువలెను దర్శించుచున్నాడు. తదాకారమగుచున్నాడు దానిని పలుపర్యాయములు దర్శించుటవలన నిర్గుణాకాశమగుచున్నాడు. దూరముగా ప్రకాశించు నక్షత్రములతో నిండినదిగను గాఢాంధకారముగానున్నదిగను అగు పరమాకాశమువలె అగుచున్నాడు. కాలాగ్నితో సమానమగు తేజోవంతమగు మహాకాశమగుచున్నాడు. అన్నింటికంటే గొప్పదియు, పరమప్రకాశముతో ప్రకాశించునదియునగు తత్త్వాకాశమగుచున్నాడు. కోటి సూర్యప్రకాశమగు సూర్యాకాశమగుచున్నాడు. ఈ రీతిగా బాహ్యమునందును, అంతరమునందును, గల ఆకాశపంచకము (1. నిర్మలాకాశము, 2. నిర్గుణాకాశము, 3. పరమాకాశము, 4. మహాకాశము, 5. తత్త్వాకాశము) తారక లక్ష్యమని చెప్పబడును. ఈ తారకలక్ష్యమును దర్శించువాడు మోక్షమునుపొంది ఆకాశతుల్యుడగుచున్నాడు. అందువలన తారకలక్ష్యమే అమనస్కయోగఫలము నిచ్చునట్టి లక్ష్యముగానున్నది.

మం.శ్లో॥ తత్తారకం ద్వివిధమ్, పూర్వార్ధం తారక ముత్తరార్ధ మమనస్కం చేతి, త దేషశ్లోకో భవతి। తద్యోగంచ ద్విధా విద్ధి పూర్వోత్తరవిధానతః, పూర్వంతు తారకం విద్యా దమనస్కం తదుత్తర మితి, అక్ష్యన్తస్తారయోశ్చంద్రసూర్యప్రతిఫలనం భవతి, తారకాభ్యాం సూర్య చన్ద్రమండల దర్శనమ్, బ్రహ్మాణ్డమివ పిణ్డాఽణ్డశిరోమధ్యస్థాకాశే రవీన్దుమణ్డలం ద్వితయ మస్తీతి నిశ్చిత్య, తారకాభ్యాం దర్శన మత్రాఽప్యుభయైక్య దృష్ట్యా మనోయుక్తం ధ్యాయేత్, తద్యోగాభావే ఇన్ద్రియప్రవృత్తే రనవకాశాత్, తస్మాదంతర్దృష్ట్యా తారక ఏవాఽనుసన్ధేయః [6]

తా:- ఆ తారకము రెండు విధములుగానున్నది. పూర్వభాగము తారకమని, ఉత్తర భాగము అమనస్కమని చెప్పబడుచున్నది. ఇందుకు శ్లోకములు కలవు. ఈ యోగము రెండు విధములుగా నున్నదని తెలియుము. పూర్వ భాగము తారకము, ఉత్తరభాగము అమనస్కము. నేత్ర తారకముల (కనుగ్రుడ్లు) యందు చంద్రసూర్యుల ప్రతిబింబములున్నవి. ఆ తారకములతో సూర్యచంద్ర దర్శనము కలుగుచున్నది. బ్రహ్మాండములో వలెనే పిండాండములో (దేహములో) గూడ సూర్యచంద్ర మండలములున్నవని తెలిసి, ఆ రెంటిని దర్శించవలెను. ఆ రెంటియొక్క సమైక్య దృష్టితో, బ్రహ్మాండములోని సూర్యచంద్రులును, పిండాడములోని సూర్యచంద్రులును ఒక్కటే అని భావించి ధ్యానము చేయవలెను. ఈ రీతిగా మనస్సునందు ఏకత్వమును భావించి ధ్యానము చేయనిచో, అంతర ప్రవృత్తికి అవకాశములేక పోవును. అందువలన అంతరదృష్టితో తారకయోగాభ్యాసము చేయవలెను. (ఈ వివరములు మండల బ్రాహ్మణో పనిషత్తులో విపులముగాకలవు)

మం.శ్లో॥ తత్తారకం ద్వివిధమ్, మూర్తితారక మమూర్తితారకం చేతి యదిన్ద్రియాన్తం తన్మూర్తిమత్, యద్భ్రూయుగాతీతం తదమూర్తిమత్, సర్వత్రాఽన్తః పదార్థ వివేచనే మనోయుక్తాఽభ్యాస ఇష్యతే, తారకాభ్యాం తదూర్ధ్వస్థ సత్వ దర్శనా న్మనోయుక్తేనాఽన్తరీక్షణేన సచ్చిదాఽనన్దస్వరూపం బ్రహ్మైవ, తస్మాచ్ఛుక్ల తేజోమయం బ్రహ్మేతి సిద్ధమ్, తద్బ్రహ్మ మన స్సహకారి చక్షుషాఽన్తర్దృష్ట్యా వేద్యం భవతి, ఏవ మమూర్తితారకమపి మనోయుక్తేన చక్షుషైవ దహరాదికం వేద్యం భవతి, రూపగ్రహణప్రయోజనస్య మనశ్చక్షురధీనత్వాత్, బాహ్యవదాన్తరేఽప్యాత్మ మనశ్చక్షు స్సంయోగేనైవరూప గ్రహణకార్యోదయాత్, తస్మాన్మనోయుక్తాఽన్తర్దృష్టి స్తారకప్రకాశాయ భవతి, భ్రూయుగ మధ్యబిలే దృష్టిం తద్ద్వారోర్ధ్వస్థితతేజ ఆవిర్భూతం తారక యోగో భవతి, తేన సహ

మనోయుక్తం తారకం సుసంయోజ్యం ప్రయత్నేన భ్రూయుగ్మమ్, సావధానతయా కించి దూర్ధ్వ ముత్ క్షేపయేత్, ఇతి పూర్వభాగీ తారకయోగః [7]

తా:- ఆ తారకము మూర్తి తారకమనియు, అమూర్తి తారకమనియు రెండు విధములుగానున్నది. ఎయ్యది యింద్రియాంతమో అది మూర్తితారకము. ఎయ్యది భ్రూమధ్యాతీతమో అది అమూర్తి తారకము. ఎప్పటవైనను అంతరపదార్థ విమర్శనమునకు మనస్సుతో గూడిన అభ్యాసము కావలెను.— తారకములచే దానికి పైననున్న సత్త్వదర్శనము కలుగుటవలన, మనస్సుతోగూడిన అంతర్ముఖదృష్టిచేత సచ్చిదానంద స్వరూపమగు బ్రహ్మమే తెలియబడుచున్నది. అందువలన శుక్లతేజోమయము బ్రహ్మమని ప్రకాశమయము సిద్ధమైనది — ఆ పరబ్రహ్మము మనోనేత్రముతో అంతరదృష్టివలన తెలియబడును. ఈ రీతిగా దహరాదులైన అమూర్తి తారకము మనోనేత్రముతో అంతరదృష్టితో తెలియదగినది. రూపగ్రహణమన్న ప్రయోజనము మనస్సు నేత్రములకధీనమైనది కనుక. బాహ్య లోకములో వలెనే, అంతరమందునను ఆత్మ, మనస్సు, నేత్రముల సంయోగముచేతనే రూపగ్రహణము కల్గును. అందువలన మనస్సుతో గూడిన అంతరదృష్టి తారక ప్రకాశమునకు కారణమగుచున్నది. భ్రూమధ్యలోనున్న ద్వారమునందు దృష్టిని నిలుపవలెను. ఇందువలన పైనున్న తేజస్సు కలుగగా తారకయోగము సిద్ధించుచున్నది. ఆ ప్రకాశముతో, మనస్సుతోగూడిన తారకమును చక్కగా కలిపి, ప్రయత్నముతో సావధానముగా జాగ్రత్తగా రెండు భ్రువులను కొంచెము పైకెత్తవలెను. ఇయ్యది పూర్వభాగ తారకయోగము. (ఈ తారకమువలన ఉన్మనీ భావము కలుగును.)

మం.శ్లో॥ ఉత్తరం త్వమూర్తిమదమనస్క మి త్యుచ్యతే, తాలు మూలోర్ధ్వభాగే మహాన్ జ్యోతిర్మయూఖో వర్తతే, త ద్యోగిభి ర్ధ్యేయం తస్మా దణిమాది సిద్ధి ర్భవతి, అన్తర్బాహ్యలక్ష్యే దృష్టౌ నిమేషోన్మేషవర్జితాయాం సత్యాం శామ్భవీ ముద్రా భవతి, తన్ముద్రాఽరూఢ జ్ఞాని నివాసాత్ భూమిః పవిత్రాభవతి, తద్దృష్ట్వా సర్వే లోకాః పవిత్రా భవన్తి, తాదృశపరమ యోగిపూజా యస్య లభ్యతే సోఽపి ముక్తో భవతి [8]

తా:- ఉత్తరభాగము అమూర్తమైన అమనస్కయోగమని చెప్పబడును. తాలుమూలముయొక్క పైభాగములో మహాజ్యోతిష్కిరణమున్నది. ఆ జ్యోతిర్మండలమును యోగులచే ధ్యానింపదగినది. ఆ ధ్యానమువలన అణిమాది సిద్ధులు ప్రాప్తించును. అంతర్బాహ్య లక్ష్యములుకల దృష్టియందు మూయుట తెరచుట లేనిదైనపుడు శాంభవీముద్ర అనబడును. శాంభవీముద్రను సాధించిన యోగి నివసించు ప్రదేశము పరిశుద్ధమగును. ఆ యోగియొక్క చూపులతో సర్వలోకములును పావనములగును. శాంభవీముద్రాసిద్ధిగల పరమయోగిని పూజించునాతడుగూడ ముక్తిని పొందును.

మం.శ్లో॥ అన్తర్లక్ష్యజలజ్యోతి స్వరూపం భవతి. పరమ గురూపదేశేన సహస్రారే జలజ్యోతిర్వా బుద్ధిగుహానిహిత చిజ్జ్యోతిర్వా షోడశాన్తస్థ తురీయచైతన్యంవా అన్తర్లక్ష్యంభవతి, తద్దర్శనం సదాచార్యమూలమ్. ఆచార్యో వేద సమ్పన్నో విష్ణుభక్తో విమత్సరః, యోగజ్ఞో యోగ నిష్ఠశ్చ సదా యోగాఽత్మక శ్శుచిః, గురుభక్తిసమాయుక్తః పురుషజ్ఞో విశేషతః,

ఏవం లక్షణసమ్పన్నో గురురిత్యభిధీయతే, గుశబ్దస్త్వన్ధకారస్స్యాత్ రుశబ్దస్తన్నిరోధకః, అన్ధకార నిరోధిత్వా ద్గురు రిత్యభిధీయతే, గురురేవ పరం బ్రహ్మ గురురేవ పరా గతిః, గురురేవ పరా విద్యా గురురేవ పరాయణమ్, గురురేవ పరా కాష్ఠా గురురేవ పరం ధనం, యస్మా త్తదుపదేష్టాఽసౌ తస్మాద్గురుతరో గురు రితి, యస్సకృదుచ్చారయతి తస్య సంసార మోచనం భవతి, సర్వజన్మకృతం పాపం తత్ క్షణాదేవ నశ్యతి, సర్వాన్ కామా నవాప్నోతి సర్వపురుషార్థసిద్ధి ర్భవతి, య ఏవం వేదేత్యుపనిషత్ [9] (అద్వయతారకో పనిష త్సమాప్తా,)

తా:- అమనస్క యోగము యొక్క అంతర్లక్ష్యము జలజ్యోతి స్వరూపముగానగును. పరమ గురువుయొక్క ఉపదేశమువలన సహస్ర దళకమలమునందున్న జలజ్యోతిగాని. బుద్ధి గుహయిందున్న చిజ్జ్యోతిగాని. షోడశాంతమునందున్న తురీయచైతన్యముగాని అంతర్లక్ష్యమగును. సద్గురువుయొక్క అనుగ్రహమువలన అంతర్లక్ష్య దర్శనము కలుగును.— వేదసంపన్నుడును, విష్ణుభక్తుడును, మాత్సర్యరహితుడును, యోగవేత్తయు, యోగానుష్ఠానముగలవాడును, సదా యోగాత్మకుడును, శుచియైనవాడును ఆచార్యుడగును. గురుభక్తి తత్పరుడును, పరమాత్మజ్ఞానముకలవాడును, ఇట్టి లక్షణములుకలవాడు గురువు అని చెప్పబడును.— 'గు' అనగా అంధకారము, 'రు' అనగా అంధకారమును పోగొట్టువాడు. అంధకారమును (అజ్ఞానమును) పోగొట్టువాడు కావున అతనిని 'గురువు' అని చెప్పెదరు.— గురువే పరబ్రహ్మము. గురువే పరమగతి. గురువే పరావిద్య. గురువే పరమ ఆశ్రయము. గురువే పరాకాష్ఠ. గురువే పరమ ధనము. సదుపదేశము చేయువాడు కావున గురువు మిక్కిలి గొప్పవాడు.— ఎవరు ఈ గురుస్తోత్రమును ఒక్కసారి యుచ్చరించునో, అట్టి వానికి సంసారనివృత్తి కలుగును. అతడు అనేక జన్మలలో చేసిన పాపములు తత్క్షణమే నశించును. అతడు సకలాభీప్సితములను పొందును. అతనికి సకల పురుషార్థ సిద్ధులును చేకూరును. ఎవడిట్లు తెలియునో వానికి వాంఛితములు నెరవేరును. ఇది ఉపనిషత్. (అద్వయతారకోపనిషత్తు సమాప్తము) (శుక్ల యజుర్వేద శాంతి పాఠము పేజీ 527 చూడుము) (వ్రాసిన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడియున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసి యుంటిని.— గట్టి సత్యనారాయణగుప్త)

# రామరహస్యోపనిషత్ - 54

**(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 529 చూడుము)**

## ప్రథమోఽధ్యాయః

శ్లో॥ రహస్యం రామతపనం వాసుదేవం చ ముద్గలమ్।
శాండిల్యం పైంగలం భిక్షు మహచ్ఛారీరకం శిఖా॥

మం. శ్లో॥ ఓం సనకాద్యా యోగిపర్యా అన్యేచ ఋషయస్తథా।
ప్రహ్లాదాద్యా విష్ణుభక్తా హనూమంత మథాబ్రువన్ [1]

తా:- శ్రీరామ తత్త్వమును చెప్పిన ఉపనిషత్తులు: 1. రామరహస్యోపనిషత్తు; 2. రామ పూర్వోత్తర తాపిన్యుపనిషత్తులు; 3. వాసుదేవోపనిషత్, 4. ముద్గలోపనిషత్: 5. శాండిల్యోపనిషత్, 6. పైంగలోపనిషత్, 7. భిక్షుకోపనిషత్. 8. మహోపనిషత్; 9. శారీరకోపనిషత్; 10. యోగశిఖోపనిషత్.— పూర్వ మొకప్పుడు సనక సనందనాది యోగీశ్వరులు, ఇతర ఋషీశ్వరులు, ప్రహ్లాదాది విష్ణుభక్తులు హనుమంతుని దగ్గరకుపోయి యీ రీతిగా చెప్పిరి.

మం.శ్లో॥వాయుపుత్ర మహాబాహో కిం తత్వం బ్రహ్మవాదినామ్, పురాణేష్వష్టాదశ సు స్మృతి ష్వష్టాదశస్వపి, చతుర్వేదేషు శాస్త్రేషు విద్యా స్వాధ్యాత్మి కేఒపిచ, సర్వేషు విద్యాదానేషు విఘ్నసూర్యేశ శక్తిషు, ఏతేషు మధ్యే కిం తత్వం కథయ త్వం మహాబల [2]

తా:- వాయుపుత్రా! మహాబాహో! మహాబలా! బ్రహ్మవాదులకు ఎట్టి తత్త్వము ఉత్తమమైనది? అష్టాదశ పురాణములయందును, అష్టాదశ స్మృతులయందును చతుర్వేదములయందును, సకల శాస్త్రములయందును, అన్ని ఆధ్యాత్మిక విద్యలయందును, సర్వవిద్యాదానములయందును, విఘ్న సూర్యశక్తి మున్నగువానియందును ఏ తత్త్వము ఉత్తమముగానున్నదో చెప్పవలెను.

మం.శ్లో॥హనూమాన్హోవాచ- భో యోగీంద్రాశ్చ ఋషయో విష్ణుభక్తా స్తథైవ చ, శృణుధ్వం మామకీం వాచం భవబంధవినాశినీమ్, ఏతేషు చైవ సర్వేషు తత్త్వంచ బ్రహ్మతారకమ్, రామఏవ పరంబ్రహ్మ రామఏవ పరం తపః, రామఏవ పరం తత్వగ్ం శ్రీరామో బ్రహ్మ తారకమ్ [3]

తా:- అప్పుడు హనుమంతుడు ఈ రీతిగా చెప్పెను. ఓ యోగీంద్రులారా! ఋషీశ్వరులారా! విష్ణుభక్తులారా! భవబంధ వినాశనములను నా వాక్యములను శ్రవణముచేయుడు. ఈ సర్వతత్త్వములలో తారక బ్రహ్మతత్త్వము ఉత్తమమైనది. రాముడే పరంబ్రహ్మ. రాముడే పరమతపము. రాముడే పరమతత్త్వము రాముడే తారక బ్రహ్మ.

మం. శ్లో॥ వాయుపుత్రేణోక్తా స్తే యోగీంద్రా ఋషయో విష్ణుభక్తాః।
హనూమంతం పప్రచ్ఛుః, రామస్యాంగాని నో బ్రూహీతిః [4]

తా:- ఈ రీతిగా హనుమంతుడు చెప్పగా ఆ యోగీంద్రులును, ఋషులును, విష్ణుభక్తులును హనుమంతుని ఈ విధముగా అడిగిరి: (శ్రీరాముని అంగపూజా వివరముల నడిగిరి.)

మం.శ్లో॥ హనుమాన్ హోవాచ—వాయుపుత్రం విఘ్నేశం వాణీం దుర్గాం క్షేత్రపాలకమ్, సూర్యం చంద్రం నారాయణం నరసింహం వాయుదేవం వరాహం, తత్సర్వాన్ సమాత్రాన్ సీతాం లక్ష్మణగ్ం శత్రుఘ్నం భరతం విభీషణగ్ం సుగ్రీవ మంగదం జాంబవంతమ్, ప్రణవ మేతాం రామస్యాంగాని జానీథాః, తాన్యంగాని వినా రామో విఘ్నకరో భవతి [౫]

తా:- హనుమంతుడీ విధముగా చెప్పెను. వాయుపుత్రుని, విఘ్నేశ్వరుని, సరస్వతిని, దుర్గాదేవిని క్షేత్రపాలకుని, సూర్యుని, చంద్రుని, నారాయణుని, నరసింహుని వాయుదేవుని, వారాహుని, వీరందరును మరియు మాత్రాసహితులగు సీతమ్మను, లక్ష్మణుని, శత్రుఘ్నుని, భరతుని, విభీషణుని, సుగ్రీవుని, అంగదుని, జాంబవంతుని. ఈ తెలిపిన అందరును శ్రీరామునికి అంగములని తెలిసికొనవలెను. అంగములు లేకుండే రాముడు విఘ్నకరుడు.

మం. శ్లో॥ పునర్వాయుపుత్రేణోక్తాస్తే హనూమంతం పప్రచ్ఛుః, ఆంజనేయ మహాబలః విప్రాణాం గృహస్థానాం ప్రణవాధికారః కథం స్యాదితి [6]

తా:- వాయుపుత్రుడీరీతిగా చెప్పగా, వారందరును మరల హనుమంతుని ఈ విధముగా అడిగిరి. ఆంజనేయా! మహాబలా! గృహస్థబ్రాహ్మణులకు ప్రణవాధికారము ఎక్కడనున్నది? ఉన్నచో ఆ ప్రణవాధికారము ఏ విధముగా ప్రాప్తించును?

మం.శ్లో॥ సహోవాచ—శ్రీరామ ఏవో వాచేతి, యేషామేవ షడక్షరాధికో వర్తతే తేషాం ప్రణవాధికారా స్స్యాన్నాన్యేషామ్, కేవల మకారో కార మకారార్ధం మాత్రాసహితం ప్రణవమూహ్య యో రామమంత్రం జపతి తస్య శుభకరోఽహం స్యామ్, తస్య ప్రణవస్యాకారస్యోకారస్య మకారస్యార్ధ మాత్రాయా శ్చ ఋషిశ్ఛందో దేవతా తత్తద్వర్ణవర్ణావస్థానగ్ం స్వరవేదాగ్నిగుణా నుచ్చార్యాన్వహం ప్రణవమంత్రా ద్ద్విగుణం జప్త్వా పశ్చాద్రామమంత్రం యోజపే త్సరామో భవతీతి రామేణోక్తా స్తస్మాద్రామాంగం ప్రణవః కథిత ఇతి [7]

తా:- హనుమంతుడిట్లు చెప్పెను. షడక్షరీ మహామంత్రమునకు అధికారులైనవారే ప్రణవమంత్రమునకు అధికారులు. ఇతరులకు ప్రణవమంత్రాధికారములేదు. కేవలము అకార, ఉకార, మకార అర్ధమాత్రాసహితమగు ప్రణవమును భావించి రామమంత్రమును జపించువారికి నేను శుభకరుడనగుచున్నాను. ప్రణవమునందలి అకార, ఉకార

మకార, అర్ధమాత్రలయొక్క ఋషి, ఛందో, దేవతాదులను, ఆయా వర్ణములయొక్క అవస్థానములు స్వరముయొక్క వేదాగ్ని గుణముల నుచ్చరించి, సర్వదా ప్రణవమాత్రలకు రెండింతలుగా జపించి, ఆ పిమ్మట రామ మంత్రమును జపించవలెను. అట్లు జపించినవాడు రాముడగునని శ్రీరాముడు చెప్పినందువలన ప్రణవము శ్రీరామునికంగమని చెప్పబడినది.

మం.శ్లో॥విభీషణ ఉవాచ-సింహాసనే సమాసీనం రామం పౌలస్త్యసూదనమ్, ప్రణమ్య దండ వద్భూమౌ పౌలస్త్యో వాక్య మబ్రవీత్, రఘునాథ మహాబాహో కేవలం కథితం త్వయా, అంగానాం సులభం చైవ కథనీయం చ సౌలభమ్. శ్రీరామఉవాచ – అథ పంచదండకాని పితృఘ్నో మాతృఘ్నో బ్రహ్మఘ్నో గురుహననః కోటియతిఘ్నోఽనేకకృతపాపో యో మమ షణ్ణవతి కోటి నామాని జపతి (స) తేభ్యః పాపేభ్యః ప్రముచ్యతే, స్వయ మేవ సచ్చిదానందస్వరూపో భవే న్న కిమ్. పున రువాచ — విభీషణః, తత్రాప్యశక్తోఽయం కిం కరోతి, సహోవాచేమం కైకసేయ పురశ్చరణవిధా వశక్తో యో మమ మహోపనిషదం మమ గీతాం మన్నామ సహస్రం మద్విశ్వరూపం మమాష్టోత్తరశతగ్ం రామ శతాభి ధానం నారదోక్త స్తవరాజగ్ం హనూమత్ప్రోక్తం మంత్రరాజాత్మక స్తవగ్ం సీతాస్తవం చ రామషడక్షరీత్యాదిభి ర్మం త్రై రోే వై మాం నిత్యం స్తౌతి తత్సదృశో భవే న్న కిమ్[౬]

తా:- విభీషణుడు చెప్పెను: సింహాసనమునందు ఆసీనుడైయున్న వాడును, రావణాసురుని సంహరించినవాడును, అగు శ్రీరాముని సాష్టాంగ దండప్రణామముచేసి విభీషణుడు అడిగెను. మహాబాహుడవగు రఘునాథా! అన్ని అంగముల కంటె సులభమైనది, సౌలభ్యమైనది నీవే చెప్పవలెను. శ్రీరాముడిట్లు చెప్పెను: పితృఘాతుకుడు, మాతృ ఘాతుకుడు బ్రహ్మహత్యను చేసినవాడు, గురుహంతకుడు, యతీశ్వర బృందమును చంపినవాడు, ఈ విధముగా అనేక పాపములను, చేసినవాడు, పంచమహా పాపములను చేసినవాడు, ఎవడైనను 96 కోట్ల రామనామమును జపించినచో సర్వపాపముల నుండి అతడు విముక్తుడగుచున్నాడు. మరియు నాతడు స్వయముగా సచ్చిదానంద స్వరూపుడగుచున్నాడు. అప్పుడు మరల విభీషణుడు ఇట్లు చెప్పెను. పైవిధముగా రామనామమును చేయలేనివాడు ఏమి చేయవలెను? శ్రీరాముడు మరల చెప్పెను. ఈ రీతిగా మంత్రపురశ్చరణము చేయలేనివాడు ఈ యుపనిషత్తును పఠించవచ్చును. శ్రీరామగీతను పఠించ వచ్చును; శ్రీరామ సహస్రనామమును పఠించవచ్చును; మద్విశ్వరూపమును పఠించవచ్చును; శ్రీరామాష్టోత్తరశత మునుగాని, శతాభిధానమునుగాని, నారదోక్త స్తవరాజముగాని, హనుమత్ ప్రోక్త మంత్రరాజాత్మక స్తవముగాని, సీతా స్తవముగాని. రామషడక్షరీ మంత్రములనుగాని, వీటితో నిత్యమును ఎవడు నన్ను స్తోత్రమును చేయుచున్నాడో అతడు గూడ (96 కోట్ల రామనామమును పఠించినవానివలె) స్వయముగా సచ్చిదానందస్వరూపుడగుచున్నాడు.

# ద్వి తీ యో౽ ధ్యా యః

మం. శ్లో॥ సనకాద్యా మునయో హనూమంతం పప్రచ్ఛుః, ఆంజనేయ మహాబల
తారక బ్రహ్మణో రామచంద్రస్య మంత్రగ్రామం నో బ్రూహీతి [1]

తా :- సనకాది మహామునులు హనుమంతుని ఈ విధముగా అడిగిరి. అంజనేయా! మహాబలశాలీ! తారక బ్రహ్మమగు రామచంద్రునియొక్క మంత్రసముదాయమును మాకు చెప్పుము!

మం. శ్లో॥ హనుమాన్హోవాచ, వహ్నిస్థం శయనం విష్ణో రర్ధచంద్రవిభూషితమ్,
ఏకాక్షరో మనుః ప్రోక్తో మంత్రరాజ స్సురద్రుమః [2]

తా : వహ్నిబీజమగు 'ర' నకు విష్ణు శయనమగు శేషబీజము 'ఆ' ను కలిపి, దానికి సున్నను చేర్చినచో అది శ్రీరాముని ఏకాక్షరమంత్రమగును. ఈ ఏకాక్షర (రాం) మంత్రరాజము కల్పవృక్షమురీతిగా సకల వాంఛలను ప్రసాదించును.

మం.శ్లో॥ బ్రహ్మ ముని స్స్యాద్గాయత్రం ఛందో రామో౽స్యదేవతా, దీర్ఘార్ధేందుయుజాంగాని
కుర్యాద్వహ్న్యాత్మనో మనోః, బీజశక్త్యాదిబీజేన ఇష్టార్థే వినియోజయేత్ [3]

తా :- ఈ మంత్రమునకు ఋషి బ్రహ్మ; గాయత్రి ఛందస్సు; శ్రీరాముడు దేవత: వహ్నిబీజమైన రకారమునకు దీర్ఘ స్వరములను అర్ధమాత్రను కలిపి అంగన్యాస కరన్యాసములను సలుపవలెను. బీజము, శక్తి అది యగుటవలన, కీలకమును చెప్పి, యిష్టార్థములో వినియోగించవలెను. (ప్రతి మంత్రమునకు 6 అంగములుండును)

మం.శ్లో॥ధ్యానమ్:సరయూతీరమందారవేదికాపంకజాసనే,శ్యామం వీరాసనాసీనం జ్ఞానముద్రోప శోభితమ్, వామోరున్యస్తతద్ధస్తం సీతాలక్ష్మణ సంయుతమ్, అవేక్షమాణమాత్మానమాత్మ న్యమిత తేజసమ్, శుద్ధస్ఫటిక సంకాశం కేవలం మోక్షకాంక్షయా, చింతయన్ పరమాత్మానం భానులక్షం జపేన్మనుమ్ [4]

తా :- (ధ్యానము) సరయూతీరమునందున్న మందారవృక్షవేదికపై కమలాసనమునందు నీలమేఘశ్యామ తేజస్సుతో వీరాసనమునందాసీనుడై యున్నవాడును, జ్ఞానముద్రతో శోభించుచున్నవాడును, వామహస్తమును ఎడమ తొడపై పెట్టుకొనియున్నవాడును, సీతాలక్ష్మణులతోకూడియున్నవాడును, స్వస్వరూపాత్మ తేజస్సును చూచుచున్న

వాడును. శుద్ధస్ఫటికసంకాశుడును నగు రామబ్రహ్మమును మోక్షాపేక్షతో చింతించుచు 12 లక్షలు శ్రీరామ మంత్రమును జపించవలెను.

మం.శ్లో॥ వహ్ని ర్నారాయణో నాడ్యో జాఠరః కేవలోఽపి చ, ద్వ్యక్షరో మంత్రరాజోఽయం సర్వాభీష్ట ప్రద స్తతః, ఏకాక్షరోక్త మృష్యాది స్యాదాద్యేన షడంగకమ్, తార మాయార మానంగ వాక్ స్వబీజైశ్చ షడ్విధః, త్ర్యక్షరో మంత్రరాజస్స్యాత్సర్వాభీష్ట ఫలప్రదః, ద్వ్యక్షర శ్చంద్రభద్రాంతో ద్వివిధశ్చతురక్షరః, ఋష్యాదిపూర్వవత్జ్ఞేయమేతయోశ్చ విచక్షణైః, సప్రతిష్ఠౌ రమౌ వాయౌ హృత్పంచార్ణో మనుర్మతః, విశ్వామిత్రఋషిః ప్రోక్తః పంక్తిఛందోఽస్యదేవతా రామభద్రో బీజశక్తిః ప్రథమార్ణమితి క్రమాత్, భ్రూమధ్యే హృది నాభ్యూర్వోః పాదయో ర్విన్యసే న్మనుమ్ [illegible]

తా :- వహ్నిః=ర్: నారాయణః=దీర్ఘము: నాద్యః=మ్; జాఠరః=అ; కేవలః=ః (విసర్గ) వీనిని కలిపినచో 'రామః' అగును. ఇయ్యది రెండక్షరముల రామమంత్రము. ఈ మంత్రము సర్వాభీష్టములను ప్రసాదించును. దీనికి, గూడ ఋషి, ఛందస్సు మున్నగు షడంగములు ఏకాక్షరమంత్రమునకువలెనే కలవు. అంగన్యాస కరన్యాసములుగూడ పూర్వమువలెనే— ఈ ద్వ్యక్షర రామ మంత్రమును, త్ర్యక్షరీ మంత్రరాజముగా 6 విధములుగా జపించవచ్చును, (1) తారకమంత్రము = ఓం రామః; (2) మాయా మంత్రము = హ్రీం రామః; (3) రమామంత్రము = శ్రీం రామః (4) అనంగ మంత్రము=క్లీం రామః: (5) వాక్ మంత్రము=ఐం రామః; (6) స్వబీజ మంత్రము=రాం రామః; ఈ త్ర్యక్షర మంత్రరాజము సకలవాంఛలను ప్రసాదించుచున్నది.—ఈ ద్వ్యక్షరరామ మంత్రమునకు చివర చంద్ర, భద్రపదములను చేర్చినచో చతురక్షరమంత్రములగుచున్నవి. అనగా "రామచంద్రః, రామభద్రః" విచక్షణగల జిజ్ఞాసువులు ఈ మంత్రములకుగూడ పూర్వమంత్రములకువలెనే ఋష్యాద్యంగములను చేర్చవలెను.—"రామాయ నమః" ఇది రామ పంచాక్షరీమంత్రము. ప్రతిష్ఠతో (అ) కూడిన రకారము, మకారము రామ అగుచున్నది. పిమ్మట రామకు "ఆయ" అను అక్షరములను కలుపవలెను. చివరకు హృదయ (నమః) మును చేర్చవలెను. అప్పుడు రామాయ నమః అను రామ పంచాక్షరి అగుచున్నది. ఈ రామపంచాక్షరీ మంత్రమునకు విశ్వామిత్రుడు ఋషి, పంక్తిశ్ఛందస్సు, రామభద్రుడు దేవత, రాం బీజము, మాంశక్తి: భ్రూమధ్యము. హృదయము, నాభి, రెండు తొడలు, రెండు పాదములు- వీనియందు మంత్రములోనున్న ఒక్కొక్క అక్షరమును న్యాసముచేయవలెను. పైన చెప్పిన స్థానములలో అన్ని అక్షరములను వరుసగా న్యాసముచేయవలెను.

మం.శ్లో॥ షడంగం పూర్వవద్విద్యాత్ మంత్రార్ణైర్మనునాస్త్రకమ్ ధ్యానం. మధ్యే వనం కల్పతరోర్మూలే పుష్పలతాసనే, లక్ష్మణేన ప్రగుణిత మక్ష్ణః కోణేనసాయకమ్, అవేక్ష్యమాణం జానక్యా కృతవ్యజన మీశ్వరమ్. జటాభార లసచ్ఛీర్షం శ్యామం మునిగణావృతమ్,

లక్ష్మణేన ధృతచ్ఛత్ర మథవా పుష్పకోపరి, దశాస్యమథనం శాంతం స సుగ్రీవ విభీషణమ్, ఏవం లబ్ధ్వా జయార్థీతు వర్ణ లక్షం జపే న్మనుమ్, స్వకామశక్తి వాగ్లక్ష్మీ స్తవాద్యాః పంచవర్ణకాః. షడక్షర షడ్విధస్స్యా చ్చతుర్వర్గఫలప్రదః, పంచాశన్మాతృకా మంత్రవర్ణ ప్రత్యేకపూర్వకమ్, లక్ష్మీవాఙ్మన్మథాదిశ్చ తారాది స్యా దనేకథా, శ్రీరామ సన్మథైకైకం బీజాద్యంత గ్గతో మనుః, చతుర్వర్ణస్స ఏవ స్యాత్ షడ్వర్ణో వాంఛిత ప్రదః [6]

తా:- షడంగన్యాసమును పూర్వమంత్రములకువలెనే చేయవలెను. (రాం హృదయాయనమః మాం శిరసే స్వాహా; యాం శిఖాయై వషట్; నం కవచాయ హుమ్; మః నేత్రత్రయాయవౌషట్; రామాయనమః అస్త్రాయ ఫట్.) ధ్యానము= (అరణ్యవాస కాలములో) వనమధ్యమందు కల్పవృక్షముక్రింద పుష్పంతాసనమున కూర్చున్నవాడును, లక్ష్మణ ప్రగుణిత నారిగల ధనుస్సును క్రీకంటితో చూచుచున్నవాడును, విసనకర్రతో విసరుచున్న జానకితోనున్నవాడును, శిరస్సున జడలను ధరించినవాడును, మునిగణముతో పరివేష్టింపబడియున్నవాడును, శ్యామల శరీరుడును నగు రాముని ధ్యానించవలెను. మరియు నీ క్రింది రీతిగాగూడ ధ్యానించవలెను. పుష్పక విమానముపై నాసీనుడై లక్ష్మణుడు ఛత్రమును పట్టుకొనియుండగా, సుగ్రీవ విభీషణాదులతోకూడియుండు రాముని ధ్యానించవలెను. దశకంఠు డగు రావణాసురుని జయించివచ్చిన రామునిగా భావించవలెను. జయమును కోరునతడు ఇట్లు ధ్యానించుచు రామపంచాక్షర మంత్రమును 5 లక్షలు జపించవలెను.— స్వబీజము రాం. కామబీజము క్లీం. శక్తిబీజము హ్రీం. వాగ్బీజము ఐం. లక్ష్మీబీజము శ్రీం. స్తవబీజము ఓం. 6 విధములగు షడక్షర మంత్రములు= 1) రాం రామాయనమః, 2) క్లీం రామాయనమః, 3) హ్రీం రామాయనమః. 4) ఐం రామాయ నమః, 5) శ్రీం రామాయనమః 6) ఓం రామాయ నమః. ఈ షడక్షరమంత్రము చతుర్వర్గపురుషార్థములను ప్రసాదించును.— అకారమునుండి వకారము వరకు 50 మాతృకా వర్ణములున్నవి. వానిలో ఒక్కొక్క వర్ణమును పంచాక్షర మంత్రమునకు కలిపి, వరుసగా శ్రీం, ఐం, క్లీం, ఓం, అను 4 బీజాక్షరములను సంధించినప్పుడు అనేక భేదములుగల మంత్రములు సంభవించును. అనగా చతురక్షర మంత్రము షడక్షర మంత్రమగుచున్నది. ఉదా:- 1) శ్రీం రామచంద్ర, శ్రీం రామభద్ర 2) హ్రీం రామచంద్ర, హ్రీం రామభద్ర, 3) క్లీం రామచంద్ర. క్లీం రామభద్ర, 4) ఓం రామచంద్ర, ఓం రామభద్ర- ఈ మంత్ర జపమువలన సర్వవాంఛలు సిద్ధించును.

మం.శ్లో॥స్వాహాంతో హుంఫడంతోవా సత్యంతోవాభవే దయమ్, అష్టావింశ త్యుత్తరశతభేద షడ్వర్ణ ఈరితః, బ్రహ్మసంమోహన శ్శక్తి ర్దక్షిణామూర్తి రేవచ, అగస్త్యశ్చ శివః ప్రోక్తా మునయోనుక్రమా దిమే, ఛందో గాయత్ర సంజ్ఞంచ శ్రీరామశ్చైవ దేవతా, అథవా కామబీజాదే ర్విశ్వామిత్రో మునిర్మనోః, ఛందో దేవ్యాది గాయత్రీ రామభద్రోఽస్య దేవతా, బీజశక్తీ యథాపూర్వం షడ్వర్ణాన్విన్యసేత్క్రమాత్, బ్రహ్మరంధ్ర భ్రువోర్మధ్యే

హృన్నాభ్యూరుషు పాదయోః, బీజైష్షడ్భిర్ద్వియుక్తైర్వా మన్త్రార్ణైర్వా షడంగకమ్,
ధ్యానమ్:- కాలాంభోధర కాంతి కాంత మనిశం వీరాసనాధ్యాసితమ్, ముద్రాం జ్ఞాన మయీం దధాన మవరగ్ం హస్తాంబుజం జానుని, సీతాం పార్శ్వగతాం సరోరుహ కరాం విద్యున్నిభాం రాఘవం, పశ్యంతం మకుటాంగదాది వివిధా కల్పో జ్వలాంగం భజే[7]

తా:- ఈ చతురక్షర రామ మంత్రమునకు స్వాహాంతమున్నది. హుమ్, ఫట్ అనునవి అంతములో నుండును. నమః గూడ అంతములోనుండవచ్చును. ఈ రీతిగా ఈ షడక్షర రామ మంత్రమునకు 128 భేదము లున్నవి.—బ్రహ్మ, సమ్మోహన, శక్తి (సత్య), దక్షిణామూర్తి, అగస్త్యుడు, శివుడు, ఈ ఆరుగురును ఆరు అక్షరములకు ఋషులు.—ఈ మంత్రమునకు గాయత్రి ఛందస్సు, శ్రీరాముడు దేవత, క్లీం మున్నగునవి బీజాక్షరములు, విశ్వామిత్రుడు ఋషి; ఛందస్సు, దేవత, బీజము, శక్తి, కీలకాదులతో న్యాసమును చేయవలెను. వానిని క్రమముగ బ్రహ్మరంధ్రమున ఋషి, భ్రూమధ్యమున ఛందస్సు, హృదయమున దేవతను, నాభిస్థానములో బీజమును, తొడలయందు శక్తిని, పాదములయందు కీలకమును న్యాసమును సలుపవలెను. మరియు అంగన్యాస కరన్యాసములను రాం, రీం, రూం, రైం, రౌం, రః. అను వర్ణములతోగాని, మంత్రములతోగాని, న్యాసము సలుపవలెను. (ధ్యానము) నీల మేఘకాంతిగల దేహముగలవాడును, సర్వదా వీరాసనమున నాసీనుడై యుండువాడును, జ్ఞానముద్రను ధరించియున్నవాడును, మోకాలిపైన వామహస్తముసుంచినవాడును, చేతితో పద్మమును ధరించి మేఘమునందలి విద్యుల్లతవలె ప్రక్కనే కూర్చుండి రాముని చూచుచున్న సీతాదేవి కలవాడును, మకుటాంగదాది వివిధాభరణములకాంతితో శోభించు వాడును నగు శ్రీరామచంద్ర దేవుని భజించుచున్నాను.

మం.శ్లో॥రామశ్చ చంద్రభద్రాన్తో జేంతోనతి యుతో ద్విధా, సప్తాక్షరో మంత్రరాజ స్సర్వ కామ ఫలప్రదః, తారాదిసహిత స్సోఽపి ద్వివిధోఽష్టాక్షరో మతః, తారం రామ శ్చతు ర్థ్యంతః క్రోడాస్త్రం వహ్నితల్పగా, అష్టార్ణోయం పరోమంత్ర ఋష్యాదిస్స్యా త్షడర్ణవత్, పునరష్టాక్షర స్యాథ రామ ఏవ ఋషిః స్మృతః, గాయత్రం ఛంద ఇత్యస్య దేవతా రామ ఏవచ, తారం శ్రీబీజయుగ్మంచ బీజశక్త్యాదయో మతాః, షడంగం చ తతః కుర్యాన్మం త్రార్ణైరేవబుద్ధిమాన్, తారం శ్రీబీజయుగ్మం చ రామాయ నమ ఉచ్చరేత్, గ్లౌ మోం బీజం వదేన్మాయాం హృద్రామాయ పునశ్చతామ్, శివో మారామమంత్రోఽయం వస్వర్ణస్తు వసుప్రదః, ఋషి స్సదాశివః ప్రోక్తో గాయత్రం ఛంద ఉచ్యతే, శివోమారామచంద్రోత్ర దేవతా పరికీర్తితః, దీర్ఘయా మాయయాంగాని తారవంచార్ణ యుక్తయా [8]

తా:- "రామచంద్రాయనమః' "రామభద్రాయనమః" ఈ రీతిగా సప్తాక్షరీ రామమంత్రము రెండు రకములు. ఇయ్యది మంత్రములలో నుత్తమమైనది. సర్వవాంఛలను నెరవేర్చును.— (అష్టాక్షరిని గురించి) అష్టాక్షరీ మహామంత్రము ప్రణవసహితముగాను, ప్రణవరహితముగాను, రెండు విధములుగానున్నది. "ఓం రామాయ హుం ఫట్ స్వాహా" ఇది దివ్యమగు అష్టాక్షరి. ఋషి, ఛందస్సు మున్నగు అంగములను షడక్షరమునకువలెనే సలుపవలెను. మరొక అష్టాక్షరికి రాముడే ఋషి, గాయత్రీఛందస్సు, రాముడే దేవత.— అష్టాక్షరికి సంబంధించిన ప్రసిద్ధమంత్రములు= (1) ఓం శ్రీం శ్రీం రామాయనమః, (2) ఓం హ్రీం నమో రామాయ హ్రీం. (3) గ్లౌం శ్రీం శ్రీ రామాయ నమః, (4) గ్లౌం హ్రీం నమో రామాయ హ్రీం. ఇయ్యది శివో మా రామ మంత్రము. పైన తెలిపిన అష్టాక్షరీ మహామంత్రమేది అయినను ఐశ్వర్యమునొసంగును.— ఈ మంత్రమునకు సదాశివుడు ఋషి, గాయత్రి ఛందస్సు, శివో మా రామ చంద్రుడు దేవత. దీర్ఘస్వరయుక్త మాయాబీజముతో ప్రణవయుక్త పంచాక్షర మంత్రముతో షడంగన్యాసమును సలుపవలెను.—"హ్రాం ఓం నమో రామాయ హృదయాయ నమః; హ్రీం ఓం నమో రామాయ శిరసే స్వాహా; హ్రూం ఓం నమో రామాయ శిఖాయై వషట్; హ్రైం ఓం నమో రామాయ కవచాయ హుమ్; హ్రౌం ఓం నమో రామాయ నేత్రత్రయాయ వౌషట్; హ్రః ఓం నమో రామాయ అస్త్రాయ ఫట్."

మం.శ్లో॥ ధ్యానమ్: రామం త్రినేత్రం సోమార్ధ ధారిణం శూలినం పరమ్, భస్మోద్ధూళిత సర్వాంగం కపర్దిన ముపాస్మహే; రామాభిరామాం సౌందర్య సీమాం సోమావతంసకామ్ పాశాంకుశ ధనుర్బాణధరాం ధ్యాయేత్త్రిలోచనామ్. ధ్యాయన్నేవం వర్ణలక్షం జపతర్పణ తత్పరః, బిల్వపత్రైః ఫలైః పుష్పైస్తిలాజ్యైః పంకజైర్హువేత్, స్వయ మాయాంతి నిధయ స్సిద్ధ యశ్చ సురేప్సితాః, పున రష్టాక్షరస్యాథ బ్రహ్మగాయత్రరాఘవాః, ఋష్యా దయస్తు విజ్ఞేయాః శ్రీబీజం మమశక్తికమ్, తత్ప్రీత్యైవినియోగశ్చ మంత్రార్ణైరంగ కల్పనా. ధ్యానమ్: కేయూరాంగద కంకణై ర్మణిగణై ర్విద్యోతమానం సదా, రామం పార్వణ చంద్రకోటి సదృశచ్ఛత్రేణ వై రాజితమ్, హేమస్తంభసహస్ర షోడశయుతే మధ్యే మహామంటపే దేవేశం భరతాదిభిః పరివృతం రామం భజే శ్యామలమ్ [9]

తా :- (ధ్యానము) త్రినేత్రుడును, చంద్రకళను ధరించినవాడును, త్రిశూలధరుడును, పరుడును, దేహ మంతయు భస్మలేపనము కలవాడును, జడలు ధరించినవాడునునగు శ్రీరాముని ధ్యానించుచున్నాను— శ్రీరామునికి ప్రియురాలును, స్త్రీలలో సౌందర్యవతియు, సౌందర్యములో చివరి హద్దుకలదియు, చంద్రుని శిరోభూషణముగా ధరించినదియు, పాశాంకుశ ధనుర్బాణములను ధరించినదియు, మూడు నేత్రములుకల ఉమాదేవి స్వరూపిణియునగు సీతాదేవిని ధ్యానించుచున్నాను— ఈ రీతిగా ధ్యానముచేసి, అక్షర లక్షజపముచేసి, శ్రద్ధతో తర్పణాదులనుచేసి బిల్వపత్రములతో, ఫలపుష్పములతో, నువ్వులతో, ఆవునేతితో, తామరపువ్వులతో హోమము చేయవలెను.—

ఈ రీతిగా ఋష్యాదులను తెలిసికొనవలెను. శ్రీం బీజము, నమః శక్తిః. శ్రీ రఘునాథుని అనుగ్రహమునకై వినియోగించవలెను. మంత్రాక్షరములతో అంగన్యాసాదులనుగూడ చేయవలెను.— (ధ్యానము) కేయూరాంగదకంకణములతోను మణిగణములతోను ప్రకాశించువాడును, కోటి పూర్ణచంద్రులకాంతిగల ఛత్రముతో విరాజిల్లువాడును, 16 వేల సువర్ణ స్తంభములుగల మహామండపమునందు దేవేంద్ర భరత లక్ష్మణ శత్రుఘ్నాదులతో పరివృతుడును, శ్యామలవర్ణుడును అగు శ్రీరాముని భజించుచున్నాను.

మం. శ్లో॥ కిం మంత్రై ర్బహుభి ర్వినశ్వరఫలై రాయాస సాధ్యై ర్వృథా, కించిల్లోభవితానమాత్ర
విఫలైః స్సంసారదుఃఖావహైః, ఏకస్సన్నపి సర్వమంత్రఫలదో లోభాది దోషోజ్ఝితః, శ్రీరామ
శ్శరణం మమేతి సతతం మంత్రోఽయమష్టాక్షరః॥ ఏవ మష్టాక్షర స్సమ్యక్ సప్తధా
పరికీర్తితః, రామసప్తాక్షరోమంత్ర అద్యంతే తారసంయుతః, నవార్ణో మంత్రరాజ
స్స్యాచ్ఛేషం షడ్వర్ణవన్న్యసేత్, జానకీవల్లభం జేంతం వహ్నేర్జాయాహు మాదికమ్
దశాక్షరోఽయం మంత్ర స్స్యాత్సర్వాభీష్ట ఫలప్రదః, దశాక్షరస్య మంత్రస్య వసిష్ఠోఽస్య
ఋషిర్విరాట్. ఛందోఽస్యదేవతా రామ స్సీతాపాణిపరిగ్రహః, ఆద్యో బీజం ద్విఠ శ్శక్తిః
కామేనాంగం క్రియా మతా, శిరో లలాట భ్రూమధ్యే తాలుకంఠేషు హృద్యపి,
నాభ్యూరుజానుపాదేషు దశార్ణా న్విన్యసే న్మనోః [10]

తా :- అనేక విధములగు మంత్రములెందులకు? అవి అన్నియు నశించునట్టి ఫలముల నొసంగుచున్నవి. ఫలితములకొరకు ఎంతో ఆయాసపడి సాధించవలసియుండును. ఆ ఫలములన్నియు వృథయే. కొంత కొంత ఆశచూపించి అవసానములో విఫలముచేయును సంసార దుఃఖమును తెచ్చిపెట్టును. సమస్త మంత్రఫలితములనిచ్చునదియు, లోభాది దోషములను నశింపజేయునదియు, నగు ఒక్క "శ్రీరామ శ్శరణం మమ" అను అష్టాక్షర రామమంత్రమును సర్వదా జపించిన సరిపోవును. అయినను 7 రకములగు అష్టాక్షర రామమంత్రములు బోధింపబడినవి. రామ సప్తాక్షరీ మంత్రమునకు ఆద్యంతములలో ప్రణవమున్నది సప్తాక్షరీమంత్రములు. (1) రామచంద్రాయనమః (2) రామభద్రాయ నమః ఈ మంత్రములకు అద్యంతములలో ప్రణవమును చేర్చినచో నవాక్షర రామమంత్రమగును. ఈ మంత్రములకు గూడ షడక్షర మంత్రమునకువలెనే న్యాసమును సలుపవలెను. దశాక్షరమంత్రము. "జానకీవల్లభాయ హుం స్వాహా" ఈ మంత్రముగూడ సకలవాంఛలను ప్రసాదించును. ఈ దశాక్షర రామమంత్రమునకు వశిష్ఠుడు ఋషి, విరాట్ ఛందస్సు, సీతను పరిణయమాడిన రాముడు దేవత, జాం బీజము, స్వాహా శక్తి. క్లీం బీజముతో అంగన్యాసకరన్యాసములను చేయవలెను. (ఉపయోగించు బీజాక్షరములు: క్లాం, క్లీం, క్లూం, క్లైం, క్లౌం, క్లః) ఈ రామ మంత్రముయొక్క దశాక్షరములతో క్రమముగ శిరస్సు, లలాటము' భ్రూమధ్యము, తాలువులు, కర్ణములు, హృదయము, నాభి, ఊరువులు, జానువులు: పాదములు; వీనియందు న్యాసము సలుపవలెను.

మం.శ్లో॥ధ్యానమ్:-అయోధ్యానగరే రత్న చిత్రే సౌవర్ణ మంటపే, మందారపుష్పై రాబద్ధవితానే తోరణాంచితే, సింహాసనే సమాసీనం పుష్పకోపరి రాఘవమ్, రక్షోభిర్హరిభి ర్దేవై ర్దివ్యయాన గతైః శ్శుభైః, సంస్తూయమానం మునిభిః ప్రహ్వైశ్చ పరిసేవితమ్, సీతాలంకృత వామాంగం లక్ష్మణేన సమన్వితమ్, శ్యామం ప్రసన్న వదనం సర్వాభరణ భూషితమ్, ధ్యాయన్నేవం జపే న్మంత్రం వర్ణ లక్షమనన్యధీః శ్రీరామం జేంతం ధనుష్పాణయేంఽతస్స్యా ద్వహ్ని సుందరీ, దశాక్షరోఽయం మంత్ర స్స్యాన్ముని ర్బ్రహ్మ విరాట్స్మృతః, ఛందస్తు దేవతా ప్రోక్తో రామో రాక్షసమర్దనః, శేషంతు పూర్వవత్కుర్యాచ్చాప బాణధరం స్మరేత్," తారమాయారమానంగ వాక్స్వబీజైశ్చ షడ్విధః, దశార్ణోమంత్ర రాజ స్స్యా ద్రుద్రవర్ణాత్మకో మనుః [11]

తా:. (ధ్యానము) అయోధ్యానగరమునందు, రత్నములతో చిత్రములతో అలంకరింపబడిన రత్నమయ మండపమునందు. మందారపుష్పములతో నలంకరింపబడిన సింహాసనమునందు, పుష్పకమునందున్న రాఘవుని, మరియు రాక్షసులతో వానరులతో దివ్యవిమానములమీదనున్న దేవతలతో స్తుతింపబడుచున్న వాడును, వామభాగములోనున్న సీతాదేవిగలవాడును, లక్ష్మణస్వామితో సేవింపబడువాడును. నీలమేఘశ్యాముడును, ప్రసన్న ముఖముతోనున్న వాడును. సర్వాభరణభూషితుడును, నగు రాముని ధ్యానము చేయవలెను. ఈ రామమంత్రమును అనన్యమనస్సుతో అక్షర లక్ష జపము చేయవలెను.— దశాక్షరమంత్రము: "రామాయ ధనుష్పాణయే స్వాహా"—ఈ దశాక్షర మంత్రమునకు ఋషి బ్రహ్మ, విరాట్ ఛందస్సు, రాక్షసమర్దన రాముడు దేవత. అంగన్యాసాదులు పూర్వమంత్రములకువలెనే చేయవలెను. ధనుర్బాణధారియగు శ్రీరాముని ధ్యానముచేయవలెను.— దశాక్షర రామమంత్రమునకు ముందు (వరుసగా) ఓం హ్రీం, శ్రీం, క్లీం, ఐం, రాం వీనిలో నొక బీజాక్షరమును చేర్చినచో ఆ మంత్రము (6 విధములగు) ఏకాదశాక్షర మహా రామ మంత్రమగును. 1) ఓం రామాయ ధనుష్పాణయే స్వాహా 2) హ్రీం రామాయ ధమష్పాణయే స్వాహా 3) శ్రీం రామాయ ధనుష్పాణయే స్వాహా 4) క్లీం రామాయ ధనుష్పాణయే స్వాహా 5) ఐం రామాయ ధనుష్పాణయే స్వాహా 6) రాం రామాయ ధనుష్పాణయే స్వాహా.

మం.శ్లో॥శేషం షడ్వర్ణవత్ జ్ఞేయం న్యాసధ్యానాదికం బుధైః, ద్వాదశాక్షరమంత్రస్య శ్రీరామో ఋషి రుచ్యతే, జగతీచ్ఛంద ఇత్యుక్తం శ్రీరామో దేవతామతః, ప్రణవో బీజ మిత్యుక్తః క్లీం శక్తిః హ్రీంచ కీలకమ్, మంత్రేణాంగాని విన్యస్య శిష్టం పూర్వవ దాచరేత్. తారం మాయాం సముచ్చార్య భరతాగ్రజ ఇత్యపి, రాం క్లీం వహ్నిజాయాంతం మంత్రోఽయం ద్వాదశాక్షరః, ఓం హృద్భగవతే రామచంద్ర భద్రౌచ జేయుతా, అర్కార్ణోద్వివిధోఽ

వ్యస్య ఋషిధ్యానాదిపూర్వవత్, ఛందస్తు జగతీ చైవ మంత్రార్ణైరంగకల్పనా, శ్రీరామేతి పదం చోక్త్వా జయరామపదం తతః, జయద్వయం వదేత్ప్రాజ్ఞో రామేతి మనురాజకః, త్రయోదశార్ణఋష్యాది పూర్వవత్సర్వకామదః, పదద్వయద్విరావృత్తే రంగం ధ్యానం దశార్ణవత్ [12]

తా:- మిగిలిన మంత్రము షడక్షర మంత్రమువలెనే యుండునని గ్రహించవలెను. న్యాసము, ధ్యానము మున్నగునవన్నియు షడక్షరమంత్రమునకువలెనే సలుపవలెను. శ్రీరాముడే ఋషి; జగతీ ఛందస్సు: శ్రీరాముడే దేవత, ఓంకారము (ప్రణవము) బీజము. క్లీం శక్తి; హ్రీం కీలకము; అని గ్రహించవలెను.—మంత్రముతో అంగన్యాస కర న్యాసములనుచేసి తదితరములన్నియు పూర్వము రీతిగా చేయవలెను. ద్వాదశాక్షరమంత్రములు రెండు రకములుగా నున్నవి. 1) ఓం హ్రీం భరతాగ్రజ రామ క్లీం స్వాహా, 2) ఓం నమో భగవతే రామచంద్రాయ—ఈ మంత్రములకు ఋషి ఛందస్సు మున్నగునవి పూర్వమంత్రములకు వలెనే యుండును. జగతీ ఛందస్సు, మంత్రాక్షరములతో అంగ న్యాస కరన్యాసములను చేయవలెను.— "శ్రీరామ జయరామ జయ జయ రామ" ఇయ్యది త్రయో దశాక్షరీ మహా (రామ) మంత్రము. ఋషి, ఛందస్సు మున్నగునవి పూర్వ మంత్రములకు వలెనే గ్రహించవలెను. ఈ మంత్రము సమస్త వాంఛితములను నెరవేర్చును. రెండు రెండు పదములను కలిపి అంగన్యాస కరన్యాసములను చేయవలెను. శ్రీరామ జయ హృదయాయ నమః; శ్రీరామజయ శిరసే స్వాహా: శ్రీరామ జయ శిఖాయ వషట్; శ్రీరామజయ కవచాయ హుమ్: శ్రీరామ జయ నేత్రత్రయాయ వౌషట్; శ్రీరామజయ అస్త్రాయ ఫట్; ధ్యానము దశాక్షరీరామమంత్రమునకు వలెనే సలుపవలెను.

మం.శ్లో॥ తారాది సహిత స్సోఽపి స చతుర్దశవర్ణకః, త్రయోదశార్ణ ముచ్చార్య పశ్చాద్రామేతి యోజయేత్, స వై పంచదశార్ణస్తు జపతాం కల్పభూరుహః, నమశ్చ సీతాపతయే రామాయేతి హనద్వయమ్, తతస్తు కవచాస్త్రాంతష్షోడశాక్షర ఈరితః. తస్యాగస్త్య ఋషిశ్ఛందో బృహతీ దేవతాచ సః, రాం బీజం శక్తి రస్త్రంచ కీలకం హుమితీ రితమ్, ద్విపంచ త్రి చతుర్వర్ణై సర్వైరంగం న్యసేత్క్రమాత్, తారాది సహిత స్సోఽపి మంత్ర స్సప్తదశాక్షరః, తారం నమో భగవతే రామం ఙేంతం మహా తతః, పురుషాయ పదం పశ్చాద్ధృదంతోఽష్టాదశాక్షరః, విశ్వామిత్రోముని శ్ఛందో గాయత్రం దేవతా చ సః. కామాది సహిత స్సోఽపి మంత్ర ఏకోనవింశకః [13]

తా:- ప్రణవము మున్నగు బీజాక్షరములను, త్రయోదశాక్షర మహామంత్రమునకు ముందుచేర్చినచో, అది చతుర్దశాక్షర మహామంత్రమగును. త్రయోదశాక్షరీ మహా మంత్రమునకు చివర రామ అను పదమును చేర్చినచో

పంచదశాక్షరీ మహామంత్రమగుచున్నది. ఈ రామమంత్రమును జపించు భక్తులకు ఈ మంత్రము కల్పవృక్షము రీతిగా వాంఛించిన ఫలములనిచ్చుచున్నది.— "నమః సీతాపతయే రామాయ హన హన హుం ఫట్" ఇయ్యది శ్రీరామ షోడశాక్షరీ మహామంత్రము. ఈ మంత్రమునకు అగస్త్యుడు ఋషి, బృహతీ ఛందస్సు శ్రీరాముడే దేవత అని గ్రహించవలెను.— 'రాం' అను అక్షరము బీజము. 'ఫట్' శక్తి. 'హుం' కీలకము. ఈ రీతిగా ద్వ్యక్షర, త్ర్యక్షర, చతురక్షరీ పంచాక్షరీ, మున్నగు మంత్రములకు మంత్రాక్షరములనుచ్చరించుచు, క్రమముగ అంగన్యాస కరన్యాసములను చేయవలెను.— ఈ మంత్రమునకుగూడ పూర్వము రీతిగ ముందు ప్రణవాది బీజాక్షరములను చేర్చినచో, సప్తదశాక్షర మంత్రములగును. పైన చెప్పిన మంత్రమునకు, ఓం, హ్రీం, క్లీం, శ్రీం ఐం, మున్నగు బీజాక్షరములను చేర్చవచ్చును.— "ఓం నమో భగవతే రామాయ మహాపురుషాయ నమః" ఇయ్యది అష్టాదశాక్షర రామమంత్రము. ఈ మంత్రమునకు ఋషి. విశ్వామిత్రుడు, గాయత్రీ ఛందస్సు, మహాపురుషుడగు శ్రీరాముడే దేవత. ఈ మంత్రమునకు గూడ ఓం, హ్రీం, శ్రీం, క్లీం, ఐం, మున్నగు బీజాక్షరములను చేర్చినచో 19 మంత్రములగుచున్నవి. (19 అక్షరములుగల మంత్రమగును.)

సం.శ్లో॥ తారం నమో భగవతే రామాయేతి పదం వదేత్,సర్వశబ్దం సముచ్చార్య సౌభాగ్యం దేహి మే వదేత్, వహ్నిజాయాం తతోచ్చార్య మంత్రో వింశార్ణకో మతః, తారం నమో భగవతే రామాయ సకలం వదేత్, ఆపన్నివారణాయేతి వహ్నిజాయాం తతో వదేత్, ఏకవింశార్ణకోమంత్ర స్సర్వాభీష్టఫలప్రదః, తారం రామం స్వబీజంచ తతో దాశరథాయచ, తత స్సీతావల్లభాయ సర్వాభీష్టపదం వదేత్, తతో దాయ హృదంతోఽయం మంత్రో ద్వావింశ దక్షరః, తారం నమో భగవతే వీర రామాయ సంవదేత్, సకల శత్రూన్ హన ద్వంద్వం వహ్నిజాయాం తతో వదేత్, త్రయోవింశాక్షరో మంత్ర స్సర్వశత్రునిబర్హణః, విశ్వామిత్రోమునిః ప్రోక్తో గాయత్రీ ఛంద ఉచ్యతే, దేవతా వీరరామోఽసౌ బీజాద్యాః పూర్వవన్మతాః, మూలమంత్ర విభాగేన న్యాసాన్ కృత్వా విచక్షణః [14]

తా:- 1. వింశత్యక్షర (20) మంత్రము = ఓం నమో భగవతే రామాయ సర్వసౌభాగ్యం దేహి మే స్వాహా. 2. ఏకవింశత్యక్షర (21) మంత్రము = ఓం నమో భగవతే రామాయ సకలాపన్నివారణాయ స్వాహా - ఈ మంత్రము అన్ని కోరికలను తీర్చును. 3. ద్వావింశత్యక్షర (22) మంత్రము = ఓం శ్రీం రాం దాశరథాయ సీతావల్లభాయ సర్వాభీష్టదాయనమః, 4. ఇరువదిమూడక్షరముల (23) మంత్రము= ఓం నమో భగవతే వీర రామాయ సకల శత్రూన్ హన హన స్వాహా— ఈ మంత్రము సకల శత్రువులను సంహరించును. ఈ మంత్రమునకు ఋషి విశ్వామిత్రుడు, గాయత్రి ఛందస్సు, వీరరాఘవుడు దేవత. బీజము, శక్తి, కీలకము, మున్నగునవి పూర్వమంత్రములకు వలెనే గ్రహించవలెను. జిజ్ఞాసువు మూలమంత్రమును 6 విభాగములుగాచేసి అంగన్యాస కరన్యాసములను చేయవలెను.

మం.శ్లో॥ధ్యానమ్:- శరం ధనుషి సంధాయ తిష్ఠంతం రావణోన్ముఖమ్, వజ్రపాదిం రథారూఢం రామం ధ్యాత్వా జపే న్మనుమ్॥ తారం నమో భగవతే శ్రీరామాయ పదం వదేత్, తారక బ్రహ్మణే చోక్త్వా మాం తారయ పదం వదేత్, నమస్తారాత్మకో మంత్ర శ్చతుర్వింశతి వర్ణకః, బీజాదికం యథాపూర్వం సర్వం కుర్యాత్, షడర్ణ వత్, కామస్తారో నతి శ్చైవ తతో భగవతే పదమ్, రామచంద్రాయ చోచ్చార్య సకలేతి పదం వదేత్, జనవశ్య కరాయేతి స్వాహా కామాత్మకో మనుః సర్వవశ్యకరో మంత్రః పంచవింశతివర్ణకః, ఆదౌ తారేణ సంయుక్తో మంత్ర షడ్వింశదక్షరః,అంతేఽపి తారసంయుక్త స్స ప్తవింశతి వర్ణకః, తారం నమో భగవతే రక్షోఘ్న విశదాయచ, సర్వవిఘ్నాన్ సముచ్చార్య నివారయ పదద్వయమ్, స్వాహాంతో మంత్రరాజోఽయ మష్టావింశతి వర్ణకః, అంతే తారేణ సంయుక్త ఏకోనత్రింశదక్షరః, ఆదౌ స్వబీజసంయుక్తః త్రింశద్వర్ణాత్మకో మనుః, అంతేఽపి తేన సంయుక్త ఏకత్రింశాత్మకః స్మృతః [15]

తా:- ఈ మంత్రమునకున్న ధ్యానశ్లోకముయొక్క భావము "వీరరాముడు ధనుస్సునందు శరమును సంధించి రావణాసురుని వీక్షించుచున్నట్లుండెను. రాముడు రథారూఢుడై హస్తమునందు వజ్రమును గ్రహించియున్నట్లు ధ్యానముచేసి మంత్రజపమును సలుపవలెను.- చతుర్వింశత్యక్షర (24) మంత్రము:- ఓం నమో భగవతే శ్రీరామాయ తారక బ్రహ్మణే మాం తారయ నమః ఓం. బీజాక్షరాదులు, పూర్వమంత్రమునకు వలెనే గ్రహింపవలెను. అంగన్యాస కరన్యాసములు రాం, రీం, రూం, రైం, రౌం, రః, అను బీజములతో సలుపవలెను.- పంచవింశత్యక్షర (25) మంత్రము:- క్లీం, ఓం నమో భగవతే రామచంద్రాయ సకలజన వశ్యకరాయ స్వాహా. ఈ మంత్రము కామాత్మకము, ఇది సర్వ వశీకర మంత్రరాజము. ఈ మంత్రమునకు ముందు ఓంకారమును చేర్చినచో 26 అక్షరముల మంత్ర మగుచున్నది. చివరలోగూడ ప్రణవమును చేర్చినచో 27 అక్షరముల మంత్రమగుచున్నది. ఇరువది యెనిమిది (28) అక్షరముల మంత్రము:- ఓం నమో భగవతే రక్షోఘ్న విశదాయ సర్వవిఘ్నాన్ నివారయ నివారయ స్వాహా. ఈ మంత్రమునకు చివర ఓంకారమును చేర్చినచో 29 అక్షరముల మంత్రమగును. దీనికిముందు రాం అను బీజాక్షర మును చేర్చినచో 30 అక్షరముల మంత్రమగును. చివరలో మరియొక రాం అను బీజమును చేర్చినచో 31 అక్షరముల మంత్రమగును.

మం.శ్లో॥రామభద్ర మహేష్వాస రఘువీర నృపోత్తమ, భో దశాస్యాంతకాస్మాకం శ్రియం దాపయ దేహి మే, అనుష్టుభఋషీ రామశ్ఛందోఽనుష్టుప్ప దేవతా, రాం బీజ మస్య యం శక్తి రిష్టార్థే వినియోజయేత్, పాదం హృదిచ విన్యస్య పాదం శిరసి విన్యసేత్, శిఖాయాం

పంచభిర్న్యస్య త్రివర్ణైః కవచం న్యసేత్, నేత్రయోః పంచవర్ణైశ్చ దాప యే త్యత్ర ముచ్యతే, ధ్యానమ్:- చాపబాణధరం శ్యామం స సుగ్రీవ విభీషణమ్, హత్వా రావణ మాయాంతం కృతత్రైలోక్య రక్షణమ్, రామభద్రం హృది ధ్యాత్వా దశలక్షం జపే న్మనుమ్॥ వదేద్దాశరథాయేతి విద్మ హేతి పదం తతః, సీతావదం సముద్ధృత్య వల్లభాయ తతో వదేత్, ధీమహీతి వదేత్తన్నో రామశ్చాపి ప్రచోదయాత్ [16]

రా :- మహత్తర ధనుస్సును ధరించిన శ్రీరామ భద్రా! రఘువీరా! నృపోత్తమా! దశముఖ రావణాసురుని సంహరించిన శ్రీరామా! నాకు శ్రేయస్సు (లక్ష్మిని) నిమ్ము. నన్ను గ్రహించుము. ఇయ్యది 32 అక్షరముల మంత్రము. ఈ మంత్రమునకు ఛందస్సు అనుష్టుప్. ఋషియును, దేవతయు శ్రీరాముడే. రాం బీజము. యం శక్తి. ఇష్టార్థసిద్ధి నిమిత్తము నీమంత్రము నుపయోగించవలెను.— ఈ రామమంత్రముయొక్క ఒక పాదమును హృదయమునందునను, 2వ పాదమును శిరస్సు నందునను, 5 అక్షరములను శిఖయందునను, 8 అక్షరములను నేత్రములయందును, న్యాసము చేసి, "దాపయ" అను 8 అక్షరములతో అంగన్యాసమును చేయవలెను.- (ధ్యానము) ధనుర్బాణములను ధరించినవాడును, శ్యామవర్ణుడునునగు శ్రీరామభద్రుడు, రావణాసురుని సంహరించి ముల్లోకరక్షణకార్యమును పూర్తిచేసికొని, సుగ్రీవ విభీషణులతో తిరిగి వచ్చుచున్నట్లు మనస్సులో భావనచేసి, పైన తెలిపిన మంత్రమును పదిలక్షలు జపముచేయవలెను.- 32 అక్షరముల మంత్రము="రామభద్ర మహేష్వాస రఘువీర నృపోత్తమ భో దశాస్యాంత కాస్మాకం శ్రియం దాపయ దేహి మే." శ్రీరామ గాయత్రి: "దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి తన్నో రామః ప్రచోదయాత్."

మం.శ్లో॥ తారాది రేషా గాయత్రీ ముక్తిమేవ ప్రయచ్ఛతి, మాయాది రపి వైదుష్యం రామాదిశ్చ శ్రియం పదమ్, మదనేనాపి సంయుక్తా సమ్మోహయతి మేదినీమ్, పంచత్రిద్విషడర్ణైశ్చ త్రిద్వి చత్వారివర్ణకైః, చత్వారి చ చతుర్వర్ణై రంగన్యాసం ప్రకల్పయేత్, బీజధ్యానాదికం సర్వం కుర్యాత్ షడ్వర్ణవత్క్రమాత్, తారం నమో భగవతే చతుర్థ్యాం రఘునందనమ్, రక్షోఘ్న విశదం తద్వ న్మధురేతి వదే త్తతః, ప్రసన్న వదనం జేంతం వదేదమిత తేజసే, బలరామౌ చతుర్థ్యంతౌ విష్ణు జేంతం నతి స్తతః, ప్రోక్తో మాలా మను స్సప్తచత్వారింశద్భి రక్షరైః, ఋషి చ్ఛందో దేవతాఽది బ్రహ్మానుష్టుభరాఘవాః, సప్తర్తు సప్తదశ షడ్రుద్ర సంఖ్యైష్షడంగకమ్, ధ్యానం దశాక్షరం ప్రోక్తం లక్షమేకం జపే న్మనుమ్ [17]

తా :- ఈ రామ గాయత్రీమంత్రమునకు ముందుగా ప్రణవమును చేర్చినచో, ఈ మంత్రము మోక్షము నిచ్చుచున్నది. ఈ మంత్రమునకు ముందు హ్రీం అను బీజాక్షరమును చేర్చినచో, నియ్యది పాండిత్యము నొసంగును. రాం అను బీజాక్షరమునుగూడ చేర్చినచో నీగాయత్రీమంత్రము లక్ష్మీప్రాప్తిని కలుగజేయును. క్లీం అను బీజాక్షరమును చేర్చి జపించినచో లోకాకర్షణ, సమ్మోహము సంప్రాప్తించును. ఈ రీతిగా క్లీం, రాం, హ్రీం, ఓం, ఈ 4 బీజాక్షరము లను చేర్చినచో ఈ మంత్రము 29 అక్షరముల మంత్రమగుచున్నది. ఈ మంత్రములోనుండి 5 అక్షరములతో హృదయన్యాసమును, 8 అక్షరములతో శిరోన్యాసమును, 4 అక్షరములతో నేత్రన్యాసమును, మిగిలిన 4 అక్షరములతో అంగన్యాసమును సలుపవలెను.— బీజము, ధ్యానము మున్నగునవన్నియు క్రమరీతిలో షడక్షర రామమంత్రమునకు వలెనే చేయవలెను. నలుబదియేడక్షరముల (47) మాలామంత్రము: "ఓం నమో భగవతే రఘునందనాయ రక్షోఘ్న విశదాయ మధుర ప్రసన్న వదనా యామిత తేజసే బలాయ రామాయ విష్ణవే నమః ఓం." ఇది చాలా పెద్ద మంత్రము. ఈ మంత్రమునకు ఋషి బ్రహ్మ; ఛందస్సు అనుష్టుప్; శ్రీరాఘవరాముడే దేవత; ఈ మంత్రమునకు 7, 6, 7, 10, 6, 11 అక్షరముల ద్వారా క్రమపద్ధతిలో హృదయాది షడంగన్యాసములను చేయవలెను. ఈ మంత్రమునకు ధ్యానము దశాక్షరమంత్రమునకు వలెనే సలుపవలెను. ఈ విధముగా లక్ష జపమును చేయవలెను.

మం. శ్లో॥ శ్రియం సీతాం చతుర్థ్యంతాం స్వాహాఽంతోయం షడక్షరః, జనకోఽస్య ఋషిశ్ఛందో
గాయత్రీ దేవతా మనోః, సీతా భగవతీ ప్రోక్తా శ్రీం బీజం నతి శక్తికమ్, కీలం సీతా
చతుర్థ్యంత మిష్టార్థే వినియోజయేత్, దీర్ఘస్వరయుతాద్యేన షడంగాని ప్రకల్పయేత్,
స్వర్ణాభా మంబుజకరాం రామాలోకనతత్పరామ్, ధ్యాయే త్షట్కోణమధ్యస్థ రామాం
కోపరి సంస్థితామ్, లకారంతు సముద్ధృత్య లక్ష్మణాయ నమోఽంతకః, అగస్త్యఋషిరస్యాథ
గాయత్రం ఛందఉచ్యతే, లక్ష్మణో దేవతా ప్రోక్తో లం బీజం శక్తి రస్యహి, నమస్తు
వినియోగో హి పురుషార్థచతుష్టయే, దీర్ఘభాజా స్వబీజేన షడంగాని ప్రకల్పయేత్ [12]

తా :- "శ్రీం సీతాయై స్వాహా" ఇది సీతాషడక్షర మంత్రము. ఈ మంత్రమునకు జనకుడు ఋషి, గాయత్రి ఛందస్సు. సీతాభగవతి దేవత. శ్రీం బీజము. నమః శక్తి. సీతాయై కీలకము, ఇష్టార్థ సిద్ధి నిమిత్తము ఈ మంత్రమును జపించవలెను. దీర్ఘస్వరయుక్త బీజాక్షరములను అనగా శ్రాం, శ్రీం, శ్రూం, శ్రైం, శ్రౌం, శ్రః క్రమ పద్ధతిలో షడంగన్యాసములను చేయవలెను.-"స్వర్ణాభా..." నుండి "శోభితామ్" వరకు సీతాదేవియొక్క ధ్యానము. శ్రీ సీతాదేవి, షట్కోణచక్రయంత్రమునందు ఆసీనుడైయున్న శ్రీరాముని ఎడమతొడపై కూర్చొనియున్నది. ఆమె యొక్క దేహము సువర్ణకాంతివలె ప్రకాశించుచున్నది. ఆ దేవియొక్క దక్షిణహస్తములో పద్మపుష్పమున్నది. ఈ రీతిగా భావించవలెను.—లం "లక్ష్మణాయనమః" ఇయ్యది లక్ష్మణస్వామి మంత్రము. ఈ మంత్రమునకు ఋషి అగస్త్యుడు. గాయత్రి ఛందస్సు. లక్ష్మణస్వామి దేవత. లం బీజము. నమః శక్తి. "చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థే జపేవినియోగః" అని వినియోగము చేయవలెను. లాం, లీం, లూం, లైం, లౌం, లః, ఈ దీర్ఘ స్వరయుక్త బీజాక్షరములతో షడంగన్యాసము లను చేయవలెను.

మం.శ్లో॥ధ్యానమ్: ద్విభుజం స్వర్ణరుచిర తనుం పద్మనిభేక్షణమ్, ధనుర్బాణధరం వందే రామారాధనతత్పరమ్। భకారంతు సముద్ధృత్య భరతాయ నమోఽంతకః, అగస్త్యఋషిరస్యాథ శేషం పూర్వవదాచరేత్॥ ధ్యానమ్: భరతం శ్యామలం శాంతం రామసేవా పరాయణమ్, ధనుర్బాణధరం వీరం కైకేయీతనయం భజే॥ధ్యానమ్: శంబీజంతు సముద్ధృత్య శత్రుఘ్నాయ నమోంతకః, ఋష్యాదయో యథాపూర్వవినియోగో వినిగ్రహే॥ ధ్యానమ్: ద్వి భుజం స్వర్ణవర్ణాభం రామసేవాపరాయణమ్, లవణాసురహంతారం సుమిత్రాతనయం భజే॥ హ్స్రాం హనుమాన్ చతుర్థ్యంతహృదంతో మంత్ర రాజకః, రామచంద్రఋషి ప్రోక్తో యోజయేత్పూర్వవత్క్రమాత్. ధ్యానమ్: ద్విభుజం స్వర్ణ పర్ణాభం రామసేవాపరాయణమ్, మౌంజీకౌపీనసహితం మాం ధ్యాయే ద్రామ సేవకమ్ ఇతి. [19]

తా:- "ద్విభుజం" నుండి "తత్పరమ్" వరకు శ్రీలక్ష్మణస్వామి ధ్యానము. రెండు భుజములు గలవాడును సువర్ణకాంతివంటి తేజస్సు కలవాడును, సౌందర్యదేహముగలవాడును, పద్మపత్రనేత్రుడునునగు లక్ష్మణస్వామి ధనుర్బాణధరుడై శ్రీరామసేవాతత్పరుడై యున్నట్లు ధ్యానముచేయవలెను.— "భం భరతాయ నమః" ఇత్యాది సప్తాక్షరీ భరతమంత్రము. ఈ మంత్రమునకు అగస్త్యుడు ఋషి. ఇతరములన్నియును లక్ష్మణమంత్రమునకువలెనే ఆచరించవలెను. ఈ మంత్రమునకుగూడ గాయత్రి ఛందస్సు. భరతుడు దేవత. భాం, భీం, భూం, భైం, భౌం, భః, అను బీజాక్షరములతో అంగన్యాస కరన్యాసములను సలుపవలెను. "భరతం" నుండి "భజే"వరకు భరతధ్యానము. శ్యామలవర్ణము కలవాడును, శాంతుడును, రామసేవాపరాయణుడును, ధనుర్బాణధరుడును, వీరుడును కైకేయీ తనయుడునునగు భరతుని భజించుచున్నాను.— "శంశత్రుఘ్నాయ నమః" ఇత్యాది శత్రుఘ్న సప్తాక్షరీమహామంత్రము, ఈ మంత్రమునకు ఋష్యాదులు పూర్వమంత్రములకువలెనే అని గ్రహించవలెను. అగస్త్యుడే ఋషి; గాయత్రి ఛందస్సు; రాముడు దేవత: శం బీజము; నమః శక్తి; శత్రుఘ్నాయ కీలకము. శాం, శీం, శూం, శైం, శౌం, శః, అను శత్రుఘ్న బీజాక్షరములతో అంగన్యాస కరన్యాసములను చేయవలెను.— "ద్విభుజం" నుండి "సుమిత్రా తనయంభజే" వరకు శత్రుఘ్న ధ్యానము. ద్విభుజుడును, స్వర్ణమువంటి దేహకాంతికలవాడును, రామసేవాపరాయణుడును, రావణాసురుని సంహరించినవాడును, సుమిత్రాతనయుడునునగు శత్రుఘ్నుని ధ్యానించుచున్నాను.— "హ్స్రాం హనుమతే నమః" ఇత్యాది హనుమన్మంత్ర రాజము. రామచంద్రుడు ఋషి. గాయత్రి ఛందస్సు. హనుమాన్ దేవత. హ్రాం, హ్రీం, హ్రూం, హ్రైం, హ్రౌం, హ్రః, అను బీజాక్షరములతో అంగన్యాసకరన్యాసములను చేయవలెను. "ద్విభుజం" నుండి "రామసేవకమ్" వరకు హనుమంతుని ధ్యానము, ద్విభుజుడును, సువర్ణకాంతిగల దేహముకలవాడును. మౌంజీ కౌపీనధరుడును, రామసేవకుడునగు నన్ను ధ్యానించవలెను.

## తృతీయోఽధ్యాయః

మం.శ్లో॥ సనకాద్యా మునయో హనూమంతం పప్రచ్ఛుః, ఆంజనేయ మహాబల పూర్వోక్త మంత్రాణాం పూజాపీఠమనుబ్రూహీతి, హనూమాన్ హోవాచ-ఆదౌ షట్కోణమ్, తన్మధ్యే

రామబీజం సశ్రీకమ్, తదధోభాగే ద్వితీయాంతం సాధ్యం, బీజోర్ధ్వభాగే షష్ఠ్యంతం సాధకమ్, పార్శ్వే దృష్టిబీజే, తత్పరితో జీవప్రాణశక్తివశ్యబీజాని, తత్సర్వం సమ్ముఖోన్ముఖాభ్యాం ప్రణవాభ్యాం వేష్టనమ్, అగ్నీశాసురవాయవః పురః పృష్ఠేషు షట్కోణేషు దీర్ఘభాంజి హృదయాదిమంత్రాః। క్రమేణ రాం రీం రూం రైం రౌం రః ఇతి, దీర్ఘభాజి తద్యుక్తహృదయా ద్యస్త్రాంతం షట్కోణపార్శ్వే రమామాయాబీజే, కోణాగ్రే వరాహం హ మితి, తద్బీజాంతరాళే కామబీజమ్, పరితో వాగ్భవమ్, తతో వృత్తత్రయం సాష్టపత్రమ్, తేషు దళేషు సర్వాన్ షడ్వర్గాన్ ప్రతిదళం మాలామనువర్ణషట్కమ్, అంతే పంచాక్షరమ్. తద్దళకపోలే ష్వష్టవర్ణాన్ పునరష్టదళపద్మమ్, తేషు దళేషు నారాయణాష్టాక్షరో మంత్రః, తద్దళకపోలేషు శ్రీబీజమ్, తతోవృత్తమ్, తతో ద్వాదశదళమ్, తేషు దళేషు వాసుదేవద్వాదశాక్షరో మంత్రః తద్దళకపోలేషు ఆదిక్షాంతాన్ తతో వృత్తం తత ష్షోడశ దళమ్, తేషు దళేషు హుం ఫట్ నమ ఇతి సహిత రామద్వాదశాక్షరమ్, తద్దళ కపోలేషు మాయాబీజం సర్వత్ర, ప్రతికపోలం ద్విరావృత్త్యా హ్రాం స్రాం భ్రాం వ్రాం జ్రాం అం శ్రం జ్రం తతో వృత్తమ్, తతో ద్వాత్రింశద్దళపద్మమ్ [1]

తా:- (యంత్రనిర్మాణము, పూజాపీఠము, మంత్రములు) (ఈ మంత్రములయొక్క వివరముల ఆధారముతో, సమర్థులైనవారిచేత యంత్రముయొక్క చిత్రపటమును వ్రాయించుకొనుట శ్రేష్ఠము) సనకాదిమునులు హనుమంతుని ఈ రీతిగా అడిగిరి. ఆంజనేయా ! మహాబలా ! పూర్వోక్తమంత్రములకు పూజాపీఠవివరములను బోధించుము. హనుమంతుడు ఈ రీతిగా చెప్పెను: ముందుగా షట్కోణమును లిఖించవలెను. దానిమధ్య భాగములో రాం, శ్రీం, అను బీజాక్షరములను వ్రాయవలెను. షట్కోణము క్రింది భాగములో సాధించవలసిన కార్యమును ద్వితీయా విభక్త్యంతముగ వ్రాయవలెను. బీజాక్షరములకు పై భాగములో షష్ఠివిభక్త్యంతముగ సాధనను గురించి వ్రాయవలెను. పార్శ్వములయందు దృష్టి బీజాక్షరములను వ్రాయవలెను. ఈ బీజములకు నాలుగు ప్రక్కలయందును జీవ ప్రాణ. శక్తి, వశ్య బీజాక్షరములను వ్రాయవలెను. ఈ బీజములకు చుట్టును ముందు వెనుకలతో రెండు రెండు ప్రణవములతో చుట్టవలెను. ఆగ్నేయ, ఈశాన్య, నైఋతి, వాయవ్య దిక్కోణములయందును, తూర్పు పడమరలయందును. దీర్ఘస్వర రామ బీజాక్షరములను (రాం, రీం, రూం, రైం, రౌం, రః) లిఖించవలెను. అదే రీతిగా హృదయాది మంత్రములను లిఖించవలెను. ఈ బీజములతో క్రమపద్ధతిలో హృదయమునుండి ముఖమువరకు మంత్రమును వ్రాయవలెను. షట్కోణముల పార్శ్వభాగములయందు శ్రీం, హ్రీం అనురెండు బీజాక్షరములను వ్రాయవలెను. కోణములయొక్క లోపలను బయటను (అగ్రభాగములలో) వారాహ బీజమగు "హమ్"ను లిఖించవలెను. బీజసహితకోణములయొక్క అంతరాళమునందు క్లీం అను బీజాక్షరమును లిఖించవలెను. కోణాగ్రభాగమునందున్న "హుమ్" అను బీజమునకు రెండు

ప్రక్కలయందు ఐం అను బీజమును వ్రాయవలెను. ఆ పిమ్మట 3 వృత్తములను లిఖించవలెను. ఆ వృత్తములకు బయట అష్టదళములను లిఖించవలెను. ఆ దళములకు లోపల (ప్రతి దళములోను) రెండు రెండు అక్షరములవంతున 16 స్వరములను లిఖించవలెను. పిమ్మట ఒక్కొక్కటి వంతున వర్గాక్షరములను (అ, క, చ, ట, త, ప, య, శ) ఒక్కొక్క దళములో వ్రాయవలెను. దళమునకు 6 అక్షరముల వంతున మాలా మంత్రములను లిఖించవలెను, చిట్టచివరి దళములో 5 అక్షరములే యుండును. ఆ దళముల పార్శ్వములయందు క్రమపద్ధతిలో కవర్గాది 8 వర్గములను లిఖించవలెను. ఆ పిమ్మట మరల 3 వృత్తములను లిఖించవలెను. ఆ వృత్తములకు బాహ్యమున 8 దళములు వ్రాయవలెను ఈ దళములలో దళమునకు ఒక్క అక్షరమువంతున అష్టాక్షర నారాయణ మంత్రమును లిఖించవలెను. దాని ప్రక్కల యందు శ్రీం బీజమును వ్రాయవలెను. మరల నొక వృత్తమును గీయవలెను. దానికి బయట 12 దళములను వ్రాయవలెను ప్రతి దళమునందును ద్వాదశాక్షర మంత్రమును (ఓం నమో భగవతే వాసుదేవాయ) వ్రాయవలెను. ప్రక్క భాగములలో అకారమునుండి క్షకారమువరకు దళమునకు 4 వంతున వ్రాయవలెను. చివరి దళములో 7 అక్షరములను వ్రాయవలెను. మరల నొక వృత్తమును గీయవలెను. దానికి 16 దళములను లిఖించవలెను. ఆ దళములయందు "ఓం హ్రీం భరతాగ్రజ రామ క్లీం స్వాహా హుం ఫట్ నమః" అను ఈ 16 అక్షరములను ఒక్కొక్కటి వంతున వ్రాయవలెను. ప్రక్కభాగమున హ్రీం అను మాయా బీజమును వ్రాయవలెను. పిమ్మట మరియొక వృత్తమును గీయవలెను. ఆ వృత్తముమీద 32 దళములను లిఖించవలెను.

మం. శ్లో॥ తేషుదళేషు నృసింహమంత్ర రాజానుష్టభమంత్రః, తద్దళ కపోలేష్వష్టవస్వేకాదశరుద్ర ద్వాదశాదిత్యమంత్రాః ప్రణవాది నమోంతాశ్చతుర్థ్యంతాః క్రమేణ, తద్బహిర్వషట్కారం వరితః, తతో రేఖాత్రయ యుక్తం భూపురం, ద్వాదశదిక్షు రాశ్యాదిభూషితమ్, అష్టనాగై రధిష్ఠితమ్, చతుర్దిక్షు నారసింహబీజమ్, విదిక్షువారాహబీజమ్, ఏతత్సర్వాత్మకం యంత్రం సర్వకామప్రదం మోక్షప్రదం చ, ఏకాక్షరాది నవాక్షరాంతానా మేతద్యంత్రం భవతి, తద్దశావరణాత్మకం భవతి: షట్కోణమధ్యే సాంగం రాఘవం యజేత్, షట్కోణేష్వంగైః ప్రథమావృతిః, అష్టదళమూలే ఆత్మాద్యావరణమ్, తదగ్రే వాసుదేవాద్యావరణమ్, ద్వితీయాష్టదళమూలే దృష్ట్యాద్యావరణమ్, తదగ్రే హనుమదాద్యావరణమ్, ద్వాదశ దళేషు వసిష్ఠాద్యావరణమ్, షోడశదళేషు నీలాద్యావరణమ్, ద్వాత్రింశద్దళేషు ధ్రువాద్యావరణమ్, భూపురాంతరింద్రాద్యావరణమ్, తద్బహిర్వజ్రాద్యావరణమ్, ఏవమభ్యర్చ్య మనుం జపేత్ [2]

తా:- ఆ దళములయందు నృసింహ మంత్రరాజమగు అనుష్టుప్ మంత్రమును ఒక్కొక్క అక్షరము

వంతున (ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం।నృసింహం భీషణం భద్రం మృత్యు మృత్యుం నమామ్యహం) లిఖించవలెను. ఆ దళములయొక్క పార్శ్వభాగములలో, అష్టవసువుల ఏకాదశ రుద్రుల ద్వాదశాదిత్యుల మంత్రములను లిఖించవలెను. ప్రతి మంత్రమునకు ముందట ప్రణవమును చివరలో నమః చేర్చవలెను. వసువులు 8, రుద్రులు 11, ఆదిత్యులు 12, మొత్తము 31 దేవతలు, 32వ దళమున వషట్ పదమును లిఖించవలెను. బయటను గూడ వషట్ పదమును వ్రాయవలెను. మరల మరియొక వృత్తమును గీయవలెను. ఈ వృత్తమునకు బయట 3 చతురములుగనుండు రేఖలను లిఖించవలెను. ఈ రేఖలనే భూపురములని చెప్పెదరు. ఈ భూపురములకు 4 దిక్కుల యందును రెండు రెండు వంతునను, మూలలయందు 4 రాశులను. మొత్తము 12 రాశులను వ్రాయవలెను. రాశి యొక్క మొదటి అక్షరమును బీజాక్షరముగ చేయవలెను. దానికి చతుర్థీ విభక్తిని చేర్చవలెను. (మేం మేషాయ నమః) భూపురములయొక్క బాహ్యభాగములో అనంత, వాసుకి, మున్నగు 8 నాగదేవతలను ప్రతిష్ఠ చేయవలెను. భూపురముల యొక్క లోపలిభాగములో 4 దిక్కులయందును నారసింహ బీజము (క్ష్రౌం) ను, కోణములయందు వారాహ బీజము (హుం)ను, లిఖించవలెను. సర్వదేవతాత్మకమగు నీయంత్రము సకల వాంఛలను, మోక్షమును ప్రసాదించును. ఏకాక్షర మంత్రము మొదలుకొని నవాక్షర మంత్రమువరకు ఈ యంత్రము ఉపయోగపడును. ఈ యంత్రమునకు 10 ఆవరణలు కలవు. షట్కోణచక్ర మధ్య భాగములో అంగసహితముగ శ్రీ రాఘవుని పూజచేయవలెను. 6 కోణములయందు అంగములద్వారా మొదటి ఆవరణమున్నది. ఆ యావరణము పిమ్మట అష్టదళముల యొక్క మూలభాగమునందు ఆత్మాది ఆవరణమున్నది. దాని పిమ్మట వాసుదేవాద్యావరణము కలదు. ద్వితీయాష్టదళముల మూలములో ధృష్ట్యాద్యావరణమున్నది, దానికి పిమ్మట హనుమదాద్యావరణమున్నది. ద్వాదశదళములయందును వశిష్ఠాద్యావరణముకలదు. ధ్రువ షోడశ దళములలో నీలాద్యావరణముకలదు 32 దళములయందును ధరాద్యావరణముకలదు భూపురములకు లోపల ఇంద్రాద్యావరణమును బయట వజ్రాద్యావరణమును కలదు. ఈ రీతిగా ఆవరణసహిత యంత్రమును పూజించి, మంత్రమును జపించవలెను.

మం.శ్లో॥ అథ దశాక్షరాది ద్వాత్రింశదక్షరాంతానాం మంత్రాణాం పూజాపీఠముచ్యతే, ఆదౌ షట్కోణమ్, తన్మధ్యే స్వబీజమ్, తన్మధ్యే సాధ్యనామాని, ఏవం కామబీజవేష్టనమ్, తం శిష్టేన నవార్ణేన వేష్టనమ్, షట్కోణేషు షడంగాని, అగ్నీశాసుర వాయవ్య పూర్వ వృష్టేషు, తత్కపోలేషు శ్రీమాయే, కోణాగ్రే క్రోధమ్, తతో వృత్తమ్, తతోఽష్ట దళమ్ తేషు దళేషు, షట్సంఖ్యయా మాలామనువర్ణాన్, తద్దళ కపోలేషు షోడశస్వరాః, తతో వృత్తమ్, తత్పరిత ఆదిక్షాంతమ్, తద్బహిర్భూపురం సాష్టశూలాగ్రమ్, దిక్షు విదిక్షు నారసింహ వారాహే, ఏత న్మహాయంత్రమ్, ఆధారశక్త్యాది వైష్ణవపీఠమ్, అంగైః ప్రతిమాప్రతిః, మధ్యే రామం, వామభాగే సీతాం తత్పురతశ్శార్ఙ్గం శరంచ, అష్టదళమూలే హనుమదాది ద్వితీయావరణం నృష్ట్యాది తృతీయా వరణమ్, ఇంద్రాదిభిశ్చతుర్థం, వజ్రాదిభిః పంచమీ, ఏతద్యంత్రారాధన పూర్వకం దశాక్షరాదిమనూన్ జపేత్ [౩]

తా:- ఇంక దశాక్షరినుండి ద్వాత్రింశ (32) దక్షరమువరకునున్న మంత్రములకు పూజాపీఠము వివరింపబడుచున్నది. ముందుగా షట్కోణము నిర్మించవలెను. దాని మధ్య భాగములో రాం బీజమునుంచవలెను. మరియు షట్కోణము మధ్యలో సాధ్యనామమునుంచవలెను. దాని మధ్య భాగములో సాధ్యమంత్రమును లిఖించవలెను. ఆ పిమ్మట దశాక్షరమంత్రముయొక్క ప్రథమాక్షరమైన కామబీజము (క్లీం) తో దీనికి వేష్టనము చేయవలెను. 6 కోణముల (ఆగ్నేయ, ఈశాన్య, నైఋతి, వాయవ్య, పూర్వ, పశ్చిమములు) యందును 6 అంగములను అంకితము చేయవలెను. ఆ కోణముల కపోలములలో శ్రీం, హ్రీం, బీజాక్షరములను లిఖించవలెను. కోణాగ్రభాగములయందు క్రోధబీజమైన 'హుమ్'ను లిఖించవలెను. ఆ పిమ్మట వృత్తాకారమును గీయవలెను. ఆ వృత్తముపైన అష్టదళములను లిఖించవలెను. ఆ దళములయందు 8 అక్షరములతో క్రమపద్ధతిలో మాలామంత్రమును వ్రాయవలెను. ఆ దళముల యొక్క కపోల భాగములయందు రెండు రెండు వంతున 16 స్వరములను లిఖించవలెను. ఆ పిమ్మట వృత్తమును గీయవలెను. ఆ వృత్తముచుట్టును అకారమునుండి క్షకారమువరకు అన్ని అక్షరములను లిఖించవలెను. దానికి బయట భూపురములను (ద్వారసహితములగు 3 రేఖలను) లిఖించవలెను. భూపురమునకు 8 దిశలయందును 8 శూలాగ్రముల నుంచవలెను. 8 దిక్కులలోను నారసింహ బీజమగు క్ష్రౌం ను, కోణములలో వారాహ బీజమగు హుం ను లిఖించవలెను. ఇయ్యది మహాయంత్రము. ఇదియే ఆధారశక్తిసహితమగు ఆదివైష్ణవపీఠము. ఇందు అంగములతో ప్రథమావరణ మున్నది. మధ్యలో శ్రీరాముడును, వామభాగమునందు సీతాదేవియు, వారికి ఎదుట శార్ఙ్గ శరములును, అష్టదళ మూల భాగములలో హనుమదాది ద్వితీయావరణమును, సృష్ట్యాదులతో తృతీయావరణమును, ఇంద్రాదులతో చతుర్థావరణమును వజ్రాదులతో పంచమావరణమును కలవు. ఈ యంత్రారాధనా పూజలతో, దశాక్షర మహా మంత్రమును జపించవలెను.

## చతుర్థోఽధ్యాయః

మం.శ్లో॥ సనకాద్యా మునయో హనూమంతం పప్రచ్ఛుః, శ్రీరామమంత్రాణాం పురశ్చరణ విధిమనుబ్రూహీతి, హనుమాన్ హోవాచ—నిత్యం త్రిషవణస్నాయీ పయో మూల ఫలాదిభుక్, అథ వా పాయసాహారో హవిష్యాన్నాద ఏవచ, షడ్రసైశ్చ పరిత్యక్తః స్వాశ్రమోక్తవిధిం చరన్, వనితా దిషు వాక్కర్మ మనోభిర్నిస్పృహ శ్శుచిః, భూమి శాయీ బ్రహ్మచారీ నిష్కామో గురుభక్తిమాన్, స్నాన పూజా జప ధ్యాన హోమ తర్పణ తత్పరః, గురూపదిష్ట మార్గేణ ధ్యాయన్ రామ మనన్యధీః, సూర్యేందుగురుదీపాది గో బ్రాహ్మణ సమీపతః, శ్రీరామ సన్నిధౌ మౌనీ మంత్రార్థ మనుచింతయన్, వ్యాఘ్ర చర్మాసనే స్థిత్వా స్వస్తికాద్యాసనక్రమాత్, తులసీ పారిజాత శ్రీవృక్షమూలాదిక స్థలే,

పద్మాక్ష తులసీ కాష్ఠ రుద్రాక్ష వృతమాలయా, మాతృకామాలయా మంత్రీ మనసైవ మనుం జపేత్, అభ్యర్చ్య వైష్ణవే పీఠే జపేదక్షర లక్షకం [1]

తా:- సనకాదిమునులు హనుమంతుని ఈ రీతిగా అడిగిరి. హనుమంతా! శ్రీరామమంత్ర పునశ్చరణ విధానమును గురించి మాకు చెప్పుము. హనుమంతుడీ విధముగా చెప్పెను: ప్రతినిత్యము 3 వేళలయందును స్నానము చేయవలెను. క్షీరమును, మూలములను (దుంపలను). ఫలాదులను భుజించుచు జపముచేయవలెను. ఆ రీతిగా నుండలేనిచో పాయస భోజనము చేయవచ్చును. హవిష్యాన్నమునైన భుజించవచ్చును. (హవిష్యాన్నమనగా బియ్యమునకు నెయ్యి రాచి నీటితో కడుగకయే వండవలయును. పాలు, పంచదార కలుపవచ్చును.) ఆహారములో ఉప్పు, పులుపు, కారము, తీపి, వగరు, చేదు, మున్నగు షడ్రసములను విసర్జించవలెను. బ్రహ్మచర్యాది యే ఆశ్రమములోనున్నాడో ఆయాశ్రమ విధానము ప్రకారము ప్రవర్తనకలిగియుండవలెను. వనితాది భోగములను విసర్జించి మనోవాక్కాయములలో నిస్పృహుడై యుండవలెను. భూమిపై పరుండవలెను. బ్రహ్మచర్య వ్రతమును శీలించవలెను. వాంఛలను విడిచిపెట్టవలెను. గురుభక్తి కలిగియుండవలెను. స్నానము, పూజ, జపము, ధ్యానము హోమము, తర్పణాదులయందు తత్పరుడై యుండవలెను.— గురూపదేశము ప్రకారము శ్రీరాముని అనన్యభావముతో ధ్యానించవలెను. సూర్య, చంద్ర, గురు దీప, గో, బ్రాహ్మణ సమీపములో, శ్రీరామాలయ శ్రీరామమూర్తి సన్నిధానములో, మౌనముగ మంత్రార్థమును భావించుచు జపము చేయవలెను. వ్యాఘ్ర చర్మముపై ఆసీనుడై, స్వస్తికాది ఆసనములలో ఏ దేని ఒక ఆసనములో కూర్చుండి జపము చేయవలెను. తులసీ, పారిజాతము, శ్రీవృక్షము (ఉసిరిక) సమీపములో కూర్చుండి జపము చేయవలెను. తామర. తులసి, రుద్రాక్ష, పూసలుగలమాలతో జపముచేయవలెను, లేదా మాతృకామాల (అక్షరమాల)తో మనస్సులో జపము చేయవలెను, వైష్ణవపీఠమునందు పూజచేయుచు అక్షరలక్ష జపమును చేయవలెను. (మాతృకామాల అనగా అక్షరములను జోడించి జపముచేయుట, అం, ఆం, ఇం, ఈం ఇత్యాది అక్షరములు క్షం వరకు 108 కలవు, ప్రతి అక్షరమునకు ముందు ప్రణవమును చివరలో నమః అను పదమును చేర్చి మూలమంత్రముతో కలిపి జపము చేయవలెను.)

మం.శ్లో॥ తర్పయేత్తద్దశాంశేన పయసా తద్దశాంశతః, జుహుయాద్గోఘృతేనైవ భోజయేత్తద్దశాంశతః. తతః పుష్పాంజలిం మూలమంత్రేణ విధివచ్చరేత్, తతస్సిద్ధ మనుర్భూత్వా జీవన్ముక్తో భవేన్మునిః॥ అణిమాదిర్భజత్యేనం యూనం వరవధూరివ, ఐహికేషుచ కార్యేషు మహాపత్సుచ సర్వదా, నైవ యోజ్యో రామమంత్రః కేవలం మోక్షసాధకః, ఐహికే సమనుప్రాప్తే మాం స్మరేద్రామసేవకమ్, యో రామం సంస్మరేన్నిత్యం భక్త్యా మనువరాయణః, తస్యాహమిష్ట సంసిద్ధ్యై దీక్షితోఽస్మి మునీశ్వరాః। వాంఛితార్థం ప్రదాస్యామి భక్తానాం రాఘవస్య తు, సర్వదా జాగరూకోఽస్మి రామకార్యధురంధర ఇతి [2]

తా:- జపము చేసిన పిమ్మట, జపములో 10వ భాగము మంత్రమును చెప్పి, "శ్రీరామం తర్పయామి" అని చెప్పి గోక్షీరముతో తర్పణము చేయవలెను. తర్పణముయొక్క దశాంశము హోమము చేయవలెను. గోఘృతము, మోదుగు పుల్లలు, వ్రీహి, నువ్వులు, వీటితో హోమము చేయవలెను. మంత్రోచ్చారణముచేసి. "శ్రీరామాయ స్వాహా" అని హోమమును చేయవలెను. ఆ పిమ్మట మార్జనమును చేయవలెను. మార్జనమునకు 10వ వంతు బ్రాహ్మణ భోజనము. ఈ రీతిగా చేసిన పిమ్మట మూలమంత్రముతో పుష్పాంజలిని సమర్పించవలెను; ఇట్లు చేసిన సాధువు సిద్ధుడై జీవన్ముక్తుడగును. వరుని వధువు వరించినరీతిగా అణిమాది అష్ట సిద్ధులు వానిని వరించును.— ఐహికకార్యము లకును, గొప్ప ఆపద కలిగినపుడును మోక్షమునిచ్చు రామమంత్రమును ఉపయోగించగూడదు. ఐహికసంబంధ కష్టములు కలిగినపుడు రామసేవకుడనగు నన్ను (హనుమంతుని) ధ్యానించవలెను. మునీశ్వరులారా! ఎవడు శ్రీరాముని నిరంతరము భక్తిశ్రద్ధలతో స్మరించుచుండునో, ఆతనియొక్క వాంఛితార్థములను నెరవేర్చుటకై నేను దీక్షాబద్ధుడనై యున్నాను. శ్రీరామ భక్తులకు ఈప్సితార్థముల నొసంగుటకు రామకార్యధురంధరుడనగు నేను నిరంతరము జాగరూకుడనై యున్నాను.

## పంచమోధ్యాయః

మం.శ్లో॥సనకాద్యా మునయో హనూమంతం పప్రచ్ఛుః శ్రీరామమంత్రార్థ మనుబ్రూహీతి, హనుమాన్ హోవాచ.— సర్వేషు రామ మంత్రేషు మన్త్రరాజ షడక్షరః, ఏకధా చ ద్విధా త్రేధా చతుర్ధా పంచధాతథా, షట్సప్తధాఽష్టధాచైవ బహుధాయం వ్యవస్థితః, షడక్షరస్యమాహాత్మ్యం శివో జానాతి తత్వరః, శ్రీరామమంత్ర రాజస్య సమ్యగర్థోఽయ ముచ్యతే, నారాయణాష్టాక్షరేచ శివపంచాక్షరే తథా. సార్థకార్ణద్వయం రామో రమంతే యత్ర యోగినః, రకారో వహ్నిరచనః ప్రకాశః పర్యవస్యతి, సచ్చిదానందరూపోఽస్య పరమాత్మార్థ ఉచ్యతే, వ్యంజనం నిష్కళం బ్రహ్మ ప్రాణో మాయేతి చ స్వరః, వ్యంజనైః స్వరసంయోగం విద్ధి తత్ప్రాణయోజనం, రేఫే జ్యోతిర్మయే తస్మాత్కృతమాకార యోజనమ్, మకారోభ్యుదయార్థత్వా త్సమాయేతిచ కీర్త్యతే, సోఽయం బీజం స్వకం యస్మాత్సమాయం బ్రహ్మచోచ్యతే, సబిందు స్సోఽపి పురుషశ్శివ సూర్యేందు రూపవాన్, జ్యోతి స్తస్య శిఖా రూపం నాద స్సప్రకృతి ర్మతః, ప్రకృతిః పురుషశ్చోభౌ సమాయా బ్రహ్మణః స్మృతౌ, బిందునాదాత్మకం బీజం వహ్ని సోమ కలాత్మకమ్, అగ్నీషోమాత్మకం రూపం రామబీజే ప్రతిష్ఠితమ్ [1]

తా:- సనకాది మునీశ్వరులు హనుమంతుని ఈ రీతిగా అడిగిరి. హనుమంతా! మీరు మాకు శ్రీరామ మంత్రార్థమును చెప్పవలెను. అప్పుడు హనుమంతుడు ఈ రీతిగా చెప్పెను: సమస్త శ్రీరామమంత్రములలోను శ్రీరామ షడక్షరీ మహామంత్రము ఉత్తమమైనది. ఈ షడక్షరీ మంత్రము ఒక్కటిగను రెండుగను మూడుగను నాలుగుగను అయిదుగను ఆరుగను ఏడుగను ఎనిమిదిగను ఇంకను పలువిధములుగా ప్రచారములోనున్నది. శ్రీరామ షడక్షర మహా మంత్రముయొక్క మహిమను శివుడు సక్రమముగా నెరింగియున్నాడు.— శ్రీరామ మంత్రరాజముయొక్క అర్థము సమగ్రముగా బోధింపబడుచున్నది. నారాయణాష్టాక్షరియందును శివపంచాక్షరియందునుగల ప్రాణబీజములను (రామ) కలిపి తీసికొని యోగులు రమించుచున్నారు. ఈ రామమంత్రము సచ్చిదానంద పరమాత్మార్థమును తెలుపుచున్నది. వ్యంజనము నిష్కళ బ్రహ్మను తెలుపుచున్నది. ఈ మంత్రములో 'ఆ'కార స్వరము ప్రాణము. మాయకు వాచకమగు చున్నది. వ్యంజనములతో స్వరసంయోగమున్నది. దానిని చేతనములతో ప్రాణసంయోగముగ గ్రహింపవలెను. అందు వలన జ్యోతిర్మయ దేవయందు 'ఆ'కార యోజనముచేయబడియున్నది. 'మ'కార మభ్యుదయార్థము. అందువలన దీనిని మాయ అని చెప్పెదరు. మకారము రామమంత్రమునకు స్వీయబీజము. అందువలన రామశబ్దముతో మాయాసహితుడగు పరబ్రహ్మ ప్రతిపాదింపబడుచున్నాడు. రాంలోని అనుస్వారమును బిందువని చెప్పెదరు. అందువలన ఆ బీజము సబిందు పురుష బోధకమగును. ఆ పురుషుడే శివ సూర్య చంద్ర స్వరూపుడు. జ్యోతియే ఆతనిశిఖ. నాదము రూపము, ఆ నాదమునే ప్రకృతి అని చెప్పెదరు. ప్రకృతి పురుషులిద్దరును ఈ మాయాసహిత బ్రహ్మమువలన కల్పింపబడిరి. బిందువు పురుషుడు; నాదము ప్రకృతి. ఆ బిందు నాదాత్మక ప్రకృతి, అగ్నికళా, చంద్రకళా స్వరూపముగానున్నది. అగ్నీషోమాత్మక బీజము రామబీజములో ప్రతిష్ఠితమైయున్నది.

మం. శ్లో॥ యథైవ వట బీజస్థః ప్రాకృతశ్చ మహాద్రుమః, తథైవ రామబీజస్థం జగదేతచ్చ రాచరమ్, బీజోక్తముభయార్థత్వం రామనామని దృశ్యతే, బీజం మాయా వినిర్ముక్తం పర బ్రహ్మేతి కీర్త్యతే, ముక్తిదం సాధకానాం చ మకారో ముక్తిదో మతః, మారూపత్వా దతో రామో భుక్తిముక్తిఫలప్రదః ఆద్యో రా తత్పదార్థస్స్యా న్మకార స్త్వంపదార్థవాన్, తయో స్సంయోజన మసీత్యర్థే తత్త్వవిదో విదుః, నమస్త్వమర్థో విజ్ఞేయో రామ స్తత్పద ముచ్యతే, అసీత్యర్థే చతుర్థీస్యా దేవం మన్త్రేషు యోజయేత్, తత్త్వమస్యాది వాక్యంతు కేవలం ముక్తిదం యతః, భుక్తిముక్తిప్రదం చైతత్తస్మా దప్యతిరిచ్యతే [2]

తా:- సూక్ష్మాతి సూక్ష్మమగు వటబీజములో ప్రాకృతమగు వటవృక్షమిమిడియున్న రీతిగా, రామబీజమగు "రాం"లో ఈ చరాచర జగత్తు ఇమిడియున్నది. బీజములో చెప్పియున్న ఉభయార్థములు రామనామములో కనిపించు చున్నవి. బీజమే మాయాసహితమగు పరబ్రహ్మ. ఆ బీజము సాధకులకు మోక్షప్రదమగుచున్నది. మకారము భుక్తి నిచ్చుచున్నది. ఎందువలననగా మకారము లక్ష్మీస్వరూపము. అందువలన శ్రీరాముడు భుక్తిని, ముక్తిని రెండిటిని నిచ్చు చున్నాడు.— ముందుగానున్న 'రా' అను అక్షరమును తత్పదార్థము; పరబ్రహ్మ స్వరూపము. మకారము త్వం

పదార్థము (జీవతత్త్వము) ఈ రెండక్షరముల కలయిక "అసి" అను అర్థమునిచ్చుచున్నది. ఈ రీతిగ "తత్త్వమసి" (ఆ బ్రహ్మము నీవే అయియున్నావు) అను మహావాక్యముగా తత్త్వవేత్తలు గ్రహించియున్నారు. "రామాయ నమః" అను మంత్రములోనున్న 'నమః' పదమునకు అర్థము (త్వమ్) నీవు అని గ్రహించవలెను. రామశబ్దము తత్పదార్థము. "ఆయ" అను చతుర్థ్యంతము "అసి" అగుచున్నది. తత్త్వమస్యాది వేదాంతవాక్యములు మోక్షము నొసంగుచున్నవి. ఇయ్యది భుక్తి ముక్తి ప్రదమగుచు అందువలన నీ రామ మంత్రము మహావాక్యముకంటె గొప్పది.

మంత్రేషు మనుష్యేతేషు సర్వేషా మధికారోఽస్తి దేహినామ్. ముముక్షూణాం విరక్తానాం తథాచా శ్రమవాసినామ్, ప్రణవత్వా త్సదాధ్యేయో యతీనాం చ విశేషతః, రామమంత్రార్థ విజ్ఞానీ జీవన్ముక్తో న సంశయః, య ఇమాముపనిషద మధీతే సోఽగ్నిపూతో భవతి, స వాయుపూతో భవతి, సురాపానాత్పూతో భవతి. స్వర్ణస్తేయాత్పూతో భవతి, బ్రహ్మహత్యాత్పూతో భవతి, రామ మంత్రాణాం కృతపురశ్చరణో రామచంద్రో భవతి, తదేత దృచాభ్యుక్తమ్, సదా రామోఽహమస్మీతి తత్త్వతః ప్రవదంతి యే, న తే సంసారిణోఽనూనం రామ ఏవ న సంశయః. ఓగ్ం సత్యమిత్యుపనిషత్ [౭] (రామరహస్యోపనిషత్సమాప్తా)

తా:- ముముక్షువులందరికి శ్రీరామ మంత్రమును ఉపాసన చేయుటకు అధికారముగలదు. ముముక్షువులగు గృహస్థులును, విరక్తులైన వానప్రస్థులును, ఆశ్రమ నివాసులగు బ్రహ్మచారులును, విశేషించి యతీశ్వరులును, ఈ రామమంత్రము ప్రణవమే కావున ఉపాసన చేయవలెను. ఈ రీతిగా శ్రీరామ మంత్రార్థమును ఎవడు తెలిసికొనుచున్నాడో అట్టి విజ్ఞాని మోక్షమును పొందుచున్నాడు. ఇందులో సందేహములేదు. ఎవడీ యుపనిషత్తును పఠించుచున్నాడో, అతడు అగ్నిపూతుడగుచున్నాడు. వాయుపూతుడగుచున్నాడు. మద్యపానముచేసియున్న పాపమునుండి విముక్తుడై పవిత్రుడగుచున్నాడు. సువర్ణము దొంగిలించిన పాపమునుండి విముక్తుడై పవిత్రుడగుచున్నాడు. బ్రహ్మహత్యా పాపమునుండి పవిత్రుడగుచున్నాడు రామమంత్రములను పురశ్చరణచేసిన ఫలితములను పొందుచున్నాడు. ఇంతేందుకు తాను రామచంద్రుడే అగుచున్నాడు. ఈ విషయమును వేదఋక్కులు తెలుపుచున్నవి. సర్వదా నేను రాముడనే అని తాత్త్వికముగా ఎవరు భావించుచున్నారో వారలు సంసారులుకారు. సాక్షాత్తు రాముడే అగుచున్నారు. ఇందులో సందేహములేదు ఇది అంతయు సత్యము. ఓం. (రామరహస్యోపనిషత్తు సమాప్తము) (అథర్వణ వేద శాంతిపాఠము పేజీ 529 చూడుము) ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.—మహా మండలేశ్వర్ శ్రీరామ శరణ్ శ్రీ పందుర్తి వేంకట నరసయ్యగారు ఈ యుపనిషత్తునకు ప్రత్యేకముగా మహా వ్యాఖ్యానమును రచించియున్నారు. వారి వ్యాఖ్యానమునుగూడ అనుసరించి వ్రాసితిని — గత్తె సత్యనారాయణగుప్త.

# రామపూర్వతాపిన్యుపనిషత్ - 55Ⓐ

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 529 చూడుము)

శ్లో॥ శ్రీ రామతాపనీయార్థం భక్తధ్యేయ కళేబరమ్।
వికళేబరకైవల్యం శ్రీరామబ్రహ్మ మే గతిః॥

# ప్రథమోపనిషత్

మం. శ్లో॥ ఓం చిన్మయేఽస్మిన్మహావిష్ణౌ జాతే దాశరథే హరౌ, రఘోః కులే ఖిలం రాతి రాజతే యో మహీస్థితః, స రామ ఇతి లోకేషు విద్వద్భిః ప్రకటీకృతః, రాక్షసా యేన మరణం యాంతి స్వోద్రేకతోఽథవా [1]

తా:- శ్రీరామ తాపనీ-ఉపనిషత్తుయొక్క అర్థమైనవాడును, భక్తబృందమునకు ధ్యేయమూర్తియు, మూర్తి రహితకైవల్యమునగు శ్రీరామ బ్రహ్మమే నాయొక్క సర్వస్వము.— చిన్మయస్వరూపుడును శ్రీ మహావిష్ణువునగు శ్రీహరి, రఘువంశమునందు దశరథనందనుడుగా అవతరించినందువలన ఆతనికి రాముడను నామమేర్పడినది. రామ శబ్దమునకు ఉత్పత్తి—"రాతిరాజతేవా మహీ స్థితః ఇతి రామః" మహీతలమునుండి భక్తుల కోరికలను తీర్చుచు రాజుగా విరాజిల్లుచున్నందున రాముడని చెప్పబడుచున్నాడు. రాక్షసులు ఎవరివలన మరణమును పొందియున్నారో అతడు రాముడు. అతడు స్వకీయ పరాక్రమముతో ఈ భూమిలో "రామ" నామముతో ప్రఖ్యాతి చెందెను.

మం. శ్లో॥ రామనామ భువి ఖ్యాతమభిరామేణ వా పునః, రాక్షసాన్మర్త్యరూపేణ రాహుర్మనసిజం యథా, ప్రభాహీనాం స్తథాకృత్వా రాజ్యార్హాణాం మహీభృతామ్, ధర్మమార్గం చరిత్రేణ జ్ఞానమార్గంచ నామతః, తథా ధ్యానేన వైరాగ్య మైశ్వర్యం స్వస్య పూజనాత్, తథా రాత్యస్య రామాఖ్యా భువి స్యాదథ తత్త్వతః, రమంతే యోగినోఽనంతే నిత్యానందే చిదాత్మని, ఇతి రామపదేనాఽసౌ పరం బ్రహ్మాభిధీయతే, చిన్మయస్యాద్వితీయస్య నిష్కళస్యాశరీరిణః, ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా, రూపస్థానం దేవతానాం పుంస్త్ర్యంగాస్త్రాదికల్పనా, ద్వి చత్వారి షడష్టానాం దశ ద్వాదశ షోడశ [2]

తా:- అతడు అందరి మనస్సులను రంజింపజేయుచున్నాడు గావున (అభిరాముడు) రాముడని ఖ్యాతిని గాంచియున్నాడు. రాహువు మనస్సంజాతుడగు చంద్రుని తేజోవిహీనునిగా చేసినరీతిగా. రాముడు మర్త్యరూపములో రాక్షసులను ప్రభావిహీనులనుగా చేసియున్నందున, రాముడని పిలువబడుచున్నాడు. రాజ్యార్హులైన మహీపతులకు తనయొక్క ఆదర్శచరిత్రతో ధర్మమార్గమును, నామజపముతో జ్ఞానమార్గమును, రూపధ్యానముతో విషయవైరాగ్యమును విగ్రహపూజతో ఐశ్వర్యమును ప్రదానము చేసియున్నందువలన ఈ లోకములో "రామ" అను పేరు వ్యాప్తమైయున్నది.— అనంత నిత్యానందస్వరూపుడును, చిన్మయ బ్రహ్మమునగు రామునియందు యోగులు రమింతురు. అందువలననే ఆ పరబ్రహ్మ పరమాత్మ రామపదముతో ప్రతిపాదితుడగుచున్నాడు. ఆ బ్రహ్మ చిన్మయుడును, అద్వితీయుడును, ప్రాకృతావయవరహితుడును అయియున్నను మొట్టమొదట ప్రాణమును సృష్టిచేసెను.

అతఁడు షోడశకళాకారహితుఁడై యున్నను, ఉపాసకుల అభీష్టసిద్ధి నిమిత్తము చిన్మయ శరీరమును ప్రకటమొనర్చెను. భగవంతుని స్వరూపమందున్న దేవతలలో పురుషదేవతలుగను, స్త్రీదేవతలుగను, అంగ అస్త్రాదిరూపములయందు కల్పింపబడియున్నవి. (దేవతలందరు అస్త్రాదిరూపములతో భగవంతుని సేవించుచున్నారు.) భగవంతుడు అనేక రూపములలో ప్రకటమగుచున్నాడు. వానిలో ఒక్కొక్క స్వరూపమునకు 2, 4, 6, 8, 10, 12, 16 రూపములు కలవు.

మం.శ్లో॥ అష్టాదశామీ కథితా హస్తాశ్శంఖాదిభిర్యుతాః, సహస్రాంతా స్తథా తాసాం వర్ణవాహన కల్పనా, శక్తి సేనా కల్పనాచ బ్రహ్మ ణ్యేవం హి పంచధా, కల్పితస్య శరీరస్య తస్య సేనాది కల్పనా, బ్రహ్మాదీనాం వాచకోఽయం మంత్రోఽన్వర్థాది సంజ్ఞికః, జప్తవ్యో మంత్రిణా నైవం వినా దేవః ప్రసీదతి, క్రియాకర్మేజ్య కర్తౄణా మర్థం మంత్రో వదత్యథ, మననా త్త్రాణనా న్మంత్ర స్సర్వవాచస్య వాచకః, సోఽభయస్యాస్య దేవస్య విగ్రహో యంత్రకల్పనా, వినా యంత్రేణ చేత్పూజా దేవతా న ప్రసీదతి [౨]

తా :- 18 హస్తములున్నట్లును, ఆ హస్తములలో శంఖాది వివిధ ఆయుధములున్నట్లును, తెలుపబడినది. విశ్వరూపాదులయందు సహస్రాది హస్తములున్నట్లును, వివిధములగు అవతారములలో, బహువిధవర్ణములు. చాలా రకములగ వాహనములు కల్పించబడియున్నవి. వారికి తగినన్ని శక్తులు, వివిధ సేనలు కల్పించబడియున్నవి. ఈ రీతిగా బ్రహ్మమునందే పంచమూర్తులగు విష్ణు, శివ, దుర్గా, సూర్య, గణపతిరూపములు కల్పింపబడియున్నవి. ఆయా మూర్తులలో ఆయా అస్త్ర శస్త్రాదులును, ఆయా సేనాదులును, కల్పింపబడియున్నవి.— బ్రహ్మనుండి తృణమువరకును నున్న సమస్త చరాచర వస్తువులయొక్క వాచక మీ "రామ" శబ్దము. ఇది అన్వర్థకమైనది. అందువలన నీ మంత్రమును ఒక సద్గురువు సన్నిధిలో దీక్షగా గ్రహించి నిరంతరము జపించవలెను. ఆ రీతిగా చేయనిచో భగవంతుడు ప్రసన్నుడు కాడు. క్రియా, కర్మ, యజ్ఞము, మున్నగువానిని నిర్వహించువారియొక్క వాంఛితార్థమును, మంత్రము చెప్పుచున్నది. మననము చేయువారిని రక్షించుచున్నది గావున దీనికి మంత్రము అని సార్థకనామధేయము. ఇది సర్వవాచ్యములకు వాచకమగుచున్నది. దేవతలయొక్క విగ్రహరూపమగు నిర్మాణమే యంత్రము. యంత్రములేని పూజకు దేవతలు ప్రసన్నులు కారు.

## ద్వితీయోపనిషత్

మం.శ్లో॥ స్వర్భూర్జ్యోతిర్మయోఽనంత రూపీ స్వేనైవ భాసతే, దేవత్వేన నమో యస్య సృష్టి స్థితి లయస్యచ, కారణత్వేన చిచ్ఛక్త్యా రజ స్సత్వ తమో గుణైః, యథైవ వటబీజస్థః

ప్రాకృతశ్చ మహాన్ ద్రుమః, తథైవ రామబీజస్థం జగదేత చ్చరాచరమ్, రేఫా రూపా మూర్తయ స్స్యుశ్శక్తయ స్తిస్ర ఏవ చేతి.

తా :- స్వయంప్రకాశుడగుటవలన అతడు జ్యోతిర్మయుడు. అతనిని ఎవ్వరు సృష్టిచేయలేదు. అందువలన "స్వర్భూ" అయినాడు. రూపములకలవాడుగను, పరిచ్ఛిన్నుడుగను కనిపించుచున్నను అతడు అనంతుడు. అతడే సత్వ రజస్తమోగుణములనాశ్రయించి, త్రిమూర్తులసంజ్ఞలతో సమస్త జగత్తునకు సృష్టిస్థితి లయములను చేయుచున్నాడు. అందువలననే యీ జగత్తు వ్యక్తమగుచున్నది. ప్రాకృతవృక్షమగు విశాల వటవృక్షము, చిన్న వటబీజమునందు, సూక్ష్మ రూపములో ఇమిడియున్న రీతిగా "రామ్" అను బీజమంత్రములో ఈ చరాచర సృష్టి అంతయునిమిడియున్నది. బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మువ్వురును రేఫలో (రకారము) వ్యాప్తముగానున్నారు. అందువలన ఈ జగత్తుయొక్క సృష్టి స్థితి లయములను ఆయాశక్తి స్వరూపులగు సరస్వతీ, లక్ష్మి, పార్వతీ దేవతలుగూడ జరుపుచున్నట్లు గ్రహించవలెను.

# తృతీయోపనిషత్

మం.శ్లో॥ సీతారామౌ తన్మయావత్ర పూజ్యౌ జాతాన్యాభ్యాం భువనాని ద్విసప్త, స్థితానిచ ప్రహీణ్యేషు తేషు తతో రామో మానవో మాయయాఽధ్యాత్. జగత్ప్రాణా యాత్మ నేఽస్మై నమస్స్యా న్న మస్త్యైక్యం ప్రవదేత్ ప్రాగ్గుణే నేతి.

తా:- ఈ బీజాక్షర మంత్రముంతో చిన్మయులగు సీతారాములు పూజనీయులు. ప్రకృతి పురుషస్వరూపులగు వీరంపతులవలన 14 భువనములు పుట్టినవి. ఈ దంపతులయందే ఈ జగత్తులన్నియును స్థిరముగానున్నవి. భగవానుడు తనలోనుండియే సర్వమును సృష్టిచేసి మరల లయనుచేయుచున్నాడు. అందువలన శ్రీరాముడు మాయాసహితుడై మనుష్యుడుగానున్నాడు. జగత్ప్రాణుడును, పరమాత్మ స్వరూపుడును, అగు శ్రీరామునికి నమస్కారము. ఈ రీతిగా నమస్కరించి, గుణములకంటె పూర్వముండిన పరమాత్మ స్వరూపుడును నమస్కరింపదగినవాడునగు శ్రీరామునితో ఏకాత్మభావనతో (నేనే రాముడనను భావనతో) సంకల్పము చేయవలెను.

# చతుర్థోపనిషత్

మం.శ్లో॥ జీవవాచి నమోనామ చాత్మా రామేతి గీయతే, తదాత్మికా యా చతుర్థీ తథా మాయేతి గీయతే। మంత్రోఽయం వాచకో రామో వాచ్యస్స్యాద్యోగ ఏతయోః, ఫలదశ్చైవ

సర్వేషాం సాధకానాం న సంశయః, యథా నామీ వాచకేన నామ్నో యోఽభిముఖో భవేత్, తథా బీజాత్మకో మంత్రో మంత్రిణోఽభిముఖోభవేత్, బీజశక్తి న్యసే ద్దక్షవామ యోః స్తనయో రపి, కీలో మధ్యేఽవినా భావ్యః స్వవాంఛా వినియోగవాన్, సర్వేషా మేవ మంత్రాణా మేష సాధారణక్రమః, అత్ర రామోఽనంతరూప స్తేజసా వహ్నినా సమః, స త్వనుష్ణగు విశ్వశ్చే దగ్నీ షోమాత్మకం జగత్, ఉత్పన్నస్సీతయా భాతి చంద్ర శ్చంద్రికయా యథా [1]

తా:- "నమః" అనుపదము జీవాత్మ వాచకము. "రామ" అను పదమలో పరమాత్మ ప్రతిపాదింపబడు చున్నది. రామునితో నేకాత్మను నిర్ణయించుటకై చతుర్థీవిభక్తి 'అయ' (రామాయ) ప్రతిపాదింపబడుచున్నది. 'రామాయ నమః" అనునీ రామమంత్రము వాచకము. ఈ మంత్రమునకు వాచ్యార్థము శ్రీరామచంద్రుడు. ఈ వాచ్య వాచక సంయోగమువలన (జపము, రూపధ్యానము) సాధకులకు అభీప్సితములు నెరవేరుచున్నవి. ఇందులో సందేహములేదు. నామియగు భగవానుడు, నామోచ్చారణతో ప్రసన్నుడగుచున్నాడు. అదే రీతిగా బీజాక్షరరూపమగు రామమంత్రమును గూడ ఈ విధముగా గ్రహించవలెను. మంత్రజపము చేయుటవలన రాముడు అభిముఖుడగును. బీజశక్తులను క్రమముగ కుడి ఎడమ ప్రక్కలయందు న్యాసములను చేయవలెను. కీలకమును విధివిధానముగ మధ్యభాగమున (నాభియందు) న్యాసముచేయవలెను. సమస్తమంత్రములకును సాధారణముగా ఇదే విధముగా క్రమముండును. ఇక్కడ ధ్యాన సమయములో దశరథాత్మజుడగు శ్రీరాముడే అనంత (పరబ్రహ్మ) రూపుడనియు, అగ్నివలె ప్రకాశరూపుడనియు భావనచేయవలెను. ఆ శ్రీరాముడు చల్లని కిరణములు కలిగి, సౌమ్య కాంతిమయియగు సీతమ్మతో కలిసియున్నప్పుడు ఆ దంపతులవలన అగ్నిషోమాత్మకమగు సర్వజగత్తును ఉత్పన్నమగును. చంద్రుడు వెన్నెలతో ప్రకాశించు రీతిగా శ్రీరాముడు సీతాదేవితో శోభించును.

మం. శ్లో॥ ప్రకృత్యా సహితశ్శ్యామః పీతవాసా జటాధరః, ద్విభుజః కుండలీ రత్నమాలీ ధీరో ధనుర్ధరః, ప్రసన్నవదనో జేతా ధృష్ట్యాష్టకవిభూషితః, ప్రకృత్యా పరమేశ్వర్యా జగద్యో న్యాంకితాంకభృత్, హేమాభయా ద్విభుజయా సర్వాలంకృతయా చితా, శ్లిష్టః కమల ధారిణ్యా పుష్టః కోసలజాఽఽత్మజః, దక్షిణే లక్ష్మణే నాథ సధనుష్పాణినా పునః, హేమాభే నానుజే నైవ తథా కోణత్రయం భవేత్; తథైవ తస్యమంత్రస్య యశ్చాణుశ్చ స్వజేం తయా, ఏవం త్రికోణరూపం స్యాత్తం దేవా వినమాయయుః, స్తుతిం చక్రుశ్చ జగతః పతిం కల్పతరౌ స్థితమ్, కామరూపాయ రామాయ నమో మాయామయాయచ, నమో వేదాదిరూపాయ ఓంకారాయ నమోనమః, రమాధరాయ రామాయ శ్రీరామా యాత్మ మూర్తయే, జానకీదేహభూషాయ రక్షోఘ్నాయ శుభాంగినే, భద్రాయ రఘువీరాయ

దశాస్యాంతకరూపిణే, రామభద్రమహేష్వాస రఘువీర నృపోత్తమ, భో దశాస్యాంతకాస్మాకం రక్షాం దేహి శ్రియంచ తే [2]

తా:- కౌసల్యా పుత్రుడగు శ్రీరాముడు స్వీయప్రకృతి హ్లాదినీశక్తియగు సీతాదేవితో ప్రకాశించుచున్నాడు. ఆ రాముడు శ్యామాంగుడు. పీతాంబరమును ధరించియున్నాడు. జటాధరుడై యున్నాడు. ద్విభుజుడు. కర్ణకుండలధరుడు. రత్నహారముంతో ప్రకాశించుచున్నాడు. స్వభావధీరుడు. ధనుర్ధరుడు. ప్రసన్నవదనుడు. సంగ్రామ విజయుడు. అణిమాద్యష్టైశ్వర్య విభూషితుడు. జగత్కారిణియు మూలప్రకృతియునగు సీతామాత ఆ రాముని వామ భాగములో శోభించుచున్నది. సీతాభగవతి దేహద్యుతి బంగారుకాంతివలెనున్నది. ఆ దేవికి రెండు హస్తములేయున్నవి. ఆ దేవి వివిధ దివ్యాభరణములతో శోభించుచు హస్తములో కమల పుష్పమును పట్టుకొనియున్నది. ఆ సీతాసహిత శ్రీరాముడు హృష్ట పుష్టముగ కనిపించుచున్నాడు. కుడివైపున లక్ష్మణుడు హస్తములో ధనుర్బాణములను ధరించి నిలువబడియున్నాడు. లక్ష్మణ, సీతాసమేతుడై శ్రీరాముడు త్రికోణాకారములో దర్శనమిచ్చుచున్నాడు.—రామ శబ్దమునకు చతుర్థీ విభక్తితో "నమః" అను జీవాంశను చేర్చినచో (షడక్షర మంత్రమగు) "రాం రామాయ నమః" అగును. ఆ పిమ్మట రెండు త్రికోణములు ఏర్పడును. అనగా 6 కోణములగును — పూర్వమొకప్పుడు భగవద్దర్శనము నిమిత్తము దేవతలు వచ్చిరి. అప్పుడు శ్రీరాముడు కల్పవృక్షము క్రింద రత్నమయసింహాసనములో నాసీనుడై యుండెను. దేవతలిట్లు స్తోత్రము చేసిరి.— కామరూపధారియు, మాయామయ దేహముకలవాడునగు శ్రీరామునకు నమస్కారము. వేదాదిరూపుడును, ప్రణవస్వరూపుడునగు శ్రీరామునకు నమస్కారము. పరమాత్మమూర్తియగు నయనాభిరామునకు నమస్కారము. జానకీదేవికి అలంకారమైనవాడును, రాక్షససంహారముచేసినవాడును, శుభాకారుడును, దశాస్యాంతకుడును, భద్రమూర్తియు, రఘువీరుడునగు శ్రీరామునకు నమస్కారము చేయుచున్నాను. రామభద్రా! మహేష్వాసా! రఘువీరా! రాజోత్తమా! దశకంఠాంతకా! మమ్ములను కాపాడుము! మాకు సంపదలను అనుగ్రహించుము!

# పంచమోపనిషత్

మం.శ్లో॥ త్వమైశ్వర్యం దాపయాథ సంప్రత్యాశ్వరిమారణమ్, కుర్వంతి స్తుత్యదేవాద్యా స్తేన సార్థం సుఖం స్థితాః, స్తువం త్యేవం హి ఋషయస్తదా రావణ ఆసురః, రామపత్నీం, వనస్థాం యః స్వనిర్వృత్త్యర్థమాదదే, స రావణ ఇతిఖ్యాతో యద్వా రావా చ్చరావణః, తద్వ్యాజేనేక్షితుం సీతాం రామో లక్ష్మణ ఏవచ, విచేరతు స్తదా భూమౌ దేవీం సందృశ్య చాసురమ్, హత్వా కబంధం శబరీం గత్వా తస్యాజ్ఞయా తయా, పూజితో వాయు పుత్రేణ భక్తేనచ కపీశ్వరమ్, ఆహూయ శంసతాం సర్వమాద్యంతం రామలక్ష్మణౌ [1]

తా: శ్రీరామా! నీవుమాకు ఐశ్వర్యమును ప్రసాదించుము. శ్రీరాముడు ఖరుని సంహరించినప్పుడు

దేవతాబృందములు రామునిస్తోత్రముచేసి సౌఖ్యముగానుండిరి. దేవతలవలెనే ఋషీశ్వరులుగూడ శ్రీరాముని స్తోత్రము చేసిరి. ఖరాదులు వధింపబడిన సమయములో, రావణాసురుడు అరణ్యమునకు వచ్చి, తనయొక్క వినాశము నిమిత్తమే రామపత్నియగు సీతాదేవిని హరించెను. వనములో సంచరించుచున్న సీతను దొంగిలించెను. అందువలననే ఆ రాక్షసునకు రావణుడను నామమేర్పడెను. ఆ పిమ్మట రామలక్ష్మణులు సీతాన్వేషణ నిమిత్తము అరణ్యములో సంచరించుచుండిరి. ఆ యడవిలో కబంధుని సంహరించిరి. కబంధుడు తెలిపిన విధముగా రామలక్ష్మణులు శబరియొక్క ఆశ్రమమునకు పోయిరి. అక్కడ శబరి భక్తితో సత్కరించి రామలక్ష్మణులను పూజించెను. ఆ పిమ్మట శబరి చెప్పిన రీతిగా పంపా సరోవరమునకు చేరిరి. అక్కడ వాయుపుత్రుడగు హనుమంతుని కలిసికొనిరి. ఆ హనుమంతుడు భక్తితో సుగ్రీవునితో మైత్రిని చేయించెను. ఆ పిమ్మట రామలక్ష్మణులు సుగ్రీవునికి తమ వృత్తాంతమంతయు పూర్తిగా చెప్పిరి.

మం.శ్లో॥ సతు రామే శంకితస్సన్ ప్రత్యయార్థం చ దుందుభేః, విగ్రహం దర్శయామాస యోరామ స్తమచిక్షిపత్, సప్తసాలాన్విభిద్యాశు మోదతే రాఘవ స్తదా, తేన హృష్టః కపీంద్రోఽసౌ సరామ స్తస్య పత్తనమ్, జగామా గర్జదనుజో వాలినో వేగతో గృహాత్, తదా వాలీ నిర్జగామ తం వాలిన మథాహవే, నిహత్య రాఘవో రాజ్యే సుగ్రీవం స్థాపయే త్తతః [2]

తా :- శ్రీరాముని బలపరాక్రమ విషయమై సుగ్రీవునకు సందేహము కలిగెను. పరీక్ష నిమిత్తమే వాలి సంహరించియున్న దుందుభి దేహమును శ్రీరామునకు చూపించెను. శ్రీరాముడు ఆ దుందుభి కళేబరమును అత్యంత సులభముగ కాలితో తన్ని విసరివైచెను. మరియు రాముడు ఒక్క బాణముతో సప్తతాళములను ఛేదించెను. ఈ రీతిగా తన మిత్రుడగు సుగ్రీవుని సంతోషపరచెను. కపిరాజగు సుగ్రీవుడు ఆనందమునందెను. ఆ పిమ్మట శ్రీరాముడు సుగ్రీవుని పట్టణమునకుపోయెను. అక్కడ సుగ్రీవుడు (శ్రీరాముడున్నాడను ధైర్యముతో) మహా గర్జనము చేసెను. ఆ శబ్దమును విని వాలి మహావేగముతో గృహమునుండి బయటకు వచ్చెను. శ్రీరాముడు ఆహవరంగములో ఆ వాలిని సంహరించి, కిష్కింధా సామ్రాజ్యమును సుగ్రీవునకొసంగెను.

## షష్ఠో ప ని ష త్

మం.శ్లో॥ హరీనాహూయ సుగ్రీవ స్త్వాహచాశా విదోఽధునా, ఆదాయ మైథిలీమద్య దద తాశ్వాశు గచ్ఛత, తత స్తతార హనుమా నబ్ధిం లంకాం సమాయయౌ, సీతాం దృష్ట్వాఽ సురాన్ హత్వా పురం దగ్ధ్వా తదా స్వయమ్, ఆగత్యరామేణ సహా న్య వేదయత తత్త్వతః, తదా రామః క్రోధరూపీ తా నాహూయాథ వానరాన్, తై స్సార్థమాదాయాస్త్రాది

పురీంలంకాం సమాయయౌ, తాం దృష్ట్వా తదధీశేన సార్థం యుద్ధ మకారయత్, ఘట శ్రోత్ర సహ ప్రోక్షజిద్భ్యాం యుక్తం తమాహవే హత్వా, విభీషణం తత్ర స్థాప్యాథ జనకాత్మజామ్, ఆదాయాంకస్థితాం కృత్వా స్వపురం తైర్జగామ సః, తత స్సింహాసనస్థస్సన్ ద్విభుజో రఘునందనః, ధనుర్ధరః ప్రసన్నాత్మా సర్వాభరణ భూషితః, ముద్రాం జ్ఞానమయీం యామ్యే వామే తేజః ప్రకాశినీమ్, ధృత్వా వ్యాఖ్యాన నిరత శ్చిన్మయః పరమేశ్వరః [1]

తా : ఆ పిమ్మట సుగ్రీవుడు వానరవీరులను పిలిపించి యీ రీతిగా చెప్పెను. మహావీరులారా! మీ అందరికి సకల దిక్కులయందలి సర్వవిషయములు తెలిసియేయున్నవి. ఇప్పుడు తక్షణమే ప్రయాణమై అంతటను వెదకి సీతాదేవిని తీసికొనివచ్చి శ్రీరామచంద్రునకు సమర్పించవలెను. ఈ విధముగా ఆదేశించిన వెంటనే వానరవీరులందరును వెదకుటకై అన్ని దిక్కులకునుపోయిరి. ఆ వీరులలో హనుమంతుని, కొందరు వీరులతో దక్షిణదిక్కునకు పంపించెను. హనుమంతుడు సముద్రమును లంఘించి లంకానగరములో ప్రవేశించెను. హనుమంతుడు సీతాదేవిని దర్శించి, రాక్షస సమూహములను సంహరించి లంకాదహనమును గావించెను. అక్కడనుండి వెంటనే శ్రీరాముని దగ్గరకు తిరిగివచ్చి సర్వవృత్తాంతమును నివేదించెను. అప్పుడు శ్రీరాముడు క్రోధమూర్తియై, వానరసమూహములను ఆహ్వానించి, వారందరితో కలిసి, అస్త్ర శస్త్రములను ధరించి లంకానగరముపై దండు వెడలెను. ఆ లంకానగరమును పీడించి, దానికధిపతియగు రావణాసురునితో శ్రీరాముడు ఘోర సంగ్రామమును సలిపెను. ఆ సంగ్రామములో రావణాసురుని, అతని తమ్ముడగు కుంభకర్ణుని, పుత్రుడగు ఇంద్రజిత్తును సంహరించి, విభీషణుని లంకాపట్టణ చక్రవర్తిగాచేసెను. శ్రీరాముడు జానకీదేవిని స్వీయాంక భాగమున కూర్చుండబెట్టుకొని, వానరవీరులతో, నిజనగరమగు అయోధ్యాపట్టణమునకు ప్రయాణమయ్యెను. ఆ పిమ్మట ద్విభుజుడైన రఘునందనుడు అయోధ్యానగరములో సింహాసనస్థుడై ప్రకాశించెను. ధనుర్ధరుడై ప్రసన్నాత్ముడై ఆనందముతోనుండెను. సర్వాభరణభూషితుడైయుండెను. ఆ రాముడు దక్షిణహస్తముతో జ్ఞానముద్రను, వామ హస్తముతో తేజః ప్రకాశనమగు ధనుర్ముద్రను చూపించుచు చిన్మయస్వరూపుడై, పరమేశ్వరుడై నిరంతర వ్యాఖ్యాన నిమగ్నుడైయుండెను.

మం.శ్లో॥ ఉదగ్దక్షిణయోః స్వస్య శత్రుఘ్న భరతౌ ధృతః, హనూమంతంచ శ్రోతారమగ్రత స్స్యాత్ త్రికోణగమ్, భరతాధస్తు సుగ్రీవం శత్రుఘ్నాధో విభీషణమ్, పశ్చిమే లక్ష్మణం తస్య ధృతచ్ఛత్రం సచామరమ్, తదధస్తౌ తాలవృన్తకరౌ త్ర్యశ్రం పున ర్భవేత్, ఏవం షట్కోణ మాదౌ స్వదీర్ఘాంగై రేష సంయుతః, ద్వితీయం వాసుదేవాద్యై రాగ్నే యాదిషు సంయుతః, తృతీయం వాయుసూనుంచ సుగ్రీవం భరతం తథా, విభీషణం లక్ష్మణం చాంగదం చాప్యరిమర్దనమ్, జాంబవంతం చ తై ర్యుక్త స్తతో ధృష్టి ర్జయంతకః, విజయశ్చ సురాష్ట్రశ్చ రాష్ట్రవర్ధన ఏవచ, అశోకో ధర్మపాలశ్చ సుమంత్ర శ్చైభి రావృతః తత

స్సహస్ర దృగ్వహ్ని ర్ధర్మ రక్షో వరుణో౽నిలః, ఇంద్వీశధాత్రనంతాశ్చ దశభిశ్చైభిరావృత, బహి స్తదాయుధైః, పూజ్యో నీలాదిభి రలంకృతః వసిష్ఠ వామదేవాది మునిభి స్సముపాసితః [2]

తా:- (ఆవరణపూజలో యంత్రస్థదేవతలు) శ్రీరామునకు ఉత్తరభాగములో శత్రుఘ్నుడు, దక్షిణభాగములో భరతుడున్నారు. క్రోతరూపములో శ్రీహనుమంతుడు శ్రీరామచంద్రునకు ఎదురుగా హస్తములతో నమస్కరించుచు నిలుచునియున్నాడు. హనుమంతుడు త్రికోణములోపలనేయున్నాడు. భరతునకు క్రిందుగా సుగ్రీవుడును, శత్రుఘ్ననికి క్రిందుగా విభీషణుడును నిలువబడియున్నారు. లక్ష్మణుడు వెనుకవైపున నిలువబడి ఛత్ర చామరములను ధరించి యున్నాడు. లక్ష్మణునకు క్రింది భాగములో తాలవృంతములను (విసనకఱ్ఱలను) పట్టుకొని భరత శత్రుఘ్నులున్నారు. ఈ రీతిగా లక్ష్మణ భరత శత్రుఘ్నులతో మరియొక త్రికోణము ఏర్పడియున్నది. (ఇంతవరకు ప్రథమావరణము) ద్వితీయావరణమునందు వాసుదేవాదులు (వాసుదేవ, శాంతి, సంకర్షణ, శ్రీప్రద్యుమ్న, సరస్వతి, అనిరుద్ధ, రతి) శ్రీరామచంద్రునకు ఆగ్నేయాది దిక్కులలోనున్నారు. తృతీయావరణమునందు హనుమంతుడు, సుగ్రీవుడు, భరతుడు, విభీషణుడు, లక్ష్మణుడు, అంగదుడు, జాంబవంతుడు, శత్రుఘ్నుడు ఉన్నారు. వీరేగాక ధృష్టి, జయంత, విజయ, సురాష్ట్ర, రాష్ట్రవర్ధన, అకోప, ధర్మపాల, సుమంత్రులతో శ్రీరాముడు పరివేష్టింపబడియున్నాడు.—ఇంద్రుడు, అగ్ని, యమ, నిర్ఋతి, వరుణ, వాయువు, చంద్ర, ఈశాన, బ్రహ్మ, అనంత, ఈ దేవతలందరితో చతుర్థావరణము ఆవరింపబడియున్నది. ఈ దిక్కులకు బాహ్యభాగములయందు ఆ దేవతలయొక్క ఆయుధములుకలవు. అవన్నియు భగవంతుని ఆవరించియున్నందున పూజనీయములైయున్నవి. ఈ యావరణమునందే నీలాది వానరవీరులున్నారు. వీరలే గాక వసిష్ఠ, వామదేవ మున్నగు మునీశ్వరులుగూడ శ్రీరామచంద్రుని ఉపాసించెదరు.

## సప్తమోపనిషత్

మం.శ్లో॥ఏవ ముద్దేశతః ప్రోక్తం నిర్దేశ స్తస్య చాధునా, త్రిరేఖా పుటమాలిఖ్య మధ్యే తార ద్వయం లిఖేత్, తన్మధ్యే బీజమాలిఖ్య తదధస్సాధ్య మాలిఖేత్, ద్వితీయాంతంచ తస్యోర్ధ్వం షష్ఠ్యంతం సాధకం తథా, కురుద్వయంచ తత్పార్శ్వే లిఖేద్బీజాంతరే రమామ్, తత్పూర్వం ప్రణవాభ్యాంచ వేష్టయేచ్ఛుద్ధబుద్ధిమాన్। దీర్ఘ భాజి షడస్రేతు లిఖే ద్బీజం హృదాదిభిః కోణపార్శ్వే రమా మాయే తదగ్రే౽నంగమాలిఖేత్, క్రోధం కోణాగ్రాంతరేషు లిఖ్య మంత్ర్యభితో గిరమ్, వృత్తత్రయం సాష్టపత్రం సరోజే విలిఖేత్ స్వరాన్, కేసరేచాష్ట పత్రే చ వర్గాష్టక మథా లిఖేత్, తేషు మాలా మనో ర్వర్ణా న్విలిఖే దూర్మి సంఖ్యయా, అంతే పంచాక్ష రాణ్యేవం పున రష్ట దళం లిఖేత్, తేషు నారాయణాష్టార్ణాన్ లిఖ్య తత్కేసరే

రమామ్, తద్బహిర్ద్వాదశదళం విలిఖే ద్ద్వాదశాక్షరమ్, అథో న్నమో భగవతే వాసు దేవాయ ఇత్యయమ్॥

తా :- (పూజాయంత్రమును గురించి సంక్షిప్తముగా తెలుపుచున్నారు.) యంత్రమును గురించి వివరములు చెప్పబడుచున్నవి. రెండు త్రికోణములను సమరేఖలతో లిఖించవలెను. ఆ త్రికోణముల మధ్యభాగములో రెండు ప్రణవములను వేరువేరుగా వ్రాయవలెను. ఆ పిమ్మట ఆ రెండింటి మధ్యలో ప్రథమ బీజమగు "రాం"ను వ్రాసి దానికి క్రిందుగా సాధ్యకార్యమును వ్రాయవలెను. సాధ్యనామము ద్వితీయావిభక్తిలో నుండవలెను. "రాం" బీజముయొక్క పై భాగములో సాధకనామమును వ్రాయవలెను. సాధకనామము షష్ఠీవిభక్తి అంతముగా వ్రాయవలెను. ఆ పిమ్మట బీజమునకు కుడివైపు, ఎడమవైపు రెండు ప్రక్కలయందు కురు కురు అను పదములను లిఖించవలెను. సాధ్యమునకు పైనను మధ్యలోను (శ్రీం) శ్రీబీజమును వ్రాయవలెను. బుద్ధిమంతుడు బీజాదులను ప్రణవమునకు రెండువైపుల సంపుటముచేసి వ్రాయవలెను. ఆ పిమ్మట రెండు కోణములయందును దీర్ఘస్వరసహిత మూలబీజమును వ్రాయవలెను. దానితో నొక్కొక్క మంత్రమువెంట, "హృదయాయనమః" "శిరసే స్వాహా" అను వాక్యములను చేర్చవలెను. (రాం హృదయాయ నమః, రీం శిరసే స్వాహా, రూం శిఖాయై వషట్, రైం కవచాయహుం, రౌం నేత్రత్రయాయ వౌషట్ రః అస్త్రాయ ఫట్, ఈ రీతిగా 6 కోణములయందును లిఖించవలెను) కోణములకు ప్రక్కలయందు శ్రీం బీజమును, మాయాబీజమగు హ్రీంకారమును వ్రాయవలెను. ఆ బీజమునకు ముందు కామబీజమగు 'క్లీం' కారమును వ్రాయవలయును. కోణముయొక్క అగ్రభాగమునను, లోపల భాగమునను క్రోధబీజమును (హూమ్) వ్రాసి మంత్ర జపసాధకుడా 'హుమ్' బీజమున కిరుపార్శ్వములందు సారస్వత (ఐం) బీజమును లిఖింపవలెను. ఆ పిమ్మట మూడు వృత్తములను లిఖింపవలెను. ఈ 8 వృత్తములయందును మూడు అష్టదళ పద్మములను వ్రాయవలయును. కమలము యొక్క కేసరము లోపల రెండక్షరములు చొప్పున సమస్త స్వరవర్ణములను లిఖించవలయును. అష్టదళములయందు స్వరములపైన, వ్యంజన వర్ణములయొక్క అష్టవర్గులను లిఖింపవలయును ఆ అష్టదళములలోను అష్టవర్గములకుపైన ముందు చెప్పబోవు మాలామంత్రములోని 47 అక్షరములను ఒక్కొక్క దళమందు 6, 6 అక్షరముల చొప్పున లిఖింప వలయును. పూర్వోక్తరీతి మరల నింకొక అష్టదళపద్మమును వ్రాయవలెను. ఆ యష్టదళములయందు 'ఓం నమో నారాయణాయ' అను నీ యష్టాక్షరమంత్రముయొక్క ఒక్కొక్క అక్షరము వ్రాయవలయును. వాని కేసరములందు 'శ్రీం' బీజమును లిఖింపవలెను. ఆ 12 దళములయందు ద్వాదశాక్షరమంత్రమును 'ఓం నమో భగవతే వాసుదేవాయ' దీనిలోని ఒక్కొక అక్షరమును వ్రాయవలెను.

## అష్టమోపనిషత్

మం.శ్లో॥ అది క్షాంతాన్ కేసరేషు వృత్తాకారేణ సంలిఖేత్, తద్బహి ష్షోడశదళం లిఖ్య తత్కేసరే హ్రియమ్, వర్మాస్త్ర నతి సంయుక్తం దళేషు ద్వాదశాక్షరమ్, తత్సంధిష్వీరజాదీనాం

మంత్రాన్మంత్రీ సమాలిఖేత్, హ్రాం, హ్రసం, హ్రం, హ్రవం, హ్రలం, అం, హ్రశం, హ్రజం, లిఖేత్స్వ మ్యక్తతో బహిః, ద్వాత్రింశారం మహాపద్మం నాద బిందు సమాయుతమ్, విలిఖేన్మంత్ర రాజార్ణాన్ తేషు పత్రేషు యత్నతః, ధ్యాయే దష్టవసూ నేకాదశరుద్రాంశ్చ తత్రవై ద్వాదశేనాంశ్చ ధాతారం వషట్కారంచ తద్బహిః, భూగృహం వజ్రశూలాఢ్యం రేఖాత్రయ సమన్వితమ్, ద్వారోపేతంచ రాశ్యాది భూషితం ఫణిసంయుతమ్, అనంతోవాసుకి శ్చైవ తక్షః కార్కోటక పద్మకః, మహాపద్మశ్చ శంఖశ్చ గుళికోఽష్టౌ ప్రకీర్తితాః॥

తా : ఇంతకుముందు చెప్పియున్న ద్వాదశ పద్మకేసరములయందు. అకారము మొదలుకొని క్షకారము వరకునున్న అక్షరములను గోళాకారముగ వ్రాయవలెను. ప్రతియొక్క కేసరమునందును నాలుగేసి అక్షరములుండును. (చివరి కేసరమునందు మాత్రము 7 అక్షరములుండును.) బాహ్యమునందు మరల షోదశపద్మదళమును వ్రాయవలెను. ఆ షోదశదళములలో, ఒక్కొక్క అక్షరమువంతున వ్రాయవలెను. మంత్రవేత్త ఆ షోదశ దళములసంధులలో బీజ మంత్రాక్షరములను వ్రాయవలెను. బీజమంత్రాక్షరములు: హ్రాం, హ్రసం, హ్రం, హ్రవం, హ్రలం, అం, హ్రశం, హ్రజం— దానికి బాహ్యముగా 32 దళములుగల పద్మమును లిఖించవలెను. ఆ పద్మము నాదబిందు సహితమైయుండవలెను. ఆ దళములయందే అష్టవసువులను, ఏకాదశ రుద్రులను, ద్వాదశాదిత్యులను, వషట్కారములను వ్రాయవలెను. దీనికి "ధాతారం" అను విశేషణము కలదు. అనగా సమస్తమును ధరించు బ్రహ్మ అని భావము. పైన తెలిపిన 32 దళములకు 32 భూగృహము లేర్పడియున్నవి. దానికి నాలుగు దిశలయందును వజ్రచిహ్నములను, కోణములలో శూల చిహ్నములను వ్రాయవలెను. ఆ భూగృహములను 3 గీతలతో కలుపవలెను. మరియు మంటపమునకు ద్వారమున్న రీతిగా దీనికి గూడ ఒక ద్వారమును ఏర్పాటుచేయవలెను. ఆ భూపురములనన్నింటిని రాసులతో నలంకరించవలెను. 8 దిక్కులయందు ఎనిమిది నాగులు (నాగదేవతలు) ధరించియున్నట్లు వ్రాయవలెను. అష్టనాగులు: 1) అనంత, 2) వాసుకి, 3) తక్షక, 4) కర్కోటక, 5) పద్మక, 6) మహాపద్మ, 7) శంఖ, 8) గుళిక.

# నవమోపనిషత్

మం.శ్లో॥ ఏవం మండలమాలిఖ్య తస్య దిక్షువిదిక్షుచ నారసింహంచ వారాహం లిఖే న్మంత్ర ద్వయం తథా, కూటో రేఫానుగ్రహేందు నాద శక్త్యాదిభిర్యుతః, యో నృసింహస్సమాఖ్యాతో గ్రహ మారణ కర్మణి, అంత్యాంత్రీశ వియద్బిందునాద్యై ర్బీజంచ సౌకరమ్, హుంకారం చాత్ర రామస్య మాలామంత్రోఽధునేరితః, తారో నతిశ్చ నిద్రాయాః స్మృతి ర్మేదశ్చ

కామికా, రుద్రేణ సంయుతా వహ్ని ర్మేధామర విభూషితా, దీర్ఘా క్రూరయుతా హ్లాది న్యథోఽర్ఘ సమాయుతా, క్షుధా క్రోధిన్యమోఘాచ విశ్వమ పథ్యమేధయా యుక్తా దీర్ఘ జ్వాలినీచ సు సూక్ష్మ మృత్యురూపిణీ, సప్రతిష్ఠా హ్లాదినీ త్వక్ష్వేళ, ప్రీతిశ్చ సామరా, జ్యోతి స్తీక్ష్ణాగ్ని సంయుక్తా శ్వేతానుస్వార సంయుతా, కామికా పంచమోలాంత స్తాంతాఽంతో ధాంత ఇత్యథ, స సానంతో దీర్ఘయుతో వాయు స్సూక్ష్మయుతో విషః కామికా కామకా రుద్రయుక్తా థోఽథః స్థిరాతపా, తాపినీ దీర్ఘయుక్తా భూరనలోఽనంత గోఽనిలః, నారాయణాత్మకః కాలః ప్రాణాంభో విద్యయా యుతః, పీతారాతి స్తథాలాంతో యో న్యాయుక్త స్తతో నతిః [1]

తా:- ఈ రీతిగ మండల యంత్రమును వ్రాసి, ఆ యంత్రమునకు 4 దిక్కులయందును విదిక్కుల యందును, నారసింహ బీజమంత్రమును, వారాహబీజమంత్రములను క్రమముగా వ్రాయవలెను. "క్ష్రౌం" ఇది నారసింహ మంత్రము. ఈ మంత్రము గ్రహబాధలను తొలగించును. శత్రుమారణమును చేయగలదు. ఇష్టఫలసిద్ధి నొసంగును. అంత్యవర్ణమగు హకారము అధీంశము (ఉ) తో గూడి బిందుసహితమై, నాదశక్తులతో "హూమ్" అను వారాహ బీజ మగుచున్నది. "హుమ్" బీజమును కోణములలో వ్రాయవలెను. (మాలామంత్రమును గురించి:) మాలామంత్రమునకు మొదట ప్రణవమున్నది. ఆ పిమ్మట "నమః" ఉండును. ఆ పిమ్మట నిద్రాబీజమగు "భ" కలదు. ఆ పిమ్మట స్మృతి బీజమగు "గ" అనంతరము మేధా బీజమగు "వ." ఆ పిమ్మట కామికాబీజమగు "త." అది (రుద్రునితో) ఏకారముతో కలిసియున్నది. ఆ పిమ్మట అగ్ని బీజమగు "ర." మేధా బీజమగు "ఘ" అమరబీజమగు "ఉ"కారముతో అలంకరింప బడియున్నది. ఆ పిమ్మట దీర్ఘకళాబీజమగు "న." ఆ క్రూరమును సౌమ్యమునగు (చంద్రబీజము) అనుస్వారముతో కూడియున్నది. ఆ పిమ్మట హ్లాదినీ బీజమగు "ద," దీర్ఘకళయైన "న," మానదకళయగు "అ" బీజములు శోభించు చున్నవి. ఆ పిమ్మట క్షుధాబీజమగు "య" కారముకలదు. (ఇంతవరకు, ఓం నమో భగవతే రఘునందనాయ).

క్రోధినీ బీజమగు "ర", మేధాబీజమగు "ఘ," దీర్ఘమగు "న," జ్వాలినీ బీజమగు "ప" కలవు. దానికి సూక్ష్మ రుద్రబీజమగు ఇకారము చేరియున్నది. ఆ పిమ్మట మృత్యుప్రణవకళారూపమగు "శ" కలదు. దానికి అకారముకలిసి యున్నది. ఆ పిమ్మట హ్లాదినీ "దా" త్వక్ రూపమగు "య" కలవు. (ఇంతవరకు, రక్షోఘ్న విశదాయ). ఆ పిమ్మట క్ష్వేళ (మకారము) ప్రీతి 'ధకారము' అమర 'ఉకారము' జ్యోతియగు 'ర' కారమును, తీక్ష్ణముగ నగ్నితో కలిసిన 'ప్ర'యును, శ్వేతమగు 'స' కారము అనుస్వారముతో గూడియున్నది. తర్వాత కామికాబీజమగు తకారమునకు లవ యక్షరమగు 'న' యును, ఆ పిమ్మట లకారమునకు తర్వాత అక్షమగు వకారమును, తకారమునకు తర్వాత అక్షరమును 'థ'కు తర్వాత అక్షరమగు దకారమును, ధకారమునకు పైనున్న అక్షరమగు నకారమునకు, దానితో ననంతరూపమగు 'ఆ' కారము కలిసియున్నది. ఆ పిమ్మట దీర్ఘముకల వాయుబీజము 'యా' కలదు. హ్రస్వఇకారముతో చేరిన విషబీజ మగు మకారము అనగా 'మి' అనంతరము కామికాబీజమగు 'త' కారము, దానికి రుద్ర బీజమగు 'ఏ' కారము కలిసియున్నది. (అనగా 'తే' అయినది) తర్వాత స్థిరబీజమగు 'జ' కార మున్నది. ఆ తరువాత 'స' అక్షరమును 'ఏ' యను మాత్రయును గలియగా 'సే' అయినది. ఈ రీతిగా "మధుర ప్రసన్న వదనాయామితతేజసే" అయినది. దీని

తరువాత తాపినీబీజమగు 'బ' కారమును, దీర్ఘ లకారము 'లా' యనునదియును, అనిలబీజమగు 'య' కారమును కలుపగా 'బలాయ' అయినది. ఆ తరువాత ననంతమగు ననలబీజమగు 'అ' కారము, రేఫతో గలియుటచే 'రా' అయినది. ఆ పిమ్మట నారాయణాత్మక అనగా ఆకారమాత్రతోగూడిన కాలబీజము 'మ' కారము 'మా' అయినది. దీని తరువాత ప్రాణబీజమగు 'య' కలదు. ఆ పిమ్మట అంభస్సుతో "వి" కలదు. పీతమగు 'ష' కారమును, రతిబీజమగు "ణ" యును, లకారము పిమ్మట వ+ఏ=వే ఇప్పటికి విష్ణవే అయినది. చివరకు నతి "నమః" కలదు. ఆ పిమ్మట ప్రణవమున్నది.

మం.శ్లో॥ సప్తచత్వారింశద్వర్ణ గుణాంతః స్పృజనః స్వయమ్, రాజ్యాభిషిక్తస్య తస్య రామస్యోక్త క్రమా ల్లిఖేత్, ఇదం సర్వాత్మకం యంత్రం ప్రాగుక్త మృషిసేవితమ్, సేవకానాం మోక్షకర మాయురారోగ్యవర్ధనమ్, అపుత్రాణాం పుత్రదంచ బహూనా కిమ నేనవై, ప్రాప్నువంతి క్షణా త్సమ్య గత్ర ధర్మాదికా నపి, ఇదం రహస్యం పరమ మీశ్వరేణాపి దుర్గమమ్, ఇదం యంత్రం సమాఖ్యాతం నదేయం ప్రాకృతే జన ఇతి. [౭]

(ఇతి రామరహస్యో పనిషది తురీయోపనిషత్)

తా: 47 అక్షరములుగల శ్రీరామ మాలామంత్రము: "ఓం నమో భగవతే రఘునందనాయ రక్షోఘ్న విశదాయ మధుర ప్రసన్న వదనాయామిత తేజసే బలాయ రామాయ విష్ణవే నమః ఓమ్" ఈ మంత్రము రాజ్యాభిషిక్తుడగు శ్రీరామ మహామంత్రము. ఇయ్యది సగుణమంత్రమైనను భక్తులయొక్క త్రిగుణములను నశింపజేయును. ఈ యంత్రమును పైన చెప్పిన వివరముల ప్రకారము వ్రాయవలెను. ఈ యంత్రము సర్వాత్మకమైనది. సర్వస్వరూపకమైయున్నది. దీనిని ప్రాచీన ఋషులు సేవించిరి. ఈ మంత్రము నెవరు సేవించెదరో వారికి మోక్షప్రాప్తి కలదు. వారికి ఆయురారోగ్యములు అభివృద్ధియగును. పుత్రులు లేనివారికి పుత్రప్రాప్తి కలుగును. బహువిధముల చెప్పనేల? ఈ యంత్రపూజా సేవనముతో సమస్తమును సత్వరమే ప్రాప్తించును. ఈ యంత్రము నాశ్రయించుట వలన ధర్మము, జ్ఞానము, వైరాగ్యము, ఐశ్వర్యము లభించును. ఇయ్యది రహస్యమై యున్నది. ఎంతటి సమర్థుడైనను ఈ యంత్రమును సద్గురూపదేశముద్వారా తెలిసికొనవలెను. ప్రాకృతమానవులకు ఈ మంత్రమునుపదేశింపగూడదు.

## దశమోపనిషత్

మం.శ్లో॥ భూతాదికం శోధయేద్ద్వారపూజాం చ కృత్వా పద్మాద్యాస నస్థః ప్రసన్నః, అర్చావిధానస్య పీఠాధరోర్ధ్వ పార్శ్వేషు తన్మధ్య పద్మార్చనంచ,॥కృత్వా మృదు శ్లక్ష్ణ సుతూలికాయాం తత్రాసనే దేశికమర్చయిత్వా, శక్తిం చాధారాఖ్యకాం కూర్మనాగౌ పృథివ్యబ్జే స్వాసనాధః ప్రకల్ప్య, విఘ్నేశం దుర్గాం క్షేత్రపాలంచ వాణీం బీజాది కాంశ్చాగ్ని దేశాది

కాంశ్చ, పీఠస్యాంఘ్రిష్వేష ధర్మాదికాంశ్చ నత్వాపూర్వా ద్యాసు దిక్ష్వర్చయేచ్చ, మధ్యే క్రమా దర్కవిధ్వగ్ని తేజాం స్యుపర్యుపర్యాదిమై రర్చితాని, రజస్సత్వం తమ ఏతాని వృత్తత్రయం బీజాఢ్యం క్రమాద్భావయేచ్చ, ఆశావ్యాశా స్వవ్యథాత్మాన మంత రాత్మానం వా పరమాత్మానమంతః, జ్ఞానాత్మానం చార్చయేత్తస్య దిక్షు మాయావిద్యే యేకలాపార తత్వే, సంపూజయేద్విమలాదీశ్చ శక్తీ రభ్యర్చయేద్దేవమావాహయేచ్చ' అంగవ్యూహా నిలజాద్యైశ్చ పూజ్యం ధృష్ట్యాదికై ర్లోకపాలై స్తదస్త్రైః, వసిష్ఠాద్యైర్మునిభి ర్నీలముఖ్యై రారాధయే ద్రాఘవం చందనాద్యైః,ముఖ్యోపహారై ర్వివిధైశ్చ పూజ్యైస్తస్మై జపాదీంశ్చ సమ్య క్ప్రకల్ప్య, ఏవం భూతం జగదాధారభూతం రామం వందే సచ్చిదా నంద రూపం, గదాఽరి శంఖాబ్జ ధరం భవారిం స యోధ్యాయే న్మోక్ష మాప్నోతి సర్వః, విశ్వవ్యాపీ రాఘవో య స్తదానీ మంతర్దధే శంఖచక్రే గదాబ్జే, ధృత్వా రమాసహిత స్సాను జశ్చ సపత్తన స్సానుగ స్సర్వలోకీ, తద్భక్తా యే లబ్ధకామాశ్చ భుక్త్వా తథాపదం పరమం యాంతి తేచ, ఇమా ఋచ స్సర్వకామార్థదాశ్చ యేతే పఠంత్యమలా యాంతి మోక్షమ్. చిన్మయేఽస్మింస్త్ర యోదశ, స్వభూర్జ్యోతి స్త్రిస్రః, సీతారామావేకా, జీవవాపీ షట్ షష్టిః, భూతాదికమేకాదశ, పంచఖండేషు త్రిణవతిః. (శ్రీ రామపూర్వతాపనీయోపనిషత్సమాప్తా)

తా :- మొట్టమొదట ద్వారపూజను చేయవలెను. పద్మాసనాది యేదో యొక సుఖాసనములో కూర్చుండి ప్రసన్న మనస్సుతో పంచభూతములను క్రమముగా ఆత్మలో లయము చేయవలెను. పిమ్మట భూతశుద్ధిని చేయవలెను. ప్రాణప్రతిష్ఠను చేయనలెను. పీఠముపై ప్రతిష్ఠించిన దేవతకు రెండువైపుల, మధ్య భాగములోను, పద్మార్చనమును చేయవలెను. సింహాసన పీఠమునకు అధో భాగమున, ఊర్ధ్వభాగమున, పార్శ్వభాగములయందును దేవతాపూజలను చేయవలెను. పీఠముపైనున్న అష్టదళ పద్మమునందుగూడ పూజను సలుపవలెను. రత్నమయ సింహాసనములో మృదువైనదియు, నున్నగానున్నదియునగు పరుపుపైన దిండ్లుగూడనున్నట్లు భావించి, ఆ తల్పముపై పరమాత్మరూపుడగు సద్గురువును పూజించవలెను. పీఠమునకు క్రిందిభాగమున ఆరాధ్యదేవతయొక్క ఆసనముక్రింద ఆధారశక్తి, కూర్మ, నాగ, పృథివీమయమగు రెండు పద్మములను స్మరించి వాటి నన్నింటిని పూజించవలెను. ఈరీతిగా మణిమయ మంటపము వరకు పూజచేసి, ఆ మంటపముయొక్క ప్రవేశద్వారములో విఘ్న, దుర్గ, క్షేత్రపాలాదులను పూజించవలెను. విఘ్న, దుర్గ, క్షేత్రపాల, వాణి, నామధేయములకు ముందు బీజాక్షరములను చేర్చి, నామములను చతుర్థీవిభక్తిలో పూజించవలెను. పీఠముయొక్క ఆగ్నేయ, నైఋతి, వాయవ్య, ఈశాన్యదిక్కులయందు క్రమపద్ధతిలో ధర్మ, అర్థ, కామ మోక్షములను పూజించవలెను. ఆ పిమ్మట పీఠముయొక్క పై భాగమునందు, మధ్యభాగమునందును, మహాత్ములతో పూజింపబడు సూర్యచంద్రాగ్నులను పూజించవలెను. యంత్రమందున్న కర్ణికాస్థానములో 8 వృత్తముల రూపమున

సత్త్వరజస్తమోగుణములు మూడును సన్నట్లు భావించి పూజించవలెను ఆ పిమ్మట అష్టదిక్కులయందున్న అష్టకమల దళములను పూజించవలెను ఆగ్నేయకోణమునుండి ప్రారంభించి క్రమపద్ధతిలో ఆగ్నేయదిక్కులో ఆత్మ అంతరాత్మ పరమాత్మ - జ్ఞానాత్మలను పూజించవలెను ఆ పిమ్మట అన్నిదిక్కులయందు క్రమముగ తూర్పుదిక్కులో మాయా తత్త్వమును దక్షిణదిక్కులో విద్యాతత్త్వమును పడమటదిక్కులో కళాతత్త్వమును ఉత్తరమున పరతత్త్వమును పూజించవలెను — ఆ పిమ్మట విమలాది ఎనిమిది శక్తులను పూజించవలెను ఆ పిమ్మట ప్రధాన దేవతయొక్క ఆవాహనాది పూజలను చేయవలెను ఆ పిమ్మట జలాదులతో అంగవ్యూహాది పూజలను చేయవలెను ఆ పిమ్మట దృష్టి జయంత విజయ సురాష్ట్ర రాష్ట్రవర్ధన అశోప వాయు చంద్ర ఈశాన బ్రహ్మ అనంతాదులను పూజించవలెను ఆ పిమ్మట లోకపాలురగు దేవతలను పూజించవలెను లోకపాలుర అస్త్రములను (వజ్ర పద్మ దండ ఖడ్గ పాశ అంకుశ గదా శూల చక్ర పద్మము మున్నగువానిని) పూజించవలెను వసిష్ఠాది (వామదేవ జాబాల గౌతమ భరద్వాజ విశ్వామిత్ర వాల్మీకి మున్నగువారు) మునీశ్వరులను పూజించవలెను నీలముఖ్యులను (నీల నల సుషేణ మైంద శరభ ద్వివిధ ధనద గవాక్ష కిరీట కుండల శ్రీవత్స కౌస్తుభ శంఖ చక్ర గదా పద్మములు) పూజించవలెను — పైన చెప్పిన దేవతలనందరను చందనాదులతో ఉపచారసేవలతో నానావిధములగు ఉత్తమోపహారములతో పూజించవలెను మరియు శ్రీరాముని పూజించవలెను ఈ రీతిగా పూజించిన పిమ్మట విధి విధానములో మంత్రజపము సన్నిండిని శ్రీరామచంద్రునకు సమర్పణ చేయవలెను —

మహామహిమాన్వితుడును జగదాధారుడును సచ్చిదానందస్వరూపుడును హస్తపద్మమునందు శంఖ చక్ర గదా కమలములను ధరించి ప్రకాశించువాడును సంసారబంధమును త్రెంచువాడును అగు శ్రీరామచంద్రునకు నమస్కారము చేసెదను అని పలికి నమస్కారము చేయవలెను ఎవరీరీతిగ శ్రీరామచంద్రుని ధ్యానింతురో వారందరును మోక్షమును పొందెదరు విశ్వవ్యాపియగు శ్రీరామచంద్రుడు లీలాసంవరణకాలమందు నశరీరముగ నంతర్ధానమయ్యెను శంఖ చక్ర గదా పద్మరూపమగు నాతని యాయుధములును నంతర్ధానములయ్యెను రాముడు తనయొక్క స్వాభావిక స్వరూపమును ధరించి సీతతోడను సమస్త పరివారముతోడను పురజన పరిజన సమస్త సోదరులతోడను సమస్త ప్రజలతోడను విభీషణాది శత్రువంశములతోడను పరమధామమునకు చేరెను శ్రీరామ భక్తులును మనోవాంఛిత భోగముల ననుభవించి చివరకు భగవానుని పరమపదమునకు పోయెదరు సమస్త కామ్య భోగములను ననుభవించెదరు అట్టి అర్థము వాసంగు నీ ఋక్కుల నెవరు పఠించెదరో అట్టి భక్తులు పరిశుద్ధాంతఃకరణముగలవారలై మోక్షము నలంకరించెదరు చిన్మయులగు సీతారాములిద్దరుకారు ఒక్క పరమాత్మయే (శ్రీరామ పూర్వతాపనీయోపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతిపాఠము పేజీ 528 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని మహా మండలేశ్వర్ శ్రీరామ శరణ్ శ్రీ కుందుర్తి వేంకట నరసయ్యగారు ఈ యుపనిషత్తునకు ప్రత్యేకముగా మహా వ్యాఖ్యానమును రచించియున్నారు వారి వ్యాఖ్యానము కూడా అనుసరించితిని —గట్టి సత్యనారాయణగుప్త)

# రామోత్తరతాపిన్యుపనిషత్ - 55B

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 528 చూడుము)

మం శ్లో॥ఓం బృహస్పతిరువాచ—యాజ్ఞవల్క్యం యదను కురుక్షేత్రం దేవానాం దేవ యజనం సర్వేషాం భూతానాం బ్రహ్మసదనమవిముక్తం వై కురుక్షేత్రం దేవానాం దేవ

యజనం సర్వేషాం భూతానాం బ్రహ్మసదనం తస్మా ద్యత్రక్వచ స గచ్ఛతి తదేవ మన్యేతేదం వై కురుక్షేత్రమ్ దేవానాం దేవయజనం సర్వేషాం భూతానాం బ్రహ్మసదన మత్రహిజంతోః ప్రాణే షూత్క్రమమాణేషు రుద్ర స్తారకం బ్రహ్మవ్యాచష్టే యేనాసావ మృతీభూత్వా మోక్షీ భవతి తస్మా దవిముక్తమేవ నిషేవేతా విముక్తం న విముంచేదేవమే వైతద్యాజ్ఞవల్క్యః [1]

తా:- బృహస్పతి యాజ్ఞవల్క్యమహర్షిని అడిగెను: ఏ పుణ్యతీర్థము కురుక్షేత్రముకంటె ఉత్తమమైనది? దేవతలకు, దేవయజ్ఞములకు నెయ్యది నిలయము? సమస్త ప్రాణులకు మోక్షప్రాప్తిని కలుగజేయు తీర్థమెయ్యది? యాజ్ఞవల్క్యముని ఇట్లు సమాధానము చెప్పెను: అవిముక్తక్షేత్రమే అతిముఖ్య కురుక్షేత్రము. అయ్యది సత్కర్మలకు, దేవతలకు, దేవపూజలకు నిలయమైయున్నది. సర్వప్రాణులకు పరమాత్మను పొందుటకు యోగ్యమైన స్థానమిదియే. అందువలన ఎక్కడకు వెళ్ళినను, ఆ యవిముక్త క్షేత్రమునే ప్రధాన కురుక్షేత్రముగా గ్రహించవలెను. సర్వదేవతలకు నది దైవారాధన నిలయము. పరబ్రహ్మ ప్రాప్తికి నిలయము. అవసానసమయములో ఇక్కడ జీవునకు రుద్రుడు తారక మంత్రమునుపదేశించుచున్నాడు. అందువలన అట్టి జీవుడు అమృతుడై మోక్షమును పొందుచున్నాడు. అందువలన అవిముక్తమును (కాశీక్షేత్రమును) సేవింపవలెను అవిముక్త తీర్థమునెప్పుడును పరిత్యజించగూడదు.

మం.శ్లో॥ అథ హైనం భారద్వాజః ప్రపచ్ఛ యాజ్ఞవల్క్యం కింతారకం కిం తారయతీతి సహో వాచ యాజ్ఞవల్క్య స్తారకం దీర్ఘానలం బిందుపూర్వకం దీర్ఘానలం పునర్మాయ నమశ్చం ద్రాయ నమోభద్రాయ నమ ఇత్యేత ద్బ్రహ్మాతికా స్సచ్చిదానందాఖ్యా ఇత్యుపాసిత వ్యమ్, అకారః ప్రథమాక్షరో భవతి, ఉకారో ద్వితీయాక్షరో భవతి, మకార స్తృతీయాక్షరో భవతి, అర్ధమాత్ర శ్చతుర్థాక్షరో భవతి, బిందుః పంచమాక్షరో భవతి, నాద షష్ఠాక్షరో భవతి, తారకత్వా త్తారకో భవతి, తదేవ తారకం బ్రహ్మత్వం విద్ధి తదేవో పాసితవ్యమితి జ్ఞేయమ్, గర్భజన్మ జరా మరణ సంసారమహద్భయా త్సంతారయతీతి తస్మాదుచ్యతే షడక్షరం తారకమితి, య, ఏతత్తారకం బ్రహ్మ బ్రాహ్మణో నిత్యమధీతే స పాప్మానం తరతి స మృత్యుం తరతి, స బ్రహ్మహత్యాం తరతి, స భ్రూణహత్యాం తరతి, స వీరహత్యాం తరతి స సర్వహత్యాం తరతి, స సంసారం తరతి, స సర్వం తరతి, సోఽవిముక్తమాశ్రితో భవతి, స మహాన్భవతి, సోఽమృతత్వంచ గచ్ఛతి. అత్రైతే శ్లోకా భవంతి [2]

తా:- ఆ పిమ్మట భరద్వాజుడు యాజ్ఞవల్క్యమహర్షితో నీ రీతిగా చెప్పెను: మహాత్మా! తారకమనగానేమి?

దేనిని తరించుచున్నది? యాజ్ఞవల్క్యుడిట్లు చెప్పెను: దీర్ఘ ఆకారసహిత అగ్ని బీజాక్షరము (రకారము) బిందువుతో కలిసియుండును, (రాం). ఆ పిమ్మట మరల దీర్ఘస్వరముతో నుండిన రేఫముకలదు. ఆ పిమ్మట "మాయ నమః" అనియున్నది. అనగా "రాం రామాయనమః" ఇయ్యదియే (షడక్షర) తారకమంత్రము. ఇదియేగాక "రామచంద్రాయనమః" "రామభద్రాయ నమః" అనునివిగూడ తారకమంత్రములే. ఈ మూడు తారకమంత్రములు క్రమముగ ప్రణవ స్వరూపమును, తత్స్వరూపమును, బ్రహ్మస్వరూపమును అయియున్నవి. ఇవియే క్రమముగ సత్ చిత్ ఆనంద స్వరూపములు. ఈ రీతిగా ఈ నామములను ఉపాసన చేయవలెను. ప్రణవమునందు మొదటి అక్షరము 'అ' కారము. రెండవ అక్షరము 'ఉ' కారము మూడవ అక్షరము మకారము నాల్గవ అక్షరము అర్ధమాత్ర. అయిదవ అక్షరము, బిందువు. ఆరవ అక్షరము నాదము. ఈ విధముగా 6 అక్షరములుగల తారకమగుచున్నది. తారకము సర్వులను తరింపజేయును. అందువలననే తారకమను పేరువచ్చినది. ప్రణవము మరియు పైన తెలిపియున్న మూడు మంత్రములును తారకమంత్రములని గ్రహించవలెను. ఈ మంత్రమే ఉపాసనకు తగియున్నది. ఈ మంత్రము గర్భ, జన్మ, జరా మరణములను.భవబంధములను పూర్తిగా నశింపజేయును. అందువలన నియ్యది తారకమంత్రమని ప్రసిద్ధిగాంచియున్నది. ఏ బ్రాహ్మణుడు ఈ తారకమంత్రమును నిరంతరము జపించునో, అతడు సర్వపాప విముక్తుడగును: అతడు మృత్యువు నుండి విడివడును; బ్రహ్మహత్యాదోషమునుండి బయటపడును: భ్రూణ హత్యను తరించును, వీరహత్యా పాపవిముక్తుడగును. వేయేల సమస్తహత్యా పాపములనుండి విముక్తుడగును. అతడు సంసారభయమునుండి బయటపడును. అన్ని పాపములనుండి తరించును. అతడెక్కడనున్నను అయ్యది కాశీక్షేత్రమగును. అతడు మహాత్ముడై అమృతత్వమును పొందును. ఈ విషయమును వివరించు ఈ శ్లోకములు కలవు.

మం.శ్లో॥ అకారాక్షరసంభూత స్సౌమిత్రి ర్విశ్వభావనః, ఉకారాక్షరసంభూత శ్శత్రుఘ్నస్తైజసాత్మకః, ప్రాజ్ఞాత్మకస్తు భరతో మకారాక్షర సంభవః, అర్ధమాత్రాత్మకో రామో బ్రహ్మానందైక విగ్రహః, శ్రీరామసాన్నిధ్య వశాజ్జగదాధారకారిణీ, ఉత్పత్తిస్థితి సంహార కారిణీ సర్వదేహినామ్, సా సీతా భవతి జ్ఞేయా మూలప్రకృతిసంజ్ఞికా, ప్రణవత్వాత్ ప్రకృతిరితి వదంతి బ్రహ్మవాదిన ఇతి [3]

తా:- సుమిత్రానందనుడగు లక్ష్మణుడు ప్రణవములోగల అకారాక్షర సంభూతుడు. ఈతడు జాగ్రదభిమానియగు విశ్వుడు. (ఈతడే సంకర్షణుడు - ఆదిశేషుడు.) శత్రుఘ్నుడు స్వప్నావస్థాభిమానియగు తైజసుడు. ఈతడు (ప్రణవమందలి) ఉకారాక్షర సంభూతుడు (ప్రద్యుమ్నాంశ). భరతుడు సుషుప్త్యవస్థాభిమానియగు ప్రాజ్ఞుడు. ఈతడు మకారాక్షర సంభూతుడు (అనిరుద్ధాంశ). శ్రీరాముడు అర్ధమాత్రాస్వరూపుడు, త్రిగుణాతీతుడు బ్రహ్మానందైక విగ్రహుడు (వాసుదేవస్వరూపుడు). శ్రీరాముని సన్నిధిలో నున్నందువలననే, జగదానందదాయినియు, సృష్టిస్థితి సంహారకారిణియునైన సీతాదేవిని బ్రహ్మవేత్తలు ప్రకృతి అని చెప్పుచున్నారు. ఆ సీత మూల ప్రకృతి,ప్రణవమునకు యమై యున్నదనిగూడ బ్రహ్మవాదులు చెప్పుచున్నారు.

మం శ్లో ఓమిత్యేతదక్షరమిదం సర్వం తస్యోపవ్యాఖ్యానం భూతం భవ్యం భవిష్యదితి సర్వ మోంకార ఏవ, య చ్చాన్య త్త్రికాలాతీతం తదప్యోంకార ఏవ సర్వం హ్యేత ద్బ్రహ్మా౽యమాత్మా బ్రహ్మ సో౽యమాత్మా చతుష్పా జ్జాగరితస్థానో బహిః ప్రజ్ఞ స్సప్తాంగ ఏకోన వింశతి ముఖః స్థూలభు గ్వైశ్వానరః ప్రథమః పాదః [4]

తా- ఓం అను నీ యక్షరము పరబ్రహ్మము ఈ దృశ్యమాన ప్రపంచమంతయు ప్రణవమునకు ఉపాఖ్యానమే భూతము (ఇంతకుముందుండినది) వర్తమానము (ఇప్పుడుండునది) భవిష్యత్ (ఇంకముందుండబోవునది) సర్వమును ఓంకారము ఈ త్రికాలములకు అతీతముగానుండు తత్త్వముగూడ ఓంకారమే ఈ సర్వప్రపంచము బ్రహ్మమే అంతర్యామిగానున్న పరమాత్మగూడ బ్రహ్మమే ఈ బ్రహ్మమునకు నాలుగు పాదములుగలవు జాగ్రదవస్థ స్థానముగా కలవాడును బహిర్ముఖ ప్రజ్ఞకలవాడును 19 ముఖములుకలవాడును స్థూల విషయములనుభవించువాడును నగు వైశ్వానరుడు ప్రథమపాదము రామ్ కును ఓంకారమునకును భేదములేదు శ్రీరామ తత్త్వమునకు వివరములే ఓంకారములోనున్న నాలుగు పాదములు

ఓమ్ = రామ్

| అ | ఉ | మ | అర్ధమాత్ర |
|---|---|---|---|
| విష్ణు | బ్రహ్మ | రుద్ర | పరమాత్మ |
| జాగ్రత్ | స్వప్న | సుషుప్తి | తురీయము |
| స్థూల | సూక్ష్మ | ప్రళయ | విశుద్ధ బ్రహ్మ |
| సాత్త్విక | రాజస | తామస | గుణాతీతము |
| తెలుపు | ఎఱుపు | నలుపు | శుద్ధప |
| లక్ష్మణ | శత్రుఘ్న | భరత | రామ |
| విశ్వ | తైజస | ప్రాజ్ఞ | తురీయము |
| ర్ | ఆ | మ్ | అ = (రామ్) |

మం. శ్లో స్వప్నస్థానో౽ంతః ప్రజ్ఞ స్సప్తాంగ ఏకోనవింశతి ముఖః ప్రవివిక్తభు క్తైజసో ద్వితీయః పాదః [5]

తా- స్వప్నావస్థ స్థానముగా కలవాడును అంతర ప్రజ్ఞకలవాడును ఏడు అవయవములు కలవాడును 19 ముఖములు కలవాడును మానసిక విషయములను అనుభవించువాడును నగు తైజసుడు రెండవ పాదము

మం. శ్లో. యత్ర సుప్తో నకంచన కామం కామయతే నకంచన స్వప్నం పశ్యతి తత్సుషుప్తం సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞానఘన ఏ వా నన్దమయో హ్యానందభు క్చేతోముఖః ప్రాజ్ఞ స్తృతీయః పాదః [6]

తా :- ఎక్కడ నిద్రితుడు ఏ కోరికను కోరడో, ఎట్టి స్వప్నమును దర్శించడో, అక్కడ అయ్యది గాఢ నిద్ర (సుషుప్తి). సుషుప్తిస్థానముగా కలవాడును, ఏకముగానున్నవాడును ప్రజ్ఞాన ఘనుడును నయియున్నవాడే ఆనందస్వరూపుడు; నిజముగా ఆనందమునను భవించువాడు; చేతోముఖుడు; ప్రాజ్ఞుడు. ఈ ప్రాజ్ఞుడే మూడవపాదము.

మం.శ్లో॥ ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽంతర్యా మ్యేషయోని స్సర్వస్య ప్రభవా వ్యయౌ హి భూతానామ్, నాంతః ప్రజ్ఞం న బహిః ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం న ప్రజ్ఞం నా ప్రజ్ఞం న ప్రజ్ఞాన ఘన మదృశ్య మవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్య మేకాత్మ ప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం శివమద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయ స్స దోజ్వలోఽవిద్యా తత్కార్య హీనస్స్వాత్మబంధహర స్సర్వదా ద్వైతరహిత ఆనందరూప స్సర్వాధిష్ఠాన సన్మాత్రో నిరస్తా విద్యా తమో మోహోఽహమే వేతి, సంభావ్యాహమోంత త్సద్య త్పరం బ్రహ్మ రామచంద్ర శ్చిదాత్మక సోఽహమోంత ద్రామభద్రపరంజ్యోతీ రసోఽహ మోమి త్యాత్మాన మాదాయ మనసా బ్రహ్మణై కీకుర్యాత్. సదా రామోఽహమస్మీతి తత్త్వతః ప్రవదన్తియే, న తే సంసారిణో నూనం రామఏవ న సంశయ ఇత్యుపనిష ద్య ఏవం వేద స ముక్తో భవ తీతి యాజ్ఞ వల్క్యః [7]

తా :- ఈతడే సర్వేశ్వరుడు, ఈతడే సర్వజ్ఞుడు, ఈతడే అంతర్యామి, ఈతడే సర్వమునకు కారణభూతుడు. సత్యముగా నీతడే సర్వజీవులయొక్క ఉత్పత్తి వినాశములకుగూడ కారణభూతుడు.— ఈ పరబ్రహ్మము అంతర ప్రజ్ఞ కాదు. బాహ్యప్రజ్ఞ కాదు, ఈ రెండూ కలిసిన ప్రజ్ఞయుకాదు, ప్రజ్ఞానఘనముకాదు, ప్రజ్ఞయుకాదు, అప్రజ్ఞయు కాదు, కనిపించనిది, సంబంధములేర్పరచి చెప్పరానిది, గ్రహించుటకు వీలుకానిది, నిర్దేశించుటకు వీలుగానిది, ఏకాత్మ ప్రత్యయ సారమైనది, జాగ్రదాది ప్రపంచములులేనిది, శాంతమైనది, ఆనందమయమైనది, అద్వైతము, నాలుగవది, ఈ రీతిగా (ఋషులు) భావించుచున్నారు. అతడే ఆత్మ; అతడే తెలిసికొనదగినవాడు.— సర్వదా ఉజ్వలుడు. అవిద్యయు అందుకు సంబంధించిన కార్యములు లేనివాడు. నిజభక్తులయొక్క అజ్ఞానమయ బంధమును నశింపజేయు వాడు. ఎప్పుడూ అద్వితీయుడు. అతనియందు ద్వైతములేనేలేదు. ఆనందస్వరూపుడు అన్నిటికి నధిష్ఠానమైనవాడు. కేవలము సత్తామాత్ర స్వరూపుడు, అవిద్యాంధకారముగాని, మోహముగాని అతని కేమాత్రములేదు. అతని నాశ్రయించిన వారికిని నుండదు. అట్టి అనిర్వచనీయుడును, పరమాత్మయనగు రాముడను నేనే, అని భావనచేయవలయును. ఓం, తత్, సత్, యత్ పరంబ్రహ్మ మొదలగు నామములచేత ప్రతిపాదింపబడు చిన్మయుడగు రామచంద్రుడను నేనే. సచ్చిదానందమయ పరమజ్యోతి స్వరూపుడగు శ్రీరామచంద్రుడనునేనే. ఈరీతిగా స్వయముగా భావించి మనస్సుద్వారా పరబ్రహ్మ పరమాత్మయగు రామచంద్రునిలో లీనముకావలయును. భగవంతున కభిన్నుడనని సంకల్పించవలెను.

ఎవడు సర్వదా నేను రాముడనని తాత్త్వికముగ భావించునో అతడు సంసారికాడు నిశ్చయముగ నాతడు రామచంద్ర స్వరూపుడే ఇందులకు సందేహములేదు ఇది ఉపనిషత్ ఎవడీవిధము దెలిసికొనునో అతడు మోక్షమునందునని యాజ్ఞవల్క్యుడు బోధించెను

మం శ్లో అథ హైన మత్రిః పప్రచ్ఛ యాజ్ఞవల్క్యం య ఏషోఽనంతోఽవ్యక్తపరిపూర్ణానందైక చిదాత్మా తం కథ మహం విజానీయా మితి సహోవాచ యాజ్ఞవల్క్యః సోఽవిముక్త ఉపాస్యో య ఏషోఽనంతోఽవ్యక్త ఆత్మా సోఽవిముక్తే ప్రతిష్ఠిత ఇతి సోఽవిముక్తః కస్మిన్ ప్రతిష్ఠిత ఇతి వరణాయాం నాస్యాంచ మధ్యే ప్రతిష్ఠిత ఇతి కావై వరణా కాచనాసీతి జన్మాంతరకృతాన్ సర్వాన్‌దోషాన్ వారయతీతి తేన వరణా భవతీతి సర్వా నింద్రియకృతాన్ పాపాన్ నాశయతీతి తేన నాసీ భవతీతి కతమచ్చాస్య స్థానం భవతీతి భ్రువో ర్ఘ్రాణస్య చ యస్సంధి స్స ఏష ద్యౌర్లోకస్య పరస్యచ సంధిర్భవతీత్యేతద్వై సంధిగ్ం సంధ్యాం బ్రహ్మవిద ఉపాసత ఇతి సోఽవిముక్త ఉపాస్య ఇతి సోఽవిముక్తం జ్ఞానమాచష్టే యోవా ఏత దేవం వేద [8]

తా. ఆపిమ్మట అత్రిమహర్షి యాజ్ఞవల్క్యమునిని ఈ రీతిగా అడిగెను అనంతమును అవ్యక్తమునగు పరమాత్మను ఏ విధముగా తెలిసికొనవలెను? యాజ్ఞవల్క్యుడీరీతిగా సమాధానము చెప్పెను ఆ అవ్యక్త పరమాత్మను అవిముక్తక్షేత్రమునందు ఉపాసించవలసియున్నది ఈ అనంతమును అవ్యక్తమునగు పరమాత్మ అవిముక్తక్షేత్రమునందు ప్రతిష్ఠితమైయున్నది అత్రిముని ఆ అవిముక్తక్షేత్రమెక్కడనున్నది? యాజ్ఞవల్క్యుడు ఆ అవిముక్తక్షేత్రము వరణ నాసికి మధ్యభాగములోనున్నది అత్రిముని వరణ ఎక్కడనున్నది? నాసి ఎక్కడనున్నది? యాజ్ఞవల్క్యః అన్ని యింద్రియముల దోషమును నశింపజేయునది వరణ సర్వేంద్రియ సంజనిత పాపములను పోగొట్టునది నాసి అత్రి భ్రూమధ్యభాగమునకును నాసికకును గలసంధి ఇడాపింగళనాడులు కలిసిన తావులోనున్నది అయ్యది ద్యులోకమున కంటె శ్రేష్ఠమగు జ్యోతిర్మయ పరమధామమునకు సంధిగానున్నది బ్రహ్మవేత్తలు ఈసంధినే సంధ్యాదేవతగా ఉపాసన చేయుచున్నారు అందువలన అవ్యక్తపరబ్రహ్మమగు శ్రీరాముని అవిముక్తక్షేత్రమునందుండి అవిముక్తమునందు భ్రూభాగ నాసికల సంధియందు) ఉపాసించవలెను ఎవడు పైన వివరించినవిధముగా అవ్యక్తపరమాత్మోపాసనమును అధిభౌతిక స్వరూపమును అవిముక్త క్షేత్రమైన కాశీక్షేత్రమునందు ఆధ్యాత్మిక నిలయమగు భ్రూమధ్య నాసికలమధ్య భాగములో అవ్యక్తతత్త్వమును భావించుచు ధ్యానించుచున్నాడో అతడు ముక్తినిపొందును ఆ అవిముక్తక్షేత్రము పరబ్రహ్మముతో శాశ్వతసంబంధముగల బ్రహ్మజ్ఞానమును బోధించగలదు అనంత అవ్యక్త పరిపూర్ణానందైక చిన్మయ విగ్రహమగు పరబ్రహ్మము అవిముక్తక్షేత్రములో ప్రతిష్ఠితమైయున్నది ఈ విధముగా తెలిసికొనటయే ఆత్మజ్ఞానము

మం శ్లో: అథ తం ప్రత్యువాచ, శ్రీరామస్య మనుం కాశ్యాం జజాప వృషభధ్వజః మన్వంతర సహస్రైస్తు జప హోమార్చనాదిభిః తతః ప్రసన్నో భగవాన్ శ్రీరామః ప్రాహ శంకరమ్

వృణీష్వ యదభీష్టం తద్దాస్యామి పరమేశ్వరేతి అథ సచ్చిదానందాత్మానం శ్రీరామమీశ్వరః పప్రచ్ఛ మణికర్ణ్యాం మమ క్షేత్రే గంగాయాం వా తటే పునః మ్రియతే దేహి తజ్జంతోర్ముక్తిం నాతో వరాన్తరమితి అథ సహోవాచ శ్రీరామః క్షేత్రేఽస్మిన్ తవ దేవేశ యత్ర కుత్రాపి వా మృతాః క్రిమి కీటాదయోఽప్యాశు ముక్తాస్సంతు న చాన్యథా అవిముక్తే తవ క్షేత్రే సర్వేషాం ముక్తిసిద్ధయే అహం సన్నిహితస్తత్ర పాషాణప్రతిమాదిషు, క్షేత్రేఽస్మిన్యోఽర్చయేద్భక్త్యా మంత్రేణానేన మాం శివ బ్రహ్మహత్యాదిపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః త్వత్తో వా బ్రహ్మణో వాఽపి యే లభంతే షడక్షరమ్ జీవంతో మంత్రసిద్ధాస్యుర్ముక్తా మాం ప్రాప్నువంతి ముమూర్షోర్దక్షిణే కర్ణే యస్య కస్యాపి వా స్వయమ్, ఉపదేక్ష్యసి మన్మంత్రం సముక్తో భవితా శివేతి శ్రీరామచంద్రేణోక్తమ్ [9]

తా - ఆ పిమ్మట అత్రిమహర్షితో యాజ్ఞవల్క్యుడు ఈ రీతిగా చెప్పెను పూర్వమొకప్పుడు వృషభధ్వజుడగు శివుడు కాశీక్షేత్రములో వేలాది మన్వంతరములు జపహోమార్చనలతో శ్రీరాముని పూజించుచు జపముచేసెను అప్పుడు శ్రీరామచంద్రుడు శివునియందు ప్రసన్నుడై ఈ రీతిగా చెప్పెను శంకరా నీ యభీష్టము ఏదియున్నదో తెలుపుము దాని నొసంగెదను అప్పుడు సత్యానందచిదాత్మకుడగు ఈశ్వరుడు శ్రీరామునితో నిట్లు చెప్పెను రామా మణికర్ణికయందుగాని నాక్షేత్రమగు కాశీపట్టణమునందుగాని గంగానదీ తటమునందుగాని ఎవడు దేహత్యాగము చేయునో అతనికి నీవు మోక్షము నీయవలెను ఇంతకంటె మించిన మరియొక వరము నాకక్కరలేదు అంత శ్రీరాముడిట్లు చెప్పెను దేవేశా శివా నీయొక్క ఈ పవిత్ర క్షేత్రమునందు ఏ భాగములోనైనను క్రిమికీటకాదిజీవులైనను మరణముచెందిన వెంటనే మోక్షమును పొందగలవు ఇందులో సందేహములేదు నీయొక్క యీ అవిముక్తక్షేత్రమునందు సర్వులకును మోక్షమునిచ్చుటకై నేను పాషాణప్రతిమాదులయందు నివసింతును నాయొక్క షడక్షరతారకమంత్రము (రాం రామాయనమః)తో భక్తిపూర్వకముగా నన్ను ఎవడు పూజించునో అట్టివానిని బ్రహ్మహత్యాదిపాతకములనుండి విముక్తునిగా చేసెదను నీవు విచారింపవలదు నీనుండిగాని బ్రహ్మనుండిగాని ఎవడు ఈ షడక్షర రామమంత్రమును ఉపదేశమును పొందునో అతడు జీవించియుండగనే మంత్రసిద్ధిని పొందును మరణానంతరము భవబంధము తొలగిపోవును శంకరా మరణసమయమునలో ఏ జీవికైనను నీవు దక్షిణకర్ణములో స్వయముగా ఈ రామమంత్రమును ఉపదేశించినచో అట్టి జీవి నిశ్చయముగా మోక్షమును పొందును ఈ రీతిగా శ్రీరామచంద్రునిచే పరమ శివునకు ఈయబడినది

మం శ్లో అథ హైనం భారద్వాజో యాజ్ఞవల్క్యమువాచాథ కైర్మంత్రైః స్తుతః శ్రీరామచంద్రః ప్రీతో భవతి స్వాత్మానం దర్శయతి తాన్నో బ్రూహి భగవన్నితి సహోవాచ యాజ్ఞవల్క్యః పూర్వం సత్యలోకే శ్రీరామచంద్రేణైవం శిక్షితో బ్రహ్మా పునరేతయా

గాథయా నమస్కరోతి, విశ్వరూపధరం మహావిష్ణుం నారాయణమనామయమ్. పూర్ణానందైకవిజ్ఞానం పరబ్రహ్మ స్వరూపిణమ్, మనసా సంస్మరన్ బ్రహ్మతుష్టావ పరమేశ్వరమ్, ఓం యోహవై శ్రీరామచంద్ర స్స భగవా నద్వైతపరమానంద ఆత్మా యత్పరం బ్రహ్మ భూర్భువ స్సువ స్తస్మైవై నమో నమః. (యథా ప్రథమమంత్రోక్తా వాద్యంతా తథా సర్వమంత్రేషు జ్ఞాతవ్యా) య శ్చాఖండైకరసాత్మా, యత్పరం మనః యచ్చ బ్రహ్మానందామృతమ్, యత్తారకం బ్రహ్మ యో బ్రహ్మవిష్ణుర్మహేశ్వరోయ స్సర్వ దేవాత్మా [10]

తా: అప్పుడు ఆ యాజ్ఞవల్క్యమునితో భరద్వాజుడు ఈ విధముగా చెప్పెను: భగవంతా! శ్రీరాముడు ఏ మంత్రములతో స్తుతించిన ప్రసన్నుడై స్వస్వరూపదర్శనము నొసంగునో, ఆ మంత్రములను మీరు నాకు బోధించవలెను. అప్పుడు యాజ్ఞవల్క్యముని ఇట్లు చెప్పెను: దేవా! శివునకు వరముల నొసంగుచు శ్రీరాముడు కాశీక్షేత్ర మాహాత్మ్యమును ఏ విధముగా బోధించెనో అదే రీతిగా పూర్వము ఒకప్పుడు బ్రహ్మకుగూడ బోధించెను. ఆ యుపదేశము ప్రకారము బ్రహ్మ యీ క్రింద తెలుపబోవు (ప్రార్థనతో) గద్యగాథతో నమస్కారముచేసెను: విశ్వరూపధరుడును, మహావిష్ణు స్వరూపుడును, నారాయణుడును, అనామయుడును, పరిపూర్ణానంద విజ్ఞానమూర్తియు, పరబ్రహ్మ స్వరూపుడును, అగు శ్రీరామచంద్ర పరమేశ్వరుని మనస్సుతో భావనచేయుచు బ్రహ్మ యీ విధముగా స్తోత్రముచేసెను: అద్వైతపరమానంద స్వరూపుడును, సర్వోత్తముడునునగు బ్రహ్మ, భూర్భువ స్సువరను లోకములును తానే అయియున్న శ్రీరామచంద్రునకు మరల మరల నమస్కారములు. ("ఓం యోహవై శ్రీరామచంద్రః భగవాన్" అను మంత్రమును ప్రతి ప్రార్థనా మంత్రమునకు ముందుగా చేర్చవలెను.) అఖండైక రసాత్ముడును, బ్రహ్మానందామృత స్వరూపుడును, తారకబ్రహ్మయైనవాడును, బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపుడును, సర్వదేవతాస్వరూపుడునునగు శ్రీరామచంద్ర పరమాత్మకు మరల మరల నమస్కారములు.

మం.శ్లో॥ యేసర్వే వేదా స్సాంగా స్సశాఖా స్సేతిహాస పురాణాః, యో జీవాంతరాత్మా, య స్సర్వ భూతాంతరాత్మా, యే దేవాసురమనుష్యాదిభావాః, యే మత్స్యకూర్మాద్యవతారాః, యోఽంతఃకరణచతుష్టయాత్మా, యశ్చ ప్రాణః, యశ్చ యమః, య శ్చాంతకః, యశ్చ మృత్యుః, యచ్చామృతమ్, యాని పంచమహాభూతాని, యస్థావరజంగమాత్మా, యే పంచాగ్నయః, యాస్సప్త మహావ్యాహృతయః, యా విద్యా, యా సరస్వతీ యా లక్ష్మీః, యాగౌరీ, యా జానకీ, యచ్చ త్రైలోక్యమ్, య స్సూర్యః, య స్సోమః, యాని చ నక్షత్రాణి, యేచ నవగ్రహాః, యే చాష్టౌ లోకపాలాః, యేచాష్టౌ వసవః, యేచైకాదశ రుద్రాః, యేచ ద్వాదశాదిత్యాః, యచ్చ భూతం భవ్యం

భవిష్యత్, యద్బ్రహ్మాండ స బహిర్వ్యాప్తమ్, యో హిరణ్యగర్భః, యా ప్రకృతిః, యశ్చోంకారః, యాశ్చతస్రోఽర్ధమాత్రాః, యః పరమపురుషః, యశ్చ మహేశ్వరః, యశ్చ మహాదేవః. య ఓం నమో భగవతే వాసుదేవాయ యో మహావిష్ణుః, యః పరమాత్మా, యో విజ్ఞానాత్మా, ఓం యో హవై శ్రీరామచంద్ర స్సభగవా నద్వైతపరమానంద ఆత్మాయ సచ్చిదానందాద్వైతైకచిదాత్మా భూర్భువస్సువస్తస్మైవై నమో నమః ఇతి. తాన్ బ్రహ్మాఽబ్రవీ త్సప్తచత్వారింశ న్మంత్రై ర్నిత్యం దేవం స్తువం తస్య దేవః ప్రీతో భవతి స్వాత్మానం దర్శయతి తస్మాద్య ఏతై ర్మంత్రై ర్నిత్యం దేవం స్తౌతి స దేవం పశ్యతి సోఽమృతత్త్వంచ గచ్ఛతీతి మహోపనిషత్ [11]

తా:- సర్వవేదములు, సర్వశాస్త్రములు, వాని శాఖలు, పురాణములు స్వరూపముగాగల శ్రీరామచంద్ర పరమాత్మకు పలుమారులు నమస్కారములు. జీవాంతరాత్మగా నున్నవాడును. సర్వభూతాంతరాత్మయైనవాడును, దేవాసుర మనుష్యాది భావస్వరూపుడును, మత్స్యకూర్మాద్యవతారమూర్తియు, అంతఃకరణ చతుష్టయాత్మగానున్నవాడును, ప్రాణ స్వరూపుడును, యమస్వరూపుడును, అంతకస్వరూపుడును, మృత్యుస్వరూపుడును, అమృత స్వరూపుడును, పంచమహాభూతస్వరూపుడును, స్థావరజంగమాత్మ స్వరూపుడును, పంచాగ్నిమూర్తియు, సప్తమహావ్యాహృత స్వరూపుడును, విద్యామూర్తియు, సరస్వతీ మూర్తియు, లక్ష్మీమూర్తియు, గౌరీమూర్తియు, జానకీస్వరూపుడును, త్రైలోక్యరూపుడును, సూర్యమూర్తియు, సోమమూర్తియు, నక్షత్రరూపుడును, నవగ్రహరూపుడును, అష్టలోకపాల స్వరూపుడును, అష్టవసవ స్వరూపుడును, ఏకాదశరుద్రరూపుడును, ద్వాదశాదిత్యరూపుడును, భూతభవిష్యద్వర్తమాన కాలస్వరూపుడును, బ్రహ్మాండమంతయు వ్యాపించియున్నవాడును, హిరణ్యగర్భరూపుడును, ప్రకృతిస్వరూపుడును, ఓంకారరూపుడును ప్రణవములో నాల్గవదియగు అర్ధమాత్రారూపుడును, పరమ పురుషుడును, మహేశ్వరుడును, మహాదేవుడును, ఓం నమోభగవతే వాసుదేవాయ మంత్రస్వరూపుడును, శ్రీమహావిష్ణురూపుడును. పరమాత్మయు, విజ్ఞానాత్మయు, అద్వైతపరమానంద ఆత్మయు, సచ్చిదానందాద్వైతైక చిదాత్మయు తానే అయియున్న శ్రీరామచంద్ర పరమాత్మకు పలుమారులు నమస్కారములు. బ్రహ్మ పచించియున్న ఈ 47 మంత్రములతో నిరంతరము శ్రీరామచంద్రుని స్తోత్రము చేసినచో, శ్రీరాముడు ప్రీతుడగును. ఎవడు ఈ మంత్రములతో నిరంతరము శ్రీరాముని స్తోత్రము చేయునో, అతడు ఆ దేవుని దర్శించును. మోక్షమును పొందును. తప్పక అతడు మోక్షమును పొందును అని ఉపనిషత్తు పలుకుచున్నది.

మం. శ్లో॥ అథ హైనం భారద్వాజో యాజ్ఞవల్క్యముపసమేత్యోవాచ శ్రీరామమంత్రరాజ్యస్య మాహాత్మ్య మనుబ్రూహీతి స హోవాచ యాజ్ఞవల్క్యః. స్వప్రకాశః పరంజ్యోతిః స్వానుభూత్యైక చిన్మయః, తదేవ రామచంద్రస్య మనోరాద్యక్షరఃస్మృతః, అఖండైకరసానంద

స్తారక బ్రహ్మవాచకః రామాయేతి సువిజ్ఞేయ స్సత్యానంద చిదాత్మకః, నమః పదంతు విజ్ఞేయం పూర్ణానందైక కారణమ్, సదా నమంతి హృదయే సర్వే దేవా ముముక్షవ ఇతి [12]

తా:- ఆ పిమ్మట భరద్వాజమహర్షి యాజ్ఞవల్క్యమునిని సమీపించి యిట్లు చెప్పెను: భగవంతా! శ్రీరామ మంత్రరాజముయొక్క మహాత్మ్యమును తెలియజేయుము. యాజ్ఞవల్క్యుడిట్లు చెప్పెను: స్వప్రకాశుడును, పరంజ్యోతియు, స్వానుభవముతో తెలియబడువాడును, చిన్మయుడునునగు శ్రీరామచంద్రునియొక్క మంత్రమునకు ప్రథమాక్షరము "రాం". ఈ అక్షరము అఖండైక రసానందస్వరూపము. "రామాయ" అనుపదము సత్యానంద చిదాత్మకమైయున్నది. "నమః" అను పదము పూర్ణానందైక కారణము. పూర్తిమంత్రమగు "రాం రామాయనమః" అను దీనిని సర్వదేతలును, ముముక్షువులును, సర్వులును హృదయములో నమస్కరించెదరు.

మం.శ్లో॥ య ఏవం మంత్రరాజం శ్రీరామచంద్ర షడక్షరం నిత్యమధీతే సోఽగ్నిపూతో భవతి, స వాయుపూతో భవతి, స ఆదిత్యపూతో భవతి, స సోమపూతో భవతి, స బ్రహ్మపూతో భవతి, స విష్ణుపూతో భవతి, స రుద్రపూతో భవతి, స సర్వైర్వేదైర్జ్ఞాతో భవతి, స సర్వ క్రతుభిరిష్టవాన్ భవతి, తేనేతిహాస పురాణానాం రుద్రాణాం శతసహస్రాణి జప్తాని సఫలాని భవంతి, శ్రీరామచంద్రమనుస్మరణేన గాయత్ర్యా శ్శతస్సహస్రాణి జప్తాని ఫలాని భవంతి, ప్రణవా నామయుతకోటిజపా భవంతి, దశ పూర్వాన్ దశోత్తరాన్ పునాతి సపంక్తిపావనో భవతి, సమహాన్ భవతి సోఽమృతత్వంచ గచ్ఛతీతి [13]

తా:- ఎవడు మంత్రరాజమైన ఈ శ్రీరామ షడక్షరీ మహామంత్రమును ప్రతినిత్యమును జపించుచుండునో ఆతడు అగ్ని దేవునివలె పవిత్రుడగుచున్నాడు. వాయువువలె పవిత్రుడగును; ఆదిత్యునివలె పవిత్రుడగును; చంద్రునివలె పవిత్రుడగును: బ్రహ్మవలె పవిత్రుడగును: శ్రీమహావిష్ణువువలె పవిత్రుడగును; శంకరునివలె పవిత్రుడగును; ఆతడు సర్వదేవతలను తెలిసికొనుచున్నాడు: సమస్తయజ్ఞములను చేసినవాడగుచున్నాడు. ఇతిహాసపురాణాదులను, రుద్రాధ్యాయములను లక్షపర్యాయములు పారాయణముచేసియున్న ఫలితమును పొందుచున్నాడు; శ్రీరామచంద్రుని స్మరణచేసియున్నందున లక్ష గాయత్రిని జపించిన ఫలితమును పొందును: పదివేలకోట్లు ప్రణవజపము చేసియున్న ఫలమును పొందును; పూర్వము పది తరములవారిని, భవిష్యత్తులో పది తరములవారిని పవిత్రముచేయును; ఆతడు పంక్తిపావనుడగును. అమృతత్వమును పొందును.

మం.శ్లో॥ అత్రైతే శ్లోకా భవంతి. గాణాపత్యేషు శైవేషు శాక్తసౌరేష్వభీష్టదః, వైష్ణవేష్వపి సర్వేషు రామమంత్రః ఫలాధికః. గాణాపత్యాదిమంత్రేషు కోటికోటిగుణాధికః, మంత్ర స్తేష్వ ప్యనాయాసఫలదోఽయం షడక్షరః, షడక్షరోఽయం మంత్రస్సాక్షాత్సర్వా ఘౌఘ

నివారణః మంత్రరాజ ఇతి ప్రోక్తస్సర్వేషాముత్తమోత్తమః కృతం దినే యద్దురితం పక్షమాసర్తువర్షజమ్ సర్వం దహతినిశ్శేషం తూలాచలమివానలః బ్రహ్మహత్యాసహస్రాణి జ్ఞానాజ్ఞానకృతాని చ స్వర్ణస్తేయ సురాపాన గురుతల్పాయుతాని చ, కోటికోటి సహస్రాణి ఉపపాతకజాన్యపి, సర్వాణ్యపి ప్రణశ్యంతి రామమంత్రానుకీర్తనాత్ భూత ప్రేత పిశాచాద్యాః కూశ్మాండ గ్రహరాక్షసాః, దూరాదేవప్రధావంతి రామమంత్ర ప్రభావతః [14]

తా - ఈ విషయములో శ్లోకములు 8వవు శ్రీరామమంత్ర ఫలితములను గురించి గాణాపత్యమునందును శైవమునందును అభీష్టములనొసంగు శాక్తమునందును సౌరమునందు వైష్ణవమునందును సమస్త సంప్రదాయముల యందును విపులముగా వర్ణింపబడియున్నది ఈ షడక్షర శ్రీరామమంత్రము అనాయాసముగా ఫలితములనిచ్చున్నది కోటి కోటి గుణాధికమైన ఈ మంత్రము గాణాపత్యాది మంత్రములన్నిటికంటె శ్రేష్ఠమైనది ఈ షడక్షరిమంత్రము సర్వపాపములను పోగొట్టుచున్నది ఇది మంత్రరాజము సర్వమంత్రములలో నుత్తమమైయున్నది ఒక రోజులో చేసియున్న పాపముగాని పక్షములో చేసియున్న పాపముగాని మాసములో చేసియున్న పాపముగాని ఒక ఋతువులో చేసిన పాపముగాని సంవత్సరములో చేసిన పాపముగాని సర్వ పాపములను పర్వతమంత దూదిని అగ్ని దహించు విధముగా ఈ రామమంత్రము నిశ్శేషముగా దహించుచున్నది శ్రీరామమంత్రాను కీర్తనమువలన సహస్ర బ్రహ్మహత్యల వలన కలుగు పాపములును జ్ఞానాజ్ఞాన కృతములగు పాపములును అనంతములగు స్వర్ణస్తేయ సురాపాన గురుతల్ప పాపములును కోటి కోటి సహస్రములగు ఉపపాతకములును సర్వపాపములును నశింపబడు చున్నవి శ్రీరామమంత్ర ప్రభావముతో భూతప్రేత పిశాచాది బాధలును కూశ్మాండ గ్రహ రాక్షస బాధలును సుదూరముగా తొలగింపబడుచున్నవి

మం శ్లో॥ ఐహలౌకికమైశ్వర్యం స్వర్గాద్యం పారలౌకికమ్ కైవల్యం భగవత్త్వంచ మంత్రోఽయం సాధయిష్యతి, గ్రామ్యారణ్యపశుఘ్నత్వం సంచితం దురితంచ యత్ మద్యపానేన యత్పాపం తదప్యాశు వినాశయేత్ అభక్ష్యభక్షణోత్పన్నం మిథ్యా జ్ఞానసముద్భవమ్, సర్వం విలీయతే రామ మంత్రస్యాస్యైవ కీర్తనాత్ శ్రోత్రియస్వర్ణహరణాద్యచ్చ పాపముపస్థితమ్ రత్నాదేశ్చాపహారేణ తదప్యాశు వినాశయేత్ బ్రాహ్మణం క్షత్రియం వైశ్యం శూద్రం హత్వాచ కిల్బిషమ్, సంచినోతి నరో మోహాద్యద్యత్తదపి నాశయేత్, గత్వాపి మాతరం మోహాదగమ్యాశ్చైవ యోషితః ఉపాస్యానేన మంత్రేణ రామస్తదపి నాశయేత్ [1]

తా - ఈ రామమంత్రము ఇహలోక సంపదను స్వర్గసౌఖ్యమును పారలౌకికమును కైవల్యమును

భగవత్తత్త్వమును సాధించుచున్నది. ఈ మంత్రజపము గ్రామ్యారణ్య పశుహింసవలన వచ్చిన పాపమును, మద్యపానము వలన వచ్చిన పాపమును తత్క్షణమే నశింపజేయుచున్నది. ఈ రామమంత్ర కీర్తనమువలన అభక్ష్య భక్షణమువలన వచ్చిన పాపమును, మిథ్యాజ్ఞానసముద్భవపాపమును పూర్ణముగా నశించున్నది. శ్రోత్రియ స్వర్ణహరణాదులవలన సంభవించు పాపమును, రత్నములను దొంగిలించిన పాపమును ఈ రామమంత్ర జపము వెంటనే పూర్తిగా పోగొట్టుచున్నది. బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను హత్యచేసినందువలన కలిగిన పాపమును, మోహమువలన వచ్చిన పాపమును పూర్తిగా రామ మంత్రము నశింపజేయుచున్నది. తల్లిని మోసగించిన పాపమును, పండితులను మోసగించిన పాపమును శ్రీరామ మంత్రతోపాసన పోగొట్టుచున్నది.

మం.శ్లో॥ మహాపాతకపాపిష్ఠ సంగత్యా సంచితం చ యత్, నాశయేత్తత్కథాలాపశయనాసన భోజనైః; పితృమాతృవధోత్పన్నం బుద్ధిపూర్వ మఘం చ యత్, తదనుష్ఠాన మాత్రేణ సర్వ మేతద్విలీయతే, యత్ప్రయాగాది తీర్థోక్త ప్రాయశ్చిత్తశతై రపి, నైవాపనోద్యతే పాపం తదప్యాశు వినాశయేత్, పుణ్యక్షేత్రేషు సర్వేషు కురుక్షేత్రాదిషు స్వయమ్, బుద్ధిపూర్వ మఘం కృత్వా తదప్యాశు వినాశయేత్, కృచ్ఛ్రైస్తప్తపరాకాద్యై ర్నానాచాంద్రాయణై రపి, పాపం చ నాపనోద్యం యత్తదప్యాశు వినాశయేత్, ఆత్మతుల్యసువర్ణాది దానైర్బహువిధై రపి, కించిద వ్యపరిక్షీణం తద ప్యాశు వినాశయేత్, అవస్థా త్రితయే ష్వేవం బుద్ధిపూర్వ మఘంచ యత్, తన్మంత్ర స్మరణేనైవ నిశ్శేషం ప్రవిలీయతే, అవస్థా త్రితయే ష్వేవం మూలబంధమఘం చ యత్, తత్తన్మంత్రోపదేశేన సర్వ మేత త్ప్రణశ్యతి [16]

తా:- సంచితములగు మహాపాతక పాపిష్ఠ సంగతులన్ని నశించిపోవును. బుద్ధిపూర్వకముగా చేసియున్న పితృమాతృవధల వలనవచ్చిన పాపమును, పాపకథాలాపనము వలన శయనాసన భోజనమువలన సంభవించిన పాపమును నాశనమగును. శ్రీరామ మంత్రానుష్ఠాన మాత్రముతో సర్వపాపములును నశించును. ప్రయాగాది తీర్థములలో చెప్పియున్న వందలాది ప్రాయశ్చిత్తములను చేయనక్కరలేదు. అక్కడ తెలిపియున్న పాపముగూడ తత్క్షణమే నశించును. సర్వ పుణ్యక్షేత్రములను కురుక్షేత్రాదులలోను స్వయముగా బుద్ధిపూర్వకముగా చేసియున్న పాపముగూడ వెంటనే నశించిపోవును. కృచ్ఛ్రచాంద్రాయణాది వ్రతములతోగూడ పోగొట్టుకొనుటకు వీలుకాని పాపములుగూడ ఈ రామ మంత్రానుష్ఠానముతో నశించిపోవును. బహువిధములగు ఆత్మతుల్య సువర్ణదానములతోగూడ నశించనట్టి పాపములు ఈ రామమంత్ర జపముతో నశించును. శ్రీ రామ మంత్ర స్మరణవలన మూడు అవస్థలలోను బుద్ధిపూర్వకముగా చేసియున్న పాపము నశించును. శ్రీరామ మంత్రోపదేశముతో మూలబంధముగానున్న పాపముగూడ పూర్తిగా నశించును.

మం.శ్లో॥ ఆబ్రహ్మబీజదోషాశ్చ నియమాతిక్రమోద్భవాః, స్త్రీణాంచ పురుషాణాంచ మంత్రేణానేన నాశితాః, యేషు యేష్వపి దేశేషు రామభద్ర ఉపాస్యతే, దుర్భిక్షాదే ర్భయం తేషు

నభవేత్తు కదాచన, శాంతః ప్రసన్నవదనో నక్రోధో భక్తవత్సలః, అనేన సదృశోమంత్రో జగత్స్వపి న విద్యతే, సమ్యగారాధితో రామః ప్రసీదత్యేవ సత్వరమ్, దదాత్యాయుష్య మైశ్వర్యమంతే విష్ణుపదం చ యత్, తదేత దృచా భ్యుక్తమ్, ఋచో అక్షరే పరమే వ్యోమన్, యస్మిన్ దేవా అధి విశ్వే నిషేదుః, యస్తన్నవేద కిమృచా కరిష్యతి, య ఇత్తద్విదుస్తమే సమాసతే, తద్విష్ణోః పరమం పదం సదాపశ్యంతి సూరయః, దివీవ చక్షురాతతమ్, తద్విప్రాసో విపన్యవో జాగ్రవాంసస్సమింధతే, విష్ణోర్యత్పరమం పదం, ఓం సత్య మిత్యుపనిషత్ [17] (రామోత్తరతాపనీయోపనిషత్సమాప్తా)

తా :- స్త్రీలు, పురుషులు, నియమములను అతిక్రమించినందువలన సంభవించిన బ్రహ్మబీజ దోషములు మున్నగునవి అన్నియు ఈ శ్రీరామ మంత్రముతో నశింపబడుచున్నవి. ఏ యే దేశములలో జనులు శ్రీరామ భద్రోపాసన చేయుచున్నారో, ఆయా దేశములలో ఎప్పుడును దుర్భిక్షాదిభయములులేవు. శాంతుడును ప్రసన్న వదనుడును క్రోధరహితుడును భక్తవత్సలుడునునగు శ్రీరామునియొక్క మంత్రముతో సమానమగు మరియొక మంత్రము మూడు లోకములలోనులేదు. శ్రీరామమంత్రమును భక్తితో ఆరాధించినచో సత్వరమే ఆ మంత్రము పిన్ననుగ్రహించును. మరియు నా మంత్రము ఆయుష్యమును ఐశ్వర్యమును. అంత్యకాలములో విష్ణుపదమును ప్రసాదించును. ఈ విషయము వేదఋక్కులలో చెప్పబడియున్నది. వేదాక్షరములలో ఈ పరమసత్యముకలదు. ఈ వివరములు తెలిసినవారు భాగ్యవంతులు. విద్వాంసులు జ్ఞానదృష్టితో పరమపదమగు నా విష్ణులోకమును (అంతరిక్షమునందున్న నాటకదీపమువలె) సాక్షిగా సర్వదా దర్శించుచున్నారు. ఇయ్యది సత్యము. ఇదియే ఉపనిషత్తు. (రామోత్తరతాపనీయోపనిషత్తు సమాప్తము) (అథర్వవేదశాంతిపాఠము పేజీ 529 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో నీ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.—మరియు మహామండలేశ్వర్ శ్రీరామశరణ్ శ్రీ కుందుర్తి వేంకట నరసయ్యగారు రచించిన మహా వ్యాఖ్యానమును గూడ అనుసరించి వ్రాసితిని.—గజ్జె సత్యనారాయణ గుప్త.)

# వాసుదేవోపనిషత్ - 56

(సామవేదాంతర్గతము) (సామవేద శాంతిపాఠము/మంత్రము పేజీ 528 చూడుము)

శ్లో॥ యత్సర్వహృదయాగారం యత్ర సర్వం ప్రతిష్ఠితమ్।
వస్తుతో య న్ని రాధారం వాసుదేవపదం భజే॥

మం శ్లో॥ ఓం నమస్కృత్య భగవా న్నారద స్సర్వేశ్వరం వాసుదేవం పప్రచ్ఛ, అధీహి భగవ న్నూర్ధ్వ పుండ్రవిధిమ్, ద్రవ్యమంత్రస్థానాదిసహితంమే బ్రూహీతి [1]

తా - ఏ తత్త్వము సర్వహృదయాంతరములలో నున్నదో ఏతత్త్వమునందు సకలసృష్టి ప్రతిష్ఠితమై యున్నదో యథార్థముగా ఎయ్యది ఆధారరహితమైయున్నదో అట్టి వాసుదేవ పదమును భజించుచున్నాను —శ్రీనారద మహాముని సర్వైశ్వర్యయుక్తుడును సర్వేశ్వరుడునగు వాసుదేవుని నమస్కరించి యీ విధముగా ప్రశ్నించెను భగవంతా ఇప్పుడు ఊర్ధ్వపుండ్ర విధానము అందుకు అవసరమగు ద్రవ్యమును మంత్రములను మంత్రస్థానాదులను నాకు బోధింపుము

మం శ్లో॥ తంహోవాచ భగవా న్వాసుదేవః వైకుంఠస్థానా దుత్పన్నం మమ ప్రీతికరం మద్భక్తైః బ్రహ్మాదిభి ర్ధారితం విష్ణుచందనం మమాంగే ప్రతిదిన మాలిప్తం గోపీభిః ప్రక్షాళనా ద్గోపీచందన మాఖ్యాతమ్, మదంగలేపనం పుణ్యం చక్రతీర్థాంతస్థితం చక్రసమాయుక్తం పీతవర్ణం ముక్తిసాధనం భవతి అథ గోపీచందనం నమస్కృత్యోద్ధృత్య, గోపీచందనపాపఘ్న విష్ణుదేహ సముద్భవ చక్రాంకిత నమస్తుభ్యం ధారణాన్ముక్తిదోభవ ఇమం మే గంగేతి జలమాదాయ విష్ణోర్నుకమితి మర్దయేత్, అతోదేవా అవంతు న ఇత్యేతైర్మంత్రై ర్విష్ణుగాయత్ర్యా కేశవాదినామభి ర్వా ధారయేత్ [2]

తా - నారదమునిని చూచి భగవంతుడగు వాసుదేవుడు ఈ రీతిగా బోధించెను వైకుంఠస్థానమునందు జన్మించినదియు నాకు ప్రీతికరమైనదియు నా భక్తులైన బ్రహ్మాది దేవతలచేత ధరింపబడునదియునగు విష్ణుచందనమును ప్రతినిత్యము గోప స్త్రీలు నాదేహమునందు అలంది మరల ప్రక్షాళనము చేయుచున్నందువలన గోపీచందనము అని పేరు వచ్చినది నా దేహమునందు అలంకరింపబడునదియు పరిశుద్ధమైనదియు చక్రతీర్థ మధ్యమునందుండునదియు చక్రసహితమైనదియు పీత (పసుపు) వర్ణములోనుండునదియునగు నీ గోపీచందనము మోక్షసాధనముగానున్నది — పిమ్మట గోపీచందనమును నమస్కరించి పైకి ఎత్తుకొని పాపములను నశింపజేయునదియును విష్ణుదేహ సముద్భవమైనదియును చక్రముచే గుర్తింపబడినదియును ధరించినంతమాత్రముననే మోక్షమునొసంగునదియునగునో గోపీచందనమా నీకు నమస్కారము అని ప్రార్థనచేయవలెను పైన తెలిపిన విధముగా ప్రార్థనచేసి ఇమం మే గంగే అను మంత్రముతో జలమును తీసికొని విష్ణోర్నుక మనెడి మంత్రముతో మర్దనచేసి "అతోదేవా అవన్తున అను మంత్రములతోగాని విష్ణుగాయత్రితోగాని కేశవాది నామములతోగాని గోపీచన్దనమును ధరించవలెను

మం శ్లో॥ బ్రహ్మచారీ వాన ప్రస్థో వా లలాటహృదయ కంఠ బాహుమూలేషు వైష్ణవగాయత్ర్యా కృష్ణాదినామభి ర్వా ధారయేత్ ఇతి త్రివార మభిమంత్ర్య శంఖచక్రగదాపాణే ద్వారకా

నిలయాచ్యుత, గోవింద పుండరీకాక్ష రక్షమాం శరణాగత మితి ధ్యాత్వాగృహస్థో లలాటాది ద్వాదశస్థలేషు అనామికాంగుల్యా వైష్ణవగాయత్ర్యా కేశవాదినామభిర్వా ధారయేత్, బ్రహ్మచారీ గృహస్థోవా లలాట హృదయ కంఠ బాహుమూలేషు వైష్ణవగాయత్ర్యా కృష్ణాదినామభి ర్వా ధారయేత్ [3]

తా :- బ్రహ్మచారి, వానప్రస్థుడు (వీరిద్దరు) ముఖమునందు వక్షమునందు కంఠమునందు భుజములయందు) విష్ణుగాయత్రితోగాని, కృష్ణాదినామములతోగాని గోపీచన్దనమును ధరించవలెను.— గృహస్థుడు మూడు పర్యాయములు అభిమంత్రించి. "శంఖచక్ర గదాపాణీ! ద్వారకానిలయా! అచ్యుతా! గోవిందా! పుండరీకాక్షా! శరణాగతుడనగు నన్ను రక్షించుము!" అని ధ్యానముచేయుచు లలాటమునుండి 12 ప్రదేశములయందు అనామికాంగుళముతో (ఉంగరపువ్రేలితో, వైష్ణవగాయత్రిమంత్రముసుగాని కేశవాది నామములనుగాని చెప్పి గోపీచందనమును ధరించవలెను.— బ్రహ్మచారి గృహస్థుడు (వీరిద్దరు) ముఖమునందు హృదయమునందు కంఠమునందు భుజములయందు, వైష్ణవగాయత్రితోగాని కృష్ణాదినామములతోగాని గోపీచందనమును ధరించవలెను.

మం. శ్లో॥ యతి స్తర్జన్యా శిరో లలాట హృదయేషు ప్రణవేనైవ ధారయేత్, బ్రహ్మాదయ స్త్రయో మూర్తయ స్తిస్రో వ్యాహృదయ స్త్రీణి ఛందాంసి త్రయోఽగ్నయ ఇతి జ్యోతిష్మంత స్త్రయః కాలా స్తిస్రోఽవస్థా స్త్రయ ఆత్మానః పుండ్రా స్త్రయ ఊర్ధ్వా అకార ఉకార మకార ఏతే ప్రణవమ యోర్ధ్వ పుండ్రా స్తదాత్మా స దేత దోమితి, తా నేకధా సమభవత్, ఊర్ధ్వ మున్న మయత ఇత్యోంకారాధికారీ తస్మా దూర్ధ్వపుండ్రం ధారయేత్ [4]

తా:- యతీశ్వరుడు చూపుడువ్రేలితో, శిరస్సునందు లలాటమునందు హృదయమునందు, ప్రణవమంత్రముతో గోపీచందనమును ధరించవలెను.— బ్రహ్మాది త్రిమూర్తులును, భూర్భువస్సువః అను 3 వ్యాహృతులును, ఋగ్యజుస్సామములు అను 3 వేదములును, దక్షిణ, గార్హపత్య, ఆహవనీయములను 3 అగ్నులును, భూత భవిష్యద్వర్తమానము లను 3 కాలములును, జాగ్రత్ స్వప్న సుషుప్తులను 3 అవస్థలును, జీవాత్మ పరమాత్మ అంతరాత్మలను 3 ఆత్మలును త్రిపుండ్రములుగానున్నవి.— ఈ యూర్ధ్వపుండ్రము అకార ఉకార మకారములుగల ప్రణవస్వరూపము. ఈ యూర్ధ్వ పుండ్రము పైన చెప్పిన రీతిగా మూడు విధములుగానున్నది. ఈ పుండ్రము ఆత్మ ప్రణవము; ఈమూడును ఒక్కటియే. ఇయ్యది ఉన్నత పదమునిచ్చుచున్నది గావున, ప్రణవాధికారియగు నరుడు ఊర్ధ్వపుండ్రమును ధరించవలెను.

మం. శ్లో॥ పరమహంసో లలాటే ప్రణవే నైకమూర్ధ్వపుండ్రం వా ధారయేత్, తత్త్వ ప్రదీప ప్రకాశం స్వాత్మానం పశ్య న్యోగీ మత్సాయుజ్య మవాప్నోతి, అథవా న్యస్తహృదయ పుండ్ర మధ్యే వా హృదయ కమలమధ్యేవా తస్య మధ్యే వహ్నిశిఖా అణీయోర్ధ్వా

వ్యవస్థితా, నీలతోయద మధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా, నీవార శూకవత్తన్వీ పరమాత్మా వ్యవస్థిత ఇతి, అతః పుండ్రస్థం హృదయ పుండరీకేషు త మభ్యసేత్, క్రమా దేవం స్వ మాత్మానం భావయే న్మాం పరం హరిమ్, ఏకాగ్రమనసా యో మాంధ్యాయతే హరి మవ్యయమ్, హృత్పంకజే చ స్వాత్మానం స ముక్తో నాత్ర సంశయః [5]

తా :- పరమహంసయగువారు ముఖమునందు ప్రణవమంత్రముతో ఒక్క ఊర్ధ్వపుండ్రమును మాత్రమే ధరించవలెను. తత్త్వదీప ప్రకాశమువంటి పరమాత్మను దర్శించు యోగి నాయొక్క సాయుజ్యమును పొందుచున్నాడు మరియు హృదయ పుండ్రమధ్యలో గాని, హృదయపద్మమధ్యలోగాని "దానియొక్క మధ్యలో స్వల్పముగ నీలమేఘ మధ్యలోనున్న విద్యుల్లతవలె ప్రకాశించునట్టిదియును, నీవారధాన్యపుకొనవలె సూక్ష్మమైనదియును, అగు పరమాత్మ ప్రతిష్ఠితమైయున్నాడు," అనిధ్యానముచేయుచు పుండ్రస్థమైయున్న పరమాత్మను హృదయములో ధ్యానముచేయుటను అభ్యసించవలెను.— ఈరీతిగా ఎవరు ఏకాగ్రమనస్సుగలవాడై తన హృదయపద్మ మధ్యలో, పరుడు హరియను నామములు కలిగియున్న వాడను సకలపాపసంహారుడనునగు నన్ను స్మరించుచు ధ్యానించుచుండునో అతడు మోక్షమును పొందును ఈ విషయమై యెట్టి సంశయములేదు.

మం.శ్లో॥ మద్రూప మద్వయం బ్రహ్మ ఆదిమధ్యాంతవర్జితం, స్వప్రభం సచ్చిదానందం భక్త్యా జానాతి చాఽవ్యయమ్, ఏకో విష్ణు రనేకేషు జంగమస్థావరేషు చ, అనుస్యూతో వస త్యాత్మా భూతేష్వహమవస్థితః, తైలం తిలేషు కాష్ఠే వహ్నిః క్షీరే ఘృతం యథా, గంధః పుష్పేషు భూతేషు తథాఽఽత్మాఽవస్థితో హ్యహమ్, బ్రహ్మరంధ్రే భ్రువో ర్మధ్యే హృదయే చిద్రవిం హరిమ్, గోపీచందన మాలిప్య తత్రధ్యాత్వాఽప్నుయా త్పరమ్ [6]

తా :- నాయొక్క స్వరూపము అద్వయము, పరబ్రహ్మము, ఆదిమధ్యాన్త రహితము. మరియు నారూపము స్వయంప్రకాశమైనది; సచ్చిదానందమయమైనది. అవ్యయమైనది. ఈ నా స్వరూపమును భక్తితో తెలిసికొనవలెను.— నేనొక్కడనే విష్ణువుగా సర్వవ్యాపియై అనేకములగు చరాచరములయందును, సమస్తభూతములయందును, క్రమముగా ఆత్మగా నివసించుచున్నాను.—నువ్వులలో నూనెవలెను. కొయ్యలలో అగ్నివలెను. క్షీరములో నెయ్యివలెను, పుష్పములలో గంధమువలెను, నేను సమస్త భూతములయందును ఆత్మగా నివసించుచున్నాను.— బ్రహ్మరంధ్రమునందును, హృదయమునందును గోపీచందనమును ధరించి, చిదాకాశములోనున్న సూర్యునివలెనుండు శ్రీ మహావిష్ణువును (పరమాత్మయునగు భగవంతుని) ధ్యానించునతడు ఉన్నతమైన పరమపదమును పొందును.

మం.శ్లో॥ ఊర్ధ్వదండోర్ధ్వ రేతాశ్చ ఊర్ధ్వపుండ్రోర్ధ్వ యోగవాన్, ఊర్ధ్వంపద మవాప్నోతి యతి రూర్ధ్వ చతుష్కవాన్, ఇత్యేత న్నిశ్చితం జ్ఞానం మద్భక్త్యా సిధ్యతి స్వయమ్, నిత్యమేకాగ్ర

భక్తి స్స్యా ద్గోపీచందనధారణాత్, బ్రాహ్మణానాం తు సర్వేషాం వైదికానా మనుత్తమమ్, గోపీచందనవారిభ్యా మూర్ధ్వపుండ్రం విధీయతే. యో గోపీ చందనాభావే తులసీ మూలమృత్తికామ్, ముముక్షు ర్ధారయే న్నిత్య మపరో క్షాత్మసిద్ధయే [7]

తా:- ఊర్ధ్వ (ఉత్తమ) దండము కలవాడును. ఊర్ధ్వరేతస్సుగలవాడును, ఊర్ధ్వపుండ్రముగలవాడును ఊర్ధ్వ (ఉత్తమ) యోగముగలవాడును నగు యతీశ్వరుడు ఊర్ధ్వమైన పదమును పొందుచున్నాడు.— ఈ విధమగు నిత్యనిశ్చయజ్ఞానము నాయొక్క భక్తితో కలుగుచున్నది. ప్రతి నిత్యము గోపీచందనమును ధరించుటవలన అట్టి ఉత్తమ భక్తి కలుగును, వైదికులగు సమస్త బ్రాహ్మణులకును గోపీచందన తీర్థముతో ఊర్ధ్వపుండ్రము విధింపబడుచున్నది.— గోపీచందనము లభించనిచో, ముముక్షువగు నతడు తులసిచెట్టు వేరునందలి మృత్తికను ఊర్ధ్వపుండ్రముగా ధరించవలెను. ఈ రీతిగా ప్రతినిత్యము ధరించినచో అపరోక్ష బ్రహ్మజ్ఞానము లభించును.

మం.శ్లో॥ అతిరాత్రాగ్ని హోత్రభస్మనాఽగ్నే ర్భసిత మిదం విష్ణుస్త్రీణి పదేతి మంత్రై ర్వైష్ణవ గాయత్ర్యా ప్రణవే నోద్ధూళనం కుర్యాత్, ఏవం విధినా గోపీచందనం చ ధారయేత్, య స్త్వధీతేవా సర్వపాతకేభ్యః పూతో భవతి, పాపబుద్ధి స్తస్య నజాయతే, స సర్వేషు తీర్థేషు స్నాతో భవతి, స సర్వై ర్యజ్ఞై ర్యాజితో భవతి, స సర్వై ర్దేవైః పూజ్యో భవతి శ్రీమన్నారాయణే మయ్యచంచలా భక్తిశ్చ భవతి, స సమ్యగ్జ్ఞానం చ లబ్ధ్వా విష్ణు సాయుజ్యమవాప్నోతి నచ పునరా వర్తతే, న చ పునరావర్తతే, ఇత్యాహ భగవా న్వాసుదేవః, య స్త్వే తద్వాఽధీతే, సోఽప్యేవమేవ భవతీత్యోగ్ం సత్య మిత్యుపనిషత్ [8]
(వాసుదేవోపనిషత్సమాప్తా)

తా:- "ఇదం విష్ణుర్విచక్రమే" అను మంత్రముతోగాని, "త్రీణిపదావిచక్రమే" అను మంత్రముతోగాని, వైష్ణవగాయత్రితోగాని, ప్రణవమంత్రముతోగాని, అతిరాత్రాగ్ని భస్మమును ఉద్ధూళనము చేసికొనవలెను. ఈ విధముగా గోపీచందనమును ధరించవలెను.— ఈ యుపనిషత్తును అధ్యయనము చేయునతడు సమస్త పాపములనుండి పరిశుద్ధుడగుచున్నాడు. అట్టి వానికి పాపబుద్ధి కలుగదు. అతడు సర్వతీర్థములయందును స్నానము చేసినవాడగుచున్నాడు. సర్వ యజ్ఞములను సలిపినవాడగుచున్నాడు. సర్వదేవతలచేతను పూజింపబడుచున్నారు. శ్రీమన్నారాయణుడవగు నాయందు అచంచల భక్తి కలుగుచున్నది. అతడు ఆత్మజ్ఞానమును ఆర్జించి, విష్ణుసాయుజ్యమును చేరుచున్నాడు. అతనికి పునర్జన్మలేదు. ఈ రీతిగా భగవంతుడు వాసుదేవుడు బోధించెను. ఈ యుపనిషత్తును ఎవడు పఠించునో అతడు గూడ పైన తెలిపిన ఫలములను పొందును. (వాసుదేవోపనిషత్తు సమాప్తము) (సామవేద శాంతిపాఠము పేజీ 628 చూడుము) (ప్రాచీన అర్వాచీన పండితులయొక్క తాత్పర్యముల ఆధారముతో మరియు ఆంగ్లములో ప్రచురింపబడి యున్న ఉపనిషత్ గ్రంథముల సహాయముతో ఏ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసియుంటిని.
—గట్టి సత్యనారాయణగుప్త.)

# ముద్గలోపనిషత్ - 57

(ఋగ్వేదాంతర్గతము) (ఋగ్వేద శాంతిపాఠము / మంత్రము పేజీ 527 చూడుము)

మం.శ్లో॥ ఓం పురుషసూక్తార్థ నిర్ణయం వ్యాఖ్యాస్యామః పురుషసంహితాయాం పురుషసూక్తార్థస్సంగ్రహేణ ప్రోచ్యతే, సహస్రశీర్షేత్యత్ర స శబ్దోఽనంతవాచకః, అనంతయోజనం ప్రాహ దశాంగులవచస్తథా, తస్య ప్రథమయా విష్ణోర్దేశతో వ్యాప్తిరీరితా, ద్వితీయయా చాస్య విష్ణోః కాలతో వ్యాప్తిరుచ్యతే [1]

తా:- పురుషసూక్తముయొక్క అర్థనిర్ణయమును వ్యాఖ్యానించెదము. పురుష సంహితలో పురుషసూక్తము యొక్క అర్థము సంగ్రహముగా చెప్పబడినది. సహస్ర శీర్షా అన్న చోట సహస్రశబ్దము అనంతవాచకను. అనగా సహస్ర శీర్షా అనగా అనేక శిరములుకలవాడని అర్థము. "దశాంగులం" అన్న దానికి అనంత యోజనమని అర్థము. దానిలో "సభూమిం విశ్వతో వృత్వా" అన్న దానిచే విష్ణువునకు దేశమున - ప్రదేశమున వ్యాప్తి చెప్పబడినది. ద్వితీయ ముచే "యద్భూతం యచ్చ భవ్యం" అన్న దానిచే కాలతః వ్యాప్తి చెప్పబడినది.

మం॥శ్లో॥విష్ణోర్మోక్షప్రదత్వంచ కథితంతు తృతీయయా, ఏతావా నితి మంత్రేణ వైభవం కథితం హరేః, ఏతేనైవచ మంత్రేణ చతుర్వ్యూహో విభాషితః, త్రిపాది త్యనయా ప్రోక్తమనిరుద్ధస్య వైభవమ్, తస్మా ద్విరా డి త్యనయా పాదనారాయణా ద్ధరేః, ప్రకృతేః పురుషస్యాపి సముత్పత్తిః ప్రదర్శితా, యత్పురుషేణేత్యనయా సృష్టి యజ్ఞ స్సమీరితః, సప్తాస్యాసన్ పరిధయ స్సమిధశ్చ సమీరితాః, తం యజ్ఞ మితి మంత్రేణ సృష్టియజ్ఞ స్సమీరితః, అనేనచైవ మంత్రేణ మోక్షశ్చ సముదీరితః, తస్మా దితిచ మంత్రేణ జగత్సృష్టి స్సమీరితా, వేదాహమితి మంత్రాభ్యాం వైభవం కథితం హరేః, యజ్ఞే నేత్యుప సంహారః సృష్టేర్మోక్షస్య చేరితః, య ఏవ మేత జ్జానాతి స హి ముక్తో భవే దితి. [2]

తా:- తృతీయ మంత్రముచే విష్ణువునకు మోక్షప్రదత్వము చెప్పబడినది. 'ఏతావానస్యమహిమా' అన్న దానిచే విష్ణువుయొక్క వైభవము చెప్పబడినది. దీనిచేతనే చతుర్వ్యూహము- శరీరపురుషుకు, ఛందఃపురుషుకు

వేద పురుషుడు, మహాపురుషుడు-అని చతుర్వ్యూహమని ఐహ్యాపచముల చెప్పబడినది. 'త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః' అన్న దానిలో అనిరుద్ధవైభవము చెప్పబడినది. 'తస్మాద్విరాడజాయత' అన్న మంత్రమున హరినుండి ప్రకృతియొక్క, పురుషునియొక్క ఉత్పత్తి చెప్పబడినది. 'యత్పురుషేణ హవిషాదేవాయజ్ఞమతన్వత' అన్న మంత్రముచే సృష్టియజ్ఞము చెప్పబడినది. 'సప్తాస్యాసన్ పరిధయః త్రిస్సప్త సమిధః కృతాః' అన్నదానిలో పరిధులు, సమిధలు, చెప్పబడినవి. 'తం యజ్ఞం' అను మంత్రమున సృష్టియజ్ఞము, మోక్షమున్ను చెప్పబడినది. 'తస్మాద్యజ్ఞాత్సర్వ హుతః' అన్న మంత్రమున జగత్సృష్టి చెప్పబడినది. 'వేదాహమేతం పురుషం మహాంతం' అన్నది 'ధాతాపురస్తాద్యముదాజహార' అను రెండు మంత్రములచే హరి యొక్క వైభవము చెప్పబడినది. 'యజ్ఞేన యజ్ఞమయజంతదేవాః' అను మంత్రమున సృష్టికి, మోక్షమునకు ఉపసంహారము చెప్పబడినది. ఎవడు దీనిని తెలిసికొనునో వాడు ముక్తుడగునని.

మం.శ్లో॥ అథ తదా ముద్గలోపనిషది పురుషసూక్తస్య వైభవం విస్తరేణ ప్రతిపాదితం వాసుదేవ ఇంద్రాయ భగవద్ జ్ఞాన ముపదిశ్య పునరపి సూక్ష్మ శ్రవణాయ ప్రణతాయేంద్రాయ పరమ రహస్యభూతం పురుషసూక్తాభ్యాం ఖండద్వయాభ్యా ముపాదిశత్, ద్వౌ ఖండావుచ్యేతే, యోఽయముక్త స్సపురుషో నామ రూప జ్ఞానాగోచరం సంసారిణా మతి దుర్జ్ఞేయం విషయం విహాయ క్లేశాదిభి స్సంక్లిష్టదేవాది జిహీర్షయా సహస్రకలావయవ కల్యాణం దృష్ట మాత్రేణ మోక్షదం వేష మాదదే [3]

తా:- అప్పుడు ముద్గలోపనిషత్తులో విస్తారముగా ప్రతిపాదించబడిన పురుషసూక్త వైభవమును వాసుదేవుడు ఇంద్రునికి భగవద్ జ్ఞానమునుపదేశించి, మరల సూక్ష్మశ్రవణమునకై నమస్కరించియున్న ఇంద్రునికి పరమరహస్య మైన ఆ విషయమును రెండు ఖండములలో ఉపదేశించెను. రెండు ఖండములు చెప్పబడుచున్నవి. ఆ పురుషుడని యెవడు చెప్పబడెనో అతడు నామ రూప, జ్ఞానములకు గోచరముకాని, సంసారులకతిదుర్జ్ఞేయమైన విషయమును వదలి, క్లేశాదులచే బాధపడు దేవాదుల బాధను హరించు కోరికతో, సహస్ర కళావయవములు కలిగి, కల్యాణప్రదమైన చూచుట తోడనే మోక్షమునిచ్చు వేషమును స్వీకరించెను.

మం.శ్లో॥ తేన వేషేణ భూమ్యాదిలోకం వ్యాప్యానంతయోజనమత్యతిష్ఠత్, పురుషో నారాయణో భూతం భవ్యం భవిష్యచ్చాసీత్, స ఏష సర్వేషాం మోక్షద శ్చాసీత్, సచ సర్వాస్మా న్మహిమ్నో జ్యాయాన్, తస్మా న్నకోఽపి జ్యాయాన్, మహాపురుష ఆత్మానం చతుర్ధా కృత్వా త్రిపాదేన పరమే వ్యోమ్ని చా సీత్, ఇతరేణ చతుర్థేనానిరుద్ధనారాయణేన విశ్వా న్యాసన్, సచ పాదనారాయణో జగత్స్రష్టుం ప్రకృతి మజనయత్, స సమృద్ధకామ స్సన్ సృష్టికర్మ న జజ్ఞివాన్, సోఽనిరుద్ధనారాయణ స్తస్మై సృష్టి ముపాదిశత్ [4]

తా:- ఆ వేగముతో భూమ్యాదిలోకములను వ్యాపించి అనంతయోజన ప్రదేశమును అతిక్రమించియుండెను. ఆ పురుషుడు నారాయణుడు. భూత భవిష్యద్వర్తమానకాలములయ్యెను. త్రికాలములందునుండెను. అందరికి మోక్షప్రదుడయ్యెను. అతడు మహిమ అంతకన్న—ఏ గొప్ప వస్తువుకన్నను, గొప్పవాడు. అతనికన్న గొప్పవాడులేడు. ఆ మహా పురుషుడు తనను నాల్గుభాగములుగాచేసి, మూడు పాదములచే ఆకాశమునంతను వ్యాపించెను. తక్కిన నాల్గవ అనిరుద్ధ నారాయణునిచే సర్వ ప్రపంచము అయ్యెను. ఆపాదనారాయణుడు జగత్తును సృష్టించుటకై ప్రకృతిని పుట్టించెను. అతడు పూర్ణకాముడు. కోరికలన్నియు నిండినవాడు, ఫలించినవాడు. కోరికలులేనివాడు కనుక సృష్టికర్మను చేయలేదు. ఆ అనిరుద్ధనారాయణుడు అతనికి సృష్టి నుపదేశించెను.

మం.శ్లో॥ బ్రహ్మన్ త వేంద్రియాణి యాజకాని ధ్యాత్వా కోశభూతం దృఢగ్రంధిం కళేబరం హవిః ధ్యాత్వా మాం హవిర్భుజం ధ్యాత్వా వసంతకాల మాజ్యం ధ్యాత్వా గ్రీష్మమిధ్మం ధ్యాత్వా శరదృతుం రసం ధ్యాత్వా ఏవ మగ్నౌ హుత్వా అంగస్పర్శాత్కళేబరం వజ్రం హిష్యతే తతఃస్వకార్యాన్ సర్వప్రాణి జీవాన్ సృష్ట్వా పశ్చా ద్యాః ప్రాదుర్భవిష్యంతి తతఃస్థావర జంగమాత్మకం జగ ద్భవిష్యతి, ఏతేన జీవాత్మనో ర్యోగేన మోక్షప్రకారశ్చ కథిత ఇత్యను సంధేయమ్, య ఇమం సృష్టియజ్ఞమ్, జానాతి మోక్షప్రకారంచ సర్వ మాయు రేతి [5] ఏకో దేవో బహుధా నివిష్టః, అజాయమానో బహుధా విజాయతే, త మేత మగ్ని రిత్య ధ్వర్యవ ఉపాసతే, యజురిత్యేష హీదం సర్వం యునక్తి సామేతి ఛందోగాః, ఏతస్మిన్ హీదం సర్వం ప్రతిష్ఠితమ్, విషమితి సర్పాః, సర్ప ఇతి సర్పవిదః, ఊర్గితి దేవాః, రయిరితి మనుష్యాః, మాయే త్యసురాః, స్వధేతి పితరః, దేవజన ఇతి దేవజన విదః, రూప మితి గంధర్వాః, గంధ ఇత్యప్సరసః, తం యథా యథో పాసతే తథైవ భవతి, తస్మాద్ బ్రాహ్మణః పురుషరూపం పరం బ్రహ్మైవాహ మితి భావయేత్త ద్రూపో భవతి యఏవం వేద [6]

తా:- అయ్యా! బ్రహ్మా! నీ ఇంద్రియములనే యాజకులుగా ధ్యానించి, దృఢమైన గ్రంధులు కలిగి, కోశముగానున్న కళేబరమును హవిస్సుగా తలచి. నన్ను హవిర్భోక్తగా తలచి,వసంతకాలము నాజ్యముగాను, గ్రీష్మ ఋతువు నిర్మలముగాను, శరదృతువును హవిస్సుగాను, ధ్యానించి, ఈ రీతిగా అగ్నియందు హోమముచేసిన, అంగస్పర్శవలన కళేబరమును వజ్రముగా అగును. తరువాత స్వకార్యములైన సర్వప్రాణి జీవులను సృష్టించిన తరువాత దాల ప్రాదుర్భవించగలవు. దానినుండి స్థావరజంగరూపమైన జగత్తుకాగలదు. ఈ జీవాత్మ పరమాత్మల యోగమునే మోక్ష ప్రకారమున్ను చెప్పబడినదని తెలియదగినది. ఏవడీ సృష్టియజ్ఞమును తెలిసికొనునో, మోక్షప్రకారమును తెలియునో

వాడు. సర్వాయువునందును ఒక్కడే దేవుడుగా అనేక విధములుగా కన్పడుచున్నాడు. ఆత్మ (పురుషుడు) పుట్టుక లేనివాడయ్యు అనేక విధములుగా పుట్టుచున్నట్లున్నాడు. ఆ యీ పురుషుని అధ్వర్యువులు (యజుర్వేదీయులు) అగ్ని అని ఉపాసింతురు. యజుస్సను నదే యీ సర్వమును కలుపుచున్నది. ఛందోగులు సామమందురు. సర్వము దీనియందే ప్రతిష్ఠితమైనది. సర్పములు విషమని, సర్పవేత్తలు సర్పమని, దేవతలు ఊర్గ్ అని, మనుష్యులు ధనమని, అసురులు మాయయని, పితృదేవతలు స్వధా అని, దేవజనవేత్తలు దేవజనమని, గంధర్వులు రూపమని, అప్సరసలు గంధమని, ఎవరెవరు ఏ యే రీతుల ఉపాసింతురో వారి వారికట్లే అగును. కావున బ్రాహ్మణుడు నేను పురుషరూపమైన బ్రహ్మనే అని భావించవలెను. ఆ బ్రహ్మస్వరూపుడగును. ఎవడిట్లు తెలిసికొనునో.

మం.శ్లో॥ తద్ బ్రహ్మతాపత్రయాతీతం షట్కోశ వినిర్ముక్తం షడూర్మివర్జితం పంచకోశాతీతం షడ్భావ వికారశూన్యమేవమాది సర్వవిలక్షణంభవతి, తాపత్రయంతు ఆధ్యాత్మికాధి భౌతికాధి దైవికమ్, కర్తృ కర్మ కార్య జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయ భోక్తృ భోగ భోగ్య మితి త్రివిధమ్ [7]

తా:- ఆ బ్రహ్మ తాపత్రయమున కతీతమైనది, షట్కోశములనుండి వినిర్ముక్తమైనది. షడూర్ములులేనిది, పంచకోశాతీతమైనది; షడ్భావవికారములేనిది, ఈ మొదలైన సర్వవిలక్షణమైనదగును. తాపత్రయమనగా ఆధ్యాత్మికము, ఆధిభౌతికము, ఆధిదైవికమును, కర్త, కర్మ, కార్యము అని; జ్ఞాత, జ్ఞానము, జ్ఞేయము అని: భోక్త, భోగము, భోగ్యము అని మువ్విధము

మం.శ్లో॥ త్వఙ్మాంస శోణితాస్థి స్నాయు మజ్జా షట్కోశాః, కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్య మితి అరిషడ్వర్గః, అన్నమయ ప్రాణమయ మనోమయ విజ్ఞానమయానం దమయా ఇతి పంచకోశాః, ప్రియత్వ జననవర్ధన పరిణామక్షయ నాశాష్షడ్భావాః, అశనాయా పిపాసాశోక మోహ జరామరణానీతి షడూర్మయః, కుల గోత్ర జాతి వర్ణాశ్రమ రూపాది షడ్భ్రమాః, ఏతద్యోగేన పరమపురుషో జీవో భవతి, నాన్యః [8]

తా :- షట్కోశములనగా-త్వక్కు, మాంస, శోణితము, అస్థి, స్నాయువు, మజ్జలు. అరిషడ్వర్గమనగా కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము - అని. అన్నమయ, ప్రాణమయ, మనోమయ విజ్ఞానమయ, ఆనందమయకోశములని పంచకోశములు. ప్రియత్వము, జననము, వర్ధనము, పరిణామము, క్షయము, నాశము అని షడ్భావములు. ఆకలి, దప్పిక, శోకము, మోహము, జర, మరణములు-షడూర్ములు. కుల, గోత్ర, జాతి, వర్ణ, ఆశ్రమ, రూపములు షడ్భ్రమలు. ఇవి కల్గుటచేతనే పరమపురుషుడు జీవుడగుచున్నాడు. అంతియేకాని, వేరుకాదు.

మం.శ్లో॥ య ఏతదుపనిషదం నిత్యమధీతే సోఽగ్నిపూతో భవతి సవాయుపూతో భవతి, స ఆదిత్య పూతో భవత్యరోగో భవతి, మహాపాతకా త్పూతో భవతి, సురాపానా త్పూతో భవతి

అగమ్యాగమనాత్పూతో భవతి, మాతృగమనాత్పూతో భవతి, దుహితృస్నుషాభిగమనాత్పూతో భవతి స్వర్ణస్తేయాత్పూతో భవతి వేదోజన్మహానాత్పూతో భవతి, గురోరశుశ్రూషణాత్పూతో భవతి, అయాజ్యయాజనాత్పూతో భవతి అభక్ష్యభక్షణాత్పూతో భవతి, ఉగ్రప్రతిగ్రహాత్పూతో భవతి పరదారగమనాత్పూతో భవతి, కామక్రోధలోభమోహేర్ష్యాదిభిరబాధితో భవతి, సర్వేభ్యః పాపేభ్యో ముక్తో భవతి ఇహజన్మని పురుషో భవతి, తస్మాదేతత్పురుషసూక్తార్థమతిరహస్యం రాజగుహ్యం దేవగుహ్యం గుహ్యాదపి గుహ్యతరం నాదీక్షితాయోపదిశేత్, నానూచానాయ నాయజ్ఞశీలాయ నావైష్ణవాయ నాయోగినే నాబహుభాషిణే నాప్రియవాదినే నాసంవత్సరవేదినే నాతుష్టాయ నానధీతవేదాయోపదిశేత్ [9]

తా - ఎవడీ ఉపనిషత్తును నిత్యము అధ్యయనము చేయునో వాడు అగ్ని పూతుడు వాయుపూతుడు ఆదిత్యపూతుడు అగును రోగములేనివాడగును మహాపాతకమునుండి పూతుడగును సురాపానమునుండి అగమ్యాగమనమునుండి మాతృగమనమునుండి దుహితృ స్నుషాభిగమనమునుండి స్వర్ణస్తేయమునుండి వేదము విడిచిన దానినుండి గురుశుశ్రూషచేయనందువనుండి అయాజ్యయాజనమునుండి అభక్ష్యభక్షణమునుండి ఉగ్రప్రతిగ్రహము నుండి పరదారగమనమునుండియు పూతుడగును కామ క్రోధ లోభమోహేర్ష్యాదులచే బాధింపబడడు అన్ని పాపముల నుండి విముక్తుడగును ఈ జన్మలో పురుషుడగును కావున అతిరహస్యము రాజగుహ్యము దేవగుహ్యము అతిగోప్యమైన యీ పురుషసూక్తార్థమును దీక్షలేనివానికుపదేశింపరాదు సంప్రదాయమెఱుగనివానికి యజ్ఞశీలుడుకానివానికి విష్ణుభక్తుడు కానివానికి యోగికానివానికి బహుభాషికి అప్రియవాదికి సంవత్సరకాలమునుండి తెలియనివానికి సంతోషము (తుష్టి) లేనివానికి వేదము చదువనివానికి ఉపదేశింపరాదు

మం శ్లో॥ గురుప్యేవం విచ్ఛుచౌ దేశే పుణ్యనక్షత్రే ప్రాణానాయమ్య పురుషం ధ్యాయన్నుపసన్నాయ శిష్యాయ దక్షిణే కర్ణే పురుషసూక్తార్థముపదిశేద్విద్వాన్నబహుశో పదేద్యాతయామో భవతి, అసకృత్కర్ణముపదిశేదేతత్కుర్వాణోఽధ్యేతాఽధ్యాపకశ్చ ఇహ జన్మని పురుషో భవతీత్యుపనిషత్ [10] (ముద్గలోపనిషత్సమాప్తా)

తా - దీనినెరిగి గురువుకూడ శుచియైన ప్రదేశమున మంచినక్షత్రమున ప్రాణాయామముచేసి పురుషుని ధ్యానించుచు ఉపపన్నుడైన (సకల సద్గుణములుగల) శిష్యునకు కుడిచెవిలో పురుష సూక్తార్థమును ఉపదేశించవలెను విద్వాంసుడు చాలసార్లు చెప్పరాదు పర్యుషితమైపోవును చెవిలోనే ఉపదేశించవలెను ఇట్లు చేసినచో అధ్యాపకుడు

అద్వైతయు (పరుశుష్యులిద్దరును) ఈ జన్మయందు పురుషులగుదురు అని ఉపనిషత్తు చెప్పుచున్నది (ముద్గలోపనిషత్తు సమాప్తము) (ఋగ్వేద శాంతి పాఠము పేజీ 527 చూడుము) (ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు తర్కాచార్య శాస్త్రప్రవీణ డాక్టరు కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి M A Phd గారు)

# శాండిల్యోపనిషత్ - 58

(అథర్వణ వేదాంతర్గతము) (అథర్వణవేద శాంతిపాఠము మంత్రము పేజీ 729 చూడుము)

శ్లో॥ శాండిల్యోపనిషత్ప్రోక్తం యమాద్యష్టాంగయోగినః
యద్బోధా ద్యాన్తి కైవల్యం స రామో మే పరాగతిః

తా - యమనియమాదుల నభ్యసించు యోగికి శాండిల్యోపనిషత్తు చెప్పబడినది దేనిని తెలిసినందున కైవల్యమును పొందుదురో అట్టి ఉపనిషత్తును చెప్పిన శ్రీరాముడే నాకు పరమగతి అగుగాక

## ప్రథమోఽధ్యాయః

మం శ్లో శాండిల్యో హ వా అథర్వాణం పప్రచ్ఛ, ఆత్మలాభోపాయ భూత మష్టాంగయోగ మను బ్రూహీతి సహోవాచాథర్వా యమ నియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధారణా ధ్యాన సమాధయోష్టాంగాని తత్ర దశయమాః తథా నియమాః ఆసనా న్యష్టౌ, త్రయః ప్రాణాయామాః పంచప్రత్యాహారాః, తథా ధారణాః, ద్విప్రకారం ధ్యానమ్ సమాధిస్త్వేకరూపః [1]

తా - శాండిల్యుడను ముని అథర్వణమహర్షిని ప్రశ్నించెను - ఆత్మలాభమునకుపాయమైన అష్టాంగ యోగమును చెప్పు మని ఆయథర్వముని యిట్లు చెప్పెను యమ నియమ ఆసన ప్రాణాయామ ప్రత్యాహార ధారణా ధ్యాన సమాధులు ఎనిమిది అంగములు అందు యమము పది రకములు నియమములును పది విధములే ఆసనములెనిమిది ప్రాణాయామములు మూడు ప్రత్యాహారములైదు ధారణలైదు ధ్యానము రెండు విధములు సమాధి ఒక్కటే

మం.శ్లో॥ తత్రాహింసా సత్యాస్తేయ బ్రహ్మచర్యా దయార్జవ క్షమాధృతి మితాహార శౌచాని చేతి యమా దశ, తత్రాహింసా నామ మనోవాక్కాయ కర్మభి స్సర్వభూతేషు సర్వదా క్లేశా జననం, సత్యం నామ మనోవాక్కాయకర్మభి ర్భూతహిత యథార్థాభిభాషణమ్, అస్తేయం నామ మనోవాక్కాయకర్మభిః పరద్రవ్యేషు నిస్పృహా, బ్రహ్మచర్యం నామ సర్వావస్థాసు మనోవాక్కాయకర్మభి స్సర్వత్ర మైథునత్యాగః, దయా నామ సర్వభూతేషు సర్వత్రానుగ్రహః, ఆర్జవం నామ మనోవాక్కాయ కర్మణాం విహితావిహితేషు జనేషు ప్రవృత్తౌ నివృత్తౌ వా ఏకరూపత్వమ్, క్షమానామ ప్రియాప్రియేషు సర్వేషు తాడన పూజనేషు సహనమ్, ధృతిర్నామ అర్థహానౌ స్వేష్టబంధు వియోగే తత్ప్రాప్తౌ సర్వత్ర చేతన స్థాపనమ్, మితాహారం నామ, చతుర్థాంశా వశేషక సుస్నిగ్ధ మధురాహారః, శౌచం నామ తద్ద్వివిధమ్ బాహ్య మాంతరం చేతి, తత్ర మృజ్జలాభ్యాం బాహ్యం. మనశ్శుద్ధి రాంతరమ్. తదధ్యాత్మ విద్యయా లభ్యమ్ [2]

తా:- అందు యమము- అహింస, సత్యము అస్తేయము, దొంగిలింపకుండుట, బ్రహ్మచర్యము, దయ, ఆర్జవము, క్షమ, ధృతి మితాహారము, శౌచము- అని పదిరకములు. అహింసయనగా - మనస్సుచేగాని, వాక్కుచేగాని, శరీరముచేగాని, కర్మచేగాని అన్ని భూతములకు ఎప్పుడును క్లేశము కల్గింపకుండుట; సత్యమనగా - మనోవాక్కాయ కర్మలచే ప్రాణిహితమైన యథార్థమును పల్కుట. అస్తేయమనగా - మనోవాక్కాయ కర్మలచే పరద్రవ్యములందు కోరికలేకుండుట; బ్రహ్మచర్యమనగా- అన్ని అవస్థలందును మనోవాక్కాయ కర్మలచే సర్వత్రమైథునములేకుండుట; దయయనగా- అన్ని భూతములందును, అన్ని చోట్ల అనుగ్రహముకల్గియుండుట. ఆర్జవమనగా - విహితమైన, అవిహితమైన, జనులందు ప్రవృత్తియందుగాని, నివృత్తియందుగాని మనోవాక్కాయ కర్మలకు ఒకే రూపము కల్గియుండుట; క్షమయన - ఇష్టమైనవి, ఇష్టముకానివైన కొట్టుట, పూజించుటలు అన్నిటియందును ఓరిమికలిగియుండుట. ధృతియన- ధనహానియందుగాని, తన కిష్టమైన బంధువియోగమునగాని, బంధువులతో సమాగమమునగాని, అన్ని విషయములందును చిత్తమును నిబ్బరముగానుంచుకొనుట. మితాహారమన్గా- ఆకలిలో నాల్గవ భాగము మిగులునట్లుగా సుస్నిగ్ధమైన, మధురమైన ఆహారమును తీసికొనుట. శౌచమన - అది రెండు విధములు. బాహ్యము, అంతరమునని; బాహ్యము మృత్తికచేతను, జలముచేతను జరుగునది. అంతరము మనశ్శుద్ధి, అది అధ్యాత్మ విద్యచే లభ్యమగునది.

మం.శ్లో॥ తప స్సంతోషా స్తిక్య దానేశ్వర పూజన సిద్ధాంత శ్రవణ హ్రీ మతి జప వ్రతాని దశ నియమాః. తత్ర తపో నామ, విధ్యుక్త కృచ్ఛ్ర చాంద్రాయణాదిభి శ్శరీరశోషణమ్, సంతోషోనామ యదృచ్ఛాలాభసంతుష్టిః, ఆస్తిక్యం నామ వేదోక్త ధర్మాధర్మేషు

విశ్వాసః, దానం నామ, న్యాయార్జిత ధన ధాన్యాదేః శ్రద్ధయార్థిభ్యః ప్రదానమ్, ఈశ్వర పూజనం నామ, ప్రసన్న స్వభావేన యథాశక్తి విష్ణు రుద్రాది పూజనమ్ [3]

తా:- నియమములు పది- తపస్సు, సంతోషము, ఆస్తిక్యము, దానము, ఈశ్వర పూజనము, సిద్ధాంత శ్రవణము హ్రీ, మతి, జపము, వ్రతము - అని. తపస్సనగా - విధ్యుక్తమైన కృచ్ఛ్రచాంద్రాయణాదులచే శరీరమును శుష్కింపచేయుట. సంతోషమనగా- అడుగకుండ దొరికిన దానితో సంతోషమును పొందుట. ఆస్తిక్యమనగా వేదోక్తమైన ధర్మాధర్మములందు విశ్వాసము కల్గుట. దానమనగా - న్యాయముగా సంపాదించిన ధన ధాన్యాదులను యాచకులకు శ్రద్ధగా ఇచ్చుట. ఈశ్వర పూజనమనగా- ప్రసన్నమైన మనస్సుతో యథాశక్తిగా విష్ణురుద్రాది దేవతలను పూజించుట.

మం.శ్లో॥సిద్ధాంత శ్రవణం నామ వేదాంతార్థ విచారః, హ్రీర్నామ వేద లౌకికమార్గ కుత్సిత కర్మణి లజ్జా, మతి ర్నామ వేదవిహిత మార్గేషు శ్రద్ధా, జపో నామ విధివ ద్గురూపదిష్ట వేదావిరుద్ధ మంత్రాభ్యాసః, స ద్వివిధః వాచికో మానసశ్చేతి, మానసస్తు మనసా ధ్యాన యుక్తః, వాచికో ద్వివిధః, ఉచ్చైరుపాంశుభేదేన, ఉచ్చైరుచ్చారణం యథోక్త ఫలమ్, ఉపాంశు సహస్ర గుణమ్, మానసం కోటిగుణమ్, వ్రతం నామ వేదోక్త విధి నిషేధానుష్ఠాన నైయత్య మితి [4]

తా:- సిద్ధాంతశ్రవణమనగా - వేదాంతార్థమును విచారణచేయుట. హ్రీ అనగా - వేదమునందు చెప్పిన లౌకికమార్గమైన కుత్సిత కర్మలందు సిగ్గుకల్గుట. మతియనగా - వేదవిహిత మార్గమునందు శ్రద్ధ. జపమనగా- యథావిధిగా గురువులచే ఉపదేశింపబడిన, వేదముల కవిరుద్ధమైన మంత్రమునభ్యసించుటః అది రెండు విధములు-వాచికము, మానసము అని. మానసము మనస్సుచే ధ్యానముతోకూడినది. వాచికము రెండు రకములు, గట్టిగా పైకి చేయునది, రహస్యముగా చేయునది అని. పైకి గట్టిగా ఉచ్చరించుట యథోక్తమైన ఫలమునిచ్చును. రహస్యముగా చేయునది వేయిరెట్లు ఫలమునిచ్చును. మానసము కోటిరెట్లు ఫలమునిచ్చును. వ్రతమనగా నియతముగా వేదోక్తమైన విధి నిషేధము ననుష్ఠించుట.

మం.శ్లో॥స్వస్తిక గోముఖ పద్మ వీరసింహ భద్రముక్తమయూరాఖ్యా న్యాసనాన్యష్టౌ, స్వస్తికం నామ, జానూర్వో రంతరే సమ్యక్కృత్వా పాదతలే ఉభే। ఋజుకాయ స్సమాసీనః స్వస్తికం తత్ప్రచక్షతే, సవ్యే దక్షిణ గుల్ఫంతు పృష్ఠపార్శ్వే నియోజయేత్, దక్షిణేఽపి తథా సవ్యం గోముఖం గోముఖం యథా। అంగుష్ఠేన నిబధ్నీయా ద్ధస్తాభ్యాం వ్యుత్క్రమేణ చ। ఊర్వోరుపరి శాండిల్య కృత్వా పాదతలే ఉభే। పద్మాసనం భవేదేత త్సర్వేషా- మపి పూజి

తమ్। ఏకం పాద మథైకస్మి న్విన్యస్యోరుణి సంస్థితః ఇతరస్మిం స్తథా చోరుం వీరాసన ముదీరితమ్। దక్షిణం సవ్యగుల్ఫేన దక్షిణేన తథేతరమ్। హస్తౌచ జాన్వోః సంస్థాప్య స్వాంగులీశ్చ ప్రసార్యచ। వ్యాత్తవక్త్రో నిరీక్షేత నాసాగ్రం సుసమాహితః। సింహాసనం భవేదేత త్పూజితం యోగిభి స్సదా॥ [5]

తా:- ఆసనములు ఎన్మిది. స్వస్తికము, గోముఖము, పద్మము, వీరము, సింహము, భద్రము, ముక్తము, మయూరములు అని పేర్లుకలవి. స్వస్తికమనగా- రెండు పాదములను మోకాళ్ళకు తొడలకుమధ్యలోవేసి, ఋజుకాయుడై కూర్చుండవలెను, అది స్వస్తికాసనము. కుడి పిరుదుకు ఎడమ పార్శ్వమున, ఎడమ పిరుదును కుడి పార్శ్వమున గోముఖమువలె నుంచిన గోముఖాసనమనబడును. తొడలపై వేసిన పాదములను వ్యుత్క్రమముగా చేతులతో కాలిబొటన వ్రేళ్ళను పట్టుకొనిన పద్మాసనమగును. అది సర్వపూజితము. ఒక పాదమును మరొక తొడపై వేసి, రెండవదానిని రెండవదానిపై నుంచిన వీరాసనమనబడును. దక్షిణము నెడమ చీలమండతోను, కుడిదానితో నెడమదానిని పట్టుకొని, హస్తములను మోకాళ్ళపైనుంచి, వ్రేళ్ళుచాపి, ఏకాగ్రతతో నాసాగ్రము చూచుచుండవలెను. అది యోగిపూజిత మైన సింహాసనము.

మం.శ్లో॥యోనిం వామేన సంపీడ్య మేఢ్రా దుపరి దక్షిణమ్। భ్రూమధ్యేచ మనోలక్ష్యం సిద్ధాసన మిదం భవేత్. గుల్ఫౌతు వృషణ స్యాధ స్సీవన్యాపార్శ్వయోః క్షిపేత్। పాదపార్శ్వేతు పాణిభ్యాం దృఢం బధ్వా సునిశ్చలమ్। భద్రాసనం భవే దేత త్సర్వవ్యాధి విషాపహమ్। సంపీడ్య సీవినీం సూక్ష్మాం గుల్ఫేనైవతు సవ్యతః। సవ్యం దక్షిణగుల్ఫేన ముక్తాసన ముదీరితమ్। అవష్టభ్య ధరాం సమ్యక్ తలాభ్యాంతు కరద్వయోః [6]

తా:- మేఢ్రమునకు పై భాగమున దక్షిణ యోనిని ఎడమకాలితో నొక్కిపట్టి భ్రూమధ్యమందు మనస్సును లక్ష్యమువేసియున్న నదిసిద్ధాసనము. చీలమండలను వృషణములకు క్రిందుగా సీవనికి ప్రక్కలందుంచవలెను. పాద పార్శ్వములను చేతులతో గట్టిగా కదలకుండునట్లు పట్టుకొన్న భద్రాసనమగును. ఇది సర్వవ్యాధులకు విషమును పోగొట్టును. కుడివైపు సీవినిని ఎడమ చీలమండతోను, ఎడమ సీవినిని కుడి చీలమండతోను నొక్కిపట్టిన, అది ముక్తాసన మనబడును. రెండు అరచేతులతోను భూమిని నొక్కిపట్టి -

మం.శ్లో॥హస్తయోః కూర్పరౌ చాపి స్థాపయేన్నాభి పార్శ్వయోః। సమున్నతశిరః పాదో దండవత్ వ్యోమ్ని సంస్థితః। మయూరాసనమేతత్తు. సర్వపాపప్రణాశనమ్. శరీరాంతర్గతా స్సర్వేరోగా వినశ్యంతి విషాణి జీర్యంతే, యేన కేనాసనేన సుఖధారణం భవతి అశక్త

స్తత్త్వమాచరేత్। యేనాసనం విజితం జగత్త్రయం తేన జితం భవతి। యమ నియమాభ్యాస యుక్తః పురుషః ప్రాణాయామం చరేత్, తేన నాడయ శ్శుద్ధా భవంతి [7]

తా:- మోచేతులను నాభిపార్శ్వములందుంచి, శిరస్సును, పాదములను పైకెత్తి, నేలకు తగులకుండ ఆకాశమున, కర్రవలెనున్నచో అది మయూరాసనమనబడును. ఇది సర్వపాపములను పోగొట్టును. శరీరములోపలనున్న సర్వరోగములు నశించును. విషములు జీర్ణించును. ఏ ఆసనముచే సుఖముగా ఉండగలరో, అశక్తుడైనవాడదే వేయవచ్చును. ఏవనిచే ఆసనము జయింపబడునో వానిచే జగత్త్రయము జయింపబడినదగును. యమ, నియమముల నభ్యాసముచేసిన పురుషుడు ప్రాణాయామము నాచరింపవలెను. దానిచే నాడులు పరిశుద్ధములగును.

మం.శ్లో॥అథ హైన మథర్వాణం శాండిల్యః వప్రచ్ఛ కేనోపాయేన నాడయ శ్శుద్ధా స్స్యుః, నాడయః కతి సంఖ్యాకాః, తాసా ముత్పత్తిః కీదృశీ, తాసు కతివాయవ స్తిష్ఠంతి, తేషాం కాని స్థానాని, తత్కర్మాణి కాని, దేహే యాని యాని విజ్ఞాతవ్యాని, తత్సర్వం మే బ్రూహీతి, సహోవా చాథర్వా, అథేదం శరీరం షణ్ణవత్యంగులాత్మకం భవతి, శరీరాత్ప్రాణో ద్వాదశాంగులాధికో భవతి। శరీరస్థం ప్రాణ మగ్నినా సహ యోగాభ్యాసేన సమమన్యూనం వాయుః కరోతి సయోగిపుంగవో భవతి, దేహమధ్యే శిఖిస్థానం త్రికోణం తప్తజాంబూనదప్రభం మనుష్యాణామ్, చతుష్పదాం చతురశ్రమ్, విహంగానాం వృత్తాకారం, తన్మధ్యే శుభాతన్వీ పావకీ శిఖా తిష్ఠతి, గుదాద్ద్వ్యంగులా దూర్ధ్వం మేఢ్రాద్ద్వ్యంగులాదధో దేహమధ్యం మనుష్యాణాం భవతి [8]

తా:- తరువాత అథర్వమహర్షిని శాండిల్యముని ప్రశ్నించెను. 'ఏ ఉపాయముచే నాడులు శుద్ధములగును? నాడులెన్ని? వాని ఉత్పత్తి యెట్టిది? వానియందెన్ని వాయువులుండును? వాని స్థానములేవి? వాని పనులేవి? దేహమందేవి తెలిసికోదగినవి? అదంతయు నాకు చెప్పుము' అని. ఆ యథర్వుడు చెప్పెను. ఈ శరీరము తొంబదియారంగుళముల ప్రమాణముకలది. శరీరముకన్న ప్రాణము పండ్రెండంగుళములెక్కువ. శరీరమునందున్న ప్రాణమగ్నితోసహా యోగాభ్యాసముచే సమమై, తక్కువకాకుండా ఎవడు చేయునో వాడు యోగిపుంగవుడగును. మనుష్యులకు దేహమధ్యమున శిఖిస్థానము మేలిమి బంగారమువలె త్రికోణాకారముననుండును. చతుష్పాత్తులకు చతురస్రాకారమున పక్షులకు వృత్తాకారమున ఉండును. దానిమధ్యమున సన్ననిది, శుభమైన అగ్నిశిఖయుండును. గుదము (మలవిసర్జన ద్వారము) కన్న రెండంగుళములు పైకి, మేఢ్రము (జననేంద్రియము) కన్న రెండంగుళముల దిగువన ఉన్న ప్రదేశము మనుష్యులకు దేహమధ్యమగును.

మం.శ్లో॥చతుష్పదాం హృన్మధ్యం భవతి, విహంగానాం తుంద మధ్యమ్, దేహమధ్యం నవాంగు

లమ్, చతురంగుల ముత్సేధాయత మండాకృతి, తన్మధ్యే నాభిః, తత్ర ద్వాదశార యుతం చక్రమ్। తచ్చక్రమధ్యే పుణ్యపాపప్రచోదితో జీవో భ్రమతి, తంతు పంజరమధ్యస్థ లూతికా యథా భ్రమతి తథాసౌ తత్ర ప్రాణశ్చరతి, దేహేఽస్మిన్ జీవః ప్రాణారూఢో భవేత్ [9]

తా:- చతుష్పాత్తులకు హృదయమధ్యము మధ్యమగును. పక్షులకు పొట్టకు మధ్యప్రదేశమే దేహమధ్యము. ఆ దేహమధ్యము తొమ్మిదంగుళములు, నాలుగంగుళములు, పొడవు ఎత్తుకల్గియుండును. అండాకృతిగాను క్రమముగా నుండును. దాని మధ్యన నాభియుండును. అక్కడ ద్వాదశారచక్రమున్నది. ఆ చక్రమధ్యన పుణ్యపాపములచే ప్రేరణ చేయబడి జీవుడు తిరుగుచుండును. సాలెగూటి మధ్యలో సాలెపురుగువలె జీవుడును అక్కడనే ప్రాణముతో సంచరించును. ఈ దేహమందు జీవుడు ప్రాణారూఢుడై యుండును.

మం,శ్లో॥నాభేస్తిర్య గధోర్ధ్వం కుండలినీ స్థానమ్, అష్టప్రకృతిరూపాష్టధా కుండలీకృతా కుండలినీ శక్తిర్భవతి, యథావద్వాయుసంచారం జలాన్నాదీని పరితః స్కంధపార్శ్వేషు నిరుధ్యైనం ముఖేనైవ సమావిశ్య బ్రహ్మరంధ్రం యోగకాలే చానేనాగ్నినాచ స్ఫురతి హృదయాకాశే మహోజ్వలా జ్ఞానరూపా భవతి, మధ్యస్థ కుండలినీ మాశ్రిత్య ముఖ్యానాడ్యశ్చతుర్దశ భవంతి [10]

తా:- నాభికి అడ్డముగా క్రిందికి పైకి ఉన్నదే కుండలినీస్థానము. కుండలినీశక్తి అష్టప్రకృతిరూపమై ఎన్మిది విధములుగా గుండ్రముగా చుట్టుకొనియుండును. వాయు సంచారమునకనుకూలముగా జల, అన్నాదులను అంతటను, ప్రక్కలందు నిరోధించి, ముఖముతో యోగకాలమున బ్రహ్మరంధ్రమును ప్రవేశించి, ఈ అగ్నిచే ప్రకాశించుచు హృదయాకాశమున, మహోజ్జ్వలమై జ్ఞానరూపమైయుండును. మధ్యస్థకుండలిని నాశ్రయించి ముఖ్యమైన నాడులు పదునాల్గున్నవి.

మం.శ్లో॥ఇడా పింగళా సుషుమ్నా సరస్వతీ వారుణీ పూషా హస్తిజిహ్వా యశస్వినీ విశ్వోదరీ కుహూ శ్శంఖినీ, పయస్వినీ అలంబుసా గాంధారీతి నాడ్య శ్చతుర్దశ భవంతి. తత్ర సుషుమ్నా విశ్వధారిణీ మోక్షమార్గేతి చాచక్షతే, గుదస్య పృష్ఠభాగే వీణాదండాశ్రితా మూర్ధపర్యంతం బ్రహ్మరంధ్రేచ విజ్ఞేయా వ్యక్తా సూక్ష్మా వైష్ణవీ భవతి, సుషుమ్నాయా స్సవ్యభాగే ఇడా తిష్ఠతి, దక్షిణభాగే పింగళా, ఇడాయాం చంద్రశ్చరతి, పింగళాయాం రవిః, తమో రూప శ్చంద్రః, రజోరూపో రవిః,విషభాగో రవిః, అమృతభాగ శ్చంద్రమాః,

తావేవ సర్వకాలం ధత్తే, సుషుమ్నా కాలభోక్త్రీ భవతి, సుషుమ్నా పృష్ఠపార్శ్వయో స్సరస్వతీ కుహూ భవతః, యశస్వినీ కుహ్వోర్మధ్యే వారుణీ ప్రతిష్ఠితా భవతి, పూషా సరస్వతీ మధ్యే పయస్వినీ భవతి, గాంధారీ సరస్వతీమధ్యే యశస్వినీ భవతి [11]

తా:- ఇడా, పింగళా, సుషుమ్న, సరస్వతి, వారుణి, పూష, హస్తిజిహ్వ, యశస్విని, విశ్వోదరి, కుహువు, శంఖిని, పయస్విని, అలంబుస, గాంధారి- అని పదునాలుగు. వానిలో సుషుమ్న విశ్వధారిణి మోక్షమార్గమని చెప్పుదురు. ఇది గుదమునకు పృష్ఠభాగమున వీణాదండమును (వెన్నెముకను) ఆశ్రయించి, తలపర్యంతము, బ్రహ్మరంధ్రమున వ్యక్తమై సూక్ష్మమై వైష్ణవియైయుండును. సుషుమ్నకు ఎడమవైపున ఇడానాడియున్నది. కుడివైపున పింగళానాడి యున్నది. ఇడయందు చంద్రుడు, పింగళయందు సూర్యుడును సంచరించెదరు; చంద్రుడు తమోరూపుడు. రజోరూపుడు సూర్యుడు. రవి విషభాగుడు, చంద్రుడమృతభాగుడు. వారే కాలమునంతను చేయుదురు. సుషుమ్న కాలభోక్త్రి. సుషుమ్నకు వెనుక ప్రక్కలందు సరస్వతి, కుహువు ఉన్నవి. యశస్విని కుహువులమధ్యన వారుణీనాడియున్నది. పూషా సరస్వతీమధ్యన పయస్విని యున్నది. గాంధారి సరస్వతి మధ్యన యశస్విని యున్నది.

మం.శ్లో॥కందమధ్యే అలంబుసా భవతి, సుషుమ్నా పూర్వభాగే మేఢ్రాంతం కుహూర్భవతి, కుండలిన్యా అధశ్చోర్ధ్వం వారుణీ సర్వగామినీ భవతి, యశస్వినీ సౌమ్యాచ పాదాంగుష్ఠాంత మిష్యతే, పింగళా చోర్ధ్వగా యామ్యనాసాంతం భవతి, పింగళాయాః పృష్ఠతో యామ్య నేత్రాంతం పూషా భవతి, యామ్యకర్ణాంతం యశస్వినీ భవతి, జిహ్వాయా ఊర్ధ్వాంతం సరస్వతీ భవతి, ఆసవ్య కర్ణాంతమూర్ధ్వగా శంఖినీ భవతి, ఇడా పృష్ఠభాగా త్సవ్య నేత్రాంతం గాంధారీచ భవతి [12]

తా:- కందమధ్యమందు అలంబుసానాడియున్నది. సుషుమ్నా పూర్వభాగమున, మేఢ్రాంతము కుహువున్నది. కుండలినికి దిగువన- పైన వారుణి సర్వగామినియైయున్నది. యశస్విని, సౌమ్యమైనది పాదాంగుష్ఠమువరకునుండును. పింగళపైకి వెళ్ళుచు కుడిముక్కు చివరివరకునుండును. పింగళకు వెనుక ఎడమ నేత్రాంతమున్ను పూషయుండును. ఎడమ చెవివరకు యశస్విని యుండును. జిహ్వపైవరకు సరస్వతి యుండును. ఎడమ చెవి చివరవరకు పైకి ప్రసరించునది శంఖినీనాడి. ఇడకు వెనుకవైపున ఎడమ కన్ను వరకున్నది గాంధారీనాడి.

మం.శ్లో॥పాయుమూలా దధోర్ధ్వగా అలంబుసా భవతి, ఏతాసు చతుర్దశ నాడీష్వన్యా నాడ్య స్సంభవంతి, తాస్వన్యా స్తాస్వన్యా భవంతీతి విజ్ఞేయాః, యథాశ్వత్థాది పత్రం సిరాభిః

వ్యాప్తమేవం శరీరం నాడీభిర్వ్యాప్తమ్, ప్రాణాపాన సమానోదానవ్యానాః, నాగ కూర్మ కృకర దేవదత్త ధనంజయాః, ఏతే దశవాయవ స్సర్వాసు నాడీషు చరంతి [13]

తా:- అపానమూలమునుండి పైకిపోవునది అలంబుసానాడి. ఈ పదునాలుగు నాడులందు ఇతర నాడులుండును. వాటిలో మరికొన్ని, వాటిలో మరికొన్నియుండునని తెలియునది. రావియాకు మొదలైనవి నాడులచే వ్యాప్తమైనట్లు శరీరముకూడ నాడులచే వ్యాప్తమైయున్నది. ఈ అన్ని నాడులలోను ప్రాణము, అపానము, సమానము, ఉదానము, వ్యానము అను ప్రాణవాయువులున్ను, నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయము అను ఉపప్రాణ వాయువులును సంచరించుచుండును.

మం.శ్లో॥ఆస్య నాసికా కంఠ నాభి పాదాంగుష్ఠద్వయ కుండల్యూర్ధ్వభాగేషు ప్రాణస్సంచరతి, శ్రోత్రాక్షి కటి గుల్ఫ ఘ్రాణ గళ స్ఫిగ్దేశేషు వ్యాన స్సంచరతి, గుద మేఢ్రోరు జానూదర వృషణ కటి జంఘా నాభి గుదాగ్న్యగారే ష్వపాన స్సంచరతి, సర్వసంధిస్థ ఉదానః, పాదహస్తయో రపి, సర్వగాత్రేషు సర్వవ్యాపీ సమానః, భుక్తాన్నరసాదికం గాత్రేఽగ్నినాసహ వ్యాపయన్ ద్విసప్తతి సహస్రేషు నాడీమార్గేషు చరన్ సమాన వాయు రగ్నినా సహ సాంగోపాంగ కళేబరం వ్యాప్నోతి, నాగాది వాయవః పంచత్వగస్థ్యాది సంభవాః, తుందస్థం జల మన్నంచ రసాదిషు సమీరితమ్, తుందమధ్యగతః ప్రాణ స్తాని పృథక్కుర్యాత్, అగ్నేరుపరి జలం స్థాప్య జలోపర్యన్నాదీని సంస్థాప్య స్వయమపానం సంప్రాప్య తేనైవ సహ మారుతః ప్రయాతి [14]

తా:- నోరు, ముక్కు, కంఠము, నాభి పాదాంగుష్ఠద్వయము, కుండలులు, ఊర్ధ్వభాగములందు ప్రాణ వాయువు సంచరించును. చెవులు, కన్నులు, కటి, చీలమండలు, ముక్కు, కంఠ, స్ఫిగ్దేశములందు వ్యానము సంచరించును. గుదము, మేఢ్రము, ఊరువులు, మోకాళ్ళు, పొట్ట, వృషణములు, మొల, పిక్కలు, నాభి, గుదము, అగ్న్యగారములందు అపానము సంచరించును. సంధులన్నిటియందు, పాదహస్తములందును, ఉదానముండును. సర్వ అవయవములందును, సర్వవ్యాపియైన సమాన వాయువు. శరీరమంత తిన్న అన్నరసాదికమును అగ్నితోసహా వ్యాపింపజేయుచు, డెబ్బదిరెండువేల నాడీమార్గములందుచరించుచు సమానవాయువు అగ్నితోకూడా సాంగోపాంగమైన కళేబరమును వ్యాపించియుండును. నాగాదివాయువులైదును త్వగస్థ్యాది సంభవములు. కడుపులోనున్న జలమును, అన్నమును రసాదులందుంచి, ఉదరమధ్యగతమైన ప్రాణము వాటిని వేరుచేయును, అగ్నికిపైన జలమునుంచి, జలముపైన అన్నాదులనుంచి, స్వయముగా అపానమునుపొంది, దానితోకూడా వాయువు సంచరించును.

మం.శ్లో॥దేహమధ్యగతం జ్వలనం వాయునా పాలితో వహ్ని రపానేన శనై ర్దేహమధ్యే జ్వలతి,

జ్వలనో జ్వాలాభిః ప్రాణేన కోష్ఠమధ్యగతం జలమత్యుష్ణ మకరోత్, జలోపరి సమర్పితవ్యం జనసంయుక్త మన్నం వహ్నిసంయుక్తవారిణా పక్వ మకరోత్, తేన స్వేదమూత్ర జల రక్త వీర్య రూప రస పురీషాదికమ్ ప్రాణః పృథక్కుర్యాత్, సమానవాయునా సహ సర్వాసు నాడీషు రసం వ్యాపయన్ శ్వాసరూపేణ దేహే వాయుశ్చరతి [15]

తా:- దేహమధ్యగతమైన అగ్ని వాయువుచే రక్షింపబడినదై, అపానముతో మెల్లగా దేహమధ్యమున జ్వలించును. జ్వలనము జ్వాలలచే ప్రాణముతో కోష్ఠమధ్యగతమై జలమును మిక్కిలి వేడిచేయును. నీటిపైనున్న వ్యంజన (కూరల వగైరా) సహితమైన అన్నము అగ్నితోకూడిన నీటిచే పక్వమగును. దానిచే చెమట. మూత్రము, జలము రక్తము వీర్యము, మున్నగు రస పురీషాదికమును ప్రాణము వేరుచేయును. సమానవాయువుతోకూడా అన్ని నాడులందును రసమును వ్యాపింపజేయుచు వాయువు దేహమందు శ్వాసరూపమున సంచరించును.

మం.శ్లో॥ నవభిః వ్యోమరంధ్రైః శరీరస్య వాయవః కుర్వంతి విణ్మూత్రాది విసర్జనమ్, నిశ్వాసోచ్ఛ్వాసకాసశ్చ ప్రాణకర్మోచ్యతే, విణ్మూత్రాది విసర్జన మపానవాయుకర్మ, హానోపాదాన చేష్టాది వ్యానకర్మ, దేహస్యోన్న యనాదిక ముదానకర్మ, శరీర పోషణాదికం సమాన కర్మ, ఉద్గారాది నాగకర్మ, నిమీలనాదికూర్మకర్మ, క్షుత్కరణం కృకరకర్మ, తంద్రీ దేవదత్తకర్మ, శ్లేష్మాది ధనంజయ కర్మ, ఏవం నాడీస్థానం వాయుస్థానం తత్కర్మచ సమ్యక్ జ్ఞాత్వా నాడీసంశోధనం కుర్యాత్ [16]

తా:- శరీరముయొక్క తొమ్మిది రంధ్రములచేతను (ద్వారా) వాయువులు పురీష మూత్రాది విసర్జనము చేయును. ఉచ్ఛ్వాసము, నిశ్వాసము, కాసము— ఇవి ప్రాణవాయువుచేయు పని. మల, మూత్రాది విసర్జనము అపాన వాయు కర్మ. గ్రహించుట, వదలుట మొదలగు చేష్టలు వ్యానకర్మలు. దేహమును పైకెత్తుట మున్నగునవి ఉదాన కర్మ. శరీర పోషణాదికము సమానవాయుకర్మ. ఉద్గారాదికము (కక్కుట) నాగవాయుకర్మ; నిమీలనాదికము (కన్నులుమూసి కొనుట. తెరచుకొనుట) కూర్మవాయుకర్మ; తుమ్ముట కృకరవాయుకర్మ; ఆవలింత దేవదత్తవాయువుపని; శ్లేష్మాదులు ధనంజయవాయువుచేయుపని. ఈ రీతిగా నాడీస్థానము, వాయుస్థానము, వాటి వాటి పనులను బాగుగా తెలిసికొని, నాడీ సంశోధనము చేయవలెను.

మం.శ్లో॥ యమ నియమయుతః పురుష స్సర్వసంగ వివర్జితః। కృతవిద్య స్సత్య ధర్మరతో జితక్రోధో గురుశుశ్రూషా నిరతః, పితృమాతృ విధేయః, స్వాశ్రమోక్త సదాచార విద్వచ్ఛిక్షితః, ఫలమూలోదకాన్వితం తపోవనం ప్రాప్య,రమ్యదేశే బ్రహ్మఘోషసమన్వితే స్వధర్మ

నిరతబ్రహ్మవిత్సమావృతే ఫలమూల పుష్ప వారిభి స్సుసంపూర్ణే దేవాయతనే నదీతీరే గ్రామే నగరేవాఽపి సుశోభనమఠం నాత్యుచ్చనీచాయతమల్పద్వారం గోమయాది లిప్తం సర్వరక్షాసమన్వితం కృత్వా తత్ర వేదాన్త శ్రవణం కుర్వ న్యోగం సమారభేత్ [17]

తా:- యమ, నియమయుక్తుడైన పురుషుడు సర్వసంగవర్జితుడై విద్యల చదివినవాడై, సత్యధర్మరతుడై, క్రోధమును జయించినవాడై, గురుశుశ్రూషానిరతుడై, పితృమాతృవిధేయుడై, తన ఆశ్రమమునకు చెప్పబడిన సదాచారమున విద్వాంసులచే శిక్షితుడై, ఫలమూలములు ఉదకము కల తపోవనమునుచేరి, బ్రహ్మమోక్ష కలిగినది, స్వధర్మనిరతులైన బ్రహ్మవేత్తలతోకూడినది, ఫల, మూల, పుష్ప, జలములతో సుసంపూర్ణమైనది అయిన రమ్య ప్రదేశమున దేవాలయమునుగాని, నదీతీరమునగాని, గ్రామమునగాని, నగరమునగాని, మంచి మఠమును ఏర్పాటుచేసి కొనవలెను. మరీ ఎత్తుకాక, పొట్టిగాకయున్నది, తక్కువ ద్వారములుకలది, గోమయానులిప్తమైనది, సర్వరక్షాసమన్వితమైనదానిని నివాసముగా చేసికొని, అక్కడ వేదాంతశ్రవణము చేయుచు యోగము నారంభించవలెను.

మం.శ్లో॥ఆదౌ వినాయకం సంపూజ్య స్వేష్టదేవతాం నత్వా పూర్వోక్తాసనే స్థిత్వా ప్రాఙ్ముఖో దఙ్ముఖో వాపి మృద్వాసనేషు జితాసనగతో విద్వా న్సమగ్రీవశిరో నాసాగ్రదృగ్భ్రూమధ్యే శశభృ ద్బింబం పశ్యన్ నేత్రాభ్యా మమృతం పిబేత్, ద్వాదశమాత్రయా ఇడయా వాయుమాపూర్య ఉదరే స్థితం జ్వాలావలీయుతం రేఫబిందుయుక్తమగ్ని మండలయుతం ధ్యాయే ద్రేచయే త్పింగళయా, పునః పింగళయా పూర్య కుంభిత్వా రేచయేదిడయా, త్రిచతు స్త్రిచతుస్స ప్తత్రి చతుర్మాస పర్యంతం త్రిసంధిషు తదంతరాళేషు చ షట్కృత్వ ఏవ మాచరేన్నాడీశుద్ధి ర్భవతి, తతశ్శరీరలఘుత్వదీప్తి వహ్నివృద్ధినాదాభివ్యక్తి ర్భవతి [18]

తా:- ముందుగా వినాయకుని పూజించి, తన యిష్టదేవతకు నమస్కరించి, పూర్వోక్తాసనమున కూర్చుండి, తూర్పుముఖముగాగాని, ఉత్తరముఖముగాగానిఉండి, మెత్తని ఆసనములందు సుఖాసనమున కూర్చుండవలెను. విద్వాంసుడు కంఠము, శిరస్సు, సమముగానుంచి, నాసాగ్రదృష్టికలవాడై, భ్రూమధ్యన చంద్రబింబమును చూచుచు, నేత్రములతో అమృతమును త్రాగవలెను. ద్వాదశమాత్రాకాలములు ఇడచే వాయువును పూరించి, ఉదరమున ఉన్న జ్వాలలతో కూడిన రేఫబిందుయుక్తమైన (రం) అగ్ని మండలయుతమైన దానిని ధ్యానించవలెను. పింగళచే రేచనము చేయవలెను. తిరిగి పింగళచే పూరించి, కుంభనముచేసి ఇడచే రేచనము చేయవలెను. 3, 4, 3, 4, 7, 3, 4 మాసములవరకు త్రిసంధులయందు వాటిమధ్యలయందు ఆరేసిసార్లు ఇట్లాచరించిన నాడీశుద్ధియగును. అటుపై, శరీరము తేలికయగుట, కాంతికల్గుట, అగ్ని వృద్ధి, నాదాభివ్యక్తి జరుగును.

మం.శ్లో॥ప్రాణాపాన సమాన యోగః ప్రాణాయామో భవతి, రేచక పూరక కుంభకభేదేన స

త్రివిధః, తే వర్ణాత్మకాః, తస్మాత్ప్రణవ ఏవ ప్రాణాయామః, పద్మాద్యాసనస్థః పుమాన్నాసాగ్రే శశభృద్బింబ జ్యోత్స్నాజాలవితానితా అకారమూర్తీ రక్తాంగీ హంసవాహినీ దండహస్తా బాలా గాయత్రీ భవతి, ఉకారమూర్తిశ్శ్వేతాంగీ తార్క్ష్యవాహినీ యువతీ చక్రహస్తా సావిత్రీ భవతి, మకారమూర్తిః కృష్ణాంగీ వృషభవాహినీ వృద్ధా త్రిశూలధారిణీ సరస్వతీ భవతి, అకారాదిత్రయాణాం కారణమేకాక్షరం పరంజ్యోతిః ప్రణవం భవతీతి ధ్యాయేత్. ఇడయా బాహ్యాద్వాయుమాపూర్య షోడశమాత్రాభి రకారం చింతయన్ పూరితవాయుం చతుష్షష్టి మాత్రాభిః కుంభయిత్వా ఉకారం ధ్యాయన్ పూరిత పింగళయా ద్వాత్రింశన్మాత్రయా మకార మూర్తిధ్యానే నైవం క్రమేణ పునః పునః కుర్యాత్ [19]

తా:- ప్రాణాపాన సమానముల కలయికయే ప్రాణాయామము. రేచకము, పూరకము. కుంభకము అని అది మూడు విధములు: అవి అక్షరాత్మకములు. కాన ప్రణవమే ప్రాణాయామము. పద్మాసనస్థుడగు పురుషుడు నాసాగ్రమున చంద్రబింబజ్యోత్స్నా వితానమును చూడగా అకారమూర్తి, రక్తాంగి హంసవాహిని, దండహస్త, బాల, గాయత్రియగును. ఉకారమూర్తి, శ్వేతాంగి, తార్క్ష్యవాహిని, యువతి, చక్రహస్త, సావిత్రియగును. మకారమూర్తి, కృష్ణాంగి, వృషభవాహిని, వృద్ధ, త్రిశూలధారిణి, సరస్వతియగును. అకార ఉకార మకారములకు కారణము ఏకాక్షరము పరమజ్యోతి ప్రణవము అగునని ధ్యానించవలెను. ఇడచే బయటనుండి వాయువును పూరించి, షోడశమాత్రలచే అకారమును చింతించుచు, పూరింపబడిన వాయువును చతుష్షష్టిమాత్రలచే కుంభనముచేసి. ఉకారమును ధ్యానించి, పూరిత పింగళచే, ద్వాత్రింశన్మాత్రలచే (32) మకారమూర్తి ధ్యానము చేయవలెను. ఇట్లు మాటిమాటికి చేయవలెను.

మం.శ్లో॥ అథాసనదృఢో యోగీ వశీ మిత హితాశన స్సుషుమ్నా నాడీస్థ మలశోషార్థం యోగీ బద్ధపద్మాసనో వాయుం చంద్రేణాపూర్య యథాశక్తి కుంభయిత్వా సూర్యేణ రేచయిత్వా పునస్సూర్యేణాపూర్య కుంభయిత్వా చంద్రేణ విరేచ్య యయా త్యజేత్తయా సంపూర్య ధారయేత్, తదేతే శ్లోకా భవంతి [20]

తా:- ఆసనమున దృఢముగానున్న యోగి వశముకలవాడై మితముగా హితముగా భుజించువాడై, సుషుమ్నా నాడిలోనున్న మలము శోషించుటకై, యోగి పద్మాసనబద్ధుడై చంద్రనాడిచే వాయువును పూరించి, యథాశక్తిగా కుంభనముచేసి సూర్యునిచే రేచనముచేయవలెను. మరల సూర్యునిచే పూరించి, కుంభనముచేసి చంద్రునిచే రేచనముచేసి, దేనిచే విడుచునో దానిచే పూరించి ధారణచేయవలెను. ఈ విషయమై శ్లోకములున్నవి.

మం.శ్లో॥ ప్రాణం ప్రాగిడయా పిబే న్నియమితం భూయోన్యయా రేచయేత్, పీత్వా పిఙ్గళయా

సమీరణమథో బధ్వా త్యజే ద్వామయా। సూర్యాచంద్రమసోరనేన విధినాఽభ్యాసం సదా తన్వతాం; శుద్ధా నాడిగణా భవంతి యమినాం మాసత్రయాదూర్ధ్వతః॥ ప్రాతర్మాధ్యందినే సాయమర్ధ రాత్రే తు కుంభకాన్। శనైరశీతి పర్యంతం చతుర్వారం సమభ్యసేత్॥ కనీయసి భవేత్స్వేదః కంపో భవతి మధ్యమే। ఉత్తిష్ఠత్యుత్తమే ప్రాణరోధే పద్మాసనం భవేత్॥ [21]

తా:- ముందుగా ప్రాణమును ఇడానాడిచే త్రాగవలెను. నియమితమైనదానిని మరల మరొక నాడిచే రేచన చేయవలెను. తర్వాత పింగళతో గాలిని తీసికొని బంధించి, ఎడమనాడిచే విడువవలెను. సూర్యచంద్రనాడులతో సిరీతిగా ఎల్లప్పుడును అభ్యాసము చేయువారికి నాడీగణము నియమవంతులైయున్న మూడు మాసములకుపైన పరిశుద్ధములగును. ప్రొద్దున, మధ్యాహ్నమున, సాయంసమయమున, అర్ధరాత్రమున కుంభకములను మెల్లగా ఎనుబదివరకు నాల్గుసార్లు అభ్యాసము చేయవలెను. తక్కువగా ఉన్నప్పుడు చెమటకల్గును. మధ్యమమున కంపము కల్గును. ప్రాణనిరోధము ఉత్తమముకాగా పద్మాసనము పైకిలేచును.

మం.శ్లో॥ జలేన శ్రమజాతేన గాత్రమర్దనమాచరేత్, దృఢతా లఘుతా చాపి తస్య గాత్రస్య జాయతే, అభ్యాసకాలే ప్రథమం శస్తం క్షీరాజ్య భోజనమ్. తతోఽభ్యాసే స్థిరీభూతే న తావన్నియమగ్రహః, యథా సింహో గజో వ్యాఘ్రో భవేద్వశ్య శ్శనైశ్శనైః, తథైవ సేవితో వాయు రన్యథా హంతి సాధకమ్, యుక్తం యుక్తం త్యజే ద్వాయుం యుక్తం యుక్తంచ పూరయేత్, యుక్తం యుక్తేన బధ్నీయా దేవం సిద్ధిమవాప్నుయాత్, యథేష్ట ధారణా ద్వాయో రనలస్య ప్రదీపనమ్, నాదాభివ్యక్తి రారోగ్యం జాయతే నాడి శోధనాత్ [22]

తా:- శ్రమవలన కలిగిన నీటిచే (చెమటచే) గాత్రమర్దనము చేయవలెను. దృఢత్వము, లఘుత్వము శరీరమునకు కల్గును. అభ్యాసకాలమున ముందుగా క్షీరము, ఆజ్యము భుజించుట ప్రశస్తము. అభ్యాసము స్థిరమైన వెనుక నియమముపై పట్టుదల అక్కరలేదు. సింహము, ఏనుగు, పెద్దపులి యెట్లు మెలమెల్లగా వశమగునో అట్లే సేవింపబడిన వాయువు వశమగును. లేదా సాధకుని బాధించును. మెల్లమెల్లగా గాలిని పూరించవలెను. అట్లే మెల్లమెల్లగానే విడువవలెను. మెల్లమెల్లగానే బంధించవలెను. ఇట్లయిన సిద్ధిపొందును; వాయువును యథేష్టముగా ధారణచేసినందున అగ్ని దీపనమగుట, నాదాభివ్యక్తికల్గుట, నాడీశోధనమువలన ఆరోగ్యము కల్గుట జరుగును.

మం.శ్లో॥విధివత్ ప్రాణసంయామైర్నాడీచక్రే విశోధితే। సుషుమ్నా వదనం భిత్వా సుఖాద్విశతి మారుతః। మారుతే మధ్యసంచారే మనస్థైర్యం ప్రజాయతే। యో మన స్సుస్థిరో భావః శైవా

వస్థా మనోన్మనీ/పూరకాంతే తు కర్తవ్యో బంధో జాలంధ రాభిధః। కుంభకాంతే చ చక్రాదౌ కర్తవ్యస్తూ త్రిక్నియాణకః। అధస్తా త్కుంచనే నాశు కంఠసంకోచనే కృతే, మధ్యే పశ్చిమతానేన స్యాత్ప్రాణో బ్రహ్మనాడిగః॥ [23]

తా:- యథావిధిగా ప్రాణాయామములచే నాడీచక్రము శోధింపబడగా. సుషుమ్నానాడి నోటిని భేదించుకొని గాలి సుఖముగా లోనికి ప్రవేశించును. వాయువుమధ్య సంచారము కల్గియుండగా మనస్సునకు స్థైర్యముకల్గును. మనస్సు స్థిరమైనపుడు మనోన్మని తైవావస్థలో సుండును. పూరకము చివరన జాలంధరమను పేరుకల బంధము చేయవలెను. కుంభకాంతమున చక్రాదియందు ఉత్రిక్రియ చేయదగినది. క్రిందికి కుంచించగా వెంటనే కంఠసంకోచముచేయగా పశ్చిమ తానముచే మధ్యయందు ప్రాణము బ్రహ్మనాడిని చేరును.

మం.శ్లో॥ అపాన మూర్ధ్వ ముత్థాప్య ప్రాణం కంఠా దధో నయన్ యోగీ జరా వినిర్ముక్త ష్షోడశో వయసా భవేత్ సుఖాసనస్థో దక్షిణనాడ్యా బహిఃస్థం పవనం సమాకృష్యాకేశ మా నఖాగ్రం కుంభయిత్వా సవ్యనాడ్యా రేచయేత్, తేన కపాలశోధనం వాతనాడీగత సర్వ రోగవినాశనం భవతి [24]

తా:- అపానవాయువును పైకిలేపి, ప్రాణవాయువును కంఠమునకు క్రిందుగా పంపిన యోగి ముసలితనము లేనివాడై పదారేళ్ళ పడుచువాడగును. సుఖాసనస్థుడై దక్షిణ నాడిచే బయట ఉన్న గాలిని ఆకర్షించి, కేశములవరకు, గోళ్ళవరకు కుంభనముచేసి సవ్యనాడిచే రేచనము చేయవలెను. దానితో కపాలశోధనము, వాతనాడీగతమైన సర్వరోగ నాశనము జరుగును.

మం.శ్లో॥ హృదయాది కంఠపర్యంతం సస్వనం నాసాభ్యాం శనైః పవనమాకృష్య యథాశక్తి కుంభయిత్వా ఇడయా విరేచ్య గచ్ఛన్ తిష్ఠ న్కుర్యాత్తేన శ్లేష్మహరం జాఠరాగ్ని వివర్ధనం భవతి; వక్త్రేణ సీత్కారపూర్వకమ్, వాయుం గృహీత్వా యథాశక్తి కుంభయిత్వా నాసాభ్యాం రేచయేత్తేన క్షుత్తృష్ణాలస్య నిద్రా న జాయంతే; జిహ్వయా వాయుం గృహీత్వా యథాశక్తి కుంభయిత్వా నాసాభ్యాం రేచయేత్తేన గుల్మ ప్లీహ జ్వర పిత్త క్షుధాదీని నశ్యంతి. అథ కుంభకః, స ద్వివిధః, సహితః కేవల శ్చేతి, రేచక పూరక యుక్త స్స హితః, తద్వివర్జితః కేవలః, కేవల సిద్ధిపర్యంతం సహితమభ్యసేత్, కేవల కుంభకే సిద్ధే త్రిషు లోకేషు న తస్య దుర్లభం భవతి, కేవలకుంభకా త్కుండలినీ బోధో జాయతే [25]

తా:- హృదయాది కంఠపర్యంతము ముక్కులతో ధ్వనితోకూడినట్లుగా మెల్లగా గాలి నాకర్షించి, యథాశక్తిగా కుంభనముచేసి, ఇడానాడిచే మెల్లగా రేచనము చేయుచు, నడచుచు, నిలబడుచు చేయవలెను. దానిచే శ్లేష్మము పోవుట, జఠరాగ్ని వృద్ధి జరుగును. నోటితో సీత్కారపూర్వకముగా వాయువును గ్రహించి, యథాశక్తిగా కుంభనము చేసి, ముక్కులతో రేచనముచేయవలెను. దానిచే ఆకలి, దప్పిక, మాంద్యము, నిద్ర – కలుగవు. నాలుకచే వాయువును గ్రహించి, యథాశక్తి కుంభనముచేసి ముక్కులతో రేచనము చేయవలెను. దానిచే గుల్మము, ప్లీహము, జ్వరము, పైత్యము, ఆకలి మున్నగునవి నశించును. ఇక కుంభకము అది రెండు విధములు, సహితము, కేవలము- అని. రేచక, పూరకములతోకూడినది సహితము, అది లేనిది కేవలము. కేవలము సిద్ధించువరకు సహితమునే అభ్యసించవలెను. కేవల కుంభకము సదాసిద్ధించినచో, మూడు లోకములందును వానికి దుర్లభమైనది ఉండదు. కేవలకుంభకమువలన కుండలినీ బోధకల్గును.

మం.శ్లో॥ తతః కృశవపుః ప్రసన్నవదనో నిర్మలలోచనోఽభివ్యక్తనాదో నిర్ముక్తరోగజాలో జితబిందుః పట్వగ్నిర్భవతి, అంతర్లక్ష్యం బహిర్దృష్టి ర్నిమేషోన్మేషవర్జితా ఏషా సా వైష్ణవీ ముద్రా సర్వతంత్రేషు గోపితా అంతర్లక్ష్య విలీన చిత్త పదనో యోగీ సదా వర్తతే, దృష్ట్యా నిశ్చల తారయా బహిరధః పశ్యన్నపశ్య న్నపి ముద్రేయం ఖలు ఖేచరీ భవతి సా లక్ష్యై కతానా శివా, శూన్యాశూన్య వివర్జితం స్ఫురతి సా తత్త్వం పదం వైష్ణవీ॥ [26]

తా:- అంతట చిక్కిన శరీరము కలవాడు, ప్రసన్నమైన ముఖముకలవాడు, నిర్మలలోచనుడు, స్పష్టమైన నాదముకలవాడు, నిర్ముక్తరోగుడు, బిందువును జయించినవాడు, అగ్ని సామర్థ్యముకలవాడును అగును. అంతర్లక్ష్యము, బహిర్దృష్టి నిమేషము, ఉన్మేషములేనిది కలిగియున్న, దానిని వైష్ణవీముద్ర అందురు. అన్ని తంత్రములందును గోప్యమైనది. అంతర్లక్ష్యమున విలీనమైన చిత్తము, పదనముకల యోగి కదలని కనుపాప కల్గిన దృష్టితో బయటికి చూచుచున్నట్లున్నను చూడనట్లే ఎల్లప్పుడునుండును. ఇది ఖేచరీముద్ర, అది లక్ష్యమందే యేకాగ్రతకలది మంచిది. దానిలో శూన్యాశూన్యము లుండవు. తత్త్వపదము స్ఫురించును. అదే వైష్ణవి.

మం.శ్లో॥అర్ధోన్మీలితలోచనం స్థిరమనా నాసాగ్రదత్తేక్షణః చంద్రార్కావపి లీనతాముపనయన్నిష్పందభావోత్తరమ్। జ్యోతీరూప మశేషబాహ్యరహితం దేదీవ్యమానం పరం, తత్త్వం తత్పరమస్తి వస్తువిషయం శాండిల్య విద్ధీహ తత్॥ తారం జ్యోతిషి సంయోజ్యకించి దున్నమయన్ భ్రువౌ। పూర్వాభ్యాసస్య మార్గోయ మున్మనీకారకః క్షణాత్॥ తస్మాత్ఖేచరీముద్రా మభ్యసేత్తత ఉన్మనీ భవతి, తతో యోగనిద్రాభవతి [27]

తా:- సగము తెరచిన కన్నులు కల్గునట్లుగా, స్థిరమైన మనస్సుకలవారై నాసాగ్రమున దృష్టికలవారై, సూర్యచంద్రులను (నాడులను) అంతర్లీనముచేయుచు, చలించని భావములుకలవారై, బాహ్యరూపములులేని, జ్యోతీరూ

మైన, దేదీప్యమానమైన, పరతత్త్వమును తెలియును. దానికి పరమైన వస్తు విషయమున్నదని, ఓ శాండిల్యా! తెలిసికొనుము. కనుపాపను జ్యోతిస్సునందు కలిపి, కనుబొమలను కొద్దిగా పై కెత్తుచుండుట ఉన్మనీకారకమైన పూర్వాభ్యాసమునకు మార్గము. దానినుండి ఖేచరీముద్రనభ్యసించవలెను. అప్పుడు ఉన్మనీభావముకల్గును. అప్పుడు యోగనిద్ర కల్గును.

మం.శ్లో॥లబ్ధయోగ నిద్రస్య యోగినః కాలో నాస్తి, శక్తిమధ్యే మనః కృత్వా శక్తిం మానస మధ్యగామ్। మనసా మన ఆలోక్య శాండిల్య త్వం సుఖీభవ॥ ఖమధ్యే కురు చాత్మానమాత్మ మధ్యేచ ఖం కురు। శర్వంచ ఖమయం కృత్వా నకించిదపి చింతయ॥బాహ్యచిన్తా నకర్తవ్యా తథైవాంతర చింతికా। సర్వచింతాం వరిత్యజ్య చిన్మాత్రపరమో భవ॥ కర్పూర మనలే యద్వత్సైంధవం సలిలే యథా। తథాచ లీయమానంచ మనస్తత్వే విలీయతే॥ జ్ఞేయం సర్వం ప్రతీతంచ తద్జ్ఞానం మనఉచ్యతే। జ్ఞానం జ్ఞేయం సమం నష్టం నాన్యః పంథా ద్వితీయకమ్॥ జ్ఞేయవస్తు పరిత్యాగా ద్విలయం యాతి మానసమ్। మానసే విలయం యాతే కైవల్యమవశిష్యతే॥ ద్వౌ క్రమౌ చిత్తనాశస్య యోగోజ్ఞానం మునీశ్వర। యోగస్తద్వృత్తిరోధో హి జ్ఞానం సమ్యగవేక్షణమ్॥ తస్మిన్నిరోధితే నూన ముపశాంతం మనో భవేత్। మనస్పందోపశాంత్యాఽయం సంసారః ప్రవిలీయతే॥ [28]

తా:- యోగనిద్ర లభించిన యోగికి ఇక కాలనియమములేదు. శక్తిమధ్యన మనస్సునుచేసి, మానసమధ్యగనుగా శక్తినిచేసి, మనస్సుచే మనస్సుచూచి, ఓ శాండిల్యా! నీవు సుఖవంతుడవగుము. ఆత్మను ఆకాశమధ్యన, ఆత్మమధ్యన ఆకాశమును చేయుము. శర్వుని ఆకాశమయునిచేసి, ఏమియు నాలోచింపవలదు. బాహ్యచింత చేయరాదు. అంతర చింతయు చేయరాదు. అన్ని చింతలు వదలి చిన్మాత్రమందే మనస్సునుంచుము. నిప్పులో కర్పూరమువలెను, నీటిలో ఉప్పువలెను, తత్త్వమందు మనస్సు లీనమగును. జ్ఞేయము ప్రతీతము - సర్వజ్ఞానమును మనస్సు అని చెప్పబడును. జ్ఞానము, జ్ఞేయము సమముగా నశించవలెను. మరొకదారిలేదు. జ్ఞేయవస్తువును విడిచి నందున మనస్సులయమగును. మనస్సు లయముకాగా, కైవల్యమే మిగులును. చిత్తనాశమునకు యోగము, జ్ఞానము రెండే క్రమములు. యోగమనగా- చిత్తవృత్తి నిరోధము, అనగా మనస్సు ఏ పదార్థముపైకి పోకుండ ఆపుట. జ్ఞానమనగా బాగుగా (సమ్యక్) చూచుట. అది నిరోధించగా, మనస్సు శాంతమగును. మనస్సుయొక్క స్పందనము శాంతించినచో సంసారమే లీనమగును.

మం.శ్లో॥మూర్ఖ్యాలోకే పరిస్పంద శాంతా వ్యవహృతిర్యథా,శాస్త్రసజ్జనసంపర్క వైరాగ్యాభ్యాస యోగతః, అనాస్థాయాం కృతాస్థాయాం పూర్వం సంసారవృత్తిషు, యథాభి వాంఛిత ధ్యానా చ్చిరమేకతయోదితాత్, ఏకతత్త్వ దృఢాభ్యాసా త్ప్రాణస్పందో నిరుధ్యతే [29]

తా:- సూర్యకాంతి పోగానే వ్యవహారములన్నియు ముగియునట్లుగా, శాస్త్రము చదువుట, సజ్జన సంపర్కము, వైరాగ్యాభ్యాసము- వీటివలన పూర్వమందున్న సంసారవృత్తులందు ఆస్థ శ్రద్ధ తగ్గగా కోరిన దానిని ధ్యానించుట వలన, చిరకాలము ఏకాగ్రతవలన కలిగిన ఏకతత్త్వమందు దృఢమైన అభ్యాసమువలన ప్రాణముయొక్క స్పందనమే నిరోధించబడును.

మం.శ్లో॥ పూరకాద్యనిలా యామా ద్దృఢాభ్యాసా దఖేదజాత్। ఏకాంతధ్యానయోగాచ్చ మన స్పందో నిరుధ్యతే॥ ఓం కారోచ్చారణప్రాంత శబ్దతత్త్వానుభావనాత్। సుషుప్తే సంవిదా జ్ఞాతే ప్రాణస్పందో నిరుధ్యతే॥ తాలుమూలగతాం యత్నాజ్జిహ్వయాఽఽక్రమ్య ఘంటికామ్। ఊర్ధ్వ రంధ్రం గతే ప్రాణే ప్రాణస్పందో నిరుధ్యతే॥ [30]

తా:- పూరకాది వాయువుయొక్క దైర్ఘ్యమువలన, దృఢమైన అభ్యాసమువలనను, శ్రమలేకుండా చేయుట వలనను, ఏకాంతధ్యానమువలనను మనస్పందనము నిరోధింపబడును. ఓంకారోచ్చారణ ప్రాంతమందున్న శబ్దతత్త్వ మును భావించుటవలన సుషుప్తి జ్ఞానముచే (సంవిత్తుచే) జ్ఞాతముకాగా ప్రాణస్పందము నిరోధింపబడును. చెవుల మొదటనున్న ఘంటికను నాలుకచే ప్రయత్నమున ఆక్రమించి, ప్రాణము ఊర్ధ్వరంధ్రమును పొందగా ప్రాణ స్పందము నిరోధింపబడును.

మం.శ్లో॥ ప్రాణే గళితసంవిత్తౌ తాలూర్ధ్వ ద్వాదశాంతగే। అభ్యాసా దూర్ధ్వరంధ్రేణ ప్రాణస్పందో నిరుధ్యతే॥ ద్వాదశాంగులపర్యంతే నాసాగ్రే విమలాంబరే। సంవిద్దృశి ప్రశామ్యంత్యాం ప్రాణ స్పందో నిరుధ్యతే॥ భ్రూమధ్యే తారకాలోక శాంతా వంతముపాగతే। సంకల్పే మానసే బద్ధే ప్రాణస్పందో నిరుధ్యతే॥ ఓ మిత్యేవ యదుద్భూతం జ్ఞానం జ్ఞేయాత్మకం శివమ్। అసంస్పృష్టవికల్పాంశం ప్రాణస్పందో నిరుధ్యతే॥ చిరకాలం హృదైకాంత వ్యోమ సంవేదనా న్మునే। అవాసన మనోధ్యానాత్ ప్రాణస్పందో నిరుధ్యతే॥ ఏభిః క్రమై స్తథా న్యైశ్చ నానాసంకల్ప కల్పితైః। నానాదేశికసూక్తైశ్చ ప్రాణస్పందో నిరుధ్యతే॥ ఆకుఞ్చనేన కుండలి న్యా కవాటముద్ఘాట్య మోక్షద్వారం విభేదయేత్॥ [31]

తా:- ప్రాణమున జ్ఞానము నశింపగా, తాలువుయొక్క ఊర్ధ్వభాగమున ద్వాదశాంతమును పొందగా, అభ్యాసమువలన ఊర్ధ్వరంధ్రముచే ప్రాణస్పందము నిరోధింపబడును. ద్వాదశాంగుల ప్రమాణముకల నాసాగ్రమున ఆకాశము విమలముకాగా, జ్ఞానదృష్టి ప్రశాంతముకాగా ప్రాణస్పంద నిరోధమగును. భ్రూమధ్యమందు తారకాలోకము శాంతింపగా, సంకల్పమంత మందగా, మనస్సు బద్ధముకాగా, ప్రాణస్పందము నిరోధింపబడును. శివమైన జ్ఞేయాత్మక మైన జ్ఞానము 'ఓం' అనే ఏది పుట్టినదో వికల్పాంశములను స్పృశింపనిదై యున్నప్పుడు ప్రాణస్పందము నిరోధింప

బడును. చిరకాలము మనస్సున ఏకాంత ఆకాశ సంవేదనమువలనను, వాసనలేని మనస్సుతో ధ్యానించుటవలనను ప్రాణ స్పంద నిరోధకముకల్గును; ఈ క్రమములచేతను అనేక సంకల్పములచే కల్పింపబడిన ఇంకా ఇతరమైన విధముల చేతను, అనేకమైన గురూపదేశములచేతను ప్రాణస్పంద నిరోధము కల్గును. ఆ కుంచనముతో కుండలిని యొక్క కవాటముతెరచి మోక్ష ద్వారమును భేదించవలెను.

మం.శ్లో॥యేన మార్గేణ గంతవ్యం తద్ద్వారం ముఖేనాచ్ఛాద్య ప్రసుప్తా కుండలినీ కుటిలా కారా సర్పవ ద్వేష్టితా భవతి, సా శక్తిర్యేన చలితాస్యా త్సతు ముక్తో భవతి, సా కుండలినీ కంఠోర్ధ్వభాగే సుప్తాచే ద్యోగినాం ముక్తయే భవతి, బంధనాయాధో మూఢానాం, ఇడాది మార్గద్వయం విహాయ సుషుమ్నా మార్గేణ గచ్ఛేత్తద్విష్ణోః పరమం పదమ్ [౩౨]

తా:- ఏ మార్గమున వెళ్ళవలయునో ఆ ద్వారమును ముఖముచేకప్పి, ప్రసుప్తమైన కుండలిని కుటిలాకారమై సర్పమువలె చుట్టుకొనియుండును. ఆ కుండలినీశక్తి ఎవనిచే కదపబడునో వాడు ముక్తుడగును. ఆ కుండలిని కంఠోర్ధ్వ భాగమున కుండలిని సుప్తమైనచో యోగులకది ముక్తికలుగును. మూఢులకు క్రింద సుప్తమై బంధనమున కగును. ఇడాదిమార్గ ద్వయమును వదలి సుషుమ్నా మార్గమున వెళ్ళిన అదే విష్ణువుయొక్క పరమపదము.

మం.శ్లో॥మరుదభ్యసనం సర్వం మనోయుక్తం సమభ్యసేత్ ఇతరత్ర న కర్తవ్యా మనోవృత్తి ర్మనీషిణా॥ దివా నపూజయే ద్విష్ణుం రాత్రౌ నైవ ప్రపూజయేత్। సతతం పూజయే ద్విష్ణుం దివారాత్రం స పూజయేత్॥ సుషిరో జ్ఞానజనకః పంచస్రోత స్సమన్వితః। తిష్ఠతే ఖేచరీ ముద్రా త్వం హి శాండిల్యతాం భజ॥ సవ్యదక్షిణనాడీస్థో మధ్యే చరతి మారుతః॥ [౩౩]

తా:- గాలికి సంబంధించిన అభ్యాసమునంతను మనోయుక్తముగా అభ్యసించవలెను. మనోవృత్తిని మరొకచోటికి పోనీయరాదు. విష్ణువును పగలు పూజింపరాదు: రాత్రియు పూజింపరాదు; దివారాత్రములనక ఎల్లప్పుడును పూజించవలెను. జ్ఞానజనకమైనది, పంచస్రోతస్సులు (ప్రవాహములు) కల సుషిరము రంధ్రము కలదు. ఖేచరీముద్ర అక్కడ ఉండును. ఓశాండిల్యా! నీవు దానిని సేవింపుము. కుడి-యెడమనాడులలోనున్న గాలి మధ్యన చరించుచుండును.

మం.శ్లో॥తిష్ఠతః ఖేచరీ ముద్రా తస్మిన్ స్థానేన సంశయః, ఇడా పింగళయో ర్మధ్యే శూన్యం చైవానిలం గ్రసేత్॥ తిష్ఠంతీ ఖేచరీ ముద్రా తత్ర సత్యం ప్రతిష్ఠితమ్। సోమ సూర్య ద్వయో ర్మధ్యే నిరాలంబతలే పునః॥ సంస్థితా వ్యోమచక్రే సా ముద్రా నామ చ ఖేచరీ। ఛేదన చాలనదోహైః కలాం పరాం జిహ్వాం కృత్వా దృష్టిం భ్రూమధ్యే స్థాప్య, కపాల కుహరే జిహ్వా విపరీతగా నయదా భవతి తదా ఖేచరీముద్రా జాయతే, జిహ్వా చిత్తంచ

ఖేచరతి తేనోర్ధ్వజిహ్వః పుమానమృతో భవతి, వామపాదమూలేన యోనిం సంపీడ్య దక్షిణ పాదం ప్రసార్యతం కరాభ్యాం ధృత్వా నాసాభ్యాం వాయుమాపూర్య కంఠ బంధం సమారోప్యోర్ధ్వతో వాయుం ధారయేత్, తేన సర్వక్లేశ హానిః, తతః పీయూష మివ విషం జీర్యతే, క్షయ గుల్మ గుదావర్త జీర్ణత్వగాదిదోషా నశ్యంతి, ఏష ప్రాణజయో పాయ స్సర్వ మృత్యూప ఘాతకః [34]

తా:- అక్కడనే ఖేచరీముద్రయుండును. నిస్సంశయము. ఇడాపింగళల మధ్యలో శూన్యమును, వాయువును గ్రసించవలెను. అక్కడ ఖేచరీముద్రవున్నది. ఇది సత్యము. సూర్యచంద్రుల (నాడుల) మధ్యలో నిరాలంబ ప్రదేశమున వ్యోమచక్రమున ఖేచరీముద్రయున్నది. ఛేదనము, చాలనము, దోహము (కాల్చుట)లచే జిహ్వను కలను (1/16 భాగముగా) చేసి, దృష్టిని భ్రూమధ్యమునఉంచి, కపాలమునసున్న రంధ్రమున జిహ్వ విపరీతముగా వెళ్ళునది ఎప్పుడు కాదో అప్పుడు ఖేచరీముద్ర కల్గును. జిహ్వ, చిత్తమును ఆకాశమున చరించును. ఊర్ధ్వజిహ్వుడైన పురుషుడు అమృతుడగును. ఎడమపాదము మొదటితో యోనిని నొక్కిపట్టి, కుడిపాదమునుచాపి, దానిని చేతులతో పట్టుకొని, ముక్కులతో గాలిని పూరించి, కంఠపు ముడివద్దకుచేర్చి, పైకి గాలిని ధరించ (ఆప)వలెను. దానిచే సర్వ క్లేశములుపోవును. విషము అమృతమువలె జీర్ణమగును. క్షయ, గుల్మ, గుదావర్త, జీర్ణ, త్వగాది దోషములు నశించును. ఇది ప్రాణ జయోపాయము, సర్వమృత్యువులను పోగొట్టునది.

మం.శ్లో॥వామపాద పార్ష్ణిం యోనిస్థానే నియోజ్య దక్షిణచరణం వామోరూపరి సంస్థాప్య వాయుమాపూర్య హృదయే చుబుకం నిధాయ యోనిమాకుంచ్య మనోమధ్యే యథాశక్తి ధారయిత్వా స్వాత్మానం భావయేత్తేనాపరోక్షసిద్ధిః। బాహ్యాత్ ప్రాణం సమాకృష్య పూరయిత్వోదరే స్థితమ్। నాభిమధ్యేచ నాసాగ్రే పాదాంగుష్ఠేచ యత్నతః। ధారయే న్మనసా ప్రాణం సంధ్యాకాలేషు వా సదా। సర్వరోగ వినిర్ముక్తో భవే ద్యోగీ గతక్లమః॥ నాసాగ్రే వాయు విజయం భవతి, నాభిమధ్యే సర్వరోగవినాశః పాదాంగుష్ఠధారణాచ్ఛరీర లఘుతా భవతి, రసనాద్వాయు మాకృష్య యః పిబే త్సతతం నరః। శ్రమదాహౌ తు న స్యాతాం నశ్యంతి వ్యాధయ స్తథా। సంధ్యయో ర్బ్రాహ్మణః కాలే వాయు మాకృష్య యః పిబేత్॥ త్రిమాసా త్తస్య కల్యాణీ జాయతే వా క్సరస్వతీ॥ ఏవం షాణ్మాసాభ్యాసా త్సర్వరోగ నివృత్తిః [35]

తా:- ఎడమకాలి మడమను యోనిస్థానమున ఉంచి, కుడికాలిని ఎడమ తొడపైవుంచి, గాలిని పూరించి,

హృదయమున గర్తమునుంచి, యోసిని ముడిని మనోమధ్యమున యథాశక్తి ధారణచేసి తన ఆత్మను భావించవలెను. దాని వలన ప్రత్యక్షసిద్ధి అగును. వెలుపలనుండి గాలినాకర్షించి, పూరించి ఉదరముననుంచి, నాభిమధ్యమున, నాసాగ్రమున, కాలిబొటన వ్రేలియందు ప్రయత్నముతో, సంధ్యాకాలములందు మనస్సుచే ప్రాణము ధారణచేయవలెను. ఆయోగి శ్రమ తీరినవాడై సర్వరోగవినిర్ముక్తుడగును. నాసాగ్రముననుంచిన వాయువిజయము కల్గును. నాభిమధ్యముననుంచిన సర్వరోగ వినాశముకల్గును. పాదాంగుష్ఠధారణవలన శరీరలఘుత్వము సిద్ధించును. జిహ్వతో గాలినాకర్షించి, ఎవడు త్రాగునో, వానికి శ్రమదాహము (మంట) లుండవు. వ్యాధులన్నియు నశించును. ఏ బ్రాహ్మణుడు సంధ్యలందు గాలినాకర్షించి త్రాగునో, వానికి మూడు నెలలకు మంగళప్రదమైన వాక్కుకల్గును. ఆరు మాసములకు సర్వరోగనివృత్తి కల్గును.

మం.శ్లో॥జిహ్వయా వాయుమానీయ జిహ్వమూలే నిరోధయేత్। యః పిబే దమృతం విద్వాన్సకలం భద్రమశ్నుతే॥ ఆత్మన్యాత్మాన మిడయా ధారయిత్వా భ్రువోఽంతరే। విభేద్య త్రిదశాహారం వ్యాధిస్థోఽపి విముచ్యతే॥ నాడీభ్యాం వాయు మారోప్య నాభౌ తుందస్య పార్శ్వయోః॥ ఘటికైకాం వహే ద్యస్తు వ్యాధిభి స్సవిముచ్యతే॥ మాసమేకం త్రిసంధ్యంతు జిహ్వయాఽఽరోప్య మారుతమ్। విభేద్య త్రిదశాహారం ధారయే త్తుందమధ్యమే॥ జ్వరాస్సర్వేపి నశ్యంతి విషాణి వివిధాని చ। ముహూర్తమపియో నిత్యం నాసాగ్రే మనసా సహ॥ సర్వం తరతి పాప్మానం తస్య జన్మ శతార్జితమ్। తారసంయమా త్సకలవిషయజ్ఞానం భవతి॥ నాసాగ్రే చిత్తసంయమా దింద్రలోకజ్ఞానమ్। తదధశ్చిత్తసంయమా దగ్ని లోకజ్ఞానమ్। చక్షుషి సత్తసంయమా త్సర్వలోక జ్ఞానమ్॥ [36]

తా:- జిహ్వతో గాలిని తీసికొని జిహ్వమూలమున నిరోధించవలెను. ఎవడు అమృతము త్రావునో ఆ విద్వాంసుడు మంగళము పొందును. ఇడచే ఆత్మయందు ఆత్మను ధారణచేసి, భ్రూమధ్యమున భేదించి అమృతము త్రాగినవాడు రోగగ్రస్తుడైనను విడువబడును. రెండు నాడులచేతను నాభియందు, పొట్టయొక్క రెండు ప్రక్కలందు వాయువునారోపించి ఎవడు ఒక్క గడియకాలము వహించునో వాడు వ్యాధివినిర్ముక్తుడగును. ఒక్కనెల, మూడు సంధ్యలందును జిహ్వచే గాలి నారోపించి, అమృతమును భేదించి, తుందమధ్యమున ధారణ చేసినవానికి జ్వరములన్నియు నశించును. వివిధ విషములు పోవును. ఎవడు నిత్యము ముహూర్తకాలమైనను మనస్సుతో నాసాగ్రమందు దృష్టి నిల్పినవాడు శతజన్మార్జితమైన పాపమును తరించును. తనపాపను నియమించినందున విషయజ్ఞానము కల్గును. నాసాగ్రమున చిత్తసంయమము వలన ఇంద్రలోకజ్ఞానము కల్గును. దానికి దిగువన చిత్తసంయమనమువలన అగ్ని లోకజ్ఞానము కల్గును. నేత్రమందు సత్తసంయమమువలన సర్వలోకజ్ఞానము కల్గును.

మం.శ్లో॥ శ్రోత్రే చిత్తస్య సంయమాద్యమలోకజ్ఞానమ్, తత్పార్శ్వే సంయమా న్నిరృతిలోక జ్ఞానం, పృష్ఠభాగే సంయమా ద్వరుణలోకజ్ఞానం, వామకర్ణే సంయమా ద్వాయు లోక జ్ఞానమ్, కంఠే సంయమా త్సోమలోకజ్ఞానమ్, వామచక్షుషి సంయమా చ్ఛివలోకజ్ఞానమ్, మూర్ధ్ని సంయమా ద్బ్రహ్మలోకజ్ఞానమ్, పాదాదధోభాగే సంయమా దతలలోక జ్ఞానమ్, పాదే సంయమా ద్వితలలోకజ్ఞానమ్, పాదసంధౌ సంయమాన్నితల లోకజ్ఞానమ్, జంఘే సంయమా త్సుతలలోకజ్ఞానమ్, జానౌ సంయమా న్మహాతల లోకజ్ఞానమ్, ఊరౌ చిత్తసంయమా ద్రసాతల లోకజ్ఞానమ్, కటౌ చిత్తసంయమా త్తలాతల లోకజ్ఞానమ్, నాభౌ చిత్తసంయమా ద్భూలోకజ్ఞానమ్, కుక్షౌ సంయమా ద్భువర్లోక జ్ఞానమ్, హృది చిత్తసంయమాత్ స్వర్లోకజ్ఞానమ్, హృదయోర్ధ్వభాగే చిత్తసంయమా న్మహర్లోక జ్ఞానమ్ [37]

తా:- శ్రోత్రమందు చిత్తసంయమనమువలన యమలోకజ్ఞానము, దాని ప్రక్కన సంయమనమువలన నిరృతి లోకజ్ఞానము, పృష్ఠభాగమున సంయమనమువలన వరుణలోకజ్ఞానము, వామకర్ణమున సంయమనమువలన వాయులోక జ్ఞానము, కంఠమందు సంయమనమువలన చంద్రలోకజ్ఞానము, ఎడమనేత్రమున సంయమనమున శివలోకజ్ఞానము, తలయందు సంయమనమువలన బ్రహ్మలోకజ్ఞానము, పాదముంక్రింది భాగమున సంయమనమున అతలలోకజ్ఞానము, పాదములందు సంయమనమున వితలలోకజ్ఞానము, పాదసంధియందు సంయమనమున నితలలోకజ్ఞానము. జంఘలంను నియమనమున సుతలలోక జ్ఞానము, మోకాళ్ళయందు సంయమనమున మహాతలలోకజ్ఞానము, ఊరువులందు చిత్త సంయమనమువలన రసాతలలోక జ్ఞానము, కటియందు సంయమనమున తలాతలలోకజ్ఞానము, నాభియందు చిత్తసంయ మనము వలన భూలోకజ్ఞానము, కుక్షియందు సంయమనమున భువర్లోకజ్ఞానము, హృదయమందు చిత్తసంయమనమున స్వర్లోక జ్ఞానము, హృదయోర్ధ్వభాగమున చిత్తసంయమనమువలన మహర్లోకజ్ఞానము.

మం.శ్లో॥ కంఠే చిత్తసంయమాత్ జనో లోకజ్ఞానమ్, భ్రూమధ్యే చిత్తసంయమా త్తపోలోకజ్ఞానమ్, మూర్ధ్ని చిత్తసంయమా త్సత్యలోకజ్ఞానమ్, ధర్మాధర్మసంయమా దతీతానాగత జ్ఞానమ్; తత్తజ్జంతుధ్వనౌ చిత్తసంయమా త్సర్వజంతురుతజ్ఞానమ్, సంచితకర్మణి చిత్తసంయమనా త్పూర్వజాతిజ్ఞానమ్, పరచిత్తే చిత్తసంయమా త్పరచిత్తజ్ఞానమ్, కాయరూపే చిత్త సంయమా దన్యాదృశ రూపం, బలే చిత్తసంయమాద్ధనుమదాది బలమ్, సూర్యే చిత్త

సంయమా ద్భువనజ్ఞానమ్, చంద్రే చిత్తసంయమా త్తారవ్యూహజ్ఞానం చ, ధ్రువే తద్గతి దర్శనం, స్వార్థసంయమాత్పురుషజ్ఞానమ్, నాభిచక్రే కాయవ్యూహ జ్ఞానమ్, కంఠకూపే క్షుత్పిపాసానివృత్తిః, కూర్మనాడ్యాం స్థైర్యం, తారే సిద్ధదర్శనమ్, కాయాకాశసంయమా దాకాశగమనమ్, తత్తత్ స్థానే సంయమా త్తత్తత్సిద్ధయో భవంతి [౩౮]

తా:- కంఠమందు చిత్తసంయమనమువలన జనోలోకజ్ఞానము, భ్రూమధ్యమున చిత్తసంయమమున తపోలోకజ్ఞానము, మూర్ధయందు చిత్తసంయమమున సత్యలోకజ్ఞానము, ధర్మాధర్మ సంయమనమువలన అతీతానాగతజ్ఞానము, తత్తజ్జంతుధ్వనియందు చిత్తసంయమమువలన సర్వజంతురుతజ్ఞానము. సంచితకర్మయందు చిత్తసంయమమున పూర్వజన్మజ్ఞానము, పరచిత్తమున చిత్తసంయమనమువలన పరచిత్తజ్ఞానము, కాయరూపమందు సంయమమున ఇతరులవలె నుండుట, బలమందు చిత్తసంయమమున హనుమంతునంత బలముకల్గుట, సూర్యునియందు చిత్తసంయమనమున భువనజ్ఞానము, చంద్రునియందు చిత్తసంయమనమున తారవ్యూహజ్ఞానము, ధ్రువునియందైన ధ్రువగతిజ్ఞానము, స్వార్థ సంయమనమున పురుషజ్ఞానము, నాభిచక్రమున కాయవ్యూహజ్ఞానము, కంఠకూపమున ఆకలిదప్పికలు పోవుటయు కూర్మనాడియందు స్థైర్యమును, కనుపాపయందు సిద్ధదర్శనమును, కాయాకాశసంయమమువలన ఆకాశగమనమును, తత్తత్స్థానమున సంయమమువలన తత్తత్సిద్ధులు కల్గును.

మం.శ్లో॥ అథ ప్రత్యాహారః, స పంచవిధః, విషయేషు విచరతా మింద్రియాణాం బలా దాహరణం ప్రత్యాహారః, యద్య త్పశ్యతి తత్సర్వ మాత్మేతి ప్రత్యాహారః, నిత్యవిహితకర్మఫలత్యాగః ప్రత్యాహారః, సర్వవిషయపరాఙ్ముఖత్వం ప్రత్యాహారః, అష్టాదశసు మర్మస్థానేషు క్రమా ద్ధారణం ప్రత్యాహారః, పాదాంగుష్ఠ గుల్ఫ జంఘా జానూరు పాయు మేఢ్ర నాభి హృదయ కంఠ కూప తాలు నాసాక్షి భ్రూమధ్య లలాట మూర్ధ్నాం స్థానాని తేషు క్రమా దారోహావరోహ క్రమేణ ప్రత్యాహరేత్ [౩౯]

తా:- ఇక ప్రత్యాహారము. అది అయిదు విధములు. విషయములందు సంచరించు నింద్రియములను బలాత్కారముగా వెనుకకు లాగుట; దేని దేని చూచునో అదెల్ల ఆత్మయేయను జ్ఞానము, నిత్యవిహితమైన కర్మఫలత్యాగము, విషయములన్నిట పరాఙ్ముఖులై యుండుట; పాదాంగుష్ఠము, చీలమండ, పిక్కలు, మోకాళ్ళ తొడలు, పాయువు మేఢ్రము, నాభి, హృదయము, కంఠకూపము, తాలువులు, ముక్కు, కన్నులు, భ్రూమధ్యము, లలాటము మూర్ధ - ఈ స్థానములందు క్రమముగా ఆరోహణావరోహణ క్రమముగా ప్రత్యాహారము చేయవలెను.

ం.శ్లో॥ అథ ధారణా, సా త్రివిధా, ఆత్మని మనోధారణమ్, దహరాకాశే బాహ్యాకాశ ధారణమ్,

పృథివ్య ప్తేజోవాయ్వాకాశేషు పంచమూర్తిధారణంచేతి అథ ధ్యానమ్, తద్ద్వివిధం సగుణం నిర్గుణంచేతి, సగుణం మూర్తిధ్యానమ్, నిర్గుణమాత్మయథాత్మ్యం. అథసమాధిః, జీవాత్మ పరమాత్మైక్యావస్థా త్రిపుటీరహితా పరమానందస్వరూపా శుద్ధచైతన్యాత్మికా భవతి [40]

తా:- ఇక ధారణ. అది మూడు విధములు. ఆత్మయందు మనస్సును ధారణచేయుట, దహరాకాశమున బాహ్యాకాశమును ధారణచేయుట, పృథివ్యప్తేజోవాయ్వాకాశములందు పంచమూర్తి ధారణము- అని. ఇక ధ్యానము. అది రెండు విధములు. సగుణము, నిర్గుణము అని. సగుణము మూర్తి ధ్యానము. నిర్గుణము, ఆత్మను ఉన్నదానినున్నట్లు ధ్యానించుట. ఇక సమాధి. జీవాత్మ పరమాత్మలకైక్యావస్థ: త్రిపుటీ రహితమైనది, పరమానంద స్వరూపమైనది. శుద్ధచైతన్యాత్మకమైనది. (ఇది ప్రథమాధ్యాయము)

# ద్వితీయోఽధ్యాయః

మం.శ్లో॥అథ హ శాండిల్యోహవై బ్రహ్మర్షి శ్చతస్రుషు వేదేషు బ్రహ్మవిద్యా మలభ్యమానః కింనా మేత్యథర్వాణం భగవంత ముపసన్నః ప్రప్రచ్ఛ, అధీహి భగవన్ బ్రహ్మవిద్యామ్, యేన శ్రేయోఽవాప్స్యామీతి, స హోవాచాథర్వా, శాండిల్య సత్యం విజ్ఞాన మనంతం బ్రహ్మ, యస్మిన్నిద మోతం చ ప్రోతంచ, యస్మిన్నిదగ్ం సంచవిచైతి సర్వమ్, యస్మిన్విజ్ఞాతే సర్వ మిదం విజ్ఞాతం భవతి, త దపాణిపాద మచక్షుః శ్రోత్ర మజిహ్వ మశరీర మగ్రాహ్య మనిర్దేశ్యమ్, యతో వాచో నివర్తంతే, అప్రాప్య మనసా సహ, యత్కేవలం జ్ఞాన గమ్యం, ప్రజ్ఞాచ యస్మాత్ ప్రసృతా పురాణీ యదేక మద్వితీయమ్, ఆకాశవత్సర్వ గతం సుసూక్ష్మం నిరంజనం నిష్క్రియం సన్మాత్రం చిదానందైకరసం శివం ప్రశాంత మమృతం తత్పరంచ బ్రహ్మ, తత్త్వమసి. తత్జ్ఞానేన విజానీహి, య ఏకో దేవ ఆత్మశక్తి ప్రధాన స్సర్వజ్ఞ స్సర్వేశ్వర స్సర్వభూతాంతరాత్మా సర్వభూతాధివాస స్సర్వభూత నిగూఢో భూతయోని ర్యోగైకగమ్యః,యశ్చ విశ్వం సృజతి విశ్వం బిభర్తి విశ్వం భుంక్తే స ఆత్మాత్మని తం తం లోకం విజానీహి, మాశోచీ రాత్మవిజ్ఞానీ శోకస్యాంతం గమిష్యసి.

తా:- అంతట శాండిల్యముని బ్రహ్మర్షి, నాలుగు వేదములందును బ్రహ్మవిద్యనుపొందలేనివాడై అదేదో తెలియుటకై భగవంతుడైన అథర్వణమునిని వినయముగా అడిగెను. "భగవన్! బ్రహ్మవిద్యను బోధించుము. దేనిచే నేను శ్రేయస్సును పొందుదునో" అని. ఆ అథర్వమహర్షి చెప్పెను - హేశాండిల్యా! బ్రహ్మ సత్యము, విజ్ఞానము,

అనంతము, ఈ సర్వమును దేనియందు ఓతప్రోతమైయున్నదో: దేనియందిడిచేరునో; దేనిని తెలిసిన ఇదంతయు తెలియబడినదగునో, అది పాణిపాదములులేనిది, చక్షుశ్శ్రోత్రములులేనిది, జిహ్వలేనిది, శరీరములేనిది, గ్రహింపశక్యము కానిది, నిర్దేశింపశక్యము కానిదియు, వాక్కులతనిని చెప్పలేవు. మనస్సుతనిని గ్రహింపలేదు. ఏది కేవలము జ్ఞాన గమ్యమో, ఎవనినుండి పురాతనమైన ప్రజ్ఞ బయల్వెడలినదో, ఏకము, అద్వితీయము, ఆకాశమువలె సర్వగతము సుసూక్ష్మము, నిరంజనము, నిష్క్రియము. సన్మాత్రము, చిదానందైకరసము, శివము, ప్రశాంతము, అమృతము, తత్పరమును బ్రహ్మ. అదేనీవు; దానిని జ్ఞానముచే తెలిసికొనుము. ఎవరు ఒక్కడే దేవుడో, ఆత్మశక్తి ప్రధానుడో, సర్వజ్ఞుడో, సర్వేశ్వరుడో, సర్వభూతాంతరాత్మయో, సర్వభూతాధివాసుడో, సర్వభూతనిగూఢుడో, భూతములకు కారణమో, యోగైకగమ్యుడో, ఎవడీ విశ్వమును సృజించునో, విశ్వమును భరించునో, విశ్వమునను భవించునో, ఆ ఆత్మ నీయందేఉన్నది. వానిని తెలిసికొనుము. విచారింపకుము. ఆత్మవిజ్ఞానము కలవాడవై శోకముయొక్క అంతమును పొందగలవు. (ఇది ద్వితీయాధ్యాయము)

# తృతీయోఽధ్యాయః

మం.శ్లో॥అథ హైనగ్ం శాండిల్యోథర్వాణం పప్రచ్ఛ, యదేక మక్షరం నిష్క్రియగ్ం శివగ్ం సన్మాత్రం పరంబ్రహ్మ తస్మాత్కథ మిదం విశ్వం జాయతే, కథం స్థీయతే, కథమస్మిన్లీయతే, తన్మే సంశయం ఛేత్తు మర్హసీతి, సహోవాచాథర్వా, సత్యగ్ం శాండిల్య పరం బ్రహ్మ నిష్క్రియ మక్షరమితి, అథాప్యస్యారూపస్య బ్రహ్మణ స్త్రీణి రూపాణి భవంతి, నిష్కళం సకళం సకళం నిష్కళంచేతి, యత్సత్యం విజ్ఞాన మానందం నిష్క్రియం నిరంజనం సర్వగతం సుసూక్ష్మం సర్వతోముఖ మనిర్దేశ్య మమృత మస్తి త దిదం నిష్కళం రూపమ్, అథాస్య యా సహజా స్త్యవిద్యా మూలప్రకృతి ర్మాయాలోహిత శుక్ల కృష్ణాత్మ తయా సహజయా దేవః కృష్ణ పింగళో మహేశ్వర ఈష్టే త దిద మస్య సకలం నిష్కళం రూపమ్, అథైష జ్ఞానమయేన యజమానోఽకామయత, బహుస్యాం ప్రజాయేయేతి [1]

తా ః- తరువాత శాండిల్యమహర్షి యీ అథర్వమహర్షిని ప్రశ్నించెను. "ఈ పరబ్రహ్మ అక్షరము

నిష్క్రియము శివము సన్మాత్రము ఏదున్నదో దానినుండి ఈ విశ్వమెట్లు పుట్టుచున్నది? ఎట్లు నిలబడినది? ఎట్లితని యందు లీనమగుచున్నది? ఆ నా సంశయమును పోగొట్టుము అని ఆ అథర్వమహర్షి చెప్పెను ఓ శాండిల్యా పరబ్రహ్మ నిష్క్రియము అక్షరము అన్నది సత్యము రూపములేని యీ బ్రహ్మకు మూడు రూపములున్నవి 1) నిష్కళము 2) సకళము 3) సకళమునిష్కళము అని ఏది సత్యము విజ్ఞానము ఆనందము నిష్క్రియము నిరంజనము సర్వగితము సుసూక్ష్మము సర్వతోముఖము అనిర్దేశ్యము అమృతము అయియున్నదో. అది నిష్కళమైన రూపము తర్వాత ఇతనికి సహజమైన ఏ అవిద్య మూలప్రకృతి మాయ లోహితశుక్లకృష్ణరూపము ఉన్నదో దానితో కూడ దేవుడు కృష్ణపింగళుడు మహేశ్వరుడో అదియాతని సకలము నిష్కళము తైన రూపము ఇక ఇతడు జ్ఞాన మయముచే యజమానుడై బహురూపములు అగుదును ప్రజలను సృజింతును అని కోరెను

మం శ్లో॥ అథైతస్మాత్తప్యమానాత్సత్యకామాత్త్రీణ్యక్షరాణ్యజాయంత తిస్రో వ్యాహృతయః, త్రిపదా గాయత్రీ, త్రయో వేదా స్త్రయోదేవాః, త్రయోవర్ణా స్త్రయోఽగ్నయశ్చ జాయంతే, యోఽసౌదేవో భగవాన్ సర్వైశ్వర్యసంపన్న స్సర్వవ్యాపీ సర్వభూతానాం హృదయే సన్నివిష్టో మాయావీ మాయయాకృతిః స బ్రహ్మ స విష్ణు స్స రుద్ర స్స ఇంద్ర స్స సర్వే దేవా స్సర్వాణి భూతాని [2]

తా - సత్యకాముడై తపస్సుచేయ నితనినుండి మూడక్షరములు పుట్టెను మూడు వ్యాహృతులు త్రిపదా గాయత్రి మూడు వేదములు ముగ్గురు దేవతలు మూడు వర్ణములు మూడగ్నులు పుట్టినవి ఏ ఈ దేవుడు భగవంతుడు సర్వైశ్వర్యసంపన్నుడు సర్వవ్యాపి సర్వభూతముల హృదయమందున్నవాడు మాయావి మాయా కృతికలవాడో అతడు బ్రహ్మ అతడే విష్ణువు అతడే రుద్రుడు అతడే ఇంద్రుడు దేవతలందరును భూతము లన్నియును

మం శ్లో॥ స ఏవ పురస్తా త్స ఏవ పశ్చా త్స ఏవోత్తరత స్స ఏవ దక్షిణత స్స ఏవాధస్తా త్స ఏవో పరిష్టా త్స ఏవ సర్వమ్ అథాస్య దేవస్యాత్మశక్తిక్రీడస్య భక్తానుకంపినో దత్తాత్రేయరూపాను రూపా తనూరవాసా ఇందీవరదళ ప్రఖ్యా చతుర్బాహు రఘోరాఽపా పకాశినీ తదిదమస్య సకళగ్ం రూపమ్, అథైన మథర్వాణగ్ం శాండిల్యః ప్రపచ్ఛ భగవన్ సన్మాత్రం చిదానందైకరసం కస్మా దుచ్యతే పరం బ్రహ్మేతి [3]

తా:- ముందునతడే, వెనుకనతడే, ఉత్తరమున దక్షిణమున అతడే. క్రిందన, పైన అతడే, సర్వము నతడే. ఆత్మశక్తితో క్రీడించు వితనికి భక్తానుకంప కలవానికి, దత్తాత్రేయ రూపాను రూపమైన శరీరము, వస్త్రములేనిది నల్లకలువవంటి కాంతికలది, నాల్గుబాహువులుకలది, ఘోరముకానిది, పాపములేనందున ప్రకాశించునది. ఈతనికది సకళమైనరూపము. అప్పుడీ అథర్వమునిని శాండిల్యమహర్షి ప్రశ్నించెను. "భగవన్! పరబ్రహ్మ సన్మాత్రమని, చిదానందైకరసమని ఎందువలన చెప్పబడుచున్నది?" అని.

మం.శ్లో॥ సహోవా చాథర్వా, యస్మాచ్చ బృహతి బృంహయతి చ సర్వం తస్మాదుచ్యతే పరం బ్రహ్మేతి, అథ కస్మా దుచ్యతే ఆత్మేతి, యస్మా త్సర్వ మాప్నోతి సర్వ మాదత్తే సర్వ మితి చ తస్మా దుచ్యతే ఆత్మేతి, అథ కస్మా దుచ్యతే మహేశ్వర ఇతి, యస్మా న్మహత ఈశ శ్శబ్దధ్వన్యా చాత్మశక్త్యా సర్వ మీశతే స మహేశ్వర ఇతి, అథ కస్మా దుచ్యతే దత్తాత్రేయ ఇతి యస్మా త్సుదుశ్చరం తప స్తప్యమానాయ అత్రయే ఉక్తకామాయాతితరాం తుష్టేన భగవతా జ్యోతిర్మయేన ఆత్మైవ దత్తో యస్మా చ్చానసూయాయా మత్రే స్తనయోఽభవ త్తస్మాదుచ్యతే దత్తాత్రేయఇతి, అథ యోఽస్యనిరుక్తాని వేద సర్వం వేద అథ యో హ వై విద్యైవం పర ముపాస్తే సోఽహ మితి స బ్రహ్మవి ద్భవతి, అత్రైతే శ్లోకా భవంతి [4]


తా:- ఆ అథర్వముని చెప్పెను. "ఎందువలన సర్వమును వ్యాపించి, వ్యాపింపజేసియుండునో అందుచేనిది పరబ్రహ్మఅని చెప్పబడును. ఆత్మయని ఎందుకు చెప్పబడుచున్నదనగా - సర్వమును వ్యాపించుచున్నది. సర్వమును గ్రహించుచున్నది కనుక ఆత్మ. మహేశ్వరుడని ఎందువలన చెప్పబడుచున్నదనగా-ఎందువలన శబ్దధ్వనిచేతను, ఆత్మశక్తిచేతను మహత్తునకీశ్వరుడో, సర్వమును ఆత్మశక్తిచే తన యిష్టమువచ్చినట్లు నడుపుచున్నాడో అందుచే మహేశ్వరుడు. దత్తాత్రేయుడని ఎందువలన ననగా-సుదుష్కరమైన తపస్సుచేసి అత్రికి నీకోరికయేమనగా నీవే నాకు పుత్రుడుగా కావలెనని తనకోరికను చెప్పగా సంతోషించిన జ్యోతిర్మయుడైన భగవంతునిచే తానే ఇయ్యబడెను. కానదత్తుడును, అనసూయాదేవి యందు అత్రిమహర్షికి కల్గినవాడుకాన ఆత్రేయుడును కాన దత్తాత్రేయుడయ్యెను. దీని విరుక్తమంవెవడెరుగునో అతని కన్నియు తెలియును. ఎవడు పరవిద్యనిట్లు ఉపాసించునో 'సోహం,' అని, అతడు బ్రహ్మవేత్త అగును. ఈ విషయమున శ్లోకములున్నవి.

మం.శ్లో॥ దత్తాత్రేయం శివం శాంతమింద్రనీల నిభప్రభమ్। ఆత్మమాయారతం దేవ మవధూతం దిగంబరం॥ భస్మోద్ధూళిత సర్వాంగం జటాజూటధరం విభుమ్। చతుర్బాహు ముదా

రాంగం ప్రఫుల్ల కమలేక్షణమ్॥ జ్ఞానయోగనిధిం విశ్వగురుం యోగిజనప్రియమ్। భక్తానుకంపినం సర్వసాక్షిణం సిద్ధసేవితమ్॥ఏవం య స్సతతం ధ్యాయే ద్దేవదేవం సనాతనమ్, సముక్త స్సర్వ పాపేభ్యో నిశ్రేయస మవాప్ను యాత్॥ ఇత్యోం సత్య మిత్యుపనిషత్ [౨]

(శాండిల్యోపనిష త్సమాప్తా)

తా :- శివుడు, శాంతుడు, ఇంద్రనీలమువంటి కాంతికలవాడు, ఆత్మమాయారతుడు, దేవుడు, అవధూత, దిగంబరుడు, భస్మపూసికొన్న సర్వాంగములుకలవాడు, జటాజూటధరుడు, ప్రభువు, చతుర్బాహుడు, ఉదారాంగుడు, వికసించిన కమలమువంటి కన్నులుకలవాడు, జ్ఞానయోగనిధి, విశ్వగురువు, యోగిజనప్రియుడు, భక్తులపై దయకలవాడు, సర్వసాక్షి, సిద్ధసేవితుడు అయిన దత్తాత్రేయుని దేవదేవుని, సనాతనుని ఇట్లు నిత్యము ఎవరు ధ్యానించునో అతడు సర్వపాప వినిర్ముక్తుడై మోక్షమును పొందును. ఓం సత్యం. ఇది ఉపనిషత్తు (శాండిల్యోపనిషత్తు సమాప్తము) (అథర్వణవేద శాంతిపాఠము పేజీ 529 చూడుము) (ఈ యుపనిషత్తునకు తాత్పర్యములు వ్రాసిన పండితులు: తర్కాచార్య, భాషాప్రవీణ, డాక్టరు కంభంపాటి రామగోపాలకృష్ణమూర్తి M.A; Ph.d. గారు)



**ఈ సంపుటములో ప్రచురించిన ఉపనిషత్తులు :-**

1. బృహజ్జాబాల, 2. నృసింహతాపిని, 3. కాలాగ్ని రుద్ర, 4. మైత్రేయ, 5. సుబాల, 6. క్షురిక, 7. మంత్రిక, 8. సర్వసార, 9. నిరాలంబ, 10. శుకరహస్య, 11. వజ్రసూచి, 12. తేజోబిందు, 13. నాదబిందు 14. ధ్యాన బిందు, 15. బ్రహ్మ విద్య, 16. యోగతత్త్వ, 17. ఆత్మబోధ, 18. నారద పరివ్రాజక, 19. త్రిశిఖి బ్రాహ్మణ, 20. సీతోపనిషత్, 21. యోగచూడామణి, 22. నిర్వాణ, 23. మండల బ్రాహ్మణ, 24. దక్షిణామూర్తి, 25. శరభ, 26. స్కంద, 27. మహానారాయణ, 28. అద్వయతారక, 29. రామరహస్య, 30. రామతాపిని, 31. వాసుదేవ, 32. ముద్గల, 33. శాండిల్య.




వెల రూ. 220-00